శ్రీ

సారంగధర చరిత్రము

చేమకూర వేంకటరాజ ప్రణీతము

'జితకాశి' టీకా సహితము

52

టీకాకర్త:

విద్వాన్ దీపాల పిచ్చయ్యశాస్త్రి

వి. ఆర్. సి. హైస్కూలు ప్రధానాంధ్రపండితుఁడు,

నెల్లూరు.

తెనాలి భారతీముద్రణాలయమున ముద్రితము

1942

సర్వస్వామ్యసంకలితము]

4—0—0

TP
81
V55S

University of Hyderabad
LIBRARY
Acc. No. 28950
Dated 31-8-87
Hyderabad - 500 134.

సారంగధర చరిత్ర

పీఠికయందును టీక యందును ఉదాహరింపబడిన గ్రంథములు

అచ్చతెనుగురామాయణము
అథర్వణ కారికావళి
అథర్వణ విరాటపర్వము
అనర్ఘరాఘవము
అన్నపూర్ణా సహస్రము
అప్పకవీయము
అమరకోశము
అమరుకము
అలంకార సారసంగ్రహము
(వే. వేం. శాస్త్రి)
అష్టమహిషీ కల్యాణము
అహోబల పండితీయము
ఆంధ్రనామసంగ్రహము
ఆంధ్రపండిత భిషక్కుల భాషాభేషజము
(గి. వెం. రామమూర్తి.)
ఆంధ్రపత్రిక - సారస్వతానుబంధము
ఆంధ్రపద పారిజాతము
ఆంధ్రప్రబంధ కథలు (సన్నిధానము
సూర్యనారాయణశాస్త్రి)
ఆంధ్రప్రసన్నరాఘవవిమర్శ
(వే. వేం. శాస్త్రి.)
ఆంధ్రభాషార్ణవము
ఆంధ్రభాషానుశాసనము
(మల్లాది సూర్యనారాయణశాస్త్రి)
ఆప్టెనిఘంటువు
ఆముక్తమాల్యద
ఉగాదిసంచిక
ఉత్తరరామాయణము
ఉత్తరహరివంశము
ఉత్తరహరిశ్చంద్ర
ఉద్భటారాధ్యచరిత్ర
ఉమ (వే. వేం. శాస్త్రి.)
ఓదార్య (దీ. పి. శాస్త్రి.)
కడుపుతీపు (వే. ప్రభాకరశాస్త్రి.)
కలగూరగంప (తిరుపతి వేంకటకవులు.)
కవికర్ణరసాయనము
కవిరాజమనోరంజనము
కళాపూర్ణోదయము
కళాశాస్త్రము
కాటమరాజుకథ
కాదంబరి
కామందకము
కావ్యకల్పలత
కావ్యాలంకార సంగ్రహము (=నరస
భూపాలీయము)
కాశీఖండము
కాళహస్తి మాహాత్మ్యము
కాళిందీకన్యా పరిణయము
కాశీసహస్రము (తి. వెం. కవులు)
కుమారసంభవము (సం.)
" (నన్నెచోడ)
కులశేఖరమాహాత్మ్యము
కువలయాశ్వచరిత్ర
క్రీడాభిరామము
క్రేవన్స్ రాయల్ డిక్షనరి
గంగాలహరి (సం.)
గబ్బిలము (జాషువ)
గిడుగు వెంకటరామమూర్తి సప్తతితమ
జన్మదినోత్సవ వ్యాససంగ్రహము
గిరతము (తి. వెం. కవులు)
గుప్తార్థప్రకాశిక
గురుబాలప్రబోధిక

చంద్రభానుచరిత్ర
చంద్రరేఖావిలాపము
చంద్రాంగదచరిత్ర
చంపూ రామాయణము
చాటుపద్యమణిమంజరి
చాటుపద్యరత్నాకరము
చిత్రభారతము
జీవానందననాటకము (సం.)
జైమినిభారతము
తంజాపురాంధ్రనాయకచరిత్ర
తిక్కనవిజయము (వే. వేం. శా.)
తిలకమంజరి (సం. ధనపాలుడు)
తొలకరి (పిం. లక్ష్మీకాంతము,
కా. వేంకటేశ్వరరావు)
దశకుమారచరితమ్ (సం.)
దశకుమారచరిత్ర (కేతన.)
,, (వే. వేం. శా.)
,, (సంజీవరాయ కవి.)
దేవీపురాణము
దేవీభాగవతము
(ములుగు పాపయారాధ్యులు.)
నరసభూపాలీయము (= కా. సం.)
నవనాథచరిత్ర (గౌరన)
నవనాథభక్తులచరిత్ర(బచ్చు రామన్నగుప్త)
నాగానందము (వే. వేం. శా.)
నాగ్నజితీయము
నానారాజసందర్శనము (తి. వెం.)
నానార్థరత్నమాల
నిరంకుశోపాఖ్యానము
నిర్వచనోత్తర రామాయణము
నీతిగీతలు
నీతిచంద్రిక
నీలాసుందరీ పరిణయము
నృసింహపురాణము
నైషధము (సం.)

పంచతంత్రము (సం.)
పంచతంత్రము (వేంకటకవి.)
పండితారాధ్యచరిత్ర
పరమయోగి విలాసము
,, (ద్విపద.)
పల్నాటివీరచరిత్ర
పాంచాలీపరిణయము
పాండవోద్యోగము (తి. వెం. కవులు.)
పాండురంగ మాహాత్మ్యము
పారిజాతాపహరణము
,, పరిమళోల్లాసవ్యాఖ్య
(కా. కుప్పుస్వామయ్య.)
పాశుపతము (తి. వెం.)
ప్రతాపరుద్రీయము (వే. వేం. శాస్త్రి.)
ప్రబంధరాజవిజయ వేంకటేశ్వరవిలాసము
ప్రబోధచంద్రోదయము
ప్రభావతీప్రద్యుమ్నము
ప్రియదర్శిక (వే. వేం. శా.)
ప్రౌఢవ్యాకరణము
బసవపురాణము
బాణాసురయుద్ధము
బాలకవి శరణ్యము (గి. వెం. శా.)
బాలవ్యాకరణము
బా. వ్యా. సారస్యసర్వస్వపేటిక
(దూ. రామమూర్తిశాస్త్రి.)
బిల్హణీయము (సం)
బ్రౌణ్యనిఘంటువు
భర్తృహరి (సం)
,, (తెనుగు - ఏనుగు లక్ష్మణకవి)
భాగవతము (సం)
,, (తెనుగు)
భామినీ విలాసము (సం)
భారతము
భారత విశేషములు (తి. వెం.)
భారతీ పత్రిక

భారవి (సం)
భాస్కర రామాయణము
భీమఖండము
మనుచరిత్ర (బ్రౌనుప్రతి)
మనుస్మృతి
మల్లాది సూర్యనారాయణశాస్త్రి షష్టిపూర్తి సంచిక
మహాభాష్యము
మాఘకావ్యము
మార్కండేయ పురాణము
మాలతీమాధవము (సం)
మాళవిక (వే. వేం. శా.)
మేఘసందేశము
మేదినీ నిఘంటువు
మేరుతంత్రము
యయాతి చరిత్ర
యస్. యస్. యల్. సి. టెక్స్టు
యుగంధర విజయము (దొడ్ల వెంకట్రామిరెడ్డి)
యోగరత్నాకరము (ఏటూరి శ్రీనివాసాచార్యులు.)
రంగనాథ రామాయణము
రఘువంశము
రత్నశాస్త్రము
రసికజనమనోభిరామము
రాఘవపాండవీయము
రాజనరేంద్రసంచిక
రాజవాహన విజయము
రాధికాసాంత్వనము
రామసహస్రము
రామాభ్యుదయము
రామాయణము (సం)
రాయలనాటి రసికత (రా. అనంతకృష్ణ శర్మ.)
లలితా సహస్రము
లక్ష్మీనారాయణీయము (= శుద్ధాంధ్ర నిఘంటువు)
వరాహపురాణము
వరాహసంహిత
వాత్స్యాయన కామసూత్రములు
వావిళ్లవారి సన్మానసంపుటము
విక్రమార్కచరిత్ర
విక్రమోర్వశీయము (వే. వేం. శా.)
విజయవిలాసము
విజ్ఞానేశ్వరీయము
విప్రనారాయణచరిత్ర (మల్లన)
విశ్వగుణాదర్శము
విశ్వనిఘంటువు
విష్ణుపురాణము
వీరభద్రవిజయము
,, యక్షగానము (త్వరకవి రామకృష్ణయ్య)
వృషాధిపశతకము
వేమనశతకము
వే. వేం. శాస్త్రి సంస్కృతి
వైకృతదీపిక
వైజయంతీవిలాసము
వైయాకరణపారిజాతము (వజ్ఝల. చి. సీ. శాస్త్రి.)
వ్యాకరణబోధిని (తి. వీరరాఘవస్వామి)
శకుంతలాపరిణయము
శబ్దకల్పద్రుమము
శశాంకవిజయము
శాకుంతలము (సం)
శాలివాహనగాథాసప్తశతి (రా. అ. శర్మ)
శివరాత్రిమాహాత్మ్యము
శివలీలావిలాసము
శుకసప్తతి
శుద్ధాంధ్రనిఘంటువు (= ల. నా.)

శృంగారనైషధము
శృంగార శ్రీనాథము
శైవధర్మము
శ్రవణానందము (తి. వేం.)
సంధ్యాభాష్యము
సర్వలక్షణసారసంగ్రహము
సారంగధరచరిత్ర - (బాణాల శంభుదాసుడు.)
,, (కూ. తిమ్మకవి.)
,, (సిద్ధనగాడు.)
,, (స్త్రీలపాటలు)
సాహిత్యదర్పణము
సాంబనిఘంటువు
సీతారామాంజనేయసంవాదము
సుమతిశతకము
సులభవ్యాకరణము
సూర్యారాయాంధ్రనిఘంటువు
సౌగంధికప్రసవాపహరణము
సౌందరనందము - (పిం. లక్ష్మీకాంతము, కా. వేంకటేశ్వరరావు.)
హంసవింశతి
హఠయోగప్రదీపిక
హరవిలాసము
హరివంశము
హరిశ్చంద్రోపాఖ్యానము (గౌరన.)
,, (శంకరకవి.)
,, (కంచి శరభకవి.)
హితోపదేశ చంపువు - (వే. వేం. శా.)
హితోపదేశము (సం.)

ఇతరసంకేతములు

తంజ. తా. పా.	తంజావూరి తాళపత్రప్రతి పాఠము.
మద. తా. పా.	మదరాసు ,,
పూ. ము. పా.	పూర్వముద్రణపాఠము - (ఇదే గుజిలీపాఠమున్ను.)
శా. పా.	శాస్త్రిపాఠము
పూ. టీ.	పూర్వటీక.
అవ - అన్వ.	అవతలికి అన్వయము.

విషయానుక్రమణిక

(పీఠిక)

	పుట
౧ కవికాలము - కులము	3
౨ సారంగధరచరిత్ర చరిత్ర	6
౩ పాఠపరిశీలనము	10
౪ వ్యాఖ్యాన వ్యాఖ్యానము	14
౫ పూ. టీ. కర్త యెవరు ?	16
౬ పాఠదోషములు	22
౧ గశాసిక	,,
౨ వ్రయ్యవడు	,,
౩ గొడ్డునీఁగి	23
౪ కిటకిటని	24
౭ అర్థదోషములు.—	,,
౧ పంకరుహాయతాక్షి	,,
౨ అంపకోల	,,
౩ ఉద్యానము - వల్లకాడు	25
౪ సూర్యకాంతములు	,,
౫ వామ	26
౬ కుట్టిమము	,,
౭ పడిదెంబు - పిఁద్రిచి	28
౮ చిదిపితాలు	29
౮ వ్యాకరణదోషములు.—	,,
౧ నేర్పరురాలు	,,
౨ ఆఱురిపులు	30
౩ పరదేశులు	,,
౪ ఫలములుకావవు	31
౫ కాతక	,,
౬ అడుగు	32
౯ శబ్దదోషములు.—	32
౧ ఒరవడి	,,
౨ గరిటు	33
౩ గావత్తు	,,
౪ చేరు	34
౧౦ సాహసపు సవరణలు.—	35
౧ కోవెల	,,
౨ యోగవాగంబు	,,
౩ ప్రౌఢిమ	,,
౪ తలపుచ్చు	36
౫ సైయున	,,
౬ కిణాంకములు	37
౧౧ అన్వయదోషములు.—	,,
౧ ఎట్లాలించు	,,
౨ చిగురుగొడుగు	39
౧౨ సాదృశ్యభ్రాంతి.—	40
౧ మనికి - మనికితము	,,
౨ మాలి - మాలియు	,,
౧౩ విజ్ఞప్తిదోషములు.—	41
౧ గీత - మనుస్మృతి	,,
౨ అనివాక్యము	,,
౩ పొరఁబాటు	,,
౪ తలిదండ్రులనుబోయి	42
౫ కరణింబురణించు	43
౬ బరువులు - ఎరువులు	44
౭ తల్లికి	45
౧౪ కథాప్రాశస్త్యము	46

	పుట
౧౫ కథాప్రారంభము	47
౧౬ కథారంగము	48
౧౭ చిత్రాంగి	54
౧౮ మంజువాణి	55
౧౯ ఉపసంహారము	,,
౨౦ మత్స్యేంద్రనాథుడు	56
౨౧ చౌరంగి	57
౨౨ కవితావిశేషములు.—	59
౧ అనుకృతులు	64
౨ అఖండయతి	67
౨౩ భాషావిశేషములు.—	68
౧ సంధికార్యములు	69
౨ అపూర్వరూపములు	,,
౩ రేఫఱకారములు	,,
౪ వ్యావహారికరూపములు	,,
౨౪ జితకాశి టీకాహృదయము	70
౨౫ ఏతద్వ్యాఖ్యానప్రసక్తి	73
౨౬ కృతజ్ఞత	77

హెచ్చరిక

(వే. వేం. శాస్త్రిగారి జీవితచరిత్రమునుండి)

‘కవి-(వ్యాఖ్యాత) కావించిన భాషాచిత్రవధ కాయాసపడి విమర్శకుఁడు విమర్శలోఁ జూపు కటుత్వమును తొలఁగఁబెట్టి పఠితలు విమర్శయొక్క పటుత్వాపటుత్వములనే పరికించుకొనుట మేలు. దొంగలకును నరహంతకులకును అధికరణకుండు వోలె కాకవికి - (కువ్యాఖ్యాతకు) సాధువిమర్శకుఁడు దోషోద్ఘాటకుఁడును శాసితయు నగు. దొంగను ‘శ్రీయుతులైన యో దొంగయ్యగారూ, తమరు ఇట్టి చౌర్యమును .కావింపవలసినవారు కారు. మహానుభావులరు. మఱి తమరు 8 సంవత్సరములు కారామందిరమున వఱకంబుగావించి రాజకీయమైన విందారగించుచు మమ్ముఁ గృతార్థులఁగావింపుఁడు’ అని యధికరణకుండు వేఁడుకొనుటలేదు.—

అట్లే సాధువిమర్శకుఁడు కాకవిని - (కువ్యాఖ్యాతను) వేఁడుకొనవలసిన పనిలేదు.’—

ఆంధ్ర మల్లినాథ మహామహోపాధ్యాయ
సర్వతంత్రస్వతంత్ర కళాప్రపూర్ణ
వేదము వేంకటరాయశాస్త్రి

పీఠిక

౧ కవికాలము - కులము

ఈ సారంగధరచరిత్రమును రచించిన కవి చేమకూర వేంకటరాజు. వేంకట కవియని వ్యవహారము. ఇతనికి * అప్పన్న - (i. e. వెంకటప్ప) అను నామాంతరము కూడా ఉన్నట్లు కనబడుచున్నది. వెంకటకవి క్రీ. శ. 1614-33 నడుమ తంజావూరిని పాలించిన రఘునాథరాయల కొలువున నున్నవాడు. అతని మరియొకరచన విజయవిలాసము. వెంకటకవి, ఆశ్వాసాంత గద్యములలో 'లక్ష్మణామాత్యకుమారుడ' నని వ్రాసికొన్నాడు. (అమాత్యశబ్దము నియోగి బ్రాహ్మణునియందు రూఢము.) అంతేగాని తన కులగోత్రాదులనుగూర్చి మరి యెక్కడా ఒక్కముక్కయైనను అనలేదు. వేదం వెంకట్రాయశాస్త్రిగారు 'సారంగ' - 'విజ్ఞప్తి'లో - (1910 లో) 'ఈ వేంకటకవి శూద్రుడని...చరిత్రశోధనలవలన నెఱుకపడుచున్నది' అన్నారు. ఆ చరిత్ర శోధన లెట్టివో - ఆ 'యమాత్యు'ని కొమారుడు శూద్రుడగుటయెట్లో వారు చెప్పలేదు.

మళ్లీవారే, 'విజయ' — 'విన్నపము'లో (1911 లో) 'ఈ చేమకూర వేంకట రాజకవీంద్రుని కులమేదో చరిత్ర శోధకులు ఇప్పటికిని నిర్ణయింపనేరకున్నారు' అన్నారు.

వెంకటకవి కులమునుగూర్చి ఆ శాస్త్రిగారు వ్రాసిన వ్రాతలిట్లు అవ్యవస్థిత ముగా నున్నవి. ఏమయినను, వెంకటకవి కులమున కొంత కళంకము కలవాడనియే జనశ్రుతి. జనశ్రుతిమాత్రమే కాదు; గ్రంథప్రమాణముకూడా కనబడుచున్నది.

పూర్వమొకప్పుడు 'బుచ్చివెంకు' అను నొకకవి వాసిరెడ్డి వెంకటాద్రినాయుడు గారి ఆస్థానికి వెళ్లెనట. అతడు జారోత్పన్నుడట. ఆ యంశమును తాకనాడుచూ, ఆస్థానకవులలో నొకరు, ప్రభువుగారి అభిప్రాయముగా,

---

* వా. శం. సారంగధర.— "భువిలోన సారంగ భూవరుచరిత, కవితామహత్వంబుగల చేమకూర, అప్పనచెప్పిన యాప్రకారమునఁ జెప్పితి బాణాలశంభుదాసుఁడను(?)". కూ. తి. సారంగ. పీఠిక.

"అప్పనచెప్పిన యాప్రకారమున, నొప్పుగా నీకృతి యొనరించినాఁడ, శంభుని వరమున జగతి, బాణాల, శంభుదాసుండ." అని వే. వేం. శాస్త్రిగారి ప్రతిపాఠము.

కులమునఁ గళంకు కలదను కొంచుఁగొంకు

...   .

బుధజనాటవ్యటవ్న్యంకు బుచ్చివెంకు'.

అనిరట. అంతట ఇంకొక కవిలేచి,

'కొంకక తమరాడిన యది

బొంకేలగు వేంకటాద్రి భూపాలక, యీ

న్యంకేల ? వానికింగల

*రంకే యిచ్చోట నిలుప రసవంతమగున్'.

అని చమత్కరించెనట. అందుకా బుచ్చివెంకు ఇట్లు బదులుపలికెనట.

'పన్నిన సత్ప్రబంధమున బాగును నోగును జూడకీసుచే

మన్ననమాలి మా కులము మాట తలంతురె ? చేమకూర వెం

కన్నకు లోపమేమి ? కులమా కవనానకు ? వేంకటాద్రి రా

జన్న గణించి మీరలు దయామతిఁబ్రోచిన నాకుఁజాలదే ?'

—చాటు. రత్నా. పు. 162.

‡ వెంకటాద్రినాయుడు రఘునాథునకు సమకాలికుడు. కావున బుచ్చివెంకు - వెంకటకవి, ఒకకాలమువారే యగుచున్నారు. వెంకన కులకళంకమును గూర్చిన ప్రస్తావము ఆతని జీవితకాలముననే ప్రవృత్తమైయున్నది. కాబట్టి అవశ్యము విశ్వాస్యమగుచున్నది. అదియట్లుండగా, ఆతని కులతత్త్వమును తెలుపు పలుకులు కొన్ని యాతని రచనలోనే పొడకట్టుచున్నవి. విజయవిలాసకృతి సమర్పణ సందర్భమున తనకును రాజునకును గల సంబంధమును ఇట్లు వాకొన్నాడు.—

'కృతిరత్నంబున్, గేవలభక్తిని, గానుకగావించెద.' (పద్య. 34)

'నాపాలిటి రామభద్రుఁడని బంగరుపూవులఁ బూజచేసి...

సత్కృతికానుకచేసి' (పద్య. 38.)

'ప్రబంధము లెన్నియేని మీ, పేరిట నంకితంబిడిన, బిడ్డల

నెందఱిఁ బేరుపెట్టినన్, తీరునె మీ ఋణంబు.' (ప. 39)

---

*న్యంకు రంకు శబ్దములకు జింక యని యర్థము. రంకు = జారత్వము - అని ధ్వని.

‡ 'ఈ కమ్మప్రభువు పదునాఱవశతాబ్ది తర్వాతఁ గృష్ణాతీరమందలి యమరావతి రాజధానిగాఁ గొంత తెల్గుశీమ యేలినవాఁడు' (చాటు.మంజరి. పు. 46.)

ఇట్లు రాజును దేవునిగాచెప్పుటయు, తన్ను తద్భక్తునిగా చెప్పుకొనుటయు, 'బంగారుపూలతో పూజచేసి కృతిని భక్తితోసమర్పింతు' ననుటయు, 'నా బిడ్డలకు మీపేరు పెట్టుకొన్నను మీఋణము తీర' - దనుటయు ఆత్మగౌరవముగల నియోగి బ్రాహ్మణవిద్వత్కవియెడ - ఆకాలమున పొసగదు. ‡ బ్రాహ్మణులయం దత్యంత భక్తితాత్పర్యములు గల రఘునాథనృపాలు డట్టి వ్రాతలు వ్రాయించుకొనుటయును పొసగదు. మరియు వెంకటకవి,

'అవని నింతటిరా జైశ్వర్యుఁడని నుతించి
కృతులొసఁగఁ గీర్తి కలదని మతిఁదలంచి (ప. 30)

తనకుతానై యర్థించి, తనకృతిని రఘునాథునకు సమర్పించి, తన్మూలమున తాను కృతకృత్యతను గాంచినట్లు సంతసించుకొన్నాడుగాని, 'నీ కృతిని నాకంకితముచేసి నన్ను కృతార్థునిచేయవలసిన'దని రాజు - వెంకటరాజు నర్థించలేదు. ఈయంశము కూడా వెంకటకవి కులతత్త్వమును చెప్పకచెప్పు తార్కాణమే యగుచున్నది. అంత దూరమెందుకు? వెంకటరాజు తనసేవకులలో నొకడని రఘునాథుడు స్వయముగానే చెప్పుచున్నాడు; చూడండి.

'కలనయిన మిమ్ముఁగా కన్యుఁ గొలువనంటి
కృతులొకరికీను, మీకె యంకితములంటి' (వి)—ప. 48.
'క్షత్త్రధర్మమెకద నీకుఁ గలదిమొదలఁ
దమ్ములు సుతుల్ హితులుగూడ మమ్ముఁగొలిచి,
తిపుడు కృతియును జెప్పి మాకింపొనర్చితి'(వి)—ప. 51.

కొలువుకాడయ్యును వెంకటకవి తన కవితామహత్త్వముచేత ప్రభువుగారి మన్ననకు మరింత పాత్రమైనాడు. అతడు లక్ష్మణామాత్యునికుమారుడేగాని బ్రాహ్మణుడుకాడు. ఆయంశమును వెల్లడింపనొల్లకనే కాబోలు వంశవర్ణనమునే వదలివేసినాడు. మొత్తముమీద అతనికులముగూర్చిన జనశ్రుతిలో అసత్యములేదు.

ఈ తత్త్వమెల్ల నాకళించియే శ్రీ తిరుపతివేంకటేశ్వరకవులు,

చ. 'విజయవిలాసకర్త సువివేకి మహాకవి యన్యజాతికిన్
ద్విజునకు నుద్భవించిన సుధీతిలకుండు'— (కలగూరగంప)

అని స్పష్టముగా వక్కాణించినారు.

---

‡ చూ. తంజాపురాంధ్రనాయక చరిత్ర. పు. ౨౩౭.

౨ సారంగధర చరిత్ర చరిత్ర

ఈ సారంగధరచరిత్ర (పద్యకావ్య)ము యొక్క స్వరూపస్వభావాదులను గురించి చర్చించి తెల్పుకొనవలసిన యంశము లనేకమున్నవి. ఈ నాడు ప్రచారములోనున్న సారంగధర - ముద్రిత ప్రతులు మూడు. 1. వేదంవారిప్రతి, 2. వావిళ్ల వారి ప్రతి, 3. కొండపల్లివారిప్రతి. 2, 3 ప్రతులు వేదంవారి ప్రతికి పుత్రికలు. వెంకట్రాయశాస్త్రిగారీ గ్రంథమును 1910 లో ముద్రణము కావించినారు. ముద్రణము ముచ్చటగానే యున్నదిగాని అసలు గ్రంథము మాత్ర మరగొరగా నున్నది. - ఎట్లనగా ? కావ్యారంభమున నుండవలసిన భగవత్ప్రార్థనము; కృతిపతికాశీస్సు; ‡పూర్వకవి పురస్కృతి; కుకవితిరస్కృతి, మొదలగునవిగాని, కవివంశ - కృతిపతి వంశాది వర్ణనలుగాని, షష్ఠ్యంతములుగాని లేక - 'అచ్యుతేంద్ర రఘునాథనృపా' అను సంబోధనపద్యములోనే ప్రథమాశ్వాసము ప్రారంభింపబడియున్నది. కథాభాగమునను, తొలుదొల్త, ప్రబంధకవులు - (విజయవిలాసమున వెంకటకవియును) పాటించిన పురవర్ణనము, చాతుర్వర్ణ్యవర్ణనము మొదలగు గ్రంథభాగ మేమియు లేక కేవల రాజనిర్దేశముతోనే కథ బయలుదేరినది.

ఆశ్వాసారంభాంతములయందు రఘునాథుని సంబోధించు పద్యములున్నవి. వానినిబట్టి గ్రంథ మా రాజున కంకితము చేయబడినట్లు భావింపదగియున్నది; కాని ఆ పద్యములు విజయవిలాసమునుండి యెరవు తేబడినవిగాని, సారంగధర - సొంతములు కావు. గ్రంథ మిట్లన్నివిధములను అందదుకులుగా నున్నది.

'ఇదిగో గ్రంథ మిట్లసమగ్రముగా నున్నది. అందుకు కారణ మిది' యని ముద్రాపకులు - శ్రీ శాస్త్రిగారు మాటమాత్రము సూచనగా నైనను అన్నారు కారు. కాని 'యీ దివ్యప్రబంధము సాహసిక ముద్రణముల పాలై ఈవితీవియు పూదండ చెత్త తొట్టిం బడినదోయను కరణిం బురణించుచుండెంగని, చింతించి, పాటుపడి బాగుపఱిచి ఈ ముద్రణమును...వెలకొల్పినాఁడ'నని ఒకవాక్యము వ్రాసినారు. ఆ సాహసిక ముద్రణ మెట్టిదో - అం దీ గ్రంథ మేరూపమున నున్నదో చూతమన్న యుత్సాహముతో, వ్రాతప్రతికై ప్రయత్నింపగా 1885 నాటి శిథిలప్రతియొకటి లభించినది. చదివిచూడగా, అందును గ్రంథ మాద్యంత మీరూపములోనే యున్నది. శాస్త్రిగారి ముద్రణమున కదియే మాతృక. కావున అందును నా సందేహము తీరలేదు. వ్రాతప్రతులను పరికించినగాని - తత్త్వ మెరుకపడదని యేర్పడినది.

---

‡ 'విజయ' లోను పూర్వకవిప్రశంస - కుకవి తిరస్కరణము చేయబడలేదు.

అంతట నేను తంజావూరు సరస్వతీమహాల్ పుస్తకాలయములోని వ్రాతప్రతుల పాఠములను సంపాదించితిని. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములోని వ్రాతప్రతులను పరిశీలించితిని. చూడను చూడను 'సారంగధర' కావ్యము వింతవింత రూపములతో పొడకట్టసాగినది.—

శ. ర. కర్త చదివినప్రతి మూడాశ్వాసములుకలది. బ్రౌను పఠించిన ప్రతియును ఆశ్వాసవిభాగము కలదే. అప్పకవికి దొరికినప్రతిలో ఆశ్వాసవిభాగమున్నదో లేదో అతడు చెప్పలేదు.

తంజ. ప్రతులలో, ఒకరెంటిలో కావ్యము సర్వము నేకాశ్వాసముగానే యున్నది. అందు ఆశ్వాసాద్యంతపద్యములు లేనేలేవు. ఒకప్రతిలో విజయవిలాసపు పీఠిక పద్యములతోను, ఆశ్వాసాద్యంత పద్యములతోను - గ్రంథము మూడాశ్వాసములుగా నున్నది. మరియొకప్రతిలో - పీఠికపద్యములులేవు. ఆశ్వాసాద్యంతపద్యములు మాత్ర మున్నవి.— (ఇదే 1885 ముద్రణమునకు మాతృక.)

మద. తాళ. ప్రతులలో నొకదానిలో, ఈగ్రంథము నాలుగాశ్వాసములుగా విభక్తమై యున్నది. ఆ విభాగమిట్లు.—

(1) ప్రథమాశ్వాసములోని, ౧ మొదలు ౧౧౩ పద్యమువరకును, మొదటి ఆశ్వాసము.

(2) ౧౧౩ తరువాత, 'అవధరింపు మనంతరంబ' అను నొకవచనముతో, ౧౧౪ మొదలు, ద్వితీయాశ్వాసములోని - ౧౩౯ వరకును రెండవ ఆశ్వాసము.

(3) ఆ ౧౪౦ మొదలు, తృ. లోని ౧౦౭వ వచనములో 'అద్దేవి పరిదేవనంబు కావించుచుండె' అన్నంతవరకును మూడవ ఆశ్వాసము.

(4) అది మొదలుకొని తృ. లోని ౨౭౦. (గ్రంథాంతము) వరకును నాలుగవ ఆశ్వాసము.

ఇంకను విశేషమేమనగా - ఈ నాలుగాశ్వాసముల ఆద్యంతములయందు,

శా. 'శ్రీకంఠుఁ మునివంద్యునిఁ నిగమ సంసేవ్యుఁ హరుఁ శంకరుఁ
లోకాధీశుని భక్తవత్సలు దయాళుఁ రాజచూడామణిఁ
భూకాంతామణి స్యందనుఁ విషధరుఁ భోగీంద్ర సద్భూషణుఁ
నాకేశప్రముఖామరార్చితు నుమానాథుఁ బ్రశంసించెదఁ.'

క. 'శ్రీకర ముని మానస కమ, లాకర హంస స్వరూప హైమవతీ కాం
తాకర పీడన భక్త వ, శీకర సుగుణాభిలాష శేషవిభూషా.

క. 'శ్రీశైల బిల స్తుత సు, శ్రీశైల బిలాధివాస శిష్టాఖిల లో
కేశ సుధాభోజనపథ, కేశ సుధాభోరుదేహ కీర్తిసమూహా.'

క. 'శ్రీకంఠ భక్తవత్సల, లోకైకత్రాణ గుణవిలోల విమల సు
శ్లోకా సమగ్ర నిరత, శ్రీకా పురదైత్యహరణ శేషాభరణా.

క. 'శంకర సమస్త సుజన వ, శంకర హరిణాంకజూట సకలాహిత నా
శంకర నిరంతరాశ్రిత, కింకర రక్షాధురీణ కేశవబాణా.'

ఇత్యాదిగా ఈశ్వరాంకితములయిన పద్యములున్నవి. ఇట్లే నాలుగాశ్వాసములుగా విభజింపబడి - ఈశ్వరాంకిత పద్యములు గల్గిన శిథిలప్రతి యొకటి తమకు భారతీతీర్థలో దొరకినట్లు శ్రీ తాపీ ధర్మారావునాయుడుగారు †భారతిలో ప్రకటించియున్నారు.

ఈకావ్య మిట్లు వివిధ ప్రతులలో వివిధాకృతులతో నుండుటకు కారణము నాకిట్లు తోచుచున్నది.

సారంగధర-పుట్టుకలో సర్వమును - ఏకాశ్వాసమే. గ్రంథ మెవ్వరికిని అంకితము చేయబడకయు, అందువల్లనే ముందు వెనుకల కొరవలు పూరింపబడకయు నిలిచిపోయినది. కాలము గడవను గడవను వ్రాయసకాండ్లు - దాదాపు 700 పద్యముల గ్రంథము ఏకటాకీన చదువుట విసుగుపుట్టించునని కాబోలు, ఎవరి యిష్టము వచ్చినట్లు వారు ఆశ్వాసవిభాగముచేసి వ్రాసికొన్నారు. ఆశ్వాసాద్యంతములు ఏ పద్యములును లేక బోసిగా నుండుట కిచ్చగింపక ఒకరు విజయవిలాసపు పద్యముల నందు చేర్చినారు. వేరొకరు స్వవిరచితములయిన ఈశ్వరాంకిత పద్యములతో ఆ తావులను పూరించినారు. ఇంకొకరు, వెంకటకవియే ఆగ్రంథమును రఘునాథుని కంకితము చేసినట్లుగా, విజయవిలాసపు పీఠిక పద్యములతో-'అచ్యుతేంద్ర రఘునాథుఁడె శ్రీరఘునాథుఁడెన్నఁగ' అను పద్యము వెంట;

♦గీ. 'అనుచు హరువులు భావముల్ వనుచురీతి
ధరఁజెలంగెడు సారంగధరచరిత్ర
మతులమతిఁగూర్చి ఘనుల సమ్మతుల నేను
కావ్యగావింప మది వేడుకను దలంప.'

అను పద్యమును చేర్చి గ్రంథమును సాగించినారు. ఈ యుత్తమకృతికి ప్రారంభపద్యము లేలేకపోవలె నని ఆ కొదవతీర్చిన పెద్దలును లేకపోలేదు. తంజ.

† చూ. విభవ చైత్ర సంచిక.

♦ ఈ పద్యమును బ్రహ్మ. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు దయతో నొసగినారు.

ప్రతులలో నొకదానిలోను, మదరాసు ప్రతులలో నొకదానిలోను ఈ క్రింది పద్యములున్నవి.

ఉ. “శ్రీసతిదక్షుఁడైన సరసీరుహనేత్రుఁడు విశ్వగాత్రుఁ డ
బ్జాసన పాకశాసన హుతాశన ముఖ్య సురేంద్రరక్షితో
ద్భాస దయాసముద్రుఁడు సదానతరుద్రుఁడు భద్రుఁడర్మిలిన్
భాసురలీల లోకములఁ బ్రస్తుతికెక్కఁగఁ బ్రోచుఁగావుతన్.

చ. ఘనతరచంచరీక పరికల్పితవేణి శుకానురాగ సం
జనిత విపంచికాకలిత సారసపాణి సుధాసమగ్ర సు
స్వనయుతమంజువాణి వరచారు విలోకన 1 హంసయేణి యు (?)
వ్వనజజురాణి వాణి మృదువాక్యసమృద్ధియొసంగుఁగావుతన్.

క. త్రిజగన్మంగళదాయకు, నిజభక్తత్రాణ నిరతు నిర్మలచరితున్
అజముని పూజిత చరణుని, గజముఖుఁడగు నేకదంతు గణపతిఁగొలుతున్.

సీ. వరవేదశాస్త్రార్థ వల్మీకి వాల్మీకి, వాసుదేవస్తుతోల్లాసు వ్యాసు,
రమణీయగాత్ర ప్రభారవి భారవిఁ, 2 గరకంఠహృద్భాసుఁ గాళిదాసు,
పద్మాకటాక్షసంభవభూతి భవభూతిఁ, దార్కికచర్చితో ద్దండి దండిఁ,
గలితశబ్దార్థ సంఘట్టు నన్నయభట్టు, 3 భీమలబ్ధకవిత్వధాము భీము,
గీ. సుజననుతరాజి (?) తిక్కనసోమయాజి, భూరి కవిరాజు బమ్మెరపోతరాజు
మొదలుగాఁగల సుకవుల సదమలముగఁ, దలఁచి యంజలిగావించి తగ నుతించి.

వ. అని యిష్టదేవతా ప్రార్థనంబును సుకవిజన వందనంబునుం గావించి యే నొనర్పం బూనిన సారంగధరోపాఖ్యానమునకు కథాక్రమం † బెట్టిదనిన.

సీ. ద్విజరాజ విలసనోత్తేజమై యుండియు, నక్షత్రశూన్య $ వన్యాచయంబు,
చక్రేశ్వరానంద సంయోగమయ్యును, పంకజ విధ్వస్త భాసురంబు,
ఆర్య సంశ్రయధామమై యొప్పుచుండియు, విగత విరూపాక్ష విమలతలము,
శూద్ర సత్తమ వర శోభితంబయ్యును, శూద్రకరహిత విశోకయుతము,

తంజ. ప్రతిపాఠములు.— 1 ‘హంసవేణియా.’ 2 ‘కరవిర కరకంఠహృదయ వ్యాసుఁ గాళిదాసు.’ 3 ‘భీమలజ్జకవిధ్యాము భీము.’

† తంజ. పా.—‘బెటువలెనుండెను.’

$ ‘పుణ్యాచయంబు.’

‡ ఖండ ఖిళదండ చండ దోర్దండ పాలి
మలయ మాళవదేశ సన్మధ్యమంబు
... ...
సాంద్రవైభవ [శుభ] కరము రాజమహేంద్రపురము.

వ. అందు.— క. రాజనరేంద్రుఁడు.” అని కథాప్రారంభము.

అస్వారసములును, తప్పులుప్పులును నైన పై పద్యములు చేమకూరకవి కృతము లనుకొనదగదుగదా. (ఈ తరగతికి చెందిన మరికొన్ని పద్యములు వేటవర్ణనకు సంబంధించినవి దొరకినవి. ప్రక్షిప్తములని స్పష్టముగా తెలియుచున్నందున వదలివేసితిని.) - ఇట్లు పలువురచేతులలోబడి గ్రంథము పలురూపములు పొందినది. దీనికంతకును మూలము ఆగ్రంథము అసమగ్రముగా నుండుటయే. అట్లసమగ్రముగా పడియుండుటకు కారణమేమో తెలియరాదు.

'విజ'— పీఠికలో వే. వేం. శాస్త్రిగారు 'సారంగధరచరిత్ర దీనికన్న మున్నుగా రచించినట్లున్నదగియున్న'దన్నారు. అట్లున్నమాట నిజమేగాని, ఇదే మొదటిరచన యైనయెడల ఇట్టి చక్కని కావ్య మొకటి సర్వసిద్ధముగా చేతిలోనున్నప్పుడు కవి దానిని తనప్రభువున కంకితముచేయక దొంగలకుతోలనేల? పిమ్మటి కృతియైన విజయవిలాసములో సారంగధర ప్రస్తావమైనను లేకపోవుటకు హేతువేమి? అను ప్రశ్నలకు సమాధానము వెదకవలసివచ్చునుగదా ?

మొత్తముమీద మొదటిరచన యగుటచేతనో, స్వతంత్రరచన కాక మరియొకరి కృతికి అనుకృతి యగుటచేతనో (చూ. కవితావిశేషములు) మరి యేకారణముననోగాని సారంగధరచరిత్ర రచన విజయవిలాసరచనమంత సరసముగను - పరిణతముగను లేదు. చాల అశ్రద్ధగా రచింపబడినట్లు పడుచున్నది. కవి గ్రంథమును పూర్తిచేసినపిమ్మట మరల నొకతూరి పరిశీలించి సంస్కరించుకొన్నట్లును లేదు. అందువలననే యతి ప్రమాదాది దోషములుకూడా అట్లే నిలిచియున్నవి.

3 పాఠ పరిశీలనము

కీ. శే. వేదం వెంకటరాయశాస్త్రిగారు పెక్కు ప్రాచీనగ్రంథములను దిద్ది ముద్రించియు, అనేక కావ్యములకు టీకలు వ్రాసి ప్రకటించియు, ఆంధ్రభారతికి అఖండసేవ చేసినవారు. సాధుపాఠమును నిర్ణయించుటయందును- సముచితార్థభావ

‡ తంజ. పా.—'ఖండనోద్దండ మండలాఖండ తండ, చండ దోర్దండ పాలిత మండలంబు మలయమాళవదేశ సన్మధ్యమంబు, సాంద్రి సుకరము రాజనరేంద్రవరము.'

తాత్పర్యముల నావిష్కరించుటయందును, వా రప్రతిమానులని ప్రతీతి. ఆ ప్రతీతిని బట్టియే నేనును,

'పాండిత్యంబున కేమి ? ప్రౌఢ కవితా వ్యాపార సందర్భవాక్
శౌండీర్యంబుల కేమిగాని, రసభావ స్వతాత్పర్య భావార్థపుం
బండారంబును విప్పి నీ పగిదిఁ జెప్పంజాలు ధీశాలి యొ
క్కండుఁ లేఁడుగదయ్య మాకు నిఁక వేంకట్రాయధీమన్మణీ.'

అని వారి న్నుతికి వగచితిని. తమకుగల పాఠనిర్ణయ ప్రభావమునకు తార్కాణగా, ఆ శాస్త్రిగారే - శృం. నై. అవతారికలో 'ఉక్త బళ్ళారి వృత్తాంతము' నొక్క దానిని తెలుపుకొనియున్నారు. దాని సారాంశ మేమనగా.—

'రతిక్రీడా హంసమోహా గ్రిహాణ శశిభృత ప్రార్థనోన్నిద్రి తారా
పతియై దుఃఖించు సత్యప్రిస్పమర నిజదృగ్బాష్పధారాగతుండుఁ'

అను పూర్వముద్రిణ పాఠమును, *మూలగ్రంథ సాహాయ్యము లేకయే - 'రతిఁగ్రీడా' 'గహిళ' 'శశు' 'ప్రార్థితో' 'సద్యః' 'తేందు' - అని సవరించి అర్థము చెప్పిరట. అందు కచటి పండితులు బళిబళి యని సాధువాదములు పలికి అభినందించిరట. పిమ్మట చూడగా ఆ సవరణ మూలమునకు సమ్మసరిపోయియుండెనట ! మూలము నెరుగకయే అనువాదమును సవరించుట, అది మూలమునకు సరిపోవుట అద్భుతమయిన సంగతిగదా ! వారి పాఠనిర్ణయప్రజ్ఞ అంత నిపుణమన్నమాట. అట్టి ప్రజ్ఞావిశేషముగల ఆ శాస్త్రిగారే ఈ సారంగధరను పరిష్కరించి టీకతో గూడా ప్రకటించినారు. కారణమేమోగాని, పరిష్కరణము-టీకయును, వారి పేరుప్రతిష్ఠల కేమాత్రమున్ను తగినవిగాలేవు. అంతేకాదు, చూడను చూడను ఆ శాస్త్రిగారు సర్వసామాన్యములైన ప్రమాదములను గుర్తింపగల మెలకువయైనను లేని వారనియు, వారి 'ఉక్తబళ్లారి వృత్తాంతము' ఉత్త బూటకమో, లేక 'మిడతంభొట్లు జోస్యమో' అయ్యుండవలె ననియు, అనుకొనుట కనువుగా నున్నవి. ఎందుకు విస్తరము ?

వారిప్రతిలో నాబుద్ధికి పొడకట్టిన పాఠదోషములు 510. వారిటీకలో నా దృష్టికందిన అర్థదోషములు 385. వెరసి 895. ఒక అయిదింటిమాటకేమి 900 అనండి. అసలు గ్రంథసంఖ్య ఆరువందల యెనభైతొమ్మిదే సుమండీ !

---

* ఆ వృత్తాంతము సత్యమే అయ్యుండవచ్చును గాని, వారు చేసిన సవరణ మాత్రము సరియైనదిగా లేదు. ఆ చర్చకిది చోటుకాదు.

శాస్త్రిగారి పాఠదోషములు 510 లోను సగానికి సగము (వారిచే నిరసింప బడిన) సాహసికముద్రణమునుండి దిగుమతియైనవే. శాస్త్రిగా రేలకనుగొనలేక పోయిరోగాని, అవి చాలా అల్పములైన దోషములు. చూడండి. మాదిరికి రెండు మూడు.

శాస్త్రిపాఠము	సాధురూపము	పుట
సారంగధరుఁడు	సారంగరథుఁడు	౨౪౪
నల్లని చెంగల్వదొన	చల్లని చెంగల్వదొన	౪౮౪
గగుర్పొడవఁగ	గగుర్పొడువఁగ	౩౬

సాహసికముద్రణములోని ఒప్పు లనేకము శాస్త్రిగారి సవరణలో తప్పులుగా విపరిణామమును పొందినవి.—

పుట — సా. ము. పా.		శా. పా.
౧౭౫	కలకల నగుమోము	కళకళ...
౧౮౭	పాయక తోడుకొని	పాయకఁదోడు...
౩౭౨	తాన తెలుపు	తానఁదెలుపు
౨౮౯	నావిరహాత్రి	తావిరహాత్రి
౩౫౩	ఒసపరి	ఒకపరి
౧౮౨	నాసదనంబు	నావదనంబు-(మొదలైనవి.)

చాలాదోషములకు కారణము శాస్త్రిగారికి తెనుగు స్వభాష కాకపోవుటయే యనిపించుచున్నది. —

చూ. 'చుటుక్కు' (పు. ౩౭౩) 'ఈదళ్ళు' (౪౨౪) 'తాళిమి' (౧౬౩) 'ఁగవఁగ' (౩౬౭)

వారు సంస్కృతమున పెద్ద పండితులని పేరు. సుప్రసిద్ధమయిన 'పరంజ్యోతి' శబ్దము నెరుగక 'పరజ్యోతి' అని దిద్దినారు; (చూ. పు. ౨౦). 'పరంజ్యోతి'కి ప్రయోగములు చాలా ఇచ్చియున్నాను. అయినను ఇంకొకటి.

'త్వంహి బ్రహ్మ పరంజ్యోతి, ర్గూఢం బ్రహ్మణి వాఙ్మయే
యం పశ్యం త్యమలాత్మాన, ఆకాశమివ కేవలమ్.' (భాగ. 63 - 35)

'పరంజ్యోతిః జ్యోతిషామపి ప్రకాశకత్వా దవిషయః' అనివ్యాఖ్య.— 'పరం జ్యోతిః సమస్త తేజస్సులను ప్రకాశింపజేయువాడవును' అని ఆంధ్రటీక.

సిద్ధనగౌడుని యక్షగానమునను – 'అవిరళపరంజ్యోతిస్వరూపా.' అని ప్రయుక్తమైయున్నది.

ఆంధ్రవ్యాకరణవిషయమునను శాస్త్రిగారి వ్రాతలను, సంస్కరణలను తటాలున నమ్ముటకు వీలులేకున్నది.— (చూ. 'అడలకువమ్మ - తప్పకువమ్మ.' పు. ౪౨౫.) 'వెలచేలములు' (పు. ౩౨౨.) 'చదలి' (౫౧౧) 'ప్రాయంపు' (౧౫౦.)

యతిప్రాసదోషములకు.—(చూ. పు. ౨౫౯. ౩౬౧.)

ఆటవెలది తేటగీతులను గురుతించుటలో వారు తారుమారగుచుందురు. (చూ. పు. ౫౪. ౧౮౫.)

పూ. ము. లో 'ఆ. వె.' అని సరిగా నుండగా అది తప్పనుకొని శాస్త్రిగారు 'తే. గీ.' అని సవరించినారు. (చూ. పు. ౩౨౫.)

పూ. ము. లో 'గీ' అనడానికి బదులుగా 'ఉ' అని పొరపాటున అచ్చుపడినది. ఆ పొరపాటునైనను గమనింపక ఆ శాస్త్రిగారును 'ఉ' అనియే ముద్రించినారు. (చూ. పు. ౪౪౩.)

ఇట్లు పూ. ము. లోని అచ్చు పొరపాటులనైనను గమనింపక 'అసలుకు సరియైన నకలు'గా ముద్రించిన శాస్త్రిగారు - 'ఈ దివ్యప్రబంధము సాహసిక ముద్రణములపాలై ఈవితీవియు పూదండ చెత్త తొట్టింబడినదో యను కరణింబురణించుచుండం గని, చింతించి, పాటుపడి బాగుపఱిచి ఈ ముద్రణమును...నెలకొల్పినాండను."— అని వ్రాయుట తగునా ? ఇట్టి వ్రాతలు పుస్తక విక్రేతలు వ్రాయదగినవి గాని, ప్రామాణికులును - భాషారాధకులును నైన పండితులు వ్రాయదగిన వగునా ? ఆ శాస్త్రిగారిచే ఈసడింపబడిన సాహసిక ముద్రణము ముఖపత్రముమీదగూడా, "ఈ గ్రంథము లేఖకప్రమాదజనిత దోషంబులు లేనటుల పండితుల సహాయముచేం బరిష్కరింపంబడి......ప్రచురింపంబడియె" అని యున్నది.

మరి ఆ వ్రాతకును శాస్త్రిగారి వ్రాతకును భేదమేమి ? ఏమనగా— సాహసికముద్రణపు వ్రాతను పండితలోకము నమ్మలేదు; అందువలన చెడలేదు. శాస్త్రిగారి వ్రాతను నమ్మినది; అందువలన చెడినది. ఇంతేభేదము.

శాస్త్రిగారి ప్రతి యిట్లు పూర్వముద్రణ ప్రమాదములతోను, అపపాఠములతోను, వారి దిద్దుబాటువలన పొసగిన దొసగులతోను నిండి దుర్గ్రాహ్యముగా నున్నందున గ్రంథమునకెల్ల జీర్ణోద్ధారమే కావలసి వచ్చినది. అంతట నేను బహుశ్రమకోర్చి యీ క్రింది గ్రంథసామగ్రి సహాయమున సాధుపాఠములను యథామతి సంతరించుకొన్నాను.

(1) 1885 సం. ముద్రితప్రతి.

(2) తంజావూరు సరస్వతీమహాల్ తాళపత్త్రప్రతులు. 5

(*a*) 203. సమగ్రము.

(*b*) 204 *D* 279. ప్రథమాశ్వాసము 144 వ పద్యముతో ప్రారంభము. గ్రంథ పాతములున్నవి. ఆశ్వాస విభాగముగాని ఆశ్వాసాంత పద్యాలుగాని లేవు. ఒకేక్రమములో వ్రాయబడియున్నది.

(*c*) 205. సమగ్రము. సర్వంబు నేకాశ్వాసము.

(*d*) 206. ఈప్రతి ద్వి. ఆ. లో 173 వరకే ఉన్నది.

(*e*) 207. ప్రథమాశ్వాసము లేదు. ద్వి. ఆ. రెండవపద్యముతో ప్రారంభము.

(3) మదరాసు - ప్రా. పు. భాండాగారములోని వ్రాతప్రతులు. 4

877.	తాటియాకులప్రతి - సమగ్రము.	
879.	కాగితముల ప్రతి - ,,	(లఘుటీక.)
880.	,, ,, ,,	(సవ్యాఖ్యానము)
169.	తాటియాకుల ప్రతి.	

(4) నవనాథచరిత్ర.

(5) బాణాల శంభుదాసుని ద్విపద - సారంగధర.

(6) కూచిమంచి తిమ్మకవి ,, ,,

(7) శబ్దరత్నాకరము.

(8) బ్రౌణ్యనిఘంటువు.

(9) అప్పకవీయము.

పై పుస్తకములలో పాఠనిర్ణయమున నాకెక్కువ తోడుపడినది గౌరన నవనాథచరిత్ర. కారణ మేమనగా ఈ సారంగధరరచన కదియే మూలము. (వివరములకు (చూ. 'కవితావిశేషములు.')

శబ్దరత్నాకరమునను, బ్రౌణ్యనిఘంటువునను ఉదాహృతములైయున్న పద్యములవలన నాకెన్నో సంశయములు తీరినవి.

౪ వ్యాఖ్యాన వ్యాఖ్యానము

ఇక వ్యాఖ్యానము సంగతి.— శాస్త్రిగారు మూలముతో వ్యాఖ్యాన మొకటి ముద్రించినారు. అదే పూర్వటీక. దానినే నేను, పూ. టీ. అని వ్యవహరించినాను. మూలమువలెనే ఆ వ్యాఖ్యానముకూడా బహువిధదోష భూయిష్ఠముగా నున్నదని వ్రాయవలసివచ్చినందుకు చింతించుచున్నాను.

అసలు పద్యములు 689. అందులో 90 కి-వ్యాఖ్యానము లేనేలేదు. 471 కి-లఘుటీక ఒకటి-రెండు పదములతోనే ముగిసినది. మిగిలిన 128 పద్యములకు మాత్రమే కొంచెము విపులమైన టీక. ఆ కొంచెము టీకలోను తేలిన తప్పులు 385. ఈ నాటి టీకలలో †'పాండురంగ' టీకవంటివి అఘ్రాఘములు కొన్ని లేకపోలేదుగాని, మరి ఇంత యన్యాయపుటీక యెక్కడను నా కగపడలేదు. తొలుత చదివినప్పుడు, ఈ టీక నిజముగా-ఆంధ్ర మల్లినాథు డనిపించుకొన్న శాస్త్రిగారిదేనా అన్న సందేహము కలిగినది. ముఖపత్రముమీది 'స్వవిరచితవ్యాఖ్య' అన్న అక్షరములను చూచుటతోనే తొలగినది.

ఆం. ప్ర. విమర్శ. అవతారికలో ఆ శాస్త్రిగారే సెలవిచ్చినట్లు - కతిపయ పదములకు సజీవ నిర్జీవ సాధనములచే అర్థమెఱుంగుట గ్రంథార్థమెఱుంగుట కాదు. గ్రంథార్థములో అన్నిపదములయర్థము, వాక్యములయర్థము, కథాసందర్భము, రసంబు నుంగూడఁజేరును. శాస్త్రిగారికావ్యములోని అనేకపద్యములకు, వాక్యములకు, పదములకు గల - అర్థవిశేషమును అర్థమును గుర్తింపలేదు; సరిగదా - పైపెచ్చు విపరీతార్థములను వ్రాసినారు. చూడండి.

(1) చిత్రాంగి పలువరుస వజ్రముల తలలయందు మనెడిదట! (పు. ౩౪౦)
(2) సూర్యునికి మందేహులతో పోరు రాత్రియందట! (పు. ౨౭౨.)
(3) కూతలనగా - వేదపాఠములట! (పు. ౩౧౩.)
(4) అనూరునిమీద గంగ ప్రవహించినదట! (పు. ౪౭౪.)
(5) బంగారుసమూహమట! (పు. ౨౧౨.)
(6) లోకములో బంగారురూక లేదట! (పు. ౧౮౩.)
(7) సాయంకాలముయొక్క యెఱ్ఱచీకటులట! (పు. ౨౭౧.)
(8) నల్లనిచెంగల్వదొనయట! (పు. ౪౮౪.)
(9) ఆనాడు దేవదానవులు తరిచినవి మందరపర్వతమునట! (పు. ౩౦౭)
(10) గుఱ్ఱముతలమీద బిరుదుగా 'తలగడ' పెట్టుమరట! (పు. ౮౭.)
(11) సుబుద్ధి సారంగధరునికి కాలు అడ్డముపెట్టినాడట! (పు. ౧౫౬.)
(12) తలగుచ్చి కౌగిలించుట యనగా శిరస్సును పొడిచి ఆలింగనముచేయుట యట! (పు. ౨౯౦.)

---

† ఈ గ్రంథములో దొరలిన పాఠదోషములు పెక్కులు శాస్త్రిగారు తమ యొద్ది ప్రతిలో సవరించిపెట్టుకొనియున్నారని వినికి. అది నిజమే యయినచో శిష్యులు వానిని వెల్లడింతురుగాక.

(13) బిడ్డకుట్టులనగా - లేవి ళ్లట!! (పు. ౨౬౨.)
(14) ‡ మాడెత్తుమాట - అంటే, అధికమైనమాట యట ! (పు. ౫౭.)

ఎన్నని చూపించను ? వ్యాఖ్యానమంతా యిట్లేయున్నది.

నిఘంటువులలో నున్న పదములకును అపార్థములు వ్రాసినారు.

పుట	పదము	శా. టీ.	సరియైనఅర్థము
౬౫	కాఱడవి	నల్లనైన వనము	దట్టమైనఆడవి
౬౯	కారుపోతు	మదించినదున్న	అడవిదున్న
౭౯	పంచకము	గుండెలు	గుఱ్ఱముయొక్క పిరుదు
౧౨౬	కోటేరు	నాఁగటిచాలు	కాడికి తలక్రిందుగాఁగట్టిన నాఁగలి
౨౪౬	వసులపాఁతర	ఇనుపమేకులస్థానము	పందెపు కోడిపుంజు
౧౭౧	పికము	చిలుక	కోకిల
౨౭౩	లతాంతము	చిగురు	పువ్వు
౨౫	నుదుటఁ	కంటిఱెప్పమీఁద	నొసటియందు

పాఠకులారా, చిత్తగించితిరా వ్యాఖ్యానవైఖరి ? చిట్టచివరకు 'పికము = చిలుక; నుదురు = కంటిరెప్ప' అనేవరకు దిగినదికదా ! మరి యీ పనికిమాలిన కసుమాలపు వ్రాత - అంతా, ఆ శాస్త్రిగారిదే అయ్యుండునా ? 'స్వవిరచితవ్యాఖ్య' అని ఆయనగారు వ్రాసిన వ్రాసిరిగాక నమ్మదగియున్నదా ! కాకపోతే మరి,

౫ పూ. టీ. కర్త యెవరు ?

అంటారా ? మనవిచేస్తాను. సత్యము చెప్పక తప్పదుగనుక చెప్పుచున్నాను. మదరాసు ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారమున ప్రతిపద టీకా సహితమైన కాగితపు వ్రాతప్రతి యొకటి యున్నది †అందలి టీక వాడుకభాషలో ఉన్నది. శాస్త్రిగారు

‡ 'గోరంతదీపంబు కొండలకువెలుగు - గోపాలక్రిష్ణమ్మ గోవులకువెలుగు;
మాడంతదీపంబు మేడలకువెలుగు - మాచిన్ని అబ్బాయి మాకళ్లవెలుగు'
— గేయము. (ప్రాచీనము.)

† 'ఆటీకను వ్రాసినవారు జూలూరి అప్పయ్యగారు, అని అంటారు కాని మనుచరిత్రకు చక్కనిటీక వ్రాసిన ఆ పండితుడు - 'పికము = చిలుక' - 'నుదురు= కంటిరెప్ప' అనురీతి తప్పుటీకలు వ్రాయునా ?

బ్రౌను - అప్పయ్యగారినిగురించి యిట్లు వ్రాసినాడు.

'Zuluri Appaiia, a poet and grammarian who at my desire wrote Telugu commentaries on the Manucharitra, the Vijaya-vilasam and some other poems.'

Other poems లో సారంగధరచరిత్ర ఉన్నదికాబోలు !

ఆ టీకనే యెత్తి వ్రాసికొని, లేదా వ్రాయించుకొని, గ్రంథవిస్తరభీతిచే కాబోలు లఘూకరించి, తమ సొంతటీక యనిపించుటకు కాబోలు నిజ గ్రాంథికభాషలోనికి మార్చి ముద్రించినారు. వారు ఆభాషను మార్చినవిధమూ, ఆ మార్పువల్ల ఆ టీకకు కలిగిన గుణదోషములు మీకు తెలియుటకు కొన్ని పంక్తు లుదాహరిస్తాను.

(1) వ్రాతప్రతి. (౧-౪. క్రింద.) "యీ పద్యగీతిలో కర్తృక పదము 'ఆరాజు' అని చెప్పుటచేతను ఆ రాజనరేంద్రునియందు చంద్రత్వారోపణచేసి అర్థద్వయము గలుగచెప్పినాడు."

శాస్త్రీగారిమార్పు.— 'ఈపద్యములో రాజనరేంద్రునియందు చంద్రత్వారోపముచేత అర్థద్వయము కలదు.'

చంద్రత్వారోపమునకు గల కారణము, శాస్త్రీగారి మార్పులో ఎగిరిపోయినది.

(2) వ్రా. ప్ర.— (౧—౩౮) "చొక్కులురంజిల్లక = శ్రమనివారణమయ్యేటట్టుగా."

శా. మా.— 'శ్రమలు నివారణమగునట్టుగా.' (తప్పు. చూ. పు. ౪౧)

(3) వ్రా. ప్ర.— (౧ - ౫౩) "ఆరితేఱి"

శా. మా.— 'ఆఱితేఱి' (తప్పు. చూ. పు. ౫౫.)

(4) వ్రా. ప్ర.— (౧ - ౧౭౨) "శిలాపట్టభంగములు.— సిలా = రాళ్లయొక్క, పట్టభంగము = మెట్లు."

శా. మా.— 'శిలా = రాతియొక్క, పట్ట = బల్లలయొక్క, భంగంబులు = మెట్లు.' (తప్పు. చూ. పు. ౧౨౫.)

(5) వ్రా. ప్ర.— (౨-౪౮) "రూకంతగానిలేదు.— రూకకంటే అధికములేదని అర్థము; బంగారు రూకలే నని భావము."

శా. మా.— 'రూకం...లేదు = ఇంచుకంతయేని లేదు. (బంగారురూక లేదనియు భావము. (తప్పు. చూ. పు. ౧౯౪.)

(6) వ్రా. ప్ర.— (౨-౧౬౦) "సంజకెంజీకటుల్ = సాయంకాలపు సంధ్యారాగములు."

శా. మా.— 'సంజ కెంజీఁకటుల్ = సాయంకాలముయొక్క యెఱ్ఱచీఁకటులు.' (తప్పు. చూ. పు. ౨౮౨.)

(7) వ్రా. ప్ర — (౨-౧౯౯) "ద్విజకులమ్ముల కూఁతలు = బ్రాహ్మణసమూహముల యొక్క ధ్వను లని యర్థాంతరము."

శా. మా.— 'ద్విజ...తలు = బ్రాహ్మణసమూహముల వేదపాఠములు. (తప్పు. పు. ౩౧౩.)

(8) వ్రా. ప్ర.— "విషాణ = కొమ్ముల"

శా. మా.— 'విషాణ = కొఱలతో' (తప్పు. పు. ౪౩౪.)

మరియు, శాస్త్రిగారు గ్రహించిన ముద్రణప్రతిలోని మూలమునకును, టీకా పుస్తకములోని మూలమునకును పాఠములలో కొన్ని భేదములున్నవి. వానిని గమనింపక వారట్లే ముద్రించినారు. అందువల్ల శాస్త్రిగారి టీకలో మూలభిన్నములు; అమూలకములు నగు పదము లనేక మేర్పడినవి. మచ్చుకొక నాలుగైదు.—

	మూలములో	టీకలో
౧-౫౩	ప్రాదుర్భవంబై	ప్రాదుర్భవంబునఁ
౧-౭౫	తమతోడ	తమితోడఁ = ప్రేమతో
౧-౪౦	ఇరువంకలను	ఇరు పక్కియలఁ
౧-౧౨౭	గ్రస్త	స్రస్త
౧-౧౨౭	[1]బిరుదైక	బిరుదాంక
౨-౧౬౯	వాల్నిలిపి	[2]వాలుపఱిపి
	అమూలకములు - వానికి టీక.	
౧-౬౧	విజృంభించి = సామర్థ్యమును ప్రకాశింపఁజేసి	
౧-౪౨	వాగెలోన్ = కళ్లెమును తగిలించుటలో	

ఈ యుదాహృత గ్రంథమువల్ల, శాస్త్రిగారు మూలగ్రంథమును వలెనే - టీకను గూడా సవరించినవారేగాని తత్కర్తలు కారని నిర్వివాదముగా ఏర్పడినదిగదా. ఇట్టి బహిరంగసత్యమును మరుగుపరిచి, పెద్దలయిన శాస్త్రిగారు— ఆటీకను 'స్వరచిత వ్యాఖ్య'గా ప్రకటించుకొన్నారు. అంతటితో తృప్తిపడక, 'విజ' - 'విన్నపము'లో—

'సారంగధరచరిత్రమును మద్విరచిత విపులవ్యాఖ్యతో పూర్వతరమాసంబున ప్రకటించినంతట దానిని రసికులు హర్షపూర్వకముగా పరికించినవారై...యీ రసోత్తర ప్రబంధమును సయితము ఎల్లవారికిని సుబోధంబగునట్లు *మద్విరచిత విపుల వ్యాఖ్యానముతో ప్రకటింపుదునుగాక యని తమ యీప్సితమును దెలియఁజేయుడు... ‡సకల సౌకర్య సంపన్నంబుగా ఈ ముద్రణమును సమకూర్చినాఁడ.'

1-2 ఫుట్ నోటులో ప్రమాదమున జారిపోయినవి.

* ఆ రసికులు 'త్వద్విరచిత విపుల వ్యాఖ్యానముతో ప్రకటింతువుగాక' అని అనియుందురుగాని 'మద్విరచిత వ్యాఖ్యానముతో ప్రకటింపుదునుగాక' అని అనియుందురా ?

‡ విజయవిలాస టీకకూడా తప్పులతో నిండియున్నదని శ్రీ తాపీ ధర్మారావునాయుడుగారు ఆంధ్రదేశమున అనేక స్థలములలో (నెల్లూరిలోను) ఉపన్యాసములు చేసియున్నారు. ఆ టీకయును శాస్త్రిగారి సొంతము కాదటగదా !

అనియును వ్రాసినారు. ఎంతటి సాహసము! ఇతర రచనను స్వరచితముగా ప్రకటించుట గొప్ప తప్పుకదా! సత్యమేనాటికైనను బయటపడక మానదన్న సంగతి నెరిగిన పండితులయ్యును శాస్త్రిగారిట్టి కక్కుఱితికేల పాలుపడిరో! మూలగ్రంథమును సరిగా చదివి సంస్కరింపకయే - 'యీ దివ్యప్రబంధము సాహసికముద్రణముల పాలై - (చెడియుండఁ)గని, చింతించి, పాటుపడి బాగుపఱిచి ఈముద్రణమును...నెలకొల్పినాఁడను' అనియు, ఏనాఁడో - ఎవరో వ్రాసియుంచిన - ఒక అనామకపుటీకను సంగ్రహించి - రూపముమార్చి - 'స్వరచిత-విపులవ్యాఖ్య'యనియు, అలీకమును లిఖించుటవలన, ఆ శాస్త్రిగారి సమాఖ్యకు గలిగిన కళంకముకంటెను సారస్వతమునకు గలిగినముప్పు గొప్పది. వెంకట్రాయశాస్త్రిగారు గొప్పవిమర్శకులు; వారిగ్రంథములు సుపరిశోధితములు; నిర్దుష్టములు - అన్న నమ్మకమున సామాన్యులే కాక విద్వాంసులు సైతము - ఈ సారంగధరలోని అసాధుపాఠములను అపరిశీలితముగా గ్రహించుటయు, తన్మూలమున ఆయా కృతులు దోషదూషితములగుటయు తటస్థించినది. ఈ యంశము ప్రాజ్ఞలోకమునకు తెలియుటకే - శాస్త్రిప్రతిలోని తప్పులు వావిళ్ళవారిప్రతిలోని కెక్కినవిధమును, శా. ప్ర. లోని అపపాఠములు సూర్యారాయాంధ్ర నిఘంటువున నెలకొన్నతావులును, నా టీకలో అందందు చూపియున్నాను.—

విషయవిస్పష్టతకు ఇంకా, ఒకటి రెం డుదాహరణలు:—

గా. హరి. పూ. ము. లో- "సుదుఁగకచొచ్చి కాసుకు నన్నుఁగొనక" అనియున్నది. 'కాసుకు' అనుట 'నఃకా' సూత్రమునకు విరుద్ధమని, వేదంవారు 'కాసుగ' అని దిద్దివేసినారు. (చూ. పు. 58.)

'కాసుకుగొను; చీరికిగొను, పూరికిగొను, అను పలుకుబడులు వ్యవహారసిద్ధములు. వ్యవహారసిద్ధమైన భాషయే గౌరన గ్రహించినది, 'కాసుకుఁగొనరు' అను పలుకుబడిని ఆ కవి నవ-చరిత్రలోగూడా వాడినాడు.—

'భామలు కోరి తప్పకచూచిరేనిఁ, గామునిమదిలోనఁ గాసుకుఁగొనరు.' (పు. 155)

కావున 'కాసుకు' అనునదే కవిపాఠము. తత్త్వమిట్లుండగా, సూ. ని. కవిపాఠమును కడకుద్రోసి 'కాసుగ నన్నుఁగొనక' అన్న శాస్త్రిపాఠమునే గ్రహించినది.

నామిత్రులు, గద్వాలసంస్థాన విద్వాంసులచే 'అపరపాణిని' యని వినుతింపబడిన ప్రసిద్ధపండితులు, బ్ర. సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు, విద్యార్థులకొరకు 'ఆంధ్రప్రబంధకథలు' అని యొకగ్రంథము వ్రాసినారు. అందులో ఈ 'సారంగధర' పద్యము లుదాహృతములై యున్నవి. శాస్త్రిగారి అపపాఠము లక్కడి

కిని ఎక్కినదిగదా! ఎందుకెక్కవు? వే. వేం. శాస్త్రిగారిపాఠము నిర్దుష్టముగదా అని 'సన్నిధాన'పండితులు పరిశీలింపకుండానే పరిగ్రహించినారు. ఇట్లు 'ఆంధ్ర మల్లినాథు'ని పరిష్కరణములను - వ్యాఖ్యానములను నమ్మి తప్పులకగ్గమైన ప్రాజ్ఞు లెందరో! ఇక నను బోటి అల్పజ్ఞుల సంఖ్య కంతమేయుండదుగదా! నా సొంతవిష యముకూడా ఒకటి మనవిచేస్తాను.

నేను రఘువంశము - మేఘసందేశము తెనిగించుదినములలో శాస్త్రిగారి వ్రాతలమీద ఎక్కువ లక్ష్యభావము కలిగియుండెడివాడను. అందువలన వారిభాష కొంత నా రచనలలోనికిని చొచ్చుకొన్నది. సహజమేగదా! రఘు. 5-44. టీకలో వారు ఏనుగుదంతములను 'కోఱ'లన్నారు. ఆ వ్రాతను నమ్మి నేనును 'కోఱ'లనియే అన్నాను. ఏనుగుదంతమును 'కొమ్ము' అనవలెనుగాని 'కోఱ' అనరాదని యిటీవల తెలిసికొన్నాను. ('పలుగొమ్ములమెకము = ఏనుఁగు' - శ. ర.; "ఎన్నికమీఱుచుం బెరిగె నేనికకొమ్మున దాదిఁగొమ్మనన్" ఉక్కాం.)

ఇట్లు వేదంవారి అపశబ్దములు, అపపాఠములు, అపార్థములు, అపప్రయోగము లును ఈనాటి కోశములలోనికిని - కావ్యములలోనికిని ప్రాకి పాతుకొనియున్నవి. పాతుకొనుచున్నవి. దీనికంతకును మూలమేమి?

శాస్త్రిగారి వ్రాతలన్నీ నిర్దుష్టములేనన్న నమ్మకమేగదా! శాస్త్రిగారు పండితు లైనను, వారికిని భ్రమప్రమాదములుకలవు. కావున వారివ్రాతలనుగూడా గట్టిగా కనిసించి కైకొనుట మంచిదని విద్వల్లోకమునకు విన్నపము.

ప్రకృతమునకు వత్తము - 'వృా. టీ. కర్త ఎవడో ప్రాచీనుడుగాని శాస్త్రి గారు కా'రన్నది ప్రకృతాంశము. ఇప్పట్టున చెప్పవలసిన గొప్ప విశేషమొకటి యున్నది.

సారంగధరటీక- స్వవిరచిత విపులవ్యాఖ్యానమనియు, 'దానిని చదివిన రసి కులు (ఎవరో?) హర్షించి, అట్టి వ్యాఖ్యానమునే 'విజయ' కున్ను వ్రాయవలసినదని కోరగా, వారికోరిక మేరకు పాఠనిర్ణయ వ్యాఖ్యానరచనాది పరిక్లేశము వహించి సకలసౌకర్యసంపన్నంబుగా ఈ ముద్రణమును సమకూర్చినాఁడ'ననియు గ్రంథముఖ మున ప్రకటించిన శాస్త్రిగారే బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారితో - ఏసందర్భ ముననో ‡'సారంగ - విజయవిలాస టీకలు రెండును నేను రచించినవి కావు.' అని

---

‡ భారతి. విభవ-వైశాఖము.—

'శ్రీ శాస్త్రులవారు విజయవిలాస సారంగధర చరిత్రములకు టిప్పణులను తమ యొద్దఁ బనిచేయుచున్న యొక గ్రంథకర్త, అప్పయపంతులుగారి ప్రాఁతటీక ననుస రించి వ్రాసికొనివచ్చియిచ్చిన లఘుటీకను సరిపఱచి రచించిరట! అట్లు సరిపఱు చుటలో నా లఘుటీకలోని ప్రమాదములు కొన్ని యపరిశీలితములుగా నట్టె విడువఁబడి యుండునని శాస్త్రులవారు నాతోవనిరి.'

చెప్పిరట! శ్రీ ప్రభాకరశాస్త్రిగారు ఆ సంగతిని, ఆంధ్రవిశారదులు, తాపీ ధర్మారావునాయుడుగారు 'విజ' - 'సారంగ' టీకలలోని లోపములనుగూర్చి విమర్శించి వెంకట్రాయశాస్త్రిగారికి ఒత్తిడికలిగించిన సందర్భములో - శ్రీ శాస్త్రిగారికి సాయపడుతలంపుతో - బయటపెట్టినారు. అందువల్ల వెంకట్రాయశాస్త్రిగారికి కలిగిన ఉపకారమేమోగాని, వారు అన్యరచితములను స్వరచితములుగా ప్రకటించుకొన్న మాట మాత్రము నిజమని స్పష్టపడినది.

మరియు ప్రభాకరశాస్త్రిగారు 'సారంగ'-టీకాదోషములనుగూర్చి యిట్లనిరి.- 'అట్లు సరిపఱుచుటలో నా లఘుటీకలోని ప్రమాదములు కొన్ని యపరిశీలితములుగా నట్టె విడువఁబడియుండునని శాస్త్రులవారు నాతో ననిరి. అది యట్లే యుండును. ఏలనఁగా, ఉప్పైనట్టి - అను పదమునకు గొప్ప అని జూలూరి అప్పయపంతులుగారి టీకలో నుండఁగా (ఉన్నట్లు ధర్మారావుగారు వ్రాసిరి.) శాస్త్రులుగారి టిప్పణిలోఁ గూడ నదేకలదు. శాస్త్రులుగారు స్వయము ఇట్టు వ్రాయుదురని నేను నమ్మఁజాలనయ్యెదను.'

తప్పును గుర్తింపలేకపోవుట; ఒప్పుగాభావించి ప్రకటించుట - స్వయము తప్పుచేయుటయే యగును. 'ఉప్పైన = గొప్ప' అన్న తప్పు టీకను శాస్త్రిగారు స్వయము వ్రాయకపోయినను, చదివి - సమ్మతించి- సరిపఱిచి ప్రచురించిరి కావున ఆతప్పు వారు సొంతముగా జేసినదే యగుచున్నది. దొరకిన దోసగు అది యొక్కటే యైనచో జారుపాటనవచ్చును. అట్టి దోసగులు నూరులసంఖ్యకు మీరినప్పుడు? ఎందుకు ముఖప్రీతివ్రాతలు! 'ఉప్పైన = గొప్ప' అను తప్పునకు తోడుబోయిన తప్పులు - ఆశాస్త్రిగారు స్వయము వ్రాసినవి - వారి యితరటీకలలో విరివిగా నున్నవి. ఆ టీకలను సునిశితముగా చూడనివారు 'నమ్మఁజాల'మనెదరు - కాని శ్రీ ప్రభాకరశాస్త్రిగారు మాత్రము వేదంవారి వ్రాతలలోని నెరసుల నెరుగనివారు కారు. ఎరిగియు 'నేను నమ్మఁజాలనయ్యెదను' అనుట యెందువల్లననగా; తమకు సహజమగు పరాపకర్షణ పరాఙ్ముఖతచేతను, వే. వేం. శాస్త్రిగారియెడ గల విశేషాభిమానముచేతను. దేనిచేతనైన నేమి 'నమ్మఁజాల' ననిరిగదా! ప్రాజ్ఞులు వారే అట్లు సెలవిచ్చినప్పుడు ఇక సామాన్యులు నమ్ముటెట్లు? శ్రీ శాస్త్రిగారిని నమ్మించుటకు కాకపోయినను సామాన్యలోకమును హెచ్చరించుటకైనను - వేదంవారు స్వయము వ్రాసిన తప్పులు కొన్ని తెలియజెప్పుట అవసరము కావున (గ్రంథవిస్తరభయమున) రకమున కొకటి - రెండుగా మాత్ర ముదాహరిస్తాను.

౬. పాఠదోషములు

౧. గళాసిక

శృంగారనైషధము:— 'సురతతాండవంబునకుఁ గళాసిక యగు పారవశ్యంబునఁ గుసుమకార్ముక నర్మకర్మ కాండకేళీసమాపనా శర్మసారంబు సమవిభక్తంబుగాఁ బంచికొని యనుభవించుచు.' (7–187.)

'గళాసిక = గండగత్తెర (ఆతాండవమును ఆఁపునది యనుట - గళ = కంఠము యొక్క - అసిక = కత్తెర - స్వార్థికప్రత్యయము చేరినందున పుంలింగము స్త్రీలింగముగా మాఱినది.)' అని, సర్వం - వ్యాఖ్య.

'గళాసిక' అనుట తప్పు. 'సురతతాండవమునకు పారవశ్యము - గండగత్తెర' యనుట అనుచితము.— అది 'కళాసిక' గాని 'గళాసిక' కాదు. 'కళాసిక = తాండవాదుల చివరఁ గావించు కృత్యవిశేషము.' (సూ. ని.)

(1) సీ. 'శిఖితాండవము కళాసికచేసి సడలించెఁ
గఱకుటేఁకలపేరి కాసెబిగువు.' (పాండు. ౪-౩౭)

(2) వ. 'మత్తవనమయూర మత్తకాశిని సకల మధురకంఠ
కేకా గీతికావసానంబునం § గళాసించె.' (కాశీ. 3-౨3).

(3) ద్వి.- 'అల మహానటుఁడు సంధ్యాతాండవంబు
లలినటియించి కళాసించుగతిని.' (నవ. పు. 67.)

'కళాసిక' - తెనుగుపదము. సంస్కృత మనుకొన్నందువలన 'గళాసిక' యై తుదకు 'గండగత్తెర' యైనది.

౨. వ్రయ్యవడు

క. 'వ్రయ్యవడకుండ నాడిరి
వియ్యపుమేలంబు లుభయవిధబాంధవులుఁ' (శృం. నై. 6-109)

'వియ్యపు - మేలములు = పరిహాసములు, వ్రయ్యవడకుండఁ = తునియ క్రిందపడకుండునట్లుగా - (ఒకమాటకైనను బదులు మానక - లేక - ఎడతెంపులేకుండ) ఆడిరి'.— సర్వంకషావ్యాఖ్య.

మాటలు వ్రయ్యుటయు, ఆవ్రయ్య = వ్రక్క - (=ఖండము) క్రిందపడుటయు లోకములో లేని వింతసంగతి. కావున శ్రీవారి టీక సరియైనదికాదు.

---

§ 'గళాపించె' అని వావిళ్ళ వారిప్రతి.

'ప్రయ్యవడు' (అని సరియైన రూపము.) = నిందపడు. వియ్యాలవారు-(అను చిత్రప్రసంగములలో) ప్రయ్యవడకుండ = నిందపడకుండా - నాజూకుగా సరసము లాడుకొన్నారని సరియైనయర్థము.—

'ప్రయ్యవడు' శ. ర. లో లేదు. భారతమునను, శ్రీనాథుని ఇతరకృతులలోను ఉన్నది.

(1) 'పురుషహీనయైనఁ బరమపతివ్రత
యయ్యు జగముచేతఁ బ్రయ్యఁబడదె ?' (ఆది. 6-256.)

ప్రయ్యి, ప్రయి, ప్రై.—

(2) 'పంకజనూతిపై నెరయఁ బ్రయ్యిడి వేగమ యగ్నిఁజొచ్చెదక్.'
—కాశీ. 5-163

(3) 'ప్రయిమాలి యేమిటి కయినను గర్థించు.' (శాంతి. 3-399)

(4) 'బన్నములన్నియుం దెలిపి ప్రైయిడ నేయనిపోయె నార్యయై.'
—విరాట. 2-154.

(5) 'ప్రైవడిపోయెఁగాక ధృతరాష్ట్రుఁడు గన్నదియేమి యాసభన్.'
—కర్ణ. 3-224.

3. గొడ్డు సీఁగి

శృం. నై.— ప్రాచీన (1915) ముద్రణమున,

సీ. 'రజతాచలంబేలు రాజు పట్టపుదేవి
గోరి యెవ్వనిఁ గాంచె గొడ్డువీఁగి.' (6-72.)

అనియున్నది. శాస్త్రిగారికి దొరకిన తాళ. ప్ర. లంటిలోను - 'వీఁగి' అనియె యున్నదట. అయితే ఒక పూ. ము. లో మాత్రము 'గొడ్డు - సీఁగి' అని యున్న దట. వారు తాళప్రతుల పాఠము నుజ్జగించి 'సీఁగి' నే గ్రహించి-"గొడ్డు = వంధ్యా త్వమును, సీఁగి = (లేక లేక కడుపు తనియ - రూ. ఈఁగి) తీర్చుకొని" అని వ్యా ఖ్యానించినారు. 'గొడ్డు వీఁగి' అనునదే సరియైన పలుకుబడి.

బ్రౌను 'కొంతకాలంబు పోయిన గొడ్డువీఁగి - కాంతి జితహేమ సుమగర్భ గర్భమయ్యె' (వెం. పంచ. 5-5) అను ప్రయోగమిచ్చి, - 'వీఁగి = వదలి' అని యర్థము గూడా చెప్పినాడు. మరికొన్ని ప్రయోగములు.—

(1) 'గొడ్డువీఁగి కనియెఁ గొడుకు నెంతయు మూర్తి
మంతు నలఁతలందు మహితభాగ్య.' (హరి. పూ. 5-165.)

(2) 'కని ప్రాచి గొడ్డుపోఁగాఁగ రత్నమువంటి
పుత్రసంతానంబు పుట్టెననఁగ.' (రామాభ్యు. 2-106.)

(3) 'కానక కానక గొడ్డుపోఁగి-కాం, చిన తనయుండవీవు.' (పరమ. 2-174).

(4) 'దండినోములునోచి తన గొడ్డుపోఁగి కడపట నీయట్టి కల్యాణశీలు,
గొడుకుఁగాఁగని.' (నవనాథ. పు. 71.)

(5) 'నిను మేదినీ, గుప్తికెక్కని యెట్టకేనియు గొడ్డుపోఁగితినంచు'
(భా. రా. అయో. 73)

(6) 'గొడ్డుపోఁగి కన్నబిడ్డండుగావున.' (కాశీ. 4-87)

౪. కిటకిటని

క. "కీలజ్జడకటినటి, యింపం గిట కిటని కా నొకింత చలింపఁజ్" (విజ. 3-79)

'కిటకిటని = కిటకిటమనెడి' అని వారిటీక.

'కిటకిటని (కిటకిట + అని) కొను', అనుపాఠము తప్పు.

'అని కొను = అనెడి కొను' అనుటీక అంతకంటెను తప్పు.—

'గిటగిటని' (= సన్నని) అని సరియైనపాఠము. గ్రాంథ్యములో 'గిటగిటన' క్రిందనున్నది. శ. ర. లో. † "గిటగిటన = అల్పము, కృశము, సూక్ష్మము. (విశేషణమగుచో 'గిటగిటని నడుము'-)" అని స్పష్టముగా చెప్పబడియున్నది.

'కటిభరము పొంకమును గిటగిటని నడుము' (పరమ. 3—125.)

౭. అర్థదోషములు

౧ పంకరుహాయతాక్షి

శృం. నై.— "పంకరుహాయతాక్షి = కమలములవంటివి - నిడుదలును అగు నేత్రములు కలదైన యా దమయంతియొక్క—" (పు. 296)

'పంక...తాక్షి' యనగా, 'పంకరుహములవలె ఆయతములయిన అక్షులుకలది' యని సరియైన యర్థము. వ్యాఖ్యాతలుచెప్పిన యర్థము శాస్త్రవిరుద్ధము.

౨ అంపకోల

'ఆముక్త' — "అంపకోలన్ = బాణపుఁగట్టెచేతను" (పు. 458)

---

† ఆశాస్త్రిగారే, గొ. హరి. (పు. 165) లో - "కటకటా, భారమెక్కడ నుండివచ్చె - గిటగిటనైన యీ కీరవాణికిని" అన్నచోట 'గిటగిటనైన = అల్పమయిన' అన్నారు. 'అల్పమయిన కీరవాణి' అంటే అర్థమేమో !

'అంపకోల' యనగా 'బాణమే' గాని 'కట్టె' కాదు.—

'అంప = బాణముయొక్క, కోల = కట్టె' అని యర్థముచేయుట ఎరుక చాలమిచేత.

ఆ. వె. 'వింటఁదొడిగి యేయ వెసఁ జనునెంత ద
వ్వంత దవ్వు చనునె యంపకోల
దేవుఁడైన రిత్తచేవైవఁ?' (క శా. 7-202)

౩ ఉద్యానము - వల్లకాడు

హితో. చం.— "అస్తిజీర్ణోద్యానే మందవిషోనామసర్పః" అని మూలము. 'వల్లకాటిలో మందవిషమని పామొకటి యుండెను' అని శాస్త్రిగారి తెనిగింపు. (పు. 247.)

జీర్ణోద్యానమనగా, 'పాడుబడినతోట'గాని 'వల్లకాడు' కాదు. హితోపదేశమును ఆంగ్లీకరించిన 'కేల్' పండితుడు - 'జీర్ణోద్యానం - an old garden' అనియే అన్నాడు. 'ఆప్టె'- నిఘంటువులో 'జీర్ణోద్యానం - ruined or neglected garden' అని చెప్పబడియున్నది. కాబట్టి, 'జీర్ణోద్యానము = వల్లకాడు' అనుట విపరీతపాండిత్యమనిపించుకొంటుంది. (ఇక్కడ చెప్పవలసిన విశేషములు కొన్ని కలవు. స్థలసంకోచముచేత సంక్షేపించితిని.)

౪ సూర్యకాంతములు

శృం. నై.— 'ఎండకు సూర్యకాంతములును వెన్నెలకు చంద్రకాంతములును కరఁగును.' (పు. 730)

'ఎండకు సూర్యకాంతములు కరఁగు' ననుట తప్పు. సూర్యకిరణ స్పర్శచేత సూర్యకాంతము వేడి యెక్కునుగాని కరగదు. ఆ వేడి యెక్కుటనే భర్తృహరి యిట్లు చమత్కరించి చెప్పినాడు.—

"యదచేతనోపి పాదైః స్పృష్టః ప్రజ్వలతి సవితు రినకాంతః" – శార్ఙ్గధర పద్ధతి.

భట్టుమురారి మహాకవిమాటలు వినండి.—

"ఉద్దామద్యుమణిద్యుతి వ్యతికర ప్రక్రీడ దర్కోపల జ్వాలాజాల జటాల జాంగలతటీ నిష్కూజకోయష్టయః" (అనర్ఘరాఘవము.)

"నలినీబాంధవ భానుతప్త రవికాంతస్యంది నీహార కందళీ చూత్కారపరంపరల్ పయిపయిన్ మధ్యాహ్నముల్ దెల్పెడిన్" అను మనుచరిత్ర పద్యమైనను స్ఫురింపలేదు కాబోలు శాస్త్రిగారికి!

౫ వామ

ప్రతాపరుద్రీయము:—

క. 'ఊరంగల వామలెల్లరు, నీరాణిని నీమెఱుఁగు నీక్షించినచో
సారమతి నల్ల యనను, యారుంధతులగుట కొక్క యంకిలియున్నే' (9-2).

'వామలు = కుటిలస్త్రీలు' అని వారిదే టీక.

వామాశబ్దమునకు 'కుటిలస్త్రీ' యను అర్థము కోశములలో లేదు. పై పెచ్చు 'ఉత్తమస్త్రీ' యని యున్నది.

"వామ = ఉత్తమస్త్రీ" (శ. ర.)

"వామ - A woman, A lovely woman" (అప్పి)

"వామ - సుందరమైనస్త్రీ" (బ్రౌను.)

"ప్రతీపదర్శినీ వామా వనితా" (అమరము.)

"వామా - వమతి సౌందర్యం ఇతి. యద్వా వమతి ప్రతికూలమేవాఽర్థం కథయతి - యద్వా వామః కామోఽస్త్యస్యా ఇతి - సామాన్యాస్త్రీ ఇత్యమరః - యథా గీతగోవిందే.—"శ్లిష్యతి కామంచుంబతి కామపి కామపి రమయతి వామామ్, పశ్యతి సస్మిత చారుపరా మపరా మనుగచ్ఛతి, రామామ్." (శబ్దార్థకల్పద్రుమము)

క. 'భూమిరుమనోమరద్రుమ, వామాప్రద్యుమ్న' (కావ్య. సం. 2-175.)

చ. '...రాశికెక్కి యిన సత్కృతిం గైకొను కన్యకన్య, శా
శ్వతమతి నిట్లు గామనిన వామయె వామగదమ్మ కోమలీ'. —వసు. 6-57.

వ. 'ఇవ్విధంబున నవ్వామ.' (దమయంతి.) (శృం. నై. 7-187.)

శ్లో. 'అగశ్వతం విదధతోఽపి సమిద్ధకామా
నాధీయతే పరమమక్షర మస్య వామాః' (నైష. 11-92)

'వామాః - స్త్రియః' అని వ్యాఖ్య.

కావున 'వామలు = కుటిలస్త్రీలు' అనుట సరిగాదు. 'వామత్వేన వక్రస్వభావత్వేన వామా' అను వ్యుత్పత్తినిచూచి 'వామ = కుటిలస్త్రీ' అనుకొన్నారు కాబోలు. పొరపాటు. అట్లయినచో - 'అల్పం బలమస్యాః అబలా' అనియున్నది కావున 'అబలా = దుర్బలస్త్రీ (= లేవలేనిఆడది) అని చెప్పవచ్చునుగదా! అట్లెవరైనను వ్రాసిరా ?

౬ కుట్టిమము

క. 'నెలపొడుపుల సురనది ని, ర్మలతర తదగారకుట్టిమప్రసవదిందూ
పలకుందిలాపయగుచుం, దెలివొందుఁ బతివ్రతాచితీ సంపత్తిన్."

(శృం. నై. 2-39)

'ఆ తుండిన పురముయొక్క - ఇంద్రుయొక్క, కుట్టిమ = నెలకట్టులయందు (= తాతిచప్టా నేలలయందు) ఓడుచున్న - చంద్రకాంత శిలలచేత, తుందిల = ప్రవృద్ధములయిన, ఆప = నీరు కలది.—మందాకినికన్న పట్టణము ఉన్నతమని యర్థము— కావున సంబంధాతిశయోక్తి' అని వ్యాఖ్యానము.

పట్టణమే మందాకినికన్న ఉన్నతమట! పట్టణమనగా - పట్టణమందు ప్రదేశ మన్నమాట. కావ్యములలో 'పట్టణములోని మేడ లున్నతము' లని వర్ణించుట కలదు గాని - 'పట్టణమే' ఉన్నతమనుట యెందును లేదు.— శ. ర. లో 'కుట్టిమము = నెలకట్టు; తాతికట్టనపునేల' అని యున్నది. 'నేల' యనగా మేడలోని అడుగు భాగముగదా' అనుకొని, ఆభాగము మందాకినికన్న ఉన్నతము కాకపోతే అందలి చంద్రకాంతములనుండి ఓడికలు కట్టు జలము ఆమందాకినిలోనికి ప్రవహింపదుగదా - అనుకొని శాస్త్రిగారు 'ఆపట్టణపు - నేల' యే మందాకినికంటె యెత్తన్నారు. పెద్ద పొరపాటు.

'కుట్టిమము' అనగా రాళ్లు పరచిన ప్రదేశము. అది మేడలోని అడుగుభాగము కావచ్చును. మేడమీది ప్రదేశమును కావచ్చును. ప్రకృతపద్యములోని 'కుట్టిమములు' గృహోపరిభాగములు. కావుననే చంద్రకిరణములు సోకుటయు, అందలి చంద్రకాంతములు కరగి పారుటయును. కుట్టిమములు మందాకిని కన్న ఉన్నతములని చెప్పుట ద్వారా కవి, మేడల యౌన్నత్యమును తెలిపినాడు. ఆపద్యములోనున్న చమత్కార మదే. పాపము, వ్యాఖ్యాతలు గ్రహింపలేక పోయినారు.

నామాటయందు నమ్మకము చాలని పెద్దలు మూలమును చూడండి.

'యదగార ఘటాట్టకుట్టిమస్రవ దిందూపల తుందిలాపయా,
ముముచే న పతివ్రతౌచితీ ప్రతిచంద్రోదయ మభ్రగంగయా.' (2-89)

'యదగారఘటానాం యస్యా గృహ సమూహానా మట్టా ఉపరిగృహాస్తేషు కుట్టిమా బద్ధభూమయ స్తాసు స్రవంతః......అనేన ఆకాశగంగాయా అపి కుట్టిమానా మూర్ధ్వభావత్వం సూచ్యతే.' (నారా. వ్యాఖ్య)

యస్యాః నగర్యా అగారఘటాసు గృహసమూహేషు అట్టానాం అట్టాలకానాం కుట్టిమేషు బద్ధభూమిషు - స్రవద్భిః ఇందుసంపర్కాత్ - స్యందమానైరిందూపలైః...—తథాచాగారాణా మతీందు మండల మౌన్నత్యంవ్యజ్యతే" (మల్లి.)

కాబట్టి 'మందాకినికన్న పట్టణము ఉన్నత'మనుట తప్పు; పద్యములోని కుట్టిమములు - మేడలలోని అడుగుభాగము లనుకొనుట అంతకంటెను తప్పు.

మాఘకవి ద్వారకలోని 'కుట్టిమములు' మేఘమండలమునకు పైయెత్తుననున్నట్లు వర్ణించినాడు.

'కాంతేందు కాంతోపల కుట్టిమేషు, ప్రతిఫలం హర్మ్యతలేషు యత్ర
ఉచ్చైరధఃపాతి పయోముచోఽపి, సమూహ మూహుః పయసాం ప్రణాళ్యః'
(3-44)

కంచిశరభకవి - 'కుట్టిమములు (= నెలకట్టులు) స్త్రీలెక్కి విహరింపదగిన స్థలము'లని చెప్పినాడు.—

సీ. 'పటికంపు నెలకట్టు పైనెక్కి బెగడొందు
నింతి యిచ్చటగుట్ట లెట్టుదాటె.' (హరిశ్చంద్ర) ప్రౌ. నుండి

౭ పడిదెంబు - విద్రిచి

శ్లో. సె. "వెన్న పడిదంబు జొబ్బిల విద్రిచి విద్రిచి
వార యాత్రికు లనుమోదవంతు లగుచు
వలచి భుజియించి రౌగిం బిండి వంటకములు" (6-120)

† 'వెన్న పడిదంబు = వెన్నతోంజేసిన భక్ష్యవిశేషము, జొబ్బిలన్ = ద్రవము ఉట్టిపడునట్లు, విద్రిచి విద్రిచి = విఱిచి విఱిచి' - అని సర్వంకషావ్యాఖ్య.

'వెన్నపడిదెము' - వెన్నబిస్కట్టువంటి గట్టి వస్తువనుకొని, 'విద్రిచి విద్రిచి = విఱిచి విఱిచి' అని యర్థము వ్రాసినారు. చాలతప్పు.

వెన్నపడిదెము - విఱువదగిన గట్టివస్తువును కాదు. విద్రుచుట యనగా విఱుచుటయును కాదు.- పడిదెము- ద్రవరూపమైన (మజ్జిగ పులుసువంటి) వ్యంజన విశేషము. (చూ. శ. ర.)

సీ. 'అప్పడంబులు వడియములుం దాలింపులుం
బలుచని నులివెచ్చ పడిదెములును.' (జైమి. 3-51)

బ్రౌను ఇట్లు వివరముగా వ్రాసియున్నాడు.—

'పడిదెము or పడిదెం. A certain decoction. బోధము in చికిత్సా సారము- 23. 'దధితైల ఖలైస్సమం. టీ॥ గాఢమైన పదార్థముతోను పెరుగునూనె పడిదంతోను ప్రాతరాహా (రా) న్నము పథ్యము బోంచేశేది. 'శుంఠి దాడిమ కల్కాఢ్యః ఖళస్సర్వాతిసారజిత్. టీ॥ శొంఠిన్ని దాడింబకాయను నూరి కలిపి కాచిన పడిదం సర్వాతిసారహరం. పడిదము. ఖలః which is explained in శబ్దార్థ కల్ప తరువు. కల్కము.

శ. ని. లో 'కట్టు = చారు, పడిదెము' అని యున్నది.

విద్రుచుట = విదిలించుట (చూ. శ. ర.)

'విద్రుచుట - విదిలించుట- To shake off, beat off, get rid of' (బ్రౌను)

---

† 'పడిదంబు' అనుట తప్పు. పడిదెము. రూపా.— పడిదియము.

"హిడింబుండను నొక్కరక్కసుండు వారి దవ్వులంజూచి మేపెంచి రూక్షకేశంబులు విద్రిచి" (భా. ఆది. 6–186.)

సీ. 'మొగివిచ్చు పసిఁడిగేదఁగి రేకు గమిమించు
విశదచ్ఛదంబులు విద్రిచి విదిర్చి.' —పాండు. 4-220

౮ చిదిపితాలు

శృం. నై. "ప్రాంత పై చీర చెఱఁగున బడుగువాఁడు
హేమశైలంబు † చిదిపి తాలెన్నిముడుచు"? (8-148.)

'బడుగువాఁడు = అశక్తుఁడు (దుర్బలుఁడు) హేమశైలంబుఁ = బంగరు కొండను - (మేరువును) చిదిపి = చిన్నచిన్నతాలుగా చిదియఁగొట్టి, ఎన్నితాలు ముడుఁచుఁ = కొంచెపాటియేని ముడిఁచి కొనిపోఁజాలఁడు.' అని సర్వం - వ్యాఖ్య.

దుర్బలుడేమి? మేరువును చిన్నచిన్నతాలుగా చిదియఁగొట్టుటయేమి? ఆంధ్ర మల్లినాథులు 'చిదిపితాలు' అను తేటతెనుగు పలుకుబడినెఱుగక, 'చిదిపి'విశేషణ మని తెలియక, క్రియ యని భ్రమించి, అసంభవమగు అర్థమును చెప్పి పద్యభావమును పాడుచేసినారు. విశేష విమర్శ కిక్కడ చోటులేదు. కావున ప్రకృతపు 'చిదిపితాల' కొక ప్రయోగమాత్ర మిచ్చి అవతలి విషయము నందుకొంటాను.

గీ. 'కనకశైలంబు తలయంపిగా శయించి, చిదిపిరాలేరఁబోయిన చెలువుగాదె?
ఇహపరములిచ్చు పతిభక్తియెడలి యతివ,యొండువిధమున మోక్షంబు నొందఁజనుట.'
(రుక్మాం, 4-85)

చిదిపి = పరుషము, అల్పము - నికృష్టము - (చిదిపి = చిడిపి = చిలిపి.) చూ. శ. ర.

'సంస్కృతసాహిత్యమఁట; ఎక్కడ నున్నదో దివ్వటీలు వెలిఁగించి వెదకుఁడు.'— అని కొ. వెం. పంతులుగారిని గేలిచేసిన శాస్త్రిలవారు, తెనుగుపద్యములకు - పదములకు గూడా తప్పర్థములు వ్రాసిరేమండీ!

౯ వ్యాకరణ దోషములు

౧ నేర్పరురాలు

బిల్హణీయము - 'రాజపుత్రీ ప్రౌఢా ఆసీత్ = రాజకన్య నేర్పరురాలాయెను' అని టీక.

---

† 'చిడిపితాలు' అని శ. ర. పాఠము. (చూ. 'చిడిపి' క్రింద.)

నేర్పు గలస్త్రీ 'నేర్పరి' యేగాని 'నేర్పరురాలు' కాదు. స్త్రీయేకాదు. పురుషుడైనను 'నేర్పరి' యే. "అరి ప్రత్యయంబు, కలవాఁడు - కలది అనునర్థంబున 'జాల', 'నేరుపు' మొదలగు శబ్దంబుల కగును." (చూ. గుప్తా. ప్ర. తద్ధిత. 17.)

"ఎంత నేర్పరివమ్మ యింతిరో నీవు" ‡(బాణాసురయుద్ధము.)

"నే, ర్పరియా వైశ్యకులోత్తముం డవచితిప్పం డల్పుఁడే."(హార. పీఠిక.)

పురుషుడు - 'నేర్పరుఁడు'; స్త్రీ - నేర్పరురాలు; అమహత్తు - నేర్పరము, అగునను కొనుట పొరపాటు.

మరియు, అదంత తత్సమమునకు 'అలు' పరమగునపుడు జరుగదగిన - (బా. సం. 3౧) కార్యమును - ఇదంతమును - దేశ్యమునునైన 'నేర్పరి'కి పట్టించుట చాలా పొరపాటు.

౨ అఱురిపులు

(a) 'కామ కోప లోభ గర్వమోహేర్ష్యల
లోని యాఱురిపులఁగా నెఱుఁగు
బయలిశాత్రవులను భజించుటేపాటి.' (హితో. చం. సంధి. 75.)

(b) 'అఱురిపులమనికి' (నాగానందము. పు. 7.)

అఱురిపులు; మూడు కొడుకులు, రెండు కూతుండ్లు - అని తెనుగువారనరు. కామక్రోధాదిగుణములు మహత్తులు కాకపోయినను రిపులుగా చెప్పబడినపుడు మహత్తులుగానే పరిగణితములగును.

"లోకములన్నియుఁ గడియలోన జయించిన వాఁడ వింద్రియా
నీకముఁ జిత్తముఁ గెలువనేరవు, నిన్ను నిబద్ధుఁజేయు నీ
భీకర శత్రులార్వురఁ బ్రభిన్నులఁజేసినఁ బ్రాణికోటిలో
నీకు విరోధి లేఁడొకఁడు నేర్పుఁ జూడుము దానవేశ్వరా."

—భాగవతము. 7-267.

ఈపద్యములోని భీకర శత్రులార్వురు నెవరు? కామాదులే.

౩ పరదేశులు

గా. హరి.—"పరదేశులకు గుళ్లపంచలుగాక." (పు 180)

అని శాస్త్రపాఠము. 'పరదేశులు' అనుట తప్పు; 'పరదేసులు' అనవలెను. 'పరదేశి' బహువచనమైనప్పుడు దాని శవర్ణము సవర్ణమగునని- గుప్తా. ప్రకా. లో స్పష్టముగా తెలుపబడియున్నది. (చూ. బా. తత్స. 45. క్రింద.) కావున, పరదేశులు, రాశులు, రశ్ములు, పేశులు, అని ముద్రించుట ప్రమాదము.

---

‡ చూ. గి. వ్యాససంగ్రహము. (పు. 3౨౬.)

౪ ఫలములుకావవు

హితో. చం.—"విషవృక్షములు పథ్యమయిన ఫలములు కావవు" (పు. 149.)

చిన్నయసూరి 'అగమాస్య చకారములకు......ముత్తు పరంబగునపుడు పవలగును' (క్రి. 88.) అన్నాడుగనుకను, 'పూచు' నకు వ్యతిరేకమున 'పూవవు' అను రూపము కనబడుచున్నది గావునను శాస్త్రిగారు 'కాచు' నకు వ్యతిరేకమున 'కావవు' అన్నారు. కాని, అట్లనుట సంప్రదాయము కాదు. 'కాయవు' అనుట సంప్రదాయము.

(1) 'కొడుకులు లేనట్టి కోమలిబ్రదుకు
పూచికాయనియట్టి భూజంబువిధము' (పల్నా. చరి. పు. 52)

(2) 'మాయల కతకారి మందులమారి
కాయని పసుచెట్టు.' (" — పీఠిక. పు. 89)

(3) 'సారె పండఁగ మేలు సమకూరు మాకింత
కాయక పండుటే కఠినఁగలుగు' (శశాంక. 4 - 166.)

(4) 'త్రోయక హో పస్ఫలముఁ ద్రొక్కియుఁ జూచినయేని నాలుగేన్
గాయలు కాయ కచ్చెలువ గర్భమునం బెటుకంటిపాపమో.'

—వేం. పంచ. 1 - 588

(5) 'The tamarind tree does not bear - ఆ చింతచెట్టు కాయడము లేదు.' (బ్రౌను)

కావున 'కావవు' అనుట సరికాదు. మరియు, కాచు, (= ఎండకాయు) రాచు, వాచు, దాఁచు, మొదలగు క్రియలకు ('పూచు'ను బట్టి—) వ్యతిరేకమున,—

ఎండ కావదు — ఒళ్ళు వావదు

ఆమెకాలికి పసుపు రావదు . — వాడు చేయిదావఁడు.

అనురూపములు వాడుట తప్పు.

౫ కాతర్

"పాతాళంబందుఁగానీ, ప్రళయపవన గర్భంబునం దైనఁగానీ
త్రోతుర్గాతర్ మహీశుక్ దురకలు" (ప్రతాప. 5-12.)

శాస్త్రిగారికి పరమప్రమాణమయిన బాలవ్యాకరణమును బట్టి ఎదుత వర్ణంబులు ఆశీర్నాపసంప్రార్థనంబులయందేగదా వచ్చునది? మరి 'తురకలు మహీశుక్ త్రోతుర్ గాతర్' అంటే; శాపమా? ఆశిస్సా? సంప్రార్థనమా? 'ఒకకేళ -

త్రోసినఁ ద్రోయనిమ్ము' అనునర్థమున - 'కాతఁ' అనవచ్చునా ? అందుకు భారత ప్రయోగమున్నదా ?

భారతేతర కవిప్రయోగమొకటి- "జాతితోలంగుఁగాత, గుణశక్తి రసాతల సీమకుంజనుం, గాత...బహుభంగుల విత్తమె మాకుమేలు" (భర్తృ. ౧-3౭) అనునది కనబడుచున్నది. కాని అది వారికి కొరగాదుగదా; మరి వారి 'మహీశు'నిగతియేమి? తురక లాతనిని (ప్రతాపరుద్రుని) పాతాళంబందుగానీ, ప్రళయపవనగర్భంబునందు గానీ, నిష్కర్షగా త్రోయవలసినదేనా ? పాపము !

౬ అడుగు

శృం. నై- (పీఠిక) - "అయ్యా, నీ వెవ్వరవు ? శిరోమణిగా వర్ధిల్లుము అని యడిగెను"

నీ వెవ్వరవు - అని యడుగుట కలదుగాని 'వర్ధిల్లుము' అని అడుగుటయును కలదా ? 'నీ వెవ్వరవు ? అని యడిగి, 'వర్ధిల్లుము' అని దీవించెను.- అనుట క్రమము. శాస్త్రిగారి వాక్యరచనలో తప్పున్నది. ఇట్టి తప్పను క్రిందితరగతి విద్యార్థులు చేయుట కలదు.

కొక్కొండ పండితులు 'లేఁడయ్యెడుఁ' అని ప్రయోగింపగా అది ‡తప్పనుకొని "నలువదియేండ్ల యాంధ్రపండితుల యాంధ్ర వ్యాకరణజ్ఞానము ఎట్లు రేఁగుచున్నదో యరయఁడు. - వీరే క్రొత్తవ్యాకరణము చేయవలసినవారు" అని హేళన చేసిన శాస్త్రిగారి వ్రాతలలో విద్యార్థులు చేయదగిన వ్యాకరణదోషము లుండుటకు కారణమేమంటారు ?

౯ శబ్దదోషములు

౧ ఒరవడి

'విజయ' - (పు. 24) లో 'మేలుబంతి = ఒరవడి' అన్నారు మళ్లీ, పు. 124 లో - 'మేలుబంతులు = ఒరువడి పంక్తులు' అన్నారు. వారే తిక్కనవిజయములో 'వరువడి' అన్నారట (చూ. కే. వేం. స్మృతి. - పు. 57.)

శ. ర. లో (సూ. ని. లోను) 'ఒరవడి' అనురూప మొక్కటే యున్నది. ఆంధ్ర మల్లినాథులు 'ఒరువడి'; 'వరువడి' అనురూపము లెక్కడ సంపాదించినారో! ఇంతకును వారి మతమున ఏరూపము సాధువో తేలుటెట్లు ?

---

‡ చూ. భాషాభేషజము. (పు. ౬౮.)

. . .

౨ గరిట

'ఆముక్త'.— "ఆ యగపలక = ఆటెంకాయచిప్పల గరిటలతో" (పు. 82) 'గరిట' అనుట తప్పు. 'గరిటె' అనుట ఒప్పు. అది యట్లుండగా (గ్రాంథికపు) గరిటె-అరసున్నాకలది. "నేయిగరిఁటెఁడుక బోయకయున్న" (పండితా. వాద. పు. ౨౦౩.) సూ. ని. కావున 'గరిఁటె' అనవలయును.

'గరిట' అనురూపము పామరవ్యవహారముననైనను ఉన్నదా ?

౩ గావత్తు

విమర్శవినోదము.— "చైత్రమాసరాత్రిలో మింటియధోభాగము తెలుఁగు గావత్తు సాకారమున ధవళిమ దువాళించుచుండఁగా" (పు. 40.)

'వత్తు' వాడుకభాషలోనిది. 'ఒత్తు' గ్రాంథికము.-

అప్పకవీయము.—

తే. 'ఒత్తుజడ్డయు ద్విత్వసంయుక్తములును.' (2-13)

వ. 'ఇటువలెఁ గ్రిందను వ్రాసిన యొత్తులకే తలకట్లు.' (2-40)

వైయాకరణపారిజాతము.—

'అథర్వణోక్తమగు ఒత్తుగుర్తు'; 'పయిరీతి నొత్తు వర్ణము.' (పు. 233).చూ.పు. 264 న్యా.

ఆం. పం. భాషాభేషజము.—

'ఒత్తు లేకుండా' (పు. ౧౫౮) ఒత్తు ఉన్నప్పుడు'; ఒత్తుపోగానే'(పు. ౧౫౯)

S. S. L. C. Examiners' Report 1939.—

'ఐత్వము - తాయొత్తు వీనిభేదము పలువురకు తెలియదు - (పు. 12.)

బ్రౌను 'ఒత్తు' - 'వత్తు' కూడా గ్రహించినాఁడు. (ఆతడు గ్రాంథికమునకు ప్రమాణము కాడుగదా ?) శ. ర. లో ఏరూపమును లేదు. సూ. ని. వకారాదిగా భావించెనేమో; ఒకారము క్రింద చూపలేదు. దానికేమిగాని, ఇట్లు 'ఒరువడి', 'వరువడి', 'గరిట', 'గా వత్తు' - వంటి అపభ్రంశములను వాడియున్న శాస్త్రిగారు.— నెల్లూరు టవునుహాలులో ఆంధ్ర సాహిత్య పరిషదష్టమవార్షికసభలో అధ్యక్షస్థానమునుండి - " 'సెనగలు' - సాధురూపము. పామరులు 'శెనిగలు' అందురు. పామరతరులు 'శెనిగెలు' అని ఎత్వాంతము చేయుదురు. శెనిగె లన్నందుకు నా గుమాస్తాను బ్రాహ్మణు నొకనిని నేను తటిమివైచితిని" అని గంభీరముగా ఉపన్యసించినారు. అందుకు వారి శిష్యులును తదనుయాయులును ఆనాడు పొందిన హర్షమునకు హద్దేలేదు. తత్త్వమిలా ఉంటుంది. సర్వజ్ఞులెవరండీ ?

X

౪ చేరు

'శెనిగె లన్నందుకు నా గుమాస్తాను తటిమివైచితి' నన్న ఆ శాస్త్రిగారే - ఆ యుపన్యాసములోనే, "విమర్శలవిషయమున - రసమును (అనఁగా చేరును) రుచి చూచి ఈ రసమెవరిది (అనఁగా నీ చారు నెవరు కాఁచినారు) అని యడుగవలయును. అట్లడిగినదే రసము" అన్నారు.

వారి దృష్టిలో 'చారు' అపశబ్దము; 'చేరు' సుశబ్దము; అనగా గ్రాంథికము. అందువలననే వారు 'చేరు'ను సొంతభాషలో ప్రయోగించి 'చారు'ను లోకభాషలో చూపినారు. కాని 'చారు' అపశబ్దము కాదు; సుశబ్దమే. గ్రాంథికమే.

(1) 'చారులుఁ దియ్యగూరలు' (కాశీఖండము. 7–185.)

(2) 'తియ్యని †చారులుఁ దిమ్మనంబులున్' (ఆముక్త. 1–81.)

(3) 'వడియంబులు చారు లూరగాయలు' (శశాంక. 3–14.)

(4) 'చాఱులుఁ బిండివంటలును శర్కరయున్' (హరవిలాసము. 1–32.)

చారు - సారశబ్దభవము. సారము = చారు, అనుటకు -

'సారం భోజనసారం - సారం సారంగలోచనాధరతః
పిబ ఖలు వారం వారం - నోచే న్మృధాభవతి సంసారః.'
'అమ్లికాఫల సంభూతం - సారం, వాతవినాశనమ్
పిత్తశ్లేష్మకరం కించిత్ - సురుచ్యం వహ్నిబోధకమ్.'

—యోగరత్నాకరము. (పు. ౧౩౪.)

సారమే కన్నడమున 'సారు' తెనుగున 'చారు' అయినది. (కట్టు చారు; చారు. లక్ష్మీనారాయణీయము.) ‡ కొన్ని గ్రంథములలో ఈ 'చారు' - 'చేరు'గా ముద్రితమైయున్నది. బ్రౌను 'చారు Error for చేరు' అన్నాడు. 'చాఱులు ... శర్కరయున్' - అను (యతిస్థాన) ప్రయోగమునుచూడక కాబోలు శ. ర. కర్త 'చారు' క్రింద ఇట్లు వ్రాసినాడు.— ' ఈయర్థమం దిది యిట్లు దంత్యాదిగా నొకచోట ప్రయోగింపబడియున్నది. అయినను వాడుకయందు తాలవ్యాదిగా కనఁబడుటవలన అది యుక్తముగా తోఁచదు.'- శ. ర. కర్త వే. వేం. శాస్త్రిగారికి గురువు. గురువుగారి వ్రాతమీది గురిచేత కాబోలు 'చారు'ను నిరసించి 'చేరు'ను గ్రహించినారు.

---

† శాస్త్రిగారి ప్రతిలోగూడా 'చారులు' అనియే యున్నది. ఎందుకుండదు? వావిళ్లవారిప్రతిలో ఉన్నప్పుడు.

‡ 'వరుగుల్ చేరులు' (పాండు. 2–24.); 'బజ్జులుఁ దియ్యచేరులు' (జైమిని. 3-50) ఇవి యతిస్థానప్రయోగములు కావు.

కాని 'చేరు' లోకవ్యవహారమునను, కావ్యములలో ప్రమాణింపదగినతావునను కనబడుటలేదు. 'చేరు' అని తెనుగువారనరు సరిగదా పైపెచ్చు ఆపదము తెనుగుచెవులకు ఒకవిధముగా ఏహ్యముకూడాను.– 'చేరుమాద' పశువులకు (మగవానికి) వచ్చు ఒకవ్యాధి. కావున 'చేరును రుచిచూచి' యనుట రోత. తగినప్రయోగము లభించువరకును 'చేరు' గ్రాంథికమనుకొనుటకును వీలుపడదుగదా!

౧౦ సాహసపు సవరణలు

౧ కోవెల

'కోవెల' అను రూప మసాధు వనుకొని గా. హరి. (పు. 37) లో – 'కోయిల'గా సవరించినారు. పొరపాటు.

సీ. 'నిగిడి తెర్వరుల గుండెలు జల్లురనఁ జేర్చి
పెళపెళనార్చు కోవెలకుఁదోడు.' (యయా. ౫. ఆ.)

గీ. 'కొమ్మయిలు పుల్గు, కోవెల – కోయిలనఁగ' (సాంబ. తిర్య. 77.)

౨ యోగవాగంబు

బా. శం. సారంగధరలో – "ఘనమైన యోగవాగంబులు దొడిగి" అను పూ. ము. పాఠమును 'ఘనమైన యోగవాహనముపైనెక్కి' అని సవరించినారు. (సవరించినట్లు చెప్పలేదు.)

ప్రాణ్యములో 'యోగవాగంబులు దొడిగి' అను పాఠమే యున్నది. 'యోగవాగ(ము)లు = అంతరిక్షమార్గమున పోయెడు యోగసిద్ధులు మెట్టెడు పావకోళ్లు' (శ. ర.)

'యోగవాగములు' అనుట తప్పనుకొని 'యోగవాహనము'గా దిద్దినారు. 'యోగవాహనము' నిఘంటువులలో లేదు.

౩ ప్రౌఢిమ

శ్రీనాథమహాకవి శృ. నై. లో ఆరుసారులును, ఇతరత్ర దాదాపు పదిసారులును వాడిన 'ప్రౌఢిమ' ను – 'ప్రౌఢి కి ఇమనిచ్ రా' దంటూ 'ప్రౌఢి' అని దిద్దివేసినారు. 'ఇమనిచ్' రాకపోతే రాకపోవుగాక. శ్రీనాథుడు ఇష్టపడి వాడిన పదమును దిద్దివేయుటకు శాస్త్రిగారెవరు? 'ప్రౌఢిమ' ను శ్రీనాథుడే గాదు– అతని పిమ్మటి విద్వత్కవు లెల్లరును వాడినారు. అమోఘములయిన రెండు ప్రయోగములు మాత్రమే ఉదాహరిస్తాను.

(1) 'సారస్వత ప్రౌఢిమార్థి, యీ కురియచేత నాలుకఁ గొనికొనియెు' (కళా. 3-108.)

(2) 'మాకుమారు ప్రాపు వోకార్చునేఁడు నీ
దైన ప్రౌఢిమహిమ భానుకులుఁడ;' (రా. పాం. 1-30.)

౪ తలపుచ్చె

గా. హరి. 'ఈ యింతిఁ గొనివచ్చి పెటిఁగిన నన్ను
బోయినప్పుడె తల పుచ్చుక మ్రింగు' (పు. 169.)

అని శ్రీ. ము. పాఠము. 'పుచ్చుక' అనుట తప్పని శాస్త్రిగారు 'తలపుచ్చెను మ్రింగు' అని దిద్దివేసినారు.

'తల పుచ్చుక మ్రింగు' అనునది జాతీయము. (తలకాయ పుచ్చుకొని - అమాంతముగా మ్రింగివేస్తాడు.- అనగా) నామీద ఆగ్రహపడతాడు, అని భావము. ఆ భావము శాస్త్రిగారి సవరణలో అభావమయినది. 'పుచ్చుక' అనుట తప్పు కానే కాదు.

సీ. 'ఒక్కటి గలుపుక యుగ్గలింప' (అప్ప. 4-148.)

౫ సైయన

గా. హరి - శ్రీ. ము. లో.—

'చయ్యన బహువేదశాస్త్ర పారీణు-లయ్యున్న నాశిష్యు లందఱిలోన.'

అనియున్నది. 'అయి + ఉన్న = అయ్యున్న' అనుచో సంధి దుష్టమగు నను కొని, శ్రీ శాస్త్రిగారు,

'సైయన బహు..............పారీణు
లైయున్న...............లోన.' (పు. 114.)

అని దిద్ది - 'సై అనఁగా = శీఘ్రముగా' అని టీకగూడా సెలవిచ్చినారు. చాలా సాహసము.

'అయ్యున్న' - సంధి దుష్టముకాదు. శిష్టమే.—

క. 'ఇయ్యాహారంబులచే, నయ్యా బడలికలు దీఱెనా ? సంతోషం
బయ్యున్నదె? పరి తుష్టం, బయ్యెనె? ప్రొద్దెక్కె మిగుల నాఁకొంటివిగా.'
—విష్ణుపురాణము. 3-352

కావున 'ఐ యయున్న' అని దిద్దుట అనవసరము. అదియట్లుండఁగా 'శీఘ్రముగా' అను నర్థమిచ్చు పదము 'చయ్యన'గాని - 'సై యన'కాదు.— (చూ. శ. ర.)

క. 'వెయ్యి మెటిఁగించి చేరుము
చయ్యన నిజసేవకాను సారిణి శౌరిణి.' (భాగ - 10. 1697.)

'చయ్యన'ను 'గౌరన' నవనాథచరిత్రలోఁగూడా వాడినాడు.

"తగుబంధుజనులు నంతఃపురాంగనలు
సయ్యన ముదమంద సకల భూజనులు
దయ్యంబు మనమీఁద దయచేసెననుచు." (పు. 178.)

శాస్త్రిగారిచేతిలోఁ బడియున్నచో 'సయ్యన' - సైయన అగుటయేకాక 'దయ్యంబు' - 'దాయంబో - లేక, దైయంబో, అయ్యుండెడిదే గదా !

౬ కిణాంకపఙ్క్తులు

ఆం. ప్ర. విమర్శ—

'బుజమందు నారికాయలున్నట్లు ఈ వచనములోఁ బంతులవారు వ్రాసియున్నారు. నారికాయలకు బుజమందు ప్రసక్తి యగపడదు. నారికాయలు ప్రకోష్ఠమందుఁ గలుగును. కవులును అట్లే వర్ణింతురు.' (పు. 31.)

నారిదెబ్బలు బుజమందు - కాదు, రెండు బుజములయందును కలుగునని మహాకవి కాళిదాసే వర్ణించి చెప్పినాడు; చూడండి.

"జ్యాఘాతరేఖే సుభుజో భుజాభ్యాం
బిభర్తి యశ్చాపభృతాం పురోగః,
రిపుశ్రియాం సాంజనబాష్పసేకే
బందీకృతానామివ పద్ధతీ ద్వే." (రఘు. 6—55.)

'పద్ధతీ ఇవ ద్వే జ్యాఘాతానాం మౌర్వీకిణానాం రేఖే రాజీ భుజాభ్యాం బిభర్తి' (మల్లి.)

శాస్త్రిగారి ఆక్షేపము సరియైనదేనా ?

౧౧ అన్వయదోషములు

౧ ఎట్లాలించు

"ఆమోదాశ్రు భరంబు వెల్లిగొన నెట్లాలించుఁ గర్ణంబులన్ ?
రోమాంచంబు వహించు నేకరణి నీ రోమాంకురంబైన మైన్ ?
భూమీచక్రము పూని యెట్లు తలలూఁపున్ బన్నగస్వామి ? యు
ద్దామప్రౌఢిని నీకీర్తి ఫణభృత్కాంతామణుల్ పాడఁగన్."

శృం. నై. 5—137.

నాగకాంతలు కాళింగుని కీర్తిని పాడినప్పుడు, పన్నగస్వామి గానరసజ్ఞుఁడయ్యును, కనులందు ఆనందపూరము వెల్లువ పొడువఁగా చెవులతో నెట్లాలించును ?

(పాములకు చెవులే కన్నులు. తెఱచినం గనఁబడును; మూసిన వినఁబడును. మూసి వినుచుండఁగా బాష్పోత్కరము వెల్లివొడిచి ఱెప్పలం ద్రోచికొని వెలువడి కన్నులం దెఱచినచో వినుట నిలిచిపోవును. కావున కడవెడల వినలేఁడనుట.—

గానరసగ్రహణముచేతఁ బులకలు గలుగుట ప్రసిద్ధమయినను ఆ యనంతుఁడు వెండ్రుకలు లేని దేహము గలవాఁడు అగుటచేత, రోమాంచమును వహించలేడు.—

పాట విని యానందించువారు తల యాడింతురు. ఆదిశేషుఁడు తలపై భూభారమును పూనియున్న కారణమున తల లూఁపఁజాలఁడు.— అనునది వారి వ్యాఖ్యాన సారము.

'ఇట రసగ్రహణరూప పుష్కల కారణమున్నను - శ్రవణ రోమహర్షణ శిరఃకంపనరూపకార్యములు జనింపనందున విశేషోక్తి'.— అని వారి అలంకారనిర్ణయము.

రసగ్రహణము కారణమట! శ్రవణము కార్యమట! కారణమున్నను కార్యము జనింపలేదట! అనగా పన్నగస్వామి పాటలోని రసమును గ్రహించినను - పాటవినుట జరుగలేదన్నమాట. ఆహాహా! ఎంతచక్కని వ్యాఖ్యానము! ఇట్టి స్వభావవిరుద్ధపు వ్రాతను ఆంధ్రమల్లినాథు లెట్లు వ్రాసిరోగదా! సరే; శ్రవణరూపకార్యము జనింపనే లేదనిరిగదా, మరి శ్రవణమే లేనపుడు రోమహర్షణశిరఃకంపనాదులు జనింపకపోవుటలో వింతయేమున్నది? విశేషమేమున్నది? ఏ విశేషమును లేనిచోట 'విశేషోక్తి' అలంకార మెట్లు పుట్టినది? శాస్త్రిగారికి అసలుతత్త్వము అవగతముకాలేదు.

'కర్ణంబులన్ - ఆనందాశ్రుభరంబు వెల్లిగొనన్ - ఎట్లాలించున్' అన్నమాటకు, 'ఆలింపజాలడు; కావుననే ఆనందాశ్రువులను వహింపడు' అని యర్థము. అంతేగాని 'ఆలింపనే యాలింపడు' అని యర్థముకాదు. శ్రీనాథుని రచనలో కొంచెము తిరుగుడున్నది. ఆ తిరుగుడు కనుగొనలేక శాస్త్రిగారు తప్పర్థము చేసినారు. మూలమును చదివియున్నచో ఈతప్పు జరిగియుండదు.

"అంతస్సంతోషబాష్పైః స్థగయతి న దృశస్తాభిరాకర్ణయిష్యన్" (12-39.)

'యస్మాత్ ఉరగపతిః శేషః అంతః సంతోషబాష్పైరానందాశ్రుభిః కృత్వా దృశో నేత్రాణి న స్థగయ త్యాచ్ఛాదయతి. యతః తాభి ర్దృగ్భిః ఏతద్గుణా నాకర్ణయిష్యన్ సన్ చక్షుః శ్రవత్వాదశ్రుభిర్నేత్రాచ్ఛాదనేన గుణాऽనాకర్ణనశంకయా ఆనందాశ్రుభిర్దృశో నాచ్ఛాదయతి.' (నారా. వ్యాఖ్య.)

పన్నగస్వామి నాగకన్యలపాటను ఆలించునుగాని - గానశ్రవణభంగశంకచేత ఆనందాశ్రువులను వహించుటలేదు. ఆలించుటయను పుష్కలకారణమున్నను ఆనందాశ్రువులు వహించుటయను కార్యము జనింపనందున 'విశేషోక్తి' అనుట క్రమము.

పెద్ద పెద్ద పద్యములకే కాదు చిన్నచిన్న గద్యపు ముక్కలకు కూడా అర్థమును సరిగా చేసికొనక తప్పుటీకలు వ్రాసియున్నారు - సర్వంకషా వ్యాఖ్యానకర్తలు.

౨ చిగురుగొడుగు

శృం. నై.— "నభోమండలమున గండుమీను పడగ పొలుపారఁ జిగురు జగజంపుగొడుగునీడ, వాడని వనమాల వక్షస్స్థలంబునఁ గ్రాల రతియును దానును నేతెంచిన." (7–44)

'గండుమీనుపడగ = పెక్కుమగు మగచేప, చిగురు జగజంపు = చిగురులనెడి ప్రశస్తమయిన జాలరుగల, గొడుగు' అని వారి వ్యాఖ్య.

చిగురులు జాలరయితే మరి గొడుగేది ? గొడుగులేని జాలరు గోడలేని చిత్రము కాదా ? వారి యన్వయమార్గము తప్పు. చిగురే గొడుగు; 'జగజంపు' దానికి విశేషణము. 'జగజంపు = జాలరుగల, చిగురుగొడుగు' అన్నమాట. చిత్తజునికి చిగురాకు గొడుగు అనుటకు.—

సీ. 'కర్ణికారపు మొగ్గ కనకంపు గుబ్బగాఁ
గోయిల నోరూరు గొడుగుతోడ.' (ఉ. హరి. 2–194.)

సీ. 'కోకిలవ్రాతంబు గుక్కిళ్లు మ్రింగించు
క్రొమ్మావి చిగురాకు గొడుగుతోడ.' (హరి. 3–88.)

సీ. 'వెడవిల్లు చిగురాకు గొడుగులు కొనివచ్చి
చరణద్వయంబుగా సవదరించి.' (శకుం. 2–176.)

సీ. 'కప్రంపుటరిగ యొక్కవిలాసిని వహింపఁ
జిగురాకు గొడుగొక్క మగువపూన.' (చంద్రభాను.)

చిగురు జగజంపు గొడుగువంటి సమాసమును శ్రీనాథుడు కాశీఖండములో పలుమారు వాడినాడు.-

(1) 'తెల్లజగజంపు గొడుగుల పెల్లును.' (5–275.)
జగజంపు తెల్లగొడుగులు - అనియే అన్వయము (ఇట్టి తక్కిన తావులను.)

(2) సీ. 'అచ్చవెన్నెలచాయ హెచ్చుకుందాడెడు
తెలిపట్టు జగజంపు వలువతోడ.' (2–294.)

(3) సీ. గీ. 'చంద్రికాపాండు కౌశేయ శాటియైన
యతను జగజంపు గొడుగెవ్వఁ - డు.' (4–195.)

౧౨ సాదృశ్యభ్రాంతి

౧ మనికి - మనికితము

హితో. చం. "ఈ రహస్యమెఱిఁగి యొడలకే యుండుదు
మతిఁగలాఁడు తనదు మనికితమును." (పు. 53.)

'ఇతి విజ్ఞాయ మతిమాన్ స్వస్థానం న పరిత్యజేత్' అని మూలము. శాస్త్రిగారు 'స్వస్థానము'ను - 'తనదు మనికిత' మన్నారు. తప్పు. స్థానము = మనికి, గాని 'మనికితము' కాదు. 'మనికిత' మనగా దుఃఖము.—

సీ. 'కెంజిలియనఁగ మనికితంబనఁగ దుందు
డు కనందగు మనోవ్యధకు సమాఖ్య' (ఆం. భా. 1-137.)

"మనికితము - Grief, affliction, sorrow వ్యాకులము. అనగా విచారము". (బ్రౌను.)

చ. "వనజముఖీ కుచోపరి నివాససుఖోన్నతి నునిక్కిమాని నా
మనికిత మార్పవచ్చితివి మౌక్తికహారమ." (వసు. 4-102.)

౨. మాలి - మాలియ

శృం. నై.—"దోహదము 'తోఁటమాలియలు' చేసినందున".— 'తోఁటమాలెలు' దాడిమవృక్షమునకు...పాఁగను పట్టింతురు.' (పు. 56.)

తోటపనిచేయువాడు - 'తోటమాలి'గాని 'తోటమాలియ' కాదు; తోటమాలె'యును కాదు.

"మాలి = తోటకాఁచువాఁడు" (శ. ర.)

"మాలి = A gardener" (బ్రౌను.)

మాలియ (= మాలె) = పుష్పమాలిక.

శ. ర. లో 'తోఁటమాలె; తోఁటమాలియ, తో మాలియ యొక్క రూపాంతరములు. తో మాలియ (= తో మాలె) = ఆకులు పువ్వులు కూర్చికట్టిన దండ, వనమాల' అని స్పష్టముగా చెప్పబడియున్నది. కావున 'తోఁటమాలి'ని 'తోఁటమాలియ' (- మాలె) అనుట తప్పు.

అక్షరసాదృశ్యముగల పదములను గుర్తించుటలో ఆ శాస్త్రిగారిట్లు తారుమారయిన తావులనేకము. ఈ ప్రకారముగా ఆ శాస్త్రిగారి సకల గ్రంథములును సారంగధర చరిత్రలోని దోషములకు సజాతీయములయిన దోషములతో నిండియున్నవి.

‡ఒక కొన్నిదోషములను నే నింతకుముందే అందందు ప్రకటించి యున్నాను.— వానిమాట యెందుకు! శారంగధర చరిత్ర - 'విజ్ఞప్తి'లో గూడా అట్టి దోషము లున్నవి. చూడండి.—

౧౩ విజ్ఞప్తిదోషములు

౧ గీత - మనుస్మృతి

"మాత్రా స్వస్రా దుహిత్రా వా నో వివిక్తాసనో భవేత్
బలవా నింద్రియగ్రామో విద్వాంస మపి కర్షతి.
అను గీతోక్తమయిన లోకపరిపాటికి కడు దవ్వువాఁడై."

పై శ్లోకము మనుస్మృతిలో (2-215) ది గాని 'గీత' లోనిది కాదు. ఆదిలోనే హంసపాదు!

౨ అనివాక్యము

"ఘృతకుమ్భసమా నారీ తప్తాఙ్గారసమః పుమాన్
అని నీతికోవిదవాక్యమునకు ఉదాహరణభూతయై."

'అని...వాక్యమునకు' అనుట తప్పు. 'అను ... వాక్యమునకు' అనవలెను. శృం. నై. పీఠికలోగూడా - 'వారణాసియందు గోవిందచంద్రుఁడని రాజు ఏలుచుండెను' అన్నారు. 'అనురాజు' అనుట ఒప్పు.

౩ పొరఁబాటు

"తండ్రి పొరఁబాటు నెన్నక."

'పొరపాటు' గాని 'పొరఁబాటు' కాదు. 'పొరపడు' క్రియ; దానికృదంతము 'పొరపాటు.' పొరపడుట యనగా, పొరనుపొందుట. పొర - ద్వితీయకు బదులుగా వచ్చిన ప్రథమ. (వివరములకు, చూ. 'మాసి' వారి వివరణము. బా. సంధి. ౪౬.)

---

‡ 'కతిపయ శబ్దార్థస్వరూప పరిశీలనము' (విక్రమ - ఉగాదిసంచిక.)
'పాడబము' (ఆంధ్ర - సంక్రాంతి సంచిక.)
'జ్యోత్స్న' (,, సారస్వతానుబంధము. - తేదీ తెలియదు.)
'రాచవారు' (వృష - ఉగాదిసంచిక.)
'గౌరన హరిశ్చంద్ర - టిప్పణము' (ఆం. సారస్వ. 1942 జనవరి, 11, 18, 25.)
'యతినియతి' (వావిళ్లవారి సన్మాన సంపుటము.)
'కొన్ని శబ్దములు వాని యర్థములు' (మల్లాదివారి షష్టిపూర్తిసంచిక.)
'ఆముక్తమాల్యద - వ్యాఖ్యలు' (జనమంచివారి ష. సం. - వెలువడనున్నది.)

"సిగ్గుపడు = సిగ్గుఁజెందు, లజ్జించు
చెవుడుపడు = చెవుడుకలది యగు
ఓటుపడు = అపజయపడు
పొరపడు = ప్రమాదపడు
పొరపాటు = పొరపడుట, ప్రమాదము." (శ. ర.)
"కొతుకుపడు = (కొతుకు+పడు) లుప్తవర్ణముగాని లుప్తపదముగాని యగు.
కొంకుపడు = భయపడు." (సూ. ని.)

ప్రామాణికులయిన ఆంధ్రపండితుల వ్రాతలలో 'పొరపడు'; 'పొరపాటు' అనురూపములే యున్నవి.—

అక్కిరాజు ఉమాకాంతముగారి - చంద్రాలోకపీఠికలో "వృత్తాన్తములోఁ బొరపాటులు వ్రాసిరి."— "సూరకవి పొరపాటును జూపెదను" అనియున్నది.— సౌందరనంద కావ్యములో - 'పొరపాటపరాధము' (పు. 29.) అనియేయున్నది.

సప్తమ్యర్థమున ద్వితీయాంతమైన 'పొరన్' అనుపదమునకు 'పడు' అను ప్రయుక్తమై - పొరంబడు = 'పొరఁబడు' అను క్రియ యేర్పడినదనియు, 'పొరయందు పడు' అని యర్థమనియు, పొరంబాటు = 'పొరఁబాటు' పై క్రియనుండి పుట్టిన కృదంతమనియు, కొందరు పెద్ద లందురు. వే. వేం. శాస్త్రిగారును ఆభావముతోనే 'పొరఁబాటు' అనిరేమో ?

పొరన్ - పడు, అని వేరు వేరు పదములగుచో ఆ రెంటిని చేర్చి క్రియ యనుటయు- ఆ క్రియనుండి 'పొరంబాటు' అను కృదంతము పుట్టుటయు పొసఁగదుకదా ?

వ్యవహారములో 'పొరంబడు' - 'పొరంబాటు', లేవుగాని - 'పొరబడు' - 'పొరబాటు' ఉన్నవి. అందు 'పా' 'బా' యగుట ద్రుతకార్యము కాదు. అవి సరళాదేశమును పొందిన రూపములు. బ్రౌను ఆ రెండు రూపములను పఠించినాడు. భాషాభేషజము - పు. ౧౫౭ లో 'పొరబాటు' అనియు, పు. ౨౦౩ లో 'పొరబడ్డారు' అనియు సరళాదేశ రూపములు వాడబడియున్నవి.

౪ తలిదండ్రు లనుబోయి

"రాగసామ్రాజ్యంబును బొంది, తండ్రి పొరఁబాటు నెన్నక తలిదండ్రులను బోయి దర్శించి, వారి వెతందీర్చి, వారికి.....సుతోత్పత్తి గలుగునని తెలిపి...గురు సాన్నిధ్యముం జేరిన..."

పొంది, దర్శించి, తీర్చి - అను క్త్వార్థముల కడ 'కామా'లు పెట్టిన శాస్త్రిగారు 'బోయి' దగ్గర పెట్టకపోవుటకు కారణమేమి ? ఆ 'పోయి' క్త్వార్థముకాదా ?

తక్కినవాటి వంటిది కాదా ? పోవుటయు పూర్వకాలిక వ్యాపారములలో నొకటి కావున 'పోయి' అన్నచోట గూడా 'కామా' తప్పక పెట్టవలెను. కాని వారి వాక్యములో అట్లు పెట్టుటకు వీలులేదు. 'తలిదండ్రులనుబోయి, దర్శించి,' అంటే అర్థమే వ్యర్థమగును. కావున వారి వాక్యరచన సరియైనది కా దన్నమాట. 'పొరపాటు నెన్నక (యింటికి) పోయి, తలిదండ్రులను దర్శించి' అని సరియైన రచన. తలిదండ్రులను బోయి' అనుట తప్పు.

౫ కరణిం బురణించు

"ఈ దివ్యప్రబంధము సాహసిక ముద్రణములపాలై ఈవి తీవియ పూదండ చెత్త తోట్టిం బడినదో యను కరణిం బురణించు చుండంగని, చింతించి, పాటుపడి బాగుపఱిచి."

'కరణి' యనగా, విధము; 'పురణించుట' యనగా, వర్ధిల్లుట; విజృంభించుట. కావున వాక్యమున్న తీరున ఏర్పడుచున్న అర్థమిది.

ఈ దివ్యప్రబంధము - ఈవి...దండ = కల్పకుసుమమాల, చెత్త తోట్టి యందు - పడినదో = పడినదేమో, అను కరణిక్ = అన్నవిధముగా, పురణించుచుండక్ = వర్ధిల్లుచుండగా - లేక, విజృంభించు చుండగా, కని - చింతించి.

సాహసిక ముద్రము (ల) పాలైన ప్రబంధమును, 'చెత్త తోట్టిలో పడిన... పూదండ యేమో' అని ఉత్ప్రేక్షించుటకు హేతువు లేదు. చెత్త తోట్టిలోబడిన పూదండ 'వర్ధిల్లదు'. కావున - 'పూదండవలె - వర్ధిల్లుచుండగా' అనుటయును పొసగదు. 'వర్ధిల్లుచున్న దానిని కని చింతించితి' - ననుటయు ననుచితము. కావున ఆ వాక్యమే తప్పు. §

'ఈ...ప్రబంధము సాహసిక ముద్రణములపాలై - చెత్త తోట్టింబడిన ఈవి తీవియ పూదండను పురుడించుచుండంగని, చింతించి' అంటే అర్థము సరిపడును. అనర్థము తొలగును.

'కరణిం బురణించు' అను రీతి శబ్దాలంకారము శాస్త్రిగారికి మిక్కిలి ప్రియము. ఆం. ప్ర. విమర్శలో, కొక్కొండ పండితుని వెక్కిరించుటలోగూడా- 'నన్నుం బెండ్లాడవే చెంచీత- నీకు బహు పున్నెముంటదే చెంచీత, అని చెంచిత పాట సరణిం బురణించుచున్నది' అన్నారు. (చూ. పు. ౨౫౬.)

కాని, పోలు; పోలికయగు, అను నర్థమున వాడదగినది 'పురుడించు' గాని 'పురణించు' కాదు.

---

§ శాస్త్రిశిష్యులు 'సారంగ' (Advertisement) ప్రకటనకు ఈ వాక్యమునే నేడు వినియోగించుచున్నారు. పాపము ! వారికేమెరుక ?

"పురణించు = (పురడించు.) వర్ధిల్లు; విజృంభించు.
పురుడించు = పోలికయగు." (శ. ర.)

'పురుడించు' - పురుడు, అను పదమునుండి పుట్టిన 'దేశ్యక్రియ' యనియు, 'పురణించు'- పూరణమ్, అను సంస్కృత పదమునుండి పుట్టిన వైకృత క్రియ యనియు నిఘంటువులలో చెప్పబడియున్నది. (చూ. శ. ర.; శు. ని.)

కావున 'పురుడించు' అను నర్థమున 'పురణించు' అను క్రియను వాడుట పొరపాటు.

ఈ పొరపాటు శాస్త్రిగారి వ్రాతలలో తరుచుగా జరిగినది.

1. 'పూని యితండు వార్ధి యొఱపుం బురణించు.' (నాగా. పు. 44.)
   'పురణించున్ = పోలును' అని వారిదే టీక.
2. 'కల్పవృక్షముం బురణించు చుండఁగా' (ఆం. ప్ర. వి. పు. 86.)
3. 'నిండు బిందెలజత జక్కవకవం బురణించు పాలిండ్లు' (దశ. చరి. పు. 2.)
4. 'ప్రతాపంబు పెంపున మధ్యాహ్నమార్తాండుం బురణించుచు.' (ఆపుటలో నే.)

పురణించు - పురుడించు, అను క్రియలను ప్రాచీనకవులిట్లు వాడినారు.

"గోవులు ప్రతివత్సరంబును ప్రసూతలై క్రేపులు పురణించివచ్చు"
(హరి. పూ. ౬. ఆ.) శ. ర.

"కురుబలమదె పురణించె బడలుపఱుతము రమ్మ" (భార. ద్రో. ౫, ఆ.) శ. ర.-

'పురణించు,' రూపాం.— పురాణించు.

"నాచేతఁ గ్రేపులు పురాణించుటంజేసి.' (భా. విరాట. ౧ ఆ.) శ. ర.

"దండకము.— ఉరస్సీమ జీమూతమై హార వర్షోపలశ్రేణి రాణించు మించున్ బురాణింపఁగాఁ జేయు." (పాండు. 4. 77.) శ. ర.

"క. బలశాలియైన హంసముఁ
బిలిచి పురుడించిపాఱ జేలతనమునన్
గలవే యింతకు మును హం
సలతోఁ బురుడించు వాయసంబులు జగతిన్." (భా. కర్ణ. 2-60.)

"క. చనుమొలకలు గల కన్యా
జనములఁ బురుడించెఁ బద్మ సరసీ రేఖల్." (పాండు. 4-38.)

౬ బరువులు - ఎరువులు

"బరువులు నెరువులుంగాని కబ్బంపుఁ దొడవులును"

గ్రాంథికభాషలో 'ఎరువు' అనగా, పేడ; పెంట. (చూ. శ. ర.) కావున 'ఎరువులుగాని...తొడవులు' అనుట కోత. 'ఎరవులుకాని...' అనవలెను. 'ఎర' వనగా ఒకటి రెండుదినములు వాడుకొనుటకై యడిగి తెచ్చుకొను సొమ్ము - (శ. ర.)

క. 'కడులోభమ్మున నొండ్లవి సొమ్ములు
రమ్మనినఁ వచ్చునే? యెరవు సతమగునే? (భా. అర. 4-347.)

వ్యవహారభాషలో 'ఎరవు'ను - 'ఎరువు' అనుటయును కలదు. అందువల్లనే, బ్రౌను - 'ఎరువు Lending, loan· Menure, dung.' అన్నాడు. ౧౮౪౭ లో ముద్రితమైన విజ్ఞానేశ్వరీయము తెనుగు వివరణమున - 'యాచిత మనఁగా ఎరువు దీసుకొన్నసొమ్ము' అని యున్నది. (చూ. పు. ౬౧.)

భారతేతరభాష పనికిరాదని శపించు వీరగ్రాంథికులు, 'ఎరవు'ను - 'ఎరువు' అనుట ప్రాయశ్చిత్తములేని మహాదోషము కాదా ?

౭ తల్లికి

"వెంటనే వానికి కాలుసేతులు వచ్చినవి. దేవతలు వానికి చౌరంగి యని పేరిడిరి. మత్స్యేంద్రనాథుఁడు వానిం దోడ్కొనిపోయి తల్లి కొసంగెను."

ఎవనితల్లికి ? మత్స్యేంద్రుని తల్లికేనా ?

ఈదోషము లన్నియు శాస్త్రిగారి సొంతములే గాని, యితరకృతములు కావు గదా? మరి వారియెడ నెంత యభిమానమున్నను - 'శాస్త్రులుగారు స్వయము ఇట్లు వ్రాయుదురని నేను నమ్మఁజాల నయ్యెదను' అనుట యెలాగు ?

వారుచేసిన భాషాసేవకు ఎల్లరును వారియెడ నభిమానము కలిగియుండవలసినదే. వారిని భూషింపవలసినదే.

సీ. 'సంతరించితి వాంధ్ర సంస్కృత ద్రావిడ, హూణ వాక్పాండిత్య ముజ్జ్వలముగ,
విరచించితివి చారుతర కల్పనా చమ, త్కృతు లొప్పఁగ స్వతంత్ర కృతులుకొన్ని,
తెనిఁగించితివి కష్టమున కోర్చి తూచాలు, చెడకుండఁ గొన్ని సంస్కృతపుఁ గృతులు,
విరచించితి వభేద్య విషయ సంఘటితమ్ము, లగు ప్రౌఢకావ్య గూఢార్థములను,
కలము గొన్నది సుత తుది గడియ దాఁక, జీవితంబెల్ల శారదా సేవకొఱకె
ధారవోసితి; సాటి యెవ్వారునీకు ? ప్రాజ్ఞసత్తమ వేంకటరాయశాస్త్రి.'

అని నేను భూషింపలేదా ? అట్లని గుణదోష విచారమున సత్యము కప్పిపుచ్చుట యెట్లు ? అభిమానమున తప్పులను కప్పిపుచ్చి గొప్పచేయుటయు, ఈర్ష్యాసూయలవలన, ఒప్పులను గూడా తప్పులుగా చెప్పి దెప్పుటయు ప్రాజ్ఞులొప్పు పని కాదు గదా ! వే. వెం. శాస్త్రిగారు పూజ్యులౌదురుగాక వారి దోషములు పూజ్యము

లగునా? వారి గ్రంథము లన్నియు దోషబహుళముగా నున్నవి. ఈనాడు పిన్నలు- పెద్దలు, పండితులు- పామరులు, ఎల్లవారును శాస్త్రిగారి గ్రంథములలోని అచ్చుతప్పులను గూడా ఒప్పులుగానే భావించి శాస్త్రిగారియెడ గల ప్రమాణబుద్ధి వలన అపరిశీలితముగనే గ్రహించుచున్నారు. అందుమూలమున భాష కళంకిత మగుచున్నది. ఈ యెల్ల విషయములను లోకమునకు తెలుపు తలపుతో తయారుచేసిన మచ్చుతునకే- ఈ సారంగధర చరిత్ర. అందువల్లనే యిందు అల్పాల్ప ప్రమాదములు సైత ముజ్జగింపబడక యథావకాశము- ఎత్తిచూపబడినవి. ఈ సారంగధరకు జరిగిన సంస్కారము వారి తక్కిన యెల్ల గ్రంథములకును జరిగినదేగాని భాషకు కలుగుచున్న చెట్ట తొలగదు. అంతవరకును ఆ కృతులనుండి పాఠములను గ్రహించు పెద్దలు ప్రతి పదమును పరిశీలించి గ్రహించుట శ్రేయము.

౧౪ కథాప్రాశస్త్యము

శీలరక్షణమునకుగా ఘోరశిక్షకు గురియైన సారంగధరుని పవిత్రచరిత్రము తెనుగువారి యుల్లములను కొల్లగొని ద్విపదలుగా, పదములుగా, పద్యములుగా, గద్యములుగా, చాటువులుగా, నాటకములుగా బహుముఖముల ప్రకటితమై ప్రశస్తికెక్కినది. సారంగధరుని కథను గౌరన, బాణాల శంభుదాసు, కూచిమంచి తిమ్మకవి ద్విపదకావ్యములుగా వ్రాసినారు. ప్రాచ్యలిఖిత పుస్తకభాండాగారములో † 'పరశురామకవి' కృతమగు ద్విపదకావ్య మొకటి కలదట. సముఖము వెంకటకృష్ణప్పనాయకుడీకథను గద్యముగా రచించినట్లు - 1942 S. S. L. C - తెలుగు టెక్స్టు - పు. 170 లో తెలుపబడియున్నది. ‡ 'సిద్ధనగౌడు' అను లింగధారి వ్రాసిన యక్షగానము (గుజిలీపుస్తకము) ఒకటి ప్రచారములో నున్నది. $ విశాఖమండలములోని 'మరువాడ' గ్రామవాసి 'పసకాడ సన్యాసి' యను సాతెకులసుడు సారంగధర చరితను పాటగా పాడినాడు. § స్త్రీల సారస్వతములోని సారంగధరచరిత్ర పాటలు రెండు శ్రీ చింతాదీక్షితులుగారు ప్రకటించినారు.

మారవి కవికృత భాస్కరశతకములోని,

'అంగన నమ్మరాదు తనయంకెకు రాని మహాబలాఢ్యు వే
భంగుల మాయలొడ్డి చెఱుపం దలపెట్టు; వివేకియైన సా

---

† చూ. కూ. తిమ్మకవి సారంగధర చరిత్ర పీఠిక.

‡ ఈ పుస్తకమును శ్రీ చింతా దీక్షితులుగారు నాకు దయచేసినారు.

$ చూ. గి. వ్యాససంగ్రహము. (పు. 3౨౨.)

§ చూ. గి. వ్యా. (పు. ౨౫3.)

రంగధరుఁ బదంబులు కరంబులు గోయఁగఁ జేసెఁ దొల్లి చి
త్రాంగి యనేకముల్ నుడువరాని కుయుక్తులు పన్ని భాస్క

అను పద్యము సారంగధరుని కథను తెనుగువారి హృదయములకు గల చిరకాల పరిచితిని సువ్యక్తము చేయుచున్నది.

౧౫ కథాప్రారంభము

ఈ సారంగధర రచనకు మూలము గౌరన నవనాథచరిత్ర మని చెప్పితినిగదా. వెంకటకవి కథాసరణిని గూడా ఆ గ్రంథమునుండియే గ్రహించినాడు. కాని ఉప క్రమణోపసంహారములలో కొన్ని యంశములను తొలగించినాడు. కథాపురుషుల నామములలో కొన్ని మార్పుచేసినాడు. వానిని క్రమముగా చూపి అందువలని గుణ దోషములు కూడా వివరిస్తాను. నవనాథచరిత్రమున కథాప్రారంభ మిట్లున్నది.—

శివపుత్రుడగు మీననాథుడు తండ్రి యాజ్ఞను పొంది భూలోకమునకు వచ్చి, 'కాళింగ బంగాళ...కోస లాది' దేశములు చూచుకొనుచు వచ్చి వచ్చి, మాళవదేశ మును చొచ్చి, 'ఆదేశపు రాజు 'రాజమహేంద్రుడు' మంచివాడనియు, ఆతడుండు 'మాంధాతపురము' దర్శనీయ మనియు, అచటి జనులవలన విని, చూచు వేడుకతో ఆ పురమున కరిగి, అందు కొంతకాలముండి, పిమ్మట, అచటికి సమీపముననున్న కొండగుహలో వాసమేర్పరుచుకొని, యోగాభ్యాసమున కాలము గడుపుచుండెను. మీననాథుడు, తన జాడల నొరు లెరుగకుండుటకై మారువేషముతో ఆలమందలకు పోయి- పా లడిగి పుచ్చుకొనుచు దేహయాత్ర సాగించుచుండెను. కొంతకాలమునకు రాజనరేంద్రుని పసులకాపరి యగు ఒక గొల్లవాడు మీననాథునికి భక్తుడై, ప్రతి దినమును సూర్యోదయవేళకు - కమ్మగా కాచిన ఆవుపాలు తెచ్చి యిచ్చుచుండెను. గొల్లని భక్తికి సంతుష్టుడై మీననాథు డాతనియెడ మిగుల దయగలిగి యుండెను.— అన్న తర్వాత:— 'ఇట నంత రాజమహేంద్ర భూవిభుఁడు...రాజ్యము సేయుచుండెఁ, గొడుకు నొక్కరుని...బడయంగ మదిఁ గోరి...పార్వతీరమణు...నాశ్ర యించి' అని సారంగధర కథాప్రారంభము. తక్కిన కథయంతయు ఈపద్యకావ్య మున నున్నట్లే.

వేంకటకవి మత్స్యనాథుని మాట యెత్తలేదు; గొల్లని గొడవను తడవనూలేదు. అందువల్ల ప్రధానకథ కెట్టిభంగమును లేదుగాని,

'తనగుహాలోపలఁ నిలిపి తాము న గ్రోలఁగఁ జిక్కినట్టి చి
క్కని తరిపాలు దానపుడు కంఠముమోవఁగఁ ద్రావఁజేయు,' (3-౧౯౪.)

అన్నచోట 'ఈ తరిపాలు ఎక్కడివి ?' అన్న శంకకు సరియైన సమాధానము లభింపదు. అంతమాత్రమే.

౧౬. కథారంగము

గౌరనకృతిలో కథారంగము [1] మాళవదేశమున [2] మాంధాతపురమనియు, ఆపురమున కధిపతి రాజమహేంద్రు డనియు నున్నది.

ఇక్కడ వెంకటకవి ఒక చిన్న పోకిరి పని చేసినాడు. ఏమనగా ? మాళవ దేశమును మాళవదేశముగానే యుంచి 'మాంధాతపురము' ను 'రాజమహేంద్రము' గను, 'రాజమహేంద్రు'ని- 'రాజనరేంద్రుడు'గను మార్చినాడు. అంతేకాక ఆ రాజ నరేంద్రునికి 'రాజరాజనరేంద్రుడు', 'రాజరాజు' అనునవి పర్యాయనామము లన్నాడు.

గీ. 'మహిని రాజనరేంద్రుఁడు, మాళవపతి,
‡ రాజరాజనరేంద్రుఁడు, రాజరాజు
ననఁగఁ బేరన్నికను నెక్కి యతిశయిల్లు
నింద్ర విభవుండు $ రాజమహేంద్రవిభుఁడు.' (౧-౫.)

---

[1] 'Hindustan and Dukhan were divided into four kingdoms. Gurjara westword. Malwa centrical. Gauda (Bengal and Bahar) eastward and Lateswaraj south word & etc" (చూ. బ్రౌ. 'లాటదేశము.')

[2] "మాంధాతపురము కథాప్రయోజనమునకయి కవి కల్పించినది కాదు. ఇంపీరియల్ గజిటీయర్ ఆఫ్ ఇండియా - అను గ్రంథమున మాళవదేశమున నర్మదానది యొడ్డున మాంధాతపురము కలదని వ్రాయఁబడియున్నది. అది గొప్ప పుణ్యక్షేత్రము. అక్కడ సిద్ధేశ్వరాలయ మొకటి కలదఁట." (6-5-22. ఆంధ్రసారస్వతానుబంధము.) వే. ప్రభాకరశాస్త్రి.

‡ మాళవ దేశాధిపతియు, ఉజ్జయినీపురాధిపతియు, శృంగవంశ సముద్భవుఁడును నగు 'రాజరాజనరేంద్రు' డొకడు కలడనియు, అతనికిని కుసుమసెట్టి కూతురికిని సంబంధించిన కథ యొకటి మార్కండేయ పురాణోత్తరభాగమున కలదనియు, శ్రీ చిలుకూరి వీరభద్రరావుగారు వ్రాసినారు. (చూ. రాజరాజనరేంద్ర పట్టాభిషేక సంచిక. పు. ౧౪౭.)

$ రాజమహేంద్రవిభుఁడు- అనగా రాజమహేంద్రము యొక్క ప్రభువు అని యర్థము. ఈ యర్థమును గ్రహింపక వే. వే. శాస్త్రిగారు అసమంజసార్థమును చెప్పినారు. (చూ. పు. ౧౧.)

రాజరాజనరేంద్రుడు; రాజరాజు; రాజమహేంద్రుడు అను నామాంతరములు గల రాజనరేంద్రుడు ఆంధ్రదేశమున రాజమహేంద్ర(వర)మునకు ప్రభువనుట సుప్రసిద్ధము కావున వెంకటకవి చేసినమార్పు - అదాటున విన్నవారికిని - కన్నవారికిని, సారంగధరచరిత్ర ఆంధ్రదేశమున - రాజమహేంద్రమున - రాజనరేంద్రునియింటనే ప్రవృత్తమైనది కాబోలు నన్న భ్రాంతికి హేతువగుచున్నదిగదా ? కాలక్రమమున మాళవదేశముమాట మరుగుపడిపోగా - ఆ కథ ఆంధ్రదేశమున జరిగెనన్నదియే సిద్ధాంతముకాగా - రాజమహేంద్రమున 'సారంగధరునిమెట్టు'; 'చిత్రాంగిమేడ' 'రత్నాంగిమేడ' వెలసినవి. అయితే పరిశీలించి చూడగా ఆ 'మెట్టు' ఆ'మేడలు' రాజమహేంద్రమున వెలయుటకు కారణము వెంకటకవి తన రచనలో చేసిన యీ చిరుతుకమార్పు కాదనియు, సారంగధరునికథ నిజముగా రాజమహేంద్రముననే జరిగినట్లు చెప్పు వ్రాతలు వెంకటకవికాలమునకు ముందే కలవనియు నేర్పడుచున్నది.

క్రీ. శ. 1560 ప్రాంతమున ‡ బాలభాగవత మను ద్విపదకావ్యమును రచించిన దోనేరు కోనేరుకవి, విమలాదిత్యుడు భానుమతియందు రాజరాజనరేంద్రుని గనెననియు, అతడు రాజమహేంద్రవరంబను పేరి రాజధానిం గట్టించి వేఁగిదేశం బేలెననియు,

'ఆ రాజమణికార్యుఁడగు పెద్దకొడుకు - సారంగధరుఁ డతిశాంతుఁడైయుండి
ఆసక్తిఁ బినతల్లియైన చిత్రాంగి - చేసిన యాపదఁ జెచ్చెరఁగడచి
అనఘుఁడౌ చౌరంగి యను సిద్ధుఁడయ్యె'

ననియు వ్రాసియున్నాడు. కావున సారంగధరునికథ రాజమహేంద్రవరమున కేనాడో ముడిపెట్టబడినది. అట్టి చిరకాలబంధముకు వదలింప గొంకియు, కేవల మసత్యమును లిఖింప జంకియు కాబోలు, చేమకూరకవి 'సారంగధరునికథ జరిగినది § రాజమహేంద్రమున రాజనరేంద్రుని యింటనే' అనిచెప్పి(అశ్వత్థామా హతః - కుంజరః. అన్నట్లు) 'అయితే అది మాళవదేశములో' అన్నాడు.

---

‡ ఈ గ్రంథమును శ్రీ. కో. రామకృష్ణయ్యపంతులుగారు నవనాథచరిత్ర పీఠికలో ఉదాహరించినారు.

§ వే. వేం. శాస్త్రిగారు, (సారంగ - విజ్ఞప్తిలో) 'ఈ...కథాపురుషులు రాజమహేంద్రవరము నేలిన రాజరాజనరేంద్రుడును తత్పుత్త్రుఁడు సారంగధరుఁడు నని యాంధ్రదేశమున వాడుటకలదు. కాని ఈ గ్రంథమందు ఈ రాజరాజనరేంద్రుఁడు మాళవరాజుగా చెప్పఁబడి యున్నాఁడు' అన్నారు.

ఇక వెంకటకవి గ్రంథమునకు వెనుక పొడమిన సారంగధరచరిత్రలలో మాంధాత పురముతోపాటు మాళవదేశముకూడా మాయమైపోయినది.

రాజరాజనరేంద్రుడు మాళవరాజుగానే కాక, రాజమహేంద్రము నేలినవాడుగా కూడా చెప్పబడియున్న సంగతి శాస్త్రిగారికి తెలియలేదు.

నవనాథచరిత్ర పీఠికలో శ్రీ రామకృష్ణయ్య పంతులుగారున్ను 'సారంగధర చరిత్రమును ప్రబంధముగా రచించిన వెంకటకవిగూడ సారంగధరున కాంధ్రదేశముతో...సంబంధ మున్నట్లు తెలిపియుండలేదు. ఈతడును గౌరనవలె రాజనరేంద్రుని మాళవపతిగానే వర్ణించియున్నాడు' అన్నారు.

6—5—22 ఆంధ్ర- సారస్వతానుబంధములో 'సారంగధరునికథ' అను వ్యాసములో బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగా రిట్లు వ్రాసియున్నారు.

"చేమకూర వేంకటనాథుఁ డను కవీశ్వరుఁడు ఈ సారంగధర కథనే యప్పకవి కంటె నలువదేండ్లు ముందు ప్రబంధముగా రచించినాఁడు. అందు సారంగధరుని తండ్రి రాజమహేంద్రుడు - మాళవపతి యని యున్నది. పద్య ముదాహరించుచున్నాఁడను.

గీ. 'మహిని రాజమహేంద్రుఁడు, మాళవపతి,
రాజరాజనరేంద్రుఁడు, రాజరాజు
ననఁగఁ బేరెన్నికకు నెక్కి యతిశయిల్లు
నింద్ర విభవుండు రాజమహేంద్రవిభుఁడు'

ఇంతవఱకు జరిపిన పర్యాలోచనము వలన సారంగధరుఁడు రాజమహేంద్రవరపు రాజరాజనరేంద్రుని కొడుకనుట కాధారముగా నగపడిన యహోబలపండితీయము నప్పకవీయము నప్రమాణము లగుటయేకాక యాతఁడు రాజమహేంద్రవరమువాఁడే కాఁడని ప్రబల నిషేధముకూడ లభించినది."

ప్రభాకరశాస్త్రిగారు కూడా పద్యార్థమును పరిశీలించి గ్రహించలేదు. ౨-౨౩౮ వ వచనములో 'మాటవాసి గల రాజమహేంద్రవాసి' అని యున్న సంగతి గమనించినట్లును లేదు. అది యట్లుండగా, వా రుదాహరించిన పద్యములో - మొదటి పాదమున 'రాజమహేంద్రుఁడు', తుదిపాదమున 'రాజమహేంద్రవిభుఁడు' అని యిరువురున్నారు. రాజమహేంద్రుడు - మాళవపతి; సరే. మరి పద్యాంతమున పొదుకొనియున్న 'రాజమహేంద్రవిభుఁ' డెవడు ? ఆ పాఠమును వారే ప్రతినుండి గ్రహించినారోగాని నేను చూచిన ప్రతులలో 'రాజనరేంద్రుఁడు - మాళవపతి' అనియే యున్నది. అంతేకాదు; వెంకటకవి గ్రంథములో రాజును 'రాజమహేంద్రుడు' అను పేరు లేనేలేదు.

(వే. వేం. శాస్త్రిగారు ప్రకటించిన ప్రతిలో) శా. శంభుదాసుడు మాళవ దేశముమాట యెత్తక రాజరాజనరేంద్రుడు ¹ రాజమహేంద్రవరము నేలిన ప్రభువని మాత్రమే చెప్పినాడు.—

'చతురుఁడు రాజరాజనరేంద్రుఁ డపుడు- రాజమహేంద్రవరంబు చెన్నారు
రాజధానిగ నెల్లరాజులు గొలువ- ఏకచక్రంబుగా నేలుచు.' (పు. 2, 3.)

శంభుదాసుడు 'రాజమహేంద్రము' ను 'రాజమహేంద్రవరము' గా సవరించినాడు. అయితే, అతడు సారంగధరునికికన్యనువెదకబోయినవారు - 'మాళవ నేపాళ మగధ పాంచాల- చోళ మత్స్య పుళింద శూరసే నాంధ్ర' దేశముల జరించినట్లు చెప్పినాడు. అందువల్ల అతని 'రాజమహేంద్రవరము' మాళవదేశములోనిది కాదు సరికదా ఆంధ్రదేశములోనిదిన్ని కాదు; మరి యెక్కడిదో ?

కూ. తిమ్మకవి, యీ సారంగధరునికథ గోదావరియొడ్డున రాజమహేంద్రవరములోనే జరిగినదని స్పష్టముగా లిఖించినాడు; చూడండి.

"తిలకింప గౌతమీతీరదేశమున- సేతు కాశీముఖక్షేత్రంబులట్ల
భూతలఖ్యాతిచేఁ బొదలుచుఁ గోటి - లింగ తీర్థ స్నానలీలలఁ బొంపె (?)
సంగి మార్కండేయ శంభుపదాబ్జ- పూజావిధ ప్రాప్తి పొసఁగ నెసంగు
రాజమహేంద్రవరంబను వీడు- ఆవీడు పాలించు నవయంబు వేల్పు
టావీ డితని కంచు నరులు వొగడ- రాజరాజనరేంద్ర రాజన్యవరుఁడు."

ఇక నిటీవల బయలువెడలిన వ్యాఖ్యానములలోను, కావ్యములలోను, సారంగధరుని కథ ఆంధ్రదేశమున- రాజమహేంద్రవరమున, జరిగినట్లు వర్ణింపబడుటలో వింత యేముండును ?

---

¹ 13–5–22 ఆంధ్ర- సారస్వతానుబంధములో వే. ప్ర. శాస్త్రిగారిట్లు వ్రాసినారు.- "ప్రాచ్యలిఖిత పుస్తకశాలలో...శా. శం. ద్విపద సారంగధర చరిత్రము చేతికిఁ జిక్కినది. అది యనేక ప్రతుల పాఠభేదములతో బ్రౌను దొరగారు వ్రాయించినది. అందు సారంగధరుఁడు రాజమహేంద్రము వాఁడని కానరాదు. అనేకప్రతుల పాఠభేదములను వారు వ్రాయించిరి. ఏ ప్రతిలోను రాజమహేంద్రము ప్రస్తావము కానరాదు. మహోపాధ్యాయ శ్రీ వేంకటరాయ శాస్త్రులుగారు ముద్రించిన ప్రతిలో రాజమహేంద్రవరము వాఁడని యున్నది. ప్రాఁత గుజిలీపుస్తకమును జూచి వారు పునర్ముద్రణము చేసినారు. ఆ పుస్తకములో నుండెనేమో. తాళపత్ర ప్రతులలోఁ గానరాదు."

హఠయోగప్రదీపికా వ్యాఖ్యానములో- శ్రీ రాచకొండ అన్నయ్యశాస్త్రిగారు - 'మత్స్యేంద్రనాథుఁడు చౌరంగిని యనుగ్రహించెను. ఈ మత్స్యేంద్ర చౌరంగుల వృత్తాంతము ఆంధ్రదేశమునందు ప్రచలితమై యున్న సారంగధరచరిత్రమై యుండఁబోలు' (పు. 14.) నన్నారు.

§ కీ. శే. వంగూరి సుబ్బారావుగారు సారంగధరునికథ రాజమహేంద్రవరమున జరిగినట్లే భావించినారు.

నా మిత్రుడు కవికోకిల జి. జాషువ, రాజమహేంద్రవరములో- చిత్రాంగి మేడలో ఇప్పటికిని పావురాలు మూలుగుచున్నవంటాడు; వినండి.

'తొలి సారంగధరుండు వట్టి యపవాదుల్ నెత్తిపైఁ దాల్చి క
త్తులపాలైన విషాదగాథ వినలేదో నీవు చిత్రాంగి మే
డలలో మూలుగుచున్న విప్పటికిఁ గూడన్ బావురాల్, నీతికిన్
బలియై పోయిన రాజనందనుని దౌర్భాగ్యంబు నూహింపుచున్.'

—గబ్బిలము.

ఇట్లు సారంగధరునికథ తొలుత మాళవదేశమున- మాంధాతపురమునబుట్టి, రాజమహేంద్రము మార్గమున అంచెలమీద ఆంధ్రదేశమునకు దిగి రాజమహేంద్రవరమున ఇరవుకొన్నది. అంతతో ఆగినదా ? గుంటూరుమండలమునను ప్రతిఫలించి గులకరించినది. †గుంటూరుజిల్లా- పల్నాడుతాలూకాలో కృష్ణదరిని 'సారంగుపల్లె' యని ఒక చిన్నగ్రామమును, దానికి సమీపమున 'సారంగధరగుట్ట' యను చిన్న కొండయును, ఆ కొండమీద సారంగధరుని కాళ్లు చేతులు ఖండింపబడెనన్న కథయును కలవు. కొంచెము శ్రమకోర్చి విచారించినచో అందుకు తగిన స్థలపురాణము కూడా ఆ ప్రాంతముల లభింపవచ్చును. నెల్లూరుమండలమునను, కోవూరు తాలూ

---

§ శతకకవుల చరిత్రలో కూ. తిమ్మకవి సారంగధర చరిత్రను గూర్చి వ్రాస్తూ ఇట్లన్నారు.

'చిరకాలమునుండి వ్యాపించి సారంగధరునిమెట్ట మొదలగు చిహ్నములు గూడ గలిగియున్న యీ కథ సత్యమే యని స్థాపించుటకీ కావ్యము ప్రబల సాక్ష్యము కాఁగలసిన యవసరము లేకపోయినను...రాజరాజు గాథలు తిమ్మకవినాటి కెట్లు ప్రచారమునందున్నవి తెలిసికొనుటకైన నిది యాధారము కాఁగలదని నమ్ముచున్నాను.' (పు. 233.)

† ఈ సంగతిని నాకు బ్ర|| మద్దులపల్లి గురుబ్రహ్మశర్మగారు దయతో తెలిపినారు.

కాలో చిత్రాంగికోట, రత్నాంగికోట, అను ప్రదేశములు వెలసినవిగాని, ఎందు వల్లనో సారంగధరుని కథ మాత్ర మా ప్రదేశములకు ముడిపెట్టబడలేదు. *ఇట్లే సారంగధరుని కథతో సంబంధములేని రత్నాంగిమేడ - చిత్రాంగిమేడ- యున్న స్థలములు కన్నడదేశములో హంపీ సమీపముననున్న కంపిలి నగరము ప్రాంతముననుగలవట !

ఇంతకును చెప్పవచ్చినదేమంటే ? మహాత్ములకథలను - మహాపురుషుల జీవితములను తమతమ అభిజనములకు - అనువగుచో అన్వయములకును, అతుకుపెట్టుకొని యానందించుట మానవస్వభావము. (ఇందుకు, బమ్మెరపోతరాజును ఒంటిమిట్టకు లాగజూచుట, ‡గజేంద్రమోక్షణము (రాజమండ్రికడ) గోదావరిమడుగులోనే జరిగినదనుట, మొదలగు తార్కాణలు మనమెరిగినవి యెన్నియేని కలవు గదా?) చేమకూర వెంకటకవియును అట్టి యానందలేశము నభిలషించియే - అలాటి చిన్నమార్పును చేసెనేమో యని తోచుచున్నది. కానిచో, గౌరనకథను యథాతథముగ్రహించినవాడు - ఆ పేరులను మాత్రము మార్చవలసిన అక్కరయేమి ?

సారంగధరచరిత్రమును చెప్పు గ్రంథములలో ఇప్పటికి లభించినవానిలో గౌ. నవనాథచరిత్రమే ప్రాచీనతమము. అది 15వ శతాబ్దిపూర్వార్ధమున రచింపబడినదని పెద్దల సిద్ధాంతము. గౌరన తాను ఆ నాథచరిత్రమును శ్రీగిరి కవికృత పద్యప్రబంధమునుబట్టి రచించినట్లు చెప్పుకొన్నాడు.

"అపర, శివమూర్తి సంతతాశ్రిత కల్పతరువు. ఘనమూర్తి శాంతభిక్షా వృత్తిరాయ, డనుపమంబైన మహా వైభవంబు- దనర...గొలువుండి,- నవనాథవరుల పుణ్యప్రవర్తనలు, పరగ- శ్రీగిరికవి పద్యబంధముల విరచించినా ఁడది ద్విపదకావ్యమునఁ- జెప్పింపవలయు, ... చెప్పి కమలజ విష్ణుసేవ్యమానునకు, శ్రీశైలపతికి... అంకితం బొనరింపుమనుచు తాంబూలంబు లొసఁగి, గారవించుటయు,...శ్రీ మల్లికార్జున శ్రీమహాదేవు పేర నే నొనరించి ప్రియ కథాసూత్రి- మేరీతిననిన."— (నవనాథ. పు. 7.)

---

* చూ. నవనాథ. పీఠిక. పు. XXVI.

‡ గజేంద్రమోక్షణము గోదావరిమడుగులోనే జరిగిన దనియు, గజేంద్రాకృతి గల కొండ యిప్పటికిని ఆకథను సూచించుచు (రాజమండ్రికడనే) ఆమడుగు ఒడ్డుననే యున్నదనియు శ్రీ గరిమెళ్ళ కృష్ణమూర్తి పంతులుగారు - (డిస్ట్రిక్టుమునసబు) నెల్లూరిలో ఒకనాటిసభలో సభ్యులకు విన్నవించినారు.

శ్రీగిరికవి పద్యప్రబంధమును పఠించు భాగ్యము మనకు ఇప్పటికి లేదు. కాన అం. దీ సారంగునికథ యేదేశమున- ఏప్రదేశమున- ఎట్లు ప్రవృత్తమైనట్లు చెప్పబడి యున్నదో తెలియదు. మనకు గౌరన కృతియే ప్రమాణము. దానినిబట్టి సారంగధర చరిత్ర ♦మాళవదేశమున- మాంధాతపురమున జరిగినట్లు భావించుటయే సమంజసము. ‡అప్పకవి, సారంగధరుని కథను- నన్నయాంధ్రఫక్కికిని పొత్తుకలిపి పొలిపిన గాథ కలలోని వార్త గావున విశ్వాస్యము కాదని శ్రీ కోరాడ రామకృష్ణయ్య పంతులుగారు, నవనాథ- పీఠికలో విపులముగా విమర్శించి చెప్పినారు గావున ఆజోలి యిక మన కక్కఱలేదు.

ఒక్కమాట.— వే. వేం. శాస్త్రిగారు 'మఱి యీ కథకు మూలమనందగి నట్టిది చౌరంగి యను మహాపురుషునికథ § నాథచరిత్రములం దిట్లున్నది' అని భులేశ్వరవృత్తాంత మొకటి యుదాహరించినారు. (చూ. సారంగ -పీఠిక.)

అందు సారంగధరుని కథ పోలికలున్నవి. అంతేగాని వేంకటకవి రచన కది మూలముకాదు. గౌరన నవనాథచరిత్రమే వేంకటకవి సారంగధర కథకు మూలము.

౧౭ చిత్రాంగి

గౌరనకథలోను, అట్లే యీ పద్యకావ్యములోనుగూడా 'చిత్రాంగి' రాజ నరేంద్రుని ఉంపుడుగత్తెగనే చెప్పబడినది.

సుబుద్ధి మాటలు.—

"కటకటా నీవెఱుంగని నీతికలదె ?
అలలఱఁ వెలయాండ్లకు మదిని
కలకాలములును నెక్కుడివి నిల్కడలు." (నవ - పు. 41.)
"...'చిత్రాంగి తల్లి నా'కనియె దకట
వారకాంతల కెందైన వావిగలదె ?" (ఇందు - ౨-౨౯.)

♦ స్త్రీల పాటలలో ఈ కథ మాళవదేశమున జరిగినట్లే యున్నది. సిద్ధన గాడు, కథాస్థానము 'హస్తినాపుర' మన్నాడు.

‡ అప్పకవి వ్రాత ననుసరించి అహోబల పండితుడును- 'రాజరాజ తనూజాత స్సారంగధరబాలకః, సకృతః పాణిపాదేన రహితో ఽజని హేతునా; మత్స్యేంద్ర నామ సిద్ధేంద్ర మహిమ్నా సిద్ధతాంగతః' అన్నాడు. (చూ. అహో. పం. పీఠిక. 67—68.)

§ ఈ నాథచరిత్ర మెవరు వ్రాసినదో వారు చెప్పలేదు.

బాణాల శంభుదాసు డీచిత్రాంగిపాత్రవిషయమున కొంత చిత్రకథ కల్పించినాడు. సారంగధరునికొరకు వ్రాసి పంపిన చిత్రాంగిపటము తనచేతికి రాగా, రాజనరేంద్రుడు చూచి మోహించి, - '...అచ్చటికి కత్తినిబంపి' వివాహకార్యము నెరవేర్చి † చిత్రాంగిని తనభార్యగా చేసికొనెనట. పిమ్మట చిత్రాంగి తన చెలికత్తెలతో - 'పటములో వ్రాసిన బాలుండు గాఁడు - ఎటువంటి దీసుద్ది యెఱిఁగింపుఁ' డనెనట. అపుడా చెలికత్తెలు - 'పటములో లిఖింపబడినవాఁడు పట్టపుదేవి రత్నాంగి కొడుకు- సారంగధరుడు - నవమన్మథుడు' అని చెప్పిరట. చిత్రాంగి తన తలవ్రాతకు చింతించి - 'కలితసుందరమూర్తిఁ గన్నులఁజూడ - సమయంబుఁ దలపోసి సారంగధరుని - రాకఁ గోరుచు నుండె'నట. తరువాతి కథ యంతయును సమానమే.

కూచిమంచి తిమ్మకవియు చిత్రాంగిని రాజకన్యగను- రాజుభార్యగను, భావించినాడు. అందువల్లనే, సారంగధరునిచేత, 'పరికింప నెఱరాచ పడఁతు లెందైన- ధర నన్యపురుషులఁ దలఁపఁగోరుదురె ?' అని అనిపించినాడు. కాని చిత్రాంగి రాజకన్యయు ఇల్లాలును నైనచో, అట్టి కనువేదురును - అంతటి గయ్యాళితనమును ఆమెయెడ కలుగ జెప్పుట యొప్పదు సరిగదా, బుద్ధిమంతుడైన సుబుద్ధి ఆ యిల్లాలి శీలమును ముందుగా - అకారణముగా- అంతగా శంకించి - 'అక్కడి కేగినచో కీడు తప్పక కలుగు' నని చెప్పుటయు - సారంగధరుని యత్నమున కంతగా అడ్డగాళ్లు వేయుటయు, అనుచితప్రసంగ మనిపించుకొనును. కాబట్టి శంభుదాసుడు చేసిన సవరణ సరసమైనదికాదు. తదనుసారి తిమ్మకవి రచన రుచిరమైనదికాదు.

౧౭ మంజువాణి

గౌరన సారంగధరుని భార్యపేరు 'మంగళాంగి' యన్నాడు. తన కల్పనా చమత్కృతికి అనువుగా లేదని కాబోలు వెంకటకవి 'మంగళాంగి'ని 'మంజువాణి'గా మార్చినాడు. (చూ. ౧-౬౦.)

౧౮ ఉపసంహారము

గౌరన కృతిలో చివర సారంగధరుడు మత్స్యేంద్రుని నిగ్రహమునకు గురియై పిమ్మట అనుగ్రహమునకు పాత్రమై తరించుటను తెలుపు కథాభాగము చక్కని రచనకలది కొంత కలదు. నీతిమార్గమునే కాక నివృత్తిమార్గమునుగూడా మనకు చక్క బోధించు ఆ మంచి ఘట్టమును వెంకటకవి యెందువల్లనో చాలా సంక్షేపించినాడు. వేదాంతబోధ కావ్యశిల్పమునకు తగినది కాదనుమతమునకు చేరినవాడేమో అతడు ?

---

† సిదనగౌడుని యక్షగానమునను, స్త్రీల పాటలలోను గూడా చిత్రాంగి రాజు రెండవభార్యగానే చెప్పబడినది.

౨౦ మత్స్యేంద్రనాథుడు

గౌరన, సారంగధరు ననుగ్రహించిన సిద్ధుడు 'మీననాథు'డనియు, అతడు శివ తనూభవుడనియు చెప్పి, ఆ మీననాథునే అందందు 'మత్స్యనాథు' డనియును వ్యవహరించినాడు. మీన మత్స్యశబ్దముల కర్థమున భేదములేదుగాని, మీననాథుడు - మత్స్యనాథుడు, భిన్నవ్యక్తులు.

“శ్రీ ఆదినాథ మత్స్యేంద్ర శాబరానంద భైరవాః
చౌరంగీ మీన గోరక్ష విరూపాక్ష బిలేశయాః.” హఠయోగప్రదీపిక. (1-5.)

అందు * మత్స్యేంద్రనాథుడే శివతనూభవుడు. † మీననాథుడు మత్స్యేంద్రనాథుని కుమారుడు. మురుడీనగరపు రాణియైన 'మైనాకిని'యందు కలిగినవాడు. పరిశీలింపగా నాథ పంథకు చేరిన నాథ పరంపరలో ప్రథముడును- ప్రభావవంతుడును మత్స్యేంద్రనాథు డనియే యేర్పడుచున్నది. హ. ప్ర. కర్తయైన శ్రీ స్వాత్మారామ యోగీంద్రుడు, మత్స్యేంద్రు నిట్లు స్మరించినాడు.

'హఠ విద్యాం హి మత్స్యేంద్ర గోరక్షాద్యా విజానతే
స్వాత్మారామోఽథవా యోగీ జానీతే తత్ప్రసాదతః.'

హఠయోగమున మత్స్యేంద్రనాథుని పేర ఒక యాసనముకూడా కలదు. (పు. 13.)

మత్స్యేంద్రనాథుని గూర్చిన ప్రశంస 'హరవిలాసము' లో ఇట్లున్నది.—

సీ. “ఏదేవిఁగొల్చి మత్స్యేంద్రనాథాదులు యోగ సంసిద్ధికి నొడయులైరి.” (పీఠిక. 3.)

సారంగధరు ననుగ్రహించిన నాథుడు మత్స్యేంద్రు డనియే హ. ప్ర. వ్యాఖ్యాతలు వ్రాసినారు. అందువలననే కాబోలు వేంకటకవి తన గ్రంథమున మత్స్యేంద్రునే పేర్కొన్నాడు. ఈ గ్రంథమంతయు పరిశీలించిరేమో ! వే. వేం. శాస్త్రిగారు 'మీననాథుఁడు మత్స్యేంద్రుని కుమారు' డనుటయే గాక 'ప్రాచీన ముద్రణములో

---

* చూ. హ. ప్ర. వ్యాఖ్య.

† చూ. బచ్చు రామన్నగుప్తగారి 'నవనాథభక్తులచరిత్ర' (పు. 129.)

గుప్తగారు ఆ గ్రంథమును, దుండిరాజ కుమారుడగు మాలూ పండితుడు మహారాష్ట్రభాషలో 'నోవీ' బద్ధముగ విరచించిన గ్రంథము ననుసరించి రచించిరట. మాలూ పండితుని రచనకు మూలము గోరక్షసిద్ధుడు 'కీమ్యాగర' భాషలో వ్రాసిన గ్రంథమట. (చూ. పీఠిక.) ఆగ్రంథములో - మత్స్యేంద్ర గోరక్ష గహనీ జాలంధర కానీప భర్తరీవట సిద్ధనాగ రేవణ చర్పటులు నవనాథులని చెప్పబడియున్నది.

సారంగధరు ననుగ్రహించిన యోగిని పేర్కొనుటలో మత్స్యశబ్దము కొన్నిమాటులు మీనశబ్దము కొన్ని మాటులును గలవు. అయినను యతియందు మత్స్యశబ్దమే యుండుటం బట్టియు, చౌరంగిని రక్షించినవాఁడు మత్స్యేంద్రుఁడ యగుటంబట్టియు ఆనామము అన్ని యెడలను మత్స్యేంద్రనాథుఁడుగానే యుండనోపు' నని, చక్కని హెచ్చరిక వ్రాసినారు.

౨౧ చౌరంగి

చౌరంగులు - ఒకరి కిద్దరు ముగ్గురు తేలినారు. అందరును మత్స్యేంద్రుని మహిమచే నేర్పడ్డవారే. ఇందు సారంగధరుడు 'చౌరంగి' యయ్యెను. శాస్త్రిగా రుదాహరించిన కథలో - చంద్రశేఖరుడు 'చౌరంగి'యైనాడు. అట్లే బ. రా. గుప్త గారి గ్రంథములోను 'కృష్ణాగరుడు' అను రాజకుమారుడు 'చౌరంగి' అయినట్లున్నది. (అందలి § కథ అంతయు సారంగధరుని కథయే. కథాపురుషుల పేర్లు మాత్రము భిన్నములు.) ఇట్లొకరికిద్దరు ముగ్గురు చౌరంగు లగుట యెట్లు? ఇంతకును 'చౌరంగి'యను పదమున కర్థమేమి ?

గుప్తగారి గ్రంథములో కృష్ణాగరుని కరచరణములు చతురంగపీఠముపై నరుక బడెననియు - అందువలన నతనికి చౌరంగనాథుడను నామము పెట్టబడె ననియు నున్నది. చంద్రశేఖరుడు 'చౌరంగి'యయిన విధమేమో శాస్త్రిగారు చెప్పలేదు. గౌరనయును 'అరుదార చౌరంగి యను నామ మొసఁగి - మరి వానికిట్లనె మత్స్యేంద్రు డెలమి' నన్నాడేగాని, ఆ పేరొసగుటకు కారణము చెప్పలేదు.- అందువల్ల సారంగధర చరిత్రము వ్రాసిన కవు లితరులును చెప్పలేదు. శబ్దార్థమును బట్టి నేనొక యూహ

ఇందు-	అందు-
§ మాంధాతపురము. (రాజమహేంద్రము)	కౌండిన్యనగరము
రాజమహేంద్రుడు. (రాజనరేంద్రుడు)	శశాంగనృపాలుడు
రత్నాంగి. (పట్టపుదేవి)	మందాకిని. (మొదటిభార్య.)
సారంగధరుడు.	కృష్ణాగరుడు.
చిత్రాంగి. (ఉంపుడుగత్తె)	భుజావంతి - (మందాకినీ మరణానంతరము- రెండవభార్య. ఈమె తొలుత కృష్ణాగరునికై యుద్దేశింపబడినది.)
గొల్లవాడు - (తరువాత గోరక్షుడు.)	గోరక్షనాథుడు.
మత్స్యేంద్రనాథుడు.	మంత్స్యేంద్రనాథుడు

చేసితిని. (చూ. పు. ౫౧౫.) నా యూహను బలపరుచు వ్రాతయొకటి యిటీవల హ. ప్ర. వ్యాఖ్యానములో ఇట్లు లభించినది.—

'హిందూస్థాన భాషయందు కాళ్లుచేతులు తగ్గిన మనుష్యునకు చౌరంగి యని పేరు. మత్స్యేంద్రనాథాదు లరణ్యమున సంచరించు చుండినపుడు చౌరంగికి వారి దర్శనము కాఁగా కాళ్లును చేతులును వచ్చెను. అంత చౌరంగి మత్స్యేంద్రనాథాదులు సిద్ధపురుషులని గ్రహించి వారికి శిష్యుఁడాయెను. ఈ చరిత్రమే సారంగధర చరిత్రగా మాఱినట్లు తోఁచెడిని.'

ఎట్లయిన నేమి? చౌరంగులు ముగ్గురును పినతల్లి మోహమునకు గురియైనవారే; ముగ్గురును కరపాదఖండన దండన కగ్గమైనవారే; ముగ్గురును మత్స్యేంద్రుని మహిమచే మరల కరచరణములు పొందినవారే; అగుదురుగాక. మరి యీ ముగ్గురిలో సాధర్మ్యమును పొందిన చౌరంగి యెవఁడు ? 'అసలు చౌరంగి మన సారంగధరుఁడు; తక్కిన యిర్వురును నకలు చౌరంగులు' అనుకొనవచ్చునా ? ఈ సారంగధరుని కథవంటి కథ కొంచెము మార్పుతో [1] కన్నడభాషలో- 'కుమార రాముని కథ' యను పేరుతో కలదట ! ఆ కుమారరాముఁడును పినతల్లి మోహమునకు గురియైనవాఁడేనట ! అయితే వానికి విధింపబడినది మరణదండనమట; అందువలన ఆకథలో కరచరణ ఖండనము; మత్స్యేంద్రుని మహిమ; చౌరంగి నామకరణము అనునవి లేవు. మొత్తము మీఁద ఈ పోలిక కథలన్నియు ఏదో యొకదానికి అనుకృతు లనుటలో తప్పులేదు. మరి మన సారంగధరుని కథయే తొలికథయై యుండునా ?

శ్రీయుతులు ఒంగోలు వెంకటరంగయ్య పంతులుగారు 'చౌరంగి' యే కాల క్రమమున శారంగి - సారంగ - సారంగధరుఁడు, అయ్యె నన్నారు. వారి వాక్యములనే ఉదాహరించుచున్నాను.

"సారంగధర సమాసములోని సారంగశబ్దము "చౌరంగ" యను మహారాష్ట్రివి దేశభాషాశబ్దముగా నున్నది. మోల్స్వర్తుగారి (Moles worth) మహారాష్ట్ర నిఘంటువునందు 'చౌరంగ' శబ్దమునకు కాలుసేతులు కట్టివేయబడుట (To be bound up hand & foot) అనియు, చౌరంగణ అను పదమునకు కాలు సేతులు తెగఁగొట్టబడుట (To mutilate by chopping off hands and feet) అనియు అర్థము లున్నవి. షేక్స్పియరుగారి (Shakespear) హిందూస్థాని నిఘంటువులో శారంగి అనఁగా కత్తిసాములో నొకవిధమైన దనియు - కత్తి త్రిప్పుటలో యెదుటనున్న జంతువుయొక్క నాలుగుకాళ్ళను ఒక్క దెబ్బతో తెగఁగొట్టుట అనియు నున్నది.

---

[1] చూ. నవనాథ. పీఠిక. (పు. XXV.)

ఈ యాధారములను చూచిన మూలపదము 'చారంగ' అనియుండి యుచ్చారణ భేదములచే 'సారంగ' అని మారియుండ వచ్చునని తోచుచున్నది. అట్లగునెడల వీనిపేరు సారంగుడని నిలువక సారంగధరు డెట్లాయెనని ప్రశ్నింపవచ్చును. వే. వెం. శాస్త్రుల వారు... ఈ సారంగధరుని కథకు మూలమనం దగినట్టిది 'చారంగి' యను మహాపురుషుని కథయని... తెలిపియున్నారు.— ఆకథలో చారంగునికి చంద్రశేఖరు డని పేరట— సాక్షాత్ చంద్రశేఖరుడె సారంగధరుడును అయి యుండుటచే కించిద్భేదమును కల్పించి 'చారంగ' శబ్దార్థము తెలియక ఆకథలోని చంద్రశేఖరుని సారంగధరునిగ యెవ్వరో మార్చియుందురు." (ప్రమాధి ఫాల్గున భారతి.)

సారంగధరుడు (భగవంతుడైన) చంద్రశేఖరుని యనుగ్రహమున పుట్టినవాడు. అందువలన "పటుబుద్ధి నెరయ నప్పార్థివేశ్వరుఁడు - సారంగధరుఁడని చంద్రశేఖరుని- పేరిడి యాబాలుఁ బ్రియమునఁ బిల్చు" నన్నాడు. అంతేగాని, శాస్త్రిగారి కథలోని చంద్రశేఖరుని బట్టి సారంగధరు డేర్పడలేదు. సారంగధరుని కథకు శాస్త్రిగారి కథ మూలము కాదని నిరూపించితిని గదా!

చారంగ, సారంగ (ధర) శబ్దములలోని వర్ణసామ్యమును బట్టి పంతులుగా రట్లూహించిరిగాక. మరి కృష్ణగరుడు - చారంగియయ్యె నన్నచోటనో? అట్టి యూహా కం దవకాశము లేదుగదా!

౨౨ కవితావిశేషములు

సారంగధర చరిత్రము చక్కని జానుతెనుగు కావ్యము. జానుతెను గనగా, వ్యవహారసిద్ధమును- జాతీయము (idiomatic) ను నైన తియ్యని తేటతెనుగు. అచ్చ తెను గను పేర కల్పింపబడు కృత్రిమాంధ్రము ఈ జాతికి చెందినది కాదు. ‡జాను తెనుగును పాలకురికి సోమనాథకవియు, నన్నిచోడ కవిరాజు నిట్లు ప్రశంసించి యున్నారు.

'ఉరుతర గద్య పద్యోక్తులకంటె - సరసమై పరగిన జానుఁదెనుంగు
చర్చింపఁగా సర్వసామాన్యమగుటఁ- గూర్చెద ద్విపదలు గోర్కిదైవాఱ'

—బసవపురాణము.

'బలు పొడతోలు సీరయును, బాఁపసరుల్, గిలుపారుకన్ను, వె
న్నెల తల, సేదుఁ గుత్తుకయు, నిండినవేలుపు టేఱు, వల్గు పూ
సలు గలయీని తెంకవని జానుఁదెనుంగున విన్నవించెదన్
వలపు మదిన్ దలిర్ప బసవా బసవా బసవా వృషాధిపా.'

—వృషాధిపశతకము.

‡ వివరములకు బసవపురాణ పీఠిక. (చూ. పు. ౮౩.)

'సరళముగాఁగ భావములు జానుఁదెనుంగున నింపు పెంపుతోఁ
బిరిగొన వర్ణనల్ ఫణితి వేర్వడ నర్థము లొత్తగిల్ల బం
ధురముగఁ బ్రాణముల్ మధుమృదుత్వరసంబునఁ గందళింప న
క్షరములు సూక్తు లార్యులకుఁ గర్ణరసాయనలీలఁ బ్రాలఁగాన్.'

—కుమారసంభవము.

వెంకటకవి తెనుగుపొలము నాలుగంచులు తిరిగి, ఆటలు, పాటలు, ఆచారములు - అలవాటులు, సంప్రదాయములు - సాంగెములు మున్నగువాని తీరుతియ్యము లెరిగి, సీమసీమలలోని జాతీయములైన పలుకుబడులను - నానుడులను (లోకోక్తులను) సంతరించి, అందు మేలురము లేర్చి కూర్చి, నడికారపుసొంపుతో ప్రతిపద్య చమత్కృతితో ఈకమ్మని కావ్యమును తీర్చినాడు. అందువల్లనే, కేవల తత్సమపద గ్రథితములు - సంస్కృతభాషైకచాతురీ స్ఫోరకములు నగు ప్రబంధములకు తోబుట్టువయ్యును - ఈ కబ్బము చొక్కపు తెనుగుదనముతో శోభిల్లి తెనుగుతల్లి కొక క్రొత్తతొడవయి యలరారు చున్నది. ఇందు కవివాడిన నానుడుల లెక్క కంటెను, వానిని వాడుటలో అతడు చూపిన నేర్పు మిక్కిలి కొనియాడ దగినది.

లోకోక్తి యనగా సామెత. (= దృష్టాంతవాక్యము) అట్టి వాక్యమునందలి పదములు వాని యర్థము మన కప్రధానములు; ఆయర్థముద్వారా సూచితమగు భావము ప్రధానము.—

'ఇంటి దీపమని ముద్దుపెట్టుకోబోతే మూతిమీసాలు తెగ్గాలినట్లు' అనునది లోకోక్తి. ఇందలి దీపము - ముద్దుపెట్టుకొనుట - మీసాలుకాలుట - అను నంశములు అప్రధానములు. 'మనవాడుగదా అని మేలుచేయబోతే - దుర్జనుడు కీడేచేయును' అనునది (భావము) ప్రధానము.

కవులు సామాన్యముగా లోకోక్తులను - భావప్రధానములుగానే వాడుచుందురు.

'అంతలేసి మహాత్ముల నింతసేయు
మాకు నినుసంహరించుట మాత్రమెంత?
యెందు గుడిమ్రింగువానికి నంది పిండి
వడియ మనుపల్కు లెఱుఁగవే పుడమిలోన.' (విక్ర. 2—238.)

ఇందులో— గుడి...వడియము - అనుటవల్ల, అంతగొప్పపని చేయువానికి ఈ చిన్నపని యేపాటి, అన్న భావము తెలుపబడినది. అంతేగాని ప్రకృతమున, గుడి మ్రింగుట- నంది' ఇత్యాదులతో సంబంధములేదు. వెంకటకవి లోకోక్తిని వాడుచో- ఆయుక్తిలోని పదములకును - ఆ ప్రకరణమున సంబంధ ముండియే తీరును - చూడండి.

'ఇటు పూజింతము నేర్చిన, యటుల గిరీశు నొకయాకు నలమునఁ, గొండం
తటి దేవరకును గొండం, తటిపత్త్రి బెట్టువారు ధరణింగలరే?' (౧-౧౬.)

ఇక్కడ, 'కొండంతటి దేవరకు కొండంతటి పత్రి పెట్టువారుకలరా' అనునది లోకోక్తి. గొప్పవారికి, వారిదర్జాకు తగినంతగా అర్పించి తనుపఁగలమా - అని భావము. 'ఆకు అలము' అనునది లోకోక్తి; ఏదో అల్పాల్పవస్తువు, అని భావము. పైరచనలో భావము మాత్రమే కాక, దేవర 'గిరీశుడు' కావున కొండంతవాడే యగుటయు, పూజా ద్రవ్యమగు పత్త్రి, 'ఆకు - అలమే' యగుటయు విశేషము. ఈక్రింది లోకోక్తు లన్నియు నిట్టి చమత్కృతితో సమర్థింపబడినవే.

'కుత్తుకవిషము నాలుక బెల్లము'. (౧-౨౩.)

'ఏనుఁగుపోవు వీథి - సింహము మెడఁగంట.' (౧-౧౦౦.)

'గ్రామో నాస్తి కుతస్సీమా.' (౨-౭౭.)

'ఏటావలి గిలిగింతలు.' (౨-౧౬౩.)

'గాలి గలయప్పుడె తూరుపుపాఱఁ బట్టు.' (౧-౧౬౫.)

'తలప్రాణము తోకకు వచ్చె.' (౨-౧౭౮.)

'మేనమామపోలిక.' (౨-౧౫౨.)

జాతీయోక్తులలో శ్లేషార్థమును సమర్థించుటయందును వెంకటకవి నిరుపమానుడు.—

'శకున మడ్డగించిన పని.' (౨-౪౯.)

'బొట్టుపెట్టినట్లు.' (౨-౧౬౪.)

'పట్టియాడు.' (౨-౨౦౯.)

'పులుసు విఱుగు' (౨-౨౨౨.)

'పిచ్చుకుంటుమీఁద భాగీరథి' (౩-౧౭౭.)

ఇక శ్లేష బిగింపులులేని సాదా పలుకుబడులా? కావలసినన్ని:—

'మనసెఱుఁగని కల్ల - ఒడలు మఱచిన సివము.' (౨-౩౨.)

'మెత్తని చోటనె గుద్దలివాడి.' (,,-౩౫.)

'నిలువు నీరునఁ బండినట్లు.' (,,-౪౨.)

'కులానికి పొడ్డంటే చిన్నప్పుడే వేరుపడ్డానన్నట్లు.' (,,-౧౦౯.)

'నీళ్లలోని ముల్లు.' (,,-౨౮౮.)

'వ్రేళ్లసందు జాఱువారు.' (౩-౮౫.)

* 'మూఁడు తెరువులు.' (,,-౧౦౭.)

---

* మూఁడు తెరువులు- వంటిదే, 'మూఁడు వలపుల్' అను జాతీయము.

చ. 'యిటు లాదిసంగమం, బుననె విభుండు మూఁడువలపుల్ వలచెన్
ఫణిరాజ కన్యకన్.' (విజ. ౬-౧౭౪.)

ఇది యనువాదము- అని తెలియకుండునట్లు సంస్కృతోక్తులను తెనుగున వెల యించుటలో వెంకన గట్టివాడు.—

(a) 'భామినీ, రాజుల చిత్తముల్ తెలియరా దెటుపో యెటువచ్చునో.' (౨—౮.)

సంస్కృతము.- 'విశ్వాసో నైవ కర్తవ్యః స్త్రీషు రాజకులేషుచ.' (హితో. మిత్రలాభః. ౨౦.)

(b) 'పదరకుమీ లెస్స పదిం, బదిగ విచారించి సేయు మంచిదిసుమ్మీ.' (౨—౨౬౧.)

సం.- 'సహసా విదధీత నక్రియామ్.' (చూ. సారంగ. పు. 3౫౮.)

(c) 'రాజానుమతము ధర్మము.' (౨—౨౭౭.)

సం.- 'రాజ్ఞా యదనుమతో ధర్మః.'

(d) 'కేలికితుమ్మెదయానివలుఁగనివిరిఁబోని, మొలకప్రాయముఁ బూని యలరు వాని.' (3-౧౦౮.)

ఈభావము శాకుంతలములోని 'అనాఘ్రాతం పుష్పమ్' అను శ్లోకమునుండి గ్రహింపబడినది.

సారంగధరకర్త వాడిన శబ్దము లనేకము శ. ర.లో లేవు. కొన్ని గ్రామ్యము నను లేవు. (ఈవ్యాఖ్యానమున నాకెక్కువ ఉపకరించినది గ్రామ్యమే.)

(1) 'బజగడి' (= బజగేడి.). 3—౨౧3.

ఇది 'నానగేడి' వంటిది కాబోలును! (చూ. నాగపూడివారి పారిజాతము. 5—20.)

(2) 'చనుమానము' (౨-౬3.)

(3) 'సబ్బిణి.'

వెంకటకవికి శబ్దాలంకారమున మక్కువ యెక్కువ. అందును యమకమున ఆతడు పెట్టినది పేరు. మచ్చుకు;—

'జనవరులకు § - జనవరులకు - మనసరులకు - దొరలకు' (౧-౭౭.)

'బోటియలకడ - సెటియలయెడ - సెటియలవడ.

పరియలుగా - మురియలుగా - నురియలుగా.' (౨-౧౦౬.)

---

§ 'చనవరి' యను పదమున క్రిందిది ప్రయోగము నా కిటీవల జ్ఞప్తివచ్చినది.— "నీ, కనుగుణమైన యానమును నాసనముం రుచిరాతపత్రముం, జనవరి కొల్వునిచ్చెద గజవ్రజముం బరికింపు పెంపుతోన్." (భా. విరాట. 1—220.)

'నందనసంతానము - (ఆశ్రితపటలీ) నందన సంతానము.' (౧-౨౫.)

'రారాయని (తలిరాకు జి) రారాయని.' (౨-౧౨౯.)

'నీపాల (చెట్టుకొనుమవ) నీపాల' (౧-౯౯.)

తేట తెనుగు పదములతో శ్లేషచమత్కారములు చేయుటలో వెంకన అద్వితీయుడు. అతని కవనమంతయు నట్టి చమత్కృతులతో నిండియుండును. కావున ఉదాహరణములను చూపుట తేలనిపని. కవితారసికులీ క్రింద సూచితములగు పట్టులు ముఖ్యముగా గమనింతురు గాక.

చిత్రాంగీ సారంగధర సంవాదఘట్టము. ద్వి. ఆ. ౧౮౨; ౧౮౪, మొదలు ౧౮౯ వరకును; తృ. ఆ. ౪౩, ౯౨, ౧౬౫.

ఇట్లెన్నని యుదాహరింపగలము? గ్రంథమంతయు నిట్టి శిల్పనైపుణముతోనే నిండియున్నది. వెంకటకవి రెండవకృతియగు విజయవిలాసమునను శబ్దశిల్పము కలదుగాని శ్లేషాది చమత్కృతు లింత ప్రౌఢమయినవి అందులేవు. ఈ రహస్యమును గమనించియే బ్రౌనుపండితుడు ఈ రెండుకావ్యముల తారతమ్యమును తెలుపుచూ ఇట్లన్నాడు.—

"విజయవిలాసము a poem in three books: describing the marriage of Arjuna.- సారంగధర పద్యకావ్యము. This poem is greatly admired for the beauty of its style which is very intricate."

శిల్పనైపుణిచే చెన్నుమిగిలినను కవితాకమనీయత యందును, రచనా సౌష్ఠవము నందును సారంగధర, విజయవిలాసమున కించుక వెనుకపడినమాట నిజము. అందువల్లనే శ. ర. కర్త "చేమకూర వేంకటనాథుఁడు విజయవిలాస రచనా నైపుణ్యముం బట్టి నాలవతరగతియందుఁ జేర్పఁబడినను సారంగధరచరిత్ర రచనముబట్టి అయిదవతరగతియందుఁ జేర్పఁబడవలసినవాఁడుగా నున్నాఁడు" అన్నాడు.

ఒక్క పద్యమునైనను చక్కగా చదివి చవిచూచినవారు కాకపోయినను శ్రీ వెంకట్రాయశాస్త్రిగారు, ప్రౌఢముగా సారంగధర నిట్లు ప్రశంసించినారు.—

"ఇందు పూమొగ్గలువోలె తామే విడుశ్లేషలును, ద్రాక్షాపాకంబున నోరూర రసమొలుకు రచనలుసు, సదాచారాభిమానముం బురికొలుపు ధర్మ్యనిబంధన నైపుణియు, విసిగింపని వర్ణనలును, బరువులు నెరవులుంగాని కబ్బంపుఁ దొడవులును, ఈ ప్రబంధమును భారతీ భాండారమందు కడు నుచ్చస్థానమందు నెలకొల్పుచున్నవి."

ఆంధ్రకవితా లోకమున వెంకటకవి మార్గము ప్రత్యేకముగా ప్రశంసింపదగినది. అందువల్లనే కవితారసికుడైన రఘునాథనృపాలుడు 'క్షితిలో నీ మార్గమెవరికిఁ

రాదు సుమీ' అని అగ్గించినాడు. §'ఒడలి చెలువునందు నెడమ సగంబుతోఁ- గుడి సగంబె సాటి గూడుఁజెలికి' అన్నట్లు, వెంకటకవి సారంగధరకు సాటిరాదగిన మేటి కావ్యము వెంకటకవి విజయవిలాసమే.

వెంకటకవి కాలమున కవులు ఒకరిని మించి ఒకరు పోటాపోటీలమీద రచనలు సాగించిన ట్లీ క్రింది పద్యముచేత వెంకటకవి సూచించినాడు.

"క్షితిపయి పట్టి మ్రాఁకులుఁ జిగిర్ప వసంతుఁడు దా రసోపగుం
భిత పదవాసనల్ నెఱప, మెచ్చక చంద్రుఁడు మిన్నునం బ్రస
న్నతయును సౌకుమార్యముఁ గనంబడ ఱాలఁ గరంగఁజేసె; నే
గతి రచియించిరేని సమకాలమువారలు మెచ్చరే కదా." (విజ. 1–210.)

¶ 'మెచ్చరే కదా'- అంటే, (పట్టి మ్రాకులను పల్లవింపజేసినందుకు వసంతుని ప్రజ్ఞను మెచ్చక, చంద్రుడు రాళ్లను కరగించి మిక్కిలి ప్రజ్ఞను ప్రకటించినట్లు-) ఇంతకు మించి మేము రచింపలేమా ? అని స్పర్థించి గుణవత్తర రచనలు కావింతురని కవి హృదయము. వెంకటకవి రచన అట్టి భావముతోనే ప్రవృత్తమయినది కాబోలు !

౧ అనుకృతులు

ఇక్కడ ఒక్క విశేషము.—

ఈ సారంగధర రచనలోని తెనుగుదనపు సోయగమునను, తన్మూలమున కవికి కలిగిన యశస్సునను, నవనాథచరిత్రకూ - గౌరనకూ, కొంత భాగమున్నది. అది యెట్లంటే; పిడుపర్తి బసవన పాలకురికి సోమనాథుని బసవపురాణపు ద్విపదలను పద్యములుగా రచించినట్టు, వెంకటకవి గౌరన సారంగధర ద్విపదలను పద్యములుగా రచించినాడు. ఆ రచించుటలో గౌరన కృతినుండి కథతోపాటు మంచి మంచి పలుకు బళ్లు కూడా పట్టుబడి పట్టినాడు. విడివిడి నుడులమాట యటుండ, ఎన్నో తావులలో

---

§ శాలివాహన గాథా సప్తశతీ సారము.—

'చక్కఁదనము గల్గు చానలు జగములో- నెందఱున్న నేమి ? యింతి వినుము,
ఒడలి చెలువునందు నెడమసగంబుతోఁ- గుడి సగంబె సాటి గూడుఁ జెలికి.'

¶ వే. వేం. శాస్త్రిగారు, 'లోకములో నెట్టి కవులును తమకాలపుఁ గవులను మచ్చరింతురే గాని మెచ్చుకొనరుగదా- అని కవి మొఱ్ఱ' అన్నారు.

శాస్త్రిగారు చేసిన ఊహ పద్యార్థమునకును భావమునకును, విరుద్ధము. తన రచనకంటెను మేల్తరమైన రచన నింకొకరు చేసినప్పుడు, అందుకు సిగ్గుపడక గుణజ్ఞుడైన (వెంకనవంటి) కవి మొఱ్ఱపెట్టునా ? ఎవనితో ? ఏమని ?

అందలి ద్విపద లట్టే యిందు పద్యములుగా మారి కూర్చున్నవి. ఆ మారిన తీరు తెలియుటకు ఒకటి రెండు ఘట్టముల నుదాహరిస్తాను.

౧

నవనాథ:—

'తల్లి, నాయెడ నీకుఁ దగునె కోపంబు - మల్లడిగొనుచున్న మన్మథు వేతఁ
గాక నీపలుకు విఘాతమాటలకుఁ - జీకాకుపడి ధర్మశీలంబు వదలి
తెక్కలిప్రాణంబు తీపని గోర్కె - నిక్కంబుగాఁ దీర్చు నిమిషార్థసుఖము-
కొడఁబడ జనులచే నొగిరట్టు దిట్టు-గుడిచి యీ తనువు వీడ్కొనినంత జముని
దూతలచే నొచ్చి తుదివచ్చి హీన - జాతిఁ బుట్టుటకంటె జగములోఁ గీర్తి
వెలయ, నీకును మహీవిభునకుఁ బ్రియము- దలకొనునంతకుఁ దలయొగ్గి మనసు
గట్టిగానిలిపి కొంకక చావు కాస-గట్టియుండఁగ దైవగతి యటమీఁద.' (పు. 51.)

సారంగ:—

'తల్లీ నాపై నీకుం, జెల్లునె కోపంబు? మదన శితశరపాళీ
హల్లక నివాతి వ్యథచేఁ, దల్లడపడి పట్టిదూఱు తగవాఘ్రాణక ?' (౨-౧౪౦.)
'ఇపు డీవాడు భయంకరోక్తులకుఁగా నే లోఁగి దుర్వృత్తి న
ల్పపు సౌఖ్యంబగు నీమనోరథము దీర్పంబూనినన్ లోకమం
దపకీర్తింబడి, మీఁదఁ ద్రెళ్ళి యమబాధానీకముం జెంది హీ
నపుజాతిం దుదిఁబుట్టఁగావలయుఁ గాంతా, పెక్కు వేలేండ్లిలన్.'
'అట్లగుటకంటె నిఁక వినవమ్మయొకటి, జగతిలోఁగీర్తి వెలయఁగా దెగువమీఱ
నీవు రాజున కింపు సంధిల్లఁజేఁత, కియ్యకొనియుండ, నటమీఁద నీశ్వరాజ్ఞ.' (౨-౧౪౨.)

౨

నవనాథ:—

'పలికితి, నోరి! నాపతిలేని వెనక - నలుకక కనుఁబెట్టి యంతఃపురంబు
వన్నెలుపచరించి వడిఁజొచ్చివచ్చి - నన్నుఁ జేపట్టి మన్మథవికారమున
వెడమాటలాడెదు విభునికేఁగూర్తు - నొడలు ప్రాణంబులు నుర్వీశుసొమ్ము
పాపాత్మ! పినతల్లిఁబట్టి యీరీతి - నేపిన కష్టు లేయెడ నైనఁగలరె.' (పు. 58.)

సారంగ:—

'ఓరీ నాపతిలేనిచో భయములే కొక్కింత శుద్ధాంత మం
దియ్యారం చేర్పడఁజొచ్చి నన్నుఁగని కామాంధుండవై ప్రేలె దీ

నా రాజన్యుని సొమ్ము ప్రాయమును నాప్రాణంబుఁ, బొమ్మ్మారకే
యీరీతిఁ బినతల్లిబట్టిన ఖలుండెచ్చోఁ గలండే మహిన్?' (౨-౨౨౮.)

గౌరన ద్విపదను వెంకటకవి పద్యీకరించినట్లే, వెంకన పద్యములను, బాణాల శంభుదాసుడు, కూచిమంచి తిమ్మకవియును, ద్విపదీకరించినారు. ఆ యిరువురి రచనలలోను వెంకటకవి పలుకులు చాలా తావులలో తావుకొనియున్నవి. కావున ఆ రెండు గ్రంథములును నా యుద్యమమున నుపకరించినవి.- రచనా సామ్యము తెలియుట కొక్కొక్క యుదాహరణము.—

వెంకటకవి:—

'తల గలిగినఁ గుళ్లాయలు, గల దేవగనైన నీవు గలిగినఁ దా ద్వ
క్కులరవము లెన్నియైనన్, గలిగెడుఁ బోదుమని యడ్డగాల్వేయంగన్'—(౨-౧౬.)

బా. శంభుదాసుడు:—

'పోవలదట్టి పావురములు లేవె ? తలయున్న కుళ్లాయి తగిలింపవచ్చు
కలరవంబులు నీవు గలిగినం గలవు.' (పు. 19.)

వెంకటకవి:—

'అభ్రమాతంగంబు హస్తంబులోఁజిక్కి కదలెడు పుండరీకంబనంగ,
హరివిధు ల్వాలఁగండఁ బెరుగు నంబరకేళు తల వాఁకఁ దేలాడు నెలయనంగ,
మిన్నేటి దరులందు మేఁత లాడుచున్న యుదుటు రాయంచ లేఁగొదమ
యనఁగ.' (౧-౧౨౨.)

కూ. తిమ్మకవి:—

'అమరాపగా సైకతాగ్రభాగములఁ- గోమరారు రాయంచ కొదమ యనంగ
గగనకేళుని శిరోగ్రంబెక్కుఁ జాగు- తొగలసంగడికాని తునియ యనంగ
ననిమిషద్విరదంబు హస్తంబులోనఁ- బొనరారు వెలిదమ్మి పూమొగ్గయనఁగ.'
(పు. 4.)

వెంకటకవి కవిత్వములో ఇతరకవులభావములు - తదనుకరణములుఁగూడా అందందు కనబడుచున్నవి.—

(1) 'మిత్రుండు వడినంత మెఱసి ధామంబు ముందుగ నాక్రమించెను ద్రోహివీవు.' (౨-౧౮౨.)

ఇందులో, 'పరిపతతి - యువతి జనేషు శస్త్రైశ్శైరనంగః' అను శ్లోకభావ మిముడ్పబడి యున్నది.

(2) 'అగ్రసుంతల తటీ రాకా నిశాకాల శశ్యుపమాస్యము.' (3-౮౫.)

అను కల్పనము - శృం. నై. లోని 'అలకలిమిరాళిద్విక్ష్యపాలార్ధచంద్ర' (3-160)ను బట్టి చేయబడినట్లున్నది. కాని కల్పన మంత సుష్ఠుగాలేదు.

(3) 'స్నిగ్ధ సారస్వత స్నిద్ధ సారస్వతా' (౨-౨౮.)
ఈ రచన ఆనందమఖికృత జీవానందన నాటకములోని ౧ 'ఇతరాపేక్షణా త్సార స్వత స్సారస్వతోదయః.' అను రచనను తలపించుచున్నది.

(4) "పాతాళమటుసొచ్చి బ్రతుకుదమనిసుమీ, తాము శేషుఙు భూమిం ద్రవ్వుచుండు,
మింటం జందురుం జేరి మేలొందమని సుమీ, తాము సుప్పరమును దాటుచుండు,
......కిరులు - హరిణంబు లనయంబు, తొలుతం బెద్ద లరుగు నొళ వెతింగి."
(౧-౭౨.)

అను రచనను ఈ క్రింది శ్లోకమునకును గల భావైక్యమును పాఠకులు గమనింతురు గాక.

శ్లో. "కిం కారణం ను ధనపాల మృగా యదేతే
వ్యోమోత్పతంతి, విలిఖంతి భువం వరాహాః?
దేవ త్వదస్త్రచకితాః శ్రయితుం స్వజాతిం
ఏకే మృగాంకమృగ మాదివరాహ మన్యే."
— తిలకమంజరి - పీఠిక.

౨ అఖండయతి

గౌరనరచనలో, 'నిలువక వాఙ్రువ్వ కొల్లాడె నోరు' (పు. 47.) 'నెమ్మది యట్లుండె నిమ్మహి నీకు' (పు. 48.) అని అఖండయతి వాడబడియున్నది. అట్లే వెంకటకవియు అఖండయతిని వాడినాడు.—

'సద్రూపక, మేలా వరియింపుమనుచు - మీఁదఁ గొబడినఁ గ' (౨-౯౬)
'నడువఁగాలేక యుండెడు నాతనికిని' (3-౨౪౭.)

ఈ యఖండయతిని పాలకురికి సోమనాథాదులు పాటించియున్నారు. శ్రీనాథుని రచనలలోను భారతమునను గూడా అఖండయతి కనబడుచున్నది.

౪. 'సంభరణప్రౌఢ నిజభు - జార్గళ యుగళీ' (కాశీ. పీఠిక. 63.)

---

౧ 'ఆనందరాయ మఖినో వాల్మీకే రివ యోగినః
ఇతరాపేక్షణా త్సార స్వత స్సారస్వతోదయః'

ఆనందమఖి 17 వ శతాబ్ది పూర్వార్ధమున తంజావూరిని పాలించిన, ('శరభాజీ' యను నామాంతరముగల) 'శాహజీ'యొద్ద మంత్రిగా నున్నవాడు.

† గీ. 'అట్లుగావున వినవేడ్కయయ్యెఁ జెప్ప
వయ్య పుణ్యసతీ ప్రభావంబు నాకు.' (భా. అర. 1-౩.)

సారంగధరచరిత్రమున ఈ క్రిందిపద్యములలో యతిప్రాసములు తప్పినవి.

'ఖడ్గ మీఁయక తనయిచ్చగా సరగునన్' (౧-౯౪.)

'నీవు చచ్చువెనుక నామృషా చిత్రాంగి' (3-౨౪౪.)

కొన్ని వ్రాతప్రతులలో 'నా వితాచిత్రాంగి'; నా వృథాచిత్రాంగి' అను సవరణ లున్నవి. అవి లక్షణరక్షణ కితరులచేత చేయబడినవిగా కనబడుచున్నవి.

౨౩ భాషావిశేషములు

భాషానియమములను పాటించుట యందును వెంకన గౌరన మార్గమునే యనుసరించినాడు. 'భారత భాషయే భాష; తదితరభాష భాష కాదు; అభారత ప్రయోగములు అపరిగ్రాహ్యములు' అను $ శాస్త్రిగారివంటి వీరగ్రాంథికపండితులకు పనికిరాని భాష గౌరన రచనలలో (అంతకు పూర్వులయిన పాలకురికి సోమనాథాది శివకవుల రచనలలో వలెనే) విరివిగా నున్నది. నవనాథ చరిత్రమునను, హరిశ్చంద్రలోను గూడా, గౌరన—

'పలికటు మునిఁగి'; 'చూడామణున్న'; ¶'పట్టఁటు'; 'ఎల్లందు'; 'నిత్యలెసఁగును'; 'తప్పించుక'; 'మునున్న'; ‡'కాఁగాదు అకట' (విసంధి) వంటి సంధికార్యములను;- 'పుడమీశుఁడు'; 'ప్రవిమల పోగులు'; 'మాల్యవంత మహీధరము' వంటి సమాసములను మాత్రమేకాక 'పంద్రెండోయేట'; 'ఒనరిస్తిని' వంటి వ్యావహారిక రూపములను గూడా వాడి యున్నాడు.

అట్టి విశేషము లీ సారంగధరయందును తరుచుగా నున్నవి. వానిని టీకలో ఆయాయి తావులలో వివరించియే యున్నాను. కొన్నిటి నిక్కడ దిగ్దర్శనముగా సూచిస్తాను.

---

† చూ. భారతవిశేషములు.

$ 'అభారత ప్రయోగములు (వెంకట్రాయశాస్త్రిల) వారు అంగీకరించరట; వారు అంగీకరించ కునడము వారి గ్రంథములలోని భాషను గురించి కాదు సుమండీ; ఇతరుల గ్రంథములు విమర్శించినప్పుడే. వారు వ్రాసేభాష ఇంచుమించుగా అంతా అభారత భాషే, (ఆం. భి. భాషాభేషజము. పు. ౨౦౭.)

¶ 'పట్టభద్రుని కూర్మి పట్టఁట బాలుఁడు' (హరిశ్చంద్ర. పు. 221)

‡ 'కల్ల చేయరుగదా కాఁగాదు అకట' (నవనాథ. పు. 151)

౧. సంధికార్యములు

'పెట్టుంచు' (౧-౭౩) 'ఎటు పోరొటువచ్చునో' (౨-౭) 'వావేల' (౨-౧౧౭) 'పెట్టుక' (౧-౬౨) 'మీఁదెక్కి' (౨-౮౧) 'నామీఁదాన' (౩-౭౫) 'ఇంకాదేవిని' (౨-౨౮౨) 'నసారత సౌఖ్యోన్నతి' (౨-౯౨) 'బాదమ్ములు' (౨-౧౮౨) 'కనుకార్తి' (౩-౯౪) § 'అట్లని' (౩-౯౩) ‡ 'చేసితివి ఏలా' (౩-౮౮.) విసంధి.

౨. అపూర్వరూపములు

'యౌవనులు' (౧-౧౧౦) † భూవరేణ్యుఁడు' (౧-౧౦౮) 'మొకమజ్జనము' (౩-౧౫౫) 'సహాజన్మ' (౨-౧౭౫).

౩ రేఫఱకారములు

ప్రాసమున రేఫముతో శకటరేఫమునకు మైత్రిని కూర్చుట (౨-౨౯) అట్లుండగా, వెంకటకవి- శబ్దాలంకార సౌభాగ్య రక్షణార్థ మెన్నోతావులలో ఁ బండి రాను బహిష్కారమే పెట్టినాడు.—

'మేలావర సద్రూపక మేలావరియింపుము' (౨-౬౬.)

'కనికరమేది — ఇంకనికరమేది నీ విభుఁడు' (౩-౨౧౬.)

'చరులార లేటి మచ్చరులార' (౩-౨౩౬.)

'మారుమారు వచింపని మారుమారు' (౩-౨౩౬.)

౪ వ్యావహారికరూపములు

'ఆసించియున్నా.' (౨-౯౨.) ♦ వారుచ్చినావు.' (౨-౯౩.) 'కొండేనకు' (౨-౨౪౮.) 'యావ' (౧-౧౦౩.)

సోమనాథగారవ ప్రభృతులు—అట్లే వెంకటకవియు భారతభాష నెరుగని వారుకారు. ఎరిగియు, తద్భిన్నప్రయోగముల నేలచేసిరనగా: భారతకవులవలెనే వీరును భాషాసంస్కర్తలు. కాలక్రమమున భాషయు, దానిమర్యాదలును మారు

---

§ బసవ - (పు. ౧౨౧) లో - 'మతియట్లనే మెచ్చి' అను ప్రయోగమున్నది. (వివరములకు - 'పాశుపతము' చూచునది.)

‡ చేసితివి యేలా' అని శా. పా.

† 'వరేణ్య' శబ్దమును కవి 'భర్త' అను నర్థమున వాడినాడు.

ఁ బండి 'ఱా' అని వ్రాయుట క్రమముగా దని నా అభిప్రాయము.

♦ నావు - నాము - నాన్రులు వే. వేం. శాస్త్రిగారిమతమున మహాదోషములు. వివరములకు - చూ. బాలకవిశరణ్యము - (పు. 226.)

చుండుననియు, కవియైనవాడు తనకాలమున రూఢికెక్కినభాషను సంగ్రహించి యథోచితము ప్రయోగించుట సంభావ్యమనియు, కావ్యభాష వ్యావహారికమున కెంత దగ్గరగానున్న అంత ఆనందదాయకమనియు, కావ్యప్రయోజన మానందమే యనియు, ఎరిగినవారు కావున భారతమున కెక్కిని భాషను సంతరించియు - భారత కాలమునాటి ప్రయోగనియమబంధములను కొంతవరకు సడలించియు - భాషకు సముచిత సంస్కార మొసగినారు. ఈ తత్త్వము నెరుగని పెద్దలు పరిష్కర్తలై ఆయా గ్రంథముల రూపములను మార్చివేసినారు. భాషా పరిణామము తెలియకుండునట్లు స్వాశయానుసారముగా ప్రాచీన కృతులను దిద్దివేయుట భాష కుపకారము చేయుట కాదు. సేవచేయుటయును కాదు. వెంకట్రాయశాస్త్రిగారి పరిష్కరణమువలన పూర్వకవుల గ్రంథములకు జరిగిన యపకారమును ౧ శ్రీ గిడుగు పండితులు చాలవరకు లోకమునకు తెలిపియున్నారు. నా యీ గ్రంథమువలన మరికొంత తెలియగలదని నా నమ్మకము.

౨౪. జితకాశి టీకా హృదయము

ఈ టీకను వ్రాయుటలోనే నింతకుముందు టీకా కర్తలెవరును త్రొక్కని క్రొత్త త్రోవయొకటి త్రొక్కినాను. అది యేమనగా:- నాకు అసాధువు లని తోచిన పూర్వముద్రణ పాఠములను - పూర్వటీకా వివరణములను, ఏ పుటలో వానిని ఆపుటలోనే అధోభాగమున చూపి - అందుకుగల కారణములనుగూడా తెలిపినాను. అందువల్ల గ్రంథము విస్తరిల్లినది. పరిశ్రమమును అధికమైనది. అన్నిటికి నోర్చి యింత పని చేయవలసిన అక్కరయేమనగా: వెంకట్రాయశాస్త్రిగారు లబ్ధప్రతిష్ఠులు. గట్టి పలుకుబడి సంపాదించుకొన్న గడుసు పండితులు. అందువల్ల ఎట్టి తప్పులతడికెయైనను

---

౧ "తమ కిష్టముగాని శబ్దములు ప్రాచీన గ్రంథములలో కనబడితే, దిద్ది మరి కనబడకుండా తీసివేసి, పరిష్కరించి అచ్చువేయించే పండితులలో ఈ శాస్త్రులవారు అగ్రగణ్యులు. వీరు పరిష్కరించిన పద్యాలు రచించిన కవులు ఇప్పుడు చూడడము సంభవమైతే తాము రచించిన వని పోల్చుకోలేనట్టు అవి మారిపోయినవి."- "తెలుగు భాషకు, తెలుగు సారస్వతమునకు, తెలుగు వ్యవహారమునకు, తెలుగుదేశమునకు, ఇట్టి పండితుల భ్రమప్రమాదాహంకారములవల్ల అపరిమితమయిన కీడు కలుగుతున్నదని నమ్మి, ఆకీడు తొలగించడము లోకోపకారకమయిన పని అని ఉపదేశిస్తున్నాము. మాచేత నయినంత మట్టుకు అట్టిపని చేస్తున్నాము. గనుక మొగమోటము లేకుండా మాకు సత్యమని తోచిన సంగతులు స్పష్టముగా విశదపరుస్తున్నాము." (భాషాసేవ జము పు. ౬౬, ౧౯౪౪.)

వారిపేరుమీద ప్రకటితమయ్యినా, అది నిరుపమమును - నిరుపమానమును, అయిన ఉత్కృష్టగ్రంథమే. అందుకు - ఈ సారంగధర - విజయవిలాస టీకలు దోషభూయిష్ఠములయ్యును ఇంతకాలము పండితలోకమున నిరాక్షేపముగా చెలామణియగుట ప్రబల నిదర్శనముగదా? (ఆముక్త - టీకయును ఈ తరగతికి చెందినదే సుమండీ. -) శాస్త్రిగారియెడ లోకమునకుగల ప్రమాణబుద్ధిని ప్రకటించు కథయొకటి, నా అనుభవములోనిది కలదు. విన్నవిస్తాను.

నేనీ సారంగధరను పరిశీలించుచూ, ఇందలి తప్పుల కాశ్చర్యపడుచూ, ఇది నిజముగా శాస్త్రిగారు పరిశీలించి - వ్యాఖ్యానించిన గ్రంథమేనా యని శంకించుచున్న దినములలో, ఒకనాడొక పెద్దమనిషితో మాట్లాడుచుండగా - (అతడును కొంచెము డొక్కశుద్ధి అయినవాడే) సారంగధర ప్రస్తావము వచ్చినది. అప్పుడాతడు 'శాస్త్రిగారూ మీరు సారంగధరచరిత్ర చదివి చూచినారా? అది గొప్ప గ్రంథమే గాని శాస్త్రిగారి టీకయే లేకపోతే దానిమొఖం చూచేవాం డెవరండీ? శాస్త్రిగారు వ్రాసినది లఘుటీక; అయితే యేమీ? అద్భుతముగా వున్నది. ఏ కావ్యానికైనా టీకవ్రాస్తే వారే వ్రాయాలి. ఇతరులు వ్రాసే టీకలేమిటీకలు - చచ్చుటీలు' అన్నాడు. ఆపెద్దమనిషి యేమి తెలిసి 'సారంగ' టీక నలాపొగడడము? ఏమీ తెలిసికాదు. ఆ టీక శాస్త్రిగారి పేరనున్నది గనుకనే. చూచారా వారిపేరు ప్రభావము? ఆయన గారు దేశమున సంపాదించుకొన్న పలుకుబడి అట్టిది. అట్టిగట్టి పండితుని పేరనున్న వ్రాతలను తప్పనుట కొంత బందోబస్తు కావలె? అది యేమితప్పో, ఎట్టితప్పో, ఎట్లు తప్పో, ఎందుకు తప్పో, విప్పిచెప్పక - ఊరక 'తప్పు' అంటే మనమాటను నమ్మువారెవరు? ఇంకొకవిశేషము, తప్పొప్పులను కనిపెట్టు తెలివితేటలు లేకున్నను - శాస్త్రిగారి మీది మూఢవిశ్వాసమున, పిడివాదమునకు దిగువారి యలజడి యట్లుండగా, శాస్త్రిగారి యెడగల గాఢాభిమానమున తప్పులను గూడా ఒప్పులుగా మార్చుపూనికతో రాద్ధాంత సిద్ధాంతములకు దిగు పండితులకు ప్రత్యుత్తరము చెప్పక తప్పదు గదా! అట్టివారివలని యొత్తిడి కొంతకు కొంత అనుభవమునకు వచ్చియున్నందుననే, గ్రంథప్రకటనానంతరమైనను నాకీశ్రమ తప్పదనితోచి, పూర్వపక్ష సిద్ధాంతముల నెల్ల నిండే పొందుపరిచితిని. నీ సిద్ధాంతముల కిక పూర్వపక్షములు పుట్టవా అంటే అది వేరెవిషయము.

మరియు, తప్పొప్పులను గూర్చి నేనింత విపులముగా విమర్శించి వ్రాయుటకు ఇంకొక గొప్ప కారణమున్నది.— ఈగ్రంథములో తేలిన పాఠదోషములు 510. అర్థదోషములు 385. మొత్తం. 895. ఈ 895 తప్పులకును శాస్త్రిగారొక్కరే హక్కుదారులుకారు. భాగస్వాములున్నారు. పాఠదోషములలో శాస్త్రిగారును

పూర్వ (సాహసిక) ముద్రణకర్తయు భాగస్థులు; అర్థదోషములలో శాస్త్రిగారును పూ. టీ. కర్తయు భాగస్థులు, శాస్త్రిగారికి అటు పాఠదోషములలోను ఇటు అర్థదోషములలోను గూడా భాగమున్నది. మొత్తముమీద పెద్దభాగస్థులు కాబట్టి, ఈ యిమ్మడి పాతులో ఎవరి భాగమెంతో ఉరామరికగానైనా చెప్పక, అంతయు నొక్కరికే కట్టిపెట్టుట సబబు కాదుగదా! అందుకనే శ్రమమైన నయ్యెగాక యని కొంత విపులముగా వివరించితిని. కాని, 'ఆ దివ్యప్రబంధము - ఈవితీయపూదండ చెత్త తొట్టింబడినదో యను కరణిం బురణించుచుండగా- కని, చింతించి, పాటుపడి బాగుపఱిచిన' వారు మా శాస్త్రిగారు. కావున అందలి తప్పొప్పులకు సంబంధించిన సర్వ హక్కులును మా శాస్త్రిగారివే. అందితరులకు భాగము కల్పించుటకు మేము సుతరాము సమ్మతింపమని శాస్త్రిశిష్యులు వివాదమునకు దిగుదురేమో!

వెంకటకవి రచన పలుతావులలో సుఘటితముగా లేదు. అట్టి తావులలో నేను 'స్థితస్యగతి శ్చింతనీయా' అన్నట్లు వ్యాఖ్యానము సెట్లో సరిపరచినాను.

ఆశ్వాసాద్యంతపద్యముల జోలికి నేను పోలేదు. ఎందువల్లననగా? అవి విజయవిలాసమునకు చెందినవి గావునను; శ్రీ తాపీ ధర్మారావునాయుడుగారి విజయవిలాస వ్యాఖ్యానమున వ్యాఖ్యాతములైయుండునన్న నిశ్చయముచేతను.

ఈ గ్రంథమునకు తొట్టతొల్త పుట్టినటీక వాడుకభాషలోనే యున్నది కావునను, గ్రంథకర్తకును వ్యావహారికభాషప్రియమే కావునను, టీకలను వాడుకభాషలో వ్రాయునాచారము ప్రాచీనకాలమునుండియు కలదు గావునను, భావమును - అర్థమును బోధించుటకు వ్యవహారసిద్ధమయిన భాష మిక్కిలి అనుకూలము కావునను, వ్యావహారికవాసనసోకని చొక్కపు గ్రాంథికము వ్రాయుట దుష్కరము కావునను - నేనీ టీకను వాడుకభాషలోనే వ్రాసితిని. అర్ధానుస్వారశకటరేఫముల గొడవను వ్యవహారభాషలో ప్రవేశపెట్టుట హాస్యహేతువు గాన - ఆరెంటిని నేనుజ్జగించితిని.

ప్రాచీనకావ్యములను పరిష్కరించుటకును, విపులవ్యాఖ్యానములు వ్రాయుటకును, పరిపూర్ణమగు భాషాపాండిత్యము - ప్రమాదములేని ప్రతిభాసంపత్తి - తగిన గ్రంథసామగ్రి - అదనున కొదవు ధనసహాయము ఉండవలెను. గ్రంథసామగ్రి ధనసాహాయ్యములమాట అట్లుండగా నాకుగల భాషాపరిచయము పరిమితము. నాబుద్ధి ప్రమాదమునకు పుట్టిల్లు; కావున నాపరిష్కరణ వ్యాఖ్యానములు సమగ్రములు కాజాలవు; నిర్దుష్టములున్నూ కానోపవు. కాని పలువురు పండితులను హెచ్చరించి, సారంగధర చరిత్రకు చక్కని సంస్కారము జరిపించుటకు ప్రేరకములు కావచ్చునని నానమ్మకము.

ఈ యుద్యమమున, 'మహామహోపాధ్యాయు'లైన అంతటి శాస్త్రిగారికే తప్పుల నుండి తప్పించుకొన తరము కాదయ్యెననగా ఇక సామాన్యోపాధ్యాయుడనైన

నాసంగతి వేరుగా చెప్పవలెనా? నా యీ పరిష్కరణమున పూర్వపుదోషము లెన్ని దూసిపోయినవో - క్రొత్తదోషము లెన్ని చేరుకొన్నవో - గ్రంథము పండితులచేతి కెక్కినపిమ్మట గాని బయటబడవు. కాలక్రమమున అట్టివాని నెల్ల తెలిసికొని - అంతటి భాగ్యముపుట్టుచో - పునర్ముద్రణమున సవరించు కొందును. నావిమర్శనము నకు తత్త్వనిర్ణయము ప్రధానోద్దేశ్యము కావున ఒక్క వెంకట్రాయశాస్త్రిగారి వ్రాత లనేకాక నాకు మాననీయులును - మిత్రులును నైన పలువురు పండితుల రచనలను గూడా ప్రసక్తానుప్రసక్తముగా అందందు పరామర్శించి యున్నాను. అందు కా పండితులెల్లరును నన్ను మన్నింపవలయునని వినయపూర్వకముగా వేడుచున్నాను.

౨౫ ఏతద్వ్యాఖ్యానప్రసక్తి

నే నీ వ్యాఖ్యానమును వెంకట్రాయశాస్త్రిగారి శిష్యుల ప్రేరేపణవల్ల వ్రాసితినేగాని లేకున్న వ్రాసియుండెడివాడను కాను. ఆ కథాక్రమం బెట్టిదనిన.-

విశ్వమునకెల్ల వెంకట్రాయశాస్త్రిగా రొక్కరే నిక్కమైన పండితులనీ, ఇతర పండితులు నామమాత్ర పండితులనీ, తమకుగల తెలివితేటలు లోకమున మరి యెవ్వరికిని లేవనీ- శాస్త్రిగారి శిష్యులకొక వెఱ్ఱి నమ్మకము. ఆ నమ్మకపు బిఱ్ఱున, నెల్లూరిలో ౧ శాస్త్రిగారి వర్ధంతి సభలలో తమ పగ్గెల నుగ్గళించుకొను నుబలాటములో ఆ శాస్త్రి శిష్యులు ఎన్నోమారులు దూరదేశవిద్వాంసులను దుడుకుమాట లన్నారు. పరిసర పండితులను పరిహసించినారు. ఉండూరు పండితులను ఉల్లసము లాడినారు. తుట్టతుదకు, సమక్షముననున్న నన్ను- మొగమోటమైనను లేక, నికృష్టపు వ్రాతలతో చురుకుముట్ట చెనకి కదలగూసినారు. మరియు, మా గురువులు శ్రీ తిరుపతివేంకట కవులు 'జితకాశి' యను పదమునకు అర్థము తప్పుగా చెప్పిరని వారి నధిక్షేపించి- ఆర్భాటము చేసినారు.- 'తదల్పమపినోపేక్ష్యమ్' అన్నారు. అంతతో తృప్తిపడక చాలగా తూలనాడి యెక్కువగా హేళన చేసినారు. అందుకు తత్త్వమును గుర్తింప నేరని పౌరప్రముఖులు కొందరు వారిని బళి బళి !! యనుటయూ మమ్ము హి హి హీ !!! యనుటయును జరిగినది.

ఆ శాస్త్రి శిష్యు లంతగావిజృంభించుటకు కారణమేమనుకొన్నారు? వారి గురువుగారి వ్రాతలన్నీ ఒప్పుల కుప్పలనీ - వానిలో అల్పదోషమైనను ఉండదనీ -

---

౧ వివరములకు 'ఓదార్య' చూచునది.

¶ వారికొక భ్రాంతి. భ్రాంతి కాకపోతే, లోకములో తప్పులేనివా డొక డున్నాడా? భ్రాంతిప్రభావమున శాస్త్రిగారి యంతేవాసులు పిన్న పెద్ద అంతరువులేకుండా ఎంతెంతటి అంతర్వాణులనుగూడా ఎగతాళి చేయదొడగిరి; కావున ఆభ్రాంతిని కొంతకుకొంతైన తొలగింపకున్నచో భావికాలమున వారివారికి బొత్తిగా ఓరువ రాదనిపించినది. మరి వారిభ్రాంతిని తొలగించుటకు మార్గమేది? శాస్త్రిగారి గ్రంథములలోను దోషములు కలవని వారి మనసుకు తెలియజెప్పుటయే. కావున దోషాన్వేషణము నా కవశ్యకర్తవ్యమైనది. శాస్త్రిగారి (యిన్ని) గ్రంథములలో అల్పదోషమొక్కటియైనను చిక్కకపోవునా యని ఒకొక్కగ్రంథమునే విప్పిచూతును గదా! అదేమిచిత్రమో దోషములులేని గ్రంథమే కనబడలేదు. ఆదోషములైనను ఎన్ని? ఒకట్లు, పదులు కావు; నూర్లు. ఎటువంటివి? పండితులుకాదు భాషతో అల్పాల్పపరిచయముగల సామాన్యులును చేయజెల్లనివి. చూడండి.

(1) 'ఆదివరాహము = ఏదుపంది' - (శృం. నై. పు. 703.)
(2) 'వల = ఉరి.' (శృం. నై. పు. 209.)
(3) 'భల్లాతకి = ముంతమామిడిచెట్టు' (ఆముక్త. పు. 645.)
(4) 'చేవెలుఁగు = పటిమగల కంఠస్వరము' (ఆముక్త. పు. 271.)
(5) †'మేలుబంతులు = ఒరువడిపంక్తులు' (విజయ. పు. 124.)

¶ శ్రీ గిడుగు వేంకటరామమూర్తి పంతులుగారు నా 'ఓదార్పు'పై నభిప్రాయ మిచ్చుచూ, ఇట్లు వ్రాసినారు. రాజమహేంద్రవరం. 2–9–38.

'ఓదార్పులోని విషయము భాషకు వేయిమడుగులుగా నాకు ప్రియమైనది. వేదంవారి పాండిత్యము ఏలాటిదో వారిశిష్యులకు తెలియదు. నేను కొంచెము అది నిరూపించినాను. మీరు సందేహానికి ఎడములేకుండా చేసినారు. మీగ్రంథం మిమ్ముల సుపరిచితులను చేసినది. మీ దర్శనము చేయవలెనన్న అభిలాషకూడా పుట్టినది.- గ్రాంథికభాష బాగా రానివారు రచించిన గ్రంథాలలో అపరిమితముగా దోషము లున్నవి. వేదంవారివి అలాటి గ్రంథాలే. కథాసరిత్సాగరములో వేలకొలదిగా తప్పు లున్నవి.'

† మేలుబంతి = అయ్యవారువ్రాసియిచ్చుఅక్షరపంక్తి. ఆపంక్తిని చూచి విద్యార్థి వ్రాయువ్రాత 'ఒరవడి'. (చూ. శ. ర.)

లోకవ్యవహారమునుండి రెండు దాహరణలు.

(a) శ్రీ వేదుల సత్యనారాయణ శాస్త్రిగారు.— 'ప్రతిదానికి సంస్కృతపు వరవడీ మనకు తప్పదు.' (గ్రా. వ్యా. సం. పు. 33౨.)

(6) 'అనురాగాంబుధి తటాన నటుఁ దెరయొత్తక.' 'తటానక = ఒడ్డు పైకి. తెరయొత్తక = పొంగి కరళ్లెత్తఁగా?' (విజయ. పు. 99.)

¶తటానక = తటాలున, అని సరియైన యర్థము. $'కరుళ్లు' అనుట తప్పు. 'కరళ్లు' అనవలెను.

(7) 'నుదుటక = కంటి రెప్పమీఁద' (సారంగ. పు. 9.)

(8) 'బిడ్డకుట్టులు = వేవిళ్లు' (సారంగ. పు. 87.)

ఇట్టి యర్థదోషములే కాక, పరకాయించిన కొలదిని- పాఠదోషములు, అన్వయదోషములు, వ్యాకరణదోషములు, అలంకారదోషములు, అవేమిటి? ఇవేమిటి? సకలవిధములయిన దోషములును వారి సకల వ్యాఖ్యానములలోను - వారి సొంతకృతులలోను గూడ దొరకినవి. 'బావి త్రవ్వబోగా భూతము బయటపడె'నన్న సామెత నిజమైనది. అప్పు డేమిచేయుటకును నాకు తోఁచలేదు. శిష్యుల భ్రాంతిని చిగురంట తీసివేయుటకు తగిన సామగ్రి చేతికి చిక్కినది గదా యని ఆదోషముల నెల్ల ఒక్కుమ్మడిగా వెల్లడించితినా శాస్త్రిగారి పెద్దపేరుకు మంచిదెబ్బ. అట్లని ఊరకొంటినా శిష్యులతల్లు తాళరానివి.

ఇట్లాలోచించగా, ఆలోచించగా శాస్త్రి శిష్యులవలన మావంటి భాషారాధకులకు గలుగు బాధకంటెను శాస్త్రిగారి తప్పుల నొప్పులుగా నమ్మి విద్యార్థులు వల్లె వేయుట చేతను, పండితులు ప్రమాణముగా గ్రహించుట మూలమునను భాషకు కలుగుచున్న అపకారము గొప్పదిగా నాబుద్ధికి పొడకట్టినది. ఆదోషములను వెల్లడించినచో శాస్త్రిగారి వాసి వరిముల్లువాసి తరిగిననూ, భాషకు మేరుపర్వతమంత మేలుకల్గును కావునను, 'తదల్పమపినోపేక్ష్యమ్' అని శాస్త్రిగారి శిష్యులే త్రోవచూపిరి కావునను, 'శాస్త్రిగారి టీకల తత్త్వమిట్టిదని అప్పుడప్పుడు విద్వత్సభలలో కొలదికొలదిగా వెలువరించుట మంచిదని నిశ్చయించుకొన్నాను. అంతేకాక, శాస్త్రిగారిచే వ్యాఖ్యాతము

(b) శ్రీ చింతా దీక్షితులుగారు.— 'ప్రబంధలక్షణములను ఎదుట బెట్టుకొని వరవడి దిద్దుకొనే ప్రబంధకవుల కావ్యాలకంటె ... ఈపాటలలో గుణము అతిశయముగా ఉన్నది.' (గి. వ్యా. సం. పు. ౨౫౪.)

(c) కర్నూలు హైస్కూలు పండితులు, బ్ర. మేడవరపు రామబ్రహ్మశాస్త్రిగారు.— సీ. 'వరవల్లు వ్రాయంగవలె నీచరిత్రంబు - పతిదేవతలు మేలుబంతి యనుచు.' (ఈపద్యము శ్రీ బెడగంటి రామారాయ పుత్రిక వివాహ సందర్భము లోనిది).

¶'తటాలున, తటాల్న, తటాన అని కవులు వాడినారు' (శేషజము. పు. ౪౭.)

$'కరుడు = గట్టిపడిన ముద్ద; కరడు = అల' (శ.ర.)

లయిన గ్రంథములలో నొక్కదానిని చక్కగా సంస్కరించి వ్యాఖ్యానించి అచ్చు వేయించినచో, అది యొక గొప్ప భాషాసేవయు-పాఠకలోకమునకు చక్కని హెచ్చరికయు నగునని కొన్నాను. అందుకు తగిన గ్రంథము (ఆకారముచేత చిన్నది. అందువల్ల తప్పులు తక్కువగా నుండవచ్చునని) సారంగధర చరిత్ర మనియు నిర్ణయించుకొన్నాను. కాని అంతటిపనికి పూనుకొనుటకు ధైర్యము చాలకపోయినది. ఇట్లుండగా, ఆదినముల లోనే- నెల్లూరిలోనే- ఉపాధ్యాయ పండిత పరిషత్తు, అందు నే నుపన్యసించుట తటస్థించినది. అయితే ఉపన్యాసమునకు నిర్ణీతమయిన కాలము పది నిముసములు మాత్రమే. ఆ పదినిమిషములలోను శాస్త్రిగారి యశస్సున కేమాత్రమును క్షతి కలుగకుండునట్లు ముందుగా వారి యఖండ పాండిత్య ప్రతిభావిశేషములను కొనియాడి, 'అంతటి పెద్దలు దిద్దిన గ్రంథములలోను - వ్రాసిన వ్యాఖ్యానములలోను జారుపాటు లున్నవి; వానిని సవరించి చక్కపరుచుట ఆశాస్త్రిగారుచేసిన భాషాసేవకు మెరుగుపెట్టుట యగు'నని చెప్పి - అందు కుదాహరణగా శృంగారనైషధమునుండి ఒకటి రెండంశములను చూపి సాధక బాధకములను సన్నగా విన్నవించుకొన్నాను. అధ్యక్షులు - నాయం దాదరాభిమానములు గల శ్రీయుతులు మామిడిపూడి వెంకటరంగయ్య పంతులు గారు, సభాంతమున 'ఇట్లా యీ గ్రంథములలోని లోపములను వెల్లడించుట కంటె ఏదేనొక కావ్యమునకు వ్యాఖ్యానము వ్రాయుట మంచి' దని నన్ను మందలించిరి. శాస్త్రిగారి లోపములను వెల్లడించితినని మనస్సున నాయాసపడి అభిప్రాయ గర్భితముగా అట్లు మందలించిరేమో ననుకొని సభానంతరము వారిని కలిసికొంటిని; వారి కట్టి భావము లేనేలేదని తెలిసికొంటిని. భాషావిమర్శ తత్త్వ విదులగు ప్రాజ్ఞుల కట్టిభావము లేలుండును ? అప్పుడు నా సారంగధర పరిశోధనవ్యాఖ్యానముల మాట యెత్తితిని. ఆ మాట వినగానే వారు సంతోషపూర్వకముగా 'అట్టి పరిశోధనలు నేడు భాష కత్యావశ్యకములు. మీరు త్వరగా ఆ పని పూర్తిచేయవలసినది.' అని నాకు ప్రోత్సాహ మొసగిరి. వారికి నా కృతజ్ఞతా వందనములు. ఆనాడే టీకాకరణమునకు నిశ్చయించుకొని పరిశోధనకు ప్రారంభించితిని. కాని గ్రంథము సాగితేనా ? పాద పాదమునా పాఠదోషమే. అడుగడుగునా అర్థదోషమే. గ్రంథమింతగా తప్పులతో నిండి యుండుననీ, నా టీక యింత విపులమగుననీ ఆదిలో నే ననుకొనలేదు. పది పద్యాలకు వ్రాసి చూడగా ఇది సులభముగా తేలునట్టి పనికాదని తెలిసినది. గ్రంథమున ప్రతి పదమును పరిశీలింపవలసి వచ్చినది. సాధుపాఠమును సరియైన యర్థమును లోపనీయని అపపాఠాపార్థ పిశాచములవలన చీటికి మాటికి చిత్తమున కలంగు చీదర నెట్లో తొలగించుకొనుచు- యథాశక్తి పరిశ్రమించి గ్రంథము నిప్పటి కీ పాటిగా సిద్ధపరిచితిని.

ఏతావతా నస్మి వ్యాఖ్యాన రచనకు పురికొల్పినవారు శాస్త్రిగారి శిష్యులన్నది ప్రధానాంశము. ఏ మార్గమున నైన నేమి నాచే నిట్టి యుత్తమ కార్యమును చేయించినవారు నా కృతజ్ఞతకు పాత్రులు కాకపోరుగదా ?

ఇకనైనను శాస్త్రిశిష్యులు పండితులను పరిహసింపకుందురు గాక. విద్యార్థులు గురుసహాయమును పొందక శాస్త్రిగారి వ్యాఖ్యానములను వల్లెవేయకుందురు గాక. పండితులు శాస్త్రిగారి వ్రాతలను పరిశీలింపక పరిగ్రహింపకుందురు గాక. భాషాదేవికి భద్రమగునుగాక. లోకము సత్యమునకు స్వాగతము చెప్పునుగాక.

నా యీ టీక 'జితకాశి' వివాదము మూలమున నుదయించినది కావున 'జితకాశి' యనియే నామకరణము చేసితిని.

జితకాశి = జయశీలము

'జితకాశిన్ - Victorious, proud of victory.' (ఆప్టే)

నే నీ వ్యాఖ్యానమును రెండేండ్లకు మును పే ముగించి ముద్రణమున కిచ్చితిని. కాని అచ్చువారి నచ్చువల్ల గ్రంథము వెలువడుట కింత కాలము పట్టినది. ఇందు మొదటి 37 ఫారములును - నెల్లూరు ప్రభాత ప్రెస్‌లో ఒకటిన్నర సంవత్సరమునకు అచ్చయినవి. తక్కిన గ్రంథమంతయును తెనాలి - భారతీ ముద్రణాలయమున 25 దినములలో తయారయినది. నా కెట్టి కష్టమును - నష్టమును కలిగింపక గౌరవాభిమానములతో, అల్పకాలములోనే - గ్రంథమును సర్వాంగసుందరముగా తీర్చియిచ్చిన భారతీ ముద్రణాలయాధికారులకు అనేక ధన్యవాదములు.

౨౬. కృతజ్ఞత

తొలుదొల్త నేనీ సారంగధర వ్యాఖ్యానములోని లోపములను కొన్నిటిని తడవుచు సూత్రప్రాయమగు నొక చిన్న విమర్శ వ్రాసి ప్రత్యేకగ్రంథముగా ప్రకటింపదలచి, నాతలపును ప్రస్తావవశమున శ్రీయుతులు వాకాటి సంజీవిసెట్టిగారికి తెలిపి కొన్ని యంశములను వినిపించితిని. నా జీవితమునకు ముఖ్యావలంబమును, నాయభ్యుదయమునకు మూలకారణమును, నన్ను కవిగా - పండితునిగా మాత్రమే కాక, సచివునిగను - ప్రాణబంధువుగను మన్నించు పరమ మిత్రమును నైన శ్రీ సెట్టిగారు మీరీ కేవల విమర్శను ప్రకటించితిరేని పదగురుపండితులును ఒక్కమారు తిలకించుటతో దీని ప్రయోజనము తీరిపోవును; పిమ్మట చదువువారుండరు. సామాన్య పాఠకలోకమునకు మీ విమర్శనము ఉపకరింపదు; అంతేకాక ఈ లఘు పరామర్శవలన పూర్వటీకా దోషములు సర్వమును తొలగి సారంగధర చరిత్రము సురక్షితము కాదు. కావున

మీ రీయుద్యమము నుజ్జగించి, అసలు గ్రంథమును ఆమూలాగ్రము పరిశోధించి, వేమకూర కవిరాజు కావ్యకళా కౌశలము ఎల్లవారికిని సుబోధ మగునట్లు విపులమగు టీక వ్రాయుట మంచిది. అట్టిపనికి వ్యయమును - ప్రయాసమును అధికమగునందురా? అగుగాక. వ్యయము నాది; ప్రయాసము మీది' అని తమకు సహజమగు ఔదార్యమును- ప్రాచీన కావ్యరక్షణాభిలాషయు - నాయెడగల చెలికారపు చనవును విశదమగునట్లు పలికిరి. అంతట నేను వారి యభిలాషను ఆజ్ఞగా భావించి, యథాశక్తి గ్రంథమును తయారొనరించి నివేదించితిని. శ్రీ సెట్టిగారు సంతసించి గ్రంథము త్వరలో వెలువడవలెనని నాకంటే హెచ్చుగా ముచ్చటపడి అచ్చున కేర్పాటు కావించిరి. కాని మా ముచ్చట చెల్లలేదు. పైపెచ్చు అచ్చువారి మితిమీరిన జాగువలన ముద్రణవ్యయము మొదట మేమనుకొన్న మొత్తమునకు అంత కంత అధికముకూడా అయ్యెను. ఏమైనను శ్రీ సెట్టిగారు సంపన్నగృహస్థులును - స్థిరసంకల్పులును - త్యాగశీలురును లోకజ్ఞులును కావున ఆ యధికవ్యయమును సైతము ఓరిమితో సహించి, భరించి, గ్రంథము నిట్లు లోకమున వెలయించి, నా బహుకాల పరిశ్రమమును ఫలవంతము కావించినారు. వారికి నా కృతజ్ఞతాపూర్వకానేక శుభాశీస్సులు.

మ. కవితామాధురి, పాండితీపటిమ, వ్యాఖ్యానప్రకారంబు, లి
ట్టివటంచున్ గుఱుతించి ప్రోచు ప్రభువేఁడీ - యంచు నాసాసలన్
మివులం బాతరలాడఁగాఁదగిన యీ నిర్భాగ్యకాలంబునం
దవురా భాగ్యము! చిక్కెఁ గల్పసదృశుం డాప్తుండు నాకియ్యెడన్.

సీ. శ్రీ వేదగిరినారసింహులు సింగారించెఁ
దులలేని బంగారు తొడుపుతొడిగి;
అలకంచి వరదరాజులకు సైదోడుగా
లీలమై నిలిపె గోపాలమూర్తి;
తిరుపతి వేంకటేశ్వరు పదాబ్జముల నా
రాధించె నిత్యనీరాజనమున;
అల జగన్నాథున కనువుకొల్పెను భక్తి
ననుదినంబును నొక్కయారగింపు;
గీ. ఏసుకృతి, యేమహోదయుం, డేవిశుద్ధుఁ,
డట్టి వాకాటి నరసింహసెట్టి కూర్మి

పట్టి జగజెట్టి సంజీవిసెట్టి విబుధ
మానసీయోన్నతగుణుండు, మత్సఖుండు. 2

గీ. ధర్మము లొనర్చుపట్ల సంతతము విభుని
కన్న మున్నయి సత్కీర్తి గన్న ధీరు
రాలు యతిరాజమాంబ గర్భంబు పంట
శేముషీ జితభట్టి - సంజీవిసెట్టి. 3

గీ. ఆత్మజనక ప్రతిష్ఠిత మైన రామ
మందిరంబును తీర్పించె సుందరముగ
దైవభక్తియు - పితృభక్తి తాండవించు
చిత్తము కలాఁడు, సంజీవిసెట్టి విభుఁడు. 4

ఆ. వె. చిత్తబంభరంబు శ్రీరంగనాయక
పాదపంకజమున భద్రపఱిచి
చీకు చింత లేని చిత్రసంసారియై
తనరు మత్సఖుండు తత్త్వవిదుఁడు. 5

సీ. నీవాఁడ ననెడు వానికి నభయంబిచ్చి
కాంక్షితంబు లొసంగు కనికరంబు,
ప్రతిఘటించుచో పాలాక్షు నైనను
గణుతికిఁ గొనని మొక్కలపు తెగువ,
కాల్గదల్పక యె లక్షలకు లక్షలు గాఁగ
గడియించు వాణిజ్య కౌశలంబు,
సత్కార్యములకు వెచ్చముపెట్టు పట్టున
వెనుక ముం దరయని వితరణంబు,
గీ. ఒడలి తోడనె పుట్టిన తోడవులగుచుఁ
దనరఁ, దన రమ్యకీర్తి దిక్తటులఁ గ్రమ్మఁ,
గ్రమ్మరింపఁగరాని స్థైర్యమ్ము మెఱయ,
వఱలు సరిలేని సిరుల మత్పరమసఖుఁడు. 6

మ. తెలుగుం బాసను బోలె లీలమెయి హిందీ ద్రావి డాంగ్లేయ భా
షల నేర్పుం గడియించినట్టి బహుసూక్ష్మగ్రాహి; యెంతెంత లె
క్కల చిక్కుల్ త్రుటిలోఁ దెమల్చఁగల ప్రజ్ఞాశాలి; వాకాటి వం
శ్యలలామంబు ప్రశంససేయ వలదే సంజీవిసెట్టి ప్రభుగ్. 7

క. లలితతరకవితలం గల
మలుపులు మర్మములు తెలిసి, మవ్వము చెడి నో
ర్కులు వోకుండఁగఁ జవిగొను
మెలఁకువ మత్సఖుని సొమ్ము మృష కాదుసుఁడీ. 8

క. మెఱమెచ్చుల దానములకు
దొరకొనఁ, దర్వాంబటంచుఁ దోఁచినయెడఁ దా
నఱగొఱగనిచ్చు టెఱుఁగం,
దరయఁగ మత్సఖునిత్యాగ మసదృశము కదా ! 9

క. వ్యవహారమునని కాద
భ్యవహారమ్మునను గూడఁ బదుగురు తనతో
నవిరతము నుందు రా వై
భవముం గొనియాడ వలయుఁ బ్రత్యేకముగా. 10

గీ. సంపదాపత్ప్రచండ ఝంఝూ ప్రభావ
మే మహాధీరు హృదయ మహీధరంబుఁ
జెనకఁ జాలదో, అట్టి సంజీవిసెట్టి
కెవరు సాటి ! నిజానికి - ఎవరు పోటి ! 11

చ. అనృతము పేలవంపుఁ బలుకాడ నెఱుంగని జిహ్వ, సింహాసం
హాననత, దుర్వినీత దురహంకృతి సైపని శౌర్యముగ్, మహా
జనగణనీయ వాక్పటిమ, చక్కనెసంగిన మద్వయస్యునిగ్
వినుతి యొనర్చు లోకము వణిక్కులనూతనభూషణంబుగగ్. 12

సీ. దిటవుమైఁ బాశ్చాత్య దేశమ్ములకు నేగి
దో స్తిసల్పెను తెల్ల దొరలతోడ;
బడెబడె కోటికి పడగలెత్తిన మారు
వాడీలతో బరాబరిగ మెలఁగె;
చెలువారు తనపలుకు- సిగపూవు గావించె
ద్రావిడదేశ వర్తకుల కెల్ల;
తూరుపుకోస్తాల దొడ్డరెడ్లకు మంచి
నచ్చిన మిత్రమై మెచ్చువడసె;
గీ. అతులిత ప్రజ్ఞగల బుధుం, డదురుగుండె
పిటికి కండయు లేని హాం వీరుఁ, డర్య
శేఖరుండౌర! సంజీవిసెట్టి; యతని
సాటి యగుటెట్లు సామాన్య సార్థవహులు? 12

గీ. నేను శ్రీనాథునకు నెనగాను గాక
అవచి త్రిపురాంతకునకు హెచ్చుగు నిజంబు
మామకసఖుం, డఖండ సంపత్సమృద్ధి
భోగపూర్ణత స్వాశ్రితపోషణమున. 13

గీ. చేత మిగురొత్త నాఁడు చేయూఁతయొసఁగి
మార్గమొనరించె భవన నిర్మాణమునకు;
సర్వసాహ్యాంబు తానేయొసంగి నేఁడు
మార్గమొనరించె - గ్రంథ నిర్మాణమునకు. 14

గీ. ప్రాక్సముద్రపు టొడిలోనఁ బరిఢవిల్లు
చేవగల యనంతపురము 'జీవిగడ్డ'
వెలసె 'సంజీవి'; తత్త్వమ్ము తెలిసి వాడు
కొనెడు ఘనుల కభీష్టముల్ కొల్లకొల్ల. 15

శా. శ్రీవాల్లభ్యము, దానశౌండత, బుధశ్రేణీ సమారాధన
ప్రావీణ్యమ్మును, దీనరక్షణ కళా పారమ్యముఁ నిచ్చలుఁ
దైవారంగ ననుగ్రహించుత జగత్సంధాత సంధాత్రిగ
శ్రీవాకాటి వరాన్వయప్రభవు సంజీవిఁ చిరంజీవిగఁ. 16

చిత్రభాను
విజయదశమి
నెల్లూరు.

దీపాల పిచ్చయ్యశాస్త్రి.

విషయసూచిక

(సారంగధర చరిత్రము)

	పుట
రాజరాజనరేంద్రుఁడు	౧
సంతానచింత	౧౩
ఈశ్వరార్చనము	౧౭
వరప్రదానము	౩౩
సారంగధర జననము	౪౧
చెంచులు రాజును దర్శించుట	౬౧
వేఁటసన్నాహము	౮౧
వేఁట	౯౪
పావురాల పందెము	౧౨౬
పావురము చిత్రాంగి మేడమీఁద వాలుట	౧౩౮
సుబుద్ధి ప్రబోధము	౧౫౦
చిత్రాంగి వలపు	౧౭౦
సారంగధరుని నిగ్రహము	౨౧౫
రాజు చిత్రాంగికై విరాళిగొనుట	౨౬౬
రాజు చంద్రాదులను దూషించుట	౨౮౯
చంద్రాస్తమయము	౩౦౩
సూర్యోదయము	౩౧౪
రాజు రాజధాని కేగుట	౩౧౭
చిత్రాంగి సాంత్వనము	౩౨౧
చిత్రాంగి సారంగధరునిపై నేరము మోపుట ...	౩౩౫
రాజు మంత్రులతో ఆలోచించుట	౩౪౯
పెద్దలు సారంగధరుని విచారించుట	౩౬౧
రాజు మంత్రులు చిత్రాంగి నదలించి యడుగుట ...	౩౭౩
రాజు సారంగధరునికి శిక్ష విధించుట	౩౮౨
తలారులు సారంగధరుని నడవికి గొనిపోవుట ...	౩౮౮
రత్నాంగి చిత్రాంగి సంవాదము	౩౯౪
రత్నాంగి రాజుతో మొఱపెట్టుకొనుట ...	౪౦౩

రత్నాంగి కుమారుని జూచి దుఃఖించుట ... ౪౧౫

సారంగధరుడు తల్లి సోదార్చి హితవు చెప్పుట ... ౪౨౩

అరణ్యవర్ణనము ౪౩౦

తలారులు సారంగధరుని కాలుసేతులు నఱుకుట ... ౪౩౮

సారంగధర విలాపము ౪౪౨

సారంగధరుని పూర్వజన్మ కథ ౪౪౬

మత్స్యనాథుడు సారంగధరుని కడకు వచ్చుట ... ౪౭౫

సారంగధరుడు నిర్దోషియని తలారులు రాజుతో చెప్పుట ౪౮౭

రాజు చిత్రాంగిని బావిలో త్రోయించుట ... ౪౮౮

పౌరులు చిత్రాంగిని నిందించుట ౪౯౪

రాజు రత్నాంగి సారంగధరుని వెదకబోవుట ... ౫౦౦

రత్నాంగి కొడుకునుగానక శోకించుట ... ౫౦౮

రాజనరేంద్రుని పశ్చాత్తాపము ౫౧౦

ఆకాశవాణి సారంగధరుని క్షేమవార్త తెలుపుట ... ౫౧౧

సారంగధరునికి కాలుసేతులు మొలుచుట ... ౫౧౩

యోగియై సారంగధరుడు తలిదండ్రుల దర్శించుట ... ౫౧౭

శ్రీ

సారంగధర చరిత్రము

ప్రథమాశ్వాసము

క. *శ్రీధుర్య శౌర్య, ధైర్య
క్ష్మాధర మూర్ధన్య, యాదిగర్భేశ్వర, వి
ద్యాధిక, వితరణదీక్షా
రాధాసుత, యచ్యుతేంద్ర రఘునాథ నృపా. ౧

వ. అభ్యుదయ పరంపరాభివృద్ధిగా నా యొనర్పంబూనిన సారంగధరచరిత్రం బను మహాప్రబంధమునకుఁ గథాక్రమం బెట్టి దనిన. ౨

— రాజనరేంద్రుఁడు —

క. రాజనరేంద్రుఁడు, రిపుఫణి
రాజనరేంద్రుఁడు, కళా పరాక్రమరేఖా
రాజితభోగ పరాజిత
రాజనరేంద్రుఁడు, సుధాకరకులుం డలరున్. 3

టీక.— రిపు ఫణిరాజ నరేంద్రుఁడు = శత్రువు లనెడు సర్పశ్రేష్ఠములకు విషవైద్యుఁడును:—('నరేంద్రో వార్త్తికే రాజ్ఞి విషవైద్యేపి కథ్యతే'— విశ్వ.) కళా...ంద్రుఁడు- కళా = కాంతిచేతను, పరాక్రమరేఖా = శౌర్య లక్షణముచేతను, రాజితభోగ= ఒప్పుచున్న సుఖానుభవముచేతను, పరాజిత = ఓడింపబడిన, రాజ - నర - ఇంద్రుఁడు= చంద్రుఁడు, అర్జునుడు, దేవేంద్రుఁడు, కల

*ఇది విజయవిలాసమున ద్వితీయాశ్వాస ప్రారంభ పద్యము.

వాఁడును. (అనగా- కళా పరాక్రమ భోగములచేత వరుసగా, చంద్రార్జున దేవేంద్రులను మించినవాఁడును-) సుధాకరకులుండు= చంద్రవంశము వాఁడును, (అయిన) రాజనరేంద్రుఁడు (అను పేరుగల రాజు), అలరున్= ఒప్పును.

రాజనరేంద్రుఁడు చంద్రవంశపు రాజు; శత్రువులను శాసించువాఁడు; చంద్రుని వలె కాంతిమంతుఁడు; అర్జునుని వలె పరాక్రమవంతుఁడు; దేవేంద్రుని వలె మహా భోగి, అని, తాత్పర్యము.

సీ. తన యభ్యుదయము ♦ నిత్యముఁ గోరు నిజ సుహృ
ద్ద్విజ బుధ వ్రాతంబు వేడ్కనుండఁ
బగ లెంచుఁ బొడగానఁబడకుండ నడఁచి నాఁ
డమృతమే యాయూప మయ్యె ననఁగఁ
*దనపాదములకును దమ తలలకు లంకె
పాటని దుర్గాధిపతులు పల్కఁ
‡జల్లఁదనముగల్గు సన్మార్గవర్తి మేల్!
మా యన్న యని ప్రజల్ గాంచి మ్రొక్క

గీ. జారచోరావలులకు భీతి సంఘటిల్ల,
నహితచక్రము లల్లల నాడుచుండ,
నేలె నా రాజు కువలయ మింపుదనర
నాఁడె తప్పక భరతమర్యాద వెలయ. ౮

ఈ పద్యమున 'రాజ' శబ్దశ్లేషచేత అర్థాంతరకల్పనము చేయఁబడినది.

టీక.—తన, అభ్యుదయము = అభివృద్ధిని, నిత్యమున్ = ఎల్లప్పుడును, కోరు = అభిలషించునట్టి, నిజ = తన, సుహృత్ = మిత్రులయొక్కయు, ద్విజ = బ్రాహ్మణులయొక్కయు, బుధ= విద్వాంసులయొక్కయు, వ్రాతంబు= సమూహము వేడ్కన్= వేడ్కతో, ఉండగా- (అని, రాజుపరమైన యర్థము.)

శా. పా. ♦ 'నిత్యముగోరి.' పాఠాంతరములు:— * 'తత్పాదముద్రకు' ‡ 'నయమునఁగల్గు సన్మార్గము మాయన్న నీయందెయని ప్రజల్ నిలిచి మ్రొక్క,'

తన, అభ్యుదయము= రాక, (=చంద్రోదయము) *నిత్యముఁ=ప్రతిదినము, కోరు= అపేక్షించునట్టి, నిజసుహృత్ ద్విజ = తనకు మిత్రములయిన (చకోర) పక్షులయొక్కయు, ('ద్విజో విప్రే పక్షిణి గేరదే'- నానార్థ రత్నమాల). బుధ = దేవతలయొక్కయు, ('బుధ స్సూరౌ సురే సౌమ్యే'- నా. ర.) వ్రాతంబు, వేడ్కనుండెఁ, (అని, చంద్రపరమున.)

చకోరములు చంద్రకిరణములను భక్షించి బ్రతుకునని కవిసమయము. దేవతలు చంద్రుని లోని యమృతమును త్రావుదురు.—

"భక్ష్యార్థం సర్వదేవానాం సోమస్సృష్టః స్వయంభువా
తత్రస్థ మమృతంచాపి సంభూతం సూర్యతేజసా
త్రయంచ త్రిశతం చైవ త్రయస్త్రింశ త్తథైవ చ
త్రయశ్చ త్రిసహస్రాశ్చ దేవా స్సోమం పిబంతియే."

—దేవీపురాణము.

పగలు= విరోధములు, ఎందుఁ బొడగానఁబడకుండెఁ = ఎక్కడను తల చూపకుండునట్లుగా, అడఁచినాఁడు = అణచివేసినాడు. (ప్రజలలో ఎట్టి విరోధములను లేకుండునట్లు చేసినాడు-అనుట.) అమృతమే యీ రూప మయ్యెననఁగ = అమృతమే యీ రాజు రూపమును దాల్చెను.(=రాజు సర్వథా ఆనందజనకుడు) అని (ప్రజలు) కొనియాడఁగా, [అని రాజు పరమున నర్థము.]

---

*'నిత్యముఁ' అను పదమునకు పూ. టీ లో రాజపరమునను చంద్రపరమునను గూడా ఒకటే యర్థము సూచితమైయున్నది. అది సరికాదు.

'నిత్యము= ప్రతిదినము; ఎల్లప్పుడు, అని రెండర్థములు. 'ప్రతిదినము' అనునర్థము శ. ర. లో లేదు. బ్రౌణ్యమున నిట్లున్నది. — "నిత్యము Daily, always' 'నిత్యమల్లెచెట్టు' - 'నిత్యహోమము' is daily sacrifice, as distinguished from నైమిత్తికము, the occasional one: so also నిత్యకర్మము daily rites నిత్యానందుడు, he who is always delightful."

చంద్రుడు, ఉదయాస్తమయములు కలవాడు; కావున అతని యుదయమునకై దినదినమును (ప్రతిచంద్రోదయము) ఎదురుచూచుట చకోరాదుల పక్షమునను, రాజుగారి యభివృద్ధిని నిరంతరము వాంఛించుట సుహృదాదుల పక్షమునను, వివక్షితార్థములు.

పగలు=పగటివేళ, ఎందుఁ-పొడగానఁబడకుండక=ఎక్కడా కనబడకుండా, నడచినాఁడు=వర్తించినాడు, అమృతమే యీరూపముయ్యెననఁగ= ఈత డమృతస్వరూపుడే యని లోకమనగా, (అని చంద్రపరము.)

చంద్రు డమృతమయు డనుటకు.—

శ్లో. "ఉడుగణపరివారో నాయకో ప్యోషధీనా
మమృతమయశరీరః కాంతియుక్తోపి చంద్రః,
భవతి విగతరశ్మి ర్మండలం ప్రాప్య భానోః
పర సదన నివిష్టః కో లఘుత్వం నయాతి?" (భామినీ విలాసమ్.)

క. "అమృతమయమూర్తి, బుధహిత
విమలవిభోద్భాసిమసృణవిలసన శుభ ల
క్ష్మసహిత వక్షుఁడు, విధుఁ డఁట
కుముదానందప్రదానకుశలుఁడుగాఁడే?" (పాండు. 3-118.)

అడఁచి- నడచి, అనుక్రియలలో, తొలిదానిలో అరసున్న యున్నది; మలిదానిలోలేదు. లేకున్నను శ్లేషార్థమున తప్పు కాదు. "శ్లేషేసఖాడ నిర్బింద్వోర్మేళనం కుత్రచిస్మృతమ్' (అధర్వణ. సంధి. 22.)

తనపాదములకును = తన(రాజుయొక్క) చరణములకును, ('తన' నామార్థాభిధాయి. చూ. (ప్రౌ. శబ్ద. 78) తమ తలలకుఁ, లంకెపాటుని = ఎడతెగని సంబంధముని. (ప్రభూ, నీ పాదములు మా శిరముల ధరింతుమని) దుర్గాధిపతులు = (దుర్గ + అధిపతులు) దుర్గములకు అధిపతులయిన పెద్దపెద్దరాజులు, పలుకఁగ=తెలుపుకొనుచుండఁగా, (అని, రాజుపరమున.)

దుర్గములు ఆరువిధములు:—

'ధన్వదుర్గం మహీదుర్గ మబ్దుర్గం వార్‌క్షమేవ వా
నృదుర్గం గిరిదుర్గం వా సమాశ్రిత్య వసేత్ పురమ్.' (మనుస్మృతి. 7-70)

కామందకమున, ఈ దుర్గము లయిదు విధములే.—

'ఔదకం పార్వతం వార్‌క్షం మైరిణం ధాన్వనం తథా
ప్రశస్తం శస్త్రమతిభి ర్దుర్గం దుర్గోపచింతకైః.' (4-59)

§ తనపాదములకున్ = తన కిరణములకును (‘పాదారశ్మ్యంఘ్రి తుర్యాంశాః’ అమ.) తమ- తలలకును, లంకెపాటని, దుర్గా + అధిపతులు = ఈశ్వరులు. (ఏకాదశ రుద్రు లని, భా.) పలుకుచుండఁగా- (అని, చంద్రపరము.)

చల్లఁదనము= శాంతస్వభావము, కలుగు = కలిగిన -వాడు, సన్మార్గవర్తి= ధర్మమార్గమున వర్తించువాడు. మేల్= బళిరా, మా అన్న= మాకు తండ్రి (వంటి వాడు) అని, ప్రజలు, కొంచి= దర్శించి, మ్రొక్కన్, (అని రాజుపరము)

‘అన్న= తండ్రి’ – అనుటకు:—

గీ. ‘తల్లి బోధించుఁ దత్పరత్వంబు గలిగి
యన్న, మీ యన్న చెప్పినయట్లు చేయు’ (కాశీ. 4-83.)

పూ.టీ. §‘తత్= ఆచంద్రునియొక్క, పాదములకున్= నాలవ భాగములకును (చంద్రఖండముల కని, భావము) తమ శిఖలకును- లంకెపాటని, దుర్గాధిపతులు= రుద్రమూర్తులు, పల్కన్.’

ఇక్కడ పాదములకు ‘నాలవభాగము’ లని యర్థము చెప్పుట సరికాదు. శివుని శిరమునను, అట్లే రుద్రుల శిఖలయందును, ఉండునది చంద్రుని ‘కళ’ యే గాని ‘నాలవభాగము’ కాదు. ‘కళ’ యనగా పదారవపాలు. (=వీసము.) ‘కలాతు షోడశో భాగః’ అని, అమరము.

శివుని శిరమున నుండునది ‘కళ’యే యనుటకు:—

(1) ‘మృత్యుం జయస్యైవ వసన్ జటాయాం
న క్షీయతే తద్భయ దూరమృత్యుః,
న వర్ధతేచ స్వసుధాప్త జీవ
స్రగ్ముండ రాహూద్భవ భీ రతీవ.’ (నైష. 22-61.)

‘శివస్య జటాయాం వస న్నేవ చంద్రః షోడశాంశ భూతో నక్షీయతే నాల్పపరిమాణో భవతి. కలామాత్ర స్వరూపే ణైవ తత్ర సదా వసం స్తతోపి న్యూనపరిమాణో న భవతీ త్యర్థః తర్హి తత్రైవసన్ వర్ధతే కిమ్ న.’ (నారా. వ్యాఖ్యా.)

చల్లఁదనము కల్గు = చల్లని కిరణములు గలవాఁడు, (చంద్రుఁడు శిశిర కిరణుఁడు-) పత్=నక్షత్రముల యొక్క, మార్గ=మార్గము (=ఆకాశము) నందు, వర్తి= చరించువాఁడు. మా = లక్ష్మికి, అన్న, అని, ప్రజలు కాంచి మ్రొక్కఁగ, (అని, చంద్రపరమున - నెలపొడుపును జూచి నమస్కరించుట లోకమున ఆచారము.)

జార... ఘటిల్లఁగ= (దండశాసనముచేత) జారులకును చోరులకును భయము కలుగఁగా (అని, రాజుపరము) వెన్నెలలో తమ తప్పులు బయలగునని జారులును, చోరులును, భయపడఁగా (అని, చంద్ర పరమున)

---

(2) "అకళ్పితం విదధతోపి సమిద్ధకామా
నాధీయతే పరుష మక్షర మస్య వామాః,
చాంద్రీ న తత్ర హరమౌళి శయాలు రేకా
నధ్యాయ హేతు తిథి కేతు రవైతి లేఖా." (నైష. 11-92)

'తత్రోజ్జయిన్యాం హరమౌళౌ శయాలుః స్థితా అనధ్యాయహేతు స్థితిః ప్రతిపత్ తస్యాః కేతు శ్చిహ్నం చాంద్రీ ఏకా లేఖా కలా నావైతి న గచ్ఛతి' [నారా. వ్యాఖ్య.]

(3) "సర్వాభి స్సర్వదా చంద్ర స్తం కళాభి స్సిషేవతే
నాదత్తే కేవలాం రేఖాం హరచూడామణీ కృతామ్." (కుమా. 2-34)

(4) "పదియేను దినంబులకుం
బదియే నగ్గళ లెక్కయేను పరిపూర్ణముగాఁ
బదివాయక కళ యితనిది
మదిరాక్షి, వృషధ్వజుండు మౌళిధరించుఁగ." (శృం. నై. 8-200)

(5) "మున్నీటి రాచూలిముక్కఁ గెంజడలోనఁ
గ్రొవ్విరిగాఁ దాల్చుకొన్న మేటి," (ఆం, భా. 1-37)

గ్రంథములయందు, 'ఇందుకళాధరుఁడు'- 'అర్ధేందుమౌళి' 'ఖండేందుశేఖరుఁడు'- 'బిడుతనెల తాల్పు' ఇత్యాదిగా వ్యవహారము కలదుగాని, 'పాదేందుధరుఁడు'- 'పాతికనెలతాల్పు' అనుట యెందును కనఁబడదు. 'అర్ధేందు

అహిత చక్రములు = శత్రుమండలములు, అల్లలనాడుచుండఁ = గడగడలాడుచుండగా, (అని, రాజుపరము)

అహిత = తనకు మిత్రములుగాని, చక్రములు = చక్రవాకములు, అల్లలనాడుచుండఁ, [అని, చంద్రపరమున;- చంద్రుడు చక్రవాకములకు విరోధి.)

మౌళి' యన్నచోట 'అర్థ' మునకు 'ఖండ' మనియర్థముగాని 'సగ' మనికాదు. "తత్రవ్యక్తం దృషది చరణన్యాస మర్ధేందు మౌళేః (మేఘ. 1-59) 'అర్ధశ్చాసా విందుశ్చేత్యర్ధేందుః. 'అర్ధః ఖండే సమాంశేర్ధమ్' ఇతివిశ్వః. స మౌళౌ యస్య తస్యేశ్వరస్య". [మల్లినాథుడు.]

రుద్రుల శిఖలయం దుండునవియును చంద్రుని 'కళ' లే యనుటకు.—

(1) "ఆవర్జిత జటామౌళి విలంబి శశికోటయః
రుద్రాణామపి మూర్ధానః క్షతహుంకార శంసినః." (కుమా.సం. 2-26)

'మౌళిషు జటాజూటేషు విలంబిన్యః స్రంసిన్యః శశికోటయః శశిరేఖా యేషాం తే తథోక్తా రుద్రాణామపి, ఏకాదశానా మితిశేషః.' [మల్లి]

(2) "ఏకాదశైకాదశ రుద్రమౌళీ
నస్తం యతో యాంతి కలాః కిమస్య
ప్రవిశ్య శేషాస్తు భవంతి పంచ
పంచేషు తూణీ మిషవోర్ధచంద్రాః." (నైష, 22-115)

'చంద్రస్యైకాదశకలా ఏకాదశానాం రుద్రాణాం మౌళీః ప్రతియాంతి కిల గచ్ఛంతీవ. శేషాః పంచకలాస్తు పునః పంచేషోః కామస్య తూణీ మల్పమిషుధిం ప్రవిశ్యార్ధచంద్రాకారత్వా దర్ధచంద్రాఖ్యా ఇషవో భవంతి.' (నారా. వ్యాఖ్య)

('అర్ధచంద్రబాణము = నెలవంకకోల'- చూ. లక్ష్మీనారాయణీయము)

రుద్రమూర్తుల సంఖ్య పదకొండుగదా? చంద్రుడు నాలుగు భాగము లయినచో పదకొండుగురు ధరించుటెట్లు? అది యట్లుండగా, చంద్రుడు నాలుగు ముక్కలుగా చీల్పబడినయెడల, మొదటికే మోసమువచ్చి, స్వరూపమే నాశమగునుగదా! మరి, దుర్గాధిపతులు "మీ పాదములకును మా తలలకును లంకెపాటు" అని యనుట యెవరితో?

అడితప్పక = పలికిబొంకకయు, భరత మర్యాద వెలయఁగ = (పరిపాలన మున) చక్రవర్తియైన భరతుని పద్ధతి యొప్పునట్లును,- [అని యర్థము] *భర... వెలయఁగ = నటుని పద్ధతి యొప్పగా- (ఉత్తముఁడైన నటునివలె.) తప్పక-ఆడి= తప్పుచేయకుండా-నేర్పుతో నటించి,- (అని చమత్కారము.)

ఈ పద్యమును చూడండి—

చ. 'ఉడుపతి వంశకర్త, మహి నౌన్నతి కెయ్యది మేర? నాఁడు పా
ల్కడలి జనించి నప్పుడు దళంబుగ నంటిన మేని జిడ్డు వోఁ
గడుగు కొనంగనబ్బె నని కా, శివు నాదల యేటఁ బాదముల్
దడఁబడ నోలలాడుచు హళాహళిగా వడి నీఁదులాడెడిన్. '

జైమి - పీఠిక. 28.

మరి, యా శివుని నెత్తిమీది "పాదములు" చంద్రుని "నాలుగవ భాగము" లేనా? ఒక్క శివుని శిరముమీదనే నాలుగు భాగములును ఉన్నవా? చంద్రుడు నాలుగు భాగములుగా తెగియు, శివుని శిరమున నోలలాడుచున్నాడా? ఎందు కింకను విస్తరము?- దుర్గాధిపతుల తలలమీది "పాదములు" చంద్రకిరణములుగాని 'నాలవ భాగములు' కావు.

పూ. టీ.— *"నాట్యాచార్యుఁ డయిన భరతముని వలె నాట్యములో తప్పుచేయక."

భరతముని 'నాట్యశాస్త్ర నిర్మాత' గాని కేవల నాట్యాచార్యుడు కాడు. ఆచార్యుఁ డనగా ఒకరికడ నేర్చుకొని మరియొకరికి నేర్పువాడు. నాట్యాచార్యుడు= నట్టువొజ్జ. (ఆట నేర్పువాడు) 'మాళవిక'లో గణదాసహరదత్తులును, విరాటునింట బృహన్నలయును నాట్యాచార్యులు —"నట్టువొజ్జనై మెలఁగుదు నగళు లందు" (భార-విరా. 1—242.) భరతమునియును కొందరికి ఆచార్యక మొనరించి యుండవచ్చును; అక్కరపడినప్పుడు ఆడియు నుండపచ్చును. అంతమాత్రమున- ఆ శాస్త్ర కర్తను-నాట్యాచార్య నట శబ్దములతో నిర్దేశింపగూడదు. శాస్త్రకర్తకును-నాట్యాచార్య నటులకును, అధికారమున నెంతో యంతరమున్నది. అందువల్లనే నిఘంటు కర్తలు భరతమునిని - 'నాట్యకృత్తు'గా చెప్పినారు.; నాట్యాచార్యుడుగా గాని, నటుడుగా గానిచెప్పలేదు.

అదియట్లుండగా, 'భరత' శబ్దము శాస్త్రకర్తయైన మునియందు వర్తించినను

ఆ రాజు = రాజనరేంద్రుడు, ఇంపుతనరఁగ = సుఖముకలుగునట్లు, కువలయము = భూమండలమును, ఏలెను = పాలించెను.

ఆ రాజు = చంద్రుడు, భ - రత - మర్యాద వెలయఁగ = నక్షత్రములతోడి కలయిక ఒప్పగా, ఇంపుతనరఁగ = ఆనందము కలుగునట్లు, కువలయము = కలువను, ఏలెను = ఏలుకొనెను = వికసింపజేసెను.

'భరతునివలె ఆడి' అనుచోట మాత్ర మా యర్థ ముచితము కాదు. ఆడుట (నాట్యము) నటధర్మముగాని, నాట్యశాస్త్రకర్తధర్మము కాదు; నాట్యాచార్యధర్మమును కాదు. కావున అక్కడ 'భరత' శబ్దము నటపర్యాయ మగునేగాని యితరము కాదు. నటుడే గాక నాట్యశాస్త్రకర్తయు నైనయెడల మిక్కిలి చక్కగా ఆడును గదా! అని స్థూలదృష్టుల యూహ. చక్కగా ఆడనేర్చినవాడే 'నటుడు'. నటత్వమున లోపమున్నయెడల శాస్త్రకర్తయయ్యును ప్రయోజనములేదు. కావున, అది సరియైన యూహ కాదు. నటుడు శాస్త్రకర్త యైన యెడల మరీబాగా ఆడు ననుకొనుట పొరపాటు.

భరతము, భరతుడు, (=నటుడు) అను పదములు, శ. ర. లో లేవు. కాని యితర నిఘంటువులలో నున్నవి. 'భరత' శబ్దము నటునియందనువర్తించు ననుటకు కొన్ని ప్రమాణములు, —

(1) 'భరత శ్శబరే రామానుజే భారతవర్షకే,
దుష్యంతజే నటే నాట్యశాస్త్రకృత్తంతువాయయోః.' (నా.ర.)

(2) 'భరతుడు An actor, dancer. The name of a celebrated writer on dramatic composition.' (బ్రౌణ్యము)

(3) 'తత్కిమి త్యుదాసతే భరతాః'— (మాలతీ) 'భరతాః తచ్ఛాస్త్రాధ్యేతారో నటాః'— (వ్యాఖ్య)

ప్రతినాటకమునను అంతమున భరతవాక్యముండును. ఆవాక్యమునుచెప్పు 'భరతుడు' నటుడేగాని 'భరతముని' కాడు.—

(4) 'భరతవాక్యమ్, = నటవాక్యమ్. నాటకాభినయ సమాప్తౌ సామాజికేభ్యో నటే నాశీ ర్క్రియత ఇత్యర్థః.'

—శాకుంతల వ్యాఖ్య.

గీ. మహిని రాజనరేంద్రుఁడు, మాళవపతి,
రాజరాజనరేంద్రుఁడు, రాజరాజు
ననఁగఁ జే రెన్నికకు నెక్కె- యతిశయిల్లు
నింద్రవిభవుండు, రాజమహేంద్రవిభుఁడు. ౫

టీక.—ఇంద్రవిభవుండు = ఇంద్రుని యైశ్వర్యమువంటి యైశ్వర్యముగల,

---

(5) 'భరతవాక్యం —The closing stanza in a drama, containing an expression of good wishes on the part of the actors, and put in the mouth of some person entitled to give a blessing. It is so called because it is spoken by the chief actor, as a member of the dramatic party, and not in his dramatic character, all acting being over; see commentary. For this meaning of భరత, *cf* భవభూతిర్నామ కవిః నిసర్గ సౌహృదేన భరతేషు' *&c.* మాల - మాధ. 1- P. 8. It may have been possibly so called in honour of the sage Bharata ('the vakya enjoined by Bharata,' since it is invariably so named) who is commonly regarded as the founder of the sciences of music and dramaturgy.- He is also represented as the manager of the dramas of the gods. *cf.* vik. 11 - 18.

—M. R. Kale - B. A.

మరియును, పూ. టీ. కర్తలు, 'ఆడి తప్పక భరతమర్యాద వెలయ' అను వాక్యమును శ్లేషగతుడైన చంద్రునికి గూడా లగించి,—'చంద్రుఁడు పలికిబొంకక భరతచక్రవర్తివలె కలువను ఏలెను' అని లిఖించినారు. అంతేకాక—'ఈపద్యములో రాజనరేంద్రునియందు చంద్రత్వారోపముచేత అర్థద్వయము కలదు' అనియు నన్నారు. పొరపాటు.

రాజశబ్ద శ్లేషచేత చంద్రవిషయమును, భరతశబ్ద శ్లేషచేత నటవిషయమును స్ఫురింపజేయబడినవి. అంతేగాని రాజనరేంద్రునియందు చంద్రత్వముగాని, భరతత్వముగాని ఆరోపింప బడలేదు.

*రాజమహేంద్రవిభుఁడు=రాజమహేంద్రము-(అనుపట్టణపు) ప్రభువు, మహిని = భూమియందు, 'రాజనరేంద్రుఁడు.'- 'మాళవపతి'- 'రాజరాజనరేంద్రుఁడు'- 'రాజరాజు,' అనఁగన్ = అని లోకులు వ్యవహరింపగా, పేరు- ఎన్నికకును ఎక్కన్ = ప్రసిద్ధికెక్కన్; అతిశయిల్లున్ = వర్ధిల్లుచుండెను.

క. కల రా యిలరాయనికిం
గులసతి రత్నాంగి, భోగకుటిలశిరోజా
తిలకము చిత్రాంగియు, నన
నెలజవ్వను లిరువు రంబుజేందునిభాస్యల్. ౬

టీక.— ఆ ఇలరాయనికిన్ = ఆ భూమిపతికి, కులసతి = ఇల్లాలు, రత్నాంగియు; భోగకుటిలశిరోజాతిలకము = భోగపు కాంతలలో మిన్నయైన - చిత్రాంగియు, అనన్ = అను పేరులుగల, ఇరువురు ఎలజవ్వనులు = ఇద్దరు లేత వయసు కాంతలు, అంబుజ = కమలముతోను, ఇందు = చంద్రునితోను, నిభ = సమమయిన, ఆస్యల్ = ముఖములు గలవారు, కలరు.— వారిలో రత్నాంగి అంబుజనిభాస్య యనియు, చిత్రాంగి యిందునిభాస్య యనియు, క్రమముగా అన్వయము. దానిచేత అంబుజమునకు- ఇందునకువలెనే, వారిద్దరికిని పరస్పరము విరోధ మని సూచన.

---

* పూ. టీ.— 'మాళవపతి = మాళవదేశపురాజు. రాజమహేంద్రవిభుఁడు= రాజశ్రేష్ఠుఁడైనరాజు.'

'రాజమహేంద్రవిభుఁడు'- అను సమాసము, 'రాజమహేంద్రుఁడను విభుఁ'- డని సంభావనా పూర్వపద కర్మధారయ మైనను కావలె; లేదా 'రాజమహేంద్రము యొక్క విభుఁడు'- అని, షష్ఠీ తత్పురుష మైనను కావలె; అంతేగాని 'రాజశ్రేష్ఠుఁడైన రాజు' అని విశేషణ పూర్వపద కర్మధారయము కానేరదు. తొలుత 'రాజశ్రేష్ఠు' డనిచెప్పి, వెంటనే అతనినే - మరల 'రాజు' అనుటయెట్లు? రాజనరేంద్రుఁడు రాజమహేంద్రముయొక్క విభుఁడు. అతడు 'రాజమహేంద్రవాసి' (చూ. ౨-౨౩౮)

క. ♦అతనికిఁ శక్తిత్రయ
రీతిం గడుఁ బెంపు గాంచిరి నయార్ణవుఁడున్
నీతిజ్ఞుఁడు మతిమంతుఁడు
†ధీ తిలకం బలరఁగా సుధీతిలకంబుల్. ౭

టీక-అతనికిన్ = ఆరాజునకు, *ధీ తిలకం బలరఁగాన్ -ధీ = బుద్ధి యనెడి తిలకంబు = అలంకారము, అలరఁగాన్ = ఒప్పగా(= బుద్ధియే భూషణముగా కలిగిన), సుధీతిలకంబుల్ = పండితశ్రేష్ఠులు, ('సుధీః కోవిదో బుధః' అమ.) నయార్ణవుఁడు, నీతిజ్ఞుఁడు, మతిమంతుఁడు, (అను పేరులు గల మంత్రులు ముగ్గురు) §శక్తిత్రయరీతిన్ = ప్రభుమంత్రోత్సాహము లను మూఁడుశక్తులవలెను, పెంపు గాంచిరి = ఒప్పిరి.

తిలకము = అలంకారము, అనుటకు.—

"సోఽయ మస్య మకరందనందనో
జీవలోక తిలకః ప్రలీయతే." (మాలతీ- 9-21.)

జీవలోకస్య తిలక ఇవ. తిలకో మండనవిశేషః— (వ్యాఖ్య)

♦ కొన్ని ప్రతులలో లేదు

† శా. పా.—'ధీతిలకంబు లరయన్' (ఇదే పూ. ము. పా.)

* పూ. టీ— 'ధీ తిలకంబులు = బుద్ధికి అలంకారము లయినవారు.'

మానవునికి బుద్ధి యలంకార మగును గాని, బుద్ధికి మానవు డలంకారము కాడు. ('ధీ తిలకం బలర యా సుధీ' మద. తాళ. పా.) 'అలరఁగా' అని నేను సవరించితిని.

§ పూ. టీ.— 'ఇచ్ఛా జ్ఞాన క్రియా శక్తులయొక్క మూఁటివలె'- ఇచ్ఛాది శక్తులు, ఆత్మకు సంబంధించినవిగాని, రాజ్య తంత్రమునకు సంబంధించినవి కావు.

(1) "ఇచ్ఛాశక్తి జ్ఞానశక్తి క్రియాశక్తి స్వరూపిణీ
సర్వాధారా సుప్రతిష్ఠా సదస ద్రూపధారిణీ." -(లలితా. 181.)

(2) సీ. 'ఏ లేమ శశిమౌళి కిచ్ఛా క్రియా జ్ఞాన
శక్తియై కలిగించె సకలజగము.' (కాశీ. 4-150)

రాజ్యతంత్రనిర్వహణమునకు కావలసిన శక్తులు ప్రభుమంత్రోత్సాహములు.—

(1) 'శక్తయ స్తిస్రః ప్రభావోత్సాహ మంత్రజాః' (అమ. క్షత్ర.)

(2) "ప్రియతమాభి రసౌ నృపతి ర్బభౌ
తిసృభిరేవ భువం సహశక్తిభిః." (రఘు. 9–18.)

తిసృభిః ప్రభుమంత్రోత్సాహ శక్తిభి రేవ- (మల్లి.)

— సంతానచింత —

గీ. *ఈక్రమంబున రాజనరేంద్రవిభుఁడు
నీతిరహితంబు గాకుండ, నీతిరహిత
మానటుల, భూమి రామరాజ్యముగ నేలు
చుండి రత్నాంగిఁ గనుఁగొని యొక్కనాఁడు. ౮

టీక.— నీతిరహితంబు = ధర్మశూన్యము, కాకుండఁగ, (= నీతి సహిత మగునట్లును,) ఈతి రహితము = ఈతి బాధలు లేనిది, ఔనటులఁ; (ఈతి బాధ లారు.— (అతివృష్టి, అనావృష్టి, ఎలుకలు, మిడుతలు, చిలుకలు, చేరువరాజు.) రాజనరేంద్రవిభుఁడు, భూమిని, రామరాజ్యముగన్ = శ్రీరాముని రాజ్యముతో సమానముగా, ఏలుచుండి, (రాముడు ప్రజారాధనమే ప్రధానముగా రాజ్యమును

---

(3) "అనూన పుత్రం సమయే శచీసమా,
త్రిసాధనా శక్తి రివార్థ మక్షయమ్." (రఘు. 3-13)

త్రీణి ప్రభావ మంత్రోత్సాహాత్మకాని సాధనా న్యుత్పాదకాని యస్యాస్సా త్రిసాధనా శక్తిః. (మల్లి.)

(4) మాఘకావ్యమున, రాజనీతి.—

"షడ్గుణా శ్శక్తయ స్తిస్ర స్సిద్ధయ శ్చోదయా స్త్రయః
గ్రంథా నధీత్య వ్యాకర్తు మితి దుర్మేధసోప్యలమ్." (2-26)

శక్తయః ప్రభుమంత్రోత్సాహా స్తిస్రః. (మల్లి.)

(5) సీ. "తనదు శక్తిత్రయంబున సమస్త ప్రపం
చంబుల కభివృద్ధి సంభవిల్లఁ,
వెలఁగె, విశ్వేశ్వరుఁడు రాజశేఖరుఁడు."(కాశీ. మాహా. 1-28)

శక్తిత్రయంబునన్ = ఇచ్ఛాజ్ఞాన క్రియలచేత (విశ్వేశ్వరపరమున), ప్రభు మంత్రోత్సాహములచేత- (రాజశేఖరపరమున.)

పాఠాం.—* 'ఇట్లు దొరతన మమరి యా నృపముండు:—......భూమి స్వారాజ్యమునఁ.'

పాలించెను కావున వానిని రాజ్యమున ప్రజలెట్టి కొరతయు లే కుండి రనిప్రతీతి. రాజనరేంద్రుడును తనప్రజ కెట్టి కొరతయును లే కుండునట్లు, రామునితో సమానముగా రాజ్యమును పాలించెనని - భా.)

'నీతి రహిత మానటులపాలించె' ననుట విరోధము. 'ఈతిరహిత మానటుల పాలించె' ననుట తత్పరిహారము.

సీ. సంతానరహితసంసారంబు నాయక
రత్నంబు లేని హారంబుగాదె?
పుమపత్యదూర మా నమితసామ్రాజ్యంబు
ధాత్రిఁ జందురుఁడు లేని రాత్రి గాదె?
ఆత్మజన్యాశిరి క్తముగు వర్తనము *సద
సద్వివేకము లేని చదువుగాదె?
సుకుమారకౌమార్య మా నకళంకజీవనం
బల మరాళము లేని కొలనుగాదె?

శా, పా.—* 'నారిలేని శరాసనంబు గాదె.'

నాయకరత్నములేని హారము, చంద్రుడులేని రాత్రి, మరాళములేని కొలను, అనవయువసలో 'నారిలేని శరాసనము'ను చెప్పుట సరికాదు. హారాదులకు నాయకరత్నాదు లలంకారములు. మరి, శరాసనమునకో నారి ప్రధాన మయిన అవయవము కాని, అలంకారమాత్రము కాదు. నారిలేని శరాసనము,— చూపు లేని కన్ను, నాలుకలేని నోరు, ప్రాణములేని దేహము, అను తరగతిలో చేరదగినదికాని, పైవరుసలో చేరదగినది కాదు ఎందుకిన్నిమాటలు? నారి లేనియెడల శరాసనము పాడుపడవలసినదే. మరి పనికిరాదు.

ఆ. వె "చారుమార్విలేని చాపదండము నోజ
లలితతంత్రిలేని యొళగుఁబోలె
నరనితనయలేని యావాస మంతయుఁ
బాడువాటి యుండఁ బాథివుండు." (భాస్క—అర. 225)

ప్రా. ము. లో, 'సదసత్' పాఠమే యున్నది. ఆపాఠము, తంజ, వ్రాత ప్రతులలోను నున్నది.

గీ. నందనవిహీన మైన సేనావితాన
మరయ శిఖరంబు లేని గోపురము గాదె?
నేత్రపర్వంబు గావించుపుత్త్రుఁ డింక
మనకు నెన్నఁడు గల్గునో వనజగంధి. ౯

టీక:— సంతానరహిత సంసారంబు = మగబిడ్డలేని కాపురము, నాయక రత్నంబులేని= ప్రధానమణిలేనట్టి, హారంబు కాదె? (అవుననుమాట.).— పుమ్ + అపత్యదూరము- ఔ = మగసంతతిలేని, అమితసామ్రాజ్యంబు = గొప్పరాచరికము (సమ్రాట్టు భావము సామ్రాజ్యము = చక్రవర్తిత్వము.) చంద్రుడులేని రాత్రి కాదె?— ఆత్మజవ్యతిరిక్తమగు వర్తనము = కుమారుడులేని మనుగడ, సదసత్ వివేకములేని = మంచి చెడ్డలను గుర్తించు జ్ఞానములేని, చదువుగాదె?— సుకుమార శూన్యము ఔ = మంచికొడుకులేని, అకళంక జీవనంబు = ఎట్టిలోపమును లేని బ్రదుకు, మరాళములేని = హంసలేని, కొలను కాదె?- నందన విహీనమైన= పుత్రుడులేని, సేనావితానము= సేనలగుంపు, శిఖరంబులేని- గోపురము- కాదె?- నేత్రపర్వంబు = కనులపండువు - కావించు పుత్రుఁడు, ఎన్నఁడు కల్గునో?

సంతానములేని సంసారము, నాయకమణిలేని హారమువలెను, చంద్రుడులేని రాత్రివలెను, వివేకములేని చదువువలెను, హంసలేని కొలనువలెను, శోభావిహీనము అని, తాత్పర్యము.

జిలుగుంబల్కులు విన్నఁ, జిన్నిగొనబుంజెయ్వుల్ గనుంగొన్న, నొ
దలమూర్కొన్నను, ముద్దుగొన్నఁ, దనువుం దార్కొన్న, నూహింపనుం
బలుకన్ రానిసుఖంబుఁ జెందునటుగాఁ బంచేంద్రియోత్సాహ మై,
తలిదండ్రు ల్వెలసిల్లఁ గాఁ దనయుఁ డేతన్మాత్రుఁడే యెన్నఁగన్. ౧౦

టీక.— జిలుగుంబల్కులు విన్నన్ = వచ్చియురాని ముద్దుమాటలు వినగా (చెవులకును), చిన్ని గొనబుంజెయ్వుల్ కనుంగొన్నన్ = రమ్యము లయిన చిన్న తనపు చేష్టలను చూడగా (కనులకును) ఔదలన్ మూర్కొన్నను = శిరస్సును మూచూడగా (నాసికకును) ముద్దుగొన్నన్ = ముద్దుపెట్టుకొనగా (జిహ్వకును) తనువున్-తార్కొన్నన్ = అలింగనముచేసికొనగా (త్వగింద్రియమునకును) ఊహింపనున్ = ఇట్టిదని యనుకొనుటకును, పలుకన్ = ఇట్టిదని చెప్పుటకును, రాని= వీలు

పడని, సుఖంబును, చెందునట్లుగా *పంచేంద్రియోల్లాసమై = చెవి మొదలగు నింద్రియముల కైదింటికిని ఆనందము కలిగి, తలిదండ్రుల్ - వెలసిల్లఁగాన్ = సంతోషమున పొంగగా, (=తల్లిదండ్రులకానందమును కలిగించువాడు గనుకనే) తనయుఁడు= (అనబడుచున్నాడు.) అట్టి తనయుఁడు- ఏతన్మాత్రుఁడే= సామాన్యుఁడా, (అనగా అట్టితనయుఁడు కలుగుట గొప్ప భాగ్యముగాని సాధారణవిషయము కాదని భావము.)—

ఉ. చక్కిలిగింత వెట్టినను సారెఁ గికాకిక నవ్వుచున్ బయిం
బక్కఁ బడంగఁ జక్కనికుమారుని మక్కువమీఱ నేడ్పురాఁ
జెక్కిలి గీఁటి యెత్తి యెదఁ జేర్చి ముచ్చట ‖ దీరునట్లుగా,
నక్కట! ముద్దులాడ వలదా ♦కలదా యిటువంటిభాగ్యముల్ . ౧౧

టీక.—ఏడుపు రాన్ చెక్కిలి గీఁటి = ఏడుపు వచ్చునట్లుగా బుగ్గగిల్లి, ఎత్తి = ఎత్తుకొని;— ముద్దులాడవలదా? (పసిబిడ్డల నేడిపించి ముద్దులాడుట కొందరికి ముచ్చట.)—†కలదా? అటువంటి భాగ్యముల్ = (మనకు అటువంటిభాగ్యముకూడా ఉన్నదా! (లేకపోయెనని దుఃఖమును వెలార్చుట.)

క. ఈశ్వరకృప గద యీసక
‡ లైశ్వర్య సుఖములు ప్రాప్తమగుటకుఁ గాశీ
విశ్వపతి మనకు నిపుడొక
శాశ్వతయశుఁడైన సుతుఁ బ్రసాదింపఁడొకో? ౧౨

పూ. టీ.—*‘పంచే...మై = త్వక్ చక్షుః శ్రోత్ర జిహ్వాఘ్రాణములనెడి యైదింద్రియములకును.’

పద్యమున పంచేంద్రియములును, పూ. టీ. కర్తలు గ్రహించిన త్వగాది పదములులేవు. అవరుసను గైకొన్నచో అన్వయము చెడును.

పా. పా.—‖ తీరు [తప్పు] ♦‘కలదా యిటువంటి’ (ఇదే. ప్రా. ము. పా.) ‘కలదాయిటువంటి’ – తంజ. తాళ. పా.

పూ. టీ.—† ‘కలదా = అక్కఱలేదా- భాగ్యముల్ = సుకృతముకూడ.’

‘సుకృతముకూడ అక్కఱలేదా?’ అనిరాజు ప్రశ్నించుటలో అర్థములేదు. ‘అక్కరలే’దని యెవ్వరనిరి?

పా. పా.—‡ ‘సకలైశ్వర్యములెల్ల’

గీ. తాఁ గుమారునిఁ గని ప్రమోదంబు గాంచు
నట్టి సర్వజ్ఞుఁ, డఖిలభక్తాళిఁ బ్రోచు
శంకరుఁడు, మహాదేవుఁ, డాస్వామి నమ్మి
నార మట్లు, మనకోర్కె యీడేఱు టరుదె! ౧౩

టీక.— తాన్ = తాను, ❜కుమారునిన్ = కొడుకును (కుమారస్వామిని), సర్వజ్ఞుఁడు = సకలము నెఱిఁగినవాఁడు (సర్వజ్ఞుఁడు - అను పేరుగలవాఁడు,) శంకరుఁడు = సుఖమును కలిగించువాఁడు (శంకరుఁడు - పేరు) మహాదేవుఁడు = గొప్పవేలుపు (మహాదేవుఁడు - పేరు).

ఈశ్వరుఁడు కుమారుని గని ఆయానందము ననుభవించి యెఱిఁగినవాఁడు కావున మనకును అట్టి యానందమును కలిగించుననియు, సర్వజ్ఞుఁడు కావున మనమనసులోని కోరిక నెఱిఁగి తీర్పఁగలఁడనియు, శంకరుఁడు కావున మనకు తప్పక సుఖమును కలిగించుననియు, మహాదేవుఁడు కావున ఆయనకసాధ్యకార్యము లుండవనియు- అందువలన మనయభీష్టమును తీర్చుట ఆయనకొక పెద్దపని కాదనియు- భావము.

—: ఈశ్వరార్చనము :—

గీ. ఇప్పుడు శైవవ్రతంబు *లేమేమి గలవొ
సలుపఁ దగు వాని, నటులైన సఫల మగును
భక్తజనులకు ముంగొంగుఁబసిఁడి గాఁదె
చూడు మెలనాఁగ యల †చంద్రచూడుఁడరయ. ౧౪

టీక.— ఎలనాఁగ = ఇంతీ, చంద్రచూడుఁడు = శంకరుఁడు, ముంగొంగుపసిఁడి =

❜ పూ. టీ.— 'కుమారునిన్ = కుమారస్వామియైన పుత్త్రుని'
కుమారస్వామియైన పుత్త్రుఁడు? ఇది యర్థములేనిమాట. సర్వజ్ఞశంకరాది శబ్దములకువలెనే కుమారశబ్దమునకును, అర్థము - అర్థాంతరము, వేఱువేఱుగా చెప్పకపోవుట పొరపాటు. మఱియును వారు, 'భక్తాళిఁ బ్రోచు శంకరుఁడు' అనుసమాసములోని 'ప్రోచు' అను క్రియావిశేషణమునకు 'ప్రోచున్ = రక్షించును' అని టీక వ్రాసినారు. సరికాదు. ప్రోచు = రక్షించునట్టి' యని వ్రాయవలెను.

* శా. పా.— 'ఏమేమిగలవు' † 'చంద్రజూటు' (ఇది ప్రా. ము. పా)
'చూడు...చంద్రచూడు' (డరయ) అని, శబ్దాలంకారము; కవి కభిమతము.

ముందరికొంగున కట్టుకొన్న బంగారము. (అక్కఱకు అందునది, అని, భా.)

క. నెలపూదాలుపు మన పూ
జలు మెచ్చునె?యని మఱి విచారింపకు, చీ
కిలిమాకిలిగా* నల్లిన
చెలఁదితెర లూని సంతసించుట లేదే? ౧౫

టీక.— నెల పూ దాలుపు= చంద్రశేఖరుడు. (నెలనే పూవుగా ధరించిన మహానుభావుడు- కావున) మనపూజలు మెచ్చునే, అని విచారింపకుము! చీకిలిమాకిలిగాఁ = కొక్కిరిబిక్కిరిగా (వా. శ. ర.) అల్లిన, చెలఁది తెరల్= సాలెపురుగు బూజుతెరలను, దాచి మెచ్చలేదా?

పూర్వము శ్రీకాళహస్తిలో శివలింగమునకు పైభాగమున నొక సాలెపురుగు భక్తిభావమున చిత్రవిచిత్రముగా బూజు నల్లెననియు, ఆయల్లికలకు మెచ్చి యీశ్వరుడు ముక్తి నిచ్చెననియు పురాణకథ.

క. ఇట పూజింతము నేర్చిన
యటుల గిరీశు నొకయాకు నలముఁ, గొండం
తటిదేవరకును గొండం
తటి పత్తిరి వెట్టువారు ధరణిం గలరే? ౧౬

టీక.—గిరీశుఁ = (కైలాసాధిపతి) ఈశ్వరుని = ('కొండంత దేవరకు కొండంతపత్తిరి'— 'ఆకు-అలము' అనునవి లోకోక్తులు)

'గిరీశ' శబ్ద సారస్యముచేత 'దేవర కొండంతవాడే' యగుటయు, పూజాద్రవ్యములయిన - పత్రపుష్పములు, 'ఆకు అలమే' అగుటయు నిందు చమత్కారము. ఇట్టిదే.—

ఎ. గీ॥ 'అనఘ యెవ్వారలైనఁ గొండంత వాని
కవనిఁ గొండంతపూజ సేయంగఁగలరె?
భక్తి నే నిచ్చు నీ పుష్పపత్రితోయ
మాత్రములు పైకొనుటెగాక గోత్రతిలక.' (వసు- 2_121)

---

* పాఠా.— 'చీగిలి మాఁగిలి' గా (తంజ. తా. పా.)
జీగిలి మాగిలిగా- Anuk, Confusedly (బ్రౌను)

గీ. అని ప్రియోక్తుల శివుఁ గొనియాడి యపుడు
సకలజనములు శివపూజ సలుపకున్న
నాజ్ఞ యని చాటఁ బనిచి, శివాలయములు
ధరణిఁ గట్టించె నూరూరఁ దప్పకుండ. ౧౭

టీక.— ఆజ్ఞ = శిక్ష.

క. రాజశిఖామణిపూజలు
రాజశిఖామణి యొనర్చె *రమ్యదళాళిన్
రాజీవకుముదచంపక
రాజీవకుళాది కుసుమరాసుల వేడ్కన్. ౧౮

టీక.—రాజశిఖామణి = రాజశ్రేష్ఠుఁడయిన ఆ రాజనరేంద్రుఁడు, రాజశిఖామణి పూజలు = (చంద్రుని, శిఖయందు మణిగా ధరించిన) యీశ్వరుని పూజలు, రమ్య = మనోహరములయిన, దళ ఆళిన్ = పత్రముల మొత్తములచేతను, రాజీవ = కమలముల యొక్కయు, కుముద = కలువలయొక్కయు, చంపక = సంపంగెల యొక్కయు, రాజీ = మొత్తములచేతను, వకుళ = పొగడ, ఆది = మొదలయిన, కుసుమ = పూవులయొక్క, రాసులన్ = మొత్తములచేతను, వేడ్కన్ = ప్రీతితో, ఒనర్చెన్ = చేసెను.

క. వివిధఘనదానములు భూ
ధవమణి పరిశుద్ధుఁడై ముదంబున నొసఁగెన్
శివభక్తులు పెద్దలు నగు
నవనీసురవర్యులకు శివార్పణ మనుచున్. ౧౯

టీక.—భూధవమణి = ఆ రాజశ్రేష్ఠుడు, పరిశుద్ధుఁడై = స్నానాదులచేత శుచియై, వివి...ములు= అనేకవిధము లయిన గొప్ప దానములు, (గోదాన భూదాన హిరణ్యదానాదులు)— అవనీ సురవర్యులకున్ = బ్రాహ్మణశ్రేష్ఠులకు, ముదమునన్ = సంతోషముతో, ఒసఁగెను.

---

* 'రమ్యదళాళీ' తంజ. పాఠము.

గీ. అంతఁ గాశీవిభునిపూజ కరుగుదెంచి
పత్నియును దాను నత్యంతభక్తితోడ
♦ధ్యాన మొనరించె నయనహస్తములు మోడ్చి;
దేవ †హరహర హర మహాదేవ యనుచు. ౨౦

టీక.—అంతన్ = అటుపిమ్మట, కాశీవిభుని పూజకున్ = ఈశ్వరారాధనను, అరుగుదెంచి = దేవాలయమునకుపోయి, నయనహస్తములుమోడ్చి = (భక్తిపారవశ్యముచేత-) నయనములను, (నమస్కారముచేయుటకు-) హస్తములను, ముకుళింపజేసి; ధ్యానమొనరించెను.—(దేవ...యనుచున్— స్నానంబొనర్చి- అని అవతలికి అన్వయము.)

సీ. స్నానం బొనర్చి మందాకినీధరునకు
వస్త్రం బొసఁగెఁ గృత్తివాసునకును
రత్నాసనము వెట్టి రజతాద్రి నిలయున
కలఁదె గంధము భసితాంగునకును
సవరించెఁ బుష్పంబు చంద్రశేఖరునకు
నిచ్చె ధూపం బనలేక్షణునకు
నునిచె దీపము *పరంజ్యోతిస్స్వరూపున
కమృతాన్న మిడియె విషాశనునకు

♦శా. పా.— 'స్నానమొనరించి'

పూజచేయుటకు వచ్చిన రాజు, 'దేవాలయములో- ఈశ్వరుని యెదుట భార్యతోఁగూడి స్నానమొనరించె' ననుట అనుచితము. ప్రా. ము. లోను, తాళపత్రులలోనుగూడా 'ధ్యాన' అను పాఠమున్నది.

†పాఠాం.—పురహరశ్రీ.

*శా. పా.— 'పరజ్యోతి': ('పరజ్యోతిః స్వరూపునకున్ = అన్నిటికన్న నధికమయిన జ్యోతిస్సే స్వరూపముగాఁ గలవానికి' అని, పూ. టీ.)

ప్రా. ము. నను, వ్రాత ప్రతులలోను గూడా, 'పరంజ్యోతి' అను పాఠమేయున్నది. ఆరూపము తప్పని కాబోలు 'పరజ్యోతి' అని దిద్దినారు. వారు

గీ. దండ మర్పించె నల జగద్వందితునకు
నమిత ధారాళ నారాళ హర్ష బాష్ప
నిబిడ పులకాంకురాంకిత నేత్ర గాత్రుఁ
డగుచు రాజనరేంద్ర ధరాధివిభుఁడు. ౨౧

టీక.—రాజనరేంద్ర ధరాధివిభుఁడు, అమిత... గాత్రుఁడు.— అమిత = విస్తారమైన, ధారాళ = అడ్డులేక స్రవించుచున్న, నారాళ = (న + అరాళ) కుటిలములు కాని, హర్షబాష్ప = ఆనందాశ్రువుల చేతను, నిబిడ = ఒత్తయిన, పులకాంకుర = పులకల మొలకల చేతను, అంకిత = చిహ్నితములైన, నేత్ర గాత్రుఁడు = నేత్రములును - గాత్రమును కలవాఁడును, (హర్షబాష్పముల చేత అంకితము

కుమారసంభవ టీకలోను, 'పరజ్యోతిని లోపల సాక్షాత్కరించుకొని' (3–58) అనియే వ్రాసినారు.

'పరంజ్యోతి' 'పరంధాముఁడు - అను శబ్దములసాధువులు కావు. అప్రసిద్ధములును కావు. సంస్కృతాంధ్ర కావ్యములయం దెల్లెడలను కనబడుచుండునవే.

(1) "పరంజ్యోతిః పరంధామ పరాకాశః పరాత్పరః." (రామ సహస్రము)

(2) "పరేశీ పారగా పారా, పరంజ్యోతి స్స్వరూపిణీ," (అన్న. సహ.)

(3) "అపరిచ్ఛి న్నావ్యయ, ని
త్య, పరంజ్యోతిర్మయుండ నై" (సీతా. సం. 2-80.)

(4) "స హి దేవః పరంజ్యోతి స్తమఃపారే వ్యవస్థితమ్." (కు. సం. 2–58.)
పరంజ్యోతిః పరమాత్మాహి (మల్లి)

(5) 'దండివెలుగు అనగా పరంజ్యోతి. The great light *ic.* God.' (బ్రౌను.)

(6) "ఆ పరంధాముఁడు గాని, చారుగుణధాముఁడు గాఁడు సమీరనందనా." (సీతా. సం. 1-81.)

పరంజ్యోతి, పరంధాముఁడు, పరంతపుఁడు, పరంపర, పరాత్పరుఁడు, ప్రభృతి శబ్దములను పరజ్యోతి, పరధాముఁడు, పరతపుఁడు, పరపర, పరపరుఁడు, అని దిద్దుట సరి కాదు.

లయిన నేత్రములు కలవాడు, పులకాంకురముల చేత అంకితమయిన గాత్రము కల వాడు - అని క్రమముగా అన్వయము) అగుచు, మందాకినీ ధరునకుఁ = (మూడు లోకములను పవిత్రము చేయగల గంగను తలదాల్చిన వానికి, స్నానంబొనర్చెను= అభిషేకము చేసెను, కృత్తివాసునకుఁ = (గజ) చర్మము వస్త్రముగా గలవానికి, వస్త్రం బొసఁగెఁ; రజతాద్రి నిలయునకుఁ = వెండికొండ యిల్లుగా గలవానికి, రత్నాసనము పెట్టెఁ = రత్నాలపీట వేసెను; భసితాంగునకుఁ = దేహమున- బూడిద పూసుకొను వానికి, గంధము, అలఁదెఁ = పూసెను; చంద్రశేఖరునకుఁ = చందమామ సిగ దండగా గలవానికి, పుష్పంబు, సవరించెఁ = అలంకరించెను; అనల + ఈక్షణు నకుఁ = అగ్ని నేత్రునికి, ధూపంబు నిచ్చెను; పరంజ్యోతిః స్వరూపునకుఁ = సర్వాధిక మయిన తేజస్సే స్వరూపముగా గలవానికి, దీపమును, ఉనిచెఁ = సమర్పించెను; విషాశనునకుఁ = విష (హాలాహల) మును భక్షించినవానికి, అమృ తాన్నమును - ఇడియెఁ = అర్పించెను; జగత్ వందితునకుఁ = లోకముల చేత నమస్కరింప బడువానికి, దండము అర్పించెఁ = నమస్కరించెను.

రాజు తనకుగల భక్తికొలదిని ఈశ్వరునికి అర్చనలు చేసెనేగాని, ఆ మహా దేవున కొయర్చ లేపాటివి, అని భావము.

చర్మమును ధరించువానికి సొగసైన వస్త్రములిచ్చుటయు, బూడిదెబుస్స న్నకు గంధమలదుటయు, మొదలే అగ్నినేత్రుడైనవానికి పొగల ధూపము వేయు టయు, విషమును తిను మోరటువానికి కమ్మని భోజన మిడుటయు తో చనిపని గదా, అని యొక చమత్కారము.

సీ. మంత్రాభిషేక మేమర్యాదఁ జేసెనో
తల కెక్కినవిషంబు దొలఁగ లేదు
గారుడమణిహార మేరీతి నిడెనో
మెడఁ జుట్టుకొన్న పా మెడల లేదు
నుదుట గంధపుబొట్టు వడి యెట్లు పెట్టెనో
నెఱయు మూసికకన్ను దెఱవ లేదు
ధూపవిశేష మేరూపునఁ గూర్చెనో
వెంటాడు భూతముల్ విడువ లేదు

గీ. తెలియ నమృతకరుం డనఁ దేజరిల్లు
నోషధీశకులంబున నుద్భవిల్లి
యెన్నికకు నెక్కు †రాజనరేంద్రవిభుఁడు
పంచశరవైరిపూజ గావించునపుడు. ౯౯

ఈపద్యమున 'నరేంద్ర' శబ్దశ్లేషచేత విషవైద్య భూతవైద్యములు స్ఫురింప జేయబడినవి.

అమృతకరుండు అనఁగా = అమృతమయము లయిన కిరణములు గలవాఁడు—అనగా, తేజరిల్లు = ప్రకాశించుచుట్టి, ఓషధీశు కులంబునఁగా = చంద్రుని వంశమునందు, ('ఓషధీశో నిశాపతిః.' అని) ఉద్భవిల్లి = పుట్టి, ఎన్నికకు నెక్కు, రాజనరేంద్రవిభుఁడు = రాజనరేంద్రు డనురాజు. (అని యర్థము.)

అమృతకరుఁడు అనఁగా = అమృతహస్తు డని లోకులు పొగడగా, తేజరిల్లు= వాసిగాంచిన, ఓషధీశు కులంబునఁగా = మందు మాకుల కధికారియైన =(విషహార ములయిన వేరు - వెల్లంకులు, తెలిసి వాడనేర్చిన) వాని వంశమందు, ఉద్భవిల్లి- ఎన్నికకు నెక్కిన, రాజ - నరేంద్ర - విభుఁడు = ఉత్తమ విషవైద్యులలో మేటి యైనవాడు; ఉత్తమ మాంత్రికు డనియును (అర్థాంతరము.)

'ఓషధు' లనగా మూలికలు.—(ఓషధ్యో జాతిమాత్రే స్యుర జాతౌ సర్వ మౌషధమ్'—అని.)'నరేంద్రుఁడు=మాంత్రికుడు', అనుటకు.—'క్రియే తాస్యాణక నరేంద్రస్య కేనచి దనంతశక్తినా సి ద్ధ్యంతరాయః' (దశ — చరితమ్ ఉత్తర. 7.)

వైద్యులలో 'అమృతహస్తులు'- 'దగ్ధహస్తులు' అని రెండు తరగతులు. 'అమృత హస్తు' డనగా 'చేతివాసి' కలవాడు. అతని చేతిమీదిగా, ఎట్టి సామాన్యౌషధము నిచ్చినను అది యమృతకల్పమై యారోగ్యమునిచ్చు ననియు.— దగ్ధహస్తుని చేయి తగిలిన యెడల ఎట్టి మహౌషధ మైనను నీరసిలి వ్యర్థ మగుననియు లోకమున ప్రతీతి. బ్రౌను ఇట్లు వ్రాసియున్నాడు— "వానిది అమృత హస్తము- వాడు అమృత హస్తము గలవాడు he has a healing hand; వాడికి చెయివాసి కద్దు

† శాస్త్రిగారి ప్రతిలోను, ఇతర ప్రతులలోనుగూడా, 'రాజమహేంద్రవిభుఁడు' అని యున్నది. కాని, రాజునందు 'నరేంద్రత్వము (=విషవైద్యత్వము-మాంత్రికత్వమును) లేనియెడల పద్యమున కవి యమర్చిన అర్థాంతర చమత్కృతి యంతయు నంతరించును. కావున 'నరేంద్ర' అని నేను సవరించినాను.

he has a lucky hand, he is fortunate in his practice"

పంచశరవైరి పూజ = ఈశ్వరారాధనము, కావించునపుడు. (కర్త. రాజనరేంద్రుడు) (a) మంత్రాభిషేకము – మంత్రములతోడి యభిషేకము, ఏమర్యాదన్ = ఏరీతిగా- చేసెనో. (కాని) తల కెక్కిన విషంబు = ఈశ్వరుని తలపై నెలకొనియున్న నీరు (గంగ).— ('జీవనీయం కుశం విషమ్'-అను) తొలఁగలేదు = అట్లేయున్నది.

శివుడు తన తలమీఁది జలమును (=గంగను) తొలగించి రాజర్పించిన అభిషేకజలమును ధరింపలేదని భావము. అర్పింపబడినది శిలావిగ్రహము కావున ఆవిగ్రహముపై చెక్కబడిన గంగ యట్లే యున్న దని భావము.

మంత్రా...చేసెనో = (ఇక్కడకర్త – విషవైద్యుడు) మంత్రించి నీళ్లను ఏరీతిగా చల్లెనో గాని, తల కెక్కిన * విషంబు=తలవరకును వ్యాపించిన విషము, తొలఁగలేదు = దిగలేదు. వైద్యుడు మంత్రించి నీళ్లు చల్లిన వెంటనే, విషము దిగుట లోకమునకలదు.—ప్రకృతమున అట్లు దిగలేదని అర్థాంతరము.

(b) (కర్త - రాజు) గారుడమణి హారము = గరుడపచ్చల పేరు, ఏరీతిగా నిడియెనో = ఏవిధముగా సమర్పించెనో, గాని,— మెడఁజుట్టుకొన్న పాము – శివుడు అలంకారార్థము కంఠమునకు చుట్టుకొనియున్న పాము, ఎడలలేదు = తొలఁగలేదు.

ఈశ్వరుడు రాజు సమర్పించిన గరుడపచ్చల హారమును గ్రహించి అలంకరించు

---

* పూ. టీ. 'విషంబు = కాలకూటము'

కాలకూటమనునది, ఒక విషవిశేషము గాని, విషసాధారణముకాదు – కాలకూట కాకోల హాలాహలాదులు విషవిశేషము లని, అమర కోశమున చెప్పబడియున్నది. తేలు, పాము మొదలగువాని విషమును 'కాలకూట' మనుట తగదు. 'వానికి విషము తల కెక్కిన' దని అనవలసినచోట – 'వానికి కాలకూటము తల కెక్కినది' అనుట తప్పు, కావున, ప్రకృతమున, తల కెక్కిన విషమును- 'కాలకూటముగా' చెప్పుట పొరపాటు. ఈశ్వరుడు కాలకూటమును త్రావెనుగాని, అది యాతని తల కెక్కలేదు. కంఠముననే నిల్చిపోయినది.

సీ. 'కమలించెగాక యంగజ విరోధి శిరోధిఁ,
దల కెక్కఁజాలెనే హాలహాలంబు' వసు-4-29.

కొని, తన భుజగహారమును విసర్జింపలేదని యర్థము. ఆ శిలాప్రతిమకు చెక్కిన పాపసర మట్లేయున్న దని భావము.

గారుడమణిహారము = గరుడపచ్చలహారము, (గారుడ మను మంత్రముచేత మంత్రించిన రత్నాలదండ - అనియును) ఏకరితిగా వేసినాఁడో గాని (కర్త- విష వైద్యుఁడు)—మెడకుపెనవేసికొనియున్న పాము వదలిపోలేదు అని అర్థాం.

గారుడమంత్రము సర్పములకు ప్రాణాంతకము. ఆమంత్రముతో మంత్రించి యిసుక చల్లినయెడల ఆ చోటికి పాములు రా వని జనశ్రుతి. గరుడపచ్చలును విషహారములే.

'విషరోగోపశమనే కర్మ స్వార్థస్వేషు చ
శస్యతే మునిభి స్తస్మా దయం మరకతో మణిః' (గరుడపురాణము)

(c) *నుదుటఁ = నొసటియందు, గంధపుబిందువు = గంధపుచుక్క (బొట్టు) ను, (కర్త - రాజు) అది యెట్లుపెట్టెనో కాని, (నెరయఁ) ‡ మూసిన కన్ను తెఱవలేదు = కన్నెత్తిచూడలేదు.

రాజు, ఈశ్వరుని నొసట గంధపుబొట్టు పెట్టి అలంకరించినాఁడేగాని, అందుకు మెచ్చి యాదేవుఁడు కన్నెత్తిచూడనైనను లేఁడు - అని యర్థము. శిలావిగ్రహము నకు చూపులేదు ఈ వున చూడలేదని, భావము.

---

* పూ. టీ.— 'నుదుటఁ = కంటిఱెప్పమీఁద బొట్టుదిద్దిన కన్నుదెఱ చుట... లోకములో ప్రసిద్ధము'.—

'నుదు' రనగా 'నొసలు' గాని 'కంటిరెప్ప' కాదు; కంటి రెప్పమీఁద బొట్టు పెట్టుట మానవలోకములో ఎక్కడను లేదు. 'ప్రసిద్ధ' మనుట సాహసము.

‡ పూ. టీ.— 'మూసినకన్ను = అనలనేత్రము. [అది ప్రళయకాల మందుతప్ప మఱియెప్పుడును శివుఁడు తెఱవఁడు]—'

ఆమాటనిజమేగాని, ఆ యనలనేత్రమును తెరిపింపవలె నన్న పట్టుదల రాజు కేలకలిగెను! సంతు లే దన్నదుఃఖమున కోరువలేక ఆ యనలమునఁబడి భస్మ మైపోవ నెంచెను కాబోలు!

రాజు పూజించినది శిలావిగ్రహమునన్న విషయమును పూ. టీ. కర్తలు గుర్తింపలేదు.

విషవైద్యుడు మంత్రించి గంధపుబొట్టు పెట్టినను - మూసినకన్ను తెరవ లేదు - (ఇది జాతీయము) ఒళ్ళు తెలియక అట్లే పడియున్నాడని అర్థాంతరము.

భూతము సోకి గాని, సర్పాదుల విషము వ్యాపించి గాని స్మృతి తప్పిన వారికి మంత్రించి నొసట విభూతి పెట్టుటయు, వెంటనే వారు స్మృతివచ్చి కన్ను తెరచి చూచుటయు లోకమున కలదు (ఇక్కడ విభూతికిబదులు గంధము చెప్పబడినది.) ప్రకృతమున నట్లు జరుగలేదన్నమాట.

(d) ధూపవిశేషము = అగరు మొదలగువానితో నంది సువాసనగల ధూపమును, ఏరూపునన్ కూర్చెనో = ఏవిధముగా అర్పించెనో గాని, వెంటాడు భూతముల్ = ఈశ్వరుని వెంట నుండు ప్రమథగణములు, విడువలేదు (ఈశ్వరుడు భూతేశుడు. 'భూతానాం ప్రమథానా మీశః' అని వ్యుత్పత్తి).

ధూపవిశేషములచేత నెంతగా సంతోషపరచినను, ఈశ్వరుడు ప్రమథగణము నవతలికిపంపి, రాజుగారికి ఏకాంత మియ్యలేదని, యర్థము. ఆప్రతిమ చుట్టును అమర్చబడియున్న నందీశ్వర చండీశ్వ రాది ప్రతిమ లట్లే యున్నవని భావము.

వైద్యుడు, ఎన్నిరకముల ధూపములు వేసినను, వెంటబడియున్న, భూతముల్ = పిశాచములు, విడిచి పోనేలేదు - అని అర్థాంతరము.

మొండి పిశాచములకు మసాంబ్రము మొదలగు వస్తువులతో - ధూపములు వేయుటయు, ఆదుర్గంధముకు తట్టుకొనలేక, అని వదలిపోవుటయు లోకమున కలదు. ప్రకృతమున అట్లు జరుగలేదన్నమాట.

నమకము, చమకము, మహాన్యాసము మొదలగు మంత్రములతో నుతించుచు అభిషేకము చేసినను, పచ్చలహారము మొదలగు విలువగల కానుకలు పెట్టినను, గంధము మున్నగువానిచేత నలంకరించినను, అగరు మొదలగు సుగంధద్రవ్యములతో ధూపములువేసినను, ఆదేవునియందు ప్రసన్నతాలక్షణములేవియును చూపట్టలేదు. కారణమేమో? శ్రద్ధాభక్తులలోగాని - మంత్ర తంత్రాదులలో గాని, యేమేని లోపముజరిగెనా? లేదు - లేదు. అర్చింపబడినది శిలావిగ్రహము కావున, ఆదేవునియం దెట్టిమార్పును చూపట్టకుండుట స్వాభావికమే, అని సాము దాయికార్థము.

విషవైద్య భూతవైద్యాదికథనము చమత్కారము.

ఉ. చేరి నృపాలుఁ డర్పణము సేసిన చక్కెర లుప్పతిల్లు పం
¶దేరము లారగించుచు నుతింపఁదొడంగె మహేశుఁ డింపునన్
సారెకుఁ 'గుత్తుకన్ విసము నాలుక బెల్లము వెట్టి యాడుటల్
*మేర లటయ్య సామియని మేలము లాడుచు గౌరి నవ్వఁగన్.

టీక.—కుత్తుకన్ విసము- నాలుకన్ బెల్లము - వెట్టి ఆడుటల్ = మన సులో మరభిప్రాయము నుంచుకొని పైకి తియ్యగా మాట్లాడుట. (ఆడుటల్ = నటించుట - అని, సారస్యము) మేరలటయ్య = న్యాయమటయ్యా, సామి? అని, మేలములాడుచున్ = పరిహాసకములు పలుకుచూ, గౌరి - నవ్వగా, మహే శుఁడు = శివుడు, నృపాలుఁడు - అర్పణచేసిన = అర్పించిన, చక్కెరలు-ఉప్ప తిల్లు = విస్తారముగా చక్కెరవేసిచేసిన, పందేరములు = భక్ష్యాది నివేదనలు. ఆరగించుచున్, ఇంపునన్ = ఆనందముతో, నుతింపఁదొడంగెన్=(ఈతడుమంచి భక్తుడని) రాజును మెచ్చుకొనెను.

'మున్నాలిక బెల్లము - అంగిట విసము' అని లోకోక్తి. కడుపులో కప టముపెట్టుకొని పైకి తియ్యగా మాట్లాడుట - అని దానికి లక్ష్యార్థము. సహజము గనే కుత్తుకను విషముగలిగియున్న శివుని నోటికి బెల్లపు - అప్పచ్చులందిచ్చి, కవి లోకోక్తికి వాచ్యార్థమును గూడా జోడించినాడు.

గౌరి పరిహాసవాక్యమునకు, స్వామీ, సంతానము నియ్యక యింతకాలము మిడికించిన తాము, ఇప్పుడా రాజును ప్రశంసించుట వట్టినటన; మీ నటన 'మున్నాలిక బెల్లము - అంగిట విసము'అను లోకోక్తికి చక్కని తార్కాణముగా నున్నది, అని యెత్తిపొడుపు.

గీ. ఇట్టు లత్యంతభక్తిమై నెపుడు నంగ
రంగవైభవముల సముగ్రంబులైన
యారగింపుల సంతుష్టి నలవరించి
శివుఁ ద్రికాలంబులందుఁ ♦బూజించుచుండె ౨౮

¶ పాఠాం.—'పండేరము......నటింప' (శ. ర.)

* శా. పా.—'మేరలటయ్యె సామికని' ('సామికిన్ = శివునికి, మేరలు అటుఅయ్యెన్ = ఒప్పినదయ్యెను.'—పూ. టీ.)

♦ పాఠాం.—'పూజింపఁదొణఁగె.'

టీక.—అంగరంగ వైభవములన్ = సకలవిధములయిన కైంకర్యములచేతను సమ...గింపులన్ = కొదవలేని నివేదనల చేతను.—త్రికాలంబులందున్ = ఉదయ మధ్యాహ్న సాయం సమయములయందును, పూజించు చుండెను.

అంగ రంగ వైభవములు.— అనగా, 'అంగ = దేహముయొక్కయు, రంగ=ఆలయముయొక్కయు, విభవములు' అని ప్రతి పదార్థము. 'సమస్తభోగములు' అని సంప్రదాయార్థము. బ్రౌణ్యమున ఇట్లున్నది.—

"అంగరంగ వైభవములు Enjoyment of riches or excellencies; pomp, luxury; సమస్తభోగములు. రంగడు అంగరంగ వైభవములతో వేంచేస్తున్నాడు the god was carried in procession with all kinds of homage."

క. 'తిరునాళ్లును దేరులు నన
వరతంబును నంగరంగవైభవములునుం
బరమగును దేవళంబులఁ
బరఁగఁగ నొకకోటికాయు పల్లియ నైనన్' (సుప్ర. విప్ర.1-60)

క. నందన సంతానము మది
యందుం † గోరి భజియింప నాశ్రితపటలీ
నందనసంతానం బగు
నిందుకళాధరుఁడు పార్వతీశ్వరుఁ డంతన్. ౨౫

టీక.— * నందన సంతానమున్ = పుత్రసంతతిని, మఱియందున్ కోరి,

† శా. పా.—'గోరుచు భజింప'.

* పూ. టీ.—'నందన సంతానము = కుమారుల పరంపరను'.

ఇక్కడ 'నందనసంతాన' మనగా నందనరూప సంతానము (=నందనుడే) గాని 'నందనుల యొక్క - సంతానము (=పరంపర) కాదు. రాజు కోరినదియు, రాజశేఖరు డిచ్చినదియు, నొక్క కుమారునే. 'కుమారుల పరంపరను' కాదు. పుత్రసంతానము, పుత్రికాసంతానము, అను వ్యవహారము ప్రసిద్ధము.—

సీ. 'కనిపొంచి గొడ్డుపోఁగంగ రత్నమువంటి
పుత్త్రసంతానంబు పుట్టెననఁగ
భువనవనంబు లోకబాంధవుఁడు మించె'. [రామా-2-106.]

భజియింపఁగ = సేవింపఁగా, ✦ ఆశ్రి...ంబు — ఆశ్రిత = భక్తులయొక్క, పటలీ= సమూహమును, నందన = ఆనందింపజేయుట యందు, సంతానము = కల్పవృక్షమయిన, (అనఁగా, కల్పవృక్షమువలె కోరిన కోరికలెల్లను తీర్చి ఆనందమును కూర్చువాఁడయిన-) ఇందుకళాధరుఁడు; పార్వతీశ్వరుఁడు.

సీ. వరదానసంపద వామోత్తమాంగముల్
      శైలజాగంగల సాక్షి దెలుపఁ,
గోపప్రసాదైకగుణరూక్షిఁ జూపులు
      చందమామల్లుని సాక్షి దెలుప,
ఖలశిక్ష సాధురక్షణమునఁ గటియుఁ గేల్
      శార్దూలమృగముల సాక్షి దెలుప,
ననుపమాజ్ఞాసిద్ధిఁ † బునుకగంగాళంబు
      ♦ సరసీరుహాసను సాక్షి దెలుప,

✦ పూ. టీ.— 'ఆశ్రి...ంబు = భక్తులయొక్క సమూహమునకు నందనవనమందున్నట్టి కల్పవృక్షము'.

కల్పవృక్షము నందనవనమునందే గాని మరొకచోట నుండునది కాదు. కావున 'నందనవనమునందున్నట్టి కల్పవృక్ష'మని కవియాశయము.

† శా. పా.— 'పునుక గంకాళంబు' ('పునుక కంకాళము(ల్ ?) = కపాలమను పాత్రము' అని, పూ. టీ.)

'కంకాళము' అనఁగా అస్థిపంజరముగాని 'పాత్రము' కాదు. 'పునుక గంగాళంబు' అని సరియైన పాఠము, పూ. ము. న నున్నది.

♦ శా. పా — 'సరసీరుహాక్షుల' ('సరసీరుహాసనుఁడు = బ్రహ్మను'- పూ. టీ.)

'సరసీరుహాక్షుల' అనునది అచ్చుపొరపాటు. తప్పయినను శ్రీ శాస్త్రిగారి ముద్రణమున నున్నందున అనుమానింపక వావిళ్ళవారును 'సరసీరుహాక్షుల' అనియే ముద్రించినారు.

గీ. బంధురాష్టవిభూతులు పరిఢవిల్లఁ
దనరు రాజశిఖామణిశ్వరుఁబు వెలయఁ
బ్రమదమున మందహాసయానములతోడ
వచ్చి ధరణీతలేంద్రుని స్వప్నమునను. ౭౮

ఈపద్యమున 'రాజశిఖామణి' శబ్దశ్లేషచేత, ఈశ్వరునియందు- 'రాజశ్రేష్ఠత్వము' ఆరోపింపబడినది.

టీక. (1) **వామోత్తమాంగముల్.**– వామాంగము = (ఈశ్వరుని) శరీరములోని యెడమభాగము, ఉత్తమాంగము = శిరస్సు, వరదాన సంపదన్ = వరరూపమయిన త్యాగసమృద్ధియందు - (శ్రేష్ఠమయిన త్యాగసమృద్ధియందు, అని అర్థాంతరము.) శైలజాగంగలన్ = పార్వతిని - గంగను, సాక్షిదెలుపన్ = దృష్టాంతముగా తెలియజేయుచుండగా.–('సాక్షి – Proof, evedence' బ్రౌను.–క. 'తప్పితివోయిచ్చెదనని, చెప్పితివో కపటసాక్షి'–భాగ. 1–355.)

ఈతడు గొప్ప త్యాగి. కోరువారలకు తన శరీరము నైనను దానముచేయువాడు - అందులకీ పార్వతీగంగలే సాక్షులు అని, తన (శరీర) వామభాగమున్ను శిరమున్ను తెలియజేయుచుండగా, అని తాత్పర్యము.

ఈశ్వరుని వామార్ధమున పార్వతియు శిరమున గంగయు నుండుట సువిదితము. (వామోత్తమాంగప్రదానముచేత ఇందు దానసమృద్ధి చెప్పబడినది.)

(2) చూపులు, కోప...రూఢిన్ = నిగ్రహముచేతను - అనుగ్రహముచేతను - ప్రసిద్ధమయిన - స్వభావ నిశ్చయమునందు, చందమామ అల్లునిన్ = [చంద్రునికి మేనల్లుడైన] మన్మథుని - సాక్షి తెలుపన్.

ఈతడు కోపించినయెడల నాశనముచేయుటకును, కరుణించినయెడల బ్రతికించుటకును, చాలిన గొప్పప్రభావముకలవాడు; - అందుకు మన్మథుడేసాక్షి - అని చూపులు తెలియజేయుచుండగా, అని - తా.

ఈశ్వరుడు కోపించి మన్మథుని వేడికంటజూచి భస్మముకావించెననియు - (రతివిలాపముచేత) కరుణించి, మరల బ్రతికించెననియు - పురాణము. (ఇందు, చంపి మరల బ్రతికించుటద్వారా - కోపప్రసాదములు చెప్పబడినవి.)

(3) కటియందున్ = మొలయందు, కేల్ – చేయియందు, ఖలశిక్షన్ = దుష్టశిక్షణమునందును, సాధురక్షణమునన్ = శిష్టరక్షణమునందును, శార్దూల

మృగములన్ = పెద్దపులిని - జింకను, (క్రమముగా) సాక్షి దెలుపన్.

ఈతఁడు దుర్మార్గులను శిక్షించువాఁడు; సన్మార్గులను రక్షించువాఁడు. అందుకు పెద్దపులి జింకపిల్లయే సాక్షులు అని, కటియును హస్తమును తెలుపు చుండఁగా అని, తా.

ఈశ్వరుఁడు పులితోలు కట్టుకొనువాఁ డనియు - లేడిని చేతఁబట్టుకొనువాఁ డనియు- పురాణము. [ఇందు, పులినిఁ జంపుట జింకను మన్నించుటద్వారా, ఖలశిక్షణ సాధు రక్షణములు చెప్పఁబడినవి.)

(4) పునుకగంగాళంబు = పెద్ద గంగాళమువలె చేతనున్న తలపుఱ్ఱె, అను... సిద్ధిన్ = సాటిలేని దండనశక్తియందు, సరసీరుహాసనున్ = బ్రహ్మను, సాక్షి దెలుపన్.

ఈతఁడు, నిరుపమానమయిన ఆజ్ఞాసిద్ధికలవాఁడు. అందుకు బ్రహ్మదేవుఁడే సాక్షి, అని చేతనున్న తలపుఱ్ఱె తెలుపుచుండఁగా - అని, తా.

పూర్వము బ్రహ్మకు అయిదుతలలుండేననియు, ఒకప్పుడు శివుఁడు కోపించి, యొక తల నెగురఁగొట్టెననియు, ఆ తలపుఱ్ఱెనే చేతఁబాల్చి శివుఁడు చరించుచుండు ననియు, పురాణగాథ. (బ్రహ్మదేవుని తలతీసె ననుటద్వారా యిందు ఆజ్ఞా సిద్ధి చెప్పఁబడినది.)

బంధుర = విస్తారమయిన, అష్టవిభూతులు = అణిమాద్యష్టసిద్ధులు (- అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశత్వము, వశిత్వము) పరిఢవిల్లన్ = అతిశయింపఁగా - (అని, యర్థము)

అష్టవిభూతులు = (గృహము, శయ్య, వస్త్రము, ఆభరణము, స్త్రీ, పుష్పము, గంధము, తాంబూలము - అను) † అష్టభోగములు, పరిఢవిల్లన్, (అని అర్థం.)

తనదు, ♦ రాజశిఖామణిత్వంబు = చంద్రశేఖరత్వము = ఈశ్వరత్వము, (రాజశ్రేష్ఠత్వము, అని అర్థం) వెలయన్ = ప్రకటముకాఁగా, ప్రమదమునన్ =

---

† "దాసో భృత్య స్సుతో బంధు ర్వస్తు వాహన మేవచ
ధనధాన్య సమృద్ధి శ్చా ప్యష్టభోగాః ప్రకీర్తితాః" —అని కొందరు.

♦ పాఠాం.—'రాజశిరోమణిత్వంబు'

సంతోషముతో, †మంద - హాసయానములతోడన్ = చిఱునవ్వుతో - మెల్లని నడకతో, (మందహాస మందగమనములు మహాపురుషలక్షణములు) *ధరణీతలేంద్రుని = భూపతియైన రాజనరేంద్రునియొక్క, స్వప్నమునను వచ్చి = కలలోఁ గనబడి.

దానసంపద, కోపప్రసాదములు, ఖలశిక్షణ సాధురక్షణములు, ఆజ్ఞాసిద్ధి, అష్టభోగములు, అనునవి రాజశ్రేష్ఠ (=సార్వభౌమ) లక్షణములు. ఆలక్షణము లమరి యున్నవి కావుననే, 'రాజశిఖామణి' (=చంద్రశేఖరుఁడు) రాజశ్రేష్ఠుఁడును, అయ్యున్నాఁడని చమత్కారము.

దానసంపదాదు లుత్తమరాజ లక్షణము లగుటను. —

సీ. "మీఁజేసి రాజు బర్హి నడంప, లోనైన
  నభినవస్థితిఁ జెంప, నతఁడె నేర్పుఁ
దేరిమాంచినఁ జిత్రవృత్తిఁ జూపి, జనాళి
  కక్షిసాఫల్య మీఁ, నతఁడె నేర్పు
సింఘులింకఁ బ్రతాపశిఖిఁ బూన, విశ్రాంతి
  తాంబుల నవి నింప, నతఁడె నేర్పు
సమిదున్ముఖుని తేజము మలంపఁ, బాదంబు
  లంటిన వెలయింప నతఁడె నేర్పు" (వసు. 1.118)

---

† శా. సా.–'మందహాసాననములతోడ' ('చిఱునవ్వుగల, ఈశానాది ముఖములతో.'— అని, పూ. టీ.)

ఈశానాదిముఖములు, ఈశ్వరునికే గాని. ఇందులోని రాజశ్రేష్ఠునియెడ చెల్లవు (పూ. టీ. లో అర్థాంతర ప్రస్తావనమే లేదు.) 'మంద హాస యానముల తోడ' అను పాఠము పూ. ము. నను, వ్రాతప్రతులలోను నున్నది.

* పూ. టీ.—'ధరణీతలేంద్రుని = భూలోక దేవేంద్రుని యొక్క అనఁగా రాజరాజనరేంద్రుని యొక్క.)'

అర్థించిన యాతఁడు (రాజనరేంద్రుఁడు) సామాన్యరాజనియు. సాక్షాత్కరించిన యతఁడు 'రాజశిఖామణి' (=రాజాధిరాజు) అనియు, పద్యమున సాగస్యము. కావున, అర్థియైన 'రాజనరేంద్రు'ని భూలోకదేవేంద్రునిగా చెప్పుట ఉచితము కాదు.

ఉ. "కోపము చూపినం బగఱకుం దలచూపఁగరాదు, సుప్రసా
దోపగతిం గనుంగొనిన నొందుసిరుల్ శరణార్థికోటికిన్,
గోపమునుం బ్రసాదము నకుంఠితముల్ నృపు లీడువత్తురే
పాపన్నపాలచంద్రు నకుఁ బాపవిదూరునికిం గళాద్యుతిన్"

—రామా. 1–102

ఈశ్వరునియందు 'రాజశేఖర' త్వమును జెప్పుట కవులకు పరిపాటి:—

(1) సీ. "తన యాజ్ఞ జంగమస్థావర జంతు సం
తాన మెన్నఁడు జవదాట వెఱవఁ
దన తేజమున నర్బుద న్యర్బు దోమర్బ
ధార్క చంద్రములైన నడఁగిపోవఁ
దనదు శక్తిత్రయంబున సమస్త ప్రపం
చంబుల కభివృద్ధి సంభవిల్లఁ
దన మహాప్రకృతి పెద్దల చిత్తవృత్తికి
నగణితాశ్చర్యంబు నావహింపఁ
జెలఁగె విశ్వేశ్వరుఁడు, రాజశేఖరుఁడు." (కాశీ. ఖా-1-28.)

(2) సీ. "మును దిస్సమొలసామియును రాజశేఖర
త్వము దాల్చె నీతనివంకఁ గాదె,
యనఁగ జాబిల్లి ప్రాకె నయ్యభ్రవీథి" (మల్ల. విప్ర. 3–35.)

— వరప్రదానము —

గీ. ధారుణీనాథ, విను మేను దావకీన
సదమ లాత్యంతభక్తికి సంతసిలితి,
నీవు చేసినపూజ వర్ణింపఁ దరమె?
♦యిదిగో యిట్టె ఫలించు నీ యీప్సితంబు. ౨౭

♦ శా. పా.— 'యిదిగో నిపుడె' ('యిదిగో యిట్టె' ప్రా. ము; తంజ. తా. పా.) 'నీకు సంతానము త్వరలోనే కలుగగల' దనుట యుచితముగాని — 'ఇప్పుడే' కలుగుననుట యుచితము కాదు; కావున 'ఇపుడె' అను పాఠము సరికాదు. 'ఇదిగో' ద్రుతప్రకృతికము కా దని భాషావిదుల సిద్ధాంతము.

టీక.— తావకీన = నీ, సద... క్తికిన్ = మంచి - నిర్మలమైన విశేష భక్తికి, సంతసిల్లితిన్, నీ, ఈప్సితంబు = కోరిక, ఇదిగో- ఇట్టె ఫలించున్ = త్వరలోనే సిద్ధించును.

'ఇదిగో - యిట్టె, (జాతీయము) ఇట్టె= శీఘ్రముగా; అశ్రమముగా. (శ. ర. లోలేదు.) "ఇట్టె - Thus, at once - 'గట్టిగా నినుబట్టికడఁగి మాయింటికి, కిట్టె కొంపోయెద మిది కల్లగాదు'' (నల . 5 - 778)"— బ్రౌణ్య.

బ్ర॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. —

"అదిగొమ్మనుచుఁ జల్ల నందంద నెగయు"—(పుట . 109.) అదిగొమ్మనుము = అదిగో + అనుము, అదిగో, ఇదిగో, వీఁడుగో, వాఁడుగో అను రూపములుగలవు. 'కొనుము' కు- కొమ్ము, కో, అను రూపములుగలవు. అదిగొనుము = దానిని గ్రహింపుము, చూడుము అని యర్థము. 'కొనుము' రూపాంతరము 'కో' అనుటచే నా పదము కళ గాని ద్రుతాంతము గాదు.

"అది,గో కానంబడియెఁ దెల్లగొల్లెన భంగిన్"

అని వరాహపురాణమునఁ (ప్రాసమున) గలదు. పింగళిసూరన దానిని ద్రుతాంతముగాఁ బ్రయోగించుట చింత్యము — 'మనము మ్రొచ్చిలి చొచ్చిన మత్తి కాఁడు, వీఁడుగొమ్మని'— ఉత్తర హరివంశము"

బసవపురాణము పీఠిక (పుట 115)

శ్రీ తిరుపతి వేంకటేశ్వరకవులు —

"అదిగో, అదుగో, అడుగో..."— ఇత్యాదులు దేశ్యములు కళలు ప్రతిపదోక్తావ్యయములు. ఈ యంశమునకు అహోబల 496 పుటయు, సంగ్రహవ్యా. 89 పుటయుఁ జూడుఁడు.

ద్రుత ప్రకృతికములు గానిచోఁ గళాపూర్ణోదయ ప్రయోగము కుదురదని యొకవాదము రావచ్చును. అది ద్రుతోపజీవిత్వము వలనఁ గుదురును. ఈ యంశమునకు అహోబల. 358 పుట చూడఁదగును.

శ్రుతిరంజకతం బట్టి ద్రుతముచేయును. లేనిచో మానును. ఇది సంగ్రహముగా వ్రాసిన ప్రత్యుత్తరము. ఈ రహస్యము నెఱుంగనివారు దీనిని ద్రుతాంతమని భ్రమపడుదురు. అయినచో, 'మిక్కిలి' 'అప్పుడు' లోనైనవికూడ వానికి ద్రుతాంతములే కావలసివచ్చును.— ఈ ద్రుతోపజీవిత్వముకూడ దీనికి హ్రస్వరూపస్థితిలో లేదు.— (షష్టిపూర్తి సంపుటము. 7. పాశుపతము పుట. 89)

"ఏదియును జూడ కీ జగద్ధితచరిత్రుఁ
డిట్టెచని బాలభానుని బట్టె నపుడు"

—(సూ. ని.) ఉ. రా. 5-100

ఇట్టె వస్తాడు, ఇట్టెపోతాడు, ఎక్కడినుంచో ఇట్టెవచ్చాడు, అని యిట్లు నేటివ్యవహారమున, 'ఇట్టె' భూతార్థముననే వినబడుచున్నది.

క. రత్నాంగి కుదయ మగా నొక
రత్నమువంటితనయుండు రమణీయకళా
నూత్నహరిణాంకుఁ డాసుత
రత్నము *పేరిడుము నాకు రాజనరేంద్రా. ౨౮

టీక.—రమ...కుఁడు.—రమణీయ = మనోహరమయిన, కళా = కాంతి చేత, ♦నూత్నహరిణాంకుఁడు = క్రొత్తచంద్రుఁడు (అనదగినవాఁడు), రత్నమువంటి

---

* శా. పా.—'రత్నమునిడు నాదు పేరు' ('అసుతరత్నమున = అపుత్ర శ్రేష్ఠునికి'—పూ. టీ.)

రత్నమును నా పేరిడుము – అనుట సరికాదు. పేరిడుట రత్నమునకుగాని రత్నమును కాదు. 'రత్నమున' అను ద్వితీయాంతరూపమునకు, 'రత్నమునకు = పుత్రశ్రేష్ఠునికి అను నర్థము సిద్ధింపదు. గావున 'నాదు పేరిడుము' అనదలచినచో 'రత్నమునకిడు నాదు పేరు' అనవలెను. అట్టి పాఠము వారికి లభించినట్లు లేదు. పూ. ము. నను, తంజ. వ్రాతప్రతులలో కొన్నింటను, 'రత్నము పేరిడుమునాకు – (నాకు)' అను పాఠమున్నది. 'పేరిడుట' యనగా అంకితముచేయుట. ఈయర్థము ననే కవి, విజయ (1-39) లో 'బిడ్డలనెందఱఁ బేరు పెట్టినను, దీరునె యీ ఋణంబు' అని యున్నాడు. ఇట్లే, పరమయోగి విలాసకర్తయు,—

సీ. 'చరితంబునకు సంతసమునొంది బిడ్డను
బేరు పెట్టక తీఱ దీ ఋణమని'—(5-46.)

'పేరు పెట్టు' అను క్రియను వాడియున్నాడు. మరియు నీ 'సారంగ'లోనే ౩౧ పద్యమున, 'తనకుఁ బేరిడుము' అని మరియొకమారును ప్రయుక్తమైయున్నది. కావున 'పేరిడుమునాకు' అనుపాఠమే సాధువు.

♦ పూ. టీ.—'క్రొత్తయైన చంద్రుఁడు – ఉదయించును.'

రత్నాంగికి కేవలము చంద్రుడే యుదయించునని చెప్పుట సరసము కాదు.

తనయుండు, ఉదయమగును = కలుగును. (చంద్రుఁ డుదయమగుటచేత సముద్రము పొంగునని సార స్యము.) ఆసుతరత్నము = ఉత్తముఁడైన ఆకుమారుని, నాకుఁ - పేరిడుము = నాచే అంకితముచేయుము. (వానికి నా పేరుపెట్టుము, అని - భా.)

క. అని యేఁగెఁ; నంతలో ది
గన మేల్కని విభుఁడు 'హా సుహృద్దేవ' యటం
చును మేను * గగుర్పొడువఁగ
ననుమోదాశ్చర్య మగ్నుఁడై ‖ యున్నంతన్. ౨౯

టీక.— మేను = శరీరము, గగుర్పొడువఁగన్ = (ఆనందముచేత) పులకింపగా, అనుమోద = సంతోషముసందును, ఆశ్చర్య = అచ్చెరువునందును, మగ్నుఁడు = మునిగినవాఁడు, (మిక్కిలి యానందమును - ఆశ్చర్యమును పొందినవాఁడు) ఐయున్నంతన్ = అయియుండగా.

ఉ. బల్లునఁ దెల్లవాఱిన నృపాలుఁడు మంత్రులఁ బిల్వఁ బంచి, యు
త్ఫుల్లముఖారవిందుఁ డయి, తొట్టిన వేడుక చే మనంబు రం
జిల్లఁగ, రేయి గన్నకలఁ జెప్పె ‡ నదంతయు నాను పూర్వగా;
సల్లలితాంతరంగు లయి సామి, 'హసా' దని వార లూఁకొనన్.

టీక.— (మంత్రులు) సల్లలితాంతరంగు లయి = ప్రసన్నహృదయులై, సామి = ప్రభూ, ♦హసాదు - అని = మేలు మేలని, ఊఁకొనన్ = ఊఁకొట్టుచూ వినగా, నృపాలుఁడు, ఉత్ఫు...డయి = వికసించిన ముఖ (కమల)ము కలవాఁడై (ముఖము అరవిందము కావున నే ఉదయవేళ వికసించిన దని సారస్యము)

---

* శా. పా.— 'గగుర్పొడవఁగ'

ప్రా. ము. లో 'పొడవఁగ' అని, యున్నది. దానినిబట్టి శాస్త్రిగారును, వారిని నమ్మి 'వావిళ్ల' వారును 'పొడవఁగ' అనియే ముద్రించినారు. ప్రమాదము. ధాతువు 'గగుర్పొడుచు' గాని 'గగుర్పొడచు' కాదు.

‖ శా. పా 'దయ్యెనటంతన్'

‡ శా. పా.— 'నదెంతయు' ('కలజెప్పనదెంతయు' పూ. ము. పా.) చెప్పెనదంతయు, అని నా సవరణ.

♦ పూ. టీ.— 'హసాదు = మహాప్రసాదము.'

* తొట్టిన వేడుకచేన్ = నిండారిన సంతోషముచేత, మనంబు రంజిల్లఁగన్ = మనసు ఆనందమున పొంగగా, రేయి గన్న కలను. ఆనుపూర్విగాన్ = మొదటి నుండి తుదివరకును - క్రమముగా, అవంతయున్ = ఆ వృత్తాంతమంతయును చెప్పెను.

ఉ. చెప్పిన సంతసిల్లి, నృపశేఖర, రత్నమువంటి నందనుం
గొప్పలకుప్పగల్గుఁ, † దనకున్నతిఁ బేరిడుమంచు వేడ్కతో
నప్పరమేశ్వరుండె యిటు లానతి యిచ్చిన నెంతభాగ్య మ
ప్పప్ప! భవత్ప్రభావ ‡ విభవాఢ్యత యే మని సన్నుతింపఁగన్.

'మహాప్రసాద' మనుమాట ఆజ్ఞాంగీకారమున విధేయతాసూచకముగా వాడదగినది. ఇక్కడ 'ఆజ్ఞ' లేదు, 'అంగీకారమును' లేదు. రాజుగారి భాగ్యవిశేషమును ప్రశంసించుట ప్రకృతము. కావున. హసాదు = మేలు; బళి, అనుట యుచితము.

* పూ. టీ.—'తొట్టిన = పొందినట్టి - వేడుకచే.'

'తొట్టిన వేడుక' యనగా నిండారిన - అతిశయించిన వేడుకగాని, 'పొందినట్టి వేడుక' కాదు. —"పెట్టని కోట నీకు హరి, భీముఁడు నర్జునుఁడున్ రణంబునన్, దొట్టినమంటలు."— భా. ఉద్యో. 1-297.

† శా. పా.— 'తనమున్నతిఁ బేరిడుమంచు' ('తనది = తన సంబంధమైనట్టి, పేరు = నామము, ఉన్నతిన్ = గొప్పగా, ఇడుము = ఉంపుము' పూ. టీ.)

'తనపేరు' అనుటకు, 'తనది పేరు' అనుట తెనుగు సంప్రదాయము కాదు. 'నాదియిప్పు; మాదియక్క' ఇత్యాది వ్యవహారము తెనుగు సంఘమున వినబడదు. 'తనది' విశేష్యముగాని, విశేషణము కాదు. కావున, 'తన సంబంధమైనట్టి' అను టీక సరికాదు.— 'తన పేరు గొప్పగా పెట్టుము' - అని రచింపలేక, కవి - 'తనది గొప్పగా పేరుపెట్టుము' అని డొంకతిరుగుడు తప్పు వ్రాత వ్రాసెననుట విశ్వాస్యము కాదు.

పూ. ము. నను, తంజ. వ్రాత ప్రతులలోను, 'తనకున్నతి' అను పాఠమున్నది. కావున 'తనదున్న' పాఠముకంటెను 'తనకున్న' పాఠమే మేల్తరమని, దానినే కైకొన్నాను.— 'పేరిడు' అను క్రియనుగూర్చి ౨౮ వ పద్యము కడచూచునది.

‡ పాఠాం.—'ప్రతాప మహిమాఢ్యత.'

టీక.—నృపశేఖర,...నందనుండు, ఒప్పులకుప్ప = సద్గుణములపోగు, కల్గెన్ = నీకుపయించును, వానికి, ఉన్నతిన్ = గొప్పగా, తనపుఁబేరు పేరిడుము = నా పేరు పెట్టుము, అంచున్ = అని, అప్పరమేశ్వరుండె, ఆనతియిచ్చినన్ = ఆజ్ఞాపించితే, అది - ఎంతభాగ్యము! (గొప్పభాగ్యమని భా.) అప్పప్ప = ఔరౌరా, భవత్ప్రభావ విభవాఢ్యతన్ = నీ ప్రభావముయొక్కయు - ఐశ్వర్యముయొక్కయు - సమృద్ధిని, ఏమని సన్నుతింపఁగన్ = ఏమని కొనియాడవచ్చును? (కొనియాడ శక్యముకాదని, భా.)

క. అనుచుఁ జెలరేఁగి మంత్రులుఁ
గొనియాడుచు నుండి; రంతఁ గొన్నిదినంబుల్
జనఁ, గనకాచలకార్ముక
వినుతైకకృపాకటాక్ష వీక్షణమహిమన్. ౩౨

టీక.—కనకాచల కార్ముక = బంగారుకొండ విల్లుగాగలవాఁడైన పరమేశ్వరునియొక్క, వినుత = (లోకముచే) కొనియాడఁబడినట్టియు, ఏక = ప్రసిద్ధమైనట్టియు, కృపా = దయతోఁగూడుకొన్న, కటాక్షవీక్షణ = చూపుయొక్క మహిమన్ = ప్రభావముచేత.

క. నెల మసలెన్ రత్నాంగికి,
బలిసెఁ జిట్టుములు నరుచి బడలిక *యూర్పుల్,
తెలు పెక్కెఁ దళుకుఁజెక్కులు,
నలఁతికవును గొప్ప యయ్యె, నా రేర్పడియెన్. 33

టీక—రత్నాంగికిన్, నెలమసలెన్ = నెలతప్పెను (=గర్భమాయెను) చిట్టుములు = వేవిళ్ళ సంబంధమయిన ఓకిలింతలు అరుచి = నోటికి వస్తువును రుచింపకపోవుట, బడలిక = అలసట, ఊర్పుల్ = ఉచ్ఛ్వాస నిశ్వాసములు, బలిసెన్ = మెండయ్యెను. అలఁతి కవును = సన్నని నడుము, గొప్పయయ్యెను, ఆరు = నూగారు, ఏర్పడెను.

'నెలమసలు' — ఇదియొక జాతీయము (శ. ర. లోనేను) "దానికి నెలమసలినది a month has passed with her. i.e. she has been a month pregnant." (బ్రౌను)

---

*శా. పా.— 'లూర్పుల్'

శా. లేవే, భోజన మేటి కొల్ల? ఈవిటు లేలే మేన బల్సొమ్ము లే
వేవిం బూనవు? వెల్లఁబారె మొగ మేమీ రాజుతో నల్గి నా
వో? వామాక్షిరో† తెల్పవే యనుచు గర్భోక్తుల్ చెలుల్ పల్కఁగా
వేవిళ్లం బొరలెన్ లతాంగి, పతికిన్ వేడ్కల్ కొనల్ సాగఁగన్.

టీక.—వామాక్షిరో = (అందమయిన కన్నులుగల) ఓ రత్నాంగీ, లేవే, భోజన మేటి కొల్లవు? ఈవు = నీవు, ఇటులు, బల్సొమ్ములు = గొప్ప గొప్ప ఆభరణములు, ఏవిన్ = ఏవికూడా. ఏలే పూనవు = ఎందుకే ధరింపవు? మొగము, వెల్లఁబారెన్ = తెల్లఁబాఱినది, ఏమీ రాజుతో అల్గినావో? తెల్పవే, అనుచున్, చెలుల్ = చెలికత్తెలు, గర్భోక్తుల్ = గర్భితములైన = అర్థాంతరము గర్భమునగల మాటలను (గర్భసంబంధ మయిన మాటలను, అని అర్థం,) పల్కఁగా, పతికిన్, వేడ్కల్ = సంతోషము, కొనల్ సాగఁగన్ = బహుముఖముల విస్తరిల్లగా, లతాంగి = ఆ రత్నాంగి, వేవిళ్ళన్ = వేవిళ్ళతో, పొరలెన్ = ప్రవర్తిల్లెను.

భోజన మొల్లకపోవుటయు, సొమ్ములను ధరింపకపోవుటయు, మొగము తెల్లబారుటయు, వేవిళ్లుగల వెలదికిని, పతితో అలిగిన పడతికిని సమానధర్మములు. వేవిళ్లతో నున్న సంగతి యెఱుఁగనట్లు, రత్నాంగి చెలికత్తెలు మిక్కిలి చమత్కారముగా ఏమమ్మా రాజుతో అలిగినావా? భోజనాదుల నొల్లవేమి? యని లాలించినారు. ఆ లాలనముచేతనే ఓహో, 'వేవిళ్లా' యని పరిహసించుట వ్యంగ్యము.

గర్భవతులు సొమ్ముల నెక్కువగా ధరింపరనుటకు.—

"శరీర సాదా దసమగ్రభూషణా,
ముఖేన సా లక్ష్యత లోధ్రపాండునా

---

†శా. పా.—'యంచు, నర్మరసగర్భోక్తుల్' ('పరిహాసముతోఁగూడు కొన్నమాటలను (అర్థాంతరమును బోధించువాక్యములను.)'—అని, పూ. టీ.)

'నర్మరసగర్భోక్తుల్' అను పాఠమున 'నర్మరసము గర్భమునగల ఉక్తులు' అన్నయర్థమేగాని 'గర్భసంబంధమయిన ఉక్తులు' అను చమత్కారము సిద్ధింపదు. 'తెల్పవేయనుచు - గర్భోక్తుల్' అనియే, పూ. ము. పా. ఆపాఠము, తంజ. తా. ప్రతులలోనునున్నది

'గర్భోక్తులు'.— 'గర్భకలమంబుల' వంటి సమాసము. "గర్భకలమంబులు కావె లతాంగి జంఘికల్" (వసు - 2-74.)

తను ప్రకాశేన విచేయతారకా,
ప్రభాతకల్పా శశినేవ శర్వరీ.'' —రఘు. 3-2.

శా. మించెం బోరచి కోరికల్, గడు విజృంభించెం దనుగ్లాని, కా
న్పించెన్ మేచకకాంతి చూచుకములన్, *చెక్కిళ్ళపైఁ దెల్పు రె
ట్టించెన్, ‡ కూర్కులు సందడించె, నడ చండించెన్, మృదామో
దముఁ, గాంచెన్ వాతెఱ, యోసరించెఁ ద్రివళుల్ నానాఁటికిన్
బోటికిన్.

టీక.—బోటికిన్ = ఆరత్నానికి, నానాఁటికిన్ = దినదినమునకు, పోరచి కోరికల్ = పూడిదెల మీఁది వాంఛలు, మించెన్; తనుగ్లాని = (శరీరమున) పాలుమాలిక, విజృంభించెన్ = అధికమాయెను, చూచుకములన్ = చనుమొనలయందు మేచకకాంతి = నల్లనిచాయ, కాన్పించెను; చెక్కి...ంచెన్ = చెక్కిళ్ళయందు తెల్లదనము మెండయ్యెను. (గర్భవతులకు చెక్కులు తెలుపెక్కుట సహజము.) కూర్కులు = నిద్ర, సందడించెన్ = అధికమయ్యెను. (మాలెంతలకు నిద్రయు నధికము) నడ చండించెన్ = నడక మందగించెను. వాతెఱ = అధరము. మృత్ ఆమోదమున్ = మట్టివాసనను, కాంచెను. త్రివళుల్ = గర్భముమీఁది మూఁడు ముడతలును, ఓసరించెన్ = తొలఁగెను.

శ. ర. లో 'ఓసరించు' ఓసరిల్లుకు -- ప్రేరణరూపము (=తొలఁగించు) అని యున్నది. కాని, 'ఓసరించు' కు 'తొలఁగు' అను నర్థమును నున్నది.

"ఓసరించుట- To turn aside, remove, to fail, to step aside, evade, తగ్గుట, తరుగుట, తక్కువ అవుట" (బ్రౌను)

---

* శా. పా.—'చెక్కుల్ తగన్ దెల్పు రెట్టించెన్' (ఇది ప్రా. ము. పా. 'చెక్కులు తగన్ తెల్పు రెట్టించెను' అంటే యర్థమేమో, పూ. టీ. లో లేదు. నాకును తోఁచలేదు. 'చెక్కిళ్ళపైఁ దెల్పు రెట్టించెన్' అను సాధుపాఠముతో ఈ పద్యము 'విజయ' (2 - 36) లో నున్నది, ('నేత్రంబులం దెల్పు...' పాఠాం.)

‡ శా. పా.— 'కోర్కులు సందడించె' (ప్రా. ము. పా.)

మించెం బోరచి 'కోరికల్'—'కోర్కులు' సందడించె అని, కోర్కులు రెండుమాఱులు వచ్చి, పునరుక్తిదోష మేర్పడుచున్నది. 'కూర్కులు సందడించె' అను సాధుపాఠము, 'విజయ' (2-36) లో నున్నది.

వ. "తడసినఁ గర్జంబు దప్పు నితనికి నోసరించి పోవలయు"

—భా. ద్వి. 4-12.

— సారంగధర జననము —

వ. ఇవ్విధంబున ‡ నిర్భరగర్భభారనితాంతతాంత యగు నక్కాంతకుఁ బుంసవనాది సమస్త శుభకృత్యంబులు నిర్వర్తించిన యనంతరంబ నవమాసంబులు *గడచిన నొక్క పుణ్యలగ్నంబునం గుమారుండు జన్మించిన. ౩౬

టీక.—ఇవ్విధంబున, నిర్భ...తాంత= గర్భముయొక్క బరువుచేత మిక్కిలి బడలినది, అగు - ఆకాంతకు, పుం...బులు = పుంసవనము (పురుషసంతతి పుట్టవలెనని చేసెడి యొకానొక శుభకర్మము) ఆది = మొదలుగాగల, సమస్త = సకలమైన, శుభకృత్యంబులు = శుభకార్యములు, నిర్వర్తించిన అనంతరంబ= జరిపిన తరువాత.

క. దిక్కులు మెఱసెన్; నెఱసెన్
† జొక్కుల రంజిల్లి గాడ్పు; జొబ్బిల్లి సుధా
భుక్కులమంజులసుమన
స్స్రుక్కులవానలు గురిసె; మొరసెఁ దూర్యంబుల్. ౩౭

---

‡ పాఠాం— 'దుర్భర'— *'గడచిన'—

పాఠభేదములు.

"నెఱసెన్ జుక్కలు, వలి నాలిగాలి జొబ్బిల్లి సుధా, భుక్కుల మనూన సూన." (మద. తాళ. ప్రతి.)

"చొక్కుల రంజిల్లి గాడ్పు జొబ్బిల్లి" (మద. టీకాసహితమైన కాకితపు వ్రాత ప్రతి) ఈ క్రిందివి, తంజ. తాళ. ప్రతుల పాఠములు.—

"నెఱసెన్, జొక్కుల వలి నాలిగాలి"—"జొక్కుల లేఁజల్లగాడ్పు"—"జుక్కలలరెఁ జల్లగాడ్పు"—

†శా. పా.—"జొక్కులు రంజిల్ల గాడ్పు, జొబ్బిల్ల" ('చొక్కులు రంజిల్లన్ = శ్రమలు నివారణమగునట్లుగా జొబ్బిల్లన్ = నిండారునట్లుగా' అని శా. టీ.)

టీక.—దిక్కులు మెఱసెన్ = దిశలు ప్రకాశించెను. గాడ్పు = వాయువు, చొక్కులన్ రంజిల్లి సెఱసెన్ = పారవశ్యమున పోలి సుడిసెను, సుధాభుక్కుల = అమృతభోజనుల (=దేవతల) విద్దైన ('సుధాభుక్ కుల' అని, పూ. టీ.) మంజుల - సుమనస్ - స్రక్కుల = మనోజ్ఞములైన పూలదండల యొక్క, వానలు, జొబ్బిల్లి = అతిశయించి, కురిసెను, తూర్యంబుల్ = మంగళవాద్యములు, మొరసెన్ = మ్రోగెను.

'స్రక్కు' అను రూపము చిన్నయసూరిమతమున అసాధువు. (బా. తత్స. 72.) కాని, అహోబలపతి మతమున సాధువే.—(చూ. అహో. హలంత. 10.)

ఒక్కప్రయోగము.—"భూపాఘనసానులేపముల స్రక్కుల మిక్కిలి పెక్కు చెందియున్"— (ఉ. రా. 3-247)

ఉత్తమపురుషు లుద్భవించినప్పుడు దిక్కులు ప్రకాశించినట్లును, చల్లనిగాలి వీచినట్లును, దేవదుందుభులు మ్రోగినట్లును, పూలవానలు కురిసినట్లును వర్ణించుట ప్రాచీన కవులకు సంప్రదాయము.

సీ. 'దిక్కులు మిక్కిలి తెలివిదాల్చె,
కమ్మని చల్లనిగాలి మెల్లనవీచె
హోమానలంబు చెన్నొంది వెలిఁగె
... ...
అలను సోనలుగురిసి రమ్యామరవరులు
దేవదేవుని దేవకీదేవికనఁగ.' (భాగ. 10 పూ.100)
"దిశః ప్రసేదు ర్మరుతో వవుః సుఖాః
ప్రదక్షిణార్చి ర్హవిరగ్ని రాదదే,
బభూవసర్వం శుభశంసి తత్ క్షణం
భవోహి లోకాభ్యుదయాయ తాదృశామ్" (రఘు. 3-14)

'చొక్కులు = శ్రమలు; రంజిల్లు = నివారణమగు' — అను టీక సరియైనది కాదు. ఆపదముల కా యర్థములు నిఘంటువులలో లేవు.

(1) 'రంజిల్లు = అనురాగమునుపొందు' (శ. ర.)

(2) 'రంజిల్లుట or రంజిలుట To be glad or pleased'— (బ్రౌను.)

'జొబ్బిల్లన్ = నిండారునట్లుగా' అనుటయును సరికాదు. ఇతర వస్తువులేవో నిండారునట్లుగా పూలవాన కురిసెననుటలో అర్థములేదు. 'జొబ్బిల్లి' అనుట యుచితము.

చ. బిసబిస వాలు కీలుజడ పిక్కలు ద్రొక్కుచు ♦ వెన్నడింపఁగా
మిసిమిమిసాళిగుబ్బచనుమిట్టలు పయ్యెద నుబ్బనెత్తఁగా
నసురుసురై యలంతినడు మల్లలనాడఁగ ముందుముందుగా
నొసపరిబాగులాఁడి యపుడొక్కతె వచ్చి నృపాలుతోఁ డనెన్.

టీక:—❨వాలు = పొడుగైన, కీలుజడ, *బిసబిసన్ = చకచక, పిక్కలు ద్రొక్కుచున్ = పిక్కలమీద నటించుచు, వెన్నడింపఁగాన్ = వెనుక వర్తించుచుండగా; మిసిమి...మిట్టలు = కాంతిమంతములును - పొగరు కలవియును - ఉన్న

♦ శా.పా.— 'వెన్ నటింపఁగా'. (వెన్ = వెన్నున, నటించుచుండఁగా అని, పూ. టీ.)

'వెన్నడింపఁగా' అని ప్రా. ము. పాఠము. అది తప్పని కాబోలు 'వెన్ నటింపఁగా' అనిదిద్దినారు. దిద్దుటపొరపాటు. 'వెన్నడించు' (=వెన్నాడు) ధాతు వున్నది. (సూ. శ. ర.) తంజ. తాళ. ప్రతులలోను 'వెన్నడింపఁగా' అనుపాఠ మున్నది. జడ 'వెన్నాడు' నట్లు చెప్పుటయును ప్రసిద్ధమే.— 'వెన్నాడంగల వేణికాభరముతో వెన్నాడెఁదానాతనిన్' (శ్రవణానందము. 3-27.)

"వెన్నాడుట or వెన్నడుట To toss about (supine) on the back వీపున యిటుఅటు కదలుట (షలా 1-10) 'గుదిగొని వెన్నాడు కుసుమ పుంజము తోడ, టీ॥ వెన్నాడు- వీపున కదులుతూవుండే" (బ్రౌన్యము.)

❨ పూ. టీ.—'వాలు = ఒప్పుచున్న - కీలుజడ.' 'వాలు'నకు 'ఒప్పు' అను నర్థము నిఘంటువులలో లేదు. 'వాలు = పొడుగు' అనియున్నది. ప్రకృతమున సుచి తమయిన యర్థమును అదే జడపొడుగైనది కావుననే పిక్కలు త్రొక్కగలిగినది.

* పూ. టీ.—'బిసబిసన్ = బిసబిస అనుధ్వనితో.' జడ 'బిసబిస'— అని ధ్వనిచేయుట లోకములో లేదు. 'బిసబిస'— చకచక, రివరివ, వంటి శబ్దము, బిసబిస - విసవిస, సమానార్థకములు.—

(a) "విసవిస = త్రిప్పుట నవ్వుట మొదలుటలయందగు ధ్వన్యనుకరణము. 'శరబిసరుహంబులు విసవిసందిప్పి'' — "బిసబిస = వేగము." (సూ.శ.ర.)

(b) "బిసబిస - Rapidly, with a spring." "విసవిస, fast, quickly, hurriedly, వడిగా, చిఱచిఱ 'విసవిస పవనుడు జవమున, విసరిన వడి బారు జలదవిసరము భంగిన్.'' (బ్రౌన్యము.)

తములును నైన వలుద కుచములు, పయ్యెదను, ఉబ్బనెత్తఁగాన్ = ఉబుకనెత్తఁగా, అలంతి = సన్నని, నడుము, అసురుసురై = మిక్కిలి శ్రమనొంది, అల్లలనాడఁగాన్ = జవజవలాడఁగా, ముందుముందుగాన్ = అందరికంటెను ముందుగా, ఒసపరిబాగులాఁడి = అందగత్తెయైన అంగన, ఒక్కతె వచ్చి, నృపాలుతోడుతన్ = రాజుతో (సుందరి కన్వయము)

క. మగవానిఁ గనిరి శంబరు
పగవానిం బోనివానిఁ బట్టపుదేవుల్
జగతీనాయక, నావుడు
మొగమొకయింతయి బుజాలు మూఁడయి వేడ్కన్. ౩౯

టీక.—పట్టపుదేవుల్ = పట్టపుదేవిగారు (పూజ్యతయందు బహువచనము) శంబరు పగవానిన్ = (శంబరాసురునికి విరోధి యైన) మన్మథుని, పోనివానిన్ = పోలినవానిని, మగవానిన్ = మగపిల్లవానిని, కనిరి, నావుడున్ = అనగా, మొగము - ఒక యింతయి = సంతోషమున ముఖము వికసించి, బుజాలు మూఁడయి = ఉత్సాహాతిశయమున బుజా లుబ్బి, వేడ్కన్ = వేడుకతో, (అవతలి కన్వయము.)

('మొగ మింతైనది', 'బుజాలు మూఁడయినవి.'- సంతోషాతిశయమును తెలుపు జాతీయములు.-)

క. ఆ మేలు వార్తఁ దెచ్చిన
భామకు, బడిబడిని వెంటఁ బరువారలకున్,
భూమిపతి భూరి
స్తోమములకు, లెక్కలేనిసొమ్ము లొసంగెన్. ౪౦

(c) వ. "కసువలి విసవిస విసరం గసర ముసర." (మల్ల. విప్ర. 3-60.)

(d) క. "బిసబిస నెప్పుడు నుసుగక
విసరెడి వలిచేత వడఁకు విడువక." (భాగ. 10 ఉ. 1001.)

(e) వ. "బిసబిసఁబోక యొయ్య నడపింపుఁడు" (పాంచా. 4 ఆ.)
బిసబిసఁబోక 'బిసబిస యని ధ్వనియగునట్లుగా పోక' అని యర్థము కాదు. 'చకచక (= వడివడిగా) పోక' - అనియర్థము.

టీక.—ఆ-మేలువార్తన్ = ఆ శుభవార్తను, తెచ్చిన భామకును, ≀ బడిబడిని = మాటిమాటికిని, వెంటబడుచు వారలకును, భూసు...ములకున్-* భూసుర = బ్రాహ్మణుల యొక్కయు, అర్థి = యాచకుల యొక్కయు, స్తోమములకున్ = సమూహములకును, భూమిపతి = రాజు, లెక్కలేని సొమ్ములు = మితిలేని ద్రవ్యములు, ఒసంగెను.

క. జననాథచంద్రుఁ డిప్పిఢ
ముగ బహువిధదానములను బుత్త్రోత్సవ మిం
పొనరంగఁ జేసి సూతక
దినములు వెడలించెఁ ♦ప్రభుత దేజరిలంగన్. ౮౧

టీక.—జననాథచంద్రుఁడు = రాజశ్రేష్ఠుడు, బహువిధదానములను = అనేకవిధములయిన దానములతో, పుత్త్రోత్సవమున్ = కొడుకు కలిగిన సన్న ఆనందమును తెలుపు ఉత్సవమును, ప్రభుత తేజరిలంగన్ = తన ప్రాభవము ప్రకటము కాగా, ఇప్పిఢమునన్, ఇంపు - ఒనరంగన్ చేసి = ఆనందముగా కావించి, సూతకదినములు - పురిటిదినములు, వెడలించెన్ = వెళ్ళబుచ్చెను.

≀ పూ. టీ.—"బడిబడిని = క్రమక్రమముగానే"

'బడిబడి' యనగా, వెంటవెంట; మీదమీద; మాటిమాటికి; అని సరియైన యర్థము. "బడిబడి Repeatedly, one after another- మాటిమాటికి" (బ్రౌ.)

క. 'తోడితెమ్మని మా రా జడె
బడిబడి వచ్చెదను వేగ పనివిను మనుమన్' (ఉ.హరి.1.55.)

పరి:—(పూ. టీ. ప్రతిప్రతిలో "బడిబడిని = వెంబడి వెంబడి- వెంటబడువారలకు" అని సరిగానే యున్నది)

* పూ. టీ — "భూ...లకున్ = బ్రాహ్మణులయిన యాచకులయొక్క సమూహములకు."—

ఆ రాజు బ్రాహ్మణులయిన యాచకులకే గాని, బ్రాహ్మణేతరు లయిన యాచకుల కియ్యలేదనియు, ఆ బ్రాహ్మణులలోనూ, యాచకు లైనవారికే గాని పూజ్యులైన వారి కియ్యలే దనియు, అర్థముచేయుట సమంజసము కాదు.

♦ శా. పా.—'ముదము.'

సూతకము = పురుడు, అంటు.— 'సూతకం ద్వివిధం ప్రోక్తం, జాతకం చ మృతం తథా.'— జాతాశౌచము మొదటి సూతక మనియు, మృతాశౌచము రెండవ సూతక మనియు, వ్యవహారము.

సీ. 'ఎట్టి చుట్టంబేని యింటికి కేతేర రెం
డవ సూతకముఁ దెల్పి ¶ తువలఁ జొనుపు.'

(పాండు. 4-149.)

ఉ. పొంగుచు బంధుమిత్త్రబుధపుంగవమంత్రిజనంబుఁ జూచి, తె
ల్పెం గలలోన వచ్చి మునుపే తన పేరిడుమంచు వేడ్కతో
నంగజవైరి; యాయన దయం గద గల్గెనటంచుఁ బల్కి సా
రంగధరాహ్వయం బిడియె రాజనరేంద్రుఁ డనుంగుఁజూలికిన్. ౪౨

టీక.—రాజనరేంద్రుఁడు, బంధు...జనంబున్ = చుట్టములు - స్నేహితులు - పండితశ్రేష్ఠులు - మంత్రులు, నైన (తన) జనమును, పొంగుచున్ = ఆనందమున నుబ్బుచు, చూచి,—అంగజవైరి = (మన్మథునికి శత్రువైన) ఈశ్వరుడు, కలలోనవచ్చి, తన పేరిడుమంచున్ = పిల్లవానికి తన పేరు పెట్టవలసిన దని, వేడ్కతో, మునుపే తెల్పెను. ఆయన దయం గద(వీడు) కల్గెను = పుట్టెను, అటంచున్ పల్కి, అనుంగుచూలికిన్ = తన ప్రియ పుత్త్రునికి, సారంగధరాహ్వయంబు = సారంగధరు డను పేరు. ఇడియెన్ = పెట్టెను. (సారంగము (=జింక)ను, ధరించువాడు, కనుక ఈశ్వరునికి 'సారంగధరు' డని నామము. ఆ నామమే కుఱ్ఱవానికి పెట్టబడెను.)

వ. ఇట్లు కృతనామకరణుండై రాజసూనుం డనుదినప్రవర్ధమానుం
డగుచున్నంత. ౪౩

టీక.—రాజసూనుండు = రాజకుమారుడు, కృతనామకరణుండై = పేరు పెట్టబడినవాడై, అనుదిన ప్రవర్ధమానుండు = దినముల క్రమమున వృద్ధి నొందుచున్నవాడు, అగుచున్నంతన్ = అప్పుడుండగా,

ఉ. ‡పాలసలోనఁ బోసి చనుఁబాలు నెయుం గిలకొట్టి కాళ్లపై
బాలకు నుంచి వ్రేల్ సెలవిపై నెడగానిడి యుగ్గు వెట్టి యా

¶ 'అవలికనుపు' అను పాఠమున్న దేమో?

‡ శా. పా.—'పాలడ'

కే లటు బొజ్జపై నిమిరి †కెంజిఱుచేతుల నెత్తి గట్టురా
కూలి యనుంగు సామికిని జోతలుజోతలటంచుఁబల్కఁ-చుఁన్. ౮౮

టీక.—చనుఁబాలు, నెయ్యిన్ = నెయ్యియును. ప్రాలడలోన్ = చిన్న శంఖములో, పోసి, గిలకొట్టి = సంగరించి, వ్రేల్ = వ్రేలు, సెలవిపైన్ = పెద పెదవిమూలమీద, ఎడ కాన్ = ఎడము కలుగునట్లుగా (—నోరు ఇంచుక వివృతమగునట్లుగా) ఇడి = (నోటిలో) ఉంచి; కెంజిఱుచేతులన్ = ఎఱ్ఱనైన చిన్ని చేతులను, గట్టు...సామికిని = (కొండలకు రాజయిన హిమవంతుని కూతురి ప్రియభర్తకు) పార్వతీపతికి, జోతలు = నమస్కారములు, అటంచున్ పల్కఁ-చున్ = ఉచ్చరించుచు. (పసిబిడ్డల చేతులను జోడించి పైకెత్తి 'జోతలు' 'జోతలు' అనుట, అనిపించుట, వాడుక.)

పూర్వకాలమున పసిబిడ్డలకు ఉగ్గు-పాలు, పోయుటకు శంఖమును వాడెడివారు.

(1) "శ్రీరాజీవాక్ష వక్షస్స్థల నిలయ రమాహస్త వాత్సల్య లోల
స్త్రీలాబ్జాన్నిష్పతంతీ వసుర వసువర్షిణీ నాభిపద్మే మురారేః,
అస్తోకం లోక మాత్రా ద్వియుగముఖ శిశో రానవే వ్యర్ప్యమాణం
శంఖప్రాంతేన దివ్యం పయ ఇతి విబుధైః శ్లాఘ్యమానా పునాతు."
—విశ్వగుణాదర్శము.

(2) "జలకము లార్చి, పొందు జలజచ్ఛదపాళికఁ గప్పి, తవిష్ర సం
కులకేళిదేవి లుగ్గులిడి"— (వసు.3-27.)

ఉగ్గు, పాలు, పోయుటకు శంఖమనుకూలముగా నుండును. కావుననే నేడు శంఖమునకు బదులుగా వాడమిన ఉగ్గుగిన్నెలును శంఖసారూప్యమునే పొంది యున్నవి.

క. కన్నుంగవఁ గాటుక యిడి
చన్నిచ్చుచు నేడు పుడిసి, చక్కనిముద్దుం

పా. ము. నను, మద. తంజ. వ్రాతప్రతులలోను, నిఘంటువులయందును 'పాలడ' అని అకారమధ్యరూపమే గాని 'లెడ' అను రూపములేదు. 'ప్రాలు † అడఁగు = పాలడ.' (శ. ర.) 'పాలడ. A shell used as a spoon or ladle in giving milk to a child.' (బ్రౌను)

† 'కెంజిగి'

చిన్నికుమారుని మారుని
*పెన్నుద్దిని బత్తి నెత్తి పెంచిరి దాదుల్. ౪౫

టీక.—మారుని పెన్నుద్దిని = మన్మథునితో సమానుడైనవానిని (పెను + ఉద్ది.—చూ. ప్రౌ. సంధి. ౯.) బత్తిన్ = భక్తితో, దాదుల్ = పాలిచ్చి పెంచు తల్లులు. (రాజుల యిండ్లలో బిడ్డలను పాలిచ్చి పెంచుటకు కొందరు స్త్రీలు నియోగింపబడుదురు,—వారే దాదులు. దాది. (ప్ర. ధాత్రి.)

గీ. లాలి గట్టిరి గంధోపలాలితాఖి
†లాలిసుమసాంద్ర చంద్రోపలాలి సౌధ
లాలితస్థలి హారుని యిల్లాలిఁ బాడి
మేలిజవరాలిగములు రాచవాలి కపుడు. ౪౬

టీక.—♦ మేలి జవరాలిగములు = అందకత్తెలయిన యువతుల సమూహములు, హారుని యిల్లాలిన్ పాడి = పార్వతిమీఁది పాటలుపాడి, రాచవాలికిన్ = రాజకుమారునికి, గంధో...స్థలిన్.—గంధ = సువాసనలచేత, ‡ఉపలాలిత = బుజ్జగింపబడిన- (అనగా సంతోషపెట్టబడిన) అఖిల = సకలమయిన, అలి = తుమ్మెదలుగల, సుమ = పుష్పములచేత, సాంద్ర = దట్టమైనదియు, అనగా నిండినదియు; చంద్రోపల = చంద్రకాంత మణులయొక్క, అలి = సమూహములతో నిర్మింపబడినదియు నైన, సౌధ = మేడయందలి, లాలితస్థలిన్ = మనోజ్ఞమైన ప్రదేశమున, లాలిగట్టిరి = ఉయ్యాలవేసిరి.

చంద్రకాంతపుమేడలో కమ్మనివాసనలను జిమ్ము పూవులతో నిండియున్న మనోహర ప్రదేశమున దాదులు ఉయ్యాలవేసి రని తాత్పర్యము.

---

* పాఠాం.—'పెన్నుజ్జని'

† 'లాలిసమసాంద్ర'.—'లాలికుల చంద్రకాంతోప లాలి''

♦ పూ. టీ.—'మేలి జవరాలి గములు = చక్కని యౌవన స్త్రీ సమూహములు,—

'యౌవనస్త్రీలు'– 'బాల్యపురుషులు'– అను రూపములు రుచిరములు కావు.

‡ పూ. టీ.–'ఉపలాలిత = శోభితమైనట్టి.'

'ఉపలాలించుట' యనగా 'బుజ్జగించుట' గాని 'శోభింపచేయుట కాదు.'

ఉ. పూ నెఱి మేని రాకొమరుఁ బొత్తులలోపల నుంచి 'గట్టువి
ల్కానివరప్రసాదమునఁ గల్గిన చక్కనియన్న నిద్ర పో
మ్మా, ననుఁ గన్నతండ్రి' యని ముక్కువఁ జొక్కఁగ జోలవాడిరిం
పూనిన జాళువాపసిఁడియుయ్యెల నయ్యెలనాఁగలూఁచుచున్. ౪౭

టీక.—అయ్యెలనాఁగలు= ఆస్త్రీలు, పూనెఱిమేని రాకొమరున్ = పూవు వలె మనోజ్ఞమైన శరీరముగల ఆ రాచబిడ్డను. * పొత్తులలోపలన్ ఉంచి = పొత్తి గుడ్డలలో పరుండబెట్టి; గట్టు...యన్న = ఈశ్వరుని వరప్రసాదమున జన్మించిన సౌందర్యరాశి, ననుఁగన్నతండ్రి= (ఇది ప్రేమను సూచించు మాట.) అనుచూ, ఇంపూ.....య్యెలన్ = సొగసైన మేలిమి బంగారుయ్యెలను, ఊచుచూ, చొక్కఁగన్ = ఆబిడ్డడు పాటవిని యానందమున సోలగా, జోలపాడిరి.

క. జోల ల్పాడిరి యమృతపు
జాలుం జోకొట్టఁ జాలు సరసపుఁజూపుల్
డోలాయమానముగ ను
య్యాలో జంపాలో యనుచు నా లోలాక్షుల్. ౪౮

టీక.—ఆ లోలాక్షుల్ = చంచలనేత్రములుగల ఆస్త్రీలు, అమృతపు జాలును, జోకొట్టఁజాలు = చల్లగా నిదురపుచ్చజాలిన (అనగా అమృతపు జాలు

---

* పూ. టీ.—'పొత్తు లనఁగా బిడ్డలు ఇరుపార్శ్వములం బొర్లకుండ నిడివిగా చుట్టి పఱుచు వస్త్రములు'.—

'చుట్టిపఱుచు' అర్థములేనిమాట. 'చుట్టు' 'పఱుచు' పరస్పర విరుద్ధక్రియలు. పఱచవలసినదానిని 'చుట్టుట' కానిపని. 'పొత్తులు' = పసిబిడ్డల పక్కపైపఱుచు చిన్న గుడ్డలుగాని 'గుడ్డచుట్టలు' కావు.—

"పొత్తిగుడ్డ- Baby linen' —(బ్రౌణ్యము)

సీ. "...కడుపునకును, బెట్టుఁ బొత్తులమీఁదఁ బెట్టు"

కాశీ. మాహా. 4-11.

పొత్తులమీఁదఁ బెట్టుట, యనగా- పొత్తిగుడ్డలమీద పరుండబెట్టుటగాని, నిడివిగాచుట్టిన గుడ్డచుట్టమీద పెట్టుట కాదు.

"పొత్తి = పొత్తిగుడ్డ = మెత్తని సన్నని ప్రాఁతవస్త్రము." (శ. ర.)

వంటి) సరసపు చూపులు, డోలాయమానములగ్ = ఉయ్యాలవలె నూగుచుండగా, జోలల్ పాడిరి.

ఆ స్త్రీలు పుట్టుకతోనే చంచలలోచనలనియు, వారిచూపులు మనోజ్ఞతమములు- ఆనందదాయకములు ననియు, వారు ఉయ్యాల ఊపులతోపాటు మీదికిని క్రిందికిని చూచుచు, ఉయ్యాల నూచుచూ జోలలుపాడి రనియు, క్రిందికిని మీదికిని ఎడతెగకుండా ప్రసరించుచున్న వారిచూపులు అమృతపు జాలువలె నుండె ననియు తాత్పర్యము.

సీ. కను ఱెప్ప వేయక కనుఁగొంచుఁ దనలోన
నుంగుంగ యని సారె నుగ్గడింప
నెలనవ్వు పాలబుగ్గలపై దువాళింప
నత్తత్త యని ♦ డోఁగి యాడుచుండ
విద్దెముల్ సేయుచు వింత లే కెవ్వరు
చప్పట ల్బఱచిన ‡ సరస కరుగ
జిలిబిలి ముద్దుమాటలతోడ దాది వ్రే
లంది మెల్లనె తప్పటడుగు లిడఁగఁ
గీ. గనుమొఱఁగి చెలుల్ మఱుఁగున నడంగి
తొంగి చూచి ∫ దోబూచి యన్నం గికాకి

♦ శా. పా.—'డోఁగి'.

'డొంగి' అను పాఠము తప్పు. 'డొంగుట = డాగుట' (చూ. శ. ర.)
'డొంగవలె వచ్చి యిచ్చట డొంగినావ దేమయా బావగారు"-
(వైజ. 4-36.)

'దోఁగియాడు' అనియే వ్రాతప్రతుల పాఠము. ('డొఁగి' గుజిలీపా.)

‡ శా. పా.— 'సరగనరుగ'

'సరగ' యనుటకంటెను- 'సరస'కరుగుట యుచితతరము.

∫ శా.పా.—'దూబూచి'.-శాస్త్రిప్రతిలోను, తక్కిన ప్రతులలోనుగూడా 'దూబూచి' అను పాఠమే యున్నది. శ. ర. కర్త 'దూయు + బూచి= దూబూచి అనివివరించి, యీ పద్యమునే యుదాహరించినాడు.—కాని, లోకమున వ్యవహారము

కన్నఁగని కుమారుఁ గౌఁగిట గారవించి
యులుకుమరు వేడ్కఁ దలిదండ్రు లనుదినంబు ౪౯

టీక:— 'ఉంగుంగ' = పసిబిడ్డల యేడ్పున నేర్పడు శబ్దమున కనుకరణము. ఉగ్గడింపఁగ = పలుకఁగా;— ఎలనవ్వు = చిన్నినగవు, *పాలబుగ్గలపైఁగ = లేత బుగ్గలమీద, దువాళింపఁగ = పరువులుపారఁగా (అనగా వ్యాపింపగా);— దోఁగి యాడుచుండఁగ = దోఁగాడుచుండగా;— విద్దెముల్ చేయుచుఁగ = వినోదముగా క్రీడించుచు, వింతలేక = క్రొత్త యనునది లేక, సరస కరుగఁగ = దగ్గరికిపోవు చుండగా.— దాదివ్రేలుఅంది = దాదియొక్క వ్రేలిని పట్టుకొని.— చెలుల్ = దాదులు, కనుమొఱఁగి = మాయచేసి, మఱుఁగున నడఁగి = చాటున దాగి యుండి, తొంగిచూచి, దోబూచియన్నఁగ = దాదులు- దోబూచి' అని నవ్వులకు బెదరింపగా, కికాకికఁగ, నగఁగ = నవ్వగా (చూచి), తలిదండ్రులు-అనుదినంబుఁగ = ప్రతిదినమును, అలరుదురు = సంతోషింతురు.

మాత్రము 'దోబూచి' యనియే. వ్యవహారభాషను సంతరించిన బ్రౌనుపండితుడు 'దోబూచి' అను రూపమునే పఠించినాడు. ఆయన కావించిన నిర్వచనమిటులున్నది- 'దోబూచి A cry like Ghost! Ghost! (For అదుగో బూచి)'

'అదుగో బూచి' యను నుడి 'అదో బూచి' యను సంగ్రహరూపమును చెందగా, దానినుండి 'దోబూచి' అను సంగ్రహతరరూప ముత్పన్నమైన దనుట యుక్తియుక్తముగా నున్నది.- "దొంగ- బూచి! దోబూచి" అని యీ లోకోక్తి యొక్క సంపూర్ణరూపము. (తెనుగుదేశమున నేటికిని నున్నది.)

ఉ. "దొంగబూచి దో బూచులకుఁగ భయంపడునె భూతము
లక్కట భూతలంబునఁగ" (శ్రీ తిరుపతి వేంకటకవులు.)

గీ. 'నీడ లారెడు నీ చెట్లతోడ దొంగ
బూచి, దోబూచి యాడుమఁ బొద్దుగడపు
చందమామను బట్టెంచవు గదన్న' (తోలకరి)

*పూ. టీ.—'పాలబుగ్గలపైఁగ = పాలవంటి చెక్కిళ్ళమీద'.— పాల బుగ్గలనగా, పాలుత్రాగు వయసున ఉబ్బగా నుండు లేతబుగ్గలుగాని 'పాలవంటి బుగ్గలు' కావు. "పాలబుగ్గలు—అనగా, బిడ్డల చెక్కిళ్లు" (బ్రౌను)

శ. ర. కర్త 'పాలబుగ్గలు = పాలంటిన బుగ్గలు' అన్నాడు. పొరపాటు.

కరముల్ సాఁచి తమిన్ 'ద యిందద,' యని రాగంబొప్పఁగాఁ జీరఁ దా
మరమోమందలి రావిరేక తులకింపన్ జేరి బింబాధరం
బరుదారన్ రసవంతమై మెఱయఁగా నంకంబుపై నిల్చి బా
పురె! సారంగధరుండు ముద్దు గురియుంబో తండ్రి యుప్పొంగఁగన్. ౧౭౦

టీక.—తమిన్ = ప్రేమతో, ద = రా, ఇంద = ఇటురా, అని, రాగము = అనురాగము; ఒప్పఁగాన్, చీరన్=పిలువగా; తామర... రేక= తామర పువ్వువంటి ముఖమునందలి 'రావిరేక' అను భూషణవిశేషము, తులకింపన్ = ప్రకాశింపగా, చేరి = దగ్గఱికివచ్చి, బింబాధరంబు = దొండపండువంటి క్రిందిపెదవి, అరుదారన్ = ఆశ్చర్యము కలుగునట్లుగా, రసవంతమై = సౌందర్య రసముతో నిండి, మెఱయఁగాన్, అంకంబుపై నిల్చి = తొడమీద కూర్చుండి, ముద్దు గురియున్ = ముద్దులు కులుకును.

'ద, (=దా), ఇందా' జాతీయము. (శ. ర. లో లేదు) "దా. An interjection signifying come! యిందా Come this way ఇంద. Come here, here it is ఇదుగో Behold ye! see! here it is!"
—(బ్రౌన్యము.)

†గీ. ఇనకరస్పర్శనంబున నింపుఁ గాంచి
చిన్ని సారంగధరుఁడు భాసిల్లుకరణి
నినకరస్పర్శనంబున నింపుఁగాంచి
చిన్ని సారంగధరుఁడు భాసిల్లె నంత. ౧౭౧

టీక.—*ఇన కర స్పర్శనంబునన్— ఇన = సూర్యునియొక్క, కరస్పర్శనంబునన్ = కిరణ ప్రదానముచేత (= సూర్యుడు కిరణముల నొసగుటచేత)

---

†కొన్ని ప్రతులలో లేదు.

*పూ. టీ.— 'ఇన...బునన్ - ఇన = సూర్యుని- కర = కిరణముల యొక్క- స్పర్శనంబునన్ = తాఁకుటచేత...'—

సూర్యకిరణములు తాకినయెడల చంద్రుడు వెలవెలబోవునుగాని, భాసిల్లడు సూర్యకిరణములు చంద్రునియందు ప్రవేశించుననియు, తన్మూలముననే చంద్రుని కాంతి క్రమక్రమాభివృద్ధిని గాంచుననియును శాస్త్రము.

(i)ఇంపుఁగాంచి=తేజమును చెంది, చిన్ని సారంగధరుఁడు=బాలచంద్రుఁడు, (ii) భాసిల్లుకరణిన్ = ప్రకాశించు విధమున, (iii) ఇన కర స్పర్శనంబునన్ = ప్రభువైన రాజనరేంద్రుని లాలనముచేత, ఇంపుఁగాంచి = మిగుల నెక్కి, చిన్ని–సారంగధరుఁడు, భాసిల్లెన్ = ప్రకాశించెను.

ఈ పద్యము రఘువంశములోని యీ క్రింది శ్లోకమును తలపించుచున్నది.

"పితుః ప్రయత్నాత్ స సమగ్రసంపద
శ్శుభై శ్శరీరావయవై ర్దినే దినే,
పుపోష వృద్ధిం హరిదశ్వదీధితే
రనుప్రవేశా దివ బాలచంద్రమాః" (3-22)

"సలిలమయే శశిని రవే
ర్దీధితయో మూర్ఛితా స్తమో నైశం
క్షపయంతి దర్పణోదర
నిహితా ఇవ మందిరస్యాంతః." (వరాహసంహిత.)
"కలాః షోడశ సోమస్య శుక్లే వర్ధయతే రవిః" (దేవీపురాణము.)

కావున, చంద్రపరమున 'ఇనకరస్పర్శన' మనగా 'సూర్యకిరణప్రదాన' మని సరియైన అర్థము. 'తాకుట' యని కాదు. 'స్పర్శనము = ప్రదానము' అని కోశముల యందున్నది.

(1) 'స్పర్శనము–Touching, coming into contact with. Gift, donation. తాకడము. తగలడము. దానము (బ్రౌను)

(2) 'విశ్రాణనం వితరణం స్పర్శనం ప్రతిపాదనమ్' (అమ)

పూ.టీ.– (i)'ఇంపున్ గాంచి = ప్రీతిని పొంది'

సూర్యకిరణస్పర్శముచేత చంద్రుడు పొందునది 'తేజోవృద్ధి' గాని 'ప్రీతి' కాదు.

(ii) భాసిల్లుకరణిన్ = 'పెంపొందునటువలెనే.' 'భాసిల్లుట' యనగా ప్రకాశించుట కాని, 'పెంపొందుట" కాదు 'భాసృ దీప్తౌ' అని, ధాతుపాఠము..

(iii) 'ఇన = రాజనరేంద్రునియొక్క, కరస్పర్శనంబునన్ = హస్తస్పర్శచేత' అనుటయును తప్పే.

*ఆ వె. ఇట్లు తల్లిదండ్రు లెంతయు గారాన
ǁ పేటఁ బెంచువానిఁ బూటఁ బెంచి
సరవి వరవిభూతిఁ జౌలోపనయనాది
సత్క్రియాచయంబు సలిపి రంత. ౧౨౨

టీక.—గారానన్ = (గారామునన్) మిక్కిలి ప్రేమతో, ఏటఁబెంచు వానిని పూటఁబెంచి (ఇది జాతీయోక్తి.- ఎక్కువ మక్కువతో పోషించి అని భావము.) వరవిభూతిన్ = అధికమైన ఐశ్వర్యముతో, చౌలో...యంబు.— చౌల = చూడాకర్మ (జుట్టుపెట్టి తలవెండ్రుకలుతీయుట) ఉపనయన = వడుగు, ఆది = మొదలైన, సత్క్రియా = సత్కర్మలయొక్క, చయంబు = మొత్తమును సరవిన్ = వరుసగా, చలిపిరి = చేసిరి.

వ. ఇట్లు ♦యౌవన ప్రాదుర్భావంబునఁ దేజరిల్లి, శాస్త్రంబులు కోడీకరించి, పురాణంబులు హృద్గతంబులు గావించి ‡నీతులు

---

* ఈ 'యేటబెంచి' ప్రా. ము. నను, దాని ననుసరించిన శాస్త్రిగారి ముద్రణముననుగీతముగా పేర్కొనబడినది; ప్రమాదము. ఈప్రమాదము శాస్త్రి గారి ప్రతిలో మరి రెండు మూడు తావులలో గూడా జరిగినది. (చూ. 2-48; 3-23; 3-177)

ǁ పాఠాం.— 'నాటఁబెంచువాని'.

♦ శా. పా.—'యౌవనప్రాదుర్భావంబై' (యౌవన ప్రాదుర్భావంబునన్ = వయస్సు పుట్టుటచేతను' - అని, పూ. టీ.)

'వయస్సుపుట్టిన' దనుట, సంప్రదాయము కాదు. 'వయస్సువచ్చిన' దనుట యొప్పు. విదేశీయుడైన బ్రౌనుకూడా.—'వయస్సువచ్చినవాడు- a full grown boy' అనియే అన్నాడు.

సీ. "ఈడేరి నన఼గను వయసువచ్చెననుట కలలు"
—(ఆం. భా. 3-94)

ఆ. "తోడఁబుట్టుదానిఁ దోలుతన మను విచ్చి
వయసు వచ్చువెన్క వలచినట్లు"
—(చాటు. రత్నా. పు. 168)

‡ పాఠాం —'నీతులు లాలాజలంబులుచేసి'.

విస్తరంబుగాఁ దెలిసి గజహయరథారోహణంబు లభ్యసించి,
బహువిధాయుధసాధనల [1] నారి తేఱి, సకలవిద్యా పారీణుం
డయ్యె నప్పుడు. ౧౩

టీక.—యౌవన ప్రాదుర్భావంబునన్ = యౌవనోదయముచేత (అనగా వయసువచ్చి) తేజరిల్లి = ప్రకాశించి (సారంగధరుడు) శాస్త్రంబులు, క్రోడీకరించి = పరిశీలించి, పురాణంబులు, హృద్గతములు కావించి = మనసునకు తెచ్చుకొని, నీతులు = నీతిశాస్త్రములు, విస్తరముగాన్ = సమగ్రముగా- తెలిసి, గజ...బులు- ఏనుగులను- గుఱ్ఱములను- రథములను- ఎక్కుట, అభ్యసించి = నేర్చుకొని, బహువిధ + ఆయుధ = అనేకవిధము లయిన ఆయుధములయొక్క, సాధనలన్ = అభ్యాసములయందు, అఱితేఱి = నిపుణుడు, సకల...ండు = సమస్త విద్యలను సంపూర్ణముగా నెఱిఁగినవాడు, అయ్యెను.

రాజయినవాడు వాహనముల నెక్కుటయందు మంచి నేర్పరియై యుండవలెను.

---

[1] శా. పా —'అఱితేఱి.'

'అఱు = నిండు; అఱు = నశించు.' (శ. ర.)

'అఱుట' యనగా 'నశించుట' కావున 'అఱిన' పిమ్మట మరల తేఱుట పట్టిది. 'అఱి తేఱిన వాఁడొక్క పుణ్యాత్ముఁడు తప్ప మరియెవ్వడును లేడు. (సీ. హరుకంటిసెగ కోర్చి యాఱితేఱిన మారుఁ డలరుఁ జిచ్చుఱవాఁడి ములుకు లేయ"- విజ. 3. 25.— 'చచ్చిబ్రదికినవాడనియు, 'గడితేఱినవా' డనియు శ్లేష) 'అఱి తేఱి' అనవలెను. "అఱితేఱియు బలుఁగుంటమారి యయ్యె" (హంస. 6-110).— అఱితేఱినదొంగ (చూ. సూ. ని. 'గఱిడిముచ్చు.') అఱు - అఱులకొక్క ప్రయోగము.—

క. మ, ఘోరశరనిహతిఁ బడఁగ
న్నారఁగనుంగొనక కోప మాఱునె యొంటన్."

(భా. కర్ణ. 1-134.)

'అఱుట' యన నిండుటకును అర్థ మగును. నిండెనను అర్థము చెప్పునప్పుడు లఘురేఫయును 'అడంగె' నను నర్థమున - గురురేఫయు నగును,

(సర్వ. ల. సా. సం. పు, 130)

సీ. 'వాహ్యాళిభూమి రేవంతునైనఁ దుల్లు
హయరత్నముల నెక్కి యాడ నేర్చు'
—(భీమ- 1-68.)

క. 'ఆవల్గత్తురగ బహువిధారోహకళా
రేవంతునకుఁ'
—(మను 1-43)

క. సారంగధరుఁడు మించెఁ
ధీరత బహు వేదశాస్త్ర * దీక్షాగురుతఁ
సారెకు నవక్రవిక్రమ
భూరికళావిభవసారపుంగవు లెంచఁ. ౧౮

టీక.—సారంగధరుఁడు, అవక్ర...గవులు.—అవక్ర= ఋజువైన, విక్రమ= పరాక్రమముయొక్కయు, భూరికళా = గొప్ప విద్యలయొక్కయు, విభవసార= సంపత్సారము కలవారిలో, పుంగవులు = శ్రేష్ఠులు, సారెకుఁ = మాటిమాటికిని, ఎంచఁ = కొనియాడఁగా, ధీరతఁ = ధైర్యముచేతను, బహు వేదశాస్త్ర దీక్షా గురుతఁ = అనేకములయిన వేదములయొక్కయు, శాస్త్రములయొక్కయు (అధీతి బోధాచరణ ప్రచారములనెడి) నియమములను పాటించుటయందలి గౌరవము చేతను, మించెఁ = అతిశయించెను.

(ఈపద్యమునకు సరియైనపాఠము లభింపలేదు.)

సీ. శ్రుతిమార్గములనంటి ♦ శోభిల్లుఁ దెలివిమై
నాతనిఁ జూడ్కి యే మనఁగ వచ్చు?
సాధుకుంజరపంక్తి సంగతి విలసిల్లు
నాతని నడక యే మనఁగవచ్చు?

---

* శా.పా.—'దీక్షాగురువై' ('అవ...గవులు.—వంకరగానట్టి పరాక్రమము గల సకలవిద్యా సంపత్సారశ్రేష్ఠులు, నుతింపఁగా, పలుమాఱు ధైర్యముచేత అనేకములైన వేదములయొక్కయు, వ్యాకరణాది శాస్త్రములయొక్కయు, నియతులందు అధికుఁడై- మించెను'- అని, పూ. టీ.)

"ధీరత, పృథులాఘువాస్త్ర" - అని, మద. తాళ. పా.; ప్రా. ము. నను, పెక్కువ్రాతప్రతులతోను- 'బహుళోపశాస్త్ర' అనియున్నది. పూ. టీ. వ్రాత ప్రతిలో 'ఉపశాస్త్ర = ప్రతిశాస్త్రములయొక్క' అని యున్నది.

♦ శా. పా.—'శోభిల్లె' (ఇది గు. పా.)

దాక్షాయణీనాథుఁ దగిలి లోఁగొనఁ జాలు
నాతని తేజ మే మనఁగ వచ్చు?
నించువిల్కాని జయించు నాతని నిర్మ
లాకారమహిమ యే మనఁగవచ్చు?

గీ. వసుధఁ బుట్టెడు పెరిఁగెడు వారిలోనఁ
గని విని యెఱుంగ మంతటిఘనుని సౌర!
యీఁడు జోడును సరి సాటి యెందు లే ద
*తండు దేవుండు గాక మర్త్యుండె తలఁప! ౯౯

టీక.—అతని, చూడ్కి = చూపు (= కనులు) శ్రుతిమార్గములనంటి = చెవులవఱకును వ్యాపించి (అంతటి విశాలములని - భా.) తెలివిమైన్ = ధావళ్యముతో, శోభిల్లున్ = ప్రకాశించుచున్నవి.— [చూడ్కి = ఆలోచన, (అనగా మనోదృష్టి) శ్రుతిమార్గముల నంటి = వేదమార్గములను- (= ధర్మములను) అనుసరించి, తెలివిమైన్ = జ్ఞానముతో, శోభిల్లును — అని, అర్థం.] అతని, నడక = గమనము (నడమ తీరు) † సాధుకుంజరపంక్తి = ఉత్తమజాతి గజసమూహము యొక్క, సంగతిన్ = (సమ్యక్ గతిన్) మంచినడకతో అనగా, ఉత్తమజాతి యేనుగుయొక్క నడకవలె, విలసిల్లున్ = ఒప్పుచున్నది — [నడక = ప్రవర్తనము, సాధుకుంజర - ఉత్తమ పురుషులయొక్క, పంక్తి - సంగతిన్ = సమూహముతోడి సాంగత్యముచేత, విలసిల్లును, అని అర్థం.] అతని, తేజము = కాంతి ('తేజః ప్రభావే దీప్తౌచ' అమ.) దాక్షాయణీ నాథున్ = చంద్రుని, (ఇరువదియేడు తారలును, దక్షుని కూతుండ్లు. కావున దాక్షాయణులు; 'దాక్షాయ

తక్కిన మూడుపాదములలోను క్రియలు, విలసిల్లున్ - చాలున్ - జయించున్, అని తద్ధర్మార్థకములుగా నున్నవి. కావున, ఇది భూతముగా నుండుట ప్రక్రియాభంగము. 'శోభిల్లు' అనియే తంజ. తాళ. పా.

* తా. పా.—'అతండమర్త్యుండుగాక.'

†పూ.టీ.—'సాధు కుంజర పంక్తి = శ్రేష్ఠమైన గజసమూహముయొక్క, సంగతిన్ = సాంగత్యముచేతను.'- మానవుడైన సారంగధరునికి, ఏనుగుల సాంగత్యమా!!

జ్యోత్స్నీత్యాది తారాః.' అమ.) తగిలి = ఎదిరించి, లోఁగొనఁజాలుట = లో బరుచుకొన జాలును. [అతని, తేజము = పరాక్రమము, ('అధిక్షే పావమానా దేః ప్రయుక్తస్య పరేణయత్; ప్రాణాత్యయే ప్యవస్థానం తత్తేజ స్స ముదా హృతమ్.') దాక్షాయణీనాథుఁ = ఈశ్వరుని, ('ఆర్యా దాక్షాయణీ చైవ గిరిజా' అమ.) లోఁగొనఁజాలు, నని అర్థం.] అతని, నిర్మలాకారమహిమ = కళంకము లేని రూపముయొక్క ప్రభావము (సౌందర్యము.) ఇంచు విల్కాని = చెరకు విల్లుగలవానిని (=మన్మథుని) జయించును.— సారంగధరుడు, ఆకారమహిమ గల వాడనియు, మన్మథుడు బొత్తిగా దేహము లేనివాడనియు సారస్యము. [ఆకార మహిమ = ఆకారముయొక్క గొప్పదనము. (వ్యాయామ పరిపాటిచేత కండలు తిరిగి గట్టిపారియున్న దేహమన్నమాట.) ఇంచు విల్కాని,– ఇంచు = ఒప్పునట్టి (= ప్రసిద్ధుడైన) విల్కాని, జయించును, అని అర్థం.]

అతని చూడ్కికి ఈడు, నడకకుజోడు, తేజమునకు సరి, ఆకారమునకు సాటి, ఎందునులేదు. అతండు దేవుఁడుగాక, మర్త్యుండే = మనుష్యుడా! (కాడ నుట); చంద్రుడు, శంకరుడు, మన్మథుడు మొదలగు దేవతలను జయింపగలవా డగుటచేతను, శ్రుతిమార్గములనుబట్టి వర్తించు వా డగుటచేతను, అతనియందు దేవత్వముకల దని భావము.

క. మాడెత్తు మాట యెవ్వరి
నాడఁడు, సత్యంబు వీడ నాడఁడు, ఖలులం
గూడఁడు, పరకామినులం
జూడఁడు, సారంగధరుఁడు సుతమాత్రుండే. ౧౬

టీక.—* మాడ + ఎత్తు మాట = ('మాడ' పరమాణు సగము 16 గురి గింజలయెత్తు) స్వల్పపుమాటయైనను, ఎవ్వరిని, అడడు = అనడు. (ఎవరినిగాని, అత్యల్పముగా నైనను నిందింపడు – అని, భా.) సత్యంబును, వీడనాడఁడు = వదిలి పెట్టడు, ఖలులను = దుష్టులను, కూడఁడు = చేరడు, పరకామినులను = ఇత రుల స్త్రీలను, (కన్నెత్తి) చూడఁడు, సుతమాత్రుండే = సామాన్య సుతుడా? (ఉత్తమపుత్రుడని, భా.)

---

*పూ. టీ.—'మాడెత్తుమాట = అధికమైనమాటను.'

'మాడెత్తు', చిన్నమంత' అనునవి అల్పార్థమును తెల్పు లోకోక్తులు. వానికి 'అధిక' మనియర్థము చెప్పుట కేవలము విరుద్ధము. కొన్ని ప్రయోగములు.—

క. ఔరా యని జను లెన్నఁగఁ
గూరిమితోఁ దండ్రిమాట గురువాక్యముగా
గోరంతయు జవదాఁటక
యా రాజకుమారచంద్రుఁ డలరఁగ నంతన్. ౧౬౭

టీక.— ఆ రాజకుమారచంద్రుఁడు = ఉత్తముఁడైన యా రాజకుమారుడు, తండ్రిమాట, గురువాక్యముగాన్ = గురువుగారి యాజ్ఞనువలె, జవదాఁటక= అతిక్రమింపక, (తండ్రియందలి చనవుచేత అలక్ష్యముచేయక భయభక్తులతో అనుసరించుచు) అలరఁగన్ = ఒప్పియుండగా.— (గురుశబ్దము తండ్రియందును వర్తించును గావున తండ్రి వాక్యము గురువాక్యము కూడా అయినదని చమత్కారము)

మ. వనజాతాహితవంశవారినిధి భాస్వత్కౌస్తుభం బైన రా
జనరేంద్రుండు నవీనయౌవనవిలాసశ్రీజగన్మోహనాం
గుని సారంగధరున్ విశేషగుణయుక్తున్ యౌవరాజ్యాభిషి
క్తునిఁగావించి నిజాన్వయంబుసమవా కోకా ప్తవంశంబునన్. ౧౬౮

టీక —వనజా...భంబు- వనజాత = కమలములకు, అహిత = విరోధియైన చంద్రునియొక్క, వంశ = కులమను, వారినిధి = సముద్రమునకు, భాస్వత్ కౌస్తుభంబు = ప్రకాశించుచున్న కౌస్తుభరత్నమయిన రాజనరేంద్రుడు. (సముద్రమును మథించినపుడు పుట్టినది కౌస్తుభ మను రత్నము) నవీన......గునిన్.— నవీన=నూతనమైన, యౌవన విలాసశ్రీ = ఎలప్రాయపు సోయగము కలిమిచేత, జగన్మోహనాంగునిన్ = లోకమును మోహింపజేయు శరీరము కలవానిని,విశేషగుణయుక్తున్= ఉత్తమగుణములతో గూడినవానిని, సారంగధరుని, యౌవరాజ్యాభిషిక్తునిన్ కావించి= యువరాజుగా అభిషేకించి (యువరాజునుచేసి) నిజా...బునన్ = నిజ అన్వ

(1) సీ. క్రోధ మొందిన నైనఁ గొడుకు దుర్గుణమెంచి
యత్త మాడెత్తుమా టాడ వెఱచు.' (శుక. 3-486)

(2) గీ. "చిన్ననాఁడును బ్రియు నొక్క చిన్నమంత
మాట యాడిన విని తాపమగ్న వగుదు." (కళా. 4-128)

(3) వ. "ఒకనాడును మాడెత్తుమాట పడని వాఁడు గావున"
(ఈగ్రంథమునసే- 3-163.)

యంబు=తన వంశమునకు, సమమా=సమానమయిన, కోకా...ంబునన్.—కోక=చక్రవాకములకు, ఆప్త = ప్రియుఁడైన సూర్యునియొక్క, వంశంబునన్. (అవతలి పద్యముతో అన్వయము.)

క. పేరుగల ఘూర్జరాధిపు
గారాబుఁగొమార్తెఁ బెండ్లిగావించెఁ దగన్
*సారంగధరునకున్ మన
సారంగను మంజువాణి యను నలివేణిన్. ౫౯

టీక.—ఘూర్జర + అధిపు = ఘూర్జరదేశపు రాజుయొక్క, గారాబు కొమార్తెన్ = ముద్దులబిడ్డను, 'మంజువాణి' అను (పేరుగల) అలివేణిన్ = కన్యను, (అలివేణి = తుమ్మెదలవలె నల్లనైన జడగలది) పెండ్లిగావించెను.

క. తారావళి యఁట నఖము, లు
రోరుహములు రెండు †మంజరులె యఁట, నేత్రా
కారంబులు ధవళము లఁట,
యా రమణిన్ మంజువాణి యనఁ జెల్లదొకో! ౬౦

టీక.—నఖములు = గోళ్ళు, తారావళి యఁట = నక్షత్రముల వరుస యఁట. ('తారావళి' యను కావ్యరచనావిశేష మట—అని యర్థం) ఉరోరుహములు = కుచములు, రెండున్, మంజరులే యఁట = పూగుత్తులే నట ('మంజరి' యను రచనా విశేషములేనట —అనియర్థం) నేత్రాకారంబులు = కనులయొక్క స్వరూపములు; ధవళములఁట = తెల్లనివట. ('ధవళములు' అను రచనావిశేషములట— అని, అర్థం.) కాబట్టి, ఆరమణిన్ = ఆసారంగధరునిభార్యను, మంజువాణి (= పేరు) మనోహరమైనవాక్కు కలది; అనన్ చెల్లదొకో = చెల్లును.

తారావళి, మంజరులు, ధవళములు, అను కావ్యరచనా విశేషము లుండుటచేఁ బట్టి ఆమె నిజముగా మంజువాణియే యని చమత్కారము.

---

* పాఠాం.—'సారంగధరునకును విధి, వారూఢిగ...యనులోలాక్షిన్.'

† పాఠాం.—'మంజరులఁట సునేత్రా.'

గీ. సకలవైభవములతోఁ బొసంగ నిటులు
రాజరాజవిభుండు గారాబుఁ ♦గొడుకు
పరిణయము మొనర్చి యానందభరితుఁ డగుచు
నుండెఁ గొన్నిదినము; లంత నొక్కనాఁడు. ౬౧

టీక.—సక...తోన్ = సమస్తవిభవములతోను, పొసంగన్ = ఒప్పునట్లు, కొడుకు పరిణయము = కొడుకుయొక్క పెండ్లి. ఒనర్చి, ఆనందభరితుఁడు = సంతోషముతో నిండినవాడు.

— చెంచులు రాజును దర్శించుట —

సీ. నిలుచుండి చాకఁజేతులు వెట్టుక కిరీట
ములు గల రాజులు కొలువు సేయ,
†వేటాలు తునియలు వేయు మేలైన వ
జీరు వచ్చి సలాముచేసి నిలువ,
శరణాగతారాతిధరణీరమణు లయ్య
యిమ్ములు వెట్టుచు సేవ సలుప,
*పాటికిఁ బోటికి సరససంగీతసా
హిత్యాదివిద్యలు నృత్యమాడ,

♦శా.సా.—'కొడుకుఁ బరిణయము'

ప్రా. కు. లో 'కొడుకు బరిణయము' అనియున్నది. శాస్త్రిగారు, 'బ' కారమునకు ముందరసున్న పెట్టినారు. అందువల్ల వావిళ్ళవారును 'కొడుకుఁ బరిణయము' అనియే ముద్రించినారు. పొరపాటు.

కొడుకుంబరిణయము; రాజుంగొడుకు, అని, ష. త. సమాసమున నుగాగమసంధిచేయుట సరికాదు. 'కొడుకున్ - పరిణయమొనర్చి' యనుట భాషాసంప్రదాయము కాదు. పరిణయమొనర్చుట 'కొడుకునకు' గాని, 'కొడుకును' కాదు.

† పాఠాం.—(1)'వేటాలు గ నెలుఁగా వేయు వజీరులు, చేరవచ్చి' (2)'వేటాలుతునుకలు ధాటిగా వేయు మేలైన వజీరులు సలాముచేసి, *పాటికి చేటికి'

గీ. మనవిసనవుల కేతెంచి మన్నెవారు
వేళ యెప్పుడౌనొకో యని వేచుచుండ
నమ్మహీపాలుఁడప్పుడు సింహాసనస్థుఁ
డగుచు నొడ్డోలగం బున్నయవసరమున. ౬౨

టీక.—కిరీటములుగల రాజులు = (సామాన్యపు జమీన్దారులు కారన్న మాట.) వేటు ఆటు తునియలు వేయు = ఒక్క కత్తిదెబ్బకు ఆరేసి తునుక లగు నట్లుగా కొట్టఁగలిగిన' *మేలైన వజీర్లు = మేటి గుఱ్ఱపురౌతులు, శర...మణులు—శరణాగత = శరణువేడుటకు వచ్చిన, అరాతిధరణీరమణులు = శత్రురాజులు, అయ్యాజియ్యాలు పెట్టుమన్ = అయ్యా జియ్యా అని మనవులు సేయుచు, సేవసలుపన్ = సేవలుచేయుచుండగా;- సరస = రసవంతములయిన, సంగీతము = సాహిత్యము, ఆది = మొదలయిన, విద్యల, సాటికిన్ = సామ్యమునకును, పోటికిన్ = స్పర్థచేతను(తనమోలిల) నృత్యమాడన్ = ప్రవృత్తములగుచుండగా (అనగా గాయనీగాయనులు సంగీతములు పాడుచుండగా, పండితులు శాస్త్రార్థచర్చలను జరుపుచుండగా—అని భావము);-మనవిచనవులకున్ = విన్నపములు చేసికొనుటకును- చనవు సంపాదించుకొనుటకును, ఏతెంచి, మన్నెవారు = చిన్నచిన్న జమీన్దారులు, వేళ... వేచుచుండఁగా,—సింహాసనస్థుఁడై= సింహాసనమున గూర్చుండి, ఒడ్డోలగంబున్న అవసరమునన్ = నిండుకొలువు తీరియున్న వేళ.

---

*పూ. టీ.—'వజీర్లు = సేనానాయకులు.'

'వజీరు' అనగా, యుద్ధవీరుడు; యుద్ధవీరుడైన గుఱ్ఱపురౌతు. "వజీరు Wazir మంత్రి; but usually it means a horse man రౌతు or warrior" (బ్రౌను)— శ. ర. కర్త 'వజీరుడు = జోదు, శూరుఁడు' అని యర్థము చెప్పి, అందు కీ పద్యమునే యుదాహరించియున్నాడు,— గాన 'వేటాఱుతునియలుగా వేయు రౌతుల' నిట్లు వర్ణించియున్నాడు;—

"అరుదుగా రౌతుసు హయముఁ బల్లమును
దురమున వేటాఱు తునియలుఁగాగ
వడిగొని యడిదాన వైచి కందాన
దుడుచు రౌతులు." (హరిశ్చంద్ర 1-181.)

మరికొన్ని ప్రయోగములు.—

'చంకఁ జేతులు పెట్టుక.'

'పెట్టుక':- 'పెట్టుకొని'కి సంగ్రహరూపము: సాధు వే. చిన్నయసూరి యసాధు వన్నాఁడు; కాని తత్పూర్వులు- ప్రామాణికులెందఱో వాడియున్నారు.—మ॥ 'ద, ర్పకశస్త్రంబుల గాఁడిపోటు నవలాభావంపు బల్గాయ మా,దుకగాఁ బంగఁ జెలంగ్ ఘటించు కలిపోత్తులో న్వలె నప్పట్టునన్' (చంద్రా. 4-176.) వివరములకు, బాల కవిశరణ్యమున 'పట్టుక' యను పట్టునఁ జూచునది.

'కొని'కి కాదేశము, శాస్త్రిగారి దృష్టిలో గొప్ప తప్పు విజయవిలాసము (1_134) లో 'ఊఁకుక' జనుస్వప్రయోగ మన్నారు. ప్రాచీనముద్రణమునను, శ.ర. లోను గల "బొమికలెత్తుక పాఱిపోవు శునుల" అను (ఆముక్త.) 6.18) పాఠమును 'బొమికలెత్తుచు' అని దిద్దివేసినారు. ఆమార్గమున నిచ్చట, 'చంకఁ జేతులు పెట్టుచు' అని దిద్దినచో పద్యార్థము పోవయి హాస్యాస్పదము గునుగదా! ప్రాచీనకవిప్రయోగములను మన యిష్టము వచ్చినట్లు మార్చుట చాలా తప్పు.

మ. పులితోల్లాక్కెసెల నంట దోపినపిడెంబుల్ *పీలిపూఁదావళం
బులు బల్సింగపుఁజుంచుదండకడియంబుల్ చొపలన్ జెక్కఁ, పేఁ
కలు కెంజేగురుబొట్లు జంజురుసిగల్ గౌరంపుమైపూఁతలున్,
బలుదూపు ల్వెసవిండ్లుఁ జెలు వొనర్పన్ వచ్చి కేలోడ్చుచున్.

టీక.— పులితోల్లాక్కెసెలన్ = పులిచర్మపు దట్టీలయందు, అంటదోపిన

(i) "పరిపరి యశ్వంబు పల్లంబు కోఁడు
దురమున వేటాఱు తునియలు గాఁగ" (కాటమరాజుకథ.)

(ii) "మదదంతావళి దంతముల్ నఱకి న మ్మావంతు లుద్భ్రాంతతన్
బెదరం బల్లము గుజ్జముల్ రవుతునుల్ వేటారుతుండెంబులై
బెదరంగా వడివేసియు వీరరథికశ్రేణిన్." (విక్ర. 6-79.)

వేటారుతునియలుగా వేయుటకు, వాడు 'సేనానాయకుడే' అయ్యుండ నక్కఱలేదు. అట్టి ప్రజ్ఞయున్నచో నెవ్వఁడైనను 'వేయ'వచ్చును— 'వజీరు' శూర వాచకశబ్దము. 'విజయరఘునాథ తొండమాన్ విభు వజీర,'

—చాటు. రత్నా. పు. 127.

*శా. పా.— 'నూలిపూఁ దావళంబులు' (= నూలుబంతుల హారములు' అని పూ. టీ.)

†పిడెంబుల్ = పూర్తిగా దోపిన బాకులును; పీలిపూఁదావళంబులు = పికిలిపిట్టల యీకల హారములను, బలుసింగపు చుంచుసందకడియంబుల్ = సింహముజూలుతో చేసిన పెద్ద కట్టకడియములును, చెంపలన్, తలలో యీ చెంపన - ఆ చెంపన చెక్కుపీఁకలు = చెరివిన యీకలును, కంజేగురుబొట్లు = ఎఱ్ఱని తిలకములును, జుంజుఱువిగల్ = చింపిరిజుట్టులును, గొరంపు మై పూఁతలున్ = శరీరమున తెల్లని గంధపు పూతలును, బలుతూపుల్ = గొప్పబాణములును, పెనువిండ్లును = పెద్దపెద్దధనుస్సులును, చెలువొనర్పన్ = అందగింపగా, వచ్చి, కేల్మోడ్చుచున్ = మ్రొక్కుచు,—

పూ. ము. నను, వ్రాతప్రతులలోనుగూడా 'పీలిపూదావళంబులు' అను పాఠమేయున్నది. (పీలి = పికిలి) 'పీలిపూ' లనగా పికిలిపిట్టల యీకలతో చేసిన పూలు. భిల్లులకుమిక్కిలి ప్రియములు, వారు వానిని ధరింతురనియు, రాజుకు కానుకలుగా గూడా ఇత్తురనియు కావ్యములయందున్నది.

సీ. గరువాండపక్షిపక్షములు నోదు సంధిల్లఁ
పీలికండలు గూర్చి చాలఁ గొడిగి,
యొడనెడఁ బికిలిపూ లిడిన సంకులపేర్లు
కోరెండ పూసలఁ గూడఁదార్చి." (యయాతి. 1-102)

(రాజుకు కానుకలు)

"జవ్వాజి పిల్లులు, గోరోచన మిఱ్ఱులున్ పికిలిపూలున్." (రామా. 2-5.)
"పికిలిపూలు పూతపిల్లు లేనికకొమ్ము
లలరుఁదేనె.- కానుకచేసిరి." (—యయాతి. 1-103; 104)

ఎందుకు గ్రంథవిస్తరము? కావ్యములలో నేమి, నిఘంటువులలో నేమి - పీలిపూలు - పికిలిపూబంతులు - పికిలి కుచ్చులు - పీలి పొగలు, కనబడుచున్న వే గాని, 'నూలిపూలు' గాని, 'నూలిపూఁ దావళములు' గాని కనబడుటలేదు.

†పూ. టీ.— పిడెంబుల్ = చిన్నబాణములు.

'పిడె' మనగా 'బాకుగాని 'చిన్నబాణము' కాదు. (చూ. శ. ర.)

"సురె కటారి పిడెం బన శోభిలును గ
రాసి నామంబులై" — (ఆం. భా. 2-214)

(శాసెలో కత్తినిదోపుకొందురుగాని బాణాలను దోపుకొనరు.]

§ క. జల్లులు, పునుఁగుజవాదుల
పిల్లులు, కుందేటిలేటిపిల్లలు, మొదలౌ
నెల్ల సువస్తువులను శో
భిల్లం గానుక లొసంగి భిల్లజనంబుల్. ౬౪

టీక:—భిల్లజనంబుల్ = చెంచువాండ్రు, జల్లులు = చామరములును, పునుఁగు జవాదుల పిల్లులు = పునుగుపిల్లులును - జవాది పిల్లులును, కుందేటిలేటి పిల్లలు = కుందేట పిల్లలు - లేడిపిల్లలు, మొదలయిన, సువస్తువులను, కానుకలు - ఒసంగి = ఇచ్చి.

శా. సామీ, వింజపుఁగొండకాఱడవిపజ్జన్ గూడెముల్ గట్టి మీ
సేమంబే సత మిచ్చఁ గోరి బలుబైసిన్ బాగ్గెముల్ గల్గి యా
బూమిన్ వేఁటలఁ దోఁటలం దిరిగి మీపున్నెన మా కచ్చికం
బేమిన్ లేక *సుగాన నుండుదుము నీవే దిక్కుగా నెమ్మదిన్. ౬౫

టీక.—వింజపుకొండ = వింధ్యపర్వతముయొక్క, (కాఱడవి పజ్జన్ = దట్టమయిన యడవికి సమీపమున, గూడెముల్ గట్టి = పల్లెల నేర్పరుచుకొని,—

§ కొన్నిప్రతులలో, 63, 64, 65 పద్యములు లేవు. 64 కు మారుగా ఈక్రింది పద్యమున్నది.

ఉ. బెట్టుడుతల్, పునుంగులును, బెబ్బులి జున్నులు, చారపప్పునున్
జిల్లులు, జుంటితేనియలు, సింగపు పిల్లలు, బల్మెకంబువా
కిల్లల మంగుమూతికలు, కల్లజవాది యు, (బచ్చుకప్రియుం
బట్టిన బొంగులున్, బొంగడపండ్లును, కానుక లిచ్చి రయ్యెడన్.

*శా. పా.—'సుఖాన' (ఇది పూ. ము. పా.)

ఈ పద్యమున కవి చెంచులకు (పాత్రోచితముగా) అచ్చతెనుగు పదములనే వాడినాడు. ఈ యచ్చతెనుగు పద్యమున 'సుఖాన' అను తత్సమరూప ముండుట తగదు. 'సుగాన' అని తంజ తాళ. పాఠము.

(పూ. టీ.—'కాఱడవి పజ్జన్ = నల్లనైన వనము సమీపమున.' 'కాఱడవి' యనగా సాంద్రారణ్యము గాని, నల్లని యడవి కాదు. 'నల్లని' అను నర్థము నిచ్చు 'కారు' లఘురేఫయుతము. (చూ. శ. ర.) కాఱడవి = సాంద్రారణ్యమనుటకు.—

బైసిన్ = గౌరవమును, భాగ్యమున్ = భాగ్యమును, కల్గి, మీపున్నెన = మీపుణ్యముచేత- (మీ యనుగ్రహమున-అనుట) అచ్చికంబు = కొరత, ఏమిన్ లేక = ఏమియును లేకుండా, నెమ్మదిన్ = శాంతముగా, సుగానన్ = సుఖముగా, ఉండుదుము.

బైసిన్,—ఏమిన్, అని యుత్వహీనముగా వాడవచ్చును.

(చూ. ప్రౌఢ. శబ్ద, 116; బాల. శబ. పుట. 134.)

ఉ. అయ్య పరాకు మాని తెలియన్ వినుఁ, ♦లచ్చనదేవుఁడున్ సిరా
మయ్యయు సీతనమ్మకొఱకై తొలుతన్ గనుపట్టు ముచ్చుబల్
దయ్యపు మూఁకఁ జెండిన పొలానకు మొన్నను వేఁటలాడుకోఁ
జయ్యనఁ బోయి యా యడవిచాయలఁ గంటిమి వాల్మెకంబులన్.

టీక.—అయ్య = ప్రభూ, పరాకుమాని = ఎచ్చరిక గలిగి, విను, లచ్చనదేవుఁడున్ = లక్ష్మణుడును, సిరామయ్యయున్ = శ్రీరాముఁడును, సీతమమ్మకొఱకై = సీతకొఱకు, తొలుతన్...మూఁకన్.— తొలుతన్ కనుపట్టు = తమకు మొట్టమొదట అగపడిన, ముచ్చు = మాయావులయిన, బల్దయ్యపుమూఁకన్ = గొప్ప పిశాచముల (=రాక్షసుల) సమూహమును, చెండినపొలానకున్ = సంహరించిన ప్రదేశమునకు, పోయి, ఆ యడవి, చాయలన్ = ప్రాంతములందు, వాల్మెకంబులన్ = గొప్పగొప్ప మృగములను, కంటిమి.

క. "కాకుదూఁతని, కాఱడవిం బఱచుచో నొకానొకచోటన్"

(చంద్రభాను చరిత్ర.)

సీ. "లేఁదీగ పులికిఁ గళ్లెము వెట్టి వయ్యాళిఁ
దోలుఁ గాఱడవి నీ సుందరుఁడు" (ఉ. రా. 7-392)

క॥ "కాఱడవిఁ బఱచు మృగముల నాఱడకుం దగిచి" (భా. ఆది. 4-19.)

♦ నవనాథ చరిత్రమున.—

"వినవయ్య రాజ, నా విన్నపం బొకటి
మును రామదేవర మ్రుచ్చురక్కసులఁ
జలమునఁ బోరిఁ గొని జయముచేకొన్న
పొలమునకును వేఁటఁబోయి వచ్చితిమి." (పు. 34.)

క. అందల మందల లే కెపు
డందలమందలయి యున్న వయ్యు మెకంబుల్
చెందామర ♦కొలనివలెఁ
తెందేపల వేమి సెప్ప? దేవుఁ డెఱుంగుఁ. ౬౭

టీక.—మెకంబుల్ = మృగములు, అందు = ఆవింజపుకొండ కాఱడవి యందు, అందల - మందల లేక = మితి మేర లేక, అల-మందలయి = అలల గుంపులవలెనయి, ఉన్నవయ్యు; అవి = ఆమృగములు, * చెందామరకొలనివలెఁ = సొగసైన తామరలకొలనువలె, (కొలనులోని తామరతంపరవలె, అని భావము కానోపును.) తెందేపలు = అసంఖ్యాకములు. (తెప్పలు + తెప్పలు = తెందెప్పలు, రూ. తెందేపలు.) ఏమిచెప్పఁ = ఏమనిచెప్పుదును; దేవుఁడెఱుంగుఁ = అవి యన్నో దేవుడేయెఱుగును. (మనుష్యులు లెక్కించి చెప్పజాలరన్నమాట)

♦ 'కొలనువలెఁ దెందెప్పలు' శ. ర. పా.

* పూ. టీ.—'ఎఱ్ఱనిదామరల చెలువువలెనే-మృగములు మిక్కుటములు.'

'చెన్నశబ్దము వృత్తియందు శోణార్థకము' (బాల. సంధి- 37) అను వాక్యము మీద ఆధారపడి పూ. టీ. కర్తలు 'చెందామర = ఎఱ్ఱని దామర' అన్నారు. కాని- ఎఱ్ఱదనమున కిందు ప్రసక్తిలేదు. కావున నిక్కడ వృత్తియందును చెన్నశబ్దము మనోజ్ఞార్థముననే ప్రయుక్తమైన దనుకొనుట యుచితము. అట్లు ప్రయోగించుట ప్రాచీనకవులకు సమ్మతమే -

సీ. 'చందురులో నున్న కందుఁ దా మఱఁగించు
తేఁటఁ జెందలల కొండియలు చెలఁగ.' (మల్ల. విప్ర. 1-68.)

'తామరల చెలువువలెనే మృగములు మిక్కుటములు'- అంటే యర్థమేమో?

'ఎఱ్ఱనిదామరలు' అనుటయును సరికాదు. ఎఱ్ఱని- నల్లని, మున్నగు గుణవాచకములలోని 'ని' కారముమీది పరుషములు సరళములు కావు. గసడదవలును కావు. కావున 'ఎఱ్ఱని తామరలు' అనవలెను.

1. "ఒడలు తెల్లని తురగోత్తము వాలంబు" (భార. ఆది. 2-34)

2. "అలకని తెల్వి' (హరి. ఉ. 7. ఆ.)

'తియ్యని బండు,- తియ్యనివండు; కమ్మనిజల్ల - కమ్మనిసల్ల' అనురీతి వ్యవహార మెందును వినబడుట లేదు. కాబట్టి, 'ఎఱ్ఱని దామర' లనుట సరికాదు.

| 'అందల పందల' అను పలుకుబడి నిఘంటువులలో లేదు కాని, లోకమున వాడుకలోనున్నది.

సీ. † కోల్పులు ల్మంపిల్లి గొటగొట మని రొప్పి
బలుసింగముల నైనఁ బట్టఁ జూచుఁ,
గండక్రొవ్వునఁ గన్ను గానక పందులు
బిరుదేనుఁగుల నైన నోరయఁజూచుఁ,
గాలుపుల్ దిని యామ్ము కవిసి మఱబోతులు
కారుపోతుల నైన ♦ గదుమఁజూచుఁ,
బోతరించి సివంగు ‡ లీతలాతలచేసి
గబ్బియెల్గుల నైన గిబ్బఁజూచు,

† శా. పా.—'క్రోల్పులుల్' = ('క్రోల్పులుల్ = పెద్దపులులు'- పూ. టీ) 'పెద్ద అను నర్థము నిచ్చు పదము 'కోలు'గాని క్రోలు కాదు. "కోలు= పెద్ద; కోలుపులి." (శ. ర.).—"కోలుపులి- A royal tiger." (బ్రౌను.)—భారతము (ముద్రితప్రతుల) లో 'కోలుపులి' యే పలుమాఱుకనబడుచున్నది. అయితే 'కోలు = పెద్ద; కోలుపులి, అన్న శ. ర. కర్తయే, 'గొటగొట' అను పదముక్రింద "క్రోల్పులుల్ మంపిల్లి" అను పాఠమును పఠించినాడు. కాని, బ్రౌణ్యములో- ఈపద్యము 'మంపిల్లుట' అను పదముక్రింద 'కోల్పులుల్' అను పాఠముతోనే యుదాహృతమైనది. పూ. ము. నను 'కోల్పులుల్' అనియే యున్నది. సూ. ని. 'క్రోలుపులి' అను రూపమును గ్రహించలేదు. 'కోల్పులి = పెద్దపులి' అనుటయే కాక, 'గొటగొట' అను పదముక్రింద 'కోల్పులుల్ మంపిల్లి' అనియే యుదాహరించినది.

ప్రాసమునను న్న యీ 'కోలుపులి' గమనింపదగినది.—

క. 'ఈ కోలుపులుల కతమున
నీ కాననమున.' (విష్ణు. పు. 5-275.)

'క్రోలుపులి'-ప్రోగులు, ప్రప్పు, ప్రగ్గము, క్రోతి, అను వర్గమునకు చేరినది కాబోలు!

♦ శా. పా.—'గదమఁజూచు'.—'కదము' అను క్రియ భాషలో లేదు. 'కవియఁజూచు' అని పూ. ము. పా.

‡ శా. పా.— 'ఈతలాతలసేచి' ('ఈతలాతలచేసి' - తంజ. పా.)

గీ. సామి, వాని చలంబు మచ్చరము బలిమి
యెక్కు డేవంక నే మని యెంచ వచ్చు
నొకటి నొక్కటి సడ్డసేయక మెలంగు
నా పొలంబునఁ దరతరం బై మెకములు. ౬౮

టీక.—కోల్పులుల్ = పెద్దపులులు, *మంపిల్లి = మత్తిల్లి (=మదించి) గోటగోటమని, కొప్పి = శబ్దించి, బలుసింగములనైనన్ = గొప్ప గొప్ప సింహములనైనను, పట్టన్ చూచున్ = గొప్పపట్టుయత్నించును.— పందులు, కండక్రొవ్వునన్ = మదాతిశయముచేత, బిరుసు †ఏనుఁగులనైనన్ = మదపుటేనుగులను సైతము, ఒరయన్ చూచున్ = ఢీకొనఁ జూచును.— మన్ బోతులు = మనుబోతులనెడి మృగములు, కాఱుపుల్ = దట్టముగా పెరిగిన పచ్చిక, తిని, అముకవిసి = పొగరెక్కి, †కారుపోతులనైనన్ = అడవి దున్నలనైనను. ‡గదుమఁ జూచున్ = గద్దింప గడగును.— సివంగులు = ఒకజాతి చిఱుతపులులు, పోతరించి = బలిసి, ఈతలాతలచేసి = తారుమారుచేసి, గబ్బి యెఱ్ఱలన్ = మదించిన యెలుగుగొడ్లనైనను, గిబ్బన్ చూచున్ = చంపబోవును, ('గిబ్బు' అను క్రియ నిఘంటువులలో లేదు.)

---

*పూ. టీ.—మంపిల్లి = నిద్రమబ్బుగొని.

ఆయడవిలోని పెద్దపులులు సింహములనైనను పట్టఁజూచుట 'మదముచేత' గాని 'నిద్రమబ్బు' చేత కాదు. 'మంపిల్లి = నిద్రమబ్బుగొని' అనునది పద్యభావము పూర్తిగా అవగతముగాని యనుచితపుటీక. శ. ర. కర్త 'మంపిల్లు = మత్తిల్లు (=మదించు) అని యర్థము చెప్పి, ఆయర్థమునకీపద్యమునే యుదాహరించినాడు. పూ. టీ. కర్త లదియు నెఱుగరు. అయితే బ్రౌణ్యమున 'మంపిల్లుట – నిద్రమబ్బుగావుండుట' అని యున్నది. అది సరియైన యర్థము కాదు. ఆయర్థమును పూ. టీ. వారల్లే యనాలోచితముగా గ్రహించుట పొరపాటు. నిద్రచేత సైతము మంపిల వచ్చును. కాని అది ప్రకరణోచితమయిన యర్థము (ఇక్కడ) కాదు.— 'మంపిలు= మత్తిలు' అనుట కింకొక ప్రయోగము. ద్వి. "పరలోక సౌఖ్య సంపదల మంపిలుము." (విష్ణుపు. ఉ. ౫. ఆ.) శ. ర.

† పూ. టీ.—'కారుపోతులన్ = మదించిన దున్నలను.'

కారుపోతనగా అడవిదున్నగాని, మదించిన దున్నకాదు. (చూ. శ. ర.)
"కారెనుపోతనఁ గారుదున్న యనఁగ వనమహిషంబొప్పు." (ఆం. భా. 2-83.)

‡ పూ. టీ.—గదమన్ = చంపుటకు.

వాని, చలంబు = పట్టుదల, పుచ్ఛరము, బలిమి = బలము, ఏమనియెంచ వచ్చుఁ = ఎంతనిచెప్పవచ్చును? (చెప్పవీలులేదని, భా.) ఒకటినొక్కటి, సడ్డసేయక = లెక్కపెట్టక, ఆహవంబునఁ = ఆయుద్ధమందు, మొకంబులు = మృగములు, తరతరంబై = గుంపులు గుంపులై, మెలంగును = వర్తించుచుండును. ('తరము A number or collective body'- బ్రౌను.)

గీ. జింకదాఁటులు మంచి తేజీల పిల్ల
లనఁగఁ దగి యుప్పరముదాఁటునప్పు డడ్డ
మైనఁ బడదాఁటు నెలలేడి నైన, దాఁటుఁ
జిఱుతపులి నైన, నే మని చెప్పవచ్చు. ౬౯

టీక.—జింకదాఁటులు = లేళ్ళమందలు, తేజీలపిల్లలనఁగఁ = ఉన్నత జాతి గుఱ్ఱపుపిల్లలోయన్నట్లు, ('తేజీనా నున్నతవాజిసైమై పిలస్నిల్లు',— ఆం. భా. 2-197) ఉప్పరము దాఁటు నప్పుడు = కుప్పించి దుముకునపుడు, నెలలేడినైనఁ = చంద్రునిలోని జింకనైనను; పడదాటును; (అంతటిలాఘవముకలది యని, భా.) చిఱుతపులినైనఁ = తమ్ముచంపి తినునట్టి పులినైనను, దాఁటును; (అంతగా నెగిరిపోవునని, భా.)—

'ఉప్పరముదాఁటు=పైకెగురు' అనుటకు,— 'అంటీనఁ గంధునో యనువేని నునుఁగాంతి యిరుగెలంకులకు నుప్పరముదాఁటు' (పరి. 8-101) కళ్ళ.— 'ఉదయపుం డలముదాఁక నుప్పర మెగసి." (నవనా. పు. 39.)

*గీ. ఏనుఁగుమదంబువఱదఁ †గారెనుపపాలఁ,
బంది నే వెల్లువలఁ జిక్కుఁ బొలుచెన్ను

'కదమఁ' అని మూలము; 'గదమఁ' అని టీక. ఏమయినను భాషలో కదుము - గదుము, అను క్రియలేగాని 'కదము' - 'గదము' అను క్రియలేలేవు. 'గదుము' అను క్రియనే వారు 'గదము' అనిరి కాఁబోలు! అట్లైనను, గదుము = గద్దించు (మా. శ. ర.) గాని 'చంపు' కాదు.— సీ. 'అదలించె గద్దించె నదలించె నసఁగను, గదిమెనంచనుమాటగాఁ జెలంగు.' (ఆం. భా. 3-125.)

*కొన్ని ప్రతులలో లేదు.—

†శా. పా.—'వఱద, గారెనుపపాలు, పంది నేవెల్లువలు,' (...మదజల ప్రవాహమును, ...యెనుముల పాలును, ...నేతి ప్రవాహములును చిక్కుఁబడి నట్టిదడి.'- అని. పూ. టీ.)

దఱుఁగదల మందు వేసవిఁ; దఱుమఁ గలుగఁ
జాల్, మెకాలందు దొప్పన జాతి పడును. ౨౦

టీక.—ఏనుఁగు మదంబుకలువన్ = ఏనుగుల మదజలపు వాగు చేతను, గారెనుప పాలన్ = అడవి బఱ్ఱెలపాలచేతను, పందినేవెల్లువలన్ = పందులనేతి ప్రవాహములచేతను (ఇక్కడ నెయ్యియనగా క్రొవ్వు = మేనిజిడ్డు. — 'నెయి వెల్లువల' - పాఠాం.) చిక్కఁబాఱు చెమ్మ = చిక్కఁబడియున్నతడి, మందు వేసవిన్ = మన్నుమండే యెండాకాలమునను, తఱుఁగదు = తగ్గదు. తఱుమఁగలుగన్ (=కలిగినను) చాలన్ = మనమూఁగ తరుముటకు యత్నించినచాలును, మెకాలు = మృగములు, అందున్ = ఆచిక్కని చెమ్మలో, (కాళ్ళు) జాతి, దొప్పనన్ = దబ్బున - పడును.

ఉ. ఉల్లములోన నే మనుచు నుందువొ యేనొకదబ్బు దబ్బెదన్
బల్లిదపున్వరాహములు భద్రగజంబులమీఁద †నాదికోఁ
బెల్లుగ నెక్కు వానికొసవెంట్రుక యొక్కటి రెమ్మ దీసినన్
జిల్లున వెల్లుఁ బో చమురు చిమ్మనగ్రోవని జిమ్ముకై వడిన్. ౨౧

టీక.—ఉల్లములోనన్ = నీ మనసులో, ఏ మనుచునుందువో = ఏమను కొంటున్నావో, ఏను = నేను, ఒక దబ్బు దబ్బెదన్ = ఒకమాట చెప్పెదను,

---

'ప్రవాహమును - పాలును - ప్రవాహములను చిక్కఁబడినట్టి తడి.'- ఇది అర్థశూన్యవాక్యము. చిక్కఁబడినది తడి; అందుకు కారణము ప్రవాహాదులు. కావున హేతువులయిన ప్రవాహాదులు తృతీయలో నుండవలెను. 'వఱదఁ(న్)', - వెల్లువలఁ జెలువారు చెమ్మ' అని పూ. ము. సను.- 'వఱద - వెల్లువలఁజిక్కఁ బాఱు చెమ్మ' అని, తంజ- ప్రతిలోను, తృతీయాంత పాఠములున్నవి. ఒక్క 'పాలు' మాత్రము ప్రథమాంతముగానున్నవి. అది ప్రమాదమైయుండును.

'కారెనుప' అనుటయును తప్పే. అడవి యను నర్థమునిచ్చునది 'కారు' గాని 'కాఱు' కాదు. కారు + ఎనుము = కారెనుము = అడవిబఱ్ఱె.

† శా. పా.—'అదుకోన్' ('అదుకోన్ = అనుకొనుటకు'- పూ. టీ.)

అదుకొను అను క్రియకు 'అనుకొను' అను అర్థము నిఘంటువులలో లేదు. ఉన్నను ప్రకరణోచితము కాదు.— "అదికొను = క్రోధముతో నూటిగాఁ బరుగిడు; ఎదుర్కొను." (సూ. ని.) "అదికొను = కన్నువేయు." (శ. ర.)

బల్లిదపుఁ వరాహములు = (ఆయడవిలోనుండు) బలిష్ఠములైన పందులు, ఎప్పుడుఁ, భద్రగజంబుల మీఁదఁ = భద్రజాతి యేనుగులమీద, ఆడికోఁ = మచ్చరమున దుముకుటకు, పెల్లుగఁ= మిక్కిలిగా, ఎక్కుఁ = విజృంభించి - పైపైకి పోవుచుం డును. (అంతగా పొగ రెక్కియున్న వన్నమాట.) కొనవెంట్రుక, కిమ్మి తీసి నఁ = ఒడిసిలాగినయెడల, చమురు = కొవ్వు, చిమ్మ...వడిఁ = చిమ్మిన గొట్టములో చిమ్మిన విధముగా, జిల్లునఁ వెళ్ళుఁ - పో = నిశ్చయముగా జిల్లున బయటికి వచ్చును. ('పో' 'పొమ్ము, నిశ్చయార్థంబునం దగు.' ప్రౌ. వాక్య. 22)

సీ. తామ శక్తిహాయంబులై మందమని సుమీ
మొగులు *నొచ్చినయట్లు లెగురుచుండు,
దిక్కాలములు మోచి రెక్కొందమని సుమీ
యల దరు ల్తాము గోరాడుచుండుఁ,
బాతాళ మటు సొచ్చి బ్రిదుకుద మని సుమీ
తామ వేమఱు భూమిఁ ద్రవ్వుచుండు,
మింటఁ జంపుచుఁ జేరి †మే లౌద మని సుమీ
తామ నుప్పరమును దాటుచుండు,

వ. 'వృషభంబును గాదికొను బెబ్బులియుఁబోలె.' (భా. విరా. 5.73)
మ. '...యేనుఁగుఁ జంపనాదిగొను సింగంబుఁ విడంబించి.'
(హ. హరి. 5-251.)
క. 'హాట్టెళ్ళ్లె గూటిగొని నీర్ణగలదద్రివ్వి...మెండుగొనియుండు జాగిలంబులుగాంచి.' (మను. 4-27)

పాఠభేదములు —

'ఆదుకో వెళ్ళగ నొక్కదాని.' (పూ. ము.) 'నాలుగేన్వెళ్ళెపు డెక్కడుండు. (మద. తాళ. పా,) 'నాలుగేఁ వేళ్ళగుడుండు' (మద. కాగితపుప్రతి.)

'నాలుగేఁ వేళ్ళగుడుండు'
'ఆదుకోఁ బెల్లగుచుండు.' —తంజ. తాళ. పాఠములు.

* పాఠాం.— 'నీర్దెచ్చినట్లెగురు' † 'మీఁదౌద'

ఆ. హరులు గరులు గిరులు హరిణంబు లనయంబు
తొలుతఁ బెద్ద †లరుఁగు నొళవెఱింగి;
యటులు పోవనిత్తు మఁటవయ్య తమఁ జుట్టి
పట్టి నేలతోడఁ గొట్ట కిపుడు? ౭౨

ఈ పద్యమున పెద్దపాదములు నాలుగింటికిని- చిన్నపాదములలోని, హరులు, కరుల, కిరులు, హరిణములు — అను నాలుగింటితోను వరుసగా అన్వయము.—

టీక.-హరులు=సింహములు, తొలుత=పూర్వము, పెద్దలు, అరుగు-ఒళవు= పోయినజాడ (=రహస్యము) ఎఱింగి = తెలిసికొని.—(పూర్వము, తమకులమున పెద్దయైన సింహ మొకటి శక్తికి వాహనమై, కిరాతులబారినుండి తొలగి సుఖమున్న మర్మమును తెలిసికొని అని భావము.) తాము, శక్తిహయంబులై = అట్లే ఆ శక్తికి (పార్వతికి) వాహనములై, ఉందమని సుమీ = బ్రతుకుదమని సుమా, మొగులు చొచ్చిన యట్టులు = మబ్బులలోనికి దూరుచున్నవో యను విధమున, ఎగురుచుండును.

కరులు = ఏనుగులు, తొలుత...వెఱింగి = తమకులము పెద్దలయిన కుంజరములు కొన్ని దిక్కూలను మోచుచు కిరాతుల బారి తప్పి సుఖమున్న జాడ విని, తామును, దిక్కూలములు మోచి = దిక్కూల అంచులను వహించి, కెక్కొంద మని సుమీ = సుఖపడుదమనిసుమా, అలదరుల్ = పెద్దపెద్ద కొండగట్లులను కోరాడుచుండును = కొమ్ములతో చెలగుచుండును.

కిరులు = పందులు, తొలుత...వెఱింగి = మునుపు, తమ కులమున పెద్దయైన ఆదివరాహము పాతాళమును జొచ్చి కిరాతుల బాధలేక హాయిగానున్న దన్న కథవిని, తామును అటు పాతాళమునుచొచ్చి బ్రతుకుదమని సుమా, వేము లుఙ్ = పలుమారు, భూమిని త్రవ్వుచుండును.

† శా. పా.—'పెద్దలెఱుఁగు నొళవెఱిఁగి' ('ఒళవు = ఉపాయము'- పూ. టీ.) 'ఒళవు' నకు, ఉపాయమనునర్థము కనబడదు. ఒళవు= మర్మము'(శ.ర.) 'ఒళవు - Secret intelligence' (బ్రౌను)

'పెద్దలరుగు సుళువెఱింగి' — తంజ. పా.

'పెద్దలెఱుగు నెళవెఱింగి' — పూ. ము. పా.

హరిణంబులు = లేళ్ళు, తొలుత...వెఱింగి = ఇంతకుమున్ను, తమకులమున పెద్దయయిన లేడి యొకటి చంద్రునిలోఁ జేరి కిరాతుల చేతుల కందక సుఖమున్న వార్త తెలిసి, తామును, మింటన్ = ఆకాశమందు, చందురుఁజేరి, మేలు వొదమని సుమీ = సుఖముగా నుందమనిసుమా, ఉప్పరమును దాఁటుచుండున్ = ఆకాశమున కెగురుచుండును.

ఇపుడు, తమన్ = ఆజంతువులను (మా.ప్రౌ. శబ్ద. 78) చుట్టి = నిర్బంధించి. పట్టి, నేలతోడఁ గొట్టక = చంపక, పోనిత్తుమఁటవయ్యా? (పోనిత్తు మని భా.— 'అఁటవయ్య' చూ. ప్రౌఢ. (క్రియా. 4-5-9.)

†మబ్బులను చూచి యేనుగు లనుకొని యెగురుట సింహములకు స్వభావము. స్వభావముగనే యెగురుటను, దేవలోకమున నున్న శక్తి కడకుపోవు పూనికతో ముందుగా చేయు లంఘనాభ్యాసముగా చెప్పుట చమత్కారము — కొండదరులను గోరాడుట యేనుగులకు సహజ గుణము. ఆ సహజగుణమును, ఇకముందు దిక్కూలములను మోయ నిశ్చయించుకొని, అందుకుగా నభ్యాసార్థము కొండలను మోయుటగా చెప్పుట చమత్కారము.— భూమిని కుళ్ళగించుట పందుల కలవాటు. ఆ యలవాటును, పాతాళమునకు పోవుతలపుతో భూమిని త్రవ్వుటగా చెప్పుట చమత్కారము.— చంగున పైకెగిరి దుముకుట లేళ్ళకు స్వభావము. స్వభావముగనే పై కెగురుటను, ఆకాశమునం దున్న చంద్రునిలో జేరు ప్రయత్నముగా చెప్పుట చమత్కారము.

సీ. * వెదుకుచే ల్కాఁబుపు దీసి దినంబుఁ గాపాడు
కమతీలు మా కేకలములు సుమ్ము,
‖కరిముత్తియపు రేకఁ ♦గనిపెట్టు సంగాత
కాండ్రు మా కల్ల సింగములు సుమ్ము,

---

† 'యే సంరంభోత్పతనరభసాః స్వాంగభంగాయ తస్మిన్
ముక్తాధ్వానం సపది శరభా లంఘయేయు ర్భవంతమ్'
మేఘ. 1-58.

* కొన్ని ప్రతులలో లేదు.— ‖ పాఠాం.—'గజముత్తియపు'.
♦ శా. పా.—'కనిపట్టు'. ('కనిపెట్టు' పూ. ము. పా,)
శ. ర. లో 'కనిపట్టు = వెదకిపట్టు' అనియున్నది. దానినిబట్టి, పూ. టీ.

జింకవేఁటలఁ గాచి జంకించి దొడ్డిఁ దో
    ల్గొల్లలు మాకుఁ ‡గోల్పులులు సుమ్ము,
పుట్టజున్నంగళ్ళఁ †బెట్టుంచు వాడుక
    కోమట్లు మా కెల్లగొల్లు సుమ్ము,
గీ. §వాటివాటిలో నింత తాటోటు చేసి
యటమటింపక యుండఁ బైయద్దికముగ
నేవఁ దిరుగాడు విశ్వాసు లెప్పుడు మాకు
జాగిలంబులు సుమ్ము మాసామికాన. ౭౩

టీక.— సామికాన = ప్రభూ, ('కాన' తెనుగు సంబోధనమునకు ప్రేమ వాత్సల్యద్యోతకముగా అనుప్రయుక్తమగును. ప్రౌ. శబ్ద. 15.) మాకు, ఏకలములఁ= అడవిపందులు, కలఁపుతీసి = పైరులోని చెడ్డమొక్కలను తొలగించి, పెసరుచేలు

వారు 'కనిపెట్టు'ను—'కనిపట్టు'గా మార్చినారు. పొరపాటు. 'కనిపట్టు' సరికాదు (చర్చకిది తావు కాదు.) 'కనిపెట్టు - To find out, discover.' (బ్రౌను.)

‡ శా. పా.— 'క్రోల్పులులు' (చూ. ౬౫ పద్యముక్రింద.).— 'గిరిదుర్గములఁ బూనికెలఁ గాయుచుతాఁ గోదా-రులు మాకు నెప్పుడు బెబ్బులులు సుమ్మీ'.— పాఠాం

† శా. పా.—'పెట్టించు' (ఇది పూ. ము. పా.)

కోమట్లు తేనె మొదలగు వస్తువులను అంగళ్ళయందు, 'పెట్టిఉంచు'వారు గాని, యితరులచేత 'పెట్టించువారు' గారు. పెట్టి + ఉంచు = పెట్టుంచు, అనుచో సంధి దుష్టమును కాదు. చేమకూర కవికే కాదు, తిక్కన మహాకవికిని ఆ సంధి యిష్టమే —

విజయ.—'అనవలసంటిఁ గాక.' (1-161) 'అటు చూపి టు నిటు చూపటు', (2-202) భార. 'అందుఁ బడి తేలాడు (తేలి + ఆడు) పలిగొడుగులు' (విరాట. 5-60.)

§ శా. పా.—'వాటిలో నిసుమంత' ('వాటివాటిలో నింత' పూ.ము.పా.) 'వాటిలోన - గ్రామ్య'మని శాస్త్రిగారి ఆక్షేపము. ఆక్షేపము సరియైనది కాదు (చూ. బాల. శర. పు. 51.)

కాపాడు, *కమతీలు = సేద్యగాండ్లు ('కమ్మతీఁడనఁగను...హాలికాభిధ' ఆం. భా. 2-29.)

అడవిజాతులవారికి వెదురుబియ్య మాహారద్రవ్యము:- కాళహస్తి మాహాత్మ్యమున బోయ యింటి వర్ణనము.— 'కీచక తండులంబులం బిండిగొట్టి కొట్రంబోసి యుప్పి గొప్పలుగాఁజేసి యావించిన కుడుములబానలు' (3-36)

వెదురుధాన్య మడవిపందులకును ప్రియమయిన పదార్థమే.—

చ. 'బలిమి నిఁకేమి చెప్ప విను, పందు వెదుళ్లవలీల మోరత్రో
పులఁబడఁ జొప్పవంచికొను పోలికవంచి, తదగ్ర ధాన్యముల్
సెలవుల ఫేన మట్టి పడ జిట్టలతోడ నె చప్పరించు న
వ్వేళము వరాహపోతములు భూవర, తొండములేని యేనుఁగుల్'

— మను. 4-18.

వెదురుధాన్యము తమకు ప్రియపదార్థమయినను, అడవిపందు లా చెంచులకు వెరచి, వెదుళ్ళజోలికిపోక ఆ చుట్టుప్రక్కలనుండు తుంగముస్తెలను - చెట్లదుంపలను మాత్రమే కబళించి తిని జీవించుచుండునని భావము.— సహజములయిన వెదురుటడవులను చేలుగను, స్వభావముగనే మొక్కమోడులను కబళించుటను కలుపుతీయుటగను, అడవిపందులను సేద్యగాండ్రుగను చెప్పుట చమత్కారము.

(2) సింగములు = సింహములు, కరిముత్తియపుఁ రేకల్ = ఏనుగుల తలల నుండి రాలిన ముత్యాల జాడలను, కనిపెట్టి = మెలకువతో తెలిసికొని, చెప్పు, సంగాతకాండ్రు = స్నేహితులు.

* పూ. టీ.—'కమతీలు = పైరుపండించు కూలివాండ్రు'.-'కమతీలు' సేద్యగాండ్రుగాని 'కూలివాండ్రు' కారు. కూలిపని, హాలికవృత్తి భిన్నకృత్యములు.

సీ. 'కూలిపనులుచేయ హాలికవృత్తికి
నోపుదు వీకృత్య ముచితమగునె?' (హరిశ్చ. 4-107)

క. 'దాసుఁడు భృత్యుఁడు నెంతయు
వాసిగఁబనిచేయువారు; వారలలోనన్
దాసుఁడు విలిచిన భటుఁ, డు
ద్భాసిత భృత్యుండు కూలిపనివాఁడెందున్.'

—విజ్ఞా. ప్రా. 36.

ఏనుగు తలయందు ముత్యములుండునని శాస్త్రము.—

"కరీంద్ర జీమూత వరాహశంఖ మత్స్యాహి శుక్త్యుద్భవ వేణుజాని,

ముక్తాఫలాని ప్రథితానిలోకే తేషాంతు శుక్త్యుద్భవమేవభూరిః"

(రత్నశాస్త్రము.)

సింహములేనుగులను చంపు ననియు, ఆ సింహములచే చంపబడిన యేనుగుల తలలనుండి రాలిన ముత్యములను చెంచులు తెచ్చుకొందురనియు, భా.-సింహములు స్వభావముగనే యేనుగులను చంపుటను, చెంచులకు ముత్యాలను సంతరించుటగాను, సింహములను చెంచులకు స్నేహితులుగాను చెప్పుట చమత్కారము.

(3) మాకు, కోల్పులులు = పెద్దపులులు, జింక పేటలఁ = జింకలనెడి గొఱ్ఱె (పోతు) లను, కాచి = మేపి ('కాచు to nourish' బ్రౌను) జంకించి = అదలించి, దొడ్డిఁ తోలు = దొడ్డిలోనికి తోలునట్టి, గొల్లలు.

జింకలను చంపితినుట పులుల కభీష్టమయినను, చెంచులకు వెరచి పులులా జింకలను చంపవనియు, అందువలన నవి యథేష్టముగా అడవియందుతిరిగి మేసి కదుపులుగట్టి సుఖముగా నుండుననియు, భా.—పులులను గొల్లలుగను, లేళ్లను గొఱ్ఱెలుగను, పులులు లేళ్ళను చంపకపోవుటను మేపి కాపాడుటగను, చెప్పుట చమత్కారము.

(4) మాకు, ఎల్గుగొడ్లు, పుట్టజున్ను = పుట్టతేనె, అంగళ్ళఁ = అంగళ్ళయందు, పెట్టుంచు = పెట్టియుంచునట్టి, వాడుకకోమట్లు = వాడుకగా ఇంటికి వలయు వెచ్చము నిచ్చు వర్తకులు.

ఎలుగుగొడ్లకు తేనె మిక్కిలి ప్రియమయిన ఆహారము. అయినను, ఆ చెంచులకు జడిసి అవి తేనెతెట్టెలను, ముట్టుకొనవని భా.— ఎలుగుగొడ్లను కోమటులుగను, తేనెతెట్టెలను, అంగళ్ళయందమ్మకమునకు సిద్ధముగా పెట్టియుంచబడిన తేనెగను చెప్పుట చమత్కారము.

వాటివాటిలోఁ = ఆయావస్తువులలో, తాటోటుచేసి = మోసముచేసి, ఆటమటింపకయుండఁ = కాజేయకుండునట్లు పై అద్దికముగఁ = పైకావలిగా, *ఏవఁ = మిక్కిలి జాగరూకతతో, కనిపెట్టి తిరుగాడు - విశ్వాసులు = పారాయిచ్చుచుండు నమ్మకమైన బంటోతులు, జాగిలములు.

---

* పూ. టీ. 'ఏవఁ = వ్యాజముచేత.'

'ఏవ'కు వ్యాజమనే యర్థ మేకోశమునను లేదు. "ఎచ్చరిక యొచ్చరింపేవ... యనవొప్పు నవధానము." (ఆం. భా. 1-188) ఏవ=యావ. (చూ. ౭౫ వ పద్యము) శ. ర. లో 'ఏవ = రోఁత' అని మాత్రమే యున్నది.

చెంచులకు అడవిపందులు సేద్యగాండ్రు; సింహములు నెచ్చెలులు; బెబ్బులులు గొల్లలు; ఎలుగులు వాడుక కోమట్లు; అనుటచేత ఆ చెంచుల దర్పమత్యంతమని వ్యంగ్యము. అట్లే, జాగిలములు సింహవ్యాఘ్రములమీద అధికారమును చలాయించు పారా జవానులనుటచేత, ఆ జాగిలములు సింహాదులకంటెను శౌర్యవంతములని వ్యంగ్యము.

♦ సీ. ఒకసింగ మల్లసత్తికిఁ గ్రుంగు సొచ్చుట
మా‡డాక కటునిల్వ నోడి కాదె?
వాలుఁదోల్పంది పాతాళంబుఁ దూఱుట
మాడాక కటునిల్వ నోడి కాదె?
హరిణాం బొకటి రాజు †శరణంబు చొచ్చుట
మాడాక కటునిల్వ నోడి కాదె?
వడి దచ్చియేనుఁగుల్ కడభూమిఁ జేరుట
మాడాక కటు నిల్వ నోడి కాదె?
గీ. కనుగలిగి ముందె తప్పించుకొనియెఁ గాక
కొట్టి కోలాహలము చేసి కూలఁ గ్రుమ్మి
చెండి చెకపిక లాడమా యుండె నేని?
మించి పోయినసుద్దుల నెంచనేల. ౭౪

♦ కొన్ని ప్రతులలో లేదు.

‡ శా. పా.—'మాధాక...నోడి కాదె.'

ఈ పాఠమున డ-ధ ప్రాసము; అప్రశస్తము. 'డాక' సాధురూపము. (చూ. శ. ర.) వాడుకలో, దారము - ధారము; గాలి - ఘాలి; బావి - భావి; అయినట్లే, డాక - ధాక, అయినది.

† శా. పా.—'శరణంబుఁ జొచ్చుట.'

శరణముచొచ్చు; శరణుచొచ్చు, అనునవి క్రియలు. కావున 'శరణంబు = శరణును, చొచ్చు = ప్రవేశించు' అను నర్థముగా, 'శరణంబుఁ జొచ్చు'; 'శరణుఁజొచ్చు' అనుట సరికాదు. (చూ. శ. ర.) శాస్త్రిగారి వ్రాతలలో సర్వత్ర అసాధురూపమే కనబడుచున్నది.

టీక.—ఒక సింగము, అల్ల...సొచ్చుట = ఆశక్తి (పార్వతి) క్రిందదూరుట (వాహనముగా నుండుట యని భా.); వాలు తోల్పంది = మిక్కిలి శౌర్యము కలదియైన ఆదివరాహము, పాతాళంబుఁ దూఱుట= పాతాళలోకమున తలదాచుకొనుట (సముద్రమున మునిగిన భూమి నుద్ధరించుటకు దానిక్రిందికిపోవుట-అని భా); హరిణంబు = జింక-ఒకటి, రాజు౯ శరణంబు-చొచ్చుట = ప్రభువు నాశ్రయింయించుట. (చంద్రునిలో (మచ్చగా) నుండుట యని-భా.); దచ్చిఏనుఁగుల్ = అష్టగజములును ('తనరు నిరునాలు గెనిమిది దచ్చి యనఁగ'—ఆం. సం.) కడభూమిఁజేరుట = ఎవరికిని అందుబాటు గాని కట్టచివర ప్రదేశమున నుండుట (కడ భూమి = దిగంతము, అని. భా. 'దెస దిక్కు కడ యన దిశ యొప్పు'-సాంబ. దేవ. ౨౦.) మాడాకకు = మా దెబ్బకు, అటునిల్వ౯ ఓడి కాది = నిలువలేకనే కదా. కనుగలిగి = జాగరూకతగలిగి, ముందె-తప్పించుకొనియెఁగాక = బ్రతికిపోయినవిగాని. ఉండేనేని = ఇప్పుడిక్కడ ఉన్నయెడల, కొట్టి కోలాహలము చేసి = అల్లకల్లోలముచేసి, కూలఁగ్రుమ్మి = పడబొడిచి, చెండి = చంపి, చెకపికలాడమా = కకపికలుచేయుమా! మించిపోయిన సుద్దుల౯ = కడచిపోయిన కథలను, ఎంచనేల = అనుకొనియేమి ప్రయోజనము!

'క్రిందు సొచ్చుట' జాతీయము. "వాడిక్రింద జొరబడ్డాడు"-వానికి లోబడి వాని నాశ్రయించుకొని యున్నాడు అని భా.

క. * కైవడి మెకములఁ గుమ్మొడి
కైవడి మాయావ చేవ కనఁ బోయెనుగా
దేవర మా దేవరవలె
వేవేగమె సామి, వేఁట విచ్చేయువయా. ౨౫

టీక.—కైవడి౯ = చేతి జవముచేత (కైవడి యనంగఁ దగు రీతి, కరజవంబు'- ఆం. భా. ౩-౭౨) మెకముల౯ = మృగములను, కుమ్మొడి కైవడి౯= (మేము) పొడుచునట్టి విధమును, ♦ మా, యావ – చేవ = మాకుగల మెలకు

---

*ఈపద్యము పూ. ము. లో. పా ర పా టు న ౨౬ వదిగా ముద్రితమైనది. దానిని గమనింపక శాస్త్రిగారును, వారినినమ్మి వావిళ్లవారును, అట్లే అశ్రమముగనే ముద్రించినారు. (తంజ. తాళ. ప్రతిలో ౨౫ వదిగానే యున్నది.)

♦ పూ. టీ.—'మా - ఆవ = జ్ఞానము'

వను — ధైర్యమును, కనఁబోయెదుగా = చూచెదవుగదా! దేవర = ప్రభూ, †మా దేవరవలెన్ = మాపాలి దేవునివలె, సామి, వేవేగమె = శీఘ్రముగా, వేఁట విచ్చేయావయ్యా = వేటకురావయ్యా. ('యావ'—'ఏవ' కు వ్యావహారిక రూపము)

చ.*అన విని మందహాస మొలయం ¶దమితోడ విభుండుపోండు మీా
వెనుకనె వత్తు, నన్నియును వేఁటకు నాయితపెట్టుఁ డిప్పుడే,
యని యచిరత్న ♦రత్న ఖచితాభరణంబులు పట్టుకోక లి
చ్చినఁగొని చెంచుఱేండ్రడపు సింగఁపు బూఁగఁదునై ముదంబునన్.

టీ.—అనన్ - విని, విభుఁడు = రాజు, మందహాసము = చిరునవ్వు, ఒలయన్ = ఒప్పగా, (అనగా చిరునవ్వునవ్వి.) తమితోడన్ = ఉత్సాహముతో- (మీరు) పొండు - (నేను) మీ వెనుక నేవత్తును; వేఁటకున్, అన్నియును = కావలసిన యెల్ల పరికరములను, ఇప్పుడే, ఆయితపెట్టుఁడు = సిద్ధపఱుపుడు. అని, అచి... పంక్తులు.—అచిరత్న = నూతనములైన, §రత్న = రత్నములను, ఖచిత = చెక్కిన ఆభరణంబులు = సొమ్ములును, పట్టుకోకలు = పట్టువస్త్రములును ('చేలమలరుఁ బుట్టంబు దువ్వలువ చీర కోక వలువయనఁగ.' ఆం. సం. మాన. 27) ఇచ్చినన్ (

'యావ'ను 'ఆవ' యనుకొనుట తెలియామి. 'ఆవ = జ్ఞానము' అని టీక వ్రాయుట సాహసము.

† పూ. టీ.—'మాదేవరవలెన్ = లక్ష్మీభర్తయైన విష్ణువవలెనే, అతిశీఘ్రముగానే రావయ్యా.'

చెంచులు రాజును 'విష్ణువువలెనే — శీఘ్రముగానే, రమ్మన్నారట! వట్టి మాట. అతుకనివ్రాత.—'మాదేవర; భూదేవర; క్ష్మాదేవర' అను మిశ్రసమాసములు అశ్రుతచరములు. అదియట్లుండగా, పద్యమున కవి చెంచులకు - పాత్రోచితభావగా, అచ్చ తెనుగు పదములనే వాడినాడు. కావున నిందు 'మా' అను సంస్కృత పదమును చొప్పించుట తప్పు.

*ఇది శా. ప్ర. ౪, ౭౫ వ పద్యము.— అందువలన అన్వయాక్రమమునకు భంగము.

¶ శా. పా.— 'తమతోడ.'— రాజు చెంచుల కాభరణాదుల నిచ్చినది 'తమితోడ' గాని 'తమతోడ' కాదు. ('తమి'—తంజ. పా.)

♦ శా. పా.—రత్నఖచితాభరణాంబర పంక్తులిచ్చి పంచిన.'—'ఆభరణంబులు వేడ్కతోడ నిచ్చిన.'-పాఠాం.

§పూ.టీ.- 'రత్న ఖచిత = రత్నములతో చెక్కఁబడిన సొమ్ములయొక్కయు'

కొని = తీసికొని, చెంచు (పండు?), ముదంబునన్ = సంతోషముచేత * సింగఁడు బూరఁడును - ఐ = ఉప్పొంగి (=సంతోషమున నుబ్బితబ్బిబ్బై)

—: వేటసన్నాహము :—

క. చనిరంత వేఁటఁ బోవఁ
జన మీరాయిత్తపడి వెసన్ రండనుచున్
జనవరులన్ జనవరులన్
‡ మనసరులన్ దొరల ననిపి మహిపతి దానున్. ౨౨

టీక.—చనిరి = (చెంచులు) పోయిరి. అంతన్ = అటుపిమ్మట, వేఁటఁ బోవన్ = వేటకుపోవుటకు, చనన్ = తగునట్లు, మీరు, ఆయిత్తపడి = సిద్ధపడి, వెసన్ = త్వరగా, రండనుచున్,- జనవరులన్ = రాజులను, † చనవరులన్ =

ఆభరణములయందు రత్నములు చెక్కఁబడును గాని, రత్నములలో ఆభరణములు చెక్కఁబడవు.

* పూ. టీ.—'సింగఁడు = సింహమువంటివాఁడు, బూరఁడున్ = పూరించినవాఁడును.'

'బూరఁడ'నగా పూరించినవాఁడట! ఏమిపూరించినవాడో? అసలాయర్థమున కాకరమేమో? ప్రయోజనమేమో? పూ. టీ. లో తెలదు. శ. ర. కర్త 'సింగఁడు = కోపించినవాఁడు, బూరఁడు = విజృంభించినవాఁడు' అన్నాడు. కాని, అట్లా పదములను విడదీసి యర్థము చెప్పుట సరికాదు. 'సింగఁడు = కోపించినవాఁడు' అనుటయు సరికాదు. 'ఉత్సాహమున పొంగి' - 'విజృంభించి' అను అర్థములలో 'సింగఁడు బూరఁడై' అనుట జాతీయముగా కనబడుచున్నది.—

చ. "నిరుపకారకృత్యముల్, గుతిగడవం బ్రియంబు తమిఁ గొండలు కోటులు చేసి చెప్పితిన్. ఉ. చెప్పిన సంతరంగమున సింగఁడు బూరఁడునై." (వేం. పం. 4-52)

‡ శా. పా.—'మన సరలన్' ఇది యర్థములేనిమాట. వావిళ్లవారిపాఠము నే గ్రహించినాను. పూ. ము. లో 'మన సలరన్' అని యున్నది. పూ. టీ. లో, 'మనసు అలరన్ = మనస్సు సంతోషింపఁగా' అని యున్నది. జనవరులన్ - చనవరులన్ - దొరలన్, అను పదసలో, నడుమ 'అలరన్' అని యుండుట శబ్దాలంకారభంజకము. కావున 'మనసరులన్' అని యుండుట యుచితమని నేను భావించినాను.

† పూ. టీ—చనవరులన్ = 'స్నేహితులను'

ఉద్యోగులను, మనసరులన్ - §దొరలన్ = మనస్వులయిన సేనానాయకులను అనిపి = పంపి, మహిపతి, తానున్ = తానుగూడా (ముం అ.)

'మనసరి = మనస్వి' అనుటకు.—

క. 'అనయము నిజపరివారం
బనయముగా కుండ నచట నతిశౌర్యమునన్
మనసరియే కేసరి యని
మనసరి రా కొమరుమూఁక మను మనుఁటిలన్.' (రామా. 1-188.)

(శ. ర. లో 'మనసరి=బుద్ధిమంతుఁడు.' అని యున్నది. అది సరియైన యర్థము కాదు.)

చనవరి = చనవుకలవాడు, స్నేహితుడు; ఇది యౌగికమయిన యర్థము. 'రాజకీయోద్యోగి' అనునది రూఢ్యర్థము. (శ. ర. లో లేదు) 'చనవరి = A courtier, a favourite, a pet, (బ్రౌను) రాజసంబంధి జనులను చెప్పునప్పుడు రాజకీయోద్యోగి (=సేవకుడు) అనునదే సంప్రదాయార్థము.

(1) మ. 'నాయకుల్ గాయకుల్, చనవర్లున్ గణికాజనంబులను
బల్ సామంతులున్ మంత్రులున్.' (చంద్రరేఖా. 3-11)

(2) ద్విపద—'చతురులై నుతికెక్కు సన్మంత్రులార,
చనవరులార, కైరా సామంతులార' (గౌ. హ. 2-389)

('చనవరు' లను, శాస్త్రిగారు లఘుటీక వ్రాయక వదలినారు.)

(3) గీ. 'అన్నిటికిఁ దానె చనవరి యగుచుఁ దిరుగ
నావిధము చెల్లఁ గదు దేవదేవిరోసి.' (మల్ల. విప్ర. 4-15)

(చనవరి యగుమన్ = నౌకరగుము, అని యర్థము.)

§ పూ. టీ — 'దొరలన్ = ప్రభువులను'

పైన 'జనవరులన్ = రాజులను' అని చెప్పి, మరల దొరలన్ = ప్రభువులను అని చెప్పుట, పునరుక్తిదోషము. కావున 'దొరలన్ = సేనానాయకులను' అనుట యుచితము. దొర = సేనానాయకు డనుటకు.—

క. 'తనదొరలుఁ దానుదారక
దనుజేంద్రుఁడు కార్తికేయుఁదాఁకిన.' (భా. శల్య. 2-188.)

సీ. 'బలములు గెడసినఁ గలగుండు వడ దొరల్
దొరలు ద్రెళ్ళినఁ బొదల్ దూఱుబలము' (చంద్రా. 6 అ.)

‡ గీ. అంతిపుర మేఁగి మజ్జనం బాడి వేఁటఁ
*బోవుతమి డేగపదనుగ భోజనంబు
సేసి యాఖేటవిహరణోచితము గాఁగఁ
దత్తఱంబునఁ గైసేసి; ♦బిత్తరముగ. ౭౮

టీక.—అంతిపుర మేఁగి = అంతఃపురమునకుపోయి, మజ్జనంబాడి = స్నానముచేసి, వేఁటఁబోవుతమిన్ = వేటకుపోవు ఉత్సాహాతిశయముచేత, డేగపదనుగన్ = త్వరత్వరగాను - మిక్కిలి తేలికగాను, భోజనంబుచేసి, ♪ఆఖేట... గాఁగన్ = వేటయందలి సంచారమునకు తగినట్లుగా, తత్తఱంబునన్ = అదరబాదరగా, కైసేసి = అలంకరించుకొని.— బిత్తరముగన్ = సొగసుగా, (సుందరి కన్యకము)

డేగపదను.— డేగ, యిటువచ్చుచూ ఒకచేపను, అటు పోవుచూ ఒక పిట్టను తన్నుకొనిపోయి తినును. రాజును అట్లే (అరగంటసేపు కూర్చుండి ఆకళముగా పట్టింపక) అటొక ముద్ద యిటొక ముద్దగా భుజించెనని, భా.

---

‡ ఈ పద్యము పూ. ము. లో లేదు.

* తా. పా.— 'వేఁటఁబోవుతతి' ('తతిన్ = సమయమందు' అని, పూ. టీ)

డేగపదనుగా భోజనముచేయుటకు కారణము వేటకు పోవుటయందలి 'తమి' గాని, వేటకుపోవునట్టి 'తతి' కాదు. పూ. టీ. లో 'డేగపదను' త్యక్తము. పూ. టీ. కాగితపు వ్రాత ప్రతిలో 'డేగపదనుగన్ = శ్యేనపక్షముగా' అని యున్నది.

♦ తా. పా.—'చిత్రరుచుగ' ('చిత్రరుచుగన్ = ఆశ్చర్యముగా, కైసేసి = అలంకారముచేసికొని' అని, పూ. టీ.)

ఆఖేట విహారణోచితముగాఁగన్ కైసేసి, అని ముగియుచుండగా, మరల 'చిత్రరుచుగన్ కైసేసి' అని యన్వయించు టెట్లు? ('బిత్తరముగ' అని, తంజ. తాళ. పా.)

♪ పూ. టీ—'ఆఖేట విహరణము = వేటయొక్క క్రీడ.' ...
'వేటయొక్క క్రీడ' అనుట తెనుగు సంప్రదాయము కాదు.

సీ. †ఒంటుముత్తెములతో నొంటుకెంపులకాంతి
చెక్కులజవ్వాదిఁ జికిలిసేయ,
♦హురుమంజిముత్యాల యొరగుపాగ మెఱుఁగు
నొసలిబిత్తరిఁబొట్టు ముసుగు వేయ,
జాతినీలపుఁదాళిచాకచక్యప్రభల్
కస్తూరినెఱిపూఁతఁ గుస్తరింప,
సొగసు *సూర్య పటంపు సురెవాలు ¶మైఁ దక్కు-
హొంబట్టుదట్టిపై నొలగింపఁ,
గీ. జేతివజ్రంపుఁబిడితోడి చిక్కటారి
చాయ వలెవాటుదుప్పటి ‡సంకుఁదోమ,
రాచిలుక తేజి నెక్కెడు రౌ తనంగఁ
జక్కఁదన ముప్పతిల్లంగ జనవిభుండు. ౨౯

టీక.—ఒంటుముత్తెములతోన్ = అంటుజోడులోని ముత్యాలతో, ('పోఁగనఁ గర్ణవేష్టన సంజ్ఞయై వెలయుఁ దద్విశేషాభిధానమై చెలఁగు గంటీలొంట్లు.' ఆం. భా. 2-148.) ఒంటు = కూడియున్న, ('ఒంటు To agree with one's health'.- బ్రౌను) కెంపులకాంతి, చెక్కుల జవ్వాదిన్ = చెక్కిళ్ళయందలి జవ్వాజియను సుగంధద్రవ్యమును. చికిలిసేయన్ = మెరుగెక్కిం

† గా.పా.—ఒంటిముత్తెములతో నొంటి కెంపులకాంతి.'—

ఇది పూ. ము. పాఠము. వావిళ్ళవారి ప్రతిలోను ఈపాఠమే యున్నది. అర్థమేమో పూ. టీ కర్తలు చెప్పలేదు. మద. వ్రాతప్రతిలో- 'ఒంటుముత్తెములతో నొంటు' అను పాఠము లభించినది.—

♦ పాఠాం—హురుమంజిపూసల నొరగ బాఱు మెఱుంగు - నొసలిబంతికి బెట్టు ముసుగు వేయు.' (పూ. ము.) 'యొరగు బాగు మెఱుంగు.' (తంజ. తా. పా.).—

* 'సూర్యపుటంపు.'

¶ గా. పా.—'మైతళుక్కు'

‡ గా. పా.—'సంకు దోఁప' ('సంకుదోఁడు' పూ.ము.; మద. తాళప్రతి.)

పగా.—(ముత్యాలకాంతియు, కెంపులకాంతియు మిశ్రమైనయెడల జవ్వాజి రంగేర్పడును. అందువల్లనే చెక్కిళ్ళయందు పూసియున్న జవ్వాజిపూత ఆ మిశ్రకాంతితో కలిసి మరింత ప్రకాశించినదని, భా.)— ♦ హురు... మెఱుంగు = హురుమంజిదేశపు ముత్యాలు కూర్చిన వంక తలపాగా యొక్క కాంతి, నొసలి చిత్తరిబొట్టుతోన్ = నొసటనున్న సొగసుగపు తిలకమును, ముసుంగు వేయన్ = కమ్ముకొనగా.— (తలపాగ ముత్యాల తెల్లని కాంతి నొసటి తెల్లని తిలకముతో కలిసి ప్రకాశించినదని, భా.)—

తెల్లని బొట్టుధరించు ఆచారము కలదు.

"స్నానవారి ఘటరాజ దుకోజా,
గౌర మృత్తిలకబిందు ముఖేందుః,
కేశశేష జల మౌక్తికదంతా
తం బభాజ సుభగాప్లవనశ్రీః." (నైష. 21-16)
"చంద్రరజమున నొక పూర్ణచంద్రవదన
చంద్రమండల తిలకంబు సఖికిఁ దీర్చె." (శృం. నై. 8-100)

జాతినీలపుతాళి = మేలయిన నీలముల పతకముయొక్క, చాకచక్యప్రభల్ = చకచక కాంతులు, కస్తూరి నెఱిపూఁతన్, కుస్తరింపన్ = బుజ్జగింపగా.— (నీలముల కాంతియు కస్తూరివర్ణమును నలుపే కావున ఒండొంటితో కలిసి ప్రకాశించినవని, భా.) సొగసు = అందమైన, సూర్యపటంపుసురెవాలు = *మొకమల్ ఒరతోడి చురకత్తి, మైన్ = పార్శ్వభాగమున, తళుకు...ధట్టిపైన్ = కాంతులీనుచున్న బంగారువన్నె పట్టుదట్టిమీద, ఓలగింపన్ = (కొలువై) యుండగా (రాజు పట్టుదట్టీకట్టుకొని,

♦ భ్రా. టీ.—'హురుమంజి = శ్రేష్ఠమైన.'

'హురుమంజి' ఒకదేశము. ఆదేశపు ముత్యములు శ్రేష్ఠములని ప్రసిద్ధి. అంతేగాని, 'హురుమంజి'= శ్రేష్ఠమైన-అనునర్థమునిచ్చు విశేషణము కాదు. అనగా, హురుమంజి కవిత్వము; హురుమంజిపాట; హురుమంజికూర, అని విశేషణముగా వాడకూడదు

* భ్రా. టీ.—'మొకమల్ పట్టుయొక్క- కత్తియొక్క- మైతళుకు= దేహకాంతి,...కాసెమీఁదను కొలువుతీరియుండగా-ప్రకాశింపగా.'

పట్టుకును, కత్తికిని దేహముకలదా? కత్తి ఒరలోగదా ఉండునది? దాని కాంతి కాసెపైని ప్రకాశించుటెట్లు?

మొకమల్ పట్టు వేసికుట్టిన యొరలో కత్తిని పెట్టి, దానిని దట్టీమీద ఒకవైపున వ్రేలాడదగిలించుకొన్నాడని, భా.)

చేతి...చాయ.— చేతి = తనచేతనున్న, వజ్రంపు పిడితోడి = వజ్రపు పిడిగల, చికట్టారి = (చికి + కటారి) చిన్నకత్తియొక్క, చాయ = కాంతి, వలెవాటు దుప్పటి ❨ సంకుఁ = వల్లెవాటువస్త్రము నెడు శంఖమును, తోమఁ = పరిశుద్ధిచేయఁగా.— (చికిలిచేసిన కత్తియొక్క తెల్లనిడాలు, శంఖమువలె తెల్లనైన వల్లెవాటుపై ప్రసరించినదనియు దానిచే వల్లెవాటు వస్త్రము మిక్కిలిగా ప్రకాశించినదనియు, భా.):— రాచిలుక...తనంగఁ = మన్మథుడో అన్నట్లు (మన్మథునికి చిలుక వాహనము.)

గీ. నగరు వెలువడి వేఁటసన్నాహమునను*
హితులు మన్నీలు దుర్గాధిపతులు దొరలు
వేత్రహస్తులు రౌతులు వీరభటులు
బలసి ♦యిరువంకలను జేరి కొలిచి రాఁగ. ౧౦

టీక.— వేఁట సన్నాహమునను = వేటకుపోవు ప్రయత్నముతో, హితులు, మన్నీలు = చిన్నచిన్న రాజులు (మన్నెమునగా సన్మానించియిచ్చిన భూభాగము, అట్టిప్రదేశములకు ప్రభువులయినవారు మన్నీలు.) దుర్గాధిపతులు = కోటలుఁగల పెద్దరాజులు, దొరలు = సేనానాయకులు, వేత్రహస్తులు = బెత్తాలవారు,

---

❨ పూ. టీ.—(చిన్నబాకుయొక్క కాంతిచేత) 'సంకుదోఁప = సందేహము కలుగఁగా.'

ఏమి సందేహము కలిగినదో! ఆసందేహము కలుగుటకు కారణమేమో! పూ. టీ. లో తేలదు. అసలు 'సంకు' అను పదమునకు 'సందేహము' అను నర్థమెక్కడనున్నదో నాకు కనబడలేదు. 'సంకు' శంఖ శబ్దభవము. 'శంక' శబ్దభవము కాదు. (చూ. శ. ని.)

"సంకు వలమురి యనఁగ శంఖము వెలయు." (సాంబ. దేవ-14)

'దోఁప' అనుపాఠముతప్పు. 'సంకుదోమ' అను పాఠము, పూ. ము. నను, శ. తా. ప్రతిలోను, ఉన్నది.

*శా.పా.— 'సన్నాహమునకు.' (ఇది పూ. ము. పా.)

♦పాఠాం.— ఇరుదెసబలముంకి'— 'ఇరుపక్కియలను'

రాతులు = రాహుత్తులు (= గుఱ్ఱపురౌతులు) వీరభటులు = వీరులయినబంట్లును, బలసి = పరివేష్టించి, ఇరువంకలను = కుడియెడమలను, చేరి, కొలిచిరాఁగా, (రాజు) నగరువెలువడి = అంతఃపురమునుండి వెలువడి (ముందరికన్వయము)

సీ. మురువైన చక్కని మొగముట్టు సవరించి
నవరత్నమయ ఖలీనం బొనర్చి
పచ్చసూర్యపటంపుఁ బల్లంబు ఘటియించి
*బిరుదుఁదలాటంబు నిరవుకొలిపి
చికిలి నొకాటంపుఁ బికిలి కుచ్చు లమర్చి
యపరంజిపక్కెర యలవరించి
సమకట్టుజల్లులు సమకూర్చి యిరువంక
నొరకసింగిణిపొదుల్ గూర్చికట్టి
గీ. పంచకము లొమ్ము విరిని యై పరిఢవిల్ల
మోడి శిర సెత్తరముఁ గల్గి మొయిలులోని
జలము తేనొప్పు పాదరసంబు వంటి
యుత్తమాశ్వంబు సాహిణి యొకఁడు నిలుప. ౮౧

టీక.—మురువైన = సొగసైన, మొగముట్టు = గుఱ్ఱముముఖమునకు తగిలించు భూషణము, ('మొగముట్టనఁగ నశ్వముఖభూషదనదు.'-ఆం. భా. 2-199) సవరించి, నవరత్నమయ ఖలీనంబు- ఒనర్చి = నవరత్నములు చెక్కిన కళ్ళెము పెట్టి, పచ్చ... పల్లంబు = పచ్చని మొకమల్ పట్టుజీను (పల్లము. ప్రి. పల్యాణము)

---

* శా. పా.—'బిరుదుఁదలాడంబు' ('బిరుదైన తలగడను.'–రూ.టీ.)

గుఱ్ఱము తలమీద బిరుదుగా నుంచదగినది 'తలాటము' గాని 'తలాడము' కాదు. 'తలగడ' కానే కాదు.

(1) సీ॥ "తలాటమంచనఁగ నశ్వశిరోధి, భూషణసంజ్ఞయై పొసగుచుండు"
(ఆం. భా. 2-199)

(2) "తలాటము = (తల + ఆట.) పికిలిపిట్టల ఈకలు లోనగు వానిచే నేర్పఱచి గుఱ్ఱము నెత్తిని నిలువుగా నమర్చెదు తురాయి."
(శ. ర.)

ఘటించి = అమర్చి, బిరుదు తలాటంబుగా = బిరుదైన తురాయిని (=తలకుచ్చును) ఇరవుకొలిపి = శిరసుపై నెలకొలిపి: చికిలి = మెరుగులుపెట్టిన, చొకాటంపు = అందమయిన, పికిలికుచ్చులు = పికిలిపిట్ట యీకలతో కట్టినకుచ్చులు, అమర్చి; అపరంజిపక్కెర = మేలిమి బంగారు కవచము, ('కళ్యాతనుత్రాణ మడరుఁ బక్కెరయన.'- ఆం.భా. 1-199. ఇక్కడ కవచమనగా గుఱ్ఱముదేహముమీద కప్పు వస్త్రమని, భా.] అలవరించి = అలంకరించి; సమకట్టుజల్లులు = కవచమునకు సంబంధించిన జాలరులు, సమకూర్చి; గొరక = బాణములయొక్కయు. (గొరక, ప్రి.

---

(3) 'పీలికుంచె తలాటంబు పేరాజంబు.' (మను. 4-28)

('పీలికుంచె తలాటంబు = పికిలిపిట్ట యీకెల తురాయిన్ని'- జాబూరు వారిటీక)

(4) సీ. 'జేజేలరాయని తేజీ తలాటమై
పరఁగెడు పికిలిప్రాబంతియనఁగ.' (యయా. 2-104)

(5) సీ. 'ఉపసుధర్మాస్థాని నున్న వేలుపుఁగత్త
లానికి బట్టు తలాటమనఁగ.' (వరాహ. 4-145)

(6) సీ. పచ్చలుగూర్చిన పయిఁడి పుట్టముమీఁద
కెంబట్టు జిగి తలాటంబుతోడ.' (చిత్రభార. 4-19)

ప్రాచీన ముద్రణమునను, పెక్కువ్రాత ప్రతులలోనుగూడా 'తలాటంబు' అనియేయున్నది. అంతేకాక, యీ సారంగధరకు మూలమయిన నవనాథ చరిత్రమున సైతము— 'బిరుదు తలాటంబు పీలిజల్లొడలు' (పుట. 36) అనియే యున్నది. అయితే, తంజ, ప్రతులలో నొకదానిలోమాత్రము 'తలాడంబు' అని యున్నది. మరిన్ని 'తలాడంబు' అనుపదము (వావిళ్ళ) ఉ. రా. 7- 897 లో సీ. 'కళుకు నీలంపు సింగంపుఁ దలాడంబు.' అన్నచోటగూడా కనబడుచున్నది. కాని, నిఘంటుకర్తలెవ్వరును ఆరూపమును గ్రహించలేదు. తలాడము, తలాటమునకు రూపాంతరమయినను 'తలగడ' యన్నయర్థము మాత్రము కేవల మసమంజసము. బొత్తిగా అనుచితము.

సింహతలాటము; (= సింహలలాటము) సింహతలాటపు ముసుగులు; పులి తలాటము, లోకమున బిరుదచిహ్నములు.

1. ద్వి —'సిరిగుల్కు రత్నాలసింహతలాట, బిరుదాంకములఁజాలఁ బెంపొందు జవన, తురగంబునెక్కి.' (సా. చ్రి. పు. 9)

ఖురాలకము,—'చిన్న నేజయును నమ్ము చెలఁగును గొరకనా' ఆం. భా. 5-44.) సింగిణి= కొమ్ముతోఁ జేయఁబడిన ధనుస్సులయొక్క-యును. (సింగిణికి మొదటిరూపము సింగాణి. ప్రి. శార్ఙ్గము.) పాదుల్ = కట్టులు.— *పంచకము = పిరుదుభాగము, బొమ్మ = ఎదురురొమ్మున్ను, వెడవిదై = విశాలమై, పరిఢవిల్లఁగ = ఒప్పఁగా, §మోడి = బింకమును, శిరసు + ఎత్తరము= శిరస్సుయొక్క- యౌన్నత్యమును, కల్గి, మొయిలులోని జలముఁగ = మబ్బులలోని నీటికైనను, తేనోపు = తీసికొని రాఁగలిగి నట్టిదియును (అనగా మబ్బులలోనికైనను చెంగలింపఁజాలిన లాఘువము కలదియు.) పాదరసమువంటి = పాదరసమువలె చురుకుదనమును పరువులువారు స్వభావ మును కలదియునైన, ఉత్తమాశ్వంబును, సాహిణి= గుఱ్ఱపువాడు, నిలుపఁగ = తెచ్చి యెదుటనిలుకబెట్టగా.

చురుకైన గుఱ్ఱమును పాదరసముతో పోల్చుట పరిపాటి.—

గీ. 'పడిదొరలు దండనొరయ నాస్థానమండ
పమున నిలుచున్న యంతలోఁ బాదరసము
సోకగలతేజి, నింను సంతోసఁజేసి
యెదుట నటుదెచ్చినిల్పె సాహిణియొకఁడు' (శుక. 1-250)

ద్విపద.—'పరగఁబన్నిన యుట్టి పాదరసంబు
శరణిఘఁజిల్లు తొలిక్కు-నిచోట్లు దొరిక్కు-
తురగరత్నము'. (నవనాథ - పు. 86.)

---

* పూ. టీ.—'పంచకము = గుండెలు.'

గొప్పపొరపాటు. పంచకము = పిరుదుప్రదేశముగాని, గుండెలు కావు నీ. 'పంచకంబన నశ్వ పశ్చాత్ప్రదేశమౌ' (ఆం. భా. 2-200) శ. ర. కర్త 'పంచకము= అశ్వముయొక్క- పశ్చాత్ప్రదేశము' అని యర్థము చెప్పి, అందు కీ 'సారంగ'పద్యమునే యుదాహరించినాడు.

§ శా. పా.— 'మోడి శిరసెత్తుటయు' ('మోడిక = శృంగారముగా' అని, పూ. టీ.)

'మోడి' కి శృంగార మను నర్థము నిఘంటువులలో లేదు. 'శిరసెత్తరము', తంజ. తా. పా.

ఉ. *ఉక్కడమైన మంచి †తనువొప్పెడు నా హయరత్న, మెక్కినన్
గక్కన మేమి లేక రవగాలును జోడన ♦యడ్డవేడెముల్
లుక్కడువాళి జంగనపలుం గనిపించుచుం బోయిపోయి, రా
జక్కడ వన్నె సోఁక నటు హాయనినన్ గదలెన్ జరీలునన్. ౮౩

టీక.—ఉక్కడమైన = ఉన్నతమయిన, మంచి తనువు - ఒప్పెడు = చక్కని శరీరముగల, ఆ హయరత్నము, ఎక్కినన్ = రాజు - ఎక్కగా, కక్కస మేమిలేక = నడకలో మోటుదన మేమాత్రమునులేకుండా, రవగాలును = ముందరి

---

* శా. పా.— 'ఉక్కళమైన' ('ఉక్కళము, = ఉన్నతము, పూ.టీ.)

'ఉక్కటమైన' పూ. ము; 'ఉక్కళమైన'. బ్రా. - తంజ. ప్రతులు; 'ఉక్కడమైన' శ. ర.— శ. ర. పాఠమే సాధువు, ఎట్లనగా:—

ఉక్కడము; ఉక్కళము; భిన్నపదములు. ఉత్కట - భవము ఉక్కడము = (విశేషణము) గొప్ప. ఉక్కళము = (దేశ్యము; విశేష్యము.) శత్రువుల రాకను కనిపెట్టుటకై యుంచిన కావలి; (వైకృ) పట్టణమునకు పోవు రాజమార్గము. (చూ. శ. ర.) సీ. 'ఉపనిష్కారంబొప్పు నుక్కళమున'. ఆం. భా. 2-9. ('ఉపనిష్కారంబన నుక్కళంబమరును' అని, సూ. ని. పా.)

'ఉక్కళము' నకు, ఉక్కడము; ఉక్కణము, అను రూపాంతరములు కలవు గాని, ఉత్కటార్థకమైన 'ఉక్కడము' నకు - 'ఉక్కళ' మను రూపాంతరము లేదు, కావున 'ఉన్నతము' అను నర్థమున 'ఉక్కళమైన' అను పాఠము సాధువు కాదు.

†శా. పా.— 'మనువొప్పెడు' ('మనువు = జాతి' పూ. టీ.)

'మనువు' నకు 'జాతి' యను నర్థము కోశములలో లేదు. 'హనువొప్పెడు' అని, శ. ర. 'తనువొప్పగ' అని, మద. తా. పా.

♦శా. పా.—'అడ్డవేడెముల్డుక్కడువాళి.' ('డుక్కడువాళి= మలుఁగుపడి నట్టెవపుడు' పూ. టీ.)

ఈపాఠము, అర్థముగూడా సరియైనవికావు. 'అడ్డవేడెముల్ - లుక్కు' అని సాధుపాఠము. టీకాసహితమైన కాగితపు వ్రాతప్రతిలోను మద. తాళ. ప్రతిలోను, 'రవగాలు' అను పదము క్రింద బ్రాణ్యమునను, ఉన్నది.— శ. ర. లోను, సూ. ని. లోనుగూడా 'లుక్కు' 'ఉలుక్కు' గా పఠితమైయున్నది; ప్రమాదము. (వివరములకు, చూ. విక్రమ - ఉగాది సంచిక.)

రెండుకాళ్లొక్కమారును — వెనుకటి రెండుకాళ్లొక్కమారును, ఎగురునట్లు నడచునడక. (=ఆస్కందితము) జోఁడన = చాకళించి దూకుట, (=ధౌరితకము.) అడ్డవేఁడిమల్ పాముపడకవంటి నడకలును (=రేచితము) లంక్కా = మెల్లని నడక, ('చనును — లుక్కానఁగ నీచగతి పేరు.' ఆం. భా. 2-198.) దువాళి = సమవేగముగల నడక. (=ప్లుతము.) ♦జంగ నడలుఁ = కాలు చాచివేసి నడచు నడక (=జంఘాలగతు) లున్న, కనిపించుమఁ = ప్రదర్శించుచు, పోయిపోయి, రాజు, అక్కడ= పొట్ట క్రింద, వన్నెసోఁకఁ = (కాలి) అంకెము తాకునట్లుగా, హా - అనఁ = హా యని యదలించగా, జవీలునఁ = వెంటనే - శీఘ్రముగా, కదలెను.

రాజు గుఱ్ఱమునెక్కి కాలియంకెవన్నెయ పొట్టక్రింద తగులునట్లు తన్ని యద లింపగా, ఆగుఱ్ఱము పలురకములయిన నడకలు చూపించుచు పోయె నని, తా.

గీ. ఎనయఁ ‡గడుజోఁడగించి తోలినహయంబు
దనరువక్షంబు నేలపైఁ దాఁకినటుల
నోరిలోఁ గాళ్లు వెళ్లెడునో యనంగఁ
గంచుమించుగ ధరణి గ్రిక్కదలఁ గదల. ౮౩

టీక.—జోఁడగించి = జోఁడన అను గతివిశేషమునకు పురికొల్పి (జోఁడన = చాకళించి దూకుట.) తోలినఁ = కదలింపగా, హయంబు, వక్షంబు = రొమ్ము, నేలపై తాకినట్లును, నోరిలోఁ = నోటిలోనుండి, కాళ్ళు, వెళ్ళెడినో - అనంగఁ = వెళ్లివచ్చుచున్నవో అన్నట్లును, (ముందరికాళ్లు ముందరికిని, వెనుకటి కాళ్లు వెనుకకును, పూర్తిగాచాచి రొమ్ము నేల కంటుచున్నదో యన్నట్లుగా సాగి పరుగెత్తునప్పుడు, ముందరికాళ్లు మూతికంటుచుండును; అప్పుడు చూచువారికి ఆ కాళ్లు నోటిలోనుండి వెళ్లివచ్చుచున్నవో అన్నట్లే కనబడుచుండును. *కంచుమించు

♦పాఠాం —'జిల్గునడలుఁ' (శ. ర.)

అశ్వగతి విశేషమయిన 'జంగ' ను వదలి విశేషణమాత్రమయిన 'జిల్గు' ను గ్రహించుట యుచితమగునా?

‡ శా. పా.—'చెవిఁబోఁడిగించి' (పూ. టీ. లేదు.)

'కడు బోఁడగించి' అని, పూ. ము; శరలో 'జోఁడగించు' అను పదము క్రింద సరియైన పాఠమున్నది. పూ. ము. లో 'జో' కు బదులు 'బో' యుండుట అచ్చుపొరపాటు.

* పూ. టీ.— 'కంచుమించుగఁ = అగపడకపోవునట్లుగా'

గన్ = అత్యంతవేగముగను, ధరణి గ్రక్కదలన్ = భూమి దద్దరిల్లగాను, (గుఱ్ఱము) కదలన్ = కదలగా.

'నోరిలో వెళ్లెదునో' అనుచోట 'ఉండి' కి లోపము. (చూ. బాల. కార. 11.) 'నూతిలో వెలువడఁ గోమలిందిగిచె విశ్రుతకీర్తి యయాతి ప్రీతితోన్'(భార. ఆది. 3-144.)

గీ. అసమతురగ సమారూఢుఁ డైనవిభుఁడు
కదలునప్పుడు దిక్కులు గగనతలముఁ
గప్పెఁ గెంధూళి సాంధ్యరాగంబు మించి
గదిసెఁ జీఁకట్లు చక్రంబు లొదిగె నంత. ౮౪

ఈపద్యమున అసమతురగాది శబ్దశ్లేషచే సూర్యాస్తమయలక్షణము స్ఫురింపజేయబడినది.

టీక.—♦ అసమ...విభుఁడు.—అసమ = సాటిలేని, తురగ = గుఱ్ఱమును, సమారూఢుఁడైన విభుఁడు = ఎక్కినట్టి రాజు, [అసమ = బేసి (సప్త)సంఖ్యగల తురగములను పూన్చిన తేరెక్కిన (దిన) విభుఁడు = సూర్యుడు, అర్థాం.] కదలునపుడు = ప్రయాణముచేయునపుడు, [క్రుంకుసమయమున, అర్థాం] కెంధూళి = ఎఱ్ఱని దుమారము, సాంధ్యరాగంబున్ మించి = సాయంకాలపు ఎఱుపునుమించి, దిక్కులు - గగనతలంబును, కప్పెను; —[సాంధ్యరాగంబు, మించి = అతిశయించి

శ. ర. లో 'కంచుమించు = అగోచరము' అని యున్నది. దానినిబట్టి పూ టీ. వారును 'అగపడకపోవునట్లుగా' అన్నారు. సరికాదు.

"కంచుమించుగా - Rapidly, like a flash.- (పరచుట - అను పదముక్రింద) కంచుమించుగా పరచుట - అడ్డులేకుండా పరుగెత్తుట" (బ్రౌణ్యము.)

వ. "మడమలందాటించిన ఘోటకంబు.....కంచుమించుగా బరచుట గగనచరుల వెరగుపరచె" (మను. 4-162)

('కంచు...చుట = అడ్డులేకుండా పరుగెత్తుట'- జూ. టీక.)

♦ పూ. టీ. లో సూర్యప్రస్తావములేదుగాని, 'చక్రములు = జక్కవలు, ఒదిగెన్ = తొలఁగెను' అని మాత్రమున్నది. వేటకుపోవు రాజు ప్రయాణమునకును, జక్కవలు తొలఁగుటకును సంబంధమేమో ఆటీకలో తేలదు.

మరియు, 'ఒదిగెన్' అను నిరనుస్వారక్రియకు 'తొలఁగెను' అని టీక వ్రాయుట పొరపాటు. 'తొలఁగు' అను నర్థమున 'ఒదుఁగు' సానుస్వారము. "శని

...కప్పెను - అని, అర్థాం] చీకట్లు కదిసెన్ = దుమారము క్రమ్ముటచేత - వెలుతురు తగ్గిపోయెను — [సూర్యుడు క్రుంకుటచేత చీకట్లు, కదిసెన్ = చేరుకొనెను అని అర్థాం] అంతన్, చక్రంబులు = సేనలు, ఒదిగెన్ = అధికమయ్యెను. (ఎక్కడెక్కడి సేనలును ఒక్కటిగా గూడుకొని విస్తారమై రాజు వెంట కదలెనని భావము.) చక్రములు = జక్కవలు, ఒదిఁగెన్ = దాగుకొనెను. [అని అర్థాం.]

'ఒదుగు = అధికమగు'— అనుటకు.—

" అఘమొకింతయొనర్చిన నది యొకప్పుడు
కాలమున కొల్లునాటి దుఃఖములు దెచ్చు;
నొదుగఁ జేసినఁ దలయెత్తు మొదలుగాఁగఁ
గలుగు తెవుళుల వేదన గడలు కొలుపు." (మార్క౦- 2-87.)

క. వల లురులు బోనులు సివం
గులబండ్లును బోసఁగఁగా జిగురుగుండెల డే
గల జాగిలములఁ గొని యపు
డలబలములతోడ మృగయు లరిగిరి వెంటన్. ౮౭

టీక.—*వలలు (=జాలములు), ఉరులు = ఉచ్చులు, బోనులు = మృగములను బట్టే కపట యంత్రములు, సివంగుల బండ్లును.=వేట కలవాటుచేసిన సివంగులను తీసికొనుబోవు బండ్లును, జిగురు గండెలన్ = పక్షులను పట్టుకొనుటకు బందనపూసి తయారుచేసిన దారపు చుట్టలను, డేగలన్ = డేగ యను పేరుగల (ఒకజాతి) పక్షులను, (డేగ సాధారణ పక్షులను, కుందేలు మొదలగు చిన్న చిన్న జంతువులను వేటాడును.) జాగిలములన్ = వేటకుక్కలను, కొని = వెంట తీసికొని, మృగయులు = వేటకాండ్రు, †అలబలములతోన్ = కలకలధ్వనులతో,

మనుమండు నద్దనుజు శీఘ్రము నాలుగు నారసంబులన్, వెనుకకొదుంగ జేసి" (భా. భీష్మ. 2-228)

కవి, సేనలపక్షమున 'ఒదిగెన్ = అధికమయ్యె' ననియు, చక్రవాకముల పక్షమున 'ఒదిఁగెన్ = దాగె' ననియు, భావించినాడు. పూ. టీ. కర్తలు గమనించలేదు. అందువల్లనే 'చక్ర' శబ్దమునకు 'సేన' లను నర్థమును వ్రాయనేలేదు.

* శాస్త్రిగారి దృష్టిలో, వల - ఉరి ఒక్కటే. శ్రీ౦. నై. (పు. 209)లో, 'ఉరులు= వలలుగా' అన్నారు. (వివరములకు, చూ. 'ఓదార్య' పుట. 12; 109)

† పూ. టీ.—"అలబలములతోన్ = ఆసేనలతో." ఇక్కడ, అల-బల

వెంటన్ అరిగిరి = ఆరాజు వెంటపోయిరి.

'సివంగి' ఒకజాతి చిఱుతపులి. (=సివ్వంగి). సివంగులను వేటకలవఱుచువాడుక కలదు.

(1) "...వలలును, సివ్వంగులు, కుక్కలు, కృష్ణకురంగంబులు, ముంగిసలు, ఎద్దులు మొదలుగా వేటకు దిద్దిన జంతువులును." (కాళహస్తి. 3-62.)

(2) "గాటపుబోనులుం జిఱుతగండెలు సివ్వంగిబండ్లు"(ఉ. రా. 7.401)

క. భూభాగనభోభాగ స
మాభోగనిరోధి మేదురాశ్వవ్రజ రిం
ఖాభీషణ ఘననినద స
మాభీలదిగంతబలసమన్వితుఁ డగుచున్. ౮౬

టీక.—భూభాగ...న్వితుఁడు – భూభాగ = భూమియొక్కయు, నభోభాగ = ఆకాశముయొక్కయు, సమాభోగ = వైశాల్యమును, నిరోధి = అడ్డగించుచున్న (అనగా ఆక్రమించుచున్న) దియు, మేదుర = నిబిడమును నయిన, అశ్వ... నినద.- అశ్వవ్రజ = గుఱ్ఱపు గుంపులయొక్క, రింఖా = గొరిజల (ఘట్టన) వలని, భీషణ = భయంకరమైన, ఘననినద = గొప్పశబ్దముచేత, సమాభీల = మిక్కిలి భయంకరములైన, దిగంత=దిక్కుల తుదలుగల, బల = సేనలతో సమన్వితుఁడు = కూడుకొన్నవాఁడు - అగుచున్.

— వేఁట —

మ. చని యంతం గనియెన్ ప్రమోదమున నా సర్వంకషోదారధీ
ఖని, కూలంకషదానతోయఝర కృత్కోల్యమేఘాయితా
త్యనఘాస్తోకయశోఘనుం డెనుట, రుంద్రాభ్రంకషాశేషపు
ష్పనిధానావనిజాగ్రగణ్యము విరాజద్దండకారణ్యమున్. ౮౭

ములు, అని రెండు పదములు కావు. 'అలబలములు' ఏకపదము. 'కలకలధ్వనులు' అని ప్రకరణోచితమయిన యర్థము. (మృగయులు గాక వేరేసేన లెక్కడివో?)

(a) "కలకలధ్వని దోఁచ నలబలంబన" (ఆం. భా. 1-121.)

(b) "అలబలము లసంఖ్యములై యలబలములు సేయుచుండ" (విజయ. 3.141.)

(c) "క్షోభమేమాత్రము పుట్టినను – అలబలము వినరాకుండును"

—చిన్నయసూరి మిత్రభేదము.

టీక,—సర్వంకష = సకల విషయములను ఒరయునట్టిదియు, ఉదార = గొప్పదియు, నైన, ధీ = బుద్ధికి, ఖని = గని (ఆకరము)అయినవాఁడును, కూలం... ఘనుండు.— కూలంకష = గట్టులనొరయు, దానతోయఝర = దానజల ప్రవాహమును, కృత్ = చేయునట్టి, కౌశల్య = నేర్పుచేత, మేఘాయిత = మేఘమువలె నయిన, (మేఘవ దాచరితం మేఘాయితమ్.) అత్యనఘ = మిక్కిలి పాపరహితమైన, అస్తోక = అల్పముకాని, యశః = కీర్తిచేత, * ఘనుఁడు = గొప్పవాఁడును. (అనల్పమును అతిపవిత్రమును నైన ఆతని యశస్సు, దానజలప్రవాహమును కూలంకషముగా ప్రవహింపజేయు! మేఘమువంటి దైనది. ఆరాజు గొప్ప దాతయనియు, యశస్వంతుఁడనియు సాముదాయికార్థము.) అయిన, ఆ రాజనరేంద్రుఁడు, ఎదుటన్, ¶ సంద్ర= విపులములును. ('సంద్రో విపులమ్'. అమ.) అభ్రంకష= (ఉన్నతిచేత) ఆకాశము నంటుచున్నవియు, అశేషపుష్ప = సమస్తవిధములైన పువ్వులకును, నిధాన = ఉనికిపట్టులును, అయిన, § అవనిజ = వృక్షములచేత, అగ్రగణ్యము = మొదట లెక్కింపదగినది యగు, విరాజత్ = ప్రకాశించుచున్న, దండకారణ్యమును, ప్రమోదమునన్, కనియెను.

'దానాది ప్రభవా కీర్తిః ప్రతాపప్రభవం యశః'.— (దానాదులవలన కలుగునది కీర్తి; ప్రతాపమువలన నేర్పడునది యశస్సు.) అని, కీర్తి యశస్సులకు భేదము చెప్పబడియున్నను, కవు లభేదముగా వాడుటయును కలదు; అది కవి వివక్షాధీనము. కావున ఈ పద్యమున, దానప్రభవమయిన కీర్తిని యశస్సుగా చెప్పుట తప్పుకాదు.

---

* పూ. టీ.—'యశోఘనుఁడు = కీర్తిచేత దట్టమయినవాఁడు.' ఘనుఁడనగా గొప్పవాఁడు గాని, 'దట్టమయినవాఁడు' కాఁడు.

¶ పూ. టీ.—'సంద్ర = గొప్పదియైన, నిధాన = నిక్షేపమైనట్టి, వృక్షశ్రేష్ఠములు గలదాని.'

'వృక్షశ్రేష్ఠములు' బహువచనము గావున, 'గొప్పది - నిక్షేపమైనట్టిది,' అనుట తప్పు. సంద్రనిక్షేపశబ్దములు ఏకవచనమున కనబడుచున్నందున పూ.టీ. కర్తలీతప్పుచేసినారు. (చూ, ౨-౧౨౯ క్రింద.)

§ పూ. టీ.— 'అవనిజ అగ్రగణ్యమున్ = వృక్షశ్రేష్ఠములుగల దానిని.'

'అవనిజాగ్రగణ్యములు కలది' అని బహువ్రీహిగా చెప్పుట సరసమయిన సరణి కాదు.

మ. కని చొత్తే హరి పుండరీక సపది గ్రస్త ప్రతిత్యక్త దం
తినికాయైణతతుల్ నిరాకుల సముద్వృత్తంబులై †వర్తిలెన్
ఘన నిస్సాణ మృదంగ కాహళ హుడుక్కా భూరిభేరీనిగుం
భన గంభీర విజృంభణ ధ్వని కదంబంబుల్ వనింబొల్చెనన్. ౮౮

టీక.—కని = (ఆ దండకారణ్యమును) చూచి, చొత్తేన్ = అందు ప్రవేశింపగా, హరి...తతుల్.— హరి = సింహములచేతను, పుండరీక = పెద్దపులుల చేతను, సపది = అప్పుడే ('సద్యస్సపది తత్క్షణే.' అమ.) గ్రస్త = పట్టుకొనబడి, ప్రతిత్యక్త = విడువబడిన, దంతినికాయ = ఏనుగుల మొత్తములును, ఏణతతుల్ = జింకల గుంపులును, (సింహములచేత ఏనుగులు - పులులచేత జింకలు, అని క్రమము.) ఘన...కదంబంబుల్.—ఘన=గొప్పవియైన, నిస్సాణ=నిస్సాణము, మృదంగము=మద్దెల, కాహళీ=బాకా, హుడుక్కా=ఉడుకు, భూరిభేరీ=పెద్దనగారా, (అను వాద్యములయొక్క) * నిగుంభన= (రూ. నిగుంఫనము.) కూడికచేత, ♦ గంభీర విజృంభణ = విస్తారమయిన వ్యాప్తిగల (= మిక్కిలిగావ్యాపించిన) ధ్వనికదంబంబుల్= శబ్దసమూహములు (= అనేకవిధములయిన శబ్దములు.) వనిన్ పొల్చెనన్ = అడవి

---

†శా. పా.—'వర్తిలన్' (ప్రవర్తింపఁగా అని, పూ. టీ.)

ధ్వనికదంబంబుల్ పొల్చెనన్, దంతినికాయైణతతుల్ వర్తిలన్, అనుటచేత పద్యమున అర్థము పూర్తియగుటలేదు. 'వర్తిలన్' అను క్రియకు ఉపరిపద్యములో అన్వయమును లేదు కావున 'వర్తిలెన్' అని యుండుట యుచితమని నేను సవరించినాను.

*. పూ టీ.—'నిగుంభన = నిండినటువంటి'

నిస్సాణముయొక్కయు, మద్దెలయొక్కయు...నిండినటువంటి...ధ్వనికదంబములు' అని వారియర్థము. నిగుంభన మనగా, కూర్పు (=కూడిక) గాని, 'నిండినది' కాదు. 'నిగుంభనము'- విశేష్యము. "గుంభనము - Composition, in verse or prose. పదగుంభనము." (బ్రౌను.)

♦ పూ. టీ.—'గంభీ...భణ= అగాధమైన - వ్యాపించుటగల.'

శబ్దముయొక్క 'వ్యాపించుట'కు 'అగాధమైన' అను విశేషణ ముచితముకాదు. అగాధ మనగా లోతయినది. "అగాధ Unfathomable, very deep, bottomless." (అప్టి) .— శబ్దము వ్యాపించవలసినది వెడలుపుగాగాని లోతుగా కాదు.

యందు నిండుకొనగా, నిరాకుల సముద్వృత్తంబులై — ♦ నిరాకుల = ఆకులత లేనట్టియు, సముత్ = ముదముతోఁ గూడినట్టియు, వృత్తంబులై = జీవనము (= బ్రదుకు) కలవియై, వరిలెన్ - (క ర. - పూర్వోక్తములయిన యేనుగులును జింకలును.)

సింహము, పులి, మొదలగునవి జంతువును పట్టుకొన్న వెంటనే చంపక అప్పటికి వదలి, అవతల మరికొంతసేపటికి దానిపై దుమికి చంపి తినును. అట్లే దండకారణ్యములోని సింహములును, పులులును, ఏనుగులను-జింకలను పట్టుకొని పిమ్మట చంపుతలపుతో వదలియుండగా, ఇంతలో రాజుగారి మృగయావాద్యముల చప్పుడు ఉప్పతిల్లెననియు, ఆశబ్దముల కదలి అవి పరుగెత్తగా, ఏనుగులును-జింకలును చావు తప్పి నిర్భయముగను సంతోషముగను వరిల్లెననియు తాత్పర్యము.

క. సెలవిందు లెక్కు-వెట్టుచు,
'సెల విందు నృపాల' యనుచుఁ, జేరి కిరాతుల్
వలకేల మ్రొక్కి, చూడుము
వల కేల మెకాలఁ దోలవలె మే మునికిన్? ౮౯

టీక.— కిరాతుల్ = వేటకులయిన ఆ చెంచులు, సెలవిండులు = సెలకు బద్దల ధనుస్సులను (సెల - తొలిరూపము. సెలకు = ఒకచెట్టు) సెలవు + ఇందు = ఆజ్ఞ యియ్యండి-అనుచు, వలకేలన్ - మ్రొక్కి = కుడిచేత నమస్కరించి, మేమునికిన్ = మేమున్నాము కనుక, మెకాలన్ = మృగములను, వలకు + ఏల - తోలవలెను = వలయొద్దికి ఆవలలోని కెందుకుతోలవలెను ? (తోలనక్కర లేదు. మే మే వెంబడించి వేటాడుదుము.— అని భా.)

♦ పూ టీ— 'నిరా...బులు = వ్యాకులత లేనట్లుగా సంతోషముతో గూడుకొన్న నడత కలవి.'

సంతోషముతోఁ గూడుకొనుట 'వ్యాకులత లేనట్లుగా'; వ్యాకులతయున్నట్లుగా; అని రెండువిధములా ?

'నడత' యనగా నడవడిక. (Conduct; behaviour) సింహాదులవలని బాధ తొలగుటవలన 'నిరాకులము'ను- 'ముత్సహితము'ను అయినది మృగముల బ్రదుకు (=జీవనము- mode of life) గాని, 'నడత' కాదు. వృత్తము = జీవనము. 'వృత్తంస్యాత్...జీవనేవర్తనేపిచ.' (నా. ర.)

'ఉనికి = ఉండుట' అనుటకు:—

చ. "ఎఱుఁగనె నీవు ప్రాంతమున నింతట నంతటనున్కి—" (శృం. నై. 1–104)

సీ. "బాలచంద్రికఁ బొంది పాయక బేతాళుఁ
డొకఁ డున్నవాఁడు, వాఁడునికి తెలియ
నెవ్వరు నెఱుఁగరు" —(దశ. చరి - 3–70)

గీ. పులులఁ జట్టలు చీరి, దుప్పులను జెళ్ల
నేకలమ్ములఁ*గుమ్మి కూరాకుచేసి,
యమరఁ జమరులఁ బట్టి పాలార్చి మిపుడు;
సామి చూడుము నీబంట్ల సత్తు వనుచు. ౯౦

టీక.—పులులన్, చట్టలు చీరి = చంపి, ఏకలమ్ములన్ = అడవి పందు
లను, కుమ్మి కూరాకుచేసి = నజ్జునజ్జుగా నలుగబొడిచి, చమరులన్ = (అడ) పవ
రపుదుప్పులను (చమరి-బ. చమరులు) పట్టి పాలార్చుము = నిర్బంధించి బాధిం
తుము.

'కుమ్మి కూరాకుచేయు'; 'పట్టి పాలార్చు'-జాతీయములు, 'పట్టి పాలార్చు'
అను క్రియ, పూర్వకృతులయందు 'ఉపేక్షించు' అను నర్థమునసేగాని 'బాధించు'
అను నర్థమున నగపడదు. (శ. ర.)

క. ఆరభటుల్ విలసిల్లఁగ
వీరభటుల్ గెడపి రపుడు విభుకట్టెదుటన్
సైరిభముల మదవదనీ
చైరిభముల సింహశరభ శార్దూలములన్. ౯౧

టీక.—వీరభటులు = వీరులయిన ఆ బంట్లు, ఆరభటుల్ విలసిల్లఁగన్ =
కోలాహల ధ్వనులు చెలరేగగా, విభుకట్టెదుటన్ = రాజుగారి యెట్టయెదుట, సైరిభ
ములన్ = అడవిదున్నలను, మద...భములన్.— మదవత్ = మదముగలిగిన
వియు, అనీచైః = అల్పములుకానివి, అనగా గొప్పవియు నయిన, 'అల్పేనీచైః'
అమ.) ఇభములన్ = ఏనుగులను, సింహ శరభ శార్దూలములన్, కెడపిరి = చంపిరి.

---

* శా. పా.—'క్రుమ్మి'

కుమ్మి కూరాకుచేయు - అను నుడిని 'క్రుమ్మి కూరాకుచేయు' -అని
సవరించుట యనుచితము. 'కుమ్మి కూరాకు' అనుటలోఁగల ఉచ్చారణ సౌంద
ర్యము 'క్రుమ్మి కూరాకు' అనుటలో అంతరించును.

'శరభము' ఎనిమిదికాళ్లు గలిగి సింహమును చంపెడు మృగము. దానికి కన్నులు తలమీఁద నుండును. శరభమునకు, తెనుగున 'మీఁగండ్లమెకము' అని పేరు. మహాభారతమున, "అష్టపా దూర్ధ్వనయనః శరభోవనగోచరః" అని చెప్పబడినది. (చూ. సు. పరిబో.)

సీ. జిగు రంటెంటుల*వెన్ తగిలి పోనీక యీ
సింగాణి మనుబోతుఁ జెండివైచుఁ,
గనుఁగుఱ్ఱఁగయుఁ బోలె వడిఁ దోలి కఱచి యీ
కస్తూరి మృగాల గావుపట్టుఁ,
♦దొంట్రించి గోర్లలోఁ దోడేలు సొచ్చిన
ట్లీగబ్బి లేళ్ల నట్టిట్టు సేయుఁ,
దగఁ బెవైఖరిఁ †దూఁటి తెగువ నీ సురగాలి
పీఁటవెట్టినపందిఁ బీఁచ మడఁచు,
గీ. నని యిటులు ‡పేరువేర నాయకుని యెనుటఁ
బొట్టుబంట్లుఁదనంబులు వేఁటకాండ్రు
మెచ్చి పొగడుచు మెకములమీఁద గొలుసు
లులిపి జాగిలముల నుసికొలిపి రపుడు. ౯౨

* శా. పా.— 'వెన్దగిలి'.— శ. ర. లో 'వెనుతవులు; వెన్తవులు' అను రూపములే చూపబడియున్నవి.

♦ పాఠాం.— 'తుండిరించి.'— 'తూండిరించి.'

† శా. పా.— 'వైఖరి దూఁటి'

'చొచ్చు' అను నర్థమునిచ్చు ధాతువు 'తూఁటు' గాని 'దూఁటు' కాదు. దూఁటు= నిందించు. (చూ. శ. ర.)

‡ శా. పా.— 'వేఱువేఱ; (ఇది. పూ. ము. పా.)

'పేరుపేర' అని తంజ. తా. పా. సాధువు. పేరు + పేరు = పేరువేరు, పేర్వేరు.

సీ. 'పేర్వేర బొమ్మల పెండ్లిండ్లు సేయుచు
నబలలతోడ వియ్యంబు లందు.' (భాగ. 10 పూ. 1689)

టీక.—(పద్యములోని సింగాణి, కస్తూరి, గబ్బి, సురగాలి, *వేటకాండ్రు కుక్కలకు పెట్టిన పేరులు.-) ఈ సింగాణి, జిగురు-అంటినటులన్ = బందనతగులుకొన్నట్లు, వెన్ తగిలి = వెంటనంటి, మనుబోతును, చెండివైచున్ = చంపి వేయును;— ఈ కస్తూరి, కడుందురికిగయుపోలెన్ = కందిరీగవలె, కఱచి, దుప్పులను, గావుపట్టున్ = చంపును;— ఈ గబ్బి, † తొట్రించి = తొట్రిలజేసి (=తడబరచి) లేళ్లను, అట్టిట్టుచేయున్ = బాధపెట్టి భంగపరచును;— ఈ సురగాలి, తగరువైఖరిన్ = పొట్టేలువలె, తూటి = దొరబడి, పీఁటపెట్టిన పందిన్ =

---

* గీ 'కౌరవుల వేరు మెల్లఁ జేర్వేర నడిగె.' (ఉద్యో. 2-116)

(శ. ర. లో, 'వేరు = అన్యము. కౌరవుల వేరు మెల్ల వేర్వేరనడిగె.' అని యున్నది. సరి కాదు)

'పేరు వేరు'- కవిలమీద 'వేరువేరు' అయి, కాలక్రమమున 'వేఱువేఱు' గా పరిణమించినది. (వివరములకు, చూ. బసవ. పీఠిక. పు. 112.)

† పూ. టీ.—'తొట్రించి = తడఁబడి.'

నడవలేక తానే 'తడఁబడు' బడుగు కుక్క, లేళ్ల నిట్టట్టుచేయునా? తొట్రించు= తొట్రిలఁజేయు (ప్రే. క్రి.) కావున 'తడఁబడి' యని యర్థముచెప్పుట తప్పు.

♦ పూ. టీ.—'పీఁటపెట్టిన = కూర్చున్నటువంటి, పందిన్, పీఁచము అణఁచున్ = గర్వము పోగొట్టును.'

పీటపెట్టుట, యనగా ఊరక కూర్చుండుట కాదు. అడిచినను పొడిచినను లెక్కపెట్టక మొండికివేసి మొహరించి కూర్చుండుట.—

గీ. ఈఁటె పోటులఁ బడి ప్రేవు లీములాడఁ
బోయి పోలేక దగదొట్ట పొదలుసొచ్చి
పెండువడియును జోరనీదు పీఁటపెట్టి
చూపులనె యేర్చుఁ బ్రజ, నొక్క సూకరంబు (మను. 4-42)

అట్టి సూకరమునైనను, పీఁచమణఁచున్ = చంపును' అని పరిష్కృతము. 'పీచము = గర్వము, అణఁచున్ = పోగొట్టును' అను నన్వయమున - 'పంది (యొక్క) గర్వము' అని, 'షష్ఠి' చెప్పవలె గాని, 'పందిన్' అని ద్వితీయ చెప్పరాదు. 'పందిఁబీఁచమణఁచు' అనియేమూలము. 'పీఁచమణఁచు' క్రియ, ఏకపదము. ('తుంచెఁ బీఁచమడఁచె...ననంగఁ బొందగు వధింపనుటకు'—ఆం. భా. 8-124.)

మొండికివేసి తూర్చున్న పందిని, తెగువన్ = సాహసముతో, పీఁచమడఁచున్ = చంపును; అని, పేరుపేరన్ = పేరుపేరు వరుసన, * పోటుబంటుతనంబులు = తమతమ జాగిలముల శూరత్వములు, మెచ్చి పొగడుచున్, గొలుసులు † ఉలిపి = మెడగొలుసులు వదలించి, మెకములమీఁదన్ = మృగములమీదికి, జాగిలములను, ఉసికొలిపిరి = కవిఱించిరి.

చ. ‖ ఒడిసెలరాతిచందమున, నుర్వడి సింగిణికోల వాఱుకై
వడి, లగుడాంకటంబు బఱుమ వైఖరి, బిస్సున సాళువంబు దూ
సుకిపోఁ దూఱఁ బాఱి, కిటిబృందముఁ జిందఱ సేసెఁ జెంచుల
య్యడవిన బాపురే! శుని,న కేశుని మెచ్చఁగఁజేసి తౌ ననన్. ౯౩

---

* శా. పా.— 'కాటు బంటుఁదనంబులు' ('కొఱికెడు బంటులయొక్క గుణములను' — పూ. టీ.)

'కాటుబంటు' కఱచెడి బంటగును గాని 'కొఱికెడుబంటెన్నటికిని కాదు. 'కాటు' కఱచు- యొక్క కృదాంతరూపము. కఱచు- కొఱుకు, భిన్నక్రియలు. కుక్క 'కఱుమబంటు' గాని, 'కొఱుకుబంటు' కాదు.—('కుక్కకాటుకు చెప్పుదెబ్బ'యని లోకోక్తి.)

'కాటు బంటు-తనము'- అనగా, కాటు బంటుయొక్క భావము గాని గుణము కాదు. ('తన వర్ణకంబు త్వార్థంబునందగు.' బా. తద్ధి. 1.) కాటు బంటు = (కాటువేయుబంటు) కుక్క. కాటుబంటుతనము = కుక్క తనము (=కుక్కరత్వము.) అంతేగాని, 'కాటు బంటు = కొఱికెడు బంటులయొక్క, తనంబులు = గుణములు' అని యర్థమేర్పడదు. 'పోటుబంటుతనంబులు, అని, తంజ. తా. పా. ఆపాఠము, పూ. ము. నను ఉన్నది. 'పోటు బంటు = శూరుడు'. శ. ర.

† శా. పా.—'ఉడిపి'

'ఊడవేయు' అను నర్థమున 'ఉడుపు' అను క్రియకు ప్రయోగములేదు. (మెడకు) కట్టిన గొలుసు - త్రాడు, మొదలగునవి 'ఉడుగునవి' కావు. కావున ఉడుపుటకు వీలులేదు. 'ఉలిపి' అని సరియైనపాఠము. తంజ. వ్రాతప్రతులలోను, పూ. ము. నను, 'ఉలుపు' అను పదముక్రింద శ. ర. లోను, ఆపాఠమున్నది. 'ఉలిపి - జాగిలములనుసి- కొలిపి' అను, అనుప్రాస సౌభాగ్యము శా. పా. లో అంతరించినది. పైపెచ్చు అప్రశస్తమయిన ల-డ ప్రాసమొకటి తారసించినది

‖ పాఠాం —'ఒడిసెటి'

టీక — అయ్యెడఁదరుసన్ = అసమయమున, చెంచులు, ♦శుని – కుక్క, బాపురే = బళే! నరేశునిన్ = రాజును, మెచ్చఁగఁ జేసితి(వి), అనన్ = అని మెచ్చుకొనునట్లుగా, (ఒకకుక్క) ఒడి... మునన్ = ఒడిసెలనుండిపోవు రాయి వలెను, సింగి...వడిన్ = (కొమ్ముతో చేసిన) వింటినుండి విడ్వఁబోవు బాణము వలెను, లగుడు – అను పేర, ఆఁకటన్ = ఆకలిచేత, పఱచు వైఖరిన్ = పారు విధమునను, సాళువంబు (అనుపేర) ఓస్సనన్ = విడ్వన, తూలెడుకిరియన్ = చొచ్చుకొనిపోవు తీరునను, కిటిబృందమున్ = పందులగుంపును, తూఱఁబాఱి= చొచ్చుకొనిపోయి, చిందఱచేసెను= అల్లకల్లోలము చేసెను.

*చ. తికమక గాఁగఁ జేసి నలుదిక్కుల నార్భటి సేయుసారమే
యకముల సెల్లిగొట్టి నలుమూలుచు నొక్కవరాహ మేఁగఁ, జే
వకలిమి నప్పు డాయెఱుకువాండ్రవలింపుల కేమి సడ్డ సే
యక తనయుచ్చుగా సరగున న్వడివడ్డమదేభమో యనన్. ౯౮

టీక.— ఒక్క వరాహము = ఒక పంది, నలుదిక్కులన్ – ఆర్భటి చేయు సారమేయకములన్ = తన్ను నాలుగువైపులను చుట్టుకొని భయంకరశబ్దములు చేయుచున్న వేటకుక్కలను, ('కౌలేయక సారమేయః కుక్కురః' అమ.) తికమక గాఁగఁజేసి = చిందరవందరగా తొట్రుపడునట్లు చేసి, సెల్లి= సెలగిఁ(ముట్టెతో కొట్టి, కోరలతో చీల్చి; అన్నమాట) నలుమూలుచున్ = నలినులకలు చేసి

♦ ప్రా.టీ.—'శుని = ఓయాఁడుఁ గుక్క.'

రాజనరేంద్రుని వేటకువచ్చినవి 'మగకుక్కలే' గాని 'ఆఁడుఁ గుక్కలు' కావు. (చూ. 95-వ; 106 ప.) కావున 'నరేశుని మెచ్చగి జేసిన 'శుని' యను మగదే! 'శునిః' అను, ఇ. పుం. శబ్దమున్నది. ఎక్కడనో కాదు; శ. ర. లో నే.—'శునిః a dog శునీ a female dog, a bitch.' (ఆప్టి)

ఈతత్త్వమును శ స్త్రీగా ఠెరుగరు. అందువల్లనే, 'ఆముక్త' (పు. 642) లో గూడా 'శుని'కి 'ఆఁడుఁగుక్క' అనియర్థము చెప్పి వింతయైన పదప్రయోజనికను వ్రాసినారు. అంతేకాక 'శుని స్త్రీ లింగము; శ్వానము పుంలింగము' అని సిద్ధాంతముకూడా చేసినారు పెద్దప్రమాదము.

'ఆఁడుఁగుక్క' అన నక్కరలేదు 'ఆఁడుకుక్క' అనవచ్చును. (చూ-శ.ర.)
* కొ. ప్ర. లేదు.

చంపుచు; చేవకలిమిన్ = శౌర్యసంపదలచేత, – ఆ యొఱుకవాండ్ర ఆదలింపులకు, ఏమి = ఏమాత్రమున్ను, సడ్డచేయక = లక్ష్యపెట్టక, విడివడ్డమదేభమో యనన్ = కట్లు తెంపుకొని యెగబడిన మదపుటేనుఁగో యనునట్లుగా, సరగునన్ = వేగముగా, తనయిచ్చగాన్ = తన యిష్టప్రకారము, ఏగెను.

'విడివడ్డమదేభము' అను పద మీక్రిందిపద్యమును తలఁపునకు తెచ్చుచున్నది.–

ఆ. వె. 'ధర్మతనయ; యుష్మదాజ్ఞానిగళ విని
బద్ధుఁ డగుచుఁ జిక్కువడియెఁ గాక
విజయమత్తగజము విడివడ్డచో సడ్డ
సేయఁగలదె విష్టపత్రియమున?' (అధ. విరా.)

వ. ఇవ్విధంబున నేకలంపుగుంపుల శునకపరంపరలు చెండాడు చున్న యెడ. ౯౭

టీక.— ఏకలంపు = అడవిపందులయొక్క, శునకపరంపరలు = కుక్కల గుంపులు.

క. వడిఁ దేజిఁ దోలి రా జుర
¹ వడి దొంకెనపోటుగా నురస్థలి నపు డా
పిడికిటిగోరకన్ వేయన్
బిడికిటి బిట్టొగసి ♦బిల్లబీటుగఁ బడియెన్. ౯౮

టీక.— రాజు, వడిన్ = వడిగా, తేజిన్ తోలి = (తన) గుఱ్ఱమును నడిపించి. దొంకెనపోటుగాన్ = పంకెరయాఁకుగల యీటెతో పొడిచిన విధముగా, ఉరస్థలిన్ = ఎదుఱురొమ్మున, పిడికిటి – గోరకన్ = (తన) పిడికిలియందున్న బాణముతో, వేయన్ = కొట్టగా, ('చిన్న నేజయునమ్ము చెలఁగును గోరకనా'

¹ పా. పా.— 'రాజుర్వడి'
వడి- (ఉర) వడి; ప్రాసమున శబ్దాలంకారము; కావున 'ర్వడి' అనుట యుచితముకాదు.

♦ పా. పా— 'బిల్ల మీటుగ' (బిల్ల బీటుగ; ప్రా. ము. పా.) 'బిల్ల బీటుగ' అనువాడుకయున్నది. 'మీటుగ' అని దిద్దనక్కరలేదు — మీటుగన్ అను పాఠమున, బిల్ల మీటినట్లు - అని యర్థము. (బ్రౌణ్యమున 'బిల్లమీటు' కలదు. శ. ర. లో మీటు- బీటు- రెండును లేవు.)

ఆం. శా. 8-44.) పిడికిటి= ఆడపంది, బిట్టెగసి = చంగున పైకెగిరి, బిల్లబీటు గన్ = తల్లక్రిందుగా, పడియెన్.

చ. బలువిలుకాఁడు మెచ్చ నరపాలకుఁ డేసినయాశుగం ♦బన
ర్గళముగ నేఁగు కేసరిని గాఁడి రసాస్థలిఁ దూఱిఁబోయె, నా
వలఁ దనపేరు దాలిచినవాయువుఁ గ్రోలుట యొప్పు భోగిరా
ట్కులమని నాగలోకమునకుం బగఁదీర్పఁగఁ బోవుకైవడిన్. ౯౭

టీక:— నరపాలకుఁడు, ఏసిన = కొట్టిన, (ప్రయోగించిన) ఆశుగంబు = బాణము, ('బాణ విశిఖా అజిహ్మగ ఖగాశుగాః' అమ.) అనర్గళముగన్ = అడ్డులేకుండా, ఏఁగు = పోవుచున్న, కేసరిని = ఒక-సింహమును, ‡కాఁడి = నాటి (గ్రుచ్చుకొని) ఆవలన్, తనపేరు దాలిచిన వాయువున్ = 'ఆశుగము' అను తన పేరును వహించిన గాలిని ('అనిలాశుగాః'. అమ.) భోగిరాట్కులము = (సర్పశ్రేష్ఠముల సమూహము) సర్పములు, క్రోలుటయొప్పు- అని = ఆహారముగా గ్రహించుట యేమిసబబని, (పాములు గాలినాహరించి బ్రతుకును — 'భోగి జిహ్వః పవనాశనః' అమ) పగ తీర్పఁగన్ = పాములమీద తనకుగల ఆపగను తీర్చుకొనుటకు,

---

♦శా. పా.—'అనర్గళ మదనాగకేసరిని'- '(అడ్డులేని మదపుటేనుగుతోడి సింహమును- (అడ్డులేని గర్వముగల నాగేంద్రుని అనియు.)' -అని పూ. టీ.

'మదనాగకేసరి = మదపుటేనుఁగుతోడి సింహము' అను టీక సముచితము గాదు. ఈవర్ణనమున మదనాగమునకు ప్రసక్తియును లేదు. 'మదనారికేసరిని గాండి' అని, మద. తాళ. పా.; 'అనర్గళముగ నేగి కేసరిని' అని, పూ. ము. సా. నే నీ పాఠమునే గ్రహించి 'ఏగి' ని 'ఏఁగు' గా సవరించినాను. — నాగేంద్రుని గాఁడినట్లు సారస్యము చెప్పుట సరసముగా లేదు. నాగులను చంపుటకు నాగలోకమునకు పోవుచున్నట్లు ఉత్ప్రేక్షింపబడనున్న బాణము ముందుగా— ఈ లోకముననే నాగేంద్రుని కాఁడినట్లు చెప్పుటలో సారస్యమేమి?

‡పూ. టీ.—'కాఁడి = దూసి'

'కాఁడు'-'దూయు', భిన్నక్రియలు. "కాఁడు = నాటు; దూయు = బాణము నాటివెడలు." (శర) క. "పఱచునొకకడిఁ బలి మునుఁ, జెమరలకై యేయఁ జిప్ప చినఁగఁగ సదియు, కర్కాఁ గాఁడి - దుస్సినాతిన" (మను. 4-45) కావున కాఁడి = దూసి' అనుటతప్పు. ఈతప్పు గా - హరి - టీకయందుఁగూడా జరిగినది. "కాఁడి = దుస్సి" (పుట. 107)

నాగలోకమునకుఁ = పాతాళమునకు ('పాతాళ బలిసద్మ రసాతలమ్, నాగలోకః'- అమ.) పోవుకైవడిఁ = పోవుచున్నదో యన్నట్లు, రసాస్థలిఁ- తూఁటఁ బాఱెఁ = భూమిలోనికి గ్రుచ్చుకొనిపోయెను.

రాజువేసినబాణ మొకసింహము దేహమునుండి యవతలికి దూసి భూమిలో గ్రుచ్చుకొన్నది, ఆగ్రుచ్చుకొనుట యెట్లున్నదనగా- పాతాళమునకున్న పాములను చంపుటకు పోవుచున్నట్లున్నది. పాములను చంపవలసినయక్కర దాని కేమనగా; తాను ఆశుగము. గాలికిని ఆశుగ మను పేరు కలదు. పాములకు గాలి యాహారము. పాములు తన పేరుగల గాలిని (=ఆశుగమును) తినుటను సహింపజాలక - (ఆశుగరక్షణార్థము) పాములనెల్ల చంపుటకు పాతాళమునకు పోవుచున్నది; కాబోలునని, ఉత్ప్రేక్ష.

ఉ. భూమివరేణ్యుఁ డేయుశరముల్ పులులన్ గఱి మోవ♦నాటుటన్
పై పఱికి వెళ్లు సెత్తురులు భాసిలె నా నవి పుండరీకముల్
తాము శిలీముఖంబులుఁ గదా యటు గావున రక్తసింధువాః
స్తోమము లాని కుత్తుకకుఁ దొట్టిన వెళ్లఁగఁ గ్రాసెనోయనన్. ౯౮

టీక.— భూమివరేణ్యుఁడు= రాజు, (వరేణ్యశబ్దము వరార్థమున వాడఁబడినది.) ఏయు శరముల్ = ప్రయోగించిన బాణములు, పులులన్ - ❙గఱిమోవన్ = వెనుకవైపున కట్టియుండు ఈకెవరకును, నాటుటన్ = గ్రుచ్చుకొనుటచేత, పైఁ బఱికి వెళ్లు నెత్తురులు = పైకి ఉబికిన రక్తము, (ఎట్లుండెననగా-) అవి = ఆ పెద్దపులులు, పుండరీకముల్ = తెల్లదామరలును, తాము = ఆశరములు, శిలీముఖంబులు = తుమ్మెదలును, కదా- (పుండరీకము = పులి; తెల్లదామర. 'వ్యాఘ్రే)

♦ శా. పా.—'నాటుటల్'

'నాటుటలు – పైకి వెళ్లు నెత్తురులు భాసిలెను' అనుట సరికాదు; నెత్తురులు పైకివెళ్లుటకు 'నాటుట' కారణము. కావున 'నాటుటన్' అనుట యొప్పు. ప్రా. ము. నను, మద. తా. ప్రతిలోన, 'నాటుటన్' అనియే యున్నది.

❙ పూ. టీ.— 'గఱిమోవన్ – పిడిలోని యాఁకలవఱకు.'

'పిడి' కత్తి మొదలగువానికేగాని బాణమున కుండదు.—

"పిడి యనఁగను త్సరావ్యాఖ్య వెలయుచుండు." (ఆం. భా. 2-215.)

"పిడి– A handle, hilt. haft," (బ్రౌణ్యము).

ఇంకొక విశేషము.- శాస్త్రిగారి మతమున, గఱి = బాణము.

పుండరీకోనా' అమ.) శిలీముఖము = బాణము; తుమ్మెద. 'అళిబాణౌ శిలీముఖౌ.' అమ.) అటుగావునన్ = అందువల్ల,— § రక్తసీధువాఃస్తోమములు అని = ఎఱ్ఱని పూదేనెలను త్రావి, కుత్తుకకున్ తొట్టినన్ = (ఆ పూదేనెలు) గొంతుకు అనగా, వెల్లఁగన్ గ్రాసెనో = వెళ్ళఁగక్కెనో, అనన్ - భాసిలెన్ = ఒప్పెను.

రాజు వేసిన బాణములు పులుల శరీరములయందు నాటుకొన్నవి. అవి నాటిన గాయములనుండి రక్తముబికినది. ఆ యుబికిన రక్త మెట్లుండెననగా?— పులులు (పుండరీకములు) తెల్లదామరలును, బాణములు (శిలీముఖములు) తుమ్మెదలును కావున, ఆ తుమ్మెదలు తామరలలోని యెఱ్ఱని పూదేనను కడుపునిండా త్రాగి, కుత్తుకలకెగదట్టగా, ఆ యెఱ్ఱని పూదేనెను వెళ్ళఁగక్కును కాబోలు నన్నట్లుండెను; అని తాత్పర్యము.

క. నీపాలఁ బెట్టుకొను మవ
నీపాల' యనుగతిఁ జేర నెగసినలేడిన్
జేపట్టి పులిని జీతెద
యాపగుఁ డై; రాజమౌళి కది యుక్తమొకో! ౯౯

టీక.—అవనీపాల = రాజా, నీపాలన్ పెట్టుకొనుము = నన్ను నీమరుగున నుంచుకొని కాపాడుము, అనుగతిన్ = అన్నవిధముగా, చేరన్ — నెగసిన

చ॥ 'మున్నరి దోఁచను వెన్క నీగఱుల్' దగులను' (అలం. సా. సం పు, 15.)– 'గఱుల్ = బాణములు' అని వారిదే టీక.

'గఱి' యనగా 'A wing, the feather of an arrow' అని బ్రౌను పండితుడును, 'పక్షియాక; బాణము ఱెక్క' అని, శ. ర. కర్తయును చెప్పియున్నారు.

§ పూ. టీ.— 'రక్తసీధువాః స్తోమములు అని = రక్తమనెడి యాసవరస సమూహములను త్రావి.– ఎఱ్ఱనైన గజమద జలసమూహములను పానముచేసి యని యర్థాంతరము.'

బాణములకు ఆసవము త్రాగుట స్వభావముకాదు. కావున బాణపర్యాయమున 'రక్తమనెడి యాసవ...ములను త్రావి' అనుట సరికాదు. తెల్లదామరలమీద నున్న తుమ్మెదలు, 'గజమదజల...ములను పానముచేసి, వెళ్ళఁగక్కు' ననుట అసంబద్ధాలాపము.

లేడిన్ = ఎగిరి తన సమీపమున దుమికిన లేడిని. (నెగయు = ఎగయు) *చేపట్టి = మన్నించి (= కాపాడి) పులిని, చీరెన్ = చంపెను., రాజమౌళికిన్ = రాజశ్రేష్ఠునికి , అది = అట్లు ఆర్తుని రక్షించుటయు - దుష్టుని శిక్షించుటయు, యుక్తమె కా = ఉచితమేకదా; (రాజమౌళికిన్ = (చంద్రశేఖరునికి=) ఈశ్వరునికి, లేడిని చేపట్టుటయు - శార్దూలమును చంపుటయు, యుక్తమేకదా' అని చమత్కారము- శివుడు సారంగపాణి; శార్దూల చర్మాంబరుడు అనుట సుప్రసిద్ధము.)

ఇట్టి చమత్కృతి రామాభ్యుదయమున కలదు.—

క. తా రాజచంద్రుఁ డగుటకు
సారంగముఁ బట్టెఁగదయ శార్దూలంబున్
గారించి రాజశేఖరుఁ
డై రూఢివహించెఁ గాన, న వ్విభుఁ డదటన్' (2-30)

చ. సమదగజంబుపై ♦కుఱుకుసామజవైరికి సూటిపెట్టు నా
గమకముఁజూచి భూపతిముఖంబున వ్యాధులమూఁక నిల్వలే
కమితభయాప్తి నోరసిలె, నౌనవు, నేనుఁగు పోవువీథి, సిం
హాము మెడగంట, యెవ్వరొరయుంగల రా నెలవంక బాణమున్?

టీక.— సమదగజంబుపైకి ఉఱుకు = మదపుటేనుగు మీదికి పరుగెత్తుచున్న, సామజవైరికిన్ = సింహమునకు, ('కంఠీరవో గజరిపుః' అమ) సూటిపెట్టు ఆ గమకమున్ చూచి = (రాజు) గురిపెట్టిన పూనికను చూచి, వ్యాధులమూఁక= చెంచులగుంపు, భూపతి ముఖంబునన్ = రాజునెదుట, నిల్వలేక, అమితభయాప్తిన్ = మిక్కిలి భయముచేత, ఓరసిలెన్ = ప్రక్కల కొదిగెను, ఔనవున్ = అదియుచితమే.— ఎందువల్లననగా- ఏనుఁగుపోవు వీథి = అది యేనుగు పరుగెత్తుచున్నమార్గము, సింహము మెడగంట = రాజువేయు బాణము, సింహము మెడలో గంటవలె తగులుకొన బోవుచున్నది. (రాజు సింహము మెడకు గురిచేసినాడన్నమాట.) కాబట్టి, ఆ నెలవంక బాణమున్ = ఆయర్ధ చంద్రబాణమును, ఎవ్వ

---

* పూ. టీ.—'చేపట్టి = చేతఁబట్టుకొని' శివునితోపాటు రాజుగూడా లేడిని 'చేతఁబట్టుకొనెనా? లేదు. రాజు పక్షమున 'చేపట్టు' (జాతీయము) మన్నించు. "చేపట్టుట To adopt, to patronize." (బ్రౌను.)

♦ పాఠాం.—'పైనుఱుకు'

రోరయంగలరు! = ఎవరు తాకఁగలరు! (తాకుట అసాధ్యమని, భా.) ‡ఏనుఁగుపోవు వీథి - సింహము మెడఁగంట, అనునవి-ఎవరుఁగ్రానరానిది - చెనకరానిది, అను నర్థములనిచ్చు లోకోక్తులు. ఆలోకోక్తులు ప్రకృతమున సత్యములును నగుట చమత్కారము. ఏనుఁగుపోవు వీథికి ప్రయోగము లభింపలేదు గాని, 'సింహము మెడఁగంట'ను మాత్రము లభించినది.

చ. కుమతి శకుండు మత్సరముకోటపయిన్ విడువంగ నెంతయున్
గమలదళంబుమీఁది యుదకంబునుబోలెఁ జలించునామడెం
దము, భవదీయ శౌర్య సముదగ్రతపాత్రవున నుల్లసిల్లి, సిం
సింహము మెడఁగంటవోలె నభయంబునఁ బొందె వసుంధరేశ్వరా."

విక్ర.—4–132.

రాజు మృగమును కొట్టినంతనే పరువెత్తిపోయి ఆ మృగము శరీరమున నాటుకొన్న బాణమును తీసికొనివచ్చి రాజుకిచ్చుట వ్యాఘులకు విధి. ప్రకృతమున రాజు వేయు బాణము సింహమునకు తగులబోవుచున్నది. అంతేకాక, అది మొదలే యేనుగు పోవు మార్గము. కావున అటు పోవుటయు, ఆ బాణమును తెచ్చుటయు ప్రాణోపద్రవకారి కార్యములు. అందువలన ఆవ్యాఘులు జడిసి తిన్నగా మొగము తప్పింపజొచ్చిరి; అని తాత్పర్యము.

చ. అల♦వెలయుం గజాయులహృదంతరముల్ నలి నజ్జు చేసె, సం
ధిలుతమి ఋక్షసంఘముల తేజము దూలిచెఁ, బుండరీకముం
డలిఁ దెగటార్చె, నిర్దళ టపంచె, నహో! కరచాతురీగతుల్
విలసిల రాజు నైజగుణవిక్రమమునుం గొనియాడనయ్యెడన్. ౧౦౧

ఈ పద్యమున రాజు కర్త. రాజ శబ్దశ్లేషచేత చంద్రవిషయ మర్థాంతరము:—

‡ పూ. టీ.—'ఏనుఁ...గంట. = అయర్థవంద్రిబాణము ఏనుఁగుపాటేపోవుచున్నచోట సింహము మెడలోగంటవలె తగులఁగానున్నది' అని మాత్రమే.

♦ శా. పా.—'అలవేవయున్' ('అలవు = అభ్యాసము, ఎనయున్ = కలుగునట్లుగా' అని, పూ. టీ.)

'అభ్యాసము కలుగునట్లుగా...చంపెను' అనగా అర్థమేమో? 'అలవేలయంగజాయుల' అని, పూ. ము. 'అలవు - ఎలయన్' అని రాజు పరమునను, 'అల-

టీక — (రాజపరము.—) రాజు = రాజనరేంద్రుడు, కరచాతురీగతుల్ = (శరములను ప్రయోగించుటయందలి) హస్తచమత్కారములు, విలసిలన్ = ప్రకటముకాగా, నైజగుణవిక్రమమున్ = తన వింటినారి పరాక్రమమును, కొనియాడన్ = (లోకము) నుతింపగా, అయ్యెడన్ = ఆప్రదేశమున (= ఆయరణ్యమున) అలవు + ఎలయన్ = బలమేర్పడగా (= ప్రకటముకాగా అని భా.) గజారుల హృదంతరముల్ = సింహముల గుండెలను, ‡ నలినజ్జుచేసెన్ = చిదుచుచిదుగా కొట్టెను, సంధిలు † తమిన్ = సముకొన్న ఉత్సాహముతో, ఋక్షసంఘముల = ఎలుగు గుంపులయొక్క, తేజమున్ = పరాక్రమమును (= పొగరును) తూలిచెన్ = పోగొట్టెను, పుండరీకమండలిన్ = పెద్దపులుల గుంపును, తెగటార్చెన్ = చంపెను. ఇఱ్ఱదటు (ఇఱ్ఱ + అదటు) = ఇఱ్ఱులయొక్క మదమును, అడంచెన్ = అణచివేసెను. (జింకలను చంపెనని భా.)

(చంద్రపరము —) రాజు = చంద్రుడు, ('రాజా కుత్స్త్రియే రజనీపతౌ' అమ.) కరచాతురీగతుల్ = కిరణములయొక్క చమత్కార ప్రసారములు, విలసిలన్ = ఒప్పగా, నైజగుణ-విక్రమమున్ = తనకు సహజమయిన దీప్తియొక్క విశేషవ్యాప్తిని, (రాజునకు దీప్తి నైజము; 'రాజతే ఇతి రాజా - రాజృదీప్తౌ' గు. ప్ర.) కొని

వెలయుంగన్' అని చంద్రపరమునను, సరసమైన విభాగము. ఈ సారస్యముపై పాఠమునలేదు ('ఎలయు=కలుగు; ఉన్ముఖమగు;' శ.ర., సూ.ని. 'To increase' బ్రాసిను)

‡ పూ. టీ.—'నలి...చేసెన్ = మెత్తనచేసెను.'

నలి- నజ్జు చేయుటయనగా పచ్చడి పచ్చడిగా నలుగగొడుచుట గాని ఊరక 'మెత్తనచేయుట' కాదు.

† పూ. టీ.—'తమిన్ = త్వరతో.'

రాజు ఎలుగుగొడ్లను వేటాడుటలో 'త్వర' యేమిటికో? పూ. టీ- కర్తల వ్రాతలలో ఔచిత్యము చాలాతక్కువ. ఇంకొక విశేషము.— వారు "రాజు = చంద్రస్వరూపుడైన రాజనరేంద్రుడు, తనయొక్క గుణపరాక్రమములను — నుతింపగా, సింహములగుండెలను మెత్తనచేసెను; విటులయొక్క గుండెలను మెత్తనచేసెను" అన్నారు.

రాజనరేంద్రుడు విటులగుండెలనుగూడా మెత్తన చేసెనా? అప్రకృతమైన శ్లేషార్థమునకును కర్త రాజనరేంద్రుడేనా?

యాడఁ = లోకము ప్రశంసింపగా, అయ్యెడఁ = ఆసమయమున, అల-వెలయంగఁ = సముద్రపుటలలు అతిశయింపగా, (చంద్రోదయమున సముద్రము ఉప్పొంగుననుట ప్రసిద్ధము.) జారుల హృదంతరముల్ = జారిణీజారుల డెందములను, నలినజ్జుచేసెఁ (చంద్రు డుదయింపగానే, సముద్రములు పొంగెననియు, జారిణీజారులు తమ రహస్య వర్తనములు బయలగుటచే వెత నందిరనియు, భా.) సంధిలు తమిఁ = సమకొనుచున్న రాత్రియందు, ఋక్షసంఘముల తేజముఁ = నక్షత్ర సమూహముల కాంతిని ('నక్షత్రమృక్షంభం తారా' అమ.) తూలిచెఁ; పుండరీకమండలిఁ = (తెల్ల) తామరల మొత్తమును, తెగటార్చెఁ = నశింపజేసెను. ఇర్ల = ఇరుల (=చీకటుల) అదటు-అడంచెఁ.

క. వాలమ్ముల దంష్ట్రికర
వాలమ్ముల నెత్తి ♦సెలసి వాలమ్ములఁ ‖వెం
జాలమ్ములఁ దగిలినకిటి
‡జాలమ్ముల దూఁటె నిద్రజాలమ్మునఁగఁ ౧౦౨

♦ శా. పా.—'ఎత్తివైచి' (= 'చిమ్మివేసి' - పూ. టీ.)

'ఎత్తియేసి' (పూ. ము.) 'ఎత్తిసెలసి' (తంజ. తా. పా.) కోరలను కత్తులుగా చెప్పినప్పుడు- 'సెలసి = నరికి' అనుట యుచితముగాని, 'చిమ్మివేసి' అనుట యేమి యుచితము?

"సెలయుట– To chop, to cut. నరుకుట. '...సెలసి వేఁపరలాడు కట్టెల్ల.' మను- 4–16. సెలసి = ముక్కలో తెగనరికి." (బ్రౌను.)

‖ శా. పా.— 'వాలమ్ముల-వే.' ('వాలమ్ములఁ = తోకలతోను వే = శీఘ్రముగా, వాలమ్ములఁ = పెద్దపులులను, ఎత్తివైచి, పందిగుంపులు, దూఁటెఁ = పాఱిపోయెను.' పూ. టీ.)

ఎంతయింద్రజాలమయినను, పందులు తోకలతోనే పెద్దపులులనెత్తివైచుట అసంభవము. 'ఎత్తివైచి-వే–తగిలిన... జాలమ్ములఁ - దూఁటెఁ' అనుచోట, 'వే' అను క్రియావిశేషణమును 'వైచి' అను అసమాపకక్రియతో అన్వయించుట తప్పు. కిటిజాలమ్ములు వే తగిలిన వను పాఠ మసాధువు.

పాఠభేదములు.— 'సైజాలమ్ముల.' (పూ. ము ; కొన్ని వ్రా. ప్ర.) '...వేజాలమ్ముల.' (శ.ర.పా.) '...వెంజాలమ్ముల; (మద. తా. పా.).—

‡ శా. పా.— 'జాలమ్ములు' ('జాలమ్ముల.' శ.ర.)

టీక.— వాలు + అమ్ములన్ (తగిలిన), పెంజాలమ్ములన్ - తగిలిన, కిటి జాలమ్ములు = వాడియైన బాణములకు గురియైనట్టియు - పెద్ద పెద్ద వలలలో పడియున్నట్టియు - పందుల గుంపులు, ఇంద్రజాలమ్ము - అనఁగన్ = ఇంద్రజాల ప్రయోగమో (=గారడియో) అన్నట్లు, వాలమ్ములన్ = పెద్దపులులను, దంష్ట్రా కరవాలమ్ములన్ = తమకోరలనెడి కత్తులతో (కత్తులవంటి కోరలతో-అన్నమాట.) ఎత్తి - సెలసి = ఎత్తి పారవేసియు- నరకియు, దూలెన్ = పారిపోయెను.

అలుఁగుల దెబ్బలుఁదిని వలలలో పడియున్న పందు లొక్కుమ్మటుగా చెలరేగి వలలను చించుకొని పరుగెత్తుచూ, తమ దారి కడ్డపడిన పెద్దపులులను కోరలతో ఎత్తి పారవేసియు- నరికియు చిందరవందరచేసెను. ఆదృశ్యము చూచుటకు గారడీవలె వింతగానుండెను. అని, తా.

క. ఆవలఁ జించుక వెడలిన
నావలఁ బోనీక చెంచు లప్పు డడ్డం బై
యావల నుఱుమాడినఁ గని
యావలను విభుండు మెచ్చి హర్షము నొందెన్. ౧౦౩

టీక.—ఆ వలన్ = ఆవలను;- ఆవలన్ పోనీయక = ఆవలికి పోనియ్యక, చెంచులు, (పందులను) † యావలన్ = మెలకువతో, ('యావ'- ఏవ, కు వ్యావహారిక రూపము.) నుఱుమాడినన్ = వేటాడి చంపగా, విభుండు = రాజు, ♦ ఆవలను = ఆ నేర్పును, మెచ్చి, హర్షము నొందెన్ = సంతోషించెను.

---

† పూ. టీ.— 'యావలన్ = బలములతో.'

'యావ'ను 'ఆవ' అనుకొనుట అపరిజ్ఞానము. 'ఆవ = బలము' అను టీక నిరాకరము. 25 వ పద్యమున 'ఆవ = జ్ఞానము'' అన్నారు. వారి యిష్టమే యిష్టము.

♦ పూ. టీ.— 'ఆ వలను = ఆ యుపాయమును.'

వల చించుకొని విచ్చలవిడిగా పరుగెత్తు పందుల నడ్డగించి నుఱుమాడుట 'నేర్పు'గాని 'ఉపాయము' కాదు.

"వలను = ఉపాయము; నేర్పు." (శ. ర.)

"వలను - Art, skill, stratagem-" (బ్రౌను.)

చ. శ్వసనుని ఘోటి ♦ఘోటివలెఁ జంగున దాఁటి పయిం జనంగఁ దా
రసమయి యొక్కఁ డొక్క-యపరంజిపరుం జిగురొత్తు వాలు వాల్
వెసఁ గొని †కొంకి కొంకిఁ దెగవ్రేసిబడిన్ బడి లేటికుంటు మా
నిసిపసు వంట గానఁబడె నేఁడనఁ గానఁ బడంగఁ జీరిచెన్. ౧౦౮

టీక.— శ్వసనుని ఘోటి = (వాయుదేవుని గుఱ్ఱము) లేడి, ఘోటివలెన్ = గుఱ్ఱమువలె, చంగునన్, దాఁటి = లంఘించి, పయింజనంగన్ = పైగా పోవుచుండగా, ఒక్కఁడు = ఒక వేటకాడు, అపరంజి పరుంజు- ఇగురొత్తు = బంగారు పిడితో ప్రకాశించుచున్న, (ఖడ్గాది ముష్టి సంగ్రాహ్యస్థలము. 'పరుఁజనఁ బరుంజన.' ఆం. భా. 2-215.) ఒక్క వాలు వాలు = ఒక వాడి కత్తిని, వెసన్ కొని = శీఘ్రముగా తీసికొని, తారసమయి = కూడముట్టి, కొంకికొంకిన్ = వంకరగానుండునట్టి కొంకిప్రదేశమును ('మడమయందనఁగను మనుఁ బొర్షి కొంకినాఁ దదుపరి దేశమై తనరుచుండు.' ఆం. భా. 2-135.) తెగవ్రేసి = తెగనరికి, బడిన్ పడి = వెంటబడి, - లేటికుంటు - మానిసి పసువు, అంటు = లేడి కుంటుమాపోయి నను మనిషి పరుగుతో సమానమని లోకమునుట (ఇది లోకోక్తి) నేఁడు కానఁబడెన్ = ఈరోజు కనుపడ్డది, అనగాన్ = అనిచూచువారనగా, కానన్ పడంగన్ = ఆయడవియందు (జింక) పడిపోవునట్లు, చీరిచెన్. (కర్త. వేటకాఁడు.)

వేటకాఁడొకడు, చంగున పైకెగెరిన యొక జింక కొంకిని అంగచాపున తెగనరికెను. తెగిన కాలితోనే ఆ జింక కుంటుచూ పరుగిడఁజొచ్చెను. వేటకాడు దానిని వెంబడించెను. ఆ దృశ్యమును చూచిన జనులు— 'లేడి కుంటు మనిషి పరుగుసమానమన్న సామెత నిజమేయైనదనిరి. తుదకా కిరాతు డాజింకను కూడముట్టి చంపెను, అని తా.

క. భటుఁడొకఁడు పందిపోటున
బొటవ్రేలికి సూటి వెట్టి పూని యదల్పన్

♦ పాఠాం.—'పిల్లివలె' (పూ. ము.)

† ర. పా.—'కినుకఁగొంకి' ('కొంకికొంకి,' పూ. ము.; తంజ. తా.)

గిటి ♦దూటి ముట్టెమొనఁ బడ
నటు చిమ్మిన ఁజోమ్ము ǁ నాటి యావల వెళ్లెన్. ౧౦౫

టీక. — *భటుఁడొకఁడు = శూరుఁడయిన ఒకవేటకాఁడు, బోటవేఁ్రలికిన్ = బోటుమనవేఁ్రలికి, నూటిపెట్టి = మోపుచేసి, † పందిపోటునన్ = (పందులను పొడుచు) కఱెతో, అదల్పన్ = అదలించగా, కిటి = ఒకపంది, దూటి = పైకిదుమికి, ('దూటుట - rush into, run swiftly' బ్రౌను) ముట్టెమొనన్ = తనమూతికొనతో, అటు పడఁజిమ్మన్ = ఆ యీటెను కొట్టివేయుగా, (అది) ఁజోమ్ము నాటి = ఆపందియొక్క వక్షమున గ్రుచ్చుకొని, ఆవల వెళ్లెన్ = ఆవతలివైపునకు వెళ్ళిపోయెను.

వేటకాఁడొకఁడు బోటనవేఁ్రలి మోపున పందికొఱెె పట్టుకొని ఒకపందినదిలించగా, అది యెగిరి వాని మీఁదికి దుమికి ఆ యీటెను ముట్టెతో తట్టివేసెను. అట్లు

♦ తా. పా. — 'దూటి' (దూఁటి = చొచ్చి' ప్రా. టీ.)

ధాతువు 'తూఁటు' గాని 'దూఁటు' కాదు. (చూ. 92-వ పద్యముక్రింద.) 'చొచ్చి' అనుటకంటెను 'పైకిదుమికి' అనుట యుచితతరము. ప్రా. ము. న 'దూటి' 'దూఁటి' గా ముద్రితమైయుండును.

ǁ తా. పా. — 'తాఁకి'. — తాకినంతమాత్రమున రొమ్ములో గుచ్చుకొని ఆవతలికి వెళ్ళిపోవునా? ('నాటి' తంజ. పా.)

* ప్రా. టీ — 'భటుఁడు = సేవకుఁడు'

'భటుడు' అనుపదమునకు, శూరుడు (యుద్ధవీరుడు), సేవకుడు అని రెండర్థములు. ("భటుడు- A servant, or a soldier." బ్రౌను.) మెక్క లించి పందిని పొడిచిన 'భటుడు' శూరుడగును గాని సేవకుడు కాడు. ('కందము చెప్పినవాడే కవి; పందిని పొడిచినవాడే బంటు.' అనిలోకోక్తి.) సేవకు డనగా పనివాడు. "సేవకుడు—A servant, an attendant దాసుడు- తమ సేవకుడైన- your obedient servant, so and so.'' (బ్రౌను.)

† ప్రా. టీ. — 'పందిపోటునన్ = బరిసిచేతను.'

నిఘంటువులలో 'బరిస' - 'బరిచి' అనుపదములే గాని, 'బరిసి' లేదు. (చూ. శ. ర.) "బరిస బరిత యనఁ బరిఘమొప్పు; — బరిచి యీటెయనంగఁ బరఁగుఁ గుంతము." (ఆం. భా. 2-217)

ఆశాస్త్రిగారు 'విజయ' టీకలోగూడా 'తోమర = బరిసీలు' అనియే

తట్టుటలో ఆయీటె దానిరొమ్మునిండికిమారి గుచ్చుకొనివీపులోనికివెళ్ళిపోయెను. అని - తా.

కం. బొఱియలకడ నెఱియలయెడ
నెఱి యలవడఁ బొంచి శునకనికరము తుంచెన్
బఱియలుఁగా మురియలుఁగా
‡ నురియలుఁగా యన శశముల నుదుము నుందురులన్. ౧౧౬

టీక.— శునక నికరము = కుక్కలగుంపు, బొఱియలకడన్ = కలుగుల యొద్దను, నెఱియలయెడన్ = నెఱ్ఱెల (=నేలపగుళ్ల) దగ్గరను, పొంచి = కని పెట్టియుండి, * నెఱి-అలవడన్ = పరాక్రమ మేర్పడగా, శశములన్ = కుందేళ్లను, ఉదుము + ఉందురులన్ — ఉదుములను; ఎలుకలను, ('ఉందురుర్మూషికోప్యాఖుః' అమ:) ఉరి-అలుఁగా = (ఉదుము మొదలగువానిని పట్టుకొనుటకై చివరన ఉచ్చుతగిలించి యుండెడు) ఉరిగోలయో, అనన్ = అన్నట్లుగా. (పట్టుకొని) † పఱియలుఁగాన్ = చీలికలగునట్లును, మురియలుఁగాన్ = ముక్కలగునట్లుగను, త్రుంచెన్ = చీల్చివేసెను.

అన్నారు. (చూ. పు. 199) ఇంకొకవింత:— గో. హరి. టీకలో, 'పందిపోటును' 'బందిపోటు'గా వ్రాసినారు. (చూ. పు. 31.)

‡ గ్రా. పా.— 'ఉరియలుగా' ('ఉరియలుగా యనన్=ఉరిగోలయో యనునట్లు, పూ. టీ.)

విశేష్యమయిన 'అలుఁగు'లో అరసున్న ఉండవలె. అరసున్నలేని 'అలుగు' క్రియ. (చూ. శ. ర.)

* పూ. టీ.— 'నెఱి అలవడన్ = క్రమములభించునట్లుగా'— ఇది యర్థములేనివ్రాత. నెఱి = పరాక్రమము. (చూ. శ. ర.)

† పూ. టీ.— 'పఱియలుగాన్ = తునుకలుగా'.—

పఱియ యనఁగా 'చీలిక' గాని 'తునుక' కాదు.— 'గదా ప్రహారంబులం దునియలుఁ బఱియలుఁ దమునై' (భార. శల్య. 2-256.) "దిక్కులాఱ్పులం బఱియలు సేయుచున్. (భా. యు. కా.)

"అప్పలుకు కర్ణరంధ్రమ్ములవియ నాత్మ, పఱియలుగఁ దాఁకుటయు."
(మార్కం-పురాణము.)

కెడసెఁ దుప్పులు, డింకవేసె నెలుఁగుల్, గిట్టెఁ బులు, ల్సింగముల్
కడఁగొట్టెఁ. మనుఁబిల్లు గంతుగొనె, జింకల్బిద్దె, దోరెం గిటుల్,
మడిసెఁ ♦గారెనుపోతు, లేకు లిలిగెఁ. మ్రిగ్గెఁ వృకవ్రాతముల్
గముతు ల్చిక్కెఁ, గజాళి చొక్కెఁ, నపు డక్కాననెఁ దుమారాఘూళిగఁ.

టీక.—మనుఁబిల్లు = ఋశ్యమృగములు- ఆడువి, (మను పిడి, ఏకవచనము) కిటుల్ = పందులు, వృకవ్రాతముల్ = తోడేళ్ళగుంపులు, ఏకులు = ముండ్లపందులు, దుమారాఘూళిగఁ = దుమ్ముదుమ్ముగా, కెడసెఁ, డింకవేసెఁ, గిట్టెఁ, కడఁగొట్టెఁ, గంతుగొనెఁ, బిద్దెఁ, దోరెఁ, మడిసెఁ, ఇలిగెఁ, మ్రిగ్గెఁ = చచ్చెను. కముతుల్ = గోకర్ణమృగములు, (కడితి, ఏ-వ) చిక్కెఁ = పట్టువడెను. (చిక్కుట. To be caught, be en-snared.'- బ్రౌను.) గజాళి = ఏనుగుల మొత్తము, చొక్కెఁ = సోలిపడిపోయెను.

వ. ఇవ్విధంబున భూవరేణ్యుం డయ్యరణ్యాని ననేక మృగ విహగఝాటంబుల నిరాఘాటంబుగా గిటడంచి యాఖేటకవిహారంబు చాలించి యెల్లెడలం బెల్లుగాఁ ద్రెళ్ళిన యిఱ్ఱి జింక దుప్పి కడితి మనుఁబోతు కొండగొఱియ యేకుపంది కుందేలు [1]గురుపోతు మొదలయిన తినుమెకంబులబొందులను శకుంతబృందంబులను బొందుగా నొక్కకందువఁ బ్రోవువేయించి యందులఁ బుళిందులు సొగయ మృగ

♦ శా. పా.—'కారెను పోతు.'

శకటరేఫము తప్పు (చూ. 10-వ పద్యముక్రింద- 'కాఱెనుప.')

చ. "కోలుపులి నైనను గారెనుపోతు నైన" (భా. విరా. 1-83.)

(పూ.టీ లో 'ఇఱుల్ = హరిణములు' అని యున్నది. కాని ఆ పదము పద్యములో లేదు.)

[1] శా. పా.—'కురుపోతు.' (కఱుబోతు' పూ. ము.)

'కఱుబోతు'ను, శాస్త్రిగారు 'కురుపోతు'గా దిద్దినారు. సరియైనరూపము 'గురుపోతు'. 'గురు = మృగవిశేషము.' (శ. ర.)

సీ. 'కాఁచిన గురుసెయ్యి చేచాఁపఁ జాలినంత.' (పాండు. 3-87)

ద్వి.—'గురువులు వాఱెడి గురుమెకంబులును.' (నవనాథ. పు. 84)

యాధిదేవతాప్రీతిగాఁ జేయఁ దగుకృత్యంబు సేయించి యెల్లరకును [2]సమాంశంబులుగా మాంసంబులు పంచి యిప్పించి యుత్తమంబులగు దంతిదంతమౌక్తికనికరంబులు నికరంబులయిన కస్తూరీసంకుమదపంకంబులుఁ బొంకంబులగు చమరవాలజాలంబులు నాదిగాఁగల సమస్తవస్తువులుఁ గైకొని పుష్పరసాది బహుపదార్థంబులు పాకనిపుణపాచకరచితసుహిత పిశితఖండంబు లఖండంబులుగా నేదిష్ఠభూమిం శలాఖాండల మండలంబులు నిండువేడుకలఁ దెచ్చి యొప్పించిన నిష్టమృష్టాన్నంబులు సంతుష్టిగాఁ దాను సకలజనంబులు భుజియించి య య్యేలమావులక్రీనీడలఁ గొంతదొకసేపు పరిశ్రమంబు వాయ విశ్రమించి యంత నమ్మహనీయోత్తమగంధర్వాంసు వసూధిపసన్నుతుండై మంత్రిపుంగవులు కొలఁగటం గొలిచిచను దేరఁ గదలి ముందటఁ గంచుకు లెచ్చరించఁ జెంచుల నవలోకించి 'పదియైన పొద్దులు నిలిచి యిప్పవనవిశేషంబులు చూడ నభిలాష యయ్యెడు నియ్యడవి నుండ వసతియైన స్థలంబు గలదా' యని యడిగిన నయ్యాటవికు 'లయ్యా, యిక్కడికి యోజనత్రయంబున ఘోరకాంతారంబుఁ దొచ్చి పోవ నొక్కరమ్య స్థలంబు [3]గద్దు; తత్స్థలంబునఁ [4]జట్టానుడిపెట్టునను దామర కొలంకులు శృంగారవనంబులు నెడతెగక యుండుఁ దదీయ మధ్యస్థలంబున ననర్ఘోదకంబుల ఘనదీర్ఘిక [5]కద్దంపుఁబొల్లి సీతారా

---

[2] శా. పా.—'సమాంశంబులుగాఁ బంచి.'

పంచినది దేనిని? కర్మ త్యక్తము ('సమాంశంబులుగా - మాంసంబులు పంచి.' తంజ. పా.)

[3] శా. పా.—'కలదు' ('కద్దు'- తంజ. పా.)

[4] శా. పా.—'ఆమడ పెడల్పున.' ('ఆమడపెట్టున'- తంజ. తా. పా.)

'ఆమడపెట్టు' జాతీయము. దాని నెరుగని వారెవరో 'పెడల్పు' అని పూ. ము. న నే దిద్దినారు.

శా. పా.—'కలదు.' ('కద్దు'- తంజ. పా.)

ములు [6]విహరించిరని పెద్దలవలన వినినార'మని విన్నవించి దానికిం
దోవపెట్టుచుం [7]జనం జని మధ్యమార్గంబున. ౧౦౮

టీక.—భూవరేణ్యుఁడు = రాజు, అయ్యరణ్యానిన్ = ఆగొప్పఅడవియందు, అనేక...బులన్ = పెక్కుజంతువులయొక్కయు - పక్షులయొక్కయు- సమూహములను, నిరాఘాటంబుగా = అడ్డములేకుండా, గీటడంచి = చంపి, ఆఖేటవిహారంబు = వేటసంచారము, చాలించి; ఎల్లెడన్, పెల్లుగాన్ - తెల్లిన = మిక్కిలిగా వచ్చిన, ఇఱ్ఱికడితి = కణితి (గోకర్ణమృగము), మనుఁబోతు = ఋశ్యమృగము, (= 'The Gayal, commonly called Bison' - బ్రౌను.) గురుపోతు = గవయము, (అడవి ఆవు- అని, బ్రౌను.) మొదలైన, తిను...లను = తినదగినమృగములకళేబరములను, శకుంతబృందములన్ = పక్షుల మొత్తములను, పొందుగాన్ = చక్కగా, ఒక్కకందువన్ = ఒకచోట, ప్రోవువేయించి; పుళిందులు - సొగయన్ = చెంచులు ఆనందమున చొక్కగా, మృగ...ప్రీతిగాన్ = వేటనురక్షించు కాటేరు మొదలగు వేలుపులకు ప్రీతియగునట్లుగా, చేయఁదగు కృత్యంబులుచేయించి; సభాంశంబులుగా = సమభాగములుగా.- దంతి...నంబులు= ఏనుగుదంతములయొక్క- ముత్యములయొక్క- మొత్తములు, నికరంబులయిన = శ్రేష్ఠములయిన, కస్తూరి...కంబులు = కస్తూరియొక్క- జవాదియొక్క- పంకములు, (బురదపాకముగా నుండు పచ్చికస్తూరియు, జవాజియు, అన్నమాట.) చమర...లంబులు = చమరమృగములతోకల (= సవరముల) యొక్క సమూహములు,...కైకొని; — నేదిష్ఠ...లంబులు.— నేదిష్ఠ = ఆయారణ్యమునకు మిక్కిలి సమీపమునను న్న ('నేదిష్ఠమంతికతమమ్.' అమ.) భూమండలాఖండల = *ధరణీంద్రులయొక్క, మండలములు = సమూహములు, పుష్పరస- ఆది = తేనె మొదలగు- ('మకరందః పుష్పరసః.' అమ.) బహుపదార్థంబులును, పాకనిపుణ...

---

[6] శా. పా.—'విహరించుచుందురని.' ('విహరింపుచుందురని' పూ. ము.)
'విహరించిరని' తంజ. తా. పా. సాధువు.

[7] శా. పా.—'జనఁజన.' ('జని చని' తంజ. తా. పా.)
'త్రోవపెట్టుచుంజనం, జని' అనియుండుట యుచితముగదా?

* పూ. టీ.—'భూవలయ దేవేంద్రులయొక్క.'

ఆఖండల - ఇంద్ర శబ్దములు దేవేంద్రవాచకము లయ్యును- 'ధరాఖండలుఁడు- ధరణీంద్రుడు, ఇత్యాది స్థలములలో కేవలమధిపతి వాచకములే. కావున

ఖండంబులు —పాకనిపుణ= వంటచేయుటయందు నేర్పరులయిన, పాచక = వంటవాండ్లచేత, రచిత=తయారు చేయబడిన, మహిత=శ్రేష్ఠమైన, పిశిత=మాంసముయొక్క (పిశితం తరసంమాంసమ్.’ అమ) ఖండంబులు= ముక్కలు, అఖండములుగా=సమృద్ధిగా, నిండు వేడుకలన్ = మిక్కిలి ప్రీతితో, తెచ్చి, ఒప్పించినన్ = అర్పింపగా, ఇష్ట మృష్ట అన్నంబులు = ఇష్టమైనట్టియు- పరిశుద్ధమైనట్టియు- భోజనపదార్థములు, (‘నిర్ణిక్తం శోధితం మృష్టమ్.’ అమ) భుజియించి;— ఎలమావుల క్రీనీడలన్ = గున్నమామిడి చెట్ల నీడలందు, పరిశ్రమంబుపాయన్ = అలసట తీరునట్లు, విశ్రమించి = సుఖముగానుండి; అమ్మహనీయోత్తమ గంధర్వుఁడు.— మహనీయ = గొప్పదియు, ఉత్తమ = శ్రేష్ఠమును- అయిన, గంధర్వము (= గుఱ్ఱము.) కలవాఁడైన, ఆరాజు, (‘గంధర్వ హయ సైంధవ సప్తయః.’ అమ.) వరూథినీ సమన్వితుండై = సేనలతోఁగూడి, (‘వరూథినీ బలం సైన్యమ్. అమ.) అనియర్థము — మహనీయుఁడును- ఉత్తముఁడును- అయిన ఆగంధర్వుఁడు, వరూధిని యను *గంధర్వకాంతతోఁ గూడి- అని అర్థాం.) వెఱంగటన్ = చెంత, కంచుకులు = అంతఃపురపు కావలివాండ్లు, (‘సౌవిదల్లాః కంచుకిన స్థాపత్యా సౌవిదాశ్చతే.’ అమ.) ఎచ్చరించన్ = హెచ్చరికలు చెప్పుచుండగా,— పొద్దులు = దినములు, వసతియైన స్థలంబు = సౌకర్యముగల చోటు, ఆటవికులు = చెంచులు, యోజన త్రయంబునన్ = మూడామడలదూరమున, ఘోర కాంతారంబు = భయంకరమైన అడవి, కలదు; అమడ పెట్టునన్ = ఎటుమాచినా ఆమడ వెడల్పున, తామర-కొలంకులు= కొలనులు, శృంగారవనములు, ఎడ తెగక = తెంపులేకుండా, ఉండును; అనఘోద

ఆపదములకు ‘ధరాధిపతి; ధరణీపతి, అని టీకవ్రాయవలెను. పూ. టీ. వారికి తత్త్వము తెలియదు. (చూ. పుట. 32 ‘ధరణీతలేంద్రుని.)

* పూ. టీ.—‘వరూథిని యను నచ్చరతో.’

వరూథిని గంధర్వకాంతగాని అచ్చర కాదు. అచ్చరలు, గంధర్వులు భిన్న జాతులు.—‘విద్యాధరోప్సరో యక్షరక్షోగంధర్వ కిన్నరాః.’ (అమ.–)

“యథావిబుధసద్మన్యప్సర సోనామకన్యకా స్సంతీతి తాసాం చతుర్దశకులాని; తాభ్యాంగంధర్వైః సహ కులద్వయంజాతమ్; ఏవమేతాన్యేకత్ర చతుర్దశకులాని.” (కాదంబరి.)

గీ. ‘కమలలోచన, కిన్నరాంగనవె నీవు?
నీవు గంధర్వభామవే నీలవేణి?

కంబుల- ఘనదీర్ఘిక = శ్రేష్ఠమైన నీరుగల నడబావి, కద్దు = కలదు; త్రోవ పెట్టుచుఁ = దారిచూపుచు, చనఁ = చెంచులుముందు నడవగా, చని- (కర్త-రాజు.)

సీ. ♦కను మాయఁ జని సీతఁ జెనకు ‡కాకాసురు
కనుమాయఁగాఁ బాటిగొనినచోటు
తలకెక్క *వలపునఁ దగులు శూర్పణఖ ము
క్కును జెవుల్ † రాపాడి కొనినచోటు
సపరివేషం బైన చంద్రబింబము వోలె
గుడి వ్రాసి జానకి నిడినచోటు
కుహనా మృగ నిశాటు గహనాధిదేవత
కనురక్తి బలియిచ్చినట్టిచోటు
గీ. గనుఁగొని విభుండు, రామలక్ష్మణులు ధర్మ
సాధువులు విష్ణుమూర్తులు సంచరించి
నార లీపుణ్యమగు నరణ్యానిఁ జూడఁ
గలిగెనని సంతసిలుచు నావలఁ జనంగ. ౧౧౯

అప్సరస స్త్రీవె నీవు బింబాధరోష్ఠి?
రమణి, నీవు విద్యాధరరాజ సుతవె? (కాశీ. 7-169.)
గంధర్వాప్సరశ్శబ్దముల నభేదముగావాడు వాడుకయున్నను టీకలువ్రాయు టలో మాత్రి మ స్త్రీభేదముగా అర్థముచెప్పుట సరికాదు.

♦పాఠాం —'కనుమాయఁజని- సురఁగనుమాయఁగా.'

‡శా.పా.—'కాకాసురుఁగను మాయుఁగా.' ('కాకాసురుఁ, కనుమాయఁ = కన్నుపోవునట్లుగా, పాటిగొనిన = సరిచేసిన.' అని పూ. టీ.)

కన్నుపోవునట్లుగా సరిచేయుట యనగా అర్థమేమి?

*శా.పా.—'వలపు నాఁదగులు.'

వావిళ్ళవారును ఈపాఠమునే గ్రహించినారు కాని సరికాదు. 'వలపునఁ దగులు' అని సరియైనపాఠము. పూ. ము. నను, వ్రాతప్రతులలోను ఉన్నది.

† శా. పా.—'రాపాడుకొనిన' (=కోయించుకొన్న' పూ. టీ.)

టీక —(ఈపద్యమున పెద్దచరణములలోని 'పాటికొనిన' మొదలగు క్రియలకు కర్తలు రామలక్ష్మణులు.-) కనుమాయఁ జని = కంటికగపడకుండా- మాయముగా పోయి, సీతఁ ¶ చెనకు = సీతను గోటితో చీరిన, కాకాసుర-కను = కాకాసురునియొక్క కన్ను. మాయఁగఁ బాటికొనినచోటు = పోవునట్లుగా, చేసిన ప్రదేశము. (పాటికొను = సరిచేయు; శ. ర.) ఆప్రదేశమున రాముడు కాకాసురుని కన్నుపోగొట్టినాడని, భా.—

సీతారాములు చిత్రకూటమున నున్నకాలమున నొకనాడు రాముడు సీత తొడపై తలనిడికొని నిద్రించుచుండగా కాకాసురుడువచ్చి సీతవక్షోజమును గోటితో చీరెననియు, పతికి నిద్రాభంగము కలుగునని ఆమె చలింపకుండెననియు, పిదప రాముడు మేలుకొని ఆవృత్తాంతమును తెలిసికొని ఆయసురునిపై నొక దర్భపుల్లను మంత్రించివైవగా దానిచే వాయసుని కన్నొకటి చూపుచెడి నిరుపయోగమయ్యెననియు, రామాయణకథ. (అయోధ్య - అధికపాఠసర్గ. ౯౬.)

తలకెక్కు వలపునఁ = పట్టరాని తమకమున, తగులు = తగులుకొనిన, శూర్పణఖ = చుప్పనాతియొక్క, ముక్కును - చెవుల్ * రాపాడి = వేధించి, కొనినచోటు = హరించిన ప్రదేశము.

శూర్పణఖ, తన్ను పరిగ్రహింపవలసినదని రాముని బాధింపగా, రాముడు లక్ష్మణునిచేత దాని ముక్కు చెవులు కోయించెనని, కథ.

సపరివేషంబైన = పరివేషముతో కూడిన, చంద్రబింబముపోలెఁ = చంద్ర

---

* 'శూర్పణఖ కావలెనని కోరి, ముక్కు చెవులు కోయించుకొని' ననుటకు కథకు, స్వభావమునకు కూడా విరుద్ధము - రాపాడుట యనగా వలపట్టి బాధించుటగాని 'కోయుట' కాదు; 'కోయించుట' కానేకాదు.— "రాపాడు - To plague, torment. వేధించుట" (బ్రౌను.)

¶ పూ. 'టీ.—చెనకు = అంటెను.'

'చెనకు' అనుక్రియ 'అంటు' అనియే కాక, గోరు-పల్లు మొదలగు వానితో గీరుట - నొక్కుట, అను నర్థములును కలవు. (చూ. శ. ర.)

సీ॥ 'ఏవన్నెకానికీ లావణ్యవతి గోటి
చెనకులు కళలూరఁ జేయునొక్కొ.' (ఉ. ర. 4-194)

గోటిచెనకులు = గోటి నొక్కులు- ప్రకృతమున గోటితో గీరుట యుచితమయిన యర్థము.

మండలమువలె, గుడివాఱి = చుట్టును గీటుగీచి, జానకిఁ, ఇడినచోటు= ఉంచిన ప్రదేశము.

మాయలేడియైన మారీచుడు రాముని బాణము తగిలి ప్రాణములు విడుచు నపుడు 'హా! లక్ష్మణా!' అని పెద్దకేక వేసెను. ఆకేక రామునిదే యని భ్రమించి సీత, రామునికి సాయపడుటకు లక్ష్మణుని పొమ్మనెను. లక్ష్మణుడు మారీచుని మాయచేష్ట తెలిసినవాఁడైనను, సీత బలవంతము మీద పోవలసివచ్చెను. అట్లు పోవు నపుడు, సీతచుట్టును గీటుగీచి 'అమ్మా నీవీగీటుదాటి రావలదు. ఇది రాక్షసు లుండు ప్రదేశము. గీటుదాటితివేని అపాయమువచ్చును అని చెప్పిపోయె'నని గాథ. (ఈగాథ రామాయణమున లేదు.)

కుహనామృగనిశాటుఁ = మాయామృగమయిన రాక్షసుని = మారీచుని, గహనాధిదేవతకుఁ = వనదేవతకు, అనురక్తిఁ = ప్రీతితో, బలియిచ్చినట్టిచోటు, (= మారీచుని వధించిన ప్రదేశమును) కనుగొని, ధర్మసాధువులు = మిక్కిలి ధర్మాత్ములు, విష్ణుమూర్తులు = విష్ణుస్వరూపులు, అయిన రామలక్ష్మణులు, ఈపుణ్యమగు అరణ్యానిఁ = పవిత్రమయిన యీమహారణ్యమున ('మహారణ్యమరణ్యానీ'. అమ) సంచరించినవారలు. (ఇట్టిపావనస్థలములు) చూడఁగలిగెనని, సంతసిలుచుఁ - ఆవలఁజనంగఁ = అవతలికిపోఁగా.

గీ. అరిది యావనులు సరసు లనఁగి పెనఁగి
యెనసి శాఖోపశాఖలై యింపు మీఱి
ప్రబలి తామరతంపరై పరిఘవిల్లి
యెసటఁ గన నయ్యె ♦వాసనపదము లగుచు. ౧౧౦

టీక.— అరిదియా = అపూర్వము లయిన, వనులు = వృక్షవాటికలును, సరసులు = సరస్సులును, అనఁగిపెనఁగి = ఒండొంటితోచేరి, (సరస్సులును - సరస్సులచుట్టు చెట్లును, ఉన్నవని, భా.) ఎనసి = ఒప్పి, శాఖోపశాఖలై - ఇంపుమీఱి = పరంపరాభివృద్ధిని చెంది, మనోజ్ఞములై, ప్రబలి, తామరతంపరై - పరిఘవిల్లి = పరస్పరసహాయమున బలిసి ప్రకాశించి, వాసనపదములగుచుఁ = నివాస

♦ శా. పా.— 'వాసనాపదములు' ('వాసనాపదములు = పరిమళస్థానములు - నివాసస్థానములు', అని, పూ. టీ.)

మునకొదగిన స్థానములై, ఎమటన్, కనవయ్యెను = కనబడెను.

శాఖోపశాఖలనుటచేత వనవృక్షములు, కొమ్మలు - కొమ్మలకు రెమ్మలునుగా విస్తరిల్లిన వనియు * 'తామరతంపర' యనుటచేత, సరస్సులలో తామర దట్టముగా అల్లుకొనిన దనియు' 'వాసనపదము' లనుటచేత, పుష్ప సమృద్ధిచేత వృక్షములును, కమలషండములచేత సరస్సులునుసువాసనలకు నిలయము లయినవనియు, సారస్యము.

అరిది = ఆశ్చర్యము, యౌవనులు=ఎలప్రాయమునన్నవారును, సరసులు= రసికులును- అయిన జనులు, (స్త్రీలును పురుషులును) అనఁగి పెనఁగి = ఒద్దికతో, ఎనసి = కలసి మెలసివర్తించి, (ఎనయుట= రతియందుకూడుట.) శాఖోపశాఖలై= పెక్కు తెగలుగా నేర్పడి, ప్రబలి, తామరతంపరై = కుటుంబాభివృద్ధిని గాంచి, వాసనపదము లగుచున్ = అతిథ్యభ్యాగతులకు నిలువదగిన స్థానములై, కనవయ్యెను, అని అర్థాంతరము.

క. ఆతావు లపుడు గంధవ
తీతలనాథుండు సన్నుతించుచు బలసం
ఘాతము దిగు మని మెల్లన
నాతలి కటు పాదచారియై చని చెంతన్. ౧౧౧

పూ. ము. ప్రకారము శాస్త్రిగారును, వారినిబట్టి యితరులును- 'వాసనా పదములు' అనియే అన్నారు. కాని, ఆకారాంతమైన 'వాసనా' శబ్దమునకు 'నివాస' మను నర్థము లేదు. నివాసమను నర్థముగల వాసన శబ్దము అకారాంతనపుంసకము. ఆనపుంసకము 'వాసన' (=గంధము) అను నర్థమునను వర్తించును. "వాసనమ్- Perfuming, scenting. Dwelling, abiding. An abode, a dwelling" (ఆప్టే).

* పూ. టీ — 'తామరతంపర = అభివృద్ధి (కుటుంబాభివృద్ధి అనిధ్వని)' సరస్సుల పక్షమున, 'అభివృద్ధి' అనిచెప్పుట తప్పు. సరస్సు లభివృద్ధి చెందినవనగా ఒకటికినాలుగుగా నేర్పడినవని యర్థము. ప్రకృతమున అర్థమది కాదు. సరస్సులలో తామర విస్తారముగా పెరిగిన దని ప్రకృతార్థము.

సీ. 'తనయిల్లు తామగ తంపరై మెఱయు, సం
పన్నలినాక్షి గాఁపున్నచోటు.' (వసు. 3-155.)

అర్థక్రమవివరములకు వ్యాఖ్య చూచునది.—

టీక.— గంధవతీతలనాథుఁడు = రాజు. (గంధవతి = భూమి; గంధము కలది, యని వ్యు. పృథివికి గంధము గుణము. పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము, అను పంచభూతములకును, వరుసగా — గంధము, రసము, రూపము, స్పర్శము, శబ్దము, గుణములు) ఆ తావులు- సన్నుతించుచుఁ = ఆ ప్రదేశములను మెచ్చుకొనుచు, (ఆసువాసనలను మెచ్చుకొనుచు, అని, అర్థాం. గంధవతీ నాథుడు కావున, (తావులను=) గంధములను, నుతించెనని ♦ సారస్యము.—("క. తావులన స్థలములొప్పును, తావులనఁ వాసనలకుఁదగుఁబేరు శివా". ఆ. సం. నానా. 2.) బల సంఘాతముఁ = సేనాసమూహమును, దిగుమని = విడియవలసినదనిచెప్పి, ఆతలికిఁ = అవతలి ప్రదేశమునకు, పాదచారియై - చని = కాలినడకనపోయి.

సీ. మరుమావుల రవం బరుమావు లరుదైన
తావి క్రొన్నన † చెట్లు గ్రేవఁ దనరఁ,
బ్రామానిక పునిగ్గుఁ బ్రామానిక పుశిలా
పట్టభంగంబులు పరిఢవిల్ల,
కన దంబుజాత కోకనదంబులఁ జరించు
రాయంచ జక్కవ రవము లెసఁగ,
నాకాశరుచిఁ గేరు నాకాశగంగతో
నీకాశమై వారి నిండి తొలఁక
గీ. మొలక తెమ్మెరకూనలు ‡ పోలయు వెలయు

♦ ఈ సారస్యము పూ. టీ. లో లేదు

† శా. పా.— 'క్రొన్ననకట్లు' ('అప్పుడే వికసించిన పుష్పములుగలిగిన స్థలములు' - పూ. టీ)

పూ. ము. నను, తంజ. తా. ప్రతిలోను, 'చెట్లు' అనియున్నది. బావిప్రక్కన 'పుష్పములుగలిగిన స్థలములున్న' వనుటకంటె, పూలచెట్లున్నవనుట సమంజసము కదా?

‡ శా పా.— 'వెలయు వోలయు' ('వెలయఁ = ఒప్పుగా' పూ. టీ)

వెలయఁ = ఒప్పగా, అనవచ్చును గాని 'ఒప్పుగా' అనవచ్చునా? పూ. ము. నను, తంజ. ప్రతిలోనుగూడా, 'కూనలు వోలయు వెలయు' అను పాఠమే యున్నది.

♦దేవనిర్మిత మైనట్టి దిగ్గియుఁ గని
దిగ్గి యగణిత విభవముల్ దేజరిలఁగ
రాజు మంత్రులుఁ దాను హర్షంబుతోడ. ౧౧౨

టీక.— మరుమావుల - రవంబు = మన్మథుని గుఱ్ఱములధ్వని (= చిలుకపలుకులు.), అమరు = ఒప్పునట్టి, మావులు = మామిడిచెట్లును, (క. 'మావులనం దగు హయములు, మావులనం బరఁగు నామ్ర మహీజంబులు.' ఆం. సం. నా. వా. 2.) తావి - క్రొన్ననచెట్లు = సుగంధముగల క్రొత్త క్రొత్త పూలచెట్లును, కేవఁ - తనరఁ = ఒడ్డున నొప్పియుండగా; *ప్రామానికపు = పరిమాణింపదగిన, అనగా శ్రేష్ఠమైన, నిగ్గు = కాంతిగల, ప్రామానికపు (ప్రాఁత + మానికపు) శిలాపట్టె = పలకలవలె చదునైనవియు - శ్రేష్ఠములునునైన మాణిక్యములతో కట్టబడిన, భంగంబులు = మెట్లు, పరిఢవిల్లఁ = ఒప్పగా; కన...బులఁ.—కనత్ = ప్రకాశించుచున్న, అంబుజాత = కమలములయందును, కోకనదంబులఁ = (ఎఱ్ఱ) కలువలయందును, చరించు, రాయం... వములు = రాజహంసలయొక్కయు, చక్రవాకముల యొక్కయు, కంఠధ్వనులు, ఎసఁగఁ = అతిశయింపగా; అ- కాశరుచిఁ కేరు = అల్లిరిల్లు (పూల) కాంతిని పరిహసించు (చు), అకాశగంగతోఁ = అకాశగంగ(లోని యుదకము)తో, నీకాశమై = సమానమై, వారి = నీరు, నిండి, తొలఁకఁ = తొనకగా; మొలకతెమ్మెరతూనలు = అప్పుడప్పుడే బయలువెడలిన మెల్లనివాయువులు, ప్రోలయఁ = వ్యాపించుచుండగా, దిగ్గి = దిగి (అక్కడనిలిచి, అన్నమాట.)

♦పాఠాం.— 'దేవనిర్మితమైన దీ క్రేవయనుచు, దిగి యగని తద్విభవములు.' (పూ. ము.)

* పూ. టీ.— 'ప్రామానికపు నిగ్గుఁ = శ్రేష్ఠమైన మాణిక్యకాంతిని, (1) ప్రాము = పఱపుచున్న, (2) అనికపు = సంతనగల- (3) శిలా = రాతియొక్క - పట్టె = బల్లలయొక్క - భంగంబులు = మెట్లు.'

(1) ప్రాముట యనగా పూయుట. 'పఱపుట'కును 'పూయుట' యను అర్థమున్నది. కాని మెట్లు మాణిక్యకాంతిని దేనికి పూయుచున్నవి?

(2) 'అనికపు = సంతనగల' అనుట కాకర మేమి? 'అనికము' అను పద మొకటి భాషలో ఉన్నదా? ప్రసిద్ధనిఘంటువులలో నా కగపడ లేదు. ఎందుకువిస్తరము? కవిశబ్దాలంకార సౌభాగ్యముకొరకు 'ప్రామాణికపు' అనుటకుమారు, 'ప్రామానికపు' అన్నాడు. ఆరహస్యమును కనుగొనలేక పూ. టీ. కర్తలు తప్పుత్రోవలు త్రొక్కినారు.

ఆయరణ్యమున రాజొక బావినిచూచెను. అది దేవతలునిర్మించినదిగాని మానవులు త్రివ్వినది కాదు. దానిచుట్టు ప్రిక్కలను చిలుకలతోనిండిన తియ్యమామిడిగున్నలును- కమ్మని సుగంధములను గుబాళించు పలురకముల పూలచెట్లును, మనోహరముగానుండెను. వెడలుపుగలిగి చదునైన పెద్దపెద్ద మాణిక్యములే మెట్లుగాఁగల ఆబావిలోని నీరు, కెల్లు పూవువలె తెల్లనై, ఆకాశగంగాజలముకంటెను స్వచ్ఛమైయుండెను. అందుగల కమలములలోను కలువలలోను చేరియున్న రాయంచలును జక్కవలును చేయు శబ్దములు వినసింపుగా నుండెను. ఆసమయమున చల్లని మెల్లని పిల్లవాయువులు వీచుచుండెను. ఆప్రదేశపు రామణీయకమునకు హర్షించుచు రాజక్కడనిలిచెను. తా.

వ. ఇవ్విధంబున నయ్యవనీవిభుం డమ్మహానీయస్థల శృంగారంబున కత్యంత సంతుష్టాంతరంగుండై యచ్చట విశ్రమించి తత్తద్విశేషంబు లప్పటప్పటికిం గనుచు వనవిహారంబు *సలుపు చున్నయెడ.

---

(3) 'శిలాపట్టభంగములు' అను పదమునకు, శిలా = రాతియొక్క, పట్ట = బల్లలయొక్క, భంగములు, అను టీక మిక్కిలి వింతగానున్నది 'శిలాపట్టమనగా, రాతిపలక = పలకవంటిరాయి "శిలాపట్టః (i) A flat stone for grinding etc.. (ii) a slab (of stone) used as a seat. (iii) A stone seat."(ఆప్టే) 'శిలాపట్ట' మను పలుకుబడి కావ్యములయందున్నదే.—

(1) 'ఏషా మే మనోరథప్రియతమా సకుసుమాస్తరణం శిలాపట్ట మధిశయానా.' (శాకుం. 3. అం.)

శిలాపట్టం - పాషాణఫలకమ్.- (మృత్యుంజయటీక.)

(2) 'నికషపాషాణపట్టనిభం బయిన నభస్స్థలంబున.' (శృం. నై. 2- 35.)
నికషపాషాణపట్టనిభంబు = ఒరగంటి పలకవంటిది. (సర్వంకషావ్యాఖ్య.)

(3) 'చంపుడు గట్టయగు శిలాపట్టంబు మెట్టి నిలిచి' (కాశీ. 5-169)

రాతిపలకను 'రాతియొక్క బల్ల' అనుటయు, బల్లలవంటి రాళ్లతో కట్టిన మెట్లను, 'రాతియొక్క బల్లలయొక్క మెట్లు' అనుటయు, తెనుగువారి తెనుగనుపించుకొనదు.

* పాఠాం.— 'సలుపుదు, వినోదప్రసంగంబులఁ బొద్దుగడపుచుండెఁ; నంత నిక్కడ.'—

టీక.—అవనీ విభుండు = రాజు, అమ్మహనీయస్థల శృంగారంబునకుఁ = గొప్పగాఁ గొనియాడదగినదియైన అప్రదేశముయొక్క అందచందములకు, అత్యంత సంతుష్టాంతరంగుండై = మిక్కిలి తనిసిన మనసుకలవాఁడై, విశ్రమించి = అలసట తీర్చుకొని, తత్ తత్ విశేషంబులు = ఆయావింతలు, కనుచు, వనవిహారంబు సలుపుచున్నయెడఁ = వినోదార్థమటునిటు తిరుగుచున్న సమయమున.

—. పావురాల పందెము .—

క. సారంగధరుఁడు లీలా
సారంగధరుండు సాధుసంస్తుత్యనయా
చారుండు ధర్మమర్మవి
చారుండపు డుబుసుపోక సమ్మదలీలఁ. ౧౧౪

టీక.—లీలా సారంగధరుండు = తనూవిలాసమున చంద్రుడును, సాధు...రుండు.— సాధు = పెద్దలచేత; సంస్తుత్య = కొనియాడబడదగిన, నయాచారుండు = న్యాయవర్తనము కలవాఁడును, ధర్మ...రుండు = ధర్మ రహస్యములయొక్క విచారము కలవాడును (ధర్మసూక్ష్మములను పరిశీలించి గ్రహించు స్వభావము కలవాడు, అని. భా.) అయిన, సారంగధరుండు, ఉబుసుపోక = ప్రొద్దుపోక, సమ్మదలీలఁ = ఉత్సాహముతో.

గీ. పావురంబులఁ బట్టుడి వారిఁ జీరి
*యుద్దవిడి రమ్మనిన భృత్యు లొకనిఁ బట్టి
పదుగు రత్తఱి బడిబడిఁ బొలుపెంచి
పులుఁగులను దెమ్మనుచు వారిఁ బిలువ, నపుడు. ౧౧౫

టీక.—పావురంబులఁ = పావురములను, (వర్ణవ్యత్యయము, ఉ.మరకతము= మరతకము = మకరతము.) చీరి = పిలిచి, ఉద్దవిడిఁ = త్వరగా,— పులుఁగులను = పిట్టలను.

---

* శా.పా.—'ఉద్దవడి' (ఉద్దవిడి, పూ. ము.; తంజ పా.)

'ఉద్ద' తో 'వడి' కూడనియెడల 'శీఘ్రము' అనునర్థమురాదని కాబోలు 'విడి' ని 'వడి' గా దిద్దినారు. దిద్దనక్కరలేదు. 'ఉద్దవిడి' యన్నను 'శీఘ్రము' అనియే యర్థము. (చూ. శ. ర.) శాస్త్రిగారు 'బలువిడి' ని గూడా, ఇట్లే 'బలువడి' అనిదిద్దియున్నారు. పొరపాటు.

చ. జిలుఁగగు నాభినామములు, చెంపలగందము, లోరపాగలన్
వలిపపుచేల వింతవలెవాటులు, లాఁగులు, రావిరేకలుం,
గలిగిన ‡గుజ్జురూపరులు కంబడిచింపులు నీలిపాఁత లీఁ
కలుఁ దగు పావువంపుఁబుటికల్గొనివచ్చిరి మూరుసన్నిధిన్. ౧౧౬

టీక.— *జిలుఁగగు నాభినామములు = సన్నని కస్తూరి నిలువుబొట్లు, ఓర పాగలన్ = వంకరతలగుడ్డలును, వలిపపుచేల = సన్నని కండువా, కలిగిన, గుజ్జు రూపరులు — పొట్టిరూపములు కలవారు,— పావువంపుపుటికల్ = పావురాల నుంచుబుట్టలు.

క. మేలైన లకోరీ లొ
డ్డీలుం బదతీలు పల్లటీల్ †పక్కెవ లూఁ
చీలుం బకదార్లును గూ
కీలు ననెడుపేరులం దగిన పారావములన్. ౧౧౭

టీక.—లకోరీలు, ఒడ్డీలు, పదతీలు, పల్లటీలు, పక్కెవలు, ఊఁచీలు, బక దార్లు, గూకీలు, అను, పేరులందగిన = పేరులుగల, పారావములన్ = పావుర

---

‡ తా. పా.—'గుజ్జురూపములు' (ఇది పూ. ము. పా.) 'గుజ్జురూపరులు' అని తంజ. పా.

నిజానికి పావురాల బుట్టలను కొనివచ్చినవారు 'గుజ్జురూపములు కలవారు' (= గుజ్జురూపరులు) గాని కేవలము 'గుజ్జురూపములు' కావు.

* పూ. టీ — 'జిలు...ములు = దట్టమైన కస్తూరి బొట్లును.' 'జిలుగు= దట్టము' అనుట గొప్ప పొరపాటు. 'జిలుగు' దట్టమునకు విరుద్ధపదము (Antonyam).— 'జిలుగు = Fine, delicate, weak, thin'- 'దట్టము— Thickest" (బ్రౌను.)

† తా.పా.—'పక్కెవలన్ జీలు'

పూ. ము. నను, శ. ర. లోను, 'ఒడ్డీ' అను పదముక్రింద, సూ. ని. లోను, పాఠమిట్లేయున్నది. కాని 'జీలు' శరీరాదియో? పరుపాదియో? ఏక వచనాంతమో? బహువచనాంతమో? తెలియదగు మార్గములేదు. తక్కినపదము లన్నియు బహువచనములనున్నవి కావున 'జీలు' ను బహువచనమే కావలెను. మరి దానియేకవచనము ఏమో? 'జీ' యగునో 'చీ' యగునో! తేలోకటియగునో!

ములను, (పాఠభేదము, ఉత్ప్రేక్షాలంకారముచేత పాఠ్యము.)

ఈ పావురముల పేరులలో,- కూకీలు, పల్లటీలు, ఒడ్డీలు, బకదారి, బ్రౌణ్య మునను; లకోరి, ఒడ్డీడు, పల్లటీ, కూకీ, శ. ర. లోను, కనబడుచున్నవి. కాని, పదటీలు, పక్కెరలు, ఊంచీలు, రెండు నిఘంటువులలోను లేవు. శ. ర. కర్త 'పల్లటీ' అనుపదము క్రింద ఈపద్యమును ఉదహరించియు పద్యములోని పదములన్నిటిని తన నిఘంటువులో చూపక కొన్నిటిని జారవిడుచుట శోచనీయమయిన విషయము. ఆంధ్రభాషార్ణవము (2-89) లో, 'నేలపల్లటి, అంతరపల్లటి, కురటి, లకోరి, బట్టి, ఒడ్డీ, కూకి, బకదారి, పావురములలోని భేదములనియున్నది.

మ. వినయం బేర్పడ ముంగలన్ నిలుప నావిఖ్యాతకౌతూహలం

బున నారాజకుమారమన్మథుఁడు సొంపుల్ మీఱ మాధుర్యధు

మద. తాళ. ప్రతులలో నొకదానిలోను, తంజ. తాళ. ప్రతులలో నొక దానిలోను, 'పక్కెవలూంచీలుం బకదార్లు' అనుపాఠము కనబడినది. ఊచీ - ఊచీలు' అనుపదము లుండవచ్చుననియు, అందువలన ఆపాఠము పరిగ్రాహ్యమే ననియు నాకుతోచినది. ఇంకను పెద్దలు పరిశీలింతురుగాక.

అసలు పూ. టీ. గల కాగితపు వ్రాతప్రతిలో.— "పల్లటీలున్ గరువుల్, చాలులు బకదారులు గూ, కీలుం జిల్వాలు నసందగిన పారువముల్." అను పాఠమును, 'కరువులున్ను, చాలులున్ను, చిల్వాలున్ను, అను టీకయు నున్నవి.

కరువు, చాలు, కోశములలో కనబడలేదుగాని, 'చిలువ' మాత్రము, పక్షి విశేషముగా అందందు దృగ్గోచరమవుచున్నది.

1. 'చిలువ చెలువంపుఁ బలుకుల చిలువ చెలువ.' (విజ. 1-165.)

[ఈపాదమునకు శాస్త్రిగారువ్రాసిన టీక చాలాపొరపాటుగా నున్నది.]

2. చాటు. మణి మంజరిలో 'ఖేచరములు' అనుశీర్షికక్రింద:

సీ. 'సరస చిరాయువు జముడు కాకియుఁ జిల్వ

చింత నిప్పరికాఁడు చెఱుకుపిట్ట.' (పుట. 135.)

3. 'చిలువ - A wild duck; నల్లచిలువ The black tufted duck చిలువబాయి the whistling teal.' (బ్రౌణ్యము.)

4. శ. ర. కర్త దీనినే కాబోలు 'చిలవ = నీరుకోడి' అన్నాడు.

ర్యనవీనస్వనగుంభనంబు మొదలౌ నాయావినోదంబు లె
ల్లను హాళిన్ విని వారివారి మనవు♦ల్పాటించి పాలించుచున్ ౧౧౮

టీక.— ఆవిర్భూత = ఉదయించిన, కౌతూహలంబునన్ = ఉత్సాహముతో, వినయంబేర్పడన్ = విధేయత కనిపించగా, ముంగలన్ నిలుపన్ = ఆ పావురములను (తెచ్చినవారు) ఎదుటనుంచగా, ఆ రాజకుమారమన్మథుండు = రాకొమారుని రూపమునున్న మన్మథుడు - అనగా మన్మథతుల్యుడయిన ఆసారంగధరుడు, (ఆపావురముల యొక్క) మాధు...నంబులు.- మాధుర్యధుర్య = మిక్కిలి మధురములయిన, నవీన = క్రొంగ్రొత్తలయిన, స్వనగుంభనంబు = శబ్దములకూర్పు, మొదలయిన, వినోదంబులన్ = వింతలను, హాళిన్ = సంతోషముతో - విని, మనవుల్ పాటించి = వారువారు చెప్పుకొను మనవులను మన్నించి, పాలించుచున్ = కోరికలను తీర్చుచు.

క. పారావతరత్నం బని
పేరిడి జగబిరుదు వేసి పెంచినదానిన్
గూరిచి తనసరిరాజకు
మారులతోఁ బందె మొడ్డి మాత్సర్యమునన్. ౧౧౯

క. క్రేవ వల యొడ్డి యొంటిం
బావురమున్ దిగిచి వడి నభంబున కెగయం
గా వైచి వ్రాలకుండఁగఁ
జే విసరుచు బెదరు పుట్టఁ జేసినయంతన్. ౧౨౦

టీక.- క్రేవన్ = ప్రక్కన, వల ఒడ్డి = వలపరిచి, ఒంటిన్ = పావురమున్ ఒంటరిపావురమును, *దిగిచి = లాగి. వడిన్, నభంబునకున్ = ఆకాశమునకు, ఎగయంగాన్ వైచి = ఎగురవేసి.

♦ పాఠా.—'మనవుల్వాలించి లాలింపుచున్.'

* పూ. టీ — 'దిగిచి = పట్టుకొని'

దిగుచుట అనగా లాగుటగాని పట్టుకొనుట కాదు. (చూ, శ. ర.) పావురమును పట్టుకొని దానికి ఉసిగొలుపుటకుగా చేతిని వెనుకకులాగి పిమ్మట ఆకాశమునకు విసురవలెను. ఊరక పట్టుకొని విడుచుట యెగురవేయుట కాదు.

లయగ్రాహి

పేరెములు వాఱుచు సమీరునిహుటాహుటిని
♦కేరడము లాడెడు మహాశయముతో న
య్యారె! యనమీఱి గరుదారవముచేఁ జదలు
బూరటిల మాఁకొలమువారిఁ గనమా! యహా
రౌర! యిది వింతగద కోరియని ♦యెంతయును
నూఱడి పయిం దిరిగి సారెకును జూడఁగ
దూర మెగఁ బాఱుచుఁ జోకారమయి యన్నలువ
వారువముచందమునఁ బారువము మించెఁగా. ౧౨౧

టీక — సమీరుని హుటాహుటిని = వాయువుయొక్క వేగమును, కేరడములాడెడు మహాశయముతోఁ = ఎకసక్కెములాడునట్టి గొప్పవేగముతో, అయ్యారె అనఁ = (చూచుజనులు) ఓరాయని మెచ్చునట్లు, మీఱి = అంతకంత కును అతిశయించి, గరుత్ + ఆరవముచేఁ = రెక్కల పెద్దరొదచేత, చదలు బూరటిలఁ = ఆకాశమునిండగా, ('నిండారెనన బూరటిల్లెనా సమముల్లై యుల్లసిల్లు'– ఆం. భా. 3-102.) మాఁకొలమువారిఁ = మాజాతిపక్షులను, కనమా = చూడమా!

ఈగుచు = లాగు, అనుటకు.—

క. 'సీరమునఁ బట్టితిగుచుచు
దారుణ ముసలమునఁబటుగదా యస్త్రిని దు
ర్వారత బారిసమగు.' (హరి. ఉ. 8. అ)

ఎ. గీ. 'ఇషువు దొడుగుట దివుచుట యేయుటెల్ల
నెఱుఁగరాకుండ ననిచేసె యుంగువదన.' (భాగ. 10. ఉ. 107.)

వ. 'వెన్నువెనుక నెయిది కరంబులఁగ్రుచ్చిపట్టిన నతండును దిగిచికొని శెండి యుం బోవంబోవఁ బది యడుగులకొలఁది నాకొంతేయుండు ... నిలువంబట్టె' (భీష్మ. 3.–268)

♦ శా. పా.—కేరడము'లాడుచు' (ఇది పూ. ము. పా.) 'ఆడెడు' అని తంజ. పా. ఉచితతరము.

♦ శా. పా.—'ఎంతయు - ననూరుడు? (అనూరుఁడు = సూర్యసారథి- పూ. టీ.)

(పావురమొకటియైనను (తోడుకు) లేదే! అని నిరుత్సాహముతోడి యాశ్చర్యము) ఔరౌర! ఓరి, యిదివింతగదా? అనుకొని, (ఆపావురము)ఎంతయున్ - ఊఅడి = (తోడులేకపోయిన పోయెగాకయని ధైర్యము తెచ్చుకొని) పయిందిరిగి = ఆకాశమునసే చుట్టి చుట్టి తిరిగి; సారెకును చూడన్ = చూడగాచూడగా, దూరమెగఁబాఱుచున్ = అంతకంతకును పైకిపోవుచూ, ‡ చోకారమయి = తెలుపై (నందున), అన్నలువవారువముచందమునన్ = బ్రహ్మదేవుని వాహనమైన హంసవలె, మించెన్ = మిక్కిలి ప్రకాశించెను.

ఆపావుర మాకాశమున కెక్కిచూడగా మరి పావురమేదియు కనబడలేదు. తానొంటరియైనందుల కించుక నిరుత్సాహపడియు వెంటనే ధిటవుతెచ్చుకొని, అది యాకాశమున వలయాకారముగా తిరిగితిరిగి అంతకంతకు మిక్కిలియెత్తునకుపోయెను. తెల్లని యాపావురము చూచుట కపుడు బ్రహ్మదేవుని వాహనపుటంచవలె నుండెను.

సీ. అభ్రమాతంగంబు హస్తంబులో జిక్కి
కదలెడుపుండరీకం బనంగ
హరిపథమ్ము ల్వ్రాలఁ గందఁ బెరుఁగు సంబరకేశు
తలవాఁకఁ ♦దేలాడు నెల యనంగ
మిన్నేటిదరులందు మేఁత లాడుచునున్న
యుదుటు రాయంచ లేఁగోదమ యనఁగ

అనూరుఁడు సూర్యసారథే. కాదన్న దెవరు? కాని ఆయనూరుఁడు 'పయిని తిరిగి సారెకును (పావురమును) చూచె' నను టమాత్ర మొప్పదగినమాట కాదు. పూ. ము. లో 'అనూరుని పయిందిరిగి) అనియున్నది. దానిని శాస్త్రిగారు 'అనూరుఁడు' అని దిద్దినారు. 'ఎంతయును నూఅడి' అని సరియైన పాఠము; మద. తంజ. వ్రాతప్రతులలో నున్నది.

‡ పూ. టీ —'చోకారము = సౌందర్యము'

చోకారమై = సౌందర్యమై అనుట సరికాదు. "చోకారము = స్వచ్ఛమైనది" (శ. ర.)

♦ శా. పా.— 'తేలెడు' (ఇది. పూ. ము. పా.)

వడిఁబోవుచో జాఱిపడు నభోమణి తేరి
తెల్లని చిన్నారి జల్లియనఁగ
గీ. ఱెక్క లార్చుచు లకుకిముపక్కరీతిఁ
తెలుపుచు ధరణి నే మైనఁ దెలుపుఁ గనినఁ
బెట్టయని గమకించి చూపెట్టుకొనుచు
నుండెఁ బారువ మప్పు డయ్యువజనంబు. ౧౨౨

టీక.— అభ్రమాతంగంబు హస్తంబులోఁ = ఐరావతముయొక్క తొండమున, చిక్కి, కదలెడు = కదలుచున్న, పుండరీకంబు=తెల్లదామర పువ్వో;- హరి విధుల్ = విష్ణువు- బ్రహ్మయు, వెఱఁగందఁ = ఆశ్చర్యపడునట్లు, పెరుఁగు = ఆకాశమునకు పెరిగిన, అంబరకేశు = శివుని, తలవాఁకఁ = శిరసుమీఁదియేటి (గంగ) యందు, తేలాడు = తేలాడుచున్న, నెల = చంద్రుఁడో;- మిన్నేటిదరులందుఁ = ఆకాశగంగయొడ్డులందు, మేఁతలాడుచున్న = మేయుచూ సంచరించుచున్న, ఉనుటు = మిటారపు, రాయంచ తేఁగోదమయో;- వడిఁ పోవుచోఁ = శీఘ్రముగా ప్రయాణముచేయుటలో, జాఱి, పడు = పడిన, నభో...జల్లి = సూర్యుని రథముయొక్క సొగసైనచామరమో, అనంగఁ = అన్నట్లు, ఆపారువము, ఱెక్కలు, ఆర్చుచుఁ = ఆడించుచు, (ఆర్చు- చూ. బాల కృ. 80.) లకుముకి పక్కరితిఁ తెలుపుచుఁ = లకుముకి యనుపిట్టవలె కనబడుచు, ధరణిఁ = భూమిమీఁద, ఏమైనఁ తెలుపుఁ గనినఁ, పెట్టయని = తనభార్యయని, గమకించి చూపెట్టుకొనుచుఁ = తదేకదృష్టితో చూచుచు, ఉండెను, అప్పుడు, ఆయువజనంబు = ఆటలాడుచున్న పిల్లవాండ్రు.

ఆపావురము తెల్లనిది కావున, తెల్లదామరపువ్వుతోను, చందమామతోను, రాయంచకోదమతోను, వింజామరతోను, పోలిక.

‘తేలాడు’ వ్రా. పా. ఉచితతరము. తేలుట యనగా మునిగినవస్తువు పైకి వచ్చుట. తేలాడుట యనగా మునుగక నీటిమీద నే కదలుచుండుట. “చులుకనివి గానఁ దేలాడెఁ జూపులపుడు.” (రస. 3 గుచ్ఛము.) నీటిలోపడినవస్తువు ‘తేలలేదు’ అనుటకు బదులు ‘తేలాడలేదు’ అనుటకువీలులేదు. తేలి + ఆడు = తేలాడు. సంధి దుష్టము కానే కాదుగదా?

సీ. కంటికిఁ జే దోరగా నిల్పి కన్గొని
'యన్నన్న! యెంత ద'వ్వనెడువారు
వలిపచేల ముసుంగు వైచి వేమఱు సూచి
'హా! కంటిఁ గంటి నే' ననెడువారు
మెడలపై హస్తంబు లిడి తప్పకీక్షించి
'యౌర! మిక్కిలి పొడ' వనెడివారు
పళ్లెంపునీటిలోఁ బలినీడ పరికించి
'కనిపింప దేచాయ' ననెడువారు
గీ. గొబ్బుగొబ్బునఁ దల లెత్తి కొంద ఱందుఁ
జూడఁ జూడంగఁ బాగలు వీడి పడిన
నవ్వినోదము గని నవ్వినట్టివారు
నెరి ♦తత్పక్షి విహరించు నవసరమున. ౧౨౩

టీక.—వలిపెచేల = సన్ననివస్త్రము; ఈక్షించి = చూచి; పాగలు = తలగుడ్డలు;

క. మినుకు మినుకనెడి మింటన్
బొనపొన నలతెల్లమబ్బు ❘పొంతన దిగువా
టున నదె కలదో లేదో
యనుమాత్రము గాఁగఁ గంటివా నృపతనయా. ౧౨౪

♦శా. పా.—'యొడ్డినయొడ్డనివారు మెఱయ.' (ప్రతిజ్ఞ చేసినవారు చేయనివారును - మెఱయ' అని పూ. టీ.)

ఒడ్డినవారు మెఱయుట సరే; ఒడ్డనివారును మెఱయుటయా! పాఠాంతరము లిట్లున్నవి.—

1. 'తత్పక్షి విహరించునట్టివేళ.' (మద. తా.)
2. 'కొందఱునొడ్డినిధాన మెఱయ' (?) - (తంజ. తా.)
3. 'పరిపరివిధముల నట్టివేళ' (పూ. ము.)

❘పాఠాం.—'పొంతను' శ. ర. పా. (చూ. దిగువాటు.)

టీక.—†పానపాన = అల్లదిగో - అక్కడ, ('అచ్చట యూడ యందలి పానపాన యయ్యెడ' ఆం. భా. 3–65) తెల్లమబ్బుపొంతన = తెల్లని మబ్బుకు దగ్గరగా, దిగువాటునన్ = క్రిందివైపుగా;— (దిగుడు + పాటు = దిగువాటు. శ. ర.)

గీ. అనినఁ జెలికాండ్ర పలు కతఁ డాలకించి
*కించి దుపహాసమున విలోకించి 'గంటి
గంటి నా సోను నే ♦ ముందు గంటి' ననుచు
ననుచు మది ‡దాని మరలింతు ననుచుఁ దలఁచి. ౧౨౭

టీక.—కించిత్ - ఉపహాసమునన్ = ఇంచుక పరిహాసముగా, విలోకించి= చూచి, ననుచు మదిన్ = వికసించుచున్న మనస్సుతో.

ఉ. పెట్టను బట్టి తెక్క- వెలుపించి కనంబడునట్లుగాఁగ న
ట్టిట్టొక రెండుమారులు పయిన్ ❙ సురఁటింబలెఁ జేతఁద్రిప్పుచున్
బిట్టుగఁ గేక వేసి వినఁబిల్చిన వెండి గరంగి ముద్దయై
న ట్టిరుతెక్కలున్ ముడిఁచి యబ్బురపుంబలునిబ్బరంబునన్. ౧౨౮

---

†పూ. టీ.—'పానపాన = కనఁబడుచు.'

శ.ర.లో 'పాన = దృగ్గోచరమైనది' అనియున్నది. దాని ననుసరించినదే పూ. టీ.— కాని 'పాన', 'పానపాన' లకు, 'కనబడుట' యర్థము కాదు. ఆపదములు నిర్దేశించుటయందు వాడబడునవి. బ్రౌణ్యమున 'పానపాన = చూచాయగా- రవంతరవంత' అనియున్నది. కాని పరిష్కృతపద్యమున 'కలదో లేదో అను మాత్రముగాగ' అని యుండ నేయున్నది కావున ఆయర్థము సరిపడదు.

* పొత్తాం.—'కించిదభిహాసమున'. ♦ శా. పా.—'ముందుఁగంటి'

'క్రియా విశేషణంబులమీఁది యగు ధాతువున కన్నంతమునకు లోపంబు విభాషనగు' (ప్రౌ.క్రి.౨౨.) అను సూత్రము ప్రకారము, ముందుగాఁ గంటి, ముందు గంటి, అనవచ్చునేగాని 'ముందుంగంటి, ముందునుగంటి' అనుట సరికాదు.

‡ శా. పా.—'ఁదాని.' దాకు ముందర సున్న పెట్టుట తప్పు. శా. పా. ను నమ్మి వావిళ్ళవారును పెట్టినారు.

❙ శా. పా.—'సురటింబలె' (='చామరమువలె'. పూ. టీ.).—

టీక.— వెలుపించి = వెడలుపుగాచేసి, — సురఁటింబలెన్ = గుండ్రని విసనకఱ్ఱను త్రిప్పినవిధముగా — ‡ నిబ్బరంబునన్ = చిత్తస్థైర్యముతో (= నిదానముగా.)

సీ. సౌధ కేతన పటాంచల వాత ధూత ని
ర్గత గాంగ డిండీర ఖండ మనఁగ,
సితహాని పూర్వావసిత భూపునర్దిదృ
క్షాగ తేంద్రాగ లతాంత మనఁగ,
నవహార సంఘట్టన ♦స్రస్త పతయాళు
గగనలక్ష్మీ మౌక్తికం బనంగ,
మధ్యందినానంతమణి లూన మందేహ
సంత్యక్త బిరు‡దాంక శంఖ మనఁగఁ,
గీ. పంకరుహాసంభవ కళత్రపత్త్రిపుత్త్రి
సురకులధురీణ కంఖాణ కరి కృపాణ
రమ్య ధావళ్య జైత్ర పారావతంబు

'సురటి' యని నిరనుస్వారముగా వ్రాయుట తప్పు.— చ. 'అలరు సురం టిగూండ్ల' (చంద్రాంగద.) శ. ర.— 'సురటి = చామరము' అనుటయును తప్పే. 'విసనకఱ్ఱ సురఁటి' (ఆం. భా. 2-168) "సురఁటిని కొందఱు చామరమని వ్రాసియున్నారు. అది కాదు." అని, శ. ర. కర్త తెలియఁజెప్పియున్నాడు.

‡ పూ. టీ.— 'గట్టి నిశ్చయముతో.'

నిబ్బరమనగా చిత్తస్థైర్యముగాని 'గట్టి నిశ్చయము' కాదు. "నిబ్బరము= Firmness, మనసు నిబ్బరముగా వుంచుట, to restrain the affections, to curb the mind. నిశ్చలము." బ్రౌను. (ఈయర్థము శ. ర. లో లేదు.)

♦ శా. పా.—'గ్రస్త' ('స్రస్తపతయాళు = జాఱిపడినట్టి' అని పూ. టీ.)

శాస్త్రిగారికి దొరకినమూలమున 'గ్రస్త' అనియు, టీకలో 'స్రస్త' అనియు నున్నది కాబోలు. వారట్లే ముద్రించినారు; శా. ప్ర. చూచి, మూలము మాత్రమే ముద్రించిన వావిళ్ళవారు 'గ్రస్త' అనియే ముద్రించినారు. క్రమమేకదా?

'గ్రస్త' పూ. ము. పా 'స్రస్త' తంజ. తా. ప్ర.

రాఁ దొడఁగెఁ జుక్క | దెగిపడు క్రమముదోఁప. ౧౨౭

టీక.— సౌధ = మేడలమీఁది, కేతన = జెండాలయొక్క, పట అంచల వాత = వస్త్రముల అంచువలన పుట్టిన గాలిచేత, ధూత=ఎగురఁగొట్టబడి, నిర్గత = బయలు వెడలి- క్రిందికివచ్చుచున్న. గాంగ = గంగాసంబంధమయిన(అనగా గంగ లోని) డిండీరఖండము = నురుగు తునక, అనఁగ = అనునట్లును; సితవరాని = నారదమునిచేత (నారదుకు తెలుపు -) పూర్వ - అవసిత = మును పెరిగింపబడిన ('బుద్ధంబుధితం మనితం విదితం ప్రతిపన్నమవసితావగతే'-అమ) భూ = భూమిని, పునః = మరల, దిదృక్షా = చూడవలెనను ఇచ్చచేత, ఆగత = వచ్చిన, *ఇంద్రి + అగ = ఇంద్రుని వృక్షమయిన పారిజాతముయొక్క, లతాంతము = పుష్పము, అనఁగ; నవ = నూతనములయిన, హార = రత్నాలదండలయొక్క, సంఘట్టనల = ఒరయికచేత, ప్రస్త - ‡పతయాళు = (తెగి) జారి పడుచున్న, గగనలక్ష్మి = ఆకాశ లక్ష్మియొక్క, మౌక్తికంబు = ముత్యము, అనఁగ.

| శా. పా.— 'తెగిపడ్డ' (ఇది పూ. ము. పా.)

'తెగిపడు' తంజ. పా. ఆకాశమునుంచి క్రిందికి దిగుచున్నపక్షి వర్ణనము గావున 'పడ్డమక్క'తో పోల్చుట తగదు. 'పడు'అనుటయే యుచితము.

* పూ. టీ.— 'ఇంద్రి అగ = కల్పవృక్షముయొక్క'. నారదమునిచేత భూలోకమునకు కొనితేబడినది పారిజాత కుసుమము గాని, కల్పకుసుమము కాదు. పారిజాతము , కల్పము భిన్నవృక్షములు. కల్పశబ్దమమర తరువులకైదింటికిని చెల్లినను, ప్రత్యేకించి చెప్పవలసి వచ్చినప్పుడు దాని పేరుదానికే చెప్పవలెను.

" దరాజ ధామ్నా రఘు సూను రేవ
కల్పద్రుమాణా మివ పారిజాతః " (రఘు. 6. 6)

'పారిజాతాపహరణ' మనుటకు బదులు, కల్పాపహరణమనిన చెల్లదు, కావున ప్రకృతమున 'ఇంద్రాగ = పారిజాతముయొక్క' అనుట యావసరము.

‡ పూ. టీ — 'పతయాళు = పడినట్టి'

ఆలుచ్ ప్రత్యయము తాచ్ఛీల్యార్థకము. దానికి భూతార్థము చెప్పుటకొప్పు. పతయాళువు = పడునట్టిది. 'పడినది' పతితమనబడును. "పతయాళువు- Falling, cadent, deciduous, liable or accustomed to fall." (బ్రౌను)

"పతయాళు.—Tending or prone to fall, liable to fall." (ఆప్టే

మధ్యందిన = మధ్యాహ్నమునందలి, అనంతమణి= (ఆకాశమునకు మణివంటివాడైన) సూర్యునిచేత, ('అనంతంసురవర్త్మఖమ్' - 'ద్యుమణిస్తరణిర్మిత్రః' అమ.) లూన = ఛేదింపబడిన, మందేహ = మందేహుడనెడు రాక్షసునిచేత, సంత్యక్త = విడువబడిన, బిరుదాంక = బిరుదుచిహ్నమైన, శంఖము, అనఁగ౯, (మందేహులను రాక్షసులు [3 కోట్ల 50 లక్షలు] త్రిసంధ్యమునందును సూర్యు నెదిరింతురని ప్రమాణమున్నది)

† పంకరుహసంభవ = బ్రహ్మదేవునియొక్క, కళత్ర=భార్యయైన సరస్వతి, పత్త్రి = వాహనమైన హంస, పుత్త్రి = కుమారుడైన నారదుడు;— సురకుల ధురీణ = దేవేంద్రునియొక్క, కంఖాణ = గుఱ్ఱమైన ఉచ్చైఃశ్రవము, కరి = ఏనుగైన ఐరావతము, కృపాణ = కత్తియైన వజ్రము, అనువానియొక్క, రమ్య = మనోహరమైన, ధావళ్య = స్వచ్ఛతను, జైత్ర = జయించునదియైన (అనగా పైని పేర్కొనబడిన వస్తువులకంటెను తెల్లనిదైన) పారావతంబు = పావురము, చుక్క తెగిపడు క్రమములోఁ బడె.

తెల్లనికాంతితో ఆకాశమునుండి క్రిందికి దిగుచున్నందున తెగిపడుచుక్కతో సామ్యము. ఈసామ్యమునకొక్క యుదాహరణము.—

"　తెగినచుక్క ధరణికి నేతెంచు కరణిఁ
　దరణిజిత్ప్రభతో మేఘసరణి డిగ్గి
　నందనీట శతానంద నందనుండు
　మజ్జనంబాడి బాలేందుమౌళిఁ బాడి".

—పాండు, 2. 172

ఆకాశమునుండి దిగుచున్న పిట్టను క్రిందపడిన ముత్యముతో పోల్చుట తప్పు. పడుచున్న ముత్యముతో పోల్చుట ఒప్పు.

† పూ.టీ.—"పంక...కృపాణ=సరస్వతి, నారదుఁడు...వజ్రయుగము- అను వానివలెనే, రమ్యధావళ్య=మనోహరమైన తెలుపుగలిగిన- జైత్ర = జయశీలమైన- పారావతంబు."

'...కృపాణ రమ్యధావళ్యము, అని బహువ్రీహిచేసి, 'కృపాణము వలెనే...ధావళ్యముకలది' అని యర్థము చెప్పుట సరికాదు. ఆ బహువ్రీహికి 'జైత్రము' నతికించి, పిమ్మట 'పారావతము'తో గుదిగూర్చుటయు సరియైనమార్గముగాదు అది యట్లుండగా, పారావతము డిండీరఖండ లతాంత మౌక్తికాదులతో పోలుటకు 'జైత్రము' కావలసిన అక్కరయును లేదు.

గీ. అంతలోనన చిత్రాంగి యరిది మెఱుంగి
క్రీడ సలుపుచు బంగారుమేడమీఁద
†మొలకవన్నెలు చిలుక రాచిలుకఁ బట్టి
‡చిలుకపలుకుల నటు చూపి పిలిచె నంత. ౧౭౮

టీక.—* మొలకవన్నెలు = లేబ్రాయపుటొయ్యారములు, చిలుకన్ = చిందఁగా, రాచిలుకన్, పట్టి = చేతపట్టుకొని, చిలుకపలుకులన్ = చిలుకపలుకుల వంటి పలుకులతో, అటుచూపి = చిలుకను పావురమునకుచూపి, పిలిచెన్.

చిత్రాంగి, మిక్కిలి యొయ్యారముగా చిలుకనుచేతపట్టుకొని - మేడమీఁద క్రీడించుచు, ఆకాశమునుండి దిగుచున్నపావురమునుచూచి, తనచేతి చిలుకనుచూపి దానిని పిలిచెను అని, తా.

— పావురము చిత్రాంగిమేడమీఁద వాలుట —

మ. కని చిల్కం దనపెంటిగాఁదలఁచి యాకైలాటపుంబుల్గు ♦గ్రి
క్కన మిన్నందినమేడమీఁది కటుచక్కందేలి పెన్ బ్రాఁకి వి

---

† శా. పా.—‘ములకవన్నెలు చిలుకు రాచిలుకఁబట్టి.’ (మొలక వన్నెల జిలుకు...’ పూ. ము. పా.) ‘మొలకవెన్నెల చిలుక’ తంజ. పా.

‡ పాఠా:— ‘వలసియుల్లమిపటుచూచి’ - పూ. ము.
‘వలసివల్లమి నటుచూపి పిలుచునంత.’ తంజ - పా.

* పూ. టీ.—‘ములక వన్నెల = ములక కాయవన్నెగలిగినటువంటి- అనగా పచ్చని వర్ణముమీఁద తెల్లనిచుక్కలు గలిగినటువంటి.’—మూలములోని ‘వన్నెలు’ టీకలో ‘వన్నెల’ అయినవి. ‘చిలుకు’ అనుక్రియ అసలే లేచిపోయినది. ‘ములక’ కు ములకకాయ- అను అర్థము బలాత్కారముగా తేబడినది. నిజాని కీటీక శాస్త్రి గారి సొంతముకాదు. అసలు పూ. టీ. వ్రాతప్రతిలో ఇట్లున్నది.—

‘మొలకవన్నెల - మొలక కాయ వన్నెగలిగినటువంటి - అనగా పచ్చని కాయమీద తెల్లని చుక్కలు గలిగినదనుట.’—

‘మొలక’ను ‘ములక’ గను, ‘పచ్చనికాయ’ను ‘పచ్చనివర్ణము’ గను, సవరించి, శాస్త్రిగారు పైమాటలనే యనువదించినారు. ప్రాయికముగా వారి టీకలన్నియు నీమార్గముననే నడుచుచుండును.

♦ శా. పా.— ‘గ్రక్కున...మీఁదికిఁదళుక్కుంగాలితో జాతి,’

చ్చినతెక్కుల్ పయిఁడందె మ్రోఁతలు దగన్ జిత్రాంగి రత్నాంగినం
దనుఁ గారింపఁగ వచ్చినట్టివిధియో నా వచ్చివ్రాలెన్ దమిన్.

టీక.— ఆ- కైలాటపుం బుగ్గ = ఆ మాయలమారి పక్షి, చిల్కన్, తన, పెంటిగాన్ = ఆడు పావురముగా, తలఁచి, గ్రక్కునన్ = శీఘ్రముగా, మిన్నందిన = మిక్కిలి యెత్తయిన- మేడమీఁదికిన్, అటు- చక్కందేలి = చక్కగా వచ్చి, పెన్‌బాళిన్ = (పెంటిమీఁది) విస్తార ప్రేమచేత,— విచ్చిన తెక్కలు, పయిఁడందె = కాలిబంగారుటందె యొక్క, మ్రోఁతలు, తగన్ = ఒప్పగా, చిత్రాంగిన్, రత్నాంగినందనున్ = సారంగధరుని, కారింపఁగన్ = బాధించుటకు, వచ్చినట్టి, విధియో, నాన్ = అనగా, వచ్చి, తమిన్ = త్వరగా, వ్రాలెన్.

చ. కెలఁకుల నిట్లు వ్రాల, వలకేలను మెల్లనఁ బట్టి దువ్వ యా
నళినదళాక్షి 'పక్షి యనునామము దీని కెచెల్లుఁ బిల్చియుం
బిలువక మున్నె వచ్చె నిటుపేరు దొలంకఁగ; నింక దీనిచేఁ
గలుగు నిజంబుగాఁ దనకుఁ♦గాంక్షలుదీర సుఖంబుచెందఁగన్ ౧౩౦

శబ్దము 'తళుకు' గాని, 'తళుక్కు' కాదు. తళుక్కు -అను రూపము అనుకృతియందు మాత్రమే 'తళు'క్కనునుగాని వేరుగా కనబడదు. కావున 'తళుక్కుఁగాంతి' పాఠము సరికాదు. (శాస్త్రిగారి మీఁది విశ్వాసముచేత; సూ. ని. ఈ యసాధుపాఠమునే గ్రహించినది. చూ. కైలాటము.)

పాఠభేదములు—

'గ్రక్కున... మీఁదికయి చక్కందేలి పైవ్రాలి.' (మద. తా. పా.)
'గ్రక్కున... ,, కటు ,, పైబాళి.' (పూ. ము. పా.)
'గ్రక్కున... ,, ,, ,, పెంబాళి.' (తంజ. తా. పా.)

♦ శా. పా.— 'కాంక్షలు దీఱ' (ఇది పూ. ము. పా.)

తీరు = చక్కఁబడు; తీఱు - నశించు. (శ. ర.)—చిత్రాంగి యభీష్టము, 'కాంక్షలు సిద్ధింపవలె'నని గాని, 'నశింపవలె'నని కాదు. ముక్తులయిన మహానుభావులకుగాని కాంక్షలునశింపవు. కావున 'కాంక్షలుదీర' అనియుండవలెను. శాస్త్రిగారి వ్రాతలలో 'క్రొక్కులు తీరుటకు' బదులు 'తీఱుట'యే తరుచుకనబడుచున్నది:-

(i) శృం. నైషధము.— "అసిద్ధ అర్థుఁగాక - (తీఱినకోరికగలవాఁడు కాని

టీక.— * కెలఁకులన్ = తనప్రక్కన,- వ్రాలన్ = వ్రాలఁగా. వల కేల నుపట్టి = కుడిచేతితో పట్టుకొని దువ్వి, అనలినదళాక్షి = అయింతి = చిత్రాంగి, (ఇట్లనెను) పిల్చియుంబిలువకమున్నె, నిజుప్రేమ తోలంకఁగన్ = మిక్కిలి ప్రేమ యుట్టిపడఁగా, వచ్చెను, కావున, పక్షి - అను నామము దీనికె చెల్లున్ = ('పక్షి' పక్షములు = ఱెక్కలుకలది, అనియర్థము, పక్షము = తనయెడ నభిమానముకలది, అని సారస్యము.) సారంగధరుడు పిల్చినపోక, తన పక్షమువచ్చిన దని భావము.

గీ. సంధియము లే దొకింతయు నిందు కిపుడు
వచ్చు సారంగధరుఁ డింక †వచ్చినపుడె
తగులు నా చేత, ననుచు సంతసము నొంది
మేడదిగి వచ్చి యప్పు డామెఱుఁగుఁబోఁడి. ౧౩౧

టీక.— నాచేతన్ తగులున్ = నాచేతికి చిక్కును.

శా. బంగారాన మెఱుంగు వెట్టినగతిం బైపై కుబాళించు లేఁ
జెంగల్వం గనుఁ దావి గట్టినటులన్ ‡జిన్నారిజాబిల్లిమీఁ

వానినిగా- కోరిక తీరనివానినిగా) — ఆత్మన్ - తలఁచుమన్, తనకోరిక తీఱునది కాదని." (పుట, 349)

(ii) విశ్రమోద్యోతయము.— క. "ఎల్లరకోర్కులు దీఱుచు, మెల్లరు నందెంతుగాత మెల్లధరిత్రిన్. (5–129)

* పూ. టీ.— 'కెలఁకులన్ = పార్శ్వములయందు.'

పావుర మొక్కటె కావున బహుపార్శ్వములయందు వాలుట అసంభవము. 'కెలఁకులు' అని బహువచనముననున్నను, పార్శ్వమున, అని ప్రకరణముంబట్టి యేకవచనముగా అర్థము చెప్పవచ్చును.

సీ. 'కెలఁకులనున్న తంగేటిజున్ను గృహమేధి' (మను. 1-23)

కెలకులఁమన్న = సరసనున్న - అని. జూలూరివారి టీక.

† శా. పా —'వచ్చునపుడె' (ఇది, పూ. ము. పా.) 'వచ్చినపుడె' తంజ. పా.

'వచ్చెనేని, తగులు నాబారి'- పాఠాం.

‡ పాఠాం — 'శీతాంశుబింబంబునన్.'

దం గన్పట్టు సుధారసం బిడుక్రియన్ దన్మోహనాంగంబునన్
సింగారించె వధూటికామణి మణిశ్రేణీపరిష్కారముల్. ౧౩౨

టీక.— పై పైన్ †గుబాళించు = మిక్కిలిగా పరిమళములను విరజిమ్ము, లేఁజెంగల్వన్ = లేత చెంగలువ పుష్పమునకు, తావికట్టినట్లున్ = సౌరభమును పట్టించినట్లును, (గంధశూన్యపదార్థములకు సుగంధకుసుమములనుకట్టి సువాసనలు కలిగించుటకు తావికట్టుట యని పేరు.) *చిన్నారి = ఇంపైన, జాబిల్లిమీఁదన్ = చందమామమీద, సుధారసంబు = అమృతమును, ఇడుక్రియన్ = ఉంచినట్లును, వధూటికామణి = స్త్రీ రత్నమయిన చిత్రాంగి, తత్ - మోహనాంగంబునన్ = మోహింపజేయునదియైన తన శరీరమున, మణిశ్రేణీ పరిష్కారముల్ = మణిమయములైన భూషణములను, సింగారించెను = అలంకరించుకొనెను.

సహజముగనే మెరుగుగల బంగారమునకు మరల మెరుగు పెట్టినట్లును, స్వభావముగనే నెత్తావులనీను లేత చెంగలువకు సువాసనలు పట్టించినట్లును, పుట్టుకతోనే అమృతమయుఁడైన చంద్రునిమీద మరియు నమృతరసము చిలికినట్లును, చిత్రాంగి స్వయంసుందరమైన తన తనువున ననేక మణిభూషణముల నలంకరించుకొనెను.

---

† పూ. టీ.— 'గుబాళించు = ప్రకాశించునట్టి.'

గుబాళించుట యన్నగా వాసనకొట్టుట గాని ప్రకాశించుట గాదు. (చూ. శ. ర.) — "గుబాళించుట - To be emitted or burst forth as scent కస్తూరితావి గుబాళించు తమ్మికొలను. Vijaya." (బ్రౌను)

సీ. 'తావిగుబాళింపఁ దగు గందవొడియొయ్యఁ
బాదులు త్రవ్వఁబైఁబడిన దుమ్ము'. (మల్ల. విప్ర. 3-40)

* పూ. టీ.— 'చిన్నారిజాబిల్లి మీఁదన్ = బాలచంద్రుని మీఁద.'

చిన్నారి, 'చిన్న'కు పర్యాయమనుకొని, 'బాలచంద్రు' డన్నారు. పొరపాటు. 'చిన్నారి = మనోజ్ఞము. (చిన్నారిచిగురు. చిన్నారిజాబిల్లి;- శ. ర) 'చిన్నారి - Delicate, pretty.' (బ్రౌను.)

సీ. 'చిన్నారి పొన్నారి చెక్కుటద్దములపైఁ
జిఱునవ్వు మొలకలు చెంగలింప,' (విక్ర. 7-172.)

బాలచంద్రుని యం దమృతము పూర్తిగానుండదు కావున అమృతము చిలుకుట అవసరమే కావచ్చును. ఆ యుపమానమునుబట్టి చిత్రాంగి మేనియందును అందచందము లరగొరయనియు, ఆకొరతను పూరించుట కలంకారాదు లవసరమే యనియు చెప్పడి కవిరచన మంతయు వ్యర్థమగును కావున పూ. టీ. సరికాదు.

వ. ఇవ్విధంబున బహువిధాభరణభూషితయై యయ్యెడ. ౧౩౩

సీ. రహిఁ గట్టి తగెఁ గర్ణమహనీయ విభవంబు
తాటంకములమీఁదితగులు గల్గి,
యచలాయత నితంబ మతిశయిల్లి చెలంగెఁ
గాంచి వజ్రప్రభాకలనఁ దనరి,
కృశమై కవును పేదటికము వాయక యొప్పెఁ
బ్రణుతింపఁ దగు ♦నీవిఁ బరిఢవిల్లి,
యలరారె మిన్నంది యరుణకరంబులు
ఘనకంకణములతోఁ నసఁగి పెనఁగి,

గీ. యహహ! యద్భుతశృంగార మభినుతింపఁ
దరమె? వాసనకుఱ్ఱ-కుందనపుబొమ్మ,
కలికిహూపైన రత్నమో, కాక యల్ల
మోహినియొ, నాఁగఁ జిత్రాంగి మురు వెసంగి. ౧౩౪

టీక.—(1) కర్ణమహనీయ విభవంబు = కర్ణునియొక్క గొప్పదనము, తాటంకములమీఁది తగులు = కుండలములమీఁది లోభము - కలిగియును, రహిఁగట్టితగెఁ = వాసిగాంచియొప్పెను.— కర్ణుడు సహజములయిన కవచకుండలములు కలవాఁడు. ఆకవచమును కుండలములును అమృతమయములు. వాని ప్రభావముచేత నాతడు శత్రువుల కజయ్యుఁడై యుండెను. ఆతత్త్వమునెఱింగి యింద్రుఁడు దుర్జనపక్షపాతమున పేదపాఱుని వేషమున కర్ణునికడ కరిగి, ఆ కవచమును కుండలములను యాచించెను. ఆ మహనీయ వస్తువుల ప్రభావమును, ఇంద్రుని కపటవర్తనమును నెఱింగియు, కర్ణుడు అమోఘదానశీలుడు కావున కాదనక కవచమును - కుండలములనుగూడా యిచ్చివేసెను; అని భారతకథ. కావున కర్ణుని విభవము కుండలములమీఁది లోభమున దగిలి వాసిగాంచెననుట విరోధము.

తాటంకములు (=కమ్మలు) ధరించుటచేత కర్ణములు మిక్కిలి ప్రకాశించినవని - పరిహారము.

♦ శా. పా.—'నీవి పరిఢవిల్లి'- పరిఢవిల్లినది నీవి కాదు; కవును. పరిఢవిల్లుట నీవిచేత. కావున 'నీవిఁబరిఢవిల్లి' అనవలెను.

(౨) * వజ్రప్రభాకలనన్ తనరి = వజ్రాయుధముయొక్క కాంతిచేత నొప్పి, అచల = కొండయొక్క, ఆయత = విశాలమైన, నితంబము = నడుముప్రదేశము ('కటకోఽస్త్రీ నితంబోఽద్రేః' అమ.) అతిశయిల్లి, చెలంగెన్ = ప్రకాశించెను.- పూర్వకాలమున కొండలకు రెక్కలుండెడివనియు, వానిని ఇంద్రుడు వజ్రాయుధముతో నరికివేసిననియు పురాణగాథ. కావున పర్వతమధ్యము తనకు వైరియైన వజ్రాయుధము కాంతిచేత మిక్కిలి ప్రకాశించిన దనుట విరోధము.

అచల = కొండవలె, ఆయత = విశాలమైన, నితంబము = పిరుదుభాగము, ('పశ్చాన్నితంబః స్త్రీకట్యాః' అమ) కాంచి = మొలనూలియందలి, వజ్రప్రభాకలనన్ = వజ్రముల కాంతిచేత, తనరి- చెలంగెన్, అనుట పరిహారము.

---

* ప్రా. టీ.— 'కాంచి...తనరి = మొలత్రాటి వజ్రమణుల యొక్క కాంతియును వజ్రాయుధ కాంతి యొక్క సంబంధముతో ఒప్పి, అచలా...చెలంగెన్ = పర్వతముయొక్క విశాలమైన నెత్తము అతిశయించి ప్రకాశించెను, అని విరోధము.'

'చిత్రాంగి యొక్క మొలత్రాటి వజ్రమణుల కాంతితో, పర్వతముయొక్క ... నెత్తము ప్రకాశించె' ననుట అసంబద్ధాలాపము.— 'కాంచి = మొలత్రాడు' అనుట తప్పు. మొలత్రాడు పురుషులకే గాని స్త్రీలకుండదు. స్త్రీభూషణమయిన కాంచి 'మొలనూలు' గాని మొలత్రాడు కాదు. పురుషుల మొలత్రాటిని - మొలనూలనుటయు, స్త్రీల మొలనూలును, మొలత్రాడనుటయు సంప్రదాయ విరుద్ధము. మొలనూలు- మొలత్రాడుల భేదము తెలుగనివారి కొరకు బ్రౌనుదొర యిట్లు విపులముగా వ్రాసియున్నాడు —

"మొలతాడు – The small string tied round a Hindu's waist whence is suspended the bit of cloth which covers the privities కటిసూత్రము. బంగారు మొలతాడు a woven cord of golden wire.— మొలనూలు- A girdle, a zone: a cestus of gold or silver: which in old times was set with small bells: as that worn by infants still is made. కాంచి, రశనా."

ఆ శాస్త్రిగారి యితర టీకలలోను, కాంచి మేఖలాదులు 'మొలత్రాడు' గానే టీకింపబడియున్నవి. (చూ. శృం. నై. పు. 494.; ఆముక్త. పు. 717.) మరియు, 'నితంబము = నెత్తము' అనుట పొరపాటు. నితంబము- కొండయొక్క

(3) ప్రణుతింపఁదగు- నీవిఁ = కొనియాడదగినంతటి మూలధనముతో ('నీవీపరిణో మూలధనమ్.' అమ.) పరిఘవిల్లి = ఒప్పియును, కవును = నడుము, కృశమై, పేదఱికము పాయక ఒప్పెఁ = దారిద్ర్యము తొలఁగక, అట్లేయుండెను.

కావలసినంత ధనము కలిగియుండియును పేదఱికము పాయకయున్నదనుట విరోధము.

ప్రణుతింపఁదగు, నీవిఁ = పోకముడిచేతఁ బరిఘవిల్లి, కవును, పేదఱికము పాయక = బలిసి వికారము కాక, కృశమై = పలుచనై, యున్నదనుటచేత పరిహారము.

(4) అరుణకరంబులు = సూర్యుని కిరణములు ('మిహిరారుణపూషణః' అమ.) ఘన- కంకణములతోఁ = మేఘములతోను- జలబిందువులతోను ('కంకరోంబు నోః' అమ) కూడియుండియును, (మేఘ జలబిందువులచేత అడ్డగింపబడియు, నన్న మాట.) మిన్నంది = ఆకాశముముట్టి, అలరారెఁ = ప్రకాశించెను.- మేఘముల చేతను వర్షబిందువులచేతను అడ్డగింపబడిన సూర్యుని కిరణములు ప్రకాశించెననుట విరోధము.

అరుణకరంబులు = ఎఱ్ఱని హస్తములు, ఘనకంకణములతోఁ = గొప్ప భూషణములతో ('కంకణం కరభూషణమ్'- అమ) కూడి, మిన్నంది అలరారెఁ = మిక్కిలి ప్రకాశించెను- అనుటచేత పరిహారము.

నడుముగాని నెత్తము కాదు. (చూ. శ. ర.) 'నితంబః- The slope, ridge, side, flank of a mountain.' (ఆప్టి) నెత్తము = కొండపైభాగము. ('నెత్త మంచనఁ బ్రస్థములును; ఆం. భా. 2-29.)

సీ. 'నెత్తమ్ము లేకొండ నెత్తమ్ములందాడు
విద్యాధరీకోటి విటులతోడ.'- (మను. 4-115.)

'నెత్తమ్ములందు = అగ్రభాగములయందు.' అని జూలూరివారి టీక.

విరోధము - ఆభాసము.

పూ. టీ. కర్తలు—'కర్ణునియొక్క పొగడఁదగిన యైశ్వర్యము కర్ణభూషణములమీఁది లోభముగలిగి శోభనుపొంది యొప్పెను, అని విరోధము; కమ్మలు ధరించుటచేత చెవులు ప్రకాశించినవని ఆభాసము'.— అని, యిట్లే తక్కిన పాదములలోను శ్లేషార్థమును 'విరోధ' మనియు, వాస్తవార్థమును 'ఆభాస' మనియు

ఔర = ఆశ్చర్యము, అద్భుతశృంగారము = ఈశృంగారము మిక్కిలి ఆశ్చర్యకరమైనది. అభినుతింపఁదరమె = పొగడశక్యమా! వాసన కుల్కు కుందనపుబొమ్మ = సువాసనల విరజిమ్ము బంగారుబొమ్మ, కలికి రూపైన రత్నమో = స్త్రీరూపమును ధరించిన రత్నమో, కాక = కానిచో, అల్లమోహినియో, నాఁగ = అనగా, చిత్రాంగి, మురువెసంగి = సింగారమతిశయించి.

క. ప్రియమై రమణీయ మణి
మయమై ♦యతిచిత్రచిత్రమంజిమనయమై
నయమైన చిలుకపలుకుల
నయగారమునం జెలంగిన యగారమునన్. ౧౩౫

టీక.—ప్రియమై = ప్రేమపాత్రమై, రమణీయ మణిమయమై = మనోజ్ఞములయిన రత్నములతో నిర్మింపబడినదై, అతి...నయమై.—అతిచిత్ర = మిక్కిలి చిత్రమయిన, చిత్ర = చిత్తరువులయొక్క, మంజిమనయమై = సొబగు పొందిక కలదై, (చిత్రవిచిత్రములయిన చిత్తరువులతో అలంకరింపబడి, అని భా. 'నయః Behaviour' ఆప్టి.) నయమైన = మృదువైన (= వినసొంపైన) చిలుకపలుకుల, *నయగారమునన్ = ముద్దుముచ్చటలచేత, చెలంగిన = ఒప్పిన, అగారమునన్ = మేడయందు ('భవనాగార మందిరమ్'- అమ.)

క. వెయ్యేలు †తనయుఁడిగపు
టొయ్యారులు గొలువఁ జెలువ మొనఁగఁ గొలువై

వ్యవహరించినారు. గొప్ప పొరపాటు.

ఆపాతతః స్ఫురించు విరోధార్థమునకు, వాస్తవార్థము పరిహారముగాని ఆభాసముకాదు. పరిహారోక్తిచేత ఆభాసముగా పర్యవసించునది విరోధము. కావున వాస్తవమయిన అర్థమును ఆభాసమనుట సరికాదు.

♦ శా. పా.— 'అతిచిత్రభిత్తి' — 'అతిచిత్ర మంజు మంజీరములన్' (పూ. ము.; శ. ర.)—'అతి చిత్ర చిత్ర' తంజ. తాళ. పా.

*పూ. టీ.—'నయగారమునన్ = అతిప్రేమచేత'

నయగారమునకు అతిప్రేమ యను నర్థములేదు.

† పాఠాం.—'తనునుడిగపు.'

గయ్యాళి చిలుకతేజీ
వయ్యాళి పిసాళియాలివలె నున్నంతన్. ౧౩౬

టీక.—ఉడిగపు టొయ్యారులు = పనికత్తెలయిన విలాసవతులు, కొలువఁగ = సేవించుచుండఁగా, చెలువము - ఒలుకఁగ = అందము చిందఁగా, గయ్యాళి = ధూర్తురాలయిన చిత్రాంగి, * చిలుకతేజీవయ్యాళి = చిలుకనెక్కి విహరించువాఁడైన - మన్మథుని, పిసాళి ఆలివలెఁ = మిటారపురాణివలె, అనఁగా రతివలె, కొలువై ఉన్నంతఁ = కొలువుతీరియుండఁగా.

గయ్యాళియు రతివలె విలాసవతియునైన చిత్రాంగి తన చెలికత్తెలంగూడి కూర్చుండియుండఁగా, అని తా.

‡మ. సరసాగ్రేసర వాసరప్రభుతనూజన్మాలలక్ష్మా పురం
దరజిద్భోగధురంధరా భరతశాస్త్రప్రౌఢమార్గైకలా
స్వరసోత్పాదనకోవిదా శ్రవణభూషాదివ్యరత్న♦ప్రభా
తరణి శ్రీకరగల్లభా విభవధృత్రాజాపురీవల్లభా. ౧౩౭

క. తరుణీమన్మథ యాశ్రిత
భరణగుణాభరణ శౌర్యబహురాజ్యధురం
ధర సత్ప్రదినుచక్రే
శ్వర యభినవభోజరాజవరబిరుదాంకా. ౧౩౮

---

* ప్రా. లి.—'చిలుక...సాళి = చిలుక గుఱ్ఱపు విహారముగల కుత్సితునిభార్య - (రతి) వలె.'

ప్రకృతమున వక్తవ్యము, చిత్రాంగియొక్క విలాసాతిశయముగాని మన్మథుని కుత్సితత్వముకాదు. కుత్సితుని భార్యగా చెప్పుటచేత రతియొక్క సౌందర్యాతిశయము సూచితమును కాదు. మొదలు మన్మథుని కుత్సితుఁడనుటకు హేతువేమి?

‡ ఈ పద్యములు మూడును విజయవిలాసము ప్రథమాశ్వాసమున నున్నవే. అందలి నాలుగవ పద్య మిందు త్యక్తము.

♦ పాఠాం.— 'త్విషా.'

తోటకము.—

అతులాగమశాస్త్రవిరస్తమరే
జ్య తులాధికవిద్వదవాప్తశత
క్రతులాభ శుభోదయకారణర
త్నతులాపురుషాదికదానచణా. ౧౩౯

గద్యము.- ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధ*ప్రసిద్ధవాగ్వైభవ సుధాసారజనిత యశోలతాంకూర చేమకూర లక్ష్మణామాత్యకుమార సమారాధితబుధసమాజ వేంకటరాజప్రణీతంబైన సారంగధరచరిత్రంబను మహాప్రబంధంబునందు ప్రథమాశ్వాసము.

ఇది శ్రీకింకవీంద్రఘటాపంచానన నైకాద్యనేకబిరుదవిఖ్యాతవిద్వత్కవిశ్వేతయపతి వేంకటేశ్వరకృపాపాత్రచ్ఛాత్ర కాశ్యపసగోత్ర దీపాలాన్వయ పవిత్ర సరస్వతీనృసింహపుత్ర రాజలక్ష్మీకళత్ర ప్రౌఢప్రబంధపఠనప్రవచనధురీణ పిచ్చయశాస్త్రి ప్రణీతంబును, 'జినకాశి' నామకంబును నగు సారంగధరచరిత్రటీక యందు ప్రథమాశ్వాసము.

* శా. పా.— 'ప్రసిద్ధవాగ్వైభవ చేమకూర లక్ష్మణామాత్యతనూభవ సదా...' (ఇది పూ. ము. పా.)

శ్రీ

సారంగధర చరిత్రము

ద్వితీయాశ్వాసము

†శ్రీజానకీమనోహర
‡పూజాంచిత హృత్పయోజ భాష్యాఖిలది
గ్రాజ సకలార్థిజనని
ర్వ్యాజకృపా యచ్యుతేంద్ర రఘునాథనృపా. ౧

వ. అవధరింపుము. ౨

క. ఆరీతిఁ బారువము పో
సారంగధరుండు తోడిజననాథసుతుల్
పారెసుఁ గేకలు వేయఁగఁ
గారాకూర మయి మనసు కళవళపడఁగన్. 3

టీక.— పారువము = పావురము, పోన్ = పోగా, కారాకూరమయి= చిందరవందరయై, కళవళపడఁగన్ = తహ తహ పడగా.

ఉ. 'బెంగ లిడంగ గెంటి ♦యిట పెంటినిగానక తేలిపోయి; చి
త్రాంగి విచిత్రరత్న భవనాంగణ ‖సీమను దేలవ్రాలె నా.

---

† ఈపద్యము విజయవిలాసము తృతీయాశ్వాసప్రారంభమున 'రఘునాథమణీ' అను పాఠముతో నున్నది.

‡ పాఠాం.— 'పూజాన్విత.'

♦ శా. పా.— 'యటఁ బెంటిని... దేలి'
'యిటు పెంటిని... తేలి' శ. ర. పా. 'యట పెంటిని... దేలి' ప్రా. పా.;
'యిలఁ బెంటిని... దేలిపోయి.' తంజ. పా.

‖ పాఠాం.— 'సీమన దేల'

బంగరుముద్దు పావురము; బాపురె! యంతిపురంబులోని కే
భంగుల నన్యుల న్వదలఁ బంపఁగరా దిఁక నేమి సేయుదున్.

టీక.—బెంగలు + ఇడంగన్ = (వీరందరును) కేకలు పెట్టుటచేత. గంటు = చెదరి, †చిత్రాం...సీమను = చిత్రాంగిదేవియొక్క విచిత్రమయిన రత్నాల మేడముంగిట. (=లోగిటిలో) తేలవ్రాలెన్ = నెమ్మదిగా వ్రాలెను.

గీ. తామసము సేయఁదగ దిఁక దీమసమున,
నేఁడు పరి నైననేఁ బోక తీర' దనుచుఁ
బోవ, మతిమంతుఁడగు సుబుద్ధి దీర్ఘ
దర్శి గావున సారంగధరున కనియె. ౪౧

టీక.— దీమసమునన్ = *దిమాకుచేత, తామసము = ఆలస్యము, ఇంకచేయఁదగదు; దీర్ఘదర్శి = దూరపు యోచనకలవాఁడు. సారంగధరునకున్ = సారంగ

---

‡ శా. పా.—'ముద్దుఁ బావురము' ('ముద్దుపావురము' అని, ప్రా. ము. పా.)

'ముద్దుపావురము' అనుట తప్పని 'ముద్దుఁబావురము' అని సవరించినారు. సవరింపనక్కఱలేదు. 'ముద్దుఁబావురము; కొలువుఁగూటము; అడుఁగుక్కు' ఇత్యాదులు శ్రుతికటువులు : శాస్త్రిగారి వ్రాతలలోనే తఱచుగా కనబడుచున్నవి. ✓ఆగమ శాస్త్ర మనిత్యముగావున ఈనుగాగమసంధి చేయకపోయినను తప్పుకాదని వైయాకరణుల సిద్ధాంతము. (చూ. ఆం. భా. శాసనము. సంధి. ౫౪.)

†ప్రా. టీ.— 'అంగణసీమన్ = మధ్యప్రదేశమందు.'

'అంగణ' మనగా, ముంగిలి - లోగిలి, యగునుగాని 'యింటి మధ్యప్రదేశము' కాదు. "అంగణ - మెఱుఁగందగు ముంగిలియగు" (ఆం, భా. 2-19) 'మధ్యప్రదేశము' అనవలసినచోట ప్రాజ్ఞులు 'నడియంగణ' మన్నారు. "విరితొగ చందువా తెగల వేడుకయై నడియంగణంబులోఁ, బఱచిన రత్నకంబళిని." (ఉ. రా. 6—128.)

అంగణము - ఇంటిలోని మధ్యప్రదేశమేయైనయెడల - అచటికి పావురము దూరవలెగాని వాలుటయెట్లు? అది యసంభవము. కావున ప్రా. టీ. తప్పు.

*ప్రా. టీ.—'ధైర్యముచేత.'

ఇక్కడ 'దీమస' మనగా ధైర్యముకాదు. నాపావురము రాక యు

ధరునితో (చూ. బా. కార. 6,) అనిమొగిన్ = ఇట్లనెను.

— సుబుద్ధి ప్రబోధము —

ఉ. మన్నన చేసి మీరు బహుమానముతో [T]నను నేలినారు, నేఁ
గన్నది దెల్పకుండిన నఘం బగుఁ, గా దని [2]వెగ్గలింపక
విన్నప [3]మాలకింపుము, [4]వివేకివి గాని మహీంద్రుఁడు గావు, నీ
కెన్నఁడు లేనిరోజ యిది యే†మటు పోయిన హానియయ్యెడున్.

టీక.— వెగ్గలింపక = నిరసింపక, ఎన్నఁడులేని ఓజ = ఏనాడులేనిపద్ధతి.

ఉ. రా జొకఁ దూరలేదు, చెలి * ప్రాయపుబిత్తరి, నీవు రూపరే
ఖాజితమన్మథుండవు, వటు గావునఁ బోఁ దగదయ్య నీకు నో

పోతుందిలే- అను నమాను (=హామిక). 'కామసము చేయఁదగదు. ఇంకదీమసమున ... నేఁ బోకతీరదు' అని పూ. టీ. అన్వయసరణి సరికాదు.

[1] పాఠాం.— 'మము.' [2] 'వేగిరింప కీ' [3] 'మాదరింపుము' [4] 'వివేకివి గాన నె యుంగరాదె.'

† శా. పా — 'అటుఁబోయిన.'

పోవుట 'అటు' గాని 'అటున్' కాదు. 'అటుపోయిన' అని పూ. ము. శా. పా. లోని (అటు మీఁది) అరసున్న ప్రమాదపతితము. ఐతేయేమి? దానిని తొలగించుటకు ధైర్యములేక వావిళ్ళవారు, 'పో' ను 'బో' గా మార్చి ముద్రించినారు. శాస్త్రిగారి యెడఁగల భ్రమకు గల బిగుపట్టిని.

ప్రాచీన కృతులలో, 'అచటికి' అను అర్థమున 'అట' యనియే గాని 'అటు' 'అటన్' అనుట కనబడదు.

'ఇటు యట పోవంబోలక.' (శాంతి. 3—285.)
'అటుపోవఁ బోవంగలన్.' (,, 3—475.)
'అటపోవుచుండ.' — (ద్రోణ. 3—169.)
'అటుయిట యేఁగుచు నాత్మలోపలను.' (బసవ. పుట. 84.)

* శా. పా.— 'ప్రాయఁపుబిత్తరి.' ('ప్రాయముబిత్తరి' పూ. ము.)

'ప్రాయము'ను 'ప్రాయపు' అని సవరించుట సరియే కాని 'పు' వర్ణమునకు ముందు- అరసున్న పెట్టుటమాత్రము సరికాదు. మువర్ణకమున కాదేశముగావచ్చిన 'ంపు' లోని నిండుసున్న అరసున్నకానేరదు. కావున 'ప్రాయఁపు' అనిముద్రించుట

రాజకుమార, యెక్కడిపరాకిటు చూడఁ గదయ్య భామినీ
రాజులచిత్తము ల్దెలియరా । దెటుపో యెటువచ్చునో కదా. ౭

టీక.— చెలి — చిత్రాంగి, ప్రాయపుబిత్తరి = వయస్సులో నున్న మిటారి. నీవు, మూస...ఘుండవు = ఆకారపుతీరుచేత మన్మథునిమించినవాడవు. భామినీ రాజుల చిత్తముల్ = స్త్రీలయొక్కయు రాజులయొక్కయు చిత్తవృత్తులు, ఎటుపోయి-ఎటువచ్చునో = ఎట్లెట్లుపరిణమించునో, తెలియరాదుకదా!

పోయి + ఎటు = పోయెటు; క్త్వార్థేకారసంధి. సాధువే (చూ. ప్రౌ. సంధి. ౨.)

క. వలపు సటి, వావులా సహి,
యలి సత్యము సున్న, తలఁపు లభిచార్యయల్;
♦తలఁ దడవి బాస చేసిన
జలజాక్షుల నమ్మరాదు సారంగధరా. ౮

టీక.— వలపు — మోహము, సటి — వట్టిమోసము, వావులా — తల్లి-కొడుకు; అన్న-చెల్లెలు, అనుక్రమములా, సహి — లేవు. తలఁపులు — అభిచార్య

తప్పు. తపో-జపో, శా. సా ను బట్టి వావిళ్లవారును 'ప్రాయఁపు' అనియే ముద్రించినారు. ఎందుకు ముద్రించరు? 'యద్యదాచరతి శ్రేష్ఠ స్తత్తదేవేతరో జనః.'

। శా. సా.— 'యెటు బోయెటు'

ఎటుపోయి; ఎటువోయి; అనవచ్చునేగాని 'ఎటుబోయి' అనగూడదు. కళలమీఁది 'ప' 'బ' కాదు.

♦శా. సా.— తలఁదడిపి' (= 'శిరఃస్నానముచేసి' అని, పూ. టీ.)

బాసచేయుట, యెదుటివాని శిరమును 'తడవి' గాని 'తడిపి' కాదు. మద. శా. ప్రతులలోను, తంజ. తాళ. ప్రతులలో కొన్నింటను- 'తలతడివి' అని యున్నది. పూ. ము. నను, వావిళ్ల, ప్రతులలోను, తంజ. తాళ. ప్రతులలో కొన్నింటను, కుదకు కొండపల్లివారి ప్రతిలోను.— 'తడవి' అనియే యున్నది. వారు 'తడివి' అను పాఠమును మార్చి 'వి' - 'పి' గా దిద్దియుందురు. అదిపారపాటు. కవులెల్లరును - 'తడవి' అనియే వాడియున్నారు. ఒకకొన్ని ప్రయోగములు.-

ఈ సారంగధరకు ముందటి వెనుకటి సారంగధరలన్నిటిలోను, 'తడవి' యన్న యర్థమే స్పష్టముగా కనబడుచున్నది.

యల్ = భావములు మబ్బులనీడలు (= నిలుకడలేనివి) కాబట్టి, తలతడవి బాస చేసినన్ = (మన) తలపై చేయి పెట్టి ప్రమాణము చేసినను, జలజాక్షులన్ = స్త్రీలను, నమ్మరాదు.

---

(1) నవనాథచరిత్ర.—

'నగవుచేయక నాకు నమ్మికపుట్టఁ
గ్రచ్చఱ నొకబాస గావింపుఁడనుచుఁ
జెచ్చెరఁదనతలఁ జెయ్యివెట్టించి, కొని.' (పు. 152.)

(2) 'నవనాథ' కవి తన హరిశ్చంద్రలోఁగూడా, యీబాస నిట్లువాడినాడు.

'చిత్తకొయ్యిక్కులు కొయ్యిక్కు ప్రియములు పలికి
నెత్తిఁజేతులు వెట్టి నిక్కముల్ నొడివి' (2- 614)

(3) బాణాల శంభుదాసుని సారంగధర:—

'పాలతోఁ, దలయంటి, బాసచేసినను
స్త్రీల నమ్మఁగరాదు చిత్తంబులోన.' (పు. 17.)

పాలతో బాసచేసినను, తలయంటి = శిరస్సుముట్టి, బాసచేసినను, అని యర్థము. పాలలో చేయిద్ది బాసచేయుట లోకమునందున్నది. (బ్రౌను 'పాలతో తలయంటి' Even though they wash their heads in milk and then swear' అని యర్థముచెప్పినాడు. కాని యది యంతయుచితముగా తోచుటలేదు.)

(4) పాలవంచి తిమ్మకవి సారంగధర.—

'పలుమరు తలయంటి బాసఁజేసినను
తలిరుఁబోఁడుల నమ్మఁదగదు సుమా.' (పు. 6.)

ఇక నితర కవుల ప్రయోగములు —

(5) 'తలతడవి బాస చేసిన
వెలయాలిని నమ్మరాదు వినరా సుమతీ.'

(6) ఈపద్యమునకే సంస్కృతానువాదము.—
'శప్తమపి శిరస్స్పృష్ట్వా
ప్రత్యేతవ్యా న కామిన్యః.' (నీతి గీతలు - ౬౫.)

(7) గీ॥ 'చెంచునింటికిఁబోయి చెంచెతకుఁ బ్రియము
చెప్పినమ్మించి, తలమీఁదఁజేయి వెట్టి
వెఱకు మని'.— (కాశీ. 5. 71.)

సీ. వయసువాఁడును మిగుల బాగయినవాఁడు
నన్నిట నొయ్యారియై యుండునట్టివాఁడు
దైవగతి నొంటిపాటునఁ దగిలెనేని
యోజ చెడి పైకొనదె యెట్టి యువిదయైన? ౯

టీక.—బాగయినవాఁడు = అందమయినవాడు. ఓజచెడి = నీతిమాలి; ఉవిద = యువతి.

వ. అది యెట్టులంటే వినుము. ౧౦

ఉ. ఇంతులమాపు నాటుకొను *లెంత దనుదే మగవారిచిత్తముల్?
గాంతల⁽⁾కన్నుసన్నల మెలంగుఁ గదా మనసంబకంబులా

(8) చ. 'సందకాడ నిటు వచ్చెదనంచు భవచ్ఛిరంబుపైఁ
గరమిడిపోయినట్టి తిలఘాతకురాలి...' (శ్రీనాథుని చాటువు.)

(9) విభవవైశాఖ భారతిలో శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారిట్లు వ్రాసియున్నారు

"తలదడపి = స్నానముచేసి, అని టిప్పణిలోనున్నది. ఇందు 'తలదడవి' అనుపాఠముండవలెను. ఇట్టిప్రమాదము లింకనుగొన్ని సారంగధరచరిత్ర టిప్పణిలో గలవు."

అయితే ఒకమాట.– 'తలతడిపి' కాదుగాని "తలకుమునిగి" బాసచేయు ఆచారముమాత్రము లోకమునన్నది. ఆయాచారమును పెద్దన్నగారు చెప్పియున్నారు.

చ. "జిలుఁగులఁ బెట్టుమండొడలఁ జెంద్రికపావడ యంటు మైతడిన్
దెళదెళలేని చీరఁ గటి బింకపుఁ జన్నులఁ జేర్చికొంచు, వే
జలకములాడి యాడి యొకచాన కరస్థితకేశయై నృపున్
వెలువడిచూచె, లోబడితి నీకని బాసకు నిల్చెనో యనన్." (5-79)

తలకుమునిగి ప్రమాణముచేయుట లోకమునన్నదిగాక. అంతమాత్రమున 'తలవడవి' — అనుపాఠమును 'తలదడిపి' అని దిద్దగూడదు. అందును సారంగధర చరిత్రవ్రాసిన కవులెల్లరును ఏకగ్రీవముగా వాడిన ప్రయోగమును సారంగధరలోనే దిద్దుట మిక్కిలి సాహసము.

* తా. పా.— 'ఎంతదుదే,' । 'కన్నుసన్నకు.'

ద్యంతము లెంచి చూడ జవరాండ్రయెడాటములందు శక్యమే
యెంతటివాని కైనఁ జలియింపక బిగ్గ మనంబు నిల్పఁగన్, ౧౧

టీక.—ఇంతులచూపు, మగవారి- చిత్తమున్ = మనసునందు, నాటుకొనుట, ఎందు = ఎచటుగాని, అరుదే = ఆశ్చర్యమా? – ఆశ్చర్యముకాదు; ఎందువల్లననగా? ఆద్యంతము లెంచిచూడన్ = పూర్వోత్తరములను పరిశీలించి చూచిన యెడల, మరు నంబకంబులు = మన్మథుని బాణములు, కాంతల కన్నుసన్నలన్ = స్త్రీల కనుసైగలనుబట్టియే - మెలంగున్ కదా? (స్త్రీ యెవనిని వలచిచూచునో వానినే మన్మథుడు బాణములతో కొట్టునని భా).— ఎంచిచూడన్, మరునంబకంబులు = అరవిందము, అశోకము, చూతము, నవమల్లిక, నీలోత్పలము - అనువానిలో * ఆద్యంతములు = ఆదియైన అరవిందము - అంతమైన నీలోత్పలమున్ను, కాంతల కన్నుసన్నలన్ = కాంతల కన్నులన్న సంజ్ఞతోనే - మెలంగుఁగదా? కమలము - కలువ, కాంతల కన్నులుగానే చెప్పబడుచున్నవిగదా - (అని చమత్కారము.) ఎంతటివానికైనన్ = ఎంతటి ప్రజ్ఞాశాలికైనను, జవరాండ్ర † ఎడాటములందున్ = యువతుల విషయమున, మనంబు, చలింపక = చెదరకుండ, బిగ్గనిల్పఁగన్ = గట్టిగా నిల్పియుంచుటకు, శక్యమే = శక్యముకాదు.

ఆ. వె. నిజము భీష్మునంతటి జితేంద్రియున కైన
నాశ పుట్టు నది నిరాశ పుట్ట
దితరు లనఁగ నెంత యేకాంత మైయున్న
ధనముపట్ల యువతి జనముపట్ల? ౧౨

---

* ఆద్యంతచమత్కారము పూ. టీ. లోలేదు. ఆ చమత్కారము వసుచరిత్రమున నిట్లు ప్రయుక్తమైయున్నది.—

ఉ. "ఇంతి మృదూక్తిమాధురికి నిక్షురసం బెన వోలఁజాలకా
ద్యంతమునోడి మధ్యమ గుణాశ్రయమై కెఱకాఁక నెన్ని జ
న్మాంతరముల్ వహించియుఁ దనంత నె ఖండములయ్యెగాని, యా
వంతయుఁ బూన దెంత పొడియయ్యు నఖండతదీయసంపదన్.' (2-46.)

† పూ. టీ. — 'ఎడాటములందున్ = క్రీడలందు.'

స్త్రీల క్రీడలలోనికి దిగినపిమ్మట మనసు నిల్పలేకపోవుటలో వింతలేదు. కావున 'స్త్రీలవిషయమున' అని చెప్పుట సముచితము.

క. వినమే తొల్లిటి తపసుల?
వనితలకున్ లోనుగానివారుం గలరే?
మన మనఁగ నెంత కరఁగక
మన మనఁగా నెంత కలికి మటుమాయలకున్? ౧౩

టీక.— తొల్లిటి తపసులన్ = పూర్వకాలపు తపస్వులనుగురించి, వినమే = మనమువినుటలేదా. (వారిలో) వనితలకున్ - లోనుగానివారున్ = = లోబడనివారుకూడా . కలరే? (= లేరని భా.) అంతటివారే అట్లుయి రనగా, కలికిమటుమాయలకున్ = ఆడుదానిమాయలకు, కరఁగక = సంతసించిలోబడక - ఉండుటకు, మనము-అనఁగన్-ఎంత = మనమంటే - ఎంతమాత్రపువాండ్లము? మనము-అనగాన్-ఎంత = మన మనస్సనగా ఏపాటిది?

చ. గుఱుతుగ స్త్రీలకున్ మగలకున్ మది నిల్కడ లెందు లేవు. నీ
వెఱుగనినీతియుం గలదె? యేటికిఁ దత్తఱపాటు ‡ మీఁదిచే
టెఱుఁగవు నీవివేక మిపు డెక్కడఁ బోయె విచారహీనతన్
గఱటితనంబునన్ బదరి కార్యము సేసిన మెత్తురే * ఘనుల్. ౧౪

టీక.— మీఁదిచేటు = తరువాతవచ్చుకీడు. ❡ కఱటితనంబునన్ = మూర్ఖత్వముచేత. పదరి = తొందరపడి.

'ఎడాటమునన్ = విషయమున' అనుటకు.—

(1) సీ. 'నెపమేమియును లేక నీయెడాటమ్మునఁ
బాడిఁ దప్పడుగదా భైరవుండు.' (భీమ. 2-88.)

(2) ఉ. 'అన్నలపట్లఁ దమ్ములయెడాటమునన్ సముఁడంచు.' (విజ.1-27.)

(3) వ. 'ఈయనుచిత ప్రయోజనంబులెల్లఁ బరులయెడంగాక మాయెడా
టంబునం దగవులగునే.' (మల్ల. విప్ర. 4-69.)

‡ శా. పా.— 'మీఁదకొత్తెఱుఁగవు.' * 'జనుల్'

❡ పూ. టీ.— 'కఱటి తనంబునన్ = దుర్జనస్వభావముచేత.'

సారంగధరుడు చిత్రాంగి మేడకుపోరలెనని పట్టుపట్టుట, సుబుద్ధిమాట వినక పోవుటయు చిత్రాంగి తత్త్వము నెఱుగకగాని, దుర్జనస్వభావముచేతకాదు. కావున అతని కఱటి తనము 'మూర్ఖత' గాని దౌర్జన్యము కాదు.

"కరటి అనగా మంకు stubborn, brutish." (బ్రౌను.)

చ. నృపతికుమార లోకమున నీసరి చక్కనివారు లేరు, నీ
విపు డటు పోయినప్పుడె పయింబడి నన్వలవంతఁ బట్టు న
చ్చపలమృగాక్షి; నీ వది హసింగక వచ్చితి వేని రాజుతోఁ
గపటముగాఁగఁ జెప్పి నినుఁ గల్లరిఁ జేయుఁ జుమీ నిజంబుగన్. ౧౫

టీక — అచ్చపలమృగాక్షి = ఆచిత్రాంగి. (చంచలములైన చూపులుకలది. అనగా కనుబెదురు కలది అనిభావము.) పయింబడి, వలవంతన్ = మన్మథవ్యథచేత-(కామోద్రేకముచేత) పట్టున్ = నిన్ను పట్టుకొనును. (పిమ్మట) నిన్ను, కల్లరిన్ చేయున్ = అసత్యమాడినవానినిగా చేయును.

క. తల గలిగినఁ గుల్లాయులు
గల వేవగనైన నీవు గలిగినఁ దాన్య
కక్కలరవము లెన్నియైనన్
గలిగెడుఁ బోకు మని * యడ్డగా ల్వేయుంగన్. ౧౬

వ "వ్యావహారిక సత్యత్వంబుప్రకటించు ప్రపంచంబుచేత వంచితులగు సౌఖ్యక లేని కఱటులకరణి హరిణంబులు మరీచికావీచికాపానవిహ్వలంబులై దిశలంబరి భ్రమించె" (పాండు. 4- 16.)

శ. ర. లో "కఱటి = వంచకుఁడు" అని యున్నది. పూ. టీ. కర్త లాభార్థమునే గ్రహించినారు. పొరపాటు.

నెం. 205. (తంజావూరు) తాళపత్రప్రతిలో ౧౫ తర్వాత ఈక్రింది అధికపాఠమున్నది.

వ. అదియునుంగాక

క. చిత్రాంగి నిన్నుఁ దలఁపున
పుత్రుఁడవని చూడలేక పొగులును వినుమా
శత్రువురా లటు పోకుము
చిత్రాంగి యున్నట్టి (?) మేడ చెంతకునధిపా.

* శా. పా — "అడ్డఁగాల్వేయంగన్." ("అడ్డఁగాల్వేయంగన్ = కాలు అడ్డము పెట్టఁగా" అని పూ. టీ)

శబ్దము 'అడ్డగాలు' గాని 'అడ్డఁగాలు' కాదు. శ. ర. కర్త "అడ్డగాలు (అడ్డము + కాలు) అడ్డకట్ట = అడ్డి; విఘ్నము." అనివివరించి అక్కడ ఈపద్యమునే యుదాహరించియున్నాడు.— శాస్త్రిగారు 'గా' కు ముందరనున్న పెట్టుట

టీక.— తాదృక్ కలరవములు = అటువంటి పావురములు, ఏవగనైనన్ = ఏవిధముననైనను, కలిగెడున్ = వచ్చును. పోకుమని, అడ్డగాల్ వేయంగన్ = అడ్డమాటలు చెప్పి నిరోధింపగా.

క. కోపమునఁ జూచి యపుడా
భూపాలకుమారుఁ డను సుబుద్ధికి 'హాహా
పోపో మూర్ఖరక వలవని
పాపము గట్టెదవు చాలుఁ బదివే ల్వచ్చెన్. ౧౮

టీక.—వలవని పాపము = లేనిపోని పాపము. పదివేలువచ్చెన్ = నీయుపదేశమున పదివేలు (ధనము) లభించినట్లయినది- (ఇంతట ఊరక పో- పో- అని హేళన.)

'పదివేలువచ్చెన్' - ఇదియొక జాతీయము,

గీ. "చాలు పదివేలువచ్చె పాంచాలిదొరకి
నట్టెకద నేఁడు మనయూరి గట్టుగన్న."

పాంచా. పరి. పు. 17

పొరపాటు. 'అడ్డగాలు, అడ్డకత్తి, అడ్డపాప, అడ్డచాఁపు మొదలగు పదములకు 'అడ్డంగాలు, అడ్డంగత్తి, అడ్డంబాప, అడ్డంజాఁపు-' అను ననిష్టరూపములను కల్పించుట తప్పు.

'అడ్డగాల్ వేయంగన్' అను జాతీయమునకు 'కాలు అడ్డముపెట్టఁగా' అని టీక వ్రాయుటవలన పూ. టీ. కర్తలకు జాతీయమైన తెనుగుతో పరిచయముచాల తక్కువఅని యేర్పడుచున్నది. విదేశీయుడైన బ్రౌనుదొర "అడ్డకర్రలు Obstacles, obstructions, hindrances- విఘాతము. నాపనికి అడ్డకర్రలు వేస్తున్నాడు he throws difficulties in my way." అని ఎంతో చక్కగా చెప్పియున్నాడే; చూచుకొనగూడదు?

'అడ్డగాల్వేయుట = అడ్డముగా కాలుపెట్టుట.'
'అడ్డపుల్లవేయుట = అడ్డముగా పుల్లపెట్టుట.'
'కయ్యానికి తలపడుట = యుద్ధమునకు శిరస్సు పడిపోవుట.'

అను రీతి టీకలు పెద్దలని పేరుపడినవారి వ్రాతలలో నుండుటవలన, భవిష్యత్కాలమున భాషకు కలుగు ముప్పు గొప్పదికదా!

చ. అరమర లేక నీ వహరహంబును మచ్చికఁ గూడిమాడి మున్
‡ పెరిఁగిన మందెమేలమున భీతిల కంటివి గాక యిట్టు లొం
డొరు లని పోవ నోపుదు రఁటోయి ప్రధానికుమార, నేఁడు ని
ష్ఠురతర ఘోరపాతకపుసుద్దులు నీవలనన్ వినంబడెన్. ౧౮

టీక.—♦ ప్రధానికుమార = మంత్రిపుత్రా, అరమరలేక = ఎట్టిభేదమును లేక, అహరహంబును = ఎల్లప్పుడును, కూడిమాడి = కలసిమెలసి, పెరిఁగిన, *మందెమేలమునన్ = చనవుచేత;...పాతకపుసుద్దులు = పాపపు కథలు,

---

‡ శా. పా.—'మున్, బెరిఁగిన' (ఇది పూ. ము. పా.)

'మును' కళ గాని ద్రుతప్రకృతికము కాదు.—

క. 'మునుకలు గంగా నదిలో
మును కలుగంగా దిగి.' (విజ. 1—120)

'మును చెడిన రావణాదుల' (విరాట. 2-58) 'తన మునుపడ్డ బన్నములు' (ఉద్యో. 3-102) 'సంధించి మున్ పోయి., (కాశీ. 6-37.) 'మునుమున్, గన్నం దగఁ గైకొండ్రు' (ఉద్యో. 1-70) అనుచోట కకారము గకారమగుట కళాకార్యముగాని ద్రుతకార్యము కాదు. కాబట్టి 'మున్ బెరిఁగి' అనుట తప్పు. పూ. ము, ను బట్టి శాస్త్రిగారు, వారిని నమ్మి వావిళ్లవారును పొరపాటుచేసినారు.

♦ 'ప్రధాని (శ. ర. లో లేదు) A superior or governor. A minister, a president. A principal',—(బ్రౌను.)

* పూ. టీ.—'మందెమేలమునన్ = పరిహాసముచేత.'

'పరిహాసముచేత' అనుట సరి కాదు. పరిహాసమునకు, అనియే లోకమున వాడుక. అది యట్లుండగా, కూడిమాడి పెరుగుటచే నేర్పడునది 'చనవు' గాని పరిహాసము కాదు. కుబుద్ధి చొరవచేసికొని హితవు చెప్పినదియు 'చనవు' చేతనే. ఆ రచనకు మూలమయిన నవనాథచరిత్రమున నిట్లున్నది.

"నను నీవు పిన్నటినాఁటి నుండియును
మననూఁదఁ గొలిచిన మందెమేలమునఁ
బలికితి గాక" (పుట. 41.)

"మందెమేలము. Over familiarity, leading to insolence, meddling, impertinence. మించిన చనవు." (బ్రౌను.)

ఉ. ఎక్కడిసుద్దు లయ్య యివి? యెవ్వరి కైనను జెల్లుఁ గా కిలం
దక్కినయోజ లా విమలతామరసాక్షికిఁ గల్గ నేర్చునే
యక్కట తప్పి దారి యటు లైనను నా హృదయాంబుజాత మా
దిక్కునఁ జిక్కునే పరసతీవిముఖం బని నీ వెఱుంగవే? ౧౯

టీక — ఎక్కడి సుద్దులు = ఎక్కడి మాటలు; (పనికి మాలినవి- అని భా.).— † తక్కినయోజలు = (క్రమము) తప్పినవర్తనములు,.— ఆ - విమల తామరసాక్షికిన్ = స్వచ్ఛములయిన తామరలవంటి కనులుగల - ఆచిత్రాంగి దేవికి (పరిశుద్ధురాలికి - అని భా.) కల్గ నేర్చునే = కలుగనే కలుగవు. తప్పిదారి = పొరపాటున. అటులైనను = అట్టి దుర్బుద్ధి ఆమెకు కలిగినను, నా హృదయాంబు జాతము = నా మనస్సు, ఆదిక్కునన్ = అచ్చట, చిక్కునే = పట్టుపడునా (=ఆమెకు వశమగునా?) నామనసు - పరసతీ విముఖంబు = ఇతర స్త్రీలవిషయమున ఇచ్ఛలేనిది. అని నీవెఱుఁగవా?

'తప్పిదారి.' జాతీయము. తప్పి + తారి (కళమీద దకారాదేశము.)= తప్పి-దారి. పొరపాటున; ఎట్టకేలకు; ఎట్లైననుసరే; అనునర్థములలో వాడుక.

గీ. 'శతమతికి, నాస్తికునకుఁ బాషండునకును,
గర్మముగుఱించి యాచించు గర్హితునకు
నీ పరమగోప్య మో పుత్రి, యోపురంధ్రి,
తప్పిదారియు నెఱిఁగింపఁ దగవుగాదు.' (పాండు, 1—211)

గీ. 'దారితో త్రోవహాళై, తప్పిదారియుతనిఁ
జూచితిమె యంచు.' (ఉ. రా. 1—123)

('తప్పితారి' అని వావిళ్ల ప్రతిపాఠము. అసాధువు.)

శ్లో. 'ఆషాఢ శుద్ధ పంచమ్యాం వచ్చునే వృద్ధగౌతమీ;
అథవా తప్పిదారైన ద్వాదశ్యా మదితప్పదూ.'

['వచ్చెనే' అని శా. పా. (ఆముక్త. పుట. 122) సరికాదు.]

---

† ప్రా. టీ — తక్కినయోజలు = మిగిలినక్రమములు'.—

కొన్నిక్రమములు ముందుచెప్పియుండినగదా 'మిగిలినక్రమములు' అనవలసినది! వారు ముందేమి క్రమములుచెప్పిరి? 'మిగిలిన = నిలువయున్న, క్రమములు ఆమెకు కలుగనేర్చునే' అనునది ప్రకరణానుగుణమయిన యర్థము కాదు. తక్కు = తప్పు. (చూ. శ. ర.)

క. ఆదేవి యొక్కఁటియు మఱి
యీదేవియు నొక్కఁటియునె యిద్దఱు నాకున్
గాదిలితల్లులు గాదే
భేదంబులు గలవె తల్లిబిడ్డల కెందున్. ౨౦

టీక.— గాదిలి = ప్రియమైన.

క. ♦ఆమె యుఁట నన్ను బ్రిమిన్
గామించు నఁట యొడఁబడక క్రిమ్మఱి నే రా
స్వామికి వెగటుగ ననునఁట
యామాటకె యాజ్ఞ వెట్టు నఁట విభుఁ డహహా! ౨౧

టీక.— నేన్ = నేను, ఒడఁబడక = ఇష్టపడక, క్రిమ్మఱి రాన్ = తిరిగి రాగా, స్వామికిన్ = ప్రభువునకు, వెగటుగన్ = రోఁతపుట్టునట్లు, అనునఁట = చెప్పునఁట, విభుఁడు = రాజు, ఆమాటకె, ఆజ్ఞవెట్టునఁట = శిక్షించునఁట.

ఉ. ఆ యమ పాతకం బని భయంపడ కూరక యేల నాపయిన్
మాయలువన్ని భూవరుమనంబుఁ ❡గనారిలఁ జేయుఁ? జేసెఁ బో,
యాయనయేల పుత్త్రుఁడని యాత్మఁ దలంపక నొంచు? నాయెనా
లే యిది వట్టిశంక పని లేదిటు వంచిరె నీతిమార్గముల్? ౨౨

టీక.— కనారిలన్ = కోపయుక్తమగునట్లు, ఏలచేయును, ఏలనొంచున్ = ఎందుకు నొప్పించును?

క. నామదికిన్ సరి పో దిది
యేమి, యవశ్యంబు పోదు నిప్పుడె దెత్తున్

♦ పాఠాం.— 'ఆమఁట నన్నఁట'

❡ శా. పా.— 'కలంగఁగ' (ఇది పూ. ము. పా.)

తంజ, తాళ - ప్రతులలో నాలుగింటిలోను - 'ఁగనారిల' అను పాఠమే యున్నది.

నా ♦ముద్దు పావురము నని
భూమీవరసుతుఁడు గడచి పో, సతఁ డనియెన్. ౨౩

ఆ వె. ఈ సుబుద్ధిమాట లెంతలే యని పోమె
దీసు బుద్ధి నిడుఁ జుమీ లతాంగి
నిలు పరాకు మాని తలపోసి చూడుమా
నిలుప రాకు మనుచు నలుగ నేల. ౨౪

టీక.— ఈ - సుబుద్ధిమాటలు, ఎంతలే = ఏమిలెక్క, అని, పోయెదవు, లతాంగి = ఆచిత్రాంగి, ఈసు-బుద్ధిన్-ఇడును = మనసులో నీమీద ఈర్ష్య వహించును, నిలుపన్-రాకుము = నన్ను నిరోధింపవద్దు, అనుచున్, అలుగనేల = ఎందుకు కోపించెదవు, నిలు - పరాకుమాని.

గీ. నిన్నుఁ జూచిన నెటువంటి నెలఁత కైన
మనసు గరఁగక యుండునా † మనుజనాథ
తనయ, 'చిత్రాంగి తల్లి నా' కనియె దకట
వారకాంతల కెందైన వావి కలదె? ౨౫ *

టీక.— వారకాంతలకున్ = భోగమువాండ్లకు, వావి = కొడుకు, తమ్ముడు, అను నియమము, కలదె = లేదు.

♦ శా. పా.— 'ముద్దుఁబావురము' ('ముద్దుపాఱువము' నని పూ. ము·పా., తంజ తాళ. పాఠమున్న.)

'ముద్దుపాఱువము' ను 'ముద్దుఁబావురము' గా మార్చుట రోత. (చూ. ౪-వ పద్యముక్రింద.)

† శా. పా.— 'మనుజనాథ, యల్లచిత్రాంగి' ('మనుజనాథతనయ, చిత్రాంగి' అని తంజ. పా.)

సారంగధరు డప్పటికింకను 'మనుజనాథుఁడు' కాలేదు. కావున శా. పా. సరికాదు.

* ఈ ౨౫ మొదలు ౨౯ వరకు గల పద్యములు, పూ. ము. నను, కొన్ని వ్రాతప్రతులలోను లేవు.

క. ఏకాంత నైనఁ బురుషుం
డేకాంతమునందుఁ జేరు నేనియు నతనిన్
లోకాపవాద మంటదె?
చీకాకుగ ధైర్య మెడలఁ జేయఁడె మరుఁడున్? ౨౩

టీక.—లోకాపవాదము = లోకమువలనినింద, అంటదె = చుట్టుకొనదా? మరుఁడున్ = మన్మథుఁడును, చీకాకుగన్ = చిందరవందరగా (చేసి) ధైర్యము, ఎడలన్ చేయఁడె = పోగొట్టఁడా?

క వేగ నరేంద్రుఁడు రాకే
బాగా యిటు చనఁగ వాఁడిపలుమొన సోఁకన్
భోగంబున నిను ‡ మెరుపదె
భోగిని యైనపుడు చేరఁ బోరాదు సుమీ. ౨౪

టీకా.—(ఈపద్యమున చిత్రాంగి భోగినీశబ్దశ్లేషచేత సర్పముగా చెప్పబడుచున్నది.—) నరేంద్రుఁడు = రాజు, (విషవైద్యుఁడు- అని, అర్థాం) రాకే = రాకమునుపే.— ఆతఁడు లేని సమయమున' అని భా. వేగ- ఇటుచనన్ = ఇట్లు తొందరపడిపోవుట, బాగా = మంచిదా? (మంచిదికాదనుట.) అని గాంగి ❨ భోగినియైనపుడు = భోగకాంత అయినందున, [అను- పాముకాబట్టి, అని- అర్థాం.) వాఁడి పలుమొన సోఁకన్ = దంతక్షతములు కలుగునట్లుగా, (తీక్ష్ణము లైన కోరలు దిగబడునట్లుగా, అని- అర్థాం.) భోగంబునన్ = సంభోగమునందు, (పడగచేత,- అని అర్థాం.) నినున్ మెదుపదె = నిన్ను నలిపివేయుదా? (= నలిపివేయును) కాబట్టి, దానిని- చేరఁబోరాదు సుమీ.

---

‡ పాఠాం.—'పొదువదె.'

❨ పూ.టీ.- 'భోగస్త్రీయైనందున. (పగడవిప్పియున్నపుడని యర్థాంతరము.)'

పాము పడగనిప్పియున్నప్పుడు 'భోగిని' యై, ఇతర సమయమున 'భోగిని' కాకపోదు. అది యెప్పుడును 'భోగిని' యే. 'భోగిని' యనగా 'పడగకలది' యని యర్థము. పడగను విప్పినను- ముడిచినను, భోగిని- భోగినియే. కావున 'భోగినియైనపుడు' అనగా- 'భోగిని కాబట్టి' అని సరియైనయర్థము. పూ. టీ. తప్పు.

ఆ. వె. ఉగ్రశాసనుండు * నిగ్రహింపఁగ రాజు,
తనయుఁ డనుచుఁ దప్పు ♦ తాళి వినఁడు
తండ్రిసేయు నాజ్ఞ తాళెద నంటివా
నింద నిజము గాఁగ నిలుచు నీకు. ౨౫

టీక.— నిగ్రహింపఁగన్ = తిరస్కరించుటకు, రాజు, ఉగ్రశాసనుండు = చండశాసనుడు. (రాజు చండశాసనుఁడుగావున నీవు తిరస్కరింపజాలవు) అతడు, తనయుఁడనుచున్ = మా అబ్బాయిగదా అని, తాళి = నిదానించి, తప్పున్ = నీ నేరమును, వినఁడు = విననైననువినడు (వెంటనే శిక్షవిధించునని భా.).— శిక్షను సహింతునంటివా? లోకమున నిందపడుదువు.

గీ. చదువుకొంటివి నీతిశాస్త్రంబు లెల్ల
నీ వెఱుఁగని మేరలు లేవు జగతి
నైనఁ దెలిపితి నీ మన సయ్యె యింక
ధాత వ్రాసినవ్రాఁతకుఁ దప్పుగలదె? ౨౬

టీక.— మేరలు = ధర్మములు.

క. 'ఈ రాసుతుసమ్ముఖమునఁ
జేరి యెవరు బుద్ధిమతులు చెప్పెడివారల్

---

* శా. పా.— 'నిగ్రహింపక' ('నిగ్రహింపఁగ' తంజ. పా. ఉచితతరము.—)

♦ శా. పా.— 'తాళిమిడఁడు' (తాళిమి ఇడఁడు= ఓర్వఁడు, అని పూ.టీ.) 'తాళు' యొక్క కృదూపము 'తాలిమి' గాని తాళిమి కాదు.— "తాళు అని ధాతువుగానున్నపు డలఘు ళకారముతోనుండును. ఈ ళకారము కృదంతత్వావస్థయందు లఘు లకారమయి 'తాలిమి' అగు. రూపాం.— తాల్మి" (గుప్తా.ప్రకా. పుట. 434.)

నిదానించు, ఓర్చు, అనునర్థమున 'తాళిమిడు' అను క్రియయున్నదేమో? 'తాళివినఁడు' తంజ. తా. పా. (౨౫; ౨౬ పద్యములు పూ. ము. నలేవు.)

లేరె రా'యని పెద్దలు
¶ దూఱుదు † రండుకొలఁ కళుకుతో ననవలసెఁ. 30

టీక.—సమ్ముఖమునఁ = ఒద్ద, చేరి- బుద్ధిమతులు = హితములు (=మంచి మాటలు), దూఱుదురు = విన్నవింతురు,- అళుకుతోఁ = జంకుతో, అనవలసెఁ= చెప్పవలసివచ్చినది.

'బుద్ధిమతులు చెప్పు' - ఇదియొక జాతీయోక్తి.—

ఎ. గీ. బుద్ధిమతిఁ జెప్పి స్వాములు దిద్దుకొనిన
నేపనికైన దాసురా లోపఁగలదు." (వైజ. 2-111.)

"బుద్ధి- వ్రాయఁగల బుద్ధిమతులకు వ్రాయించి పంపిస్తూరావలెను. This is a common phrase at the end of letters, implying "I request a reply"- (బ్రౌను.)

క. ‡ నావల్లఁ † గొదవ లే దిఁక
దేవరకును విన్నవించితిని, మీచిత్తం;
బీవిధముఁ దెలుపకున్న ధ
రావరసుత మీ రెఱుఁగరా సర్వజ్ఞుల్? 30

టీక.— ధరావరసుత = భూపాలకుమారా, సర్వజ్ఞుల్ = అన్ని సంగతులు ఎఱిగినవారు.

¶ శా. పా.—'దూరుదురు.' తప్పు. దూఱుదురు. ఒప్పు.(చూ. ౬౧ క్రింద)

† శా. పా.—'రటుగాద నళుకుతో.'

పూ. ము. నను, తంజ. ప్రతులలో నాలుగింటను 'రండుకొలఁకళుకుతో' అను పాఠమేయున్నది.

‡ శా. పా.— 'నావలన' (పూ. ము. పా.)

వ్రాతప్రతులలో పెక్కింటిలో 'వల్ల' అనియేయున్నది. 'వలన' అని దిద్దనక్కరలేదు. (వివరములకు, 'ఆంధ్రపండితభిషక్కుల భాషాభేషజము' 102-105. పేరాలను, బాల. శర. న, 'వల్ల' అను ప్రకరణమును చూచునది.)

† శా. పా.— 'కొదువ' (ఇది పూ. ము. పా.)

'కొదవ' తంజ. పా. శ. ర. లోఁగూడా 'కొదవ' 'కొద' అను రూపములే గాని 'కొదువ' లేదు. 'ఇట్టి కొదవ మాకొదవనేల' (రామా. 3. ఆ.) అని యుతుక

క. అనిన నగి యెందుఁ [1]గలదే
మన సెఱుఁగనికల్ల యొడలు మఱచిన సివముల్?
కనె దందు కేమి, మనసుకుఁ
మనసే తార్కాణ మని కుమారుఁడు వేగన్. ౩౭

టీకా.—మనసు + ఎఱుఁగని, కల్ల = అబద్ధము, ఒడలు = శరీరమును-మఱచిన- సివముల్ = దేవతావేశమున్ను, ఎందున్-కలదే? (=లేదనుట.)- అందుకేమి = దానికేమి? (నీకుతోఁచినమాట నీవు చెప్పితివి. నామనస్స్థైర్యమును) కనెదు = నీవేమాచెదవు. (నామనసు దృఢమైనది; పవిత్రమైనది. అనువిషయమున, నా) మనసుకుఁ నా) మనసే, తార్కాణము = సాక్షి.

'మన సెరుగనికల్లా? ఒళ్లెరుగనిసివమా?' అనిలోకోక్తి. కల్ల చెప్పబూనుకొన్నవాడు, ముందుగా మనసులో సరిపరచుకొనిగాని చెప్పడు; సివమెక్క (ించుకొని) యెగురువాడు శరీరమునకెట్టి యాపదయు రాకుండ చూచుకొనుచునే యెగురును. కావున మన సెరుగని కల్లయు, ఒడలెరుగని సివమును నుండవని లోకోక్తి యొక్క భావము.

'పరసతీ విముఖమైన నామనసున నాకెరుకలేకయే కామము కలుగుట అసంభవము. చిత్రాంగి మదననావేశ మెక్కించుగాక; ఎక్కించినను నేను ఒడలు మరచి వర్తింపను' అని సారంగధరుని పలుకుల తాత్పర్యము.

ముగ నిబద్ధమైయున్నది, కొదవ, అంతిమాక్షర లోపమును చెంది 'కొద' అవుచున్నది. (చూ. శ. ర.) నట్టువ, నట్టు; తట్టువ, తట్టు; చట్టువు, చట్టు; గట్టువు, గట్టు; కొలఁకువు, కొలఁకు; పుట్టుక, పుట్టు; నడక, నడ; పొదరు, పొద; ప్రభృతులీతర గతికి చేరినవే. కావున కొదయొక్క తొలిరూపమైన 'కొదవ'ను 'కొదువ' అనుట సరికాదు. శాస్త్రిగారి వ్రాతలలో సర్వత్ర 'కొదువ' యే కనబడుచున్నది.

[1] పా. పా.—'కలదె మన సెఱుఁగనికలయు.'

'కల' మనస్సుకు జాగ్రత్త తొలగినప్పుడు కలిగెడి యొక యవస్థ. అది యాకస్మికము. జాగ్రత్త లేని సమయమున ఆకస్మికముగా గలుగు కలను మనసు ముందుగా నెరుగుట కానిపని. కావున కలలు మనసెరుగనివేగాని యెరిగినవి కాజాలవు. కల ఆకస్మికము, అనుటకు.—

క. వల దన్న మాన కరిగెఁ
జలమునఁ దనపాలివిధి వెసఁ గొనిపోవఁ;
దొలుజన్మంబునఁ జేసిన
కొలయును బుణ్యంబు కట్టికుడుపక *పోనే. 33

టీక.— కొల = పాపము, కట్టికుడుపక = నిర్బంధించి ఆ యా కృత్యముల ఫల మనుభవింపజేయక, పోనే = పోవునా;

క. చనుచో వాకిటిపెద్దలు
గని దిగ్గున లేచి ‡'రాజుగా రట లేరే'

¶ "పాత్రీభూతు లెన్న పరికించి యతఁడడు
గకయు నొకఁడు సెప్పకయు మునుపుగఁ
బనసపండ్లు దిగిన పరిగ స్వప్నముగన్న
నెఱిఁగ, నొసఁగి వెలుఁగు పఱుమటొప్పు". (ఆము. 4-274)

'స్వప్నముగన్న నెఱిఁగ = ఆకస్మికము గాననుట.'— సంజీవని.

'మనస్సున కెఱుకలేకుండా కలరానియట్లే వాకెఱుకలేక కామముకలుగ'దనుట సరి కాదు. కలవంటిది కాదు కామము. కామమును మనసునిరోధింప వచ్చును. కల నట్లు నిరోధింపరాదు. శారంగధరునికి గలుగు కామము కల వంటిదే యగుచో అది యని వార్యమగును. అప్పుడాతని పరసతీవిముఖత భంగమగును. కావున 'కల' పాఠము గ్రాహ్యము కాదు. పూ. ము. నను, తంజ. ప్రతులు నాలుగింటిలోను గూడా 'కల్ల' పాఠమే యున్నది. కల్ల చెప్పుట మనసుకు లోబడిన పని. ప్రయత్నపూర్వకమగు కృత్యము. కామమునట్టిదే.

* శా. పా.— 'ఉన్నే'

పూ. ము. నను, పెక్కు వ్రాతప్రతులలోను, 'పోనే' అను పాఠమున్నది. బా. శం. అనువాదమునను, 'కట్టి కుడ్వకపోనె కర్మబంధములు' (3-172.) అని యున్నది. కావున నదియే సరియైన పాఠము.

పోవునే, వు లోపముచేత 'పోనె' యవుచున్నది. శా. 'నీ కార్యార్థమె పూని తానిచటికేనిం గొంచుపోచున్నవాఁడో.' (కళా 3-88)

‡ శా. పా.—'రాజు గారిట లేరే! యని కొదుకుచు, ననలేకుంచిన' (కొదుకుచుఁ = నోగుకొడఁబడుచు' అని పూ. టీ.) 'కొతుకుచు' పాఠాం. —

¶ ఈపద్యమునకు శాస్త్రిగారు వ్రాసిన టీక చాలా పొరపాటుగానున్నది.

యని కొఁదుకుచు నన, 'లేకుం
డిన నే మాయె' నని మందటిలఁ బల్కె తగఁ. 34

టీక.—వాకిటి పెద్దలు = హజారపు కావలి పెద్దలు. రాజుగారిటు లేరే-అని, కొదుకుచుఁ అనఁ = సంకోచించుచు, అనఁగా.—మందటిలఁ బల్కె = సంకోచమడఁగునట్లుపలికె (=లేకపోతేయేమి? పరవాలేదులే, అని)

సీ. సికపువ్వు ‡కెత్తుతావికి వెంటఁ బడు తేంట్ల
ఝంకృతి మాగధ స్తవము గాఁగ,
గడిఁది రాయకుమార గంధ పెండేరంపు
రవళి కంచుకిలోక రవముగాఁగఁ,
దల చుట్టివచ్చు దృగ్గాఢధళ్యప్రభ
లిరువంక వేయు చామరలుగాఁగ,
నలుదెస క్రొమ్మెఱుమిట్లు గొలుపు దేహచ్ఛాయ
తలఁగఁ ద్రోయఁగ రాని బలము గాఁగ,
గీ. రాజసంబునఁ గక్ష్యాంతరములు గడచి
యరిగె నపుడు జగన్మోహనాంగవిజిత
రాజరాజకుమారసారంగధరుఁడు
రాజరాజకుమార సారంగధరుఁడు. 35

టీక.—జగన్మోహ...ధరుఁడు.—జగన్మోహన = లోకమును మోహింపఁ జేయునట్టి, అంగ = శరీరముచేత, విజిత = జయింపఁబడిన, రాజరాజకుమార= (కుబే

ఆ కావలివారు, ఏమియునన లేకయే యుండినయెడల, మరి సారంగధరుడు 'మందటిలఁబల్కె' వలసినపనియేమి? ఏమియునుండదు. కావున ఆ యన్వయము సరి కాదు. మరియు, కావలివాండ్రు ఏమియునన లేకుండుటకు కారణము 'సంకోచము' కాని 'నోరు తడఁబడుట' కాదు.

కొదుకు = సంకోచించు, అనుటకు.—

క. 'తనకు ననిష్టంబగునో, యని కొదుకుట-శంక.' (న· భూ· 8–58)

"కొదుకుట - కొతుకుట. To doubt, hesitate, pine" (బ్రౌను)

‡ శా. పా.—'కెత్తుఁదావికి.' ('కెత్తుతావికి' అని పూ. ము.) 'ఎత్తుతావి'

ముని కుమారుడైన) నలకూబరుడును, సారంగధరుడు = చంద్రుడును. కలవాడు (అనగా — నలకూబరచంద్రులవలె అందగాడు) అయిన, రాజరాజ కుమార సారంగధరుడు = రాజరాజుయొక్క కుమారుడైన సారంగధరుడు - సిగపువ్వుటెత్తుతావికిన్ = సిగకుచుట్టిన పూలదండల సువాసనకు ('సరముటెత్తులు దండలు సరుల నంగ, నామధేయంబులగుఁ బుష్పదామములకు' ఆం. సం, స్థా. 29) వెంటఁబడు, తేంట్ల ఝుంకృతి = తుమ్మెదల ఝుంకారము. మాగధస్తవము కాఁగన్ = స్తుతిపాఠకుల పాగడ్త కాగా, కడిఁది...రవళి.—*కడిఁది రాయకుమార = వీరులయిన రాజకుమారులకు, ('రాయః A king, prince It is a coruption of రాజన్' ఆప్టి.) గండ = మగడు, అను బిరుదుచిహ్నమైన, గండపెండేరంపు రవళి = కాలియందెయొక్క శబ్దము, కంచుకిలోకరవము = అంతఃపురపు కావలివాండ్ర కలకలము, కాగన్;-

---

అను పూ. ము. పా. తప్పని కాబోలు శాస్త్రిగారు 'ఎత్తుఁదావి' అని సవరించినారు. సవరణ సరియైనది కాదు 'ఎత్తుతావి' ష. త. కావున నుగాగమసంధి చేయుట తగదు. ఇక్లేవారు 'కొడుకుఁబరిణయము'. (౧-౬౧) 'కొప్పుఁగప్పడాలు' (౨-౭౧) అని మరి రెండుతావులలోగూడా ఈ సంధిని చేసినారు.

*ప్రా. టీ.—కడిఁది = గొప్పదైనటువంటి, రాయకుమార = సారంగధరుని యొక్క, గండపెండేరంపు = బిరుదుటందెయొక్క, రవళి.'

(a) రాయకుమార - గండపెండేరము' అని, షష్ఠీ తత్పురుషమా? 'రాయకుమారయిల్లు.' 'రాయకుమారయన్న'; 'రాయకుమార పెండ్లాము' అని ష. త. చేయవచ్చునా? కేవల సంస్కృతశబ్దము వికృతిశబ్దముతోడ సమసింపదు.' (బా. సమా. 8.) కావున 'కుమార' శబ్దముతో 'గండపెండేరము' ను గుదిగూర్చుట సరి కాదు.

(b) 'గొప్పదియైన — రాయకుమారుని (=సారంగధరుని) యొక్క — బిరుదుటందెరవళి- కంచుకిరవము కాగా, సారంగధరుఁడరిగె'— ననురచన 'సౌందర్యవతియైన - రాజతనయుని భార్య (=సీత) తనకు సహచరి కాగా - రాముడరణ్యమునకరిగెను' అనుటవలె హాస్యభాజనము గానున్నది.

(c) పద్యమునగల, సికపువ్వుటెత్తులు, నేత్రకాంతులు, దేహచ్ఛాయ, అను వానికడ చెప్పక, ఒక్క 'గండపెండేరము' కడమాత్రము 'సారంగధరుని యొక్క' అని చెప్పుటవలన, పువ్వుటెత్తులు మొదలైనవి అతనివి కావనియు, గండపెండేరము మాత్రమే అతనిదనియు నొక విపరీతార్థమేర్పడుచున్నది. కావున పూ. టీ. యన్వయమార్గము సరియైనది కాదు.

తలచుట్టివచ్చు = తలచుట్టును వ్యాపించియున్న (= విశాలములైన) దృక్ ధాళధళ్య ప్రభలు = నేత్రముల ధళధళ కాంతులు, ఇరువంకల = రెండువైపులను, వేయు; చామరలు (చామరము. రూపాం.— 'చామర') కాఁగ;- నలుదెసల్ = నాల్గుదిక్కులను, మిఱుమిట్లుగొలుపు = మిఱుమిట్లుగొనజేయు, దేహచ్ఛాయ, తలఁగ ద్రోయఁగరాని = ఎడబాయరాని, బలము కాఁగ = సిబ్బంది కాగా;— రాజసంబు

తత్త్వమేమనగా?— 'కడిఁది రాయకుమారగండ - పెండేరపు రవళి' అని సరియైన విభాగము. 'గండ' శబ్దము కన్నడము, 'మగడు' అనియర్థము.

(1) "మూరురాయరగండ పెండేర మణి మ
రీచి రించోళికలయ నావృతములగుచు." (మను. 1-15.)

'మూరు...పెండేర = అశ్వపతి గజపతి నరపతి అనే ముగ్గురు రాజులకు మగడనే - బిరుదుగల కాలియందె యొక్క,' అని జూలూరివారి టీక.

(2) "ఎం, తెంబరగండాంక - యతులధృతినిశ్శంకా." (వసు. 3-187.)

'ఎంతెంబరుఁడనెడు రాజునకు మగఁడవు గనుక నెంతెంబరగండఁ డనెడు బిరుదు గలవాఁడా.' అని వ్యాఖ్య.

(3) "గబ్బిమన్నెకుమారగండ - పెండారంపు
జిగి పదాగ్రంబుపైఁ జెంగలింప." (విజ. 1-36)

'గబ్బి...జిగి = గర్వితులయిన మన్నె రాకొమరులయొక్క జేత (యని తెలుపుటకై బిరుదుగా ధరించినట్టి) యందెయొక్క కాంతి' అని టీక.

'రాజద్రోహరగండ', 'ఉభయరగండ'; 'జగనొబ్బగండ', 'గండరగండ', 'రాయకుమారగండ' అనునవి బిరుదుపదములు. బిరుదుపదములలో సమాసదుష్టత లేదు.

క. "గండఁడు, శంభుద్రోహర
గండఁడు, మహి నన్యదైవగండరులకుఁదా
మిండఁడగు వీరభద్రుఁడు
దండెత్తె." — (వీరభద్ర. 5-79)

సీ. దర్పితాహితనృపోత్తములు నిన్నెదిరింపఁ
గలరె ధీరోత్తమగండ బిరుద." (నరస- 5-167)

నన్ = రాచకీవిలో, ‡ కక్ష్యాంతరములు = హజారములు, కడచి = దాటి, అరిగెన్ = పోయెను.

—: చిత్రాంగివలపు :—

గీ. అంత నొక కాంత యరుదెంచి యతనిఁ గాంచి
సరగఁ జని 'యమ్మ సారంగధరుఁడు వచ్చు
చున్నవాఁ' డని దెలుప న య్యుత్పలాక్షి
కోర్కు లీడేఱె నని మెచ్చుకొనుచు నపుడు. 3౬

ఉ. కంతుఁడొ? కాక యారజని కాంతుఁడొ? లేక ‡జయంతుఁడో యితం,
డెంతవిలాస మెంతకళ యెంతయొయార మటంచువిస్మయా
క్రాంతమనంబు*తోడఁ బులకల్ దొలఁకన్ గనుఱెప్పవేయక
శ్రాంత మహాభిలాషఁ దటకాపడి చూచెఁగుమారశేఖరున్. 3౭

టీక.—కంతుఁడో = మన్మథుడో, రజనికాంతుఁడో = చంద్రుడో, జయంతుఁడో = ఇంద్రునికుమారుడో; ఎంతవిలాసము! ఎంతకళ! ఎంతఒయారము (కం

‡ పూ. టీ.— 'కక్ష్యాంతరములు = లోఁగళ్లు.'

వ్యవహారమున 'లోగిలి- లోగిండ్లు-లోగిళ్లు' అనియే గాని 'లోగలి-లోగండ్లు-లోగళ్లు' అని వినబడుటలేదు. శ. ర. కర్త 'లోఁగిలి. లోఁగలి యొక్క రూపాంతరము. (వాడుకయందిట్లు కనఁబడుచున్నది కాని దీనికిఁదగిన ప్రయోగము చిక్కినదికాదు.)' అన్నాడు. అందువల్ల 'లోగిండ్లు' అంటే, యెక్కడ గ్రామ్యతాదోషము తటస్థించునో అన్న భయమున పూ. టీ. వారు 'లోఁగళ్లు' అన్నారు. పాపము, వారికి (శ. ర.) నిఘంటు భాషాపరిచయమేగాని వ్యవహారభాషతోను - కావ్యప్రయోగములతోనుగూడా - పరిచయముతక్కువ. 'లోఁగిలి' కావ్యములందెల్ల కలదు.

(1) "నికర్షణమొప్పు లోఁగిలియన." (ఆం. భా. 2-23.)

(2) "నీ, లోఁగిటఁజేర్పనే యుభయలోకసుఖంబులు నన్నుఁబొందినన్" (ఉ-హరి. 1-64)

(3) "గంటి చిత్రాంగి లోఁగిటికేలబ్రాలె." (నవనాథ- పు. 29.)

‡ పాఠాం.—'వసంతుఁడో,'

* 'తో సపులకస్తనియై' అని శా. పా.

తునివలె విలాసవంతుడనియు, రజనీకాంతునివలె కళానిధియనియు, జయంతునివలె ఒయ్యారము కలవాడనియు, (క్రమముగా అన్వయము.) విస్మ...బుతోన్ = మనస్సున ఆశ్చర్యము నిండుకొనగా. సపు...నిర్యై = కుచములు పులకరింపగా, ఆకాంత = చిత్రాంగి, కుమారశేఖరున్ = యువకులలో మేటియైన సారంగధరుని. మహాభిలాషన్, * తటకాపడి = ఆశ్చర్యాతిశయముచేత - రిచ్చపడి కను ఱెప్పవేయక చూచెను.

చ. ఉరుకుచ డెంద మెంతమృదువో మఱి తియ్యనితుంటవింటనే
‡ విరవిరవోవు నాఁడిఁ గొని పెన్నెఱి గొజ్జెఁగతూపు చేత ¶ న
చ్చెరువుగఁ బొంచి కంటికి దిసింపనివాఁ డవు డేసి యార్చెఁబో
సురసుర సుక్రి; మెత్తనగు దోటనె గుద్దలి వాఁడియౌఁ గదా.

టీక. — ఉరుకుచ = (గొప్పకుచములుగల) ఆచిత్రాంగియొక్క, డెందము = చిత్తము, ఎంతమృదువో = ఎంత మెత్తనిదో, మఱి- ♦ కంటికి దిసింపనివాఁడు = కంటికి కనబడనివాడయిన మన్మథుడు=అతనుడు. (కంటికాగనివాడు. అత్యల్పుడని సారస్యము) అచ్చెరువుగన్, తియ్యని తుంట వింటనే = కమ్మని చెఱుకుగడ ధనువు

---

*పూ. టీ.—'తటకాపడి = తొట్రుపడి.'

'తటకాపడుట' యనగా 'రిచ్చపడుట' గాని - తొట్రుపడుట కాదు. తొట్రుపడుట = తడఁబడుట. (చూ. శ. ర.) 'ఆశ్చర్యమును జెందెననుమాట కర్థమా, తటకాపడెననంగ.' (అం. భా. 3—101.) "తటకపడుట. To be surprised" (బ్రౌను.) శ. ర. కర్త 'తటకాపడు = చేష్టలు తక్కు' అని యర్థముచెప్పి, అందుకీపద్యమునే యుదాహరించినాడు. కావున పూ. టీ. సరికాదు.

‡ శా.పా.— 'విరవిరఁబోవు'.—ధాతువు 'విరవిరవోవు' గాని 'విరవిరం బోవు' కాదు.

¶ పాఠాం.—'మచ్చరమునఁ బొంచి చచ్చియును చావనివాఁడవు డేసియార్చె' ('విరివిరిఁబోవు'-అనియొక పాఠము. అర్థాంతర చమత్కారము లేదు గావున గ్రాహ్యము కాదు.)

♦ పూ. టీ.—'దిసింపనివాఁడు = అందగింపనివాఁడు.'

'దిసించు' అను క్రియ నిఘంటువులలో లేదుగాని, లోకవ్యవహారమునను న్నది. కొన్ని కావ్యములందును ఉన్నది. కాని, ఆక్రియకు 'అందగించు' అను నర్థము లేదు.

తోఁ జ [‘తియ్యని’ అనుటచేత, అధమవు ఆనందదాయకమైనది గాని బాధాకరమైనది కాదనిన్ని- ‘తుంట’ అనుటచేత, అదియును తునుకయే గాని సమగ్రమయినది కాదనిన్ని, అట్టి యాయుధముతో గొట్టుట అచ్చెరువుగదా యనిన్ని, సారస్యము) విరవిరపోవు వారిఁ గొని = తురతురలేచిపోవు తుమ్మెదలబారు వారిగా గ్రహించి (ఒకటిగాఁ జేర్పడక విరవిర విరిసిపోవు వారి అని సారస్యము) *పెన్నెఱి గొజ్జఁగ తూపుచేతఁ.— *పెన్నెఱి=గొప్ప తలకట్టులోని, గొజ్జఁగిపూవు బాణము చేతనే (చాలామృదువయిన పుష్పముతోనే అని సారస్యము) పొంచి = చాటుగా నుండి కనిపెట్టి, సురసురసుక్కఁ = మిక్కిలి సోలి పడిపోవునట్లుగా, ఏసి =కొట్టి, అర్చెఁబో = సింహనాదముచేసెను.—

‘మెత్తనగుచోటను గుద్దలి వాడియాఁగదా’ (ఇదిలోకోక్తి) భూమి మెత్తగా నున్నచోట గుద్దలి చాలవాడిగలదియై తెగునుగదా! అట్లే చిత్రాంగి మనసు

‘ఏమిరా నీకంటికి నేను దిసాయించడంలేదా’- అని వ్యవహారము. అంటే, ‘నీకంటికి నేనొక లెక్కగా కనబడుటలేదా’ అని యర్థము. ‘దిసించు’ నకు ’దిసాయించు’ వ్యావహారిక రూపము.— ఇట్లే, హరించు- హరాయించు; భరించు- భరాయించు; పరికించు, పరకాయించు. ‘దిసించు’ నకొక్క ప్రయోగము.—

చ. “తెరువరులైనయట్టి పరదేశ మహీసురు లర్థవాంఛఁ ద
త్పురమున కేఁగుదేర వెసదోస్యములం బచరించి వారి ని
ర్భరగతితోడఁ గూయుఁ, దమబాఁపఁడె గెల్చెనటంచుఁ గాఁపు ల
చ్చెరువడ ‘వాదుకంటికి దిసింతురె వీ’ రని యాతఁడుబ్బునఁ.” (శుక.-3-439)

* పూ. టీ.— ‘పెన్నెఱి = గొప్ప, గొజ్జఁగతూపుచేతఁ’

‘(పెను + నెఱి) పెన్నెఱి = మిక్కిలిగొప్ప’ అనియర్థముచెప్పుట సరికాదు. ‘నెఱి’ కి ‘గొప్ప’ అను నర్థమున్నను ఇక్కడ పనికిరాదు. చిత్రాంగి చిత్తము చాలమృదువనియు, అందుచేతనే మదనుడు అల్పములు- అసమగ్రములు- అందదుకులు నైన సాధనములతోనే సుక్కిపడఁగొట్టెననియు కవి చెప్పుచుండగా, పూ. టీ. కర్తలు మిక్కిలి గొప్పబాణముతోఁ గొట్టినట్లు చెప్పుట యేమిసబబు?

‘పెన్నెఱి = గొప్పతలకట్టు’ అనునది ప్రకరణోచితమయిన యర్థము. (‘నెఱి Hair, tresses’. బ్రౌను.)

ఉ. ‘గండఫలకామృతభానుశిలాతలంబులఁ, వేమఱు జారి యాఁతఁ గొను నిద్దపు పెన్నెఱి తీవ జొంపముల్.’ (వసు. 2-67.)

మెత్తనైయున్న కారణమున, తను వేలేని అతనుడు, అరగొర ధనుస్సుతో, విరవిర బోవువారితో, ఆమె తలలోని మెత్తని పూవునే బాణముగాచేసి, సొక్కుపడ గొట్టి తనపరాక్రమమును ప్రకటించెను. [మెత్తబడని చిత్తములపై అతనుని పరాక్రమ మంత తెగువగా పనిచేయజాలదని - భావము.)

క. ఇంతంతగాని తమి న
క్కాంతామణి యట్టులతనిఁ గనుఁగొని మణిపీ
ఠాంతరము డిగ్గి యతఁ డ
ల్లంతట రా హర్షమగ్నయై తనలోనన్. ౩౯

టీం.—తమిన్ = మోహముచేత, మణిపీఠాంతరమున్ డిగ్గి = రత్నాలపీట నుండి దిగి, హర్షమగ్నయై = ఆనందమున మునిగి పోయినదై.

క. ♦సారంగనయన తన మన
సారంగను గౌఁగిలించి యలరఁగ నపు డా
సారంగధరునిఁ గూర్పఁడె
సారంగధరుం డటంచు సారెం గలఁగున్. ౪౦

టీక.—సారంగధరుండు = (జింకనుచేత ధరించువాడు) శివుడు, తన మనసారంగను = తనయొక్క కోరిక తీరునట్లు, కౌఁగిలించి, అలరఁగన్ = ఆనందింపగా, సారంగధరునిన్, కూర్పఁడె = కూర్పకపోవునా? అని, సారంగనయన = (జింక కన్నులవంటి కన్నులుగల) చిత్రాంగి, సారెన్ = మాటిమాటికిని, కలఁగున్ = కళవళపడుచుండెను.

ఆ. వె. ఔర వీని మోహనాకార* రేఖ లే
మారు మాఱు, హారికుమారు మాఱు;
వీని కన్నుదోయి విరిదమ్మితొగలతీ
రేపు మాపు బాపు! రేపుమాపు. ౪౧

♦ పూ. ము. నను, కొన్ని వ్రాతప్రతులలోనుగూడా లేదు.

* శా. పా.— 'రేఖవేమాఱుమారు హారిసుమారుమాఱు.' ('వేమాఱున్ = పలు మాఱును, మారున్, హారిసుమారున్, మాఱున్ = తక్కువపఱుచును.' అని, పూ. టీ.)

టీక.— వీని = ఈ సారంగధరుని, మోహన ఆకార రేఖలే = మోహమును గలిగించునట్టి రూపులోని రేఖలే, మారుమాఱు = మన్మథునికి ప్రతి (అనగా సమానము) హరికుమారు మాఱు = ఇంద్రుని కొమరుడైన జయంతునికి ప్రతి. (రూపులోని రేఖలే మన్మథ జయంతులకు సాటి యనుటచేత అతని సంపూర్ణరూపవైభవము నిరుపమానమని భావము.) వీని- కన్నుదోయి, బాపు = ఔరా! రేపుమాపు = ఉదయమును- సాయమును, (రేలుంబవళ్ళు - అన్నమాట) విరిదమ్మితొగలతీరు = వికసించిన కమలములయొక్కయు, కలువలయొక్కయు సోయగమును, ఏపుమాపుఁ = గర్వభంగముచేయును. (ధిక్కరించును) పగలు కమలములను - రాత్రికలువలను అని క్రమముగా అన్వయము.—

'ఏపుమాపుఁ'- సామ్యవాచకము.—

"స్పర్ధతే జయతి ద్వేష్టి ద్రుహ్యతి ప్రతిగర్జతి
ఆక్రోశత్యవజానాతి కదర్థయతి నిందతి...
తస్యచానుకరోతీతి శబ్దాః సాదృశ్యవాచకాః
ఉపమాయామిమే ప్రోక్తాః కవీనాంబుద్ధిసౌఖ్యదాః" —దండి.

శబ్దాలంకార సరణినిబట్టి- 'మారుమాఱు, (హరికు) మారు మాఱు' అని యుండవలెగాని 'మాఱు మారు- మారుమాఱు' అని తారుమారుగా నుండగూడదు. అది యట్లుండగా 'మాఱు' అను అకర్మకక్రియకు 'తక్కువపఱుచును' అని సకర్మకార్థము చెప్పుట తప్పు. అసలు, పద్యములోని 'మాఱు' విశేషణముగాని క్రియకాదు. క్రియయనుకొనుట ప్రమాదము. ఆక్రియఅకర్మకమో సకర్మమోగూడా గమనింపక టీకవ్రాయుట సాహసము.

'మాఱు'ను విశేషణముగా కవులు వాడిన విధము తెలియుటకు కొన్ని యుదాహరణములు.—

(1) 'అమేయపరాక్రమ నీకుఁ బాండవుల్, మాఱె' (భా. కర్ణ. 3_10.)

(2) మారుని మాఱు సాగరకుమారునిబట్టుము గట్టినోయనఁ.' -(శశాం.3-12)

(3) 'కుందెనమాఱునోరు, వసిగొయ్యలదండులు పండులు' (వేం. పం. 3-224)

పైశబ్దాలంకారమును తలపించు మరియొకరచన.—

'మారశౌరిరూప మహిమాస్పదంబున
మారుఁబోలుఁ గూడిమారుఁబోలు,
వీరవైరిభయద విక్రమ క్రీడఁ గాం
తేయుఁబోలు, వైనతేయుఁబోలు.' (దశ. చరి. 1—43.)

సీ. చక్కఁగా సోగయై ముక్కు కోటేరు పె
ట్టినరీతి సంపెంగ మొక్క దెగడ,
లచ్చియన్నకుఁ దమ్ములకును వాదులు పెట్టి
† కలకల నగు మోము కళల సీన,
కండెము ద్దిరిగి ‡బల్గొండలు గాశించి
నటువలె నెగుబుజా లతిశయిల్లఁ,
గమ్మఁ దీసినలీలఁ గనుపట్టు నెమ్మేని
మిసమిస ల్కడు మిఱుమిట్లు ♦గొలుప,

---

† శా. పా.— 'కళకళ నగుమోము.' ('కలకల...' పూ. ము. పా.)

నవ్వుటయందగుధ్వనికి అనుకరణము 'కలకల' గాని 'కళకళ' కాదు. (చూ. శ. ర.) 'కలకల Aloud. కలకల నవ్వుట to laugh heartily or aloud.' (బ్రౌను.) "ఎవ్వరో కోయీ, పిఱికితనమింతయులవడఁ, గఱపిన వారనుచు శౌరి కల కల నవ్వె." (భా. ఉద్యో. 3-57.)

'కలకల' అను పాఠముతప్పని సంస్కర్తలు 'కళకళ' అని సవరించినారు. సరికాదు. (లకారమునకు ళకారము వాడుట అరసంప్రదాయము. శాస్త్రిగారు గూడా 'ఆముక్త' (పు. 357.) లో 'మద్దెల' ను 'మద్దెళ' అని అనుమారు లన్నారు.- శా. పా. ను బట్టి వావిళ్లవారును 'కళకళ...' అనియే యన్నారు.

‡ పాఠాం.— 'కీల్కొండ.'

♦ శా. పా.— మిఱుమిట్లు గొనఁగ.'

మేని మిసమిసలు, మిఱుమిట్లు గొలుపునుగాని, గొనవు. మిఱుమిట్లు గొనుట యనగా అత్యంత కాంతిని చూచుటచేత దృష్టిచెదరుట.—

"కనులు చెదరంగ జీకట్లుక్రమ్మెననుట
కలరు మిఱుమిట్లు గొనెనన" (ఆం. భా. 3-109.)

'మిఱిమిట్లుగొనుట- To be dazzled దృష్టిచెదురుట." (బ్రౌను.) ఏతావతా మిఱుమిట్లు గొనునవి కన్నులుగాని, కాంతులు కావు; కావున శా. పా. తప్పు. పూ. ము. నను, వ్రాతప్రతులలోనుగూడా "మిఱుమిట్లుగొలుప" అనియే యున్నది. వావిళ్లవారు శా. పా. నే గ్రహించినారు.

గీ. నసుగుల బెడంగు హంసల నాన గొల్పఁ
జెలఁగి యమ్మక్క *యొకట నొచ్చెమ్ము లేక
నిలువునీరునఁ బండిన ట్లలరినాఁడు
వేయుఁ గన్నులు వలయుఁ బో వీనిఁ జూడ. ౭౨

టీక.— ముక్కు, ‡కోటేరు పెట్టినరీతిన్ = తలక్రిందుగా కాడికి కట్టబడిన నాగలివలె (ఉండి) సంపెంగ మొక్కన్ = చంపకపుష్పము యొక్కశోభను, తెగడన్ = నిందింపగా, (తెగడు - ఉపమావాచకము) తలక్రిందుగానుండు నాగలియు

---

*శా. పా.—'ఒక్కయొచ్చెమ్ము." ("ఒకటు నొచ్చెమ్ము" పూ.ము తంజ. ప్రతులు.)

‡ పూ. టీ. "కోటేరు పెట్టినరీతిన్ = నాఁగేటి చాలువలెనే."

ముక్కును నాగేటి చాలుతో పోల్చుట అప్రశస్తము. అసలు "కోటేరు = నాగేటి చాలు" అనుటే తప్పు. బ్రౌను 'గోటేరు అనగా నాగేటిచాలు. The plough share కోటేరు పెట్టినరీతిగా నుండే ముక్కు A long sharp nose' అన్నాడు. కాని, కోటేరును గోటేరనుట; గోటేరు = నాగటిచాలు; అనుట పొరపాటు. ఆపొరపాటునే మన పూ. టీ. పెద్దలు గ్రహించినారు. అదివారికలవాటు.

(a) "కోటేరు = దుక్కికిఁ బోవునపుడుగాని దుక్కియై మరలివచ్చునపుడుగాని మీఁదుగా కాఁడికి తగిలించిన నాఁగలి." (శ. ర.)

(b) "కోటేరనంగను గొలులు విపర్యయ
బద్ధలాంగల సంజ్ఞ." (ఆం. భా. 2-332)

(c) "మీఁదైన యెద్దుల మెడ కాఁడి మీఁదఁ
గోటేరుఁ జైచి." — (పరమ. 7-531)

(d) "అడుగుదుక్కియై యాయెడి కఱుగుదెంచె
సాలికుఁడొక్కఁడు తన్నగరాగ్రయుండు
చేరి యుగ్గంపుఁ గుండతోఁ జేర్లకోల
తోడ నాఁగంటి కోటేరు దోలుకొనుచు." (పరమ. ౫ ఆ.)

(e) "అరఁగఁబట్టి రెడ్డిమడియల్ ములుఁగోలలఁ బూనియెడ్ల కో
టేరులు చైచి దున్నుటకు నేఁగిరి కోండ్రకు సాలివచ్చినన్."
(వేం: పంచ. 1-687)

సంపెంగ పువ్వును, ముక్కును పోలియుండును.—లచ్చి- అన్నకున్ = చంద్రునికిని, తమ్ములకున్ = పద్మములకును, వాదులు పెట్టి = లోపములారోపించి, కలకల నగుమోము=కలకలనవ్వి పరిహసించునట్టి మొగము, (ఆ మొగము చంద్రుని కంటెను- కమలముకంటెను సొంపైనదని భా.— 'కలకలనగు' ఉపమావాచకము. మరియు, ఆ ముఖము అన్నదమ్ములకు (వాదులు=) తగాదాలు పెట్టి తమాషా చూచునది యని చమత్కారము.) కళలనీనన్ = కాంతులను వెదజల్లుచుండగా — ఎగుబుజాలు = ఉన్నతములైన భుజములు, ‡కండెముల్ తిరిగి = వ్యాయామ పరిపాటిచేత- ముఖములు గట్టిపడి, (కండలుతిరిగి - అన్న మాట) బలుకొండలు *తాపించినటువలెన్ = పెద్దకొండలు స్థాపించిన విధమున, అతిశయిల్లన్ = అగ్గలింపగా; ('గిరికే్రపులు మూఁపులు,' మనుచరిత్ర.—)

---

‡ పూ. టీ.—'కండెముల్ తిరిగి = బలిసినదై.'

కండెముల్ తిరిగిన 'బుజాలు' బహువచనము కావున 'బలిసినదై' యనుట తప్పు. బహువచనకర్తకు ఏకవచనక్రియ వాడుట అరవసంప్రదాయము. ('నిండా జనాలు వుంది') దానికేమిగాని, కండెముల్ తిరుగుటయనగా బలియుట కాదు; కండలు గట్టిగా నేర్పడుట. (Formation of Muscles) చూ. శ.ర. "కండెము A collop of flesh or sinew." (బ్రౌను.)

* పూ. టీ.—'తాపించినటువలెన్ = (కొండలు) మలిచినట్లుగా,'

తాపించుటయనగా మలుచుట కాదు. 'తాపించు', 'మలుచు' అను క్రియలు భిన్నార్థకములు.—తాపించు (ప్ర. స్థాపించు) నెలకొలుపు. అనగా ఒకవస్తువును మరియొకవస్తువున నిముడ్చుట (=ఖచించుట.) తాపించు = తాపు = తాచు. (చూ. శ. ర.) "తాపుట To fix, stick, set precious stones." (బ్రౌను.)

సీ. 'బాలార్కమనిరెయిదు పద్మరాగము తాచె
నొకతాత కంచినాయకుని నాభి.' (పార. పీఠిక. 10.)

క. 'సురుచిరపల్లవరుచి సుం
దరతనువగు సీతఁగదిసి దశముఖుఁ డొప్పెన్
బరఁగఁగఁ గాంచన కాంచిన్
వెరవుగఁ దాపించియున్న నీలమువోలెన్' (రా. అర. కాం.) శ.ర.

‡ కమ్మఁదీసినలీలన్ = కమ్మెచ్చునఁదీసిన బంగారు తీగవలె, కనుపట్టు, పెన్మేని మిసమిసల్ = (పెద్ద + మేని) సొగసైన శరీరముయొక్క కాంతులు, మిఱుమిట్లు గొలుపన్ = చూపును చెదరఁజేయగా - అడుగులబెడంగు = అడుగులుపెట్టి నడచు తీరు, హంసలన్, అనఁగొలుపన్ = అజ్ఞాపింపగా, (అనఁగొలుపు - ఉపమావాచకము.) అమ్మకచ్చ = కోరా, ఒకటన్ = ఏవిషయమునఁగూడా, ఒచ్చెమ్ములేక = లోపములేకుండా, * నిలువు = శరీరము, నీరునన్ - పండినట్లు = నీరుపోసి పెంచిన విధముగా, అలరినాఁడు = ఒప్పియున్నాఁడు; వీనిఁజూడన్ - వేయికన్నులవలయున్ (=రెండుకన్నులు చాలవని భా.) పో - (విశ్వయార్థకము. చూ. ప్రౌ. వాక్య. 22.)

---

§ 'మలుచుట' అనగా, ఒకవస్తువును దానియాకృతినుండి మఱియొకయాకృతికి మార్చుట.- 'మలుచు = తఱిమెనఁబెట్టు; తాలిని తొలుచు.' (శ ర.) 'మలచుట. To chip. to cut stone with a chisel, to engrave a stone' (బ్రౌను.)

చ. 'మలచినరాలయందుఁ గుసుమంబులు వోయుఁగమీఁద పిన్నఁడేన్
ఫలమొకఁడాఁడు గల్గునను పల్కెడిఁయొవ్వఁడు నమ్మువాఁడు.'
—(శృం. నై. 7-70.)

చ. 'మలచినఁ జాలుఁగాక మగవానిని యాపులు రాలకైనఁ జె
క్కులు పులకింపఁజేసి యిటగో వలపింతుము.' — (రామా. 2-88)

గీ. 'మంటినైనను లింగంబు మలిచికొలుఁడు
పీడనైనను లింగంబు పెట్టికొలుఁడు.' (భీమ. 3-102.)

‡ ప్రా. టీ.—'కమ్మన్‌తీసిన లీలన్ = కమ్మెచ్చులో కమ్మిదివిచిన తేజస్సుతో' ఇక్కడ 'లీలన్' అనగా 'విధమున' అని యర్థముగాని, 'తేజస్సుతో' అని కాదు. 'కమ్మి - దివిచిన (=లాగిన) తేజస్సు' అంటే యర్థమేమో పెద్దలు పరిశీలింపవలె.

* ప్రా. టీ.—నిలువు నీరునఁ బండినట్లు = మానిసి ప్రమాణపు నీళ్లునిలిచిన చేనిలో పైరుపండినరీతిగా '

ప్రా. టీ. వ్రాతప్రతిలో 'నిలువు...నట్లు- అనగా మనిషిప్రమాణము నీళ్ళు నిలిచినచేలోనున్న పైరు పండినట్టుగానే - అలరినాడు' అని యున్నది. 'మనిషి'

---

§ శాస్త్రిగారు 'ఆముక్త' (పు. 53.) లో 'మలుచు' కు అర్థము తప్పుగా చెప్పినారు.

ఉ. *తీరయి మల్చివేసినగతిన్ దొడలున్నవి; ఱొమ్ములోని వి
స్తారము చెప్పరాదు బలుదల్పు నదల్చును; పాలు గాఱునో
రారా! మొగమ్ము చక్కఁదన; మన్నియ టుండఁగ నిమ్ము, వీని యొ
య్యారమొలకసేయునహహా!' యనుచుం దలయూఁచు సారెకున్.

టీక.— తొడలు, తీరయి = సొగసై, మల్చి వేసినగతిన్ = తరిమెనబట్టి తయారుచేసిన విధమున- ఉన్నవి. ఱొమ్ములోని, విస్తారము = వైశాల్యము, చెప్ప రాదు = ఇంతయని చెప్పుటకువీలులేదు. బలుదల్పున్ = (బలు + తల్పు) పెద్దతలుపును, అదల్చును = అదలించును- (ఇది ఉపమావాచకము. ఱొమ్ము పెద్దతలుపువలె

'చేలో' అను పదములకుమాత్రము గ్రాంథిక వేషమువేసి శాస్త్రిగారు, పైమాటలనే యనువదించినారు. కాని చేనిలో మానిసి ప్రమాణపు నీరునిలుచుట, అందు పైరు పండుట లోకమున నెక్కడనులేదు. నిలిచెడు నీరు నిలుచుచోటు చెరువో - దొరువో అగును గాని చేను కాదు. 'పైరు పండినట్లు సారంగధరుడున్నాడనుట యర్థము లేని యాలాపము.

పద్యములోని 'నిలువు' శరీరముగాని పరిమాణార్థకము కాదు. 'నిలువు = ఆకృతి' యని శ. ర. లోనే యున్నది. 'సర్వలక్షణ సంపన్నాకృతి' అను నర్థమున 'నిలువు - నీరున పండినట్లున్నాడు'; 'చెట్టున పుడికినట్లున్నాడు,' అనుట లోకమున వాడుక. తెనుగువారికిగాని తెనుగు వాడుకలు తెలియవు. ఆకారసౌష్ఠవమున ఏలోపములేని సారంగధరుడు, 'ఈ యాకృతి దోహదవిశేషములతో నీట బెరిగినదికాబోలు' నన్నట్లు, అపూర్వ సౌభాగ్యముతో అలరినాడని సరియైన యర్థము. 'చెట్టున బుడికినట్లు' — అనుటకు;

క. ఏవేషము ధరియించిన
నావేషము తనకు నందమై యద్ధాత్రీ
దేవుఁడు చెట్టునఁ బుడికిన
భావంబున నుండు రూపు ప్రాయము కలిమిన్.'

కాశీ — 7-232.

*శా. పా.— 'తీరుగ.' (ఇది ప్రా. ము. పా.) 'తీరయి' తంజ. పా. సరసము.

వెడలుపుగా నున్నదని భా.) 'అదల్చుచున్' అనుటకు బదులు 'అదల్పున్' అనుట యమకాలంకార నిర్వహణార్థము.)

పక్షమును కవాటములో పోల్చుటకలదు;- మ. 'అధాత్రీశువక్షఃకవా, టముపై నెప్డాకొ గంధపట్టికరీనుండన్ వాదుకేల్ సేర్చుటల్.' (కళా. 7-111.)

ఉ. చక్కనివారిలో మిగులఁ జక్కనివాఁ; డిటువంటివాని నే
నెక్కడఁ జూచి కాన; జగతీశ్వర! చిత్రరువందు వ్రాయ రా
దిక్కమనీయరూప మొకయింతయు; భాగ్యముగాదె†యొచ్చెము
ల్దక్కినకూర్మి నాకితఁడు దక్కినఁ దక్కినమాట లేటికిన్. ౭౭

టీక.—ఇక్కమనీయరూపము = మనోజ్ఞమయిన యీ యాకారము, ఒకింతయున్, చిత్తరువందు వ్రాయరాదు. ('అలేఖ్యతనూవిలాస' మన్నమాట.) ఒచ్చెముల్ తక్కినకూర్మిన్ = లోపములేని ప్రేమతో' ఇతఁడు నాకు. దక్కినన్ = వశుడైన యెడల, (అది) భాగ్యముకాదె?

* క. ఎవ్విధమున నే నీతని
జవ్వన మిపు డపహరింతు పరగ నని మనం
బువ్విళ్లూరఁగ వెనుకన్
బువ్విలుదొర కలువతూపు మొన♦దీడంగన్. ౭౮

---

†పాఠాం.—'పొచ్చెముల్'

*శా. పా.—'ఇవ్విధమున' (ఇది పూ. ము. పా.)

పూ. ము. పా. చూచి శాస్త్రిగారు, వారిని బట్టివావిళ్లవారును 'ఇవ్విధమున' నని యేఅన్నారు. కాని యర్థమును విచారించినవారుకారు. 'ఇవ్విధమున' ననగా, ఎవ్విధముననో? ('ఎవ్విధమున' తంజ. తా. పా.)

ఇంకొక విశేషము; శాస్త్రి వావిళ్ళవారి ప్రతులలో ఈపద్యము 'చక్కని వారిలో' అను (౭౭) పద్యమునకు ముందున్నది. అట్లుండుట సరికాదు. పూ. ము. నను, తంజ ప్రతిలోను ౭౮ వదిగా క్రమముగా నేయున్నది.

♦ పాఠాం.—'దీటంగన్'

టీక.— ఈతని, జవ్వనము = యౌవనమును, ఏవిధమున అపహరింతును = ఏరీతిగా చూరగొందును. అని, మనంబు ఉవ్విళ్లూరఁగన్ = మనసు తొందరపడుచుండగా,— వెనుక, పువ్విలుదొర = మన్మథుఁడు, కలువతూపు మొన = కలువబాణముయొక్క అలుగును. తీడంగన్ = పదును పెట్టగా.

చ. వలపు దువాళి సేయఁ, బికవాణి కదంబపుఁగమ్మవాసనల్
‡కులుకు పయోధరంపు మెఱుఁగుల్ హృదయంబున నాటునంబకం
బుల బెడిదంపువాఁడితనముం గనిపింపఁగ, జాఱుపైఁటతోఁ
సొలపుఁ బిసాళి వాలుఁదెలిచూపులతోఁ దమకంబుతోడుతన్ ౭౬

టీక.— వలపు = మోహము, దువాళిచేయన్ = దౌడుచేయగా (= అతిశయింపగా.) *పికవాణి (కోకిలపలుకులవంటి పలుకులుగల) చిత్రాంగి, కదంబపు కమ్మవాసనల్ కులుకు- పయోధరంపు మెఱుఁగుల్ = చందనము మొదలగు సుగంధ ద్రవ్యముల మిశ్రముయొక్క కమ్మని తావులను గుప్పించుచున్న సొగసైన కుచములయొక్క కాంతులు; హృదయంబుననాటు నంబకంబుల = మనసున నాటుకొనియున్న మన్మథ బాణములయొక్క, బెడిదంపు వాఁడితనమున్ = మొక్కలపుపదునును, కనిపింపఁగన్ = చూపించుచుండగా (ఇక్కడ 'కనిపించు' ప్రేరణ క్రియగా వాడబడినది.) [కుచముల మెఱుగులు, మనసున గాఢముగా గ్రుచ్చుకొనియున్న మదనబాణముల అలుగుల కాంతులో యన్నట్లున్నవని ఉత్ప్రేక్ష.] జాఱుపైఁటతోన్ = పైటపలుమారు జారి పడిపోవుచుండగా, సొలపు *పిసాళి వాలు తెలిచూపులతోన్.— సొలపు = పారవశ్యముతోఁగూడినవియు, †పిసాళి = వలపుహొయలును ప్రకటించు విలాసములుకలవియు, వాలు = నిడుదలును, అయిన, తెలిచూపులతోన్ = నిర్మలము (ప్రసన్నము) లగు చూపులతో, తమకంబుతోడుతన్ = మోహముతోను.

---

‡ శా. పా.—'కులుకుఁబయోధరంపు.'

'వాసనల్ కులుకు-పయోధరము' అనునప్పుడు 'కులుకుంబయోధరము' అని నుగాగమసంధిచేయుట శాస్త్రవిరుద్ధము.

* పూ. టీ.—'పికవాణి = చిలుకపలుకులవంటి పలుకులుగల చిత్రాంగి'

'పిక' మనగా 'కోకిల' గాని 'చిలుక' కాదు. ('కోకిలః పిక ఇత్యపి'-అమ.)

† పూ. టీ.—'పిసాళి = క్రూరమైన - దృష్టులతో'

సీ. యూకంత గాని లేదే కైవడి సమంబు
    వచ్చు బంగారు మైహెచ్చుబిగికి?
గోరంత గాని లేదే దేహీలఁ బ్రతి వచ్చు
    యావరక్తకము మించు మోవియుచికి?
నిసుమంత గాని లేదే దెటువలె నెన వచ్చు
    సైకతంబు విశాలజఘనమునకుఁ?
గంటిలోఁ *బడునంత గాని లేదెట లేదు
    వచ్చు కాటుక కప్పువాల్కురులకు?
గీ. ననుచు నఖిలాంగశృంగార మభినుతించు
    గతిఁ దులాకోటి మణికోటి కాంచిదామ
    కింకిణీగణ కంకణ క్వాణ కలిత
    లారవమ్ములు గులుక నొయ్యారమొలుక. ౮౭

తాను వలచినవానిని అత్యంతాభిలాషతో చూచు కామిని క్రూరమైన చూపులతో చూచె ననుట స్వభావ విరుద్ధము. కవులు వలపు ప్రేమతోడిచూపులనే పిసాళి చూపులందురు. పిసాళినవ్వు; పిసాళి మెఱుంగులు; మొదలయినవియును ప్రేమసూచకములేగాని క్రూరములు కావు. 'పిసాళి = ప్రకాశముకలది' (శ. ర.) "పిసాళి - Brilliant. 'మే తులకింపుల పిసాళి మిసిమికి 'క్రొమ్మించే తుల' టీక.—పిసాళిమిసిమికి = మనోహరమైన కాంతికి'' (బ్రౌను)

(a) 'అలఁతి పిసాళినవ్వు మధురాధరబింబము' (పాండు. 4-182)

(b) 'ప్రాణనాథుతో, నొక్క పిసాళి నవ్వు నవలొత్తఁగ నవ్వెదు వాణిఁగొల్చ దగు.' (నిరంకు 1—8.)

(c) 'సకియ క్రిందటకు పిసాళి చూపుల కొత్త
    ముకుర నిద్దపు ముద్దుమోముగోము' (రసి. మనో. 8—183)

పూ. టీ. కర్తలు 'పొరుమాటు పిసాళి నా మాధుఁడొప్ప' (ఆం. భా. 8-7.) అను పద్యమును చదువుకొని 'పిసాళి = క్రూరమైన' అని అనియుంటారు, ఔచిత్యము తెరుగని యర్థము హాస్యభాజనము.

* పా. పా.—'బడినంత' ('పడునంత' పూ. ము.; తంజ. ప్ర.)

టీక.—బంగారు, రూకంత గానిలేదు = నిండా రూకంతటైనను లేదు, (రూకంటెను తక్కువ)=చాల కొంచెముగానున్నది. * మైపైచ్చుజిగికిన్ = చిత్రాంగి-దేహముయొక్క గొప్ప కాంతికి, ఏకైవడిసమంబువచ్చున్ = ఏరీతి సాటిరాగలదు? (బంగారు రూక [నాణెము]ల రూపమున అల్పాల్పముగానున్నదే గాని అధికముగా లేదు గనుక దేహమునకు సమము కాదని చమత్కారము. ఇట్లే తక్కిన పాదములందును.) యావ = లక్క, గోరంత గానిలేదు = మిక్కిలి తక్కువగానున్నది. (స్త్రీలు అలక్తకరసమును గోళ్లకు పూసికొందురు. కావున, గోటికి అంటుకొనుమాత్రమే యున్నదని చమత్కారము.) రక్తిమమించు మోవిరుచికిన్ = ఎక్కువ మెరుపైన మోవి కాంతికి, ఏరీతి పోలవచ్చును?:—సైకతంబు = ఇసుకదిబ్బ, ఇసుమంత గాని లేదు = చాలా అల్పముగానున్నది. (దిబ్బయంతయును ఇసుమే కావున, ఇసుమంతగానే యున్నదని చమత్కారము.) విశాలజఘనమునకున్ = వెడలుపైన పిరుదుభాగమునకు, ఎటువలె ఎనవచ్చును? కాటుక, కంటిలోబడునంత గానిలేదు= చాల తక్కువగానున్నది. (కాంతలు కాటుకను కన్నులకు పెట్టుకొందురు. కావున నిజముగా కంటిలోబడునదే నని చమత్కారము.) కప్పువాలుకురులకున్ = నల్లని పొడుగైన తలవెండ్రుకలకు, ఎటులు ఈడువచ్చును? అనుచున్ = అని, అఖిలాంగ శృంగారము = అన్ని అవయవముల సౌందర్యమును. అభినుతించుగతిన్ = పొగడుచున్నదో అన్నట్లు, తులాకోటి- మణికోటి=అందెలలోని రత్నసమూహముయొక్కయు, ('తులాకోటిర్మంజీరో నూపురోంఘ్రిభూషణమ్.' అమ.) కాంచిదామ - కింకిణీగణ = మొలనూలి చిరుగంటలయొక్కయు, కంకణ = చేతిసొమ్ములయొక్కయు, ఆకీర్ణ = ఒండొంటితో కలిసి బలిసిన, కలకలారవ

---

*పూ.టీ.—'మై - జిగికిన్ = దేహముయొక్క కాంతిముందట, రూకంత గాని లేదు = ఇంచుకంతయేనిలేదు. (బంగారు రూకలేదనియు భావము.)'

'జిగికిన్ రూకంత గానిలేదు.' అని యన్వయించుట సమంజసము కాదు. 'జిగికి - ఏకైవడి సమంబువచ్చును' అని యన్వయించుట సరియైనమార్గము.

'రూకంత గానిలేదు' అనగా ఇంచుకంతగానున్నదని యర్థము గాని, 'ఇంచుకంతయేనిలేదు' అని కాదు. 'రూకంత గానిలేదు; గోరంత గానిలేదు' అను పలుకుబడులకు, 'రూకపరిమాణమునకును, గోటి పరిమాణమునకును తక్కువగానున్నది' = కొంచెము' అని యర్థము బొత్తిగా - కొంచెమైనను లేదని యర్థము కాదు. 'రూకలేదు; గోరులేదు' అని భావమును కాదు.

మ్ము లు = గలగల శబ్దములు, కులుకఁగా = అందగింపగా, ఒయ్యారము - ఒలుకఁగా = హొయలు తొనఁకగా, (అవ- అన్వ.)

బంగారు రూకంత గానిలేదే మా చిత్రాంగి మేనిజిగికి ఏపైకవడి సమమగును! లత్తుక గోరంతగానిలేదే మోవిరుచికెట్లు ప్రతివచ్చును? ఇసుకదిబ్బ యిసుమంతగా నిలేదే పిరుదు భాగమునకు కైౖనవచ్చును? కాటుక కంటిలోబడునంతగానిలేక నల్లనితలకట్టునకెట్లుసరిదువచ్చును? అని చిత్రాంగి యవయవసౌభాగ్యమును ప్రశంసించుచున్నవోయన్నట్లు కాలియందెలరవలును, మొలనూలిగంటలును, చేతికంకణములును గలగలలాడుచుండగా చిత్రాంగి కదలినదని తా.

కవులు 'గాని' ని వాడిన విధముచూడండి.—

(1) గీ. * 'వీరుమైలారు దేవర వీరభటులు
గొండ్లియాడించుచున్నారు గొరగపడుచు
నాడుచున్నది చూడు మూర్ధాభినయము
తాను నెట్టిక సీలంత గాని లేదు' (క్రీడాభి. పు. 48.)

నెట్టిక సీలంతగాని లేదు - అనగా. చాలాచిన్నదిగానున్నదని యర్థము గాని భొత్తిగాలేదని యర్థము కాదు. 'నెట్టికసీలలే' దని భావమును కాదు.

(2) క. 'ఇసుమంత గాని లేఁడీ
పసిబాలుఁడు' (పాండు. 4-180.)

అంటే, పసిబాలుడు కొంచెముగూడాలేడని యర్థము కాదు; ఇసుము లేనే లే దని భావమును కాదు. చాలా చిన్నవాడుగానున్నాడన్న మాట.

(3) సీ. 'వెఱపెఱుంగుటకునై వెఱపింతునందునా?
కలిగి లేకొక్కఁడుగాని లేఁడు.' (భాగ. 10. పూ. 344.)

'ఒక్కఁడుగానిలేఁడు' అనగా ఒక్కడేగాని యెక్కువమంది లేరని యర్థము. అట్లే ప్రకృతమునను 'రూకంత గానిలేదు' అంటే రూకంత కొంచెముగానున్నది గాని అధికముగాలేదని యర్థము.

మరా.— పూ. టీ, వ్రాతప్రతిలో 'రూకకంటే అధికములేదని అర్థము; బంగారు రూకలేనని భావము' అని సరిగాచేయున్నది.

* 'వీరమైలారు... భటులు, గొండ్లియాడుచును న్నారు - గొరగపడుచు, నాడుచున్నది ...మర్థాభినయము.' అని మూ. ని. పా.; (చూ. 'గొరగ.')

* గీ. ఇంద్రనందనుఁ గాంచి మోహించి వచ్చు
నూర్వశి తెఱంగు దోఁప న య్యుర్వసితప
యోదకచ పాకశాసని యొఱపు నెరపు
నక్కుమారునిఁ గని చేర నరుగుదేర. ౪౮

టీక.—ఉరు - అసిత పయోదకచ = గొప్ప నల్లనిమేఘమువంటి తలకట్టు (= తలవెండ్రుకలు) కలదియైన - ఆచిత్రాంగి, † పాకశాసని = జయంతునియొక్క, ఒఱపు నెరపు = సౌందర్యమును ప్రకటించు చున్న = తత్తుల్యుడైన ('జయంతః పాకశాసనిః'—అమ.) ఆ-కుమారునిఁ కని = ఆయువ్వనునిచూచి,— ఇంద్రనందనుఁ = అర్జునుని, కాంచి, మోహించివచ్చు. ఊర్వశి - తెఱంగులోఁపఁ = ఊర్వశియొక్క విధముకనుపట్టగా, చేరఁ అరుగుదేరఁ = సమీపమునకురాగా.

పాకశాసని - పదముచేత సారంగధరునియందు - అర్జునత్వమును, 'ఉర్వసి (త)' పదముచేత, చిత్రాంగియందు - ఊర్వశీత్వమును, ధ్వనితములు.

---

* ఈపద్యము, పూ. టీ. కాగితపువ్రాతప్రతిలో ఆ. వె. అని యున్నది. శాస్త్రిగారు 'వె.' తొలగించి 'ఆ' యని ముద్రించినారు. అంతేగాని, ఇది తే. గీ. యన్న సంగతి గమనింపలేదు. (చూ- ౧-౫౨; ౨-౨౮.)

† పూ. టీ.—పాకశాసని ఒఱపుఁ నెరపు = అర్జునునియొక్క సౌందర్యము ను వ్యాపింపఁజేయుచున్న'.—

'పాకశాసని'-శబ్దము జయంతునియందురూఢము. అంతేగాక సౌందర్యమున చెప్పదగినవాడు 'జయంతుడు' గాని, అర్జునుడుకాడు. అర్జునుడు వీరుడు; జయంతుడు అందగాడు. ఇందులకు గ్రంథజాలమంతయు ప్రమాణమే. ఒకటిరెండుదాహరణములు.

(a) మ. 'అనతారాతి వసుంధరారమణ సప్తాంగాపహారక్రియా
ఘనసంరంభ విజృంభమాణ పటుదోః ఖర్జూద్వితీయార్జునుం
డు...మామిడన్నసుతుఁడు.' (శృం. నై. 1–27.)

గీ. 'వేయునేటికి' నల పాండవేయుసాటి
వీరుఁడిలలేఁడు; ప్రతి రఘువీరుఁడొకఁడె' (విజ. 1–94.)

(b) ఎ: గీ. 'ఆజయంతుఁ, డాపులస్త్యజుమనుమఁడీ యధిపుతోడ
సాటియగుదురె... భావసమ్మోహ నాతి సౌభాగ్యరేఖ.'
(శృం. నై: 6-75)

ఊర్వశి తనకు కొడుకువరుసవాఁడగు అర్జునుని వరించి తిరస్కృతయైనట్లే చిత్రాంగియు తనకు కొడుకువరుసవాఁడైన సారంగధరుని వరించి తిరస్కృతయగు ననియు ఊర్వశి అర్జునునికి అపకారము కావించినట్లే చిత్రాంగియు సారంగధరుని కపకారము కావించుననియు ఉపమాన సారస్యముచేత వ్యంగ్యము.

గీ. అపుడు మంజీరకలకలం బాలకించి
వలదు వల దన్న గతి దోఁపఁ బలికి పెనఁగు
నంచగమిఁ గాళ్ళఁ ద్రోచి యేతెంచెఁ; శకున
మడ్డగించినపని సేయ నగునె యెందు? ౪౯

టీక.—మంజీర కలకలంబు = కాలియందెల శబ్దమును, ఆలకించి, వలదు వలదన్నగతితోఁపఁగ = పోవద్దు - పోవద్దు అనుచున్నట్లుతోఁచునట్లు, పలికి = శబ్దించి, పెనఁగు అంచగమిఁగ = కాళ్లకు చుట్టుకొనుచున్న హంసల గుంపును, కాళ్లఁగ త్రోచి = కాళ్ళతో నెట్టివేసి, ఏతెంచెఁగ = చిత్రాంగి సారంగధరుని కడకు వచ్చెను.—శకునము అడ్డగించినపని = అపశకునమైనపని (పక్షి యడ్డగించినపని - యని చమత్కారము) చేయనగునె = చేయకూడదు. [శకునము = శుభాశుభసూచన; పక్షి. 'శకునం మంగళాంస నిమిత్తే శకునఃఖగే.' వా. ర.]

మంజీర కలకలమును హంసపలుకులతో పోల్చుట కవులకు పరిపాటి.—'బిల బిలవిలాసినీ వాచాలతులాకోటి కలకలాహూయమాన మానస మదాలస మరాళం బగు రజతశైలంబు.' (మను. 1-80)

క. తమఁ గన్నవారి [1]నామట
గను మన్నది పేటపడఁగఁ గడువేడుకతోఁ

ఉ. 'ఎక్కడివాఁడొ యక్షతనయేందు జయంత వసంత కంతులం
జక్కఁదనంబునం గెలువఁజాలినవాఁడు.' (మను. 2-55)

(అర్జునునివర్ణనము)

చ. 'అతనినుతింప శక్యమె జయంతునితమ్ముఁడు సోయగంబునన్.'

(విజ. 1-93)

[1] క. పా.—'ఆమడ' (అమట - పూ. ము. తంజ ప్రతులు.)

బినతల్లికి నమునుగ వే
చని యపు డింపెనయ వినయసంభ్రమపరుఁడై. ౧౦†

టీక.—తను...మన్నది = తన్ను గన్నతలిదండ్రులను ఆమడదూరమున నున్నను పోయి చూడవలసినదన్న లోకవాక్యము, తేటపడఁగన్ = తార్కాణ కాగా, వినయసంభ్రమపరుఁడై = నమ్రతవలని వేగిరపాటుకలవాఁడై.

ఆ. వె. రాజు లేని* వేళ రాఁ జెల్ల దిందు నా
వలనఁ దప్పు గలమి లలన ♦సైఁచి
మనుచు మనుచు వేఁడుకొనురీతి మ్రొక్కెసా
రంగధరున కనుఁ గురంగనయన. ౧౧

టీక.—సైఁచి = సహించి, మనుచుము- అనుచున్ = మన్నింపుమనుచు.

క. వసుధేశుఁడు నీవును నో
క్క‡సమంబు మదిం దలంపఁగా నాకు సహో
యసమాంబకుండ వయ్యున్
బొసఁగునె తోడఁబడఁ ¶ప్రణామములు ఘటియింపన్. ౧౨

టీక.—అసమాంబకుండవయ్యున్ = వేఱుతల్లి కలవాఁడవైనను (సవతిబిడ్డవై నను - అన్నమాట.) అసమ + అంబకుఁడు = బేసిసంఖ్యబాణములుకలవాఁడు = మన్మథుఁడు; సౌందర్యమున కేవలము మన్మథుఁడవే అయ్యుండియును (అని - అర్థాం)

---

† ఒక తాళపత్రప్రతిలో ౧౦ కి తర్వాత, ఈక్రింది పద్యమున్నది.

ఉ. మ్రొక్కిన నక్కునంబొదివి, ముద్దులమోమున మోముఁజేర్చి, లేఁ
జెక్కిలినొక్కి, చొక్కవలచేడియఁగాంచి కుమారుఁడంచి, యిం
పెక్కఁగ గారవించి కనికరిక్కుడుమాపిన తల్లి తల్లికిం
దక్కువగాదటంచు, నది తక్కువగల్ గనఁడయ్యె నయ్యెడన్.

* పాఠాం.‘—లేని వెనక.’

♦ ఠా. పా.—‘సైఁపు.’

‡ ఠా. పా.—‘సమంబని మదిఁ’ ¶ ప్రణామముల.’

ఇట్లు, ‡తొడిఁబడక = తొట్రుపడుటయు, ప్రణామములుఘటియింపక = నమస్కారములుచేయుటయు పొసఁగునె = తగునా?

*సారంగధరుడా, నాకు రాజుగారియెడ నెట్టిగౌరవమో నీయెడను అట్టి గౌరవమే. నీవు సవతిబిడ్డవైన నేమి? నన్నుజూచి తొట్రుపడుటయెందుకు? నమస్కరించుటయెందుకు? (అని యర్థము); ఓయీ, రాజువలెనే నీవును నాకు మనోహరుడవు. మన్మథునింబోలిన అందగాడవైయుండియును జంకెదవేల? నాతో గలిసి సుఖింపక ఊరకవట్టి నమస్కారములు చేసెదవెందుకు? (అని యర్థాం)

గీ. అని సుశీలయుబలె నాగయాళిజంత
చేయి చూపి ♦ ముంగలిగ *విచ్చేయు మనుచు
నయ్యనఘుఁ దోడుకొని యేఁగె నతివినయము
ధూర్తలక్షణ మని మదిఁ దోఁప నపుడు. ౫౩

టీక.—ఆగయాళిజంత = లోకమునకు వెరువని ఆధూర్తురాలు, సుశీలయుబలెక = ఉత్తమురాలివలె, ముంగలిగ *విచ్చేయుమనుచుక = ముందు నడువుమని చేయిచూపి, అయ్యనఘుక = పవిత్ర హృదయుడైన ఆ సారంగధరుని, తోడుకొని = కూడా తీసికొని, అతివినయము = మితిమీరిన విధేయత, ధూర్తలక్షణ

---

‡ పూ. టీ.—'తొడిఁబడక = తొట్రుపాటుతో' (ఇది సరికాదు)

* ఈవిషయము శం. సారంగ. లో ఇట్లున్నది.—

'రాజంతవాఁడవు రాజకుమార, నేఁ జెల్లమ్రొక్కుదు నిన్నేమనందు?
స్త్రీలకు మ్రొక్కంగఁ జెల్లునటయ్య, బాలుఁడా నీబుద్ధి బంగారుగాను.'
(పుట. 22)

♦ శా. పా.—'చూపి ముందఱగ' ('చూపుచుముందు' పూ. ము.) 'చూపి ముంగలిగ' అని, తంజ. పా. 'ముంగలిగ' అనునదే సాధుపాఠము. 'ముంగలి = ముందునడచువాఁడు' (శ. ర.)

ఉ. 'మాదమునం దనూభవుని ముంగలిగా నడపించి' (నిర్వ. రా. 6-146.)

వ. 'సేనాపతియగు నా ద్రుపదనందనుండు ముంగలియై నడపించుచుండ.'
(భా. భీష్మ. 1-118.)

* పూ. టీ.—'విచ్చేయుము = విజయంచేయుము - రమ్ము.'

మని, మదిఁ దోఁపఁ = (సారంగధరుని) మనసుకు స్ఫురింపగా, ఏఁగెను.— 'అతివినయం ధూర్తలక్షణమ్' అని సుభాషితము.

క. గంబూర గులికి †యనురా
గంబూర, మనంబు చల్లఁగాఁ, బన్నీటన్
బింబోష్ఠి యతనిపాదా
బ్జంబులు గడిఁగించెఁ గూర్మిసకియలచేతన్. ౫౭

టీక.—బింబోష్ఠి = దొండపండువంటి యధరముకలదైన - చిత్రాంగి, అనురాగంబు + ఊరన్ = ప్రేమ యుప్పతిల్లగా, మనంబుచల్లఁగాన్ = (తన) మనసు చల్లబడగా, గంబూర = కర్పూరమును, కులికి = (పన్నీటిలో) వేసి, ('గంబూర కప్పురమన వెలయుఁ జందిరంబు'. ఆ. సం.) పన్నీటన్ = ఆపన్నీటిలో, అతని, పాదాబ్జంబులు = కమలములవంటి పాదములను - కూర్మి = తనకు ప్రియురాండ్రైన - సకియలచేతన్ - (తనకు మారుగా - అని భా) కడిగించెను.

ఇక్కడ 'ముంగలిగ విచ్చేయుము' అనగా 'ముందునడువుము' అని ప్రకరణోచితమైన యర్థము. 'ముందురమ్మనుట యనుచితము. 'విచ్చేయు = వచ్చు; పోవు.' (శ. ర.) "సీ, వెచ్చోటికివిచ్చేయక, మచ్చికతో నుండుమయ్య మానగరమునన్.' (భా. గ. 1-253)

కావున 'విచ్చేయుము = రమ్ము' అనుట తప్పు. ఇట్లే శాస్త్రిగారు శృం. నై. (3-11) లో గూడా ఏగుదెంచుచోన్' అనుక్రియకు 'వచ్చునప్పుడు' అని చెప్పవలసినదానికి 'పోవుసమయమందు' అని యనుచితార్థముచెప్పినారు.

† శా. పా.—'అనురాగం బూరమనంబు, చల్లఁగా...' ('మనంబు అనురాగంబు ఊరన్ = మనస్సులో ప్రేమ ఉప్పతిల్లుచుండఁగా'అని పూ. టీ.)

'ప్రేమ ఉప్పతిల్లుచుండఁగా మనస్సులో చల్లఁగా పాదములుకడిగించెను' అను రచన 'సీతనుజంపి రావణుని జెచ్చెరఁ దెచ్చెను దానయోధ్యకున్' అనుటవంటిది. 'ఊరఁగాన్'— అను క్రియ కనంతరమున్న 'మనంబు' అను ప్రథమాంతపదమునకు 'మనంబులో' అని సప్తమ్యర్థకమస్తి చెప్పుటయు, దానిని క్రియకుముందున్న 'అనురాగము' ముందరికి లాగుకొనిపోవుటయు అక్రమము. సంప్రదాయవిరుద్ధముగూడాను. ఇట్టి ద్రావిడ ప్రాణాయామాన్వయపురచనలు ప్రాచీన కృతులలోనే కాదు నేటి సరసకవుల కావ్యములందును కనబడవు. క. "ప్రణమిల్లఁగ నాకు వీరు వచ్చినవారల్." ఇత్యాది కూర్పులు శ్రీ శాస్త్రిగారి గ్రంథములలోమాత్రము కనబడుచున్నవి. (చూ. మాళ. 4-17.)

చ. జనవరసూనుఁ డందులకుఁ జాలఁ బ్రియంబు దొలంక నన్నిలం
తను గని నీ కుమారుఁడఁ గదా యిటు తక్కిన వారికిన్ బలెన్
జననిరొ నాకు నింత యుపచారము సేయఁగ నేటి కమ్మ నేఁ?
డనవుడు నాకు మారుఁడవె యౌటను జేయుదు నంచు నేర్పునన్.

టీక.—నీ కుమారుఁడనుగదా, తక్కినవారికిన్ బలెన్ = ఇతరులకువలె, ఇంతయుపచారము చేయఁగ నేటికమ్మ, అనవుడున్ = అనగా, నాకుమారుఁడవే= నాపుత్త్రుఁడవే. (నాకు, మారుఁడవె = మన్మథుఁడవే' అని యర్థాం.) ఔటను = కాబట్టియే, చేయుదును = ఇంత యుపచారము చేయుచున్నాను. అని, నేర్పునన్ = అర్థచమత్కార మేర్పడునట్లు; నేర్పుతో - అంచున్ = అనుచూ - (అవతలికి అన్వయము)

క. ఏర్చినబలుమానికములు
నేర్చినయొక జాళువాపసిఁడిగద్దియపైఁ
గూర్చుండఁబెట్టి వినయము
గూర్చి నృపాలసుతుఁ గూర్చి కూర్మి పొసంగన్. ౫౬

టీక.— ఏర్చిన = మంచివిగా ఏరితీసిన; జాళువాపసిఁడి గద్దియపైన్ = మేలిమి బంగారపు పీఠముమీఁద.

గీ. తలిరుఁగెమ్మోవిఁ జిఱునవ్వు మొలకలెత్త,
నలరు కమ్మనివాసనల్ గులకరింపఁ,
గెలనఁ దియ్యని తేనెలు చిలుకుచుండఁ,
గలికిలతకూన యాకొమ్మ పలికె నపుడు. ౫౭

టీక.—తలిరు కెమ్మోవిన్ = ‡ చిగురుటాకువంటి యెఱ్ఱని యాధరమునందు, చిఱునవ్వు, మొలకలెత్తన్ = అంకురింపగా, అలరు = ఒప్పునట్టి, కమ్మనివాసనల్ (అలరు కమ్మనివాసనల్ = పూలతావులవంటి కమ్మని వాసనలు అనియును.) గులక

‡ పూ. టీ.—చిగురుటాకులవంటి, కెమ్మోవిన్'

'కెమ్మోవి' ఒక్కటియే గావున దాని కుపమానమైన 'చిగురుటాకు' న్ను ఒక్కటియే కావలెను. కావున 'చిగురుటాకులవంటి' అని బహువచనముగా చెప్పుట తప్పు.

రింపఁగ = గుబాళింపఁగా, ¹కలికిలతకూన = ఒయ్యారపు కన్నెపడుచైన, ఆకొమ్మ = ఆయింతి - చిత్రాంగి. (కలికి - లతకూన = సొగసైన లేఁదీగ; కొమ్మ = చెట్టుకొమ్మ - అని అర్థాంతరం.) కెలనఁ = ప్రక్కన (నిలుచుండి) తియ్యని తేనెలు - చిలుకుచుండఁ = చిందుచుండఁగా, పలికెఁ [తేనెవలె తియ్యనైన పలుకులతో నిట్లనెను అని భా.] అయింతి, లతతీఁగయు- కొమ్మయు కావుననే అందు, తలిరు, అలరు, తియ్యని తేనెలు, కలవని చమత్కారము.]

ఉ. నీసుగుణత్వమున్ జెలువు నేర్పును నెచ్చెలులెల్లఁ జెప్పఁగా
వీసరవోనిమోహమున నీనులపించుగ విందు నవ్య రే
ఖాసుమకాండ నేఁడు పొడగంటిని; గన్నులపండువయ్యె; నేఁ
జేసినభాగ్య మెవ్వరును జేయరు రామ! ఫలించెఁ గోరికల్. ౫౮

టీక.—వీసరవోని మోహమునఁ = వదలిపడని వలపుతో, విందుఁ = వినుచుందును; నవ్యరేఖా సుమకాండ = నూతన సౌందర్యముతో నొప్పు పుష్పబాణుడా; కోరికల్ ఫలించెఁ. (ఫలించెనని భూతార్థముగా చెప్పుట నీవునాకు దక్కితివని ప్రౌఢముగా సూచించుట.)

---

¹ ప్రా. టీ.—కలికి = విలాసవతియైన, లతకూన = లేఁదీఁగవంటిదైన, ఆకొమ్మ = శాఖారూపయైన యాచిత్రాంగి.'

'లతకూన' యనుపదమునకు లేబ్రాయపు స్త్రీ అని రూఢ్యర్థము. శ. ర. కర్త 'లతకూన = లేఁతతీఁగవంటి ఆఁడుది' అన్నందున, ప్రా. టీ. కర్తలను 'లేఁదీగవంటిదైన' అన్నారు. పొరపాటు. శ. ర. కర్త వ్రాసినది వ్యుత్పత్తి. 'లతకూన' స్త్రీకి పర్యాయపదము కావున 'లతకూన = ఆఁడుది' అనుట యుచితము. చూడండి.—

"లతకూన - A spring, poetical phrase for a girl బాలిక"
(బ్రౌను.)

సీ. "అన్నులతకూన యొయ్యారి యతివ వెలఁది." (సాంబ. నాన - 30)

సీ. "కనుఁగొంటి లతకూనసని డాయుఁగా నన్న
నభినవశరలతా వాప్తిఁ దెలుపు" (కళా. 3-82.)

'లతకూనయనఁగాఁ గన్నెపడుచును - లేఁత తీఁగయును' అని వ్యాఖ్య.

కావున 'లతకూన - ఆకొమ్మ = లేఁదీఁగవంటిదైన కొమ్మ' అనుట రుచిరము కాదు.' మరియు, 'కొమ్మ = శాఖారూపయైన యాచిత్రాంగి' అనుటయును సరి కాదు. చిత్రాంగి, కొమ్మ (= స్త్రీ) యేగాని 'శాఖారూప' కానేకాదు.

ఉ. చందురునిన్ జయంతుని వసంతునిఁ గంతుని నాదిగా జనుల్
కొందఱు మోహనాంగు లనుకో విని పోవుటెగాక చూడ లే
దెందును వారిరూప [1]మదియెట్టిదియో యిదె నిన్నుఁగంటి నా
నందము గాఁగ [2]నేఁడు సుదినంబగు [3]నాసదనంబు రంజిలెన్. ౧౯

టీక.—జనుల్ కొందఱు, జయంతుని...ఆదిగాన్ = జయంతుడు, వసంతుడు, మన్మథుడు మొదలగువారిని, మోహనాంగులు - అనుకోన్ = అందగాండ్లని యనుకొనుచుండగా, వినిపోవుటె కాక = ఊరకవినుటయే గాని, వారిరూప మది యెట్టిదియో, ఎందునుచూడలేదు. ఇదే= ఇదిగో, ఆనందము కాఁగన్, నిన్నుఁగంటిన్ = నిన్నుచూచితిని. (వారు సుందరులగుదురో కారో గాని నీవుమాత్రము నా కానందము గలిగించిన సుందరుడవు. అని, భా.) నేఁడు, సుదినంబగున్ = చాలా మంచిదినము. నాసదనంబు రంజిలెన్ = (నీవువచ్చుటచేత) నా భవనము శోభావంతమైనది.

---

1 శా. పా.—'మది యెట్టిదమో' (ఇది పూ. ము. పా.)

పూ. ము. ను చూచి శాస్త్రిగారును, వారినిచూచి వావిళ్లవారును 'ఎట్టిదయో' అన్నారు. కాని అది 'అయో' యని సంతాపించుసమయము కాదు. 'ఎట్టిదియో' అని సరియైనపాఠము; తంజ. ప్రతులలోనున్నది. ఊహించియైనను సవరింపదగిన యల్ప విషయము.

2 శా. పా.—'నేఁడు సుదినంబుగ.' (ఇదియును, పూ. ము పాఠమే) అర్థమేమో' పూ. టీ. తెనేలేదు. 'సుదినంబగు' అని నేను సవరించినాను.

3 శా. పా.—'నావదనంబు.' (వదనంబు = ముఖము, రంజిలెన్ = ప్రసన్నమాయెను.' అని, పూ. టీ.)

పూజ్యులును, ప్రియులును, ఇంటికివచ్చినపుడు 'మీ రాకచే మాగృహము పావనమైనది; మాయిల్లు నూతన శోభనుకాంచినది, అని యనుట లోకమునగలదు గాని 'మీ రాకచే నాముఖము రంజిలిన' దనుట యెందునులేదు. 'నా సదనంబు రంజిలెన్' అనియే, పూ. ము. పా. ఆపాఠమే తంజ. ప్రతులు మూడింటిలోనున్నది. కవుల ప్రయోగము లొకటిరెండు.—

గీ. 'అస్మద్గృహంబు, పావనముచేసి చనుమన్న బ్రాహ్మణుండు.'

(మను - 2-51)

ఉ. తొల్లి మనంబులోఁ గలుగు తుందుడుకెల్లను బాసెఁ, గామినీ
హల్లకబాణ యెంతపని కైన నిధానము నీవు గల్గ ♦ నేఁ
డల్లవిభుఁడు రాఁ డని మహాపరితాపము నొంది యేల చిం
తిల్లఁగ? వెన్నఁ బెట్టుకొని నేతికి నేటికి నంగలార్పఁగన్? ౬౦

టీక.—తుందుడుకు = సంతాపము, కామినీహల్లకబాణ = వలపుకత్తెలపాలిటి మన్మథుఁడా, (హల్లక = ఎఱ్ఱకలువలు, బాణ = బాణములుగాఁగలవాఁడు.) నిధానము = నిక్షేపము - వలె, నీవుగల్గన్ = నీవుండఁగా, నేఁడు, అల్లవిభుండు = ఆరాజు - రాఁడని; అంగలార్పఁగన్ - ఏటికిన్ = పరితపింపవలసిన పనియేమి?

'ఇంట్లో వెన్నపెట్టుకొని నేతికి వెదకినట్లు' అని లోకోక్తి. సారంగధరుఁడు వెన్నవలెనే కరగింపవలసిన దశలో నున్నాఁడనియు, కరగించినచో వినియోగపడు ననియు సారస్యము.

క. ననుఁ జూడ రాఁ డ దేమో
యని నిను * దూఱుకొనుచుందు ననయము; నాపై
నెనరు గలందుకు గుఱు తిదె
కనిపించెను మనము వేడుకలు గనఁ గల్గెన్. ౬౧

టీక.—నినున్, దూఱుకొనుచుందును = నిందించుచుండెడిదానను.—'దూఱుకొను.' ఇందు స్వార్థముననే 'కొను' అనుప్రయుక్తము. ఒక్కప్రయోగము.

క. 'ఎద్దొక్కకడఁ దీసిన
గ్రద్దతియెనుఁబోతు నొక్కకడకీడ్చుటయున్
బెద్దమునికోలచేఁ జే
కొద్దిన్ వడియడర బాఁదుకొనుచున్ దున్నెన్.' (శైవ. ౪. ఆ.)
'బాఁదుకొనుచున్ = బాఁదుచు' (శ. ర.)

గీ. 'వైష్ణవోత్తమ మీపాద పద్మరజము
వలన మాయిల్లు పావనత్వంబునందె.' (శ్రవణా. 2-3)

♦ శా. పా.—'నేనల్ల.'

* శా. పా.—'దూరికొనుచు' (నిను 'జూచుకొనుచు' పూ. ము.)
నిందార్థకమయిన 'దూఱు' లోనిది శకటరేఫముగాని లఘురేఫము కాదు.

ఉ. నా యపరంజిమేడ యొకనాఁడును జూడవుగా, యగోచరం
బా యురుమంజిముత్తియపుటన్నువసోరణగండ్లయంద, మా
చాయల కెంపుటోవరుల చందము, నా చలువల్దోలంకు రే
రాయల రా యరంగులసరాగము, నామణికుడ్యభాగముల్. ౬౨

టీక.— నా, అపరంజిమేడ = బంగారుమేడ, చూడవుగా = చూడలేదుగదా, * అగోచరంబు = అది 'యిట్టిది' యని యూహచేయరానిది. (అవశ్యము చూడదగిన దని భా.) ఆ ⁋ ఉరు...యందము = హురుమంజిదేశపు ముత్తెముల జాలరులు కూర్చిన ‡ సొగసైన గవాక్షములసొంపు, ఆ చాయల...చందము = ప్రకాశవంత

(చూ. 30 క్రింద) 'దూతికొను' అనుటకంటెను 'దూఱుకొను' అనుట వ్యవహారమునకు దగ్గర.

* పూ. టీ.—'అగోచరంబు = చూడఁదరముగానివి.'

'అగోచరంబు' అను, ఏకవచనమునకు 'చూడఁదరముగానివి' అని బహువచనార్థము చెప్పుట తప్పు. కవి 'సోరణగండ్లయందము, ఓవరుల చందము, అరుగుల సరాగము, గోడలయొక్క-భాగములు- అగోచరము'అని భిన్నవచనతాదోషమునకాస్పదముగా రచనకావించెనని పూ. టీ. కర్తలనుకొనుట భ్రాంతి. 'నా యపరంజిమేడ, అగోచరము = అవశ్యము చూడదగినది. ఆ గవాక్షములయందము, ఓవరుల చందము మొదలగునవియుఁ, అందలి వినోదమార్గములు- విశేషములు...చూచి, అందు కొంతసేపు విశ్రమించిపొమ్ము'అని అవతలిపద్యముతో కలిసి సరియైన యన్వయము. ఆపాటి గమనింపక పూ. టీ. వారు అక్రమాన్వయమున కుపక్రమించి 'అగోచరము'నకు లేనియర్థమును కల్పించినారు.

⁋ పూ. టీ.—'ఉరుమంజి = పసుపునీరుగలిగినట్టి.'

'ఉరుమంజి' హురుమంజికి రూపాం.— అది యొక దేశముపేరుగాని విశేషణముకాదు. శ. ర. కర్త 'ఉరుమంజి = దేశ విశేష' మని చెప్పి అందుకీపద్యమునే చూపించినాడు. మరియొక ప్రయోగము —

సీ. 'సింహళంబున గంధసింధురంబులుదెచ్చి
హురుమంజి బలుతేజి హరులుతెచ్చి, (హర. పీఠిక - 25)

పూ. టీ. కర్తలకు 'హురుమంజి' తత్త్వముతెలియదు. (చూ. ౨౯ పుట.)

‡ పూ. టీ.—'అన్నువ = సూక్ష్మమైన - సోరణగండ్ల = గవాక్షముల యొక్క.'

ములయిన కెంపులు చెక్కిన, ఓవరుల = పైమేడల - అందము, ఆ చలువల్... సరాగము.—చలువల్ తొలంకు = చల్లదనమునీనుచుండు, కెరాయుల రా = చంద్రకాంతమణుల (తో కట్టబడిన), అరంగుల సరాగము = అరుగుల చక్కదనము, ఆ మణి...మల్ = ఆరత్నాలగోడలు, (అవతలి పద్యముతో అన్వయము.)

ఉ. అందు వినోదమార్గములు, నందు విశేషము, లందు హర్మ్య, లిం
పొందఁగఁ జూచి, మానికపు టోవరిలో సొగసు ల్నటింపఁగా
గందము వక్కలాకులును గైకొని, వేడ్క నొకింతసేపు సీ
వంపుల విశ్రమించి, చనుమా చనుమానముతోడ నావుడున్. ౬౩

టీక.—అందు = అందలి, వినోదమార్గములు = వేడుకగా పొద్దుపుచ్చుటకు చేసిన యేర్పాటులు, విశేషములు = క్రొత్త క్రొత్త రచనలు (=నిర్మాణములు) హర్మ్యాలు = సోయగపు పనులు, ఇంపొందఁగ = ఆనందముకలుగగా, చూచి, మానికపు టోవరిలోఁ = మాణిక్యములతో కట్టిన గదిలో.—ఒకింత సేపు, చనుమానముతోడఁ = చనవుతో (అనగా మనసుకలిసి) విశ్రమించి, చనుమా, నావుడుఁ = అనగా,

'చనుమానము'- నిఘంటువులలో లేదు; వ్యవహారముననున్నది.

చ. వెడనగ వంకురింపఁ బృథివీవరసూనుఁడు వల్కె నప్పు డ
ప్పడఁతుకతోడ 'నా కిపుడు ప్రాణపదం బగుపావురంబు పైఁ
గడుఁ బొడవేఁగి యింటిఁ బొడఁగానక యిచ్చట వ్రాలె; దానివెం
బడిఁ బడి రాజు లేనియెడ మాపినతల్లివి నీవు గావునన్. ౬౪

చిత్రాంగి మేడకు పెట్టిన కిటికీలు 'సూక్ష్మమైన' వని పూ. టీ. వారు వింత విషయమును చెప్పినారు. గవాక్షములకు విశేషణముగనప్పుడు- 'అన్నువ'కు మనోహరమైన, సొగసైన, అని యర్థము చెప్పుట యుచితముగాని 'సూక్ష్మమైన' అని చెప్పుట యుచితము కాదు. శ. ర. లో 'అన్నువ= అల్పము' అని యున్నది. అందువల్ల పూ. టీ. కర్తలును 'అన్నువ= సూక్ష్మమైన' అన్నారు. కాని అది ప్రకరణోచితమైనయర్థము కాదు. చిత్రాంగి మేడవంటి పెద్దపెద్దమేడలకు సూక్ష్మమైన కిటికీలు పెట్టుట గాని - అట్టివానినొక గొప్పగా చూడరమ్మనుట గాని సంభవము కాదు. కావుననే సూ. ని. 'అన్నువ = మనోహరమైన, సొరణగండ్లు' అని యర్థము చెప్పినది. (చూ. 'అన్నువ.')

టీ.— * వెసనగవు = అవంగీకారమును - నిరాదరమును సూచించు చింతనవ్వు. కాకు, ప్రాణపదము = ప్రాణస్థానము (ప్రాణసమానమని భా.) అగు పావురంబు, పైఁకి = పైకి,

చ.[1] రవియణు రశ్మికిన్ జొరఁగరాని భయానక మైన నీ మణీ
భవనము వచ్చి సొచ్చి పదపంకజములు గని మ్రొక్కఁగంటి; నీ
దవు కరుణావిశేషమున నన్నియు నున్నవి; యేటికమ్మ? పా
రువమునొసంగు పోమెద సరోరుహలోచన యన్న నవ్వుచున్. ౬౫

టీక.—రవియణు రశ్మికిన్ = సూర్యుని సన్నని కిరణమునకైనను, చొరఁగ రాని = ప్రవేశింపవీలుగానిదియు, భయానకము = భయంకరమును - ఐన, నీమణీ

---

* పూ. టీ.— 'వెసనగవు = చిఱునవ్వు.'

పినతల్లి వావిమాలి వలపుమాటలాడఁగా, అందు కేరగించుకొను సారంగధరుడు 'చిఱునవ్వు' నవ్వునా? ఇది స్వభావ విరుద్ధమయినవ్రాత. ఈపద్యమునకు మూల మిట్లున్నది.

"మేడలోపలికి, వచ్చి యొకించుక వడి విశ్రమించ
విచ్చేయుఁ మనినఁదా ‡వింత నవ్వొలయ, నచ్చారులోచన కతఁడునిట్లనియె."
(నవనాథ. పుట. 44.)

[1] శా. పా.—'రవి శశి రశ్మికిన్' (సూర్యునియొక్కయు - చంద్రుని యొక్కయు కిరణమునకు' అని పూ. టీ.)

సూర్యచంద్రుల కిద్దరికిని, ఉమ్మడిగా - ఒక్క కిరణమునే చెప్పుట యొప్పు కాదు. ఎవరికిరణము వారిదేగనుక 'కిరణములకును' అని యనవలసియుండును; కాని పద్యమున 'రశ్మి' ఒక్కటియేయున్నది. కాబట్టి శా. పా. తప్పు. అర్థమునుతప్పె. 'రవిఘనరశ్మికిన్' అని పూ. ము. పా; 'రవియణురశ్మికిన్ (యున్)' అని తంజ. పా. మూలగ్రంథమున నిట్లున్నది.—

"రవి రశ్మికిని జొరరాని నీవున్న, భవనాంగణమునకు భయమింతలేక
చనుదెంచి నీపాద జలజంబు లెలమిఁ, గని మ్రొక్కఁగంటి."
(నవనాథ - పుట. 45.)

---

‡ 'వింతనవ్వొలయు' అని ముద్రితప్రతి. (?)

భవనము = నీ రత్నాలమేడకు, (షష్ఠ్యర్థమున ప్రథమ.) వచ్చి; * సరోరుహాలోచన- (స్త్రీమాత్ర సంబోధనము.)

క. పోయెద నా కిపుడే మని
యాయన చెయివట్టి వట్టియాసల నపు డా
గాయకపుజంత చెంతం
†బాయక తోడుకొని మేడపయికిం జనియెన్. ౬౬

---

* పూ. టీ.—'సరోరుహాలోచన = పద్మములవంటి నేత్రములుకలదానా.'

తల్లిని సంబోధించుటలో, అందును ఆమెకు నీతిని బోధించుపట్టున, వాడిన 'సరోరుహాలోచన' యను పదమునకు అవయవార్థము చెప్పుట యనుచితము. అట్టి తావులలో - అట్టి సంబోధనలకు అవయవార్థము చెప్పుట కవి హృదయము కాదు. ఈ సందర్భమునుగూర్చి శ్రీ తిరుపతి వేంకటకవులు వ్రాసిన యీ క్రింది పంక్తులు పఠింపదగినవి.

(భారతవిశేషములు 18. అవివక్ష)

"వ॥...గరు డుండు తల్లికిట్లనియె.
ఉ॥...పనుల్ సేయఁగ నేమి కారణము చెప్పుమ నాకుఁ బయోరుహాననా."
భా. ఆది-2.

ఈ సంబోధమున కిట నవయవార్థమును వివక్షింపవలసినదని కవి హృదయము కాదు. స్త్రీత్వమాత్ర బోధకమనియు సందునను బ్రికరణముంబట్టి 'అమ్మా' అను నర్థమాత్రమే వచ్చుననియు నెఱుఁగఁదగును. సంస్కృత మహాకవుల కవిత్వములో నిట్టివెన్నో కలవు. అంతమాత్రమున వారి కజ్ఞతకల్పించి యౌచిత్యభంగ మయ్యెనని యనుట సాహసము; వాస్తవదూరము.— దీనింబట్టి, ఆరణ్య. 7 ఆ. లోని 'తనులతాంగి' ఇత్యాది సంబోధనములుగూడ సమర్థించుకొనఁదగు. ఆ విశేషములు యముడు సావిత్రింగూర్చి పల్కినవి. ఆమె యపుడు మహాపదలోనున్నయది. సైగా అఖండ పతివ్రత. యముఁడో ధర్మస్వరూపుఁడు. ఇట్టిండట్టి దుస్థితిలోనున్న సాధ్వి నట్లు సంబోధించునని యెట్టిన్న గారనుకొందురా! వారి తాత్పర్యమేమి? అవయవార్థమునకు వివక్షచేయక స్త్రీ మాత్రబోధకముగా నర్థము చెప్పికోవలసినది యనియే. ఇట్లే కవులయాచారమని యెఱుఁగఁదగును."

(షష్టిపూర్తి సంచిక. 7 సంపుటము.)

† శా. పా.—'బాయకఁ దోడుకొని.' ('బాయక తోడుకొని' అని పూ.ము. పా.)

టీక.— వట్టియాసలన్ = అడియాసలతో, గాయకపుజంత = టక్కరి ధూర్తురాలు. చెంతంబాయక = ఎడబాయక.

వ. అయ్యెడ. ౬౨

ఉ. 'పాయని మోహతాపమున భామిని యుండఁగ నాదుమీఁద నేఁ
డీయెడ హాని వచ్చు నని యెంచక [1] యూరక పిట్ట రేఁపుచే
నీయన † కన్నుగాన కిపు డిచ్చుట వచ్చునె! యమ్మచెల్లి! యే
మో యిది కారణం' బనుచు నూహలుసేయుచుఁ బ్రోడ చేడియల్ ౬౩

టీక. పాయని మోహతాపమునన్ = ఎడతెగని వలపువేదనతో, భామిని =

వ్యా. క్త్వార్థకమయిన 'పాయక' కళగాని ద్రుతప్రకృతికము కాదు. కావున 'ఁదోడుకొని' అనుట తప్పు; 'తోడుకొని' అనుటయే ఒప్పు. శాస్త్రిగారు ఒప్పును తప్పుగా సవరించినారు. వావిళ్లవారు తప్పుపాఠమునే గ్రహించినారు. (వివరములకు చూ. 'నూరక.')

1 శా. పా.— 'నూరక' (ఎంచక 'యూరక' అని, ప్రా. ము. పా.)

'ఎంచక - యూరక' అనుట తప్పనుకొని శాస్త్రిగారు 'నూరక' అని సవరించినారు. (ఆసవరణనే వావిళ్లవారంగీకరించినారు.) శాస్త్రిగారు దిద్దిముద్రించిన యితర గ్రంథములలోను - పెక్కుతావుల నిట్లే, వ్యతిరేకక్త్వార్థకము ద్రుతప్రకృతికముగా నేయున్నది. చూడండి.—

శా. శం. సారంగధర.—

'బుద్ధి చెప్పక నేల పోనిచ్చిరనిన.' (పుట. 19.)

'చిలుకనూరకఁజూపి చిత్రింగిదేవి.' (పుట. 14.)

వ్యా. క్త్వా. కళగాని ద్రుతప్రకృతికము కాదు. కావున శా. పా. సరికాదు.

† శా. పా.—'కన్నుఁగానక...'

'కన్నుంగానక'; (వాడు గర్వమున) 'కన్నుంగానడు' అను రూపము లసాధువులు. కన్నుగానక' అను క్రియలోని 'కన్ను' ప్రథమగాని ద్వితీయము కాదు "అతను దర్పాంధకారమంతంతఁ గవియఁ, గన్నుగానక" (రామా. 5-70.) "మానసారుండు రాజ్యగర్వంబునఁ గన్నుగానక" (దశకు. 2-4.) వివరములకు చూ. సూ. ని. 'కన్నుగానక.' ('కన్నుఁగానక' అనియే వావిళ్ల ప్రతిపాఠము. సరికాదు.)

చిత్రాంగి, [2] పిట్టరేఁపుచేఁ = పిట్టప్రేరణచేత. ఇదియేమోకారణంబు = ఇది యేదోహానికిమూలము. ప్రౌఢచేడియల్ = ప్రౌఢలైన చెలికత్తెలు.

ఆ. వె. తత్తఱింపఁ ‡దొణఁగి రిత్తఱి నిది యేమొ
సూటి గాదు తలఁపఁ బాటిగాదు;
తగదు మాను మన్నఁ బగవార మగుదు ¶మీ
కటికి మనము ఫులినకటికి మనము. ౬౯

టీక.—తత్తఱింపఁదొడఁగిరి = తత్తరపడజొచ్చిరి. (కర్త. వెనుకటి పద్యములోని ప్రౌఢచేడియలు.) ఇదియేమొ - సూటికాదు = ఆలోచించిచూడగా ఈపని మనసునకు సరిపడుటలేదు. పాటికాదు = న్యాయమునుకాదు. తగదు - మానుమన్నఁ, ఈకటికిమనము పులినకటికిఁ.— * కటికమనము = కఠినమైన మనస్సుగల, పులినకటికిఁ = సైకతశ్రోణికి, (చిత్రాంగికి) మనము - పగవారమగుదుము. (అవతలికి అన్వయము.)

---

2 పూ. టీ.—'పిట్టరేఁపుచేఁ = పక్షి (పావురము) యొక్క విజృంభణచేత.

'రేఁపు = విజృంభణ' అని నిఘంటువులలోలేదు. సారంగధరుడు చిత్రాంగి మేడకువచ్చుట పిట్టయొక్క ప్రేరణచేతగాని 'విజృంభణ' చేతకాదు.— రేఁపు (= ప్రేరేపణ) 'రేఁచు' అనుక్రియనుండి పుట్టియుండునేమో? ప్రేరేచు - అను అర్థమున 'రేపెట్టు' అనువాడుకయున్నది. పెద్దలు పరిశీలింతురుగాక.

‡ శా. పా.— 'దొణఁగి యుత్తఱి' ('దొడఁగి రిత్తఱి.' పూ. ము. పా.) పూ. ము. పాఠమే సాధువు.

¶ శా. పా.—'మిక్కుటికి' ('మీకటికి' పూ. ము. పా. తంజ. పాఠమున్న.) 'కటికి - కటికి' అని శబ్దాలంకారముకావున 'క్కుటికి - కటికి' అనుట సరికాదు.

* పూ. టీ.—'కటికి = క్రూరమయిన'

'కటికి'కి 'క్రూరమయిన' అనునర్థములేదు.—"కటికి = కఠినము" (శ. ర.) "కటికి - Mere, utter- కఠినము. గట్టి" (బ్రౌను) 'కటికి' - మనస్సునకు విశేషణమైనప్పుడు 'కఠినము' అనునదే ప్రసిద్ధమయిన యర్థము.

చ. 'వఁదిరి సిరియాలునిఁ గటికిడెందమునన్ దరశాత్రులిద్దఱున్.'
(హర. 2-120)

'చిత్రాంగి గట్టి మనసుకలది; మన మాటనుపట్టి మనసును మార్చుకొనునది

క. అటు గనుక నీమెచెప్పిన
యటువలె ? నియ్యకొని లియ్యమై యుండంగా,
నటుమీఁద దైవ గతి' యని
యటు నిటు † నడయాడుచుండి రా చెలు లంతన్. ౨౦

టీక.— అటుగనుకన్ = అందువల్ల (=ఆమెకు పగవారమగుదుము కాబట్టి,) ఇయ్యకొని = ఒప్పుకొని, లియ్యమై = ఆమెతో నేకీభవించి;—

ఇయ్య + కొను = ఇయ్యకొను. ఇయ్య = ఇష్టము. శ. ర. కర్త 'ఇయ్యకు ప్రత్యేక ప్రయోగము లేదన్నాడు కాని భారతమున కలదు.

(1) మధ్యాక్కర.—'ఒనర నాసుతునకు భార్యవగుమన్న నొడఁబడి యియ్య యనియె.' (ఆది. 4—142.)

(2) క. 'చక్కనగుమనిన రక్కసుఁ
డక్కజముగఁ బెరిఁగి యియ్యయగునిప్పుడు నీ
యుక్కును బీరముఁ జూచెదఁ
జిక్కిన నిలుమనుచుఁ గడు విజృంభించివడిన్.' (ఆది. 6-205)

సీ. నిశ్రేణి శోణమణిశ్రేణి కాంతులఁ
జరణాబ్జరాగంబు శిరము దన్న,
జాతరూప కవాట జాత రూప స్ఫూర్తి
నంగవల్లిచ్ఛాయ యవలఁ ద్రోయ,
జాల మౌక్తిక వజ్ర జాల మంజుద్యుతిఁ
గనుదోయి జిగి మోరగంటఁ జూడ,
నస్తంభ * నీలమయ స్తంభ రుచితోడ
నెఱికొప్పు ‡ కప్పుడా లొరసికొనఁగ,

కాదు. కనుక మనము పలుకకుండుటయే మేలు' అనియె ఆ 'ప్రోదచేడియ' లను కొన్నదియు. ('గట్టి కటికియనంగఁ గన్పట్టు దృఢము.' ఆం. భా. 3-23)

? పాఠాం.— 'జేసుకొని' † 'తిరుగాడు'

* పాఠాం.—'నీలమణి' ‡ శా. పా.—'కొప్పుఁగప్పు'; కొప్పుకప్పు - అను మకుటమువ్వు. (చూ. 3గ క్రింద 'ఎత్తుఁదావి.')

గీ. నవ్విలాసిని యతిమనోహరము లైన
చవికె ‡ లరుఁగులు * పాకలు చప్పరములు
నాది యైన విశేషము లన్ని యతని
కిచ్చరించుచు మేడపై కేఁగునపుడు. ౭౧

టీక.— నిశ్శ్రేణి = (నిచ్చెన) సోపానముల (యందు చెక్కబడిన), శోణమణి శ్రేణి కాంతులన్ = కెంపుల వరుసలయొక్క మెరుగులను, చరణ అబ్జరాగంబు = పద్మములవంటి పాదముల యెరుపు. శిరముదన్నన్ = తలదన్నగా; (పాదముల యెఱ్ఱదనము కెంపుల కాంతులనుమించినదనియు, చిత్రాంగి మెట్లెక్కినదనియు, భా.—'తలదన్నుట' యనగా, కాంతులపక్షమున తిరస్కరించుట, [ఎక్కునప్పుడు మెట్లమీద పాదములుంచుట సహజము కావున,] మణులపక్షమున నిజముగా శిరము నేతన్నుట.

జాతరూపకవాట = బంగారు తలుపులనుండి, జాత = పుట్టిన, రూపస్ఫూర్తిన్ = శోభావిశేషమును, ('రూపంస్వభావే శుక్లాదౌ సౌందర్యే నాటకేపిచ.' నా. ర.) అంగవల్లీచ్ఛాయ = తీగవంటి శరీరముయొక్క చాయ, 1 అవలఁదోయఁగన్; (శరీరముయొక్క చాయ బంగారు కాంతులను మించినదనియు, చిత్రాంగి తలుపులు తెరచినదనియు, భా.— 'అవలఁదోయుట' యనగా, చాయ పక్షమున తిరస్కరించుట; [తలుపు తెరచి నెట్టుట స్వభావము గావున] తలుపులపక్షమున నిజముగా అవతలికి తోయుటయే.) 'అవలఁదోయు = తిరస్కరించు' అనుట కొక్క యుదాహరణము.—

‡ శా. పా.—'అరఁగులు'

పూ. ము. నను, వ్రాతప్రతులలోనుగూడా 'అరుఁగులు' అని యున్నది. 'అరుగులు' అనియే లోకవ్యవహారము. అరూపము ప్రాచీన కవులును సమ్మతించినదే.

చ. 'బిసబిసఁబోక యొయ్యనడపింపు డరుంగు మెఱుంగు మెట్టికల్'
(పాంచా. 4-21)

శాస్త్రీగారుమాత్రము 'అరఁగు' అనియే అందురు. (చూ. ఆముక్త. పు. 54-55.)

* పాఠాం.—పూ. ము. న 'దాకలు'; తంజ. ప్రతులలో 'దాంకలు' 'టాంకలు' అని పాఠములున్నవి. సరియైన రూపమేమో? అర్థమేమో? నాకు తెలియలేదు.

1 పూ. టీ.—'అవలఁదోయఁగన్ = విడలఁదోయఁగా;'

సీ. 'కేతనంబుల మణివ్రాతంబు రోచులు
రవి కిరణంబుల నవలఁద్రోవ.' (భా. భీష్మ. 1–104.)

జాల = కిటికీల (కు దిగవేసిన), మౌక్తిక వజ్ర జాల = ముత్యాల - వజ్రాల జాలరులయొక్క, మంజుద్యుతిన్ = ఇంపైన కాంతిని, కనుదోయిజిగి = కన్నుల ధావళ్యము, 2 ఓరగంటఁజూడన్; (కన్నుల ధావళ్యము ముత్యముల కాంతిని వజ్రములకాంతినిగూడా మించినదనియు, చిత్రాంగి కిటికీలగుండా చూచినదనియు, భా.—ఓరగంటఁ జూచుటయనగా, ధావళ్యపక్షమున తిరస్కరించుట; [కిటికీల గుండా ప్రక్కలకుచూచుట మామూలు కావున] ఆ పక్షమున నిజముగా ఓరగంటన్ = ప్రక్కచూపులతో' చూచుటయే.)

1 అస్తంభ = నిలుకడలేని (తళతళలాడునట్టి) నీలమయ స్తంభరుచితోడన్ = నీలాలు పొదిగిన స్తంభముల కాంతితో, జెతికొప్పు కప్పుడాలు = సొగసైన కొప్పు యొక్క నల్లని కాంతి, 3 ఒరసికొనఁగన్, (కొప్పుయొక్క డాలు నీలముల నిగనిగలను మించినదనియు, చిత్రాంగి నీలమణిస్తంభములదగ్గర నిలిచినదనియు, భా.—'ఒరసికొనుట' యనగా డాలుపక్షమున, ఎదిరించుట = తిరస్కరించుట; [స్తంభముకడ నిలిచినప్పుడు కొప్పు స్తంభమునకానుట సహజము కావున] కొప్పుపక్షమున నిజముగా, ఒరసికొనుట (=ఆనుకొనుట)యే.—

ఆ విలాసిని = హొయలుకత్తెయైన ఆచిత్రాంగి, అతి మనోహరములయిన, చవికెలు = చావిళ్లు, అరుఁగులు, పాకలు = వసారాలు, చప్పరములు = పందిళ్లు, ఆదియైన = మొదలయిన, విశేషములు, అతనికిన్ = సారంగధరునికి, ఎచ్చరించుచున్ = తెలియజెప్పుచు, మేడపైకి - ఏఁగునపుడు. (అవతలికి అన్వయము.)

ఎఱ్ఱని పాదములును, బంగారువంటి శరీరమును, స్వచ్ఛములయిన కన్నులును; నల్లని కురులును గల చిత్రాంగి, సారంగధరుని పిల్చుకొని, కెంపుల మెట్లమార్గమున

---

2 పూ. టీ.—'ఓరకంటన్ = అపాంగదృష్టిచేత, చూడన్';

3 'ఒరసికొనఁగన్.' (పూ. టీ. లేదు.)

ఈ మూడు క్రియలు వాడుటలో కవి యుద్దేశించిన లక్ష్యార్థ వాచ్యార్థముల చమత్కృతి పూ. టీ కర్తల కవగతముకాలేదు.—తలదన్ను, అవలఁద్రోయు; ఓరగంటఁజూచు; ఒరసికొను, అను క్రియలకు వరుసగా, అతిక్రమించు; తిరస్కరించు; అనాదరించు; ఎదిరించు, అని లక్ష్యార్థములు.— తలనుతన్ను; అవతలికిత్రోయు; కడగంటితోచూచు; అనుకొను, అని వాచ్యార్థములు.

1 పూ. టీ.—'అస్తంభ = అమందమైన' ఈయర్థము సరికాదు.

మీఁది యంతస్తుకుఁబోయి బంగారు తలుపులు పాయఁదట్టి, లోపల ప్రవేశించి, కిటికీలలో తొంగిచూచుచు, నీలాలకంబాలకడ నీటుగా నిలుచుచూ, ముద్దులుగులుకుచూ, అచటి విశేషములనెల్ల సారంగధరునికి వివరించెనని తా.

గీ. చంద్రకాంత వితర్దికా సాంద్ర కాంతి,
యింద్రనీల మయ స్తంభ రుంద్రదీప్తి,
రెండుఁ బెనఁగొని యను దొనరించె మదికి;
గంగ యమునయుఁ గూడినభంగి మెఱసి. ౭౨

టీక.—చంద్రకాంత వితర్దికా = చలువరాళ్ళ అరుగులయొక్క, సాంద్ర= దట్టమైన - కాంతియు, ఇంద్రనీలమయ స్తంభ (ములయొక్క) - రుంద్రదీప్తి = విస్తారకాంతియు, పెనఁగొని, గంగ యమునయును కూడినభంగిన్ = సంగమించినవిధమున, మెఱసి = ఒప్పి, మదికి - అనుదొనరించెన్ = ఆశ్చర్యమును కలిగించెను. (చంద్రకాంతముల కాంతి గంగవలె తెలుపును, నీలమణుల కాంతి యమునవలె నలుపును, కావున ఆరెండు కాంతుల కలయికకు గంగా యమునా సంగమముతో పోలిక. గంగా యమునలు ప్రయాగకడ సంగమించును.)

ఉ. నాయకమైన కెంపుగమి నాటినచోటులు సాంధ్యరాగముం
జేయఁగ, నింద్రనీలముల చెక్కడపుంబని చక్కి యంధకా
రాయితమై వెలుంగ, మకరాలమరించినపట్లు వెన్నెలల్
గాయఁగ, మువ్వెలుంగులకుఁ గందువమో యన మించె; నందులన్.

టీక.—నాయకమైన - కెంపుగమి = మేలయిన పద్మరాగముల మొత్తము, నాటినచోటులు, సాంధ్యరాగమున్-చేయఁగన్ = సంధ్యాకాలపు ఎఱ్ఱదనమును కలిగింపగా, ఇంద్ర...చక్కి = నీలములు పొదిగినచోటు, అంధకారాయితమై = చీకటివలెనై, వెలుంగగా, మకరాలు = వజ్రములు, అమరించినపట్లు, వెన్నెలల్ కాయఁగన్, (ఆభవనము) ముప్వెలుంగులకున్ = ఎఱుపు, నలుపు, తెలుపు అను మూడుకాంతులకును, కందువమో = ఉనికిపట్టో, అనన్, మించెన్. అందులన్ = అట్టిభవనమునందు. (అవ - అన్వ.)

చ. పరిమళపేటులు, లారజపుఁబలుక్కులచిల్కలు, పారువాల పం
జరములు, తూఁగుటుయ్యెలల చప్పరమంచము, లించు తావిపూ
సరములు, ధూపవాసనలసంభ్రమముల్, గల కేళి రత్న *మం
దిరమున నక్కుమారుని మణీమయవేదికనిల్పి చెంగటన్. ౭౮

టీక.—పరిమళపేటులు = సుగంధద్రవ్యముల పెట్టెలు, అరజపు పల్కుల= ముద్దుపలుకులు పలుకు - చిలుకలు,— చప్పర మంచములు, ఇంచుతావి = ఇంపైన వాసనగల - పూపసరములు, ధూప...మముల్ = అగరు మొదలగు ధూపముల సువాసనల సంచారములు, కల, కేళిరత్నమందిరమునన్ = రత్ననిర్మితమయిన కేళీగృహమునందు, అక్కుమారునిన్ = సారంగధరుని, మణీమయవేదికన్ = రత్నాలయరుగుమీద, నిల్పి = కూర్చుండబెట్టి, చెంగటన్ = సమీపమున (తాను నిలుచుండి.— అవ. అన్వ.)

ఉ. ఏకడఁజూచినన్ రతుల ♦ యేఁకట తీరఁగ వ్రాసినట్టి కొ
క్కోకకళారహస్యములు, గోప్యము లాచవుసీతిబంధముల్,
నాకపురీ విలాస కలనా గణికామణి కాముకాది నా
నాకృతులున్, విచిత్రగతు, లచ్చట నచ్చపలాక్షి చూపుచున్. ౭౯

టీక.—ఏకడఁజూచినన్ = ఏప్రక్క చూచినను, రతుల - ఏఁకట - తీరఁగన్ = రతిసంబంధమైన పేరాసతీరునట్లుగా, వ్రాసినట్టి, కొక్కోక కళారహస్యములు = కొక్కోకునిచే చెప్పబడిన కళామర్మములును, చవుసీతిబంధముల్ = ఎనుబదినాలుగు విధములైన రతి బంధములును, నాక...తులున్—నాకపురీ = స్వర్గపురమునందలి, విలాసకలనా = శృంగార చేష్టలుగల - గణికామణి = వేశ్యారత్నములు; కాముక = విటులు; ఆది = మొదలైన నానాకృతులున్ = అనేక రూప

---

* శా. పా.—'మందిరముల' (ఇదే, 'వావిళ్ల' పాఠమున్న.) అనేక మందిరములయందు, ఒక వేదికమీద నిలిపెననుట అర్థములేనిమాట. పూ. ము. నను, వ్రాతప్రతులలోనుగూడా 'మందిరమున' అనియేయున్నది.

♦ శా. పా.—'రతుల - కేఁకట.' ('రతులకున్ = క్రీడలకు, ఏఁకట = మిక్కుటమైన కోరిక' అని పూ. టీ.)

ఏఁకట = తీరుట, మానవులకుగాని 'రతులకు' కాదు. కావున 'రతులయేఁకట' అని యుండుట యుచితము. 'రతుల కేటగ తేటగ' అని, పూ. ము. పా.

ములును, † విచిత్రగతులు = కాముకీకాముకుల చిత్రవిచిత్రవర్తనములు. అచ్చటన్ = ఆకేళీగృహమున, అచ్చపలాక్షి = ఆ చిత్రాంగి, చూపుచున్ = సారంగధరునికి చూపించుచూ.

ఉ. ఈవిటు లెస్స చూచితె మహి న్నెఱజాణవు వల్లవీకుచే
  ష్టావిరతానురాగయుతుఁడై ‡ తగ నెయ్యపుఁగాలమందలో
  నావగ లెల్ల నగ్గలిక నారసి గైకొని యున్కి నో వయో
  హావకళాభిరామ జలజాంబక కేళివినోద † వైఖరుల్. ౭౬

ఈపద్యమున చిత్రాంగి కృష్ణుని బాల్యక్రీడనుగూర్చి చెప్పుచూ, అతని విటవర్తనమునుగూడా స్ఫురింపజేయుచున్నది.

టీక.—ఓ వయో...రామ.— వయః = వయస్సుచేతను, హావ = శృంగారచేష్టలచేతను; కళా = తేజోవిశేషముచేతను, అభిరామ = మనోహరుడైనవాడా, జలజాంబక = కమలములవంటి నేత్రములుకలవాడా, ('అంబకం నయనం నేత్రమ్' అమ.) 'వయోహావములచేతను, కళా = రతికళచేతను అభిరాముడైన - జలజాంబక = మన్మథుడా' (అని వలపుపిలుపు.) ఈవు = నీవు, మహిన్ = భూమియందు, నెఱజాణవు = మంచి తెలివికలవాడవు. ('జాణ = Clever, wise' బ్రౌను) నెఱజాణవు = శృంగార నాయకులలో మేటివి - (అని అర్థం) ఇటు లెస్సచూచితె = ఈపటమును చక్కగా చూచితివా? (ఈవిటున్ = విటుడైన యీకృష్ణుని, లెస్స చూచితె? ఈతడు - నెఱజాణ + అవున్; అని అర్థం.) వల్లవీ...యుతుఁడై, (కర్త - కృష్ణుడు) వల్లవీ = గోపకాంతలతోడి, కుచేష్టా = కొంటెపనులయందు.

'రతుల కేటుగ తేటగ'; 'రతుల కింపుగ తేటగ.' అని పాఠాం. మరియు - 'రతులకున్ = క్రీడలకు' అనుటయునుతప్పే.- 'రతి' యనగా 'సురతము'గాని క్రీడ కాదు.

† పూ. టీ.— 'విచిత్రగతులు = అద్భుత మార్గములను.''— ఏమియద్భుతమో? ఏమిమార్గములనో?

‡ శా. పా.—'...యుతుఁడైతగ, నెయ్యపు...నావగలెల్ల - నక్కలికియారసి.'—ఇంచుమించుగా అన్ని ప్రతులలోను పాఠమిట్లేయున్నది. 'యుతుఁడైతగన్' అను అన్వయము సరికాదు. 'నక్కలికి'ని 'అగ్గలిక' గా నేను పఠించినాను.

† శా. పా.— 'వైఖరిన్' (పూ, ము. నను, తంజ. ప్రతులు నాలుగింటిలోను 'వైఖరుల్' అనియే యున్నది.

ఈ పద్యపాఠమునుగూర్చియు - పూర్వ టీకనుగూర్చియు ప్రతి పదమును

అవిరత = ఎడతెగని (= మిక్కిలి) అనురాగ = ఆసక్తితో - యుక్తుఁడై = కూడినవాఁడై, [వల్లవీ = గోపకాంతలయొక్క, (కుచ + ఇష్టా = కుచేష్టా) కుచ = పాలిండ్లయందు, ఇష్టా = ఇష్టమును, ఎడతెగని యనురాగమును, కలవాఁడై, అని అర్థాం.] తగన్ = ఒప్పునట్లుగా, నెయ్యపుటాలమందలోన్ = ప్రియమయిన ఆవులమందలో, (ఆలమంద = గోకులము = వ్రేపల్లె-లో, అనియును.) అగ్గలికన్ = ఉత్సాహాతిశయముచేత, ఆ వగలెల్లన్ = ఆవు - ఆబోతుల చేష్టలన్నియును, అరసి = చూచి, కైకొనియున్కిన్ = ఆవర్తనములను తానును గ్రహించి వర్తించుటను; (కృష్ణుడు తాను ఆబోతుగను - గోపికలావులుగను, క్రీడించెనని భా.) కేళివినోదవైఖరుల్ = ఇంకనుగల పసితనపుటాటల తమాషాలను; (ఆవగలెల్లన్ = శృంగారవిహారలక్షణములన్నియు, కైకొనియున్కిన్; జలజాంబక! కేళి వినోదవైఖరుల్ = రతిసంబంధమయిన చిత్రవిచిత్ర వర్తనములును - అని అర్థాం.) లెస్స చూచితె? (అని వెనుకకన్వయము.)

భాగవతమున కృష్ణుని బాల్యచేష్టితములలో ఈక్రింది వర్ణనమున్నది.—

సీ. 'గోవల్లభుఁడ నేను గోవులుమీరని
కడిఁకెంకె వైచుచు వంగియాడు.' (10. పూ. 305.)

విమర్శించుచో గ్రంథము విస్తరించునన్న భయమున పూ. టీ. యథాక్షరమిందుదాహరించుచున్నాను. పాఠకులే పరిశీలింతురుగాక.

"ఈవు = నీవు - ఇటు = ఈదెసను - (ఈవిటున్ = ఈ విటకానిని - శ్రీకృష్ణులవారిని అనుట) లెస్స, చూచితె = చూచితివా (చూడుము అనుట.) (దీని ననఁగా), మహిన్ = భూమియందు, నెఱజాణవు = నీవు మిక్కిలి నేర్పరివి. (ఈ విటుఁడు నెఱజాణ + అవును), వల్ల...డై—వల్లవీ = గోపికలయొక్క కుచ = పాలిండ్లకు - ఇష్ట = అనుకూలమైన - అనురాగ = ప్రేమతో - యుక్తుఁడై = కూడుకొన్నవాఁడై, తగన్ = ఒప్పఁగా; నెయ్యపుటాలమందలోన్ = ప్రియమైన యావులమందలో, ఆవగలు ఎల్లన్ = ఆవన్నెలన్నిటిని, అకలికి = ఆచెలువ (రాధ యనుట), అరసి = కనిపట్టి, కైకొని = (ఆకృష్ణుని) చేపట్టి, ఓవ...బక— ఓయి-వయః = యౌవనముచేతను - హావ = నేర్పుచేతను - అభిరామ = మనోహరుఁడయిన-జలజాంబక = తామర పూబాణముకలవాఁడా (మన్మథుఁడా), కేళివినోదవైఖరికిన్ = క్రీడాకౌతూహల ప్రకారమందు) (ఓయి వయో హావకళాభిరాముఁడా ఈవిటుని కైకొని యాకలికి కౌతూహల ప్రకారమందు,) ఉనికిన్ = ఉండుటను (లెస్స చూచితె? అని అన్వయము).'

పై శారంగధర పద్యమునకు అనువాదమిట్లున్నది.—

'బాలుఁడా, చూడు గోపాలకృష్ణుండు, బాలత్వమునను వ్రేపల్లెలోపలను,
గొల్లభామలఁ బెండ్లికూఁతులఁజేసి, గొల్లగాఁడౌఁ బెండ్లికొడుకాయెఁజూడు;
కన్నులనెల్లఁదాఁ గదుపులఁజేసి, యెన్నంగ నాలపోతెద్దాయెఁజూడు.'

బా. శం. సారంగ. పు. 25.

క. ఒకఁ డూరువ్రూనఁ జెలి * యం
దుకె జంకెనచూచెఁ జూచితో మఱి కటిసీ
మకుఁ † బెనఁగెడు 'గ్రామో నా
స్తి కుత్ర సీమా' యటంచు సిద్ధం బయ్యెన్. ౭౭

టీక.— ఒకఁడు = ఒకవిటుఁడు, ఊరువ్రూనన్ = (ఊరువు + ఊనన్)

'అక్కలికి' పాఠమును, దానికి 'రాధయనుట' అను నర్థమును అసంగతము గానుండుటచేతను, ఆపాఠమున - అర్థాంతర చమత్కృతిలేకపోవుటచేతను- పద్యమున స్ఫురించుచున్న- ఆవు-ఆబోతుల కథ అనువాదమున స్పష్టముగా కనబడుటచేతను- నేను కొలది మార్పుచేసి- నాకుతోఁచిన యర్థమును చెప్పినాను. ప్రాజ్ఞులు పరిశీలింతురుగాక.

'హావ' మనగా శృంగారభావజమైన చేష్టగాని 'నేర్పు'కాదు. "హేలాలీలేత్యమీ హావాః క్రియాః శృంగారభావజాః" అమ.

"హావము. Amorous gesture: dalliance, Clandishment. (స్త్రీల శృంగారరసభావముల వల్లకలిగే క్రియ." (బ్రౌను.)

* శా. పా.— 'అం,దుకె జంకెన యంగఁజూడఁడా మఱి.' ('అందుకె = అంతమాత్రమునకె, జంకు ఎనయంగన్ = (వానికి) భయముకలుగునట్లుగా. తోన్ = వెంటనే (వాఁడు.).'

శా. పా. లో మొదటి తప్పు యతిభ్రంశము. (చూ. ౨-౭౬3) రెండవది 'తోన్'- అనుటీక; అమూలకము. 'అం, దుకె...జూచితో' అని పూ. ము. నను, తంజ. ప్రతులలోను సరియైన పాఠమున్నది.

† శా. పా.— "బెనఁగుడు' ("పెనఁగుచున్ = కలహించుచుండఁగా" అని పూ. టీ.) .

తొడనుముట్టుకొనగా, (‡ ఊరు + పూనన్ = గ్రామము, పట్టుకొనగా = ఆక్రమింపగా-అని అర్థాం) అంచుకే = ఆమాత్రమునకే, చెలి = ఆస్త్రీ, జంకెనన్ చూచెను = బెదరింపు చూపుతో చూచెను, (=అసమ్మతిని తెలిపెను), చూచితో = చూచితివటోయి?, మఱి = మళ్లీ (వాడు) కటిసీమకున్ = కటిప్రదేశముకొరకు (సీమకున్ = పొలిమేరకొరకు, అని అర్థాం.) పెనఁగెడు = పెనగులాడుచున్నాడు. గ్రామోనాస్తి-సీమాకుతః = ఊరేలేదు-పొలిమేరయెక్కడ? అటంటు = అని లోకమున సామెతగాఅనుట, సిద్ధంబయ్యెన్ = అవిటునియెడ నిజమేఅయినది.

'గ్రామోనాస్తికుతస్సీమా,' అని సంస్కృతమున లోకోక్తి. కవి 'ఊరువు' లోని 'ఊరు' నుబట్టి 'గ్రామము'ను, 'కటిసీమ'-నుండి 'సీమ'ను సంపాదించి పైలోకోక్తిని సమర్థించినాడు. 'ఊరులేనిపొలిమేర' అని తెనుగునను ఒకలోకోక్తి కలదు. 'తలఁపనెచ్చటనైనఁదా నూరులేక, పొలిమేరగల్గునేభువిఁ బురాణోక్తి.'

(బసవ.) — బ్రౌణ్య.

క. ¶అనుచు విటీవిటసంఘము
కనఁబడ గోపాలుఁ జూపి కడు నేర్పుగ నా
డిన సరసవాక్యములు విని
వినములు చేసికొనఁ దెలియ వినుమని పల్కెన్. ౭౮

టీక.—వినివినములు చేసికొనన్ = వినీవిననట్లు ఉపేక్షించి యూరకుండగా, (వినికి + వినమి = వినివినములు. చూ. ప్రౌ. సమాస. 31.)

'వాడుకలహించుచుండగా 'గ్రామోనాస్తికుతస్సీమా' అనుట నిజమాయెను' అనుటసరికాదు. పూ. ము. నను, తంజ. ప్రతులలోనుగూడా 'పెనఁగెడు' అని సరియైనపాఠమున్నది.

పాఠాం.— 'ఒకఁడూరు వంటఁ జెలియం
దుకె జంకెనఁజూచెఁ జూడఁదొయ్యలి కటిసీ
మకుఁబెనఁగెడు.'

‡ పూ. టీ.— 'ఊరుపూనన్ = గ్రామమువహింపఁగానే.'
గ్రామమునేమి! వహించుటయేమి! చాలాఅసంగతమైన ప్రసంగము.

¶ పాఠాం.— 'అనియుచ్చటవిట,'

ఉ. 'అల్లన గాధిరాజసుతుఁ డర్మిలి మేనక ముద్దొనర్ప రా
గిల్లి కుచంబు లాన *ఁదమకించుట గంటివె రాకుమారక?' 'యా
నల్ల నగాధిరాజసుతుఁ డర్మిలి మేనక ముద్దొనర్ప రా
గిల్లి కుచంబు లానఁదమకించుట బాల్యముగాదె మానినీ?.' ౨౯

టీక.— చిత్రాంగి వచనము.— అల్లనన్ = మెల్లగా, గాధిరాజ సుతుఁడు = విశ్వామిత్రుడు, అర్మిలిన్ = ప్రేమతో, మేనక = మేనకయను అప్సరస, † ముద్దొనర్పన్ = ముద్దుపెట్టుకొనగా, రాగిల్లి = అనురాగమునుపొంది (=వలపుచెంది) కుచంబులు, ఆనన్ = తాకుటకుఁ (=గ్రహించుటకు) తమకించుట = త్వరపడుట, కంటివె! రాకుమార - (సంబుద్ధి); రాకుమారుడైన విశ్వామిత్రుని కథచెప్పి చూపి, రాకుమారా, అని సంబోధించుట - ఆ రాకుమారునివలెనే వర్తింపుమనుటకు సూచన.

సారంగధరుని ప్రత్యుత్తరము.—మానినీ (=స్త్రీ మాత్రసంబుద్ధి.) అల్ల-నగాధిరాజసుతుఁడు= (హిమవంతుని కొడుకు -) మైనాకుడు, అర్మిలిన్, మేనక = తన తల్లియైన మేనకాదేవి, ముద్దొనర్పన్ = ముద్దుసేయగా (=ప్రేమించగా) రాగిల్లి = అనురాగమును చెంది, కుచంబులు, ఆనఁదమకించుట, = (పాలకొరకు) గ్రహింపతొందరపడుట. బాల్యముకాదె = పసితనపు చేష్టగదా!

'ముద్దొనర్చు = ముద్దుసేయు' అనుటకు.—

గీ. 'అతని దేవులిద్దఱును గర్భాభిరామ
మూర్తులయి రన్న రెండుప్రెండు 'ముద్దుసేయ.' (ఉ. హరి. 4-7.)

మ. 'పలునొక్కుల్ని గుడర్న్, గళ త్స్వలయఁగాఁ, బై పైఁజెమర్పన్, సము
త్కలికల్ పెంపు దగం, బెనంగి, యలసత్వం బొప్ప, సందీక విం
తలుగా నుండుటఁ గంటివా రతివినోదప్రౌఢి రామాలి?' 'యా
దలిరుంబోఁడిరొ కంటి వా రతివినోదప్రౌఢి జెల్లఁగదా.' ౩౦

---

* పా. పా.—'గమకించుట' పూ. ము. నను, కొన్ని వ్రాతప్రతులలోను 'ఁదమకించుట' అను పాఠమున్నది; ఉచితతరము. విశ్వామిత్రపక్షమున 'తమకము'ను చెప్పుట ముఖ్యము.

† 'ముద్దొనర్ప' అను క్రియలోగల చమత్కారమును పూ. టీ. కర్తలు గుర్తింపలేదు.

చిత్రపటమునందు మదనక్రీడలలోనున్న నాయికా నాయకులను చూచి చిత్రాంగి అనుచున్నది —

టీక.—పలునొక్కుల్ = దంతక్షతములు, నిగుడన్ = ఏర్పడగా, * కళల్ వెలయఁగాన్ = కళలుదయింపగా (=రజఃస్థానములు కరగగా.), పైపైన్ - చెమర్పన్ = మీదమీద చెమటలుక్రమ్మగా, † సముత్కలికల్ పెంపుతగన్ = శృంగారచేష్టలు విస్తరిల్లగా, పెనంగి = క్రీడించి, అలసత్వంబొప్పఁగాన్ = మాంద్యమేర్పడగా, సంపీక = ఎడమియ్యక, వింతలుగానుండుట = చిత్రచిత్రగతులతో నుండుట, (వారి) రతివినోదప్రౌఢి, రామాలి = రాకొమరుడా, కంటివా!

కేళీపటమున, పోరాడుచున్న జెట్టీలనుచూచి సారంగధరుడనుచున్నాడు. 1 పలునొక్కుల్ నిగుడన్ = క్రింది పెదవులయందు పంటినొక్కులేర్పడగా, (కోపముద్రేకించినపుడు, పెదవి కొరుకుకొనుట స్వభావము; దానినే ఔడుకరచుటయందురు.— ('ఔడుగరచుట- to bite the underlip from anger'- బ్రౌను. 'పేదవాడికోపము పెదవికిచేటు' అని లోకోక్తి.-) జెట్టీలిద్దరు, క్రోధాతిశయమున ఔడుకరచి రని అర్థము. 2 కళల్ వెలయఁగాన్ = వ్యాయామ విద్యావిశేషములు

---

* పూ. టీ.—'కళల్ = కాంతులు'

రతి సందర్భమున 'కళ' లనగా రజఃస్థానములుగాని 'కాంతులు' కావు. 'కళ లంటుట'; 'కళలు గరగించుట' శృంగారకావ్యములతో పరిచయముగల పండితులకు క్రొత్తలు కావు. అట్టి పరిచయములేనివారికొరకు బ్రౌనుపండితు డెంతవివరముగా వ్రాసినాడో చూడండి.—"కళలంటి. (ఉ. హరిశ్చంద్ర. 4-159.) Touching her to the quick. కళాస్థానములు- the nerves. కళలు చెమ్మగిలన్ - తా. శ. 2-82 her heart melted: it touched her to the quick."

† పూ. టీ.—'సముత్కలికల్ = వేడుకలు'

'ఉత్కలిక' యనగా ఔత్సుక్యమనెడి సంచారి భావము. బహువచనముచేత శృంగారరసమందు ప్రయుక్తములగు శంకాసూయాది సంచారిభావములు.-చ.'ఒనర నఖండవాసనలు నుత్కలికల్ విలసిల్లె' (వసు. 3-48.) వివరములకు వ్యాఖ్యానమునుచూచునది.

1, 2, 3, 4, 5, పదములకు పూ. టీ. లో జెట్టీలపరముగా అర్థములేదు. కాని టీక చిట్టచివరన 'అతి వినోదప్రౌఢిజెట్లు = మిక్కిలి వినోదమందు దిట్టతనము గల మల్లులు' అని యున్నది. మల్లుల ప్రస్తావము మరి లేనేలేదు.

ప్రకటము కాఁగా, పైపై చెమర్పఁగ, 3 సముత్కలికల్ = విజయోత్కంఠ, పెంపు తగఁగ = విస్తరిల్లగా, పెనంగి = కుస్తీలుపట్టి, 4 అలసత్వంబు = ఎన్నదగిన దేహబలము, ఒప్పఁగ, 5 సందీక = పట్టుపట్టుట కెవరును సందియ్యకుండా, వింతలుగా నుండుట = ఆశ్చర్యకరముగా పోరుచుండుట, కంటిఁగ = చూచితిని. * తలిరుంబోఁడిరో = తల్లీ, వారు అతి వినోదప్రౌఢిఁగ = మిక్కిలి విచిత్రమయిన కుస్తీ నేర్పున, జెట్లు = జెట్టీలు; కాఁగదా? = నామాట నిజమేగదా!

ఉ. 'నిక్కఁగఁ జూడు చిత్రమిది నెమ్మది వేడుక నోలలాడు న
మ్మక్కలగుట్టు బట్టబయలై ‡ కనిపింపఁగ ♦ బొన్నకొమ్మ మీఁ
దెక్కి రమించు చున్కి'; 'యవునే! సుగుణా యది చిత్రమౌట తా
నిక్కము; కృష్ణలీల గద నీవిపు డెన్నినమార్గమంతయుఁగ.' ౮౧

టీక.—(చిత్రాంగి-) నిక్కఁగఁజూడు = నిక్కచూడు; చిత్రము - అది = అది బలేచిత్రము. నెమ్మది - వేడుకఁగ ¶ ఓలలాడుఁగ = (ఆ పటములోని చిత్రము చూచినయెడల) మనసు ఆనందమున మునిగి తేలును, అమ్మక్క = కారా; అలగుట్టు = రహస్యప్రదేశము — బట్టబయలై కనిపింపఁగ, పొన్న = అదిగో, కొమ్మమీఁద + ఎక్కి = ఆయువతిని పైకొని, రమించుచున్కి - (కర్త. యువకుడు. అధ్యాహారము.)—

---

* పూ. టీ.—తలిరుంబోఁడిరో = చిగురువంటి మేనుగల రూచిత్రాంగీ.'
చిత్రాంగి మేనివర్ణనము సారంగధరునికి ప్రకృతము కాదు. ఈ టీక ప్రకరణమునకు కేవలమనుచితము. (చూ. ౬౫ వ పద్యముక్రింద.)

‡ పాఠాం.—'కనుపింపఁగ' (పూ. ము.)

♦ శా. పా.—'శౌరిపొన్నపై.'— ఈ పాఠమున అర్థాంతర చమత్కారము లేదు పూ. ము. నను, తంజ. ప్రతులు నాలుగింటిలోను, 'పొన్నకొమ్మమీదెక్కి' అను పాఠమేయున్నది. చిత్రాంగి వాక్యమున 'పొన్న - కొమ్మమీదెక్కి'యనియు 'సారంగ' వాక్యమున 'పొన్నకొమ్మమీఁదెక్కి' యనియు సొగసైన విభాగము.

వ.రా.—పూ. టీ. వ్రాతప్రతిలో 'పొన్నకొమ్మమీదెక్కి = పొన్నచెట్టుకొమ్మపై నెక్కికొని' అనియున్నది. కాబట్టి శా. పా. కల్పితము. అనుచితము.

¶ పూ. టీ.—ఓలలాడు = జలక్రీడలుసేయుచున్న.'

ఉభయుల వాక్యములకును ఒకటే యర్థముచెప్పుటచేత పూ. టీ. వారికి పద్యములోని అర్థచమత్కృతి అవగతముకాలేదనుట స్పష్టము.

(సారంగధరుఁడు—) అవునే - మగువా, అవును లేవమ్మా, అది చిత్రమాట, నిక్కము = నిజమే. నీవిపుడెన్నిన మార్గమంతయుఁ = నీవిప్పుడు వర్ణించిన విధమంతయును, వేడుకఁ = వినోదముగా, ఓలలాడు = జలక్రీడలాడుచున్న, అమ్మక్కల = స్త్రీల (=గొల్లపడుచుల) యొక్క, గుట్టు బయలై కనిపింపఁగఁ, (వారి వస్త్రములను తీసికొనిపోయి) పొన్నకొమ్మమీఁదెక్కి, రమించుచుఁ = ఆటలాడుచుండుట, కృష్ణలీలగద!

క. అని యిటు లతఁ డాకామిని
యనువాక్యము లెల్ల వేఱె యర్థముగా నే
ర్పున విఱిచి మాట లాడిన
మన సేమియు విఱుఁగ కపుడు మదవతి కనఁకన్. ౮౨

టీక.—వేఱె అర్థము - కాఁ = అగునట్లుగా, విఱిచి = పదములను విభజించి, మాటలాడినను, మనసు, ఏమియుఁ = ఏమాత్రమును, విఱుఁగక = తన చెడ్డప్రయత్నమునుండి మరలక, మదవతి = యౌవనపు మదముననున్న ఆచిత్రాంగి, కనఁకన్ = మానని పూనికతో. (ఆ మదవతిమనసు, విఱిచినా విఱుఁగలేదని సారస్యము.)

క. * పసనికదంబము, మంజుల
వసనకదంబము, ననర్ఘ వరమణిభూషా
విసరంబులు, విరినెత్తా
విసరంబులు, దిగిచి వలపు వెలివిసరంగఁ. ౮౩

---

* శా. పా.—'పసిఁడికదంబము.' (='బంగారు సమూహము.' అని పూ. టీ.)

బంగారు సమూహము, వెండిసమూహము, ఇనుపసమూహము, అను వాడుక తెనుగుదేశమునలేదు. 'బంగారు సమూహ' మనగా 'బంగారు సొమ్ముల మొత్త' మని కాబోలు, వారిభావము? అది సరియైన మార్గము కాదు.- సొమ్ములను - ఊరక సమూహమనుట భాషా సంప్రదాయము కాదు. అసలు, వారిపాఠమే తప్పు. పూ. ము నను, తంజ. వ్రాతప్రతులలోనుగూడా 'పసనికదంబము' అను పాఠమున్నది. 'పసని' పాఠము తప్పనుకొని శాస్త్రిగారే పసిఁడియని దిద్దినారు. పొరపాటు. 'పసను' శ. ర. లోనున్నది. 'కదంబము' నకు సరియైనయర్థము, శ. ర. లో లేకపోయినను ఇతర నిఘంటువులలోనున్నది —

టీక.—పసని = ఎఱుపుమించిన పసుపువన్నెగల, కదంబము = సువాసన ద్రవ్యములు కలిపిన చందనము, మంజుల - వసన - కదంబముల్ = మనోజ్ఞములైన వస్త్రములయొక్క సముత్తమును, అనర్ఘ...రంబులు.— అనర్ఘ = వెలచెప్పరాని, వరమణిభూషా - విసరంబులు = మేలయిన రత్నాల సొమ్ముల సముత్తములును, విరిసెత్తావి - సరంబులు = మంచి సువాసనలుగల పూలదండలును, తిగిచి = తీసి. వలపు - పరిమళము. (మోహమని యర్థం) వెలివిసరంగన్ = గుప్పున గుబాళింపగా, (బయలుపడగా, అని అర్థం.)

క. 'ఓయి నెఱజాణ తలకొనఁ
జేయము విరు లివె, జవాది ¹ చెయి పట్టుము, వా
లాయము మెదఁ జేర్పు కలపము,
కో' యని యీఁగానె మురుఁను కో యని యూర్చెన్.౮౮

(a) సీ. 'యక్షకర్దమసంజ్ఞ యలరుఁగదంబమ్ము, కలపమునాఁగను.'
(ఆం. భా. 2-163.)

(b) "కదంబము. An olio or mixture: కదంబపొడి Pouncet. A fragrant powder compounded of various eseences." (బ్రౌను) కదంబము కావ్యములయందును ఉన్నది.—

ఉ. 'కమ్మకదంబమేల! చెలిఁ గౌగిటఁగూర్చినఁజాలు.' (రాజ - విజ. 4-92)

వ. 'చిక్కనయిన యాచొక్కపు కదంబములు పూయు విద్యాధరీ కదంబంబులయాటపాటలకు మెచ్చి.' (వసు. 2-11); 'చొక్కపు కదంబములుపూయు = చొక్కమైన యాయనులేపనముల నలఁదుకొన్న.' అని వ్యాఖ్య.

కవి కదంబ శబ్దమును రెండుమారులు రెండర్థములలో చతురముగా ప్రయోగించినాడు. పూ. టీ. వా రా రెండర్థములకును అద్వైత మత మిప్పించినారు.

¹ పా. పా.—'చెయిఁబట్టుము.' (='చేతగ్రహింపుము, చెట్టఁబట్టుమని భావము' అని పూ. టీ.)

'ఇదుగో అత్తరు - చెయ్యిపట్టు' 'ఇదిగో మందు — నోరుపట్టు' అనునప్పుడు, చెయ్యి, నోరు, ప్రథమలుగాని ద్వితీయలు కావు. చెయ్యిపట్టు = చెయిచాచు; నోరుపట్టు = నోరు తెఱవుము' అని ప్రకరణమునుబట్టి యర్థములు. 'చెయ్యింబట్టు' 'నోరుంబట్టు' అనగూడదు. 'నన్ను పరిగ్రహింపుము'; 'నన్ను మన్నింపుము' అను

టీక.—ఇవె విరులు = ఇదిగో పువ్వులు, ‡తలకొనఁజేయుము = ధరింపుము. (నన్ను సుఖానుభవమునకు పూనుకొనునట్లుచేయుము.— 'తలకొను = యత్నించు, to make an effort.' బ్రౌను.) జవాది. (ఇదిగో) చెయిపట్టుము = చేయి చాచుము, (చేతికి పూసెదను - అని భా.) నన్ను చేపట్టుము = పరిగ్రహింపుము. (అని _ అర్థాం). కలపము = చందనము, వాలాయము = తప్పకుండా, ఎదఁజేర్చుము = వక్షమున పూసికొనుము, (నన్ను - వాలాయము = నిరంతరము, ఱొమ్మునఁజేర్చుకొనుము - అని. అర్థాం) కో = ఈగంధము మొదలగువానిని తీసికొనుము, (నన్ను కైకొనవోయి, అని ధ్వని) అని, ఈఁగానె = చిత్రాంగి, ఇయ్యగానే, మరుఁడు, కో అని - అర్చెఁ = కేకపెట్టెను (తన మంత్రము చక్కఁగా పాఱుచున్నదని మదనుడు సంతోషమున కేక వేసెనని - భా.)

'కో' సంతోషసూచకధ్వనికి అనుకరణము.—

క, 'కోయని కవిసినఁగని కాం
తేయులు నందఱుఁ గడంగి తెరలుకఁ బడఁగా.' (భీష్మ - 2—100.)

ఉ. 'కోయనితాఁకి యుగ్రరణకోవిదులై కురురాజసైన్యముల్.' (అరణ్య - 5-391)

గీ. 'మంచిమేలైన †దిదిగొ కొ' మ్మంచుఁ గప్పు
రంబు సగపాలు నించి వీడెం బొసంగి,
'పూనుమీ మెయి భోగంబు భూషణంబు
లెసఁగ నీ' వని యాజ్ఞఁగ యొసఁగ రాఁగ. ౮౭

నర్థములలోను 'చేపట్టు' - 'చెయిపట్టు' అని చే - చెయి, ప్రథమతేగాని ద్వితీయలు కావు. ఒకటిరెండుదాహరణములు.—

క. 'నన్నుం, జేపట్టుమనుము, కంతుని
తూఁపులనగు నాదు మనసుతుందుడు కడఁగుఁడు.' (మల్ల. విప్ర 4-79)

ద్వి.—'చేపట్టి కఱకుటెఁజేసితివనుచు
నావిద్రుమాధరి యలయుచునుండె.' (నవనాథ - పు, 68.)

‡పూ. టీ.—'తలకొనఁజేయుము= నిన్ను తలంచుకొనునట్లు చేయుము' తలకొను - అను క్రియకు 'తలఁచుకొను' అను నర్థములేదు. కావునపూ. టీ. సరికాదు.

†శా. పా.—'ఇదిగోఁగొమ్మంచు' ('ఇదిగొ కొమ్మంచు' పూ. ము.)
'ఇదిగొఁ' అనుట సరికాదు. (చూ. ౧-౨౭ వ పద్యముక్రింద) సూ. వి. ఇదిగోఁ గొమ్మంచు' అను పాఠమునే గ్రహించినది.

టీక — సగపాలు = అర్ధభాగము, కప్పురము, నించి = వేసి, మంచి మేలయినది (విడెము) ఇదిగో, కొమ్ము - అంచున్ = తీసికొనుమని, వీడెంబు - ఒసంగి = తాంబూలమిచ్చి, (ఇదిగో మంచి మేలయిన, (కొమ్మ + అంచున్) కొమ్మ = జవరాలు, అనుచు; చిత్రాంగి తననేచూపి పలుకుట - అర్థం.)—భూషణంబులు = సొమ్ములు, ఎసంగన్ = అలరారగా, భోగంబున్ = భోగమును, మెయిన్ = శరీరమున, పూనుమీ = ధరించుము. (భూషణంబులెసంగన్ = అలంకారములొప్పియుండగా, ఈమెయిన్ = ఈనాశరీరమునందు, భోగంబున్ = రతిసుఖమును, పూనుము = పొందుము; అని అర్థం.)—అని, అతాంగ = ఆగయ్యాళి, ఒసంగరాంగన్ = (వీడెము మొదలయినవి) ఇయ్యరాగా; (అవ - అన్వ.)

—: సారంగధరుని నిగ్రహము :—

మ. అవి చేనంటి చెనంటిచూచి యతండిట్లన్ 'దల్లిదండ్రుల్ మనం
బు విరాజిల్లంగం గూడం బెట్టినధనంబుల్ లోకమందున్ ‡ కోమా
ళ్లవిగా కెవ్వరి వమ్మ! కావలయువేళన్ వచ్చి కొంపోదు ♦ నే
నివి నీపెట్టియ నాడుదాంపురముగా నిందుండ నిమ్మన్నియున్'. ౮౬

---

‡ "కొమాళ్లవి' గ్రామ్యము" అని శాస్త్రిగారి ఆక్షేపము. అందుకు గిడుగువారి సమాధానము.—"ఏ. వ. కొమారుండు బ. వ. కొమారులు. కొమార్లు = కొమాళ్లు, అని వాడుకఉన్నా కళాప్రపూర్ణ శ్రీ వేదం వేంకటరాయశాస్త్రిగారు గ్రామ్యమన్నారు. అయితే శబ్దరత్నాకరమందు అది సాధువుగానే ఉదాహృతమయిఉన్నది. కవులు అది వాడినారు. డకార లకారములు కలిసి ళకారమయినట్లే, కొన్ని శబ్దములలో రకార లకారములున్ను ళకారములయినవి. ఉదా.— నీరులు = నీళ్లు; విస్తరులు = విస్తళ్లు; పందిళ్లు, గోళ్లు; వేళ్లు; మొదలగునవి." (బాల. శర. పు. 161)

♦ శా. పా.— 'నేండివి.'

శాస్త్రులవారు 'కొంపోదు.' అని 'ఫుల్ స్టాపు' పెట్టి, నేండివి - నీపెట్టియ నుండనిమ్ము' అని యన్వయించినారు. పెట్టియనుండ నిచ్చుట నేండుమాత్రమే కాదు; సారంగధరుడువచ్చి కొంపోవువరకున్ను; కాబట్టి ఆ యన్వయము సరికాదు. అసలు, వారిపాఠమే సరియైనది కాదు.— పూ. ము. నను, తంజ ప్రతులలోను డా 'కొంపోదునే, నివి' అని సరియైనపాఠమున్నది. మూలగ్రంథమిట్లున్నది.—

టీక.—అని = అభూషణాదులు, చేతన్ + అంటి = చేతితో తాకి, చెనంటిన్ = దుర్మార్గురాలయిన - ఆ చిత్రాంగిని- చూచి - ఇట్లన్ (ఇట్లు + అన్)= ఇట్లనెను. కావలయు వేళన్ - వచ్చి, నేన్ - కొంపోదున్ = నేను తీసికొనిపోదును. ఇవి = ఈ వస్తువులన్నియు, నీ పెట్టియన్ = నీపెట్టెలో, నాదు దాఁపురముగాన్ = నేనే దాచి పెట్టుకొన్నట్లుగా, ఉండనిమ్ము.

'అనున్' అను క్రియకు 'అన్' సంగ్రహరూపము.—

ఆ. వె. 'వైశ్యసతికి నొక్కవరము, సత్క్షత్త్రియ
సతికి రెండు, శూద్రసతికి మూఁడు'
విప్రసతికి నాలు వేఁడఁజన్వరములు.' (భా. సభా. 2-263.)

'అనన్' అనుటకును 'అన్' అను సంగ్రహరూపము కనబడుచున్నది. "ఇన్న గంబు హిమవన్నగమన్ దనరాయ భూవరా." (వసు. 2-13)

క. అని, ప్రియము గడలుకొనఁ బ
లిక్కిన నెంతయు హావభావలీలాగతులన్
[1]ధ్వనిచతురోక్తులచే నా
యన మది మేకొలుప లేక వ్యాకులమతియై. ౮౭

టీక.—అని, ప్రియము = ప్రీతి, కడలుకొనన్ = అతిశయింపగా, పలిక్కినన్ = పలుకగా, (చిత్రాంగి - తన) హావ....గతులన్,— హావ = భోగేచ్ఛను ఇంచుకగా వెలిబుచ్చునట్టి భ్రూనేత్రాది వికారములయొక్కయు. భావ = మదనోదయమును తెలుపు మనోవికారముయొక్కయు - (వికారో మానసో భావః'- అను) లీలాగతులన్ = విలాసగతులచేతను, ధ్వని- చతుర + ఉక్తులచేన్ = వ్యంగ్యార్థముచేత చమత్కారములయిన మాటలచేతను,—

"తల్లిదండ్రులు కూర్చి దాచిన ధనము, తెల్లఁ బుత్రులకిగా కవ్వరిసొమ్ము, కలసినయప్పుడే వచ్చి † కొంపోదు - నలినలోచనవీని నాదాఁపరముగ, నలమి పెట్టెలఁ బెట్టుమని ప్రియంబెసఁగ." (పుట. 46.)

[1] పా. పా.— 'తన'; ('ధ్వని' పూ. ము.; తంజ. వ్రాతప్రతులు) తన:(వట్టి) చతురోక్తులకంటెను 'ధ్వని చతురోక్తులు' శ్రేష్ఠతరములుగదా.

† 'కొనిపోదు' అని ముద్రిత ప్రతిపాఠము. అందు గణభంగము.

ఆయనమదికిఁ, మేకొలుపలేక = ఒప్పింపలేక, వ్యాకులమతియై = కలతనొందిన మనసు కలదియై.

'హావము'ను గూర్చి సాహిత్యదర్పణము.—

'భ్రూనేత్రాది వికారైస్తు సంభోగేచ్ఛాప్రకాశకః
భావ ఏవాల్పసంలక్ష్య వికారో హావ ఉచ్యతే'.

ఉ. ఆతరళాక్షి డెందమున నారట మొందుచు 'నేమి సేయుదున్
రాతికిఁ దోడు వోయినది రాసుతుఁ డెందము మెత్తగాదు, దా
దాటికి వచ్చి యుండె నిఁకఁ ♦ దాలిమి చెల్లునె? మారుఁడంటిమా
ఘాతకుఁ, డోర్వరాదు; సముఖంబున నేటికి రాయబారముల్?' ౮౮

టీక—ఆ-తరళాక్షి = చంచలనేత్రయైన ఆ చిత్రాంగి;— రాసుతుడెందము = రాజకుమారుని మనసు, రాతికిఁ దోడువోయినది = రాతితో సమానమైనది. (రాసుతుడు గనుకనే వాని మనసు రాతితో సమానమైనదని సారస్యము.) మెత్తగాదు = మెత్తబడుమార్గము కనబడుటలేదు. ఏమిచేయుదును? ‡ దాటికిఁ = దాకలిమీఁదికి - వచ్చియుండఁగా, ఇఁక, తాలిమి = తాలుట (=ఉపేక్షగా ఊరకుండుట.) చెల్లునె = చెల్లదు. మారుఁడంటి మా = మన్మథుడో, * ఘాతకుఁడు = హింసించువాడు. ఓర్వరాదు = వానివలనిబాధ సహింపరాదు. (కావున) సముఖం

♦ శా. పా.—'తాళిమి' ('తాలిమి' పూ. ము.; తంజ. వ్రా. ప్ర.)

'తాళిమి, అను రూపము సాధువు కాదు. (చూ. ౭౮-వ పద్యము క్రింద.)

‡ పూ. టీ —'దాటికిఁ = సమీపమునకు.'

ఈ టీక నిరాకరము. 'దాయి' యనగా, కమ్మరవాని దాకలి (శ. ర.)

చ. 'ఢిక్కరటి శిరంబు దాయి, లయకాలుఁడు కమ్మరి, వైరివీర సం
హరణ గుణాభిరాముఁడగు మైలమభీముని ఖడ్గసృష్టికిన్.'

— భీమకవిచాటువు.

సారంగధరుని మనస్సు అను లోహము తన సముఖ మను దాలిమీదికి వచ్చియున్నది. కావున ఆలసింపక (ఆలసించిన కాక చల్లారిపోవునుగావున) గట్టిగా పట్టి మెత్తగా నలుగగొట్టవలె ననుకొన్నది, చిత్రాంగి.

* ఘాతకుఁడు = ఘాతుకుఁడు.— 'స్నాతకుల ఘాతకులఁగాఁగ సంస్మరించు'. (శృం. నై. 7-127.)—'ఘాతక - a killer, murderer' (ఆప్టే).

బునన్ = ఎదురుబడిన తర్వాత, రాయబారముల్ = మధ్యవర్తి మాటలు, ఏటికిన్ = ఎందుకు?

మ. అని యూహించుచు, లజ్జఁ బో విడిచి, యేకాంతంబుగా నల్లెస
ల్లనుచున్, బైఁట దొలంగ, నీవి వదలన్, గామాంధకారంబు నె
మ్మనమున్ గప్పఁగఁ గన్నుఁ గాన, కపుడా మత్తేభగంభీరగా
మిని యత్యంతనిరంకుశోద్ధతిని బల్మిన్ బట్టఁగాఁ జూచినన్. ౮౯

టీక.—ఆ మత్తేభ గంభీరగామిని = మదగజమువలె వీమనపునడకగల - ఆ చిత్రాంగి, లజ్జఁబోవిడిచి = సిగ్గువదలి; నీవివదలన్ = పోకముడివీడగా, కామాంధకారంబు = కామమనెడి కటికి చీకటి, నెమ్మనమున్ కప్పఁగన్ = మనస్సు నాక్రమింపగా,— అత్యంత నిరంకుశోద్ధతిన్ = జంకుగొంకులేని మొక్కలపు సాహసముతో, పట్టఁగాన్, చూచినన్, (నిరంకుశ- మత్తేభ, శబ్ద ప్రయోగము వలన అప్పుడాచిత్రాంగి అంకుశశక్తులేని మదగజమువలె విడివడినదని సారస్యము.)

క. గడగడ సాపభయంబున
వడఁకుచు, 'నిది యేటిగోడవ వచ్చె' నటంచున్,
వడి లేచి యతఁడు 'తల్లీ
తడ వాయెను †వచ్చి; పోయెదను నే' ననుడున్. ౯౦

టీక.—గోడవ = కష్టము. (= తేలిపోని పీడ.)

క. 'నిన్నాదు రెమ్మటే చూడఁగ
నిన్నాళ్ళకు సెలవు గాఁగ నిట వచ్చితి; విం
కన్నీవు 'తిరిగి పొమ్మ'ని
నన్నున్ నేఁబోవ నిత్తునా నవమదనా? ౯౧

టీక.—ఇన్నాళ్ళకు సెలవుగాఁగన్ = ఇంతకాలానికి.

మ. 'అతిమోహంబున నించుతల్లి నిట నీ కాసించియున్నా; ననా
రత సౌఖ్యోన్నతి చెందఁ గోరి. సుకుమారా, రాసుతా, యాత్మజా

† పాఠాం.— 'పోయివచ్చెదను నేననుచున్' (పూ. ము.)

కృతి నన్వేడుకఁ దేల్పుమీ; తలఁపఁగా నేణీకిశోరాక్షి స
మ్మతి సారంగధరుండ వయ్యు నలయింపన్ జెల్లునే' నావుడున్. ౯౩

టీక.—సుకుమారా = కోమలుడా, రాసుతా = రాజకుమారా, మించు తల్లిని = మెరుపు తీగెకు తల్లివంటిదానను (మెరుపు తీగెకంటెను మెరుగైనదానను.) *నను + అ రత సౌఖ్యోన్నతి చెందన్ కోరి = నన్ను ఆ-రతి సుఖాతిశయము చెందుగాకయని (రతి సౌఖ్యము నర్థించి- అని భా.) అతి మోహంబునన్ = మిక్కిలి వలపుతోఁ; నీ కాసించియున్నా = నీ మీద ఆశపెట్టుకొని యున్నాను. ǀ ఆత్మజాకృతి = మన్మథునివంటి సుందరాకారము కలవాడా నన్, వేడుకన్ తేల్పుమీ = నన్ను ఆనందమునముంచి తేల్చుము. ♦ సమ్మతి = మంచిమనసు కలవాడా, సారంగధరుండవయ్యున్ = చంద్రునివంటి అందగాడవైకూడా (చంద్రుడు లేడిని ధరించువాడు.) ఏణీకిశోరాక్షిన్ నన్ = సొగసైనకన్నులు గల అందగత్తెను- నన్ను. (కొదమ లేడి కన్నులవంటి కన్నులుగల నన్ను.) అలయింపన్ = బాధింపగా, చెల్లునే (నీవు సారంగధరుడవయ్యును- సారంగనయననైన నన్ను బాధింపవచ్చునా? సారంగసంబంధ బాంధవముననైనను మన్నింపరాదా?) నావుడున్ = అనగా.

'ఉన్నాను' యొక్క సంగ్రహరూపము 'ఉన్నా'. వ్యవహార సిద్ధము. అనుకృతియందున్నది కావున ఆక్షేపార్హము కాదు. (శాస్త్రిగారు 'ఉన్నాను' అనురూపమునే ఆక్షేపించినారు. అందుకు గిడుగువారు తగినసమాధానము చెప్పినారు.— చూ. బాల. శర. పు. 226.) 'నను + అరతసౌఖ్యము = ననారతి సౌఖ్యము' అనుసంధి, 'జడ్డక్కరంబులతోఁ బదాది స్వరంబు గూడుచో జడ్డకు లోపంబు లేదు' అను బా. ప్రకీ. 9.) సూత్రము ప్రకారము అసాధువయినను,

"శిల మీఁదఁ ద్రెంచివేసిమునున్నయాట్ల" (నవ. పు. 80)

అన్న ప్రాచీన ప్రయోగబలమునను, శ్లేషకలిమిచేతను సాధువేయగుచున్నది. అట్టి సంధి కొడబడనియెడల, చిత్రాంగివాక్యమునను - సారంగధరవాక్యమునను కూడా 'అనారత సౌఖ్యమే' యేర్పడి చమత్కార మంతరించును. నిజానికి చిత్రాంగి యభిలషించినది 'రతసౌఖ్యము' గాని, వట్టి 'అనారతసౌఖ్యము' కాదు.

---

*పూ. టీ.—'అనారత = స్థిరమైన.' ǀ 'ఆత్మజాకృతిన్ = మదన రూపముచేత ♦ సమ్మతి = ఇష్టమైన లేడిని ధరించు చంద్రుఁడవు.'— ఈ యర్థములు సరియైనవి గావు.

చేమకూరకవి చమత్కార ప్రధానుడుగాని కేవల వ్యాకరణ సూత్రములకు దాసుడు కాడు.

మ. 'అతిమోహంబున మించుతల్లి నిట నీ కాసించి యున్నా, ననా
రతసౌఖ్యోన్నతిఁ జెందఁ గోరి సుకుమారా, రా, సుతా, యాత్మజా
కృతి నన్ వేడుకఁ దేల్పు' మంటివి; ధరిత్రిన్ 'సత్యవాణీ సర
స్వతి' యన్వాక్యమ దేల తప్పు? నిజమే వాక్రుచ్చినా వియ్యెడన్'.

సారంగధరుడు చిత్రాంగి వాక్యములకే అర్థాంతర కల్పనము చేయుచున్నాడు.-

టీక,—అతిమోహంబునమించు = అత్యంతమయిన ప్రేమచేత అతిశయించు (=నిన్ను మిక్కిలిగా ప్రేమించునట్టి) తల్లిని, అనారత = ఎడతెగని, సౌఖ్యోన్నతిని చెందఁగోరి - నీ కాసించియున్నాను. సు - కుమారా = సత్పుత్రుడా, రా = రమ్ము, సుతా = సుతుడా, ఆత్మజాకృతిన్ = కుమారరూపమున, వేడుకన్ తేల్పు మంటివి; ధరిత్రిన్ = లోకములో † సత్యవాణీ సరస్వతి = వాక్కు - (ఎప్పుడును) నిజము చెపలుకును, ('సరస్వతి = వాక్కు. సత్యవాణి = A true statement.' బ్రౌను.) అన్ వాక్యము, అదేలతప్పున్ = ఎందుకు అబద్ధమగును. నిజమే వాక్రుచ్చినావు. (నేను నిజముగా నీకు కుమారుడనే. నీవు నిజముగా, అత్యంతమయిన పుత్రమోహమున మించు తల్లివే - అన్నమాట.)

మ. అని పోఁ ‡ గుచ్చెల వీడ, లేనడుము జవ్వాడన్, జగన్మోహన

---

† పూ. టీ.—'సత్యవాణీ సరస్వతీ అన్ = యదార్థవాక్కుగలది సరస్వతియే యనెడు.'

ఈ టీకవలన నేర్పడు భావమేమో నాకు గోచరించలేదు.

‡ శా. పా.—'కుచ్చెలు' ('కుచ్చెల' అని పూ. ము. పా.)

'కుచ్చెల' అను పాఠము తప్పనుకొని 'కుచ్చెలు' అని సవరించినారు. పొరపాటు. 'కుచ్చెల' యనగా కటివస్త్రము. కుచ్చిలి; కుచ్చియ;' అని పాఠాంతరము. (వివరములకు చూ. 3-౧౮౩ క్రింద.)

శాస్త్రిగారికి 'కుచ్చెల' తెలియదు. అందువల్లనే విజ. (1-141) లో కూడా 'సొగసు కుచ్చెల నీటువగలు కన్నులపండు - గలుగ మాయపుఁ గొనఁగలుగఁజేయు.' అన్నచోటగూడా 'కుచ్చెల = కుచ్చిళ్లయొక్క' అనియే టీక వ్రాసినారు.

♦ స్తనకుంభంబులమీఁద హారములు నృత్యంబాడ, లోఁదాల్మి †యూ
డనిఁబాడఁగ, బులకాంకురంబు లొనఁగూడఁ గట్టివాయింతి వే
చని యువ్వాకిటి కడ్డమై నిలిచి కాంక్షఁ బట్టఁగాఁబోయినఁగ. ౯౮

టీక.—అని - పోఁగ = సారంగధరుఁడు - పోబోఁగా, కుచ్చెలవీడఁగ = కటివస్త్రమూడఁగా, లేనడుము - జవ్వాడఁగ = సంచలింపగా. జగన్మోహన స్తన కుంభంబులమీఁదఁగ - హారములు, నృత్యంబాడఁగ = నటింపగా, లోఁగ = మనస్సున, తాల్మి = ఓర్పు. ఊడనిఁబాడఁగ = తొలఁగిపోఁగా, పులకాంకురంబులు - ఒనఁగూడఁగ = శరీరమున పులకలు మొలకలెత్తగా, గట్టివాయింతి=నోటి గండ్రతనము గల ఆ చిత్రాంగి, వేచని = త్వరగాపోయి, వాకిటికి అడ్డమైనిలిచి, కాంక్షఁగ= కోరికతో, పట్టఁగాఁబోయినఁగ = పట్టుకొనబోఁగా.

ఉ. 'అంటకుమీ లతాంగి నను'; 'నంటిన నేమి మనోహరాంగ? నే
నంటు పడంగ లేదనుచు * నంటెదనిన్ను'; 'నటంటగాదు; న
న్నంటఁగఁ జెల్లునే జనకు నంటినపిమ్మట?' ↿ 'నైననేఁడు నీ
యంటున నంటుగామి నెటు లంటును గెంటక మేనఁ బ్రాణముల్?' ౯౯

టీక —(ఈపద్యమున చిత్రాంగి సారంగధరుల సంభాషణము ప్రశ్నోత్తర రూపమున జరుగుచున్నది.—)

సారం.— లతాంగీ నను అంటకుమీ.

♦ శా. పా.—'స్తనగుచ్ఛంబులమీఁద.'

'స్తనకుంభంబులమీఁద' అని పూ. ము. పా. హారములు నృత్యమాడుటకు కుంభములే యనుకూలతరములుగదా?

† శా. పా.—'ఊడని బాడఁగ.'

'ఊడని బాడఁగ' అను నిరనుస్వారరూపము తప్పు. 'ఊడనిఁబాడఁగ' అనుట యొప్పు. దండకము.—"దిగ్భిత్తికల్ పట్టువీడఁగ... వెలుంగూడనింబాడె."

దశా. 4—232.

* శా. పా.— 'అంటెదఁగాని, యటంటగాదు.' ('అంటెదనిన్ను, నటంటగాదు' పూ. ము., తంజ. తా. పా.)

↿ శా. పా.— 'నంటినైన' (ఇది పూ. ము. పా.) 'నైననేఁడు' తంజ. పా.

చిత్రాం.— మనోహరాంగా, అంటిన నేమి? నేను, ‡ అంటుపడంగ లేదనుచుకా = (పరపురుషస్పర్శచేత) మైలపడలేదని, నిన్ను- అంటెదకా = నిన్ను ముట్టిప్రమాణము చేసెదను.

సారం.— అటు-అంటకాదు = నేనట్లనుటలేదు. (మరేమనగా?) జనకునంటిన పిమ్మట, నన్నంటఁజెల్లునే? (అనుచున్నాను.)

చిత్రాం.— ఐనకా = అట్లయినయెడల, నీ అంటునకా = నీతోడిస్నేహమున, అంటుకామికా = సంబంధపడకపోతే (అనగా నీచెలిమిలభింపనియెడల) ప్రాణముల్, గెంటక = చలింపక (=లేచిపోక) మేనకా = నాశరీరమున, ఎటులంటును = ఎట్లునిలుచును! (నిలువవు కావున నేనునిన్నంటుకొనకమాననని భావము.)

---

‡ పూ. టీ. 'నేనంటుపడలేదని యంటుచున్నాను - అనఁగా, పుష్పిణిని కాలేదనుట.'

అంటుపడుటయనగా మైలపడుటగాని పుష్పిణియగుట కాదు. 'అంటుపడుట' లోకములో పురుషులకునుకలదు.—

1. 'అంటుపడు = అశుచియగు' (శ. ర.)

2. 'అంటుపడ్డాడు - he was polluted, he became unclean. అంటుబడ్డవాడు One who is not to be touched.' (బ్రౌను.)

3. వ॥ 'వాఁడువినక యా యువతింబట్టుకొనియె; నంతనదిచూచి నన్నంటిన కతన నంటుపడితివి; సచేలస్నానంబొనర్చి యింటికరుగుము.' (వేంక-మాహా. 4-80.)

4. ఉ॥ 'అంటితివేమొ పుష్పవతియా లతకూన నమైననంటు, నన్నంటకుమున్గదాఁకనని యవ్వలికేఁగిన.' (ఉ. రా. 6. 57.)

5. 'అంటు = మైల' (చూ. సూ. ని.)

'ఆ స్త్రీ పుష్పిణియైనది' అనునర్థమున 'అంటైనది'; 'ముట్టైనది' అనవలెగాని 'అంటుపడినది'; ముట్టుపడినది' అనగూడదు. 'అంటుది - a menstruous woman.' (బ్రౌను.)

మ. 'అభిజాతత్వముగల్గుచాన, సతి, అంటైయుండఁగా దుశ్శదా
రభటిజ గొల్వున కీడ్చితెచ్చి.' (పాండవోద్యోగము.)

క. 'మే లాఋడి పెట్టంగా
మేలా? నిలు † పో వలను సుమీ, చలమేలా?
‖ మేలావర సదూప్రక
మేలా? *వరియింపు' మనుచు మీఁదఁబడినన్. ౯౬

టీక.— మేలు = దైవానుగ్రహమున సంప్రాప్తమయిన యీశుభమును, ఆఋడి పెట్టంగాన్- మేలా = రట్టుచేసి వ్యర్థముకావించుట మంచిదా? నిలు-పోవలదు సుమీ; చలమేలా = నీ కీ మొండి పట్టుదల యెందుకు?, మే-లావు - అర (=అఱ)న్ = శరీరముయొక్క బలము తగ్గినవెనుక, సదూప్రకము-ఏలా = చక్క

---

† శా. పా.— 'నిలుపోపలేఁజుమీ.' — 'నిలుపోవలదు సుమీ' అని పూ. ము. పా. ఉచితతరము.'

‖ శా. పా.— 'మేలావరసుత, తామసమేలా?' (మేలా (మా + ఇలా) వరసుత = మన్మథా.' పూ. టీ.)

'మా = లక్ష్మికిని, ఇలా = భూమికిని, వర = భర్తయైన నారాయణుని, సుత = కుమారుడా = మన్మథుడా' అని పూ. టీ. కర్తలు చేసిన యూహ. చాలా డొంకతిరుగుడు; పైపెచ్చు - అనుచితము కూడాను. నిజానికి సారంగధరుడు రాజనరేంద్రుని కొడుకుగాని, 'మేలావర-సుతుడు' కాడు. ''మేలావర సదూప్రక మేలా?' అని తంజ. పా. ఇందు. 'లావు + అఱన్' అన్నచోట శబ్దాలంకార సౌందర్య నిర్వహణార్థము అలఘురేఫమునకు బదులు లఘురేఫము వాడబడినది. ఆరహస్యమును గుర్తింపలేక పూ. టీ. వారు డొంక తిరుగుడు టీకలు వ్రాసినారు.

* శా. పా — 'రమియింపుమనుచు.' (తక్కిన ప్రతులలోను పాఠమిట్లే యున్నది.)

రమియింపుమనుట కేవలమసభ్యము. కావున శా. పా. సరియైనదికాదు. అసలుపాఠము 'వరియింపుమనుచు' అనియుండునని నాయూహ. ఈపాఠమున అసభ్యత తొలగుటయేగాక కవికత్యంతమిష్టమగు- 'మేలావ; మేలావ' అను శబ్దాలంకారముగూడా సిద్ధించుచున్నది. 'వరించు' అను క్రియకు - పొందు = పరిగ్రహించు అను నర్థమున్నది. "వరించుట - covet = పొందుట." (బ్రౌను)

గీ. ' ...అది తప స్స్థిరతఁబూని, పతివరింపంగనొల్లక బ్రహ్మచర్య
మునవెలింగి యయ్యాశ్రమమున వసించి.' (భా. శల్య. 2-208.)

దనముతో నేమి ప్రయోజనము? (జవసత్త్వము లుడిగినపిమ్మట నెంతటి సుందర దేహమును నిష్ప్రయోజనములగును; కాబట్టి యిప్పుడే.) వరియింపుము = పొందుము అనుచున్, మీఁదన్ పడినన్ – (నాల్గవచరణమున యతి విచార్యము.)

గీ. 'హా మహాదేవ' యని చెవులంటి కేల
వడిఁ గడకుఁ బోవ; నప్పు డవ్వనిత * పనిత
మణిగణోజ్జ్వల కంకణక్వణన మొలయఁ
బట్టుమప్పటి చేఁ జట్టి పట్టుకొనియె. ౯౭

టీక.— కేలన్ - చెవులంటి = చేతులతో చెవులు మూసికొని, పనిత... వము.— పనిత = కొనియాడబడిన ('పణిత పనితాని...స్తుతార్థాని.' అమ.) మణిగణోజ్జ్వల = మణుల మొత్తములచేత ప్రకాశించుచున్న' కంకణ = హస్త భూషణములయొక్క, క్వణనము = శబ్దము, ఒలయన్ = ఒప్పగా. (ప్రశస్తములయిన మణులు చెక్కిన కంకణములు మ్రోయగా - ననుట.)

క. పట్టి చలపట్టి యా రా
పట్టిని గూర్చుండఁ బెట్టి పకపక నగి 'యా
కట్టిఁడి యగు మరునకు ననుఁ
గట్టిడి యొప్పించి యెందుఁ గదలెద వింకన్. ౯౮

టీక.— పట్టి = (ఆసారంగధరుని చేయి) పట్టుకొని, చలపట్టి = మొండిచేసి,- పకపకనగి = 'ఇక నెక్కడికి పోగలవోయి' అని అర్థమగునట్లుగా నవ్వి. కట్టిఁడి అగు మరునకున్ = దుర్మార్గుడైన మన్మథునకు, ననున్, కట్టి + ఇడి – కట్టిడి. (క్త్వార్థేకారసంధి. ప్రాచీనులు సమ్మతించినదే చూ. బాల. శర. పుట. 287-297.) 'కందర్పునకునన్నుఁ గట్టొప్పగించి' (నవనాథ. పు. 46)

* పా. పా.—'రణిత' ('రణిత = ధ్వనిచేయుచున్న - రత్నసమూహములచేత ప్రకాశించుచున్న కడియములయొక్క శబ్దము.' అని పూ. టీ.)

'ధ్వనిచేయుచున్న కడియముల ధ్వని'యనుట యనుచితము. అదియట్లుండగా ముంజేతి కంకణములను– 'కడియము' లనుట సరికాదు. ('జనిత' పూ. ము. పా.; 'పనిత.' తంజ. పా.)

సీ. చూపుకన్నులతికంబు ‡ వాపె మేనది మెచ్చ
గ్రుచ్చి కౌఁగిటఁ జేర్చికొనఁగ వలదె?
చెవులలో నమృతంబుఁ * జిలికె నో రది మెచ్చ
తియ్యవాతెర విందు చేయవలదె?
ఘుమఘుమ వాసనల్ ♦ నిగుడించెఁ గెమ్మోవి
యది మెచ్చి నొక్కి ముద్దాడ వలదె?
యుల్లంబుఁ ≀ గరఁచె నీ యొయ్యార మది మెచ్చఁ
బొసఁగ దానికి నీవి యొసఁగ వలదె?
గీ. రమ్ము సారంగధర వేగిరమ్ము మాని
† కలరవమ్ముల నణకించు కలరవమ్ము
నాదు మొలనూలి గంటల నాదు వినక,
చంట నీయుర మానక, చంట, దగునె?. ౯౯

టీక — మేను = నీ శరీరము, చూపు కన్నులతికంబు - పావెౕ = వాకన్ను

---

‡ శా. పా.—'వాప...మెచ్చి' ('వాపె...మెచ్చి.' అని పూ. ము. పా.) నేను పూ. ము. పా. తీసికొని 'మెచ్చ' అని సవరించినాను (ఇట్లే తక్కిన చరణములలోను.)

* శా. పా.—'జిలుక...మెచ్చి.' ('జిలికె...పూ. ము. పా.)

♦ శా. పా.—'నిగుడంగఁ గెమ్మోవి - యది మెచ్చి మోము.'

'నిగుడు' అకర్మక క్రియ, కావున 'కెమ్మోవి వాసనల్ నిగిడినది' అనుట తప్పు. అది యట్లుండగా కెమ్మోవి వాసనలను నిగిడించినందుకు దానిని ముద్దాడక - 'అది మెచ్చి - మోము ముద్దాడవలదె' అనుట బొత్తిగా తగదు.

'నిగుడించె నెమ్మొగం బదివేను మెచ్చి.' అని పూ. ము. పా.

'నిగుడించి కెమ్మోవి యదిమెచ్చి నొక్కి' అని తంజ. పా.

≀ శా. పా.—'కలఁపఁగా...మెచ్చి.' ('గరచెనీ...మెచ్చి.' అని పూ. ము. పా.)

కలఁచుట' యనగా వ్యాకులపరచుట = క్షోభపెట్టుట. - మరి మనసును కలఁచి (=క్షోభపెట్టి) న వారి కెవరుగాని 'ఈవి' యిత్తురా? 'నీవి' నిత్తురా?'

† శా. పా.— 'కలరవమ్ముల...గళరవమ్ము'

29

లకుగల మాధుర్యమును పోఁగొట్టినది, అది మెచ్చఁగ = ఆమేను మెచ్చుకొనునట్లు, గుబ్బి...వలదె = బిగియాఁగ కౌఁగిలించుకోవద్దా (ఓయీ, నీవు నన్ను నిరాదరించి నను నీమేను మన్నించి నా కనులకానందమును కూర్చినది. అట్టిమేను మెచ్చునట్లు కౌఁగిలించి నాకృతజ్ఞతను నేను తెలుపుకొనవలదా! కాబట్టి కౌఁగిలించుకొననిమ్ము - అని భా. ఇట్లే తక్కినపాదములలోను.); కోరు చెవులలో, అమృతంబుఁ జిలికెఁ = అమృతమధురములయిన పలుకులనునించెను, అది మెచ్చఁగ = అనోరు మెచ్చుకొనునట్లు, తీయవాతెర = కమ్మనినాయధరమును, విందుచేయవలదె? (నా మోవిసందుకొనుము. అని భా.) కెమ్మోవి = నీయెఱ్ఱనియధరము, ఘుమఘుమవాసనల్, నిగుడించెఁ = గుబాళించెను, అది మెచ్చఁగ = ఆయధరము మెచ్చునట్లు, నొక్కి - ముద్దాడవలదె? (నీ యధరమును పంట నొక్కనిమ్ము. అని - భా.) ఒయ్యారము = నీహొయలు, ఉల్లంబుఁ గరఁచెఁ = నామనసున కానందమును కలిగించినది. (కరఁచు = కరగించు) అది మెచ్చఁగ, దానికి = ఆయొయ్యారమునకు, ఈవి = బహుమానము - లేక నీవి = ధనము, ఒసఁగవలదె? (నాపోకముడిని సడలింపుమని - భా.) కావున, సారంగధర, (సంబోధనము) వేగిరమ్ముమాని = తొందరపాటుమానుకొని (అనగా తొందరపడి వెళ్లిపోక) రమ్ము - కలరవమ్ములఁ = పావురములను (=పావురముల కూఁతలను) అణకించు = పరిహసించు, గలరవమ్ము = నాకంఠధ్వనిని (=మణితమును) వాదు, మొలనూలిగంటల - వాదు = శబ్దమును, వినక, - * చంటఁ = నాకుచములయందు, నీయురము, ఆనక = మోపక, (=నన్ను కౌఁగిలింపకయే) చంట = చనుట, తగునే = తగదు.

'గలరవమ్ము - గలగవమ్ము' అని శబ్దాలంకారము కావున 'కల - గళ' అను పాఠము సరికాదు. 'మాని' అనుస్వార్థమువిగాని 'కల' గల - యగుటలో విప్రతిపత్తిలేదు. ఒక్క ప్రయోగము.—

సీ. 'కపురాలవన్నె చొక్కపురాలఁగు వేని - కపురాలఁబోతు బింకంబునణఁచి,
దనరుచులు లోకములనిండఁ దనరుచుండు.' (నరస.)

'గళ' శబ్దము 'గల' యగుటలోను ఆక్షేపములేదు.—

చ. 'పొలసి తటిల్లతాంగి జిగినూపు వెలుఁగులచేఁ గళధ్వనుల్
గల కలకంఠులం గదిమి.' (వసు. 3-67.)

*ప్రా. టీ.—చంటఁ = కుచములతో, నీయురము = నీవక్షస్స్థలమును.'

'నా మణితమును వినక - నా మొలనూలిగంటల మ్రోతవినక - నాయురోజములయందు నీయురమును మోపక పోవుట నీకు తగునా' అని చిత్రాంగి భాషణము.

'చూపు కన్నెటికము' అను నుడికారము నవనాథ చరిత్రములోనిదే.—

'కన్నుల కన్నెటికము కడుంబాయఁ
జెన్నారఁగోర చూచిన ఫలంబయ్యె.' (పుట. 47)

మ. అనినం గాలినశూలము ల్చెవులలో నంటించినట్లైన నూ
నిన పెందిమ్మున సొమ్మసిల్లి, మగుడన్ * వే తేఱి యమ్మంత్రి నం
దనువాక్యమ్ములు నిక్కమయ్యె నని విన్నంబోయి, కన్నీళ్లుగా
ఱ నునుంజెక్కుల, వాతెఱం దడుపుచున్ రాచూలి లోజాలిగన్.

టీక. — దిమ్ము = మనస్సంకటము, మగుడన్ = తిరిగి, వేతేఱి = వెంటనే తెప్పరిల్లి, విన్నంబోయి = వెలవెలపాటునంది. నునుంజెక్కులన్ = నునుపైన చెక్కిళ్లయందు, కన్నీళ్లు, కాఱన్ = ప్రవహింపగా, రాచూలి = ఆరాజకుమారుడు, లోజాలిగన్ = మిక్కిలి దీనముగా.

గీ. పులుకుపులుకునఁ జూచి యక్కలికితోడఁ
బలుకుపలుకున దైన్యంబు ♦ దొలుకఁ బలికె
† 'నన్నుఁ బెనుప నోపు పినతల్లి వనుచు నమ్మి
చెల్లఁబో! యిటు వచ్చిన చెల్లఁగలిగె. ౧౦౧

'వాకుచములతో నీయుగమును ఆనక' అను పక్షమున, ఆనవలసినదియు - ఆనకపోవునదియు, చిత్రాంగియగుచున్నది. కావున కుచములతో అని తృతీయగా చెప్పుట యొప్ప కాదు.

మరియును పూ. టీ. కర్తలు 'ఈపద్యమందు మేను, అమృతము, నోరు, కెమ్మోవి, ఒయ్యారంబును - సారంగధరునివి; చూపు, కౌగిలి, చెవులు, వాతెఱ, మోము, ఉల్లంబును - చిత్రాంగివి' అన్నారు. ఆ లెక్కలో, సారంగధరుని మోము చిత్రాంగి పద్దుక్రింద జమకట్టబడినది; చిత్రాంగి 'నీవి' లెక్కకురాక అసలే యెగిరిపోయినది. మొత్తముమీద శాస్త్రిగారి గ్రంథములో పద్యము - అర్థముకూడా ఒకదారికి రాక అణకలువేయుచున్నవి.

* శా. పా.—'వేతేరి'

'తెప్పరిలు' అను నర్థమున 'తేఱు' శకటరేఫముగాని లఘురేఫము కాదు. (చూ. శ. ర.) పాఠాం.—మగుడన్ దెప్పిర్లి.'

♦ శా. పా.—'దొలఁక' ('దొలుక' ప్రా. శ. ర. పా.)

† పాఠాం.—'నన్ను బెనిచిన పినతల్లి' (రూ. ము.)

టీక.—పులుకుపులుకునన్ = (భయసంభ్రమములతో) మిణకరిస్తూ - చూచి (చూ. శా.) ‡ చెల్లంబో = అయ్యో, ఇటు...గలిగెన్ ఇక్కడికి వచ్చినందుకు కావలసినదంతయూ అయినది. (పినతల్లివని నమ్మివచ్చినందుకు మంచిపనిచేశావు. అని నిష్ఠురము.)

చ. మదిఁ దలఁపన్ విసం దగనిమాటలు నోరెటు లాడెఁ జెప్పఁగా?
నెదిరి మనంబు లోఁ దెలియఁగ * కేమిటి కీవలవంత? దల్లడిం
చెదు మది వానిఁ బో విడిచి చెల్లరె! తల్లియు దైవ మంచుఁ గో
విదులన విందు; నాకు వినవే పరభామలు దోడఁబుట్టువుల్. ౧౦ ౯

టీక.—ఎదిరి మనంబు లోఁతు ఎఱుఁగక = ఎదుటి (వాని) మనస్సును చక్కగా తెలిసికొనక, ఈ - వలవంత = వలపుబాధ, ఏమిటికి = ఎందుకు? † చెల్లరె = అయ్యో, వాని పోవిడిచి = వీడు నాకు కుమారుడుగదా అన్న భావమునుగూడా వదలి. మదిన్, తల్లడించెదవు = క్షోభపడెదవు. తల్లియు - దైవమంచున్, కోవిదులన్ = పెద్దలనుచుండగా, విందున్ = వినియున్నాను. నాకు పరభామలు, తోడఁబుట్టువుల్ = అప్పాచెల్లెండ్లవంటివారు, వినవే = ఈసంగతి నీవు వినలేదా?

మ. వల దమ్మా యిటువంటి ♦ కానిపని యో వామాక్షి, యీ వెఱ్ఱి బు
ద్ధులు నీ కేల ఘటిల్లె నమ్మ? తెగువన్ దుర్భావ లిట్లాడి యీ

---

‡ పూ. టీ.—'చెల్లఁబో = ఆశ్చర్యము'.

'చెల్లఁబో' ఇక్కడ సంతాపార్థకముగాని ఆశ్చర్యార్థకముకాదు.

"చెల్లఁబో = సంతాపమును తెలుపునది" (శ. ర.) "చెల్ల - Alas" (బ్రా.)

* శా. పా.—'ఏమిటికీవలవంతఁ దల్లడించెదు' ('వలవంతన్ = మదనవ్యథచేత'- పూ. టీ.)

ఎదుటిమనసు తెలియక వలవంతనొందుటయే తప్పు. అదియట్లుండగా, నీవు వానిగూడా గణింపక యిట్లు తల్లడిల్లుట అంతకంటెనుతప్పు; అని సారంగధరుడు రెండుతప్పులను వివరించినాడు. కావున, ఆతనివాక్యము నేకముగా నన్వయించుట సరికాదు.

† పూ. టీ.—'చెల్లర = ఆశ్చర్యము'

'చెల్లఁబో' వలెనే 'చెల్లరె' యును సంతాపార్థకమే. ఆశ్చర్యార్థకముకాదు. ('చెల్లర = ఖేదార్థకము' లక్ష్మినారా.)

♦ పాఠాం.—'కానిపనులో.'

కొల నా కేటికిఁ గట్టెదమ్మ? మఱి లోకుల్ విన్న నేమందు ర
మ్మ? లఘుత్వంబుగఁ జూతురమ్మ తగదమ్మా ధర్మమూహింపుమా.

టీక.—ఓ- *వామాక్షి, (స్త్రీ మాత్రసంబోధనము,) కానిపని = తగనిపని, కొల = పాపము. లఘుత్వంబుగన్ = చులకనగా.

క. తమతల్లి పురంధ్రీ జా
త మతల్లి గదా? దదీయ తనుజుఁడ నఁట †హా
రమణీ, యేతఱి నైనను
రమణీయేతరగుణంబు రా నేర్చునొకో? ౧౦౮

టీక.—తమ తల్లి = మాతల్లి, పురంధ్రీజాత - మతల్లి = కుటుంబినీ సమూహమున నుత్తమురాలు, తదీయతనుజుఁడనఁట = ఆమె కుమారుడనట, రమణీ = అమ్మా, ఏతఱినైనను = ఎట్టిసమయముననైనను, రమణీయేతరగుణంబు = మనోజ్ఞము కాని (=చెడ్డ) గుణంబు, రానేర్చునొకో = రాగలదా. (నాకు దుర్గుణము కలుగనే కలుగదు - అనుట)

గీ. ఈతలఁపు ‡నుజ్జగింపు భూమిశునాన
యింకఁ బదివేలు ¶ నేల? నాహృదయ శుద్ధి
యొరు లెఱుఁగరు మదనారి యొకఁడె గాక'
యనుచుఁ ♦దర్జనిఁ జూపి యయ్యనఘుఁ డనిన. ౧౦౯

టీక.— ఈతలఁపును - ఉజ్జగింపు = ఇట్టిచెడ్డకోరికను మానుకో. భూమి

---

* పూ. టీ.—'వామాక్షి' = ఓ సుందరనేత్రి.'
ఈయర్థమనుచితము. (చూ. ౨-౬౯ క్రింద.)

† పాఠాం.—'తా రమణీయ గుణమువిడిచియు, రమణీ నాకితర గుణము రానేర్చునొకో.' (తంజ. ప్రతి)'...తదీయ తనయుఁడ, దనకో...' (పూ. ము.)

‡ పాఠాం.—'వేసిపెట్టు' ¶ 'పదివేలు వచ్చె' ♦'తర్జించిపలికె'
నవనాథచరిత్రమున నిట్లున్నది.—

"వదలు మీతలఁపు భూవల్లభునాన
పదివేలునేల; నాభావసంశుద్ధి
మదనాంతకుఁడు తక్క మనుజులెర్గుదురె." —(పుట. 48.)

కుసాన = ఇందుకుతప్పితివా- రాజుతోడు. (ఒట్టుపెట్టుట.).— మదనారి = ఈశ్వరుడు.— తర్జని = చూపుడువ్రేలు.

శా. ఆనీలాలక † లేఁతనవ్వొలయు నిట్లన్ గ్రమ్మఱన్, 'నన్ జగం
బా నామేలన నీవ తెల్పుకొన నేలా నీకునింబుల్? సతీ
సూనుగ్రామణి వౌదు; నీహృదయ మిచ్చోఁ గంటి; నే దేవతం
గా, నే నీకినతల్లిఁ గాను, విభుభోగస్త్రీని భావింపఁగన్. ౧౦౬

టీక.— ఆ నీలాలక = ఆ చిత్రాంగి, లేఁతనవ్వు- ఒలయన్ = నిర్లక్ష్య సూచకమయిన తేలికనవ్వు కనుపింపగా,— ఇట్లన్ = ఇట్లనెను. సతీ...వౌదు = పతివ్రతా పుత్రులలో మేటివగుదువు.— విభు = రాజుయొక్క. భోగస్త్రీని= ఉంపుడుగత్తెను.

క. భావజుని బారిఁ బడుచో
వావిఁ దలఁప నేల? ధర్మవర్తనమేలా?
నీ వింత యేల వెనఁగెదు?
నే విడ, నాకన్నులాన నినుఁ గూడ కిఁకన్. ౧౦౭

టీక.— భావజుని బారిన్ పడుచోన్ = మదనబాధలో తగులుకొన్నప్పుడు.- నాకన్నుల+ఆన = నాకండ్లతోడు, నినుంగూడక - ఇఁకన్-నే, విడన్ = నిన్ను విడిచిపెట్టను.

గీ. తక్కునుదువుంలు విడుపుదు, పెక్కు లేల?
యొకగడియమాత్ర ‡ మిట గూడి యున్నఁజాలు'
ననుచుఁ గదియంగఁ దలఁపు మాయంగఁ దిప్పు
నాకలికితోడ ధీరతి నాతఁడనియె. ౧౦౮

టీక.— ఒకగడియ (సేపు) మాత్రము, ఇట = ఇక్కడ, కూడియున్నన్-

† పాఠాం.— 'తీఁగె'

‡ శా. పా.— 'ఇటుగూడి' (ఇది పూ. ము. పా.)
అప్పటికి కూడియుండలేదు కావున 'ఇటు' అనుటపొసగదు. 'ఇఁక' అని వేరొక పాఠము.

చాలును, అనుచున్, తలుపు- * కదియంగ- మూయంగఁ బూను = తలుపు పూర్తిగా మూయుటకు యత్నించుచున్న. అకలికితోడన్ = చిత్రాంగితో, అతఁడు, ధీరతన్ = ధైర్యముతో, ఇట్లు - అనియెను.

చ. 'వడి నరపాలు భోగసతి వావ్రుఁ నాకుఁ బనేమి యంటి' 'వం
గడమున కెల్ల సొ'డ్డనినఁ 'గాదటు నే నలచిన్ననాఁడ వే
ర్పడితి' నటన్నఁ బోవునె స్వభావము? తల్లివి నాకు; నే క్రియం
బడఁతుక నీవు ♦ వావి చెడు మందు? మహిం గలదమ్మ యెందులన్?

టీక.— భోగసతిన్ = ఉంపుడుగత్తెను. వంగడము = వంశము. సొడ్డు = తప్పు (= అంకు). స్వభావము = సహజగుణము. వావి యే క్రియన్ చెడుమందు = ఎట్లు వావిచెడుమనెదవు? ఎందులన్ = ఎక్కడగానీ, మహిన్ = లోకములో, కలదమ్మ = ఇంతటి అన్యాయము కలదటమ్మా; (లేదని భా.)

---

* పూ. టీ.— 'కదియంగన్ = పొందుటకు'

అప్పటిప్రయత్నము తలుపుమూయువరకే గాని - 'పొందు' దాకా లేదు. ఈసారంగధరకు పూర్వోత్తర రచనలు చూచినచో ఈవిషయము తేలగలదు.

" చతురత నీతోడి సరససంభోగ - లీలఁ దేలక వదలి చనిపోలేను,
వాలాయ మిఁక నని వాకిలిమూయఁ - దివుచు చిత్రాంగితో ధీరతఁ బలికె."
(నవనాథ. పు. 48.)

" చలము సేయకుమని చక్కనిమేడ, తలుపుమూయఁగఁ బూనుఁ
దత్తఱంబునను." (బా. శం. సారంగ. 1-615.)

" కావున నన్ మఱుని కాఁకలఁ గుందనీక, యనుచు వాకిలిమూయ నటునిటుఁ
జూచు, వనితచొప్పెఱిఁగి భూవరసుతుడప్పుడు." (కూ. తి. సారంగ. పు. 17)

♦ శా. పా.— 'వావి చెడ మందు'— అన్ని ప్రతులలోను ఈపాఠమే యున్నది. పూ. టీ. వ్రాతప్రతిలో 'వావిచెడన్ = వరసదప్పు, మహిన్, మందు = ఔషధము, కలదమ్మా = కద్దాతల్లీ' అని యున్నది. కూచిమంచి - తిమ్మకవియు, ఈపాఠమునే గ్రహించి,— 'శివశివా మఱి వావిచెడమందుగలదె' అనియే అన్నాడు.

కాని, వావిచెడుట ఒక జబ్బు కాదు కావునను, మందున్నచో వావిచెడుటకు సారంగధరుడు సిద్ధపడినట్లు అర్థమగును కావునను, మందు ప్రస్తావమంతయుచితముగా నాకుతోఁచలేదు. అందువలన 'వావి యే క్రియంజెడుమందు'— అని సవరించినాను.

తల్లి, 'నేను రాజుగారికి ఉంపుడుగత్తెను గాని యిల్లాలిని కాదు. కావున నాకు వానితో పనిలేదు' అనెదవుగాని అది యతుకనిమాట - ఎట్లనగా, 'మీకులానికి తప్పు' అనగా, ఒకడు - 'నేను చిన్ననాడే వేరుపడ్డా' నన్నాడట! వేరుపడినంతమాత్రాన కులానికి గలిగిన తప్పుపోవునా! అట్లే, నీవు భోగకాంతవగుదువుగాక; మాతండ్రి సంబంధమున నాకు తల్లివి కాకపోవుటెట్లు! నన్నెట్లు వావిచెడుమనెదవు! అది జరుగనిమాట' అని తా.

క. వల దిటువలెఁ గర్కశరీతి
పలుకులు పలుకంగ, నింత పదరం దగునే?
తలపోసి చూడు మెన్నఁగ
నెలఁతా! రత్నాంగి యొకటి? †నీవొకటియునే? ౧౧౦

టీక — కర్కశరీతి పలుకులు = కార్యాసక్తిచేత నౌచిత్యమును పాటింపని మాటలు. ఇంత పదరఁ దగునే = ఇంతగా తొందరపడవచ్చునా?

క. కాయములుఁ *గోమరుఁ దిమురపుఁ
బ్రాయములుఁ దలంప నస్థిరంబులు; వీనిన్
స్థాయిగ నమ్మి యకృత్యము
సేయఁగఁ బూనెదవు మీఁది సిలుఁ గెఱుఁగవుగా!. ౧౧౧

టీక.— కాయములు = దేహములు, కోమరు-తిమిరపు- ప్రాయములు = పడుచు దనపు పొగరుతోడి వయస్సును, అస్థిరంబులు = చంచలములు (కలకాలము నిలుచునవి కావు) వీనిన్ = అట్టి చంచల విషయములను, స్థాయిగన్ = స్థిరముగా నుండునవి అని, నమ్మి, అకృత్యము = చేయరాని పనిని, చేయఁగఁ బూనెదవు. మీఁదిసిలుఁగు = ఆపైనివచ్చు ఆపదను. ఎఱుఁగవు గదా!

---

† పా. పా.—'నీవొక్కటియే' ('నీవొకటియునే' పూ. ము. తంజ. తాళ. పా.)

* పా. పా.—'కొమిరె, తిమిరపు' ('కొమిరె = ఒకమారి (చిత్రాంగి) అని పూ. టీ.)

సారంగధరుడు పినతల్లిని - ఒకమారి, అని పిలిచినట్లు టీకాకర్తలకు తోచుట వింత. మరియు, 'కొమిరె' అనుపదమునకు 'యౌవనవతి'యన్న యర్థ మొక

ఆ. వె. ఇపుడు ధైర్యమూని యిసుమంత పువ్వుకో
దండధరునిబాధ తాళలేవు;
పాప మెంచి మీఁదఁ బటుకార్లఁ బట్టించు
దండధరునిబాధ తాళఁ గలవె? ౧౧౨

టీక.—ఇపుడు, ఇసుమంత=కొంచెమైన, పువ్వుకోదండధరుని = పూవింటివాని (=మన్మథుని) బాధ, తాళలేవు. మీఁదన్ = పరలోకమున, పాపమెంచి = నీవుచేసిన చెడ్డపనిని విచారించి, పటుకార్లఁబట్టించు = ఇనుపపట్టుకార్లతో పట్టి నొక్కించు, దండధరునిబాధ = యమబాధ, తాళఁగలవె?

తల్లీ, ఇప్పుడు, సుకుమారములయిన పూలదెబ్బలకే తాళజాలనిదానవు, పిమ్మట కఠినములయిన యినుపపట్టుకార్ల నొక్కులకెట్లు తాళగలవు? తాళజాలవు కావున సిట్టితలపుమానుకో, అని తా.

తప్పుచేసినవారిని కట్టివేసి పట్టుకార్లతో పట్టి నొక్కి బాధించుట పూర్వకాలమున నొక తెరగుశిక్ష.—

వ. "నరకంబులయందు...పట్టుకార్లం బట్టించియు...బాధపెట్టుదురు."
—కాశీ. 3-156.

వ. "‡సున్నము మెత్తుటయుం బట్టుకాఱులం బట్టుటయు సౌధ సౌవర్ణ భూషణాది నిర్మాణంబులయందు." (ఆముక్త. 4-187)

టియున్నది. యౌవనవతియు_ మదవతియునైన చిత్రాంగిని, కామమెసరేగి కన్నుమిన్నెరుగక మాటలాడుచున్న సమయమున - 'కొమిరె' అని సంబోధించుట యెంత యపాయకరము? 'కొమరు - తిమిరపు - ప్రాయములు' అని సరియైనపాఠము పూ. ము. నను,— మద. తాళ. ప్రి. లోనున్నది. 'కొమరు' విశేషణము. (కొమిరె శబ్దమే వ్యుత్పత్తియందు 'కొమరు' గా మారునని శ. ర. కర్త చెప్పియేయున్నాడు.) 'కొమరుం బ్రాయము' (కళా. 4-46) 'తిమిరంపు వయసు' (మను. 4-88) అని, కొమరు తిమిరములను ప్రాయమునకు విశేషణములుగా వాడుట పరిపాటి. అంతేకాక, 'కాయములు - ప్రాయములు, అస్థిరములు' అని చెప్పుచోట కవియైనవాడు ఆ రెండుపదములకునడుమ 'కొమిరె' అని యొక సంబోధనమును పెట్టుకొనుట సరి కాదు. ఇట్లన్నివిధములను 'కొమిరె' పాఠము అసాధువేయగుచున్నది. సూ. ని. ఈ పాఠమునే కైకొన్నది.

‡ శా. పా.—'సున్న మెత్తుటయు' (సున్నము ఎత్తుట, మోయించుట' అని

మ. ఖరభానుప్రియసూనుఁ † డెప్పుడొ నినుం గారించునే కా; విభుం
డఱచేలోపలి నిమ్మ ¶ పంటివలె నత్యాసక్తి మన్నింప సౌ
ఖ్యరసైకస్థితి నుండి కావరమునన్ గన్గాన కాపత్పరం
పరలం బ్రుంగెద వేల, యయో! విధిఁ దరింపన్ నీతరంబే మహిన్? ౧౧౩

టీక.—ఖరభానుప్రియసూనుఁడు = సూర్యునికొడుకు = యముఁడు (ఖరభానుఁడు = తీక్ష్ణములయిన కిరణములు కలవాఁడు. అట్టివాని కొడుకనుటచేత మిక్కిలి తీవ్రముగా బాధించువాఁడని, సారస్యము.) ఎప్పుడో = ఏదో యొకదినమున, నినున్, ‡ కారించునే కా = బాధించనే బాధించునుగదా!, విభుండు = భర్త, అఱచేలోపలి నిమ్మపంటివలెన్ = అరచేతిలో నిమ్మపండువలె (ఇది ప్రేమను తెలుపు లోకోక్తి) అత్యాసక్తిన్ = మిక్కిలి ప్రేమతో, మన్నింపన్ = గారవించుచుండగా, సౌఖ్యరసైకస్థితిన్ - ఉండి = సుఖముగానుండి, కావరమునన్ = ఒడలిపొగరుచేత, కన్గానక, ఆపత్పరంపరలన్ = అనేకాపదలు తటస్థించునట్లు, ప్రుంగెద వేల = ఎందుకు మిడిసిపడెదవు! (నీ యీ దుశ్చరితము నెరిగినచో రాజు నిన్ను దండించును గాని మన్నించఁడు.) అయో, విధిన్ తరింపన్ = తలవ్రాతను తప్పించుకొనుట, నీ తరంబే? = నీవశమా?

చ. అనవుడు నవ్విశాలతరశాక్షి కటాక్షములందు నంకురిం
చిన ♦ కినుకన్ బటాబయలు సేయక నవ్వుముసుంగు వైచి యి

సంజీవనీటీక.)— ప్రాతము, అగ్రము, రెండును అసాధువులే. శత్రు ‘శరీరమునకు సున్నము మెత్తుట’ గాని, సున్నము (గంపకుపోసి) నెత్తికెత్తి మోయించుట కాదు.

† వా. పా.—‘ఇప్పుడు’ (‘ఎప్పుడు’ పూ. ము.; తంజ. పా.)
ఇప్పుడు (=బ్రతికియుండగానే) యముడు బాధించుననుట సరి కాదు.

¶ పాఠాం.—‘నిమ్మపండువలె’

‡ పూ. టీ.—‘గారించునే కా = బాధపెట్టునుగదా.’

ధాతువు ‘కారించు’ గాని ‘గారించు’ కాదు. (మా. శ. ర.) “కారించుట To inflict, kill or distroy” (బ్రౌను.)

♦ పాఠాం.—‘యలుకన్’

ట్లను నతని గనుంగొని; యనంగునిమామ వెలుంగుసానఁ దీ
రిన † కరవాఁడితూపుఁగికురించిన యోర మిటారి చూపునన్. ౧౧౪

టీక.— విశాలతరళాక్షి = (విశాలములును చంచలములును నైన కన్నులుగల-) ఆ చిత్రాంగి కటాక్షములందు = కడకన్నులయందు, అంకురించిన కినుకన్ = మొలక యెత్తిన కోపమును, బటాబయలు సేయక = పూర్తిగా వెలువరింపక, నవ్వు ముసుంగు వైచి = నవ్వుతో కప్పివేసి - (అనగా తనకువచ్చిన కోపము బయటపడకుండానవ్వి) అనంగునిమామ వెలుంగుసానన్ = (మన్మథుని మామయైన చంద్రుని కాంతి= వెన్నెల యను సానమీద, తీరిన = చికిలియైన, కరవాఁడితూఁపున్ = మిక్కిలి పదనైన బాణమును, కికురించిన = వంచించిన అనగా జయించిన - (ఉపమావాచకము) ఓర మిటారి చూపునన్ = సొగసు గర్వముతోగూడిన వాలుచూపుతో, కనుంగొని ఇట్లనన్ = ఇట్లుపలికెను.

ఆ చిత్రాంగి, తనకువచ్చిన కోపము తెలియబడకుండునట్లు ప్రౌఢముగా నవ్వుచు, సానబట్టిన మదనసాయకముకంటెను తీవ్రమైన ఓరచూపుతో చూచి యిట్లు పలికెను; అని తా.

ఉ. 'ఎన్నఁడు నేర్చినాఁడవుర యీ మటుమాయపుమాట లీవు? నా
కిన్నిదలంప నేమిటికి? నిప్పుడు దోసము పెద్ద చేసి, యా
దున్నవయాళికానిఁ గడు * దొడ్డగఁ జెప్పి, భయంబు సూపి, చ
క్కన్నను దుద్దు వెట్టి, యిటుకంగఁ దలంచెదు; మానుమీవగల్.

టీక.—మటుమాయపుమాటలు = మిక్కిలి మాయలమారిమాటలు - (మాయము + మాయము = మటుమాయము.) దోసము పెద్దచేసి = ఇదియొక పెద్దదోషముగా ఉగ్గడించి, ఆ-దున్నవయాళి కానిన్ = (దున్నపోతు నెక్కు-వానిని=) యముని, కడున్ దొడ్డగఁజెప్పి = మిక్కిలి గొప్పగా చెప్పి, భయంబుచూపి = వెరపుగల్పించి, (భయపెట్టి), ననుదుద్దువెట్టి =నన్ను మోసముచేసి ‡ చక్కన్ ఉటుకన్ తలంచెదవు =

† శా. పా.—'కఱవాఁడి' ('కరవాడి' ప్రా ము;) కరము + వాఁడి = కరవాడి' సూ. ని.

* పాఠాం —'దొడ్డుగ'

‡ రూ. టీ.—'చక్కన్ = చక్కఁగా, ననున్ = నన్ను (చక్కన్నన్ = మన్మథుని - అనియోని). దుద్దు పెట్టి = మోసముచేసి.'

చక్కఁ బరుగెత్తవలెననుకొనుచున్నావు. ఈవగల్ మానుము = ఈవగలన్ని మానవోయ్.

'<u>దుద్దుపెట్టు</u>' (జాతీయము - శ. ర. లో లేదు) 'To evade, elude' (బ్రౌను.) 'చక్కఁ - ఉఱుకుట' ఇదియును జాతీయమే. 'వాఁడు చేతులు జాడించుకుంటూ చక్కఁ బోయినాఁడు; పోయినవాఁడు పోయినట్లే చక్కఁ వచ్చాఁడు' అని వ్యవహారము. "చక్కఁ బోయినాఁడు— he departed straightway. He went away. దర్శనము చేసి చక్కఁ వస్తాను. I'll visit him and return at once" (బ్రౌను.)

గీ. 'నినుఁ † గలఁచు భర్త కోపగాఁ' డనఁగ నేల?
'‡ కోల బుజమున నిడి దున్నఁ దోలువాఁడు';
'♦ అవ్వ' యన నేల? రాజౌనొ? రడ్డి యౌనొ?
నాఁటికి; కిపు డేమి రారావెయేటికి * కలఁచ? ౧౧౬

టీక.— కలఁచుట = బాధించుట; ‡ కోల బుజముననిడి దున్నఁ దోలువాఁడు = దండమునుధరించి - దున్నపోతునెక్కి సవారిచేయువాఁడు, అనఁగా యముఁడు, (యమునికి ఆయుధము దండము; వాహనము మహిషము.)— 'కొయ్య బుజానపెట్టుకొని - దున్నపోతును తోలుకొనిపోవువాఁడు - అనఁగా, సేద్యగాఁడు, (అని అర్థాం) ♦ అవ్వ = (లోకమున) నింద, రడ్డి = రెడ్డి. అలఁచుట - ఏటికి = ఎందుకు తిప్పలు పెట్టెదవు?

'చక్కఁగా నన్ను మోసముచేసి' అనుట సరికాదు. 'చక్కఁ' ఉఱుకుటకు విశేషణముగాని దుద్దుపెట్టుటకు కాదు.— చక్కని + అన్న = చక్కని యన్న; చక్కనన్న, అగునేగాని 'చక్కన్న' యెన్నటికిని కాదు. 'చక్కని + అయ్య = చక్కయ్య; చక్కని + వాఁడు = చక్కవాఁడు' అనురీతి సంధి కార్యములు విన నింపుగానివి. శాస్త్రవిరుద్ధములున్నూ.

† శా. పా.—'కలయుభర్త'

కలయుభర్త; కలయునిభర్త, అని భర్తలిరువురుండరు. 'కలఁచు - భర్త' అను పాఠము, పూ. ము. వను, తంజ. మద. వ్రాతప్రతులలోనునున్నది. ('ననుఁ గలఁచు' అని, పాఠాం.)

* శా. పా.—'అలఁపఁ' (అలఁచ - పూ. ము.; తంజ. తా. పా.)

‡ పూ. టీ.—'కోల... వాఁడు = సేద్యగాఁడు' అని మాత్రమే.

♦ పూ. టీ.—'అవ్వ = కలహము'

'నీభర్త కోపగాఁడు; నిన్ను బాధించును; యముఁడు నిన్ను నరకమున మిక్కిలి కష్టపెట్టును; నీకు లోకమున పెద్ద నింద కలుగును;' అని నీవు నన్ను బెదరించుట యెందుకు? నాఁటికి (=పాపవిచారణకాలమునాటికి) రాజేయగునో రెడ్డేయగునో ఆమాటలతో నిపుడేమిపని? రావోయి, నన్నెందుకు బాధించెదవు.—అని, తా. 'రాజో- రెడ్డో' అని లోకోక్తి. లోకములో - రాజు - రెడ్డి, న్యాయాధికారులు. ప్రకృతమున చిత్రాంగిని విచారించి దండించు భర్త - 'రాజు'; నరకమున శిక్షించు యముఁడు (దున్నను తోలువాఁడుగావున) 'రెడ్డి' యని చమత్కారము.

క. ఇక్కల్ల వెలిసి విభుఁ డిం
కొక్కప్పుడు సేయుచేఁత కొప్పితిఁ; బని లే
దెక్కడితగ? వెక్కడికొల?
యెక్కడి వావేల? కొమ్మ లెవ్వరి సొమ్ముల్? ౧౧౮

టీకా.— ఇక్కల్ల = ఈతప్పుపని, — తగవు = ధర్మము; కొల = పాపము; వావి = వరుస; ఏల = లేనిపోని ధర్మవిచారములెందుకు? కొమ్మలు = స్త్రీలు, ఎవ్వరి సొమ్ముల్ = ఒకరి సొత్తా? (వావి + ఏల = వావేల.)

గీ. వలచి పట్టినఁ దాలిమి వదల కిప్పు
డెన్ని చెప్పెదు తగవు * లీ వేకతమున!
మొనసి యూరకె రతిరంగమునకు రాని
సుద్దు లివి యేల చాలించు ‡ సుగుడి వౌదు. ౧౧౯

కలహామెవరికి! ఎవరితో? 'అవ్వ' కు కలహము అను నర్థముకలదా? లేదు. "అవ్వ =నింద" (శ. ర.) "అవ్వ ill fame, bad name. Clamour, disturbance. అపకీర్తి. రచ్చ. రట్టడి" (బ్రౌను)

* పాఠాం.— 'తగవు-వివేకితనము.' (శ. ర. చూ. 'సుగుడి.')

‡ శా. పా — 'సుగుణివౌదు.' ('సుగుణవౌదు' పూ. ము. పా.)

'సుగుణి'; 'సద్గుణి' యను రూపము లసాధువులు. సుగుణములు కలవాఁడు 'సుగుణుడు' కాని 'సుగుణి' కాఁడు. శ.ర.లో. 'సుగుడి' అను పదముక్రింద చూపబడిన ప్రయోగములలో ఈ పద్యమునొకటి. కావున శా. పా. తప్పు. 'సుగుడి' పాఠ మొప్పు.

టీక.—కలచిపట్టినఁ = పేర్మించి ఆశ్రయింపగా, తాలిమి = ఓర్పు, వదలక, ఈవు = నీవు, ఏకతమునఁ = ఈ యేకాంతసమయమున, మొనపి = అది యొక పనిగా పూనుకొని, తగవులు = నీతులు, ఎన్ని చెప్పెదు = ఏకరువు పెట్టెదవు, రతిరంగమునకురాని సుద్దులివి=(జాతీయము) ఇవి పనికిమాలిన మాటలు. (సురత క్రీడ కుపకరింపని ప్రసంగములు అని, భా.) ఏల = ఎందుకు? సుగుడివి- ఔదు = మంచి బుద్ధిమంతుడవగుదువు. చాలించు = అప్రసంగములు కట్టిపెట్టుము.

క. ‡వలవదురా రతి మరునకు?
వలవదురా రంభ యక్షవరసూనునకుఁ?
వలవ దురాశలఁ బెట్టఁగ
వలవదు రా వట్టి ♦జాలి వార్తలు †విడరా. ౧౧౯

టీక.—రతి = రతీదేవి, మరునకుఁ = మన్మథుని; యక్షవరసూనునకుఁ = నలకూబరుని. రంభ, వలవదురా = కామించలేదటరా? వలవఁ = స్త్రీ కామిం

‡ శా. పా.—'వలవదుగారతి - 'వలవదుగా రంభ'. (ఇది పూ. ము పా.) 'వలవదుగా = మోహింపలేదా' అని పూ. టీ.

మద. తంజ. వ్రాతప్రతులలో 'వలవదురా' అను పాఠమున్నది. పద్యమున క్రింది రెండు చరణములయందువలెనే పై రెండు చరణములందును 'వలవదురా' అని యమక ముద్దిష్టము. కావున శా. పా కంటెను వ్రాతప్రతులపాఠము రుచిరతరము. 'వలవదుగా = మోహింపలేదా' అను అర్థము సమర్థము కాదు.

♦ శా. పా.—'జోలివార్తలు' (ఇదియును - పూ. ము. పాఠమే) అర్థమే మో? పూ. టీ. లో లేదు. 'జాలివార్తలు' అని తంజ. పా.

తంజ. పా. సరియైనదని యీక్రింది పంక్తులు చెప్పుచున్నవి.—

'మంచివాఁడవునీవు మరవుమీ వట్టి
జగజాలిమాటల జరిపెదుపొద్దు' (నవనాథ - పు. 49)

† శా. పా —'విడుమీ.' ('విడురా' అని పూ. ము. పా.)

స్వాతంత్ర్యమును వైకొని రాకొట్టిపిలుచు పట్టున 'విడుమీ' అను పాఠము కంటెను 'విడరా' అను పాఠముచితతరముగదా? 'విడురా' అనుట తప్పు. ('వినురా; కనురా; చేయురా, ఇత్యాదు లసాధువులు.' సులభవ్యా. క్రి. ౨౮.) "ఏలరయీ చలంబుడిగిరోలర." (మను. 3-93) "ఏలగ యింత వింతచలమేలర నన్ను" (శివ లీలా. 2-68)

చగా, దురాశలఁబెట్టఁగన్ = అడియాసల పాలుచేయుట, వలవదు - వద్దు (= పనికిరాదు) రా = రమ్ము. వట్టిజాలివార్తలు = పనికిమాలిన విషాదకర కథలు, విడరా = విడిచిపెట్టరా.

'మరునకు వలచు' - 'వలకూబరునకు వలచు' అను పలుకుబడి గౌరనదే.—

'వలచుట కష్టమా? వలవదేరంభ, నలకూబరునకును? నలమహీపతికి
వలవదె దమయంతి? - నలరాజునకును, వలవదె రతిదేవి? - వలపేమిచేసె?

(నవనాథ - పు. 49)

సీ. దారువనస్త్రీలఁ దగిలెఁ గాని, య దేమొ
నీవలె ముక్కంటి నేరఁ డయ్యె;
గారాబుఁ† గూతురిఁ గవిసెఁ గాని, య దేమొ
నీవలెఁ బరమేష్ఠి నేరఁ డయ్యె;
అలయహల్యాకాంత నంటెఁ గాని, య దేమొ
నీవలె జంభారి నేరఁ డయ్యె;
గురునియిల్లాలితోఁ గూడెఁ గాని, య దేమొ
నీవలె నుడురాజు నేరఁ డయ్యె;
గీ. వారికంటెను హెచ్చైనవాఁడ వౌర!
నీకుఁ గలబుద్ధి వారికి లేకపోయె;
నీవు నాఁటికి లేక పోయితివి గాక,
చేరి వారలమోజలు చెఱుప లేవె?, ౧౨౦

వేంకట్రాయశాస్త్రిగారి వ్రాతలలో 'చేయురా - పాడురా - అడుగురా' అను రూపములే కనఁబడుచున్నవి. "ఓసి బాణా - బాణా, వరమడుగురా, అడుగురా, అని దీనముగా బతిమాలుకొనఁగా." (ఉష - పు. 13)

† శా. పా.— 'కూఁతునే' ('కూతు రిగదిసి' పూ. ము. పా. 'కూఁతురు' తంజప్రతులపాఠము.)

చిన్నయసూరి 'కూఁతురి నిత్యాదిరూపంబులు గ్రామ్యంబులని యెఱుంగునది' (బా. అచ్చి. ౯) అన్నాడు గనుక శాస్త్రిగారు 'కూఁతురిన్' అను పూర్వపాఠమును 'కూఁతునే' అని దిద్దివేసినారు. దిద్దుట పొరపాటు. అథర్వణుడు; అహోబలపండితుడు-

టీక.— ముక్కంటి = ఈశ్వరుఁడు, దారువనస్త్రీలన్ = దారుకావనమున నున్న మునిపత్నులను.— పరమేష్ఠి = బ్రహ్మ, గారాబుఁగూఁతురిన్ = ప్రేమ పాత్రమయిన బిడ్డను (సరస్వతిని), జంభారి = ఇంద్రుఁడు, అహల్యాకాంతన్ = గౌతముని భార్యయైన అహల్యను.— ఉడురాజు = చంద్రుఁడు, గురుని యిల్లాలితోన్ = బృహస్పతి (గురువుగారియొక్క - అనియును) భార్యయైన తారతోను.— కలిసిరిగాని, నీమాత్రము ధర్మము నెరుఁగకపోయితిగదా! నాఁడు నీవేయున్నచో - వారి ఓజలు = బుద్ధులు, చెలుపలేవె = చెడఁగొట్టియుండవా?

ఉ. నావుడు నిట్లనున్ సుజననాయకుఁ డీ వెడమాట లేల త
ల్లీ వినవమ్మ యీజగము లెల్ల సృజింప భరింప నోంపఁ జా
ల్దేవత లెట్లు వర్తిలిన లె స్సవు†గాకవి ‡ చెల్లవొడ్లకున్
నీ విపు డెన్నురంభ, రతి, సీగతిఁ బుత్త్రిలఁ బల్మిఁ బట్టిరే? ౧౨౧

టీక.— సుజననాయకుఁడు = సుజనశ్రేష్ఠుఁడైన సారంగధరుఁడు, ఇట్లనున్ = ఈరీతిగాపలికెను. తల్లీ, ఈజగములెల్లను, సృజింపన్ = పుట్టించుటకును, భరింపన్ = పోషించుటకును, నోంపన్ = నశింపజేయుటకును, చాల్ = సమర్థులయిన, దేవతలు, ఎట్లు వర్తిలినన్, లెస్స + అవుంగాక = చెల్లుఁబడియగునుగాని, అవి = ఆవర్తనలు, ఒడ్లకున్ = ఇతరులకు, చెల్లవు = తగవు.

క. §మన నేరవు పతిమతి రాఁ
గన నేరవు సుగతి; తగవు గాదన్న సహా

మొదలగు వైయాకరణులు 'కూఁతుఁన్' అనవచ్చునన్నారు. వ. సు. కర్త మొదలగు కవులు - అనియునున్నారు. (వివరములకు చూ. బాల. శర. పు. 23.)

ఇంకొక్క ప్రయోగము.—

మ. "పెండ్లికూఁ, తుకిఁగావించి పేటాంద్రుఁ మహీధ్ర
త్పుత్రిన్ బ్రమోదంబునన్" కులశేఖరమాహాత్మ్యము. 4. ఆ. (సూ. ని.)

† శా. పా.—'గాకివి' (ఇది, పూ. ము. పా.) 'ఁగాకపి' తంజ. తా. వా. ఉచితతరము.

‡ శా. పా.— 'చెల్లవేఁకిన్' ('చెల్లవొడ్లకున్' పూ. ము; తంజ. పా.— ఉచితతరము.)

§ శా. పా.—'మన నేరవు; పతిమతిరాఁ గన నేరవు సుదతి;'—

యన నేర, వెంత జెప్పిన
విన నేరవు, చాలుఁ జాలు విడు పోవలయున్. ౧౨౨

టీక.—పతిమతిరాన్ = భర్త మనసువచ్చునట్లు (అనగా అతనికి నీపై ననుగ్రహము కలుగునట్లు) మననేరవు = వర్తింపనేరవు.—(మను = వర్తించు. శ. ర. 'లో, కుల చిత్రములకు వేఁగగు, కొలఁదిమనన్ గుంతి పెద్దకొడుకున కమరున్.' విరాట. 2–190. 'ఇట్లుగామనిన వామయెవామ' వసు. 6–57).— సుగతిన్ = మంచి మార్గమును, కననేరవు = నీకై నీవు తెలిసికొనలేవు. తగవుకాదన్నన్ = ఇది ధర్మము కాదని చెప్పినను, అహా. అననేరవు = అఁహా, ఇదియిట్టిదా యని గ్రహింపజాలవు. ఎంత చెప్పినను విననేరవు.

క. అని పల్క నతని తాల్మికి
మనమున నెఱి విఱిగి చాల, మఱియును గలిఁ బో
సిన ♦ వెనుక నుట్లకడఁ జూ
చినగతి నను, నతివ; యాస చెడ్డది గాదే! ౧౨౩

టీక.—అని, పల్క = పలుకుమన్న, అతని - తాల్మికిన్ = తనకు లోబడని ఆ సారంగధరుని మనోనిగ్రహమునకు, మనమునన్ - నెఱివిఱిగి = ఉత్సాహము చెడి (=ధైర్యము సడలి) యును, కలిపోసినవెనుకన్ = (అన్నములో) పుల్లనీళ్లు పోసినతరువాతగూడా, ఉట్లకడన్ చూచినగతిన్ = (పెరుగుకొరకు) ఉట్లవంక చూచినవిధముగా, అతివ = ఆత్రాంగి, అనున్ = ఇట్లనెను. ఆస చెడ్డది కాదే = ఆశ చెడ్డదిగదా (అవునన్నమాట)

క. ఱాయైనఁ గరఁగు నేనిపు
డీ యాడినమాటలకు నొకింతఁ గరఁగ వే
మోయి యిది నీకు మంచిదొ
కో? యాఁడుది యుసురు మన్నఁ గొఱ గాదుసుమీ. ౧౨౪

వారిటీక లేదు. కాని వారుంచిన విరామచిహ్నములనుబట్టి యేర్పడు అర్థమిది. 'సుదతీ, మననేరవు = నీవు బ్రతుకజాలవు. పతిమతిరాన్ = భర్త మనసురాగా, కననేరవు = చూడజాలవు.— ప్రా. ము. నను, తంజ. ప్రతులలోనుగూడా 'సుగతి' అను పాఠమున్నది. (సూ. ని. 'సుదతి' పాఠమునే గ్రహించినది.)

♦ పాఠాం.—'వెనక'

టీక.—ఆఁడుది, ఉసురుమన్నన్ = దుఃఖపడినయెడల, కొఱఁగాదుసుమీ = మంచిదికాదుసుమా; (నీకు తప్పక కీడుకలుగునని బెదరింపు.)

చ. కలికి పిసాళి వాలుఁ దెలిగన్నులపై నిడ నేల కెంపు? నా
పలుచనిమోవి కెంజిగురుపై నిడరా, నెఱజాణ; నాయెదన్
నిలుపఁగ నేల గోళ్లు? బలునిబ్బర పబ్బుర పుబ్బు గబ్బి గు
బ్బలపయి నిల్పరా, సుగుణ; పైపయిన్ రేఁపకు కోపతాపముల్.

టీక — నెఱజాణ = ఓయి రసికశ్రేష్ఠుఁడా. కెంపున్ = రక్తిమను, కలికి... కన్నులపైన్ = మనోజ్ఞములును — ప్రకాశవంతములును — నిడుదలును - నిర్మలములును — నైన నీకన్నులయందు, ఇడనేల = ఎందుకుచేర్చెదవు? పలుచని...నిడరా = చిగురాకువలె ఎఱ్ఱనై — పలుచనై యున్న నాయాధరమునందు చేర్చరా — (కోపముచేత నీవు కన్నులెఱ్ఱజేయుటయెందుకు? దంతక్షతములచేత నామోవినెఱ్ఱజేయుము, అని భా. ఎఱ్ఱదనమును తెల్లని కన్నులపై చేర్చుటకంటే, ఎఱ్ఱని మోవిపైచేర్చుట యుచితమని చమత్కారము.)

గోళ్లు = (గోదులు) దుఃఖములు, నాయెదన్ నిలుపఁగనేల = నామనసునకు కలిగించుటయెందుకు? గోళ్లు = గోరులు, నా...గుబ్బలపయిన్ నిల్పరా; (నన్నాదరించి యెందుకు గోడుపెట్టెదవు? పాలిండ్లపట్టి సుఖింపరా, అని భా.— గోళ్లు ఉంచదగినతావు గుబ్బలుగాని హృదయముకాదని, చమత్కారము.) కోపతాపముల్ పైపయిన్ రేఁపకు = నా కూరక కోపమును తాపమును కలిగింపకుము — (నీవు కన్నులెఱ్ఱజేయుటచేత కోపమును, నిరాదరించుటచేత తాపమును నాకు రేగుచున్నవి. అట్టి పనులుచేయకుమని, భా.— కెంపును - గోళ్లను, పైపైనెక్కడనో యుంచి వ్యర్థముగా తాపమును కలిగింపకుమని చమత్కారము.)

ఉ. వేగన మించునీవిరహవేదన తాళఁగఁ జాలఁ; గంతునిన్
సాదన రాదుగా! తనదుసాదన చూపఁ దొడంగె; గాడ్పు దా
నీఁ దన వచ్చునే? మొదల నీ, దసలాంకృతి వేఁడి సూపుచున్;
బో దనఁజెల్లునా? కడకుఁ బో దనయుంబు శుకంబు, ప్రేలుచున్.

టీక.— * వేదు + అనన్ = ఏదుపందిరోఁ అన్నట్లు, మించు = అంతకంత

* పూ. టీ.— 'వేదు అనన్ = కొట్టియనునట్లుగా'.

కునతిశయించుచున్న (ఏదుపంది చలపట్టినయెడల ముండ్లతో పొడిచి ఇజ్జరమజ్జరచేసి మిక్కిలి బాధించును. అట్లే బాధించుచున్న) ఈ విరహవేదనన్ — తాళఁగఁజాలను = సహింపలేను. కంతునిన్ = మన్మథుని, సాము = మంచివాడు, అనరాదు గదా, (ఎందువల్లననగా) తనదు సాదనన్=తన శరప్రయోగకౌశలమును, (నామీద) చూపదొడంగెను. గాడ్పున్ = ఈగాలిని, ‡ ఈఁద = చల్లనిగాలి - అనవచ్చునే =అనరాదు (ఎందువల్లననగా) అనలాకృతిన్ = అగ్నివలె, వేఁడిచూపుచున్ = వేడి

వేదు, అను పదమునకు వెఱ్ఱి యనునర్థము నిఘంటువులలో లేదు. ఆ యర్థము గలపదము 'వేదురుగాని' 'వేదు' కాదు. బ్రౌణ్యములో 'వేదు for ఏదు - A porcupine.' అని యున్నది.

మానసిక వ్యాపారమయిన విరహతాపమును ప్రాణియైన యేదుపందితో పోల్పవచ్చునా? యని శంకింపపనిలేదు. కల్పనము కవి వివక్షాధీనము.—

చ. 'అలుకకు మున్నఁ దేఁటి; మతియంతటనుండియు వేఱువేఱ నా
చ్చెలులిడు తెల్వులన్ మఱచి చింతలసంతమసంబులన్ సమా
కలితతమించె సొమ్మదని కార్శ్యమునన్ హృదయంబునన్ సదా
పలపలగాఁగ నీలముల బన్న సరంబయి నిర్మలాంగికిన్' (ఆము. 5–83,)

ఈపద్యమున స్వాస్థ్యమును - చింతయును, ఒకదానివెనుక నొకటివచ్చుట ఎడమెడముగా నీలాలుకూర్చిన వజ్రాలసరముగా చెప్పబడినది.

గీ. 'ఎలసి యేప్రొద్దుఁ గను వొందనీక మరుఁడు
కలహమున కంకకాండయి కాలుద్రవ్వఁ
బొండుబహుళ క్షపా పరంపరలువెడల
కింటిలో నేదుముల్లయ్యె నిందుముఖికి.' (ఆము. 5-84)

ఈ పద్యమున శుక్లపక్ష బహుళపక్ష రాత్రుల పరంపరగ యేదుముల్లుగా అధ్యవసింపబడినది.

‡ పూ. టీ.—'ఈఁదు = చలి'

గాడ్పును 'చలి' అనవచ్చునా? అని వారిటీక. గాడ్పును 'చలి' యనగూడదు సరేగదా, అసలు 'ఈఁదు' అను పదమునకు చలియను నర్థములేదు. కావున ఆ టీక అంతయునుతప్పే. పద్యములోని పదము 'ఈఁద' గాని 'ఈఁదు' కాదు. "ఈఁద Breeze" (బ్రౌను.) శ. ర. లో. 'ఈఁదు = వాయువు' అని యున్నది. విచార్యము.

కలిగింపుము, మొదలనీదు.— శుకంబు = చిలుక, ¶ బోద = పసిది, అనవచ్చునా? —అనరాదు (కారణ మేమనగా) అనయంబు పేర్లుచున్ = ఎప్పుడును వదరుచూ, విడువక పోదు = వదలి అవతలికి పోనేపోదు.

సీ. లతకూన యని తగు ల్మాతిఁ దలంపఁడు గదా
వేఁడితావులఁ జల్లి వేచుఁ గాని,
జలజగంధి యటంచు సంభ్రమింపఁడు గదా
చుఱుకుసోఁకుల మీఁద సుడియుఁ గాని,
చిలుకలకొలికి యం † చెలిమిఁ బైకొనఁడు గా
♦ చిగురుటాకుఁగటారిఁ జిమ్ముఁ గాని,
కలువకంటి యటంచు నలరఁ జేయఁడు గదా
యుడుకువెన్నెల గాయఁ దోడయుఁ గాని,
గీ. మధుఁడు * సారంగరఘుఁడు మన్మథుఁడు విధుఁడు
‡ వసుల పాఁతఱ లై పీఁచ నుసుల నీయ

¶ పూ. టీ.—'బోదు అసఁజెల్లునా = పెంపుడని చెప్పఁదగునా?'

నిజముగా 'బోదు=పెంపుడు' అని చెప్పదగదు. ఎందువల్ల? ఆపదమున కా యర్థము లేదుగనుక. "బోదు = ఎద్దుగంత; గోము" శ. ర.— "బోదు - The sacking in which oil botlles are packed on bullock. సాగరము మోసే యెద్దుకు గంతమీదవేసేది". (బ్రౌను.)

పద్యములోని పదము 'బోద' గాని 'బోదు' కాదు. (బోద + అసఁ = బోదసఁ) 'బోద = పక్షిలోనగువానిపిల్ల. అంచబోద; లేటిబోద'. (శ. ర.)

ఉ. "వీణియమున్గుటల్ మిగుల వింతలు, పెంపుడు చిల్కబోదతో
రాణదలిర్పఁ బల్కుట కరంబపురూపము". (కాశీ. మా. 2-84)

† శా. పా.— 'చలమిపై.' - 'చెలిమిఁబై' అని పూ. ము. పా. గుణవత్తరము.

♦ పాఠాం.— 'చిగురుటాకెదనాటి.'

* శా. పా.— 'సారంగధరుఁడు.' (ఇది. పూ. ము. పా.)

‡ శా. పా.—'వసుల పాతరలై.' - 'పాఁతఱ' సరియైన రూపము (చూ. శ. ర)

ఎటుల ‡నిఁక దాళఁ గల' దని యెఱుఁగ వైత్రి;
కటకటా నీకు దయ లేదుగా! యొకింత. ౧-౨౭

గీతములోని మధుఁడు, సారంగరథుఁడు, మన్మథుఁడు, విధుఁడు, వరుసగా సీసపాదములు నాలుగింటను కర్తలు. స్త్రీ పర్యాయములయిన లతకూన, జలజగంధి, చిలుకలకొలికి, కలువకంటి, అను పదము లీ పద్యమున సాభిప్రాయములు.—

టీక.—మధుఁడు = వసంతుడు, వేఁడితావులనుచల్లి = వేడివేడి పరిమళములను విసరి (విరహులకు సెత్తావులు, వెన్నెల మొదలగునవి తాపకరములు) వేఁచుట = బాధించును కాని- 'లతకూనయని = ఈ చిత్రాంగి కన్నెపడుచు గదాయని, తగుల్ = స్నేహమును' (లతకూన కావున తగులుకొనుట స్వభావము) మఱి - తలంపఁడుగదా? (లతలయెడ స్నేహము కలిగియుండవలసిన వసంతుడు, కేవలము 'లతకూన' యే యైన చిత్రాంగియెడ స్నేహమునుచూపక భాధించుచున్నాడని భావము; మధుడు అను నాయకుడుఁ లతకూన = పడుచుపిల్లగదా- అని, (చిత్రాంగియెడ) తగులు = వలపు సంబంధమును, మఱి, దలంపఁడు = భావించుటలేదని ధ్వని.-)

♦సారంగరథుఁడు = (సారంగ = జింక, రథుఁడు = వాహనముగాగలవాడైన) వాయువు, చుఱుకు సోఁకులట, మీఁద-సుడియుట = సుళ్ళుసుళ్ళుగా పైవబడును-కాని, జలజగంధి = ఉత్తమస్త్రీ- అటంచుట. సంభ్రమింపఁడు = సంతోషింపఁడుగదా? (జలజగంధమును, మెచ్చివహించి తిరుగవలసిన వాయువు,

---

‡ శా. పా.—'నిటు దాళఁగలదని.' – అంటే అర్థమేమో వారుచెప్పలేదు. ('ఎటులనిగదాళ.' అని పూ. ము. పా.; 'ఎటుల నిఁక...' అని. తంజ.పా.)

♦ పూ. టీ.— 'సారంగధరుఁడు=వాయువు.'

మూలమునను, టీకలోనుగూడా 'సారంగధరుఁడు' అనియేయున్నది; కాని సరికాదు. మధుఁడు; మన్మథుఁడు; విధుఁడు, అనుపదములవరుసలో నడుమ (సారంగ) ధరుఁడు - అనియుండుట శబ్దాలంకార మర్యాదకు విరోధము. అంతేకాక 'సారంగధరుఁడు' అను పదమునకు 'వాయువు' అనే యర్థము భాషలో లేదు. వాయువు సారంగమును (= జింకను) ఎక్కువాడుగాని ధరించు (=ఎక్కించుకొని తిరుగు) వాడు కాడు, కావున శాస్త్రిగారి పాఠము అర్థముకూడా తప్పే. అలంకార మర్యాదనుబట్టియు; అర్థమును బట్టియు పాఠము- 'సారంగరథుఁడు' అని యుండవలెనని నేనూహించినాను.

ఉత్తమమైన జలజగంధముగల చిత్రాంగిని మెచ్చి సంతోషించుటలేదని- భా; సారంగధరుడు- అను నాయకుడు, జలజగంధి = పద్మినీజాతి నాయికకదా- అని, సంభ్రమింపఁడు = (ఎత్తుకొని తిరుగుట లేదు) అని ధ్వని.

మన్మథుఁడు, చిగురుటాకు కటారిఁ = చిగురాకుకత్తిని, చిమ్ముఁగ = విసరిబాధించును-గాని; చిలుకలకొలికి = సొగసైన కనుకొలుకులుగలది. అని, ఎలమిఁ = ప్రేమతో. పైకొనఁడు = కవియఁడుగదా! (చిలుక నెక్కెడు వాఁడైన మన్మథుడు చిలుకలకొలికియైన చిత్రాంగియెడ ప్రేమ చూపుటలేదని - భా; మన్మథుడు- అను నాయకుడు, చిలుకలకొలికి = చిలుక కొలుకులవంటి సొగసైన కనుకొలుకులు కలది. (= (Bright - eyed) గదా యని, తమకమునవచ్చి పైబడుట లేదని - ధ్వని.)

విధుఁడు = చంద్రుడు, ఉడుగ=వేడియైన, వెన్నెలఁగాయఁగ, తొడరుఁగ = పూనుకొనును - గాని' కలువకంటి = కలువలవంటి కన్నులుగలది. అటంచుఁగ, అలరఁజేయఁడు = సంతోషింపజేయఁడు - గదా! [కలువలను అలరింపఁ (=వికసింప జేయవలసిన చంద్రుడు కలువ లేకన్నులు గాగలదియైన చిత్రాంగిని, అలరింప (సంతోషింప) జేయలేదని భా - చంద్రుడు- అను నాయకుడు, ఇది కలువకంటి=సొగసైనకన్నులుగలది) గదాయని వచ్చి కలసి రతిసుఖములచేత నలంకరించుటలేదని - ధ్వని]

ఇట్లు, మధుఁడు, సారంగధరుఁడు, మన్మథుఁడు, విధుఁడు, అను నలువురును * వసులపాతరలై = వసులపాతరయను పందెపు పుంజులవంటివారై, నుసులనీయరు = మెదలనీయరు. ఇఁక నెటుల తాళఁగలదు' అని, ఎఱుఁగవైతి = తెలిసికొనలేకపోతివి. కటకట =అయ్యో, ఒకింత = కొంచెమైనను, నీకు దయలేదుగా.

---

* వ్రా. టీ.—'వసులపాతరలై = వసులనఁగా తాళవృక్షాదులను చీల్చుటకు సాధనమైన యినుపమేకులు - వానికి స్థానములై నుసులనీయరు.'

ఇనుపమేకులుగాని, వానికి స్థానములగు పెట్టెలు - బుట్టలు మొదలగు వస్తువులుగాని తమంతట తామెగిరివచ్చి మానవులనుబాధించుట లోకమున కానుపించదు. ఇక పాతర యన్ననో నేలనుండు 'గొయ్యి. గోతులు - నూతులు కదలునవి కావు. కదలింపబడునవియును కావు, కావున 'మేకుల పాతరలు బాధించు' నను వ్రాత వెఱ్ఱివ్రాత. 'వసులపాతఱ' నామరూపముల నెరుగని యనుచితపువ్రాత.

శ. ర. కర్త. 'వసులపాఁతఱ = ఒక దినుసు కోడిపుంజు' అని యర్థము చెప్పి ఆయర్థమున కీ పద్యమునే యుదాహరించియున్నాడు. విదేశీయుడైన బ్రౌను. 'వసు

ఓరి సారంగధరుడా, ఎంత కఠినుడవురా! ఇది ప్రియపు పడతియయ్యెను. ఏకాంతమున నొంటరిగానుండెను. మధు మన్మథాదులు పురుషులయ్యెను - ఏవిధమైన సుఖమును కలిగింపక పైపెచ్చు నొగిలించుచుండిరి. కామపీడితయైన యీయబల యిక నెట్లు తాళగలదు? అని అయ్యో! ఇంతమాత్రము యోచింపకపోయితివిగదా! అని తా.

గీ. *తిమ్మరి గదా సదాగతి తెలిసి చూడ,
మెఱియఁడు గదా యనంగుఁ డేతఱి, మఱి మఱి

లపాతర A sort of fighting cock వొకవిధమైన పందెపు కోడిపుంజు' అని వివరించి యీ క్రింది పద్యమునుగూడా సూచించియున్నాడు.—

సీ. 'కత్తులపాడి సింహగాలి బేతాళుండు - వసుల పాతర పాదరసము చిలుకు, తుమ్మ సుడిగాలి చక్రంబు నలజడదరి, యనెడు పేరుల పుంజులఁగొని ముగించి.' (హంస. 3-215.)

శబ్దార్థనిఘంటువులో 'ఆరజుట్టు' క్రింద పందెపు కోడిపుంజుల భేదములలో 'వసులపాఁతఱ' పేర్కొనబడియున్నది. పూ. టీ. కర్త లేదియు నెఱుగరుగదా!

* శా. పా.— 'డిమ్మరి' ('డిమ్మరి = సంచరించువాఁడు. తిరుగుపోతు అని యర్థాంతరము.)'- అని పూ. టీ.

'డిమ్మరి' యనగా డిమ్మకలవాడు (డిమ్మ + అరి) గాని 'సంచరించువాడు కాదు. (చూ. శ. ర.) సంచరించువాడు 'తిమ్మరి'. (= తిమ్మరు స్వభావము కలవాడు.) 'తిమ్మరు = సంచరించు' (శ. ర.)

ఉ. 'అమ్మకచెల్ల నేను వెలయాలనొ దిమ్మరినై పురంబునన్
దిమ్మరఁ జూచెనో' - (శుక 2-217) శ. ర.

('తిమ్మరినై పురంబునన్ దిమ్మర.') అని వావిళ్ల ప్రతిపాఠము. అసాధువు.) దేశదిమ్మరి (దేశము + తిమ్మరి) = దేశములు తిరుగువాడు. (బ్రి. వే. ప్రభాకరశాస్త్రిగారు 'దేసదిమ్మరి' అన్నారు. చూ. క్రీడా. పీఠిక. పు. 95.) బ్రౌణ్యమున "డిమ్మరి, దిమ్మరి, దేశదిమ్మరి A vagabond" అనియున్నది. దానిని చూచియే కాబోలు పూ. టీ. కర్తలు 'దిమ్మరిగదా' అన్నారు. పొరపాటు. 'తిమ్మరి'యే 'దేశదిమ్మరి' యను సమాసమున సంధివశమున 'దిమ్మరి (=దిమ్మరి) అయినది.

యుఁడు గదా యల్ల జైవాతృకుఁడు వలంప;
నిట్టిచెడుగులచే †బాధ లెట్టు లోర్తు. ౧౨౮

టీక.— సదాగతి = వాయువు, ('వాయుర్మాతరిశ్వాసదాగతిః' అమ.) తిమ్మరి = తిరుగుబోతు = నీతినియమములేక వర్తించువాడు, అని యర్థము. (గాలి యెల్లప్పుడును తిరుగుచుండుట స్వభావముగలది యని భావము.- గాలి, సదాగతి (=సర్వదా సంచరించునది) కావుననే తిమ్మరి (=తిరుగునది) యని సారస్యము.); అనంగుఁడు = మన్మథుడు, మెఱియఁడు = మూఢుడు = మొరటువాడు. అని యర్థము.—

[మెఱియ = గుండాగ్రియి, మెఱియయైనవాడు = మెఱియఁడు = (బిడ్డఁడు కొడుకుఁడు; వఁటిపదము.) జడదంటివాడు = కఠినుడు; 'మెఱియులవంటి రక్కసులు మిక్కిలి లెక్కకుమీఱి' ప్ర. ప్ర. 1-81)

మెఱియఁడు = ప్రకాశించడు = కంటి కగపడడని భా. మన్మథుడు, అనంగుడు (= అంగములేనివాడు) కావుననే, మెఱియఁడు = (కంటికిగపడడు) అని, సారస్యము.

జైవాతృకుఁడు = చంద్రుడు, ('అబ్జో జైవాతృకః సోమః' అమ) మడియఁడుగదా = మడ్డివాడు (Stupid) గదా, అని యర్థము. (మడియఁడు = చావడు. అమృతమయుడని భా. చంద్రుడు, జైవాతృకుడు = దీర్ఘాయుష్మంతుడు, ('జైవాతృకః స్యాదాయుష్మాన్' అమ.) కావున మడియడు = చావడని సార.) ఇట్టి చెడుగులచేత = తిమ్మరులు, మెఱియులు, మడియులు నగు ఇటువంటి దుర్మార్గులచేత (=మలయపవన మదన చంద్రులచేత) అగు (అధ్యాహార్యము) బాధ. ఎట్టులోర్తును? = ఓర్వజాలను)

అంతేగాని అది సరళాదిపదముకాదు. పూ. ము. నను, 'మడియఁడు' అను పదము క్రింద. శ. ర. లోను, 'తిమ్మరిగదా' అను పాఠమున్నది. పూ. టీ. కర్తలు గమనింపలేదు. మరియును వారు 'దిమ్మరి = తిరుగుపోతు' అన్నారు. 'తిరుగుపోతు' అను రూప మసాధువు. 'తిరుగుఁబోతు' సాధువు. (శ. ర. లో ఉన్నది.)

† పా. పా.—'బాధకెట్టులోర్తు' ('బాధయెట్టులోర్తు'. పూ. ము.; శ.ర.; 'బాధలెట్టు' తంజ. తా. పా.)

*'మలయపవనుడు నీతినియమములేక వర్తించువాడు, మన్మథుడు కఠినుడు = కనికరములేనివాడు; చంద్రుడు మడ్డివాడు= మంచి చెడ్డ లెరుగనివాడు; ఇట్టి దుష్టుల వలన గలుగుబాధ యెట్టులోర్వగలను' అని, తా.

క. రారాపు లేల సేసెదు
రారా ననుఁ జలువ కలువరా రా మేడన్
రా రా యని తలిరాకుజి
రా రాయని కేళి నేఁ రా రాకొమరా. ౧౭౯

టీక.—రారాపులు + ఏలచేసెదు = ఎందుకుబాధపెట్టెదవు' రారా; ననున్ = నన్ను; చలువ...మేడన్ = చలువ = చల్లనైన, కలువరా - రా - మేడన్ = చంద్రకాంత శిలాభవనమునందు. రారా అని = రమ్మురమ్మని, ‡తలిరు - ఆకు జిరా - రాయని - (చిగురాకు కత్తిగాగల శూరుని=) మన్మథుని, కేళి యందు =రతియందు ఏలరా = ఏలుకోరా.

---

* 'వాయువు సంచరించువాడు; మన్మథుడు ప్రకాశింపడు; చంద్రుడు నశింపడు; ఇట్టిచెడుగులబాధ యెట్టులోర్తును' అని పూ. టీ. అర్థసరణి.

సంచరించువాడు, ప్రకాశింపనివాడు, చెడుగు లనుటలో అర్థములేదు. కావున ఆసరణి సరియైనదికాదు.

అధికపాఠము. (తంజ. వ్రాతప్రతి.)

గీ. రసికుఁడవుగావు. ఏమిరా రాకుమార,
యెంత రారాపు సేసెద వింతపనికి!
ఆసపడి వచ్చినటువంటి యాఁటదాని
తలఁచెలుంగవు నెఱజాణతన మదెంత!

‡ పూ. టీ.—'తలి...రాయని = చిగురుటాకు కవచముగల వానియొక్క— అనఁగా మన్మథునియొక్క'.

మన్మథునికి చిగురుటాకు ఆయుధముగాని కవచము కాదు.

"జిరా = బాణము. 'తలిరు జిరా వజీరు బలుదాడికినోడి'. నీలా. 3. ఆ" (శ. ర.)

"జిరా (హిం) A daggar కటారి. 'చిగురాకుజిరాదొర' వాగ్నజి. 2-29."- (బ్రౌన్యము)

మ. ‘పరిరంభం బొనరింపరా, కరుణ నాపై నింపరా, యాలకిం
పర, యేరా? యధరామృతం బొసఁగి నన్ మన్నింపరా, యంచు దై
న్యరసం ¹బుట్టిపడ న్నలంత వలవంతం *గొల్కులంజిల్కఁ బాం
డరగండ చ్యుత బాష్పధార కొనగోటన్ మీటుచున్ బల్కఁగన్.

టీక.— పరిరంభం బొనరింపరా = కౌగిలింపరా;— దైన్యరసంబు = దీనభావము. (=జాలి) ఉట్టిపడన్ = అతిశయింపగా, అన్నిలంత = అయింతి (చిత్రాంగి) వలవంతన్ = మన్మథవ్యథచేత, (= వలపుబాధచేత) కొల్కులన్ చిల్క = కనుగొనలనుండి వెడలి (‘చిలుకుట To be shed: to distil or trickle’- బ్రౌను.) పాండర = తెల్లనైన (‘విశద శ్వేత పాండరాః’ అమ.) గండ = చెక్కిళ్ళమీద, చ్యుత = జారిపడిన, బాష్పధార = కన్నీటిజాలును.

చ. విని విననట్ల కావలికి వేత్రపరాయణుఁ జూచి చూడఁ, డే
మన నెటు వచ్చునో యని భయంబున నోరు మెదల్పఁ, డెవ్విధం
బున †నిది యూడ వేసికొని పోదు నటంచు నుపాయ మెంచు, న
మ్మనుజవరాగ్రగణ్య సుకుమారుఁడు లోభియుఁబోలె నయ్యెడన్.

ఈపద్యమున సారంగధరునికి లోభితో పోలిక చెప్పబడుచున్నది.—

ఉ. ‘నూఱఁగఁ జొచ్చె వెంటనే, పచ్చనివింటివాఁ డెప్పుడున్ బైదలిపైఁ
దలిరాకుకైదువుల్.’ (విజయ. 2-167.)

క. ‘వెడవిలుతుకేళిఁ జిగురా
కడిదపువ్రేటునకు లోఁగి యతిమోహితుఁడై.’ (భాగ. 9-569.)

సీ. సుగుణులు మామాము జిగిగను నపుడెల్ల
వలరాజు జళిపించుఁ దలిరువాలు.’ (రామా. 2–125.)

¹ శా. పా.— ‘ఉప్పతిల’ (‘ఉట్టిపడ’ పూ. ము.- ఉచితతరము.)

* శా. పా.— ‘కుల్కులం జిల్క’ (‘కొల్కులంజిల్క’ పూ. ము. పా.; ‘కొల్కులంజిల్క’ తంజ. తా, పా.)

‘కుల్కులంజిల్క’ అనుపదమునకు పూ. టీ. లేదు. వలవంతచేత ‘కులుకులను చిలుకుట’ స్వభావముకాదు. కన్నీరు కనుగొలుకులనుండి చిలుకుట స్వభావము. కావున నేను ‘కొలుకుల’ పాఠమునే కైకొన్నాను

టీక.—మనుజవరాగ్రగణ్యు సుకుమారుఁడు – రాజులలో మేటియయిన రాజనరేంద్రుని కుమారుడు, సారంగధరుడు, లోభియుఁ బోలెన్ = యాచకుని వారినుండి తప్పించుకొనజూచు పిసినారివలె, వేఱె పరాకుగన్ = ఏదోయితర విషయమున మనసు లగ్నమయినవానివలె. (కడుసులభము.)

క. ఇట్టట్టు చూచి *యీచెలిఁ
బట్టిన వలరాచ గబ్బి బలుబూతంబుల్
నెట్టుకొని †పీడఁ జేయఁగ
గట్టిగ మాటలవశంబుగా దని వేగన్. ౧౩౨

టీక.—వలరాచగబ్బిబలుబూతంబుల్ = మన్మథుడనెడు గొప్ప దయ్యము, ‖నెట్టుకొని = పూని, పీడఁజేయఁగన్ = వదలించుట. మాటలన్ వశంబు కాదు- అని, (తప్పించుకొని పోవలసినదేగాని మంచిమాటలతో ఈమె మనసును సరిపరుచుట కానిపని యనుకొని) వేగన్ = వేగముగా (అవ - అన్వ.)

'వేగ' భారతకవులమతమున కళ. (చూ. ఉద్యో. 3-25)

---

*శా.పా.— 'యూచెలి' (యీచెలి' తంజ. పా.)

సారంగధరుడు తనయెదుటనున్న స్త్రీని గూర్చియనుకొనుమాట గావున 'ఈచెలి' యనుటయే యుచితము.

† శా.పా.— 'పీఁడఁజేయఁగ' (పీడజేయఁగ' పూ. ము)

'పీడు' అనుక్రియలో అరసున్న పెట్టుటప్రమాదము. శాస్త్రిగారినిబట్టి వావిళ్ళవారును 'పీఁడ' అని సార్ధబిందువుగానే ముద్రించినారు.

‖పూ. టీ.—'నెట్టుకొని = ఎదిరించి.'

నెట్టుకొనుట యనగా గట్టిగా పూనుట గాని యెదిరించుట కాదు. (చూ. శ.ర.) "నెట్టుకొనుట. To be firm, to maintain his ground, to remain.— 'నెట్టుకొనియాశ్రయింతురు.-సుమతి.' టీ. నెట్టుకొని, పాదుకొని. నెట్టుకొను అనగా అభిముఖముగా యత్నపడేననుట."—(బ్రౌను.)

క. 'నెట్టుకొని కొలుతు సన్నుయ, భట్టారకు' (భీమ. 1-8.)

సీ. 'నెట్టుకొనికాయ బీరెండ పట్టపగలు' (కాశీ. 7-184)

గీ. అపుడు గురుభామ చిత్రాంగి యలమి బలిమి
నొడిసి పట్టిన పైకోక విడిచి చనియెఁ
దా నవీనకళానిధి యై నెగడిన
యట్టి సారంగధరుఁ డయ్యె నబ్బురంబు! ౧౩౩

టీక.— తాన్ = తాను, ‡ నవీన-కళా-నిధియై = నూతనములైన శృంగార కళలకు నెలవై (= నవయౌవన లక్షణసంపన్నుడై.) నెగడినయట్టి = ఒప్పినట్టి, సారంగధరుఁడయ్యెను; † గురుభామ = తండ్రియొంపుడుగత్తె, అలమి=పైకొని, బలిమిన్ = బలాత్కారముగా, ఒడిసిపట్టిన, పైకోకన్ = పైయుత్తరీయమును, విడిచి, చనియెన్ = పారిపోయెను. అబ్బురంబు = ఆశ్చర్యము.- (సారంగధరుడు నవయౌవన సంపన్నుడయ్యెను, తన్నువలచి పట్టుకొనిన (తండ్రిగారి) భోగపు జవరాలిని నిరసించి పరువెత్తెను. అబ్బురముగదా?) తాను, నవీన, కళా (= కాంతులకు) నిధియై నెగడిన, సారంగధరుఁడయ్యెన్ = చంద్రుడయ్యెను, (నవీనకళానిధి-యనుటచేత క్రొత్తక్రొత్తగా కళలు సమకొనుచున్న తరుణచంద్రుడని- భా.) తన్నొడిసిపట్టిన, గురుభామను = గురువుగారిభార్యను- (బృహస్పతి భార్యయనియు) తారను, విడిచి చనియెను; అబ్బురము. (అని- అర్థం). సారంగధరుడైనవానికి గురుభామను పైకొనుట స్వభావమైయుండగా- ఈసారంగధరుడు - గురుభామ తన్ను బలాత్కరించినను లొంగక తిరస్కరించి పారిపోయినాడు. ఆశ్చర్యము గదా? అని చమత్కారము.

---

‡ పూ. టీ — 'నవీనకళానిధి = నూతనమైన విద్యానిధి - (బాలుఁడనియు) భా.'

ఈ టీక సరియైనది కాదు. ఎందువల్లననగా? (a) 'నూతనమైన విద్యానిధి' యనగా(క్రొత్తదియైనవిద్యాస్థానము=)క్రొత్తపండితుడు, అనికాబోలు! వారియర్థము? మరియందులో 'బాలుఁడనియు' భావము కలుగుటెట్లు? ఏమీ! క్రొత్తపండితుడు వృద్ధుడుగానుండగూడదా? (b) విద్యానిధి- (మంచిచెడ్డల నెరిగినవాడు,) కావుననే గురుభామ దురుద్యమమున కొడబడక తిరస్కరించినాడు. అం దబ్బురమేమి? (c) బాలుడే యైనచో అసమర్థుడుగావున భయపడి పరుగెత్తుట భావ్యమే. అందు ఆశ్చర్య మేమున్నది?

† పూ. టీ.— 'గురుభామ = తండ్రిభార్య.'

గీ. సాము సేసినగతి దట్టిచల్లడముల
తో వెడలె స్త్రీకి లోఁగాక దేవుఁడనఁగ;
1 * ఇంతి పైకొని వచ్చిన నేరికైనఁ
గోక యనుబుద్ధి గల్గునే లోకమునను.? ౧౩౪

టీక.— స్త్రీకిలోఁగాక = స్త్రీకిలోబడక, దేవుఁడనఁగ౯ — వెడలె౯.
(ఆడదానికి లోబడనివాడు దేవుడేనని భా.)

క. ‖ లేఁగ పులిచేతఁ బడఁబడి
యేఁగెడుగతి నట్టు లేఁగ † నెంతయు గినుక౯

చిత్రాంగి, సారంగధరుని తండ్రికి భార్య కాదు. ఉంపుడుగత్తె. (=భోగిని.)
'భోగిని' కి భార్య - పర్యాయపద మనుకొనుట గొప్ప ప్రమాదము.

"భోగిని. A royal concubine: or left handed queen. రాజువుంచిన బోగముది."—"భార్య. A wife." (బ్రౌను.) "భోగినీ- A woman belonging to the king's harem, but not consecrated with him, the concubine of a king."— "భార్యా- A lawful wife;" (ఆప్టే.)

"సా భార్యా యా గృహే దక్షా సా భార్యా యా ప్రజావతీ,
సా భార్యా యా పతిప్రాణా సా భార్యా యా పతివ్రతా." (హితో.)

* శా. పా.— "నీరుపైకొని... నేరికైన, కోక......లోకమునను"

" నీరు...గల్గునే = నీటమునిఁగి పోవుచున్నవాఁడు వస్త్రము వీడి కొట్టుకొనిపోయినదని చింతించునా - చింతింపడనుట'— అని. పూ. టీ.

ఈపద్యమునకు పాఠము లిట్లున్నవి.

1. 'ఇంతిపైకొనివచ్చిన నెవరికైన'. 2. "నెలఁత యటుతన్నుఁబైకొన నేరికైన లోగమనుబుద్ధిపుట్టునే". 3. 'నెలతయిటుతన్ను పట్టిన నేరికైన, కోకయను బుద్ధి గలుగునే లోకమునను"

‖ శా. పా.— 'వేఁగ' (ఇదే 'వావిళ్ల' పాఠమున్న.)

పూ ము నను, వ్రాతప్రతులలోనుగూడా 'లేఁగ' అను పాఠమున్నది. ఆపాఠమున చక్కని యుపమానమున్నది. శాస్త్రిగారిపాఠమున ఉపమానము పలాయనమైనది.

† శా. పా.— 'అట్టులేఁగ నెంతయుమతి యాలోఁగామిని'

లోఁ గామిని తన కాతఁడు
లోఁగామిని వంత జింతిలుచు నిట్టనియెన్. ౧౩౫.

టీక.— లేఁగ = పసిదూడ, పులిచేతన్ = పులియడ్డగించుటచేత, తడఁబడి = తొట్రుపడి, ఏగెడుగతిన్; (సారంగధరుడు) అట్టులేఁగన్ = అట్లుపోఁగా, అతఁడు — తనకు, లోఁగామిని = లోబడకపోవుటచేత, కామిని= కాముకురాలయిన చిత్రాంగి, లోన్ = మనసులో, కినుకన్ = కోపముతోను, వంతన్ = దుఃఖముతోను, చింతిలుచున్ - ఇట్టనియెను.

క. ఎటువంటి †సుగుడివి వయ్యా
యిటువంటిదె రసికముద్ర యేఁగెను పై ము
ప్పటి విడిచి, నేర్పు చెలి ‡నేఁ
చుటె? మఱి నీయంగ మెల్లఁ జూపితివిగదా! ౧౩౬

టీక.—ఎటువంటి సుగుడివి = ఎంతటి సౌభాగ్యుడవు? (అని హేళన) రసికముద్ర = రసిక లక్షణము. నేర్పు - చెలిన్ ఏఁచుటె= స్త్రీని మిడికించుటయే నా? నీ అంగమెల్లన్ = నీవిధమంతయును (పైవలువ తొలఁగవిడిచి నీశరీరమంతయును— అనియు.) చూపితివిగదా!

క. *ఓరి, మదినిల్ప నోపక
కోరిక నినుఁబట్ట ♦నోరికొలఁదులు †మిగులన్

ఈపాఠమున అర్థముసరిగా నగపడుటలేదు — 'అట్టులేఁగ వెంతయుఁ గినుకన్' అనుసాధుపాఠము, పూ. ము. నను, వ్రాతప్రతులలోనుగూడా ఉన్నది.

† శా. పా.—'సుగుణి' (ఈరూపము సాధువుకాదు. చూ. ౨–౧౧౫) క్రింద.)

‡ పాఠాం.—'నేఁచుటకే' (పూ. ము.) 'మించుటె' (తంజ. పా.)

* ఈపద్యము శాస్త్రిప్రతిలోలేదు. పూ. ము. నను, పెక్కువ్రాత ప్రతుల లోను ఉన్నది. దీనికిమూలము నవనాథచరిత్రమున నిట్లున్నది.

“ ఓరిమానమునిలుప నోపక నిన్నుఁ గోరిపట్టిన నో (ర?) రి కొలఁదులు పలికి
.........విరహాగ్నిఁ (దో)చి.” (పుట. 51.)

♦ పాఠాం.— 'నోర' † 'కర్ణకూరములు - పదరి'

క్రూరముగ వదరి నన్నుం
జీరికిం గొనకేఁగె దేల ‡చెడిపోయెదురా? ౧౩౬

టీక.— నోరికొలఁదులు = నోటికివచ్చిన దుర్భాషలు, వదరి = కూసి, ఏగెదు = పోవుచున్నావు. ఏలచెడిపోయెదు = వ్యర్థాగా ఎందుకు చెడిపోతావు. రా = రారా, (నీవిట్లు నన్ను తిరస్కరించి పోవుట మంచిదికాదని బెదరింపు)

క. ఆరోపింతును నాపై
నేరము విపరీతముగను నీపై, రారా
¶ యూరక యిఁకైన రాజకు
మారక, నామాట వినుట మంచిది సుమ్మీ. ౧౩౭

శా. ఔనా, పోయెదవా ననుం గడచి? యేలా యింక నీతోడ? నం
తే నేమింపఁగ నాడఁ జిక్కితివిగో నీయంగమచ్చంబు నా
చే, నీలోననె రాజు రావలెఁ గదా; చెక్కింతు నీ కీలుకీల్,
గానీ, యిందుల కేమి తాళు, మని కేలన్ ఱొమ్ముఁ దాటించుచున్.

టీక.— ననున్ - కడచి = నామాటనతిక్రమించి, పోయెదవా? ('కలచి' అనుపాఠమున. 'నన్ను క్షోభపెట్టి' - అనియర్థము.) ఏలాయింకనీతోడన్ = ఇక నీతో నాకెందుకు? ఇదిగో, నీయంగమచ్చంబు = నీగుఱ్ఱు. ఎంతేన్ - నేమింపఁగన్ ఆడన్ = చక్కగా నిశ్చయించుటకును - వాదించుటకును, నాచేన్ చిక్కెన్ = నాచేతికి దొరికినది.— ఈలోననే = ఇంతలోనే, రాజు రావలెగదా; (జాతీయము. అతడు రాగానే) నీకీలుకీల్ = నీప్రతియవయవమును, చెక్కింతున్ = ముక్కలుముక్కలు చేయింతును.

---

‡ 'సిగ్గతితోరా;' 'సిగ్గరివోరా.'

¶ శా. పా.— 'యూరకె' 'యూరకికనైన' పూ. ము.; 'యూరక' తంజ. తాళ. పా.

పద్యమున 'యూరక - మారక' అని ప్రాసయమకము కావున 'యూరకె' - యూరకిక, అనుపాఠములు గ్రాహ్యములు కావు.

క. సారెఁ బగ చాటి పలుకం
గా రిచ్చల విఱిగి పోవఁ గాఖ్యాడక యా
భూరమణసుతుఁడు సద్గుణ
హారుం ‡డట నిలిచి యిట్టులను బటుబుద్ధిన్. ౧౩౯

టీక.—♦రిచ్చలన్ = విరాకుచేత విఱిగి = ధిటవుచెడి, సద్గుణహారుఁడు = *మంచి గుణములే హారములుగాగలవాడయిన, భూరమణసుతుఁడు = రాజకుమారుడు – సారంగధరుడు.

గుణములను హారములుగా చెప్పవచ్చును. ఒక్క ప్రయోగము.—

సీ. 'అణిమాది గుణమణి' హారమ్ములురమున
హారంబుగా నిడఁగోరువారు.' (నన్నె. కుమా.)

---

‡ గా. పా.—'అటనిలిచి' (అటనిలిని' పూ. ము.; తంజ. పా.)

♦ పూ.టీ.—'రిచ్చలు విఱిగి = విస్మయములడఁగి.'

'రిచ్చ' యనగా 'నిశ్చేష్టత' గాని 'విస్మయము' (ఆశ్చర్యము) కాదు. శ. ర. కర్త 'ఱిచ్చ' యని అలఘురేఫముతో పఠించి 'నిశ్చేష్టత' అనియే యర్థము చెప్పివాడు. బ్రౌణ్యమున; 'రిచ్చ- Horror, terror, stupefaction. నిశ్చేష్టత్వము. దిగులు. విరాకు. మ్రానుపాటు' అనియున్నది. రిచ్చకు, ఆశ్చర్యమను అర్థమున్నను-'ఆశ్చర్యము అడగుటచేత పోవ గాఖ్లాడకపోవుట' లో కానుభవ విరుద్ధము. కావున, పూ. టీ. సరియైనది కాదు.

ధైర్యముచెడు - అనునర్థమున 'రిచ్చలవిరుగు' అనుజాతీయము నెల్లూరు మండలమున వాడుకలోనున్నది. (విచ్చలవిఱిగి' అని గుంటూరు మండలమున వాడుక.) 'రిచ్చలన్ = విరాకుచేత, విరిగి = ధైర్యముచెడి' అని సరియైనయర్థము.

"విరుగుట - To fail, to be defeated, counteracted." (బ్రౌను.)

* పూ. టీ.—'మంచిగుణమే హారముగా గలవాఁడు.'

సారంగధరునికి గల మంచిగుణము ఒక్కటే గాదు; ఎన్నోయున్నవి. మరి పూ. టీ. కర్తలు 'గుణమే - హారముగా' అని యేకవచనముగా చెప్పుటకు కారణమేమి? ఏమంటే!— 'సద్గుణహారః' అను సమానమున గుణశబ్దము హారశబ్దముకూడా ఏకవచనముననే కనబడుచున్నందున, ఆగుణమును - హారమును, ఒక్కొక్కటియే అయ్యుండవలెనని వారికొక భ్రాంతి. అందువల్ల వారు ఇంకచాలతావులలో

క. 'తల్లీ, నాపై నీకుం
జెల్లునె కోపంబు? మదన శిత శర పాళీ
♦ హల్లక నిహతి వ్యథచేఁ
దల్లడపడి వట్టిదూఱు తగవా పూనన్? ౧౮౦

టీక.— మదన... వ్యథచేన్.—మదన = మన్మథునియొక్క, శిత = వాడి

ఈతప్పుచేసినారు. (చూ. ౧౫౨; ౧- ౮౭; 3—౧౪౨.) ఈతప్పు వారి యితర టీకల లోను జరిగియున్నది:— ఒక్కయుదాహరణము.

"కీలాభ, లోలజిహ్వారుణ లోచనంబగుచుఁ
గ్రాలెడుఫణము భీకరముగా ముడిచి." (గౌ. హరి. పు. 204)

'కీలా = జ్వాలవంటి. అభ = ప్రకాశముకలదైన, లోల = చలించుచున్న జిహ్వ = నాలుకయును, అరుణలోచనము = ఎఱ్ఱనికన్నును కలది.' అని వారిటీక.

పాముకు నాలుకలురెండు. అది ద్విజిహ్వము. అన్నిజంతువులకువలెనే దానికిని కన్నులురెండు. మరి టీకాకర్తలు 'చలించుచున్న నాలుకయును- ఎఱ్ఱనికన్నును కలది' అని ఆ పాముకు ఒక్కనాలుకను- ఒంటికంటిని చెప్పుటకు కారణమేమో పాఠకులు పరిశీలింతురుగాక.

♦ శా. పా.— 'హల్లీసక నిహతి వ్యథ.' (ఇది పూ. ము. పా.) 'శరపాళీ= బాణ సమూహముయొక్క, హల్లీసక = నటనముయొక్క, నిహతిన్= కొట్టుటచేత నైన, వ్యథన్ = బాధచేత.' అని పూ. టీ.

'హల్లీసక' మనగా కోలాటము.—

సీ. 'అట యించనఁగ నాట్యం బొప్పఁ గోలాట
మనఁగ హల్లీసకం బలరుచుండు.' (అం. భా. 1—180.)

'మండలేన తు యన్నృత్తం హల్లీసక మితి స్మృతమ్,
ఏకస్తత్ర తు నేతా స్యా ద్గోప స్త్రీణాం యథా హరిః" (హేమచంద్రుడు.)

బాణములయొక్క కోలాటమనగా అర్థమేమి? ఆకోలాటముకొట్టుటేమి? పూ. టీ. వారు పూ. ము. లోని అపపాఠముమీదనే ఆధారపడి అతుకని యర్థము చెప్పినారు. సరియైన పాఠము తంజ. ప్రతులలోనున్నది.

ర్మైన, శరపాళీ = బాణజాలమయిన, హల్లక = చెంగలువలయొక్క, ❡ నిహతి = దెబ్బవలని, వ్యథచేఁ = బాధచేత, తల్లడపడి = తహతహనొంది, వట్టిదూఱు = ఉత్తనింద, పూనఁ దగవా = వహించుట తగునా?

తల్లీ కామబాధకు తాళలేక అక్రమముగా నన్నురికట్టి అడియాసలచే నెందు కల్లరిపాలయ్యెదవు. నేను నీకు వశుడను కాను. ఈ యుద్యమమునుండి విరమింపుము. అని తా.

మ. ఇపు డీ వాఁడు భయంకరోక్తులకుఁ గా నే లోఁగి ♦దుర్వృత్తి న
ల్పపుసౌఖ్యం బగు నీమనోరథము †దీర్పం బూనినన్, లోకమం

❡ పూ. టీ.—'నిహతిన్ = కొట్టుటచేతనైన.'

(a) 'నిహతివ్యథ' అను సిద్ధసమాసములోని 'నిహతి' ని వేఱుపరచి ద్రుతాంతముచేయుట తప్పు. (b) 'నిహతిన్' అను ద్వితీయాంతరూపమునకు- 'కొట్టుటచేనైన' అని విశేషణార్థము చెప్పుట సాహసము. (c) 'నిహతి'- 'వ్యథ' అనివ్యస్తపదములుగా చెప్పుటచేత గణభంగము. కావున సర్వవిధములను పూ. టీ. దుష్టము.

♦ శా. పా. 'దుర్వృత్తి.'—కాగితపు వ్రాతప్రతిలో 'ద్వృ' అనియున్నది. ఆవ్రాత తప్పని శాస్త్రిగారు 'ర్వృ' అని సవరించినారు. సవరణయును తప్పే. ఎట్లనగా? వలపలగిలక (ర) రేఫ చిహ్నము. దానిని వకారమునకు వలపల (=పిమ్మట) నుంచి 'వర్' అనివ్రాసి 'ర్వ' అని యుచ్చరించుట ప్రాచీనకాలపుపద్ధతి. ఆ పద్ధతి సరియైనదికాదని అప్పకవి యిట్లు విమర్శించియున్నాడు.

తే. 'మొదల రేఫాక్షరంబు వ్రాసిదప దాని
జడ్డయును గూర్చి యొకటిగాఁ జదువుకొనుచు
ముందు జడ్డయు వెసరేఫమునకు బదులు
*గిలుక లిఖియించియు వచింతు రిలఁగుమతులు.'

గిడుగువారిప్రతి.— పుట. 52.

† 'వావిళ్ల' పా.— 'దేర్పంబూనినన్.'— మనోరథము తీరుట, తీర్చుట, కలదుగాని తేరుట, తేర్చుట, యొందునులేదు. కావున ఆపాఠ మసాధువు.

---

* 'గిలక విభజించియు లిఖింతు రలఘుమతులు' అని నూ. ని. పాఠము. (చూ. గిలక.)

దపకీర్తింబడి మీఁదఁ దెళ్లి ¶యమబాధానీకముం జెంది హీ
నపు ‡జాతిం బుదిఁ బుట్టఁగా వలయుఁ గాంతా పెక్కువేలేండ్లిలన్.

టీక.—బాధా + అనీకము = బాధల సమూహము (అనేక బాధలు.)

గీ. అట్లగుటకంటె నీకు విన వన్నె యొకటి,
జగతిలోఁ గీర్తి వెలయఁగాఁ దెగువమీఱి
నీకు రాజున కింపు ♦ సంధిల్లఁజేఁత
కియ్యకొని యుండ † నటమీఁద నీశ్వరాజ్ఞ. ౧౮౨

టీక.—జగతిలో, కీర్తి వెలయఁగాన్ = నాకు మంచిపేరు వచ్చునట్లుగా నీకున్-రాజునకున్, ఇంపు- సంధిల్లఁజేఁతకున్ = వన్నె- వాసి, కలుగజేయుటకు, తెగువమీఱన్- ఇయ్యకొనియుండన్ = ఎన్నికష్టములువచ్చినను రానిమ్మని- సాహసించి, నిశ్చయము చేసికొనియుంటే, అటమీఁద నీశ్వరాజ్ఞ = పైన భగవంతుడెట్లుచేసినను సరే.

ఉ. కావక రాజు చిత్తము వకావకలై తెగఁజూమనట్టు లా
హా! విపరీత మైనపలు కాడెద నంటివి. మున్ 'వినాశకా

¶ శా. పా.—'యమబాధన్ నిక్కముం జెంది.'— 'బాధన్' చెందుట, సరేగాని 'నిక్కమున్ చెందుట'యనగా నేమో? (పూ. టీ. లేదు.) అది యట్లుండగా- 'బాధన్' అనుపాఠమున యతిభంగముకూడా ఉన్నది. పాపము! శాస్త్రిగారు గుర్తింపలేకపోయినారు. (చూ. ౧-౧౫౨) పూ. ము. నను, మద. తంజ. ప్రతులలోను 'బాధానీకమున్ జెంది' అని చక్కనిపాఠమున్నది.

‡ శా. పా.— 'యోని.' .- పూ. ము. నను, మద, తంజ. వ్రాతప్రతుల లోనుగూడా, 'హీనపుజాతిందుది' అను పాఠమేయున్నది. మూలమునను "జముని, దూతలచే నొచ్చి తుదివచ్చి హీన, జాతిఁ బుట్టుటకంటె జగములో." (నవనాథ. పు. 51) అనియేయున్నది.

♦ శా. పా.—'సంధిల్లుచేఁతకు.' ('సంధిల్లఁజేతకు' అని పూ. ము. పా.)

'చేఁత' ఇంపును 'సంధిల్లఁజేయునది' కావలెగాని 'సంధిల్లు'నది యగుటెట్లు? "సంధిల్లు" అ. క్రి. (చూ. శ. ర.)

† శా. పా.—'అటుమీఁద.' ('అటమీద' సాధురూపము. చూ. ౨౮3.)

తే విపరీతబుద్ధి' యని లెస్స బలుకుల్పుడఁ జెప్పినార కా;
*నీ విధి యాడుమీ యనఁగ నీవిధి నాడెదు సుమ్ము భామినీ. ౧౮౩

టీక.— కావక = మన్నింపక, తెగఁ జంపుమనట్లు = నన్ను - చంపునట్లు, వినాశకాలే విపరీతబుద్ధిః = చెడిపోవు కాలానికి చెడ్డబుద్ధిపుట్టును,! అని. చెప్పినార కా = పెద్దలుచెప్పియే యున్నారుగదా! నీవిధి = నీప్రారబ్ధకర్మము. ఆడుమీ-అనఁగ౯ = ఆడవలసిన దని ప్రేరించుటచేత, ఈవిధి౯ = ఈవిధముగా, ఆడెదు = పలుకుచున్నావు, (ఇక్కడ ఆడుట యనగా మాటలాడుట యనియు, వేసాలు పడుట యనియు, రెండర్థములు.)

క. నీకపటోక్తులె పట్టి మ
హీకాంతుం డలిగెనేని యీ భామిని య
య్యాకాశవాణి యెఱుఁగరె?
నీ కా కొల తోడుతోడనే సిద్ధించుఁ౯.' ౧౮౪

టీక.— పట్టి = ఆధారముగాఁ గొని (= నమ్మి). ఆకొల = ఆపాపము, తోడుతోడనే = వెంటనే, నీకుఁ౯, సిద్ధించుఁ౯ = ప్రతిఫలమును ముట్టచెప్పును.

గీ. అని పలికి, పోయి వచ్చెద ననుచుఁ జక్కఁ
దన నగరి కేఁగి యువరాజు తగినరీతి
దొరల భృత్యుల సఖుల నందఱను బనిచి
తుందుడుకు డెందమునఁ జాల సందడింప. ౧౮౫

టీక.— దొరలను = సామంతులను, అందఱను = అందరిని, తుందుడుకు = కలతపాటు, సందడింపఁ౯ = అతిశయింపగా.

సీ. పట్టు పాలు మటంచుఁ బారావతంబును
వెకలినై నేనేల విడువఁ బోతి?
విడువమీ యన్నాళ్లు విడిచిన†నది పోయి
యేటికిఁ జిత్రాంగియింట వ్రాలె?

* ఈపాదమున యతి విచార్యము. † పాఠాం.— 'నేఁడది'

వ్రాఁగిన నది యట్టె వఱదఁ బోనిమ్మని
యూరక యేమిటి కుండ నైతిఁ?
జనపున్ను నుండక పినతల్లి యని పోవఁ
జెనుగుణాం బామెకుఁ బోడమ నేల?
గీ. పోడమోఁ బో యిది బుద్ధిగా దుడుగు మనిన
మాన కిటువలెఁ జెల్లునే మచ్చరింపఁ?
గారణం బిన్నిటికి నల్లపారువమె క
దా! యదెక్కడఁ దాఁపురమాయె *నాకు! ౧౪౬

టీక.—పట్టు - పాఱు మటంచున్ = (ఇది జాతీయము) బారు బూరు మని; వెకలిసై = తెలివిమాలినవాడసై. అట్టె వఱదఁబోనిమ్మని = పోతేపోయె లెమ్మని. నాకు, అది = ఆ పాడుపాపురము, ఎక్కడదాపురమాయెన్ = ఎక్కడ తటస్థించెనురా- భగవంతుడా అని, విసుగును తెలుపుమాట.— "యీ మొగుడు నాకెక్కడ దాపరమైనాడు. How was I so unhappy, as to have this husband? = తటస్థమైన" (బ్రౌను.)

క. మాయ నెటులైన మీఁదట
నాయమబాధలను బడుట యది నిశ్చయమే;
మాయ నెటులైన మీఁదట
నా యమబాధలను బడుట యది తప్పఁ గదా. ౧౪౭

టీక.—మాయన్ = తల్లియొక్క కపటకృత్యముచేత, మీఁదటన్ = నేడో రేపో, ఆయమ-బాధలను = ఆయమ్మ - చిత్రాంగి పెట్టుబాధలను, పడుట = అనుభవించుట, అది నిశ్చయమే. కాని. †మాయన్ = మరణింపగా, మీఁదటన్ =

* పాఠా.—'దనకు'

† పూ. టీ.—'మాయన్ = కపటముచేత'

పూ. టీ. వారు రెండు 'మాయలు' ను విశేష్యములే యనుకొన్నారు. ఈ మాయ క్రియగాని విశేష్యము కాదు. మాయు = నశించు, (మా. శ. ర.) 'ఓరి నీవుచ్చమాయా!' అని లోకమున సాధారణమయిన తిట్టు.

పిమ్మట, ఆయమబాధలనుపడుట = †ఆ యమునివలని బాధలనుపడుట- తప్పను గదా!

గీ. అని ప్రమోదించు, నుసు రను, నలఁతఁ గుందుఁ,
గుడిచి కూర్చుండి తన చేసికొనిన నేర
మికి వగచుఁ, బాన్పుపై వ్రాలు, మిన్నువిఱిగి
పైఁ బడినరీతి *నివ్వెఱపాటు నొందు. ౧౪౮

టీక.—ప్రమోదించుఁ = (యమునివలని బాధలుతప్పినవిగదాయని) సంతోషించును, ఉసురనుఁ = (తల్లివలని బాధలు తప్పవుగదాయని) దుఃఖించును. అలఁతఁ గుందుఁ = మనోవ్యథచేత బాధపడును,— నివ్వెఱపాటునొందుఁ = నిశ్చేష్టుఁడగును.

క. మదవతికిఁ గోక చేపడి
నది మొదలుగఁ గుట్టు పాటి యడఁకుఁ గుమారుం
డెదలోనఁ; 'జీర చిక్కిన
యది మొదలుగ బిడ్డకుట్టు'లను టేర్పడఁగన్. ౧౪౯

టీక.— ‡చీరచిక్కినయది మొదలుగన్ = గర్భమయినది మొదలుకొని, బిడ్డకుట్టులు = ప్రసవవేదన, అనుట = అని లోకమున సామెతగాననుట, ఏర్పడఁ

---

§. 'నేయి పాలుపటిన దీవియ
మాయంకరణిఁ గర్మశుద్ధి మలఁగిన హీన
త్వాయత్తంబై తాను
మాయును దైవానుకూల్యమహిమ మహీశా.' (భా.అను. 1-139,)

† పూ. టీ.—'యమబాధలన్ = యమునియొక్క శ్రమలను'.
నరకమున గలుగునవి యమునివలని శ్రమలుగాని యమునియొక్క శ్రమలు కావు. యముని యొక్క శ్రమలు యము డనుభవించవలసినదే గాని సారంగధరు డనుభవించుటకు వీలులేదు.

* శా. పా.—'నివ్వెరపాటు'
'నివ్వెఱ'లోని రేఫ మలఘువుగాని లఘువు కాదు. (చూ. ౪..౮.)

‡పూ. టీ.—'చీర...లనుట = చూలయినది మొదలు వేవిళ్ళు అనుట.'

కఁ = నిజమే కాగా, కుమారుఁడు = సారంగధరుఁడు, మదవతికిఁ = (యౌవనమదము కలదియైన) చిత్రాంగికి, కోకచేపడినది మొదలుఁగఁ = తన యుత్తరీయము చిక్కిన దాదిగా, కుట్టుపాటి = కలతయేర్పడి, ఎదలోనఁ = చిత్తమున, అడలఁగ = భయపడ దొడగెను.

చీరచిక్కినది మొదలు బిడ్డనొప్పులు, అనిసామెత. 'తదేకచింత'యని ఆ సామెతకు లక్ష్యార్థము. (చీరచిక్కుటయనగా గర్భమగుట; గర్భమయిన పదినెలలకుగాని బిడ్డనొప్పులురావు. అట్టి నొప్పులను, నెలతప్పిననాటినుండియే భావించుట= తదేకచింత,) ప్రకృతమున, చిత్రాంగిచేతికి నిజముగా చీరయే (ఉత్తరీయము) చిక్కుట, అదిమొదలుకొని (సారంగుని మనసున) కుట్టుకలుగుట, ద్వారా, ఆ సామెతకు వాచ్యార్థము కలుగ జెప్పుట చమత్కారము.

'చీరచిక్కుట' నిఘంటువులలో లేదుగాని కావ్యములలోనున్నది.-

చ. 'కులమణియైన యన్నెలతకుఁ మసలెఁ నెల, చీరచిక్కె.' (రామా. 3-9)

క. 'నెల మసలెం జీరచిక్కె నెలఁతకు నధిపా.' (భాగ. 8-493.)

బిడ్డకుట్టులను వేవిళ్ళనుకొనుట గొప్ప ప్రమాదము.— "బిడ్డకుట్టు = (ప్రసవవేదన, ఆమనస్యము. వేవిళ్లు = భక్షణవస్తు వాంఛాతిశయరూప గర్భలక్షణవిశేషము." (శ. ర.)

"బిడ్డకుట్టు – The pains of parturition. వేవిళ్ళు – The longing, laziness, and other affections of a pregnant woman - గర్భిణీ స్త్రీ యొక్క వాంత్యాది వికారములు." (బ్రౌను.)

'గొడ్రాలే మెరుగురా బిడ్డనొప్పి' (కుట్టు) అని లోకమునసామెత.

క. 'కీలెఱుఁగక చెఱిచెను విధి
కూళయి గొడ్రాలు బిడ్డకుట్టే మెఱుఁగఁగఁ.' (వైజ. 3-126).

సీ. 'గొడ్రాలెఱుంగునే బిడ్డకుట్టనుట మా
న్పింపవా సంధ్యకు నిసువొసంగి.' (రాజ. విజ. 1-66.)

చ. 'చెలువకు బిడ్డకుట్లు విలసిల్లఁగ ఖిల్లపురంధ్రులంతలోఁ
బిలువరె మంత్రసాని.' (కాశీ. మా. 4-7.)

ప్రూ. టీ.—'కుట్టు = వేదన, పాటి = వ్యాపించి.'

'కుట్టుపాటు' క్రియగాని 'కుట్టు' వేరు. పాటు' వేరు కాదు. గడుసుపాటు, మొద్దుపాటు, తెల్లపాటు, పండఁబాఁటు, మొదలగు క్రియలలోని 'పాటు'ను వేరుపరచి యర్థము వ్రాయుట సంప్రదాయము కాదు.

గీ. అంతఁ జిత్రాంగి మదనబాణాగ్ని వేఁగి,
హస్తగత మైనసొమ్ము పోనాడుకొన్న
కరణిఁ బరితాప మంది, యేసరణి నైనఁ
జెఱుతు సారంగధరు, నింక సిద్ధ మనుచు. ౧౫౦

టీక.—మదన బాణాగ్నిన్ = మన్మథునిబాణముల వేడికి, వేఁగి = తపించి. హస్త...కరణిన్ = చేతికి చిక్కినసొమ్మును పోగొట్టుకొన్నట్లు పరితాపమంది, ఏసరణి నైనన్ = ఏవిధముననైనను - చెఱుతున్ = చెడగొట్టుదును (బాధలు పెట్టుదును) సిద్ధము = తప్పదు.

సీ. పాయని యపకీర్తి ప్రాపించుఁ దన కన్న
పోలిక నల్లనిమైల గట్టి,
తల చూపఁ బాసె నందఱిలోనఁ దన కన్న
కెవడి వాసెనకట్టు కట్టి,
తనుఁ ద్రోయుచు నగాధ † ఘనకూపమున నిట్టు
లనుభాతి మూలయింటను వసించి,
తనదేహ మిటులఁ జెందఱితొ న నెదురీతఁ
గులుకుగుబ్బలు వాఁడిగోళ్ళ వ్రచ్చి,
గీ. యొంతపాపాత్ముఁ రా లని *యిటులనింక
బ్రహ్మ నిజఫాలఫలకాక్షరములు గట్టి
‡పెట్టునన్నట్లు కస్తూరిపట్టు వెట్టి,
పాటుపాటులు వోవు విన్ననై సొంపు దఱిఁగి. ౧౫౧

టీక.—అపకీర్తి = చెడ్డపేరు; నల్లనిమైల = నల్లగామాసినగుడ్డ; (అపకీర్తి నలుపని కవిసమయము.— 'శుక్లత్వం కీర్తిహాసాదౌ, కార్ష్ణ్యం దుష్కీర్త్యఘాదిషు.' కా. క. ల.) వాసెనకట్టు = తలమూయగట్టు నట్టికట్టు; అగాధ ఘనకూపమునన్ =

† శా. పా.—'దుకుగదాఘన...'.—* 'యింకమీఁద.'
‡ 'పెట్టునటుల'

మిక్కిలి లోతయిన పెద్ద నరకకూపములో; వాఁడిగోళ్ళ౯, వ్రచ్చి = చీల్చుకొని; బ్రహ్మ, ఇది యెంత పాపాత్మురాలుఁ రా, అని భావించి, నిజ = చిత్రాంగియొక్క, ఫాలఫలక = నొసలనెడి పలకమీఁద, అక్షరములు, గట్టిపెట్టినట్లు = తుడిచి వేయునట్లు విధముగా, కస్తూరి పట్టుపెట్టి = కస్తూరితో నల్లగా పట్టువేసికొని, (అచిత్రాంగి) విన్ననై = వెలవెలపోయి, సొంపు తఱఁగి = సొగసుచెడి, పాటు పాటులఁబోవు౯ = చిడిముడి పడుచుండెను.

చిత్రాంగి సారంగధరునిమీఁద నేరముమోపుటకుగా సాహసకృత్యములు చేసికొని — వికృతపు వేసము వేసికొనె ననియు, ఆవేసము దాని భవిష్యద్దశకు సూచకముగా నుండెననియు తా.

'గట్టిపెట్టు.' కొయ్య పలకలమీఁద తెనబలపముతో వ్రాయుకాలమున, ఆయక్షరములను తుడుపవలసివచ్చినప్పుడు బొగ్గుపొడి, ఆకుపసరు, కలిపి ఆపలకపైని పూసెడివారు. ఆపనికి 'గట్టించుట' 'గట్టిపెట్టుట' అని పేరు. (శ. ర. లో లేదు) "*గట్టించు - to rub out what is written (on a plank which is used in Hindu schools like a slate.") (బ్రౌను)

ఉ. "దేవి, తమోముషీరసము తేటపొసంగఁగ 'గట్టిపెట్టి' యం
కాసన వ్రాయఁగాఁదొడఁగె, నంబర సంపుటి కాంతరంబున౯
బూనిలు కాని శౌర్యగుణముల్ పరికింపఁడు; ముత్తియంబులం
దానడముల్ ¶ఖచించిన విధంబున, రుక్ష్ఖటికా ముఖంబుల౯."
(శృం. నై. 8-170.)

క. రక్తిగల చెలులమెఁడ నా
సక్తియు సూక్తియును లేక జాలి విరాళి౯
ముక్తాహార మనోహర
ముక్తాహార యయి క్రోధమున సౌధమున౯. ౧౫౨

*గుంటూరు మండలమున 'కట్టించుట' యందురు.

¶ 'రచించిన' యని శా. పా.; సరికాదు.- 'ఖచించిన' అని పూ. ము. పా.; శ. ర. పాఠమున్ను.

"ప్రబలమై యంధకారంబు బలిసియుండఁ
దారకంబులు కాంతినెంతయును దెరలి;
నీలిపుట్టంబుఁ బఱచినపై నిలిపినట్టి
కలుఁదముక్తాఫలముల తావళము లట్లు." (భీమ. 2-86.)

టీక.—రక్తిగల చెలులమొదల = అనురాగముగల చెలికత్తెల విషయమున, ఆసక్తియును = ప్రీతియు, సూక్తియును = వారితో మంచి మాటలాడుటయును, లేక, (చిత్రాంగి) జాలిన = విచారముచేతను, విరాళిని = విరహతాపముచేతను ‡ముక్త - ఆహార - మనోహర ముక్తాహార - అయి.—ముక్త = వదలిపెట్టబడిన, ఆహార = భోజనమును, మనోహర - ముక్తాహార = ఇంపైన ముత్యాలహారములును, కలదియై, (ఆహారమును- హారములనుగూడా త్యజించి, అన్నమాట.) క్రోధమునన్ = కోపముతో, సౌధమునన్ - (అల్గియుండెగా- అని అవతలికి అన్వయము.)

చిత్రాంగి, విరహతాపముచేతను కోపావేశముచేతను చెలులతో పలుకుట మాని, హారములు తీసివేసి, తుదకు ఆహారమునుకూడా మానుకొని, అలుకతో నుండెనని తా.

— రాజు చిత్రాంగికై విరాళిగొనుట —

గీ. జంత యిటులల్గియుండ, రా జంత నచట
సరసిచెంత బిసాగ్రంబు సరసి కొంత
మగని కందిచ్చుకోకిపేర్మ గని తనదు
†నుండిరొమ్మెద దగు లెంచి యుం డుండి యపుడు. ౧౫౩

టీక—జంత = కన్యాలి (యైన చిత్రాంగి) ఇటులు = ఈరీతిగా, అల్గియుండగ, రాజు - అంతన్, అచటన్ = అరణ్యమున, సరసిచెంతన్ = కొలని యొద్దను; బిసాగ్రంబున్ = తామరతూటి చివరభాగమును, *సరసి = చక్క పరచి (= శుభ్రపరిచి) మగనికి - అందిచ్చు = మగపక్షి నోటికందిచ్చుచున్న,

---

‡ పూ. టీ.—'ముక్త = విడువఁబడిన - ఆహార = భుక్తికలది. మనోహర = మనోజ్ఞమైన- ముక్తాహార = ముత్యాలహారము కలది.'

విరహతాపముచేత ఆహారమునే మానుకొన్న చిత్రాంగి ముత్యాలహారమును ధరించినదనుట స్వభావవిరుద్ధము. 'ముక్తాహార' - 'మనోహర ముక్తాహార' అని భిన్న సమాసములనుకొనుట పొరపాటు.

'మనోజ్ఞమైన ముత్యాలహారము - ఒక్కటే కలిగియుండెడి' ననుటయును పొరపాటే. సమాసమునందిని హార శబ్ద మేకవచనమున నుండియు బహువచనార్థము నిచ్చుచుండును. (చూ. ౧౩౯ క్రింద 'సద్గుణహారుఁడు.)

†పాఠాం,—'దుండి పెద తగులెంచె నందుండి'

*పూ.టీ.—'సరసి = సర్దుకొని.'

కోక = చక్రవాకియొక్క, ప్రియుగని. తనదు దుండియొడఁ - తగులువంది = తనభార్యను తలచుకొని,

'దుండి= దొరసాని' (శ. ర.) 'అవ్వోళ దుండీ! అవ్వోయవ్వ'- (వీరభద్ర విజయ నాటకము)

ఉ కేలుఁ జొకాటపుం దలిరు, కేశముదాళులు, కౌనుదీఁగ తే
నూలును, జన్ను మొగ్గలు, గనుందెలిదమ్ములు, మోవి తేనెయుం,
జాలగునవ్వుఁదేటయు, భుజాబిసము, ల్గని యవ్విలాస పాం -
చాలుఁడు ప్రేమఁ బద్మిని నిజప్రియఁగా మదిలోఁ దలంచుచున్.

టీక.— అవ్విలాస పాంచాలుఁడు = విలాసముగల - పాంచాలజాతి పురుషుడవయిన ఆరాజనరేంద్రుఁడు, (పురుషజాతులు నాలుగు.- భద్రుడు; దత్తుడు; కూచిమారుడు; పాంచాలుడు.) కేలు చొకాటపుందలిరు = హస్తములవంటి సొగసైన పల్లవములు, కేశమదాళులు = కురులవంటి గండు తుమ్మెదలు, కౌను తీఁగె తేనూలు = నడుమువంటి (సన్ననైన) తీగయును, చన్నుమొగ్గలు = కుచములవంటి తామర మొగ్గలును, కనుం దెలిదమ్ములు = కన్నులవంటి తెల్లతామరపూలును, మోవి తేనెయుఁ = అధరమువలె మధుర

శ. ర. కర్త 'సరసు = సరదు = సమభాగముగా పంచు' అని యర్థము చెప్పి, అందుకీ పద్యమునే యుదాహరించినాడు, కాని అది సరియైన యర్థము కాదు. సమభాగముగాపంచిన పిమ్మట 'కొంత' యిచ్చుటేల? 'శుభ్రపరచి - అందులో కొంత యిచ్చెననుట యుచితము కాదా?' బ్రౌను, "సరసుట- సరదుట- To make even; level. To arrange. సమముచేసుట." అనియే చెప్పినాడు. కావున 'సరసి = సరది = సమభాగముగాపంచి' అనుట సరికాదు.

పూ. టీ. కర్తలు శ. ర. లోని 'సరదు' నే అందుకొని దానిని ఉకార మధ్యము కావించి - 'కొని'ని చేర్చి 'సర్దుకొని' అన్నారు. పొరపాటు. సరసి = సర్ది, గాని 'సర్దుకొని' కాదు. 'సర్దు'- 'సర్దుకొను' అను క్రియల కర్థమున నెంతో భేదమున్నది. క్రియాఫలంబు కర్తృగామి యగునప్పుడే గాని 'కొను' ముఖ్యధాతువున కనుప్రయుక్తము కాదు. (చూ. బాల. క్రి. 52.) పూ. టీ. కర్తలు బ్రౌణ్యమును చూచియున్నను సర్దు- సర్దుకొనుల భేదము తెలిసియుండెడిదే. అందిట్లున్నది.— "సరుదుట. చాలీచాలకవుండేదాన్ని నలుగురికి సమముగా పంచిపెట్టుట.— సరుదుకొనుట- చాలీచాలకవుండేదాన్ని తలాకొంచెము తీసుకొనుట. వారిలోవారు సర్దుకొన్నారు."

మయిన మకరందమును, జాలు అగు నవ్వుతేటయున్ = జాలువారు నవ్వువంటి ప్రసన్నతయు (=స్వచ్ఛత) భుజాబిసముల్ = బుజములవంటి తామరతూడులును, కని = చూచి, ప్రేమన్, పద్మినిన్ = సరస్సును, నిజప్రియుఁగాన్ = తనప్రియురాలయిన చిత్రాంగిగా, మదిలోన్ తలంచుచున్ = అనుకొనుచు.

చిత్రాంగియొక్క కేలు చిగురాకువంటిదనియు, కేశములు గండుతుమ్మెదల వంటివనియు, కౌను తీఁగవంటిదనియు, చనులు మొగ్గలవంటివనియు, కనులు తెలిదమ్ములవంటివనియు, మోవి తేనెవంటిదనియు, నవ్వు తేటనీటివంటిదనియు, బుజములు తూడులవంటివనియు, ఆమె పద్మినీజాతి స్త్రీయనియు, వ్యంగ్యము.

చ. *దళ మగుతమ్మిపూఁగొలనితావి సెకల్ ♦గవియుంగ ముంగలన్,
జిలుకలు గోయిలల్ చెవులు చిందఱవందఱసేయ సూరెలన్,
మలయసమీరముల్ వెనుకమర్లన నుఱ్కుపడం బయింబడన్,
గళవళ మంది చుట్టుకొనెఁ గంతునిమంది యటంచు నాత్మలో.

టీక.—ముంగలన్ = ముందువైపున, దళ...సెకల్ = తామరకొలనిలోని దట్టమయిన సువాసనలవేఁడి. కవియంగన్ = ఆవరింపగా. సూరెలన్ = పార్శ్వములయందు, చిలుకలు...సేయన్ = చిలుకలును, కోవెలలును చెవులు చిల్లులు పడునట్లు కూయుగా, వెనుకమర్లనన్ = వెనుకప్రక్కన, ఉఱ్కుపడన్ = జడిసి రొగిరిపడునట్లు, మలయ సమీరము, పయింబడఁగా, కళవళమంది (రాజు) తకపికలై, కంతునిమంది = మన్మథునిసేన - (కమలములతావి, చిలుకలు, కోయిలలు, మలయమారుతము - మదనునిసైన్యమే) చుట్టుకొనెను.

ఉ. అక్కట యేమి సేయుదు రయంబున నిప్పుడె పోదు నంటినా
మిక్కిలి దూరదేశము; సమీపమె? మాళవభూమిమండలం
బెక్కడ? దండకావన మిదెక్కడ? చక్కనిముద్దుగుమ్మ నా
చక్కెర బొమ్మఁజూడకిట సైఁపఁగఁ జాలవియోగవేదనన్. ౧౫౬

వ. అని యత్యంత సంతాపంబున నాందోళించుచు. ౧౫౭

టీక.— ఆందోళించుచున్ = ఉరియాడుచు.

---

* పాఠాం.— 'దళముగ'

♦ శా. పా.— 'కదియుంగ' ('తావి దళ్లలయుఁగ' పూ. ము.; 'సెకల్ కవియుంగ' తం.జా.పా.)

క. రాజిత విభ్రమ లవ కల
నాజిత సుర మానవాంగనల్ చిత్రాంగిన్
లేజవ్వని మదిలో నిడి
రా జవ్వనిలోపలన్ విరాళిం గ్రాఁగెన్. ౧౫౮

టీక.— రాజిత = ప్రకాశించుచున్న, విభ్రమ = విలాసముయొక్క, లవ = లేశముయొక్క, కలనా = కలిమిచేత, (విభ్రమలవముచేతనేయనుట) జిత = జయింపబడ్డ, సురమానవాంగనల్ = దేవకాంతలు - మనుష్యకాంతలును గలదియు, లే జవ్వనియు, నైన, చిత్రాంగిని, మదిలోన్ ఇడి = మనసునతలచి, రాజు, అవ్వని లోనన్ = ఆ యడవిలో, విరాళిన్ = వియోగతాపముచేత, గ్రాఁగెన్ = తపించెను.

విలాసలేశముచేత మానవాంగనలనేకాక దేవాంగనలనుగూడా జయించిన తన ప్రియురాలిని తలచుకొని రాజు వియోగవేదనను పొందెను, అని తా.

గీ. అట పరావనిభృచ్ఛిరోళి ఘటితపాదుఁ
డైన చక్రేశ్వరుండు సహస్రకరుఁడు
రాముని శిఖాగ్ని తేజఃస్ఫురణ హరింప
వ్రాలె నన వ్రాలెఁ జరమాంబురాశిలోన. ౧౫౯

*ఈపద్యమున సూర్యాస్తమయము అభేదాధ్యవసాయముగా కార్తవీర్యార్జునాస్తమయముతో పోల్చబడినది.

టీక.—♦ అట = తర్వాత, పర అవనిభృత్ = శత్రురాజులయొక్క, శిరోళి = శిరస్సులయందు, ఘటిత = కూర్చబడిన (= ఉంచబడిన) పాదుఁడు = పాదములు కలవాడును, చక్రేశ్వరుండు = భూమండలమున కధిపతియు నైన, సహస్రకరుఁడు=

---

* పూ. టీ. కర్తలు, 'ఈ పద్యములో కార్తవీర్యార్జునునియందు సూర్యత్వారోపణముచేసి అభేదాధ్యవసాయముగా చెప్పఁబడియున్నది' అన్నారు.

ప్రకృతమున వర్ణ్యము సూర్యాస్తమయము. కార్తవీర్యార్జునుని కథ శ్లేషసామర్థ్యముచేత ఉపమానముగా చెప్పబడినది. అంతేగాని, కార్తవీర్యార్జునునియందు సూర్యత్వ మారోపింపబడలేదు.

♦ పూ. టీ.—'అటు + అ = అట్లే'

(వేయిచేతులు కలవాఁడు) కార్తవీర్యార్జునుడు, రామ = పరశురామునియొక్క, విశిఖాగ్ని = బాణవహ్ని, తేజః స్ఫురణఁ = తన-పరాక్రమ విజృంభణమును,- (అధిక్షేపావమానాదేః ప్రయుక్తస్య పరేణ యత్, ప్రాణాత్యయే ప్యసహనం తత్తేజః సముదాహృతమ్'—) హరింపఁ = అణగింపగా, వ్రాలెఁ = పడెను, అన్నట్లుగా,—

అటు = అట్లు, అపర అవనిభృత్ = పడమటికొండయొక్క, తాలి= నెత్తమున, ఘటిత = ఉంచబడిన, పాదుఁడు = కిరణములుగలవాఁడును, చక్రేశ్వరుండు = చక్రవాకములకు ప్రభువు నైన, సహస్రకరుఁడు = (వేయికిరణములుగలవాఁడు) సూర్యుఁడు, * రామ= మనోజ్ఞములైన, విశిఖ= అనేకజ్వాలలుకల - అగ్ని, ('శిఖావా

అక్కఱలేని అవధారణార్థకమును చేర్చి 'అట్టే' అనుటలో సారస్యమేమి కనబడలేదు. వారలా మార్చుటకు కారణమేమనగా? వారిదృష్టిలో 'అట' - ఎట లు; అక్కడ - ఎక్కడలు దుత ప్రకృతికములు.—

క. 'మృగ శిశువుల సరిఁబెరుఁగు నాటవికిరయటఁ!' (శాకుం. ౩-౬౩)

భుజం. 'బృ గాల్తోట్టిక్షుం దహిద్వేషియోడఁ
సహంబొప్పు నిశుద్ధసత్త్వాత్ముఁడేడఁ.' (వాగా. పు. 40)

కాని, 'నా పుస్తకమెటఁ!' - 'మా పిల్లవాడెక్కడఁ' అనుట సంప్రదాయము కాదు.]

కావున 'అటఁ - పరావనిభృత్' = అటఁ బరావనిభృత్, కావలసి వచ్చును. అప్పుడు - 'అపరావనిభృత్' అను అర్థాంతరమున కవకాశము లేకపోవును. అందుకలన వాగలామార్పు చేయవలసివచ్చినది. కాని నిజానికి 'అట' కళ గాని దుతప్రకృతికము కాదు. భారతాది ప్రాచీన కావ్యములలో, అట - ఇట - ఎటలు కళలుగానే ప్రయుక్తములైయున్నవి. అసలు చేమకూర కవిమతమున 'అట' కళగాని దుతప్రకృతికముగాదు.— సీ. "అటకలియిడెరెప్ప - అటకలికియొకర్తు"- (మా. పద్య. ౧-౩) కావున 'అట - అపరావనిభృత్; అటు - అపరావనిభృత్' అను విభాగమే కవియుద్దేశించినది.

వ.రా.—పూ. టీ. వ్రాఁప్రతిలో 'అట = అమీదటను, పరావనిభృత్' అని సరిగానేయున్నది. అది తప్పనుకొని శాస్త్రిగారు పైరీతిగా మార్చినారు.

* పూ. టీ.— 'రామ = మూఁడైన, విశిఖ = గొప్పజ్వాలలుగలిగిన, అగ్ని.'

నాశకుండగుటం - అను.) తేజః స్ఫురణ౯ = తన ప్రకాశవ్యాప్తిని, హరింప౯ = గ్రహింపగా, చరమ అంబురాశిలో౯ = పడమటి సముద్రములో, వ్రాలె౯ = పడెను - (= అస్తమించెను.)

శత్రురాజులచే మ్రొక్కబడిన పాదములు కలవాడును, భూమండలాధిపతియునైన కార్తవీర్యార్జునుడు పరశురాముని బాణములదెబ్బకు తన పరాక్రమమును కోలుపోయి రణరంగమున పడిపోయినవిధముగా, పడమటికొండ నెత్తమున నెలకొన్న కిరణములుకలవాడును, చక్రవాకములకు ప్రభువునైన సూర్యుడు, అగ్నిచే తన తేజమును కోలుపోయి, పడమటి సముద్రమున పడెను.

దినాంతమున సూర్యుని తేజస్సు అగ్నియందు ప్రవేశించును. అందుకు 'ఆదిత్యోవాస్తమయన్నగ్ని మను ప్రవిశతి అగ్నింవా వాదిత్యస్సాయం ప్రవిశతి'- అను శ్రుతి ప్రమాణము.

మ. తమి మందేహులతోడఁ బోరి యినుఁ డంత౯ వీఁగి త౯ జేర, న
స్తమహీభృన్మణి వెన్క వేసికొని మిత్రప్రేమ రక్తప్రవా
హముగాఁ *బోరె ననంగఁ, జిక్కె యల దైత్యశ్రేణి కాన్పింపకుం
డ మొగుల్మాయలు వన్నె నాఁ, దనరెఁ జూడ౯ †సంజ క్రొంజీఁకటుల్.

అగ్నికీలజ్వాలలు 'మూఁడే' అనుటకు ప్రమాణము మృగ్యము. 'విశిఖ' శబ్దములోని 'వి' అనేకార్థకము.

*శా. పా.—'పోరెననంగఁ జిక్క, యల...'-వారు భావించిన యర్థమేమో మనకు తెలియదు.

† శా. పా.— 'సంజ కెంజీఁకటుల్' (= 'సాయంకాలముయొక్క యెఱ్ఱ చీఁకటులు' - అని, వ్యా. టీ.)

ఎఱ్ఱని చీకటులు ప్రకృతిలో లేవు. చీకటి యెఱు పన్నచో కన్నులున్నవారు నమ్మరు. 'చీకటి యెరుపు.'- 'చీకటి తెలుపు' అను పెద్దలు భావికాలమున ప్రభవింతురని ముందుగనే అనుమానించి, 'కృష్ణాని, కుహూ శస్త్రాణి పాప తమాంసి.' అని, వ్రాసిపెట్టిపోయిన మహానుభావునికి, కావ్యకల్పలతాకర్తకు, దేవేశ్వర మహాకవికి పదివేల వందనములు. సంజ యెఱుపనియు, చీకటి నలుపనియు, వ్యా. టీ. కర్తలు కావ్యములయందైనను చూచియుండరా?

ఒకటి రెండుదాహరణములు.—

టీక.—ఇనుఁడు = సూర్యుఁడు. (ఒకానొకరాజు, అని-అర్థాం.) *తమిన్ = విజయోత్సాహముతో, మందేహులతోడన్ = మందేహులను రాక్షసులతోడ (ఉదయ మధ్యాహ్న సాయంసంధ్యలయందు మందేహులను రాక్షసులు సూర్యు నడ్డగింతురనియు, బ్రాహ్మణులు వదలు అర్ఘ్యప్రదాన జలములచే నడఁగుదురనియు శాస్త్రము.— 'మందేహా దేహా నాశార్థ ముదయే స్తమయేరవిః, సమీహాతే ద్విజో త్సృష్ట మంత్రి తోయాంజలి త్రియమ్.'- స్కాందము.)—' మంద + ఈహా = మందేహా – అల్పాభీష్టులు (= నీచులు) అయిన, శత్రువులతో, అని, (అర్థాం.) పోరి = యుద్ధముచేసి, వీఁగి = ఓడిపోయి, తన్ చేరన్ = తన్నాశ్రయింపగా, అస్తమహీభృత్ మణి = కొండలలో మేటియైన అస్తపర్వతము(అస్తనామకుడైన రాజశ్రేష్ఠుడు, అని. అర్థాం.) మిత్త్రప్రేమన్ = సూర్యునియందలి ప్రీతి చేత, (చెలికానియందలి ప్రీతిచేత, అని - అర్థాం.) వెన్కవేసికొని = తనమరుగున నుంచుకొని;—సూర్యుడు పడమటి కొండ వెనుకకు పోయినాడని, భా. 'వెన్కవేసికొని' = (జాతీయము) రాజుపక్షమువహించి = అతనికి బదులు తానే యుద్ధమునకు పూనుకొని, అని అర్థాం.) రక్తప్రవాహముగాన్ = నెత్తురు వరదయైపారు

గీ. 'సంజ కెంపును తిమిరంపు జంపుసలుపు
గమిచి బ్రహ్మాండ భాండంబు కరము మెఱసె;
పరమ పరిపాకదశ వృంత బంధమెడలి
పతనమగు తాటి పండుతోఁ బ్రతిఘటించి.' (భీమ. 2-30.)

క. 'సగపాలు సాంధ్యరాగము
నిగిడిన కెంజాయఁ దనరి నెఱచీఁకటిచే
సగపాలు నలుపు నొందుచు
గగనము గురువెందగింజ కైవడిఁ బొల్చెన్.' (చిత్రభా. 6-107)

సంధ్యాకాలమున తలచూపునవి 'క్రొంజీకటులు' గాని కెంజీకటులు కావు.–

మ. "పటుపాథోలవధార‡తార లెసఁగెం దర్భింపు సందానితో
త్కటసంధ్యానల ధూమ కందళములై క్రొన్నెట్టెఁ గ్రొంజీఁకటుల్."
(వసు - 4-10.)

పూ. ము. వసు, వ్రాత ప్రతులలోనుగూడా 'క్రొంజీకటుల్' అనుపాఠ మున్నది. 'తనరె సంధ్యారాగమున్ ధ్వాంతమున్' అని., పాఠాం.—

*పూ. టీ.—'తమిన్ = రాత్రియందు'.

‡'తారలెగసెన్' అని వావిళ్ల. పా. విచార్యము.

నట్లు, పోరనసంగన్ = యుద్ధముచేసెను కాబోలు నన్నట్లుగను; అలదైత్యశ్రేణి = ఆ మందేహరాక్షసులమూక, (ఆళి సమూహము, అని అర్థం.) చిక్కి = పట్టుబడి (=రాజునకు దొరకి) కాన్పింపకుండన్ = తమపాలబడు వైరికగపడకుండునట్లు, మొగుల్మాయలు = మాయమబ్బులు, పన్నెన్ = కల్పించెను కాబోలు నన్నట్లుగను, సంజ = ఎఱ్ఱని సంధ్యాకాంతియు, క్రొంజీఁకటుల్ = క్రొత్తచీకటులును, తనరెన్ = ఒప్పెను.

ప్రొద్దుపడమటి కొండచాటుకు పోయెను. అంతట సంధ్యారాగమును దాని వెనుక చీకటులును వచ్చెను. ఎఱ్ఱని సంధ్యాకాంతియు, నల్లని చీకట్లును ఎట్లుండె ననగా? సూర్యునికిని మందేహులకును సాయం సమయమున జరుగు యుద్ధమున అస్త

వర్ణ్యము సంధ్యాసమయముగాని రాత్రి కాదు. సూర్యునికి మందేహులతో పోరు సంధ్యయందేగాని 'రాత్రియందు' కాదు. రాత్రివేళ సూర్యుడుండడు. ('నేందు స్త్రీవాన్ననిశ్యర్కః.'- చంద్రాలోకము.) బ్రాహ్మణు లర్ఘ్యోదకము వదలుటయు దానిచే మందేహు లడగుటయును సంధ్యాసమయముననేగాని 'రాత్రి' యందు కాదు. సాయం సంధ్యను సూర్యు డస్తమింపకమునుపే వార్చవలయునని విధి.-

"సంధా సంధ్యా ముపాసీత నాస్తగే నోద్గతేరవౌ." (సంధ్యాభాష్యము.)

"రేపు చుక్కలఁ జూచుచు మాపు తిమిర
వైరిఁ జూచుచు సంధ్యవార్వంగవలయు." (విష్ణుపురా.4-213.)

కావున బ్రాహ్మణులు రాత్రియందు సంధ్యవార్తురనుటయు, ఆ సంధ్యావందన జలములచే సూర్యునికి మందేహబాధ తొలగు ననుటయు సరికాదు. కాని 'వేదం' వారి మతమున సాయంసంధ్య రాత్రియందు వార్చవలసినట్లేయున్నది. 'ఆముక్త'లో,—

క. 'సేవించిపోవుతఱి, మధు
రా విభవముఁ జూడవచ్చి క్రాంతిమెయిన్, మా
పా వైఘసీటఁ గృత సం
ధ్యావిధియై నృప పురోహి తావాసమునన్' (2-72.)

అన్నచోట,— 'మాపు = రాత్రియందు, చేయఁబడిన సంధ్యాకర్మగలవాఁడై' అని స్పష్టముగా వ్రాసియున్నారు. గొప్ప పొరపాటు. 'సంధ్య' సంధివేళలలో అనుష్ఠింపబడు కర్మ. కావుననే 'సంధ్య' అనబడుట.-

పర్వతరాజు సూర్యుని వెనుకవేసికొని అతనికై తాను యుద్ధముచేయగా ప్రవహించిన రక్తమో యన్నట్లు సంధ్యారాగమును, ఆయుద్ధమున చిక్కువడిన రాక్షసులాత్మ రక్షణార్థము కల్పించుకొనిన మబ్బులోయన్నట్లు చీకట్లును, ఒప్పెనని తా.

ఉ. ♦ద్రోహము నీతిగాఁ దలఁచి దుర్మనుఁడై కనుఁ గాన కాత్మప
త్నీహరణం బొనర్చె నని దేవగురుండు శపింపఁగాఁజుమీ
యూహరిణాంకుఁ డిట్లు తును రాయె *నటంచన, జారచోరులు
త్సాహము మీఱఁగా, నపుడు తారకముల్ నెరసెన్ నభంబునన్.

'ఉపాస్తే సంధివేలాయాం, నిశాయాదివసస్య చ,
తామేవసంధ్యాం తస్మాత్తు ప్రవదంతి మనీషిణః.' (సం. భా.)

'సంధ్య'- 'రాత్రి', అనునవి భిన్న కాలములు.—

'ఉదయాత్ప్రాక్తనీ సంధ్యా- ఘటీ కాత్రియముచ్యతే,
సాయంసంధ్యాత్రిఘటికా - అస్తా దుపరి భాస్వతః.'

అనగా, సూర్యుడుదయించినపిమ్మట మూడుగడియలవరకును ప్రాతస్సంధ్య; అటు పిమ్మటి కాలము దివసము. సూర్యుడస్తమించిన పిమ్మట మూడుగడియల వరకును సాయంసంధ్య; ఆమీదటి కాలమునకే రాత్రి యనిపేరు. కాబట్టి, 'సంధ్య' అనవలసినచోట 'రాత్రి' అనఁగూడదు 'రాత్రి, సంధ్య నంటివచ్చునదేగదా, మరి సంధ్యాసమయమున వార్వవలసిన సంధ్యను 'రాత్రియందు' వార్చినంతమాత్రమున తప్పేమి!' అను వాదము నిరర్థకము.— అకాలానుష్ఠిత సంధ్య వంధ్య వంటిదగునని పెద్దలు నొక్కి చెప్పినారు.

"కాలేతు వందితా సంధ్యా స్వర్గమోక్ష ప్రదాయినీ,
అకాలేవందితా సంధ్యా, సా చ వంధ్యావధూరివ." (సం. భా.)

కాబట్టి, సంధ్యరాత్రియందువార్చుటగాని, వార్చినట్లు చెప్పుటగాని పనికిరాదు. ఎందుకు విస్తరము?

'తమి' తత్సమమైనప్పుడు, రాత్రి; తెనుగయినప్పుడు, ఉత్సాహము. పూ. టీ. కర్తలు తత్సమముగా గ్రహించి, అనుచితార్థమువ్రాసినారు. 'మాపు' అనుపదమునకు, రాత్రి, సాయము, అనునర్థములు రెండునున్నవి. (చూ. శ. ర.) ప్రకరణోచితార్థమును గ్రహింపలేక చెడినారు- శాస్త్రిగారు.

♦ ఈపద్యము, పూ. ము. సను, పెక్కు వ్రాతప్రతులలోను లేదు.

* శా. పా.— 'నటంచును' ('నిజంబని' - పాఠాం.)

టీక.— ఆత్మపత్నీహరణంబు- ఒనర్చెనని = తనభార్యను అపహరించెనని, దేవగురుండు = బృహస్పతి, శపింపఁగాన్ చుమీ = శపించుటచేతనేసుమా, హరిణాంకుఁడు = చంద్రుడు, ఇట్లు = ఈ నక్షత్రములరూపమున, తుమురైయెన్ = ముక్కముక్కలయ్యెను, అటంచు- అనన్ = అని లోకమునగా; జారచోరులు, (తమ ప్రచారమున కనుకూలమగునరాత్రి వచ్చినదిగదా యని) ఉత్సాహము మీఱఁగాన్ = సంతోషముచేత ఉప్పొంగగా- ('ఉత్సాహము' తృతీయార్థమున ప్రథమ. చూ. బాల. శా. 21.) తారకముల్ = నక్షత్రములు, నభంబునన్ = ఆకాశమున, నెరసెన్ = నిండెను. ('మెఱసెన్' - పాఠాం.)

గీ. ♦నల్లమూఁకలపై దండు వెళ్లఁ దలఁచి
రాజు వేయించు వెలిగుడారం బనంగఁ
దోఁచెఁ జాందిను ప్రాచిఁ దోడ్తోన; యపుడు
గువలయదళమ్ము లందెల్లఁ గూఁచియుమ్యె. ౧౬౨

టీక.— రాజు = చంద్రుడు (ఒక - ప్రభువు, అని అర్థాం) నల్లమూఁకలపైన్ = చీకటిగుంపులమీద, (తన్నెదిరించిన యడవిజనుల మూకలమీద, అని - అర్థాం) దండు వెళ్లఁదలఁచి, వేయించు = వేయించిన, వెలిగుడారంబు = తెల్లనిడేరా, అనంగన్ = అన్నట్లుగా, తోడ్తోన = చుక్కలుపొడిచినవెంటనే, ప్రాచిన్ = తూరుపు

గురువు భార్యనుగూడుటచేత జారుడును, ఆమె నపహరించుటచేత చోరుడును అయిన చంద్రుడు పాపకృత్యములకు ఫలముగా 'తుమురాయెనటంచును జారచోరులు సంతోషించి'రనుట స్వభావవిరుద్ధము. దుర్జనులు దుర్జనుల దుర్వృత్తిని మెత్తురు; సమర్థింతురు; అంతేగాని నిరసింపరు. కావున 'అటంచును' అనుటకంటెను, 'అటంచన' అనుట యుచితమని నేను భావించినాను.(ఈ పద్యమునకు పూ.టీ.లేదు.)

♦ శా. పా.— 'నల్లప్రజపైసరగ' (='చీఁకటియను జనులమీఁద. రాజు = చంద్రుఁడు ఉదయించు-' అని పూ. టీ.)

'నల్లప్రజ' యనుపదము అడవిజనులు - దొంగలు, అను అర్థములయందు రూఢము.—

క. 'ఏలలఁ బాడుచుఁదగ విలు,గోలలఁగొని 'నల్లప్రజలు' గుములైనడవన్
నీలాంబరుఁడై విభుఁడు, జ్వాలాశుకళా విరాజి తేజీ నెక్కెన్. (వేం. పంచ. 2-198)
(ఇక్కడ. నల్లప్రజలు = ఆటవికులు)

దిక్కున, పాండిమతోఁ జెన్ = తెల్లని కాంతి యుదయించెను. అపుడు, ¶ కువలయ దళమ్ములు = కలువలరేకులు, కూచియయ్యెన్ = వాడియయ్యెను, (కు-వలయ-దళం బులందెల్లన్ = భూమండలములోని - సేనలయందంతటను, కూచి = యుద్ధ సన్నాహవాద్యములం మ్రోయించుట, అయ్యెను = జరిగెను. అని అర్థాం.)

వ. 'చెట్లు వెడలి విండ్లువంచుకొని ముంచుకొను 'నల్లప్రిజంచూచి.' (ఆము క్త- 7-12)

(ఇక్కడ, నల్లప్రిజ = దొంగలు)

గీ. 'ఇరులు గవియుచు నేరాళ మెట్టెయెదుర
నల్లనల్లన నేతెంచె ‡ నల్లమంది.' (శ్రృం నై. 7-39)

(ఇక్కడ నల్లమంది = కలిపరివారము)

ఉ. పార్శ్వభూ, గమ్మల నల్ల నల్లప్రజ గ్రమ్మకొనన్... జెంచుపాళెగాఁ
డమ్మను జెంద్రుకొల్వనకు...వచ్చె." (శుక. 1-244)

(ఇక్కడ నల్లప్రిజ = వేటగాండ్లు)

కావున 'నల్లప్రిజ= నల్లని జను లగుదురేగాని 'చీఁకటియను జను' లని యర్థము కాదు. చంద్రుడు - ఱేఁడు, కూడా 'చీకటి' యను జనులమీద దాడి వెడలి నట్లుచెప్పుట సమంజసమును కాదు. 'నల్లమూఁకలనై' అని తంజ. శా. పా. 'నల్ల మూకలనగా నలుపుగుంపులు = చీకట్లు' అనియర్థము. నల్లని జనులగుంపులని యర్థాం తరమున్న. కావున, శా. పా. పూ. టీ. రెండును సరియైనవి కావు.

¶ పూ. టీ.— 'కువ...మ్మలు = కలువరేకులు = కలువలవెడు దండలు, కూచియయ్యెన్ = వికసించెను (యుద్ధవాద్యములను వాయింపఁదొడంగినవి.)'

కలువరేకులు 'కూచియయ్యె' ననగా అంతకుముందు వాడినత్తలైయున్నవి కరల గట్టిపడి నిక్కిన వని యర్థముగాని 'వికసించిన' వని యర్థము కాదు. 'కూచి యగుట = వికసించుట' అనుటకు సరియైన ఆధారములేదు. ('సారంగ' టీకమీదనే ఆధారపడి సూ. ని. 'కూచి = విరిసినది, వికసించినది' అని యన్నది. 'కలువరేకులు వికసించెను; కలువరేకులనెడి దండులు యుద్ధ వాద్యములను వాయించెను' అనుటలో చమత్కారములేదు.

---

‡ 'ఏతెంచెను, అల్లమంది = అజనసమూహము' అని, సర్వాం. వ్యాఖ్య.— (సరికాదు) 'జనౌఘ మశిశ్విషమ్' (జనౌఘం మషీత్విషమ్-పాఠాం.) అని మూలము.

క. కలువలు కిలకిల నవ్వెఁ
తొలిమల సెలయేటి యవలి తుహినాంశు కరం
బులు గని; యపు 'డేటావలి
గిలిగింత' లటంట వానికెఁ సరి దాఁకెఁ. ౧౬౩

టీక.—తొలి...అవలి = తూరుపుకొండయందలి సెలయేళ్లకు అవతలనున్న, తుహినాంశు = చంద్రునియొక్క, కరంబులు = కిరణములు. ('చేతు' లనియును) కని = చూచి ('పొంది'-అని.) కలువలు (కలువలనెడి నాయికలని, వ్యంగ్యము.) కిలకిలనవ్వెఁ = వికసించెను. (కిలకిల నవ్విరి - అని నాయికల పరము.) ఏటావలి గిలిగింతలు = ఏటి యవతలిగట్టున నుండి ఇవతలిగట్టువారికి పెట్టు గిలిగింతలు, అటంట = అని లోకమున సామెతగా అనుట. వానికెఁ = ఆకలువలకు, సరిదాఁకెఁ = సత్యమే అయ్యెను.

ఏటియవతలనుండి యివతలికి కరములుచాచి గిలిగింతలుపెట్టుట అసంభవము గనుక - 'కానిపని' అను అర్థమున 'ఏటావలి గిలిగింతలు' అను సామెత లోకమున వెలసినది. ప్రకృతమునందో 'అట్టి గిలిగింతలు జరుగనే జరిగినవి. కావున ఆసామెత లోకమునగల యర్థమును కోలుపోయి, యథార్థమే అయినదని చమత్కారము. పువ్వులు వికసించుటను నవ్వుటగను, వికసింపజేయుటను నవ్వించుటగను చెప్పుట కవులకు పరిపాటి.

'రాత్రి ర్గమిష్యతి భవిష్యతి చ ప్రభాతం
భాస్వా నుదేష్యతి హసిష్యతి పంకజ శ్రీః;
ఇత్థం విచింతయతి కోశగతే ద్విరేఫే
హా హంత! హంత! నలినీం గజ ఉజ్జహార.' —ప్రాస్తావికము.

సీ. 'కటికి చీకటి తిండి కరముల గిలిగింత
నెవ్వాఁడు తొగకన్నె నవ్వఁజేయు.' —మను. ౬౪౬. 18.

సీ. కరము లొయ్యనఁ జాఁచి యిరులనెఱుల్ చక్కఁ
గాఁ దీర్చి తెల్వి సంఘటిలఁ గూర్చి,
కడు నయనచకోరికల ముద్దుగావించి,
చనుజక్కవల గోళ్ల నెనయ నాని,

కళలు రంజిల్లఁగఁ దోలునాఁడు తనుఁగూడి
†'యిట పొద్దు గ్రుంకునప్పటికి రేపు
వడి వచ్చి నిలుతు నీ కడల నేఁటికిఁ జాలు'
నని యేఁగుటను జేసి యవ్విధమునఁ
గీ. దామరల నిక్కువమ్ముగఁ దనకుముదము
లతిశయిల్లఁగ వే వచ్చి యపుడు నిల్చెఁ
దమివిటుఁడు తూర్పుదిక్కు ‖ లేఁ గొమరువయసు
బిత్తరిముఖంబునను ‡ బొట్టు వెట్టినట్టు. ౧౬౪

టీక.—* తమివిటుఁడు=చంద్రుడు [తమి=రాత్రియొక్క; విటుఁడు=నాథుడు.

---

† శా. పా.—'ఇటఁ బొద్దు'.— 'ఇట' కళ గాని ద్రుత ప్రకృతికము కాదు. (చూ. ౧౫౯ పద్యము క్రింద) కొన్ని ప్రయోగములు.—

'ఇట తెచ్చియిచ్చు' (భా. ఆది - 6-293)
'అట యొఱుఁగమనఁగలవారు.' (విరాట 1-115)
'ఇట యెవ్వరోర్చువారు.' (ఉద్యో. 3-203)
'ఎట యేనియుంబోయిన' (అరణ్య. 2-100)
'ఎటవోయెడుసని.' (,, 2-108)
'ఇటయేఁజను దెంచితి.' (,, 2-299)
'ఇట యపవర్గ......' (బసవ. పు. 52)
'అట యిట కదలకుమమ్మ' (,, పు - 70)
'అట యిట యేఁగుచు' (,, పు - 84)
'అట యట వరికించి.' (,, పు - 119)

‖ శా. పా.—'లేఁగొమిరె వయసు'.— 'కొమరు వయసు' సాధురూపము. (చూ. ౧౧౧ పద్యము క్రింద.)

‡ శా. పా.—'బొట్లు పెట్టినట్లు'

ఒక్క బిత్తరి ముఖమున పెక్కు 'బొట్లు' పెట్టుట అసహ్యము. అంతేకాక ఒక్కచంద్రుని పెక్కు బొట్టులతో ఉపమించుటతప్పు. పూ. ము. నను, వ్రాత ప్రతులలోనుగూడా 'బొట్టు పెట్టినట్టు' అని సరియైనపాఠమేయున్నది. శా. పా. ను నమ్మి. వావిళ్ల - కొండపల్లి, వారుగూడా 'బొట్లు' అనియే యున్నారు.

* పూ, టీ.—'విటస్వరూపుఁడయిన చంద్రుఁడు.'

'రజనీ యామినీతమీ.' అమ. విట భుజంగాది శబ్దములు – వేశ్యాపతి; ఉపభర్త, అను నర్థమునిచ్చునవియైనను, ఔపచారికముగా 'భర్త' యను నర్థమునను వాడబడును —"ఎటువంటి నేర్పరివిరా, విటునల్లుఁడు." విజయ. 2-202. "కల్లోలినీ విటమధ్యంబునవార్తలెనఁ నభ్రిమణి"వసు. 4-10] ఒయ్యనన్ = మెల్లగా, కరములుచాచి = కిరణములు ప్రసరింపజేసి, *ఇరుల- నెఱుల్ = చీకటుల విజృంభణములను, చక్కఁగా, తీర్చి = నశింపజేసి (తీఱు = నశించు. చీకట్లనుపారఁగొట్టి, అన్నమాట) తెల్వి సంఘటిలన్ కూర్చి = తెల్లని కాంతిని (= వెన్నెలను) కలిగించి, నయన చకోరకలన్ = నయనములవంటి చకోరపక్షులను, కడున్ ముద్దుగావించు = మిక్కిలిగా ప్రేమించి (ముద్దు = అధరము. చూ. శ. ర.) ‡ చనుదోయిఁ గనలన్ = (తన్నుజూచి భయపడి) పోవు చక్రవాకములను. గోళ్ళు = (గోడులు) దుఃఖములు, ఎనయన్ = పొందునట్లు, అని = ఆక్రమించి, (చక్రవాకములను బాధించి, అన్నమాట.- చంద్రుడు చకోరముల కానందకరుడు; చక్రవాకములకు దుఃఖకరుడు.—) కళలు రంజిల్లఁగన్ = కాంతులు వెలయగా, తొలునాఁడు = మొదటిరోజు, ఇనున్ గూడి = సూర్యునిదిక్కునుచేరి, నేఁటికిచాలన్, రేపు, ప్రొద్దుగ్రుంకునప్పటికిన్ = సూర్యుడస్తమించు సమయమునకు, ఇటువచ్చి, నీ- కడలన్ = నీదిక్కున, నిలుతున్, అని, ఏఁగుటనుచేసి = చెప్పిపోయినందున, అవ్విధమునన్ = చెప్పినచొప్పుననే, తామరల- నిక్కు = కమలముల గర్వము, నమ్మిగన్ = వ్యర్థమగునట్లును, (= కమలములు ముడుగునట్లును) తన- కుముదములు = తనకు ప్రియములయిన కలువలు, అతిశయిల్లంగన్ = సంతో

పద్యమున 'తమిఁ విటుఁడు' అను పదమునగల అర్థాంతర స్ఫురణచేత విట వృత్తాంతము అప్రకృతశ్లేషగా చెప్పబడినదేగాని చంద్రుడు విటస్వరూపుడుగా చెప్పబడలేదు.

* పూ. టీ — 'ఇరులనెడి కురులను - తెల్విన్ = ప్రకాశముతోడ.'-

'తీర్చి'అను క్రియకు వారర్థము చెప్పనేలేదు. ఆక్రియకు 'దిద్దు' - 'నాశముచేయు' అని రెండర్థములున్నవి. చంద్రుడుచీకటులనుదిద్ది చక్కబరచెననుటగాని, విటుడు తన ప్రియురాలి కురులను నాశముచేసెననుటగాని సరికాదు కావున పూ. టీ. సరియైనది కాదు.

‡ పూ. టీ.— 'స్తనములవంటి చక్రవాకములను దుఃఖమొందునట్లుచేసి'

దుఃఖమొందజేయుటకు చక్రవాకములను స్తనములతో పోల్చుటలో సారస్యమేమో? ఎంతటి దుర్విటుడైనను స్తనములను దుఃఖమొందజేయునా!

మమున నుబ్బునట్లును (= వికసిల్లునట్లును.)వే కచ్చి, లేఁగొమరు...పెట్టినట్లు = ఎలప్రాయపు సుందరిమోగమున దీర్చిన బొట్టువలె, తూర్పుదిక్కు - నిల్చెన్ = తూర్పున ఉదయించెను.

అర్థాంతరము.—తమి విటుఁడు = వలపుగల ఒకానొకవిటుఁడు, ఒయ్యనన్, కరములు = చేతులు, చాచి, ఇరులనెఱుల్ = చీకటులవంటి (నల్లని) కురులను, తెల్వన్ = నేర్పుతో, తీర్చి = దిద్ది, సంఘటిలన్ - కూర్చి = చక్కగా అమర్చి; నయనచకోరికలన్ = చకోరములవంటి నయనములను, ముద్దుగావించి = ముద్దుపెట్టుకొని.—(నయనములు చుంబనస్థానములు; "లలాటాలక కపోల నయనవక్షః స్తనోష్ఠాంతర్ముఖేషు చుంబనమ్." వాత్స్యా. సూ. ౨-౩-౬) చనుజక్కవలన్ = జక్కవలవంటి చనులయందు, గోళ్లు = నఖములు, ఎనయన్ = దిగబడునట్లు, అని = అంటి. (నఖక్షతములేర్పడునట్లు కుచములనంటి అని, భా.) కళలు రంజిల్లంగన్ = రజఃస్థానములు ద్రవించునట్లు, తొలువాఁడు, తనన్, కూడి = కలిసి (=సంగమించి) రేపు - పొద్దుగ్రుంకునప్పటికి - ఇటవచ్చినిలుతున్, నీకున్ = అడలనేటికిన్ = నీవు భయపడుటయెందుకు? చాలున్ = ఊరకుండుము, అని యేఁగుటనుచేసి, అవ్విధమునన్, తాన్ = తాను, మరలన్ = మళ్లీ, నిక్కువమ్ముగన్ = నిజముగా, తనరున్-ముదములు = సంతోషము, అతిశయిల్లంగన్, వే వచ్చి, తూర్పు...బునను = తూర్పుదిక్కనెడి లేఁబ్రాయపు చిత్తరియొక్క - ముఖంబునను = ఇంటిముందర, ('ముఖము = ఇల్లులోనగువాని ముందటిభాగము.' శ. ర.) బొట్టుపెట్టినట్లు = నిష్కర్షగా.' (చెప్పిపోయినవిధముగానే) - వచ్చి నిల్చెను.

'బొట్టుపెట్టినట్లు'— జాతీయము. "యెక్కడవున్నా సరిగ్గా బొట్టుపెట్టినట్లు దొరుకుతుంది. Wherever it is he finds it in a moment." (బ్రౌను.)

తే. రిక్కలెనయంగ నుదయభూభృత్తటమునఁ
† దెలివిఁ బొదలుమృగాంకమండలముఁ జూచి
వేగ విల్లెత్తి పచ్చని వింటిబోయ
యట విరహిజాలములను వేఁటాడఁ దలఁచె. ౧౬౫

† శా. పా.— 'తెలివిఁబొదల' ('తెలివిఁబొదలు' భూ. కు)

టీక.—† రిక్కలు - ఎనయంగన్ = నక్షత్రములుదయింపగా, ఉదయభూభృత్ తటమునన్ = తూరుపుకొండదరియందు, * తెలివిన్ పొదలు = తెల్లని కాంతితో ప్రకాశించు, మృగాంకమండలమున్ చూచి = చంద్రమండలమునుచూచి, ‡ పచ్చవింటిబోయ = మన్మథుడు, వేగ = శీఘ్రముగా, విల్లెత్తి = ధనుస్సుధరించి, విరహిజాలములన్ — వియోగిజన సముదాయమును, వేటాడందలంచెన్ = వేగిలింప నెంచెను. (ఎంచెననగా మొదలుపెట్టెననియే భా.)

చుక్కలు పొడిచెను; పిమ్మట తూరుపుదిక్కున తెల్లని కాంతితో చంద్రుడుదయించెను. అంతట మదనుడు విరహులను బాధింపదొడగెను. అని తా.

వింటినిగలిగియుండుటచే మన్మథుడు బోయగను, అతడు విరహులను బాధించుట వేటలాడుటగను చెప్పబడినది. అది చమత్కారము. ఆచమత్కారమును గమనింపక పూ. టీ. కర్తలు 'ఈ పద్యములో మన్మథునియందు కిరాతత్వ మారోపించి అర్థద్వయము చెప్పఁబడియున్నది' అన్నారు. పొరపాటు. 'బోయ' 'వేఁట' అను పదములవలన విరహులయందు మృగత్వమును, మదనునియందు కిరాతత్వమును, స్ఫురణమాత్రమే; చమత్కారము. అంతేగాని, మన్మథునియందు కిరాతత్వారోపణముగాని, అర్థద్వయముగాని, పద్యమున నుద్దిష్టములు కావు. ఇట్టి గచన రొక్క తారాక్రణము—

---

† పూ. టీ.—('ఉదయ... తటమునన్) నక్షత్రములు ప్రకాశింపఁగా. మన్మథపరము) రిక్కలు = ఎలుఁగుబంట్లు (కిరాతపరము)'

'ఎనయు' ధాతువునకు 'ప్రకాశించు' అను నర్థములేదు. అశ్విన్యాదులుతప్ప తక్కిన నక్షత్రములు ఆకాశమున నందందు పొడమునవియేగాని సూర్యచంద్రులవలె తూరుపుకొండ తలమీదిగావచ్చి పడమటి కొండ వెనుకకు దిగపోవునవి కావు. కావున సాయంవర్ణనమున 'పొడుపుగుబ్బలిదరి యందు నక్షత్రము లుదయించినట్లుగాని - ప్రకాశించినట్లుగాని చెప్పుట యొప్పదు. రిక్కయను పదమునకు 'ఎలుఁగుబంటి' యను నర్థమునులేదు. ఉన్నను పద్యమున కిరాతవిషయములేదుగావున ఆయర్థమును వ్యర్థమే.

* పూ. టీ.— 'తెలివిన్ = తెలివిచేత, పొదలన్ = లతాగృహములందు, మృగముల గుర్తుల సమూహమును, అని కిరాతపరము.'

కిరాతపరమయిన యర్థమునకు ప్రసక్తిలేదు గావున ఈయర్థము నిలువదు.

‡ పూ. టీ.—'అప్పుడే పచ్చి వెదురుబద్దతో చేసిన విల్లుగల కిరాతుని రూపముగల పచ్చవిల్తుఁడు, విరహిజాలములన్ = వియోగిజనసమూహమును.'

గీ. 'అఖిల మోహినినైన యయ్యాలరుఁబోణి
శైశవము వీడుకొన్నది సందుగాఁగ
ననుదినంబును రాజనందనుల మీఁద
వేఁటలాడుచున్నాఁడు విషమ శరుఁడు.' (శృం. నై. 3-26)

వేఁటలాడుచు నున్నాఁడు' అనుటచే విషమశరునియందు మృగయు వ్యాపారము స్ఫురించుచున్నది గావున సమాసోక్త్యలంకారము.' (సర్వంక షా.)

వ. అప్పుడల్ల హల్లకహితాభిజన జనవల్లభ తల్లజుండాయల్లకానల దందహ్యమాన మానసుండగుచు నిబిడ రస కుసుమ కిసలయ విసర శీతల చూతలతికా నికాయ కాయమానంబున నిశాకాంతకాంత మణి వేదికా నితాంతకాంత లతాంతశయ్యాంతరంబున మేను సేర్చి, పరిచారకుల నందఱం బనిచి యేకాంతంబున, నొక్కరుండ చిత్రాంగి లతాంగి దివ్యధ్యానసద్య ప్రతిజాగరూక రూపధ్యాతుండై, యుపరిప్రదేశ ప్రసూనవితాన నిర్గళ దనర్గళమరందోదకబిందు ధూళిపాలికలు చందన చర్చలుగా, మరు ద్దోధూయమాన ప్రాంత శారదభూరుహ దళ వ్రజంబులు వ్యజనంబులుగాఁ దన్నివాసం బయత్న శిశిరకృత్యంబులు ఘటియించుచుండ నిమ్మకెంపు వేసిన చందంబున నంతకంతకుఁ బరితాపం బగ్గలంబై యావల నీవలం బొరలం దొడంగె. ౧౬౬

టీక.—అల్ల...తల్లజుండు.— అల్ల = ఆ, హల్లక = కలువలకు, హిత = మిత్రుఁడైన చంద్రునియొక్క, అభిజన = గోత్రమునందలివాఁడైన, జనవల్లభతల్ల

విరహి జనులను వేటలాడుటకు పట్టి 'పచ్చవిల్తుఁడే' చాలియుండగా అనవసరముగా అతడు 'అప్పుడే పచ్చి వెదురుబద్దతో చేసిన విల్లుగల కిరాతుని రూపము గల' వాడగుట యెందుకు? కిరాతుడయ్యును 'విరహి జనులనే వేటాడెనా? వియోగులను బాధింప దలచిన మన్మథుడు కిరాతరూపమును దాల్చి 'ఎలుగుబంట్లను, తెలిపిచేత - పొదలలోని - మృగముల గుర్తుల సమూహమును, చూచుకొని తన పనికి ప్రారంభించెనా? అర్థద్వయమనగా నిట్టిదేనా?

ఘుండు = రాజశ్రేష్ఠుడు (= రాజనరేంద్రుడు) ఆయుల్లక + అనల = విరహాగ్ని చేత, * దందహ్యమాన = మిక్కిలి దహింపబడుచున్న, మానసుండు = మనసు కలవాడు, అఘన, నిబిడ = దట్టమైన, రస = మకరందముగల, కుసుమ = పువ్వుల యొక్కయు, కిసలయ = చిగురాకుల యొక్కయు, విసర = మొత్తముల చేత, శీతల = చల్లనైన, చూతలతికా నికాయ = మామిడిగున్నల గుంపులోని, కాయ మానంబునన్ = పందిటియందు, నిశాకాంత కాంత మణివేదికా = చంద్రకాంత మణుల యరుగుమీది, నితాంత కాంత = మిక్కిలి మనోజ్ఞమైన, † లతాంత తల్పాంతరంబునన్ = పూలపానుపునడుమ, మేను చేర్చి = పరుండి, పరిచారకులన్, పనిచి = అవతలికి పంపి, ఏకాంతంబునన్ = ఒంటిపాటున, చిత్రాంగి...త్తుండై .— లతాంగి = తీగవంటి శరీరముకలదియైన, చిత్రాంగి = చిత్రాంగిని, ‡దిదృక్షా = చూడవలయు ననెడి యిచ్ఛచేత, అసదృక్షు = సాటిలేనట్లు (= మిక్కిలిగా) జాగరూక = మేలుకొనియుండుట చేత. రూక్షు = తీక్ష్ణములైన, అక్షుండు = కన్నులుకలవాడయి, (చిత్రాంగిమీది చింతచేత నిద్రపట్టక కన్నులెఱ్ఱవారిన వని భా.) ఉపరి ... పాలికలు. — ఉపరిప్రదేశ = పైభాగమునందలి, ప్రసూన

---

* పూ. టీ.— ‘మిక్కిలి తపింపఁబడుచున్న.’

‘తపించు’ ధాతు వకర్మకము. కావున తపింపఁబడు’ అను రూపము పుట్టదు. ‘తపింపఁజేయఁ బడుచున్న’ అనుట యొప్పు. ‘తపన = తపింపఁ జేయువాఁడు’ (గురు. ప్రబోధిక.) — అదియటులుండఁగాఁ ‘దహ్యమాన’ మనఁగా ‘దహింపఁ బడుచున్నది’ గాని ‘తపింపఁజేయఁబడుచున్నది’ కాదు. దహించు, తపించు, అను క్రియలు భిన్నార్థకములు.—

“తపతి తనుగాత్రి మదన స్త్వామనిశం మాం పునర్దహత్యేవ.’’ (శాకుం. 3-70)

దహనుడు; తపనుడు; భిన్నులు. ‘ఖాండవదహన’ మనుటకు మారుగా, ‘ఖాండవ తపన’ మనఁగూడదు.

† పూ. టీ. — ‘లతాంత = చిగుళ్లయొక్క’.

పూ. టీ. వ్రాతప్రతిలో ‘లతాంత = చిగుళ్లయొక్క’ అని యున్నది. శాస్త్రిగారు మాట నట్లే కాపీ చేసినారు. గొప్ప పొరపాటు. లతాంత మనఁగా ‘పువ్వు’ గాని ‘చిగురు’ కాదు.

‡ పూ. టీ. — ‘దిదృక్షా = చూచుటయందు.’

ఇదియును వ్రాతప్రతిలోని టీకయే. సరియైనది కాదు. ‘దిదృక్షు’ యనఁగా ‘చూడవలెననెడి యభిలాష’ గాని ‘చూచుట’ కాదు. (ద్రష్టుమిచ్ఛా దిదృక్షా.)

వితాన = పూలమొత్తములనుండి, నిర్గళత్ = జారిపడుచున్న, అనర్గళ = అడ్డులేని, మకరంద ఉదకబిందు = పూదేనె బొట్టులయొక్కయు, ధూళి = పుప్పొడియొక్కయు, పాళికలు = సమూహములు, చందనచర్చలుగాన్ = గందపుపూతలు కాగా, మరుత్ ... వ్రజంబులు.— మరుత్ = గాలిచేత, * దోదూయమాన = మిక్కిలిగా కదలింపబడుచున్న, ప్రాంత = సమీపపు. శారదభూరుహ = ఏడాకుల అరటిచెట్లయొక్క, ('సప్తపర్ణో విశాలత్వక్ శారదో విషమచ్ఛదః' అమ.) దళవ్రజంబులు = ఆకుల మొత్తములు, వ్యజనంబులుగాన్ = విసనకఱ్ఱలు కాగా. తత్ నివాసంబు = ఆయున్నచోటు, అయత్న = యత్నములేని (సహజములైన) శిశిరకృత్యంబులు = శీతలోపచారములు, ఘటియించుచుండన్ = సమకూర్చుచుండగా, నిమ్మకు ఎరువు వేయుటచేత నిమ్మ వృద్ధికివచ్చినట్లుగా, (ఆశిశిరకృత్యములచేత) పరితాపంబు = విరహబాధ, అగ్గలంపై = అధికమై, (రాజు) పొరలందొడంగెను.

క. మధుమాసం బఁట, శుకపిక
మధుపాదిమనోజబలసమన్వితవన మే
యధివాసం బఁట, యూపై
విధుఁ డుదయించె నఁట, విరహి వేఁగుట యరుదే? ౧౬౭

టీక.— మధుమాసంబు = చైత్రము (మధువు = మద్యము- పుట్టుకాలము అని, సార్థక్యము.) శుక = చిలుకలు (తియగుబోతులు - అని,సా. — 'శుకతీతి శుకః, శుకగతౌ ?' అని, వ్యు.) పిక = కోయిలలు (చాటునుండి తప్పడుకూతలు కూయువారు. అని, సా.— 'అపి కాయతీతి పికః, కై శబ్దే, చాటునుండి కూయునది. అపిరంతర్ధౌ.' అని వ్యు.) మధుప = తుమ్మెదలు, (త్రాగుబోతులు, అని-సా. 'మధు మద్యం పిబతీతి మధుపః' అని వ్యు.) ఆది= మొదలయిన, మనో... వనమే = మన్మథుని సేనలతోఁగూడిన యరణ్యమే, అధివాసంబఁట = నివాసమట, విధుఁడు = చంద్రుడు.

వసంతము, చిలుకలపలుకులు, కోకిలలకూతలు, తుమ్మెదలఝుంకారములు, వనవిహారము, చంద్రోదయము, అనువానిలో ఒక్కొక్కటియే విరహులకు సంతాప

* ప్రా. టీ. — 'దోధూయమాన = మిక్కిలి కదలింపఁబడిన.'

'(దో) దూయమాన= కదలింపబడిన' అని భూతార్థము చెప్పుట తప్పు. 'కదలింపఁబడుచున్న' అని కర్మణి వర్తమానార్థము చెప్పుట ఒప్పు. అరటియాకు ఒక్కమారే కదలింపబడినయెడల 'వీవన'తో పోలికయును పొసగదు.

జనకము; అట్టివన్నియు కూడినచోట విరహి బాధపడుటలో వింతయేమి? అవి, తా.

ఈపద్యము, 'వసు-'లోని యీక్రింది పద్యమును తలపించుచున్నది.—

"ఇచ్చ హితాహితంబు గణియింపని గోలవుగానఁ గానరా
వచ్చితిగా కహా! పథికవర్గము నొంటిఁ జరింపనిచ్చునే
యిచ్చటి యన్యపుష్టచయ మిచ్చటి మత్తమధువ్రతవ్రజం
బిచ్చటి పల్లవోత్కరము లిచ్చటి పాంసులపంకజావళుల్!" (3-122)

ఉ. వెట్టగ మందమారుతము వీవఁగఁ దోడనె ‡రాలెఁ బై విరుల్
మిట్టిపడంగ; నీడె దవిలెం బథికుం డడకొత్తులోనిపోఁ
కట్టుల నందు, గాలి గలయప్పుడె తూరుపుపాఱఁ బట్టు♦మ
న్నట్టిప్రకార మేర్పడ ననంగుఁడు నించిన తూపులోయనన్. ౧౬౮

టీక.— వెట్టగన్ = వేడిగా;— పథికుండు = బాటసారి (వియోగి), తూపులో = బాణములో.

అప్పుడు మెల్లనిగాలివీచెను. ఆగాలిదెబ్బకు పూలు రాజుమీద జల్లున రాలెను. ఆరాలినపూ లెట్లుండెననగా? వియోగియైన రాజు అడకొత్తులో పోకవలె తన బలగమునడుమ చిక్కువడియుండుట చూచి మన్మథుడు 'గాలికొట్టినప్పుడే తూరుపు పారబట్టు' మన్న సామెతగా (= ఇదేసమయమని) ఆ విరహిమీద గుప్పిన బాణములో అన్నట్లుండె నని తా.

నిజముగా గాలికొట్టుటయు, పూలు తూరుపారుటయు నిందు చమత్కారము. ఆపూలు మన్మథుని తూపులేయగుట మరియు చమత్కారము.

---

‡ శా. పా.— 'వ్రాలెఁ బై విరుల్'

పూలు, పండ్లు, ఆకులు మొదలయినవి పడుటయందు వాడదగిన క్రియ 'రాలు' గాని 'వ్రాలు' కాదు. 'ఆకులు వ్రాలినవి'; 'పండ్లు వ్రాలినవి' అను వాడుక లేదు. పూ. ము. నను, వ్రాతప్రతులయందును 'రాలె' అను పాఠమున్నది.

♦ శా. పా.— 'పాఱఁబట్టుకొన్నట్టి,' —

పూ. ము. నను, తంజ. ప్ర. లోను 'పాఱఁబట్టుమన్నట్టి' అనియేయున్నది. లోకోక్తిని అనుకృతిలో చెప్పుటయే యుచితము.

చ. వెనుకొని యంతలో మరుఁడు వెం(డ్రుకపట్టెడుతూపులేర్చి బో
రున నలయించువిల్లుగొని, త్రొక్కని చోటులు ద్రొక్కు తేజిపైఁ
బనుపడ నెక్కి, నీళ్ళపయిఁ బాఱెడులీలఁ జెలంగు మంచి తి
య్యనిపదనైన వాకిల్పులపి యట్టిటుచేసె నృపాలు నొందమా. ౧౬౯

టీప.— మరుఁడు = మన్మథుఁడు, వెనుకొని = వెంటబడి, ♦ వెండ్రుక పట్టెడు తూపులు = మిక్కిలి పదనుగలబాణములు, (వెండ్రుకపట్టుట = వెండ్రుకను తెంచుట.—జాతీయము.) పుష్పబాణములని, అర్థాం, (పుష్పములు కురుల యందు ధరింపబడునవికదా.) — * ఏర్చి = ఏరితీసికొని; † బోరునన్ = బోరు మని, అలయించు = మిడికించు, విల్లుగొని = ధనుస్సు తీసికొని, (బోరునన్ = శీఘ్రముగా, అల = ప్రసిద్ధమైన, ఇంచువిల్లు = చెఱకు ధనుస్సు, కొని, అని-అర్థాం.) § త్రొక్కనిచోటులు త్రొక్కు తేజిపైన్ = మిక్కిలి వేగముగాపోవు గుఱ్ఱముమీద. (ఎవరును త్రొక్కనిచోటు - ఆకాశము; అట్టిచోట పోఁగలిగిన చిలుకమీద, అని -

♦ పూ. టీ.— 'పువ్వులను తుఱుములోఁ దాల్తురుగావున - పుష్పబాణములను అని భా.'

కేవల బాణపర్యాయమున 'వెండ్రుకపట్టు' అను విశేషణమునకుగల జాతీయమైన యర్థము పూ. టీ. వారికి తెలియలేదు. అందువల్లనే చెప్పలేదు.

* పూ. టీ.—'ఏర్చి = సంధించి'

పద్యమున, తొలుత తూపులేర్చి, పిమ్మట విల్లుగొని, అటుపిమ్మట తేజిపై నెక్కినటులున్నది. యుద్ధమునకు బోదలచిన వీరుడు 'కంచిలో దొంగిలించుటకు కాళహస్తినుండియే వంగిపోయె' నన్నసామెతగా ముందుగానే వింటబాణములు సంధించుకొని, పిమ్మట గుఱ్ఱము నెక్కి రణరంగమునకు బోవునా ! అది స్వభావ విరుద్ధము. 'ఏర్చి = ఏరితీసికొని' అనియే ప్రకృతమున కుచితమైన యర్థము.

ఏర్చు = ఏరు. అనుటకు.—

సీ॥ 'ఆకలిగొనినప్డు డగ్గునాళములలో
నూటికొక్కటి ‡యేర్చి నోటికొసఁగు.' (శ.ర.) శుక. 1-391.

† పూ. టీ.— 'బోరునన్ = శీఘ్రముగా, అలయించు = బాధపెట్టునట్టి ధనుస్సును.'

§ పూ.టీ. — 'త్రొక్కరానిచోట్లు ద్రొక్కు చిలుక గుఱ్ఱము మీద.'

‡ 'తెచ్చి' వావిళ్ల-పా.

అర్థాం.) పనుపడఁగ = వాటముగా, ఎక్కి; నీళ్లపయిఁబా ఱెడులీలఁగ = అవలీలగా, చెలంగు = నరుకునట్టి, మంచి ‡ తియ్యని - పదనైన వాలు = ఏమాత్రమును తరుగని మంచి పదునుగల కత్తిని, (నీటిమీద విహరించు విలాసముతో చెలఁగునట్టి

అంటే యర్థమేమో వారికేయెరుక. 'త్రొక్కనిచోటులుత్రొక్కు' అనునది అశ్వగమనవేగమును తెలుపు జాతీయము. ('తొక్కరానిచోట్లు త్రొక్కు' అనుటతప్పు) ముందరిపాదములతో త్రొక్కనిప్రదేశమును వెనుకటిపాదములతో త్రొక్కునట్టి' యని యర్థము. ముందరి యడుగులముద్రలను మించునట్లు వెనుకటి యడుగులను చాచివేసి నడచునది ఉత్తమజాతిగుఱ్ఱము. పై జాతీయము కావ్య పరిచయముగలవారికి క్రొత్తది కాదు.—

కొన్ని యుదాహరణములు:—

(1) క. 'ఎక్కినఁ ద్రొక్కనిచోటులు
ద్రొక్కుచు గుఱ్ఱంబునడువ.' (వేం. పంచ. 2-199)

(2) సీ. 'త్రొక్కనిచోటులు త్రొక్కుచు మిన్నంద
ఱెక్కలుగల తేజినెక్కునన్న.' (ఉద్భటా. 2-119)

(3) సీ. 'ఎక్కి త్రొక్కనిచోటుఁ ద్రొక్కించునీయాజ్ఞఁ
గడవఁడు పద్మినీకాముఁడుండు.' (వసు. 3-177)

(4) ద్వి. '... త్రొక్కనిచోట్లు ద్రొక్కు
తురగరత్నమునెక్కి తూర్యముల్ మొఱయ.' (నవనాథ. పు. 36.)

'త్రొక్కనచోటులు త్రొక్కెడి' అను వాడుకయును కలదు.—

(5) 'చ. పరిపరిలాగులం గుదియఁ బట్టుచురా, వలనత్రయంబునన్
దురగము లేగుదెంచె నవె 'త్రొక్కనచోటులు త్రొక్కుచుద్ధతిన్.'
(జైమిని 2-15.)

ఈ జాతీయము 'చొచ్చుకొనిపోవు' అనునర్థమునను ప్రయుక్తమై యున్నది,-

(1) చ. 'మెఱుఁగులు గ్రుమ్మరింపఁ గను
మించులు త్రొక్కనిచోట్లు ద్రొక్క.' (వేం. పంచ. 3-249)

(2) ద్వి. - 'కనుదోయిమెఱుఁగు త్రొక్కనిచోట్లఁద్రొక్క.' (నవనాథ. పు. 43)

‡ 'తియ్యనిపదను' అను పదమునకు పూ. టీ. లేదు.
తియ్యని = తీయని = తగ్గని. తీయు = తగ్గు. (జ్వరముతీసినది. అనివ్యవహారము)

క. 'క్రమల్ - డీయు, మదమ్మొనరిచి, కడుఁ
డీయము గనుపి పఁగా యుధిష్ఠిరుఁడనియెన్.' (విజయ. 3-180)

దియు, మధురమయిన మకరందపుతడిచే చల్లనిదియునైన తామరరేకును, అని -అర్థాం) పఱపి = ప్రయోగించి, నృపాలుడెందమున్ = రాజుహృదయమును, ఇట్టట్టు చేసెన్ = బాధించెను.

వ. అత్తఱిఁ దత్తఱిల్లి చిట్టాడిన గుట్టున నెట్టనం ♦ దెట్టగిలం బడి † చుట్టు ముట్టినట్టి మరుకరాళితేజీల శిశిరకరాళిమలయానిల రమాసూనుల నుద్దేశించి వసుధేశుండు సుప్రలాపవిప్రలాపంబుల నిట్లనియె.

టీక.— * చిట్టాడిన గుట్టునన్ = చలించిన మర్మముతో (= 'మర్మము' చలించి) తెట్టగిలంబడి = నీరసిల్లి, చుట్టుముట్టినట్టి = తన్నుముట్టడివేసిన, మరుకరాళి తేజీలన్ = మన్మథునియొక్క భయంకరములయిన గుఱ్ఱములను (= చిలుకలను) శిశిరకర ... సూనులన్ = చంద్రుడు - తుమ్మెదలు - మలయానిలము - మన్మథుడు, అను వారలను, ఉద్దేశించి, సుప్రలాప = మంచి మాటలచేతను, విప్రలాపంబులన్ = దుఃఖవచనములచేతను, ఇట్లనియెను.

ఉ. 'శూ,లాయుధు నొక్కమాత్రమున సంగము వ్రయ్యఁగ మోది, మించి, తాఁ దీయనివింటనే, వెనుకదీయని బీరమునన్ మనోభవా.' (చిత్రభా.)

♦ శా. పా.— 'తెట్టిగిలంబడి' (ఇదే 'వావిళ్ళ'వారి పాఠమున్ను.)

భావలో 'తెట్టగిలు' - 'తెట్టగిలఁబడు' అను క్రియలేగాని 'తెట్టిగిలు' - 'తెట్టిగిలఁబడు' అను క్రియలు లేవు. పూ. ము. సను, తంజ. ప్రతులలోనుగూడా 'తెట్టగిలఁబడి' అనియే యున్నది.

† శా. పా.— 'మట్టు ముట్టినటి.' (అర్థమేమో ? పూ. టీ. లేదు.)

'చుట్టుముట్టినటి' అని పూ. ము. పా.; 'వెంబడి జుట్టుముట్టినటి.' అని తంజ. తా. పా.

* పూ. టీ.— 'చంచల హృదయముచేత.'

'గుట్టు' అనగా హృదయము కాదు. (చూ. శ. ర.) 'హృదయము 'చేత' అనుట తప్పు; హృదయముతో అనుట యొప్పు.

—• రాజు చంద్రాదులనుదూషించుట •—

సీ. ఓ చందమామ, నిన్ జూచినయప్పుడె మా
చిత్రాంగి మొగ మింత చేసికొనును,
రాచిల్కలార, మీరాక గన్నపుడె మా
మదిరాక్షి *నోరార మాటలాడు,
నెల దేటులార, మిమ్మీక్షించినపుడె మా
గజయాన తల ద్రుబ్బి కౌఁగిలించుఁ,
దమిఁ జకోరములార మిముఁ గాంచినయప్పుడె మా
కలకంఠి కన్నులఁ గప్పుకొనును,
గీ. దయ గలిగి కూర్చుచుట్టంబు లయితిరేని
యటకు మీ రేఁగి †నా విరహార్తి ♦వేగ
దెలిపి మా పద్మగంధిఁ దోడ్తెచ్చి నన్నుఁ
గూర్పఁగదరయ్య మిము వేఁడుకొనెదఁ గాక. ౧౭౧

---

* శా. పా.— 'నోరూర' ('నోరూరఁగ = తీయఁగా' అని, పూ. టీ.) 'నోరూరుట' యనగా నోట జలమూరుట, ('The mouth to water.' బ్రౌను) ఆశగలుగుట – సీ. "ఊరగాయ మాచి నోరూరు టింతియకాని, యందని మ్రానిపండ్లందవశమె." (దశా. చ. 7. 1-101) మాచిత్రాంగి నోట నీరూరునట్లు మాటలాడుననుట యుచితము కాదు. లోకవ్యవహారమున, చెవులారవినుట; కనులార చూచుట; నోరారమాటలాడుట కలదుగాని, 'చెవులూరవినుట; కనులూరచూచుట, ఇత్యాదిగా వ్యవహారములేదు. 'నోరూర' పూ. ము. పా. 'నోరార' తంజ. తా. పా.

† శా. పా.—'తా విరహార్తి'- అర్థమేమో?

శా. పా. ను నమ్మి 'వావిళ్ల' వారును 'తా' అనియే అన్నారు.— పూ. ము. నను, తంజ. ప్రతులలోనుగూడా 'నా విరహార్తి' అని యున్నది.

♦ శా. పా.— 'వేఁగఁదెలిపి'

'వేగ'లో అరసున్న పెట్టుట పొరపాటు. 'వేగఁ' అనుటయును తప్పే. 'వేగ' కళ గాని ద్రుతప్రకృతికము కాదు. (చూ. శ. ర.) 'కుండలమ్ములు వేగకాని

టీక.—మొకమింత చేసికొనును = ఆనందమున ముఖమును వికసింపజేసికొనును, అని యర్థము. (చిత్రాంగి చంద్రునితో సమానమయిన ముఖముకలది, అని - భా.)—సోరార మాటలాడుఁ = ప్రీతితో మాట్లాడును, అని అర్థము.—(ఆమె పలుకులు చిలుకపలుకులవంటివని భా.) † తలగుఱ్ఱిచ్చి కౌగిలించుఁ = అతిప్రేమచేత తలయొగ్గి ఆలింగనము చేసికొను నని యర్థము. (ఆమె తలకట్టు (= కురులు) తుమ్మెదలవంటిదని భా.)— కన్నులఁగప్పుకొనును = మిక్కిలిగా మన్నించు నని యర్థము, ('To eye, leer at, devour with glances'. బ్రౌను.—(ఆమె కన్నులు చకోరములవంటివని భా.) కూర్చుచుట్టంబులు = నిజముగా ప్రేమించు బంధువులు. మా పద్మగంధిఁ = మా చిత్రాంగిని ('మా' ప్రేమమునకు సూచన; 'పద్మగంధి' యనుటచేత ఆమె పద్మినీజాతి స్త్రీ యని వ్యంగ్యము.)

రమ్ము' (భా. ఆది. 1-115.) పూ. ము. లో 'వేగ తెలిపి' అని సరియైన పాఠమే యున్నది.

† పూ. టీ.—శిరస్సును పొడిచి ఆలింగనముచేయును.'

పూ. టీ. కర్తలు, 'తల = శిరస్సును, గుఱ్ఱిచ్చి = పొడిచి' అని యర్థము చేసికొన్నారు. పాపము! తెనుగు మర్యాదయెరుగరు. 'శిరస్సును పొడుచుట - కౌగిలించుకొనువారు చేయదగినపని కాదు. 'తలగ్రుచ్చి కౌగిలించుట' యనగా తల కడుపున కానించి కౌగిలించుకొనుట.

ఉ. 'కోమలిఁ జేరఁ బిల్చి తలగుఱ్ఱిచ్చి కవుంగిటఁ జేర్చి.' (వసు. 6-54)
'తల...జేర్చి = తల కడుపులోనుంచి కౌఁగిలించుకొని' అని టీక.—

ఉ. 'అచ్చటికేఁగి పాండవుల యందఱమాఱని చెప్పి మ్రొక్కుచుఁ
గ్రుచ్చియు కౌఁగిలించుకొని యుండిన చిత్తము నొప్పిదీర్పుమా.' (ఉద్యో. 3-134)

పూ. టీ. ప్రకారము గ్రుచ్చి (= పొడిచి)- కౌగిలించుకొన్నయెడల చిత్తము నొప్పితీరునా? తలగుఱ్ఱిచ్చి కౌగిలించుట యెరుగని పెద్దలకొరకు గౌరనకవియెంత చక్కని వివరణము వ్రాసినాడో చూడండి.—

'ఆ పశుపాలుని సత్యాదరంబు- దీపింపఁ బిలిచి తదీయ మస్తమున,
వక్షఃస్థలంబు మోవఁగఁ గౌఁగిలించి.' (నవ. పు. 111)

'తలగుఱ్ఱిచ్చి = శిరస్సును పొడిచి' అని, హత్య (Murder) సందర్భమున చెప్పవచ్చును; కాని ప్రేమాలింగన సందర్భమున చెప్పగూడదు.

గీ. తనదుపై నైన యిరులు చిందఱలుసేయు
దనుచు నినుఁ బట్టఁ జూచుఁగా యాతముఁబ్బు
రాజ, నీపేరివాఁడ; గోత్రపతి నీవు;
వల దనక మాయుత్రోఁ గూడి కలఁచ నేల? ౧౭౨

ఈ క్రింది పద్యమును గమనించండి.—

క. 'మెడఁగ్రుచ్చి కౌఁగిలించును
నొడలెల్లం బారవశ్య మొందించు నరిన్
వడి మోహనిద్రపుచ్చును
బుడమి న్నృసింహేంద్ర ఖడ్గపుత్త్రిక యౌరా!' (కావ్యా. సం. 2-151)

ఖడ్గపుత్త్రిక, మెడఁగ్రుచ్చి = మస్తకమును పొడిచి, అరిని కౌఁగిలించునట. శిరస్సును పొడిచి కౌఁగిలించుటయు నట్టిదే యగును.—

'తలగ్రుచ్చి' యనగా కడుప్రీతితో తలనుకూర్చి యని సరియైన యర్థము. 'కూరుచు' ధాతువుయొక్క మారురూపము 'క్రుచ్చు'. కళలమీదను, పురితప్రకృతికములమీదను 'క్రుచ్చు' 'గ్రుచ్చు' అయి, కాలక్రమమున నగరాదిగానే వ్యవహారమున రూఢమయినది. ఈ తత్త్వము నెరిగిన పెద్దలచే పరిష్కృతములయిన కృతులలో 'క్రుచ్చు' అను మరుపాఠరూపమే కనబడుచున్నను. గ్రంథవిస్తరభీతిచే ఒకటిరెండుదాహరణములుమాత్రమే చూపుచున్నాను.

(a) గీ. 'క్రుచ్చియుదరి విభుండు నీ కౌఁదుమఁ గౌఁగిలించి.'
([illegible]పర్వము. 1-308)

(b) చ. 'కామిని మనోవ్యథం బొగులఁ గ్రుచ్చి కవుంగిటఁ జేర్చి'
(వసు. 3-104)

'క్రుచ్చి కవుంగిటఁ జేర్చి — బిగియఁ గౌఁగిలించుకొని' అని టీక —.

(c) సీ. 'సురభిళశ్వసనంబు నెరపె సింధురకన్యె
క్రుచ్చెఁ దావులుసోఁకఁ గోవిదెమ్మ.' (వసు. 1—158)

తావులుసోఁకన్ = పరిమళములనెడు కరస్పర్శము లంటునట్టులుగా, క్రుచ్చెన్ — కౌఁగిలించెను.' అనిటీక.—

(కేవలము 'గ్రుచ్చు' (= క్రుచ్చు) అను క్రియకే 'కౌఁగిలించు' అనునర్థముండుటను పాఠకులు గమనింతురుగాక.)

టీక.— ఆ- తమంబు = రాహువు. ('రాహుధ్వాంతే గుణే తమః' అమ.) తనదు పేరైన యిరులు = తనకు పేరయిన 'తమము' అను పేరుగల చీకట్లను చిందఱచేయుదు- అనుచున్ = నీవు నాశము చేయుదువని, నినున్. (గ్రహణ కాలమున) పట్టఁజూచుఁగా = పట్టుకొన జూచుచుండునుగదా? రాజ = చంద్రుడా, నీ పేరివాఁడన్ = నీవు రాజవు; నేనును రాజును, అంతేకాక, ఈవు గోత్రపతివి = నీవు మావంశమునకు మూలపురుషుడవున్నూ.— (రాజు చంద్రవంశమువాడు.) ఇట్టినీవు, వలదనక = ఈపనివద్దని చెప్పక, మారుతోన్ కూడి = మన్మథునితో చేరి, కలఁచనేల = నన్ను బాధింతువేల?

చంద్రా, తమము (= రాహువు) తమమును (= చీకటిని) అభిమానించిన మాత్రము- రాజవయిన నీవు రాజయిన నన్ను అభిమానింపవలదా? మన్మథునితో చేరి నను నీవు బాధించుట తగునా? అని తా.

మ. 'ననునీగోత్రజు ‡నేఁచనేల' యనుటల్ న్యాయంబుగా దబ్జ, చ
య్యనఁ బోఁబుట్టువులైన యబ్జముల నీ వయ్యో? పగల్ *మీఱి ది
మ్మనయించేయుదు, †వౌనవున్, గువలయాపేక్షల్ మందిగల్గు రా
జునకుం దమ్ములమీఁదఁ♦గాంక్షలవియెచ్చోఁ బుట్టఁగా నేర్చునే?

టీక.— అబ్జ = చంద్రుడా, ('అబ్జౌ జైవాతృకస్సోమః' అమ.) నీగోత్రజున్ = నీవంశమున బుట్టిన, ననున్, ఏఁచనేల = ఎందుకు బాధించెదవు? అనుటల్ = అని నిన్ను నేను నిష్ఠురమాడుట, న్యాయంబు కాదు. ఎందువల్లననగా?

---

‡ శా. పా.—'నింతయేఁచుటకుఁగా న్యాయంబె నీకబ్జ?'
పూ. టీ. లేదు. వాకర్థము కాలేదు.

* శా. పా.— 'మీఱఁగా, వనజుంబులన్ గతిగందఁ జేయుదువు- నీకట్లౌగ; యెట్లనిరా, జునకుం దమ్ములమీఁదఁ బ్రేమగలదా సొంపారఁగా నెందులన్'. ('గతిగందన్ = తెక్కమాడునట్లు = నశించునట్లు' అని పూ. టీ.)

'నశించు' అనునర్థమున 'గతిగందు' అను వాడుక కలదేమో? పూవు రేకునకు 'గతి' అను పేరుమాత్రము లేదు. 'నీకట్లౌగ యెట్లనిరాజునకున్' అంటే యర్థమేమో? రాజునకు తమ్ములమీద ప్రేమ (సొంపారఁగా) లేకపోవుటకు కారణమేమో? (ఈ పద్యమునకు సరియైనపాఠమును, పూ. ము. ను బట్టియు, తంజ. తా. పాఠములను బట్టియు సమకూర్చుకొన్నాను.)

నీవు, తోఁబుట్టువులైన అబ్జములన్ = నీతో బుట్టిన కమలములను. (చంద్రుడును, కమలములును నీటబుట్టినందున తోబుట్టువులని సారస్యము.) పగల్ మీఱన్ = విరోధమతిశయింపగా, (పగలు = పగటివేళ, మీఱన్ = కడచి పోగా = సాయంసమయమున, అని అర్థాం.) దిమ్మొనయంజేయుదు = బాధపెట్టుదువు [(చంద్రుడుదయింపగానే కమలములు ముడుచుకొనును.) అట్టి నిన్ను న్యాయనిష్ఠురములాడి యేమిలాభము? తోబుట్టువులనే బాధించువాడవు నన్ను మన్నింతువా అని యెత్తిపొడుపు. ఔనవున్ = నిజమే, అది నీతప్పు కాదు; కువలయాపేక్షల్ మదిన్ కల్గు రాజునకున్ = భూమండలము మీది యాశగల రాజునకు, తమ్ముల మీఁదన్ = సోదరులమీద, కాంక్షలు = ప్రేమ, పుట్టనేరదని భా. (కువలయ + అపేక్షల్ మదిన్ గల్గురాజునకున్ = కలువలమీద ప్రేమగల చంద్రునకు, తమ్ముల మీద = కమలములమీద కాంక్షల్ పుట్టఁగానేర్చునే? అని అర్థాం) రాజ్యకాంక్ష గలవారు అన్నలను తమ్ములను తుదకు తండ్రినిసైతము విషప్రయోగాది దుష్కృత్యములకు పాలుసేయుట లోకమున కలదు. ఔరంగజేబు ప్రభృతు లిందుకు తార్కాణము.—

'దురిత్రైరపి కర్తు మాత్మసా త్ప్రియతంతే నృపసూనవో హియత్.'

— (రఘు. 8-2.)

"రాజపుత్రా మదోద్వృత్తా, గజాఇవ నిరంకుశాః
భ్రాతరం పితరంవాపి, నిఘ్నంత్యే వాభి మానినః." — సుభాషితము.

గీ. పాము ♦ తనర గా మనియెడు పలుకు నిజము
గా మెలంగినరాహువు గఱచి నిన్ను
నేమి సేయక పోయె! న దేమి యకట!
యోషధీశుండ వీ వౌటనో మృగాంక? ౧౭౪

టీక.— మృగాంక = చంద్రుడా, పాము (తనరన్) గాము = పామే కొంత కాలమునకు గ్రహము, అనియెడు పలుకు = అను కింవదంతి, నిజముగాన్ మెలఁగిన = సత్యమేఅగునట్లుగా వర్తించిన (అనగా పామును-గామును, అయిన) రాహువు, (రాహువు సర్పరూపమయిన గ్రహము.) కఱచియును, నిన్ను-ఏమి

♦ శా. పా.— 'తనరఁగామనియెడు'

'గాము' సరళాది గావున 'గా' కు ముందరనున్న పెట్టుటతప్పు. శాస్త్రిగారు పెట్టినందున వావిళ్లవారు - కొండపల్లివారుగూడా పెట్టినారు.

చేయకపోయెను; అదేమి = ఎందువల్ల? అకట = అయ్యో, నీవు, ఓషధీశుండ వగుటనో = మందుమాకులకధికారివగుటవల్ల కాబోలు! (ఈశ్వర వేరు; విసబొగ్గి, అనుఓషధులు విషహారములు. అట్టియోషధులకు చంద్రుడధిపతి.— 'ఓషధీశో నిశాపతిః'. అమ.)

పాము ముదిసి గ్రహమగునని జనశ్రుతి.—

క. 'పాము కడుముదిసి కడపటగామగు చందమున వార్ధకంబునఁ గ్రోధం
బేమియు మానకమండెడుతాముని మునియే? తలంపనదియుందపమే?'

(మను. 4-88)

చ. †'సకలము కాలకూటసహజన్మ సుధాకరుఁ' డంద్రు నిక్క మా
నో కొా యిది? యంచునో సితమయూఖ నినుం దెలియంగఁగోరి యూ
రక యటు చేరినంతఁ దలప్రాణము దోఁకకు వచ్చె; లెక్క సే
యక దిగమ్రింగెనేని యకటా! యలరాహువు మన్కిగాంచునే?

టీక.— సకలముఁ = లోకమంతయు, సుధాకరుఁడు = అమృతకిరణుడయిన చంద్రుడు, కాలకూట సహజన్మ = కాలకూట విషము(నకు) తోడబుట్టినవాడు (= పేరుకు సుధాకరుడే గాని నిలువెల్లవిషము.) అంద్రు = అందురు. ఇది నిక్కమా నో కొా? అంచుఁ, నినుఁ తెలియంగఁగోరి = (కర్త – రాహువు) నీ తత్త్వమును తెలిసికొనవలెనని ఉబలాటపడి, ఓ సితమయూఖ = చంద్రుడా, ఊరక, అటుచేరినంతఁ = నిన్ను స్పృశించినంతనే, తలప్రాణము తోకకువచ్చెఁ = అతనికి ప్రాణాంతకమయ్యెను. రాహువు సర్పరూపి కావున తలప్రాణములు నిజముగా తోకకేవచ్చె నని సారస్యము.—పాములు మొసలగు కొన్ని సరీసృపములకు చరమవేళ ప్రాణము తోకలోనికివచ్చుట సహజము.) లెక్కచేయక = దానిని లక్ష్యపెట్టక, అలరాహువు, దిగమ్రింగెనేని = నిన్ను పూర్తిగా మ్రింగినయెడల, మన్కిగాంచునే = బ్రతుకునా? (బ్రతుకడు - చచ్చునని భా.)

'సకలము = లోకమంతయు' అనుటకు.—

'ఈ సకలంబునంగల మహీపతి వర్గము' (శృం. నై. 4-136)

---

† తా. పా.—'సకలుఁడు' ('=కళలుగలవాఁడు' అని పూ. టీ.)

చంద్రుని 'సకలత్వ' విచారముతో రాహువున కెట్టి ప్రయోజనమును పద్యమున నుద్దిష్టము కాలేదు. 'సకలము కాలకూట సహజమ్ము' అని, పూ. ము. పా.; 'సకలము...సహజన్ము' అని, తంజ. తాళ. పా.

'ఈ సకలంబునకు = ఈ ప్రపంచమునందంతటను'-అని, సర్వంకషావ్యాఖ్య. 'తలప్రాణము తోకకువచ్చు'- అను జాతీయమున కొకటి రెండుదాహరణములు.

చ. 'చెఱకువిల్లు, పువ్వులకు చిక్కని చక్కనియమ్ము, లేయుచో
గుఱియగు చిత్తముల్, హరుఁడు కోపమునం గనుఁగొన్న నంగముం
బఱిపఱి యయ్యెనట్టి, తలప్రాణము తోఁకకువచ్చె, నెవ్వరిం
గలుగు ననంగుఁ డేమిటికిఁ గంపము చెందెడవంబుజాననా.' (దశ. చరి. ౪-129)

ఉ. 'కాయము వంగి తాముదిసెఁ, గన్నులునుం బొరగప్పెఁ, గాలు పే
డాయె, నటంచు మగ్గి నరసాధిపనందన కృష్ణరాయ, యా
భూయువతీలలామ నినుఁబొందిన నాఁడె భుజంగభర్తకున్
బాయని చింతచేత దలప్రాణము తోకకు రాకయుండునే!' (చాటు-మంజరి.)

గీ. ♦మలయపవమాన బాలకుల్ మందులు గద,
యమృతకరుఁడవు గద నీవు కమలవైరి,
యకట యిటులయ్యుఁ బెంపు సేయంగఁ దగునె
యంగజవ్యాధులను మాన్పకింగరంబు? ౧౭౬

టీక.—కమలవైరి = చంద్రుడా, మలయపవమాన బాలకుల్ = మలయ పర్వతమునుండి వచ్చు గాలిపిల్లలు, మందులుగద? = తెలివిలేని వాండ్లుగదా! .— మలయమారుతములు మందములని భా; మందులుగద - ఔషధములుగదా? అని చమత్కారము. నీవు, అమృతకరుఁడవుగద - మృతిలేకుండా చేయువాడవుగదా? .— చంద్రుడు అమృత కిరణములు గలవాడని - భా; అమృతహస్తముగల వైద్యుడవుగదా - అని చమత్కారము. ఇటులయ్యును, అకట, అంగజవ్యాధులను - మన్మథతాపమును (శరీరమున గలుగు జబ్బులననియును) మాన్పక = పోగొట్టక, కరంబు = మిక్కిలిగా, పెంపుసేయంగన్ = వృద్ధిచేయుట, తగునె?

♦ శాస్త్రిగారి ప్రతిలో ౧౭౫ మొదలు ౧౮౪ వరకునుగల పద్యములు వరుసచెడి యీక్రిందిరీతిగా తారుమారుగా ముద్రితములైయున్నవి.

౧౭౫, ౧౮౧, ౧౮౨, ౧౮౩, ౧౭౬, ౧౭౯, ౧౮౦, ౧౭౭, ౧౭౮, ౧౮౪.

వీనిలో, ౧౭౫, ౧౭౬, ౧౭౭, ౧౭౮. చంద్రదూషణము.

౧౭౯ - మన్మథ మారుతదూషణము.

౧౮౦ మారుత చంద్రదూషణము.

౧౮౧ మొదలు ౧౮౪ వరకును మన్మథదూషణము.

విరహులను బాధించుట తగదని మంచులయిన మలయానిల బాలకులకుచెప్పి మాన్పింప సమర్థుడవు, స్వయము అమృతకరుడవు, అయ్యును చంద్రా నీవు వారితో చేరి మదనతాపమును రేపి వియోగులను బాధించెదవు. ఇదినీకుతగునా? అని, తా.

నీవు అమృతహస్తముగల వైద్యుడవైతివి. చేతిలో సమృద్ధిగా 'మందులు' నుండెను. రోగములను మాన్పక పెంపుచేసెదవేమోయీ? అని చమత్కారము.

'మాన్పకన్' అని వ్య. క్రి. మును ద్రుతాంతముగా వాడవచ్చునని గిడుగు వారి సిద్ధాంతము. (చూ. బాల. శర. పు. 235.)

చ. పలుమఱు పచ్చరాదలువబండల ద్రాలుచుఁ బారిజాత†మం
జులలవలీనికుంజముల సోలుచు విన్నదిఁ దేలుచున్ సురల్
నెలకొని కంటికిన్ నిదుర లేక చరించుచు నుండు టెల్ల నీ
కళలు భుజింపఁగా నయిన కాఁకకుఁ గాక సుమీ సుధాకరా.

టీక.— సుధాకరా = చంద్రుడా, సురల్ = దేవతలు, పలుమఱున్ = మాటిమాటికిని, పచ్చ...ద్రాలుచున్ = చల్లని మరకత శిలలమీదపడి పొర్లాడుచు, పారి...సోలుచున్ = — పారిజాతములయొక్కయు, మంజుల = అశోకముల యొక్కయు, లవలీ = వెన్నెల తీగెలయొక్కయు, నికుంజములన్ = పొదరిండ్ల యందు, సోలుచున్ = వివశులై పడియుంటూ, విన్-నదిన్ = ఆకాశగంగయందు, తేలుచున్ — ఈదులాడుచు, నెలకొని = ఉండియును, కంటికిన్ నిదురలేక చరించుచు-ఉండుటెల్లన్, నీకళలు - భుజింపఁగాన్ = భుజించుటచేత, అయిన = కలిగిన, కాఁకకున్ = తాపమునకు, కాక సుమీ = తాళలేకనే సుమా.

స్వర్గమున మరకతమణులుతప్ప మరి రాళ్ళులేవు గాన మరకతశిలలమీద ద్రాలుటయు, పారిజాతాదులు తప్ప ఇతరవృక్షములులేవు గావున పారిజాతాది నికుంజములయందు సోలుటయు, గంగతప్ప మరి వేరు నదిలేదు కావున గంగలో తేలుటయు, అనిమిషులుగావున నిదురలేకుండుటయు దేవతలకు స్వభావము. స్వభావ లక్షణములకు చంద్రకళలు భుజించుటచేత కలిగినతాపమును కారణముగా చెప్పుట ఉపాలంభము.

† శా.పా.— 'మంజుల.' ('పారిజాత వృక్షములయొక్క, మంజుల = మనోజ్ఞమైన, లవలీనికుంజములన్ = తీఁగ పొదరిండ్లయందు.' అని పూ. టీ.)

'పారిజాతలవలి = పారిజాతములయొక్క తీఁగ' అనుట పొరపాటు. 'లవలి' ఒకజాతి తీగయొక్క పేరుగాని లతాపర్యాయపదము కాదు.

చ. గరళపుముద్ద దిన్న కలకంఠుఁడు నీకళ దాల్పఁగా నిశా
కర జడగట్టి మీఁద హిమగాంగజలంబుల నించి యందు మే
నొరయఁగ నుండఁజేసె నటు లుండియుఁ దా సగ మయ్యె హా! సుధా
కరుఁడవె యైన నిన్ వెడలఁ గ్రాయఁగ నేమిటి కల్ల రాహువున్ ?

టీక.— కళ = చంద్రునిలోపదారవపాలు, జడగట్టి = జడలు జూటముగా బిగించి, హిమగాంగజలంబులన్ = చల్లని గంగోదకములను, నించి = నింపి,— సగ మయ్యెన్ = మిక్కిలిగా కృశించెను. (అర్ధనారీశ్వరుడయ్యెనని చమ.) సుధాకరుడవె యైనన్ = అమృతకిరణములు కలవాడవే యైనయెడల, రాహువు, వెడలన్ గ్రాయఁగ నేమిటికిన్ = వెళ్లఁగ్రక్కుట యెందుకు ?

ఓయి చంద్రుడా, గరళము నవలీలగా మ్రింగిన కాలకంఠుడు నీలోపదారవభాగ మయిన ఒక్క కళను ధరించిన మాత్రమున గలిగిన తాపమునకు తాళలేక జడలు జూటముగా కట్టి అందులో చల్లని గంగాజలములనింపి నిరంతరమును తాల్చుచుండియు, తాపము తగ్గక సగమయ్యెను. ఇక నీ నిండుకళలకు నను బోటులా తాళగలవారు ? ఓయీ నీవు నిజముగా అమృతకిరణుడవేనా ? అయితే రాహువు నిన్ను మ్రింగక వెళ్లగ్రక్కుటకు కారణమేమి ? నీవు విషకిరణుడవుగాని అమృతకిరణుడవు కావు అని - తా.

'జడగట్టి - అందు గాంగజలమునించి' అనుటచేత గంగను శిరస్సున ధరించె ననియు, 'సగమయ్యె' ననుటచేత, అర్ధాంగమున పార్వతిని వహించె ననియు, ధ్వని. చంద్రకళ కామోద్దీపకము. కావుననే కరకంఠుడు కామారియయ్యును, చంద్ర కళాధారణమువలన గలిగిన కామోద్రేకమున కోరువలేక ఒకరికిద్దరు స్త్రీలను ధరింప వలసిన వాడయ్యెననియు, 'గరళపుముద్ద మ్రింగిన' అనుటచేత, చంద్రకళవల్ల గలిగిన తాపము గరళముకంటెను దుస్సహమనియు వ్యంగ్యము.

క. వ్రతమా యిటు లేఁచ మధు
వ్రతమా? నీ కుచితమా విరాళిం బడునా
రుత మాలింప వయో చా
రుతమామోదయుతమా చిఱుతమాఱుతమా. ౧౭౯

టీక.— మధువ్రతమా = తుమ్మెదా, ఇటులు-ఏఁచన్ = ఈరీతిగా బాధించుటకు - వ్రతమా = నీకిదేమి వ్రతమా? చారుతమ = మిక్కిలి మనోజ్ఞమైన, ఆమోద

యుతమా = పరిమళముతో కూడుకొన్నదానా, చిరుతమారుతమా = ఓసి పిల్ల వాయువా, విరాళిఁ బడు = వియోగబాధ ననుభవించుచున్న, నారుతము = నాగోడు, ఆలింపవు, అయో, నీకుచితమా = నీకు ధర్మమేనా ?

పంచచామరము.

$ జొహారు మీకుఁ జల్లగాఁగఁ జూడుఁ డోసమీరకం
జహారులార మంటమారి శంబరారిఁ గూడి నన్
గొహారు సేయ నేల సారెకున్ జలంబునం భుజం
గహారుపాద మాన మీరు కాఁక లింక † రేఁచినన్. ౧౮౦

టీక.— ఓ సమీరకంజహారులార = ఓ మలయమారుత చంద్రులారా, (కంజ హారి = కమలములను హరించువాడు) జొహారు = నమస్కారము, మంటమారి = ఎదుటిమేలోర్వలేక బాధించువాడైన, ('మంటమారి a peevish or pestilent fellow' బ్రౌను.— మన్మథుడు శంకరుని కంటిమంటను పొందినవాడు కావున మంటమారి) *శంబర+అరిన్ కూడి = (శంబరాసురునికి శత్రువైన) మన్మథునితో చేరి, నన్ గొహారుచేయనేల = ఎందుకు బాధించెదరు. ఇంక, కాఁకలు రేఁచినన్ = నాకు తాపమును రేపితిరా, భుజంగహారు పాదమాన = పరమేశ్వరుని పాదముమీదఆజ్ఞ (=ఒట్టు.)

'భుజంగహారు' డనుటచేత శివుడు భుజంగములచేత సమీరచంద్రులను కరిపించునని భా. పాములు గాలి నాహరించునవి కావునను, చంద్రునికి విరోధియైన రాహువు సర్పరూపి కావునను, సమీరచంద్రుల కిర్వురకును పాములన్న భీతియే.

మంటమారి = మండిపడు స్వభావము కలవాడు; మండుట స్వభావముగా గల వాడు అనుటకు.—

$ ఈపద్య మించుకమార్పుతో 'విజ'లో ఉన్నది. (చూ. 3-49)

† శా. పా. - 'ఁ జేసినన్'

* శాస్త్రిగారు 'విజ' టీకలో 'శంబరారిన్ = మన్మథుని (నీటికి శత్రువయిన యగ్నిని - అనఁగా - అగ్నివలె ఏర్చువానిని అనియు)' అని విశేషార్థము వ్రాసినారు. పొరపాటు. అగ్నికి నీరు శత్రువుగాని నీటికి అగ్ని శత్రువుకాదు. — క. 'తన గుణము పూనియున్నాఁ, డని పగతుని నమ్మఁబోల దనిశము మదిలో, నవలశిఖా తప్తోదక, మనలుని పైఁజింది చల్లనార్చునో లేదో?' (వేం: పంచ.)

మ. 'రవి తీవ్రద్యుతియంద్రు, పావకుని నేత్రామంటమారంద్రు, వా
రి విధంబుల్ వెనుపంజు క్రింది దివియల్ రేరాజ నిన్నెన్నుచో;
నవునోఁదావక తేజమోర్వక చుమీ †యజ్ఞాప్తుఁ డబ్ధిన్ బడున్
భవనంబుల్ వడిఁ జొచ్చు నిచ్చశిఖి దీపశ్రేణి దంభంబునన్'

(చంద్రభా.)

ఉ. [1]ఆవిమలాత్ముఁడున్ మధునిశాటమహా[2]బలభేది యైనలో
కావనుపట్టి వై మధునిశాట మహాబలులందుఁ గూడి లో
కావళి[3]నేఁచనేల విరహార్తుల మీఁదనె [4] నీదు శౌర్యముల్
భావజ, యీహశాహళి[5]హాలాహలిముందటఁ జూప వైతిగా. ౧౮౧

టీక.— విమలాత్ముఁడున్ = పవిత్రహృదయుడును, మధు...భేది. - మధు = మధుడను పేరుగల, నిశాట = రాక్షసునియొక్క, మహాబల = గొప్పబలమును, భేది = పోగొట్టినవాడును, అయిన, ఆ లోకావనుపట్టి వై = జగద్రక్షకుడైన ఆ నారాయణుని కుమారుడవై, మధు...గూడి. - మధు = వసంతుడు, నిశాట = చంద్రుడు, మహాబలుఁడు = వాయువు, అనువారిలో చేరి, లోకావళిన్ = లోకసమూహములను, ఏఁచనేల = ఎందుకు బాధించెదవు? భావజ = ఓయి మదనా, నీదుశౌర్యముల్ = నీపరాక్రమమంతయును, విరహార్తులమీదనె = వియోగముచే నొగిలియున్న దుర్బలుల మీదనే (కాని బలవంతుల మీద పనికిరాదు - ఏవీ) ఈహశాహళి = ఈ

---

† 'అబ్జాప్తుఁ' డని శ. ర. పాఠము. ప్రమాదము.

(1) శా. పా.— 'ఆవిమలాత్ముఁడో'

(2) పాఠభేదములు.— 'బల భేదియైన లో, కావళి నేచనేల విరహార్తుని మీదనె నీదు శౌర్యము, ల్భావజ యీ హాలాహళి గపాలికి ముందట జూపలేవుగా, గావున నీ మహత్వ మది గానగవచ్చె గదయ్య మాకిటన్'. (బ్రూ. ము. పా.)

'... విరహార్తుని మీఁదనె నీదు శౌర్యముల్, భావజ యీ హశాహళిఁ గపాలికిముందటఁ జూపలేవుగా'. (శ. ర. పా.)

'...నీవు విరహార్తుల మీదనె జూపు శౌర్యముల్, భావజ యీ హశాహళియుు భర్గుని ముందర జూపవైతిగా' (బ్రౌణ్య. పా.)

'...మీఁదనె నీదు...హశాహళి హాలాహలి ముందటఁ...లేవుగా'

(తంజ, తా. పా.)

(3) శా. పా.— 'నేఁప నీవు.' (4) 'చూపు' (5) 'యుభర్గుని'

యాటోపము, హాలాహాలి ముందఱన్ = ఈశ్వరుని యెదుట (హాలాహాలము = హాలాహాలము) చూపవైతిగా = చూపింపకపోతివి గదా.

ఓరీ మదనా, నీవు పితృద్రోహివి. నీ తండ్రి మధునిశాట సహాబలద్వేషియై యుండగా, నీవు మధునిశాటసహాబల మిత్రుడ వైతివి. నీ తండ్రి లోకములను రక్షించువాడై యుండగా, తద్విరుద్ధముగా నీవు లోకములను బాధించువాడ వైతివి. ఇంతకును నీపరాక్రమమంతయును బలహీనులైన విరహుల మీద నేగాని బలవంతుల యెదుట పనికిరాదు. ముక్కంటి ముం దేమాత్రము పనికివచ్చినది? అని, తా.

సీ. కరమండలాగ్రికకలన భాస్వద్ద్విజా
వలిc బాఱc దోలెడుతులువ వీవు,
నెమ్మి నెక్కుడు గాcగ నమ్మి యుండెడు మేటి
గురుని కె గ్గొనరించుకుమతి వీవు,
మిత్త్రుండు వడినంత మెఱసి ధామంబు ముం
దుగ నాక్రమించెడు ద్రోహి వీవు,
తమ్ముల మిగులc బాదమ్ములc గారించి
యల *మింటc గనిపించుఖలుcడ వీవు,
గీ. కటకట †వియోగిలోకంబు కటకటపడ
ననలశరముల నేcచకు మనిన నీవు
మానుదువె నీగుణంబు? లా నౌను మేన
మామపోలిక యిది గద మాకుమార. ౧౮౨

---

*శా. పా.— 'అలవింటc' (= 'ఆ చెఱకువింటిచేత' అని పూ. టీ.)

కనిపించుట 'వింటితో' (= సశరము) గాని 'వింటిచేత' కాదు. సహార్థమున వాడవలసినది 'తోడ' వర్ణకముగాని 'చేత' వర్ణకము కాదు. (చూ. బా. కార. 5.) 'మెఱుcగుcజామనిచాయమేనితోడ... నెదుటc బ్రత్యక్షమయ్యె లక్ష్మీశ్వరుండు.' (మను. 6-101) 'అలమింట' అని సాధుపాఠము. పూ. ము. న నున్నది.

†శా. పా.— 'వియోగలోకంబు.'

'వియోగము' ధర్మము; 'వియోగి' ధర్మి. ధర్మిని చెప్పవలసినచోట ధర్మమును చెప్పుట తప్పు. పూ. టీ. వ్రాతప్రతిలో 'వియోగ' అనియున్నది. దానిని చూచి శాస్త్రిగారును, వారిని నమ్మి వావిళ్లవారును 'వియోగ' అనియే ముద్రించినారు. గొప్ప పొరపాటు.

ఈపద్యమున విషయము మన్మథదూషణము. మన్మథునికి చంద్రుడు మేనమామ. 'మేనమామపోలిక' అను లోకోక్తి నందుకొని కవి మన్మథునియందు మేనమామ (= చంద్రుని) పోలికలను పొంకముగా పొందుపరిచి ఉపాలంభించినాడు. ఆయుపాలంభము మన్మథచంద్రుల కభేదాధ్యవసాయమున సమానము. ప్రతిపాదమునను ఉపాలంభము; మన్మథార్థము; చన్ద్రార్థము; క్రమముగా నిబంధింపబడియున్నవి.—

టీక.– (a) కర = చేతియందలి, మండలాగ్ర = కత్తియొక్క ('కౌక్షేయకో మండలాగ్రః' అమ.) ఏకకలనన్ = కలిమిచేత (= చేత కత్తినిధరించి) భాస్వత్ ద్విజావళిన్ = తేజస్వులయిన (= పూజ్యులైన) బ్రాహ్మణసమూహమును, పాఱఁదోలెదు తులువవు = వెళ్లఁదరిమెడు దుర్మార్గుడవు. (అని * ఉపాలంభము) – $ కర... కలనన్ = చేత (చిగురాకు) కటారినిపూని, భాస్వత్ = ప్రకాశించుచున్న (= అందమయిన) ద్విజావళిన్ = పక్షిసమూహమును (అనగా చిలుకలను) పాఱన్ = పరుగెత్తునట్లు, తోలెదు = నడిపించు (= స్వారిచేయు) తులువవు = పోకిరివి. (సుకుమారములయిన పిట్టలనెక్కి పరువులు పెట్టించు పోకిరివి) అని, మన్మథపరము. 'తోలు' అను క్రియ స్వారి చేయుటయందు రూఢము.

"మింటన్, లీలాహరిఁదోల నింత నేర్పరియయ్యెన్". (కళా. 3-72)

"లేఁడిఁగ పులికిఁ గళ్ళెముపెట్టి వయ్యాళిఁ
దోలుఁ గాఁడవె నీ దుండగీఁడు." (ఉ. రా. 7-392)

కరమండల - అగ్రిక కలనన్ = కిరణసమూహముల మొన పోటులచేత ('కరమండలాగ్ర - ఏకకలనన్ = కిరణములనెడి కత్తులతో' - అనియును) భాస్వత్ † ద్విజావళిన్ = సూర్యసంబంధి పక్షిసమూహమును = చక్రవాకములను, పాఱఁదోలెదు = వెళ్ళఁదరిమెదు, తులువవు (అని, చంద్రపరము) చక్రవాకములకు సూర్యుడు మిత్రుడు; చంద్రుడు శత్రువు అనుట ప్రసిద్ధము.

---

* పూ. టీ. లో ఇట్లు పాలంభము - ప్రత్యేకముగా పేర్కొనబడలేదు.

$ పూ. టీ.— 'కర...కలనన్ = హస్తములయొక్క - కత్తితో - మిక్కిలి, కూడుకొనుటచేతను, ప్రకాశించుచున్న - బ్రాహ్మణ సమూహమును. (అని మన్మ.)'

మన్మథుడు, 'కత్తులతో కూడుకొనుటచేత ప్రకాశించుచున్న బ్రాహ్మణులను' పారదోలినట్లు కథ యెందును కనబడదు. కావున, ఈటీక సరియైనది కాదు.

† పూ. టీ— 'ద్విజావళిన్ = చక్రవాక సమూహమును (అని - చంద్ర)'

'ద్విజ' శబ్దము పక్షి సామాన్యపర్యాయముగాని, చక్రవాక పర్యాయముకాదు. భాస్వత్ - ద్విజ = సూర్యసంబంధి పక్షుల - ఆవళి' అని సరియైన యర్థము.

(b) నెమ్మిన్ = ప్రేమతో, ఎక్కుడుగాఁగన్ = మిక్కిలిగా, నమ్మియుండెడు, మేటి - గురునకున్ = గొప్పవాఁడైన, తండ్రికి, ఎగ్గొనరించు కుమతివి = కీడుగావించు కుత్సితుఁడవు = పితృద్రోహివి, (అని. ఉపా). - నెమ్మిన్ = నెమలిని, ఎక్కుడు కాఁగన్ = వాహనముగా, నమ్మియుండిన - మేటి (=కుమారస్వామి) యొక్క, గురునికిన్ = తండ్రికి, (=శివునికి) ఎగ్గొనరించు కుమతివి. (అని, మన్మ) - నెమ్మిన్ = ప్రేమతో, ఎక్కుడుగాఁగ నమ్మియుండెడు, * మేటిగురునికిన్ = పూజ్యుఁడైన ఆచార్యునకు (=బృహస్పతికనియును), ఎగ్గొనరించుకుమతివి = ఆతనిపత్ని నపహరించిన ద్రోహివి - (అని చంద్ర).

(c) మిత్రుండు పడినంతన్ = స్నేహితుఁడు మరణించఁగా నే, మెఱసి = సంతోషమున తేజరిల్లి, ధామంబున్ = ఆతనియింటిని, ఆక్రమించెదు ద్రోహివి. (అప్పుడైనవాఁడంతరించితే ఆనందముతో ఆతనికొంప నాక్రమించే - మిత్రద్రోహివి. - అని ఉపా.) మిత్రు...నంతన్ = సూర్యుఁడ స్తమించఁగ నే, మెఱసి =విజృంభించి, ధామంబున్=ఇంటిని.- (అనగా ఇల్లాండ్రను = స్త్రీలను) ఆక్రమించెదు = ఆవేశించెదు, ద్రోహివి. (అని - మన్మ) ప్రొద్దు క్రుంకుటయే తడవుగా తరుణులు చక్కగా అలంకారములు చేసికొని సవిలాసముగా నుండుట స్వభావము. ఆవిలాసములే మదనావేశ లక్షణములు. సాయంకాల వర్ణనమున $ 'పరిపతతి, యువతిజనేషు శనైశ్శనైరనంగః' అన్న కాళిదాస మహాకవి వాక్యమిట స్మరింపదగి యున్నది. మిత్రుండు పడినంతన్ = సూర్యుఁడ స్తమించఁగ నే, మెఱసి = ప్రకాశించి, ధామంబున్ = కాంతిని - తేజస్సును, ఆక్రమించెదు- ద్రోహివి. (సూర్యుఁడున్నంతవరకు నణగియుండి ఆతఁడు పడిపోయినంత నే ఆ తేజస్సు నపహరించి తేజరిల్లు దుండగీఁడవు - అని, చంద్ర).

(d) తమ్ములన్ = తోఁబుట్టువులను, పాపమ్ములన్ కారించి = కాళ్ళతో తన్ని బాధించి, అలమి = ఆక్రమించి, ఇంటన్ కనిపించు ఖలుఁడవు = ఇంటియందు ప్రవే

---

*పూ. టీ.— 'శ్రేష్ఠుఁడైన బృహస్పతికి'

శ్రేష్ఠుడైన బృహస్పతి - శ్రేష్ఠుడుకాని బృహస్పతి, అని బృహస్పతులలో రెండురకములా ?

$ 'పరిపతతి పయోనిధౌ పతంగః
సరసిరుహాముదరేషు మత్తభృంగః
ఉపవన తరుకోటరే విహంగః
యువతిజనేషు శనైశ్శనై రనంగః.'

ఇందు తుదిపాదము మాత్రమే కాళిదాసమహాకవిది.

శించు దుష్టుడవు. (తమ్ములను తన్ని వెళ్ళగొట్టి యింటిని స్వాధీనము చేసికొనెడు దుష్టుడవు - అని, ఉపా.).— [1]తమ్ములు + అన్ = కమలములనెడి, మిగులన్ బాదు+అమ్ములన్ = మిక్కిలిగా ప్రహరించెడి బాణములచేత (యువతీయువకులను) కారించి = బాధించి, [2]అలమి+యింటను గనిపించు ఖలుఁడవు = ఆక్రమించి యిల్లు వదలకుండు దుంటరివి. (యువతీ యువకులను తామర తూపులతో కొట్టి బాధించు వాడవు.— అని, మన్మ.).—

['పాదమ్ములన్;' 'బాదమ్ములన్' అనుటలోగల అర్ధానుస్వార వ్యత్యయమున్ను, 'బాదు+అమ్ములు' అనుచోట 'బాదునమ్ములు' అని నుగాగమము రాకపోయుటయు శ్లేషకలిమిచేత సాధువులే.]

తమ్ములన్ = కమలములను, పాదమ్ములన్ = కిరణములచేత, మిగులన్, * కారించి= బాధించి, అల - మింటన్ = ఆకాశమునందు, కనిపించు ఖలుఁడవు. (అని చంద్ర.)

కటకట = అయ్యో, వియోగిలోకంబు = విరహిసమూహము, కటకటపడన్ = సంతాపపడగా, † అనలశరములన్ = అగ్ని (సదృశ) బాణములచేత (ననల శరములన్ = పూలబాణములచేత - అనియును) ఏఁచకు మనినన్ = బాధింపవలదోయీ అన్నను, నీగుణంబు మానుదువె ? (=మానవు). మారుమారా = లక్ష్మీకుమారుడవైన

---

[1] పూ. టీ.— 'తమ్ములన్ = తామరలతో, పాదమ్ములన్ = పాదుకొనునట్టి బాణములతో - అని, మన్మ'.

'తామరలతో పాదుకొనునట్టి బాణము' లనగా అర్థమేమో? 'పాదు = పాదునట్టి; పాదుకొనునట్టి' అనుట తప్పు. 'పాదు' విశేష్యముగాని క్రియ కాదు.

[2] పూ. టీ.— అలవింటన్ = ఆ చెఱకు వింటిచేత.'

'వియోగులకు' మన్మథుడు 'చెఱకువింటిచేత' కన్పించుననుట భాషా మర్యాదను బట్టియు, లోకానుభవమును బట్టియు తప్పే. కనిపించుట 'వింటితో = ధనుస్సహితుడై' కాని 'వింటిచేత' కాదు.

* పూ. టీ.— 'కారించి = నశింపఁజేసి'

'కారించు' అను క్రియకు శ. ర. లోను, సూ. ని. లోను, 'బాధించు; పీడించు' అను అర్థములే యున్నవి. గ్రామ్యములో మాత్రము - 'కారించుట' To inflict, kill or destroy' అని యున్నది. కాని ఆయర్థము ప్రకృతమున నుచితము కాదు. చంద్రుడు కమలములను ముడుగ జేయునేగాని నాశము చేయడు. కావున 'కారించి = బాధించి' అనుట యుచితము.

† పూ. టీ.— 'ననలశరములన్ = పుష్పబాణములచేత' అనిమాత్రమే.

మన్మథుడా, మేనమామపోలికయఃదిగద = లోకములో 'మేనమామ పోలిక' అను మాట కర్థమిదేకదా! నీవు నీ మేనమామయైన చంద్రుని పోలికలే కలిగి - ఆతనివలెనే లోకమును బాధించుచున్నావు.

ఉ. విం ఖరవృత్తిఁ జూపఁ దగవే విరహార్తులపై? [1]మరందవ
త్పుంఖశరేక్షుచాపములు పూ నిటు లేటికి సాము సేసెద
లల్కం ఖిల మా శరీర మని కాన కనంగ? యయో 'శరీర మా
ద్యం ఖలు ధర్మసాధన' మ టన్నది విన్నది లేదో యెన్నఁడున్?

టీక.- అనంగ = మన్మథుడా, విన్ = నామాట వినుము, విరహార్తులపైన్ = వియోగముచే బాధపడుజనులమీద, ఖరవృత్తిన్ = క్రూరవర్తనమును, చూపన్ తగవే = ప్రయోగించుట న్యాయమగునా? (= కాదనుట).- శరీరము, ఖిలమౌనని = చినిగి చెడిపోవునని, కానక = ఎఱుగక (అనంగుడు = అంగములేనివాడు కావున ఎఱుగడని భా.) మరందవత్పుంఖశర = మకరందముతోకూడిన పింజలుగల బాణములు- (= పుష్పబాణములు) ఇక్షుచాపము = చెఱకువిల్లు, పూని, [2]అల్కన్ = కోపముతో, ఇటులేందుకు సాముచేసెదవు = ఇట్లెందుకు బాణములతో కొట్టి మమ్ము బాధించెదవు? శరీరమాద్యంఖలు ధర్మసాధనమ్ = ధర్మాచరణమునకు శరీరమే మొదటి ఉపకరణము, అటన్నది = అన్నవాక్యమును, ఎన్నఁడున్, విన్నదిలేదో = విననేలేదా!

ఓయి యనంగుడా, మాశరీరమును నీవు పూవుటమ్ములతో చినిగి చిల్లులువడ కొట్టుచున్నావు. దీనివలన నీకే నష్టి. ఏమందువా? ఏధర్మము నాచరించుటకైనను శరీరమే మొదటి సాధనము. మాశరీరములు చక్కఁగా నుండిననేగదా మేము నిన్నారాధింపగలుగుట.

1శా. పా.— 'ధురంధరత్పుంఖ' ('ధురంధరత్ = సమర్థములయిన, శర ఇక్షుచాపములు = బాణములను చెఱకువింటిని' అని పూ. టీ.)

'చాపమిక్షువు' అని చెప్పినప్పుడు శరములును 'ఫలానివి' యని చెప్పుట అవసరము. తంజ - ప్రతులలో 'మరందవత్' అను పాఠమున్నది. 'ధురంధరత్' - పూ. ము. పా. అసాధువు. 'ధురంధరత్' అను రూపము పుట్టదు.

2పూ. టీ.— 'అల్కన్ ఖిలము కాన్ = కోపముచేత దేహము నశించును.'

వట్టిమాట. మితిమీరిన కోపముగల అభినవదుర్వాసు లిప్పుడెందరో యున్నారుగదా! మరి వారందరి దేహములును నశించినవా? లేదే! పూ. టీ. అన్వయమార్గము సరియైనదికాదు.

చ. చిడిముడిపాటునన్ జెఱకుసింగిణిఁ బూని మధుప్రియత్వమే
ర్పడ వడిలావు లున్నహరిపైని జివుక్కున నెక్కి యుక్కునన్
‡వెడలెదు *సందుచూచి తమి నేఁడిదె గోవధమాచరించు పూఁ
పడరఁగ నీవు పచ్చితుర కాదువు పాంథులకున్ మనోభవా. ౧౭౪

టీక.— (ఈపద్యమునందు మన్మథునకును తురకకును అభేదాధ్యవసాయము.) మనోభవా = మన్మథుడా, చిడిముడిపాటునన్ = కోపావేశపు తొందరతో, చెఱకు సింగిణిన్ పూని = చెరకువింటిని ధరించి ($ చెఱకు = ఇతరులను చెఱబెట్టుట (=బాధించుట) కొరకు, సింగిణిన్ = ధనుస్సును పూని, అని తురకపరము) మధుప్రియత్వము ఏర్పడన్ = వసంతునితోడి చెలిమి వెలయగా, (మద్యమునందలి ప్రేమ - అని తు.ప.) † వడిన్ = వేగముగా, లావులు + ఉన్న - హరిపైని = రెక్కలుగల గుఱ్ఱము

‡ శా. పా.— ఉక్కునన్ - 'వెడలెడు' - చంద్రుఁజూచి'

వధమాచరించు పూఁపడరఁగ - ఉక్కునన్ - వెడలెడు వాడు మనోభవుడు గాని చంద్రుడు కాడు. కావున 'ఉక్కునన్ వెడలెదు' అనుట ఉచితమని నాకు తోచినది.

* శా. పా.— 'చంద్రుఁజూచి'.

'చంద్రుఁజూచి' అనుటకంటె 'చందుఁజూచి' అనుటలో చమత్కారమున్నది. తురకపక్షమున 'చందు' తగినపదము. 'విజ' (3-66) లో, ఈ పద్యము 'చందుఁజూచి' అను పాఠముతోనే యున్నది. 'సందుచూచి' అను పాఠము సరసతరము. వెడలెదు+ చందుచూచి = వెడలెదు సందుచూచి; కళాకార్యము. సమయము కనిపెట్టి - అనే యర్థమున 'సందుచూచి' అనుట జాతీయము. ('సందుఁజూచి' అనరాదు.)— 'సందుచూచి లోగా జొరబడ్డాడు - he took an opportunity and rushed in'. (బ్రౌను) కాబట్టి, 'చందుచూచి' అనుపట్టున 'చందు' ద్వితీయార్థమున ప్రథమ యని గ్రహించునది.

$ పూ. టీ.— 'ఇక్షుధనుస్సును (ప్రియమైన వింటినిఅనియు.)'

† పూ. టీ.— 'వేగమైన ఱెక్కలుగల చిలుక (గుఱ్ఱము) మీఁద-అని, మన్మ.'

'వేగమైన ఱెక్కలు' అనుటతప్పు; 'వేగముగల ఱెక్కలు' అనవలెను. 'వడి' విశేష్యముగాని విశేషణము కాదు. కావున 'వడిలావులు' కర్మధారయ మనుకొనుట భ్రాంతి.

(=చిలుక) మీద (§ వడిలావులు - ఉన్న హరిపైని = వేగమును - బలమునుగల గుఱ్ఱము మీద, అని తు. ప.) చివుకున నెక్కి = తటాలున ఎక్కి, సందుచూచి = సమయమును కనిపెట్టి; 'చందుచూచి = చంద్రునిచూచి' అనియును, (చందుచూచి = 1 నెలపొడుపునుచూచి, అని, తు. ప.) ఉక్కునన్ = పరాక్రమముతో, వెడలెదు = బయలుదేరెదవు. ఇదిగో - నేడు, వధమాచరించు - పూంపు = వధచేయవలెననే పూనిక, అదరంగన్ = ఒప్పగా 2 తమిన్ = కధోత్సాహముతో, (తమిన్ = రాత్రియందు, గోవధమాచరించు పూంపు - అదరంగన్, అని తు. ప.; తురకలు బకిరీదు - పండుగరాత్రి, నెలపొడుపునుచూచి గోవధ చేయుదురు,) నీవు, వచ్చితి + ఉరక = రానే వచ్చితివి. పాంథులకున్ = విరహిజనులకు, (మన్మథుడా) నీవు, వచ్చితురకవాదువు = దయాదాక్షిణ్యములులేని కరకు తురకవాడవు. (=తురకవలె బాధించువాడవు - అని భా).

'నీవు - వచ్చితి + ఉరక' అని ఒకమారును, 'నీవు - వచ్చితురక + వాదువు' అని మఱియొకమారును, అన్వయము. 'నీవు' మీది 'వచ్చితురక' వచ్చితురక - అగుట కళాకార్యము.

---

§ పూ. టీ.— 'మిక్కిలి వేగమైన గుఱ్ఱము మీఁద - అని తురుష్క.' 'వడి లావులు ఉన్నహరి = మిక్కిలి వేగమైన గుఱ్ఱము' అనుట అసమంజసము. 'వడిలావులు' ద్వంద్వము (=వడియును - లావును). గుఱ్ఱములకు 'వడి' ని 'లావును' జెప్పుట సంప్రదాయము.

సీ. 'వడిగల జింక తత్తడి నెక్కునెఱ రాతు' (ఆం. నా. సం. 1-22.)

క. 'లావుగల యద్దె గుఱ్ఱపు
జావడముల మీఁద మాత్రసంచులు దూలన్.' (ఆముక్త. 2-96.)

1 'విజ' టీకలో, శాస్త్రిగారు 'ఉదయించుచున్న నెలపొడుపును - చూచి' అన్నారు. తప్పు. 'ఉదయించుచున్న నెలను చూచి' అనిగాని, 'నెలపొడుపును చూచి' అనిగాని అనవలెను. ఉదయించునది 'నెల' గాని 'నెలపొడుపు' కాదు. 'పొడుపు' అనగా ఉదయమే. 'నెలపొడుపు; ప్రొద్దుపొడుపు' అను పదములు సుప్రసిద్ధములు.

2 పూ. టీ.— 'తమిన్ = ప్రేమచేత, గోవధము - గో = భూమియొక్క (అనగా భూమిలోని వారియొక్క) - వధము = మారణము, (అని మన్మ) గోవధము= ఆవును చంపుట, (అని తురక.)'

మన్మథుడు - తురక - గూడా 'గోవధము' ను 'ప్రేమచేత' చేయుదురట ! వింతకాదా? వధ ప్రేమలక్షణము కాబోలును !!

వ. అని యనేకప్రకారంబుల నవ్విశ్వంభరాజంభారి యుపాలంభం బొనరించి, మందరగిరియునుం బోలె వనరాశిమధ్యంబున మరున్నిశాచర కర భ్రమితుండై, లోభియునుం బోలె నతనుదుష్టమార్గణ గణక్షుభితుం డై, పద్మాకరంబునుంబోలె మధుపరాజిత సుమనః పాళి యై విరాళిం దూలి యున్నసమయంబున. ౧౮౫

టీక:— అవ్విశ్వంభరాజంభారి = ఆభూమిపతి, అనేక ప్రకారంబులన్, ఉపాలంభంబు - ఒనరించి = చంద్రాదులను నిందించి, మందరగిరియునుంబోలెన్ = మందరపర్వతమువలె, వనరాశిమధ్యంబునన్ = సముద్రమునడుమ, (వనే సలిలకాననే, అమ.) మరుత్ = దేవతల యొక్కయు, నిశాచర = రాక్షసుల యొక్కయు, కర = హస్తములచేత, *భ్రమితుండై = త్రిప్పబడినవాడై, (వనరాశిమధ్యంబునన్ = నట్టడవిలో, మరుత్ = చల్లని గాలిచేతను, నిశాచరకర = చంద్ర కిరణముల చేతను, భ్రమితుండై = భ్రమింపజేయబడినవాడై, అని - రాజపరము - ప్రకృతార్థము) లోభియునుంబోలెన్, పిసినారివలె, అతను = విస్తారమైన, దుష్టమార్గణ గణ = దుర్మార్గులయిన యాచకుల సమూహముచేత, ('మార్గణో యాచకార్థినా' అమ) క్షుభితుండై = క్షోభ పెట్టబడినవాడై, (అతను = అనంగునియొక్క, దుష్టమార్గణగణ = క్రూరములయిన బాణముల సమూహముచేత, ('కలంబమార్గణ శరాః' అమ) క్షుభితుండై, అని,

---

* పూ. టీ.— (a) 'వాయువుచేతను చంద్రకిరణముల చేతను భ్రమపడినవాఁడు - (అని రాజ.) (b) దేవదానవులచేత తఱచఁబడినది (అని మందర.)' —

(a) భ్రమితుఁడనగా, 'భ్రమింపజేయ బడినవాడు' గాని 'భ్రమపడినవాడు' కాడు. 'రాజు చంద్ర కిరణములచేత భ్రమపడెను'; 'మందరము దేవదానవులచేత భ్రమపడినది,' అను వాక్యములు దుష్టములు.

(b) 'దేవదానవులచేత 'తరువ' బడినది - మందరము' అనుట పొరపాటు. తరువబడినది - పాలసముద్రము గాని 'మందరము' కాదు. నాఁడు జరిగినది సముద్ర మథనముగాని మందర మథనము కాదు. - క. 'అమరాసుర పీరులు ము, న్నమల ప్రమోరాశి త్రచ్చి.' (ఆది. 2—8.)

'తఱవఁబడినది' అనుటయును తప్పే. ధాతువు 'తరుచు' (రూపాం - త్రచ్చు) గాని 'తఱచు' కాదు. (చూ. శ. ర.)

సీ. 'తరుచుట చిలుకుట త్రచ్చుట యన మథనాభిధానంబు.' (ఆం. భా. 2—165.)

సీ. 'తరిచిన మజ్జిగ తరువాయి దేహంబు.' (సర్వ. సా. సం. 3—10.)

రాజ. (ప్ర.) పద్మాకరంబునుం బోలెన్ = తామరకొలనువలె, మధుప-రాజిత = తుమ్మెదలచేత ప్రకాశించుచున్న, సుమనఃపాళియై = పుష్పసమూహము కలవాఁడై, (* మధు = మద్యముచేత, పరాజిత = ఓడింపబడిన (= వశపఱచుకొనఁబడిన) సు - మనఃపాళియై = (మంచి) మనసుకలవాఁడై - అని, రాజ. ప్ర. వియోగబాధ తెలియకుండుటకై మధువును గ్రోలి తన్మూలమున స్మృతి తప్పియున్నాఁడని భా) విరాళిన్ తూలి = విరహబాధచేత డిటవుచెడి.

చ. ఇనుఁ డుదయాద్రి నండగొని యిప్పుడె సంజను [1] ముట్టడింపఁగన్
బనిచి [2] రయంబుతోడ నసమాన జవాశ్వము లేర్చి దాడి దా

---

* పూ. టీ.— 'మధు = మకరందముచేత, పరాజిత = జయింపబడిన - అనగా అధికముగా మకరందము గలిగిన, పుష్పసమూహము గలవాఁడు. (అని రాజ.) 'తుమ్మెదలచేత ప్రకాశించుచున్న పూలమొత్తము గలిగినటువంటి. (అని పద్మా.)'

రాజు 'పుష్పసమూహములు గలవాడు' అనుటలో భావమేమో వారు చెప్పలేదు. రాజు పద్మాకరముగూడా పూలు గలవాయగనే చెప్పబడుటలో కవితాచమత్కార మేమున్నదో నాకు తోఁచలేదు. 'పరాజిత = అధికముగా గలిగిన' అనునది వింతటీక. అధికధనము కలవాడు; అధిక సంతానము కలవాడు; అనునర్థమున 'ధనపరాజితుడు'— 'సంతానపరాజితుడు' అనవచ్చునేమో!

1 శా. పా.— 'ముచ్చిలంబడన్' ('సంజను = సంధ్యను, (అనిసూర్య) సంధ్యయందు (అని ప్రభు), ముచ్చిలంబడన్ = అపహరించుటకు' - అని పూ. టీ.)

'అపహరించు' అనే యర్థమున 'ముచ్చిలు' అనుక్రియయున్నదిగాని, 'ముచ్చిలంబడు' అను క్రియలేదు. 'దొంగ సొమ్ములు ముచ్చిలంబడెను'; 'రాజు ఆదేశమును ముచ్చిలంబడెను' అను వ్యవహారము లోకమునలేదు.— అది యట్లుండగా, రాజయినవాడు బలిమిచేత రాజ్యాదులను కైకొనుట 'ముచ్చిలుట' గా చెప్పుట అనుచితము.

'ముచ్చిలింబడన్' అని పూ. ము. పా.; 'ముచ్చిమింబడన్' అని తంజ. తా. పా. 'ముట్టడింపఁగన్' అని నేను చేసిన సవరణ.

2 శా. పా.— 'రయంబతా వెనుకఁ బ్రాఙ్ముఖపార్శ్వము లేర్చి'.— ('ప్రా...లు = తూర్పు తొలిభాగముయొక్క ప్రక్కలు, ఏర్చి = ఎండకాయునట్లు చేసి' అని పూ. టీ.)

'ఏర్చు' అను క్రియకు 'ఎండకాయునట్లుచేయు' అనే యర్థము లేదు. తూర్పుభాగముయొక్క ప్రక్కలు - ఎండకాయునట్లు, సూర్యుడు చేసెననుటలో అర్థము లేదు. సూర్యుడు స్వయముగా - ఎండకాయునేగాని, ఇతరులచేత 'కాయించడు'.

నొనరిచె [3] నొంటిమై బయట నుండక పొమ్మని వేఁగుదెల్ప వ
చ్చినగతి [4] వేగుఁజుక్క పొడిచెన్; జనె [5] రాజునుబశ్చిమాద్రికిన్.

ఈ పద్యమున వేగుచుక్క వేగులవాడుగా ఉత్ప్రేక్షింపబడుచున్నది.—

టీక.— ఇనుఁడు = సూర్యుడు (ఇనుడనెడి ప్రభువు. అని అర్థాం) ఉదయాద్రిన్ = పొడుపుకొండను, ('ఉదయగిరి' యను ప్రదేశమును - ప్రభు) అందగొని= ఆసరాచేసికొని, సంజను = ప్రాతస్సంధ్యను, ముట్టడింపఁగన్ = ఆక్రమించి వశపరుచుకొనుటకు = ఇప్పుడే, పనిచి = అరుణుని నియోగించి; అరుణోదయము కాగానే సంధ్య అంతరించును. ('సంజ' యను స్థలమును ముట్టడి వేయుటకు తగినవారిని నియోగించి, అని ప్రభు) రయంబుతోడన్ = వడిగా, అసమాన - జవాశ్వములు - ఏర్చి = సమానసంఖ్య కానట్టి (= బేసి=సప్త) సంఖ్యగల వేగవంతములైన గుఱ్ఱములను ఏర్పరచుకొని, (అసమానజవ = సాటిలేని వేగముగల, అశ్వములన్, అని-ప్రభు) తాన్ = సూర్యుడు (ప్రభువు) దాడిన్ - ఒనరిచెన్; (ఉభయత్ర సమానము) కావున, ఒంటిమైన్ = ఒంటరిగా, బయటన్ - ఉండక = ఆకాశమున నుండక;— 'మిన్నుబయలు' ఆం. భా. 1—69 (ఇంటి వెలుపలనుండక, అని ప్రభు.) పొమ్మని = చాటునకు - పొమ్మని, వేగున్ - తెల్పవచ్చినగతిన్ = చంద్రునికి సమాచారము తెలుపవచ్చిన విధముగా, * వేగుఁజుక్క = వేకువచుక్క (= శుక్రనక్షత్రము) పొడిచెన్ = ఉదయించెను ('వేగు'చుక్క కావుననే 'వేగు' తెలుప వచ్చినదని సారస్యము.) రాజును = చంద్రుడుగూడా, (పరాజితుడైన రాజున్ను - అనిఅర్థాం) పశ్చిమాద్రికిన్ చనెన్ = పడమటికొండ చాటుకు పోయెను = క్రుంకెను. (పరాజిత ప్రభువు పడమటికొండ వెనుక తలదాచుకొనెను అని, అర్థాం).

'పవమానజవాశ్వము పేర్చి' పూ. ము. పా.; 'తా ను న స మ ప్రజవాశ్వము లేర్చి,' తంజ. తా. పా.

3 శా. పా.— 'ఓటమిన్' ('=అపజయముచేత - (అపజితుఁడవైయనుట)' అని పూ. టీ.)

'అపజయముచేత బయటనుండక పొమ్మ' అనుటలో అర్థములేదు. 'ఓటమిన్' అని మద. తా. పా.

4 శా. పా.— 'వేగుచుక్క'.— 'వేగుఁజుక్క' సాధురూపము.
(చూ. శ. ర.)

5 పా. తా.— సోముఁడు' పూ. ము.

* పూ. టీ.—"వేగుచుక్క = శుక్రుఁడు.' అని మాత్రమే.

'సూర్యుడు, సంధ్యను హరించుటకు అరుణుని నియోగించి, తాను నీపైకి దాడి వెడలి మహారయమున వచ్చుచున్నాడు. నీ విట్లింటరిగా బయటనుంటివా ఆపద వచ్చును. ఎక్కడనేని తలదాచుకో; పొమ్ము' అని చంద్రునికి వార్త తెలుపవచ్చిన బంటువలె వేగుచుక్క పొడిచెను. ఆవార్తను వినియే కాబోలు నన్నట్లు చంద్రుడు పడమటికొండ చాటుకుపోయెను అని తా.

జేతయైన యొక యినుడు; అతడు ఉదయగిరి నందచేసికొని విజృంభించి యుద్ధయాత్రకు వెడలుట, ఆ సంగతిని వేగులవాడొకడు పరాజితుడైన రాజునకు తెలుపుట, అంతట పరాజితుడు పడమటి కొండచాటున దాగుట, అనుకథ ఆనుషంగికము.

ఈకల్పనము గొ. హరిశ్చంద్రలో ఇంచుకగా చేయబడి యున్నది.—

"పడపడి యుడురాజుపై దిన నాథుఁ
డదెవచ్చె ననిచెప్ప నరుదెంచు రీతి
వేగువాఁడును బోలె వేగుఁజుక్క
బాగుగాఁ బొడిచినఁ బలపలవేగ." (పుట. 27)

మ. ఇనుఁ డన్రాముఁడు ప్రేమ సారసవనం బీడేర్పఁగాఁ జొచ్చి మిం
చినసంధ్యారుచి రక్తధారలు ప్రవర్తింపంగ వింటం గరం
బను వంద న్నిగిడించుచో సమయవాయవ్యాస్త్ర ముద్వృత్తి *వె
న్కొను మారీచనిశాచరుం డన మృగాంకుం డంబురాశిం బడెన్.

ఈ పద్యమున చంద్రాస్తమయము మారీచ సముద్రపాతముగా వర్ణింపబడుచున్నది.

టీక.— ఇనుఁడు అన్ రాముఁడు = సూర్యుడను శ్రీరాముడు, ప్రేమన్ = ప్రీతితో, సార = శ్రేష్ఠమైన, సవనంబున్ = (విశ్వామిత్రుని) యజ్ఞమును, ఈడేర్పఁగాన్ చొచ్చి = నెరవేర్ప బూనుకొని [సారస - వనంబున్ = కమలసమూహమును ('వనం - A cluster, group, a quantity of lotuses' ఆప్టే) ఈడేర్పఁగాన్ చొచ్చి = వృద్ధిపొందింప బూనుకొని, అని సూర్య.] మించిన =

---

* పా. పా. - 'నెక్కొన'

నెక్కొనుటయనగా స్థిరముగా ఒకచోట పాదుకొని యుండుట. అస్త్రము వింటియందు పాదుకొని యున్నచో తక్కిన కథయంతయు నసబద్ధమగును. కావున ఆపాఠము తప్పు. 'వెన్కొను' అని తంజ. పా.

అతిశయించిన, $ సంధ్యారుచి రక్తధారలు = సంధ్యాకాంతివంటి కాంతిగల ఎఱ్ఱని నెత్తురు ధారలు, ప్రవర్షింపంగన్ = మిక్కిలిగా కురియగా; - ఆకాశమునుండి యజ్ఞవేదికలమీద ఎఱ్ఱని రక్తము కురియగా, అన్నమాట. - (మించిన, సంధ్యారుచి = ప్రాతఃకాంతియొక్క, రక్తధారలు = ఎఱ్ఱని రేఖలు, ప్రవర్షింపంగన్ = విరియువారగా, తూర్పుదిక్కున అరుణ కాంతులు ప్రసరింపగా అని సూర్య.) † సమయఁగన్ = ఆకాశమునుండి కురియు రక్తధారలు శమించుటకు, * వాయవ్యాస్త్రము = వాయుదేవతాకమైన బాణమును, ‡ కరంబు - అనువందన్ = చక్కగా, వింటన్ =

$ పూ. టీ.— 'సంధ్యాకాలమునకు సంబంధమైన యెఱ్ఱని కాంతులు. (నెత్తురువానలనియును.')

'రక్తధార' లనగా 'ఎఱ్ఱని రేఖలు' గాని 'ఎఱ్ఱని కాంతులు' కావు. 'సంధ్యారుచి' శబ్దమును కవి ప్రయోగించిన విధమునగల రుచి పూ. టీ. కర్తల కంటుపట్టలేదు.

† పూ. టీ.— 'సమయఁగన్ = నశింపఁజేయుటకు'

సమయుట యనగా 'నశించుట' గాని 'నశింపఁజేయుట' కాదు. "సమసెను కౌరవేశ్వరుని సంపద యంచు విషణ్ణమూర్తియై." (ద్రోణ. 1—28)

* పూ. టీ.— 'వాయవ్యాస్త్రము = వాయవ్యాస్త్రమను బాణము.' వాయవ్యాస్త్రమనగా వాయవ్యమయిన అస్త్రముగాని 'వాయవ్యాస్త్రమను బాణము' కాదు. అస్త్రమన్నను - బాణమన్నను - ఒక్కటే. కావున 'అస్త్రమను బాణ' మనుట తగదు. 'వాయవ్యాస్త్రము' అనునది యొకబాణముయొక్క పేరుకాదు. 'వాయవ్య- Relating to the wind, aerial.' (ఆప్టి.)

"ఆగ్నేయాస్త్రము - a fiery weapon, a weapon having the power of fire. నాగాస్త్రము - a serpant weapon; having a snaky power" (బ్రౌను.)

వాయవ్య = వాయుసంబంధమైన = వాయుదేవతాకమైన, అస్త్రము = బాణము అని సరియైన యర్థము.

‡ పూ. టీ.— 'ధనుస్సునందు - కరంబు = హస్తమును, నిగిడించుచో.'— ధనుస్సునందు 'నిగిడింప' వలసినది అస్త్రముగాని హస్తముకాదు. ప్రాచీన కావ్యములందు 'నిగిడించు' ధాతువు 'బాణమును ప్రయోగించు' అను అర్థమున రూఢము. (నిగుడించుట - To discharge, shoot, cast, emit -" (బ్రౌను.)

(1) వ. 'అని పలికి యార్చియమ్ములు నిగిడించుచు'. (ద్రోణ. 2-49.)

(2) సీ. 'సాత్యకి డిభకుపై సాయకదశకంబు, నిగిడింప.' (ఉ. హరి. 4-250)

వింటియందు, నిగిడించుచోన్ = సంధించి ప్రయోగింపగా, (ఆయస్త్రము) ఉద్వృత్తిన్ - వెన్కొన్‌నన్ = మహావేగముతో వెంబడింపగా (ఆవేగముకు) మారీచ నిశాచరుఁడు = మారీచరాక్షసుడు, అనన్ = అనువాడు, $ మృగాంకుండు = మృగవేషము కలవాడు. (=ఒకప్పుడు మృగరూపి యైనవాడును, మారీచనామకుడును అయిన నిశాచరుడు.) అంబురాశిన్ పడెన్ = సముద్రములో పడిపోయెను. (వింటన్ = ఆకాశమునందు, కరంబు = కిరణము(లు), అనుపందన్ = చక్కగా (= సమగ్రముగా) నిగిడించుచోన్=వ్యాపింపజేయగా * సమయ వాయవ్యాస్త్రము = తన అస్తమయ సమయమనెడి వాయవ్యాస్త్రము, ఉద్వృత్తిన్ - వెన్కొనన్, తీవ్రముగా వెంబడింపగా, మారీచనిశాచరుండు - ఆనన్ = పూర్వము వాయవ్యాస్త్రపుదెబ్బకు సముద్రమునపడిన మారీచుడో అన్నట్లు, మృగాంకుండు = చంద్రుడు, అంబురాశిన్ పడెన్ = పడమట అస్తమించెను.

రాముడు విశ్వామిత్రయాగము రక్షింపబూనుకొనియుండగా మారీచాదులు యజ్ఞవేదికలమీద రక్తవర్షము కురిపించిరి. ఆ యకృత్యము శమించుటకు రాముడు మారీచునిమీద వాయవ్యాస్త్రమును ప్రయోగించెను. ఆ గాలిదెబ్బకు కొట్టుకొని పోయి వాడు సముద్రమున పడెను అని రామకథ.

మారీచుడు సముద్రమున పడెననుటకు.—

"మారీచ నీచమతి రాహవమాగచయ్య
క్షిప్తః క్షణేన రఘునాయక సాయకేన
మధ్యేపయోనిధి భయేన నిమగ్నమూర్తి
ర్వేపం పుపోష జలమానుష నిర్విశేషమ్" (చంపూ. రామా.)

$ పూ. టీ.— 'మృగాంకుఁడు = చంద్రుఁడు.'

రామపరమయిన అర్థమునను 'చంద్రుడే' సముద్రమున పడినట్లు చెప్పుట సరికాదు.

* పూ. టీ.—'సమయ = ఉదయకాలమందలి, వాయవ్యాస్త్రము = బాణము వంటి వాయువును.'

వాయవ్యమనగా వాయుసంబంధమైనది గాని 'వాయువు' కాదు గనుక 'బాణము వంటి వాయువు' అను టీక తప్పు. అది యట్లుండగా - "సూర్యుఁడు వాయువును ప్రకాశింపఁజేయఁగానే చంద్రుఁడస్తమించెను" అన్నారు పూ. టీ. కర్తలు.

సూర్యుడు వాయువును ప్రకాశింపజేయునా ? వాయువు ప్రకాశించునా ? ప్రకాశమునకు కొట్టుకొనిపోయి చంద్రుడు సముద్రములోపడునా? ఇవి యేటివ్రాతలు!

విశ్వామిత్రయాగమునాటికి మారీచుడు (మాయా) మృగవేషధారి కాకపోయినను 'మృగాంకుడు' గా చెప్పుట తప్పుకాదు. అట్టి కల్పనలు కావ్యములలో ఎన్నోయున్నవి. మనుచరిత్రలో వరూధిని 'గాండీవము నీచేతిది పాండవునిం జేరంబట్టి బ్రదికితివి' అని చంద్రుని దూరినది. మరి వరూధిని నాటికి పాండవులకథ ప్రవృత్తమై యుండెనా ?

ప్రకృతము - సూర్యుడు సారస వనములను వర్ధిల్లజేయుటకు అరుణరేఖలతో బయలుదేరి తన కిరణముల నాకాశమున ప్రసరింప జేసెను. అవి చంద్రునికి అస్తమయ సమయ మగుటచేత - సమయమను వాయవ్యాస్త్రముచేత హతుడై చంద్రుడు పూర్వము మారీచునివలె - సముద్రమున పడిపోయెను; అనునది సూర్యపరమయిన కథ. సూర్యుడుదయించెను; చంద్రు డస్తమించెను, అని సారాంశము.

—♦ చంద్రాస్తమయము ♦—

గీ. ద్విజకులమ్ములకూంతలు దెసల నెగసె
నింకె సద్గుణ తేజముల్ పంకజాత
మటు విజృంభించెఁ గువలయం బట్టిటు వడె
నట్టు లగుఁ గా యరాజకం బైనయెడల. ౧౮౮

ఈ పద్యమున చంద్రాస్తమయమునకును - అరాజకదేశదశకును అభేదాధ్యవసాయము.—

టీక.— * ద్విజకులమ్ములకూంతలు = అనేకజాతిపక్షుల కలకలారావములు, (బ్రాహ్మణసమూహములు పెట్టు మొరలు, అని దేశపరము.) దెసలన్ - ఎగసెన్ = ఎల్లయెడలను అతిశయించెను; సత్ + గణతేజముల్ = నక్షత్రముల కాంతులు, ('భవాన్యాంతు సతీ స్త్రీస్యాన్నక్షు, తేత్రు నపుంసకమ్.' అమరశేషము.) సత్పురుషులయొక్క ప్రభావములు - (అని దేశ.) ఇంకెన్ = తగ్గిపోయెను; పంకజాతము =

* పూ. టీ.— 'ద్విజకులమ్ముల కూంతలు = బ్రాహ్మణసమూహముల వేదపాఠములు.'

అరాజకమై దేశ మల్లకల్లోలమై యుండు సమయమున - బ్రాహ్మణుల వేదపాఠములు ఎసగ, ననుట లోకవిరుద్ధపు ప్రసంగము. వేదపాఠములను, 'బ్రాహ్మణుల కూంత' లని 'వేదం' వారు సెలవిచ్చుట అఘోరమైన ప్రమాదము. కూంత - యనఁగా మొర; ఆర్తధ్వని వేదపాఠముకాదు.

గీ. ' మొఱ్ఱయన మొఱయనఁగ వాపోఁక యనఁగఁ
గూయునాఁ గూంత నాఁగ నాక్రోశ మొప్పు. (ఆం. భా. 1-115.)

కమలము, అటు విజృంభించెన్ = సంతోషమున మిక్కిలిగా నిక్కెను = వికసించెను. (పంక = పాపములయొక్క, జాతము = సమూహము, అధికమయ్యెను, అని - దేశ) కువలయంబు = కలువ, ఆటీటుపడియెన్ = ముడుచుకొనిపడిపోయెను, (కు - వలయంబు = భూమండలము, అల్లకల్లోలమయ్యెను, అని - దేశ.) అరాజకంబు - అయిన యెడలన్ = (న + రాజకము) చంద్రుడులేని సమయమున, (ప్రభువు లేకపోతే -) అట్టులగుఁగా = అట్లే యగునుగదా!

—♦ సూర్యోదయము ♦—

చ. కొలఁదిగఁ జక్రకైరవ చకోర సరోజదళంబులన్ జలం
బలవడఁ గూర్చ విప్పఁ గలయట్టియినుం, డలచందమామ క
ర్మిలిఁ గర మిచ్చి పుచ్చుకొనుమిత్త్రుఁడు, [1] చీఁకటి కాన నీఱుగా
నలఁచువిభావసుండు, గననయ్యెఁ బతంగుఁడు ప్రాఙ్ముఖంబునన్. ౧౮౯

ఈ పద్యమున సూర్యుడు - ఇనుడు; మిత్రుడు; విభావసుడు; అను శబ్దముల మూలమున ప్రభువుగను; స్నేహితుడుగను, అగ్నిగను, అధ్యవసింపబడుచున్నాడు.-

టీక.— కొలఁదిగన్ = తగురీతిగా, [2] చక్రకైరవ దళంబులన్ జలంబలవడఁ గూర్చన్; చకోర సరోజ దళంబులన్ [3] జలంబలవడ విప్పన్.— చక్రదళంబులన్ = చక్రవాకముల సమూహములను = దంపతులను, జలంబలవడన్ = వలరసముదయించునట్లు, [4] కూర్చన్ = (అంతకుముందు విడివడియున్నవానిని) జతకూర్చ

1 శా. పా.— 'చీఁకటులెల్ల నీఱుగా' ('.....నీఱుగా' పూ. ము. 'చీకటికాన నీఱుగా' తంజ. పా.)

2 పూ. టీ.— 'చక్ర = చక్రవాకపక్షులయొక్కయు - సరోజ = తామరయొక్కయు - దళంబులన్ = సమూహములను.'

తామరల పక్షమున దళ శబ్దమునకు 'సమూహము' లని టీక వ్రాయుట అనుచితము. పూ. టీ. లో 'చకోరకైరవము' లసలే యెగిరిపోయినవి. సేనల ప్రస్తావము లేనేలేదు.

3 పూ. టీ.— 'జలంబు = ఉదకము. (చలంబు = ద్వేషమును.)'.

ఏమి ఉదకమో? ఎవరియెడ నెవరికి ద్వేషమో? దేవునికే యెరుక.

4 పూ. టీ.— 'కూర్చన్ - విప్పన్ = సంకుచిత వికసితములను చేయుటకు'. వేనిని సంకుచితములను చేయుటకో, వేనిని వికసితములను చేయుటకో, పూ. టీ. లో తేలదు.

'కూర్చన్ - విప్పన్,' అను పలుకుబడి కొక ప్రయోగము.—

సీ. 'కలికి జక్కవ పిట్ట కవఁగూర్చ విప్పంగఁ
దరమైన కనుదోయి దయదలిర్ప' (దశా, చరిత. 5-46)

టకును; (చక్రవాక మిథునములు రాత్రి విడివడియుండును; పగలు జతకూడును-) కైరవదళంబులకున్ = కలువల రేకులను, చలంబు - అలవడన్ = మచ్చరమేర్పడఁగా (= మచ్చరము పూని) కూర్పన్ = (అంతకు మునుపు వికసించుటచే విరియబడి యున్నవానిని) ఒక చోటికి చేర్చుటకును, (= కలువలను ముడుచుకొనునట్లు చేయుటకును.) చలంబలవడన్, చకోరదళంబులన్ = చకోర దంపతులను, విప్పన్ = జతగూడియున్నవానిని విడిపోవునట్లు చేయుటకును, (చకోర మిథునములు రాత్రి కూడియుండును పగలెడబడియుండును.) జలంబలవడన్ = ప్రేమరస ముదయింపఁగా (= ప్రేమతో) సరోజదళంబులన్ = తామరరేకులను, విప్పన్ = (ముడిగియున్న వానిని) విరియజేయుటకును, కలయట్టి = సమర్థుడయిన, 5 ఇనుఁడు = సూర్యుడు. (సూర్యుడు చక్రసరోజములకు మిత్రము; చకోరకైరవములకు శత్రువు. సూర్యోదయమున చక్రవాకదంపతులు కూడును; సరోజదళములు విప్పబారును. చకోరదంపతు లెడబాయును; కైరవదళములు ముడుచుకొనును).—

ఇనుఁడు = ప్రభువు ('ఇనస్సూర్యే ప్రభౌ.' అమ.) కావుననే, దళములను = సేనలను, కూర్పన్ = కూర్చుకొనుటకును, విప్పన్ = పరసేనలను చెదరగొట్టుటకు సమర్థుడు; అని సారస్యము.

చందమామకున్ = చంద్రునికి, అర్మిలన్ = ప్రీతితో, 6 కరము = కిరణము (ల)ను, ఇచ్చి = శుక్లపక్షమున నిచ్చి, పుచ్చుకొను = కృష్ణపక్షమున మగల తీసికొను, 7 మిత్రుఁడు = సూర్యుడు. (సూర్యుడు చంద్రునికి శుక్లపక్షమున దినదినాభివృద్ధిగా తనకిరణములనిచ్చి అమృతమయుని జేయునని శాస్త్రము. ("కలాః షోడశ సోమస్య శుక్లే వర్ధయతే రవిః, అమృతేనామృతం కృష్ణే పీయతే దేవతైః క్రమాత్.")

మిత్రుడు = స్నేహితుడు; కావుననే అక్కరకిచ్చి మరలపుచ్చుకొనుచున్నాడని సారస్యము.

---

5 పూ. టీ.— 'ఇనుండు = సూర్యుఁడు (ప్రభువనియు.)' ప్రభువనియు - చెప్పవలసిన యక్కరయేమో? వారు తెలుపలేదు.

6 పూ. టీ.— 'కరము = కిరణము (కప్పము అని ప్రభు).' ఈవాక్యమున ప్రభుపరమయిన అర్థాంతరమున్నదనుకొనుట భ్రమ.

7 పూ. టీ.— 'మిత్రుఁడు = సూర్యుఁడు స్నేహితుఁడు అని ప్రభు.' 'కప్పమిచ్చి పుచ్చుకొను స్నేహితు' డని ప్రభు పరమున - అర్థాంతరమఁట! స్నేహితుడైనవాడు - ప్రభువునకేమి? కప్పమిచ్చుటయు, పుచ్చుకొనుటయు నేమి? అసంగత ప్రసంగము.

౮ చీఁకటికానఁ = కాన (=అడవి) వంటి దట్టమయిన చీఁకటిని, నీఱుగాఁ అలఁచు = రూపము లేకుండా ధ్వంసముజేయు (ఈయర్థమున 'నీఱుగావించు' జాతీయము -) విభావసుఁడు = సూర్యుడు.

విభావసుఁడు = అగ్ని ('సూర్యవహ్నీ విభావసూ.' అమ.) కావుననే, (చీకటి) కానఁ = అడవిని, నీఱుగాఁ = భస్మముగా, అలఁచఁ = ధ్వంసము చేయఁగలిగినాడని సారస్యము.

అట్టి, పతంగుఁడు = సూర్యుడు, ప్రాఙ్ముఖంబునఁ = తూర్పుదిక్కున, కనవయ్యెఁ = చూపట్టెను.

---

౮ పూ. టీ.— 'చీఁకటులు = అంధకారములను (అజ్ఞానములను) నీఱుగా నలఁచు = నీళ్ళు అగునట్లుగా శ్రమపెట్టు, విభావసుఁడు = సూర్యుఁడు (జ్ఞానియు.)'

'అజ్ఞానాంధకారము' అని అజ్ఞానమును చీకటిగా రూపించుట కలదుగాని 'చీఁకటి' అను పదానికి 'అంధకార' మను నర్థములేదు. 'విభావసు' శబ్దమునకు 'జ్ఞాని' యను అర్థముకూడా నాకెక్కడను కనబడలేదు. సూర్యుడు అంధకారమునుగాని, జ్ఞాని అజ్ఞానమునుగాని 'నీళ్ళు అగునట్లుగా శ్రమ పెట్టును' ననుట అర్థములేనిమాట. 'రూపడంచు' ననుట యుచితము. ఆయర్థమునిచ్చు జాతీయము 'నీఱుగావించు' = నీఱుగానలఁచు.— ('నీరు, కాదు 'నీఱు'.)

ద్వి. 'క్రూరాత్మ మద్ఘన ఘోరశాపాగ్ని
నీరాష్ట్రమును నిన్ను నీఱుగావింతు.' (గౌ. హరి. పు. 68.)

ఆ. వె. 'మాఱుకొన్నవారి నీఱుసేయుము, ప్రజ
నరసి మనుపు ధరణి సురులఁ బ్రోవు.' (శాంతి. 1-370.)

'చీఁకటికాన నీఱుగా నలఁచు విభావసుఁడు' అని సరియైన పాఠము. విభావసుఁడు = అగ్ని, కావున, కానను నీఱు = భస్మముకావించుట చెప్పబడినది. చీకటిని కానగను సూర్యుని విభావసుడుగను చెప్పిన ప్రాచీన రచనలును ఉన్నవి.—

సీ. 'శ్రీమించు పద్మినీ భామామణి కినుండు
నిరత సంసార వార్నిధికిఁ దరణి,
త్రిజగతీ సజ్జనశ్రేణికి మిత్రుండు
బహుళతమోవనికి విభావసుండు.' (కావ్యా. సం. 1-29.)

—♦ రాజు రాజధానికేగుట ♦—

వ. అయ్యెడం ‡ గాలోచితకృత్యంబుల నిర్వర్తించి సమస్త చమూసమూహ సమేతుండై నరపాలపురుహూతుండు గదలి నిజరాజధానిఁ జేరం జనుదెంచి నగరు ప్రవేశించుసమయంబున. ౧౯౦

టీక.— కాలోచితకృత్యంబులన్ = ఉదయకాలమున కావింపదగిన పనులను,—చమూ = సేనలయొక్క - నరపాల పురుహూతుండు = రాజేంద్రుడు.

సీ. శృంగారము [1] లెసంగు బంగారపుమెఱుంగుఁ
బోండ్లు కురుఁజులపై గోండ్లి సలుపఁ,
[2] బణ్యాంగణములందుఁ బుణ్యాంగనల్ గ్రంద
గా సారె ముత్యాలసేస చల్లఁ,
వెలరేఁగి మణిసౌధముల మూఁగి యవరోధ
కామినుల్ సోరణగండ్లఁ జూడ,
వాద్యఘోషణముల హృద్యభాషణముల
వందిమాగధులు చెల్వొంది పొగడ,
గీ. గడలపౌఁజులరొద లిరుగడలఁ జెలఁగ
దొరల నందఱు మన్ననల్ దొరల ననిచి
వడి నిగుడఁ దేజిఁ గొల్వు చావడిని డిగ్గి
యరిగె నత్తఱి మహిభర్త యరిగె లెత్త. ౧౯౧

పాఠాం.— ‡ 'కాల్యకృత్యంబుల'

1 శా. పా.— 'లెసంగ' ('లెసంగు' పూ. ము.; తంజ ప్రతులన్నింటిలోను) 'లెసంగు – మెఱుంగు' అని అంత్యనియమము. ఈ నియమము నాలుగు పాదములందును కనబడుచున్నది. కాబట్టి 'లెసంగ' అను పాఠముతప్పు.

2 శా. పా.— 'పుణ్యాంగణములందు'. (ఇది పూ. ము. పాఠము) వావిళ్ళ వారును ఈపాఠమునే గ్రహించినారు. 'పణ్యాంగణములందు' అని సాధుపాఠము తంజ. ప్రతిలోఉన్నది. అంగణములలో పుణ్యమేమి ? పాపమేమి ? పణ్య - పుణ్య- అని అనుప్రాసము. నాలుగుపాదములలోను కలదు.

టీక.— శృంగారము తెసంగు = విలాసములుగల, బంగా... బోండ్లు = బంగారు వన్నెగల పడతులు, * కురుఁజులపైఁ = ఆటమంచెలమీఁద, గొండ్లిసలుపఁ = నృత్యము చేయుచుండగా; పణ్యాంగణములందు=అంగడి ప్రదేశములయందు, పుణ్యాంగనల్ = ముత్తైదువలు, (క్రందుగా = గుంపులుగాఁ జేరి) ముత్యాలసేసచల్లఁ = ముత్యములనే అక్షతలుగా చల్లుచుండగా; అవరోధకామినుల్ = అంతఃపుర స్త్రీలు, మణిసౌధములఁ, మూఁగి = క్రమ్ముకొని, సోరణగండ్లఁ = గవాక్షములనుండి, చూడఁ, వందిమాగధులు = వందులు - మాగధులు - అనబడు బట్టువాండ్రు; - వాద్యఘోషణములఁ = వాద్యశబ్దములచేతను, హృద్య = (మనోహరములయిన, భాషణములచేతను, పొగడగా; గడలపొఁజుల రొదలు - ఈటెదండముల కలకలధ్వనులు, ఇరుగడలఁ - చెలగఁ; పడినిగుడఁ = వడిగా, తేజిఁ డిగ్గి = గుఱ్ఱమును దిగి, అరిగెత్తఁ =

---

* పూ. టీ.— 'కురుఁజులపైఁ = కోటకొమ్ములమీఁద.'

'కురుజు' అనగా కోలాటము వేయుటకును - వారాంగన లాడుటకును, ఎత్తుగా నిర్మింపబడు 'మంచె' గాని 'కోటకొమ్ము' కాదు. "కురుఁజు నా స్థిరరథమగు" (ఆం. భా. 2–17).

వ. 'ఎడనెడంబన్నిన యపరంజి కురుంజులపై రంజిలుచు, మృదంగ ధిమిధిమి ధ్వానంబులకు నాడు యంత్రపాలికా సముదయంబు.' (వసు. 6–9).

'అప... జులపైఁ = మేలిమిబంగారు చప్పరములమీఁద' అని వ్యాఖ్య.

'కోటకొమ్మనగా కోట బురుజుమీది చేపట్టు గోడపై నెడనెడముగా అలంకారము కొరకు కట్టెడి చిన్న శిఖరము = కపిశీర్షము (= 'The upper part (coping) of a wall'. ఆప్టి.)

చ. 'జలజపరాగరాగరస సంగతమౌ పరిఖా జలంబులోఁ
పలఁ బ్రతిబింబితంబులగు బంగరుకోటకుఁ బెట్టినట్టి కొ
మ్మల చెలువంబునం బురిరమారమణీమణి యొప్పు రావియా
కుల మొలనూలు వెట్టెననఁ గోరి కనుంగొను వారు మెచ్చఁగన్.'

(పాండు. 1-104).

చ. 'రాజగృహాకల్పన కర్ణిక గాఁగ, గంధ సిం
ధురములు తేఁటులై మొరయ, 'దోరపుఁ గొమ్మలు ఱేకులట్లుగా
ధరయను కొల్నిలో మొలచు తామరపూవనఁ గోట మీటగుఁ.'

(పాండు. 1-106.)

కావున ఆటకత్తెలు - ఆకోటకొమ్మలపైకెక్కి ఆడిరనుట హాస్యాస్పదము.

పరిజనులు బిరుదు చిహ్నములయిన గుండ్రని ధ్వజములు పట్టగా, మహీభర్త - అరిగె = అంతఃపురములోనికి పోయెను.

గీ. అటుల నంతఃపురంబున కరిగి విభుఁడు
కొలువుసింగార మెడలించి కొందఱ నుడి
గంపుఁగుంభస్తనుల జలకంబుఁ బట్టుఁ
డనుచు నానతి యీ నంత నతిరయమున. ౧౯౨

టీక.— ఉడిగంపు కుంభస్తనులఁ = దాసీజనమును, జలకంబు పట్టుఁడు = నీళ్లు తోడండి, అనుచు. - (నీళ్లు తోడవలసినవాండ్లు గాపున కుంభస్తనులుగా ఉండుట ఉచితమని కవిహృదయము.)

సీ. రమణి నిల్పె మనోహరమణిపీఠి నొకర్తు
తల యంటె నీలకుంతల యొకర్తు
అటకలి యిడె నెన్ను యటకలికి యొకర్తు
[1] జలజగంధి యొకర్తు జలక మార్చెఁ
తడి యొత్తె నొక్క-పుత్తడిబొమ్మ నృపతికిఁ
$ చెలు వొచలువ లిచ్చెఁ జెలువ యొకతె
సికఁ జుట్టె విరు లొక్క- సికతామయానితంబ
వెలఁదికస్తురి నొక్క-వెలఁది యలఁదె
గీ. ధూప మొసరించె నొక్క-విధూప మాస్య
తిలక మొసఁగూర్చె భామినీతిలక మొకతె
[2] మించుఁదొడవు దొడిగె నొకమించుఁబోఁణి
భోజనము వెట్టె నొక్క-యంభోజనయన. ౧౯౩

టీక:— నీలకుంతల = నల్లని కురులు కలది, అటకలియిడెఁ = సీకాయనీరు చల్లెను.—("అటకలి = అభ్యంగన తైలహారక ద్రవ్యము" — బ్రౌను) జలకమార్చెఁ = జలకమాడించెను. ('ఆడు' అను క్రియకు ప్రేరణరూపము - 'ఆరుచు' -) పుత్తడి బొమ్మ = బంగారు బొమ్మవంటి యింతి, చెలువు - ఔ చలువలు = అందమయిన

1 పాఠాం.— 'జలకమార్చె నొక్క- జలజగంధి'

$ పాఠాం.— 'చెలువైన చలువొక చెలువ యొసఁగె' (శ. ర. చూ. 'చలువ')

2 శా. పా.— 'మించుఁదొడవులు దొడిగెను - మించుఁబోఁణి'

వస్త్రములు.- సికతామయనితంబ = ఇసుక దిబ్బలవంటి పిరుదులుగల యువతి. - వలంది కస్తురిన్ = పరిశుద్ధమయిన్న కస్తురిని.- విధు + ఉపమ + ఆస్య = చంద్రుని వంటి ముఖముగల స్త్రీ. - భామినీ తిలకము = స్త్రీరత్నము. - మించుఁబోణి = మెఱుపుతీగవలె మనోజ్ఞురాలు. - అంభోజనయన = కమలములవంటి కన్నులుకలది.

క. ఈరీతి శిరసుమజ్జన
$మారోగిణ మయి మణిమయపుఁ బాదుకలో
య్యారముగ మెట్టి యుడిగపు
నీరజముఖి కేలువట్టి నృపుఁ డింపెసఁగన్. ౧౯౮

టీక.— శిరసుమజ్జనము = శిరఃస్నానము, ఆరోగిణమయి = భోజనముచేసి.— పాదుకలు, మెట్టి = తొడిగి; ఉడి...వట్టి = పరిచారికహస్తమును ఊతగాపట్టుకొని.

క. సొగలగు వెండితేకుల
లాగునఁ దెలనాకు మడిచి లలన యొసంగన్
బాగాలు వేసికొని తన
బాగా లున్నట్టిమేడపజ్జకు నేఁగెన్. ౧౯౯

టీక:— ఆకుమడిచి లలన ఒసంగన్ (తీసికొని), * బాగాలు = వక్కలు, వేసికొని, తన (బాగు + ఆలు =) బాగాలు = అందగత్తెయైన భార్య, ఉన్నట్టి, మేడపజ్జకున్ = మేడకు ఏఁగెన్.

$ శా. పా — 'ఆరోగణమయి' ('ఆరోగిణమయి' పూ. ము.; శ. ర. పాఠ మున్ను.) 'ఆరోగిణ మొనర్చె...ననభుక్తి గొనుట' (సాంబ. మాన. 22.) 'ఆహా య గ్గొడగి రింట నారోగిణము'. (ధర్మగుప్తాభ్యుదయము. బస. పీఠిక నుండి.)

శ. ర. లో 'ఆరోగణము' - అనురూపములేదు; కాని ఆంధ్రపదపారిజాత మున ఆరోగణము - 'ఆరోహణ' శబ్దభవమని సూచింపబడినది. కొన్ని ప్రయోగములు.—

'నరపతి యారోగణము నెమ్మిఁ జలుప.'

'ఆరోగణముచేసి యందఱుఁజూడ' (బస. పు. 165.)

* పూ. టీ.— 'బాగాలు = తాంబూలము.'

'బాగా' లనగా వక్కలు; వక్కపొడియే, గాని తాంబూలము కాదు. "పూగభాగమ్ములు పొలుచు బాగాలన" (ఆం. భా. 2—167.)

"బాగాలు - Areca nut ready cut into pieces for eating". (బ్రౌను)

క. 'క, ర్పూరంబుతోడి బాగా
లీరాదో? ఆకుమడిచి యీరాదో ? చెలీ.' (కళా. 4—69)

దాసియిచ్చిన ఆకుమడుపు నందుకొని వక్కలు నములుచూ, రాజు చిత్రాంగి మేడకు పోయెనని, తా. (పోకలు నములుచూ, ఆకులు చేతపట్టుకొని పోవుట అది యొక హొయలు. అది యట్లుండగా, చిత్రాంగి కడకు పోవు తమకమున తాంబూలము వేసికొనుపాటి తాలిమిగూడా లేక వక్కలు మాత్రమే వేసికొని ఆదరబాదరగా పోయెనని సారస్యము.)

గీ. ఏఁగుచోఁ దొంటిచందాన నించుకైన
మెలఁగుచెలికత్తియల యలబలము లేక
ప్రాణవల్లభపొలకువ గాన రాక
విన్ననై యున్న యాసౌధవీథిఁ జూచి. ౧౯౬

టీక.— చెలికత్తియల, అలబలము = సందడి, ప్రాణవల్లభ పొలకువ = ప్రియురాలిజాడ, విన్ననైఉన్న = చిన్నబోయియున్న, సౌధవీథిన్ = మేడను, చూచి.

క. వాలికమెఱుంగుఁజూపు ని
వాళిగ నొనరించి యెప్పుడు వడిఁ జేయును దా
నాలింగన; మేమో యిపు
డాలింగన మనుచు నృపతి వ్యాకులమతి యై. ౧౯౭

టీక.— తాన్ = మాచిత్రాంగి, ఎపుడున్ = నేనింటికి వచ్చినప్పుడెల్ల, వాలికమెఱుంగుచూపు = దీర్ఘమును - కాంతిమంతమును నైన తన చూపును, నివాళిగ నొనరించి = హారతిగాచేసి (=చుట్టిచుట్టి నన్ను చూచి - అనుట) వడిన్, ఆలింగనము, చేయున్ = చేయుచుండెడిది. ఇపుడు, (కారణము) ఏమో, ఆలిన్ - కనము = నాప్రియురాలు కనబడనేలేదు.

—: చిత్రాంగి సాంత్వనము :—

క. అరుదెంచి యలిగి యుండెడి
యరు దెంచి మదిన్ వితాకుఁ డై తహతహతోఁ
దరియంగ నరిగి శాతో
దరియంగం బపుడు గాంచి దయ దయివాఱన్. ౧౯౮

టీక.— అరుదెంచి = లోనికిపోయి, అలిగియుండెడి - అరుదు + ఎంచి = తన ప్రియురాలు కోపముచేత పూనియున్న క్రొత్తతీరునుచూచి, $ మదిఁ, వితాకుఁడై = విభ్రాంతుడై, (కలవరపోయి - అన్నమాట.) తహతహతోఁ = తత్తర పాటుతో, దరియంగఁ - అరిగి = సమీపమునకుపోయి, శాతోదరియంగంబు = (పలుచని కడుపు కలదైన) ఆచిత్రాంగి శరీరమును, కాంచి, దయ దయివాఱఁ = కనికరము అతిశయింపగా.

గీ. హంసతూలికాతల్ప మం తల్పమే ల
తాంగి, కడఁద్రోచి నేలఁ బడంగ నేల ?
వెలఁగఅవుసేయు * కౌశేయములు గలుగఁగ
నూనమైనట్టి మైల మై నూననేల ? ౧౯౯

$ పూ. టీ.— 'మదిఁ = మనసునందు, వితాకుఁడై = నిశ్చేష్టితుఁడై.

'నిశ్చేష్టితు' డగునది మనసునందు కాదు. వింత విషయమును అదాటున చూచినపుడు మనసుకు కలుగునది విభ్రాంతి; తన్మూలమున శరీరమునకు కలుగునది నిశ్చేష్టత. అందు క్రింది భాగవతపంక్తులే ప్రమాణము.—

"మ. మహోత్పలగంధిఁ, మృగరాజ మధ్యఁగని విభ్రాంతాత్ములై యుండఁ.
వ. మఱియు నయ్యింతి దరహాస లజ్జావలోకనంబులం జిత్తంబు లేమఱి, ధైర్యంబులు దిగనాడి, గాంభీర్యంబులు విడిచి, గౌరవంబులు మఱచి, చేష్టలుమాని." (10–1747)

* శా. పా.— 'వెలచేలములు' ('వెల = వెల్ల = తెల్లని, చేలములు = చీరలు' అని పూ. టీ.)

'వెల్ల' కు 'వెల' రూపాంతరము. వెల విశేషణమైనప్పుడు 'వెలి' అను రూపమును పొందును. ఉ. - వెలిగొడుగు; వెలిగడ్డి; వెలిమావు. (తెలి, చలి, పులి, అను విశేషణముల తత్త్వమును ఇట్టిదే.— తెలికొండ; చలి గాలి; పులిమజ్జిగ.) కావున 'వెలచేలము' అనుట తప్పు. అది యొప్పైనచో, వెలగొడుగు, వెలగడ్డి, వెలమావు, తెల కొండ, చలగాలి, పులమజ్జిగ, అను అనిష్టరూపములు పుట్టవలసి వచ్చును.

'వెల మిగులజేయు కౌశేయములు' అని పూ. ము. 'వెలగఅవుసేయు కౌశేయ' తంజ. పా.

టీ.— లతాంగీ, $ హంసతూలికాతల్పము = హంసయీకల దూదిపానుపు, అంత - అల్పమే = అంత నిరసింపదగినదా ? కడంద్రోచి = దానిని దూరముగా త్యజించి, నేలన్ - పడంగనేల = కఠినమైన నేలమీద పండుకొనుటకు కారణమేమి ? ('పడు = శయనించు' శ. ర.) వెలన్ కటవుచేయు = వెలలేని, కౌశేయములు కలుగఁగన్ = పట్టుచీరెలుండగా, ఊనమైనట్టి మైలన్ = చాలీచాలని మాసిన గుడ్డను, ('హీనన్యూనావూనగర్హ్యౌ' అమ.) మైన్ = దేహమున, ఊననేల =చుట్టుకొనుటకు కారణమేమి ?

హంసతూలికాతల్పలక్షణము.—(పారిజాత పరిమళోల్లాసమునుండి.)

"మరాళ జఠరోద్భూతైః మృదుభిః పింఛ గుచ్ఛకైః
శ్లక్ష్ణేన చర్మణానద్ధః శయ్యాహంసో మహీభుజామ్.

$ పూ. టీ.— '= జిల్లేడుదూదిశయ్య.'

'హంసతూలిక' యనగా హంసయీక గాని జిల్లేడుదూది కాదు. సూలదృష్టులు కొందరు జిల్లేడుదూది పరుపునేకాదు, బూరుగదూది పరుపునుగూడా హంసతూలికాతల్పమనుట కలదు. అందువల్లనే బ్రౌనుదొర యిట్లు వ్రాసినాడు.

"హంసతూలికా తల్పము - A swan's down bed or couch. Some say a bed stuffed with the wool of the జిల్లేడు shurb, or of the (శాల్మలి or బూరుగ) silk cotton tree. హంసరెక్కల పరుపు. బూరుగదూది పరుపనిన్ని అంటారు."

తత్త్వము నెరిగిన పండితు లెవరును 'జిల్లేడుదూది' అనలేదు. 'హంసరెక్కల దూది' అనియే అన్నారు. కొన్ని యుదాహరణములు:—

(1) 'హంసతూలం-తూలః, The soft feathers or down of a goose' (ఆప్టి).

(2) 'రత్నఖచిత హేమపర్యంకే హంసతూలగర్భశయన మానీయతరుణీం' (దశ. చరితమ్. పుష్పో—) 'హంసతూలో గర్భేయస్యతత్' (వ్యాఖ్య.)

(3) 'హంసతూల గర్భకోమల శయ్యోపధానశాలిని కుసుమలవచ్ఛురిత పర్యస్తే పర్యంకతలే.' (అపహారవర్మచరిత్ర) 'హంసతూలః పక్షిపక్ష్మాణి గర్భేయస్య ఏవంవిధా శయ్యా.' (వ్యాఖ్య.)

(4) 'హంసతూలికాతల్ప మనఁగా హంసల యొడలిపైనున్న చిన్నని యీఁకెలను దెచ్చి యీనెలుతీసి ప్రత్తికి బదులుగా నుపయోగించి కూర్చిన లేపు.' (రాయలనాటి రసికత.)

వసంతే హంసశయ్యా.— భోగార్హములైన తల్పము లేడు విధములు.

హంసపిఞ్ఛమయీ క్వాచి చ్ఛాల్మలీ తూలజాపరా
కార్పాస రచితా చాన్యా కేసరై రితరాకృతా
పల్లవైః కల్పితా కాచి త్కాచిత్కుసుమ నిర్మితా
పానీయపూరితా కాచి చ్ఛయ్యైవం సప్తధా స్మృతా."
—తత్త్వరత్నాకరము.

---

(5) సీ. 'సరిలేని మంచి గుజ్జరి నేతపట్టయుఁ
బఱపైన రాయంచ గఱుల పఱుపు.' (ఉ. రా. 6-160)

(6) గీ, 'చలువచప్పరకోళ్ళమంచంబులోన
నంచ రెక్కల సెజ్జపై.' — (రాధికా. 2 ఆ.)

(7) వ. 'కాంచనమంచంబున నంచదూది పఱుపుం బఱపించి.' (సంజీ. దశ.)

(8) 'అంచగఱులపాన్పు = హంసతూలికాతల్పము,' (సూ. ని.)

"జిల్లేడు చెట్టుకు 'అర్క' అని పేరు; 'అర్క' కు 'హంస' పర్యాయము; కాబట్టి, హంసతూలిక = అర్కతూలిక = జిల్లేడుదూది" అని యొక పిడివాదము. వాదసరణి బాగానే యున్నది. కాని 'అర్కతూలికాతల్ప' మను వ్యవహారముండిన గదా తత్పర్యాయముగా 'బ్రధ్న తూలికా - విరోచనతూలికా - తల్పము'లేర్పడుట ! మరియెందేని 'అర్కతూలికా తల్పము' కలదా !

హంసపర్యాయమయిన మరాళశబ్దముతో పాన్పును చెప్పువాడుక కలదు.—

చ. 'అమలనివాతసౌధములయందు మనోజ్ఞ మరాళతూల త
ల్పములశయించి.' (భా. ఆరణ్య. 5-329.)
'తారాశారద నీరదామరధునీభా రాజసౌధోపరి
స్ఫారాగారమరాళతూలశయనద్వారాగ్రదారాన్వితాః' (కాళీసహస్రము)

ఎట్లో ద్రావిడప్రాణాయామమార్గమున శ్రమపడి జిల్లేడు దూదిశయ్యను సాధించినను, అది అత్యుష్ణమనియు - వాతరోగులు చికిత్సార్థము వాడదగినదేగాని, సుకుమారులయిన భోగులు సుఖము కొరకు వాడదగినది కాదనియు వైద్యులు చెప్పుదురు. అందువల్లనే కాబోలు నది సప్తవిధశయ్యలలో పరిగణితము కాకపోవుట. మరి, యట్టి పనికిమాలిన పరుపును పూ. టీ. కర్తలు, మహారాజయిన రాజనరేంద్రుని ప్రియురాలును పరమ సుకుమారియునగు చిత్రాంగి పడకమీద ప్రవేశపెట్టుట మంచిపనియగునా?

ఉ. కప్పురపున్ విడెంబు కుతుకంబునఁ జేయ వదేల? వాసనల్
చిప్పిలు కుంకుమంబు మయి లేప మొనర్ప వదేమి? చీఁకటుల్
గప్పెడుకీలుకొప్పొఱపుగా సవరింప వదేటి? కిప్పు డో
యొప్పులకుప్ప నీ వలిగియుండెడికారణ మేమి? తెల్పవే. ౨౦౦

టీక.— వాసనల్ చిప్పిలు=సువాసనలనుగుప్పు,— లేపమొనర్పవు=పూసికొనవు.

సీ. ఇం పైననీపాట కైన గా దటంచునో
యెలనాగ వీణ వాయింప వేల?
నీరీతి మాటాడ నేర దటంచునో
కలకంఠి చిలుకతోఁ బలుక వేల?
తళుకొత్తు నీదుచెక్కులఁ బోల వంచునో
శుకవాణి యద్దముల్ చూడ వేల?
యొరయునీపాలిండ్ల కుద్ది రా వంచునో
యలివేణి పూబంతు లంట వేల?
గీ. కడు నొయారంబు లైన నీనడలకరణి
నడువఁగ నెఱుంగ వంచునో నంటుతోడ
నంచబోదల నడిపించి పెంచ వేల
మోద ముప్పొంగ చిత్రాంగి మోహనాంగి? ౨౦౧

టీక.— ఎన, ఉద్ది = సాటి; నంటుతోడన్ = స్నేహముతో.

*ఆ. వె. పోతుటేఁగు కైనఁ బోలయంగ రాదు నా
యానఁ జేసి మందయాన [1] నిన్ను;
నెవ్వ రెగ్గు సేసి రెఱిఁగింపవే మది
[2] నలుక వలదు నీకు నలుక వలదు. ౨౦౨

---

*శాస్త్రిగారీ ఆటవెలదిని 'తేటగీతి' అన్నారు; ప్రమాదము. ఈప్రమాదము వారి కనివార్యము. (చూ. ౮౭ పద్యముక్రింద) ఇంకొక్కమాట.— పూ. ము. లో 'ఆ. వె.' అనియేయున్నది. అది తప్పనుకొని వారు తే. గీ. గా దిద్దినారు.

1 పూ. ము. పా.— 'నీవు'

2 శా. పా.— 'అళుక' ('అళుకు అ = భయమే' అని పూ. టీ.)
'భయమే (గాని వేరొకటి) వలదు' అనుటలో భావమేమో? సారస్యమేమో?
'అలుకవలదు' అనియే పూ. ము. పా.

టీక.— నిన్ను - పోటుటీఁగ కైనను - పాలయంగరాదు = నీమీద మగయీఁగ యైనను వాలుటకు వీలులేదు. నా ఆనఁజేసి = నా శాసనమంత తీవ్రమయినది (అని భా.)— మదిక్, అలుకక్ - వలదు = భయపడనక్కరలేదు. అలుకవలదు = కోపమును పనిలేదు.

సీ. తరుణి మహాప్రసాదం బని నీమాట
  మంతురుల్ శిరసా వహింతు రెపుడు,
రమణి నాబాంధవరాజహంసాళి నీ
  యడుగుల కేవేళ మడుఁగు లొత్తు,
నండజవరయాన యవని నీపేరు సె
  ప్పినఁ బాలుపా పైనఁ బెగడి నిలుచుఁ,
గమలపాణి యొకింత గదిసి ని న్నొకనాఁడు
  నటునిక్కి చూడ బ్రహ్మాయును వెఱచు,
గీ. నింత చన విచ్చి యరమర యింత లేక
నిన్ను సత్యాదరమున మన్నించ లేదె?
మగువ, నే నన కున్న నీమన సెఱుఁగదె?
నీకు నేమిటఁ గొదవ య య్యె నేఁడు సెపుమ. ౨౦౩

టీక.— మంతురుల్ = మంత్రులు, నీమాట = నీయాజ్ఞను, మహాప్రసాదం బని = అదియొక గొప్ప అనుగ్రహమని, శిరసావహింతురు = మిక్కిలి వినయముతో నెరవేర్తురు. (భగవత్ ప్రసాదమైన పూలు మొదలగువానిని వలె శిరస్సున ధరింతురని చమత్కారము)

బాంధవరాజహంసాళి = బాంధవులయిన రాజశ్రేష్ఠులసమూహము, నీఅడుగులకు - మడుఁగులొత్తుక్ = నీకు పాదసేవలు చేయును. (రాజహంసలు నీగమన సౌభాగ్యము నలవరించుకొనుటకు నీ అడుగుల నాశ్రయించునని చమత్కారము.)

[అడుగులకు మడుగులొత్తుట యనగా, పూజ్యులయినవారు నడచునపుడు వారి పాదములక్రింద బట్టలుపరుచుట. చూ. కళా. 7-70]

అండజవరయాన = హంసగమనా, నీపేరు చెప్పినక్, పాలుపాపైనక్ = పరుగెత్తుపాపైనను - బెగడినిలుచుక్ = ఎంతటివాడైనను విధేయుడైపోవును అని భా.

(అండజవరుడు - అనగా గరుత్మంతుడు కావున - ఆపేరు చెప్పినంతనే పారెడిపాము నిలబడునని చమత్కారము.)

కమలపాణి = కమలములవంటి హస్తములు కలదానా, నిన్ను - బ్రహ్మయును నిక్కిచూడ వెఱచును.— ఇక సామాన్యులైన పరపురుషులమాట చెప్పవలెనా? (నా శాసనమంత తీవ్రమని రాజు చెప్పికొనుట).— కమలపాణి = లక్ష్మి; కావుననే బ్రహ్మ భయపడును.— అని చమత్కారము. (లక్ష్మిని సమీపించుటకు బ్రహ్మ కధికారములేదు. చూ. కళాపూర్ణోదయమున తుంబుర సంగీతసభాఘట్టము.—)

లక్ష్మి, కమలపాణియనుటకు.—

'నిత్యంసా పద్మహస్తా మమవసతుగృహే సర్వమాంగల్యయుక్తా'–(శ్రీసూక్తము.)

క. వలపు మదిఁ దెలియ [1] నూరకె
యలిగితొ? నినుఁ దక్క వేఱ యతివలఁ బొందుల్
కల నైన నెఱుఁగ దీనికి
తలిరుఁ విల్తుండె సాక్షి తామరసాక్షీ. ౨౦౪

టీక.— వలపు మదిఁ దెలియఁ = నీయెడ నాకుగల వలపును పరీక్షించుటకు, ఊరకె = తప్పులేకయే, అలిగితో? తలిరుఁ విల్తుండె = మన్మథుడే, సాక్షి.

సీ. తరుణి నీయూరుసరి యొరులేదని
దగ్గఱి పాముఁ బట్టంగవచ్చు,
వనిత నీముఖకాంతి కెన యెందు లేదని
గెంటక ద్విజరాజు నంటవచ్చు,
వింతి నీకనులతో నీ డెందు లేదని
యెదురుగా హరికిఁ జేయెత్తవచ్చు,

---

[1] శా. పా.— 'కూరకె' (ఇవి పూ. ము పా.)

'తెలియ నూరకె' తంజ. ప్రతుల పాఠము. ఈ పాఠమే మూలమునకు సమీపము. మూల మిట్లున్నది.

"అలుగఁ గారణమేమి యల పూవుఁబోఁణు
లలుగుదు రొకవేళ నాత్మ నాయకుల
వలపాత్తిచూడ భావంబునఁ దలఁచి
కలకంఠి నినుదక్కఁ గలనైన నొండు
వెలఁది పొందెఱుఁగఁ బూవిలుతుఁడు సాక్షి," (నవ. పు. 55)

నువిద నీకనుదోయిసవ తెందు లే దని
ధాత్రిఁ దమ్ముల వైచి దాఁటవచ్చు,
గీ. నతివ నీకనుబొమల కప్రతి యటంచు
నెట్టి ధర్మంబుపై నాన యిడఁగ వచ్చు,
నిచ్చకము గాదు సుమ్ము నేఁ డిది నిజమ్ము
భద్రగజయాన వలరాజుపాద మాన. ౨౦౭

టీ.— పాముఁబట్టంగవచ్చుఁ = పామును పట్టుకొని ప్రమాణము చేయవచ్చును. (నూగారు సర్పమును పోలియున్నదని, భా.) నూగారును సర్పముతో పోల్చుట కలదు.

క. 'చేమంతి చెట్టుక్రిందను
భామామణి నిదురవోవఁ బయ్యెద జాఱెన్
కోమావళి పామోయని
కామిని కుచమధ్యమందు గరుడుండాడెన్'. (చాటు. రత్నా. పు. 78.)

గెంటక = తప్పక, ద్విజరాజున్ = బ్రాహ్మణశ్రేష్ఠుని = ఉత్తమ బ్రాహ్మణుని, అంటవచ్చున్ = తాకి ప్రమాణము చేయవచ్చును. (ముఖము - ద్విజరాజుతో = చంద్రునితో, సమానమని, భా.) హరికిన్ - ఎదురుగా - చేయెత్తవచ్చును = విష్ణువు నెదుట నిలిచి చేయెత్తి ప్రమాణము చేయవచ్చును. (కౌను = నడుము, హరితోన్ = సింహము (నడుము) తో సమానమని భా.) ధాత్రిన్ = భూమిమీద, తమ్ములను వైచి = తోబుట్టువులను పడవేసి, దాటవచ్చును = దాటి ప్రమాణము చేయవచ్చును.— పసిబిడ్డనుదాటి ప్రమాణము చేయుటకలదు. (కనుదోయి, తమ్ములవంటివి = పద్మముల వంటివని భా.) అప్రతి = సాటిలేనిదని, ఎట్టిధర్మంబుపైన్ = ఎటువంటి ధర్మకార్యము మీదనైనను, ఆనయిడఁగవచ్చున్ = ఒట్టుపెట్టవచ్చును. (కనుబొమలు, ధర్మము = ధనుస్సువంటివని భా.) ఇచ్చకముకాదు = ఇవి ముఖప్రీతి మాటలుకావు; నిజమ్ము. వలరాజుపాదమాన = మన్మథుని పాదములతోడు.

గీ. ఉప్పునైనట్టిచక్కెరలప్పు లీడె?
చేదువగ గల యమృతంపుఁజెలమ యెనయె?
పుల్ల నుండెడితేనెకరుల్లు సరియె?
వనిత కడుఁ దియ్య నానీమవా తెఱకును. ౨౦౮

టీక.— కడుఁ దియ్యనౌ నీదువాతెఱకును = మిక్కిలి మధురమయిన నీయధరమునకు, [1] ఉప్పనైనట్టి = (ఉప్పన + ఐనట్టి) ఉప్పటచేత ఏర్పడినట్టి, చక్కెరలప్పలు = పంచదారబిళ్ళలు (= మిఠాయిదినుసు) ఈడే = సమానమా? (కావనుట.) పంచదారబిళ్ళలు, ఉప్పిచేయుటచేత ఏర్పడునవి గావున కృత్రిమము లనియు, ఇతర పదార్థముతో చేరియుండునవి కావున పూర్ణమధురములు కావనియు, అందువలన - సహజమును పూర్ణమధురమును అయిన అధరమునకు ఈడు కావనియు భావము. ('ఉప్పన + ఐనట్టి' అను విభాగముచేత, అవి ఉప్పనివి = ఉప్పగానుండునవి అనియు అందువలన కడుఁ దియ్యనౌ వాతెఱకు సమము కావనియు చమత్కారము.)

['ఉప్పట' యనగా - ఆవిరిపోకుండా ఉడికించుట. (శ. ర.) వ.— "కీచక తండులంబులం బిండిగొట్టి కొట్రుఁబోసి 'యుప్పి' గొప్పలుగాఁజేసి యావించిన కుడుముల బానలు." కాళ - మహా - 3 - 36.]

చేఁదువగగల = చేదుటయను శ్రమతో గూడిన, అమృతంపు చెలమ = అమృతపు ఊటబావి, వాతెఱకున్, ఎనయె = సమానమా? (కాదు) చెలమలోని అమృతము చేదుకొనినగాని రాదు. అధరములోని అమృతమును కొనుటకట్టి శ్రమమక్కర లేదు. కావున అమృతపు చెలమ అధరమునకు సరికాదని భావము. (అమృతము, [2] చేఁదువగ = చేదురుచి కలదనియు, అందువలన - తియ్యనౌ వాతెఱకు సాటికాదనియు చమత్కారము).

పుల్లనుండెడి = (పుల్లన + ఉండెడి) పుడకయుంచుండెడి, తేనె [3] కరుళ్ళు = తేనెగడ్డలు (పెరతేనె; పుట్టతేనె; పుడకతేనె, అని తేనె మూడువిధములు. అందు

---

1 పూ. టీ.— 'ఉప్పనైనట్టి = గొప్ప.'

'ఉప్పన' అను పదమునకు 'గొప్ప' అను అర్థము భాషలోలేదు. 'చక్కెర లప్పలు' వాతెఱకు ఈడు కాకపోవుటకు కారణము గొప్పదనమనుట అసంగతము.

2 పూ. టీ.— 'అమృతపుఁ జెలమచేఁదు, అని భావము.'

'చెలమ' యనగా చిన్న నీటిగుంట. చేఁదు - తీపు. అను రుచి భేదము గుంట లోని నీటికేగాని - గుంట కుండదు. కావున 'చెలమ చేఁదు' అనుట తప్పు.

3 'కరుళ్ళు = తెట్టెలు.'

'కరుడు' అనగా 'గడ్డ' గాని 'తెట్టె' కాదు. 'తేనెకరుళ్లు' అనగా తేనెలో ఘనీభవించిన భాగములు. తేనెతెట్టెలో కొంతభాగము గడ్డలుగట్టి యుండుటయు - అట్టి గడ్డలు పుడకకంటుకొని యుండుటయు నెల్లరెరిగిన విషయమే. అధరమున కుపమా

పుడక తేనె శ్లేష్మ మందురు.) వాతెఱకున్, సరియౌ = (సరికావనుట) తేనెకరుళ్ళు, నీచమును నీరసమును నైన పుల్లకంటుకొని యుండునవి. అధరమో మనోహరమును రసభరితమును నైన నెమ్మేన నమరియున్నది. కావున తేనెకరుళ్లు - అధరమునకు సమముకావని భావము. (4 తేనెకరుళ్లు పుల్లన+ఉండెడివి = పులుపుగలిగియుండు నవియనియు, అందువలన తియ్యనౌ వాతెఱకు సరిరావనియును చమత్కారము).

'లప్ప' యను పదమునకు - బిళ్ళ; గడ్డ; ముద్ద; అని యర్థములు.— "లప్ప, A lump (as of sugar or of civet) ముద్ద; గడ్డ" (చూ. బ్రౌణ్య.) శ. ర. కర్త "లప్ప = రాశి" అని చెప్పి, అందుకు 'మంచులప్పలమించు మండెంగ మడుపులు' (శృం. నై. 6—124) అను ఉదాహరణ మిచ్చినాడు. దానిని బట్టి సర్వంకషా వ్యాఖ్యాతలు 'మంచులప్పలన్ = మంచురాసులను' అని టీక వ్రాసినారు; సరికాదు. లప్ప - చిన్న గడ్డయగునేగాని రాశి కాదు. రాశి యనగా పెద్దకుప్ప. ఒకరాశిలో పెక్కు లప్ప లుండవచ్చును. 'లప్ప'ను 'రాశి'ని పర్యాయముగా వాడుట పొరపాటు. జలరాశి, ధనరాశి, ధాన్యరాశి, అనుటకు నీటి లప్ప; డబ్బు లప్ప; ధాన్యపులప్ప, యనగూడదు. ఏతావతా మండెంగలకు పోలికగా చెప్పబడిన మంచులప్పలు - 'మంచుగడ్డలు' గాని మంచురాసులు కావు.

ఉ॥ 'లప్పలతోడఁ గ్రొంబెరుగు లక్ష్మణవజ్ఝలయింట రూకకున్. (క్రీడాభి.)

'లప్పలతోడ పెరుగు' అంటే గడ్డలతో కూడిన పెరుగు— (నీళ్ళ పెరుగు కాదు) అనియర్థము. గడ్డపెరుగు శ్రేష్ఠము. "చేతి జిడ్డువాయని మంచిగడ్డ పెరుగు." (వేమవరపు శతావధానము.) కాబట్టి * 'లప్ప = రాశి' అనుట సరికాదు.

నము తేనె 'కరుడు' గాని 'మొత్తము తెట్టె' కాదు. తెట్టె యనగా, తేనె - మగినము - పురుగులు - ఇతర మలినపదార్థములున్ను కూడిన మొత్తము. ఒక్కపుల్లన ఎన్నో తెట్టెలుండవు. ఒక్క తెట్టెలో పెక్కు (తేనె) కరుళ్ళుండవచ్చును. కావున 'కరుళ్ళు = తెట్టెలు' అనుట తప్పు.

4 పూ. టీ.—'తేనెతెట్టెలు పులుపుగా నుండునని భావము.'

పులుపు - తీపు, అనురుచిభేదము 'తెట్టె'లోని తేనెకుగాని - తెట్టకు కాదు. తెట్టెను రుచిచూచు మానవుడును ఉండడు.

* ఈ 'లప్ప'నుగురించి ఆంధ్రవిశారద శ్రీతాపీ ధర్మారావునాయుడుగారును, కవిచూడామణి శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారున్ను విపులముగా విమర్శించి యున్నారు. (చూ. భారతి. విభవచైత్ర వైశాఖములు.)

క. [1] అతిసమ్మోహ మొనర్చుట
నతిమధురిమ సారెc జిలుకc నలరించుట నో
లతకూన నీదుమోవికిc
బ్రతి బింబమె కాక లేదు ప్రతిబింబ మిలన్. ౨౦౭

ఈ పద్యమున అధరమునకును దొండపండునకును సాధర్మ్యము చెప్పబడుచున్నది.

టీక.— అతిసమ్మోహ మొనర్చుటన్ = అత్యంతమయిన కామము కలిగించుట యందు, (అధికమయిన మూఢత = బుద్ధిమాంద్యమును కలిగించుటయందు, అని అర్థాం.) అతి...రించుటన్.— [2] అతిమధురిమ = అత్యంతమాధుర్యము, సారెన్ = మాటి మాటికిని, చిలుకన్ = చిందగా, అలరించుటన్ = సంతోషపెట్టుటయందును. (అతిమధురిమన్ = అత్యంతమాధుర్యముచేత, సారెన్, చిలుకన్ - అలంకరించుటన్ - చిలుకను సంతోషపెట్టుటయందు, అని - అర్థాం) లతకూన = జవరాలా, నీదు, మోవికిన్ = అధరమునకు, ప్రతి = సాటి, బింబమె కాక = దొండపండుతప్ప; ప్రతిబింబము = దానిని బోలిన మరియొక వస్తువు, ఇలన్ = భూలోకములో, లేదు.

దొండపండు బుద్ధిమాంద్యమును కలిగించునని శాస్త్రము.—

"సద్యో బుద్ధిహరం బింబం, సద్యో బుద్ధికరీ వచా."

మ. " ఏలబ్బెడిన్, దలక్రిందైన ననూన వాగ్గ్రహణ మేధాశక్తి బింబాశికిన్."

(వసు. 3-143.)

సీ. అతివ నీమోవి ముద్దాడcగల్గినc జాలు
దివ్యామృతంబు సిద్ధించినటుల,
తొయ్యలి నీపైటc దియ్యcగల్గినc జాలు
దుర్గాధిపత్యంబు దొరకినటుల,

---

1 శా. పా.— 'మతి' ('మతిన్ = మనసునకు' అని పూ. టీ.)

మతిన్ = మనసునకు, అను టీక సరికాదు. 'అతిసమ్మోహ మొనర్చుట' అని తంజ. పా.

2 పూ. టీ.— 'అతిమధురిమన్ = మిక్కిలితీపుచేతను, చిలుకన్ = చిలుకుట చేతను' (అని - మోవిపరమున.)

ఈటీక నాకు బోధపడలేదు. 'చిలుకన్' అను తుమున్నర్థక క్రియకు 'చిలుకుట చేత' అను నర్థమెట్లు వచ్చునో?

ముదిత నీమొలనూలు ముట్టఁ గల్గినఁ జాలు
భూలోక మంతయు నేలినటుల,
యలివేణి నీ నీవి యంటఁ గల్గినఁ జాలు
నలమూలధనము నా కబ్బినటుల,
గీ. ఇంతమాత్రము సేయవే యిందువదన
తాళఁ జాల మనోజాగ్నిఁ దలిరుఁబోణి
మనవి చేకొను మిఁక నైన మందయాన
యేల దయఁ జూడవే నన్ను లోలనయన? ౨౦౮

టీక.— దివ్యా...నటుల (లు + అ) = దివ్యమయిన అమృతము లభించినట్లే.- అంతటి సంతోషమని భావము. (మోవి అమృతతుల్యమని ధ్వని.) దుర్గా...నటుల = గొప్ప దుర్గములు వశమైనట్లే.— అంతటి యానందమని భా. (కుచములు దుర్గముల వలె ఉన్నతములని ధ్వని.) భూలో...నటుల = భూలోకమంతా యేలినట్లే.— అంతటి యామోదమని భా. (కటి భూమండలమువలె విశాలమని ధ్వని.) మూల...నటుల = ప్రధానధనరాశి లభించినట్లే.— అంతటి సంబరమని భా. (నీవి = పోకముడి, నీవి = మూలధనమువంటిదని - ధ్వని.)

క. కుటిలాలక నీ గుబ్బలు
బటువులయి మొగాని కెగయు, బంగరునిగ్గుల్
పొటమరిలుఁ, బుట్టచెండ్లౌ;
నటుగా దే నింత పట్టి యాడుదునఁటవే? ౨౦౯

టీక.— † కుటిలాలక=ఉంగరములు తిరిగిన ముంగురులదానా, నీగుబ్బలు, బటువులయి = వట్రువలై, మొగాని కెగయుఁన్ = ఉన్నతిచేత ముఖమును తాకునట్లున్నవి. (వానియందు) బంగరునిగ్గుల్ = బంగారుకాంతులు, పొటమరిలుఁన్ = వెలయుచున్నవి. (కావున - అవి) పుట్టచెండ్లు - ఔను = నిజముగా పుట్టచెండ్లే. (వట్రువలై యుండుటయు, (నేలపై గొట్టినంత నే) మొగాని కెగయుటయు, బంగారు కాంతులు కలిగియుండుటయు - పుట్టచెండ్ల లక్షణములు.) అటుకాదేని=అవిపుట్టచెండ్లవలె మనోహరములు కాకపోతే, ఇంతపట్టియాడుదునటవే=వానికొరకింతగా అక్కరపడి పెనగులాడుదునా? (అవి చెండ్లుకావున నే పట్టి ఆడుచున్నానని చమత్కారము.)

† పూ. టీ. లఘువుగానైనను లేదు. టీక వ్రాయదగిన పద్యము కాదని కాబోలును - ఉపేక్షించినారు.

'పట్టియాడు' జాతీయము.— " వ. అని హరిశ్చంద్ర నృపుండును నాచండా లుండునుం బట్టియాడ నట్టియెడం గదిసి నక్షత్రకుండు". (హరిశ్చ. 4-224.)

బంతిమొగాని కెగయుటను ఒకకవి యిట్లు చమత్కరించినాడు.—

" విదితం ననుకందుకతే హృదయం, ప్రమదాధర సంగమలుబ్ధ ఇవ
వనితా కరతామరసాభి హతః, పతితః పతితః పునరుత్పతసి "

గీ. మదవతీమణి రాలతో మాట లాడుఁ
గదవె నీవట్టువమెఱుంగు గబ్బి కులుకు
టిఱుకు సిబ్బెపు గుబ్బ పాలిండ్లు దెలియ
నీవు మాటాడ కుండెడి దేమి చెపుమ. ౨౧౦

టీక.— మదవతీమణి = యువతీరత్నమా, ('మదవతి' యనుటచేత చిత్రాంగి మంచి యౌవనపుపొగరులోనున్నదని సూచన.) నీ పాలిండ్లు, రాలతో (సైనను) మాట లాడును. నీవు నాతో మాటాడకుండుటకు కారణమేమి ? అని ప్రశ్న. $ 'రాలతో మాటలాడును'- అనగా రాళ్లతో సమానములని భా. అదియొక జాతీయము. ('మాట లాడు' ఉపమావాచకము') ఒక్కయుదాహరణము.—

సీ. "కరటి ఘటాకోటి కటనిర్గళన్మదా
సారంబు దొలుకారుఁ జేరఁ బిలువ,

$ పూ. టీ.— '= కుచములు రాలను నిందించును - అనఁగా రాలవలె కఠినము లని భా.'

'ఆక్రోశత్యవజానాతి కదర్థయతినిందతి.... కస్య చానుకరో తీతి శబ్దాః సాదృశ్యవాచకాః' అను దండివాక్యమున 'నిందతి' అని యున్నందున 'నిందించును' అని యన్నదేగాని ఉపమావాచకము కాదనుకొని పూ. టీ. కర్తలు 'మాటలాడు' క్రియకు 'నిందించు' అని యర్థము చెప్పినారు; పొరపాటు. (పూ. టీ. వ్రాతప్రతిలో 'రాళ్ళతో మాట్లాడునుగదా - అనగా రాళ్ళవలెనే కఠినమైనవనుట' అని సరిగానే యున్నది.) ఇంకొకవిశేషము. 'మాటలాడు' అను క్రియకు 'నిందించు' అనునదే యర్థమైనయెడల కర్మమైనపాలిండ్లు ద్వితీయలోఁగదా ఉండవలసినది? (చూ. బా. కా. 2.) 'వాడు నాతో నిందించుచున్నాడు' అనే తెనుగువా రన్నారా ? తెనుగువాడు కాకపోయినను బ్రౌను - ఎట్లు వ్రాసినాడో చూడండి.— "మాటలాడుట - To speak or to reproach. నన్నెందుకు వూరికెమాటలాడుతావు, 'why reproach me." కావున. పూ. టీ. సరియైనదికాదు.

కథనము నిర్భిన్న పృథివీపరాగంబు
నీహారసమయంబు నేర్పఁ జెగడ,
సుభట భుజోద్భట ఘుటికా ప్రభాభంగి
మందు వేసవితోడ మాటలాడ." (ఉ. హరి. 4-223.)

శా. ఏమే పల్కవు మోహనాంగి? యిటు లేలే యల్క చిత్రాంగి? ని
న్నే మంటిం గలకంఠి? నావలనఁ ద ప్పేమే యొయారీ? యయో!
నామీఁదం దయ లేదటే చెలి? నను న్మన్నింపవే కోమలీ,
నీమాటల్ జవదాఁట కుందుఁ గదవే నీరేజ పత్త్రేక్షణా. ౨౦౧

క. ఇంతీ, మదనుని పట్టపు
దంతీ, యొసపరి మిటారి తండములో మే
ల్బంతీ, యేమే రతిపూ
బంతీ, దయఁ జూచి నన్ను బ్రతికింపఁగదే! ౨౦౨

టీక.— ఒసపరి మిటారితండములోన్ = అందకత్తెలైన ఒయ్యారులలో, మేల్బంతీ = మేటియైన దానా. ('మేల్బంతి నికరము మేటిమేలు'—ఆం. భా. 3-15.)

వ. అని బహుప్రకారంబులఁ బ్రార్థించి. ౨౦౩

క. ఏ మనిన వినని యగ్గజ
గామినియలు కార్పఁ దరము గామిని నృపతి
గ్రామణి సాఁగిలి మ్రొక్కెను
గాముకులకు నెగ్గు సిగ్గు [1] గలదే యెందున్. ౨౦౪

టీక.— గజగామిని = (ఏనుగు నడకవంటి నడకగల) చిత్రాంగియొక్క, అలుక; ఆర్పన్ = తీర్చుటకు, తరముగామిని = శక్యముకాకపోవుటచేత.

చిత్రాంగి గజగామిని కావుననే రాజెన్ని విధముల బతిమాలినను వినక గజనిమీలితములు కావించినదని సారస్యము.

గజనిమీలితము = నిరాదరణము.— 'ఉద్దామదర్ప శ్వయథుస్థగిత శ్రవణ వివరాశ్చోపదిశ్యమానమపి తే నశృణ్వంతి; శృణ్వంతోఽపిచ గజనిమీలితే నావధీరయంతః ఖేదయంతి హితోపదేశాయినో గురూన్. (కాదంబరి.)

1 శా. పా.— 'కలఫే' (కలదే - పూ. ము. తంజ. పా.)

—• చిత్రాంగి సారంగధరునిపై నేరముమోపుట •—

క. ఆ నతిఁ గైకొని, యాతని
యానతి మీఱనిది వోలె నత్తఱిఁ జిత్తం
బూనినకపటము నెఱపం
బూనినదై యాగయాళి బూమెలు మెఱయన్. ౨౧౫

టీక.— ఆ, నతిన్ = నమస్కారమును, ఆతని, ఆనతిన్=ఆజ్ఞను. చిత్తంబు - ఊనినకపటము = తాను మనసున ననుకొనియున్న దుస్సంకల్పమును, బూమెలు = అబద్ధపుకల్పనలు = మాయలు.

క. ఒడలు వసివాళ్లు వాడన్
వెడయూర్పు నిగిడ్చి మెల్లనె కరాంబుజ మ
య్యెడ నూఁది లేచి బడిబడి
బుడిబుడియేడుపు లెసంగ భూవరుతోడన్. ౨౧౬

టీక.— ఒడలు = శరీరము, వసివాళ్ళు వాడన్ = మిక్కిలిగా వాడివత్తలు కాగా, వెడయూర్పునిగిడ్చి = పెద్ద నిట్టూర్పువిడిచి, కరాంబుజమున్ ఊఁదిలేచి = (కమలమువంటి) చేయూనుకొని లేచి, బడిబడిన్ = మాటిమాటికిని, బుడిబుడి యేడుపులు = వచ్చీరాని వగలమారి యేడుపులు, ఎసఁగన్ = అతిశయింపగా.

గీ. † నిబ్బరిక మేది యును మేదినీవరేణ్య
నీ వరణ్యమునకు వేఁట పోవఁ బ్రొద్దు

---

† శా. పా.— 'నిబ్బరిక మేది 'విను' ('నిబ్బరికము ఏది = స్థిరతను కోలు పోయి.' అని పూ. టీ.

'నామాటను, తొందరపడక నిబ్బరముగా విను' మనుట లోకమున కలదు గాని 'నిబ్బరమును - కోలుపోయి విను' మనుట (వివేకిలోకమున) లేదు. కావున పూ. టీ. యుచితమైనదికాదు. పూ. ము. నను, తంజ. ప్రతులలోను గూడా 'నిబ్బరిక మేది యును' అను పాఠము కనబడుచున్నది. అంతేకాక శ. ర. కర్త నిబ్బరికమునకు 'కరుణ' యని యర్థముచెప్పి అందు కీపద్యముననే యుదాహరించి యున్నాడు. అందును 'నిబ్బరిక మేదియును' అను పాఠమే యున్నది. గావున శా. పా. సరియైనది కాదు. (కొన్ని వ్రాత ప్రతులలో 'నిబ్బరిక మేది యను' అను పాఠాంతరమున్నది. 'చిత్రాంగి నిబ్బరిక మేది = ధైర్యమును కోలుపోయి, అనున్ = ఇట్లనెను' అని ఆపాఠమున నర్థము.)

గడప లే కెందుఁ, జేతఁ జిలుకఁ గొని దాని
‡ చేతఁ గొంత యుబుసుపోయి చెలఁగు నంత. ౨౧౮

టీ. క.— మేదినీవరేణ్య = రాజా, నీవు, నిబ్బరిక మేదియును = కరుణమాలి, (= నన్ను ఒంటరిగా నింటవదలి - అని భా) అరణ్యమునకు, పోవఁగ = పోగా, ఎందుఁగ = ఏవిధము చేతను - ప్రొద్దుకడపలేక, చిల్కఁగ - చేతఁగొని, కొంత ఉబుసుపోయి = ఆచిలుకతో క్రీడించుటలో కొంత ప్రొద్దుపోగా - చెలఁగునంతఁగ= అట్లున్న సమయమున.

క. సూరెల ముదికౌముది [1]సిం
గారము గార, మయిఁ బాముకన్వలె మెఱుఁగుల్

---

‡ శా. పా.— 'చేత నేనటు లుబుసుగాఁ జెలఁగు నంత' ('ఉబుసుగాఁగ = ప్రొద్దు పోవునట్లు' అని పూ. టీ.)

ఉబుసు - అనగా ప్రొద్దుపోక పోవుటగాని ప్రొద్దు పోవుటకాదు. 'ఉబుసు= పనిలేనికాలము (ఈయర్థమున పోవు - పుచ్చు - అనువానితోఁ గలసియేయుండును." (సూ. ని.) "ఉబుసుగా - idly" (బ్రౌను.)

కాబట్టి 'ఉబుసుగాఁ జెలఁగుట' యనగా ప్రొద్దుపుచ్చుకొనుండా సోమరిగా నుండుట యని తేలినది. అందువలన పూర్వటీకయే కాక ఆపాఠముగూడా సరియైనది కాదని యేర్పడినది.

'దానిచేతఁ గొంత యుబుసుపోయి' అని వ్రాత ప్రతులపాఠము.— 'గొంత యుబుసుపోక' అని శ. ర. పూ. ము. పాఠము. వ్రాత ప్రతులపాఠమే గ్రాహ్యమని నాకు తోచినది.

1 శా. పా.— 'సింగారము గారమయి, పాముకన్వలె'

'సింగారము, గారము + అయి' అని వారు భావించిన విభాగము, మరి వారూహించిన యర్థమేమో? దేవునికే యెరుక. (పూ. టీ. లేదు.) 'మయిఁబాము' అని నేను కావించిన సవరణ. ఆపావురపు దేహము మిసమిసలాడు మెఱుఁగులు కలదియని మూలగ్రంథమున నున్నది. చూడండి.—

" మీనుమీసములీల మిసమిసమించు
మేని క్రొమ్మించుల మెఱుఁగు వెన్నెలల
కెదజల్లు నొకమంచి వెల్లపావురము
ముదము దీపింప నా ముందట వ్రాలె". (పుట. 57.)

వాఁలు చెలువారు నొక తెలి
పారువ మిటు వ్రాలె[2] వెరఁగుపడి వడిఁ జూడఁగ. ౨౧౮

టీక.— సూరెలఁగ = పార్శ్వములయందు, ముదికొముది సింగారముకార (= అప్పుడు = ముదురు వెన్నెలవంటి తెల్లనికాంతులు వెల్లివిరియుచుండగా (ఆపారువము తెల్లనిది - అని భా.) మయిఁగ = శరీరమునందు, పాముకఁగ వలెఁగ మెఱుఁగుల్ వాఁలు = పాముకన్నువలె మినమినలాడెడు - చెలువు = సోయగము, ఆరు = ఒప్పు నట్టి (=కలిగిన), ఒక, తెలిపారువము; (నేను) వెరఁగుపడి = ఆశ్చర్యపడి, వడిఁగ - చూడఁగ, ఇట వ్రాలెను.

* ఉ. రింగులవల్లెవాటు సవరించి, మొయిఁగ మృగనాభి నించి, వే
భంగులనీటు వెట్టి, యలపార్శ్వముఁ బట్టునెవంబు వెట్టి, సా
రంగధరుండు నేమము దొలంగుమదిం జనుదేరఁ, గొంకు మీ
అం గడ కేఁ దొలంగి వడి రాఁ గని రాగనిమగ్నచిత్తుఁడై. ౨౧౯

టీక.— రింగుల వల్లెవాటు సవరించి = చక్కగా కుచ్చి పెట్టిన ఉత్తరీయమును వల్లెవాటుగా వేసికొని, మెయిఁగ - మృగనాభి = కస్తూరి, నించి = మెండుగా పూసికొని, వేభంగులఁగ నీటువెట్టి = అనేకవిధములుగా సొగసుచేసికొని, పార్శ్వముఁగ పట్టు, నెవంబుపెట్టి = నెపముపెట్టి, నేమముతొలంగుమదిఁగ = నీతిమాలినతలంపుతో, చనుదేరఁగ = రాగా, (చూచి) ఏఁగ = నేను, † కొంకుమీఱఁగ = భయమధికము కాగా, తొలంగి, కడకురాఁగ = ఇవతలికిరాగా, కని = నన్నుచూచి, రాగనిమగ్నచిత్తుఁడై = మోహమున మునిగిన మనసుకలవాఁడై;—

---

2 శా. పా.— 'వెరఁగువడి.'

పూ. ము. నను, వ్రాతప్రతులలోను గూడా 'వెరఁగు పడి' అని యున్నది. 'వెరఁగువడు; వెరఁగువాటు' అను రూపములు కోశములయందును కనబడవు.

* ఒక తాళపత్రప్రతిలో ఈ పద్యము వెంట ఈ క్రిందిపద్యమున్నది.—

'కలదు లేదన నసియాడు కౌనుతీరు
తళుకు మొగమున కెగయు గుబ్బల బెడంగు
చూచి, యాతని నిడువాలుఁ జూపులపుడు
నిండువేడుక మిన్నంది కొండఁదాఁకె.'

† పూ. టీ.— 'కొంకు = సిగ్గు'

నీతిమాలిన తలపుతో తనపైకివచ్చు పరపురుషుని జూచినపుడు ఉత్తమస్త్రీకి కలుగునది 'జంకు' గాని 'సిగ్గు' కాదు. 'కొంకు' అను పదమునకు 'సిగ్గు' అనేయర్థమును లేదు. 'కొంకు = జంకు' (చూ. సూ. ని.)

ఉ. ఎక్కడ నేర్చెనో నలువ యీచెలువన్ సృజియింపఁ, జూడ మీ
చక్కనిమేను నీమెఱుఁగుఁజన్గవ యీనగుముద్దుమోము నీ
చెక్కులకాంతు లీపిఱుఁదుచెల్వము నీనునుఁగౌనుతీరు నీ
చొక్కపుఁగొప్పు నీతళుకుఁజూపులు నీకలహంసయానముల్. ౨౨౦

గీ. అని వయఃస్మయవిస్మయాయత్తుఁ డగుచుఁ
జిత్తజవికార దుర్వార చిత్తుఁ డగుచు
మరులునను జేరి ననుఁ జీరి మత్తుఁ డగుచు
ని ట్లనియె మాననయహీనవృత్తుఁడగుచు. ౨౨౧

టీక.— వయః స్మయ = యౌవనపు పొగరువలని, † విస్మయ = గర్వమునకు, ('విస్మయః - Pride, arrogance' ఆప్టే.) ఆయత్తుఁడు = అధీనమయినవాడును, చిత్తజవికార = కామవికారముచేత, దుర్వార = వారింపరాని, చిత్తుఁడు = చిత్తము కలవాడును, అగుచున్ = అయి, మరులునను - చేరి = వలపుతో దగ్గిరికివచ్చి, ననున్, చీరి = పిలిచి, మత్తుఁడగుచున్, మాన...వృత్తుఁడగుచున్ = అభిమానము నీతి మాలిన వర్తనముకలవాడగుచు, ఇట్లనియెన్ = కండకావరమున ఈరీతిగా పలికెను.

క. వనిత గజనిమ్మపండ్లను
ఘనముగ నో రూరఁ జెప్పఁగా వింటిమి నీ
చనుగుబ్బల [1]లావణ్యము
వినినప్పుడె వానిపులుసు విఱుగుం జుమ్మీ. ౨౨౨

---

† పూ. టీ.— 'విస్మయాయత్తుఁడు=ఆశ్చర్యమునకు స్వాధీనమయినవాఁడు.' యౌవనపు కలిమిచేత కలుగునది 'గర్వము' గాని 'ఆశ్చర్యము' కాదు. ఆశ్చర్యపడినవాడు - వలపుమాటలాడుట స్వభావమును కాదు. కావున పూ. టీ. సరియైనది కాదు.

1 శా. పా.— 'యొయ్యారము' ('వయ్యారము' పూ. ము. పా.) 'వయ్యార' మనుట తప్పని శాస్త్రిగారు 'యొయ్యార' మని దిద్దినారు. కాని పులుసును విరుచు ప్రజ్ఞ 'వయ్యారమున కెంత కలదో 'యొయ్యారమున' కంతేగలదు. అందుకు రెండును సమర్థములుకావు. 'గుబ్బల - లావణ్యము' అని సరియైనపాఠము తంజ ప్రతులలో ఉన్నది. అసలీపద్యమునగల చమత్కారము పూ. టీ. కర్తలకు గోచరింపనేలేదు. అందువల్లనే అర్థము వ్రాయక నెట్టివేసినారు.

టీక.— వనిత, గజనిమ్మపండ్లను (గూర్చి) ఘనముగన్ = గొప్పగా (ఆకృతి చేత పెద్దవిగా - అని, అర్థాం.) నోరూరన్ - చెప్పఁగా = ఆశగలుగునట్లు (లోకులు) ప్రశంసింపగా, (నిమ్మపండ్లు పులుపు కావున - ఆస్మరణచేత, నోరూరన్ = నోట నీరూరునట్లుగా, అని అర్థాం.) వింధుము = వినుచుందుము, కాని, నీ చనుగుబ్బల, లావణ్యమున్ = కాంతివిశేషమును,=నైగనిగ్యమును;

[ముత్యములోని నీరువలె అంగములయందు నిగనిగలాడెడి కాంతి విశేషమునకు లావణ్యమని పేరు; "ముక్తాఫలేషుచ్ఛాయా యాస్తరళత్వమివాంతరా, ప్రతిభాతి యదంగేషు, తల్లావణ్యమిహోచ్యతే" శబ్దకల్పద్రుమము.]

వినినప్పుడె = విన్నంతనే, వాని పులుసు = ఆకృతి గొప్పదనముచేత వానికి గలిగిన గర్వము, విఱుగున్ - చుమ్మీ = అణగిపోవునుసుమా. (గజనిమ్మపండ్లు ఆకారముచేత నీగుబ్బలకంటె గొప్పవైనను, వానికి నీగుబ్బలకు గల లావణ్యము లేదు. కావున వీనితో అవి సరిపోలవు అని యర్థము.) గజనిమ్మపండ్లలో - పులుసున్నది. ఆ పులుసును విరుచు లావణ్యము = లవణభావము (= ఉప్పదనము) కుచములయందున్నదని చమత్కారము. (ఉప్పు తగిలినయెడల పులుసు విరుగుట సహజము.)

గర్వము - అను అర్థమున 'పులుసు' జాతీయము. (శ. ర. లో లేదు.) "పులుసు Pride, self-conceit. అతనిపులుసువంచిరి. they humbled him" (బ్రౌణ్యము.)

లావణ్యశ్లేషకొక్క యుదాహరణము.—

" పీతో యతః ప్రభృతి కామ పిపాసితేన
తస్యా మ యాధరరసః ప్రచురః ప్రియాయాః,
తృష్ణా తతః ప్రభృతి మే ద్విగుణత్వమేతి;
లావణ్యమస్తిబహు తత్ర కి మత్ర చిత్రమ్." (అమరుకము).

లావణ్యమ్ = కాంతి. † ఉప్పఁదనము'.

క. [1] తలతల మనువజ్రంబుల
తలతల మనునీదురదనతతిఁ బోలదె కా

---

† 'ఉప్పుఁదనము' అని శాస్త్రిగారి టీక. వారు 'ఆముక్త' (పుట. 141) లో గూడా 'లావణ్య = ఉప్పుఁదనముయొక్క' అనియే అన్నారు. కాని 'ఉప్పుఁదనము' అనుట తప్పు; 'ఉప్పఁదనము' అనుట ఒప్పు. "ఉప్పదనము or ఉప్పన - Saltness" (బ్రౌను.) ఇట్టి శబ్దదోషము లా శాస్త్రిగారి వ్రాతలలో వందలతరబడిగా నున్నవి.

1 శా. పా.— 'తళతళ.'; ఈపాఠము యమకసారస్యమునకు భంగకారి.

యలచుక్కలనిగనిగ యో
పొలఁతీ, నీకాలిగోరుఁ బోలదు సుమ్మీ. ౨౨౩

టీక.— ఓ పొలఁతీ, అల - చుక్కల నిగనిగ = నక్షత్రములయొక్క నిగనిగ కాంతి, తల...తతిఁ.— $ తలతలమను వజ్రంబులఁ = తళతళ మెరసెడి వజ్రములను, తలతలము + అను = తొలగుతొలగు అనునట్టి (అనగా వజ్రములయొక్క తళతళలను తిరస్కరించునట్టి) నీదు రదన తతిఁ = నీపలువరుసను, పోలదె కా = పోలనే పోలదు - సరిగదా, నీకాలి గోరుఁ(నైనను) పోలదుసుమీ.

ఇంతీ నీ పలువరుస వజ్రములనే తిరస్కరించునది. కావున చుక్కలు నీ పలువరుస నసలే పోలజాలవు. అంతేకాదు నీ కాలి గోటికి కూడా సరిపోవు, అని తా. (పండ్లు వజ్రములవలె తళతళ లాడుచున్నవనియు - గోళ్లు చుక్కలవలె నిగనిగలాడుచున్నవనియు భావము.)

తలతల+అను = తలతలమను.— (ముగాగమసంధి. ప్రౌఢ. సంధి. 19)

తలము + తలము = తలతలము. (ఆమ్రేడితమున మువర్ణకలోపము.— బాల. సంధి. 49.)

$ పూ. టీ.— 'తళతళ ప్రకాశించు వజ్రములయొక్క (తలతలఁ) తలలయందు (మను) ఉండునట్టి నీ పలువరుసను.'

చిత్రాంగి పలువరుస వజ్రముల తలలయందు మనెడిదఁట! మనుట యనగా ఉండుట యని యర్థమఁట!! అపూర్వమైన వ్యాఖ్య.

పూ. టీ. కర్తలు 'తలతలము + అను, అని విభాగించుటకు మారుగా, 'తలతల - మను' అని తప్పుగా విభాగించి అంతకంటె తప్పుగా అర్థమును పులిమి పుచ్చినారు. వారి కేల తెలియలేదోగాని తల; తలతల; తలము; తలతలము, అను క్రియారూపములు తెనుగుకావ్యములతో పరిచయముగలవారికి క్రొత్తవి కావు. గ్రంథములలో వందలకొలదిగా ప్రయుక్తములయియున్నవి. పాఠకవినోదమున కొక కొన్ని యుదాహరణములు.—

(తలము -)

(1) 'తలమనక భీష్మనందను
తలయును మూతియును గోలుగఁదగవే' (భాగ - 10 పూ. 1770)

(2) 'సంబళి సంబళీ యళుకు సందడికిం దలమంచుబల్కనఁ' (శివరాత్రి- 3-40)

(3) 'సెరయు నీఁగొనలేని నీవనునట్టి
పరవ (?) మాటలు సయింపవు దలమనిన' (గౌ. హరి. 2-672)

క. $ నీ కలికితనమునకు బి
బ్బోక శ్రీకిన్ వయోవిభూతికిఁ దలఁకన్

(4) 'తలమని ముంగలఁ దలఁబోయఁ గ్రోచి' (గౌ. హరి. 2-1924)

(5) 'కనికనఁగరాని చంచలఁ
దనులత యచలంపుఁగ్రోచిఁ దలమునుదానిన్' (కాళింది. 5-27)

(6) 'తలమని మఱియు నతటిని యొండొరులు (నవనాథ - పుట. 16)

(తలతలము -)

(1) 'తలతలని తరణి మెఱుఁగులఁ
దలతలమను మణులమెఱసి' — (మను. 5-100)

(2) 'తలతలమని రెండు దడములవాగు' — (నిర్వ. రా. 1-44)

(3) 'తలతలమనఁ బతియుఁ జతురతరముగ నడచెన్' — (8-68)

(4) 'తలఁగ కాలనిఁ దలతలమని నిలిచి' — (బసవ - పుట. 103)

(5) 'తలతలమని కొండఱుపెద్దల వారెడ్లుగా జడియ' — (శుకసప్తతి.)

(6) 'తలతలమను నపరంజిన్
తలతలమను జెలువ బల్లిదపుడాల్ పలువిం
తల తలరారెడు నమ్మెఁ
తలతలమానికము నెన్నఁ దరమేమాకున్' (అచ్చ. రా. బా. కాండ.)

తలతల = తొలతొల.

'తొలతొలఁడనుచును ద్రోవకడ్డంబు
నిలిచివాచర్చక నిలునిలుఁడనుచు.' (బస. పు. 161.)

ఇంత యేందుకు? తలము - తలతలము, కూడా నిఘంటువులందున్నవి.

"తలము - Stop, stand back - తొలగు" (బ్రౌణ్యము.)

"తలతలము = తొలఁగుము తొలఁగుము." (శ. ప. పారిజాతము.)

ఒక్క మాట.— పూ. టీ. కర్తలు, 'తల' యెరుగనివారుకారు.— 'ఔఁదల ధరణీపాలక' (2-233.) అన్నచోట.— తల = తలగుము. అని వ్రాసినారు. అయితే, ఇక్కడ 'తలతల' మనుటలో భ్రమించి తప్పుదారిని పడ్డారు.

$ పాఠాం.— 'కాకికి ధరలోనఁబిక, శ్రీకెటను వయో విభూతిఁ జెల్లునె - తలఁపన్.'

నీరుచిఁ దేనికిఁ దగునే?
నాకు స్నీకుఁదగుఁ గాక; నాళీకముఖీ. ౨౨౮

టీక.— నీ, కలికితనమునకున్ = మనోజ్ఞతకు, బిబ్బోకశ్రీకిన్ = శృంగార విలాససంపదకు, వగలాభిభూతికిన్ = నిండుజవ్వనమునకును, నాళీకముఖీ = కమలము వంటి ముఖము కలదానా.— బిబ్బోకము = (బిబ్వోకము.) సాపరాధుఁడైన ప్రియుని కథను వినునపుడు గర్వముచేత ఇంచుకంత అనాదరము చూపుట - యను శృంగార చేష్ట. ('మనాక్ ప్రియకథాలాపేబిబ్బోకోఽనాదరక్రియా.' ప్ర. రు.)

క. నెమ్మేను గంధవహము, మొ
గమ్ము కళానిధి, యనంగకలితము నడు, మా
కెమ్మోవి మధువు, నౌఁ గద
కొమ్మా యెటు లోర్తు నేలుకొమ్మా నన్నున్. ౨౨౯

టీక:— నెమ్మేను (నెఱి + మేను) = మనోజ్ఞమయిన నీదేహము, గంధవహము = కమ్మకమ్మని తావులను కలది. (మలయమారుతమే; అని చమత్కారము.) మొగమ్ము, * కళానిధి = శృంగారకళలకు తావు. (కేవలము చంద్రుఁడే, అని - చమ.) నడుము, అనంగకలితము = అంగముతో కూడుకొననిది = శూన్యము = మిక్కిలి సన్న మని భా. (మన్మథుఁడే - అని చమ.) కెమ్మోవి = ఎఱ్ఱని నీయధరము, మధువు = తేనె. అంత మధురమని భా. (వసంతుఁడని చమ.) ఔనుగదా! కొమ్మా, మరి యెటు లోర్తును? = ఓసువజాలను, ఏలుకొమ్మా = మన్నించి నన్ను పరిగ్రహింపుము.

కమ్మని సువాసనలను గుబాళించు నీమేను కౌగిలింపక, కళకళలాడు నీ మొగమును ముద్దుగొనక, కలదో లేదో యన్నట్టున్న నీనడుము నొరయక, తేనెవలె మధుర మయిన నీమోవియానక నే నెట్లుండగలను? దయచేసి నన్నేలుకో - అని తా.

కామోద్దీపకులయిన మలయమారుత చంద్ర మదన వసంతు లొక్కుమ్మడిగా నీవయి నన్ను బాధించుచున్నారు. నేనెట్లు సహింపగలను - నీవు మన్నించుట వారెల్లరు నన్ననుగ్రహించుటయే' అని చమత్కారము.

---

*, పూ. టీ — 'కళానిధి = విద్యలకు తావు. (చంద్రుఁడనియును.)'
కామిని ముఖము విద్యలకు తావైనచో కాముకుని కేమిబాధ? అతఁడు 'నేనెటు లోర్తు' ననుటయెందుకు? మరియొకమాట; విద్యలకు తావగు 'ముఖము' నోరుగదా? నోటిని చంద్రుఁడుగా చెప్పవచ్చునా? విస్తరమెందుకు? పూ. టీ. తప్పు.

నడుము బొత్తిగా లేనట్లు చెప్పుట కవిసమయము. అదియొక అలంకారము కూడాను. ఒక్క యుదాహరణము.—

" అరమ్య భావం భజతే జగత్యా
మంగేషు కించి ద్వికలోపి లోకః
సంధృశ్యసే త్వం నిఖిలేన బాలే
మధ్యేన హీనాపి మనోజ్ఞ మూర్తిః," (చంపూ భారతము. 6-30.)

సీ. నెఱిగొప్పు కొనగోర నివిరి చూచెద నన్నఁ
జెలి నీ వది ఘనంబు చేసికొనెదు,
గట్టిచన్గవ చేత ముట్టి చూచెద నన్నఁ
జెలి యది యొకకొండ[1] చేసికొనెదు,
† పసిగౌను పిడికిటఁ బట్టి చూచెద నన్నఁ
జెలి యది గగనంబు చేసికొనెదు,
మించుమే నటు కౌఁగిలించి చూచెద నన్నఁ
జెలి యది బంగారు చేసికొనెదు,

---

1 శా. పా.—'కొండఁజేసికొనెదు.'

'కొండఁజేసికొనెదు' అనుట తప్పు. 'కొండచేయు' అని క్రియ. గొప్పచేయు- అని యర్థము. 'కొండ = గొప్ప' అనుటకు—

క. 'కొండఁ బెకలించితెచ్చుట
కొండొక పనిగాక యొక్క కొండా తలఁపన్.' (భాగ. 10 పూ. 914)

సీ. 'ఈకొండమణికాంచ నాకార రుచిగాంచెఁ
గొండలెల్లను దన్నుఁ *గొండచేయ.' (విక్ర 2-15)

కొండచేయుట యనగా కొండంత (గొప్ప) చేయుటగాని, కొండను చేయుట కాదు. 'ఘనంబుచేసికొను' - 'గగనంబుచేసికొను' - అను క్రియలెట్టివో 'కొండ చేసికొను' అను క్రియయు నట్టిదే. 'గొప్పంజేయు' అనుటలో గల దోషమెట్టిదో 'కొండంజేయు' అనుటలో గల దోషమును నట్టిదే.

† పాఠాం.—'అసిగౌను'.— 'పలిగౌను'.— 'మినుకుఁగౌ నొకసారి పుణికి చూచెదనన్న.'

---

*'కొండఁజేయు' అనియే సూ. ని. పా. మరియు నందు 'కొండఁజేయు = పెద్దచేయు' అని గూడా నున్నది. 'పెద్దఁజేయు' అనమి యెందువల్లనో?

గీ. తెప్ప లెత్తిటు చూడవేయొప్పులాడి,
యెంత దయలేనిదానవే యేణనయన,
యాసపడువారి నెఱుఁగవే యలరుఁబోణి,
చాటు కేఁగెద వేటికే జలజగంధి. ౧౧౬

టీక.— ఘనంబుచేసికొనెదు; కొండచేసికొనెదు; గగనంబుచేసికొనెదు = బంగారు చేసికొనెదు; అనగా వానినేమో గొప్పగా భావించుకొని దాచుకొను చున్నావని నిష్ఠురమాడుట. (కొప్పు, ఘనంబు = మేఘమువలె నలుపనియు, చన్నవ, కొండలవలె నున్నతములనియు, కౌను, గగనమువలె కలదో లేదో అన్నట్లున్నదనియు, మేను, బంగారుచాయ కలదనియు, ధ్వని.)

గీ. అనుచు నా కేలు వట్టినయప్పు డధిప
యేమి చెప్పుదు నానెగు లీశ్వరుండ
యెఱుఁగు నాసిగ్గుఁ గాచువా రెవరు లేక
† మిట్టి మీనై పడు చెనంటి నిట్టు లంటి. ౧౧౭

టీక.— కేలు = చెయ్యి, నెగులు = మనోవ్యథ, మిట్టిమీనై పడుచెనంటిఁ = జవ్వనపు పొగరున (బేడిసవలె) మిడిసిపడుచున్న ఆదుష్టునితో ఇట్లులంటిని.

'మిట్టిపడుట' అనగా కండకావరమున త్రుళ్ళిపడుట.— 'To be puffed with pride or insolence - మిడిసిపడుట' — (బ్రౌణ్యము).

శా. ఓరీ నాపతి లేనిచో భయము లే కొక్కింత శుద్ధాంతమే
య్యారం బేర్పడఁ జొచ్చి నన్నుఁ గని కామాంధుండవై ప్రేలెదీ,
వారాజన్యునిసొమ్ము ప్రాయమును నాప్రాణంబుఁ బొమ్మూర్ఖ రకే
యారీతిఁ పినతల్లిఁ బట్టిన ఖలుం డెవ్వాఁ గలండే మహిఁ? ౧౧౮

టీక.— శుద్ధాంతము = అంతఃపురము, కామాంధుండవై = కామము కన్నులకు గప్పుటచేత గ్రుడ్డివాడవై. (కన్ను మిన్ను గానక - అన్నమాట.)

క. అనినం గామవికారము
నను బలిమిం గౌఁగిలించి నఖముల వ్రచ్చెఁ

† శా. పా — 'మిట్టి మీనై - పడి ... నిట్టులంటి' (ఇది పూ. ము. పా.) 'నేను మిట్టి మీనైపడ్డా' నని చిత్రాంగి చెప్పికొనెనా? అట్లు చెప్పికొను వారును ఉందురా? 'మిట్టి మీనై పడు చెనంటి' నని తంజ. తా. పా.

జనుఁగవ 'ముంజేకంకణ

మున కద్దంబేల' చూడుము మహీపాలా. ౨౨౯

టీక.— నఖములన్ = గోళ్ళతో, వ్రచ్చెన్ = చీల్చెను.– ముంజే... బేల = ముంజేతికి పెట్టుకొన్న కంకణము ప్రత్యక్షముగా కనబడుచుండగా, దానిని చూచుటకొక అద్దమెందుకు? (వాడుచేసిన దుశ్చేష్ట కనబడుచునే యున్నది కావున ఇక సాక్ష్యముతో పనిలేదని భా.)

వ. అని రయంబున నాఖండలభుజాగ్రధారా నవవిదారిత ధరాధరావరణధారాధరంబునుంబోని పయ్యెద చెఱంగు మఱుంగువాయం దిగిచి యయ్యెడ. ౨౩౦

టీక.— ఆఖండల = ఇంద్రునియొక్క, భుజాగ్ర = భుజశిరముమీది, మండలాగ్ర = కత్తి (=వజ్రాయుధము) యొక్క, ధారా = వాదరచేత; నవ = క్రొత్తగా, విదారిత = భేదింపబడిన, ధరాధర = పర్వతములకు, ఆవరణ = మూతగానున్న, ధారాధరంబుంబోని = మబ్బువలెనున్న, పయ్యెదను, మఱుంగుపాయందిగిచి = పూర్తిగా తీసివేసి.

క. † కుమ్మొలు వోయినబంగరు

బొమ్మరములయెమ్మెఁ గడకుఁ బొమ్మను రేఖా

సమ్మిళిత స్తనకుంభత

టమ్ము $ దిటమ్మునను జూపి డగ్గుత్తికతోన్. ౨౩౧

టీక.— కుమ్మెలువోయిన = దెబ్బలుతగిలి పగుళ్ళువారిన, బంగరు బొమ్మరముల యెమ్మెన్ = బంగారు బొంగరాల తీరును, కడకుఁబొమ్మను = తిరస్కరించునట్టి (= పగుళ్లువారిన బంగారు బొంగరాలవలె నున్న) రేఖా... తటమ్మున్.— రేఖా = గోటిగీరలతో, సమ్మిళిత = కూడియున్న, స్తనకుంభ తటమ్మున్, దిటమ్మునను = ధైర్యముతో (జంకు - కొంకులేక నన్నమాట) చూపి, డగ్గుత్తికతోన్ = దుఃఖాతిశయమువలని గద్గదస్వరముతో.

---

† పాఠాం.— 'కుమ్మెలుదాఁకిన.'

$ శా. పా.— 'దిటమ్ముగనుజూపి' ('దిటమ్ముగన్ - దృఢముగా అని పూ. టీ.)

'దిటమ్ముగన్ = (దిట్టముగా) దృఢముగా చూపి, అనుటకంటే, 'దిటమ్మునను = ధైర్యముతో చూపి' అనుట ఉచితము కాదా? చిత్రాంగియొక్క దిట్టతనముగదా ప్రకృతమున ప్రకటము కావలసినది?

ఉ. †ఇంతకుఁ గీర్తిరాఁగఁ ద్యజియింతును ప్రాణమ దెంత? యీవిధం
బంతయు నీకుఁ దెల్పుటకు నై * యిటులుండితి; నీదుపట్టి ‡ న
న్నింతయుఁ బ్రేమఁబట్టి రమియించిన యప్పుడె మామ వైతి; నీ
కింతటనుండి కోడలఁ జుమీ నను ముట్టకు రాజశేఖరా. ౨౩౨

టీక.— ఇంతకున్ = ఈపాటికి, కీర్తిరాఁగన్ = 'ఎంతటి గొప్పయిల్లాలురా' అని లోకము ప్రశంసించునట్లు, ప్రాణమున్ త్యజియింతును = ప్రాణమును వదలియే యుందును. అదెంత = అదియేమాత్రపుపని? (కడమసులభము.)

గీ. కలికి రత్నాంగి నీకులాంగన రమించు
మించుమేడకు నరుగు; మమ్మొఱుఁగుఁబోఁడి
పోఁడిమిగ నిన్ను రతిఁ దేల్చి పొందఁజాలుఁ;
జాలు; నాతోడి గొడవ నీ కేల యధిప? ౨౩౩

టీక.—నీ కులాంగన=నీ యిల్లాలు, రమించు=క్రీడించునట్టి, మించుమేడకున్= గొప్ప భవనమునకు.—నాతోడి, గొడవ=బాధ. ('గొడవ-Difficulty. puzzle'-బ్రౌను.)

---

† శా. పా.— 'ఇంత కీర్తిగాఁగ, ఘటియింతునె ప్రాణము'.—

ఘటియించుట - యనగా; ఘటిల్లజేయుట; కలుగజేయుట.' ('To effect, accomplish' - బ్రౌను.) మరి యిక్కడ ప్రాణమును ఘటిల్లజేయుట యెవరికి? శా. పా. సరియైనదికాదు. సరియైన పాఠము పూ. ము. న నున్నది. అదే మూలమునకు సరిపోవు పాఠము. మూల మిట్లున్నది.—

'ఈవిధంబంతయు నెఱిఁగింపఁగోరి, నీవు వచ్చినదాఁక నిలిచితిఁగాని, చావఁ బంతము నాకు'. (పు. 59.)

* శా. పా.— 'నీకుఁ దెల్పుటకునై - యిట నుంటిని.'

లేకున్న తా నెక్కడికి పోయెడిదో? 'యిటులుండితి' అని సరియైన పాఠము; పూ. ము. నందే యున్నది.

‡ శా. పా.— నీదుపట్టి - నన్నింతటనుండి బట్టి.'

అంటే అర్థమేమో? పూ. టీ. లేదు. సరియైన పాఠము పూ. ము. ననే లభించినది.— మరియొక విశేషము.— 'ఉండి' మీది 'పట్టి' అయితే "వట్టి" కావలెను గాని 'బట్టి' కానే కాదు. కాబట్టి 'బట్టి' పాఠమపపాఠము.

చ. అని, యపు డంతఁ బోక మఱి యాయనృతోదరి రాజుచేత నుం
డిన బెడిదంపుఁజాయల పిడెం బార వెళ్ళ జరీన దూసి గొ
బ్బున మెడమీఁదఁ బెట్టుకొనఁ బోవ సహాయుని సంభ్రమించి మిం
చినతమిఁ బట్టి యింతపని సేయుదువా మదిరాక్షి నీవనన్. ౨౩౪

టీక.—అనృతోదరి = పలుచని గర్భముగలది (=కృశోదరి) అనియు (అబద్ధాల మారియనియును) బెడిదంపుచాయల పిడెంబు = భయంకరముగా మెరయుచున్న బాకును, ఒరవెళ్లన్ జరీనదూసి = ఒరలోనుండి తటాలున పైకిలాగి;—

క. ఔఁ దల ధరణీపాలక;
యౌఁ! దలవం పాయె నిప్పు ‡డందటిలో నె
చ్చోఁ దలపెట్టక నెన రి
చ్చోఁ దలపెట్ట కటు విడువు; చూతువు నన్నున్. ౨౩౫

టీక.—ఔన్ = అవును (కంఠము నేకోసికొందును) తల = నీ వవతలికిపో, ధరణీపాలక, ఔన్ = చాలు - చాలు; ఎచ్చోన్ తలపెట్టక = ఎక్కడగానీ తల చూపే వీలులేకుండా, ఇప్పుడు అందటిలోనన్, - తలవంపాయెన్=అవమానమాయెను. ఇచ్చోన్ = ఈసమయమున, నెనరుతలపెట్టక=దయతలపక, అటు విడువు - నన్నున్ చూతువు = నేను గొంతుకోసికొందునో లేదో నీవే చూచెదవు. (అని బెదరింపు)

క. అని [1]మఱిబాములఁ బడ లే
నని కైదువు దుసి దాఁటునాయితముబలెన్
బెనఁగు నల యుఁటియచే సురి
య నులిమి బలిమి విడిపించి యను ననురక్తిన్. ౨౩౬

‡ శా. పా.—'అందఱిలో' ('అందటిలో' అని పూ. ము. పా; తంజ. తా. పాఠమున్న.)

1 శా. పా.— 'మరుబాముల.'

మరుబాము లనగా మన్మథబాధలు. (= కామమువలని పీడ). 'బాము - Embarrassment, entanglement' (బ్రౌను.) పరపురుషుడు తన్నంటినయవమానమున కోరువజాలక గొంతు కోసికొన బోవుచున్న స్త్రీ 'నేను మరుబాములఁ బడలే'ననునా? 'మఱి బాముల' అని సరియైన పాఠము. పూ. ము. న నున్నది. శా. పా. మీది నమ్మకముచేత వావిళ్ళవారే కాదు. సూ. ని. కూడా 'మరుబాముల' ననియే అన్నది.— (చూ. 'ఉఁటియ.')

టీక.— మఱి = ఇకమీఁద, బాముల౯ పడలేనని = అవమానముల ననుభవింప జాలనని, క్రైదువు దుస్సి = కత్తిని లాగుకొని, దాఁటు = పోవునట్టి, అయితమువలె౯ = సన్నాహము వలె. (కత్తిని లాగుకొని పోవుటకు సిద్ధమయిన విధముగా) పెనఁగు = పెనగులాడునట్టి, అల - ఊరియ - చేసురియ = ఆసాహసికురాలి చేతికత్తిని, [2]నులిమి = చేతులునలిపి, బలిమి౯ = ఎంతో ప్రయత్నముమీఁద, విడిపించి, అనురక్తి౯ = మిక్కిలి ప్రేమతో, అను౯ = ఇట్లనెను. (కర్త - రాజు.)

రాజా, నాకిప్పటికయిన అవమానముచాలు. ఇంకను బ్రతికి అవమానములను పొందజాలనంటూ, నిజముగా గొంతుకోసికొను దానివలెనే కత్తికై పెనగులాడుచున్న చిత్రాంగి చేతికత్తిని లాగుకొని రాజు మిక్కిలి యనురాగముతో ఇట్లనియె.

క. నిను మానము గొను హీనుని
    ననుమానము మాని సూనుఁ డనుమోహముచే
    తను [1] మానక తునుమాడుదు
    వినుమా యణుమాత్రమధ్య వెత వీడ్కొనుమా. ౨౩౭

టీక.— అణుమాత్రమధ్య = సన్నని నడుముకలదానా, వెత వీడ్కొనుమా = దుఃఖమును వదలుము.

---

[2] వ్యా. టీ.— 'నులిమి = ఒడిసి'. నులుము; ఒడియు, భిన్నార్థక క్రియలు.—

సీ. 'నిజశిశులో బుద్ధి నిలక విస్వరములు
        వలికిన బుగ్గలు నులిమి నులిమి' (క౽. 4. 41)

(బుగ్గలు-ఒడిసి యొడిసి, అనగూడదు).—

ఎ. గీ. 'ఒడిసి తలపట్టి తిగిచి మహోగ్రవృత్తి' (విరాట. 2-128.)

('నులిమి తలపట్టితిగిచి' అనుట యనుచితముకాదు.)

క. 'చన్నొడిసి పట్టి చీరెను
    చిన్నికుమారుండె యితఁడు శీతాంశుముఖీ.' (భాగ. 10-34.)

ఎ. గీ. 'ఒక్కమకరేంద్రుఁ డిభరాజు నొడిసిపట్టె.' (భాగ. 8-51)

(పై రెండుతావులలోను 'నులిమిపట్టి'; 'నులిమిపట్టె' అనుట అసందర్భము.) కావున 'నులిమి = ఒడిసి' యనుట తప్పు.

[1] శా. పా.— 'మాఁడక.'

మాఁడుట యనగా దగ్ధమగుట (చూ. శ. ర.) 'మోహముచేత దగ్ధముగాక' అనునర్థము ప్రకరణమున కుచితముకాదు. కావున శా. పా. తప్పు. వ్యా. ము. నను తంజ. ప్రతులు మూడింటిలోను గూడా 'మానక' అనియే యున్నది. అపాఠమే యొప్పు.

—॰ రాజు మంత్రులతో ఆలోచించుట ॰—

వ. అని బరవసంబుగాఁ బలికి యక్కలికి నూఱడించి మేరడించిన కోపాటోపంబున నచ్చోటు వాసి మాటవాసిగల రాజమహేంద్రవాసి యుగ్రాకారుండై మండుచు సభామండపంబున కేతెంచి బ్రద్దలవారి నలుగడలం బంచి యాప్తామాత్యబంధుజనంబులం దగినవారల రావించి యథోచితాసనంబుల నుండ నియమించి కొండొకసేపు చింతించి కొంత సంకోచించి చెప్పక దీర దని నిశ్చయించి చిత్రాంగి తన కెఱింగించిన తెఱంగును జెయ్వులకరణియుం దన కన్న విన్న సరణియు నామూలాగ్రంబుగాఁ దెల్పి యింక నెయ్యది కర్జం బనిన సభ్యులందఱు డెందంబుల విస్మయంబును సంశయంబును బాపభయంబును బెనఁగొన ముందు వెనుక దెలియక బహిర్లిఖిత చిత్రాకారంబుల ప్రకారంబున నిశ్చేష్టితులై హారీ యనక హారా యనక నూరకున్నయెడ నందు నయార్ణవుండను మంత్రిపుంగవుం డిట్లనియె. ౨౩౮

టీ. క.— బరవసంబుగాఁ బలికి = నమ్మకముగా చెప్పి, (బరవసము. ప్ర. 'భరోసా'. హిం. "భరవస for భరోసా - confidence, trust, belief"- బ్రౌను.) మేరడించిన = మితిమీరిన, మాటవాసి = పలుకుబడి, బ్రద్దలవారిఁ = వేత్రధరులయిన - బంట్లను, తనకన్న — విన్నసరణియుఁ = తానుచూచిన విధమును - విన్న విధమును, కర్జంబు = కార్యము, బహి...బునఁ = బయలులో వ్రాయబడిన చిత్తరువులవలె, నిశ్చేష్టితులై = కదలికమాని, హారీ అనక హారా అనక = తప్పనక - ఒప్పనక.

'మాటవాసి' (శ. ర. లో లేదు.) 'వానికి ఆ వూరిలో మాటవాసికద్దు he has influence throughout the town.' బ్రౌను.

బహిర్లిఖిత చిత్రములు — చిత్రములు గోడ, కాగితము మొదలగు ఆధారముల మీదగాని వ్రాయబడవు. సభ్యులు చిత్రములవలె (నిశ్చేష్టితులై) నున్నను - ఏయాధారమునులేక బట్టబయట నున్నారు. కావున 'బయట లిఖింపబడిన చిత్రములు' గా చెప్పబడినారు.

గీ. ఘోర మగుపాతకం బిది నోర నుడువ
రాదె కా మదిఁ దలఁపంగ రా [1]దెవరికి

---

[1] శా. పా.— 'దొరకికి' పాఠాం.— 'దొరులకు'.

నిట్టి యన్యాయ మేజాతి నెన్నఁ డైనఁ
దొంటికతలందుఁ జెప్పఁగా వింటగలదె! ౨౩౯

టీక.—నోరనుడువరాదెకా = నోట బలుకరాదు సరేకదా, ఎవరికిన్, మదిన్ దలపంగరాదు = మనసులో అనుకొనుటకైనను తగదు.

మ. తననీటు ల్మెఱయన్ రయం బడరఁ దోల్తన్ రాణివాసంబులోఁ
జనుటే నేరమి యౌఁ గదా సవతి యీర్ష్యం బట్టి చంపింప నే
ర్పున నీకై వడి మాయ వన్నినది పోపొమ్మంటిమా యామె నీ
కనుమానంబు దొలంగఁ దెల్పఁగద యూహాపోహ లింకేటికిన్.

టీక.—రాణివాసంబు = అంతఃపురము, ఊహాపోహలు = పనికిమాలిన వితర్కములు.

మ. అలఘుప్రాభవ యింక ‡నీకొలను రాజ్యం బేమి గానున్నదో?
తొలగెన్ గీర్తి; భవత్ప్రతాపబలముల్ దూరీకృతం బయ్యె; న
కులకాంతారకుతారకుం దనయుఁడన్ గూర్మిన్ గృపన్ జూచి భూ
స్థలిలో వెల్వడఁ †గొట్టినట్టయిన నాజ్ఞల్ జబ్బు దాఁకున్ బయిన్.

---

‡శా. పా.—'నీకొలను రాజ్యంబేమి కానున్నదో' (పూ. టీ. లేదు)

'కొలము' ప్రస్తావ మప్రసక్తము. కొలము, రాజ్యము, రెండు కావున 'ఏమి కానున్నదో' అని యేకవచనాంతముగా చెప్పుట తప్పు. పూ. ము. నను, తంజ. ప్రతులలోనుగూడా 'కొలను' అనియే యున్నది. అంతేకాక మూలమున సైతము 'ఈపాపమున రాజ్యమేమిగాఁగలదో' (నవ. పుట. 60) అని యున్నది. కాబట్టి, శా. పా. నిష్కర్షగా తప్పు.

† శా. పా.—'వెల్వడఁ - గొట్టనట్టయిన.' (పూ. టీ. లేదు.)

ఈపాఠమునుబట్టి నయార్ణవుడు, సారంగధరుని దేశమునుండి వెళ్ళగొట్టవలసినదని సలహాచెప్పినట్లేర్పడుచున్నది. కాని, తరువాతి పద్యములలోని 'జననిందొదరిన పాపాత్మునిఁ బట్టి తెచ్చి తునిమింపఁదగున్' అను వాక్యముచేత నయార్ణవుడట్లు చెప్పలేదనియు - పై పాఠమే తప్పనియు సిద్ధాంతమగుచున్నది. అదియునుగాక నవనాథ చరిత్రములోని,—

"వలదు పుత్రుండను వాత్సల్యమునకుఁ, గృపఁజేసి వెళ్ళిపోగొట్టిన నైనఁ
జపచప్పనై యాజ్ఞసాగదు మీఁద." (పుట. 60)

అను పంక్తులుకూడా, శా. పా. తప్పనుటకు తగిన తార్కాణమగుచున్నవి.

టీక.—అలఘుప్రాభవ = గొప్ప దొరతనముగల రాజా, ఈకొలను=ఈపాపము చేత, ఇంకఁ=ఇకమీదట, రాజ్యంబు, ఏమికానున్నదో=ఎట్టి దుస్థితిని చెందనున్నదో?, కీర్తిలోలఁగెఁ = నీకుగల మంచిపేరు చెడిపోయెను, భవత్ - ప్రతాపబలముఁ = నీ ప్రతాపముయొక్క పటిమగూడా, దూరీకృతంబయ్యెఁ = దూరమైపోయెను, ఆ - కులకాంతారకుఠారకుఁ = కులమనెడి వనమునకు గండ్రగొడ్డలి (=ధ్వంసకుడు) అయిన ఆదుర్మార్గుని, తనయుఁడఁ కూర్మిఁ, కృపఁ చూచి=మన్నించి, భూస్థలిలో వెల్వడఁగొట్టినఁ = (చంపక) ఊరక మనభూమినుండి వెళ్ళగొట్టినయెడల, పయిఁ= రానున్నకాలమున, ఆజ్ఞల్ = తమ యుత్తరువులు, జబ్బుదాఁకుఁ = దుర్బలములగును. (జరుగవని భా.)

క. జననిం దొడరినపాపా
త్మునిఁ గొబ్బునఁ బట్టి తెచ్చి తునిమింపఁ దగుఁ
బని లే దిఁక సంకోచము
మనుజాధిప కార్య మనుడు మతిమంతుఁ డనుఁ. ౨౮౨

గీ. అధిప యిది శాస్త్రమతముగా దరసి చూడ
ధనము వోయిన, ఘన మనస్తాప మయిన,
నొకటి తనయింట దుశ్శీల మొదవిన, నది
బయలు సేయంగఁ దగ దను నయము గలదు. ౨౮౩

టీక.— ధనము పోయినను = ధనమును తెలివి తక్కువచే పోగొట్టుకొన్నను, ఘనమనస్తాపమయినఁ = గొప్పఅవమానమును పొందినను, తనయింట, దుశ్శీలము ఒదవినఁ = దుశ్చరిత్ర తటస్థించినను, బయలుచేయతగదు, అను, నయము = నీతి (శాస్త్రము), కలదు.

'అర్థనాశం మనస్తాపం గృహే దుశ్చరితానిచ
వంచనం చావమానంచ మతిమా న్నప్రకాశయేత్.' (పంచతంత్రము.)

చ. చనవున నొక్కవేళ రభసంబుమెయిఁ బినతల్లులింద్లకుఁ
దనయులు ప్రేమతోఁ జనుట తప్పగునే? తమచేయుతప్పు లె
ల్లను మగవారిపై నిడి చలంబున బొంకొనరింతు; రెందు జ
వ్వనుల మనోగతు ల్దెలియువా రిల నెంతటివారు గావలెఁ. ౨౮౪

టీక.— జవ్వనుల మనోగతుల్ తెలియువారు = స్త్రీలచిత్తములను తెలియ గలవారు, ఎంతటివారు కావలెఁ = ఎంతోగొప్ప ప్రతిభగలవారు కావలెను; (అల్ప బుద్ధుల కలవి కాదని భా.)

" స్త్రీణాంచ చిత్తం పురుషస్య భాగ్యం, దేవో నజానాతి కుతో మనుష్యః".

(సుభాషితము.)

తల్లుల + ఇండ్లు = తల్లులిండ్లు. షష్ఠీ సమాసమున అత్వసంధి సత్కవి సమ్మతమే.—

'తామరసనేత్ర లిండ్ల బందాలుగారె'.— (మను. 2–73)

'యీవ, రాజ్యమిచ్చితి కురువృద్ధ రాజులొద్ద'.— భా. (ఆది. 5–21)

'ఉగ్రమృగంబుల యుదరంబులో నున్న దానవే నీ తల్లి దండ్రులొద్ద ధృతి నున్నదానవే'.— (ఆరణ్య. 2–133)

క. మనమున నిడు టొక్కటి, వెలి
నను టొక్కటి, సేయు టొకటి, యంతయుఁ గపటం
బె నిజంబు లే దొకింతయు
నన్నతోదరి యనుట సార్థ మతివల కెల్లన్. ౨౮౫

టీక.— అతివలు మనసులో అనుకొనునది యొకటి; పైకి చెప్పునది యింకొకటి; తుదకు చేయునది వేరొకటి. (ఇది చెప్పిన దానికి భిన్నమేగాని తానను కొన్నదానికి భిన్నముకాదు) అంతయును అబద్ధమే. అందువల్లనే అతివలకు 'అన్నతోదరి = అనృతము ఉదరమున కలది, అను పేరు, సార్థము = అర్థవంతము. (అన్నతోదరి = కానులేనిది; అనగా 'సన్నని నడుముకలది యని సహజమయిన అర్థము.)

మ. అనిశక్రౌర్యము కల్కిచూపులనె కా, దత్యంత కాఠిన్య మం
గనపాలిండ్లనె కాదు, చాపలము స్త్రీకందోయినే గాదు, త
ద్ఘనికౌటిల్యము బోటి ముంగురులనే [1] కా, దెప్పు డుల్లంబునం
దును [2] భేటాడుచు నుండు నిక్క మిది; యెందు న్నమ్మరాదింతులఁ.

---

1 శా. పా.— 'కాదెల్ల నుల్లంబునందును.' — 'ల్లనుల్లంబు' తంజ. పా. 'కాదెప్పుడుల్లంబు' పూ. ము.

2 శా. పా.— 'వేటాడుచునుండు' (ఇది పూ. ము. పా.)

కాఠిన్యచాపల్యకౌటిల్యములు ఉల్లమున వేటాడుట యెవరిని? 'పేటాడుచు నుండు' అని తంజ. పా. "పేటాడు - To prowl about". (బ్రౌను.)

టీక.— అనిశక్రౌర్యము = ఎడతెగని క్రూరత్వము, కలికిచూపులనె కాదు = స్త్రీయొక్క చూపులయందే కాదు, ఎప్పుడును, (దాని) ఉల్లంబునందును, పేటాడు చునుండును = తాండవించుచుండును; కార్కశ్యము = చూపుల పక్షమున - చురుకు దనము; హృదయపక్షమున - క్రూరస్వభావము.) — అత్యంత కాఠిన్యము, అంగన పాలిండ్లనె కాదు; ఉల్లమునందును పేటాడుచుండును. (కాఠిన్యము = కుచపక్షమున - గట్టితనము; హృదయపక్షమున - నిర్దాక్షిణ్యము.) చాపలము స్త్రీ కందోయి నే కాదు; ఉల్ల...డును.— (చాపలము = కనులపక్షమున బిత్తరము. (Flashing) హృ. ప. నిలుకడలేక పోవుట (Fickleness). 'క్షణక్షణముల్ జవరాండ్రచిత్తముల్' (మను. 3-69).— కౌటిల్యము బోటి, ముంగురులనే కాదు; ఉల్ల...యుండును. (కౌటిల్యము= కురులపక్షమున, ఉంగరములు తిరిగియుండుట - (Curliness). హృ. ప. వక్ర స్వభావము.

క. జనకు నయిన సోదరు నై
నను సుతు నైన [1]నొసపరిఁ గనం దరుణులకుఁ
దను పెక్కును లజ్జాపద
మని హారితో ద్రుపదపుత్త్రి యనెఁ గద తొలుతన్. ౨౮౭

టీక.—ఒసపరిన్ = అందగానిని; లజ్జాపదము = మర్మస్థానము.

---

[1] శా. పా.— 'ఒకపరి' ('ఒసపరి' పూ. ము; 'ఒఱపరి' మద. తాళ. పా.)

లజ్జాపదము తను పెక్కుటకు కారణము 'ఒకపరి'చూచుట కాదు; రెండుమారులు చూచుటయును కాదు. 'ఒసపరిన్' (=ఒఱపరిని) అందగానిని చూచుట. పూ. టీ. కర్తలు ద్రుపదపుత్త్రి వాక్యము నైన నెరుగరు కాబోలు! ఆ వాక్యమిది.—

"సుందరం పురుషం దృష్ట్వా, భ్రాతరం యదివా సుతం;
యోనిః క్లిద్యతి నారీణాం, సత్యం సత్యం హి కేశవ."

నవనాథ చరిత్రమున.—

"తన సహోదరు నైనఁ దనయుని నైన, జనకు నైనను గడుఁ జక్కనివాని
మనమారఁ గనుఁగొన్న మదిరనేత్రలకుఁ, దను పెక్కు లజ్జాపదంబని మున్ను
పాండుతనూజుల పత్ని నిక్కంబు, పుండరీకాక్షు సమ్ముఖమునం బలికె."

(పుట. 61)

కావున 'ఒకపరి' పాఠము తప్పు.

ఉ. ఓనృప నాకుఁ జూడ నలయుగ్మలి నీసుతునిన్ మనోహరా
నూనవిలాసుఁ జూచి నిలుపోపక పట్టిన లోను గామి నెం
తే నెగులూని వానిఁ బొలియింపఁగ మాయలు పన్నె నిట్లు కొం
డేనకు; § ధర్మరాజలుగునిక్కముగా మిముఁ జెప్ప నేటికిన్. ౨౮౮

టీక.— ఉగ్మలి = స్త్రీ (చిత్రాంగి) నెగులూని = అవమానరూపమయిన దుఃఖమును పొంది, వానిన్ = సారంగధరుని, పొలియింపఁగన్ = చంపించుటకు, కొండేనకు = చాడీకి, (ఇట్లు) మాయలుపన్నెను; (ఆమాటలనే నమ్మి మీరు కుమారుని శిక్షించితిరా) నిక్కముగా, మిమున్, ధర్మరాజు - అలుగున్ = యముఁడు కోపించును, చెప్ప నేటికిన్ = ఎక్కువమాట లెందుకు?

చ. పొలఁతుక మీకుఁ గానఁబడఁ బొందుగఁ దెల్పినదే నిజంబుగాఁ
దలఁచెద రీ; ర దెంతయును దబ్బర సూ; 'మగవాఁడు బొంకెనా
యుల దడి గట్టినట్లు లగు, నాఁడుది బొంకిన గోడ పెట్టిన
ట్లలవడు' నన్నమాట వినరా? వనరాశిపరీతభూభుజా. ౨౮౯

టీక.— 1 వన...భుజా = సముద్రములచేత చుట్టబడిన (సమస్త) భూమికిని ప్రభువైనవాఁడా, దబ్బర - సూ = అబద్ధము సుమా. ('మగవాఁడు బొంకితే దడిగట్టినట్లు; ఆడది బొంకితే గోడ పెట్టినట్లు' అని లోకోక్తి.)

గీ. ఇలఁ [2] జెఱవ మాయ మాఁకుఁడు గలదు గాక
నోరు మాయంగ మాఁకుఁ డెందులనుఁ గలదె?

---

§ శా. పా.— 'ధర్మరాజులను మిమ్మున్' ('ధర్మరాజువంటి నిన్ను' - పూ. టీ.) 'ధర్మరాజువంటి నిన్ను నిక్కముగాఁ జెప్ప నేటికిన్' అంటే అర్థమేమో? పూ. టీ. వ్రాతప్రతిలో, 'కొండేనకు, అనగా చాడిమాటలను నిజముగా నమ్మేటందుకు ధర్మరాజులగు = ధర్మరాజులవంటి మిమ్ము' అనియున్నది. 'ధర్మరాజులగు' తంజ. పా. 'ధర్మరాజలుగు' పూ. ము. పా.

1 పూ. టీ.— 'సముద్రముచేత చుట్టఁబడిన భూమిని ఏలువాఁడా'.
భూమి చుట్టబడుట ఒక్క సముద్రముచేతనే కాదు; నాలుగు సముద్రములచేతను. 'వనరాశి' ఏకవచనమున నున్నను బహువచనార్థము నిచ్చునని పూ. టీ. కర్త యెఱుగరు. (చూ. ౧-౮౭; ౨-౧౩౯ క్రింద.)

2 శా. పా.— 'చెఱుపు.' ('చెఱవ' అని పూ. ము.)
'చెఱవ' తప్పని శాస్త్రిగారు 'చెఱుపు' అని దిద్దినారు. కాని లోకములో చెఱుపుకు మాతగాని, ఆమాతకు మాఁకుడని పేరుగాని, ఉన్నట్లు నే నెక్కడను

కొఱ లనుట కేమి సారంగధరునిమీఁద
నాకు సంశయ మొదవ దో నరవరేణ్య. ౨౪౦

టీక.— చెఱవ = పాత్ర (=కుండ) 'కుండమూయ మూకుడున్నదిగాని నోరు మూయ మూకుడున్నదా? అని లోకోక్తి.

క. ఏతన్మాత్రుఁడె చేతో
జాతారికృపాకటాక్షజాతుఁడు సుగుణా
న్వితుఁడు; తెలియక యాఁడెద
* రాతని కటువంటిగుణములా నరనాథా. ౨౪౧

టీక.—చేతో...తుఁడు.— చేతోజాత = మన్మథునికి, అరి = శత్రువైన, యీశ్వరునియొక్క, కృపాకటాక్ష = దయాదృష్టిచేత, జాతుఁడు = పుట్టినవాడు (సారంగధరుడు) ఏతన్మాత్రుఁడె=ఇంతటి సామాన్యుడా? కాడు, సుగుణాన్వితుఁడు= మంచిగుణములతో కూడినవాడు.— తెలియక ఆడెదరు = ఆతని సద్గుణసంపత్తి నెఱుగక పలికెదరు. ఆతని కటువంటి గుణములా?— (ఆతనికట్టి చెడ్డగుణములుండవని భా.)

వినలేదు. కుండకు మూత, ఆమూతకు మూకుడను పేరు లోకమున నున్నది. విదేశీయుడైన బ్రౌను, "మూకుడు An earthen platter used as a cover. శరావము. కుండమీద కప్పేది" అని వ్రాసియున్నాడు. విస్తర మెందుకు? 'చెరవ' అను పదము నెఱుఁగక శాస్త్రిగారు ప్రాచీన పాఠమును - అర్థమును గూడా చెరచినారు. 'చెరవ = పాత్ర.' అని యెల్లనిఘంటువులలోను ఉన్నది; చూడండి.

(1) సీ. 'తామ్రాది భాండముల్ దనరు బిందె యనంగ
విస్తృత తత్సంజ్ఞ వెలయుచుండుఁ
'కెరవ' యనంగను కెరవమనంగను'. (ఆం. భా. 2-245).

(2) 'చెరవము = (రూ. చెరవ) వంటకును, నీళ్ళు కాఁచుటకును ఉపయుక్తమయిన యిత్తడిపాత్రము' (శ. ర.)

(3) 'చెరవము - A brass kettle or boiler.' (బ్రౌను)

(4) 'చెంబెడు దుత్తెడు చెరవెడు బిందెడు.' (అప్ప. 5-72)

సంస్కరణవిశేషమువల్ల 'చెరవ' చెఱువులో కలసినది. ఆసంగతిని గమనింపక వావిళ్ళవారు 'చెఱువు' పాఠమునే కైకొన్నారు.

*పాఠాం— 'వాతని'

కం. చెలిమాటలకై తొందఱబడి
ఖలుఁ డని సుతుఁ దునిమితేని కైకకొఱకుఁ గా
నలకు రఘురాము ననిచిన
యలదశరథుమాడ్కిఁ బిదప నడలుదువు సుమీ. ౨౪౨

టీక.— తొందఱబడి = తొందరపడి,— అడలుదువు = శోకింతువు.

వ. అని పలికిన మొగంబులు దెలివొంది కొలువువా రెల్ల మతి మంతుం గొనియాడిరి. నృపాలుం డిట్లు నానాప్రకారంబుల మంత్రుల నొరసి యడుగ వార లాడునుడువులకు నుద్భ్రాంతలూఁగు నుల్లంబునఁ గార్యనిశ్చయం బిద్ది యననేరక యపారమోహసాగరంబున మునింగి తనలోన. ౨౪౩

టీక.— ఉద్భ్రాంతలూఁగు నుల్లంబునన్ = ఆందోళనము పొందుచున్న మనస్సుతో, — అపారమోహసాగరంబునన్ = అంతులేని అజ్ఞానసముద్రములో - మునిగి.

కం. ఇటు చూచినఁ జెలిపైఁ ద
ప్పటు చూచిన సుతునినేర మవ్వుఁ గా దనఁగా
నెటువలె వచ్చునొ మీఁదట
నటమటమో లేక నిజమొ యది యెఱుఁగముగా. ౨౪౪

టీక.— అది = ఆజరిగినకథ, అటమటమో = అబద్ధమో, లేక నిజమో?

ఆ. వె. అల్లనీళ్ళలోనిము ల్లయినది యిది
యిట్టు లనుచు నిశ్చయింప రాదు
కప్పి పుచ్చ రాదు, ఖండించి యాడరా,
దేమి సేయువాఁడ నింక ననుచు. ౨౪౫

టీక.— ¹ నీళ్ళలోని ముల్లు = తెలియరాని విషయము, కప్పిపుచ్చరాదు = లోకమునకు తెలియకుండ మరుగుపరచగూడదు; ఖండించి - ఆడరాదు = ఇది - యిట్టిది, అని నిశ్చయించుటకు వీలుకాదు. ఇంకనేమి చేయుదును? ('ఖండించుట To deside, settle, determine.' (బ్రౌను.)

---

¹ పూ. టీ. వ్రా. ప్రతిలో "నీళ్ళలోనిముల్లయినది = ఆజలములోపలనున్న పామ్మును"— అనియున్నది.

క. వ్రాలినఱెప్పలు, వెతఁ గ్రై
వ్రాలినహృదయాంబుజంబు, *వసుమతిమీఁదన్
వ్రాలినచూపులు, †మొగమున
వ్రేలుకనలు, ముక్కుమీఁదివ్రేలుం దనరన్. ౨౫౬

టీక.—వ్రాలిన ఱెప్పలు = వాలిపోయిన కనురెప్పలు, వెతన్ = దుఃఖముచేత, క్రై వ్రాలిన = వాడబారిన, హృదయాంబుజంబు = మనస్సును; వసుమతిమీఁదన్ = నేల మీద - వ్రాలినచూపులు; మొగమునన్, వ్రేలు = తాండవించుచున్న - కనలు = కోపమున్ను; ముక్కుమీఁది వ్రేలున్, తనరన్ = ఒప్పగా.

కనురెప్పలు వాలిపోగా, నేలచూపులు చూచుచు, వికలమైన మనస్సుతో, మొగమున ముడివడుచున్న కోపముతో రాజు తనలో తాను తర్కించుకొని - చింతించి, అచ్చెరువున ముక్కుపై వేలుపెట్టుకొని, యున్నాడని తా.

క. ఉన్నంత నృపాలున కని
యె న్నిటిజ్ఞుఁ డనుమంత్రి యీ మతిమంతుం
డెన్నిన ప్రకారముననే
యన్నులు చపలాతిచంచలాత్మలు సుమ్మీ. ౨౫౭

టీక.— ఎన్నిన = చెప్పిన, అన్నులు = స్త్రీలు, చపలా = మెరుపుకంటెను, అతిచంచల + ఆత్మలు = మిక్కిలి చంచలమయిన, స్వభావముకలవారు.

క. తనకల్ల తెలుపదే కద
మన కల్లలితాంగి, బుద్ధిమంతు నొకని నే
ర్పున మెల్లన రాకొమరుని
మన మెల్లను దెలిసి చూడ మన మంపఁ దగున్. ౨౫౮

టీక.— తనకల్ల = తాను కావించిన అబద్ధకల్పనము, రాకొమరుని, మనము + ఎల్లను = మనసుతీరంతయును.

వ. అనిన మతిమంతుం డందుకొని యవ్విభున కిట్లనియె. ౨౫౯

---

* పాఠాం.— 'వసుమతి నెలకొన్ - వాలుంజూపులు.'

† శా. పా.— 'మొగమున - వ్రేలంగను.' ('వ్రేలం - దన' పూ. ము. పా.) ఏమి వ్రేలంగనో? (పూ. టీ. లేదు.) 'మొగమున - వ్రేలుగనలు' అని తంజ. తా.పా. ఫావిళ్ళవారును, సూ. ని. వారును, శా. పా. నే గ్రహించినారు.

చ. మిగుల ధృఘంబు చేసి కద మీ [1]రడుగం దగఁబంపఁజెల్లు? ని
మ్మగువని [2]యింక నిక్కమగు మాటకు నిం దడిగింపుఁ, దూరకే
[3]బెగడుకుమారు నాఁడిని బెట్టఁగఁ జెల్లునె? వింట లేదె 'యిం
ట గెలిచి రచ్చ గెల్వ'మనునానుడి? నానుడినానుఁడీ చెవిన్. ౨౬౦

టీక.— నానుడిన్ = లోకోక్తిని, నా నుడిన్ = నా మాటను, చెవిన్ + అనుఁడీ = వినండి.

క. మదిరాక్షుల నమ్మకు నయ
విదుఁడవు గద వేగిరంబు వెరవరిఁ జెఱుచున్;
బదరకుమీ, లెస్స పదిం
బదిగ విచారించి సేయ మంచిది సుమ్మీ. ౨౬౧

టీక.— మదిరాక్షులన్ = స్త్రీలను, నమ్మకు; నయవిదుఁడవుగద = నీవు నీతిశాస్త్రము నెఱిగినవాడవుగదా, వేగిరంబు = తొందరపాటు, వెరవరిన్ = నేర్పరియైన వానినిగూడా, చెఱుచును. (కాబట్టి) ‡పదరకుమీ = వేగిరపడవలదు, లెస్స= బాగుగా, పదింబదిగన్ = ఒకటికి పదుసారులుగా, విచారించి చేయుట మంచిది.

'మదిరాక్షి' యనగా, మదముగప్పిన కన్నులుగల ఆడుది' అని, శ. ర. కర్త 'a woman with fascinating or bewitching eyes'— అని, ఆప్టే.

1 శా. పా.— "అడుగం - 'దగ; వేడఁ' జెల్లు" ('తగవు = న్యాయము, ఏడన్ = ఎందును' అని పూ. టీ.)

2 శా. పా.— 'యందు.'

3 పాఠాం.— 'బెగడి'.

‡పూ. టీ.— 'పదరకుమీ = కోపపడకుమీ'

'పదరు' అను క్రియకు 'కోపపడు' అను నర్థమును కలదుగాని యిక్కడ తగదు.— 'వేగిరము వెరవరినైనను చెరుచును, కాబట్టి కోపపడకుము' అనుట అసంబద్ధ ప్రలాపమనిపించుకొనును.

'పదరకుము' (= తొందరపడకుము,) విచారించి చేయుము' అను పలుకు లీక్రింది శ్లోకమునుండి యనువదితములు.

'సహసావిదధీతనక్రియా, మవివేకః పరమాపదాంపదమ్
వృణతేహి విమృశ్యకారిణం, గుణలుబ్ధా స్స్వయమేవసంపదః' —భారవి.

క. అనవుడు జనపతి యడుగం
బనిపిన నే మాయె దోసమా 'ని' ప్పనినం
తనె నోరు పొక్కదు గదా
యనిపి యటుం దెలిసి చూత మని కడు వేగన్. ౨౬౨

క. సడిసన్న పెద్దవారలఁ
గడఁకన్ దగువారిఁ బిలిచి కల్ల గలిగినన్
నుడువులవల్లనె కానం
బడుఁ గద తెలియుఁ డని పెట్టి పంపిన వారల్. ౨౬౩

టీక.— 1 సడిసన్న = పేరు ప్రసిద్ధిగల, పెద్దవారలన్ = పెద్దమనుష్యులను,

---

పదరుట = తొందరపడుట, అనుట కింకొక యుదాహరణము.

క. 'పదరిన గార్యముచెడు, సం
పద చెదరు, మహాపదలకుఁ బడపడు, 'సహసా
విదధీత న క్రియా' మను
చదువార్యులు చదువరె శశివంశమణీ?' (రాజవాహన విజయము.)

3-౨౨౭ లో, 'పదరితి నయయో' అని రాజే మొత్తుకొన్నాడు. కాబట్టి, యిక్కడ - 'పదరకుమీ = కోపపడకుమీ' అనుట తప్పు.

1 పూ. టీ.— 'సడిసన్న = చిహ్నమునుబట్టి నిజము నూహింపఁగల'.

ఇది, ఉజ్జాయింపుటీక. పూ. టీ. వారికి 'సడిసన్న' తత్త్వము బొత్తిగా తెలియదు. అందువల్లనే పలుతావుల పలురకముల అర్థములు వ్రాసినారు; చూడండి.—

(1) ౭-౭౮౦. 'సడిసన్నవారు = సన్యాసులు'.

(2) ... 'సడిసన్నవానిగాన్ = నిందితునిగా.'

(3) 3-౫3. 'ఏసడిసన్నమానిసివో = ఎట్టి యింగితజ్ఞురాలవో.'

'సడిసన్న పెద్దల సారంగధరుని, నడిగిరాఁదగు వారి నంపింపవలయు'.

(బా. శంభు. సారంగ. పు. 45.)

(4) 'సడిసన్న = అపకీర్తి - పెద్దలన్' అని శాస్త్రిగారిదే టీక.

ఇట్లు 'సారంగ' పూ. టీ. లలో 'సడిసన్న' యర్థము చాలా రసాభాసమై యున్నది. వారికేల తెలియలేదోగాని 'సడిసన్న' కావ్యములయందు బహుళప్రచారము

(వ్యవహారజ్ఞానముచే పేరు ప్రతిష్ఠల నార్జించిన పెద్దలను) పెట్టిపంపినన్ = పంపగా ('పంపు' అను నర్థమునసే పెట్టిపంపు - అను వాడుక నెల్లూరు మండలమున నున్నది.)

గల పదమే. నిఘంటువులయందును పఠితమైన పదమే. బ్రౌను పండితుడు "సడిసన్న- celebrated, famous, renouned. ప్రసిద్ధిగల - పేరుబడ్డ." అని విశదీకరించి పెక్కుదాహరణము లిచ్చియున్నాడు. (శ. ర. కర్త 'సడిసన్న'ను ప్రత్యేకముగా గ్రహింపలేదు. పొరపాటు.)

ఒక కొన్ని ప్రయోగములు.—

(భారతమునుండి).

(1) 'మన వలలుండు లావున బంటుతనమున
జను తెలుంగగ సడిసన్నవాడు' (విరాట. 3-152.)

(2) 'అని సడిసన్న యేడ్తెఱ బృహన్నలకుంగల దంబుజాననా' (విరాట.4-15.)

(3) 'శౌర్యాది గుణముల సడిసన్న యాప్రయో
ధులఁ బెల్లమర్చుటయలఘునీతి' (శాంతి. 2-284.)

(4) 'భుజగర్వమునన్ సడిసన్న పాండు భూ
వర సుతవర్గమున్' (కర్ణ. 1-246.)

(5) 'అస్త్ర విద్యావైదగ్ధ్యంబున సడిసన్న కవ్వడి వధింపనీకు వశంబగునే' (సౌప్తిక. 2-74.)

(6) 'భుజసారమునన్ సడిసన్న రాజులన్, ధనములు చాలఁ దెండని' (ఉత్త. హరి. 4-151.)

(7) 'శక్తి కుమారాఖ్య సడిసన్న కోమటి'— (దశ. చరి. 10-103.)

(8) 'సౌందర్య సంపద సడిసన్న దానవు' (హరవిలా. 4-23.)

(9) 'చలన విహీనవృత్తి సడిసన్న పరాశరుఁ డాదియైన' (పాండు. 5-212.)

(10) 'సడిసను భక్తుఁడాసూరియ చౌడయగారి ప్రసాది' (వృషాధిపశతకము. 95.)

(11) 'సడిసన్న లింగప్రసాదులు భువిని' (చరిత్ర. పుట. 165.)

(12) 'సడిసను లింగావసరములు చేసి' (బసవ. పుట. 132.)

పరా:— పూ. టీ. వ్రాతప్రతిలో 'సడిసన్న = పైగనెరిగిన గొప్పవాండ్లను' అనియున్నది.

—॰పెద్దలు సారంగధరుని విచారించుట॰—

సీ. కలనైనఁ బరకాంతఁ దలయెత్తి చూడఁడు,
[1]పఱచువారలఁ గూడి పలుకఁ బోఁడు,
మిగుల సిబ్బితికాఁడు, మొగమోట గలవాఁడు,
పలికి బొంకఁడు, బహుభాషి గాఁడు,
నేర్చినవారిని నేరనివారినిఁ
దనవారిఁగాఁ జూచువినయపరుఁడు,
కినిసి యెవ్వరిని [2]నొచ్చిన నోరఁ బలుకఁడు,
కపట మెఱుంగఁడు, గర్వి గాఁడు,

గీ. మేరమానిసి, సా, దుపకారి, సోల,
నిర్మలుం; డట్టివానికి నింద మోవ
జేసెఁగా విధి! కటకటా! దోసకారి
దయ్యమున కేడ సత్యంబు దలఁచి చూడ. ౨౬౪

---

[1] శా. పా.— 'పడుచువారలఁగూడి నడువఁబోఁడు' ('పడుచు...పలుకఁబోఁడు' అని పూ. ము.)

'పఱచువారల' అని సరియైన పాఠము. తంజ. మద. వ్రాతప్రతులలో నున్నది. పఱచు = ప్రల్లదుడు, అనుటకు.—

సీ. "పఱచుటామని యెంత పస్వులిడునో." (వసు. 3-151.)

సీ. "తఱిఁద్రొక్కి యున్న యీ తళిదంద్రుఁలం జాల
పఱచవై సంతోష పఱచవైతి." (పాంఁడు. 3_36.)

క. "భీష్మకొనిపోయిన దా, నిం బరచుం గైకొన ధ, ర్మంబే కన్యాత్వమెడలె మగుహా నీకుఁ." (భా. ఉద్యో. 4-278.)

[2] శా. పా.— 'నొచ్చెడుమాట.' ('నొచ్చిననోర' పూ. ము; తంజ. మద. వ్రాతప్రతులు.)

'నొచ్చిననోరు' జాతీయము. 'నొచ్చిన నోరెత్తడు' అని లోకవ్యవహారము. కవుల ప్రయోగములును కలవు.— "సీ. చక్కనివారిలోఁ జక్కనివాడు దాఁగడుఁ చిన్నగాని వేగంబువీడు, బంటు నొచ్చినోరఁ బలుకండు నెఱవాది." (ఉ. హరి. 5-278)

టీక.— పఱచువారలఁ గూడి = ప్రల్లదపు జనులతో కలసి, పలుకఁబోఁడు = సంభాషణమైనను చేయడు. సిబ్బితికాఁడు = సిగ్గరి, బహుభాషికాఁడు = అధిక ప్రసంగి కాడు. కినిసి = కోపించి, ఎవ్వరిని, నొచ్చిన నోరఁబలుకఁడు = పరుషపుమాట లనడు, మేరమానిసి = మర్యాదకలవాడు. సాదు = శాంతుడు. † గోల = అమాయికుడు, దయ్యమునకుఁ = దైవమునకు.

గీ. అనుచు దమలోనఁ గడు నొచ్చుకొనుచుఁ * బనుల
జోక $ సొగసూను నారాజ సూనునగరి
కేఁగి యువరాజునకుఁ దమ్ము నెఱుక సేయుఁ
డనిన నవసరములవారు నపుడె పిలువ. ౨౬౫

టీక.— నొచ్చుకొనుచుఁ = పరితాపపడుచు, పనులజోకఁ = నగిషీ పనుల చెలువముచేత, సొగసూను = సౌందర్యమును వహించియున్న [= నగిషీపనుల మెరుగులచేత మిక్కిలి అందముగానున్న] రాజసూను నగరికిఁ = రాజకుమారుని మేడకు, అవసరములవారు = ద్వారపాలకులు.

క. చని కని మ్రొక్కిన మితపరి
జనయుతుఁ డగు రాజసుతుఁడు సవినయమతి యై
తనగద్దెసరస నుచితా
సనయుక్తులఁ జేసి యనుఁ బ్రసన్నాననుఁ డై. ౨౬౬

టీక.— మితపరిజనయుతుఁడు = కొలదిమంది సేవకులతో కూడియున్నవాడు, ప్రసన్నాననుఁడు = ప్రీతిచే వికసించిన ముఖముకలవాడు.

ఇంకొక విశేషము.—'కినిసి...నొచ్చెడు' అనుపాఠమున లక్షణదోషముకూడా ఉన్నది. కావున ఆపాఠము తప్పు.

† పూ. టీ.— 'గోల = పసివాడు.'— 'గోల' యనగా అమాయికుడుగాని పసివాడు కాడు. "విప్రవరుండు గోలయుం బాలుఁడుగాన నప్పటికిఁ బైఁబడఁ గొంకనో కాక" (మను. 3-85)

* శా. పా.—'పనులసోగ.' ('పనులసోగ=పనులయొక్క చెల్వము' అని పూ. టీ.) 'సోగ'కు చెల్వము - అనేయర్థము లేదు. చెల్వమను అర్థముగల పదము 'జోక' గాని 'సోగ' కాదు. "సోయగంబు సొబగు జోకమురువు కొమరు." (ఆం. భా. 3-41.) పూ. ము. నవ, తంజ. ప్రతులలోను పాఠము 'జోక' అనియేయున్నది.

$ శా. పా.— 'సొగసును గలనృపసూను' ('సొగసూను నారాజసూను' పూ. ము. తంజ ప్రతులు.)

ఉ. వచ్చినకార్య మేమి జనవల్లభుఁ డంపఁగ నన్నుఁ బిల్వఁగా
వచ్చితిరో? తగుల్గలుగు వారలకై మనవుల్ ఘటింపఁగా
వచ్చితిరో? వచింపుఁ డని వారల సారెకు వెల్లదమ్ములన్
మెచ్చనికన్నులన్ బెదరుమేకొననెమ్మొగమూఁచిపల్కినన్ ౨౬౭

టీక.— తగుల్గలవారలకై = స్నేహితులు - బంధువులు అగువారికొరకు. మనవుల్ ఘటింపఁగాన్ = సిఫారసులు చేయుటకు, వచ్చితిరో?

ఉ. భూరమణుండు మీకడకుఁ బొమ్మన వచ్చితిమయ్య; యెయ్యెడన్
మీరలు రాజు[1] కంటె నినుమిక్కిలి మా, కనురక్తిమై మమున్
గౌరవ[2]లీలఁ బ్రోతు, రటు గావున నొక్కటి విన్నవింతు మో
భూరివివేక, వీరి నటు పొమ్మనుఁడా యని యేకతంబునన్. ౨౬౮

క. ఒకయించుక మదిఁ గొంకుచు
ముకుళితహస్తు లయి వినయమున 'రాజకుమా
రక వెఱచి చెప్పదుమొ? వెఱ
వక చెప్పుదుమో?' యటంచు వారలు పలుకన్. ౨౬౯

క. ఇది యేమో యని యెదవడి
యదవద యై గుండె భగ్గు మని తల్లడపా
టొదవఁగఁ బలుకుల దీనత
గదురఁగ 'నది యేమి దెల్పఁగదరయ్య' యనన్. ౨౭౦

టీక.— ఎదవడి = భయపడి, గుండె, † అదవదయై = చెదరి.

సీ. అవనీతలేశుఁ డల్లవనీతలమునకు
మొన్న వేఁటాడంగఁ జన్నపిదప,
నంగజాలలు గా దనంగఁ జాలఁ జలమ్ము
మీఱ మొక్కలమున మీర లలుకఁ
బారువమ్మును బట్టఁ బాఱునెవమ్మున
రాణివాసముఁ జొచ్చి, క్షోణిపతికిఁ

† పూ. టీ.— 'అదవద = కలత'

'అదవదయై' అన్నప్పుడు 'అదవద' విశేషణముగాని 'విశేష్యము' కాదు. కాబట్టి 'కలత' అని టీక వ్రాయుట తప్పు.

ప్రాణపదం బైనయేణాక్షిఁ జిత్రాంగిఁ
గనుఁగొని మోహంబు పెనఁగొనంగఁ

గీ. దమకమునఁ బట్టినా రని తమ కడలుచు
నాపడంతుక దెల్పినఁ గోపగించి
† మిమ్ము నిది యంతయును నిక్కమమ్ముగాఁగ
నడిగి రమ్మనె నిప్పు డప్పుడమి ఱేఁడు. ౧౭౧

టీక.— అవనీతలేశుఁడు = రాజు, అల్ల, వనీతలమునకుఁ = అడవికి — అంగ జాలలు = అంతఃపురపు కావలివాండ్రు.— 'మిక్కిలమునఁ = సాహసమున,— తమకుఁ = రాజుగారికి, అడలుచుఁ = ఏడ్చుచు, ఆపడంతుక - తెల్పినఁ.—

చ. అనిన నమశ్శివాయ యని యక్కట యెక్కడనుండి సంభవిం
చెను వినరాని పాపమిది చెల్లరె! మాయలు వన్ని యీవిధం
బున నలయింతి నాపయిని[1] మోపెను నేరమి? [2] యిట్టి పల్కులే
వినవలసెం గదా యిపుడు వీనుల [3] నే మనువాఁడ [4] నిందుకుఁ.

క. ఆయమ్మ యాగ్రహం బెడఁ
బాయక ‡మరుఁగుపడ విన్నపముచేసిన భూ
నాయకుఁడిది యాఁ గా దన
కీయెడ నామీఁద నాగ్రహింపం దగునే? ౧౭౩

టీక.— మరుఁగుపడ విన్నపము చేసినఁ = కప్పిపుచ్చి చెప్పినను.—

గీ. తల్లి నామీఁద నఁట, లేనితప్పు మోపె
నఁట, యఁల యనుంగుఁదండ్రి దా నదియె నిశ్చ
యంబు సేసె నఁట, యిఁకఁ గా దన్నఁ బోనె?
యేరి నన నేల కల్లరి నేనె యగుదు. ౧౭౪

టీక.— కల్లరిఁ = అబద్ధమాడినవాడను.

---

† శా. పా.— 'మమ్ము'

1 శా. పా, 'బూన్చెను.' 2 'యింతరోతయుఁ' 3 'కే మనువాఁడ,' 4 'దీనికిఁ'.

‡ శా. పా.— 'నామీఁద' ('మరుఁగుపడ' - తంజ - ప్రతులు.)

క. నాపాలిటిదైవముగా
భూపాలుఁ దలంతు నేను బొరపొచ్చెము లే
† కేపట్లం జిత్రాంగిని
నాపినతల్లిని దలంతు నాతల్లివలెన్. ౨౭౫

టీక.— ఏపట్లన్ = ఎప్పుడును.

క. ఇది యిటువలెఁ గా కెన్నఁడు
నెదలో, [1] నొండొక విచార మే నెఱుఁగమి కా
మదనారియె సాక్షి; యింకం
బదివేలును నేల పనికి మాలినమాటల్ ? ౨౭౬

ఉ. ఏ నిఁక నేమి సెప్పిన మహీపతి బొంకుగ నెంచు నెందు 'రా
జానుమతంబు ధర్మ' మని యందురుగదా బుధు; లైననేమి 'యె
ద్దీనె నటన్నఁ గొట్టమున నేర్పడఁ గట్టు' మటన్నచందమే
కానఁగనయ్యె నొక్క-యుపకారముసేయుఁడు మీరలీయెడన్. ౨౭౭

టీక.— రాజానుమతము ధర్మము = రాజు ఏది ధర్మముగా భావించునో అదే ధర్మము, 'ఎద్దీనిందంటే కొట్టములో కట్టివెయ్యమన్నట్లు' అని లోకోక్తి - విచారశూన్యవర్తనమని భావము.

క. మీమది శంకాతంకం
బేమియు లేక సభవార లెల్ల వినంగా
నామాటలుగాఁ గొన్ని మ
హీమండలవిభునితోడ నెఱిఁగింపఁ దగున్. ౨౭౮

క. మండలపతి తప్పొప్పులు
రెండు విచారించి తగినరీతి స్నీతిన్
దండన సేయఁగఁ దగు ను
ద్దండము సేయంగ శుభము దలకొన దెందున్. ౨౭౯

---

† శా. పా.— 'కీపట్లం' ('కేపట్లం' - తంజ - ప్రతులు.)
పినతల్లిని తల్లివలె తలచుట 'ఈపట్ల' మాత్రమే కాదు. కావున శా. పా. సరికాదు.

[1] శా. పా.— 'గొండొక' ('నొండొక' పూ. ము. తంజ. ప్రతులు.)

టీక.— ఉద్దండము = అక్రమదండనము, చేయఁగన్ = చేసినయెడల, శుభము తలకొనదు = మేలు కలుగదు (కీడు కలుగునని భా.)

అక్రమదండనము నరకహేతువనియు శాస్త్రము:—

"అదండ్యాన్ దండయన్‌రాజా - దండ్యాంశ్చై వాప్యదండయన్
అయశోమహదాప్నోతి - నరకం చైవగచ్ఛతి."

గీ. మీర లన్నిట నడిసన్నవారు దెలుప
వలదొకో నన్ను నడిసన్నవానిఁగా నొ
నర్చుటకు? దైవసన్నిధానమునఁ బెట్టి
నిజము సేయించి పిదప మన్నింపు మనుఁడు. ౨౮౦

టీక.— మీరలు = మీరు, అన్నిటన్=సర్వవిషయములను, [1]నడిసన్నవారు= పేరుపొందినవారు (సమర్థులని - భా.) కావున - నన్ను - [2]నడిసన్నవానిగాన్— నడి = అప్రతిష్ఠ, చన్నవానినిగాన్ = (పోయిన) లేనివానినిగా, (అనిందితునిగా) ఒనర్చుటకు. (రాజుతో) తెలుపవలదొకో? (అనగా మీరు ధర్మాధర్మవిధిజ్ఞులు కావున నాకుగలిగిన యీ అపకీర్తి తొలగునట్లు - నా నిర్దోషిత్వము రాజుమనసున కెక్కునట్లు చెప్పవలదా? అన్నమాట.) దైవసన్నిధానమునఁబెట్టి = దేవునియెదుట నిలువబెట్టి, నిజముసేయించి = ప్రమాణముచేయించి, పిదప, మన్నింపుమనుఁడు = నాయందు దోషము లేదని తెలిసిపిమ్మట నే - మన్నించుమనండి.

---

[1]పూ. టీ.—నడిసన్నవారు = సన్మార్గులు.
మీరు అన్నిటను సన్మార్గులు. అనగా, అర్థమేమో?

[2]పూ. టీ.—'నడిసన్నవానిఁగాన్ = నిందితునిఁగా,'
రాజు తనను 'నిందితునిఁగా' భావించునట్లు సిఫారసుచేయవలసినదని సారంగధరు డా పెద్దమనుష్యుల నడిగెనట! ఎంతటి యవివేకియైనను అట్లడుగునా? అసలు అడుగవలసిన అక్కరయేమి? ఇప్పుడు రాజు తన్ను 'నిందితునిగా' భావించియే యున్నాడుగదా?

(నడిసన్ననుగూర్చిన వివరములకు ౨౬౩ పద్యముక్రింద చూడండి.)

గీ. అనఘమతులార నన్నుఁ జిత్రాంగియెదుట
నునిచి [1] తారకాణించంగఁ [2] గనుక నట్టి
కల్ల నావల్ల గోరంత గలిగె నేని
యాజ్ఞ కే నర్హుఁడను జుమీ యని యనుండు. ౨౮౧

టీక.— తారకాణించంగఁగనుక = దృష్టాంతపరిచిన మీదట గూడా. ఆజ్ఞకు = శిక్షకు.

---

1 శా. పా.— 'తారకాణింపంగ'

పూ. ము. నను, తంజ. మద. వ్రాతప్రతులలోను, పూ. టీ. వ్రాత పుస్తకమునను, 'తారకాణించు' అను పదము క్రింద, శ. ర. లోను - 'తారకాణించంగ' అను పాఠమే యున్నది. 'చంగ' అనుట తప్పని శాస్త్రిగారు 'పంగ' అని సవరించినారు. సవరింపన క్కరలేదు. (చూ. ప్రౌఢ. క్రి. 16.) చ కారమునకు పకారము రామికి శ్రీ గిడుగువారు చూపిన ప్రయోగాలు 64. (చూ. బాల. శర. పు. 166-167). అంతదూర మెందుకు? ఈ గ్రంథముననే (3-185) 'ఓర్చు - ఈ, దేర్చు' అని ప్రాసస్థానమున ప్రయోగమున్నది. కావున 'చంగ' అనురూపము కవికి సమ్మతము. అది గమనింపక పడదిద్దుట పాడిగాదు.

2 శా. పా.— 'గనఁగ'

పూ. ము. నను, అన్ని వ్రాతప్రతులలోను, పూ. టీ. వ్రాతపుస్తకమునను, శ. ర. లోను గూడా తారకాణించంగ - గనుక' అని యున్నది. 'గనుక' అనుట సరికాదని 'గనఁగ' అని దిద్దినారు. చాలతప్పు. ఆశాస్త్రిగారైనను 'కనుక' అనుపదము నెరుగనివారుకారు - వారి, ఒక్క నాగానందములోనే కనక - కనుకలు కలిసి మొత్తం 49 - కాబోలు - ఉన్నవి. కాని అవి యన్నియు 'కాబట్టి' అను అర్థమున వాడబడినవే. 'తారకాణించంగఁ - గనుక' అనుచోట 'కనుక' కు 'కాబట్టి' అని అర్థము కాదు. అది యొక జాతీయమైన ప్రయోగము. దాని రుచి తెనుగు వారికే గాని యితరులకు తెలియుట కష్టము. కవులిట్లు ప్రయోగించి యున్నారు.—

(1) "భూసుతకోసమేఁ గనుక బొంకితి నేనియుఁ బెద్దకాలముం
జేసిన నాతపంబు రహిఁ జెందక నిష్ఫలమౌ." (ఉ. రా. 8-86).

(2) "ఎడలేదు వేష్టువ లిటరమ్మ మ్ముట్టెదు
గనుకఁ బ్రాతస్స్నానమునకు వలయు." (మల్ల. విప్ర. 3-77.)

క. కాదే వినుఁ డొక్కటి యిం
[1]కాదేవినె 'గలది గలిగినట్లు దెలుపు నీ
పై దే నేరము జుణిఁగిన
గా' దని యడుగు మనుఁ డామె [2]గట్టిగఁ [3]దెలుపున్.

టీక.—నీపైదే నేరము = తప్పేమో నీదిగానే యేర్పడుచున్నది. §జుణిఁగినవ్ కాదు = ఇప్పుడు నిజము చెప్పుటకు జంకి = వెనుదీసి ప్రయోజనములేదు. కలది కలిగినట్లు = ఉన్నది ఉన్నట్లు తెలుపు, అని, ఇంకా, ఆదేవినే = ఆచిత్రాంగినే, అడుగుమనుడు, ఆమె, గట్టిగన్ = స్పష్టముగా, తెలుపున్ = తప్పక చెప్పును.

---

(3) "బింబోష్ఠి నేఁ గన్కొఁ బీతాంబరముసైన
మెఱసి యుండుదుగదా మేనినిండ." (భాగ. 10 - ఉ. 212.)

సంస్కర్తలు తమకు తెలియని వన్నియు తప్పులే అనుకొని ప్రాచీన భాషా ప్రయోగములను దిద్దివేయుట భాష కపకారము చేయుట యగును గదా!

1 శా. పా.—'దేవిని' (ఇదే పూ. ము. శ. ర. పా.)

'ఆదేవినే' అని ఏవకారముండుట అవసరము. లేనిచో అర్థసౌభాగ్యమంతరించును. ఏవకారసహితపాఠము తంజ. ప్రతిలో ఉన్నది.

2 శా. పా.—'ఆమెఁ గట్టిగ'

'గట్టిగ' అను పదము సరళాదిగదా? మరి 'గ'కు ముందు అరసున్న యెందుకు? అచ్చుపొరపాటంటారా? అయితే వావిళ్ళవారును - అరసున్నతో ముద్రించినారే; అందుకు గారణమేమి? పెద్దలాలోచించండి.

3 శా. పా.— 'తెలుపన్'.— అంటే అర్థమేమో పూ. టీ. లేదు. శాస్త్రి గారినిబట్టి వావిళ్ళవారును 'తెలుపన్' అనియే అన్నారు. పెద్దప్రమాదము. పూ. ము. నను, తంజ. ప్రతులలోను శ. ర. లోను గూడా 'తెలుపున్' అనియేయున్నది. ఎందు కుండదు?

§పూ. టీ.—'జుణిఁగినన్ = డాఁచిన'

'జుణుఁగు'—అకర్మకక్రియ; 'డాఁగు' అని యర్థము. 'డాఁచిన' అని సకర్మ కార్థము చెప్పుట తప్పు. శ. ర. కర్త 'జుణుఁగు' కు 'వెనుదీయు' అను అర్థముచెప్పి - ఆయర్థము కీపద్యమునే చూపినాడు.

ఇంకా + ఆదేవి = ఇంకాదేవి.—

'ఇంకను' లోని 'ను' లోపించుటచేత పూర్వస్వరమునకు దీర్ఘము కలిగి 'ఇంకా' అయినది. (వివరములకు, చూ. బాల. శర. పుట 126.) 'ఇంకా' సరసకవిసమ్మతమైన రూపమే. ఒక్క ప్రయోగము.—

క. "పంకజముఖి బిగి కౌఁగిటఁ
బొంకముగా సురతకేళిఁ బొసఁగించునెడన్
ఇంకా మఱి యింకా మఱి
యింకా మఱి యన్నమాట యింకా మఱవన్"

—చాటువు.

క. [1] అటమీఁదట జగదీశ్వర
ఘటనం బెటు లుండె నటులఁ గా కుండదుగా,
యి టనుం డని, వారికి నా
దటఁ దాంబూలంబు లిడి, యతం డపు డనిపెన్. ౨౮౩

టీక.— అటమీఁదటన్ = ఆపైన, జగదీశ్వరఘటనంబు = భగవంతుని యేర్పాటు, ఆదటన్ = ప్రీతితో.

---

[1] శా. పా.— 'అటుమీఁదట.' (ఇది గుజిలీ పాఠము.)

'అటమీదట' తంజ. పా. ప్రాచీన కృతులలో - అటమీఁద; ఇటమీఁద; అటమున్నె - అటకమున్నె; అనియే గాని 'అటుమీఁద; ఇటుమున్నె అటుకుమున్ను - ఇటుకుమునుపు' అను వాడుక కనబడదు.—

వ. 'అటమీఁద నీవ యెఱుంగుదు.' (విరాట. 2–61.)
వ. 'ఇటమీఁద నాకుం దెలియదనిన.' (ఉద్యో. 1–102)
క. ఆజికి నిటమీఁద నెవ్వరాధారంబో.' (భీష్మ. 1–63.)
క. 'ఓరీ యిటమీఁద నూరకుండుము జగతిన్.' (భాగ. 9–436.)
గీ. 'వారికి నటమున్నె యిచ్చెఁ జంద్రార్ధమౌళి.' (భీమ. 6–69.)
ద్వి. 'ఇట క్రిందిమాటలకేఁ దప్పఁబట్టు.' (బసవ. పు. 125.)
చ. 'అదెయొక యల్పసైన్యమట యావల.' (విరాట 4–245.)
సీ. 'అరుణోదయము కాక యటకమున్న' (కాశీ. 7–131.)
క. 'కొట్టువడి యటకమునుపనె.' (మను. 4–124.)
('అటకమునుపనె = అంతకుముందే' జూ. టీక.)

వారివీరి ప్రయోగము లెందుకు ? మూలగ్రంథమయిన నవనాథ చరిత్రలో 'అటమీఁదఁ బరమేశు నాజ్ఞ యెట్లుండెనో' (పుట. 64) అనియే యున్నది.

శా. [1]దాక్షిణ్యాకరమూర్తి షోడశమహాదానాదిధర్మక్రియా
దక్షా యాశ్రితదీనరక్షణకళాధౌరంధరీసత్కృపా
వీక్షా శాశ్వతకీర్తివైభవరమాభృచ్ఛ్రీశసింహాసనా
ధ్యక్షా దుర్మదరాట్కిరీటదలనైకాక్షేయకాక్షేయకా. ౨౮౪

క. [2]యాచనకవినుత వనితా
సేచనకతనూవిలాస శృంగారకళా
సూచనకమ్రకవిత్వా
లోచనకందళితహర్ష లోలుపహృదయా. ౨౮౫

స్రగ్విణి

[3]దుగ్ధవారాశివిద్యోతికీర్తి సుధా
భుగ్ధురీణామనాగ్భోగవర్తీ దయా
దృగ్ధుతాశేషధాత్రీమరున్నిస్వతా
స్నిగ్ధసారస్వతస్నిగ్ధసారస్వతా. ౨౮౬

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధ ప్రసిద్ధ వాగ్వైభవ సుధాసారజనితయశోలతాంకూర చేమకూర లక్ష్మణామాత్యకుమార సమారాధితబుధసమాజ వేంకటరాజప్రణీతంబైన సారంగధర చరిత్రంబను మహాప్రబంధంబునందు ద్వితీయాశ్వాసము.

ఇది శ్రీకింకవీంద్రఘటాపంచాననేత్యాద్యనేకబిరుదవిఖ్యాతవిద్వత్కవీశ్వరతిరుపతివేంకటేశ్వరకృపాపాత్రచ్ఛాత్ర కాశ్యపసగోత్ర దీపాలాన్వయ పవిత్ర సరస్వతీనృసింహపుత్ర రాజలక్ష్మీకళత్ర ప్రౌఢప్రబంధపఠనరచనాధురీణ పిచ్చయశాస్త్రి ప్రణీతంబును, 'జితకాశి' నామకంబును నగు సారంగధర చరిత్ర టీక యందు ద్వితీయాశ్వాసము.

1-3 పద్యములు 'విజ' ద్వితీయాశ్వాసాంతమునను 2 వది ప్రథమాశ్వాసాంతమునను నున్నవి.

శ్రీ

సారంగధర చరిత్రము

తృతీయాశ్వాసము

శ్రీ ధుర్యశౌర్యధైర్య
క్ష్మాధరమూర్ధన్య యాదిగర్భేశ్వర వి
ద్యాధిక వితరణదీక్షా
రాధాసుత యచ్ముతేంద్ర రఘునాథనృపా. ౧

వ. అవధరింపు మివ్విధంబున నవ్వసుంధరావరకుమారుం డగు సారంధరుండు మంత్రిపుంగవుల ననిచి యనివార్యధైర్య ధురంధరుండై యుండె నంత.

చ. అనిపినఁబోయి వారు † నతులై, యతులైకవినీతరీతి ని
ట్లని; 'రవధారు, ధారుణి ‡తలాధిప శేఖర, స్వామియానతిం
బనివిని యక్కుమారుఁగని మామదిలో ననుమానమెల్లఁ బో
వను విశదంబుగా * నడిగి వచ్చితిమయ్య యనేకభంగులన్. ౩

టీక.— నతులై = నమస్కరించినవారై ("నతుఁడు-One who is prostrate.' బ్రౌను.) అతుల...రీతిన్ = సాటిలేని మంచి వినయముగల వారి పద్ధతితో (=మిక్కిలి వినయముతో) ఇట్లనిరి; ధారుణి ... శేఖర = రాజశ్రేష్ఠా, అవధారు = చిత్తగింపుము. ('అవధారు - Oh Listen! O give ear' బ్రౌను.) స్వామి ఆనతిన్ = తమ ఆజ్ఞ ప్రకారము, పనివిని = పోయి, మదిలోని + అనుమానమెల్లన్, పోవన్ = తీరునట్లుగా, విశదంబుగాన్ = స్పష్టముగా.

---

† శా. పా.— 'నతులైకవినీతిని నీతిదోఁప' (ఇదే పూ. ము. పా.)
'అతుల ఏక వినీతిన్=సాటిలేక ముఖ్యమయిన వినయముతో అని' పూ. టీ.

‡ శా. పా.— 'నయంబున నేలెడి సామియానతిం, బనిచిన'. ('రయంబున నేలెడి...' పూ. ము. పా.)

* పాఠాం.— 'ఁదెలిసి'

క. † ఔధన్యుఁడు; గాఁ డన్యుఁ, డ
సాధారణుఁ డతఁడు; దైవసన్నిధి ‖ నిదగన్
శోధన చేసినఁ * గాని, య
శోధన యొం డొకటి దలఁపఁ జొప్పడ దింకన్. ౮

టీక.— ధన్యుఁడు - ఔన్ = (సారంగధరుఁడు) పుణ్యమూర్తి అగును (గాని) అన్యుఁడు కాఁడు.— శోధన = ప్రమాణాదులచేత నగు పరీక్ష, ('యశోధన' అను సంబోధనముచేత, 'తొందరపడి అక్రమ మొనర్చినయెడల యశోధనమునకు హాని వచ్చును; జాగ్రత్త' అని హెచ్చరిక.)

క. మనవిగల దొకటి 'చిత్రాం
గినె [1]యీమాఱు బెదరించి కినుకన్ 'నీవం
కనె [2]తప్పిది, గట్టిగఁ జెపు
మన నృపుతోఁ '‡దాన తెలుపు' నని యతఁడనియెన్. ౯

టీక.—తాన తెలుపున్ = తానే చెప్పును.

---

† శా. పా.— 'ఆ ధన్యుఁడు గాఁ డన్యుఁ; డ సాధారణుఁ డతఁడు';
వారు భావించిన యర్థమేమో? (పూ. టీ. లేదు.) – 'సాధన్యుఁడు' పూ. ము. పా.; 'ఔధన్యుఁడు' తంజ. పా. (మూడుప్రతులలోను ఈపాఠమే యున్నది.)

‖ శా. పా.— 'నతనిన్'

దైవసన్నిధిని - శోధనచేయవలసినది 'అతని' నొక్కనినే కాదు; చిత్రాంగిని కూడాను. "ఆమెను నన్ను దేవాలయంబునను, నేమించి మాటాడ నేరుపరయ్య" అని బా. శం. అనువాదము. (చూ. పు. 49.) కావున శా. పా. సరికాదు. 'సన్నిధిని తగన్' అని తంజ. తా. పా.

* శా. పా.— 'గాక' (ఇది పూ. ము. పా.)

'గాని' తంజ. పా. "...సన్నిధి, బరిసెనఁబున దిబ్బఁ బట్టించిగాని, యొండు విచారంబు లూహింపఁగాదు." (నవ. పు. 65.)

[1]పాఠాం.—'యీమఱుమూఁదలంచి' [2]'తప్పగునిజము దెలుపు'

‡ శా. పా.—'దానఁదెలుపు'

'తానన్ - తెలుపు' అనుటలో అర్థములేదు. కావున ఆపాఠము తప్పు. అయితే ఏమి? శాస్త్రిగారి వ్రాతమీది విశ్వాసముచేతను - తప్పని త్రోసివేయు టకు ధైర్యములేకను వావిళ్ళవారుకూడా 'తానఁదెలుపు' అనియే ముద్రించినారు. పూ. ము. లో 'తానతెలుపు' అని సరిగానే యున్నది.

—• రాజు మంత్రులు చిత్రాంగి నదలించి యడుగుట •—

చ. అన విని మంచిదే యని నృపాగ్రణి వారల నెల్ల వెంటఁ దో
డ్కొని వెస రాణివాసమునకుం జనినం గని, నాతి సెజ్జ ది
గ్గన దిగి జాళువాపసిఁడికంబము †చెంగట నిల్చి, ముగ్ధచా
డ్పున వసివాళ్లు వాడు మొగముం గదియంగ ముసుంగు$దార్చుచున్.

టీక.—ముసుంగు = మేలుముసుగును, కదియంగన్ - తార్చుచున్ = సవరించుకొనుచూ.

క. కొనగోరఁ దీసి కాటుక
కనునీరు [1]చిటుక్కు మనఁగ గడ మీటుచు వం
చినతల యెత్తక యుండెడు
సన్నృతోదరి కనిరి రాజనుమతి వారల్. 2

టీక.—చిటుక్కు మనఁగన్ = చిటుక్కు అని శబ్దమగునట్లు, కడమీటుచున్= పోఁజిమ్ముచు.

---

†పాఠాం.— 'చాటున.' $ శా. పా.— 'దాల్చుచున్' (దాల్పుచున్' పూ. ము. పా.) 'దార్చుచున్'; 'దార్పుచున్' తంజ. పా.

ముసుగును అప్పుడు తాల్చినదనుటకంటే - తాల్చియున్న ముసుగును సవరించిన దనుట సరసముకదా?

'తలకొంగు సవరించి తలుపోరచేసి' (బా. శం. పు. 50.)

'ఒనర హేమ స్తంభమూఁతగా నిలిచి
ముసుఁగుడగ్గఱదిగిచి ముగుదచందమున.' (నవనాథ. పు. 65.)

1 శా. పా.— 'చుటుక్కు.' (ఇది పూ. ము. పా.)

సరియైనరూపము 'చిటుక్కు.' (చూ. శ. ర.) "చిటుకు or చిటుకుపోటుకు slightly, with a low soft sound- చీమ చిటుక్కుమంటే నిద్రలేస్తాడు." (బ్రౌను.)

(1) 'చెవిదార్చి విను చీమచిటుకన్న' (మను. 4-16)
'పిపీలిక చిటుక్కుమని చప్పుడు చేసినప్పటికిన్ని'—అని, జూ. టీక.

(2) 'ఇటులనిమిత్తము మెట్టెలు
చిటుకు చిటుక్కనఁగఁ దిరుగు శిస్తుగవగతోన్.' (హంస. 5-25.)

మ. వనజాతేక్షణ, కేళికాకలరవవ్యాజంబునన్ వచ్చి, ని
న్నను సారంగధరుండు $ నీయాయతులసౌందర్యంబు వీక్షించి, మో
హనిమగ్నుం డయి బల్మిఁ బట్టె, నని మీ రన్నా రటం, చెల్లరు
న్వినఁగాఁ బల్కి కుమారునిం దెలిసి రండీ యంచు రాజంపినన్. ౮

టీక.— కేళికాకలరవవ్యాజంబునన్ = ఆటపావురము నెపమున.

వ. మే మానృపాల † బాలుపాలికింజని తద్వృత్తాంతం బంతయు నెఱింగించి. ౯

శా. 'ఏరా యోరి వివేకహీనమతి ద్రోహీ నందనుం డంచు ని
న్నారా నమ్మిన దంతయుం గలిగె ‡ నే రంతఃపురీసీమకుం
బోరో, రారొ, కొమాళ్ళు? వావివరుసల్ బుద్ధిన్ విచారింపకే
గారాబుంబినతల్లిఁ బట్టితివి యోగ్యంబే నినున్ జూడఁగన్. ౧౦

---

(3) 'ఇటువంటయ్యలె కారా
చిటుకుమనకయుండ సంచెచీఁకటివేళన్.' (వైజ. 2-18.)

(4) 'చీమచిటుకుమన్నఁ జిమ్మెటబుట్టిన్న.' (వేం. పంచ. 4-247.)

(5) 'యుంధరునిబంధము చిటుకనకుండఁ దెగఁగొఱికెను."

(గిడుగువారిప్రతి) మిత్రలాభము. పు. 46.

ధ్వన్యనుకరణములకును సంప్రదాయమున్నది. ఒక భాషలోని సంప్రదాయము లింకొకభాష వారి కన్నేండ్లు చదివినను అంతుపట్టవు.

$ శా. పా.— 'నీయతుల...మీరన్నారటంచు.' (ఇది గుజిలీ పాఠము.) ఇందులో భిన్నవచనతాదోషమున్నది. 'మీయతుల...' అని, తంజ. పా.

† శా. పా — 'నృపాలుకడకుంజని' (ఇదియును గుజిలీ పాఠమే) సారంగధరుడు నృపాలబాలుడుగాని నృపాలుడు కాడు. 'నృపాలబాలుపాలికి' తంజ. పా.

‡ శా. పా.— 'నెందైన న్నగరిలోనికిం బోరో' (ఇదియును గుజిలీపాఠమే.)

క. అని యనుఁ డని యినుఁ డాగ్రహ
ముున సంగారకునిచందమున మండుచు నుం
డిన వాఁడని; గట్టిగఁ జెపు
మని మే మెంతయును దూఱ నతఁ డిట్లనియెన్. ౧౧

టీక.— ఇనుఁడు = రాజు, అంగారకుని చందమునన్ = అగ్నివలె. (అంగారకము = అగ్ని, మహాద్యుతియుచే, — 'అంగారకుడు.' చూ. భా. తత్స. 61.)

మ. అమరంగాఁ దనమీఁది నేర మిపు డాహా నాపయిన్ † మోపి, తం
డ్రిమనం బిట్లెడ సేసెనే! యయినఁ గానీ గట్టిగాఁ దెల్ప నా
యమనే యింకొకమాఱు మీ రడుగుఁడీ యన్నాఁడు; గాఁగాను దో
సము సు మ్మెందు నిరాపనిందలు గడించం; దెల్పు నికృంబుగన్.

టీక.— మోపి = ఆరోపించి, తంద్రిమనంబు – ఇట్లు, ఎడచేసెనే = చెడగొట్టినదా? నిరాపనిందలు = వట్టి తప్పులు. గడించన్ = ఘటించుట, దోసము;

ఈగ్రంథమున 'గడించు' ధాతువు 'ఘటించు' అను అర్థమున రెండు, మూడుమార్లు వాడబడినది. కవి ఈ వాడుకను గౌరన నుండియే గ్రహించినాడు.

'ఆయమ్మ నామీఁద నాగ్రహంబునను – ఈ యుపాయము గడియించినదైనఁ జేకొని తన కింత చెవి నాననేల?' (నవ. పుట. 64.)

---

† శా. పా.— 'నాపయిం-జూపెఁ,...బిట్లెడ సేసెనే' (ఇది పూ.ము.పా.) తంద్రిమనము నెడసేయుట నేరముఁజూపికాదు; మోపి. కావున 'నేరముఁ జూపె' అనుట తప్పు. అది యట్లుండగా, తన మీది నేరమును నాపయిని 'మోపి' అనుట సంప్రదాయముగాని 'చూపి' అనుట సంప్రదాయముకాదు. – 'నాపయిన్ మోపి' అనియే తంజ. పా.

'కటకటా! తన మీఁదికల్ల నామీఁద
నిటు మోపి, రాజున కెడలుగాఁ జెప్పి.' (నవ. పు. 66.)

'నారి చేసిన తప్పు నామీఁదమోపి' (బా. శం. సారంగ.) శ. ర.

కావున శా. పా. అసాధువు. వావిళ్ళవారే కాక, సూ. ని. వారును ఆ యసాధుపాఠము నే కైకొన్నారు. (చూ. 'ఎడసేయు'.)

చ. అనవుడు, రాజుదిక్కు-మొగమై యలుకన్ గలకంఠి కంచు గీ
సినగతిఁ * బెద్దపెట్టునను జిట్టుడుకుం గనునీరు సోనయై
చినుకఁగ నేడ్చి, యే లగడుచేసెదు రచ్చలఁబెట్టి యింత? యో
వనధిగభీర నాకు సరివారలలోఁ దలవంపు లయ్యెడున్. ౧౩

టీక.—కంచుగీసినగతిన్ = కంచును మ్రోగించినవిధమున, పెద్దపెట్టునను = బిగ్గరగాను, చిట్టుడుకుంగనునీరు = ఇంచుక వేడియైన శోకబాష్పములు, (దుఃఖాశ్రువులువేడి. చూ. ౭౯ క్రింద.) సోనయైచినుకన్ = చిన్నవానగా వర్షింపగాను, ఏడ్చి; వనధిగభీర = సముద్రమువలె గంభీరుడవైన - రాజా, రచ్చలన్ పెట్టి = వారి వీరిమాటలను విని - నన్ను వీథిలోనికిలాగి, ఏల అగడుచేసెదవు = ఎందుకు అల్లరపాలు చేసెదవు?

ఖంగునమ్రోగు శబ్దమును 'కంచుగీయుట'తో పోల్చిచెప్పుట కవులకు పరిపాటి. కంచుగీయుట యనగా కంచుపాత్రమీద ఉలివంటి యినుపముక్కతో గీకి శబ్దింపజేయుట. ఈ విషయమును 'ఆముక్త' కర్త యిట్లు వివరముగా చెప్పినాడు.

చ. ‡ కలియఁగ వారిదేవతలు గాంచు సరోవరదంభ దర్పణం
బుల పయి దట్టపుం జిలుము వోవఁగఁ దా మలకంచు గీయఁగా
బలె నలువంకలం గలయఁ బాయక తేలుచుఁ బద్మరేణువుల్
కెలఁకులఁ బాసిపోఁ జెలఁగి క్రేంకృతులిచ్చు మరాళమాలికల్.' (4-180)

---

* శా. పా.—'పేరెలుంగునను' (ఇది పూ. ము. పా.) 'పెద్దపెట్టునను' తంజ. పా. 'పేరెలుంగున' అనుట కంటెను - 'పెద్దపెట్టున' అనుట చక్కని జాతీయమైన పలుకుబడి.

‡ ఈపద్యముయొక్క తాత్పర్యమును శాస్త్రిగారిట్లు సెలవిచ్చినారు.—

'సరస్సులు సరస్సులుగావు,...జలదేవతలు ముఖముంజూచుకొనెడు కంచుటద్దములు. వానిపై దట్టముగా చిలుము పేరినది. హంసశ్రేణులు ఆచిలుమును తోముచున్నవోయన...ఇటునటు...సంచరించుచుండినవి. ఇట్లు తోముటవలన చిలుము ఎడలి యెగిరిపోవుచున్నదో యనునట్లుగా పద్మరజస్సు...రేఁగుచు కొలఁకుల వెలికి ఎగసిపోవుచుండినది. కడుదిటవుగా తోముటచేఁ గలిగిన కీచుశబ్దములో యన వీని క్రేంకారములు ఒప్పుచుండెను. ఈ దేశములో పూర్వకాలమున కంచుటద్దములు ప్రసిద్ధములు.

గీ. 'కంచుగీసిన తెఱఁగున ఖంగురనఁగఁ
జేడియలుగూడి ధవళముల్ పాడుచుండ' (చమ. మంజరి. 3-90.)

క. 'ఆసమయంబునఁ గాంస్యము
గీసిన గతి... నెలుఁగడరన్.' (ఉ. రా. 8-126.)

కంచుగీయుట = వాదనవిశేషము (కూడాను.)

"ఊదుట, వ్రేయుట, మీటుట, వాయించుట, కంచుగీచుట, లను పంచమహాశబ్దంబులెఱింగి" (చాటు. మంజరి. పు. 155.)

ఈ 'గీయు' ధాతువును కొందరు చువర్ణాంతముగా వాడినారు. శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రిగారు.—

సీ. 'కీచురాళ్లు రవళ్లు రేచె బాలకులీల
వైచినట్లును, గంచుగీచినట్లు.' ('కడుపుతీపు')—

శృంగారనైషధము.—(1–103) 'కంచుగీసిన తెఱంగున' అనిమూలము; 'కంచుగంటయుంచు చుట్టును కొడుపుతో గీచిన కీచుమని మ్రోయును' అని సర్వంకషా వ్యాఖ్య.

బ్రౌణ్యము.— 'కంచుగీచినట్లు పలికె She spoke shrilly, or with a voice as clear as a bell.'

క. మానముకన్నను హెచ్చౌ
ప్రాణ మని † తెగింప బల్మిఁ బట్టెదు; సేయం

సదాచార పరాయణులు ... వానిని దినదినము సన్ననిబూదితో తోమి నిర్మలీకరించు కొనుచుండిరి. ఆ యాచారము ఇట ననుసంధించి కవియిట్లు వర్ణించినాఁడు.'

శాస్త్రిగారి యూహ సరియైనది కాదు. ఎందువల్లననగా కంచుపాత్రమీద సన్నని బూదివేసి తోమినయెడల క్రేంకారము వంటి శబ్దముపుట్టదు. చిలుము బూదితో కలిసియుండునేగాని, ఎడలి - యెగిరి - రేఁగి - వెలికి - ఎగసిపోనే పోదు. చిలుము రేగుటకును - క్రేంకారమువంటి శబ్దము పుట్టుటకును - ఉలితోనే గీకవలెను. హంసలు ముక్కులతో పద్మరజస్సును రేపుట - ఉలితో చిలుము నెగురగొట్టుటను పోలునేగాని, సన్నని బూదివేసి తోముటను పోలదు.

† శా. పా.— 'తెగింప, బల్మిఁబట్టెటుసేయం - బూనితి; నగుఁబాటులు నాకా; నీకే...'

‡బూనితి నగుఁ బాటులు నా;
కా, ¶ నీకే సిగ్గు గలుగ దఁట! నా కేలా. ౧౪

టీక.— తెగింపన్=సాహసించి నేను గొంతు కోసికొనబోతే, బల్మిన్ పట్టెదు= (వద్దు వద్దని) గట్టిగా పట్టుకొని - అడ్డమువస్తావు; (=వచ్చితివి - అని భా.) మళ్లీ, ఇటు = ఇట్లు, నాకు - నగుఁబాటులు చేయం బూనితివి; ఔన్ = బాగానే యున్నది. నీకే సిగ్గు కలుగదఁట (ఇక) నాకేలా ?

క. కందోయి * చల్లఁగా నిటు
గం దోయిన్నృపాల, లెస్సగా నిఁక నొకమా
టాదటముందట నీ, వని
చిందటవంద అయి గుట్టు చిట్టాడంగన్. ౧౫

టీక.— కందోయి చల్లఁగాన్ = నీకండ్లు (రెండూ) చల్లబడునట్లుగా, లెస్స గాన్, ఇఁక నొక మాఁట, కందోయి = చూచెదవటోయి!

శాస్త్రిగారుంచిన విరామ చిహ్నముల ప్రకారమేర్పడు అర్థము సరసమైనది కాదు. మరియు 'పట్టిటు' అనుపాఠము కంటెను - 'పట్టెదు' అను తంజ. పాఠమే మూలానుసారిగా నున్నది. మూలమిది.— "తెగి చావఁబోయినఁ దివిరి పట్టెదవు, నగుబాటుచేసితి నాలజ్జగొంటి, ¶నీవు లేదఁట సిగ్గు నేఁడు నాకేల ?' (పు. 66.)

* శా. పా.— 'చల్లగా' (ఇవి పూ. ము. పా.)

'చల్లగా' అను రూపము తప్పు; చల్లఁగా' అనుట ఒప్పు. కందోయికి ప్రియ వస్తుదర్శనమున కలుగు గుణము 'చల్లన' గాని 'చల్ల' (=మజ్జిగ) కాదు. 'చల్లన + కాన్ = చల్లఁగాన్' అని సంధికార్యము.— (చూ. ప్రౌఢ. సమా. ౧౪.) 'చల్లఁగా' అను పాఠము శ. ర. లో ఉన్నది. (చూ. చిట్టాడు.) 'చల్లంగ' అనుటకొక ప్రయోగము.—

తే. 'అనిన నాతండ్రి యూయనే యనియె నేను
బంగమే యాత్రిఁ గడుపు చల్లంగఁబలికి.' (ఆముక్త. 7-50)

ప్రయోగములతో పనియేమి? వ్యాకరణములదాకా యెందుకు? బ్రౌను, 'చల్లంగా బ్రదుకు - Long life to you' అని చక్కగా వ్రాసిపెట్టి యున్నాడు. అంత దూరము గూడా పనిలేదు. 'చల్లంగా - తియ్యంగా' అను వ్యవహారము తెనుగు పల్లెలలో పసిబిడ్డలును ఎరిగినదే.— ఇంతటి సుప్రసిద్ధ పదమును శాస్త్రిగారు తప్పుగా ముద్రించుటయే వింత. వావిళ్ళవారు తప్పునట్లే ముద్రించుట మరీ వింతకాదా ?

¶ 'నీవు లేదటి' అని ముద్రిత ప్రతిపాఠము. (?)

క. కయ్యానకుఁ గాల్ ద్రవ్వుచు
గయ్యాళితనంబు మీఱఁగా డగ్గఱి యా
తొయ్యలి యూఁచక యాచక
†పయ్యెద గొబ్బున ‡బటాన బయలుగఁ జేసెన్. ౧౬

టీక.— ఊఁచక - ఆఁచక = ఏమాత్రమును వెనుకముందు చూడక, పయ్యెదను, గొబ్బునన్ = తటాలున, $ బటానబయలుగన్ - చేసెన్ = బట్టబయలుగా తొలగించివేసెను.

'ఊఁచక - ఆఁచక' ఇదియొక జాతీయము.— (బందరులో శృంగారకావ్య గ్రంథమండలివారు 1936 లో ప్రకటించిన) రాధికాసాంత్వనము.—

క. 'ఇల రాయరాయలగు మా
యల రాయలనెంచి యూచకాచక మదిలో
నలరాయల నెలరాయల
వలరాయల నెన్నదృష్టి పాత్రలుగారే?' (2–57)

ఉ. ఆఫగిదిం ద్రపారహితయై కుచరేఖలు చూప నందఱున్
హా! పరమేశ్వరా! యనుచు నొదల వంచిరి; జంత[1]యంతయున్

---

† శా. పా.— 'పయ్యెద - గొంగును'

శా. పా. ను బట్టి వావిళ్ళవారును 'పయ్యెదగొంగును' అనియే ముద్రించినారు. కాని లోకములో 'పయ్యెదకొంగు; పైటకొంగు' అనియే గాని, - 'పయ్యెదగొంగు;' 'పైటగొంగు' అను వాడుక లేదు. ['పైట - A woman's mantle, or kerchief పైటకొంగు. The skrit or end of the same' బ్రౌను.] కావున 'పయ్యెదగొంగు' అనుట సరికాదు. అసలా పాఠమే సరియైనది కాదు. పూ. ము. నను, తంజ. తా. ప్రతులలోను, శ. ర. లోను గూడా, 'పయ్యెదగొబ్బున' అనుపాఠమే యున్నది.

‡ పాఠాం— 'బటాకబయలుగ'; 'గొబ్బునను బట్టబయలుగ.'

$ పూ. టీ.— 'పటానన్ = తటాలున.'

'బటానబయలు' లోని 'బటాన' ను 'పటాన' అనుకొనుట అజ్ఞానము. ఆ 'పటాన' కు 'తటాలున' అని యర్థము చెప్పుట సాహసము. 'బటానబయలు' తెనుగు దేశమున ఆబాలగోపాల విదితము.

1 శా. పా.—'యింతయున్' (ఇది. గు. పా.) 'యంతయు' తంజ. పా.

నాపయిఁదప్పియ్యానిదియు నాదియొ [2]యాతనిచేలయొనా కా
దో పరికింపుఁడా, యనుచు దుప్పటిముందఱఁబెట్టి వైచియున్. ౧౭

టీక.—త్రపాహితయై = సిగ్గుమాలినదై. ఔదల = తల, జంత=అంగయ్యాళి.
ఆతని, చేల = వస్త్రము.

క. కొడుకువయి నీకుఁ గడుఁ బ్రే
ముడి గావునఁ 'గతకుఁ గాళ్ళు ముంతకుఁ జెవు' లీ
వడిగెదవు రాజ, నీ కె
క్కుడియభిమాన మని పలుకఁ గాంతుం డలుకన్. ౧౮

టీక.— కతకు కాళ్లు ముంతకు చెవులు - అడిగెదవు = (లోకోక్తి) అసంగ
తపు ప్రశ్నలువేసెదవు.

'కడమవన్నియు నిఁకనేల కతకుఁ గాళ్ళు
ముంతకుఁ జెవులుఁ గల్పింప ముజ్జగములఁ
బడుపు జవరాండ్రకును దృణప్రాయ మహహా.' (సుద. 4-25.)

క. ఇది మాయాపట మనఁ గూ
డదు గద యిఁక? సంశయం బెడలఁ జూచితిరే
కద? పదపదఁ డని యానయ
విదులం దోడుకొని వచ్చి విభుఁ డలసభలోన్. ౧౯

టీక.— మాయాపటము = కల్పితవస్త్రము. సంశయంబు - ఎడలన్ =
అనుమానము తీరునట్లుగా. పదపదఁడు + అని = పదండి పదండి అని (చూ. బా.
క్రి. ౯౮.) నయవిదులన్ = న్యాయము నెరిగిన ఆ పెద్దమనుష్యులను.

క. మాతృరిరంసాయుతుఁ డగు
పాతకి దండన మొనర్పఁ బరిమాణం బే

---

[2] శా. పా.—'యాతని - చేఁత.'

దుప్పటి ముందర బెట్టి 'ఇదినాదో? ఆతని 'చేఁత' యో చెప్పండి' అనుట
సంగతమగునా? 'చేల' అని సరియైన పాఠము, తంజ. ప్రతులలో ఉన్నది. ముందర
పెట్టినది 'చేల' గాని 'చేఁత' కాదు.

"ముదిత దుప్పటిఁదెచ్చి ముందఱఁబెట్టి, యరయంగ నివ్వల్వయతినిదో నాదో,
వెలివొప్ప మీరెల్ల వివరించిచెప్పుఁడు." (కూ. తి. సారంగ. పు. 29.)

†రీతి చెప్పుడని విపశ్చి
జ్జాతములం గూర్చి యడుగ జననాథునితోన్. ౨౦

టీక.— మాతృసురంసాయుతుఁడు = తల్లితో క్రీడింపవలెనను ఇచ్ఛగలవాడు - (రంతు మిచ్ఛా సురంసా.) అగు, పాతకికిన్, దండన మొనర్పన్ = శిక్షించుటకు, (శిక్ష) పరిమాణంబు, ఏరీతి = ఎట్టిది. అని, విపశ్చిత్ జాతంబులంగూర్చి = పండితుల సమూహమును.

క. విజ్ఞాపనం బొనర్చిరి
విజ్ఞానేశ్వరము చూచి విద్వజ్జను; ల
§య్యజ్ఞుని వనిఁ గరచరణం
బాజ్ఞ నిశావేళఁ జేయ నర్హం, బనుచున్. ౨౧

టీక.— విద్వజ్జనులు, విజ్ఞానేశ్వరము - అను ధర్మశాస్త్రగ్రంథమును చూచి, అయ్యజ్ఞునిన్ = ఆదుర్మార్గుణ్ణి, వనిన్ = అడవియందు, నిశావేళన్ = రాత్రిసమయమున, కరచరణంబు = కాళ్లుచేతులు, (కరచరణము, సమాహారద్వంద్వము.) ఆజ్ఞ చేయన్ - అర్హంబు = నరకించుట తగును, అనుచున్, విజ్ఞాపనంబు - ఒనర్చిరి = మనవిచేసిరి.

---

† శా. పా.— 'ఏ, రీతిం జెప్పుఁడని సద్బుధ' (ఇది పూ. ము. పా.)

'పరిమాణము - ఏరీతిన్ - చెప్పుడు' అనుట సరికాదు — ప్రశ్నమున, 'అది యేరీతిన్'; 'వాడెక్కడన్'; 'నాకెందుకున్' అని ద్రుతాంతములుగా వాడు వాడుక కనబడదు. కావున 'ఏరీతి? చెప్పుఁడు' అనుట యొప్పు.

§ శా. పా.— 'అయ్యజ్ఞుని కరచరణాదుల కాజ్ఞ' (ఇది పూ. ము. పా.)

'కరచరణాదులకు' — అనుటచేత, కరములు చరణములే కాక - కంఠము; కాను గూడా నరకించవలసిన దన్నట్లు - అర్థ మేర్పడుచున్నది. ధర్మశాస్త్రవచనములలో గాని, ప్రభువులుచేయు తీవ్రశాసనములలో గాని భాష అంత అవ్యవస్థితముగా ఉండదు. మరియును - ఆపాఠములో 'అడవిలో నరకించవలసిన'దన్న నియమమున్ను లోపించినది. అంతా కథకు విరుద్ధమే. మూలగ్రంథ మిట్లున్నది.—

'అట్టి దురాత్ముఁ, గొనిపోయి నడురేయి ఘోరాటవందు, గనెలుగాఁ జేతులుఁ గాళ్ళు గోయింప, జనునని ధర్మశాస్త్రములు శోధించి, పలికిన.' (పుట. 67.)

కాబట్టి, శా. పా. తప్పు. వావిళ్ళవారేకాక, నూ. ని. వారుగూడా ఆతప్పు పాఠమునే గ్రహించినారు. (చూ. 'ఆజ్ఞ'.) సరియైన పాఠము తంజ. ప్రతులలో ఉన్నది.

—• రాజు సారంగధరునికి శిక్షవిధించుట •—

ఉ. ఆతఁడి వారిమాట విని యట్లనె నిర్దయవృత్తి నమ్మహీ
నేత తలారులం బిలిచి నేఁడు సుతుం గొనిపోయి కాళ్లనుం
జేతులు [1]నాజ్ఞ సేయుఁడని చేముదుటుంగరమిచ్చెఁ. గోపమే
మాతురుగాని బిడ్డఁ డని చూడరుగా ధరణీతలాధిపుల్. ౨౨

టీక.—కాళ్ళను - చేతులున్, ఆజ్ఞచేయుఁడని = నరికివేయుఁడని, చేముదుటుంగరమిచ్చెన్ = చేతి ముద్దుటుంగరమిచ్చెను. (ఉంగరమిచ్చుట- ఆజ్ఞకు ఆనవాలు.)

'ఆజ్ఞచేయు' అను క్రియ శ. ర. లో లేదు. "ఆజ్ఞచేయుట - To sentence; to doom." (బ్రౌణ్యము.)— "నీప్రాగల్భ్యగర్వం బడం, గింతుం గన్నులకాజ్ఞచేసి యని పల్కెన్." (పరమ. 5-363.)

ఆ.వె. పట్టి నట్టులాజ్ఞవెట్టఁ గట్టడసేసి,
నరగ లోని కరిగి, శయ్య [2]కొరిగి,
యినుఁడు దుఃఖవార్ధి మునిఁగి యుండఁగ నల్ల
యినుఁడు సంత వార్ధి మునుఁగుచుండె. ౨౩

టీక.—ఇనుఁడు = రాజు. ఇనుఁడున్ = సూర్యుఁడును, వార్ధిన్ మునుఁగుచుండెన్ = అస్తమించుచుండెను.

గీ. స్వామినుకు‡మానికమ్ముల బరణియైన
తరణి శరనిధి మునుఁగఁగా నరగఁ దిగిచి
వేయఁ బోల్ పై వసుతతి నారాయణుండు;
కా కది కృపీటజాతాప్తిఁ గాంచ నేమి? ౨౪

---

1 శా. పా.—'ఁగోసిరండనుచు'

పూ. ము. నను, 'ముదుటుంగరము' క్రింద - శ. ర. లోను, తంజ. తాళ్ప్రతులు నాలుగింటిలోను 'ఆజ్ఞసేయుఁడని' అను పాఠమున్నది.— పరిష్కర్తలు 'ఆజ్ఞచేయు' అను క్రియ నెఱుఁగక 'కోసిరండనుచు' అని దిద్దినారు.

2 శా. పా.—'శయ్య - నొరిగి' (ఇది. పూ. ము. పా.)

'శయ్య - కొరిగి' అని తంజ. పా. (ఇదియే సాధీయము.)

‡ శా. పా.—'...మానికమ్ములు భారమైనఁదరణి' (ఇది పూ. ము. పా.).— ...మానికమ్ముల బరణియైన' తంజ. తా. పా.

టీక.— † ప్రామి...తరణి.— ప్రామినుకు = వేదములనెడి - మానికమ్ముల = మాణిక్యముల (తో నిండిన) - బరణియైన, తరణి = సూర్యుడు; (సూర్యుడు వేదములకు నిలయము.— 'అంశుమాలీ త్రయీ తనుః' అమ.) — [ప్రా = శ్రేష్ఠములైన, మినుకు = బంగారు నాణెములును - మానికమ్ముల = కెంపులును - గల ('ప్రా - Excellent - శ్రేష్ఠమైనది.' బ్రౌను.) తరణి = ఓడ, అని అర్థాం.] శరధిఁ మునుఁగఁగాఁ = అస్తమించగా, (సముద్రములో మునిగిపోగా, అని అర్థాం.) నారాయణుండు = విష్ణువు, (పూలిమికాఁడు - అని అర్థాం.— నారాయణ శబ్దమునకు - నీరు నివాసస్థానముగా గలవాడని వ్యు.) వసుతతిఁ = కిరణసమూహమును, సరగఁ - తిగిచి = వెంటనేతీసి, పైఁ వేయఁబోలుఁ = బయట (ఒడ్డుమీద) వేసియుండవచ్చును. [నారాయణుడు వేదోద్ధారకుడు కావున, శరధిలో మునిగిన త్రయీతనువును బైటవేసి యుండవచ్చునని ఊహ.] $ వసుతతిఁ = సముద్రములో - పడిపోయిన - రత్న

ప్రామినుకులను మాణిక్యములుగను, తరణిని బరణిగను చెప్పుట సరసము; పరిపాటియును.—

'తోఁచెఁ బ్రాచీ మహీధరోత్తుంగ సరణిఁ
బ్రాఁజదువు మానికమ్ముల బరణి తరణి.' (పారి. 4–49)

† పూ. టీ.— 'ప్రామినుకు మానికమ్ములు = వేదశ్రేష్ఠములు (మిక్కిలి కాంతి గల రత్నములనియు.)'

వేదములలో శ్రేష్ఠములు; అధమములు; అని రకములు లేవు. కావున పై టీక సరికాదు.—

$ పూ. టీ.— 'పైవసుతతిఁ = మీఁది కిరణ సమూహమును (మీఁదనున్న ధన సమూహమును అనియు.)'

మీఁది కిరణములను - మీఁది ధనమునుమాత్రమే తీసివేసి తక్కిన కిరణములను - తక్కినధనమును నీటిపాలు చేసెననుట యనుచితముకాదు. సంధ్యారాగముతో పోలిక కావున 'వసుతతిఁ = ధనసమూహమును' అనుటయు నుచితముకాదు. ధన శబ్దము సంపద్వాచకముగాని కేవల రత్నవాచకముకాదు. రత్నములు - బంగారు - పశువులు - పంట, మొదలగు సమస్తవస్తుసముదాయము ధన మనిపించుకొనును. ('ధనం- Property, wealth, riches, treasure, money, gold, chattels &c.' ఆప్టే.) కావున కాంతిని చెప్పునప్పుడు 'వసు' శబ్దమునకు ధనమని యర్థము చెప్పుట యొప్పదు. మరియు, ధనమునకు 'కృపీటజాతాప్తి' అసంభవము. పూ. టీ. వారు,

రాశిని ('దేవభేదేఽనలేరశ్మౌ వసూరత్నే ధనే వసు.' అమ.) పైన్ = ఒడ్డుమీద, వేసినాఁడు కాఁబోలు, (అని మాలిమికాని పరము.) కాక = అట్లు కానియెడల, అది = ఆ వసుతతి = కిరణసమూహము, కృపీటజాత = (నీటఁబుట్టిన) అగ్నియొక్క, ఆ పైన్ = సంబంధమును, కాంచనేమి = కలిగియుండుటకు కారణమేమి ? నీటమునిఁగి బయటపడుట వల్లనే - నీటఁబుట్టినవానితోడి సంబంధము కలుగుట - అని చమత్కారము. (సాయం సమయమున సూర్యుని తేజము అగ్నియందు ప్రవేశించునని శ్రుతి ప్రమాణము.).— కాక= అట్లు సముద్రమునుండి బయటపడవేయఁబడనియెడల, అది = ఆ వసుతతి = రత్నరాశి, కృపీట = నీటియందలి, జాత = పుట్టుకయొక్క, ఆ పైన్ = ప్రాప్తిని, (=జలములో జన్మించుటను) కాంచనేమి? (రత్నములు సముద్రమున పుట్టుట ప్రసిద్ధము. సముద్రము రత్నాకరము కదా.)

వేదములనెడి బంగారు నాణెములు - కెంపులు నింపిన సూర్యుఁడనెడి యోడ పడమటి సముద్రములో మునిఁగిపోఁగా నారాయణుఁడనెడి నావికుఁడు వెంటనే ఆ నాణెములను - కెంపులను జవిరి బయట (సముద్రపుటొడ్డున) వేసెనుకాఁబోలు! (ఆయొడ్డుని కాంతులా నాణెముల - కెంపుల కాంతులే కాఁబోలు) ఇట్లు నీటఁబడుటయే, సూర్యకిరణములకు నీటిపుట్టువు(=అగ్ని)తో సంబంధమేర్పడుటకును, రత్నాలు సముద్రజలములలో దొరకుటకును కారణము అని తా.

చ. గగనపయోధి దాఁటి రవిగంధవహాత్మభవుండు రేయియన్
జగతికుమారియంతికమునన్ రభసంబున నిల్చి 'వచ్చె సో
యగమున రామచంద్రుఁ' డని యాయుపరాంబుధిలంకఁ జొచ్చి పె
ల్లుగఁ దరికొల్పునగ్నిశిఖలో యన † సంధిలె సాంధ్యరాగముల్.

'కృపీటజాతా పైన్ = అగ్నిసంబంధమును, (జలసమూహసంబంధమును అనియు)— సాయంకాలమున సూర్యతేజము అగ్నియందు ప్రవేశించునని శ్రుతులయందుఁ జెప్పఁబడియున్నది.' అన్నారు. మరి 'ధన సమూహము' నకును - 'జల సమూహము'నకును గల సంబంధమేమో, చెప్పక వదలినారు. రత్నపక్షమున 'జలజాత' మనఁగా 'నీటియందు పుట్టుట' (= పుట్టుక) గాని - 'జల = నీళ్లయొక్క, జాతము = సమూహము' అని కాదు. ఆయర్థ మనుచితము.

† పాఠాం.— 'మించెను'

టీక.— రవి - గంధవహాత్మభవుండు = సూర్యుడనెడి హనుమంతుడు, గగన పయోధిన్ = ఆకాశమను సముద్రమును, దాఁటి, రేయి - అన్ - జగతి కుమారి అంతికమునన్ = రాత్రియనెడి సీత దగ్గర, ‡ రభసంబునన్ = సంతోషముతో, నిల్చి, రామ = మనోహరుఁడైన - చంద్రుడు (అనెడి) రామచంద్రుడు, సోయగమునన్ = సొగసుగా, వచ్చెన్ - అని (చెప్పి), ఆ - అపరాంబుధిలంకన్ = పడమటి సముద్రమను లంకయందు, చొచ్చి; పెల్లుగన్ = అతిశయముగా, $ దరికొల్పు = రగులుకొల్పిన, అగ్నిశిఖలో = మంటలో, అనన్, సాంధ్యరాగములే = సంధ్యాకాలపు ఎఱ్ఱని కాంతులు, † సంధిలెన్ = సమకొనెను. (= కలిగెను)

గీ. లోకములకంట నలమ వేలాకృశాంగి
మిహిరకరరస మూనిన మిన్నుపెంచు
గదియ సాంధ్యవిభాదీపకలిక యిడఁగఁ
బడినకాటుక యనఁ దమఃపటలి నెఱసె. ౨౬

---

‡ పూ. టీ.— 'రభసంబునన్ = వేగముగా - నిల్చి'.

వేగముగా పోవచ్చును; వేగముగా రావచ్చును; కాని 'వేగముగా నిల్చుట' యెలాగండీ? రభసమునకు వేగమనియే కాదు; 'సంతోషము' అని కూడా అర్థమున్నది. (చూ. శ. ర.)— "రభసః. joy, pleasure, delight. 'మనసిరభస విభవే హరిరుదయతు సుకృతేన' - గీతగోవిందమ్". ఆప్టే.)

$ పూ. టీ.— 'దరికొల్పు = కాల్చినటువంటి - అగ్నిజ్వాలలో'. —

'సూర్యుడనే హనుమంతుడు కాల్చిన అగ్నిజ్వాలలు' అంటే అర్థమేమో? అగ్నిజ్వాలలను కాల్చుట యెట్లో? దేనితోనో? అంతా వింతవ్రాత. దరికొల్పుట యనగా అగ్నిని రగులుకొనజేయుట గాని 'కాల్చుట' కాదు.

ఉ. 'ఈ లలితాంగి చంద మొక యించుక చూచెదనంచు ధూర్త గో
పాలుఁడు తాలవృంతమొక భామిని సత్యపిఱుంద నుండి మం
దాలస లీలమై విసర, నాదటఁ గైకొని వీచెఁ దద్వపుః
కీలిత పంచసాయక శిఖిం దరికొల్పుచు నున్నకైవడిన్'. (పారి. 1-109)

సీ. 'అందఱుఁ జొన్పియుం దనలంబు దరికొల్పి'. (భా. ఆది. 3-14).

† పూ. టీ.— 'సంధిలెన్ = (సంధ్యాకాల రక్తిమములు) తగులుకొనెను.'

'సంధ్యాకాలపు రక్తిమములు - తగులుకొనెను' అని తెనుగువారనరు. సంధిలుట యనగా సంభవించుట; ప్రకరణోచితమయిన యర్థము. 'సంధిలుట. To happen. occur, to meet." (బ్రౌను.)—

టీక.— వేలాకృశాంగి = కాలమనే స్త్రీ, లోకములకంటెన్ = లోకులకనుల యందు, (కంటెన్ - జాత్యేకవచనము.— జాతీయము. 'లోకము = జనము - 'జనవిష్టపయోర్లోకః' నా. ర.) అలమన్ = పూయుటకు, మిహిరకర రసము = సూర్యకిరణములనెడి పసరును, ఊనిన = పట్టించిన, మిన్ను వెంచు = కదియన్ ఆకాశమను పెంకుకు తగులునట్లుగా, సాంధ్యవిభా = సంధ్యాకాంతియనెడి, దీపకళిక ఇడఁగన్ = దీపముపెట్టగా, పడిన = ఏర్పడిన, కాటుక, అనన్ = అన్నట్లు, తమఃపటలి = చీకట్ల గుంపు, నెఱసెన్ = వ్యాపించెను.

మంచిగంధము, వెల్లుల్లిరసము, మొదలగు ద్రవపదార్థములను పెంకుకుపట్టించి ఆపదార్థమునకు సోకునట్లుగా క్రిందివైపున ఆముదపు దీపము నుంచినయెడల కొంత కాలమున కా ద్రవపదార్థమంతయు మసిగా మారిపోవును. (ఆమసిలో ఆముదమును చేర్చి మర్దించినచో కాటుకయగును.) అట్లు మసియేర్పడుటకు 'కాటుకపడిన' దనుట జాతీయము. ప్రకృతమున, ఆకాశము - పెంకు; అందు వ్యాపించిన సూర్యకిరణములే ద్రవపదార్థము. సంధ్యాకాంతి అందు కమర్చిన దీపము. చీకటి - అందేర్పడినకాటుక.

క. చవుదంతి వియన్నదిలో
నవగాహ మొనర్చి చల్లు నలవమథులో నా
దివి *యలచుక్కలు దోఁచఁగ,
దివియలవారిఁ గొని యపుడు తెగువఁ దలాఁరుల్. ౨౭

టీక.— చవుదంతి = ఐరావతము, ('దైవతమదావళంబు చౌదంతి యనఁగ'- ఆం. భా. 1-56.) వియన్నదిలోన్ = ఆకాశగంగలో, అవగాహము - ఒనర్చి = మునిగి, చల్లు = పైకెగజల్లిన, అల, వమథులోనాన్ = తొండపు తుంపురులో అన్నట్లుగా, దివి = ఆకాశమునందు - (సప్తమికి ప్రథమ. చూ. ప్రౌఢ. కారక. 20.) అలచుక్కలు = నక్షత్రములు, తోఁచఁగన్ = ఉదయించగా, దివియలవారిన్ - కొని = దివిటీలవారిని వెంటతీసికొని; తలారుల్, తెగువన్ = సాహసముతో, (అవతలికి అన్వయము.)

---

* శా. పా.— 'యల చుక్కలచేఁ దగ.' ('దివి = ఆకాశము, అలచుక్కలచేన్ = ఆ నక్షత్రములచేతను - (ఆ బొట్టులచేతను - అని స్వారస్యము.' అని పూ. టీ.)

'ఆనక్షత్రములచేత ఆకాశము ఐరావతము తొండపు తుంపురులోయనునట్లుగా తగన్' అని పూ. టీ. వారు తెల్పిన యర్థము. అది సరికాదు. ఆకాశము నీటి బొట్టులవలె నున్నదనుట యనుచితము. నీటి బొట్టులతో పోల్చ దగినవి నక్షత్రములు గాని ఆకాశము కాదు.

ఆకాశగంగలో అవగాహనము చేయుచున్న ఐరావతము పైకెగజిమ్మిన నీటి బిందువులో అన్నట్లు ఆకాశమున నక్షత్రము లుదయించుచుండగా - (చీకటిపడిన తరువాత, అని భా.) తలారులు దివిటీల వాండ్రను వెంటగొని. - (పోయి రాకొమరుని యిల్లు ముట్టడించిరి - అని అవతలి కన్వయము.)

¹ చవుదంతి. ప్రకృతి 'చతుర్దంతము.'—

'ఆబొట్టులచేతను' - అని స్వారస్యమును చెప్పుట బొత్తిగా తప్పు. ఆకాశమున 'బొట్టులు' లేనే లేవు. కనుక 'ఆబొట్టులచేతను' అనుస్వారస్యము పుట్టనే పుట్టదు. అసలు, పాఠమే అసాధువు. 'చుక్కలు తోచఁగ' అని పూ. ము. పా. 'దివి యలరెఁ జుక్కలెనయ' అని తంజ. పా.

¹ శాస్త్రిగారు తమ నాగానంద నాటకములో 'చవుదంతి'కి ప్రకృతి 'చతుర్దంతి' అన్నారు. (చూ. పు. 67.) పొరపాటు. ఐరావతము 'చతుర్దంతము' గాని 'చతుర్దంతి' కాదు.

(1) 'చతుర్దంతము - అ. పుం. ఇంద్రునియేనుఁగు; చవుదంతి.' (శ. ర.)

(2) 'చతుర్దంతము - Double toothed : the name of Indra's elephant.' (బ్రౌను.)

(3) 'చతుర్దంతః. an epethet of Airavata, the elephant of Indra' (ఆప్టే.)

(4) 'చవుదంతి. వైకృ. (చతుర్దంతః) శుద్ధాం. ని.

(5) 'చవుదంతి - (వికృతి) చతుర్దంతము - ప్రకృతి.' (వైకృతదీపిక.)

రామాయణము - సుందరకాండము.—

'రాఘవశ్చ మయాదృష్ట శ్చతుర్దంతం మహాగజమ్,
ఆరూఢం శైలసంకాశం చచారసహలక్ష్మణః.' (27-12)

'చతుర్దంతం గజం దివ్యమాస్తే తత్రవిభీషణః
చతుర్భి స్సచివై స్సార్థం వైహాయస ముపస్థితః. (27-33)

'జవ్వని'కి ప్రకృతి 'యౌవని' అనుకొనుట యెట్టి ప్రమాదమో చవుదంతికి 'చతుర్దంతి' ప్రకృతి అయ్యుండవచ్చుననుకొనుటయు అట్టి ప్రమాదమే.

—♦ తలారులు సారంగధరుని నడవికి కొనిపోవుట ♦—

సీ. రాగిదేరెడుచోఁ గారపుసీలిచల్లడం
బులడంబు చీఁకట్ల బలముసేయఁ,
¹కోరమీసములపైఁ గోపాగ్రరసములు
చిందు ద్రొక్కఁగ మొగాల్ జేవుఱింప,
మృత్యుదంష్ట్రిలనంగ ²మీాఱైనలోవంక
కత్తు లున్నతభుజాగ్రముల మెఱయ,
నలుకుమానుసులగుండెలు గుభు ల్లన ఘల్లు
రనుమ్రోఁతగుదెలు పేటాడుచుండ,
ఆ.వె. ³ కూఁక వెట్టి యూల గొట్టుచు బడిబడిఁ
బాఱు తెంచి చుట్టువాఱుకొనిరి;
దివ్యరత్ననికరదేదీప్యమాన మై
యతిశయిల్లు రాజసుతుని యిల్లు. ౨౮

టీక.— డఁబు = కాంతి; జేవుఱింపఁగ = ఎఱ్ఱవారగా; మృత్యుదంష్ట్రిలనంగన్ = మృత్యుదేవతకోరలో యన్నట్లు, మీాఱైన = గొప్పవియు — భయంకరములు నైన, లోవంకకత్తులు = లోవంపుగల కత్తులు; అలుకుమానుసుల = (తప్పులుచేసి - అందువలన) జంకుచుండు జనుల,—గుండెలు, గుభుల్లనన్ = భయమున క్షోభింపగా, ఘల్లురను—మ్రోఁత గుదెలు = ఘలుఘల్లుమని శబ్దించెడి దుడ్డుకఱ్ఱలు, పేటాడుచుండన్ = తాండవించుచుండగా; కూఁకవెట్టి = కేకవేసి, ఈలకొట్టుచున్ =

1 శా. పా.— 'కోఱ':—కోరమీసములోని రేఫము లఘువుగాని అలఘువు కాదు. (చూ. శ. ర.; సూ. ని.)

2 శా. పా.— మేఱైన' ('మేటి = శ్రేష్ఠము' అని పూ. టీ.)

పూ. ము. నను, తంజప్రతులలోనుగూడా 'మీాఱైన' అనియే యున్నది.

"మీాటు Greatness, Grandeur—ఉద్రేకము, గొప్పయు.— 'సాలము వీట మీాటగుఁ' చంద్రాం." (బ్రౌను.)

3 'పీఁకవెట్టి యూలవెట్టుచు.'

'కూఁకవెట్టి యూలగొట్టుచు' అని పూ. ము. పా.— 'పీఁకబెట్టి యూలవెట్టుచు' అని తంజ. తా. పా. 'ఈలకొట్టు' జాతీయము.)

ఊలవేయుచు, వచ్చి, దివ్య...మానము—ఐ = మేలయినరత్నముల మొత్తములచేత మిక్కిలి ప్రకాశించునదియై, అతిశయిల్లు - రాజసుతునిఇల్లు, చుట్టువాఱుకొనిరి = ముట్టడించిరి.

వ. అప్పు డందులఁ గ్రందుకొను సందడిఁ గొందల మంది పరిజనంబు లేడ్చుచు లోపలికిం బాఱి యబ్బూరి యొఱంగించిన నిప్పు ద్రొక్కిన చందంబున మిట్టిపడి $ తట్టునం బడిన పులుఁగువిధంబున † నిట్టట్టుపడి, తరలి పోఁగూడక యూవద్రావినవానిగతి నారటించుచు, మిన్ను విఱిగి పైఁబడిన కై వడి అచ్చుపడి, రాకుమారుఁ డాత్మగతంబున.

టీక.— 1 క్రందుకొను సందడిన్ = అధికమగుచున్న కలకలధ్వనిచేత, 2 కొందలమంది = కలతనొంది, అబ్బూరి = ఆయుపద్రవము, తట్టునంబడిన పులుఁగు విధంబునన్ = తత్తరపోయిపడిన పక్షివలె, ఇట్టట్టుపడి = తాఱుమాఱై, ఆరటించుచున్ = ఆరాటమును పొందుచు.

$ శా. పా.— 'తొట్టిలంబడిన' (ఇది పూ. ము. పా.) 'తొట్టిలన్=తొట్లలో' అని పూ. టీ.—

'తొట్ల' అనగా ఉయ్యాల. పక్షియేమి? ఉయ్యాలలో పడుట యేమి? ఒకవేళ పడినను దానికి అందుఁగలుగు బాధయేమి? 'తట్టు (ట్ట) నంబడిన' అని సరియైన పాఠము. తంజ. ప్రతులు మూడింటిలోను నున్నది.—

'వెలువడి పోలేక వెసఁ దప్పినడ్డ - పులుఁగుకైవడి' అని నవ. (పు. 68.)

† శా. పా.— 'ఇట్టట్టు తరలి పోఁగూడక'

'ఇట్టట్టుపడి తరలి పోఁగూడక' అని తంజ. పా. 'ఇట్టట్టుపడు (శ. ర. లో లేదు.) = to be surprized or shocked' (బ్రౌను.)

(1) పూ. టీ.— 'క్రందుకొను = మ్రోఁగుచున్న'

'మ్రోఁగుచున్న - సందడి' అర్థములేనిమాట. మ్రోతకే సందడియని పేరు. మ్రోగుచున్న సందడి, అని యెవ్వరును అనరు. 'క్రందుకొను = అతిశయించు' సరియైన అర్థము. (చూ. శ. ర.)

(2) పూ. టీ.— 'కొందలము = భయము'

'కొందలము = క్షోభము; కలత.' అంతేగాని 'భయము' కాదు.— (చూ. శ. ర.; సూ. ని.) — 'కొందలము Perturbation, confusion (బ్రౌను). — 'సం, చలతం బొందె వసుంధరావలయ, మాశాచక్ర మల్లాడెఁ, గొందలమందెన్ ద్రిదశేంద్రుపట్టనము' (భా. విరాట. 4-172.)

మ. జననీ నాపయి లేనిదోస మిటు లీర్ష్యం దండ్రితోఁ జెప్పి, యా
యనకుం గోపము[1] రేఁచి, త్రుంచు మన నాపై యెట్లు నోరాడెఁ! నై
నను బో, దా సదసద్వివేకగుణముఁ ధర్మంబుఁ బోకార్చి య
మ్మనుజాధీశుఁడు నట్లసేయఁ దగునే! ♦మందుల్గదా భూపతుల్. ౩౦

టీక.— ఐనను - పో = నీవు చెప్పితివేపో, తాన్ = ఆరాజు, సత్ + అసత్ + వివేకగుణమున్ = మంచిచెడ్డలను విచారించుపద్ధతి, పోకార్చి = నాశముచేసి, అట్లసేయన్ = నీవుచెప్పిన విధముగానే చేయుట, తగునా? భూపతుల్, మందుల్ గదా = మందబుద్ధులుగదా.

క. ఈలాగున ధర్మము ని
ర్మూలం బై పోవు టెఱుఁగ; మునుపే యెట కేఁ
బోలే నైతి, నయో! విధి
యేలా పో నిచ్చెఁ బ్రాప్తి యిటు లుండంగన్! ౩౧

టీక.— ఎటకేన్ = (తప్పించుకొని) ఎక్కడికైనను, పోలేనైతిన్ = పోకపోతిని.

క. కెరలిపడి జనని దూఱుట,
ధరణీపతి నడుట, వెఱ్ఱితన; మింక నేలా
పరితాప మొందఁ? నాకుం
గఱకంఠుఁడె దిక్కు గాక కలరే యితరుల్? ౩౨

క. అని నిర్విచారుఁడై యా
మనుజేశకుమారుఁ డనుపమానగభీరుం
డనవద్యశుభాకారుం
డనిమిషగిరిధీరుఁ డున్నయంతఁ దలారుల్. 33

టీక.— అని = ఆరీతిగా నిశ్చయముచేసికొని, అనుపమానగభీరుండు = సాటిలేని గాంభీర్యముకలవాడు; అన...రుఁడు = కళంకములేని మనోహరాకారము కలవాడు; అని...రుఁడు = మేరుపర్వతముతో సమానమయిన ధీరతగలవాడు.

---

[1] వ్రా. పా.— 'వెంచి' ♦ వ్రా. పా.— 'మత్తుల్'

క. రాసుతుఁ డని *తోడిఁబడఁ దెగి
గాసిని బెట్ట కడియాసఁ గాచుక మన మీ
మోసాల నున్న నెక్కడ
మోసా లగునో యటంచు ముంచినభీతిన్. 3౪

టీక.— తోడిఁబడన్ తెగి = తటాలున సాహసించి; అడియాసన్ = (ఆలస్యము చేసినయెడల ఆపద తప్పునేమోనన్న) పట్టి ఆశతో, మోసాలన్ = నగరిముంగిట:— ఎక్కడ మోసాలు+అగునో = లేనిపోని నేరములెక్కడ వచ్చునో, అటంచున్, ముంచినభీతిన్ = అతిశయించిన భయముతో.

క. క్రిక్కిఱిసి నగరిలోనికిఁ
జక్కన † దురదురన చొచ్చి చనుచో, నేమిం
జెక్కు చెమర్పక యుండెడు
నక్కొమరునిఁ గాంచి వార లతిదుఃఖితు లై. 3౫

టీక.— ఏమిన్ = ఏమియును, చెక్కు చెమర్పక = భయశోకాదులచేత దిటవుతప్పక. (‘ఏమిన్’ అను ‘యు’ లోపరూపము సాధువే.— చూ. బాల. శర. పు. 134.)

ఉ. ‘కానకుఁ గొంచుఁబో[1] యిపుడె గాళ్ళును చేతులు గోయుఁడంచు లో
నూనినకిన్క రాజు ముద్రుటుంగర మిచ్చెను, మాకు బుద్ధి యే?
మానతి యిండు మీ’ రనిన ‘నట్లనె సేయుఁడు గొంక నేల రా
జాన యతిక్రమింపఁ దగునా’ యని యాదృఢచిత్తుఁ డాడినన్. 3౬

టీక.— మాకు, బుద్ధియేమి = ఆజ్ఞయేమి? (‘ఏమిబుద్ధి’ జాతీయము; ‘నాకు యేమిబుద్ధి చెప్పుతారు - what would you advise me to do?’ - బ్రౌను.) రాజాన = (రాజు + ఆన) రాజుయొక్క ఆజ్ఞ (‘రాజాన’ - మొగమందము; రాజల్లుడు, వంటివి - చూ. ఆం. భా. శా. సంధి. 32’.)

---

* పాఠాం.— ‘రాసుతుఁడనుచును దొడిఁబడ’

† ‘మలమలనుచొచ్చి’

1 శా. పా.— ‘యిపుడు’ (ఇది పూ. ము. పా.) ‘యిపుడె’ తంజ. పా. సముచితము.

ఉ. 'ఏమొడఁ గోపగించి ధరణీశుఁడు, గొల్చిన వారి నేక్రియం
జేయుఁ డటన్నఁ గా దనక చేయవలెం గద*యంచు నట్టిటుల్
రాయిడి చేసి కర్కశపురజ్జువుల న్నవమోహనైక శే
ఖాయుత దేహునిన్ విఱిచి కట్టి రయో పెడచేతు లంటఁగన్. ౩౭

టీక.— రాయిడిచేసి = అటుఇటు లాగిబాధపెట్టి, కర్కశపురజ్జువులన్ = బిరుసైనతాళ్ళతో, నవ...హునిన్ = మిక్కిలి సుకుమారయిన శరీరముగల ఆసారంగధరుని, పెడచేతులు విఱిచి = చేతులను వెనుకకుతీసి, అంటఁగన్ - కట్టిరి.

క. చిందె నట హారములు దెగి
క్రొందెలిముత్యములు, పెన్నెఱు ల్వీడి విరుల్
జిందెను, మును సింగారము
చిందుచు నున్నాఁ డటంట సిద్ధము గాఁగన్. ౩౮

టీక.— సింగారము చిందుచునున్నాఁడు-అటంట=సౌందర్యమొలుకుచున్నాడు-అనుమాట, సిద్ధముగాఁగన్ = నిజమే అగునట్లుగా, అట = ఆసమయమున, హారములు తెగి, క్రొందెలిముత్యములు = క్రొత్తవి తెల్లనివి అయిన ముత్యములు, చిందెన్ = చెదిరిపడిపోయెను, పెన్నెఱుల్ వీడి = తలవెండ్రుకలు విరియఁబడి, విరుల్ చిందెను = తలకట్టులోని పూవులును చెల్లాచెదరుగా పడిపోయెను.

సింగారము చిందువాఁడు గనుకనే ఆతని హారములలోని ముత్యాలును, తలలోని పూలును చిందినవని చమత్కారము.

గీ. ఇట్టు లారాచపట్టిని బట్టి చాల
గొట్టు సేయుచు నడురేయిఁ గొంచుఁ బోయి
$ నఱుకుద మటంచు నప్పు డానగరికడన
యుంచి ‡వా రింత నంతఁగా నుండి రంత. ౩౯

---

* శా. పా — 'యన్నన్'

పై వాక్యములు భటులవి. 'ధరణీశు డాజ్ఞాపించినట్లు భృత్యులు చేసితీరవలెగదా యనుచు - ఆభటులు సారంగధరుని రాయిడచేసి పెడచేతులంటఁగట్టి' పూ. ము. రని పద్యార్థము. కావున 'చేయవలెఁగద - యన్నన్' అను పాఠము సరికాదు. నను, తంజ. ప్రతులు నాలుగింటిలోను 'యంచున్' అను పాఠమే యున్నది.

$ శా. పా.— 'నఱుకుదుమటంచు.' - తప్పు.

‡ శా. పా.— 'వా, రంతనంతగా నుండిరి.' (ఇది పూ. ము. పా.)—

టీక.—గొట్టుచేయుచుఁ = బాధించుచు, కొంచుఁబోయి, ఆనగరికడన = ఆనగరికి సమీపముననే, (ఒకచోట) ఉంచి, వారు = ఆతలారులు, ఇంతనంతఁ = ఇవతల - అవతల, కాపుండిరి = కాపలాయుండిరి.

గీ. అదురుగడ గాఁగ నవ్విధం [1] బంత దెలిసి
బెగడి యేడ్చుచుఁ జేతులు పిసికికొనుచుఁ
జెమ్మరించుచు 'నో యమ్మ చెల్ల! యేమి
సేయుదుమొ!' యంచు రత్నాంగి చెలులు మిగుల. ౪౦

టీక.— అవ్విధంబంత = ఆసంగతి అంత, అదురుగడగాఁగఁ - తెలిసి = అదాటున విని. బెగడి = భయపడి, ఓయమ్మచెల్ల = అయ్యో.

క. తల వీడఁ బాఱి, తమ గా
దిలియేలికసానితోఁ దదీయవిధంబుఁ
దెలియఁగఁ జెప్పిన, హా! యని
[2]నిలువుకు నిలువుననె యొఱగి నేలం బడియెఁ. ౪౧

'అంతంతగానున్నారు' (= అంతనంతగా నున్నారు) అను పలుకుబడికి లోకమున 'పట్టీపట్టక - అశ్రద్ధగా నున్నా'రని యర్థము. దూరదూరముగా నున్నారను నర్థమున 'అంతనంత నున్నా'రనవలెను.

ఆ. వె. 'వచ్చి కొలువుసొచ్చి నెచ్చెలిపిండు నం
తంత నిలువఁబనిచి.' (భా. విరాట. 1-246.)

తంజ. ప్రతులు నాలుగింటిలోను 'వా, రింతనంతఁ గాపుండిరి' అను పాఠమున్నది. ఆపాఠముచితతరము. 'ఇంతనంత' అను పలుకుబడి సుప్రసిద్ధము.

గీ. 'ఏను బ్రహ్మయు హరియును నింతనంత
నుండు వారము కార్యప్రయోగదీక్ష.' (హర. 6_40.)

క. 'నెఱసి తమ మెల్లయెడఁ గ్రి
క్కిఱిసిన మఱి పాసినిలిచి రింతను నంతఁ.' (విరాట. 3-195.)

[1] శా. పా.— 'బందుఁ దెలిసి'

'అందు తెలిసి'. అనగా ఎందుఁ దెలిసి? పూ. ము. నను, తంజ. ప్రతుల లోను గూడా 'అంత దెలిసి' అని యున్నది.

[2] శా. పా.— 'నిలిచిన నిలువుననె.' ('నిలువున్నిలువుననె' పూ. ము.) తంజ. ప్రతులలో - మూడింటిలో 'నిలువుకు నిలువుననె' అని యున్నది. అది సరియైన జాతీయము. '...సొరగి' అని పాఠాం.

టీక.— తలవీడఁగ-పాఱి = కొప్పులు వీడిపోవునట్లుగాపరుగెత్తి, తన, గాదిలి యేలికసానితోఁ = ప్రియమైన దొరసానితో, నిలువుకు నిలువునసె ఒరగి = నిలుచున్నది నిలుచున్నట్లుగానే విరుగబడి.—

గీ. నోరఁ దడి లేక యప్పు డాసీరజాక్షి
కంటఁ బుట్టెడు కన్నీరు గాఱఁ బొరలి
పొరలి యేడ్చుచునుండ నబ్బోటు 'లేల
కస్తిపడె దమ్మ' యని యెత్తి కుస్తరింప. ౪౨

టీక.— ఏలకస్తిపడెదు = ఎందుకు దుఃఖపడెదవు. అని, ఎత్తి = లేవనెత్తి, కుస్తరింపఁగ = ఓదార్పగా.

—♦ రత్నాంగి చిత్రాంగి సంవాదము ♦—

క. *అప్పుడట దెలిసి మదిలో
ముప్పిరిగొనుపుత్త్రి మోహమున, సకియలు తనఁ
గప్పుకొని వెంట రాఁగా
నప్పావనచరిత మహితలాధిపు కడకున్. ౪౩

టీక.— తనఁ - కప్పుకొని = తన్నుచుట్టుకొని.

మ. జిలుగుంబయ్యెదకొంగు జాఱి వెనుకన్ జీరాడ, ముత్యాలపే
రులు వక్షోజతటిం బుటం బెగయఁగాఁ, ద్రోపాడఁ జన్నుల్, కటి
స్థలిపై వేనలి మొగ్గ వాల, నడుగుల్ చండింప, నేత్రాంబుజం
బులు గన్నీట వసంతమాడ, నరిగెన్ బూఁ బోఁడి ఖేదంబునన్.

టీక.— ముత్యాలపేరులు = ముత్యాలహారములు, వక్షోజతటిన్ = కుచపార్శ్వమున, పుటంబెగయఁగాన్ = ఎగిరి పడుచుండగా, చన్నుల్, త్రోపాడఁగ = ఒండొంటిఁ దొరసికొనుచుండగా, వేనలి = జడ, కటిస్థలిపై = పిఱుదుమీద, మొగ్గవాలఁగ = మొగ్గవాలిన విధముగా నుండగా, అడుగుల్, చండింపఁగ = తడబడగా, నేత్రాంబు

* శా. పా.— 'అప్పుడు దెలిసియు' (ఇది పూ. ము. పా.)

'అప్పుడటుదెలిసి' అని తంజ. ప్రతులపాఠము. అట్లు (చెలికత్తెలు కుస్తరించుట చేత) తెలివినొంది... ఆమె రాజుకడకు పోయెనని యన్వయము. అప్పుడు తెలిసియు పోయె' ననుట తప్పు.

జంబులు = కమలములవంటి కన్నులు, కన్నీటన్ - వసంతమాడన్ = కన్నీళ్ళను క్రుమ్మరించుచుండగా, పూఁబోఁడి = రత్నాంగి, ఖేదంబునన్ = దుఃఖముతో.

క. అరుగు నెడ నంతిపురమున
నరవిరిపాన్పుపయి § నొరగి యావల ధరణీ
శ్వరుఁడును నీవల నొకయం
తరువునఁ జిత్రాంగి, చెలులుఁ దా, నుండంగన్. ౮౭

టీక.— అరవిరి పాన్పుపయిన్ = అరవిచ్చిన పూలపానుపుమీద; ఒక, అంతరువునన్ = మరుగుప్రదేశమున.

గీ. అనఘ చారిత్ర యెవ్వ ‡ రేమనినఁ గాని
కెరలని సుశీల సంపన్న; గేస్తురాలు;
అత్తరుణిఁ జూచి యప్పుడు నోరెత్తి పలికెఁ;
†దాళనిచ్చునె పుత్త్ర వాత్సల్య మెదను? ౮౮

టీక.— ఏమనినఁగాని = (తన్నుగూర్చి యెవ్వరు) ఏమన్నప్పటికిని, కెరలని= కోపపడని, సుశీలసంపన్న = ఉత్తమస్వభావసంపదకలది, గేస్తురాలు = ఇల్లాలు (అయిన రత్నాంగి) నోరెత్తిపలికెన్ = బిగ్గరగా మాట్లాడెను. (నోరెత్తి పలుకుట యిల్లాలికి ఉచితము కాకపోయినను ఆమె పుత్రశోకము భరించలేక కోపోద్రేకము నడంచుకొనలేక అట్లు మాట్లాడినదని భా.) పుత్రవాత్సల్యము, ఎదను = హృదయమును, తాళనిచ్చునె = ఊరకుండనిచ్చునా?

సీ. "మగనికూరిమి గల్గి జగములో మిక్కిలి
వన్నె కెక్కినయట్టివారు లేరె?
యిల భోగభామినుల్ కుల[1]పాలికలకంటె
మేరగా నడచినవారు లేరె?

§ 'నొఱగి' అని శ. ర. పా. (చూ. 'అంతరువు')

‡ శా. పా.— 'ఏమన నొకింత గెరలని.' (ఇది పూ. ము. పా.)

ఏమనినను = ఏమన్నను, అనవలసినచోట 'ఏమనన్' అనుట సరికాదు. 'ఎవ్వరేమనినఁగాని' అని తంజ. పా. వావిళ్ళవారి ప్రతిలోనేకాదు, సూ. ని. లో గూడా శాస్త్రిగారి తప్పుపాఠమేయున్నది. (చూ. 'గేస్తురాలు'; 'కెరలు'.)

† శా. పా.— 'తాళవచ్చునె పుత్త్రవాత్సల్య మెచట'.— అర్థమేమో?

1 శా. పా.— 'కులభామినులకంటె.'

సవతిపట్లను నీసు సవరింప కేపట్ల
గారాబమునఁ బెంచువారు లేరె?
నెనరుతోఁ బినతల్లి యని కొమా ళ్ళింటికి
వచ్చిన దయఁ జూచువారు లేరె?
గీ. తగునె యక్కటా! బుధనుతో దారగుణవి
రాజి సన్మార్గవర్తనఁ దేజరిల్లు
పరమసాధువు సారంగధరునిమీఁద
నొకటికిఁ బదాఱు [2]గల్పించితో లతాంగి. ౪౭

టీక.—భోగభామినుల్ = భోగకాంతలు, కులపాలికలకంటెన్ = కులస్త్రీలకంటెను, మేరగాన్ = మర్యాదగా.— సవతి - పట్లను = సవతి - బిడ్డలను, (పట్టి - పట్టులు - పట్లు.) ఏ పట్లన్ = ఎట్టిసమయములందును, ఈసు సవరింపక = ఈర్ష్యవహింపక,— నెనరుతోన్ = ప్రేమతో;[1] బుధ...విరాజి.— బుధ = విద్వాంసులచేత, నుత = కొనియాడబడిన, ఉదారగుణ = ప్రసిద్ధగుణములచేత, విరాజి = ప్రకాశించువాడును; సన్మార్గ...సాధువు.— సన్మార్గ (సత్ + మార్గ) వర్తనన్ = మంచిమార్గమున వర్తించుటచేత (= మంచి నడవడికలిగి) తేజరిల్లు = వెలుగొందు, పరమసాధువు, (అయిన) సారంగధరుని మీఁద, ఒకటికి పదాఱు (తప్పులు) కల్పించితివి. ['ఒకటికి పదాఱు కల్పించుట' లోకోక్తి. ఒకటి నాధారముచేసికొని పదారు కల్పించుట యని భా. సారంగధరుడు తనయింటికివచ్చుట నాధారముచేసికొని చిత్రాంగి తక్కిన కథను కల్పించినదన్నమాట.]

బుధ = దేవతలచేత, కొనియాడబడిన, ఉదారగుణ = దానగుణముచేత, (చంద్రుడు దేవతల కమృతము నిచ్చువాడు.— 'ఉదారో దక్షిణేఖ్యాతే దానశౌండే మహత్యపి'- నా. ర.) విరాజి; సన్మార్గ (సతాం నక్షత్రాణాం మార్గః సన్మార్గః) = నక్షత్రమార్గమున అనగా ఆకాశమున, వర్తించుటచేత, తేజరిల్లు=ప్రకాశించు, సారంగధరునిమీఁదన్ = చంద్రునిమీద, ఒకటికి పదాఱు (కళలు). (అని, అర్థాంతరము.)

---

2 పాఠాం.—'కల్పించ-నో'

[1] పూ. టీ.— 'బుధ...ర్తనన్ = విద్వాంసులచే కొనియాడఁబడిన గొప్ప గుణములచే ప్రకాశించెడు మంచిమార్గమున నడవడిచేత.'

మార్గము గుణములచేత ప్రకాశించునా? 'మార్గమున నడవడి' అంటే అర్థమేమో? అర్థాంతరసౌభాగ్యమసలే అంతరించినది గదా!

చ. పడుచుఁదనానఁ [1] బట్టి నినుఁ బట్టి పెనంగె నటంచు, లేని యా
గడములు గొన్ని యంగమునఁ గానఁబడన్ సవరించి, యీసుచేఁ
దోడిఁబడఁ బోయి ప్రాణవిభుతో నెఱిఁగించి, తెగించి వాని నో
పడఁతుక యాజ్ఞ సేయు మని పంచితి; [2] వెంతటి కెత్తుకొంటివే! ౨౮

టీక.— పట్టి = నాబిడ్డడు, పడుచుఁదనానన్, నినున్ - పట్టి = బలాత్కరించి, ఆగడములు = అకృత్యములు,—అంగమున్ = శరీరమున, కానఁబడన్ - సవరించి = కనబడునట్లు కల్పించుకొని, - ఆజ్ఞసేయుమని = నరికించుమని, పంచితివి = ఆజ్ఞాపించితివి; ఎంతటి కెత్తుకొంటివే = ఎంతటి ఘోరకార్యమునకు పూనుకొన్నావే.

'ఎంతటి కెత్తుకొంటివి' (=ఎంత కెత్తుకొంటివి) జాతీయము.—

సీ. " దయయింతలేక యెంతకు నెత్తుకొంటి ర
కట్టా మిమ్ముఁ గన్నదిగాక తల్లి." (శుక. 4-42.)

చ. పొలఁతుక లెస్స యున్న నొకపూఁటయుఁ జూడఁగ జాలవీవు, మా
యల కొడిగట్టి, తెంతటి [3] గయాళివె! బేరజపున్ విచారముల్
దెలియనివానిపైఁ గలవి లేనివి †చాల ఘటించి తండ్రి బి
డ్డల కెడ సేయఁ జూచి తకటా! [4] మఱి నీకిది యెంత దోసమే. ౨౯

టీక.— లెస్సయున్నన్ = మేము సుఖముగా ఉంటే; - బేరజపున్ విచారములు = కుత్సితపు తలపులు.

---

1 శా. పా — 'వచ్చి'

2 పాఠాం.— 'ఎంతకు నెత్తుకొంటివే'.

3 శా. పా.— 'ఎంతటి గయాళివి.'

† పాఠాం.— 'కొన్ని గడించి.'

4 శా. పా.— 'మది.'

చ. కఱకుఁదనంబుతోడఁ ‡గసుఁగందని యాత్మఁ దలంపవైతి, వి
త్తెఱఁగు వినం గలుక్కు మనదే †మగవారిమనంబు? వెనక్కముం
దఱలను బిడ్డఁ బాప మమతం గని పెంచినదాన వైనఁగా
యెఱుఁగుదు? గొడ్డురాలి కిల నెక్కడిమోహము లెంచి చూడఁగన్.

టీక.— కఱకుఁదనంబుతోడన్ = పరుషవృత్తితో (= కనికరము లేనిదానవై) కసుఁగందు = పసిబిడ్డడు, అని - తలంపవైతివి. ఇట్టి తెఱంగువినన్ = ఇటువంటి కథలువింటే, మగవారిమనంబు - కలుక్కుమనదే? = నొచ్చదా? (మనసు నొచ్చి విరిగితే మగవారెంతటి శిక్షలైనను చేయింతురుగదా?)

---

‡ శా. పా.— 'కసుగందని' ('కసుగందు = లేఁతబిడ్డ' అని పూ. టీ.)

లేఁతబిడ్డ - అను నర్థమున 'కసుఁగందు' సార్థబిందుకము.— దండకము. 'కావు కావంచు నేడ్చ్వల్' దలిర్పం గసుంగందవై' (పారి. 3-38) వేదంవారు ద్వి. సారంగ. లో కూడా 'కడుపునఁబుట్టిన కసుగందు నిట్లు' (పు. 112) అని నిరనుస్వారముగానే ముద్రించినారు; పొరపాటు. అరసున్నలేని 'కసుగందు' క్రియ. 'కసుగందు (కందు+కందు) = మిక్కిలివాడు'. (శ. ర.)

శాస్త్రిగారు 'కసుగందు' - అను క్రియలోని 'కసు' ను 'కసురు' అనుకొని, ఆముక్త (పు. 42) లో - 'కసుగందని మేనులన్.— కసుగందని = కసురుఁదనము (లేఁతదనము) చెడని, మేనులన్ = దేహములతో' అని అర్థము వ్రాసినారు. 'కసుగందు' అను క్రియలో 'కసు' అను పదమొకటి యున్నదనుకొనుటయు దానికి లో 'కసురుఁదనము' అని యర్థము చెప్పుటయు, పొరపాటు. 'కసుగందు'లో 'కసు'; 'పసివాడు'లో 'పసి'; 'పిట్టపిడుగు'లో 'పిట్ట'; 'బట్టబయలు'లో 'బట్ట' ఉన్నట్లు భావించి ఆపదములకు అర్థకల్పనము చేయుట తప్పు.

† శా. పా.— 'పగవారిమనంబు'.— తక్కిన ప్రతులలోను ఇదే పాఠమున్నది. కాని పగవారిమనంబు, కలుక్కు మనుటకు కారణమేమి? అనుగాక. పగవానిమనసు కలుక్కుమన్నను, తళుక్కుమన్నను దానివలన కలుగు ఉపద్రవమేమి? ఇంటిలోని 'మగవారి' మనస్సు కలుక్కుమంటేనే యిబ్బంది. కావున 'మగ' అని నేను సవరించినాను.

క. §పినతల్లివి, పెనుపఁగ నో
పినతల్లివి, గాన వచ్చి పిలిచిన నయ్యో!
కనికరము లేక వానిం
గని కరము నిరాపనింద గట్టం దగునే? ౫౧

టీక.— పినతల్లివి = పిన్నమ్మవు, పెనుపఁగనోపిన - తల్లివి = పోషింపజాలిన పూజ్యురాలవు. (ఇక్కడ 'తల్లి' పూజ్యవాచకము - మాతృవాచకము కాదు.) కాన = కాబట్టి, వచ్చి, పిలిచినన్ = పిలిస్తే, వానిన్ - కని = వానిని చూచి, (మోహించి) కనికరములేక = దయలేక, కరము - నిరాపనింద = వట్టి అబద్ధపు నింద, కట్టందగునే?

చ. కటికిమనంబుతోన్ నిటులఁ గల్లలు చెప్పిన నాతఁడైనఁ దాఁ
గటకట †యట్టివాఁ డవును గాఁ డని రెండును నిశ్చయింపకే
యెటువలె నాజ్ఞ వెట్టు మనెనే తరళాక్షి, కుమారుఁ డంచు న
క్కటికము లేక! యూఁ, జెవులె కన్నులు రాజులకుం దలంపఁగన్

టీక.— కటికిమనంబుతోన్ = కఠినమైన మనస్సుతో,—అక్కటికము=దయ, రాజులకున్ - చెవులె కన్నులు = రాజులు చెప్పుడుమాటలనుబట్టి పోవువారేగాని స్వయముగా విచారించి తెలిసికొనువారు కారు.

ఉ. [1]ఏసడిసన్న మానిసివె? యేమి యెఱుంగవు [2] పారుప ట్టయో

---

§ శా. పా.— 'పినతల్లని'...నోపిన తల్లని' ('తల్లని = తల్లి + అని' పూ. టీ.) పూ. ము. నను, తంజ. ప్రతులలోను, 'నిరాపనింద' అను పదము క్రింద శ. ర. లోను గూడా 'పినతల్లివి...నోపినతల్లివి' అను చక్కని పాఠమున్నది. కావున 'తల్లి + అని = తల్లని' ఉచ్చారణకటుపాఠము సరికాదు.

† శా. పా.— 'యిట్టి' ('యట్టి తంజ. పా.)— 'యట్టి వాఁడవును కాదన కూరక ...' పాఠాం.

1 శా. పా.— 'ఏసడిసన్నమానిసివో (=ఎట్టి యింగితజ్ఞురాలవో'అని పూ. టీ.) పూ. టీ. సరియైనది కాదు. (చూ. ౨-౨౬3 క్రింద), 'మానిసివోకింత' అని పూ. ము. పా.; ' మానిసివె యింత' తంజ. పా.

2 శా. పా.— 'పాఱుపట్టివే' ('=పరుగులాడుచున్న నిసువవు'-అని పూ.టీ.). 'ఎట్టి యింగితజ్ఞు రాలవో - పరుగులాడుచున్న నిసువవు' అంటే సమన్వయ

వేసర కెన్ని నేరిచితివే మటుమాయలనీలికాన, [3] నా
మూసినముత్తెమై [4] మెలగు ముద్దుఁ గుమారునిమీఁద నెట్టుగాఁ
జేసితి వింత? మచ్చరము చెల్లు నటే మఱి యేఁడుదానికిన్?" ౧౩

టీక.— ఏసడిసన్నమానిసివె = ఎంతటి ఉత్తమరాలవె? పారు - పట్టు = కష్టసుఖములు - ఏమి యెఱుంగవు - (ఇది యెత్తిపొడుపు) మటుమాయల నీలి కాన = మాయలమారి నాలిముచ్చా, మూసినముత్తెమై = ఏపాపము నెరుఁగనివాడై, మెలఁగు - నా ముద్దుకుమారుని మీదన్, ఇంత = ఇంతటివ్యవహారము, ఎట్టుగాన్ = ఏరీతిగా, చేసితివి?

క. అని *యామెయాడుమాటలు
విని తాళఁగ లేక, బిగువు వెలయఁగ, నప్డా
వనితామణి యిట్లనియెన్
జనితామర్షమునఁ జూపు జంకెనఁ జూపన్. ౧౪

టీక.— బిగువు వెలయఁగన్ = తనపంతము నెగ్గినన్న దీమసమునను, రాజు తనవాడై యున్నాడన్న గర్వమునను, కలిగిన బిగువు ప్రకటితముకాగా, ఆ వనితామణి = చిత్రాంగి, జనిత అమర్షమునన్ = ఉద్రేకించిన కోపముచేత, చూపు, జంకెన చూపన్ = బెదరింపును తెలుపగా, ఇట్లనియెను.

మెట్లో? భావమేమో? నాకు తెలియలేదు. 'పాలుపట్టియో' అని పూ. ము. పా.; 'పాలుపట్టుయో' అని మద. తా. పా.—

'పారుపట్టెరుగు' జాతీయము.— 'దూరదృష్టిగనరు దొట్టినదనుకను, పారుపట్టెరుగరు పడినదనుక'. వేమన (చూ. బ్రౌణ్య. 'తొట్టుట').

3 శా. పా.— 'యో - మూసిన ముత్తెమై - వెలుఁగు' ('వెలుగు' అని పూ. ము. పా.)

'వెలుగు' లో అరసున్న లేకుండుట తప్పని శాస్త్రిగారు అరసున్న పెట్టినారు అంతేగాని మూసిన ముత్తెమేమి? వెలుఁగుట యేమి? అది యోచించినవారు కారు. వెలుఁగమిని తెలుపు సందర్భముననే 'మూసిన ముత్తెము - పాసిన పగడము' అని లోకమున వాడుక. కావున శా. పా. తప్పు. 'నా - మూసిన ... మెలఁగు' అని సరియైన పాఠము. తంజ. ప్రతులలో ఉన్నది.

4 శా. పా.— 'ఎట్టుగాఁ జేసితి వింత మచ్చరము? చెల్లునటే...దానికిన్?'

* శా. పా.—'తానాడిన' ('ఇది పూ. ము. పా.) 'యామెయాడిన' తంజ. పా

చ. [1]జలరుహానేత్ర నన్నిపుడు సారెకు దూఱుచుఁ గేరి నిక్కుచున్
నిలుగుచు విఱ్ఱవీఁగుచును [2]నిక్కము గాఁగను నాతఁడేమియున్
దెలియఁడు సాదుబిడ్డఁ డని నేరుపుమాటలఁ దేలనాడి, గా
దిలిసుతుచేతఁ జక్కటులు దిద్దెద వెంతటి నంగనాచివే! ౫౫

టీక.—కేరి=చెలరేగి, – సాదుబిడ్డఁడని = మంచి పిల్లవాడని, – గాదిలిసుతు చేతన్ = నీముద్దులబిడ్డడు చేసిన చేష్టయందు, చక్కటుల దిద్దెదవు = తప్పులేదని తీర్పులు తీర్చెదవు.— ఎంతటి నంగనాచివే = ఎంతటి మాయలాడివే.

‘నంగనాచి.’ ఈపదము అతి చమత్కారము కలది (మాయలమారి) అనునర్థము నను, అమాయికురాలు అను నర్థమునను గూడా వ్యవహృతమై యున్నది.— (చూ.శ.ర.)

(a) “లజ్జించి బుజ్జవంబునం బొదరిండ్లకుఁ దార్చి కాంతులం గవయు నంగనాచు లగు నంగనల యంగంబుల పస.” (మను. 3–43) ‘నంగ...నల=ప్రౌఢలైయుండిన్ని బయటికి యేమినేరని వాండ్లవలెనుండేటువంటి స్త్రీలయొక్క’ అని జూ. టీక.

(b) “నంగనాచులమానగు - నంగవస్త్రములబాగగు - ముంగురులను గని యంత రంగమునను - ఆశించక, తప్పి బ్రతికిపోవ తరమా! రామ!” (త్యా. కీ. ౧౧)

(c) “సింగారములకుప్ప చెలియ నీకోడుకు - నంగనాచియటన్న నవ్వరెజనులు’ (కూ. తి. సారంగ. పు. 33) ఇక్కడ ‘నంగనాచి = ఏమియు నెఱుగనివాడు.’

ఉ. ‡వేసాలు పల్కిన న్నదర వ్రేయఁగఁ జూచెద, విందు నంత యం
బేదలు లేరు; నీవు కడుఁ బెద్దఱికా ల్పచరించి యూరకే
†వాదులు చేసె దేల చెలువా? యవుఁ గా దనువారు లే రఁటే?
సాదుపిసాళి నీదుతనుజాతుఁడు; వాఁ డలపిన్నపాపఁడే? ౫౬

1 ‘జలరుహపత్రనేత్ర నిడుసాగిలఁ బెట్టుచుఁ జాలనిక్కుచున్’ అని తంజ. ప్రతులపాఠము. బ్రౌను, ‘సాగిలబెట్టుట - To fall prostrate - దండప్రణామము చేసుట’ అన్నాడు (శ. ర. లో. సాగిలపడు; సాగిలపెట్టు, అను క్రియలు రెండును లేవు.)

2 పాఠాం.— ‘నిక్కముగా నతఁడేమి దోసమున్.’

‡ పాఠాం.—‘వేదురుబట్టి.’ †‘వాదుకువచ్చెదేల.’ ఈపాఠము తంజ. ప్రతులు నాలుగింటిలోనున్నది. ‘వాదనచేసెదేల’ అని, సూ. ని. పాఠము. (చూ. అంబేద.) అసాధువు. వాదనమనగా - వాద్యపుమ్రోతగాని వాగ్వివాదముకాదు.—

“వాదనము = వీణాదిచతుర్విధవాద్యధ్వని” (శ. ర.)

“వాదనము = Sound, Sounding, beating. వీణాదిధ్వని - వాయించడము” (బ్రౌను.)

“వాదనము = Sounding - Instrumental music.” (ఆప్టే.)

టీక.—వేగులు = అడావుడిమాటలు, ('వెగటుమాటలు' అని, శ. ర.) అదర ప్రేయఁగ■ = బెదరగొట్టుటకు, అంబేదలు = నోరుచచ్చినవారు. పెద్దతికాల్ పచరించి = డంబాలు ప్రకటించి, వాదులు చేసెదేల = వాగ్వాదములు పెంచెద వెందుకు? సాదుపిసాళి = సాదుపలువ. (=కానరాని కొంటె.)

ఉ. ఎంతకు [1] లేవు? బాలుఁ డనియే పచరించెద, వింతె కాక నా
చెంతకుఁ జేరి నీకొడుకు చేసినచేఁతఁ దలంప వైతి; వో
కాంత, నిజంబె [2] యెవ్వరును గాశికిఁ బోయినసుద్దులే ప్రతి
ష్ఠింతురు గాని యానడుమఁ జేసినదోసము లెంచరే కదా. ౫౭

టీక.— ఎంతకులేవు = ఎంతకైనను కలవు (=ఎంతపని చేయుటకైనను సమర్థురాలవే అని భా.) — (నీకొడుకు) బాలుఁడనియే, పచరించెదవు = ప్రకటించెదవు. ఇంతేకాక = ఇంతేకాని, - చేసిన - చేఁత = చేసిన (దుష్ట) చేష్ట, తలంపవైతివి. నిజంబె = నిజమే (-ఇదిలోకములో ఉన్న లక్షణమే.) ఎవ్వరును = ఎవరుగాని, కాశి...సుద్దులే = కాశికిపోయివచ్చుట యను ఘనకార్యమునే, ప్రతిష్ఠింతురు= గట్టిగా చెప్పుదురు. కాని; ఆన...దోసములు — ఎంచరేకదా = చెప్పరుగదా!

'ఎంతకులేవు' - జాతీయము. 'ఎంతకులేఁడు నారదమునీంద్రుఁడు'(పారి.1-80.)

ఉ. ఏల § వితాదిసంతు లివి యెవ్వరు మెత్తురు? నోరిలోపలన్
ప్రేలిడినప్పుడుం గఱవ నేరఁడు నీసుతుఁ డడ్డపాప గాఁ
డే లలితాంగి, నీ వనక ‡యే రిఁక నందురె? యాయెఁ బొమ్ము చా
ల్చాలును వ్రేళ్ళసందులను జాఱెడువారలు లేరి యెవ్వరున్. ౫౮

1 శా. పా.— 'లేఁడు' (తంజ. ప్రతులు మూడింటిలోను 'లేవు' అనియే యున్నది. అదియే యుచితపాఠమని నాకు తోచినది.)

2 శా. పా.— 'యేరికిని...ప్రకాశింతురు' (ఇది పూ. ము. పా.) అర్థమేమో? (పూ. టీ. లేదు.) 'యెవ్వరును ... ప్రతిష్ఠింతురు' తంజ. తా. పా.

శా. పా.— § 'బజాటిఅంతులివి' (= 'అంకులాఁడి జగడములు' - అని, పూ. టీ.)

ప్రాచీనముద్రణమునను, 'బజాటి' అను పదముక్రింద శ. ర. లోను, ఈపాఠమే యున్నది కాని, తంజ. తాళ. ప్రతులు నాలుగింటిలోను, మదరాసు తాళప్రతిలోను 'వితాదిసంతు' లను పాఠమున్నది. అది యుచితతరమని నాకు తోచినది.

పాఠాం.— ‡'యేనిఁకనందునె'.

టీక.— వితావిసంతులు = పనికిమాలిన ప్రసంగములు. నోరి... నేరఁడు = నోట్లో వేలుపెట్టితే కొరుకలేడు. (అని లోకోక్తి.) అంత బొత్తిగా నేరనివాడు, అని భావము. అడ్డపాప = పసిబిడ్డ.— (వేళ్ళ)... వారలు = (జాతీయము) పనికిమాలిన వాండ్లు, ఇట - ఎవ్వరుఁ లేరు.

క. సూనుఁ డని చాల నెంజిలి
❪ యానెదుగా 'తల్లి; దోస;' మన కిటు బలిమిన్
బోనీక పట్టి పెనఁగిన
వానిన్ మఱి యేమి సేయ వలయుం జెపుమా? ౫౯

టీక.—నెంజిలి - ఆనెదుగా = మనోవ్యథనొందుచున్నావుగదా, (ఈమె నాకు) తల్లి, (అంటుట) దోసము - అనక.—

వ. అని పలికినచిత్రాంగిపలుకులు చెవులకు ములుకుల$పోల్కిని గీలొ్కనిన నచ్చెలుకలకొలికి యులికిపడి యాచెంత నున్న మహీకాంతునిఁ ♦గని యార్తరవంబున నిట్లనియె. ౬౦

టీక.—ములుకులపోల్కిని = బాణములవలె, కీలొ్కనన్ = (గ్రుచ్చుకొనగా) ఆర్తరవంబునన్ = దీనధ్వనితో = ఏడ్చుచు.

—♦ రత్నాంగి రాజుతో మొఱపెట్టుకొనుట ♦—

§చ. "పెనఁగినఁ బోవ నీక పసిబిడ్డఁడు వాఁ డఁట! యమ్మచెల్ల! కా
దనఁ దను నంట వచ్చెనఁట! తక్కినమాట లిఁ కేల చూచియున్

❪ పాఠాం.— 'యానెదవే నీవు దోసమనకిటు'; 'యానెదవే నేను దోసమననఁటు.'

$ శా. పా.—'పోలికఁ గీలొ్కన.' ♦ 'గని యిట్లనియె.'

§ ఈ పద్యము శాస్త్రిప్రతిలోను - పూ. ము. నను గూడా 'మతకరి' అను (౬౨) పద్యమునకు పిమ్మట నున్నది. తంజ. ప్రతులు మూడింటిలోగూడా ఆ పద్యమునకు ముందే యున్నది. ముందుండుటయే యుచితమని సంభాషణ సందర్భమువలన తెలియుచున్నది.

† వినియు నెఱుంగ మయ్య [1]యివి వింతలు; చెప్పెడివారు చెప్పినన్
వినియెడువారి కైనను వివేకము దా వలదా యొకింతయున్. ౬౧

టీక.— ఇవి వింతలు = ఇవి చాల క్రొత్తకథలు, మేము - చూచియున్ వినియు నెఱుంగము. చెప్పెడు...వలదా; (ఇది లోకోక్తి.)

క. మతకరిమాటలు చెవి నిడి
గతకల్మషుఁ బుణ్యచరితుఁ గారణజన్మున్
సుతుఁ దునుమఁ దగునె? ముద్దుల
రతనమ్ము నయో! యి దే దొరతనమ్ము నృపా? ౬౨

టీక.— మతకరి = మాయలాడియైన - చిత్రాంగియొక్క, మాటలు, చెవినిడి, కారణజన్మున్ = ఏదోయొక కారణముచేత నవతరించిన మహాపురుషుడును - ముద్దుల రతనమ్మున్ = రత్నమువంటివాడును, అయినసుతున్, తునుమఁదగునె? నృపా, ఇది యే దొరతనమ్ము = ఇదేమి ప్రభుత్వమయ్యా?

మ. తొలుతన్ రాజులు భోగకాములయందున్ మోహితుల్ గారొ? యిం
పొలయన్ వారి కపారమైనధనమీరో? యందుకే, మిట్లు పు
త్త్రిల దండింపఁగ నిచ్చువారి విన మెందున్; నేఁడు చిత్రాంగి మం
దులు నీకుం దల కెక్కె. నాఁ బరవశాత్ముల్ గారె కామాతురుల్?

టీక.— ఇట్లు, దండింపఁగన్ - (భోగకాములకు) పుత్రుల నిచ్చువారిన్, వినము. చిత్రాంగిఁ (పెట్టిన) మందులు, నీకు తలకెక్కినవి.—

మందులుపెట్టి వశపరుచుకొనుట లోకమున కలదని ప్రతీతి. వశ్యవిద్య అరువదినాలుగు కళలలో నొకటి. కృష్ణుడు తనకు వశవర్తియగుటకు సత్యభామ ద్రౌపదిని మంత్రౌషధముల నడిగినట్లు భారతమున కథయునుకలదు. (చూ. ఆరణ్య. 5–291; 292)

గీ. 'అత్త వాకట్టు మంత్రంబులడిగె నొకతె
విభుని జోకొట్టు మందులు వేఁడె నొకతె.' (శుక. 3–122)

---

† శా. పా.—'వినియు నెఱుంగమయ్య యివి. వింతలు...యొకింతయున్'

'ఇవి మేము వినియెరుగ'మనుటయు, 'వింతలు చెప్పెడివారు చెప్పినను వినువారికైనను వివేకమువలదా' అనుటయు సరికాదు.— 'చెప్పేవారు చెప్పినా వినేవారికైనా వివేకమువద్దా' అనియే లోకోక్తి.

చ. 'అన విని భూవిభుండు నగి యానిది, చెప్పెడువారు చెప్పినన్
వినియెడువారి కించుక వివేకములేదె? శుకాగ్రగణ్య.' (విక్ర. 7-31)

ఉ. అక్కట చూడఁ జాల కటు లాకుటిలాలక మాయ వన్ని దు
ర్వాక్కులు దెల్ప 'వాని † కిటువంటి గుణంబుల? నే నెఱుంగనా?
యెక్కడి $ మాట పొమ్మనక యీ వది నిక్క ము చేసి, బిడ్డ ‡ న
య్యొక్కని * నేఁడు చంపఁగ నయో! దయమాలి తెగింపఁ జెల్లునే?

టీక.— కుటిలాలక = వంకరలయిన ముంగురులుకల - చిత్రాంగి (అలకలు కుటిలములనుటచేత దాని బుద్ధియు కుటిలమేనని - సూచన). బిడ్డను - అయ్యొక్కనిన్ = ఆ ఒక్కకొడుకును.

క. ధరణీపతు లే యొకటియుఁ
బరికింపక యిట్టు లదయభావమున † వధిం
తురనేగద 'రాజ్యాన్తే
నరకం ధ్రువ' మనిరి తొంటినయమార్గవిదుల్. ౬౯

టీక.— ధరణీపతులు - ఏయొకటియున్ పరికింపక=ఇతరమేమియు విచారింపక, ఇట్టులు=ఇరిగో, యీ విధముగానే, అదయభావమునన్ = కటికి మనసుతో, వధియింతురు = చంపుదురు - అనేగదా, నయమార్గవిదుల్ = నీతిశాస్త్రము నెరిగినవారు, రాజ్యాన్తే నరకంధ్రువమ్ = రాజ్యాంతమునందు నరకము తప్పదు అనిరి.

చ. 'చలమునఁ * జెప్పుమాటలు నిజంబని, (a) కానక కన్నపట్టి, ని
ర్మలు, వధియించె నెంతదయమాలినవాఁ' డని లోకులాడరే?

---

† పాఠాం.— 'కటువంటి' $ 'సుద్ది' ‡ 'నిన్నొక్కని' * 'నేఁడనోదయు నయో' (ఈ పాఠమున 'నేఁడు, అనోదయున్ - శుభోదయము కలవానిని' అని యర్థము.)

† శా. పా.— 'ఘటియింతురె? యాఁగదె!' (ఇది పూ. ము. పా.)

నరకమునకు హేతువు 'వధియించుట' గాని, ఇతరకార్యములను 'పరికింపక - ఘటియించుట' కాదు. ఘటియింతురె? యను ప్రశ్నతో 'యాఁగదె' అను ఆశ్చర్యమున కన్వయమును కుదురదు. కాబట్టి శా. పా. సరియైనది కాదు. 'వధియింతురనే కద' అను పాఠము తంజ. ప్రతులు మూడింటిలోను ఉన్నది.

* పాఠాం.— 'జంతమాటలె'

(a) శా. పా.— 'నిజంబని, కానక, కన్నపట్టి'

'కానక - కన్నపట్టి' అను విభాగము నీరసము. 'కానకకన్న - పట్టి' అనుట సరసము. 'కానకకన్న' జాతీయము.—

వలపున స్త్రీలబుద్ధి వినువా రొక రేఁ గడతేరినట్టివా
రలు గలరా? వివేకము (b) తెఱంగిటు లయ్యె ని దేల వల్లభా? ౬౬

టీక.— కానక కన్నపట్టిన్ = లేక లేక కలిగిన కొడుకును, కడతేఱినట్టి వారలు = బాగుపడినవారు, వల్లభా = నాథా, వివేకము తెఱంగు - ఇటులయ్యెను- ఇదేల = నీ తెలివియంతయుఁ తుదకిట్లు పరిణమించిన దేమి?

స్త్రీబుద్ధి ఆపత్కారణమని నీతివాక్యము.—
"ఆత్మబుద్ధి స్సుఖాయైవ, గురుబుద్ధిర్విశేషతః
పరబుద్ధి ర్వినాశాయ, స్త్రీబుద్ధిః ప్రళయాంవహా."

ఉ. ఇచ్చక [1]మాడునట్టి చెలియింతుల నెందఱనే గడించుకో
వచ్చుఁ, గుమారుఁ [2]డట్టిగుణవంతుఁడు గల్గఁ, డెఱుంగఁ జెప్పితిన్;
మచ్చర మేల? యింక నయినన్ విడిపింపఁ[3]గదయ్య" యంచు లో,
హెచ్చిన నెంజిలి న్నగవ యెమ్ములు చిల్లులువోవ నాడినన్. ౬౭

టీక.— ఎమ్ములు చిల్లులువోవన్ = మాటలునాటుకొని ఎముకలుగూడా తూట్లు పడునట్లు = తీవ్రముగా.

---

(1) 'ఇప్పుడే నళినంబుగానక కానకకన్న యిక్కన్యన్' (మను. 5—33.)
'కానకకన్న యిక్కన్యన్ = లేకలేక కనుగొన్న యాచిన్నదాన్ని' (జూ. టీ.)

(2) "కానకకన్న సంతానంబు గావున,
కానకకన్న సంతానమయ్యె." (రామాభ్య. 5—12.)

(3) "అని శిశువుం గనుంగొనుచు, నన్నయిదేమిర? యేమి తప్పురా?
కనుఁగొనకుండ మావలన, కానక కానక గొడ్డుపీఁగి కాం
చిన తనయుండ వీవు." (పరమ. 2-174.)

(4) "కానక కానక కన్నకుమారుఁ, గాన రేయనుచు నక్కానలోపలను."
(బా. ౪౦. సారంగ. పు. 112)

(b) శా. పా.— 'కరంబిటులయ్యె.' (ఇది పూ. ము. పా) 'తెఱంగు' తంజ. పా. ఉచితతరము.

1 శా. పా.— 'మాడనిట్టి' (ఇది పూ. ము. పా.) 'మాడునట్టి' తంజ. పా.

2 శా. పా.— 'డిట్టి' (ఇది పూ. ము. పా.) 'డట్టి' తంజ. పా.

3 శా. పా.— 'రాదె' (ఇది పూ. ము. పా.) 'గదయ్య' తంజ. పా.

గీ. మదిని ద్వేషంబు కోపంబు మల్లడిగొన
నిలువ కట రాగ మతనికన్నుల వసించెఁ,
గటుమరలఁ జేరె నపు డనుకంపమహిమ,
చనునె దుర్జనసంగతి సాధువులకు? ౬౮

టీక.—మదిని = మనస్సునందు, ద్వేషంబు = విరోధభావము, కోపంబు, మల్లడిగొనఁగ = వెనగొనఁగా (= అతిశయింపగా), రాగము = (భార్యాపుత్రులమీది) యనురాగము, (ఎఱ్ఱదనము. అని, అర్థాం.) అట నిలువక = ఆ మనసులో నుండక, అతని = రాజుయొక్క, కన్నులఁ, వసించెను = చేరెను, అనుకంప = (భార్యాపుత్రులనుగూర్చిన) కనికరముయొక్క, (కంపించుటయొక్క, అని, అర్థాం.) మహిమ = అతిశయము, కటు మరలఁ = చెక్కిళ్ళమీది భాగములయందు, చేరెను. ('హనువు కటుమరయంచనఁగా నొప్పు' అం. భా. 2-143.) సాధువులకుఁ = మంచివారికి, దుర్జనసంగతి = దుష్టులతోడి పొత్తు. చనునె = తగునా?

‡ రాజు, భార్యాపుత్రులమీది యనురాగమును వదలి ద్వేషమును వహించి, కన్నులెఱ్ఱజేసి చూచెననియు, కనికరమునుమాని, క్రోధమునుపూని, కటములదర కఠినముగా భాషించెననియు, తాత్పర్యము.

ఉ. ఏనటు వేఁటఁ బోవఁ గని, [1] యిందులకుఁ బెళు కావగింజయం
తైనను లేక, చేయ నగునా తగునా యన, [2] కింత సేసెనే!
[3] వానికిఁగా వహించుకొని వచ్చితివా యతివా? కులోద్వహుం
డై [4] నఁట! బుద్ధి దానెఱుఁగఁ డందమె? యందమె యిట్టిచందముల్?

‡ పూ. టీ.—'ద్వేషకోపములు దుష్టములనియు, రాగానుకంపలు సాధువులనియు, ద్వేషము రాగమును తఱిమెననియు, కోపము కనికరమును తఱిమెననియు, భా.'

దుష్టులు తరుమువరకును వారి నంటుకొని పడియుండు సాధువు లవివేకులు. రాగానుకంపలు ద్వేషకోపములతోడి సంగతి తగదని గ్రహించి తమంతటతామే వెలుపలికి వచ్చినవిగాని, తరుముటచేత రాలేదు. కావున, పూ. టీ. భావము సరియైనది కాదు.

1 పాఠాం.— 'యిందళుకుం యళుకు' 2 'కింత సేలాఁగా' 3 'వానికినై' 4 'నవు.'.

టీక.— బెళుకు = జంకు; వహించుకొని = పైనవేసికొని (జాతీయోక్తి.) కులోద్వహుఁడు = కులమునుద్ధరించువాఁడు, ఎఱుఁగఁడందమె = ఎరుగనివాఁడందామా! ఇట్టిచందముల్ = ఇటువంటివర్తనలు, అందమె = తగినదేనా !

చ. అది మటుమాయలాఁడి యని యంటివిగా; యొకనాఁడు రానివాఁ
డదురుగడం దదీయనిలయంబున కేటికి వచ్చె? నైన నిం
పొదవిన † ప్రేమ నేనచట నుండఁగ వచ్చెనె వాఁడు? పోవ ని
మ్మదియు, నిజాంశుకంబు $తగు లాటకుఁ గారణ మేమి? దెల్పుమా.

టీక.— నిజాంశుకము = అతనివస్త్రము, తగులాటకున్ = ఆచోటచిక్కుటకు.

క. జనపతి యా లని బిడ్డని
యనుఁగుంజుట్ట మని చూడ నగునే యెందున్
దునియలుగ నాజ్ఞ వెట్టక
నెనరున? మఱి సేయరానినేరము సేయన్. ౭౦

చ. అనియొకయించుకైనఁ దనకాస్పద మీక తఁడాడఁజూచి, మా
నిని యిటు గూడ వానిపయి[1] నేకద నేరమి మోపఁ జేసితో
జనవర, నిక్కమా నవును [2]సభ్యయు నీప్రియురాలె, వాఁడె దు
ర్జనుఁడు; వెదుళ్ళపందిరియు రాజులమాటలు [3]చిక్కనౌఁగదా. ౭౧

టీక.— ఆస్పదమీయక = సందియ్యక; నీప్రియురాలె, సభ్యయున్ = యోగ్యురాలున్నూ, వాఁడె = నాకుమారుడే, దుర్జనుఁడు. ఔనవును (ఎంత చక్కగా గ్రహించితివయ్యా! అనిచెప్పుట.) వెదుళ్ళ పందిరియున్ - రాజులమాటలు - చిక్కన - ఔఁగదా (ఇది లోకోక్తి.) వెదుళ్ళపందిరి సందులేక చిక్కగా నుండుననియు, రాజుల మాటలు వివాదమున కెడమీయక బిగింపు కలిగియుండుననియు, భా.

---

† తా. పా.— 'ప్రేమచే నచట' - $ పాఠాం.— 'గుఱుతొటకు'.

1 తా. పా.— 'నేరమి యూరకమోపఁజేసితో.' (ఇది పూ. ము. పా.) అసాధువు.

2 పాఠాం.— 'సబ్బిణి' ఈపాఠము, తంజ. ప్రతులు నాల్గింటిలో నున్నది నాకర్థము కాలేదు.

3 తా. పా.— 'నిక్కమౌఁగదా.' (ఇది పూ. ము. పా.)

'వెదుళ్ళపందిరి - రాజులమాటలు - నిక్కమౌనుగదా' అంటే అర్థమేమో పూ. టీ. కర్తలు సెలవీయలేదు. 'చిక్కనౌఁగదా' అని తంజ. ప్రతులు మూడింటిలోను.

చ. అడవుల కేఁగి యాకలము లైన భుజించెద మయ్య, దీమసం
†బెడలఁగ దూరదేశముల కేనియుఁ బోయెదమయ్య కోడలుం
గొడుకును నేను, రాచసిరికూటము లప్పుడె వచ్చె మాకుఁ, జా;
‡ల్విడువుఁ డనంగదయ్య $ నవవిభ్రమమోహన కోమలాంగునిన్.

టీక.— దీమసంబు - ఎడలఁగన్ = మాకుగల గౌరవమంతయు నశింపగా,—
రాచసిరికూటములు = రాజ్యలక్ష్మితోడి సంబంధములు, మాకు - అపుడె వచ్చెన్ = మాకు యిప్పటికే ముట్టినవి. చాలును. (ఇది వెక్కసపుమాట) నవ...గునిన్.— నూతనములయిన శృంగార విలాసములచేత మనోహరమును, సుకుమారమును నయిన శరీరము గల, కుమారుని, విడువుఁడు - అనంగదయ్య = విడిచిపెట్టండిరా - అనవయ్య.

గీ. అని యపుడు నిల్వరానిమోహంబుకతనఁ
దనదుప్రాణేశ్వరుని పదద్వయముమీఁద
వేగ తా నడ్డపడి యైన వేఁడుకొనెద
గాక యని చేరఁ జనుదెంచు [1]కదలెతింగి. ౭౪

టీక.— చేరఁ జనుదెంచు, కదలు = ప్రయత్నము.

శా. 'నామీఁదానసుమీ మతేమి యనిన, న్మాఱాడఁగా వచ్చినన్;
వామాక్షీ, యతిఘోరపాతకునిఁ గావం జెల్లునా వాని? నీ
వేమేఁ జెప్పిన వింటుఁ గాని, విన నే నీమాట పో పొమ్మనెన్
మోమోటించుక లేక; యెంతకఠినాత్ముల్ రాజు లూహింపఁగన్.

టీక.— నామీఁద + ఆన = నామీద ఒట్టు, మోమోటు = మొగమోటము.

† పాఠాం.— 'బెడలకమారు' ‡ 'విడువుమనంగదయ్య' $ 'విభ్రమకోమల మోహనాంగునిన్'; - 'కోమల పల్లవాంగునిన్.'

1 శా. పా.— 'కడఁకయెతింగి' (ఇది పూ. ము. పా.)

తంజ. తాళ్ప్రతులు మూడింటిలో 'కదలెతింగి' అని యున్నది. 'కదలు' తప్పనుకొని సంస్కర్తలెవరో పూ. ము. న నే 'కడక' అని సవరించినారు. సవరింప నక్కరలేదు. 'కదలు' అన్నను 'కడక' (= యత్నము) యే. (చూ. శ. ర.) 'కదలు' అనగా, కదలిక = కదలుటకు చేయుయత్నము.

ద్వి.— "కదిసి పట్టఁగవచ్చు కదలు పిక్షించి." (నవ. పు. 46.)

గీ.— "పండ్లు వేర్వాసికదలు చూపకయ మున్న." (కాశీ. 3–84.)

గీ. అనిన గజయాన * పతియాన నతిభయాన
కక్రియానల దహ్యమాన క్రమగతి
యాన, గజగజ వడఁకి శయాన తత్ప్రి
యాననము గని తాల్మి నయాన నపుడు. ౭౬

టీక.— అనినన్ = ఆత డట్లనగా, గజయాన = ఆరత్నాంగి, పతియానన్ = భర్త పెట్టిన యొట్టుచేత, అతిభయానకక్రియా = మిక్కిలి భయంకరమైన పుత్రదండన క్రియ యనెడు, అనల = అగ్నిచేత, దహ్యమానక్రమగతి = దహింపబడుచున్న విధము, ఆనన్=తన్నలముకొనగా, - గజగజవడఁకి, శయాన=పండుకొనియున్న, తత్ ప్రియ + ఆననము = ఆభర్తయొక్క ముఖమును, కని. తాల్మిన్ = ఓర్పుతోను, నయానన్ = వినయముతోను, (అవ. అన్వ)

క. మనసు నిలుపఁ జాలక కడు
పునఁ బుట్టినదోసమునకుఁ బొగులుచు వేఁడం
జనుదేర [1]నాన పెట్టితి;
పని లేదిఁక వానివ్రాఁతఫల మిటు లుండెన్. ౭౭

---

* శా. పా.— 'పతియాన కతి భయాన, కక్రియానలధాయ్యానయక్రమగతి.' (ఇది పూ. ము. పా.) ఇందుకు పూ. టీ. ఇట్లున్నది.—

పతియానకున్ = భర్తయొక్క (భర్త పెట్టిన) యొట్టునకు, అతిభయానక = మిక్కిలి ఘోరమయిన - క్రియా = పుత్రదండన కర్మ యనెడు - క్రియా = ఆభిచారిక కర్మయొక్క - ధాయ్యా = ప్రజ్వలనబుఋక్కుయొక్క - నయక్రమ = నీతి - ప్రాప్తి యొక్క - గతి = విధము - ఆనన్ = తాఁకఁగా - వైరుల ప్రాణమును హరించుటకై కావించు నాభిచారికహోమాగ్నిని ధాయ్యయను బుఋక్కు ఎట్లు ప్రజ్వరిల్లం జేయునో ఆవిధముగా రత్నాంగియొక్క పుత్రదండన దుఃఖమును కనియాన మంటలుమండించె నని భా.

'పుత్రదండన కర్మ యనెడు - ఆభిచారికకర్మయొక్క - ప్రజ్వలన బుఋక్కు యొక్క - నీతిప్రాప్తియొక్క - విధము - తాఁకఁగా' అను అర్థక్రమము చాలా దురవగాహముగాను - హఠాదాకృష్టముగాను, ఉండుటచేతను, 'దహ్యమాన' అను సుఖమైన పాఠము మఱి. తాళ - ప్రతులలో లభించుట చేతను నేనా పాఠమునే గ్రహించినాను.

[1] శా. పా.—'ఆనఁ బెట్టితి'

ఈ పాఠము ప్రకారము 'ఆనన్ = ఆనునట్లు - పెట్టితివి' అనియే గాని 'ఒట్టు పెట్టితివి' అను అర్థమేర్పడదు. 'ఒట్టుపెట్టు' - అను అర్థమున 'ఆనపెట్టు - ఆనపెట్టు'

టీక.—కడుపునఁబుట్టిన దోసమునకున్ = నాకు కుమారుడుగా పుట్టిన కారణమున, (అట్టి యుత్తముడు నావంటి నిర్భాగ్యురాలి కడుపున పుట్టుట దోషమయినది - అని రాజును తాకనాడుట.) పొగులుచున్ = దుఃఖించుచు, వేఁడన్ చనుదేరన్, ఆనవెట్టితి = దగ్గరికే రావలదని ఒట్టుపెట్టితివి. ఇఁక (చింతింపవలసిన) పనిలేదు.

క. అని చాల ఖిన్నురాలై
మనమునఁ [1]దెర వేయఁ బుత్త్రమమతాంబుధి, ని
ల్చినచోట నిలువసైఁపక
వనితామణి నగరు వెడలి వచ్చుచు నంతన్. ౨౮

టీక.— ఖిన్నురాలై = ఖేదమును పొందినదై, మనమునన్, † పుత్త్రమమతాంబుధి = పుత్త్రప్రేమయను సముద్రము, తెరవేయన్ = ఉప్పొంగగా, నిల్చినచోట నిలువన్ - సైఁపక = సహింపక.

ఆనవోడుచు - ఆనపొడుచు; ఆనయిడు' అనియేకాని, ఆననుబెట్టు - ఆనంబెట్టు - ఆనఁబెట్టు; ఆనంబోడుచు; ఆననిడు - ఇత్యాదిరూపములులేవు.—'ఆనవెట్టితి' అనియే తంజ. పా.

(1) "ఆన - పొడుచుట To lay a ban or protest, so as to check proceedings." (బ్రౌను.)

(2) "పొడుచు = (ఆన) పెట్టు. '...దొంగలానవోడిచినఁ గోకల్ విడుతురె. కళా. 3, ఆ." (శ. ర.)

N. B. సూ. ని. లో 'దొంగలానఁబొడిచిన' అని ముద్రితమైనది. ప్రమాదము'

(3) "అంగజుఁ డానవెట్టి కదియంగుతిప్రాసెననంగ." (మను. 2-32.)

(4) "గగనస్థలభ్రమద్గ్రహచంద్ర సూర్యులఁ
బో నీకుమంచు బిట్టానవెట్టి." (ప్రబోధ. 3_38.)

(5) "నిలువకటుపోవుచున్నా
రలికుంతల చెలులనేల యానపొడిచెదే." (ప్ర. ప్ర. 5-39.)

1 పాఠాం.— 'దెఱవయును'— 'వెరవేది.'

† పూ. టీ.— 'పుత్త్రమమతాంబుధి = సుతుని (పై) ప్రేమయను సముద్రము. మనమునన్ తెరవేయన్ = ఏమియుం దోఁపకుండునట్లు మనస్సునం గప్పఁగా'.—

సముద్రమొక తెర (గుడ్డ) ను కప్పినదనుట ఉచితముగా నాకు తోపలేదు. సముద్రమునకు - అనుషంగియైయుండు 'తెర' అల యగునుగాని 'తెరగుడ్డ' కాదు.

ఆ. వె. భామలార రండు నాముద్దుతనయుండు
వేఁడి? వేఁడి? యనుచు వేఁడి వేఁడి,
వేఁడి వేఁడినీరు వెడఁదకాటుకకంటి
కొలుకులండ మాటి కొలుకుచుండ. ౭౯

టీక.— నాముద్దుతనయుండు, వేఁడి - వేఁడి = ఏఁడి? ఏఁడి? అనుచు, (వేఁడి= ఏఁడి. చూ. ప్రౌఢ. శబ్ద. 53.) వేఁడివేఁడి = ప్రార్థించి, ప్రార్థించి, వేఁడి వేఁడినీరు = వెచ్చవెచ్చని కన్నీరు, వెడఁద = విశాలములయిన, కాటుక కంటి కొలకుల - అండన్ = కాటుకచే అలంకృతములైన కనుకొలుకులకడనుండి, మాటికిన్ = తేపతేపకును, ఒలుకుచుండఁగ = కారుచుండఁగా.

వేఁడి కన్నీరు = దుఃఖాశ్రువులు. ఆనందాశ్రువులు శీతలములు; దుఃఖాశ్రువులు ఉష్ణములు.—

"ఆనందజ శ్శోకజ మశ్రుబాష్పం
తయో రశీతం శిశిరో బిభేద,
గంగాసరయ్వో ర్జల ముష్ణ తప్తం
హిమాద్రి నిష్యంద ఇవావతీర్ణః." (రఘు. 14-3.)

'తెర' వేయుటకు 'మమత'యే చాలియుండఁగా మమతను అంబుధిగా రూపించుటలో సారస్యమేమి? మమత యను అంబుధి ఉప్పొంగుటచేతనే మనస్సు - అల్లకల్లోలమై ఆ యిల్లాలు నిలిచినచోట నిలువఁజాలక పోయినది.— అనుట యుక్తి యుక్తము.

తెర = అల, అనుటకు—

(1) "అలయనంగఁ దెర యనంగను వీచిపరఁగును" (ఆం. భా. 1–154.)

(2) "తెరలెత్తి సప్తసాగరములుఁ బొరలంగ
వరుణుండు గొండిలి పరిఢవింప" — (ఉ. హరి.)

(3) "కొప్పు మొగంబు నఱ్ఱు చనుగొండలు దోఁప, లతాంగిపోలెఁ జె
ల్వొప్పతిన్ సుధారస పయోనిధి వెందెరఁబుట్టు నిందిరన్."
(మను - 5–80.)

(4) "అని రూపకళలు చూపుచు
గొనియాడఁగఁ బేరటాండ్రు గొందఱు తెరవం
చినఁ జూచె నతివ నర్జునుఁ
డనురాగాంబుధి తటాన నట తెరయెత్తన్" (విజయ - 2–19.)

(ఈపద్యమునకు శాస్త్రిగారు ప్రకటించిన టీకలో చాలా ప్రమాదములున్నవి.)

చ. వల దని మీరలైన [1]నొకవాల్ దెలుపం గదరయ్య; యాలిమా
టలు విని యన్నుఁబట్టి సకటా! తెగటార్తు రె? యంచు నామె పె
ద్దలఁ గని పుత్త్రిమోహమున దైన్యపడెం గడు; 'రాజు మొత్తఁగా
నలమొగసాలకు [2]న్మొఱ యఁ'టన్నది నిక్కముగాఁగ నయ్యెడన్.

టీక.— ఒకవాల్ = ఒకపర్యాయము. 'మొగుడుకొడితే మొగసాలకు మొఱ' అని సామెత. ప్రకృతమున మగడే - కొట్టుటయు, (= తిరస్కరించుటయు) మొగసాల పెద్దలకే మొఱపెట్టుటయు, ప్రవృత్తమగుట విశేషము.—

మ. తొలఁగం ద్రోయఁగ రాక మూఁకలయి వీథు ల్నిండి యున్నమ్మలౌ
కలు తన్నుంగని [1]పైనపైన పడుచుం గన్నీళ్లతో వెంట రాఁ

---

1 శా. పా.— 'ఒకపాల్' (ఇది గుజిలీ, పా.)

చెప్పవలసినది సమగ్రముగా చెప్పక 'ఒక్కపాలు' మాత్రమే చెప్పి యేమి ప్రయోజనము? 'ఒకవాల్' అని, తంజ. పా.

'వాలు = పర్యాయము' అని శ. ర. లో లేదుగాని లోకవ్యవహారమున నున్నది.

ఉ.— 'గడ్డి ఒకవాలు మెదిగినది.'— 'అక్కడి కొకవాలు పోయిరావలెను.' ఇరువాలు దున్నినచేను.— ఇత్యాది. బ్రౌనుదొర 'ఇరువాలుదున్నట అంటే అడ్డము దిగటముగా రెండుసాళ్లు దున్నట అంటారు.' అని లోకవ్యవహారమును చూపి చెప్పినాడు.

కాబట్టి 'ఒకపాల్' అనుటతప్పు; 'ఒకవాల్' అనుట ఒప్పు.

2 శా. పా.— 'మొర.'

గుజిలీపుస్తకములో 'మొర' లఘురేఫముతో నున్నది. దానినిబట్టి 'వేదం' వారును, వారినమ్మి 'వావిళ్ల'వారును, వారివెంటనే తుదకు 'కొండపల్లి' వారున్ను లఘురేఫముగానే ముద్రించినారు. పెద్ద పొరపాటు.

(a) "మొఱలుపెట్టుట మొఱ మొఱయుట... ఆదిగాఁగ, హ్రస్వముల మీఁద బండిరా లొప్పుచుండు." (అప్పకవీయము. 2–197)

(b) "మొఱయు మొఱ మొఱలాడుట మొఱకవెలితి
మొఱసుటయును బండిరాలు సముద్రతూణ."
సర్వ. ల. సా. సం. 3–116.

1 పాఠాం.— 'పైలపైల' ఈ పాఠము తంజ. ప్రతుల నాల్గింటిలో నున్నది. 'పైన పైన' అనురూపము బా. వ్యా. తత్స 65. ప్రకారము తప్పయినను లోకవ్యవహారమున రూఢికెక్కి యున్నది.

జెలికత్తెల్ మును[2] గల్గ మార్గము బయల్సేయంగ రత్నాంగి గా
దిలి గారాబుఁ గుమారుఁ డున్నకడ కేతెంచెన్, నితాంతవ్యథన్. ౮౧

టీక.— మునుకల్గన్ = ముందుగా, నితాంతవ్యథన్ = విస్తారమైన దుఃఖముతో.

సీ. సుతుఁ డట్టివాఁడు గాఁ, డతివమాటల కేమి?
[1]యని తాళఁ డాయె రా జనెడివారు,
నెవ్వరిమన మెవ్వఁ డెఱుఁగు నన్నెము పున్నె
మును దేవుఁడె యెఱుంగు ననెడివారు,
[2]విభుఁడు ధర్మాధర్మ విధము కానక చేసె
హా! యెంత యన్యాయ మనెడివారు,
స్వామి! యయ్యో పగవారికి నిటువంటి
యాపద రావల దనెడువారుఁ,
గీ. కపట మెఱుఁగవు, గోలవుఁ గదర యన్న,
యెట్లు వచ్చెర నీకు నేఁ డిట్టిపాటు
లనుచు సారంగధరుఁ జూచి యమ్మలక్క-
లపుడు [3] కన్నీరు గలవారు, నయిరి పురిని. ౮౨

టీక.— తాళఁడాయెన్ = నిదానించక పోయెను.

సీ. ఉపకారమే కాని యపకార † మెప్డుఁ ద
లంచఁ డయ్యో యెంతమంచివాఁడు,
మనసు చూఁత మటంచుఁ దను నే మనిన నవ్వఁ
గాని కోప మొకింత లేనివాఁడు,

---

[2] శా. పా.— 'మును గల్గు మార్గము' (ఇది పూ. ము. పా.) అసాధువు. 'మును గల్గ' తంజ. పా. 'మును కలుగన్ = ముందుగా' అనుటకు.—

క. 'మునుకలు గంగానదిలో
నోవరించుటకన్న భాగ్యమున్నదె యనుచున్
మును కలుగంగా దిగి.' (విజయ. 1-120.)

† పాఠాం.— 'మెప్పుడు, దలఁపఁడయ్యో యెంత ధర్మపరుఁడు.'

మదిలోన నెవరి కెయ్యది యిష్ట మది యట్ల
* యలరించునుచితజ్ఞుఁ డైనవాఁడు,
భువిఁ గలఁడా యిఁకఁ బుట్టెడు పెరిఁగెడు
వారిలో మఱి యిటువంటివాఁడు,
ఆ.వె. పరమసాధు వనుచుఁ బలుమాఱు సారంగ
ధరునిగుణము లెల్లఁ దలఁచి తలఁచి,
పౌరజనము లెల్లఁ బసిబిడ్డలాదిగా
వగచి కస్తిపడనివారు లేరు. ౮౩

—: రత్నాంగి కుమారునిజూచి దుఃఖించుట :—

గీ. జిత్తులకుఁ దెంకి యగు నింద్రజిత్తుచేత
నల యురగపాశబద్ధుఁ డై యలయునట్టి
రాముతోఁ డన మిగుల గారాముతోడఁ
బెంచిన కుమారుఁ గాంచి పెం పెంచి కనలి. ౮౪

టీక.—జిత్తులకుఁ, దెంకి = నివాసస్థానము, ఉరగపాశబద్ధుఁడై = నాగపాశములచేత కట్టుబడి, అలయునట్టి = బాధపడుచున్న ‡ రాముతోడఁ = రామునకు జతయోయన్నట్లున్నవాఁడును, తాను, మిగుల, గారాముతోడఁ = ప్రేమతో, పెంచినవాడును, అయిన - కుమారుఁ, గాంచి = చూచి, పెంపెంచి = ఆతని గుణోద్దాత్తతను తలచికొని; కనలి = కోపించి (అవతలికి అన్వయము.)

---

* శా. పా —(అట్లు)–'నలరించు.' (ఇది పూ. ము. పా.)

'అట్లఁ' అని ద్రుతాంతముచేయుట తప్పు. అట్లు+అ = అట్ల, అట్లు+ఎ = అట్లె; కళలుగాని ద్రుతప్రకృతికములు కావు. 'ఎ. ఏ- అ, అను నవధారణార్థకంబులు కళలు. (బా. సంజ్ఞా. 13. వ్యాఖ్య.) 'అట్లయాలరించు.' 'అట్లెయలరించు' అనియే వ్రాత ప్రతులపాఠములు.

‡ పూ. టీ.— 'రాముతోడు అనఁ = లక్ష్మణుఁడో అనునట్లుగా.'

రాముని వదలి లక్ష్మణుని చెప్పుటలో సారస్యమేమి? పూ. ము. నను, తంజ. వ్రాతప్రతులలో కొన్నింటను 'రాముఁడోయన' అను పాఠమే యున్నది. "నలి నింద్రజిత్తుండు నాగపాశముల - బలిమిఁ గట్టిన రామభద్రుని పగిది" (నవ. పుట. 70.) అనియే మూలముకూడా. కాబట్టి, పూ. టీ. సరియైనది కాదు.

ఇంద్రజిత్తుతోడి యుద్ధమున రామలక్ష్మణులు నాగపాశములచే బద్ధులైనారని రామాయణకథ. (యుద్ధ. 45 సర్గ. 8-9.)

మ. అప్పు డమ్మానిని 'యెంత సేసితివె చిత్రాంగి' యటంచుఁ జోకా
రపుఁగేల్దమ్ముల నగ్రకుంతల తటీ రాకా నిశాకాలశ
శ్యుప[1]మాస్యంబటు మోఁదికొంచు సుతుపై నుద్బాష్పయైవ్రాలెనం
దుపకంఠ క్షితి బద్ధ తర్ణక [2]లిలిక్షోద్రిక్త ధేనుక్రియన్. ౪౭

టీక.— అగ్ర...బు.— అగ్రకుంతలతటీ = ముంగురుల ప్రదేశమనెడు, రాకా నిశాకాల = పూర్ణిమారాత్రికి, (శశి + ఉపమ) శశ్యుపమ = చంద్రునివంటిదైన, అస్యంబు = మొగమును (ముంగురులతావు - (అనగా తలకట్టు) నిశాకాలమువలె నలుపనియు, ముఖము పూర్ణిమాచంద్రునివలె తేజస్వంతమనియు, భా.) చోకారపు కేల్దమ్ములన్ = సుకుమారములును పద్మములవంటివియునైన హస్తములతో, మోఁదికొంచున్ = బాదుకొనుచు, ఉద్బాష్పయై = ఉప్పొంగుచున్న కన్నీరు కలదై, ఉప...క్రియన్. - ఉపకంఠక్షితి = సమీపప్రదేశమున, బద్ధ = కట్టివేయుబడిన, తర్ణక = దూడను, లిలిక్షా = నాకవలెననెడి తమకముచేత, ఉద్రిక్త = ఎసరేగిన, ధేనుక్రియన్ = ఆవువలె, సుతుపైన్ = కుమారునిమీద, వ్రాలెన్ = పడెను.

---

1 శా. పా.— 'ఆస్యంబున' (ఇది పూ. ము. పా.) 'ఆస్యంబునన్ = మొగంబున' అని, పూ. టీ.—

ఆమె మోదుకొన్నది మొగమునేగాని మొగమునందు కాదు. 'మొగంబటు' అని, తంజ. పా. "ముందలయును మొగంబును మోదుకొనుచు" అని మూలము (నవ. పు. 71.)

2 శా. పా.— 'దిదృక్షోద్రిక్త' ('సమీపభూమియందు కట్టఁబడిన దూడను చూడఁగోర్కెచేత రేసిన యావువలె.' అని పూ. టీ.)

'దిదృక్ష' యనగా దర్శనేచ్ఛ = చూడవలయుననెడి కోరిక. 'చూడన్ - కోర్కె' అని వ్యస్తముగా చెప్పుట సరికాదు.

దూడ సమీపముననే కట్టివేయబడియున్నందున ఆవుకు కనబడుచునేయుండును. కనబడుచున్న వస్తువునందు 'దిదృక్ష' కలుగు ననుట సరికాదు. 'లిలిక్షోద్రిక్త' అని, తంజ. పా. 'లిలిక్ష' యనగా 'నాకవలెననుకోర్కె'. సమీపమునన్నను - నాకుట కందనంత దూరముననున్నదనియు, అందువల్ల 'లిలిక్ష' కలిగినదనియు, చెప్పుట సమంజసము. కావున 'దిదృక్ష' పాఠము అసాధువు. 'లిలిక్షోద్రిక్త' అన్న తంజ. పా. సాధువు.

'ధేనుక్రియ'.— క్రియ, భంగి, భాతి, మొదలగు కొన్నిపదములు సంస్కృతమున ఇవార్థకములు కాకపోయినను తెనుగున ఇవార్థమున సిద్ధసమాఘటితములై క్వాచిత్కముగా కనబడుచున్నవి.

(a) "నాకవాసులు నీవ వహ్నిఁ దనర్చు కేతుతతిక్రియన్." (భాగ. 8-168)

(b) "అమరుతొడవుల వజ్రాంశు లంచపిండు
కరణి, హరినీలములఁ బేర్చుకాంతి యళుల
పగిది, మాణిక్యరుచి పద్మభంగి, మెఱయ." (భా. భీష్మ. 1-96)

(c) "చంద్ర పరిష న్నిరుద్ధ నీరరుహముకుళ భాతి." (పాండు. 1-206.)

ఏమయినను, ఈప్రయోగములనుచూచి, 'రామక్రియ,' 'సీతాభంగి' 'మద్భాతి' (= నావలె) ఇత్యాది రచనలు చేయుట సరికాదు.

ఉ. రంగ దపార మోహ జలరాశి మునింగి రహిం దొరంగి ర
త్నాంగి యొకింతసేపటికి హా! సుకుమార, కుమార, నేఁడు చి
త్రాంగికి నప్పగించుకొఱకా [1] నవమాసములన్ [2] భరించి వే
డ్కంగని నిన్నుఁగూరిమి గడల్కొన † గోమున నెత్తి పెంచుటల్!

టీక.— రంగత్ = ప్రకాశించుచున్నట్టియు, అపార = అవతలిదరిలేనిదియు నైన, మోహజలరాశిన్=పుత్రమోహమను సముద్రములో- మునింగి, రహిన్ తొరంగి= సొంపుచెడి,.—నవమాసములన్ భరించి = తొమ్మిదినెలలును మోసి, కూరిమి = ప్రేమ, కడల్కొనన్ = తరంగితముకాగా = అగ్గలింపగా, గోమునన్=గారాబముతో.

సీ. బహుభూషణధురీణ బాహువల్లరులకా
కఱకుముప్పిరిత్రాళ్ళ విఱిచికట్లు?
మృగమద శ్రీగంధ మిళితదేహమునకా
గాటంపుఁ § పెంధూళి కప్పడములు?
శిబికావతంస రాజిత పదాబ్జములకా
యీడుపుత్రొక్కుపాటెల్లిదములు?

1. శా. పా. 'నవమానములన్' (నవమాసములన్' పూము. తంజ. పా.)

2 పాఠాం.— 'ధరించి' † 'ఱొమ్మున'.

§ శా. పా— 'గెంధూళి' (ఇది పూ. ము. పా.) 'పెందూళి' తంజ. పా.

జాతి చంపక దామ పీతకేశములకా
యట్టిట్టు జీరాడు నచ్చికములు?
గీ. నెండకన్నను ‡వానకన్నెఱుఁగకున్న
పుట్టుభోగికి నయ్యోఁబో యిట్టివెతలు;
కడుపు దరికొనదా ¶ నిన్నుగన్నయపుడె?
యన్న యెటు లోర్తురా నను గన్నతండ్రి! ౮౭

టీక.— బహు...రులకా = అనేకాభరణములను ధరించినవియు - లేఁదీగలవలె సుకుమారములును - అయిన చేతులకా, కఱకు...కట్లు = ముప్పిరితో పేనిన బిరుసు త్రాళ్ళతో విరిచి కట్టివేయుటలు?— మృగ...మునకా = కస్తూరి - చందనము, పూసికొను శరీరమునకా, గాటంపు...డములు = దట్టముగా దుమ్ము కప్పుకొనుట;— శిబికా...బ్జములకా = మేలయిన మేనాలయందు ప్రకాశించిన పాదకమలములకా, ఈడుపు...దములు = పడవేసి లాగుటచేత కలిగిన తొట్రుపాటువలని హేళన?— జాతి...ములకా = జాజిపూల - సంపెగపూల - మాలలతో, కూడియుండు శిరోజములకా, అట్టిట్టు...అచ్చికములు = చెల్లాచెదరై వ్రేలాడునట్టి అగచాట్లు— పుట్టుభోగి = పుట్టుక మొదలు భోగమునే అనుభవించువాడు.

శా. నిన్నుం గ సద్గుణవంతుఁ డంచు నెపుడు [1] న్వేనోళ్ళ మెత్తుంగదా

‡ శా. పా.— 'నీడకన్నెఱుఁగకున్న'. అన్ని ప్రతులలోను ఈపాఠమేయున్నది. అంతేకాక "క్రీడమై నెండ కన్నను నీడకన్న, నెఱుఁగక...సుఖమున్నవారము" అని శం. హరిశ్చంద్ర. (1—212) లో గూడా ఈపలుకుబడియే వాడబడినది. కాని భోగియైనవాడు 'ఎండకన్నెరుఁగకుండుట' భావ్యమేగాని 'నీడకన్నను' ఎరుగకుండుట యెట్లు? రెండును ఎరుగకే మరి యాతఁ డెరిగిన దేమి? ఎండకు - వానకు పోకుండుట భోగిలక్షణము. అట్టి యర్థముననే లోకమున వాడుకయు; భారతప్రయోగమున్ను.—

ఆ. వె. "వచ్చిరెండకన్న వానకన్నను నెఱుం
గని పురంధ్రులెల్ల...నక్కురువృద్ధుఁ జూడ." (ఆశ్ర. 1—143.)

¶ శా. పా.— 'వీని' (ఇది పూ. ము. పా.) 'నిన్ను' తంజ. పా.

కొడుకుతోనే తన దుఃఖమును వెళ్ళబోసికొనుచున్న తల్లి 'వీనిఁగన్నయపుడు' అనుట యుచితముకాదు.

1 పాఠాం.— 'నేనెంతుఁ బెక్కండ్రలో'

యన్నా, నేఁ డిది యేమి సేసితివి? యేలా పుట్టె [2] నీమర్లు నీ
కిన్నాళ్ లేనిది? చెల్లఁబో! జననిగాదే యల్ల చిత్రాంగి దా?
నన్నుం జూచినకంటెఁ జూడ వలదా నామాఱుగా నాయమన్?

టీక.= ఇన్నాళ్ లేనిది = ఇంతకాలముగా లేని, ఈ మర్లు = ఈ మోము, [‘ఇన్నాళ్ళు + లేనిది = ఇన్నాళ్ - లేనిది = ఇన్నాళ్ళేనిది’. ఇట్లు ద్విత్వాక్షరమున ఉత్వము లోపించుటయు కలదు.— ‘అంబళ్ళోమ్మియుచుంబట్టి’. ఆము క. 4-133.]

ఆ. వె. పరులమర్మ మెత్తి పలుకనినా, రన్య
భామినులకు నాసపడనివారుఁ,
దలఁచి చూడ దేవతాసమాను లనంగ
వినవె నీతి? యేల [3]వేఁదు రైతి? ౮౯

టీక — ఏల - వేఁదురైతి = ఎందుకింత తెలివిమాలిన వాఁడ వైతివిరా. — (‘వేఁదురు Foolishness బ్రౌను.)

క. పోలియుటకు నేమి? యెందున్
గల దందుకు వగవ; ‡మఱి జగన్మోహనకో
మలుఁడ వగునీకు నీవిధి
నలచతురాననుఁడు వ్రాయ నగునా యకటా! ౯౦

టీక.— పోలియుటకు నేమి = చచ్చుటకేమి? ఎందున్ కలదు = అది సర్వత్ర - ఎల్లవారికి నున్నదే,— ఈ విధి = ఇట్టి కష్టపుచావు.

---

2 శా. పా.— ‘ఈమాఱు’

పూ. ము. నను, తంజ. ప్రతులు మూడింటిలోను, ‘ఈమర్లు’ అనియే యున్నది. ‘మదిమదినుండి యీ మరులేల పుట్టె’ అనియే మూలమున్న. (చూ. పు. 71.) కావున శా. పా. అసాధువు.

3 పాఠాం.— ‘వెఱ్ఱివైతి’ - ‘వేమరైతి’ అని, శా. పా.; పూ. ము. పాఠమున్న ఇదే. కాని ‘వేదురు’ అనురూపము గ్రాంథికముకాదు. ‘వేఁదుఱు’ గ్రాంథికము’. (చూ. శ. ర.)

‡ శా. పా.— ‘వగవమది.’

క. నానావిభవములం ‡దగ
నే నినుఁ జూతు నని యున్న ని ట్లామె సమో
తా నొకటిఁ దలఁప దైవము
తా నొక్కటి దలఁచు ననుట తథ్యం బయ్యెన్. ౯౧

టీక.—నానావిభవములన్=సకలైశ్వర్యములచేతను, తగన్=ఒప్పియుండగా; తథ్యంబు = నిజము.

సీ. ఒకమంజువాణి పాయక మొగంబున వ్రేల
సొంపొంది సురసేవఁ జొక్కువాఁడు,
వాసిగాఁ బంకజాతాసనుం డనునుడి
వడినాఁడు [1] రాజసప్రకృతివాఁడు,
[2] పాలుమాలుచునుండఁ బసిబిడ్డల హరించి
దండ్రికి ద్రోహంబు దలఁచువాఁడు,
[3] దాసదాసత్వవర్తనుఁడు, సేఁత వికారి,
తన మరాళగతి యోతఁటిని విడఁడు,
గీ. నలువ [4] నలువగలను జూడఁ దులువ గాఁడె?
యతని ననఁ బనియేమి? లోకాధిపత్య

‡పాఠాం.— 'లొందఁగ.'

1 పాఠాం.— 'ఛాందస' 2 శా. పా.— 'పాలుపాలనుచుండ.'— ఇది చమత్కారశూన్యమైన పాఠము. పూ. ము. నను, తంజ. ప్రతులలోను, 'పాలుమాలుచునుండ' అను పాఠమున్నది.

3 శా. పా.— 'దాసదాసత్త్వ' ('దాస...గతి = బానిసలకు బానిసతనము సేయువాఁడు— (తాను సర్వదా తన సత్త్వమందు ఉండువాఁడు) — అని పూ. టీ.)

'దాసత్వము' లోని తకారమునకు ద్విత్వము కల్పించుటతప్పు.— సత్త్వగుణ మను నర్థమునగూడ శ. ర. కర్త 'సత్వము' అని యేక తకారముతోనే వ్రాసినాడు. 'బ్రహ్మ, తాను సర్వదా తన సత్త్వమందే ఉండువాఁడు' అంటే అర్థమేమో నాకు తెలియలేదు.— పూ. ము. నను, తంజ. ప్రతులలోను 'త్వ' అనియేయున్నది.

4 శా. పా.— 'నలువగఁజూడఁగా.' ('నలువగలనుజూడ' - పూ.ము.తంజ.ప్ర.)

[5]మిచ్చి యందఱిలోఁ దల యెత్తికొనెడు
నటులఁ జేసినయీశ్వరు ననుట[6]గాక! ౯౨

టీక.— ఒక మంజువాణి = మంచి మాటకారియైన యొకయింతి, పాయక, మొగంబున వ్రేలన్ = (ఎప్పుడును) ఎట్టయెదుట కనబడుచుండగా, సొంపొంది = ఆనందమునుపొంది, సురసేవన్ = కల్లు త్రావుటచేత, చొక్కువాఁడు = కైపెక్కి యుండువాఁడు. (స్త్రీలోలుడనియు, త్రాగుబోతనియు, నుపాలంభము) మంజువాణి = మనోహారిణియైన సరస్వతి, మొగంబున వ్రేలన్ = నోటియందు వర్తించుచుండగా. (సరస్వతి వాగ్రూపిణి. కావుననే నోటియందున్నదని చెప్పుట.) సొంపొంది = సొంపునుగాంచి, సురసేవన్ = దేవతలుచేయు సేవలచేత, చొక్కువాఁడు= ఆనందమున మైమరచియుండువాడు, (అని యథార్థము.)

వాసిగా = ప్రసిద్ధిగా, పంకజాత = పాపసమూహమునకు ('అస్త్రీ పంకం పుమాన్ పాప్మా పాపకిల్బిష కల్మషమ్' అమ.) ఆసనుండు = ఉనికిపట్టు, అను-నుడి పడినాఁడు = అనునట్టి మాటపడ్డాడు = అప్రతిష్ఠను పొందినాడు. రాజసప్రకృతి వాఁడు = దురభిమానము స్వభావముగాగలవాడు. (పాపకర్ముడనియు, గర్విష్ఠుడనియు ఉపాలంభము.)

పంకజాతాసనుఁడు = కమలము ఆసనముగా గలవాడు ('విరించిః కమలాసనః' - అమ) అను, నుడిపడినాడు = పేరువహించినాడు. రాజసప్రకృతివాఁడు=రజోగుణము ప్రకృతిగాగలవాడు (అని యథార్థము.)

రజస్సత్త్వతమోగుణములు బ్రహ్మవిష్ణుమహేశ్వరులకు ప్రకృతులు.—

'నమో రజో జుషే సృష్టౌ, స్థితౌ సత్త్వ మయాయచ,

తమో రూపాయ సంహారే, త్రిరూపాయ స్వయంభువే'.

పాలుమాలుచునుండన్ = అనారోగ్యముచే పడియుండగా = రోగముకల్పించి, పసిబిడ్డలహరించి = చిన్నారి శిశువులను చంపి, తండ్రికిన్ = ఆశిశువుల తల్లిదండ్రులకు (తండ్రియను నుపలక్షణచేత తల్లియును.) - ద్రోహముతలఁచువాడు = అపకారము చేయువాడు. (శిశుహంత, పితృద్రోహి యని ఉపాలంభము.)

---

5 శా. పా.— 'మేచి' - అర్థమేమో?

6 శా. పా.— 'గాదె' (ఇది పూ. ము. పా.) అర్థశూన్యము. 'గాక' అని తంజ. పా.

పాలు - మాలుచునుండఁగ = పాలు లేక అల్లాడుచుండునట్లు, పసిబిడ్డలఁగ = చిన్నికుఱ్ఱలను; (గోపకుమారులను) - పసి = గోవులయొక్క, బిడ్డలఁగ = దూడలనున్నూ, హరించి = దొంగిలించి, తండ్రికిఁగ = తన తండ్రియైన శ్రీకృష్ణునకు, ద్రోహము తలచువాఁడు. (అని, యథార్థము.)

'బ్రహ్మ గోవత్సములను గోపబాలకులను హరించుట' యను భాగవతకథ యిట అనుసంధానించుకొనవలెను.

దాసదాసత్వవర్తనుఁడు = బానిసకు బానిసగా (= తొత్తుక్రింది తొత్తుగా - నీచముగా) వర్తించువాఁడు, చేఁతఁగ = తానుచేయు చేష్టలయందు, వికారితనము = వక్రత; అరాళగతి = వంకరనడవడి (= కపటవృత్తి) ఏతతిని, విడఁడు. (నీచుడు, వంకరచేష్టలు చేయువాఁడు, కపటవర్తనుడు, అని, ఉపాలంభము.)

దాస... ర్తనుఁడు = తనకుదాసు (=భక్తు) లయినవారికి దాసునివలె అధీనుఁడై వర్తించువాఁడు (=భక్తపరాధీనుఁడు.) చేష్ట = తానుకావించు సృష్టి, వికారి = అనేక దశాభేదములు కలది (=పెక్కు తెరఁగులయినది.) తన, మరాళగతి = హంసనెక్కి విహరించుట, ఏతతిని విడఁడు. (అని యథార్థము.)

నలువగలనుచూడఁగ = ఇట్లు నాలుగు విధముల విచారించగా, నలువ=బ్రహ్మ, తులువకాఁడె = దుర్మార్గుఁడుకదా. అతనిఁగ, అనఁబనియేమి = నిందించి యేమిప్రయోజనము? ఆతనికి - లోకాధిపత్యమిచ్చి, అందఱిలోను, తలయెత్తికొనెడునటులఁగ = గౌరవము గలిగి మెలఁగునట్లు, చేసిన, ఈశ్వరుననుటగాక = ఈశ్వరునే నిందింపవలయును.

బ్రహ్మకు తొలుత అయిదు తలలుండెననియు, ఒకప్పుడీశ్వరుఁడా అయిదింటిలో నొకదానిని త్రుంచెననియు, నాటనుండియే ఆతఁడు నలువయయ్యెననియు పురాణకథ.

[ఆ తునిమినవాఁడు తక్కిన నాలుగు తలలనుగూడా తునిమియున్నచో, ఇట్టి యిక్కట్టులు మాబోంట్లకు గలుగకుండెడివిగదా - అని, రత్నాంగి విలాపము.]

మొగమున వ్రేలు - (జాతీయము.)

"నా, మొకమున వ్రేలుచున్నయవి మువ్వగమూర్తులునంచు నాఁడుఁడే"

(ఉ. హరి. 2-6.)

"కౌరవ్యసైన్యము లంతంతఁగలంగ బాతేనట్టులై నామోమోమునఁగ వ్రేలెడిఁగ."

(ఉద్యో. 2-188.)

'ఆసనుఁడు.—పంకజాతములకు 'ఆసనము' అని, అమహత్తుగా జెప్పుటకుబదులు.- 'ఆసనుఁడు' అని మహత్తుగా చెప్పుట శ్లేషార్థము. అట్లుచెప్పుట తప్పుగాదు. ప్రాచీనకవి సమ్మతమే.—

†క. "పాండవవజ్రప్రాకారుఁడు జాముండెను" (భార. ఆది. 6-185.)
సీ. "అఖిలభూమీపాలకాస్థాన కమలాక
రోదయతరుణ 'సూర్యోదయుఁడవు." (పాండు. 1-24.)

మ. అని శోకించుచు నున్న తల్లిఁగని "యమ్మా, నేను జిత్రాంగి న
ట్లనె నీమాఱుగ నే [1] తలంతును, మరుల్వాటిల్లి యాయమ్మ న
న్ననయం గోరిన నియ్యకోక కడకే నేతెంచితిం గాని పా
వని, యేదోసము నేనెఱుంగను మనోవాక్కాయ కర్మంబులన్. ౯౩

టీక.— ఇయ్యకోక = ఒప్పుకొనక, పావని = పవిత్రురాలా, మనో...ంబులన్ = మనస్సు, వాక్కు, కాయము - అను వానియొక్క కర్మములచేత - ఏదోసమును ఎఱుఁగను - (అనగా, ఆమెను గూర్చి తప్పుగా నేను మనసున తలపలేదు; తప్పుమాట నోట నుడువలేదు, తప్పుపని చేయనూలేదు. — అని, భా.)

ఇయ్యకోక = ఇయ్యకొనక (వివరములకు - బాల. శర. పు. 203. చూచునది.)

—•సారంగధరుడు తల్లినోదార్చి హితవు చెప్పుట•—

ఉ. అమ్మరొ, పోలుపోం దెఱుఁగ [2]కమ్మనుజేశుఁడు నాలిమాట ని
క్కమ్మని కోయఁ బంచె సరగన్, సభవారు నుపేక్షసేసి నా
యమ్ముల దలంప కిచ్చకమె యాడిరిఁ, కేమనవచ్చుఁ! గన్న మో
హమ్మున నీకుఁ బోదుగను కార్తిఁగలంగుచువచ్చి తియ్యెడన్. ౯౪

టీక.— మనుజేశుఁడున్ = రాజుగూడా, పోలుపోందెఱుఁగక = మంచిచెడ్డ విచారింపక, ఆలిమాట = తన ప్రియురాలిమాట (నాలిమాట = ఆచిత్రాంగి వంచన వాక్యము) నిక్కమ్మని, కోయన్ పనిచెన్ = నా కాళ్ళుచేతులు నరుకవలసినదని ఉత్తరువుచేసెను. సభవారును, ఉపేక్షచేసి = ఈగొడవ మనకెందు కనుకొని, ఇచ్చకమె ఆడిరి = ముఖప్రీతిమాటలే పలికిరి.— నీకు, పోదుగనుక = తప్పదు కాబట్టి, ఆర్తిన్ = మనోవ్యథతో, కలంగుచున్ = క్షోభించుచు, వచ్చితి = వచ్చితివి.

---

†చూ. శ్రీతిరుపతివేంకటకవుల 'భారతవిశేషములు.'

1 శా. పా.— 'తలంపుదు'.

2 శా. పా.— 'అమ్మనుజేశ్వరుఁడాలిమాట' ('నాలిమాట' అను పాఠము తంజ. ప్ర. మూడింటిలోనున్నది.

'పోలుపొందు' - జాతీయము.—"పోలుపొందులేకుండా మాట్లాడుట To talk without rhyme or reason." (బ్రౌను.) "...అనిపల్కు పార్థివేంద్రునకు, బోలుపొందుగ మదిబొంకనోరార్చ, నేయుపాయములేక." (నవ. పు. 89.)

'నీకుపోదు' ఇదియును జాతీయమే.—

ఎ. గీ. "అంతరాయాంధకారంబు లలమికొనిన
నడచు నిజధైర్యసూర్యోదయంబుచేత
దానవారిని గుఱిచేసి - తనకుఁబోదు
నాకుఁబోదనినమ్మి సుశ్లోకుఁడతఁడు." (పాండు. 2—29)

ద్వి.— 'పోకాడినట్టి యాప్రోడని కేద్వ
*నాకుఁబోవదుగాక; నానూత్రధారి; (గౌ. హరి. పు. 208.)

గీ. చెల్లఁబో నీకు సాధ్వీమతల్లి వైన
తల్లి [1] కీ తళ్ళు వచ్చెఁగా దన్నుఁ గనుట
వల్ల! నీ వల్లభారుణీవల్లభాజ్ఞ
మీాటి యీరీతి వచ్చుట మేరఁ టమ్మ? నాగి

టీక — తన్నుఁ గనుటఁ = నిర్భాగ్యుడనైన నన్ను గనుటవలన, నీకు ఈ - తళ్ళు = ఇక్కట్టులు, వచ్చెఁగా = వచ్చెనుగదా.

---

* ఇది ప్రాచీనముద్రణపాఠము. ఈ పాఠము తప్పని, వే. వేం. శాస్త్రిగారు 'నాకుఁబోలునుగాక' అని దిద్దినారు. దిద్దుబాటువలన జాతీయము పాడయినది.

1 శా. పా.— 'తల్లి కీదళ్ళు'. ('ఈదళ్ళు = ఇడుమలు' అని పూ. టీ.)

'ఈదళ్ళు' అని యేకపదముగా గ్రహించుట తప్పు. ఇడుములు - అను నర్థమిచ్చు పదము 'తళ్ళు' గాని 'ఈదళ్ళు' కాదు; 'దళ్ళు' ను కాదు. ('ఈదళ్లు' అను మాట భాషలో లేదు 'దళ్ళు' దడి - కి బహువచనరూపము.)

'తళ్ళు' అనగా ఉపద్రవము; ఇబ్బంది. ఈ మాట తెనుగు కుటుంబములలో పసిబాలురును వాడుదురే. 'హైదరుతళ్ళు' ప్రసిద్ధము. "పోతననాటికిఁ గాకతీయ రాజ్యము చిదికి పోయినది. తురుష్కుల తళ్ళువచ్చినది." (శృ. శ్రీనాథము. పు.39.) విదేశీయుడైన బ్రౌను మహాశయుడు "తళ్ళు - A rush (of water). Inroad, incursion. — దళ్ళు the plu of దడి" అని చక్కగా వివరించి యున్నాడు. ఈ 'తళ్ళు' శ. ర. కర్తయే యెరుగడు, పూ. టీ. కర్త లెరుగు టెట్లు?

చ. [1]అడలకు మమ్మ, నీవు కల నైనను రాజును దూఱకమ్మ, యే
యెడల సపత్నితోఁ జెలిమి యించుక [2]దప్పకుమమ్మ, నాదుసం
గడిఁజరియించు నాదుచెలికాండ్రను నావలెఁ జూడవమ్మ, యిం
పడరఁగ నన్నిఁక న్మఱవవమ్మ, విచారము మాని మానినీ. ౯౬

టీక.—అడలకుమమ్మ = తల్లీ శోకింపకుము. సపత్నితోన్ = సవతితో, నాదు సంగడిన్ = నాతో.

---

1 శా. పా.— 'అడలకువమ్మ.' 2 'దప్పకువమ్మ.'

పూ. ము. న 'అడలకుమమ్మ'—'తప్పకు మమ్మ' అనియున్నది. ఆపాఠము తప్పని శాస్త్రిగారు- 'వమ్మ'—'వమ్మ'. అని దిద్దినారు. పెద్దపొరపాటు. ఈ పొరపాటును వారు శృం. నై. మొదలగు కావ్యములను దిద్దుటలో పెక్కుతావుల చేసియున్నారు.—

శృం. నై. (1-109)లో 'నిగ్రహింపకుమయ్య' అను ప్రాచీనపాఠమును 'నిగ్రహింపకువయ్య' అని దిద్ది (దిద్దినట్లు చెప్పక) 'ఇట సంప్రార్థనంబున ముజ్జునకు 'అయ్య' అను ప్రయుక్తముకాఁగా ఏకవచనమున 'వుజె' వచ్చినది. బా. వ్యా. క్రి. 34'. అని వ్రాసినారు. ఇట్లే 'విజయ - (3-34)లో 'గొంకెడునంచు మీరిపుడు గోలని చూడకుఁడమ్మ' అని యుండవలసినచోట, 'చూడకురమ్మ' అని దిద్దినారు. వారు సూత్రమును సరిగా అర్థముచేసికొనలేదు. 'ముజ్జు'నకు అయ్య - అమ్మ, అను ప్రయుక్తమయినను - ప్రార్థనమునసేగాని 'వ్యతిరేకప్రార్థనము'న వుజె, రుజె, రావు. రావని వ్యాకరణకర్తలు స్పష్టముగా వ్రాసియున్నారు.

(1) వావిలికొలను సుబ్బరావుగారు.—

"వ్యతిరేకప్రార్థనంబున నన్నాదు లనుప్రయుక్తంబులైనపుడు వు-రు-లు రావు. ఉ. త్రిప్పకుమన్న; చెప్పకుమన్న; తప్పకుమన్న; అనకుమయ్య". —సులభ వ్యా-క్రి.40.

(2) త్రిపురారిభట్ల వీరరాఘవస్వామిగారు.—

'వ్యతిరేకంబున అన్నాదులు చేరునపుడు 'వు-రు'లు రావు. ఉ. త్రిప్పకుమన్న; చదువకుమయ్య; మొదలగునవి.' —వ్యాకరణబోధిని. పదపరి. సూ. 167.

(3) విద్వాన్, దూసి రామమూర్తిశాస్త్రిగారు.—

" ఎకారము మొదలుకొనియుండు నాఱును 'ఎదాదు' లని గ్రహించిన పక్షమున నీవిధి నిత్యమగుటంజేసి - వినుమమ్మ - వినుమయ్య - వినుఁడమ్మ, వినుఁడయ్య, అనురీతి రూపములును, వ్యతిరేకమున - వినకుమమ్మ, వినకుమయ్య, వినకుఁడమ్మ, వినకుఁడయ్య, అనురీతి రూపములును నసాధువులు కావలసి యున్నవి. మఱియు,

క. జననీ విచ్చేయుము నీ
వనుచుఁ సాష్టాంగవినతుఁ డై లేవనిచో
ననుఁ, గలుములప్రో వగు తన
యనుఁగరుదులబిడ్డఁ జూచి యవనతకర యై. ౯౨

టీక.— కలుములప్రోవు = సద్గుణములకు నిలయము - (కలిమి - శ. ర.) అగు = అగునట్టి, తన, †అనుఁగు - అరుదులబిడ్డన్ = ప్రియమైన - అబ్బురపు కొడుకును, చూచి, అవనతకరయై = (దీవించుటకు) చేయివంచి.

'వినకువమ్మ; వినకురయ్య' అనురీతిరూపములు శ్రుతి కసమ్మతములైనను సాధువులు కాలసియున్నవి. కాన ఎదాదులను విభాగ మచ్చులకు సంబంధించినదేగాని 'యయ్య - యమ్మ - యప్ప - యన్న' మొదలగు పూజ్యార్థకము లందుఁ జేరవనియు, దానవదాదులు (అ - ఆ - ఇ - ఈ), ఎదాదులు (ఎ - ఏ - ఒ - ఓ) ... పరమగునపుడే యీవిధి వర్తించునుగాని యయ్య మున్నగునవి పరమగునపుడు గాదనియు గ్రహించుట యుచితమని తోఁచెడిని"— (బాల. సా. స. పేటిక.)

కొన్ని ప్రయోగములు.—

(1) 'గురునిభుండ నాకుఁ గూర్తేని చేయకు, మయ్య' (ఆది.)
(2) 'వెఱవకుమన్న పోటు కురువీరులతోడ' (విరాట. 4-83.)
(3) 'అనుపమసత్యవిస్ఫురణ నాడినమాట మఱాకుమన్న' (ఉద్యో. 4-70.)
(4) 'అన్నలక్ష్మణ యోడకుమన్న' (ఆరణ్య. 6-359.)
(5) 'భయముం జెందకుఁడయ్య నిర్జరవరుల్' (భాగ. 7-110.)
(6) 'వెఱవకుఁడయ్య రక్షకుఁడు' (యయాతి. 2-115)
(7) 'చెలిమి దప్పకుమమ్మ చిత్రాంగిదేవి' (నవ. పు. 72.)
(8) 'అడలకుమమ్మ చిత్రాంగి దేవమ్మ' (బా. శంభు. సారంగ. పు. 77.)

ఆశాస్త్రిగారి దృష్టిలో 'పాటింపుమయ్య' అను రూపముగూడా తప్పే. 'వయ్య' అని దిద్దియున్నారు. ఈ సందర్భమున వారు చాలా పొరపాట్లు చేసియున్నారు. ఆచర్చ కిది చోటుకాదు.

† పూ. టీ.— 'అనుఁగరుదుల = ప్రియమయిన వింతచర్యలు గలిగిన.'

అరుదులబిడ్డ యనగా లేకలేక అరుదుగా గలిగిన కొడు కనుట యుచితముగాని 'వింతచర్యలు గలిగిన కొడుకు' అనుట యుచితము కాదు. మరియు, 'అనుఁగు - అరుదులు = ప్రియమయిన వింతచర్యలు' అనుటీక వింతటీక. వింతచర్యలలో ప్రియమయినవి - కానివి అని రెండు రకములా?

క. లేవోయి యన్న † 'రేపటి
దీవన నేకొదువ లేక దీర్ఘాయుఁడ వై
దేవునికృప వర్ధిల్లుము
నీ' వని దీవించి మిగుల నెగు లుప్పొంగన్. ౯౮

ఉ. 'కందుఁ గదయ్య నీమురువు కన్నులపండువు గాఁగ; నంటినం
‡గందుఁ గదయ్య నీతనువు; కౌతుక మొప్పఁగ నీదుప్రాపు నేఁ
గందుఁగదయ్య యంచు నినుఁగన్న సపత్నిసహింప దందుఁ బో
కందుఁ గదయ్య; యేల వినవైతివి నావచనంబు పుత్త్రకా. ౯౯

టీక.— నీ, మురువు = సోయగము, కన్నులపండువు కాఁగన్, కందున్ కదయ్య = చూతునుగదరా తండ్రీ; నీ తనువు, అంటినన్ = కందున్ కదయ్య = కంది పోవునుగదా? (అంత సుకుమారమనుట.) కౌతుక మొప్పఁగన్ = కోరిక తీరగా, నీదు ప్రాపున్ = నీయండను, కందున్ కదయ్య = పొందుదునుగదా, అంచున్ = అను కొనుచు.— నినుఁగన్నన్, సపత్ని = నాసవతి (చిత్రాంగి) సహింపదు = ఓర్వదు, అందు = అక్కడికి, పోకు + అందున్ - కదయ్య = పోవద్దురా అని చెప్పితినిగదరా.

తండ్రీ, నిన్ను చూచుకొని యానందించుచు, నీప్రాపున నేనుమహోన్నతిని గాంతునని కొండంత ఆశతోనుంటిని. నిన్ను చూచిన యెడల నాసవతి అసూయ చెందును; ఆ వైపు పోవద్దంటిని. నామాట యెందుకు వినవైతివిరా, అని - తా.

పోకు + అందు = పోకందు. సాధువే. (చూ. ప్రౌ. సంధి. 18.)

సీ. చంద్రోదయం బైన చందాన నీరాక
కన్నులు[1] చల్లఁగాఁ గాంతు నెపుడు,
నినుఁ[2] గొండ గాఁ జూచుకొని యేవిచారంబు
లేక యుండుదు నాత్మ లేశ మైన,

---

† పూ. టీ.— 'రేపటిదీవనన్ = రేపు ఫలించెడు నాశీర్వచనముచేత' ఈయర్థము సరియైనది కాదు. అన్ని ప్రతులలోను పాఠమిట్లే యున్నది.

‡ శా. పా.— 'కందుఁగదయ్య నీతనువు; కౌతుక మొప్పఁగ నీదు ప్రాపు; నేఁ గందుఁ గదయ్యయంచు, నిను...'
వారుపెట్టిన విరామచిహ్నములవల్ల సరియైన యర్థ మేర్పడుటలేదు.

1 శా. పా.— 'చల్లగా'.— తప్పు. (చూ. ౧౪౫ పద్యముక్రింద)

2 శా. పా.— 'కొండఁగా'.— తప్పు. (చూ. ౨-౨౨౬ క్రింద)

నిసుమంతదడ వైన నీవు రాకుండిన
నది యేమొ రాఁడని యెదురుచూతుఁ,
దెలియఁ జూచినయెడ దృష్టి దాఁకునో యని
వేడ్క[1]దీరఁగఁజూడ వెఱతు నిన్ను,
గీ. నెటువలెఁ దరింతు? నీరూప మెచటఁ గందు?
[2]నీ విఁకను వత్తు వని యెందు నెదురుసూతు?
మనసులో నిన్ను నేలాగు మఱవ [3]నేర్తు?
నీవు లేనిది యొక బ్రతుకే కుమార! ౧౦౦

క. తనయాత్మకు §వ్రేఁగాయెనె?
తనయా, యిపు డెంత సేసె దైవ †మయో! నీ
‖తనయా, యిఁక నెటులఁ దరిం
తనయాప్తిని? నే నభాగ్య నగుజంత నయా. ౧౦౧

టీక.— తనయా, తన ఆత్మకుఁ వ్రేఁగు - ఆయెనె = దైవము మనసుకు నీవు బరువైతివా? అయో? దైవము - ఇపుడెంతచేసెఁ; నీత - నయా = పొందింపబడిన నీతికలవాడా = న్యాయనిధీ.' *అనయ+ఆప్తిఁ = ఈ యన్యాయప్రాప్తిని = నాకు తటస్థించిన యన్యాయమునుండి, ఎటుల తరింతుఁ = ఎట్లుకడతేరుదును? నేను, అభాగ్యనగుజంతనయా = భాగ్యహీనురాలనగు దుర్మార్గురాలనయ్యా.

పాఠాం.— 1 'దప్పక' 2 'నీవిటకువత్తువని యెందు నిలిచిచూతు 3 'వచ్చు'

§ శా. పా.— 'వ్రేగాయెనె' ('వ్రేగు = భారము' - పూ. టీ..)

'వ్రేఁగు' సార్ధబిందుకము. (చూ. శ. ర.) శా. పా. నమ్మి వావిళ్ళవారును నిరనుస్వారముగానే ముద్రించినారు.

† శా. పా.— 'అయోనిన్' (అర్థమేమో? పూ. టీ. లేదు.)

‖ శా. పా. 'తన-యానిక' ('ఆనికఁ = కష్టమును' - పూ. టీ.)

'ఆనిక'కు, కష్టము - అను అర్థము కోశములలో లేదు. పై పెచ్చు 'ఆధారము; ప్రాపు; ఊఁత' అను అర్థములు చెప్పబడియున్నవి. (చూ. సూ. ని.)

* పూ. టీ.—'అనయ ఆప్తిఁ = ద్రోహము సంభవించినందున, జంతను = దుష్టురాలను.'—అంటే అర్థమేమో? భావమేమో?

తరింతున్ + అనయాప్తి = తరింతనయాప్తి.— ఈసంధి భారతకవి సమ్మతమే. ఉ. "గాండివినొవ్వఁబల్కి-తిటు కర్ణునిఁ జంపక వచ్చితేని త, మ్ముండవుగావు నాకు నని." (శాంతి. 1-14.)

సీ. జననవేళలు సూచి ఘనుఁడౌ ననిరిగాని
వెలయులేఁడని నాఁడె దెలుపరైరి,
కరము రేఖలు సూచి ఘనుఁడౌ ననిరిగాని
ప్రబలలేఁడని నాఁడె పలుకరైరి,
గతిలక్షణము సూచి ఘనుఁడౌ ననిరిగాని
యీడేఱఁడని నాఁడె యెంచరైరి,
యనుపమాకృతిఁ జూచి ఘనుఁడౌ ననిరిగాని
కడతేఱఁడని నాఁడె నుడువరైరి,
గీ. కటకటా! నమ్మఁదగ; దేడ [1]గ్రహబలంబు?
లేడ సాముద్రికము? లిఁక నేడ చిన్నె?
లేడ ఘనగాత్ర[2]మహిమము? లేడ సుద్దు?"
లంచు రత్నాంగి సుతుఁ జూచి యలమటించు. ౧౦౨

టీక.— జననవేళలు = జన్మకాల నక్షత్రాదులు, కరమురేఖలు = అరచేతిగీతలు, గతిలక్షణము = నడకలోనితీరు, అనుపమాకృతి = సాటిలేని యాకారము.-వీనికి గీతములోని, గ్రహబలములు; సాముద్రికములు; చిన్నెలు; గాత్రమహిమలు, అనువానితో క్రమముగా అన్వయము. అలమటించున్ = దుఃఖించును.

క. పలవించుఁ, బల్లటించున్,
బలపల కన్నీరు నించుఁ, బసివాఁ డంచున్
విలపించున్, బాలు పెంచున్,
దలవరులకు నప్పగించుఁ, దల యటు వంచున్. ౧౦౩

టీక.— పలవించున్ = వెఱ్ఱివెఱ్ఱిమాటలాడును. పల్లటించున్ = తల్లడిల్లును, విలపించున్ = ఏడ్చును, బాలు పెంచున్ = పిల్లవాని యందమును తలంచుకొనును.

---

1 శా. పా.— 'గ్రహబలంబు - నేడ' 2 'మహిమలు నేడ'. 'మహిమలవేఢ' అని పాఠాం.—

చ. కనుఁగొని మూర్ఛిలుం, దెలియు, గాసిలు, నౌదలయూఁచు, 'నేఁటితో
నిను నెడఁబాసి పోవలసెనే' యని యక్కునఁ జేర్చుఁ, బోదునా
యను, నటు గొంతపోవు, నుసురంచు వెసం జనుదెంచుఁ, దొట్రుపా
టొనయు, లతాంగి; కన్నకడుపేగతి నోరిచి యుండు నక్కటా. ౧౦౪

టీక.— ఔదల = శిరస్సు, ఎనయున్ = పొందును.

క. ఇటువలెఁ బెక్కుతెఱంగుల
నట వనటఁ దొలంగి రాక యాఱటపడఁగాఁ,
దటుకున †'నిది రా జెఱిఁగిన
నటమట మగుఁ గార్య' మనుచు నాళీజనముల్. ౧౦౫

టీక.— వనటన్ = దుఃఖముచేత, అట తొలంగిరాక = ఆచోటినివదలి యివతలికి రాక, రాజెఱిఁగినన్, కార్యము = తమపని, అటమటము = ఇబ్బంది - అగునని, ఆళీజనముల్ = (రత్నాంగియొక్క) చెలికత్తెలు.

ఉ. చేడియ రమ్మ, వెన్నెలయుఁ జీఁకటివంటివి సుమ్ము మేలునుఁ
గీడును, గొంతకాలము సుఖించినవార కృశింతు రార్తిమై,
నాడికలొందువార సుఖ మందుదు, రోడలు బండ్ల వచ్చు, బం
డ్లోడల వచ్చు, నీకు నిటు లూరక చింతిల నేల మానినీ? ౧౦౬

టీక.— సుఖించినవా(రు + అ) ర = సుఖించినవారే, ఆర్తిమైన్ = దుఃఖముతో, కృశింతురు, ఆడికలొందువార = నిందలను పొందినవారే, సుఖమందుదురు.— ఓడలు, బండ్లన్ = బండ్లయందు (=మీద) వచ్చును, ఆబండ్లే ఒకప్పుడు - ఓడలన్ వచ్చును.— మేలు కీళ్ల తత్త్వ మిట్టిది.

—♦ అరణ్యవర్ణనము ♦—

వ. అని యూఱడిలం బలుకుచు నిరుగడలఁ జేతులు వట్టి[1] మిగులఁ దెగువం దిగువంబడియున్న మగువఁ దిగువఁ, బ్రౌఢసఖీవారంబు బలాత్కా-

---

† శా. పా.— 'నిటు' - (ఇది పూ. ము. పా.) 'ఇది' తంజ. ప్రతులపాఠము. సందర్భోచితము.

శా. పా.—. 'తిగువం దిగువంబడియున్న మగువం దెగువ.'— (ఇది పూ. ము పా.)

రంబున నెట్టకేలకుఁ [2] బట్టి నెడఁబాసి, గాసి యగు నెగులునం దనుం గనుంగొని పురజనంబులు పురపురం బొక్కుచుఁ బురస్కరింప నత్యంత ఖిన్నత్వ [3] మంది మందిరంబునకుం జని తనుజుని గుణబృందంబుల డెందంబునం దలంచి నోరఁ [4] గాయయిడక యద్దేవి పరిదేవనంబు గావించుచుండె(a)నంత నాక్షణంబున నగరరక్షకు లక్షీణనిశితకౌక్షేయకప్రకాండప్రచండభుజాదండులై దండధరకింకరులననుద్దండతగండుమెఱసిరసామండలాధిపకుమారుం గొనిపోయి (b)నిజశితవిషాణ [5] కృపాణరణ శబ్దగుణవారణాహ్వానసంవిధానసూచకమస్తకోపరిన్యస్త ప్రత్యాంకుచిత[6]హస్తనిస్తులాదభ్రవిభ్రమ[7]ధురంధరసింధుర దిక్కులంకషాహంకార ఘీంకారసంకులంబును(c)నక్షుద్రమాధురీధురీణక్షౌద్రలిలిక్షా [8] జిహ్వాచాపలాచ్ఛభల్లఖరనఖరభల్లముఖవిదళితబహునాకుకుహరముహుర్ముహుర్బహిర్నిర్గతానర్గళకుండలిమండలీగ్రసనసముల్లసద్వనమయూరకేకాకులవ్యాకు

---

2 శా. పా.— 'బట్టితీసిన' (ఇది పూ. ము. పా.) 3 'మొంది'

4 శా. పా.— 'నోరు గాయపడఁగ' (పూ. టీ. లేదు.)

'నోరగాయలిడక' అని పూ. ము. పా. 'నోరగాయయిడక' — 'నోరగాయ వేయక' అని, తంజ. పాఠములు. 'నోరఁ గాయయిడక' (=వేయక)' - ఇది యొక జాతీయము. నోరుమూతపడపడకుండా' అని యర్థము.—

క. 'అంగములు మిగుల నలియఁగ
'నుంగే- యుంగే' యటంచు నొక నిమిషము నో
రంగాయవేయ కేడ్చుచు
నంగీకృత బాల్యచేష్ట నతఁడట్లుండెన్.' (పరమ. 1 ఆ.)

ఆ. వె. 'రక్తముఖులు, కావరపు జాతులు, కుజా
త్యాశ్రయములు మీరలగుటఁ జపల
వృత్తి నోటఁ గాయవేయక వదరుచుఁ
గలఁచెదరు లతాంగిఁ జిలుకలార.' (కవి. మనో. 3-145.)

5 శా. పా.— 'విషాణరణ' 6 'హస్తప్రశస్తాదభ్ర.' 7 'ధురంధరదిక్కులంకషసింధుర ఘీంకార'. 8 'జిహ్వా - పల్లవాగ్రచాపల.'

లంబును(d)ననేకోలూకత్రోటికోటిత్రుటితకోటరనిద్రాణకరటకులోడ్డయనగరుత్పటలపటపటార్భటికావిఘటితనిద్రాతంద్రావిదారి కపికంపితశాఖిశాఖాసహస్రపరిపతితపరిణతఫలరసప్రపూరపూరితనానాలతాలవాలవలయంబును(e)బ్రవృత్తసంవర్తసమయసమున్నిద్ర×సముద్రకలిలసలిలగాధావగాహదుర్వహమహాసర్వంసహాసముద్ధరణచణశాంబరీకిటివిడంబనాడంబరలంపట ఘోరతర ఘోణాముఖనిఖాతత్ఖాతలగర్భనిర్భరబలస్తబ్ధరోమస్తోమాస్తోకనిర్ఘాతపాతస్ఫీతభీషణఘుర్ఘురనిర్ఘోషణాచంకంప్యమానద్రుమపరంపరాభయంకరంబును(f)దుర్ధర్షతరామర్షప్రపంచితచపేటికానిహతబహుళహరిణగణగళగళితరుధిరధారార్ద్రిచరణవిన్యాసదీపిత నిజపద్ధతినివేదితవ్యాఘ్రసమూహదురవగాహంబును నై, సత్త్రంబుగావున నఖిలద్విజాశ్రయంబై, వనంబు గావునఁ బుండరీకనిలయంబై, కాననంబు గావున సకలాగమరమణీయంబై, కుంజరహిత స్థలంబు గాకుండియుఁ గుంజరహితస్థలంబై, † సుమనస్స్థానంబు గా కుండియు సుమనస్స్థానంబై, పల్లవాగమ్యంబు గాకుండియుఁ బల్లవాగమ్యంబై, యొప్పు నకాంతారంబు సొచ్చి, యచ్చట నకాలసంధ్యా‡రాగకృదభ్రంకషచిటాచిటార్భటీనటచ్చటులదావపావకోత్థితలంబైన కుత్కీలంబు నోలంబున నిల్పి, తా మంతకు ముందుగ నృపసత్త్రముచేత ≀ మూఁ డుత్తరువులుఁ గొన్నవా రగుటం జేసి యాసత్పురుషారాధ్యుని వధ్యశిల మీఁద నునిచి యయ్యెడ. ౧౦౭

(d) పాఠాం.— 'ఉలూకానీకచ్ఛేదితపాదపాగ్రనిద్రాళుపరభృదంబాళిగరుత్పటలపటపటార్భటికాచలితోన్నిద్రశాఖామృగజాలకోలాహలంబును.'

(e) పాఠాం.— 'అధోభువనజరఠనిజకులపరివృఢసాహాయ్యకర్మఠశంకాహఘోణముఖక్షుణ్ణక్షోణీతలోన్నమన్మృత్స్నాలస్తబ్ధరోమాస్తోకానోకహపరంపరాకంపమానఘుర్ఘురనిర్ఘోషభీషణంబును.— × శా. పా.— 'సముద్రసలిల.'

(f) 'కంఠలుంఠనప్రసరదస్రుధారాపానపరితృప్తప్లవిపిగుప్తమృగకులవ్రాతపూతిగంధ్యాహూతవృకజంబుకనికరనాదమేదురంబునై.'

† అధికపాఠము.— 'విద్రుమస్థానంబు కాకుండియు విద్రుమస్థానంబై.'

‡ శా. పా.— 'రాగపదభ్రంకష.'

≀ శా. పా.— 'మూఁడు త్తరములు' (ఇది పూ. ము. పా.)

టీక.— ప్రౌఢ...రంబునన్ = దిట్టలయిన చెలికత్తెలయొక్క బలవంతముమీద, పట్టిన్ - ఎడఁబాసి.— పురస్కరింపన్ = ఓదార్చుచూ ముందు నడవగా, తనుజుని = కుమారునియొక్క, గుణబృందంబులఁన్ = సద్గుణసమూహమును, తలంచి, నోరఁగాయ యిడక = నోరు మూతపడకుండా, అద్దేవి = రత్నాంగి, పరిదేవనంబు కావించుచుండెన్ = వాపోవుచుండెను.—

(a) నగరరక్షకులు = తలారులు, అక్షీణనిశిత = మిక్కిలి వాడియైన, కౌక్షేయకప్రకాండ = గొప్ప కత్తుల (నుధరించుట) చేత, ప్రచండ = భయంకరములైన, భుజాదండులై = దండములవంటి భుజములు కలవారై (= పెద్దపెద్ద కత్తులను భుజముల మీద పెట్టుకొని) దండధర కింకరులనన్ = యమునిదూతలో యన్నట్లుగా, ఉద్దండతన్ = భయంకర వర్తనముచేత, గండుమెఱసి = అతిశయించి, రసా...మారున్ = రాజకుమారుని (= సారంగధరుని) కొనిపోయి,

---

ఉత్తరమనగా జాబు. (Letter) వధచేయబోవువారు జాబులు తీసికొని పోవుట యెవరికి? మూడు జాబులనుటలో భావమేమో పూ. టీ. కర్తలు తెలుప లేదు. వధచేయబోవువారు తీసికొని పోదగినవి 'ఉత్తరువులు' గాని 'ఉత్తరములు' కావు. 'మూఁడుత్తరువులుఁ గొన్నవారు' అనియే తంజ. ప్రతులపాఠము. 'మూడుత్తరువులు కొనుట' జాతీయము. ముమ్మాటికిని సెలవుపొందుట - అనియర్థము. 'సారంగ' కు మూలమయిన నవనాథచరిత్రమునను, ఇతర కావ్యములందును ఈజాతీయము ప్రయుక్తమై యున్నది.

"కులపర్వతముఁబోలు కొండచేరువను-నిలిపి కొందఱువోయి నృపునిముమ్మాఱు-సెలవులుగొని, వధశిలమీఁద నునిచి." (నవ. పుట. 74.)

"ఈరీతి నెడసేయనేల భూవిభుఁడు,
సెలవులు మూఁడు నిచ్చినమీఁద మీరు." (నవ. పు. 75.)

వ. "దొంగయగునని నిశ్చయించి యభిమానధనుని కటిఁగించి మూఁడుత్తరువులుఁ గొని...అతని వధియించి." (శుక 3–583.)

"వెసఁద్రుంపుమని చెప్ప వీరబాహునకు,
మసలకు; మిదియె ముమ్మాటికి సెలవు." (గౌ. హరి. పు. 231).

"చెదరక మును మూఁడు సెలవుల నొసఁగి
యానతిచ్చిన చందమంతయుఁ దెలియ." (గౌ. హరి. పు. 233)

ఇట్లు - 'మూడుమెచ్చులు' అనుటయును కలదు.—

గీ. "అనుచుఁగౌఁగిటఁ గదియించి యగ్రజాత, చెలియలని నిట్లు మూఁడు
మెచ్చులును మెచ్చె." (మల్లన. విప్ర. 4–12.)

(b) నిజ = తమయొక్క, † శితవిషాణ = పదునైన కొమ్ములనెడి, కృపాణ = కత్తులతోడి, రణ = యుద్ధమునకు, శబ్దగుణ వారణ = ఆకాశగజమును = ఐరావతమును - (ఆకాశము శబ్దగుణకము.) ఆహ్వాన = పిల్పుటయొక్క, సంవిధాన = ప్రకారమును, సూచక = తెలియజేయుచు, మస్తకోపరిన్యస్త = తలమీద ఉంచబడినట్టియు, ప్రత్యాకుంచిత = మరల వంచబడినట్టియు, హస్త = తొండముల యొక్క, నిస్తుల = సాటిలేని, అదభ్రవిభ్రమ = గొప్ప సంచలనముయొక్క, ధురంధర = భారమునువహించిన (= తొండములను మాటిమాటికిని పైకి క్రిందికి ఆడించుచున్న) సింధుర = ఏనుగులయొక్క, దిక్కూలంకష = దిగంతముల వరకును వ్యాపించుచున్న, అహంకార ఘీంకార = గర్వముతోడి శబ్దములచేత, సంకులంబును = నిండినదియు;

(c) అక్షుద్ర = అధికమైన, మాధురీధురీణ = తీపితోనిండిన, క్షౌద్ర = తేనెను, లిలిక్షా = నాకవలెనను కోరికచేత, జిహ్వాచాపల = నోరూరుచున్న, (= తేపతేపకును నాలుకను కదలించుచున్న) అచ్ఛభల్ల = ఎలుగుబంట్లయొక్క, ఖరనఖర = వాడియైన గోళ్లనెడి, భల్లముఖ = బల్లెముల మొనలచేత, $ విదళిత = భేదింపబడిన (= త్రవ్వబడిన) బహునాకు = పెక్కుపుట్టలయొక్క, ('వామలూరుశ్చ నాకుశ్చ వల్మీకమ్.' అమ.) కుహర = కోమలనుండి, ముహుర్ముహుః = మాటిమాటికిని, బహిర్నిర్గత = బయటికివచ్చెడి, అనర్గళ = అడ్డులేని (మిక్కిలి జవవంత

---

† పూ. టీ.— 'విషాణరణ = కోఱలతో యుద్ధమునకు'

ఏనుగు దంతమును 'కొమ్ము' అందురుగాని 'కోఱ' అనరు. అసలు విషాణ శబ్దమునకు శ. ర. లో 'కొమ్ము; ఏనుఁగుకొమ్ము' అనియే యర్థము వ్రాయబడి యున్నది. లోకములో 'కొమ్ముటేనుఁగు' అను వ్యవహారమున్నది గాని 'కోఱ యేనుగు' అనిలేదు.

"కొమ్ముటేనుఁగు విభీషణతంజనుడెంచు కైవడిన్" (విక్ర. 5-187.)

"ఏనుఁగుకొమ్మున దాది బొమ్మనం, బెంచిన తల్లిదండ్రులకు" (విక్ర. 7-106.)

"అమ్ముల నేనుఁగు కొమ్ముల, నమ్మ స్త్రగజంబునొంచి." (భీష్మ. 2-246.)

అనియిట్లు కావ్యములయందు - ఏనుగుదంతము 'కొమ్ము' గానే వ్యవహృతమై యున్నది. శాస్త్రిగారి టీకలలో మాత్రము పలుతావులలో 'కోఱ' గా వాడఁబడినది.

$ పూ. టీ.— 'విదళిత = చీల్పంబడిన,' — ఎలుఁగు పుట్టను త్రవ్వునుగాని చీల్పదు. పుట్టచీలికలును కాదు. పూ. టీ. తెనుగు తెనుగువారి తెనుగుకాదు.

ములైన) కుండలిమండలీ = పాములసమూహమును, గ్రసన=తినుటయందలి, †వ్యసన= ఆసక్తిచేత, సముల్లసత్ = మిక్కిలిగా ఉత్సహించుచున్న, వనమయూర = అడవి నెమిళ్ళ, కేకారుల = కేకలమొత్తములచేత, వ్యాకులంబును = కలగుండుపడినదియు;

(d) అనేక - ఉలూక = పెక్కు గ్రుడ్లగూబలయొక్క, $ త్రోటికోటి = ముక్కుకొనలచేత, త్రుటిత = చీల్చబడిన, కోటరనిద్రాణ = చెట్ల తొఱ్ఱలలో నిద్రించుచున్న, కరటకుల = కాకులగుంపులయొక్క, ఉడ్డయన = ఎగురుటయందలి, గరుత్ - పటల - పటపటార్భటికా = ఱెక్కలసమూహముల పటపట శబ్దముల సందడిచేత, విఘటిత = చెడగొట్టబడిన, నిద్రా = నిద్రవలని, తంద్రా = తందర (=కునికిపాటు)తో విద్రావి = పరువులిడుచున్న, కపి...బును = కోతులచేత ఊపబడిన చెట్లకొమ్మల మొత్తములనుండి రాలిన, ఆరబండిన పండ్లయొక్క రసప్రవాహములచేత నింపబడిన పెక్కుజాతుల తీవెల గుండ్రని పాదులు కలవియు;

(e) ప్రవృత్త=జరిగిన, సంవర్తసమయ=ప్రళయకాలమందు, సమున్నిద్ర=ఉప్పొంగిన, సముద్ర=సముద్రమునందలి, కలిల=చొరరాని, సలిల=నీటియందు, *గాఢావగాహ= అడుగంటమునిగినదియు, (అందుచేతనే) దుర్విషహం=ఓరువరానిదియు (-తడిసిబరువెక్కినదని భా.) నైన, సర్వంసహా=భూమిని, సముద్ధరణ -చణ=పైకిలేపుటయందు నేర్పరియైన, శాంబరీకిటి = మాయపందిని (= ఆదివరాహమును) విడంబన = అనుకరించుటయొక్క, ఆడంబర = ప్రయత్నమునందు, లంపట = ఆసక్తములై, ఘోరతరఘోణ = భయంకరపు ముట్టెలతో, ‡నిఖాత = కుళ్ళగింపబడిన, క్ష్మాతలగర్భ = భూమియొక్క లోపలి

---

† పూ. టీ.— 'గ్రసన = తినుటయనెడు, వ్యసన = పనియందు.' వ్యసన శబ్దమునకు 'పని' యను అర్థములేదు.

$ శా. పా.— 'ముఖత్రోటి' ('ముఖ = నోటి, త్రోటి = ముక్కుయొక్క' అని పూ. టీ.) 'నోటి ముక్కు' అనగా ?

* పూ. టీ.—'మునిఁగినదై, దుర్విషహా = ఓరువలేకున్న - భూమినిలేపుటకు'. 'దుర్విషహ' మనగా ఓరువరానిదిగాని 'ఓరువ లేకున్నది' కాదు.— "దుర్విషహ - unbearable, intolerable, irresistible". (ఆప్టి.)

‡ పూ. టీ.— 'నిఖాత = చీల్పఁబడిన.'

నిఖాత మనగా 'త్రవ్వబడినది' గాని 'చీల్పఁబడినది' కాదు. "నిఖాత - Dug up, excavated " (ఆప్టి) పందులు భూమిని త్రవ్వును (= కుళ్ళగించును) గాని చీల్పవు.— "తక్కక నేలముట్టెఁ గొని త్రవ్వఁగ నేర్తునటంచుఁ దాకుతా, వొక్కటె జాతియంచు ముదమొందకు బుద్ధిని వెఱ్ఱిపంది." (చాటు - మంజరి. పు. 113) త్రవ్వు - చీల్చు, భిన్నక్రియలు.

భాగము కలవియు, నిర్భరబల = మిక్కిలి బలముకలవియు - నగు, సబరోమస్తోమ = అడవిపందుల సమూహముల, అస్తోకనిర్ఘాతపాత = పెద్ద పిడుగుపాటువలె, † స్ఫీత భీషణ = మిక్కిలి భయంకరమైన, ఘుర్ఘురనిర్ఘోషణా = ఘుర్ఘురధ్వనిచేత, ‖ చంకంప్యమాన = మిక్కిలి కదలింపబడుచున్న, ద్రుమపరంపరా = చెట్లగుంపులచేత, భయంకరంబును;

(f) దుర్ధర్షతర = భరింపరాని, అమర్ష = కోపముచేత, ప్రపంచిత = వెడలుపుగా చేయబడిన, § చపేటికా = పంజాలచేత ('పాణౌ చపేట ప్రతలప్రహస్తా విస్తృతాంగుళౌ' అమ - సింహవ్యాఘ్రాదుల హస్తమును 'పంజా' అందురు.) నిహత = కొట్టబడిన, బహుళ = అనేకములైన, హరిణగణ = లేళ్లగుంపులయొక్క, గళగళిత = కంఠములనుండి కారిన, రుధిరధారా = నెత్తురుధారలచేత, ఆర్ద్ర = తడిసిన, చరణ = పాదములను, విన్యాస = ఉంచుటచేత, దీపిత = ప్రకాశించు (= తెలియు)చున్న, నిజపద్ధతి = తమజాడలచేత, నివేదిత = తెలుపబడిన, వ్యాఘ్ర సమూహ = పెద్దపులుల మొత్తములచేత, దురవగాహంబును = చొరరానిదియును,

† పూ. టీ.— 'స్ఫీత = వ్యాపించిన'

'స్ఫీత' మనగా అధికమైనది గాని వ్యాపించినది కాదు. "స్ఫీతం భూయశ్చభూరిచ." (అమ) 'స్ఫాయత ఇతిస్ఫీతం స్ఫాయీవృద్ధౌ' (గురు - ప్రబో.) 'విశాలం విపులం స్ఫీతమ్.' (విశ్వ.)

‖ పూ. టీ.— 'చంకంప్యమాన = మిక్కిలి కదలుచున్న.'

కంప్యమాన మనగా 'కదలింప బడుచున్నది' గాని 'కదలుచున్నది' కాదు. కదలుచున్నది 'కంపమానము' అనబడును.

§ పూ. టీ.— 'కోపముచేత విస్తరింపఁబడిన - చపేటికా = చెంపకాయచేత, నిహత = కొట్టఁబడిన.'

పాపము పూ. టీ. పండితులకు 'చెంపకాయ' అనగానేమో తెలియలేదు. 'విస్తరింపఁబడిన చెంపకాయ' యఁట ! 'చెంపకాయచేత కొట్టఁబడినవఁట ! చెంపకాయ - విస్తరించుటకును ముడుచుటకును తగిన వస్తువనుకొన్నారు. పొరపాటు. 'చెంపకాయ' అనగా చెంపదెబ్బ.

"చెంపకాయ = చెంపదెబ్బ." (శ. ర.)

"చెంపకాయ - a slap on the cheek." (బ్రౌను.)

చెంపమీద కొట్టుటకే 'చెంపకాయ' యని పేరు. కావున 'చెంపకాయచేత కొట్టఁబడిన'వనుట తప్పు. 'విస్తరింపఁబడిన చెంపకాయ' అనుట అంతకంటెను తప్పు.

అయి - సత్త్రంబు కావునన్ = అడవి కాబట్టి, అఖిలద్విజాశ్రయంబై = సకలపక్షులకును నిలువనీడయై [సత్త్రంబు = అన్నదాన గృహము - లేక - యజ్ఞము - కావున, అఖిలబ్రాహ్మణులకును - ఆశ్రయింప తగినదియై, అని అర్థాం. — ['సత్త్రమాచ్ఛాదనే యజ్ఞే సదాదానే వనేపిచ' (విశ్వ) 'దంతవిప్రాండజాద్విజాః' అమ] వనంబు=అడవి - కావున, పుండరీకనిలయంబై = పెద్దపులులకు నివాసంబై, (వనంబు = నీరు - కావున, తెల్లదామరలకు పుట్టినిల్లై - అని, అర్థాం — 'వనేసలిలకాననే' 'వ్యాఘ్రేపి పుండరీకో నా' అమ.] కాననంబు = అడవి - కావున, సక...యంబై.— సకల = సమస్తమైన, అగమ=వృక్షములచేత, ('పలాశీద్రుద్రుమాగమాః.' అమ) రమణీయంబై, (క+ ఆననము = కాననము = బ్రహ్మయొక్క ముఖము - కావున ('మారుతేవేధసిబ్రధ్నే పుంసి కః.' అమ.)—సకల + ఆగమ = సమస్తవేదములచేతను, రమణీయంబై, అని - అర్థాం.) కుంజ...లంబై.— కుంజ - రహిత = పొదలులేని, స్థలంబు కాకుండియున్ (పొదలుగలస్థలమై - అనుట.) కుంజర - హిత = ఏనుగుల కనుకూలమైన, స్థలంబై; (కుంజర - హితస్థలంబు కాకుండియు, కుంజర - హితస్థలంబై - అని చమత్కారము, — కుంజర - హితస్థలంబు కాకుండియు, అనుటచేత విరోధము; కుంజ - రహితస్థలంబు కాకుండియు - అనుటచేత పరిహారము.) సుమనస్స్థానంబు = దేవతలుండు తావు - కాకుండియున్, సుమనస్స్థానంబై, అని చమ. సుమనస్స్థానంబై=పూలకు పుట్టినిల్లై - అనియర్థాం. (సుమనః = దేవతలు అనుటచేత విరోధము; పూలనుటచేత తత్పరిహారము) పల్లవ = చిగురుటాకులకు, అగమ్యంబు = పొందరానిది - కాకుండియు, పల్లవ - అగమ్యంబై, అని - చమ. పల్లవ = పాదలేశములచేత (= అడుగు కొంచెముగా మోపియు,) అగమ్యము = పొందరానిదై = అడుగిడను పెట్టుటకు వీలు

'చెంపకాయచేత కొట్టినాడు' అని తెనుగువారనరు. 'చెంపదెబ్బకొట్టాడు' అని వ్యవహారము. 'చెంపకాయ యిచ్చాడు' అని జాతీయము. సంస్కృతభాషయందును 'చెంపకాయ యిచ్చుట'యే జాతీయము.—

"ఖడికోపాధ్యాయః శిష్యాయ చపేటికాందదతి." (మహాభాష్యము.)

"చపేటికా - A blow with the open hand" (ఆప్టే)

ఇంతకును 'చెంపకాయ' విద్యనేర్పువేళ గురువులు శిష్యులయెడలను, పాలయలుకలవేళ నాయికలు నాయకులయెడలను, సుకుమారముగా - ముచ్చటగా వాడదగినదిగాని, హింసాప్రధానములైన వ్యాఘ్రాది క్రూరజంతువులు హరిణాదులయెడ వాడదగినది కాదు. 'విస్తరింపఁబడదగినది'యును కాదు. కావున ప్రకృతమున చపేటికకు 'చెంపకాయ' అను అర్థమనుచితము.

కానిదై - ('చిగురుటాకులను పొందరానిది' యనుటచేత విరోధము; 'అడుగునను పెట్టరానిది' అనుటచేత తత్పరిహారము.) ఒప్పు..., అక్కాంతారంబు = ఆయరణ్యమును-చొచ్చి - అచ్చట, అకాల......తీక్ష్ణంబు.— † అకాలసంధ్యారాగకృత్ = అకాలపు సంజకెంజాయను చేయుచున్నదియు, అభ్రంకష = మింటికంటుచున్నదియు, చిటచిటార్భటీనటత్ = చిటచిట శబ్దములతో తాండవించుచున్నదియు - నగు, చటుల దావపావక = తీవ్రమయిన కార్చిచ్చుయొక్క, ఉత్కీలంబు = ఎగయుచున్న మంటలుగల, కుత్కీలంబు = పర్వతముయొక్క, § ఓలంబునన్ = మరుగున, నిల్పి, మూఁడుత్తరువులు = ముమ్మాటికిని సెలవు — కొన్నవారగుటంజేసి, సత్పురుషాధ్యునిన్ = సత్పురుషశ్రేష్ఠుడైన - సారంగధరుని, వధ్యశిలమీఁదన్ = వధింపబడవలసిన వారిని నిలుపుట కేర్పరచిన బండమీద, ఉనిచి = నిలువబెట్టి.

—: తలారులు సారంగధరుని కాలుసేతులు నఱుకుట :—

సీ. హిమశైలజాజానియెదురుకట్లకుఁ బోని
యల యించువిలుకాని చెలువువానిఁ,

---

† పూ. టీ.— 'సంధ్యా...కీలంబు = సంధ్యారాగమువలె ఆకాశము నొరయుచున్న...తీవ్రమయిన దావాగ్నులచేత ఎగయుచున్న మంటలుగలది.".

'అకాలసంధ్యారాగకృత్' అను ప్రాచీనపాఠము, శా. పా. లో 'అకాలసంధ్యారాగవత్' అయినది. పూ. టీ. లో 'అకాలసంధ్యారాగము' — 'సంధ్యారాగమే' అయినది. 'దావాగ్నులచేత ఎగయుచున్న మంటలుగలది' అనుట సరికాదు. ఎగయుచున్న మంటలు దావాగ్నివే. కాబట్టి 'దావాగ్నియొక్క - ఎగయుచున్న మంటలు' అనుట సరి.

§ పూ. టీ.— 'ఓలంబునన్ = దాఁపున.'

ఓలమనగా మరుగు (= చాటు) గాని 'దాఁపు' కాదు. 'ఓలము = వృక్షము మొదలగువానిచే మఱుఁగగుచోటు' (శ. ర.)

క. 'పెనుమిఱ్ఱివి పల్లంబిది
యనకుండఁగ నోలమును బయలు నొక్కటిగాఁ
గనువిచ్చుటయును మోడ్చుట
యును సరిగాఁదమము పర్వె నుర్వం దోడ్తోన్.' (విరాట. 2-321)

వ. 'తమంబునిగిడి మిఱ్ఱుపల్లంబు బయలోలంబని యేర్పఱుపరాకున్న సమయంబున.' (విక్ర. 6-66.)

గళలు వెచ్చము గాని కలువనెచ్చెలికాని
 మురువుఁ గి మ్మనినీని మోమువానిఁ,
గసటులేని కడానిపసిఁడి నించుక యేని
 సరకుసేయని మేనిచాయవానిఁ,
గలికితుమ్మెద యాని నలుఁగనివిరిఁ బోని
 మొలకప్రాయముఁ బూని యలరువానిఁ,
గీ. గరగరనివాని, ముఖవిలోక ప్రవర్ధ
మానమోహపయోరాశిమగ్న యువతి
జన హృదయ సంగ తాంగజ జ్వలన సామి
ధేని యగువానిఁ, జిఱుతుకఱేనిఁ, జూచి. ౧౦౮

టీక.— హిమశైలజా - జాని = పార్వతీభర్త (= శివుని) యొక్క, ఎదురు కట్టునకు = ఎదుటికి.— కసటులేని కడానిపసిండికి = మాలిన్యములేని మేలిమి బంగారమును.— (కిమ్మనీని, సరకుసేయని, పోని - ఉపమావాచకములు) † గరగరనివానికి = ఎట్టి దోషమును లేనివానిని (= అనవద్యుని) ముఖ...దేని.'— ముఖవిలోక = (తన) ముఖము చూచుటచేత, ప్రవర్ధమాన = పెచ్చుపెరుగుచున్న, మోహ = వలపనెడి, పయోరాశిమగ్న = సముద్రమున మునిగిన, యువతిజన = లేబ్రాయపు స్త్రీలయొక్క, హృదయసంగత = హృదయమును గాఢముగా ఆవరించిన, అంగజజ్వలన = మదనాగ్నికి, సామిధేని = ప్రజ్వాలనమంత్రము - అగువానికి, చిఱుతుకఱేనికి = యువరాజయిన సారంగధరుని, చూచి.

సామిధేని— 'ఋక్సామిధేనీ ధాయ్యాచ యా స్యాదగ్ని సమింధనీ'—అమ.

---

† 'గరగనివానికి' ఈపదమునకు పూ. టీ. లేదు. కాని, 'విజయ' - (2-164)లో ఆశాస్త్రీగారే.— 'గరగరని = మిక్కిలి నాగరకత గలిగిన' అని టీక వ్రాసినారు. కాని 'గరగరను' – నాగరకత యను అర్థములేదు.

"గరగర = నిర్దోషము; నిర్మలము. (కర్మధారయ సమాసమునందు దీనికి నిగాగమంబు వచ్చును." (శ. ర.)

"గరగరగాని భోజనము, కన్నుల పండువుగాని రూపముల్
 సరసుల కింపుగావు." (చాటు. మంజరి. పు. 69)

"మేదురసమాఖ్యయా మినమిననివాఁడు, గరగరనివాఁడు నాఁగను గాల
 కంఠ." (ఆం. భా. 3–10.)

క. 'ఎటువలెఁ దునుమఁగ వచ్చుఁ
గటగట యీతలిరువంటికరపద' మనుచుఁ
జొటజొట కన్నీ రొలుకఁగఁ
గటకటపడి విన్నఁదనము గడలుకొనంగన్. ౧౦౯

టీక.— తలిరువంటి = చిగురాకులవంటి, కరపదము = చేతులును - కాళ్లును, కటకటపడి = దుఃఖించి. ('కటకటఁబడు' శ. ర.; పూ. ము. నను, వ్రాతప్రతులలోను గూడా 'కటకటపడి' అనియే పాఠము.)

ఉ. ఉన్నతలారులం గని ప్రియోక్తుల నాతఁడు 'మీరు నాకు, నే
నెన్నఁడు మీకు, నెగ్గు ఘటియించుట లేదుగదా? [1]నృపాలుఁడే
మిన్నక యాజ్ఞ వెట్టుఁ డనె, మీఱఁగ వచ్చునె? మీకు [2]నేటికిన్
ఖిన్నత్వ నొందఁ? జేయఁ దగుకృత్యము సేయుఁ' డటంచుఁ బల్కినన్.

టీక.— నృపాలుఁడే, మిన్నక = ఊరక (వెనుక - ముందు చూడక, అన్న మాట) ఆజ్ఞవెట్టుఁడు అనెన్ = వీనిని నరికివెయ్యండిరా, అనెను. మీఱఁగవచ్చునె = ఆతనియాజ్ఞను మీ రతిక్రమింపవచ్చునా ? ఖిన్నతనొందన్ - మీకున్ - ఏటికిన్ = మీరు దుఃఖపడవలసిన పని యేమి?

చ. 'తలఁపుము నీకు నిష్ట మగుదైవము' నావుడుఁ, 'దల్లిదండ్రులన్
దలఁతు నటన్న, నిర్దయతఁ దామె తెగించిరి; ధర్మదేవతన్
దలఁచెదనంటినా, ‡ యతఁడె దండ్యునిఁగా నొనరించెఁ; దల్లిదం
డ్రులు నిఁక దైవముం దన కుడుప్రభుశేఖరుఁడే తలంపఁగన్.' ౧౧౧

టీక.— ఉడుప్రభుశేఖరుఁడే = చంద్రశేఖరుడే = శివుడే.

చ. అని హృదయాళుఁ డాయన, దయాళునిఁ గాలుని సంహరించి మిం
చినఘనునిం, గరంబు విలసిల్లఁగ దివ్యపదం బొసంగు వే

---

1 శా. పా.— 'నృపాలుఁడో...ఆజ్ఞవెట్టుఁడన'

'అనవెట్టుటన' అని, పూ. ము. పా. 'డన' అని శాస్త్రిగారి సవరణ. ఏమయి నను ఈపాఠమున అర్థము కుదురదు. సరియైనపాఠము తంజ. ప్రతులలో లభించినది.

2 శా. పా.— 'నేటికీ ఖిన్నతనొంద?' అర్థమేమో ? పూ. టీ. లేదు. 'నేటికిన్' అని, తంజ. పా.

‡ శా. పా.—'యనఘు' (ఇది పూ. ము. పా.)

ల్పును బరమేశు శంకరుని లోకశరణ్యుని భక్తవత్సలుం
బెనఁగొనుభక్తిహృత్కమలపీఠి దృఢంబుగ నిల్పియుండఁగ. ౧౧౨

టీక.— హృదయాళుఁడు = మంచి మనసుగలవాఁడయిన, ఆయన = సారంగధరుడు,— దయాళుఁ = దయగలవాఁడును, కాలుని...ఘనునిఁ = (మార్కండేయుని రక్షించుటకై) యముని శిక్షించి పొగడ్తకెక్కిన గొప్పవాఁడును - (ప్రకృతమునను - అట్లే రక్షించగలడని సూచన) కరంబు = మిక్కిలిగా, వికసిల్లఁగఁ = ప్రకాశించునట్లు, ‡ దివ్యపదంబు = ఉత్తమ పదమును - కైవల్యమును, ఒసంగు - వేల్పును, (కరంబు విలసిల్లఁగఁ = చేతులు వెలయుచుండగా, దివ్యపదంబు = చక్కని పాదములను - ఒసంగు వేల్పు - అని చమత్కారము.)— అయిన శంకరుని.

గీ. †గత బహుళపక్షమునఁ గదా కరపదంబు
దఱుఁగవలయును సారంగధరున కరయ?
గతబహుళపక్షమున నలకరపదంబు
దఱుగ వలసెను సారంగధరున కపుడు! ౧౧౩

టీక.— అరయఁ = విచారించగా, $ సారంగధరునకు, గతబహుళపక్షమునఁ గదా = (పొందిన యనేక పక్షములు=) నడవడికనుగూర్చి మతభేదము లుండినగదా, కరపదంబు తఱుగవలయును = చేతులు కాళ్ళు నఱుకవలసినది? — (సారంగధరునకుఁ = చంద్రునికి, గత...గదా = బహుళపక్షమునందుగదా, కరపదంబు = కిరణస్థానము = కిరణములు, తఱుఁగవలయును = తగ్గిపోవలసినది? అని చంద్రపరముగా-అర్థాం.) అటిస్థితిలో, అపుడు, గతబహుళపక్షమునఁ = (పోయిన బహుళపక్షము

‡ పూ. టీ.— 'దివ్యపదంబు = దేవతలతావు (స్వర్గమనుట)'

పరమేశ్వరు డనుగ్రహించిన యెడల అశాశ్వతమైన స్వర్గము నేమి? శాశ్వతమైన కైవల్యమునే యియ్యగలడు.

† శా. పా.— 'ధర' (ఇది పూ. ము. పా.) 'గత' తంజ. పా.

శాస్త్రిగారి పాఠమున శబ్దాలంకారమే కాక అర్థచమత్కారముగూడా చెడుచున్నది.

$ పూ. టీ.— 'సారంగధరునకుఁ = చంద్రునకు, గత బహుళపక్షమునఁ = పోయిన పెక్కండ్రు మిత్రులుగలచోట - (అప్పుడెల్ల వదలిపోయిన యీ పనములో.)'

పూ. టీ. కర్తల కీపద్యములోని చమత్కారము తెలియలేదు సరిగదా, అసలు-అర్థమే అవగతముకాలేదు!

వనే =)అతడు మంచివాడు; నిర్దోషి; యని మతభేదము లేక యెల్లరును ఏకవాక్యముగా చెప్పుచున్నప్పటికిని, సారంగధరునకు - కరపదంబు - తఱుగవలసెను = నరుకవలసెను. (గత...మునన్ = బహుళ (= కృష్ణ)పక్షము పోయినపిమ్మట, సారంగధరునకున్ = చంద్రునికి, కరపదంబు = కిరణములు, తఱుఁగవలసెను = క్షయింపవలసెను - అని అర్థాం.)

గీ. వాఁడికత్తుల నెత్తురు వఱద గాఁగ,
'హర మహాదేవ శివ' యని యతఁడు వలఁకఁ
దఱిగి తలవరు లా విపత్కరుఁడు గాని
రాసుతు విపత్కరుఁడుఁ గాఁగఁ జేసి రపుడు. ౧౧౪

టీక.— విపత్ - కరుఁడు కాని = (ఎవరికిని, ఎట్టి) ఆపదను చేయువాడు కానట్టి, ఆరాసుతున్, తలవరులు, నెత్తురు, వఱదగాఁగన్ = వాగుపారఁగా, వాఁడి కత్తులన్, వి - పత్ - కరుఁడు కాఁగన్ చేసిరి. (పోయిన కాళ్లును చేతులు గలవానిగా, చేసిరి.) = కాళ్లు చేతులు నరికిరి.

—♦ సారంగధర విలాపము ♦—

ఉ. లావగు నట్టిదుర్దశయు లంత సహింపఁగ లేక యశ్రుధా
రావళి గాఱ, 'హా! జనని, హా! జనకా' యని [1]బెట్టు గాఁగ వా
పోవుచు జొత్తుపాప యనఁ బొల్పగుదేహము రక్తసిక్తమై,
భూవరసూతి కీలెడలుబొమ్మవిధంబున వ్రాలె భూస్థలిన్. ౧౧౫

టీక.— లావగునట్టి = అధికమగుచున్న, దుర్దశ - అలంతన్ = కష్టదశవలని బాధను, సహింపఁగలేక, అశ్రుధారావళి = కన్నీటికాలువలు, కాఱన్, బెట్టుగాఁగ వాపోవుచున్ = మిక్కిలిగా శోకించుచు, భూవరసూతి = రాజకుమారుడు (సారంగధరుడు) జొత్తుపాప - అనన్ = నెత్తురుగందు (అప్పుడే పుట్టినబిడ్డ) వలె, పొల్పగు దేహము = మనోజ్ఞమైన శరీరమంతయును, రక్తసిక్తమై = నెత్తుటదడిసి, కీలెడలు = మరతొలగిన - బొమ్మవలె, భూస్థలిన్, వ్రాలెన్ = పడిపోయెను.

---

[1] తా. పా.— 'బిట్టు' — 'బెట్టు' వ్రా. ము.; తంజ. ప్రతులు.

* గీ. అతఁడు వడియెడుదురవస్థ కాత్మఁ బొగిలి,
కొంతతడవు ¹నికుంజాలి ప్రాంతవ్రాలి,
తాంతతనుఁ డైనయతనివృత్తాంత మెల్ల
నరసి పోదము గా కని † యట దొలంగి. ౧౧౬

టీక.— నికుంజాలిప్రాంతన్ = పొదరిండ్ల సమీపమున, వ్రాలి = అణగియుండి, తాంత... మెల్లన్ = మిక్కిలి సోలిపోయిన దేహము గలవాఁడైన ఆసారంగధరుని స్థితి యంతయు, అరసిపోదముగాక, యని, అట తొలంగి = తామున్నచోటునుండి తొలగి, (అవతలికి అన్వయము)

చ. తలవరు లేఁగ, లేఁగపులితండము ‡ నెత్తుటిగాలుకై హుళా
హుళిమెయి రాఁగ, †ఈఁగలయినట్టివృకంబులు ¹క్రోల్బులుల్ రొదల్
చిలుకుచు సీఁగ, సీఁగలును జీమలు దొంతరగాఁగఁ బైపయిన్
బిలపిల మూఁగ, మూఁగవలె బెగ్గలి పల్కఁగలేక వేదనన్. ౧౧౭

---

* ఈ గీతపద్యము, పూ. ము. లో ఉత్పలమాలగా చిహ్నితమై యున్నది. అందువలన శాస్త్రిగారును 'ఉ' అనియే ముద్రించినారు.

1 శా. పా.— 'నికుంజంబు ప్రాంతకుఁజని. (ఇది పూ. ము. పా.) 'నికుంజాలి ప్రాంతవ్రాలి' అని, తంజ. ప్రతులు నాల్గింటిలోను. తంజ. ప్ర. పాఠమే మూలానుసారి.—

"అడరుచుఁ దలవరు లా చావుచేటు, కనిపోదమనుచు నక్కడఁ జేరువందు,
మునుమైన పొదలలో మునిఁగుండి రంత." (నవ. పు. 76)

† శా. పా.— 'అటఁదొలంగి.'

‡ పాఠాం.— 'నెతుటిజొత్తుకై' (గిడుగు. అప్ప. పా. 1-97)

† 'రాఁగలయినంటి' అని అప్ప. పా. అర్థమేమో?

1 శా. పా.— 'క్రొంబొదల్' ('ఈఁగలు = ఘాతుకములు — క్రొంబొదలలో - ఈఁగన్ = చొరఁగా' అని పూ. టీ.)

ఈఁగలయినవృకములు క్రొంబొదలలో చొచ్చినచో సారంగధరుడు భయపడనేల? పొదలలో, క్రొంబొదలు - ప్రాఁబొదలు అని రెండువిధములా? అప్పకవీయము నను 'క్రొంబొదల్' అనియేయున్నది. కాని 'మెకంబులు క్రోల్బులుల్' అని పూ. ము. నను, 'మె (వృ) కంబులు క్రేఁబొదల్' అని తంజ. ప్రతులలోను పాఠాంతరములున్నవి. నేను శా. పా. నుండి వృకంబులను పూ. ము. నుండి 'క్రోల్బులు'లను గ్రహించి జోడించినాను.

టీక.— తలవరులు, ఏఁగన్ = అవతలికిపోఁగా, లేఁగపులితండము = కొదమ పులుల గుంపు, నెత్తుటిగాలుకై = నెత్తురువాసనను బట్టి, హాళాహాళి మెయిన్ = గబగబ, రాఁగన్ = రాగా, బోఁగులయినట్టి వృకంబులు = గయ్యాళిగంప లయిన తోఁడేళ్లు, (తోఁడేలు మిక్కిలి క్రూరమయినజంతువు. అది తనజాతిజంతువును గూడా తినును.) కోల్పులు = మహాశార్దూలములు, కొందల్ చిలుకుచున్ = భయంకర శబ్దములు చేయుచు, ఈఁగన్ = ప్రవేశింపగా. (=తనకడకు రాగా.) ఈఁగ లును—చీమలును, దొంతరగాఁగన్ = పరంపరగా, పిలపిల మూఁగన్ = గబగబ చుట్టుకొనగా, బెగ్గిలి = భయపడి, మూఁగవలెన్ = మూగవానివలె, పల్కఁగలేక, వేదనన్ = బాధచేత, (అవతలికి అన్వయము.)

క. సొమ్మసిలి, కొంత ‡ తడవుకు
క్రమ్మఱఁ దెలివొంది ≀ చూచి, కన్ దెఱచి, సమీ
పమ్మున నెవ్వరిఁ గానక
నుమ్మలిక మెసంగ నసువు లూటాడంగన్. ౧౧౮

టీక.— సొమ్మసిలి = మూర్ఛిల్లి, తెలివొంది = స్పృహవచ్చి, — ఉమ్మలికము - ఎసంగన్ = దుఃఖమతిశయింపగా, అసువులు - ఊటాడంగన్ = ప్రాణములు కొట్టుక లాడగా.

చ. ‘అలఁత సహింపరాదు, తెగటార్తురు రండిపు, డెందుఁ బోతిరో
తలవరులార, మీ రయిన దగ్గఱ వచ్చి వధించి పోవరే
యలమట కోప నోమృగములార, యయో! దవకీలలార [1]నన్
బొలియఁగఁ జేయరే వెతలఁ బొందఁగలే’నని [2]కూయు వేమఱున్.

---

‡ శా. పా.— ‘తడసినఁ గ్రమ్మఱఁ దెలివొందె’

తడయుట యనగా ఆలస్యముచేయుట. మరి యిందు తడసిన (= ఆలస్యము చేసిన) వారెవరు? మూర్ఛలో మునిగియున్న సారంగధరుడా? ‘కొంతతడవుకు’ అని తంజ. పా.

≀ శా. పా.— ‘లేచి’

కాళ్లు తెగిపడియున్నవాడేమి? లేచుటేమి? ‘చూచి’ అని తంజ. పా.

1 శా. పా.— ‘తన్’; ‘నన్’ అని, తంజ. పా.

2 శా. పా.— ‘కోయు’; ‘కూయు’ తంజ. పా.

టీక.— అలఁత = బాధ, తెగటార్తురరండు = పూర్తిగా ప్రాణములు తీసి వేయుదురుగాని రండి. దశకీలలార = కార్చిచ్చుమంటలారా,

గీ. కుపితమానసుఁడై వృథాకోయఁబనిచె
నకట! యిటువంటి †కుపిత యెందైనఁ గలఁడె?
‡కాలుచేఁ గోఁతపడలేక కడకుఁ దొలఁగఁ
గాలుచే §గోఁతపడఁజేసెఁగా లతాంగి! ౧౨

టీక.— కుపితమానసుఁడై = కోపిష్ఠుడై, వృథా = నిష్కారణముగా, కోయఁగ- పనిచెఁగ = కాళ్ళుచేతులు నరుకవలసినదని ఆజ్ఞాపించెను. ఇటువంటి, కుపిత = చెడ్డ తండ్రి, ఎందైనఁగలఁడె (= లేడనుట.) కాలుచేఁగ = యమునిచేత, కోఁతపడలేక = హింసపడజాలక, (అనగా నరకబాధలకు జంకి) కడకుఁ దొలఁగఁగ = నేను తప్పించు కొనిరాగా, లతాంగి = చిత్రాంగి, కాలు - చే = కాళ్లుచేతులు, కోఁతపడఁజేసెఁగా= నరుకబడునట్లు చేసెగదా!

సీ. దొరలచిత్తంబు లీకరణిఁ బాటిల్లుఁ గా
యని తండ్రియవివేకమునకు నడలుఁ,

---

† శా. పా.— 'కువిభుఁడెందైన' (ఇది పూ. ము. పా.)

తంజ. ప్రతులు మూడింటిలోను, మద. ప్ర. రెండింటిలోను, 'కుపిత - యెందైన' అను పాఠమున్నది. మరి రెండు ప్రతులలో 'కుపితుఁడెందైన' అను పాఠమున్నది; నీరసము. 'కుపిత...కుపిత' అని యమకము. కావున తక్కినపాఠములు గ్రాహ్యములు కావు.

‡ శా. పా.— 'కాలుచే గోతఁబడలేక' ('కాలుచేఁగ = యమునిచేత, గోతఁగ = గోతిలో' అని పూ. టీ.) 'కోఁతపడు' అను జాతీయము నెరుగక 'గోతఁగ = గోతిలో, పడు' అని యర్థము చేసినారు.— "కమలాక్షి తుచ్ఛభోగముల కాసించి, యమునిచేఁ గోఁతల కమ్మనేనోర్వ." (బా. శం. సారం. పు. 28).— 'ఆపిల్ల అత్తగారి కోఁతలు పడలేకున్నది' అని వ్యవహారము. (చూ. సూ. ని. 'కోఁత')

§ శా. పా.— 'కోఁతఁబడఁజేసె'

ధాతువు 'కోఁతపడు' (= కోఁతవడు) గాని, 'కోఁతఁబడు' కాదు. కోఁతవడు, రోఁతపడు, మూఁతపడు, మొదలగు క్రియలకు - కోఁతంబడు, రోఁతంబడు, మూఁతంబడు, అనురీతిరూపములు కల్పించుట తప్పు. (చూ. శ. ర.; సూ. ని.)

దరళలోచనల నేతటి నమ్మరాదు గా
యని పినతల్లి మాయలకుఁ దలఁకు,
నేమి చేసితి నేర మిటు సేయ దేవుని
కిని బాడి లేదు గా యని గలంగుఁ,
దొలిమేన నెవరి బాములను బెట్టితినో కో
యనుభవింపకపోనె యనుచు వగచు,

గీ. సచివసుతుమాట నిజమాట సారెఁ బొగడుఁ,
గొంతసే పేడ్చుఁ, జింతించుఁ గొంత ప్రొద్దు,
శర్వ! శంకర! శశిధర! శరణు నాకు
నీవె, యనుచును నొడువు నొకింతతడవు. ౧౨౧

టీక.— తరళలోచనలన్ = స్త్రీలను.

— సారంగధరుని పూర్వజన్మ కథ —

గీ. ఇటువలె ననేక గతుల నారటము నొంద
గగనభారతి వానిపైఁ గరుణ వొడమి
'యడలకు కుమార, నీ కిది గడవనేర
దెట్లనినఁ బూర్వవృత్తాంత మెల్ల వినుము. ౧౨౨

టీక.— గగనభారతి = ఆకాశవాణి.

క. ధరమై మోహనబింబా
ధరమై రిపుభయదహాయ మదావళ వీరో
త్కరమై మహనీయరమా
కరమై కౌశాంబి యన నొకపురం బమరున్. ౧౨౩

టీక.— ధరమైన్ = భూమి (యను కాంత) యొక్క దేహమున, మోహన బింబ + అధరమై = మనోజ్ఞమైన దొండపండునుబోలు అధరమువంటిదై, రిపు... త్కరమై.—రిపుభయద = శత్రువులకు భయమును కలిగించు, హాయ = గుఱ్ఱముల

యొక్కయు, ‡ మదావళ = ఏనుగులయొక్కయు, వీర = శూరులయిన భటుల యొక్కయు, ఉత్కరము-ఐ = సమూహముకలదియై, మహనీయ = విస్తారమైన, రమా = (లక్ష్మికి =) సంపదకు, ఆకరమై = పుట్టినిల్లై, కౌశాంబి-అమరుఁ=ఒప్పును లక్ష్మి సంపదల నభేదముగా చెప్పవచ్చును.—

"కమలాసంపదోః కామ, ధ్వజే మకరమత్స్యయోః
దానవాసురదైత్యానా, మైక్యమేవాభిసమ్మతమ్." (కా. క. ల.)

---

‡ పూ. టీ.— 'మదావళ = మదపుటేనుఁగులు.'

గొప్పపొరపాటు. 'మదావళ' మనగా 'ఏనుగే' గాని మదపుటేనుగుకాదు. ('సింధురస్నామజః కుంభీ మాతంగశ్చ మదావళః.' అమ.) మదావళము = మదజలము కలది-అని, వ్యుత్పత్త్యర్థము. అంతేగాని, 'మద = మదించిన, ఆవళము = ఏనుగు' అని యర్థముకాదు. కావ్యములయందు, గజపర్యాయమున 'మదావళ' శబ్దము, మదగజపర్యాయమున 'మదమదావళ' శబ్దము వాడబడియున్నవి. కొన్ని యుదాహరణములు.—

(మదావళము.)

(1) క. "తీవ్ర, ప్రదరములు నెఱయ మెఱయఁగ
మదావళము మీఁద వెలిఁగె మారుతి యధిపా." (భా. కర్ణ. 1-76.)

(2) వ. "కుంద శరదిందు పురందరమదావళ ధవళవర్ణంబును."(వరాహ. 4-70.)

(3) శ్లో."సర్వతః ప్రచలితైః కణాత్మనా, సౌధశృంగపతితైః సదంబుభిః
సంగతో న సమలక్ష్యతక్షణం, నిర్మలః సురపతే ర్మదావలః."
(గంగాలహరి. 5-34.)

(4) సీ. "మదవదాకృతి ముదాస్పదమదావళరదా
గ్రదగదాభుజవదా వదజనౌఘ." (ప్ర. వి. వేం. వి. పద్యము. 806.)

(5) గీ. "దైవతమదావళంబు చౌదంతియనఁగ." (ఆం. భా. 1-56.)

(మదమదావళము)

(1) సీ. "హంసభాషిణి మణిహార విభూషిత
మదమదావళయాన మధురభుక్తి." (కళాశాస్త్రము.)

(2) సీ. "మదమదావళ బలాస్పద పదాత్యాజికో
విదవిదాశ్వ శతాంగ విలసితంబు." (ప్ర. వి. వేం. వి.-)

క. ఆనగర మేలురా జా
జ్ఞానయబలశాలి సత్యసంధుఁడు సుగుణాం
భోనిధి శ్రీహరిపదసే
వానందుఁడు ధవళచంద్రుఁ డనఁగాఁ బరఁగున్. ౧౨౪

టీక.— ఆజ్ఞా నయ బలశాలి = దండనశక్తియు - న్యాయ సంపత్తియు - భుజాబలమును కలవాడు.

గీ. అతని కేవురు సతు లుందు, రందులోన
భువనసుందరి యనియెడు † భోగసతికి
మేలువాఁడు ధరాతల మేలువాఁడు
మేదినీంద్రములలో నెల్ల మేలువాఁడు. ౧౨౫

టీక.— ఏవురుసతులు = అయిదుగురు భార్యలు, భోగసతికిన్ = భోగకాంతకు, (రాజు భార్యలలో పట్టాభిషేకమును పొందిన దానిని మహిషియనియు, తక్కిన వాండ్లను, భోగినులు (=భోగసతులు) అనియు నందురు.— 'కృతాభిషేకా మహిషీ భోగిన్యోన్యాన్నృపస్త్రియః' అమ) భువనసుందరికి, § మేలువాఁడు = భువనసుందరిని మిక్కిలి ప్రేమించిన వాడు;

పంచచామరము.

అమాత్యు లిద్ద ఱుందు రా ధరాధినాథు చెంగటన్
సుమంతుఁడున్ జయంతుఁడున్ వసుంధరామరాగ్రణుల్
సమానశీలు రందులో వలంతి యంచు రాజు, ప
క్షమై సుమంతుమాట వించు గారవించు నెంతయున్. ౧౨౬

---

(3) వ. "మదమదావళ తురంగ రథ సహస్ర ముక్తాచ్ఛత్ర రత్న."
(రామాభ్యు. 4-130.)

కావున 'మదావళము = మదపుటేనుగు' అనుట తప్పు. శిఖావల - దంతావల - మదావల - శబ్దములలోని 'వల' (చ్) ప్రత్యయము; మతుబర్థకము.

† శా. పా.— 'భోగవతికి' (ఇది పూ. ము. పా.)
తంజ. ప్రతులు నాలుగింటిలోను - 'సతికి' అనుపాఠమే యున్నది.

§ పూ. టీ.— 'మేలువాఁడు = వలపుకాఁడు.'

టీక.— వసుంధర + అమరాగ్రణుల్ = బ్రాహ్మణశ్రేష్ఠులు, వలంతి = నేర్పరి. పక్షమై = అభిమానము కలవాడై, వించుచు = వినుచు, గారవించుచు = మన్నించును.

గీ. అందుల కసూయఁ † గొఱకొఱ మంచు మిగుల
దుష్ట కపటవిచారవంతుఁడు జయంతుఁ
$ డంతకోపముఁ డెపుడు సుమంతుఁ డనుము
నంతకోపముతో నుండు నాత్మలోన. ౧౨౭

టీక.— కొఱకొఱమంచుచు = ద్వేషించుచు, దుష్టకపటవిచారవంతుఁడు = దుర్మార్గమును - కుట్రతోకూడినదియు నగు ఆలోచనకలవాడు, అంతకోపముఁడు = (అంతక + ఉపముఁడు) యమునితో సమానుడు, అయిన జయంతుఁడు, ఆత్మలోన, సుమంతుఁడు, తునుమునంతకోపముతోఁ = నరుకవలెనన్నంతకోపముతో, ఉండును.

---

† శా. పా.— 'కఱకఱ' ('కరకర' పూ. ము. పా.)

'కరకర' ను శాస్త్రిగారు 'కఱకఱ' గా మార్చినారు. కాని ప్రయోజనము శూన్యము. కోపమును తెలుపు పదము 'కొఱకొఱ' గాని 'కరకర' కాదు; 'కఱకఱ' యును కాదు. (చూ. శ. ర.)

"కొరకొర - (anuk) Angrily. 'కొరకొరమించె రుక్మిణికి' — (సత్య.) She was enraged" (బ్రౌను.)

"కొఱకొఱ = కోపవికారము; అసమ్మతము." (ఆం. ప. పారిజాతము.)

'కరకర (=కఱకఱ) = బొరుగులు - పకోడీలు మొదలగువానిని నమలుట యందగు ధ్వన్యనుకరణము.—

ద్వి.—'కొఱుక జిల్లున నెయి గురియుచు వేఁగి
కఱకఱమనుచుండు కారవేల్లములు.' (అష్ట. కల్యా. పు. 51.)

N. B.— సూ. ని. 'కరకర' (=కఱకఱ) = వ్రాయుట, నమలుట ... మున్నగు వానియందగు ననుకరణము' అని యర్థము చెప్పి, అందు క్రింద ఈ 'సారంగ' పద్యమును 'అసూయఁ గరకరమంచు' అను పాఠముతోనే ఉదాహరించినది. ఆ 'కరకర' కు ఆక్రోశ ముద్దేశించిన అర్థమేమో!

$ శా. పా.— 'అంతకోపముఁ డవురా! సుమంతుఁడ' నుచు - నంత కోపముతో నుండు' ('అంత...డవురా...' పూ. ము. పా.)

ఈ పాఠమున అర్థము కుదురదు. సరియైన పాఠము తంజ. ప్రతులలో లభించినది. వావిళ్ళవారును, సూ. ని. యును, శా. పా. నే గ్రహించినారు.

57

క. * అట కొంతకాల మరిగిన
నట వాఁడు, సుమంతునకు మహైశ్వర్యం బు
త్కటమై గడియ కుడుకునీ
రటువలె హెచ్చిరిలి రాఁగ నతిమత్సరుఁ డై. ౧౨౮

టీక.— మహైశ్వర్యము = (మహత్ + ఐశ్వర్యము) గొప్పసంపద, ఉత్కటమై = విస్తారమై, ఉడుకునీరు - అటువలెన్ = ఉడికిననీరు పొంగిన విధముగా, హెచ్చిరిలి రాఁగాన్ = అభివృద్ధినందగా.—

గీ. భువనసుందరియింట నెప్పుడుఁ † జరించు
గుట్టుగలదాని మిక్కిలి ǂ గట్టివాయి
దానిఁ గాకిని యనుదాని దాసి నొకతెఁ
దనకడకు బిల్వఁ బంచి మంతనమునందు. ౧౨౯

టీక.— గుట్టుగలదానిన్ = మెలకువకలదియు, గట్టివాయిదానిన్ = నోటి గండ్రతనము కలదియు, కాకిని యనుదానిన్ = కాకిని యను పేరుగలదియు, నైన - ఒక దాసిని, పిల్వఁబంచి = పిలువనంపి, మంతనమునందు = ఏకాంతమున.

క. విలువల్ దెలుపం గూడని
వలువల్, మణిభూషణములు, వలసినధనముల్,
చలువల్ దొలఁకు కదంబము,
చెలు వొలుకఁగ నొసఁగె సంతసిలి కన్ దనియన్. ౧౩౦

---

* శా. పా.— 'అటు' ('అటగొంత' పూ. ము. 'అటకొంత' తంజ. ప్రతులు)

† శా. పా.— 'వసించు' (ఇది పూ. ము. పా.) తంజ. ప్రతులు నాల్గింటిలోను 'చరించు' అనియున్నది. ఉచితతరము.

ǂ శా. పా.— 'గట్టివాయి దానిఁగాఁ గేశి యనుదాని' (ఇది పూ. ము. పా.) 'గట్టివాయి కలదాన్నిగా కేశి యనుదానిని పిల్పించె' ననుట యర్థములేని మాట. పిలిపించినది గట్టివాయికలదానినిగాని 'కలదానినిగా' కాదు. అసలాదాసి పేరు 'కాకిని' గాని 'కేశి' కాదు. 'గట్టివాయిదానిఁ గాకిని యనుదాని' అనియే తంజ. ప్రతులపాఠము. మూలగ్రంథమునను "భువనసుందరి యను భోగినివగవుఁ, గాకిని యను దానిఁ గడుఁ బ్రియంబొదవ, నేకాంతమునఁ దనయెడకు రప్పించి.' (పుట. 78.) అని 'కాకిని' ప్రాసస్థానమున నున్నది. కాబట్టి శా. పా. తప్పు.

టీక.— విలువల్ తెలుపంగూడని = ఇంత విలువయని చెప్పుటకు వీలుగాని = మిక్కిలి విలువగల, చలువల్ తొలఁకు = చాలా చల్లని, కదంబము = సువాసనలతో గూడిన చందనము. కన్ తనియన్ = కన్నులు తృప్తిపడునట్లు.

గీ. ఒసఁగి యయ్యుగ్మలికరాబ్జయుగ్మ మాత్మ
హస్తమునఁ బట్టి రాఁదీసి కుస్తరించి
'నీవలన నొక్క కార్యంబు గావలయును
జేసెదే' యని, మొగ మింత చేసికొనుచు. ౧౩౧

టీక.— అయ్యుగ్మలి కరాబ్జయుగ్మము = ఆ స్త్రీయొక్క (కమలములవంటి) చేతులు రెండును; కుస్తరించి = పొగడికమాటలచేత ఉబ్బించి.

క. ‡ 'మతిమంతుఁ డని సుమంతునిఁ
బతి మన్నన సేయు, నన్నుఁ బలుచఁగఁ జూచున్
సతతంబు, దాన గర్వో
న్నతుఁడై యున్నాఁడు వాఁడు †నేఁడు లతాంగీ. ౧౩౨

టీక.— పతి = రాజు, సుమంతునిన్, మతిమంతుఁడని = తెలివికలవాఁడని, మన్ననచేయున్ = గౌరవించును.

క. వాని కపాయము సేయం
గా నైన యుపాయ మొకటి గల, దది నీచేఁ
గాని మఱి యెవరిచేతం
గానేరదు, పరులు దెలియఁగా రాదు సుమీ. ౧౩౩

గీ. కికురువెట్టి సుమంతుబాదుకలు గొంచుఁ
బోయి యెవ్వరుఁ గనకుండ భువనసుంద
రీవరారోహ మంచము క్రింద నుంచి
మామనములోని నెగు లార్పుమా మృగాక్షి.' ౧౩౪

---

‡ శా. పా.— 'మతిమంతుఁడనె' (ఇది పూ. ము. పా.).—
ఈ మతిమంతుడెవడో! ఎక్కడివాడో! 'మతి[మంతుఁడని' సరియైనపాఠము.— 'పతి నన్ను నెప్పుడుఁ బలుచఁగాఁ జూచు- మతిమంతుఁ డనుచు సుమంతు మన్నించు' అనిమూలము.] (నవ. పు. 78.)

† శా. పా.— 'నీరజనేత్రా'

టీక.— కిసురువెట్టి = వంచించి, భువనసుందరీవరారోహ = (ఉత్తమ స్త్రీయైన) భువనసుందరియొక్క - మంచముక్రింద - నెగులు = విచారము, ఆర్పుమా = తొలగింపుము.

క. అనిన 'సది యెంత గల, ద
ట్లన సేసెద' నంచుఁ జని [1]యట యొకానొక [2]నాఁ
డొనవెట్టుకొని మెలంగఁ గ
ననువైన, సుమంతుపావ లధి లాగించెన్. ౧౩౫

టీక.— ఒనవెట్టుకొని మెలంగఁగన్ = పొంచువేసికొనియుండగా, ఒకనాడు, అనువైనన్ = సందుదొరకగా, సుమంతు, పావలు = పాదుకలు, అది = ఆదాసి, లాగించెన్ = తీసికొని పోయెను.

'లాగించు' (=తీసికొనిపోవు) ఇదియొక అసాధారణక్రియ. (పూ. టీ. వారీ క్రియకైనను అర్థము వ్రాయక వదలినారు). ఒకటిరెండు ప్రయోగములు.—

ద్వి. "ఉడుగక కనుపెట్టియుండి యేమరిన
యెడ సుమంతుని చెప్పు లెసఁగ లాగించి." — (నవ. పు. 78.)

క. " కాఁగాదు దేవధన మని
లోఁగక, లాగించి, యడవి లోతెరువునఁగా
రేఁగులు తంగేళ్లుగ నతఁ
డేఁగెన్ దనచొప్పు పొరు లెఱుఁగక యుండన్." (ఉద్భటా. 2-138)

---

1 శా. పా.— 'యటం దానొక.' ('యట నొకానొక' పూ. ము. శ. ర. పా; 'యటయొకానొక' తంజ. ప్రతుల పాఠము.)

2 శా. పా.— 'ఒకనాఁడును బెట్టుకొని.' (ఇది పూ. ము. పా.) అర్థమేమో? పూ. టీ. లేదు. 'ఒకనాఁడొనవెట్టుకొని' అను పాఠము, శ. ర. లోను. (చూ 'లాగించు.') తంజ. ప్రతులలోను ఉన్నది. 'ఒనవెట్టు' అను క్రియను పూ. టీ. వా రెరిగి యున్నట్టులేదు. ఒకటి రెండు ప్రయోగములు.—

సీ. 'ఒనవెట్టు నాఁ గను దనరును పొంచడంబు.' (ఆం. భా. 3-30.)

ద్వి.— 'అని సేయు తలపొకో యటుగాక యున్న
నొనపెట్టుకొని యేల యున్నాఁడ విచట.' (రంగ. రా. ఉ. 145.)

సీ. 'ఓగిరంబు హరింప నొనవెట్టుకొనియైన
వేగు నంతకుఁ జేసి జాగరంబు.' (కాశీ. 4-133.)

క. ఆలాగునఁ గొనిపోయి నృ
పాలప్రియ పాన్పుక్రిందఁ బాదుక లిడి యా
లూలామాలపు నాలి గ
యాళి తనుం గానిదానియట్టువలె నుండెన్. ౧౩౬

టీక.— నృపాలప్రియ = రాజుభార్యయొక్క - పాన్పుక్రింద, లూలామాలపు= మోసాలమారియు, నాలి = కుత్సితురాలును, అయిన, ఆ గయాళి = ఆ ధూర్తురాలు, తనుం గానిదాని యట్టువలెన్ = తన కేమియు తెలియని దానివలె - ఉండెను.

వ. తదనంతరంబ. ౧౩౭

సీ. † ఘుమ్మని వాసించు కమ్మపువ్వుల సరా
లొఱపుగా సిగఁ గొంత యొఱగఁ జుట్టి,
కళలు దేఱెడు ‡ నెమ్మొగమున సైకముగాఁగ
మంచికస్తూరినామంబు దీర్చి,
కట్టాణి తెలిపాలకాయముత్తెపుటొంట్లు
చెలువీను వీనుల నలవరించి,
పునుఁగు జవ్వాది కప్పురము గుబాళించు
కలపంబు మేన జొబ్బిల నలంది,
గీ. మిసిమిగెంటెముకాంతి వెల్లిసర, వింత
వగబవంతిదుప్పటి వలెవాటు వైచి,
చకచకల్ గలరత్నపాదుకలు మెట్టి,
ధవళచంద్రుండు మోహంబు తరువు సేయ. ౧౩౮

టీక.— సైకముగాఁగన్ = సన్నగా, ఒంట్లు = అంటుపోగులు, చెలువు + ఈను = సోయగ మొలుకుచున్న, కలపంబు = చందనము, మిసిమి = సొగసైన, గెంటెము = జంటనేత వస్త్రముయొక్క - కాంతి, వెల్లిసరన్ = బయలుక్రమింపగా, వింతవగ =

† శా. పా.— 'గమ్మన' పూ. ము. నను, తంజ. ప్రతులలోను పాఠము 'ఘుమ్మని' యున్నది. అది తప్పని 'గమ్మన' అని సవరించుట పొరపాటు.

క్రొత్తరకపు, §బవంతిదుప్పటి = చిత్రవర్ణపు వ్రాతపనిగల దుప్పటులు, మోహంబు, తరువుసేయఁగ = తొందరపెట్టగా.

చ. పరమవినీతి నాతి వెలిపావడచేఁ దడియొత్తి యొత్తి, పై
 పొర నడిమీనెయుం దిగిచి, పొంకముగాఁ†గొనగోటఁ జీల్చి, వే
 మరు బాటవ్రేలఁ దీసి తగుమాత్రము సున్నము వెట్టి, చుట్టి, య
 య్యెరుగడనొక్కి, యాకుమడు పిచ్చిన నంది, విడెంబు సేయుచుఁ.

టీక.— నడిమి + ఈనె = నడిమీనె (ఇత్వసంధి).

చ. కలరవ శారికా శుక పిక స్వర సుస్వర భాస్వరోక్తి సం
 కుల, మకళంక సంకుమద కుంకుమపంక కురంగనాభి గం
 ధిల, మఖిలస్థలస్థగిత దివ్యమణీగణ చాకచక్యమం
 జులమును నైన యా భువనసుందరి కేళిగృహంబు చేరఁగఁ. ౧౪౦

టీక.— కల...సుస్వర = పావురముల - గోరువంకల - చిలుకల - కోకిలల - కంఠధ్వనులనెడి సరిగమపధని వంటి మంచి సంగీత నాదములచేతను, భాస్వర + ఉక్తి = వాని కమ్మని పలుకులచేతను - సంకులము = నిండినదియు, అకళంక...ధిలము = కసటులేని జవాజి - కుంకుమద్రవము - కస్తూరి (యను వస్తువులచే) సువాసనలు కలదియు, అఖిల...మంజులమును = అన్నితావులను చెక్కిన శ్రేష్ఠములయిన రత్నముల యొక్క చకచక కాంతులచేతమనోజ్ఞమైనదియును నైన, ఆ భువనసుందరి, కేళిగృహంబు = పడకటింటిని - చేరఁగఁ = చేరగా.

గీ. ఒకతె పావడ లందీయ, నొకతె కుంచె
 వైవ, నొకతె లామజ్జకవ్యజన మూన,

---

§ పూ. టీ.— 'బవంతి = వ్రాఁత.'

'బవంతి' యనగా 'వ్రాఁతపని' గాని 'వ్రాఁత' కాదు. "వ్రాఁత = వ్రాయుట, లేఖనము. వ్రాఁతపని = రంగు వేయువాఁడు వస్త్రముల యంచులయందు రంగుతో వ్రాసెడుచిత్రము." (శ. ర.) "వ్రాత Writing, hand, hand writing. లిపి. వ్రాతపని Chintz work. అద్దకపుపని." (బ్రౌను.)

† శా. పా.— 'కొనగోరఁద్రుంచి.' ('కొనగోటఁజీల్చి' తంజ. ప్ర. పా.)

నొకతె కైదండ యొసఁగ, నిట్లుభయపార్శ్వ
ములఁ బలువు రూడిగము సేయఁ [2]బోయెనపుడు. ౧౪౧

టీక.— పావడలు = ఉదికినవస్త్రములు; కుంచెవైవఁ = చామరమువేయఁగా; లామజ్జకవ్యజనముఁ = వట్టివేళ్ళవిసనకఱ్ఱను, ఊనఁ = ధరింపగా (విసరగా, నని భా.) కైదండ ఒసఁగఁ = కేలూఁత యియ్యఁగా, పోయెఁ = కేళిగృహము చేరఁబోయెను. అపుడు = ఆసమయమున (అవతలికి అన్వయము.)

ఆ. వె. ధవళచంద్రకాంత నవ వేదినుండి యా
ధవళచంద్రకాంత తత్తఱమున
ధవునిరాక కాంచి, దమి లేచి, కుముదబాం
ధవు నిరాకరించు నవ్వుమొగమున. ౧౪౨

టీక.— ‹ధవళ = తెల్లనైన, చంద్రకాంత = చంద్రకాంతమణులతోఁ గట్టబడిన, నవవేదినుండి = క్రొత్తయరుగుమీఁదినుండి, ఆ - ధవళచంద్రకాంత = ధవళచంద్రుని భార్య, కుముదబాంధవుఁ నిరాకరించు = చంద్రుని తిరస్కరించునట్టి, నవ్వుమొగమునఁ = నగుమొగముతో.

సీ. ఉమ్మెత్తపూవంటి యొఱ పైన†కుచ్చెల
చెఱఁగు మట్టెలమీఁదఁ జిందు దొలఁక,

2 శా. పా.— ‘ఁబోవునపుడు.— వ. అంత’
‘అపుడు’ అన్నతరువాత, మళ్ళీ ‘అంత’ అనుట యెందుకో? ‘అంత’ అనువచనము పూ. ము. న నున్నది. తంజ. ప్రతులలో మూడింటిలోను లేదు.

‹ పూ. టీ.— ‘ధవళ చంద్రకాంత నవవేదిఁ = తెల్లని చంద్రకాంతశిలయొక్క క్రొత్త తిన్నెయందు.’

† శా. పా.— ‘కుచ్చెళ్ళచెఱఁగు’ (‘ఉమ్మెత్తపువ్వు నానొరపైన కుచ్చిళ్ళు’ అని, అప్ప. పా.)

పూ. ము. నను, తంజ. మద. ప్రతులలోను ‘కుచ్చెలచెఱఁగు’ అని యున్నది. అదియే సరియైనపాఠము. కుచ్చెల యనగా స్త్రీకటివస్త్రము.—

సీ. ‘నేలజీరకయుండఁ గేలఁ గుచ్చెలఁబూను
కొని యూడిగపుసతుల్ గునిసినడువ.’ (శుక. 1-411.)

† మెలపైన వలరాజుమేడపై బంగారు
కుండలో యనఁ గుల్కు-గుబ్బ ‡లమర,
నెమ్మోముకేరాజు సమ్ముఖమ్మునఁ గ్రమ్మి
కమ్మపంజుల మెఱుం గెమ్మె నెఱప,
భోగినీమణి గాన పొందు సేయఁగ వచ్చు
నీలాహి యన వేణి నీటు సూప,
గీ. సైకతనితంబ మొకవింత చలన మొంద,
నలఁతి లేనడు మల్లల నాడుచుండ,
'నవని నిదిగాక యొయ్యార మద్ధిర' యని
మెంచ, నట నాతి వచ్చె రాయంచనటన. ౧౪౩

టీక.— ఉమ్మెత్తపూవఁటి = ఉమ్మెత్తపువ్వంటి (పువ్వునకు 'పూ' రూపాం.—'కాలకంఠుని శిరసు పూ గగనగంగ' కాశీ. 1-3.) మెలపైన = సొగసైన,

---

ఉ. 'పచ్చల కంకణమ్ములను భాసిలుదాపలి కేల జాఱువా
కుచ్చెల కొంగుఁదాల్చి.' (ఉ. రా. 4-192.)

గీ. 'మురిపెమున మేనువిఱుచుఁ, గెమ్మోవిఁ దెఱచుఁ
గుచ్చెలవిదుర్చుఁ, బయ్యెద కొంగుజాఱ్చు.' (శశాంక. 2-86.)

కుచ్చెళ్లు - అనగా గుడ్డయొక్క మడతలు. (చూ. శ. ర.) కుచ్చిళ్లు - The folds of the lower cloth, which the Hindus tie round their loins.' (బ్రౌను.)

ఉమ్మెత్తపూవువలెనుండునది 'కుచ్చెల' గాని 'కుచ్చెళ్ళు (=కుచ్చిళ్ళు) కావు.—
సీ. 'జిగిమీఱ మడుఁగుఁ గుచ్చెళ్లు దుత్తూరపు
ష్పములకైవడిఁ గటిస్థలులమెఱయ.' (మల్ల. విప్ర. 1-68.)
(కుచ్చెళ్ళు = కుచ్చెలలు; బహువచనము.)

† శా. పా.—'మెఱపైన.' (ఇవి పూ. ము. పా.)
'మెఱపు' అను విశేషణము భాషలోలేదు. 'మెలపైన' అని తంజ. పా.

‡ శా. పా.—'గుబ్బలారయ' ('గుబ్బలమర' తంజ. పా.)

నెమ్మోము† రేరాజు సమ్ముఖమ్మునఁ = అందమైన ముఖమనెడి చంద్రునియెదుట, క్రమ్మి = వ్యాపించి, ‡ కమ్మపంజుల మెఱుఁగు = కమ్మలయందలి దుద్దులకాంతి.

---

† పూ. టీ.— 'రేరాజుఁ = చంద్రుని, సమ్ముఖమ్మునఁ = ఎదుటను.'

రేరాజు సమ్ముఖము. ష. త. కావున 'రేరాజుఁ = చంద్రుని' అని ద్వితీయాంతముగా చెప్పుట తప్పు.

‡ పూ. టీ – 'కమ్మ... = కర్ణభూషణములనెడు దివ్వెటీలకాంతి'

శ. ర. లో 'పంజు = దివటీ; ఒకదినుసు దివిటీ' అనియున్నది. దానిమీద ఆధారపడి కాబోలు పూ. టీ. కర్తలు 'కమ్మపంజుల = కర్ణభూషణము లనెడి దివ్వటీల' అని టీక వ్రాసినారు. పెద్దప్రమాదము. దివటీలకాంతిని 'మెఱుఁగు' అనుటయు లోకమున లేదు. విస్తరమెందుకు? 'పంజు' అనగా కమ్మలో పొదిగిన రత్నాలమొత్తము. రత్నాలకమ్మలకు 'పంజుకమ్మ' లని పేరు.

"కమ్మ పంజులు = రత్నతాటంకములు" (లక్ష్మినా.)

"పంజులకమ్మలు = రత్నములు చెక్కినకమ్మలు" (శ. ర.)

"పంజు. A sort of earrings. పంజులకమ్మ Large earrings worn by women" (బ్రౌణ్యము)

"పంజుల కమ్మయనఁగ, రత్నతాటంక మొసఁగుఁ జంద్రార్ధచూడ." (ఆం. భా. 2–147.)

"పంజు = రత్నములుచెక్కిన తాటంకములు" (ఆంధ్రపద పారిజాతము.)

ఇక కవుల ప్రయోగములా? వందలకొలదిగా నున్నవి.—

వ. "ఇప్పుడు మొగ్గలంబోని బుగ్గలం దగ్గలిక చూపు 'కమ్మపంజుల వజ్రపుంజ చకచకల" (మను. 3–ఆ.) 'పంజుల తాటంకముల యందలి హీరమణుల యొక్క చకచకలాడే కాంతుల చేతను' అని, జూ. టీ.

సీ. "క్రొమ్మించునిగ్గించు కమ్మపంజుల తళుకు
లుదిరి చెక్కులతోడఁ జదురులాడ." (రా. వి. 3–124.)

ద్వి.— 'పొంజుల కమ్మలు పల్లేరుపూలు
రాజిల్లు రత్నాల రాకిడిఁబెట్టి.' (బా. శం. సారంగ. పు. 13)

శాస్త్రిగారికి 'పంజు' తత్త్వము తెలియదు. అందువల్లనే గా. హరి. లోగూడా ఇట్లే యనుచితమైన టీకవ్రాసినారు. (ఆచర్చకిది చోటు కాదు.)

శాస్త్రిగారి టీకను చదివియే కాబోలు సూ. ని. పండితులు.—

'కమ్మపంజు - పంజులకమ్మ = రత్నములు కూర్చుటచే దివిటీవలె వెలిఁగెడు కమ్మ' అని వివరణము వ్రాసినారు.

విభ్రమ సెఱపఁగ = విలాసమును చూపగా. § భోగినీమణి కాన = రాజుగారి భోగ కాంతలలో ఉత్తమురాలు కాబట్టి- (శ్రేష్ఠమైన ఆడపాము కాబట్టి' అని శ్లేషార్థము.)

క. అటు లెదురుగ నేతెంచిన
కుటిలాలకఁ గూర్మి యనలుఁ గొనలుం బాఱఁగ
జిటిపొటినవ్వులు గనుఁగవఁ
బొటిమరిలం జూచి పలికెఁ బులకల్ దొలఁకన్. ౧౪౪

టీక.— కూర్మి = ప్రేమ, అనలుఁగొనలుంబాఱఁగ = అత్యంతముగా విస్తరిల్లగా. పొటమరిలఁగ = మొలకెత్తగా.

క. 'నీదండకు రాకుండినఁ
బూఁ దండల వ్రేయు నన్నుఁ బొడగని † నప్పుడో
వేదండగమన, సుమనః
కోదండధరుం, డ దేమొకో! దండ' మనెన్. ౧౪౫

టీక.— వేదండగమన = ఏనుగునడకవంటి నడకగలదానా, సుమనః కోదండ ధరుండు = పూవిల్లునుతాల్చువాఁడైన మన్మథుడు, పూదండలఁగ వ్రేయుఁగ = పూ మాలికలతో కొట్టును.

క. అని సరసోక్తుల మక్కువ
గనిపింపఁగఁ బలికి, గలికి [1]కరపల్లవ మిం
పొనరంగఁ బట్టి [2] మెల్లన
తనుసంగమ సౌఖ్యవివశతను జని; చెంతన్. ౧౪౬

---

§ పూ. టీ.— 'భోగినీమణి = వేశ్యోత్తమ.'

భువనసుందరి ధవళచంద్రుని యిల్లాలు గాని 'వేశ్య' కాదు. భోగినీశబ్దమునకు వేశ్యయను నర్థముండుగాక; యిక్కడ చెల్లదు. ఇక్కడ 'భోగిని' యనగా పట్టమహిషి కాని భార్య. 'విహాయ మహిషీ మన్య రాజయోషితి భోగినీ'. (మేదిని) ఇల్లాలిని వేశ్య యనుట పాపము.

† శా. పా.— 'నేఁడో.' (ఇది పూ. ము. పా.) అర్థమేమో!

1 శా. పా.— 'ఁగలికిఁ బలికి' (ఇది పూ. ము. పా.) 'ఁబలికి కలికి' అని తంజ. పా.

పాఠాం.— మెల్లనె.

టీక.— కలికి కరపల్లవము = తన ప్రియురాలియొక్క చేతిని, పట్టి = పట్టుకొని, † తనుసంగమసౌఖ్యవివశతను = శరీరములకలయికచేత కలిగిన సౌఖ్యమువలని పారవశ్యముతో, మెల్లనచని.— చెంతకు (అవతలికి అన్వయము.)

సీ. §నికరంపుజిగికెంపు నీలంపురా చెక్క
డపుసకినల పగడంపుఁగోళ్ళు,
హాయలుగుజ్జరినేఁత హొంబట్టుఁబట్టెడ,
పఱ పైనజాలీల పట్టుఁబఱపు,
పచ్చసూర్య‡పటంపు బటువుబిళ్ళలు, రంగు
సాలపుచౌకాటంపుఁ దలగడయును,
దఱు చైనహురుమంజి తళుక్కుముత్తెములచ
ప్పరమును, జిగిదోమ తెరయుఁ గల్గి
గీ. మంచివగఁ జొక్కమైనట్టి మంచముపయిఁ
జలువ చెంగల్వ చేమంతి జాజివిరులు
పఱచి కడుఁ బొంకపఱచిన పాన్పుమీఁద
రాజు పవళించి యున్నంత రాజవదన. ౧౪౭

---

† పూ. టీ.— 'అతను సంగమ సౌఖ్య = మదనక్రీడానంద.'

సంగమ మంటేనే మదనక్రీడ; "సంగమః- Sexual union or intercourse. 'అయం స తే తిష్ఠతి సంగమోత్సుకః' శాకుం 3-14." (ఆప్టె.)

"నిరుపమకీర్తి యట్లయిన నీకును నాకును సంగమంబగుత్" (భా. ఆది. 4-60.)

"గంగాసంగమ మిచ్ఛగించునె? మదిం గావేరి దేవేరిగా
నంగీకారము సేయునే?" (పాండు. 1-139.)

కావున 'అతను సంగమ' మనుట తప్పు. సంగమము (పరస్పరము) స్త్రీపురుషులకేగాని - అతనునితో కాదు. రాజపు డనుభవించినది 'తను సంగమ' — సౌఖ్యమే. ౧౪౮ పద్యములోగాని వారిరువురును కలియరు. 'మెల్లన - తనుసంగమ...' అని సరియైన విభాగము.

§ పాఠాం.—'రవకెంపు నీలంపురాకుందనపుచెక్క.'

‡ పాఠాం.— 'సూర్యపుటంపు.'

టీక.— చెక్కడపు సకినల = కెంపులును నీలములును పొదిగి తయారుచేసిన పిట్టలుగల. ('సకిన' శకునభవము) గుజరినేత = గుజరాతినేతగల, హొంబట్టుపట్టెడ= బంగారుజలతారుగల పట్టునవారు, పచ్చ...ళ్ళలు = పచ్చని మొకమల్ పట్టుతో కుట్టిన గుండ్రని దిండ్లు. చప్పరము = పందిరి. పొంకపఱిచిన = చక్కగా తయారు చేసిన.

సీ. ఎప్పు డెప్పు డటంచు నెనయఁ గోరెడుకోర్కి-
మరలించె బోటులఁ దిరిగి చూచి,
సరగఁ బైఁ బడఁ దీయు మరలుగద్దఱిచూపుఁ
బదరకు మనియెఁ గంబమున [1] నొరగి,
చిట్టాడుసిగ్గుతోఁ [2] జేపట్టఁ బెనఁగుడెం
దము మట్టుపఱిచె నాననము వంచి,
తనుఁ బిల్వఁ దమి హెచ్చి[3]నను జాగు సేసె గ్ర
క్కునఁ బోక కన్నడఁ గట్టిపెట్టి,
గీ. వలపు పతి [4] నేఁచ నటు నిటు నిలిచి[5] కాంత
కొంత తరితీపుపైఁ [6] జేరి కూరుచుండె,
మగలు పైకొనునందాఁక మనసు గాన
నీయ రెంతటివగలవా రిందుముఖులు! ౧౪౮

టీక.— ఎప్పు...కోర్కెన్ = ప్రియుని గలయుటకై తొందరపడుచున్న కోరికను, బోటులన్ = తన వెనుకనున్న చెలికత్తెలను, తిరిగిచూచి (వారలేమైన నను కొందురని) మరలించెన్ = వెనుకకు త్రిప్పెను; సరగన్ పైఁబడన్ = తటాలున నాథునిమీద పడగా, తీయన్ = తాను మరలింపగా, మరలు = మరల అతనిమీఁదికే పోవుచున్న, చూపున్, కంబమున నొరగి = స్తంభమున ఒరగబడి, పదరకుము - అనియెన్ = తొందరపడకుమని హెచ్చరించెను; చిట్టాడుసిగ్గుతోన్ = వచ్చుచూ పోవుచూ ఉన్నసిగ్గుతో, చేపట్టన్ పెనగాడు డెందమున్ = నాథుని చేయిపట్టుకొనుట కుబలాటపడుచున్న మనస్సును, ఆననమువంచి, మట్టుపఱిచెన్ = స్థిమితపరచెను; (ప్రియుడు) తనుఁబిల్వన్, తమి = ప్రేమ, హెచ్చినను, గ్రక్కునన్ = తటాలున -

1 శా. పా.— 'నొడగి' 2 'ఁజేపట్టి పెనఁగు' 3 'హెచ్చియును' 4 'నేఁప' 5 'కొంతకొంత' (ఇది పూ. ము. పా.) ఈ పాఠమున కర్తృత్యక్తము. 'కాంతకొంత' అని తంజ. పా. 6 'తరితీపుపై' (పూ. ము. పా.) 'తరితీపుపై' తంజ. పా. సాధువు.

పోక, కన్నడఁ = ఉపేక్షతో, కట్టిపెట్టి = ఆ తమిని నిరోధించి, జాగుచేసెను; వలపు, పఱచఁ, ఏఁచఁ = బాధించుచున్నను, కాంత = ఆభువనసుందరి, కొంత తరి తీపునఁ = కొంత బలవంతముమీఁద, చేరి కూరుచుండెను.

చ. సరసపునవ్వులన్, దనివి చాలని చుంబన గుంభనంబులన్,
బరిపరిరీతులన్ మెఱయు బంధవిశేష గభీరవంబులన్,
సురత మొనర్చి † ముప్పిరులసొంపునఁ దేలిరి వార లయ్యెడన్;
సరివల పైన కూటమికి సాటిఁక లేదు గదా తలంపఁగన్! ౧౪౯

క.*పెన్నెరులఁజెమట, మోడ్పం
‡గన్నులు, వదలు కవుఁగిళ్ళు గల, వారలకున్
బన్నీరు గ్రోలుటయు, నం
త న్నిద్దురవోవుటయు, హితం బై యుండెన్. ౧౫౦

టీక.— పెన్నెరులన్ - చెమట = శ్రమచేత కురులందును చెమటయు, మోడ్పంగనులు = నిదుర లేకపోవుటచేత మూతలు పడుచున్న కన్నులును, వదలు కవుఁగిళ్లున్ = అలసటచేత బిగి సడలిన కౌగిలింతలును, కల, వారలకున్ = ఆదంపతులకు.—

చ. గమకపుగబ్బిగుబ్బ లెదఁ గాఁడ [1]నొక్కింతగ గౌఁగిలించి యిం
పమరఁగ నిద్రవోయి, యపు డల్లన మేల్కని శయ్యనొరయై

---

† పాఠాం.— 'మంపిరిలు'.

* శా. పా.— 'పెన్నెరుల చెమట' (పూ. ము. పా.) అర్థమేమో? పూ. టీ. లేదు.

‡ శా. పా.— 'గన్నుఁగవన్ వెడలు నీళ్ళు.' (ఇది, పూ. ము. పా.) హాయిగా సురతానందము ననుభవించిన వారికి అప్పుడు కండ్లనుండి నీళ్లు వెడలుటకు కారణమేమో? ఆనందాశ్రువులో! ఏమో? పూ. టీ. లేదు.

సరియైనపాఠము తంజ. ప్రతులలో లభించినది.

1 శా. పా.— 'నొక్కించుక' (పూ. ము. పా.) 'నొక్కింతగ' తంజ. పా. ఉచితతరము.

[2]ఘుమఘుమవాసనల్ [3]గుబులు కోఁ దనపుక్కిటి [4]కప్రపు న్విడెం
బుమియ మొగంబు వంచి, సుగుణోత్తముఁ డప్పడిగంబుచెంగటన్.

టీక.— పడిగంబు = తాంబూల ముమియుపాత్ర. (సీ. 'చర్వితతాంబూల సంజ్ఞయాఁ దమ్మనాఁ, బరగుఁ గళాచిక పడిగ మనఁగ.'— (ఆం. భా. 2-168.)

క. ‡కనకపు మిసమిసపావలు
కని కనలుచుఁ జూచి, 'వింతగంటి మిదేమీ!
వనితా తెల్పు మిదెవ్వరి'
వని తా గద్దించియడుగ నరనిద్దురతోన్. ౧౫౨

---

2 శా. పా.— 'గుమ గుమ' పూ. ము. లో 'ఘుమఘుమ' అని యున్నది. అది తప్పని కాబోలు శాస్త్రిగారు 'గుమగుమ' అని సవరించినారు. సవరింప నక్కఱ లేదు. (చూ. బాల. శర. పు. 319.) 'ఘుమఘుమ' తంజ. పా.

3 శా. పా.— 'గుబులు కొన్దన పుక్కిటి.'
'కొను + తన' అనుచోట 'ను' ద్రుతము కాదు. 'కొను' తద్ధర్మార్థకక్రియ.
'అను + పురము=అనుబురము; అన్పురము.' 'కొను + పదార్థము=కొన్పదార్థము'.
'చను + పడఁతి=చన్పడఁతి' - అని ద్రుతకార్యము చేయుట తప్పు. (చూ. ప్రౌఢ - సంధి. 13.) కాబట్టి 'కొన్దన' అనుపాఠము తప్పు. పూ. ము. నను, తంజ. ప్రతులలోను గూడా - 'గుబులుకోఁదన' అని యున్నది.

4 శా. పా.— 'పుక్కిటిలోని వీడియం.' (పూ. ము. పా.)
'పుక్కిటి కప్రపున్విడెంబు' - అని తంజ. పా.

‡శా. పా.— 'మినమిన మను పావలు గని, కనలున నిట వింతపాదుకలు రానేలా?'

నేను గ్రహించినది పూ. ము. పా. గుణవత్తరము. బంగారు మెరుగును చెప్పుటకు 'మినమిన' కంటే 'మిసమిస' యే యుచితతరమని యీ క్రిందిరచన చెప్పుచున్నది —

"మిసమిసమనుచుఁ గ్రొమ్మెఱుఁగులువాఱు
పసిఁడికుండలమేడపై, నందమైన." (గా. హరి. పు. 226.)

చ. భయపడి లేచి వే†యదిరిపాటునఁ గట్టియుఁ గట్టుకున్న నీ
వియు, నెలవంకచన్గొనల వేసియు వేయని పైటకొంగు, దోఁ
పియు ¶నట దోఁపకున్న యలపెన్నెఱికొప్పును నై, వితాకురా
లయి యవి చూచి, యల్లలన యల్లల నాడుమనంబుతోడుతన్.

టీక.— వితాకురాలయి = నిశ్చేష్టితురాలై.

గీ. అపుడు కన్నీరు గాఱ నోం డాడ వెఱచి
నేల బొటవ్రేల ‡ వ్రాయుచు నిలిచి యున్న

---

†శా. పా.— 'యదురుపాటున' (పూ. ము. పా.)

శ. ర. లో 'అదిరిపా'టున్నది; సూ. ని. లో 'అదరిపా' టున్నది. కాని 'అదురుపాటు' ఎక్కడను లేదు. 'అదరిపాటున' తంజ. పా.

¶శా. పా.—'అటుఁదోఁపకున్న.'

'దోఁపు' ధాతువు పరశాది కావున 'దో' కు ముందరసున్న పెట్టుట తప్పు. అదియట్లుండగా గ్రంథకర్తమతమున 'అటు' కళ. కావున 'అటన్' అనుటయును తప్పే. తప్పో ఒప్పో- శాస్త్రిగారు 'అటుఁదోఁప' అన్నారు గనుక వావిళ్ళవారును 'అటుఁ దోఁప' అనియే అన్నారు.

‡ఈ 'వ్రాయుట'ను గూర్చి శాస్త్రిగారు, శ్రం. నై. (పుట. 619) లో "కాలి (బొట్టన) వ్రేలితో - వ్రాయుచున్ (అక్షరములు వ్రాయునట్లుగా) గీఱుచు (లేదా - రాయుచున్ అనియే పాఠమగుగాక)" అని వ్రాసినారు. కాని కవులు 'వ్రాయు' ధాతువునే వాడినట్లు స్పష్టముగా కనబడుచున్నది.—

క. 'ఊరక మీసము కొఱుకుట
వారక పాదమున నేల వ్రాయుట'. (విష్ణు. 4–255.)

ద్వి.—'నవుడు కొట్టెను, నీళ్లునమలెఁ గశ్యపుఁడు
వామదేవుఁడు నేలవ్రాసె.' (గౌ. హరి. పు. 12.)

1831 సం.లో బ్రౌను ముద్రించిన మనుచరిత్రలోను, దాని టీకలోను మాత్రము 'రాయు' ధాతువు కనబడుచున్నది.—

'నేల బొటవ్రేల రాయుచు నిలిచికొంత' (3–౧3౧)

'నేల బొటవ్రేలరాయుచు = భూమిమీద కాలి యంగుష్ఠముతో రాస్తున్న' (జా. టీక.)

ఈ 'రాయు' వావిళ్ళవారి ప్రతిలో 'వ్రాయు' గా సవరింప బడినది.

† నారమణివల్ల సంశయం బేరుపడక
పడకయిలు వెళ్ళి వచ్చి భూపాలుఁ ‡ డపుడు. ౧౫౪

టీక.— పడకయిలు = పడకటింటినుండి.

'పడక' శ. ర. లో లేదు. లోకవ్యవహారమున నున్నది. బ్రౌణ్యమునను, శు.ప. పారిజాతమునను, ఉన్నది. పడుధాతువుయొక్క కృదూపము గావున 'పడుక' అని తొలిరూపము. 'పిడుత - పిడుక - మిడుత మొదలగు ఉకారమధ్యములు కాలక్రమమున పిడత, పిడక, మిడత, అయినట్లే 'పడుక' యును 'పడక' అయినది.

క. మొకమజ్జనమై సంధ్యా
దికకృత్యము లాచరించి దివ్యవిభూషా
చకచకలు మేనఁ బర్వఁగఁ
దుకతుకతో నల్ల మపుడు[1] తుకతుక నుడుకన్. ౧౫౫

టీక.— మొకమజ్జనమై=ముఖమార్జనము చేసికొని, తుకతుకతోన్ = కోపాతిశయముచేత.

చ. కొలువున కేఁగి, వేత్రధరకోటి నిజాయతదృష్టి వాఊుదో
బలసి తటాలునం బగిలి పాఱ, [2] బరాబరి సేయుచున్న వా
రలు దునెదారులున్ దొరలు రాజులు మంత్రులు నిష్టబాంధవా
వళులు పురోహితు ల్పనులవార లనేకులు నిండియుండఁగన్. ౧౫౬

---

† శా. పా.— 'ఈరమణి... బెలుకపడక' (ఇది పూ. ము. పా.)
తాతలనాటి కథను చెప్పుచూ 'ఈరమణి' యనుట యనుచితము. 'ఆరమణి... బేరుపడక' తంజ. పా.

‡ శా. పా.— 'ఁదలుక' (ఇది పూ. ము. పా.)
'మొక మజ్జనమై' అని యవతలి పద్యప్రారంభము. భూపాలుఁ దలుకతో మొక మజ్జనము కావించుకొని నను టయనుచితము. 'డపుడు' తంజ. పా.

1 శా. పా.— 'తొట్రుపడంగన్' (ఇది పూ. ము. పా.) 'తుకతుకనుడుకన్' తంజ. పా. సాధువు. కవ్యుద్దిష్టము.

2 శా. పా.— 'బరాబరిసేయు, మన్నెవారలు' ('బరాబరు సేయుచున్న వారలు మనెవారలున్ పూ. ము. పా.)'... సేయుచున్న వారలుదునెదారులున్' తంజ. పా. (మన్నెవారలు - మనెవారలు, అను పాఠమున - ఆటవికులు - అని యర్థము. "మన్నెవారు hill people". బ్రౌను.)

టీక.— వేత్రధరకోటి = బెత్తాలవారి మొత్తము, నిజాయతదృష్టి పాఱుచోఁ = నిడుదలైన తనచూపులు ప్రసరించువైపునకు, బలసి = పరివేష్టించియు, తటాలునఁ పగిలి = గుమిగూడియున్నవారు తటాలున విడిబడియు, పాఱఁ = పరుగులెత్తగా; బరాబరిచేయుచున్నవారలుఁ = హెచ్చరికలు చెప్పుచున్నవారును, దునెదారులుఁ = విచ్చుకత్తులవారును;—

వ. అప్పు డప్పాదుకలు దెప్పించి యందఱముందఱం బెట్టించి భూవరుం డివి యెవ్వరి వని యడిగిన వాక్రువ్వ నేరక నివ్వెఱయు సంశయంబును హృదయంబుల నతిశయం బయిన నొకరొకరి[1] మొకం బులు సూచుచు [2]సభాజనవిసరంబులు గుసగుసలం బోవుచున్న సమయంబున. ౧౫౭

గీ. అపుడు చెవిదండఁ జేరి కే లడ్డగించి
మంతనంబునఁ జౌ రాళికుంతలారి
కాలకేతుం డనెడు పేరుగలతలారి
వానివెత †లారిపోవ భూవరున కనియె. ౧౫౮

---

[1] శా. పా.— 'మొగంబులు (ఇదే. పూ. ము. పా.) [2] శా. పా.—'సభాజనంబులు.' (ఇదే పూ. ము. పా.)

† శా. పా.— 'ఆరివోవ.' (ఇది పూ. ము. పా.)

ధాతువు 'ఆరిపోవు' గాని 'ఆరివోవు' కాదు. 'ఆరివోవు - కారివోవు - పారివోవు,' అనురూపములు కావ్యములలో కానరావు. నిఘంటువులలోను లేవు.

"ఆరిపోవుట; వానిభవిష్యము ఆరిపోయింది. He has lost all his luck." (బ్రౌను.)

"ఆఱిచను, ఆఱిపోవు = ఆఱు, నశించు, పోవు.' (సూ. ని.)

సీ. 'బాల నీబాహు మృణాలముల్ చేర్పక
యతను తాప వికారమాఱిచనదు.' (రసిక. 6-89.)

చ. 'జపములనాఱిపోని కలుషంబులు.' (నృసిం. పు. 1-67)

ప. రా.—'తలారి' యమక సౌభాగ్యముకొరకు, కవి 'వెతలారి - పోవ' అని లఘు రేఫముగా వాడినాడు.

టీక.— చార - అళికుంతల - అరి = దొంగలయొక్క స్త్రీలకు శత్రువు (దొంగలను కనుగొని శిక్షలు వేయించి వాండ్ల భార్యల కెగ్గు కావించువాడు), తలారి, వాని వెతలారిపోవన్ = వానిబాధ తొలగుటకు. (జారచోరుల వర్తనములను గుర్తించి చెప్పవలసినది తలారులవిధి. అట్లు గుర్తింపనిచో వారలు దండ్యులు; అట్టి దండననుండి తప్పించుకొనుటకు) చెవిదండన్ = (రాజు) చెవిదగ్గర - చేరి, కేలడ్డగించి = నోటికి చేయి అడ్డముగా పెట్టుకొని - మంతనమునన్ = ఏకాంతమున.

చ. 'తెలియఁగఁ జూచినాఁడ నివి, దేవర, సందియ మిందు కేమియు
నవ్వలదు, సుమంతుపావ,' లనినన్; లయకాలునిలీలఁ † బేర్చి, య
య్యలుక సభాస్థలిం గలుగునయ్యలు కంపితమానసాంగులై
యలుక, సుమంతుఁ జూచి యతఁ డన్ వికటభ్రుకుటీనిరీక్షుఁడై. ౧౫౯

టీక.— లయకాలుని లీలన్ = ప్రళయకాలపు యముని విధమున, పేర్చి = కోపముచేత విజృంభించి, అయ్యలుకన్ = ఆకోపమునకు, కంపితమానస + అంగులై = కంపించిన చిత్తములును - అంగములును కలవారై, అలుకన్ = భయపడగా, వికట భ్రుకుటీనిరీక్షుఁడై = వికృతమైన బొమముడితోడి చూపుకలవాడై (కనుబొమ్మలు ముడివేసిచూస్తూ - అన్నమాట.) అన్ = అనెను.

క. ఓ పాపాత్మక లోనికి
రా పొమ్మని చన వొసంగి రాణువ యెల్లన్
నీపార్శ్వంబుగఁ జేసి మ
హాపరమాప్తునిఁగ ‡నమ్మి యాదట నిన్నున్. ౧౬౦

టీక.— రాణువయెల్లన్ = సమస్త పరివారమును, నీపార్శ్వంబుగఁజేసి = నీ పక్షముచేసి (= నీవశము కావించి) ఆదటన్ = దయతో, నిన్నున్, (అవతలి కన్వయము.)

---

† శా. పా.— 'పేర్చునయ్యలుక' (ఇది పూ. ము. పా.)

లయకాలుని లీల 'బేర్చినవాడు రాజుగాని, అలుక కాదు. కావున 'పేర్చునయ్యలుక' అనుట సరికాదు. 'పేర్చి యయ్యలుక' అనియే తంజ. పా.

‡ శా. పా.— 'నడప' (ఇదె పూ. ము. పా) 'నమ్మి' అని, తంజ. పా. 'నడప' అను పాఠమున అన్వయము కుదురదు.

క. అసమాన రాజ్యవైభవ
లసమానునిఁ జేయుటకు ఫలం బిదె యేమో?
యిసుమంత యెఱుఁగ వేమో
యి సుమంత కృతఘ్ను యర్హమే నినుఁ జూడన్. ౧౬౧

టీక.— వైభవలసమానునిన్ = వైభవముచేత రాణించువానినిగా, చేయుట కున్ = చేసినందుకు, ఫలంబు, ఇదెయేమో = ఇదేకాబోలు, ఏమోయిసుమంత, (సంబుద్ధి) ఇసుమంత = యెఱుఁగవు=కొంచెమైనను జ్ఞానములేకపోయెను, కృతఘ్ను= చేసినమేలు మరచిన - ద్రోహి.

వ. అని కోపాటోపంబున నయ్యిలాపతి కర్ణకలాపంబులుగాఁ గొన్ని దురాలాపంబులు వల్కిన నులికిపడి యొకనాఁడును మాఁడెత్తు మాట వడినవాఁడు కాఁడు గావునఁ దనవల్లఁ గల్ల లేకునికియు నిట్టి యపఖ్యాతి రాఁ దగునే యని నిట్టూర్పు నిగిడించి నిలువునకు నిలువుననే కరంగి దిగఁజెమట వెట్టి తలవంచుకొని. ౧౬౨

టీక.— ఇలాపతి = రాజు, † కర్ణకలాపంబులుగా = చెవులకు ములుకులుగా, దురాలాపంబులు = చెడ్డమాటలు.

క. అడలుచుఁ బెదవులు దడుపుచు
గుడికొనుకన్నీరు§ గ్రుక్కికొనుచున్ మదిలో

---

† పూ. టీ.— 'కర్ణకలాపంబులు = చెవులలో అమ్ముల పొదులు'.

అంటే అర్థమేమిటో! శ. ర. లో 'కలాపము = అమ్ములపొది' అని యున్నది. కాబట్టి 'కర్ణ = చెవులలో, కలాపంబులు = అమ్ములపొదులు' అన్నారు. 'ముక్కస్యముఖ్యార్థః'! 'కర్ణకలాపము' లంటే చెవులకు బాణములవంటివి (దురాలాపములు) అని సరియైన యర్థము. 'కలాపః - An arrow' అని 'ఆప్టి' పండితుడు చెప్పుచున్నాడు.

§ శా. పా.— 'గ్రుక్కుకొనుచున్'

గ్రుక్కుకొనుట యనగా త్రాగుట; మ్రింగుట. (చూ. శ. ర) 'గ్రుక్కుకొనుట To swallow or devour. To drink.' (బ్రౌను)

"అక్కజంబుగనబ్ధి నాపోశనముగఁ
గ్రుక్కుగొన్నట్టి యా కుంభజుఁడుండ." (గౌ. హరి. పు. 16.)

నుడువని నెంజిలి నేమియు
నుడువనియమ్మానధనుఁ గనుంగొని వేగన్. ౧౬౩

టీక.— గుడిగొను = కమ్ముకొని వచ్చుచున్న - కన్నీరు, గ్రుక్కుకొనుచున్ = అణచుకొనుచు, ఉడువని = ఉడుగని, నెంజిలిన్ = మనోవ్యధచేత; నుడువని = పలుకని.

గీ. 'ఘుటిక మ్రింగినసిద్ధునియటుల, నుల్లి
దిన్నకోమటివలె, నూరకున్నవాఁడు;
తెంపుమై వీని నెటుల[1] శాసింపవలయుఁ
దెలుపుఁ' డన శాస్త్రసరణి సుధీజనములు. ౧౬౪

టీక.— 'ఘుటిక మ్రింగిన సిద్ధుఁడు'; రససిద్ధులయినయోగులు పాదరసపు గుళికలను వాడుకొందురు. ఆగుళికలవలన కొన్ని మహిమలు కలుగును.—

క. 'కటుకమగు విషము విషధర
కటకంబగు కేలఁబూని కౌతూహలియై
ఘుటికా సంసిద్ధుఁడు రస
ఘుటికయునుంబోలె శివుఁడు గుటుకున మ్రింగెన్'. (భీమ. 4-66.)

కాబట్టి 'కన్నీరు గ్రుక్కుకొనుచు' అనుట తప్పు. కన్నీటిని క్రుక్కికొందురు గాని 'గ్రుక్కుకొనరు' క్రుక్కుటయనగా అణచుట. గుడ్లనీళ్లు కుక్కుకుంటూ నిలబడ్డాడు. ఇత్యాదిగా లోకవ్యవహారము. కావ్యప్రయోగములు కావలసినన్ని.—

(1) ఉ. కన్నులనీరు గ్రుక్కుకొని కాఁకలమైఁ దెరలంగ.' (యయాతి 5—75)

(2) గీ. 'లెస్స తెరువాటు గొట్టితి లెమ్మటంచు
గ్రుడ్లకొలఁదిగఁ గన్నీరుఁ గ్రుక్కికొనుచు.' (శుక. 3—197)

(3) ద్వి. 'గుడిగుడి ‡ కన్నీరు గ్రుక్కుచునొండు
నుడువ నాలుకరాక నులివేడి యూర్పు.' (గౌ. హరి. 2—177)

(4) వ. "కొంగ - గ్రుడ్లనీళ్లు క్రుక్కుకొనెను." (V పాఠమువాచకము పు. 129.)

'గ్రుక్కికొనుచున్' అనియే, పూ. ము. పా. తంజ. ప్రతులపాఠమున్ను. కావున శా. పా. తప్పు.

1 శా. పా.— 'ఁజేయింపవలయు.' (ఇది పూ. ము. పా.)
'శాసింప' అని. తంజ. పా. ఉచితతరముగదా?

---

‡ 'గుడిగుడిఁగన్నీరు' అని, శా. పా. అసాధువు.

ఘుటిక మ్రింగిన సిద్ధుఁడా ఘుటికవలనిలాహిరిచేత కొంతసేపు మౌనముద్ర వహించియుండును. అందువల్లనే, ఏమన్నను పలుకకూరకుండువానిని 'ఘుటిక మ్రింగిన సిద్ధు' డనుట లోకమున వాడుకయైనది.

'ఘుటికసిద్ధుఁడు, రాయిగొట్టిన గొడ్డు, లటమటకాఁడు - మహామాయలాఁడు.' (గౌ. హరి. పుట — 152.)

ఉల్లిదిన్నకోమటి. ఉల్లిదిన్నవాడు నోరెత్తి పలుకకుండుట - కంపుబయటపడు నన్న భయమున. కోమటిని చెప్పనేల? యనిన, వైశ్యు లుల్లి నెక్కువగా వాడుకొందురు కావున.

చ. 'ధ్రువముగ రాణివాసమున ద్రోహ మొనర్చినవాని కాజ్ఞ త
ద్భవనము ముట్టుకొల్గొని, విభావరిఁ గాళ్ళను జేతులు న్మహా
టవిఁ దునిమింపఁ జెల్లు' ననుట న్విని 'యట్లనె సేయుఁడంచు న
య్యవనిసురుం దలారులకు నప్పనసేసె నృపాలుఁ డయ్యెడన్. ౧౬౭

టీక.——రాణివాసమునన్ = అంతఃపురమున; తద్భవనమున్ = అట్లు ద్రోహ మొనర్చిన వానియిల్లు, ముట్టుకోల్కొని = ముట్టడించి, విభావరిన్ = రాత్రివేళ.

క. నెల విచ్చె నూతఁ ద్రోయఁగ
నలివేణిని, జీవితేశుఁ డై మును ప్రేమం
బొలుపొందెఁ † గాన దుది న
య్యెలనాఁగకు నతఁడె జీవితేశుం డయ్యెన్. ౧౬౮

టీక.——మును = మునుపు, జీవితేశుఁడై = ప్రాణనాథుడై, ప్రేమన్ — పొలుపొందెను = ప్రేమచేత అతిశయించెను. (=మిక్కిలి ప్రేమించెను. కావుననే) తుదిన్ = తుదకు, ఆయెలనాఁగకున్ = ఆయింతికి, అతఁడె, జీవితేశుండు = యముడు - అయ్యెను. ('భవేత్ ప్రియే జీవితేశో నాయమే.' నా. ర.)

జీవితేశ పదశ్లేషకొక యుదాహరణము.——

'రామమన్మథ శరేణ తాడితా, దుస్సహేన హృదయే నిశాచరీ
గంధవద్రుధిరచందనోక్షితా, జీవితేశ వసతిం జగామ సా.' (రఘు. 11-20.)

ఉ. పట్టుఁడు పొండుఁడంచు నరపాలునిభృత్యులు సందడించుచున్
గట్టిగ నాతనిన్ విఱిచి కట్టిరి, తన్నిలయంబు ముట్టుకో

† పా. పా.——'కానఁదుది.'

ల్పట్టిరి, చుట్టుపట్లఁ బదిలంబుగఁ గావలి వెట్టి, రాప్తులుం
†జుట్టములాలుబిడ్డలును శోకపయోనిధిలో మునుంగఁగన్. ౧౬౭

టీక.— చుట్టములు, ఆలుబిడ్డలును = భార్యయును - పిల్లలును, శోకపయోనిధిలోన్ = దుఃఖసముద్రములో, మునుంగఁగన్, తన్నిలయంబు = ఆతనియిల్లు, ముట్టుకోల్ పట్టిరి = ముట్టడించిరి.

క. చేయఁ దగునె రా జటు ల
న్యాయముఁ[1] దనుఁ గర్మసాక్షి నడుగ న్వలదా
బోయ యని రోసి కడకుం
బోయెనో యన నంతఁ బ్రొద్దు పొటుకునఁ గ్రుంకెన్. ౧౬౮

టీక.— కర్మసాక్షిన్ తనున్ = లోకమున జరుగు ఎల్లపనులకు సాక్షియైన నన్ను, (సూర్యునికి 'కర్మసాక్షి' యని పేరు. 'కర్మసాక్షీ జగచ్చక్షుః' అమ.) బోయ= ఆరాజు బోయవంటివాడు (మూఢుఁడు; క్రూరుడున్ను, అని భా.)

ఉ. *ఆతనిఁ గొంచుఁ బోయి తలయారులు ఘోరవనాంతరస్థలిన్
జేతులు కాళ్ళు తునకలుగఁ జేసిన నాయపరాధహీనుఁ డా
పాతకదూరుఁ డాపరమపావనుఁ డాసుకుమారదేహుఁ డు
ర్వీతలమేదురీభవదసృఙ్నవబాష్పజల ప్రవాహుఁ డై. ౧౬౯

టీక.— కొంచుఁబోయి = తీసికొనిపోయి, తలయారులు = తలారులు, — ఉర్వీ...వాహుఁడై.— ఉర్వీతల = భూమియందు, మేదురీభవత్ = దట్టముగా నేర్పడుచున్న, అసృక్ = నెత్తుటియొక్కయు, నవబాష్పజల = అప్పటి కప్పటికి వెడలుచున్న కన్నీటియొక్కయు, ప్రవాహుఁడై = ప్రవాహము కలవాడై (ఆతని

† శా. పా.— 'చుట్టపురాండ్రు బిడ్డలును.' ('చుట్టములాండ్రు బిడ్డలును' పూ. ము. పా.) 'చుట్టము లాడుబిడ్డలును' తంజ పా.

'ఆండ్రు - బిడ్డలు' అను నుడికి 'భార్యలు - పిల్లలు' అని యర్థము. మరి 'చుట్టమురాండ్రు - బిడ్డలు' అన్నప్పుడో? 'చుట్టపుభార్యలు - పిల్లలు' అనియేగదా యేర్పడు నర్థము! అట్టి యర్థము సముచిత మగునా? 'చుట్టపురాండ్రు = చుట్టములైన స్త్రీలు - బిడ్డలును' అని భావమా? అయితే, ఆతనికి భార్యలేదా?

1 పాఠాం.— 'నన్గర్మసాక్షి' *శా. పా.— 'ఆతనిఁ'

కాళ్లు చేతులనుండి కారుచున్న నెత్తురును, కన్నులనుండి కారుచున్న కన్నీరును పెద్ద ప్రవాహముగా ప్రవహించినవని - భా.)

'కొంచుపోవు' అను క్రియలోని 'కొంచు' క్త్వార్థకము.—
'వాణోపకఀ మొదవుఁగొనుచు వచ్చిరి పురికిఀ' (భాగ. 9—440)
'సమగ్రయశుల్ వచ్చిరి కొంచుఁ బట్టపుఁగరిఀ.' (రామాభ్యు. 8—242.)
'వీవథములు నటిసె లవనివిభునకుఁ గొనుచుఀ, మధురకరిగా.'

(ఆముక్త — 2—96; 97.)

'తలయూరి' తలారికి రూపాం.— (శ. ర. లో లేదు) 'కాణాచి' కి 'కాణయాచి' వంటిది.

గీ. హరి హరీ! రామ రామ! నారాయణా! య
టంచు వేదనఁ బొరలుచు 'నకట! [1] తనకు
నెవ్వఁ డీ కపటోపాయ [2] మొంచి చేసె
నతని కీపాటులే వచ్చు' ననుచుఁ బలికె. ౧౭౦

క. అసురుసు రై [3] ససు వై యవ
నిసురుం డటు లసువుఁ దొఱఁగె నేరమి లేకే;
యుసురు మనక పోయెడు వాఁ
డుసురు మనక పోవునే నృపోత్తమతనయా? ౧౭౧

టీక.— అసురుసురై = మిక్కిలి డస్సి, ససువై = శక్తిహీనుడై, అవనిసురుండు = ఆబ్రాహ్మణుడు, నేరమిలేకే = ఎట్టి తప్పును చేయకయే, అటు=ఆరీతిగా, అసువుఀ తొఱఁగెఀ = ప్రాణమును విడిచెను. ఉసురు = ప్రాణము, మనక = నిలువక పోయెడువాడు, ఉసురుమనక పోవునే = వేదనపడకుండునా?

---

1 శా. పా.— 'తన్ను.' 2 'మొంచఁ జేసె.'

3 శా. పా.— 'వ్యసువై...తనువుఁ దొరంగ' (వ్యసువు ఐ = చచ్చి' పూ. టీ.) చచ్చుట యన్నను - తనువుఁదొఱఁగుట యన్నను ఒక్కటే. కాబట్టి, 'చచ్చి - తనువుదొరఁగ' ననుట తప్పు. 'ససువై...తనువుదొరగ' నని పూ. ము. పా. ససువై...లసువుఁ దొరఁగ' నని తంజ. పా. ఉచితతరము.

'నిస్సార'మను నర్థమున 'ససువు' అను పదము వ్యవహారమున నున్నది. "ససువు A sprout or shoot మొలక.— 'అసురుల మాయోపాయులఁ, గసిమసఁగఁగనఁటు,

గీ. ఆసుమంతుండె రాజరాజై జనించె,
‡నలజయంతుఁడె నీవైతి వలఘుచరిత,
యెవ్వఁ డేకాలమున మించి ¶యెట్లు చేసె
నాతఁ డాకాలమున నట్ల యనుభవించు. ౧౭౨

వ. కావునఁ బూర్వజన్మ దుష్కర్మంబువలన నీ కీదురవస్థ వాటిల్లెఁ గాని నీవలన నీజన్మంబున దోషం బీషన్మాత్రంబు లేదు మీఁద శుభంబు రాఁగల దని పలికి యశరీరవాణి యరుగ వెఱఁగుపడి రాకొమరుండు పైపైఁ బెరుఁగుసొరుగునన్ ధరంబడి పొరలి మొఱలిడుచుండె నంతఁ దత్కథావృత్తాంతం బంతయు ప్రాంత నికుంజాంతరంబున నుండి యాకర్ణించి. ౧౭౩

టీక.— సొరుగునన్ = మూర్ఛచేత.

ముఖంబుగావఁగనఁట, తా - పసుఁడొకఁడఁట †ససువులఁగ్రొ - న్నిసువుల నడిగె నఁట మునులు నిర్మోహులుగా (రామాభ్యు - 4—8) 'ససువులు రాసుతులు సకల శాస్త్రకలాపా, భ్యసన వ్యసనాభిముఖో, ల్లసన శ్రీశాలులైరి' (రామాభ్యు 3—150)" (గ్రామ్యము) 'ససువు = సాధువు' (శ. ర.)

'తనువుఁదొరఁగె' అని లఘురేఫముతో వ్రాయుటతప్పు. 'తొరఁగు, అ. క్రి. 'తొఱఁగు' స. క్రి. (అర్థమునకు చూ. శ. ర.)

‡ శా. పా.—'అలజయంతుఁడ వీవైతివి.'

'ఆజయంతుడవు నీవైతివి' అనుటలో అర్థములేదు. 'ఆజయంతుడే నీవైతివి' అనుట యొప్పు. 'జయంతుడనీవైతివి.' అని పూ. ము. పా. 'జయంతుఁడె నీవైతివి' అని, తంజ. పా. 'జయంతుడవు నీవు' అనవచ్చును.—

ఆజయంతుఁడవీవు, నాసుమంతుండు
రాజమహేంద్ర భూరమణుఁ, డీక్షితి.' (నవ. పుట. 80.)

¶ శా. పా.—'యేమిచేసె.' (ఇది పూ. ము. పా.) 'యెట్లుచేసె' తంజ. పా. సాధువు.

---

† 'సిసువులఁ గ్రొన్నిసువుల' అని 'వావిళ్ళ' పా.—సూ. ని. ఈపాఠమునే గ్రహించినది. పొరపాటు. (చూ. 'కసిమసఁగు') శ. ర. లో 'కసిమసఁగు' క్రింద 'ససువుల' అను సాధుపాఠమే యున్నది.

క. [1]వంతఁ దల యూఁచి 'యౌరా!
యెంతటిమాయలది! యింత యెడ సేసిన దా
[2]యింతియ కద! రా జెఱుకయు
నింతియ కద!' యని తలారు లెంతయుఁ [3]జింతన్. ౧౭౪

టీక.—మాయలది = మాయలు నేర్చినది. ఇంతయెడ = ఇంతటి వ్యవహారము—('ఎడ = వ్యవహారము' శ. ర.) చేసినది, ఆ - ఇంతియకదా = ఆయాడుదేగదా; రాజు + ఎఱుకయున్ = రాజుయొక్క వ్యవహారజ్ఞానమున్ను, ఇంతియకదా=ఇంతేకదా!

క. కువలయనేత్రాత్మజుఁ డగు
కువలయనేత్రాత్మజుని యకుంఠితరుచిది
వ్యవిభూషణములు గొని, కన్
గవలను నీరొలుకఁ బురమునకుఁ జని రంతన్. ౧౭౫

టీక.— † కువలయనేత్ర = స్త్రీలకు, ఆత్మజుఁడు = మన్మథునివంటివాఁడైన, (= మదనసుందరుడైన) కువలయనేత్ర + ఆత్మజుని = భూమండల నాయకుని కుమారునియొక్క, అకుం...షణములు = కనుమాయని మెరుగులుగల సొమ్ములు, కొని = తీసికొని;—

గీ. తనదు పేరిటిసారంగధరుని నిర్మ
లాత్మ దండింపఁ జెల్లునే యనుచుఁ గనలి
భువనజాతభయంకరస్ఫూర్తి వెడలె
నన ‡మెఱసె నెఱ్ఱవాఱె రథాంగవైరి. ౧౭౬

1పాఠాం.— 'అంత,' 2 'యింతేకద...నింతేకద.' 3 'వంతన్.'

† పూ. టీ.— 'కువలయనేత్ర ఆత్మజుఁడు = బుధుఁడు (బుధునివంటి విజ్ఞాని యనుట) లేక - కువలయనేత్ర ఆత్మజుఁడు = జగచ్ఛక్షుని కొడుకు = యమధర్మరాజు (యమధర్మరాజువంటి ధర్మాత్ముఁడనుట.'

సారంగధరుడు, (చంద్రునికొడుకు =) బుధుడట! (సూర్యునికొడుకు =) యమధర్మరాజట! బలే టీక! 'కువలయ' మనగా భూమండలము- గాని, 'జగత్తు' కాదు. కాబట్టి 'కువలయనేత్ర = జగచ్చక్షువుయొక్క' అనుటయును తప్పే.

‡ శా. పా.—'మెఱసి యెఱ్ఱవాఱె' (ఇది పూ. ము. పా.)
చంద్రబింబము - ఎఱ్ఱగానుదగుంచి క్రమ క్రమముగా తెల్లవాఱునుగాని, (తెల్లగా) ఉదయించి (పిమ్మట) యెఱ్ఱవాఱదు.—

టీక.—రథాంగవైరి = చక్రవాకములకు విరోధియైన చంద్రుడు, తనదుపేరిటి= తనకు పేరైన సారంగధర శబ్దమే పేరుగాఁగలవాడును, నిర్మలాత్ముఁడును - (అయిన) సారంగధరుని, దండింపఁ జెల్లునే యనుచుఁ, కనలి = కోపించి, భువనజాత = లోక సమూహమునకు (‡ భువన = నీటియందు, జాత = పుట్టినవైన - కమలములకు, అని అర్థాం.) భయంకరస్ఫూర్తిఁ = భయమును కలిగించు స్ఫురణముతో, వెడలెనఁ, ఎఱ్ఱవాటి = ఎఱ్ఱనై, మెఱసెఁ = ఉదయించెను.

† ఆ. వె. మేలు 'పిచ్చుకుంటుమీఁద భాగీరథి
వచ్చె' ననఁగ నపుడు వానిపైని
గగనభాగ నిగనిగచ్చంద్రచంద్రికా
లహరి యుబ్బి జొబ్బిలంగ నిండె. ౧౭౭

టీక.— మేలు = బళి! * పిచ్చుకుంటుమీఁదఁ = కుంటివానిమీఁద, భాగీరథివచ్చెననఁగఁ = గంగానది ప్రవహించెనన్నట్లుగా, అపుడు, వానిపైని = కాళ్లు చేతులు తెగి కుంటియై పడియున్న ఆసారంగధరునిమీద, గగనభాగ = ఆకాశమునందు, నిగనిగత్ = నిగనిగ మెఱయుచున్న, చంద్ర = చంద్రునియొక్క, చంద్రికాలహరి = వెన్నెలప్రవాహము, ఉబ్బి = ఉప్పొంగి, జొబ్బిలంగఁ నిండెఁ = పూర్తిగా వ్యాపించెను.

'స్ఫుటసౌగంధికరాగరక్తరుచిమైఁ బూనెం జపాసన్నిధి
స్ఫటికంబట్లుదయాద్రిగైరిక శిరస్థ్సానస్థితిం జంద్రుఁ, డ
చ్చోటు వాయఁ శుచియయ్యె' (మను. 3-32)

కావున శా. పా. తప్పు. 'మెఱసె నెఱ్ఱవాటి' అనియే తంజ. పా.

‡ఈ 'భువనజాత' శబ్దమును వాడుటలోఁగల శ్లేషచమత్కారము పూ. టీ. వారికి గోచరించనేలేదు. కవి యీశ్లేషచమత్కారమును 'విజ' లో గూడా వాడియున్నాడు. (చూ. 3-53.)

† శా. పా.— 'తే'. పూ. ము. న 'గీ' అనియున్నది. శాస్త్రిగారు 'తే' అని సవరించినారు. వారిమీది విశ్వాసముచేత వావిళ్ళవారును 'గీ' అన్నారు. కారణమేమోగాని శాస్త్రిగారు ఆటవెలది - తేటగీతులను గుర్తించుటలో పలుమారు ప్రమాద పడియున్నారు. (చూ ౧-౯౨)

* పూ. టీ.— 'పిచ్చుకుంటు = అనూరుని'.

'పిచ్చుకుంటు' అను పదమునకు 'కుంటివా' డనునది ప్రసిద్ధమైన యర్థము. "పంగునకు లేవఁజాలనివాఁడు, పుట్టుమొండి, పిచ్చుకుంటును పేళ్లుపొసఁగు." (సాంబ.

'పిచ్చుకుంటుమీద భాగీరథి' అనునది లోకోక్తి. ఆలోకోక్తికి 'పంగూపరి గంగాప్రవాహము' అను న్యాయము మూలము. 'గంగవరకును పోలేని కుంటివాని మీదికి గంగయే వచ్చి పవిత్రునిచేసినట్లు' అని యర్థము. ప్రకృతమున సారంగధరుడు కుంటివాడే యగుట చేతను, తెల్లదనము; ఆకాశమునుండి దిగుట; పైని ప్రసరించుట, అను గుణములచేత వెన్నెలకు భాగీరథి సామ్యము చక్కగా కుదిరియుండుట చేతను, లోకోక్తి అన్నివిధముల నతుకై యొప్పినది. — పై లోకోక్తిని కవులు 'అర్హతకు మించిన ఫలము లభించుట' అను నర్థమున విరివిగా వాడియున్నారు. కొన్ని యుదాహరణములు.

క. 'రారానిచోటుకాదు, కృ
పారాజిత, పిచ్చుకుంటు పైఁబర్విన భా
గీరథి విధమున నస్మద
గారమునకు రమ్ము కపిశిఖామణి, యనుడున్.' (వేం. పంచ. 4-57)

క. 'పంగూపరి పరినిపత
ద్గంగాసమ మాదృశాక్షిగతగోచర భా
వాంగిక రకుఁ జోళ
ప్రాంగణ పరిదృశ్యమాన బహుసేవధికిన్.' (కవి. రసా. పీఠిక. 94)

సీ. 'సంసారమల విమోచనము నాకాంక్షించు
పంగులపై గంగ, రంగశాయి.' (కవి. రసా. పీఠిక. 91)

ఉ. 'ఇచ్చటఁ జేదిరాజ నఖహేతిహతిన్ గతిదూలియున్న యీ
పిచ్చికగుంటుమీఁదఁ గృపపెంపున నామరలోకవాహినిం, దెచ్చితిగా.'
(వసు. 5-20)

ద్వి. 'కోరుచుండఁగఁ బిచ్చుగుంటుపై...చారు భాగీరథి చనుదెంచులీల
వచ్చితివీవు' (సౌ. ప్ర. పుట. 34)

—• మత్స్యనాథుడు సారంగధరునికడకు వచ్చుట. •—

ఉ. ఆసమయంబునం దొకమహాత్ముఁడు సిద్ధుఁడు మత్స్యనాథుఁడన్
భాసురశీలుఁ డన్నగముపై నొకచోఁ గుహలోన నుండి యా

2-11) అనూరు డను నర్థమును కలదు. కాని అది ప్రకరణోచితము కాదు. అనూరుని మీద భాగీరథి ప్రవహించెనన్న కథ యెందును కానరాదు. పై లోకోక్తి నెరుగక పూ. టీ. కర్తలు, అనుచితమైన యర్థమును వ్రాసినారు.

రాసుతుదీర్ఘరోదనవిరావము వీనులఁ బడ్డఁ 'గానలో
నీసరిప్రొద్దు పోవునెడ నెవ్వఁడొకో విలపించు చుండెడుః. ౧౭౪

టీక.—దీర్ఘరోదనవిరావము = పెద్ద యేడుపుధ్వని, ఈసరిప్రొద్దుపోవునెడః= ఈ సమయరాత్రివేళ.

క. ఆరసి వత్తము గాకని
యారసికుఁడు *వశికులామరాగ్రణి దీనా
ధారామితకరుణామృత
ధారాధారేయవికసితమనోంబుజుఁడై. ౧౭౫

టీక.—రసికుఁడు = రసికుఁడైన, ఆ - వశికుల - అమరాగ్రణి = తాపససమూహశ్రేష్ఠుడు. (వశి = ఇంద్రియనిగ్రహముకలవాడు.) దీనా...బుజుఁడై—దీన = ఆ పన్నులకు, ఆధార = అవలంబమైనట్టియు, అమిత = విస్తారమైనట్టియు, కరుణామృత = దయయనెడి అమృతముయొక్క, ధారాధారేయ = ధారావిశేషముచేత, వికసిత = వికసించిన, మనోంబుజుఁడు = మనస్సనెడి కమలము కలవాడు-ఐ. (దయచేత మనసుప్రసన్నమై - అని భా.)

సీ. పెనఁచి కెంజడలు నెత్తిని దిండుగాఁ జుట్టి,
సింగినాదముకొమ్ము చెంతఁ బెట్టి,
పంచవన్నెలయోగపట్టె పొందుగ వైచి,
‡ పొలుపు నిద్దపుమేన బూఁది పూసి,
† పొడలయొడ్డాణంబు నడుమున బిగియించి,
వెలిపట్టుగంతమై నలవరించి,
పెళపెళ మనెడుబెబ్బులితోలు మొలఁ గట్టి,
చికిలిలాతపుఁగోలఁ జేతఁ బట్టి,

---

* శా. పా.—'తాపసోత్తమాగ్రణి' (ఇది పూ. ము. పా.)

‡ శా. పా.— ప్రొద్దునిద్దపు' (= 'సూర్యునితేజస్సుగల' అని పూ. టీ.) నిద్దము - అనగా, 'నునుపైనది' గాని 'తేజస్సుగలది' కాదు.— 'పొలుపు నిద్దపుమేన' అని పూ. ము. పా.

† శా. పా.—'యొడ్డాణాన నడుము చాల బిగించి.' ఈపాఠమున ప్రక్రమభంగదోషమున్నది. సాధుపాఠము తంజ. ప్రతిలో నున్నది.

గీ. యక్షమాల, సువస్తులకక్షపాల,
చెవుల ‡ నెలరాలకామాక్షు, లవటుసీమ
సన్నవిడిగౌడరుద్రాక్షసరము లమర,
గిలుకుఁబావలు దొడిగి కుత్కీలము డిగి. ౧౮౦

టీక.— కెంజడలు = ఎఱ్ఱనిజడలు, దిండుగా = గుండ్రనిదిండువలె - సింగినాదము కొమ్ము = దుప్పికొమ్ముతోచేసిన (బూటువంటి) వాద్యము. చెంపక్ పెట్టి= ఆజడలదిండులో ఒక్కప్రక్కను దోపి. పంచ...పట్టె = అయిదురంగుల పట్టునాడా- (యోగులు జందెమువలె ధరింతురు). పొలుపునిద్దపు మేనక్ = అందమైన నున్నని దేహమున; పాదలయొద్దాణంబు = పెద్దపులితోలు పటకా. వెలిపట్టుగంత = తెల్ల పట్టుబొంత. చికిలిలాతపుకోల = చక్కగా తుడిచి శుభ్రపరచిన యోగదండము - అక్షమాల = రుద్రాక్ష తావళము - సువస్తుల - కక్షపాల = మణులు, మందులు, వేరులు - వెల్లంకులు మున్నగు వస్తువులతో నిండిన సంచి - (కక్షపాల = కకపాల= సన్న్యాసులు చంకకు తగిలించుకొను సంచి). చెవులక్ = చెవులయందు, $ నెల రాల కామాక్షులు = చంద్రకాంతపుపోగులు. అవటుసీమక్ = ముచ్చిలిగుంటయందు (- మెడలోనన్నమాట) సన్న - విడి - గౌడరుద్రాక్షసరములు = సన్ననివి - ఎడ మెడముగా కూర్పబడినవి, అయిన గౌడదేశపు రుద్రాక్షల తావళములు. (గౌడ దేశము—Gaur Bengal proper. The gangetic Contries.' (బ్రౌను.) (కుత్కీలముడిగి = కొండదిగి.

---

‡ శా. పా.— 'నెలరాలకామాక్షలవటు.'

'కామాక్షులు' గాని 'కామాక్షిలు' కావు. 'కామాక్షు లవటుసీమ'ననియే పూ. ము. పా. కామాక్షి - ఏకవచనము.

$ పూ. టీ.— 'నెలరాల = చంద్రకాంతమణుల' అని మాత్రమే.

టీక వ్రాయవలసినది 'కామాక్ష'లకుగాని 'నెలరాల'కు కాదు. పూ. టీ. వారును నెలరాల నెరుగుదురుగాని 'కామాక్షల' నెరుగరు. అందువల్లనే 'కామాక్షల' జోలియెత్తక మానినారు. 'కామాక్షులు' శ. ర. లో లేవు; బ్రౌణ్యమునను లేవు. కావ్యములయం దున్నవిగాని వారు చిత్తగించలేదు. మరి తెలియుట యెలాగు? చూడండి కవులా శబ్దము నెట్లు వాడియున్నారో!

(1) సీ. 'అపరంజి పసిఁడి కామాక్షులు, డామూఁపు
పై గొండ్లిగావించు యోగపట్టె.' (వేం. పంచ. 4-101)

'సింగినాదము'. ఇదియొక విచిత్రమయిన శబ్దము. 'శృంగముయొక్క నాదము' అని శబ్దార్థము; కాని వ్యవహారమున నాదమునిచ్చు శృంగమే 'సింగినాద' మయినది. 'సింగినాదము - జీలకఱ్ఱ' అని లోకోక్తి. 'పూర్వకాలమున జీలకఱ్ఱ నమ్మవచ్చెడి విదేశీయులు, ఊరిముందరకివచ్చి తమరాక యెల్లరికిని తెలియుటకై - 'సింగినాదము' చేసెడివారట. అనగా కొమ్ము నూదెడివారట. సింగినాదము - జీలకఱ్ఱ అమ్మవచ్చిన దన్నందుకు గుర్తు. సింగినాదము వెంటనుండునది జీలకఱ్ఱయే కావున - లోకులా రెంటిని జోడించి - 'సింగినాదము - జీలకఱ్ఱ' అన మొదలుపెట్టినారు.— ఇప్పుడా పలుకుబడి 'ఉపేక్ష్యము' అన్న అర్థమున వాడబడుచున్నది:— "శింగినాదము - Nonsense, stupidity, folly. వెర్రిచేష్ట." (బ్రౌను.)

ఉ. అల్లన నేఁగి, వాఁడు తను వంతయు నెత్తుటఁ దోఁగి భూమిపైఁ
డ్రెళ్లి నెగుల్ †ఘటిల్లఁ గను దేలఁగ వైచి తలంకఁ జూచి, 'హా!

(2) సీ. 'వీనులఁ బటికంపు వింతకామాక్షులు
కనుబొమల్పొందునఁ గావిబొట్టు' (హం. 1-45)

(3) సీ. 'కడునొప్పుసంకులు కామాక్షి కవగాఁగ...
జోగురాలును బోలెను సొబగుమీఱుకోలను గాంచిరి.'
(యయాతి. 3-57)

(4) ద్వి. 'అడరెడు మణులకామాక్షులు మెఱయు.' (నవ. పు. 27)
'తళుకొత్తు చంద్రకాంతంపుఁ గామాక్షు
లలవడనించి కట్టాణి ముత్యములఁ
బోలఁ జాలెడు శంఖుపూసలమాల.' (నవ. పు. 82.)

శంభుదాసుఁడీ కామాక్షుల పోఁగులనే - 'బొంగురుద్రాక్షలపోఁగు' లన్నాడు
'బొంగు రుద్రాక్షల పోఁగులుపెట్టి
మంచి రుద్రాక్షల మాలికవైచి' (శం. సారంగ. పు. 91)

మొత్తముమీద 'కామాక్షులు' అనబడునవి యోగులు ధరించునవిగా నున్నవి.

† శా. పా.— 'ఘటిల్లఁగను తేలఁగవైచి.'

'ఘటిల్లఁగను, తేలఁగవైచి' అని వారు ఎడపరచి ముద్రించినారు. వావిళ్లవారును ఆ పద్ధతినే యనుకరించినారు. ఊరక 'తేలఁగవైచి' అంటే అర్థమేమి? 'కను తేలఁగవైచి' అనుట యుచితము. 'వాఁడు కన్నులు తేలవేసినాడు.' (చూ. శ. ర. 'తేలవేయు') "తేలవేసుట - కండ్లు తేలవేసేటప్పటికి బ్రతుకడని

చెల్లరె! యెంతపాతకము సేయఁగఁ జేసిరొ యిట్లు, చందమా
మల్లునిఁ బోలు నీతలిరుటందపుఁ జక్కనికోమలాంగునిన్. ౧౫౧

టీక.— నెగుల్ ఘటిల్లన్ = బాధ కలుగగా, కను తేలఁగవైచి = కండ్లు తేలవేసి, తలంకన్ = తల్లడిల్లుచుండగా ;— ఎంత పాతకము చేయఁగన్ = ఎంతో గొప్ప పాపకృత్యము చేయుటచేత, ఇట్లుచేసిరో ?

మత్తకోకిల.

ఏటికిన్ మదిలోన సంశయ మింక నాతఁడె తెల్పు; నా
మాట ‡వింద మటంచు నోయి కుమార యెవ్వరివాఁడ? వీ
*పాటు రాఁ గత మేమి నీకు నిబద్ధిగా? నెవరండ్రు నిన్ ?
దేటతెల్లమి గాఁగ నంతయుఁ దెల్పుమా' యని యాదటన్. ౧౫౨

టీక.— నిబద్ధిగాన్ = నిజముగా, ఈపాటురాన్ కత మేమి ? = ఇట్టి కష్టము కలుగుటకు కారణమేమి ? (ఉన్నదియున్నట్లు నిజముచెప్పుము. అని భా.) నిన్ ఎవరండ్రు = నీపేరేమి ?

తోచినది." (బ్రౌను).

'నెగుల్ ఘటిల్లి కను దేలఁగవైచి' అని పాఠాంతరమున్న తంజ. ప్రతులలో నున్నది.

‡ శా. పా.— 'విందుమటంచు' (ఇవి పూ. ము. పా.)

'ఉభయ ప్రార్థనంబున దుగాగమంబున కత్వంబగును' (బా. క్రి. 30.) కావున 'విందమటంచు' అనుట ఒప్పు; 'విందుమటంచు' అనుట తప్పు. (ఈ తప్పు 3౯ వ పద్యమునను జరిగియున్నది).— 'ఈవిధంబునఁ గోయ నెంతటి తప్పు, గావించెనో చెప్పఁగా విందమనుచు' అనియే మూలము. (మా. పు. 83.)

* శా. పా.— 'ఈపాటురాఁగత మేమినీకు ? స్వభావ మెవ్వరటండ్రునిన్?' (ఇది పూ. ము. పా.)

అర్థమేమో వారు తెలవియ్యలేదు. 'నిబద్ధిగా; నెవరండ్రునిన్' అని, తంజ. పా. 'నిబద్ధి' లోకవ్యవహారమున నున్నది. బ్రౌను, 'నిబద్ధి Truth, certainty, reality. బ్రతికేది నిబద్ధి లేదు. అది నిబద్ధే కాని, అని అర్థమును - వ్యవహారమును గూడా చూపి చెప్పినాడు. 'నిబద్ధి = నిజము' (శ. ర.)

క. తాపసనాథుఁడు పలికినఁ
దాపసనాథుఁ డగురాజతనయుఁడు ముంజే
మోపి మొగ మెత్తి నెమ్మన
మోపిక లే కోహటిల్లి యుసు రసు రనుచున్. ౧౮౩

టీక.— తాపసనాథుఁడు = ఆ తపస్వి శ్రేష్ఠుడు, పలికినన్ = అట్లనుగా, తాప - సనాథుఁడు అగు = తాపముతో కూడుకొనియున్న (= మరణవేదన నొందుచున్న -) వాఁడైన - రాజతనయుఁడు, ముంజే = ముంజెయ్యి (చే = చేయి.) మోపి = నేలకానించి, నెమ్మనము - ఓపికలేక, ఓహటిల్లి = స్రుక్కి, ఉసురసు రనుచున్ = పరితాపము నొందుచు.

ఉ. ఆర్చెదో తీర్చెదో తెలుప నయ్యెడి దే? మని యంతఁ దేరి హా!
†యోర్చు మెఱుంగ కంటి, సదయోత్తమ నీ వెవరయ్య? నన్ను నీ
డేర్చఁ దలంచి మానవునిశేవను వచ్చినశంకరుండవో?
కూర్చినప్రాణబంధుఁడవొ? కూరిమి రాఁ గతమెయ్యదియ్యెడన్?

టీక.— ఆర్చెదో = నాకుగల సంతాపమును చల్లార్చెదవో ? తీర్చెదో = నాకుగలిగిన కష్టమును తొలగించెదవో ? అని, అంతన్ = అంతలోనే, తేరి = తెలివి తెచ్చుకొని, హా = అయ్యో, ఎఱుంగకంటిన్ - ఓర్చుము = సహింపుము. ఈడేర్చన్ = కాపాడుటకు;

సీ. వినవయ్య రాజరా జనురాజుతనయుండ,
‡సారంగధరుఁ డను పేరివాఁడ,
నొక పావురమువెంట వెకలి నై సవతిత
ల్లింటికిఁ జన, నామె యొంటి నుండి,
కామాంధురా లయి కలయఁ గోరిన, 'నీవు
జనని నే సుతుఁడ దోసం' బటంచుఁ
దలఁగి వచ్చినఁ దనతప్పు నాపయిఁ జూపి
భూపాలునకు నెగఁబోసి, యీర్ష్య

† శా. పా.— 'యోర్చుమెఱుంగకంటి' (ఇది పూ. ము. పా.) తప్పు. 'ఓర్చు మెఱుంగకంటి' తంజ. పా. ఒప్పు.

‡ శా. పా.— 'సారంగధరుఁడన జరుగువాఁడ.'

ఆ.వె. నాజ్ఞ వెట్టఁ జేసె; నలకన్నతండ్రియు
వెరవు మాలి యిటుల వేగిరించెఁ;
దాపసేంద్ర, యింక దైవంబు నే మని
దూఱువాఁడ? †వట్టి దూఱు వాఁడ. ౧౮౫

టీక.—ఎగఁబోసి = ఉన్నవిలేనివి చెప్పి - దుర్బోధలుచేసి, వేగిరించెన్ = తొందరపడెను. దైవంబును, ఏమనిదూఱువాఁడన్ = ఏమని నిందింతును ? వట్టి దూఱువాఁడన్ = నిష్కారణముగా దూఱుపడినవాఁడను. (దూఱు = అపకీర్తి)

ఆ.వె. మృగకులంబె కాని మిట్టాడ మానిసి
యెందు లేనియట్టి యీ యడవిని
నీసుధారసోక్తి నెఱయ నీయెడ విని
చెవులు చల్ల నయ్యె సిద్ధవర్య. ౧౮౬

టీక.— మిట్టాడన్ = సంచరించుటకు, — సుధారసోక్తి = అమృతమువంటి మాట, ఈయెడన్ = ఈసమయమున - విని.

వ. నీవు మహాపురుషుఁడవని తోఁచె; నీసమ్ముఖంబు గలుగుటం జేసి యింతతడవు మాటాడఁ గలిగెఁ; గరంబు నరంబులు డవియుచు నున్నవి; మున్న కరపదచ్ఛేదనం బొనరించిన వారినే కంఠలుంఠనం బొనరింపుఁ డని వేఁడుకొనైతి; ధారాళకీలాలంబులు గ్రోలఁ ‡బయిం బడు పిపీలికామక్షికాదికంబులఁ జోపఁ జేతులు లేవు; గర్భశ్రీమంతుం డయిన రాజకుమారునకుఁ జుమీ యీపోఁడుములు; చూచితే! యనిమోళ్ళుసూపితత్కరంబులుశిరంబునఁజేర్చియింకనొకటి విన్నవించెదఁ జిత్తంబులోనఁ గోపంబులేదుగదాయనిదీనాలాపంబుల.

---

† శా. పా.— 'వటమూరువాఁడ' ('ఊరును వాడయును వట్టివి = ధర్మహీనములు' అని పూ. టీ.)

ఊరు - వాడ, రెండైనప్పుడు 'వట్టివి' అనిగదా అనవలసినది ? మరి 'వట్టిది' అనుటయెట్లు ? 'వట్టిది' అన్నంతమాత్రముననే 'ధర్మహీనములు' అన్నయర్థమువచ్చునా? వారి పాఠము - అర్థముకూడా సరియైనవికావు. 'వట్టిదూఱువాఁడ' అని పూ. ము. పా.

‡ పాఠాం.— 'ఁబైలఁబైల'

టీక.— వరంబులు, తివియుచునున్నవి = లాగుచున్నవి. కంఠలుంఠనంబొనరింపుఁడని = గొంతుకూడా కోసివేయవలసినదని, కీలాలంబులు = నెత్తురు, చోపక = పోదోలుటకు, గర్భశ్రీమంతుఁడు = తల్లిగర్భమున పడిననాటనుండియు భోగము లనుభవించినవాఁడు, ఈ - పోఁడుములు = ఈదశలు, మోళ్లు = మొండెములు.

గీ. అసదుగాఁ జూడ కీమాఁట, యఘము చెంద;
దసదుగా నిన్ను వేఁడెద యతివరేణ్య,
యలమట సహింపఁ జాలను, బొలియ నొక్క-
మందు గల్గిన దయసేయుమా రయమున. ౧౮౮

టీక.—యతివరేణ్య, ఈమాట = నే నడుగబోవుమాట, ‡అసదుగా చూడకు = తప్పుగా భావింపకుము, అఘము చెందదు = దీనిచేత నీకు పాపము కలుగదు, అసదుగా = దీనముగా, వేఁడెదను; అలమట = బాధ, సహింపఁజాలను, బొలియక = చచ్చుటకు.

త ర ల

అనిన నయ్యకలంక మైయలరారునీరుకొలంకునె
మ్మనము గల్గు మహానుభావుఁడు మాళవక్షితిపాలనం
దనుని! వేదనఁ జూచి హా! గురునాథ! యీశ! సదాశివా!
యనుచుఁ దామరపాకునీరుక్రియం దలంకి దయామతిన్. ౧౮౯

టీక.— అకలంక...మనము = నిర్మలమయిన నీరుగల కొలనువలె ప్రసన్నమైన మనస్సు. తలంకి = అల్లలనాడి.

క. 'వినవోయి రాజనందన
తను వేటికిఁ †దొఱఁగవలయుఁ? దల్లడపడఁ గాఁ

---

‡ పూ. టీ.— 'అసదు = (1) నికృష్టము - (2) అల్పము.'
ఈ యర్థము సరికాదు.

† శా. పా.— 'తొరఁగవలయు' (ఇది పూ. ము. పా)
'తొఱఁగ' అని శకటరేఫముతో వ్రాయవలెను. ఈ తప్పు నింతకుముందును సియున్నారు. (చూ. 3-౧౬౧ క్రింద)

జను నె? పురాకృతకర్మం
బనుభవమునఁ గాక†తీఱునా యెవ్వరికిన్? ౧౯౦

టీక.— తను వేటికి - తొలఁగవలయున్ = శరీరము నెందుకు విడువవలెను - (అనగా చావవలసినంత యేమివచ్చినది. నేను నిన్ను రక్షింతును. భయపడ నక్కరలేదని భా.) తీఱునా = అంతరించునా.

గీ. మంను దయసేయు మంటి వే మందు నిన్ను!
మందులకుఁ గాక యిటు సేయ మాకుఁ దగు నె?
యసదుగా నన్ను వేఁడెద నంటివి గద;
యదియుఁ దప్పదు ప్రాణ మి త్తడలవలదు. ౧౯౧

టీక.— మందులకున్ = అవివేకులకు ('మంద - stupid - foolish' ఆప్టి) అసదుగాన్ = దీనముగా - వేఁడెదనంటివి (కాబట్టి) అదియున్ తప్పదు = నీప్రార్థనము వ్యర్థము కాదు. ప్రాణమిత్తున్-అడలవలదు = భయపడనక్కరలేదు. (ఇత్తున్ + అడలవలదు = ఇత్తడలవలదు. 'ప్రథమేచోత్తమే చైవక్రియేత్వాభవేచ్చ్యుతిః' అథ. సంధి. 5½).

క. మనపాలఁ గలఁడు శంకరుఁ
డనపాయోపాయుఁ డాశ్రితానేకాప
ద్వనపావకుఁ; డా లోకా
వనపాటవుఁ గొలువ, లేనివస్తువు గలదే?' ౧౯౨

టీక.— శంకరుఁడు, అనపాయోపాయుఁడు = అమోఘమైన (= వ్యర్థము కాని) ఉపాయము కలవాడు; ఆశ్రి...వకుఁడు = భక్తులయొక్క అనేకాపదలనెడి యడవికి అగ్నివంటివాడు. (- ఆపదలను నిర్మూలము చేయువాడు) ఆలోక - అవన - పాటవున్ = లోకములను రక్షించుటయందు నేర్పరియైన - ఆశంకరుని, కొలువన్, లేనివస్తువు కలదే ? = సర్వమును లభించును.

---

† శా. పా.— 'తీరునా' (ఇది పూ. ము. పా)

తీరుట = బలిసి చక్కబడుట. అంతరించు - అనునర్థమున 'తీఱు' శకటరేఫయుతము. శాస్త్రిగారు 'తీరు' అనవలసినచోట 'తీఱు' అంటారు; 'తీఱు' అనవలసిన చోట 'తీరు' అంటారు. (చూడు ౧-౧౩౦ క్రింద.)

మ. అని యూరార్చి కుమారుఁ గొంచుఁ జని, వే యమ్మీననాథుండు ❘చ
ల్లనిచెంగల్వదొనం దనూరుధిర మెల్లం దోమి నీరార్చి, వా
ల్గనుదోయిం దడిఁ దోఁచి, తేటజలముల్ గా దోయిటం దెచ్చి ద
ప్పి నివారించి, యలంత దేర్చి †యసువుల్ బెంపొందఁగాఁ జేయుచున్.

టీక.—— మీననాథుండు = మత్స్యనాథుడు, ఊరార్చి = ఊరడించి, చల్లని చెంగల్వదొనన్ = చెంగలువలుగల చల్లని మడుగున, తనూరుధిర మెల్లన్=శరీరముమీది రక్తమంతయు, తోమి=మెల్లగారుద్ది, నీరార్చి = స్నానమాడించి, వాల్గనుదోయిన్, ‡తడిన్ తోఁచి = తడియద్ది.—— అసువుల్ = ప్రాణములు, పెంపొందఁగాఁ జేయుచున్ = దార్ఢ్యమును పొందునట్లుచేయుచూ.

చ. తనగుహలోపల న్నిలిపి తా మును గ్రోలఁగఁ జిక్కనట్టి చి
క్కని *తరిపాలుదానపుడు కంఠము మోవఁగఁ ద్రావఁజేయు, మేన్

❘ శా. పా.—— 'నల్లనిచెంగల్వదొన.' (ఇది పూ. ము. పా.)

చెంగల్వ' యనగా 'ఎఱ్ఱకలువ.' నల్లని యెఱ్ఱకలువ - అనుటగాని, ఎఱ్ఱకలువల దొన 'నల్లని' దనుటగాని సరికాదు. కేవలము విరుద్ధము. కావున ఆపాఠమే తప్పు. 'చల్లని' అని సరియైనపాఠము. తంజ. ప్రతులలోనున్నది. "కువలయకుముద, జనిత సౌరభముల చలువగ్గలించి, తనరునీరున నిగతాళించు మున్ను, దొనఁ జేర్చి మేను నెత్తురువోఁ గడిగి." అని మూలము. (పుట. 85.)

† శా. పా.—— 'యతనిం బెంపొంద' (ఇది పూ. ము. పా.)

సిద్ధుడుపచారములచేత పెంపొందజేసినది, సారంగధరుని 'అసువు'లను గాని సారంగధరుని గాదు. 'అసువుల్ పెంపొందఁగా' అనియే తంజ. పా. 'అంగములకు నుసురు - దనువునరప్పించి' అని మూలము. (పుట. 85.)

‡ పూ. టీ.—— 'తడిన్ తోఁచి = తడితో తుడిచి.'

తోఁచుట యనగా తడుపుట - అద్దుట, గాని 'తుడుచుట' కాదు. "తోఁచు= తోఁగఁజేయు" (శ. ర.) "తోఁచుట - To wet, to moisten, to soak. తడుపుట. అద్దుట." (బ్రౌను.)—— 'తనివివోనుదకంబు ద్రావించి పిదపఁ, గనుదోయిఁ దడిపి.' అని మూలము. (పు. 85.)

* పాఠాం.— 'తరిపావుపాలతని.'

పనుపడి 'నీట ముంచినను బాలను ముంచిన నీవె దిక్కు నా'
కని యుచితోక్తులం గడుఁ బ్రియం బొనరించె నతండు † తేరుచున్.

టీక.— చిక్కని, తరిపాలు = మీఁగడతోఁగూడినపాలు, కుత్తుక మోవఁగన్ = గొంతుక కాన, (కడుపునిండా - అని భా.) త్రావఁగఁజేయన్, మేన్ - పనుపడి = శరీరము కొంచెము స్వస్థపడి, నీట...ముంచినను = చెరచినను - బాగుపరచినను, నీవే దిక్కు. (చల్లని నీట స్నానము చేయించుటకును - కమ్మనిపాలు త్రాగించుటకును - అన్నిటికిని నీవేదిక్కు - అని చమ.) తేరుచున్ = కొంచెము కొంచెముగా తెలివి నొందుచు.

'తరిపాలు' (శ. ర. లో లేదు.); "తరి Butter - తరిగల Rich in butter - తరిగలావు - వెన్న చాలావచ్చే ఆవు - a butter - producing cow" (బ్రౌను.)

తరిపాలు; తరిమజ్జిగ; తరివెన్న, అను వ్యవహారమున్నది.—

చ. 'దిటమున రెడ్డిపాటుపడి తెచ్చియిడంగను గూటి ప్రొద్దు సం
కటి తరివెన్న మజ్జిగలు కంకటిపైఁ బవలింటి నిద్రలున్' (శుక. 2-334.)

గీ. అరయ భువనైకమహిమాఢ్యుఁ డైనయట్టి
మత్స్యనాథుండు రాజకుమారమణికిఁ
గరచరణపంకజోత్పత్తి గలుగఁజేయ
నొకయుపాయంబు చింతించు చుండెనంత. ౧౯౭

టీక.— భువ...ఢ్యుఁడు = జగత్ప్రసిద్ధ మహిమాతిశయము కలవాడు. కర... కలుఁగఁజేయన్ = చేతులు - కాళ్లును మొలిపించుటకు (* భువన = నీరు - ప్రధానమయిన, మహిమకలవాడు కావుననే కరచరణము లనెడి 'పంకజముల' నుత్పత్తి చేయ యత్నించెనని - చమత్కారము.)

క. తెలతెలవాఱఁగ వచ్చెను
వెలవెలఁ బాఱె నెల, దొవలు ‡విలవిలవడియెన్,

---

† 'నవ్వుచున్'.

* భువన - పంకజ శబ్దశ్లేష చమత్కారమును పూ. టీ. వారు చెప్పలేదు.

‡ శ. ర. కర్త 'విరవిర' కు 'విరియుటయందగు ధ్వన్యనుకరణము' అని యర్థము చెప్పి, ఆ యర్థము కీ 'సారంగ' పద్యమును - 'విరవిర విరిసెన్' అను పాఠముతో ఉదాహరించినాడు. పొరపాటు. తెల్లవారు జామున తొవలు ముడుగునుగాని

బలపల నయ్యెం జుక్కలు,
కలకల నగె దిశలు పక్షికలకల మెసఁగెన్. ౧౯౬

టీక.— నెల = చంద్రుడు, వెలవెలఁబాఱెన్ = కాంతిహీనుడయ్యెను, తొవలు = కలువలు, విలవిల పడియెన్ = విలవిలపోయెను (= విహ్వలములై పడిపోయెను) చుక్కలు, పలపలనయ్యెన్ = పలుచనయ్యెను. దిశలు, కలకలనగెన్ = ప్రకాశించెను.

ఉ. కొందఱు పాండురంబనఁగఁ, గొందఱు శోణమనంగ, నీటఁ బొ
ల్పొందఁగఁ జేసి 'పాల్కడలి నంటినజిడ్డది తెల్పుగా, దిదే
సందియ మేల చూడుఁ'డని చక్కఁగ నజ్జలశాయి కౌస్తుభం
[1]బందఱుఁజూడ నెత్తెనన, నంత నభోమణి దోఁచె [2]నెఱ్ఱఁగన్.

టీక.— (కౌస్తుభమును) కొందఱు, పాండురంబు = తెల్లనిదనియు, కొందఱు, శోణము = ఎఱ్ఱనిదనియు, అనంగన్ = అని వితర్కములు చేసికొనుచుండగా, జలశాయి = విష్ణువు, నీటన్ - పొలుపొందఁగన్ చేసి = (ఆ కౌస్తుభమును) నీటిలో శుభ్రముగా కడిగి, 'జనులారా - అది = కౌస్తుభము మీది తెల్పు, పాల్కడలి వంటిన జిడ్డు - గాని, కౌస్తుభము - తెల్పు కాదు.— చూడుఁడు - అని, అందఱున్ చూడన్, ఎత్తెనన్ = ఆకౌస్తుభమును పై కెత్తెనో యన్నట్లు, నభోమణి = సూర్యుడు, ఎఱ్ఱఁగన్, తోఁచెన్ = ఉదయించెను.

కౌస్తుభము, క్షీరసముద్రమును తరిచినపుడు పుట్టిన రత్నము. దానిని శ్రీమహావిష్ణువు వక్షమున ధరించినాడు.

'కౌస్తుభాఖ్య మభూద్రత్నం - పద్మరాగో మహోదధేః
తస్మిన్ హరిః స్పృహాంచక్రే - వక్షోలంకరణే మణౌ.' (భాగవతము)

కౌస్తుభము పద్మరాగము కావున ఎఱుపు.—

సీ. 'ఉదయార్కబింబంబు నొఱపు విడంబఁబు
దొరలంగనాడు కౌస్తుభముతోడ.' (ఆముక్త. 1-12)

విరియవు. కావున శ. ర. కర్త భావించిన యర్థము తప్పు. వ్రాతప్రతులలోను, పూ. ము. నను గూడా 'విలవిలపడి యెన్' అన్న పాఠమే యున్నది.

1 శా. పా.— 'అందఱుచూడ' (ఇది పూ. ము. పా.) తప్పు.

2 శా. పా.— 'నెఱ్ఱగన్' (ఇది పూ. ము. పా)తప్పు.

మ. అలరా జట్లు కుమారు దండనముసేయం బంచి, శోకవ్యథన్
నిల కావేఁగున నిద్రలే కడలుచున్, † నిద్రించి మేల్కన్న పా
ల్పులరన్ ‡ లేచి, యలక్ష్యరూపముగఁగాల్యప్రక్రియల్ దీర్చి, మో
సలఁగొల్పై, తల వంచి ఖిన్నుఁడయి చాంచల్యంబుతో నుండఁగన్.

టీక.— నిలక = నిలువలేక, ఆ వేఁగునన్ = ఆదుఃఖారముచేత, అలక్ష్యరూపముగన్ = చేసి చేయనట్లుగా, కాల్యప్రక్రియల్ = ఉదయకృత్యములు, తీర్చి = నెరవేర్చి.

సారంగధరుడు నిర్దోషియని తలారులు రాజుతో చెప్పుట

క. తలవరులు వచ్చి ధరణీ
తలవరులు ప్రధానులును హితజనులుఁ దగువా
రలు నింతటంతటం జం
కలఁ జేతు లిడికొని యుండఁగా నృపుమ్రోలన్. ౧౯౯

టీక — ధరణీతల - వరులు = భూపతులు.

క. నిగనిగనిభూషణము లిడి,
నొగులున నడ్డపడి యేడ్చి ‘నేఁడు కుమారున్
సుగుణాఢ్యుం డని తెలియక
తెగి యూరక యాజ్ఞపెట్టితిరి గద’ యంచున్. ౨౦౦

క. ఆకాశవాణి సెప్పిన
యాకథయును, సూఱడించి యనుటయుఁ, దెలుపన్
శోకము హర్షము వెఱఁగును
జీ కొనరింపంగ విభుఁడు ‡ చిత్తముకలఁగన్. ౨౦౧

---

† శా. పా.— ‘బాలనలక్ష్య’ (ఇది పూ. ము. పా.) ‘లేచియలక్ష్య’ అని, తంజ. పా.

‡ శా. పా.— ‘చిత్తంబగులన్’ (ఇది పూ. ము. పా.)
‘అగులన్’ అనుట తప్పు. ధాతువు ‘అగలు’ గాని ‘అగులు’ కాదు. (చూ. శ. ర.)

టీక.— చీకు + ఒనరింపన్ = చీకాకును కల్పింపగా.

'చీకు' (శ. ర. లో లేదు) 'చింతాచీకూ లేని బ్రదుకు' అని వ్యవహారము. "చీకు - Dampness" (బ్రౌను.) 'చీకాకొనరింప' అని పాఠాం.—

—♦ రాజు చిత్రాంగిని బావిలో త్రోయించుట ♦—

ఉ. దిగ్గన లేచి, బంధుల సుధీమణులం దగువారిఁ దోడు కొం
చగ్గల మైన కోపమున నంతిపురంబున కేఁగి, 'దీనికిం
దగ్గదు తాల్మి, సామవచనంబులఁ గా దిఁక, నిష్ఠురోక్తులన్
బెగ్గిలఁ జేయఁ జెల్లు' నని పిల్వఁగఁ బంపి లతాంగి, నయ్యెడన్. ౨౦౨

టీక — తాల్మి = ధీమసము. ఇఁక, సామవచనఁబులన్ = మంచిమాటలతో - కాదు.

గీ. 'ఓసి పాపాత్మురాల, నీ వేసదారి
గాయకపుసుద్దు లెల్ల నాకాశవాణి
తెలుప విని వచ్చి తలవరుల్ కొలువులోనఁ
జెప్పినా రిప్పు డింద అచ్చెరువు నొంద. ౨౦౩

టీక.— వేసదారి గాయకపు సుద్దులు = మాయలమారికుత్సితపు చేష్టలు.

గీ. టక్కు టకటొంకు టాటోటు†రవళి వగలు
గట్టి పెట్టెంకఁ గలది కలట్టె తెలుపు;
తెలుప కుండిన నీబుద్ధి కొలఁది చూడు
మఱి' యనుచు రాజు బెదరించి మాటలాడ. ౨౦౪

---

† శా. పా.— 'రవలు'.

శబ్దము 'రవళి' గాని 'రవలు' కాదు.—'డబ్బు తక్కు టక్కు రవళి తవళి' (ఆం. భా. 1-119.) - 'టక్కుటాటోటు రవళి' (ఆంధ్ర. సం.)— 'రవళి = మోసము; కపటము' (శ. ర.) బ్రౌను 'రవలి = Trick, guile, frank. హుళక్కి' అని యర్థముచెప్పి, అందు కీ 'సారంగ' పద్యమునే చూపినాడు. ఇతరుల మాట యెందుకు? పూ. ము. నను, తంజప్రతులలోనుగూడా - 'రవళిపగలు' అనియే యున్నది. "భా, పణమా కల్ల - విచారమా రవళి" (హంస. 5-111) ఇత్యాది ప్రయోగముల కిక లెక్కయే లేదు.

టీక.— టక్కు...తవళివగలు = టక్కరివగలు (టక్కు మొదలు తవళి వరకును గల పదములన్నియు - 'టక్కరి' యను నర్థమునిచ్చునవే, మిక్కిలి టక్కరి యనుటకు వరుసగా వాడబడినవి.) కలదికలట్టె = ఉన్నది ఉన్నట్టుగానే, తెలుపకుండినన్, నీబుద్ధికొలంది = నీబుద్ధికి తగిన శిక్షయే జరుగును; 'చూడు మఱి' యని బెదరింపు. (జాతీయము.)

క. వంచాడించక, తాలిమి
డించక, బిగు వెడలి ‡దల్లడించక, మదిలో
నించుకయైనను దాఁ జలి
యించక, యాగట్టువాయి యిట్లని పలికెన్. ౨౦౫

టీక.— వంచాడించక = బెదరక, తాలిమిడించక = ధైర్యమును తగ్గనీయక, ఆ - గట్టువాయి = ఆధూర్తురాలు.

చ. 'తెలిసితి హా! యి దంతయును దేవరపట్టపుదేవి కైతవం'
బలసుతు†బారి దప్పి నను నాజ్ఞ యొనర్పఁగ లంచ మిచ్చి వే
పిలిచి తలార్లచేత ననిపించిన దిట్టుల; నీకువాళము
దెలియక వెఱ్ఱిరాజ, యిది లెస్స నిజం బని *నమ్మినావుగా! ౨౦౬

‡ శా. పా.— 'దల్లడించక.' – శ్రుతికటువు 'వెడలి తల్లడించక.' అని, శ. ర. పా. గ స డ ద వా దేశము బహుళముగాని నిత్యముకాదు. (చూ. ఆం. భా. శా. సంధి. 67)

† శా. పా.—'సుతుపాడిఁదప్పి.' ('సుతుపాడిన్ = సుతుని వ్యవహారమందు' అని పూ. టీ)

పూ. ము. న 'సుతుపాకి' అని యున్నది. శాస్త్రిగారు 'పాడి' యని దిద్ది, 'పాడిన్ = వ్యవహారమందు' అన్నారు. వ్యవహారమందు - తప్పి, అనగా యేమి తప్పియో? 'బాఁతప్పి' అని సరియైనపాఠము - తంజ. ప్రతిలో నున్నది. మూలమునను, 'రత్నాంగి దేవియును, తలవరులకు నెల్లఁదగు లంచమిచ్చి, తన తనూభవుబారి తలఁగంగఁ జేసె.' (పు. 88) అని యున్నది. కావున 'బారి' ఒప్పు; 'పాడిన్' తప్పు.

* శా. పా.— 'నమ్మినాఁడవే'

'నమ్మినావుగా' అని పూ. ము. పా. ఆపాఠము, తంజ. ప్రతులలోను నున్నది. అయితే శాస్త్రిగారి దృష్టిలో 'నావు' గొప్పతప్పు. (చూ. ఆంధ్రప్రసన్న - విమర్శలో, వి. సం. పు 3) అందువల్ల 'నాఁడవే' అని దిద్దినారు. దిద్దుటతప్పు. వెంకటుకవి గ్రంథమున నుండవలసినది వెంకటుకవిభాష గాని వెంకట్రాయశాస్త్రి భాష కాదు.

టీక.— కైతవంబు = మోసము, సుతుబారి తప్పి = సుతునికి గలిగిన ఆపద తొలగి. ఈ, కువాళములల్ = కపటకృత్యములు, నమ్మికనావుగా = నమ్మిరివిగదా.

సీ. ఎంత సేసినది నేఁ! డిది † కన్న విన్న చో
 ద్యము గాదు! మఱి దబ్బు దబ్బిన నిటు
వలె నుండవలె! మెచ్చవలదె యిందులకు ర
 త్నాంగిని! జూచినయట్టి వార
లది నిజం బనవలెఁ గద? యెన్ని గఱచిన!
 దాకాశవాణి యటంచు నొకటి
గల్పించినది ‡చూడు; గానలో నఁట! రాత్రి
 యఁట! వారితో మాట లాడిన దఁట!
గీ. కటకటా! యెట్టివింత! లాకాశవాణి
యాడఁ బలికిన దెటు పోయె నీడఁ బలుక
రాదె యిపు?' డని పగ్గించి రాజకీర
వాణి పలికిన నాకాశవాణి పలికె. ౨౦౭

టీక.— ఎంతచేసినది = ఎంతపనిచేసినది - (అని ఆశ్చర్యము.) ఇది, కన్న-విన్న చోద్యము కాదు = కన్న చోద్యమును కాదు - విన్నచోద్యమును కాదు (ఇట్టి వింత యెక్కడా కన్నదీలేదు - విన్నదీలేదు - అని భా.) దబ్బు - దబ్బినన్ = అబద్ధమాడినను; ఎన్ని కఱచినది = ఎన్నిమాయలు నేర్చినది?, పగ్గించి = ప్రజ్ఞలు ప్రకటించి, రాజకీర వాణి = రాచిలుకపలుకులుగల చిత్రాంగి.

గీ. 'ఇంత నేరక యుండిన నంతపనికిఁ
జొత్తువే! బల్మిఁ గొంగును జుట్టి పట్టి

---

† శా. పా.—'విన్నఁ గన్నఁ జోద్యముగాదొ!' ('విన్న కన్న చోద్యముకాదొ' అని పూ. ము)

'విన్నన్-కన్నన్' అని శాస్త్రిగారి సవరణ; తప్పు. 'ఇది కన్న విన్న చోద్యము కాదు.' అని తంజ. పా.

‡ శా. పా.—' చూడఁగానలో' (ఇది పూ. ము. పా.)

'కల్పించినది చూడు! కానలోనఁట' అని తంజ. పా. సాధువు.

యొనయు మని నీ వనంగ, నాయన పెనంగ,
నాఁ డెఱుంగనె యంగనా నంగనాచి?' ౨౦౯

చ. అని 'వినవోయి రాజ భువనైకమనోహరమూర్తి యైన నీ
తనయునిఁ జూచి మోహపరితాపమున న్నిలు వోపలేక యీ
చెనఁటి పయిం బడం గదియఁ, 'జెల్లునె తల్లివి గావె నాకు నీ'
వనికడుఁ బాపభీతుఁడయి యాయన తన్ గడఁద్రోచిపోయినన్. ౨౧౦

ఉ. కోపమునం గయాళి కొనగోళ్ళఁ గుచంబులు తాన వ్రచ్చి, లోఁ
బాపనియాసు గాఁగ, సుతుపై నటు నింద ఘటింప, నీవు †నా
పాపనిఁ బట్టి తెచ్చి కరపాదము కోయఁగఁ బంచి యూరకే
పాపము గట్టుకొంటివి నృపాలక యెంతటిహంత వెంచగన్! ౨౧౧

టీక.— లోన్ = మనసులో, పాపనియాసుకాఁగన్ = తొలగింప (రా) నియీర్ష్యయేర్పడగా, హంత = హింసించువాడు.

క. నీతో నిఁక భాషించినఁ
బాతక' మని యంత గగనభారతి నిలువన్
భూతలపతి శోక వనీ
వాతసుహృత్తూలికీభవన్మానసుఁ డై. ౨౧౧

టీక.— గగనభారతి = ఆకాశవాణి (=ఆకాశమునుండి వినబడుచున్న శబ్దము) నిలువన్ = ఆగిపోగా, భూతలపతి = రాజు, శోక...మానసుఁడై.— శోక = దుఃఖమనెడు, వనీ - వాతసుహృత్ = దావాగ్నికి (వాత = వాయువునకు, సుహృత్ = మిత్రుడు. 'అగ్ని' వాయుసఖుడు.) తూలికీభవత్ = దూదియగుచున్న, మానసుఁడు = మనస్సుకలవాడు, ఐ. (శోకాగ్నిచేత దహింపబడుచున్న మనసు కలవాడై, అని భా.)

ఉ. 'హా! తనయా, వివేకరహితాత్ముఁడ నై నిను నిగ్రహించితిం
గా, తెగి లోకనింద కొడిగట్టితిఁ గాఁ, జగజంత యైనయీ

† శా. పా.— 'నప్పాపని.' (ఇది పూ. ము. పా.) 'నాపాపని' అని, తంజ. పా. సముచితము.

భీతమృగాక్షిమాట చెవిఁ బెట్టితిఁగా, యతిఘోరపాతకం
బీతఱి నీతి మాలి రచియించితిఁగా' యని సాశ్రునేత్రుఁడై. ౨౧౩

టీక.— నిగ్రహించితిఁగా = చంపితినికదా, సాశ్రునేత్రుఁడై = కంట నీరు పెట్టి.

నిగ్రహించుట = చంపుట, అనుటకు.—

క. 'నృప, యాక్రోడము నీకే యపకారముచేసె? దీని కలుగఁగ నేలా
కృప మదిఁ జొనుపక? నాపై నిపుడీ శరమేసి నిగ్రహించుట యొప్పుఁ.'
(మను. 6-90)

క. †'బజగెడి మాటలు చెవినిడి,
నిజ మని గురుభక్తినిరతు నిర్మలచరితుఁ

---

† శా. పా.— 'బజగడుగు దానిమాటలు.'

బ్రౌను పండితుడు - 'బజగడగుది or బజగడుగుది, అనగా నిలకడలేని ఆడుది' అని యర్థముచెప్పి అందుకీ పద్యమునే యుదాహరించినాడు. 'బజగడుగుదాని మాటలు = నిల్కడలేని ఆచిత్రాంగిమాటలు' అని టీకయును వ్రాసినాడు. కాని 'బజగు + అడుగుది' యనగా 'కాలు నిలకడలేక ఊరక తిరుగునది' అని యర్థమగునుగాని 'దుర్మార్గురా' లని యర్థముకాదు; కావున ఆపాఠమంత మంచిదికాదు. ఫూ. ము. లో 'బిజిగెడిమాటలు చెవినిడి' అని యున్నది. శ. ర. కర్త 'బిజిగెడి' అను పాఠమునే చూపి 'బిజుగు - (స. క్రి.) బొంకు' అని యర్థము చెప్పినాడు. ఆయన మతము ప్రకారము 'బిజిగెడిమాట' లనగా 'బొంకుసట్టిమాట' లనిగదా యర్థము? మరి మాటలు బొంకునా? 'బొంకులాడియొక్క మాటలు' అని యుండుట యుచితము. ఆయర్థము సిద్ధించుటలేదు గనుక ఆపాఠమును సరికాదు. తంజ. ప్రతులలో - నొకదానిలో 'బజగెడి మాటలుసెవినిడి' అను పాఠమున్నది. 'బజగెడి' యనుపదము నిందార్థమున - యతిస్థానమున, శుకసప్తతిలో ఇట్లు ప్రయుక్తమై యున్నది.—

సీ. 'ఓవరిపైన నీ కునికిఁ గావించిరే
బజగెడి?' యనిదూఱు బావగారు,
'వాకిటిచెంతఁ గావలియుంచిరే నిన్ను
‡గామిడి?' యని దూఱు మామగారు.' (3-291.)

---

‡ శ. ర. లో 'బజగెడి' లేదు సరేగదా పైపెచ్చు 'గామిడి = శ్రేష్ఠుఁడు' అని యున్నది. ప్రమాదము (చూ.

సుజనుఁ గుమారుని లీలాం
గజునిం బోనాడుకొంటిఁ †గద నేఁ' డనుచున్. ౨౧౩

టీక.— బజగడి = ఆకతాయియైన చిత్రాంగియొక్క, మాటలు - నిజమని,... లీలాంగజునిన్ = విలాసముచే మన్మథునివంటివాఁడైన, కుమారుని, పోనాడుకొంటిన్ కద = పోగొట్టుకొంటినిగదా?

గీ. కుటిలచటులమలీమస క్రూరవర్త
నాలి దుర్గుణగణజీవనాలి నాలి
‡ నతికపటపూతనాలిఁ జిన్నాలి నతఁడు
కూపమున నూకఁ బనిచె*నుకోపమునను. ౨౧౪

టీక.— కుటిల = వక్రములును, చటుల = తీవ్రములును, 1 మలీమస = మలినములును - క్రూర = భయంకరములును - అయిన, వర్తన = వృత్తులయొక్క

మరియు, శుద్ధాంధ్రపదపారిజాతములో 'బజగేడి = ఆకతాయి' అని యున్నది. తంజ. ప్రతులలో నొకదానిలో 'బజగేడీ నీ మాటలు, నిజమని...... బోనాడుకొంటిఁగదె' అను పాఠమును ఉన్నది. కాబట్టి 'బజగేడి' - 'బజగేడీ' అను పాఠములు గ్రాహ్యములుగాని తక్కినవి గ్రాహ్యములు కావు.

† శా. పా.— 'నేననుచున్.' పూ. ము. నను, తంజ. ప్రతులు రెండింటిలోను - 'నేఁడనుచున్' అని యున్నది.

‡ శా. పా.— 'అతికుతల' ('అతికుతల - భూలోకము నతిక్రమించిన పూతనా = రాక్షస స్త్రీలయొక్క - ఆలిన్ = పంక్తియైనదానిని' అని పూ. టీ.)

చిత్రాంగి, భూలోకము నతిక్రమించిన రాక్షస స్త్రీలయొక్క పంక్తి యైన దఁట! అంటే ?

* శా. పా.— 'పెన్గోపమునను' (ఇది పూ. ము. పా.)

'కోప...పనిచెనుకూపమునను'; 'పనిచె ముల్కాపమునను' అని తంజ. పా.

1 పూ. టీ.— 'మలీ...ఆలిన్ = మలినమయిన దారుణ వృత్తికి చెలియయిన దానిని.'

'వృత్తికి చెలి' యనుట యుచితము కాదు.

ఆళిన్ = సమూహము కలదియు (= ఘోరాతిఘోరములయిన దుష్కృత్యములు చేయునదియును.) దుర్గుణగణ = దుష్టగుణ సమూహమునకు, జీవనాలిన్ = జీవనాడి = ప్రాణభూతయు, నాళిన్ = కుత్సితురాలును, అతి కపట పూతన - ఆళిన్ = మిక్కిలి కపటముకలదియైన పూతనకు - చెలికత్తె (యనదగినదియు) - నైన, చిన్న + ఆలిన్ = చిన్నభార్యను = చిత్రాంగిని, కోపమునను = కోపముచేత, కూపమునన్ = బావిలో, నూకన్ — పనిచెన్ = పడద్రోయుట కాజ్ఞాపించెను.

ఉ. ఆఱెమెడ రాజునానతి మృగాక్షిని రజ్జునిబద్ధఁ జేసి 'య
న్యాయము, రాకుమారు†సుగుణాగ్రణిఁ బావనశీలు నుత్తమున్
మాయలు పన్ని మచ్చరముమైఁ దునిమించెను! జూడ నున్నద
న్నా! యిది మేఁకవన్నెపులి' యంచుఁ దలారులు గొంచుఁబోవఁగన్.

టీక.—మృగాక్షిని = చిత్రాంగిని, రజ్జునిబద్ధన్ చేసి = త్రాళ్ళతో బిగించికట్టి 'మేకవన్నెపులి = (లోకోక్తి) మేకవలె కనబడుచూ, పులివలె హింసించునది.

—♦ పౌరులు చిత్రాంగిని నిందించుట ♦—

వ. కుచ్చితురాలైనయచ్చపలలోచనం జూచి పౌరు లందఱు ‡గచ్చుకొని గ్రచ్చపాదఁ గదలించినకైవడి విచ్చలవిడి నోరికివచ్చినట్టు వెచ్చార కిచ్చువారును, 'దానికి నిటువలెఁ గావలయు' నని ♦యెగ్గించువారును, 'దీని కివి పాటులా' యని పండ్లు కొఱుకువారును, 'బాపజాతికానా కన్నులు దెఱవనిపాపనిపై నిరాపనిందలు గడియించి యూనిసువుగోడు పోసికొంటి; వందుల నీ కేమి గలిగెనే' యనువారును, 'నిర్నిమిత్త ముత్తమపురుషునకుం జేసినదోషంబు ¶తోడనె చూపక

---

†పాఠాం.— 'సుజనాగ్రణి.'

‡శా. పా.— 'గ్రచ్చుకొని' ('గచ్చుకొని' అని పూ. ము. పా) (బ్రాణ్యము నను, శ. ర. లోను 'గచ్చుకొను' అనురూపమే గాని 'గ్రచ్చుకొను' అనురూపము లేదు. (సూ. ని. లో యేరూపమును లేదు.)

♦శా. పా.— 'పగ్గించువారును' ('రోయువారును' అని పూ. ము. పా) 'ఎగ్గించువారును' అని తంజ. పా. ఉచితతరము.

¶శా. పా.—'తోడనె' (ఇది పూ. ము. పా) 'తోడుతోడనె' అని తంజ. పా. సముచితము.

పోవునే' యనువారును 'సాహసం షడ్గుణంచైవ' యన్నది ⁽ తప్పునే? యెంతకుఁ దెగించెఁ జూడుమా, యాఁడుదాని నమ్మవచ్చునే' యను వారు, నై మఱియును.

టీక.— గచ్చుకొని = చుట్టుకొని, గ్రచ్చపొదఁ గదలించిన కైవడిన్ = గచ్చపొద, కదలించిన నెట్లు గలగలలాడునో అట్లు, వెచ్చానకు+ఇచ్చువారును = తిట్టువారును (ఇది జాతీయము) ఎగ్గించువారును = ఎగ్గులాడువారును, నిరాపనిందలు, గడియించి (ఘటియించి) = కల్పించి, సాహసం షడ్గుణంచ+ఏవ = (ఆడుదానికి) సాహసము ఆరంతలు, అన్నది = అని పెద్దలు చెప్పినమాట ('స్త్రీణాం ద్విగుణమాహారం, బుద్ధిశ్చాపి చతుర్గుణం, సాహసం షడ్గుణంచైవ, కామ మష్టగుణం భవేత్.') తప్పునే = అబద్ధమగునా?

'వెచ్చానకిచ్చు'. జాతీయము.— 'ఉడుకుడుకుగా ఇచ్చాడు' (=దెబ్బమీద దెబ్బతగిలించాడు) వంటిది.

'గచ్చపొద కదలించినట్లు' (కదలినట్లు - అనియు) లోకోక్తి.—

క. 'అచ్చోటి తీర్థవాసులు
వచ్చితగునె నీకుఁ బుణ్యవాహిని నిటు వా
క్రుచ్చితివని వడిసందులు
గ్రచ్చగదలినట్లు గువ్వకరిగొని తిట్టన్.' (జై. భా. 4-72.)

క. 'ఒం డేమి దోష మెఱుఁగక
యుండెడుసారంగధరుని, నూరక పతితోఁ
గొండెంబు సెప్పి, తోడిఁబడ
దండింపఁగఁ బనిచె, నెంత దయ లేని దయో! ౨౧౮

చ. తెలియఁగఁజూచినట్లనె మదిన్ బుధు లారసి 'తప్పు సేయున్
గల' దని పల్కఁ-జోఁగుచయుగం బటు బట్టబయల్గఁ‡ జేసి యా

⁽ శా. పా.— 'తప్పునే యనువారును'

‡ శా. పా.—'(జేసితో యలికచ లేదుబంతియన.'

'లేదుబంతి' యను పదముక్రింద శ. ర. లో గూడా, పాఠమిట్లేయున్నది. కాని, సరికాదు. ఆపాఠమున నర్థము కుదురదు. తంజ. ప్ర. మూడింటిలోను '(జేసి యాయలికచ...బంతియనె' అనియే యున్నది.

యలికచ, 'లేదు బంతి' యనె, నందఱిడెందము నిశ్చయంబుపెం
పొలయఁగఁ; గల్లతోడ నిజ ¹మోపముగా దలపోసి చూచిరన్.

టీక.— అందఱిడెందము = అందఱి మనస్సునను, నిశ్చయంబు పెంపు ఒలయన్ = గట్టినమ్మకము గలుగునట్లు, ఆ - అలికచ = ఆచిత్రాంగి, లేదుబంతి - అనెన్ = (సారంగధరుడు చెప్పినదంతయు) అబద్ధము (తప్పు నాపయినిలేదు) అనెను. కల్లతోడన్ - నిజము, ఓపముగా = సరితూఁగజాలదుగదా!

'లేదుబంతి' జాతీయము.—

వ. 'గాఁటించి లేదుబంతియన్న ట్లలంతనుండి...' (మను. 4-115.)

ఉ. 'ఒకానొకమాటవచ్చినన్, బొంకఁగ లేదుబంతియని బొంకవలెన్
గులటా వధూటికిన్.' (హంస. 1-199.)

('బొంకఁగ లేవు బంతియని' వావిళ్ళవారి పాఠము)

చ. 'పొలఁతుక గబ్బిచన్నుఁగవ పువ్వులచెండ్లను లేదుబంతనున్.' (విజ. 1-102)

చ. కనికర మేది బిడ్డని నకారణ మూరక యిప్పు డయ్యయో!
కనికర మేది యాజ్ఞ యిడెఁగా! తన బుద్ధి కలా లసద్వివే
కనికర మేది మున్ వినుతగౌరవకీర్తి వహించి యిఁక నిం
†కనికర మేదినీవిభుఁడు గాంచెను నేఁ' డని పౌరు లందఱున్.

---

¹ శా. పా.—'మొప్పము' (ఇది పూ. ము. పా.)

శ. ర. లోను, తంజ. ప్రతిలోనుగూడా 'నిజ-మోపము' అనియే పాఠము.

† శా. పా.—'కనికఱ' (ఇది పూ. ము. పా.)

'మఱక' యనునర్థమున శ. ర. లో 'కఱ' శకటరేఫముతోనే యున్నది. కాని బ్రౌను 'కర - dirt, blackness. కరలచీర - a stiped cloth, కరబట్టావు = (from కర and బట్ట and ఆవు) striped cow.' అని లఘురేఫముతో పఠించినాడు. ప్రకృతపద్యమున 'కనికర మేది' అను ఆవర్ణములతోను యమక మను శబ్దాలంకారము సమకూర్చబడినది. అందొక రేఫమును - 'శకటము'గా మార్చి అలంకారమును చెరచుటకంటెను లఘురేఫముగా పఠించుట యుచితము కాదా! నిజమునకు లఘురేఫాలఘురేఫభేదము పండితులు వివదించుకొనుటకు పనికివచ్చునదే గాని, దాని వలన లోకవ్యవహారమున ఆవంత ప్రయోజనము లేదుగదా? పైపెచ్చు "ఇందలిది లఘురేఫము - ఇందలిది యలఘురేఫము' అని నిర్ణయించు శాస్త్రమును లేదాయెను. మరి యెందుకు దానినిగూర్చి పెనుగుటయు. చక్కని ప్రాచీనరచనల దిద్ది సారస్యమును చెరచుటయును? (సూ. ని. లో, ఈ 'కర' యే రేఫముతోనూ లేదు.)

టీక.—బిడ్డనిన్ = కుమారుని, కని, కరము + ఏది = మక్కువతో పెంచి; ఇప్పుడు, కనికరము + ఏది = దయమాలి, ఆజ్ఞయిడేఁగా = నరికించెఁగదా. తన = తన యొక్క, బుద్ధి; కలాలసత్ వివేక - నికరము-ఏది? = న్యాయశాస్త్రాదివిజ్ఞానముతో గూడిన వివేచనశక్తి, ఏది? మున్ = మునుపు, వినుతగౌరవకీర్తివహించి = లోకముచే గొనియాడబడిన గొప్పతనపువాసిని పొంది, (ఇప్పుడు) ఇంకన్ + ఇంకని = ఇకమీద సెన్నటికిని మాయని, కర = (కఱ) మఱక (= కళంకము)ను, మేదినీవిభుఁడు = రాజు, కాంచెనని, అందఱున్, పొక్కిరి = దుఃఖించిరి.

గీ. 'చెలి, యిపుడు ఘోరపాపంబు సేసి మీఁద
నరకకూపంబులోఁ † బడఁ దలఁచునీకు
నురక కూపంబులోఁ ‡ బడ నుఱుకు టరుదె
పాటు పడు' మని § పఱచని పాటుపఱచ. ౨౨౦

టీక.— ఉరక = ఊరక, పఱచని పాటుపఱచన్ = కష్టము పాలుచేయగా (అవతలికి అన్వయము)

క. జడ లల్లుచుఁ బిన్నప్పుడు
పడఁతులు తను 'నూతఁ బడెదొ పాఁతఁబడెదో
నుడువు' మనుమాంట నిజమై
పడె ¶ నూతనెయారార నూఱుబార లనంగన్. ౨౨౧

† పాఠాం.—'బడనురుకునీకు...బడ నురుకుటరుదె'

‡ శా. పా. 'నిపుడుఱుకు' (ఇది పూ. ము. పా) 'పడనుఱుకు' తంజ. పా.

§ శా. పా.— 'పఱిచిన పాటుపఱిచి' ('పఱచినపాటుపఱచి' పూ. ము. పా) 'పఱచనిపాటుపఱచ' అని తంజ. పా. సాధువు.

పఱచనిపాటు పఱచుటయనగా పెట్టరాని బాధలుపెట్టుట. ఈపలుకుబడిని కవి మరియొకమాటుకూడా వాడినాడు. (చూ ౨౨౬ ప.) ('పఱిచి' అను పాఠమున అవతలి పద్యముతో అన్వయము కుదురదు కావున ఆపాఠ మసాధువు.)

¶ శా. పా.— 'నూతనునార' (ఇది పూ. ము. పా) 'నూతనెయారా' అని తంజ. పా.

'నూతనె' అని ఏవార్థము లేనియెడల పద్యభావమే పాడగును. కావున శా.పా. అసాధువు.

టీక.—నూఱుబారలనంగన్ = నూరుబారల లోతున్నదో యనదగిన, నూతనె = బావిలోనే, పడెను.

పసిపిల్లలు జడ వేసికొనునపుడు - అల్లిన జడపై పిడికిలితో గ్రుద్దుచు - నుయ్యా? పాతరా? అని యనుట ఆచారము. ఆయాచార మిచ్చట పొందుపఱచ బడినది నుయ్యా? పాతరా? అన్నట్లే 'తేలా? పామా?' అని యడుగుట నే డాచారమున నున్నది.

చ. అటువలె నింత నాజ్ఞ యిడి యామనుజేశుఁడు మంగలంబునం
బెటిలినపేలగింజవలె మిక్కిలి పుత్త్రవియోగబాధ న
ట్టిటుపడి ధారుణీస్థలిపయిం బడి నందనురూపరేఖలున్
బటుగుణశీలముల్ దలఁచి పల్వగలం బలవించుచుండఁగన్. ౨౨౨

వ. †అప్పుడన్వర్థనామవంతుఁడైన మతిమంతుండతని కిట్లనియె. ౨౨౩

టీక.—అన్వ...తుఁడు = అర్థవంతమైన పేరుగలవాడు. (మతిమంతుడు - అను పేరుమాత్రమే కాక మతియును కలవాడు. అన్నమాట.)

క. 'చనునే యిటువలెఁ జింతి
ల్ల నృపాలక? నింద రావలసి నాపలుకుల్
విన వైతివి, చే మించిన
పనులకు నీ వింకఁ గస్తిపడవచ్చునొకో. ౨౨౪

టీక.— చేమించిన = చేతినుండి దాటిపోయిన (=కడచిన) పనులకు, కస్తి = దుఃఖము.

ఉ. మాను దురంతవేదనఁ గుమారిల నేల? పసిండికొండవి
లాక్కనివరప్రసాదమునఁ గల్గినవానికి హాని వచ్చునా
మానవనాథ?' యన్న 'మతిమంతుఁడ నీ వనుటెల్ల నిక్క మా
నా నిది, లోకనిందితుఁడ నైతిని నీ పలు ‡ కాచరింపమిన్. ౨౨౫

టీక.— కుమారిల నేల = ఎందుకు పరితపించెదవు? నీపలుకు - ఆచరింపన్ = నీవు చెప్పినయట్లు చేయకపోవుటచేత.

---

† పా. పా.— 'అప్పుణ్యవర్ధనమతి మతిమంతుండు' (ఇది పూ. ము. పా.) 'పుణ్యవర్ధనమతి' అంటే అర్ధమేమో వారు చెప్పలేదు. 'అన్వర్థనామవంతుఁడైన' అని తంజ. ప్రతులు మూడింటను.

‡ పాఠాం.— 'కాదరింపమిన్.'

క. * నెరయఁగ సాక్షిం గోరక
తెలివనడక ‡ తగుననుచు మదిన్నమ్మి సుతుం
† బఱచని పాటులఁ బఱచితిఁ
‡ బఱచని యిది యెఱుఁగలేక పదరితి నయయో! ౨౨౬

టీక.— సాక్షిన్ = సాక్ష్యమును, నెరయఁగన్ = చాలినంతగా - కోరక, (ఈ సాక్ష్యముచాలదు. ఇంతకంటెను బలవత్తరమైన సాక్ష్యము కావలె ననక.) తెలివనడక = చిత్రాంగివర్తనము, తగుననుచున్ = సరియైనదేయగునని - నమ్మి, సుతున్, పఱచనిపాటులన్ పఱచితిన్ = పెట్టరాని కష్టములు పెట్టితిని; ఇది = ఈ చిత్రాంగి, పఱచు + అని = దుర్మార్గురాలని, ఎఱుఁగలేక, పదరితిన్ = తొందర పడితిని.

---

* శా. పా.— 'అరయఁగలసాక్షి' (అరయకలసాక్షి' పూ. ము. పా.) అరసినవాడే సాక్షి. అరయఁగలవాఁడు, 'సాక్షి' యనిపించుకొనఁడు. 'నెర యఁగ...' అని తంజ. పా.

‡ శా. పా.— 'అందమని' (ఇది పూ. ము. పా.) 'తగుననుచు' తంజ. పా.

† శా. పా.— 'పరుసనిపాటుల' ('పరుసని = కఠినమైన' అని పూ. టీ.)

క. 'పరుసనిపలుకుల నాకృతి
పరుపత నసురాలిపోలె భటుతతి మెఱయన్' (భా. భీష్మ. 184)

క. 'లోకము పగయగుఁ బరుసని, వాకున,'— (కవి. మనో.)

అని యిట్లు పరుసన - పలుకులకు విశేషణముగా ప్రయుక్తమైయున్నది. కాని 'పాటుల' కెందును విశేషణముగా చెప్పబడినట్లు లేదు.

'పఱుపని పాటుల' అని పూ. ము. నను, 'పఱచనిపాటుల' అని తంజ. ప్రతులలోను, పాఠములున్నవి.

‡ శా. పా. 'బరుసని...యెఱుకలేక.' (బరుసు = కఠినము' అని పూ. టీ.)

'బరుసు' అనగా గరుకైనది (= నునుపుకానిది) ఉ.— బట్టనాలుక; ఆకు రాయి, మొదలగునవి. "బరుసు కరసానఁ దీడిన పండిపోట్లు" (వేం. పంచ. 2. ఆ.) మరి ప్రకృతమున అట్టి పదార్థమేది? 'ఇది కఠినమని యెఱుకలేక' అనుటలో పూ. టీ. కర్తల భావమేమో కాని, 'పఱుచని...యెఱుకలేక' అని పూ. ము. నను, 'పఱచని... యెఱుఁగలేక' అని తంజ. ప్రతులలోను పాఠము లున్నవి. అందు 'పఱచని' అను పాఠము సాధువు. 'పఱచు' అనగా దుర్మార్గురాలు.— (చూ. ౨-౨౬౮ క్రింద.)

ఉ. ఇట్టులనుండె నాయెటుక యేమనువాఁడ; మహేశుసత్కృపన్
నెట్టన వాఁడు ప్రాణముల నిల్చెనఁ జా, [1]లిట దెచ్చి వెజ్జులం
బెట్టి గుణంబు చేసి మదిఁ బేరిన నెంజిలి దీఱ వాని కేఁ
బట్టము గట్టి కానలఁ దప మ్మొనరించెద' [2]నంచుఁ జయ్యనన్. ౨౨౭

టీక.— వెజ్జులఁ బెట్టి = వైద్యులనేర్పాటుచేసి, గుణంబుచేసి = బాధనయము చేయించి.

— రాజు రత్నాంగి సారంగధరుని వెదకఁబోవుట —

క. అనుగు లయి హితజనంబులు
ననుఁగుంజుట్టములు రాఁగ నపుడు దలారుల్
వనసీమ తెరువు చూపఁగఁ
జనియెన్ జననాయకుండు జాయాన్వితుఁడై. ౨౨౮

టీక.— అనుగులు - అయి=అనుచరులై, జాయాన్వితుఁడై=భార్యాసమేతుఁడై.

చ. చని, మును దండనం బిడినచక్కి ని వధ్యశిలాతలంబుదా
పునఁ బడియున్న కెంజిగురుఁబోల్వసివాడినకాళ్లఁ జేతులుం
గని నెగు లొంది, పట్టి నట గానకమూర్ఛిలి, యంతఁ గొంతసే
పున కిసుమంత దెప్పిఱి, విభుం డలపూఁబొదరిండ్లఁ జీరుచున్. ౨౨౯

టీక.— కెంజిగురుఁబోల్ = ఎఱ్ఱని చిగుళ్ళను పోలినవియు, వసివాడిన = మిక్కిలి శుష్కించినవియునైన, కాళ్ళు - చేతులు, చీరుచున్ = పిల్లవానినిపిల్చుచు.

సీ. అరసి చూతము పదం డాకానలో నున్న
నరసి చూతము తెచ్చి యనుచు నేఁగుఁ,

---

1 శా. పా — 'ఇటఁదెచ్చి' ('ఇటదెచ్చి' పూ. ము. పా.)

'ఇట తెచ్చి' యనగా 'ఇటకు తెచ్చి' యని యర్థము. కావున 'ఇటన్ దెచ్చి' యనుట సరికాదు.

2 శా. పా.— 'నయ్యచయ్యనన్.' (ఇది పూ. ము. పా.)

'చయ్యనన్ - చనెన్' అని అవతలి పద్యముతో అన్వయము. కావున 'తప మ్మొనరించెదనయ్య - చయ్యనన్ - చనెన్' అను పాఠము తప్పు. '...నంచుఁ జయ్యనన్' అని సాధుపాఠము. తంజ. ప్రతిలోనున్నది.

గాన రే యే మైనఁ గని మెగాల్ దినియెనో
కాన రే? యని వేఁటకాండ్ర నడుగుఁ,
బొదల నెవ్వఁగ నైన వెదకి కానఁగలేక
పొదల నెవ్వఁగ నేలఁ బొరలి యడలుఁ,
దనయుని కీపాటు నెనయఁ జేసితి నయో
తనయుని కిఁక నేల? యనుచుఁ బొగులు,
గీ. వనరు హా యను సుకుమార వదన విజిత
వనరుహా యను వెత సేయఁ వలెనె యింత
దైవమా యనుఁ దలఁపని తలఁపు లివిగొ
దైవమాయను దెలియంగఁ దరమె? యనుచు. ౨౩౦

టీక.— ఆ కానలో, అరసిచూతము = వెదకిచూతాము, పదండి; ఉన్నన్ - తెచ్చి, అరసిచూతము = పోషించుచు - జాగ్రత్తగా కాపాడుదము. ('చూచుట - To regard, care for.' (బ్రౌను.)

అరయుట = పోషించుట, అనుటకు.—

ఆ. వె. 'కొడుకుఁబోలె నరయు గురుఁబోలెఁ గొలువంగ
నగ్నిఁబోలె నిష్ఠ నర్చితుఁడుగఁ
జేయవలయు విప్రు.' (భా. అను. 1–161.)

కానన్ = అడవియందు, రే = రాత్రి, కని = చూచి, మెగాల్ = మృగములు, ఏమైనన్ - తినియెనో = తిన్నవేమో, కానరే = మీరు చూడలేదా? అని యడుగున్; పొదలన్ = పొదలయందు, వెదకి, ఎవ్వగనైనన్ = ఏవిధముగను - కానఁగలేక, నెవ్వగ - పొదలన్ = దుఃఖమతిశయింపగా, నేలన్ - పొరలి, అడలున్ = విలపించును; తనయునికి = కుమారునికి, ఈపాటు = ఇట్టి కష్టమును, ఎనయఁ జేసితిని = కలిగించితిని, అయో = అయ్యో, తనయునికి = నేను బ్రదికియుండుట, ఇఁక నేల - అనుచున్, పొగులు = దుఃఖించును; వనరున్ = దీనముగా పలవించును; హా - అనున్; సుకు...హాయనున్ = పద్మమువలె సుకుమారమైన ముఖముకలవాడా, అనును; [పదండు— పోవునకు మధ్యమంబులు బహువచనంబులగునపుడు వులోపంబుం బొద పదలును విభాషనగు. (బాల. క్రియా. 98.) అను సూత్రముప్రకారము, 'పదఁడు' అను రూప మేర్పడును. 'పదఁడి' అనియేగాని వ్యవహారమున 'పదండు' అను వాడుక లేదు. వేంకటకవి పదండి + ఆ కానలో = అని, ఇకారాకార సంధియే చేసి యుండునని నానమ్మకము.—]

సీ. దట్టంపువిరిమొల్ల తావులతావుల,
  నమరు లతాకుడుంగములగములఁ,
జల్లనిసురపొన్న చాయలచాయల,
  నరుదారుమాణిక్య దరులదరుల,
వలిదేరు † పన్నీరు వంకలవంకల,
  గాలితేజీల నిల్కడలకడలఁ,
గ్రొంజీఁకటులు గ్రమ్ము ‡ కోనలకోనల,
  ఘనమైన యోగిపుంగవుల గవుల,
గీ. నరసి పెదవులు దడుపుచు నరిగి యరిగి,
దొరఁగునశ్రులు గన్నుఁదామరల మరలఁ,
గుసుమబాణుని నగజాలుకొమరుకొమరు
విభుఁడు మదిలోనఁ బాయని వెతకు వెతకు. ౨౩౧

టీక.— మొల్లతావుల - తావులన్ = మొల్లపూల సువాసనలుగల ప్రదేశములయందును, లతాకుడుంగముల - గములన్ = తీవె పొదరిండ్ల గుంపులలోను, సురపొన్నచాయల - చాయలన్ = సురపొన్న చెట్లనీడల జాడలలోను, మాణిక్యదరుల - దరులన్ - మాణిక్యపు గుహల గట్టులందును, పన్నీరువంకల - వంకలన్ = పన్నీటి వాగుల ప్రాంతములలోను, గాలితేజీల నిల్కడల - కడలన్ = తేజీలు నిలుచుచోట్లను, కోనల - కోనలన్ = అడవుల మూలలయందును, యోగిపుంగవుల - గవులన్ = యోగిశ్రేష్ఠులుతపస్సు చేయుచుండు గుహలయందును, అరసి = వెదకి, అశ్రులు = కన్నీరు, కన్నుఁదామరలన్ - మరలన్ = కమలములవంటి కనులయందు తిరుగగా, కుసుమ...కొమరు - కొమరున్ = మన్మథునిమించిన యందముగల కొడుకును, పాయని వెతకున్ = ఎడతెగని దుఃఖముచేత, (ఇందు తృతీయకు షష్ఠి. చూ. బా. కార. 21) వెతకున్ = వెదకును.

---

† పాఠాం.— 'పన్నీటి.'

‡ 'కోనలఁగోనల' అని శ. ర. పాఠము. ఈపాఠమున శబ్దాలంకారము చెడుటయే కాక ప్రక్రమభంగ దోషమున్ను తటస్థించుచున్నది.

వ. ఇట్లు తద్ఘోర కాంతారంబునఁ బలుదెసలం † గొంద అనను చరులఁ జరుల సందుగొందుల నందంద నందనాన్వేషం బొనరింప నియమించి తానునుం జని వేగ మృగ విహగతరు గిరి ప్రముఖ నిఖిలచరాచరంబులం జూచి యేచిన దైన్యంబున. ౨౩౨

టీక.— చరులన్ = కొండదరులయందును.

ఉ. మిక్కిలి సాదనం దగిన మేటి నెఱుంగరె మల్లులార? మే
లెక్కుడురూపువాని § నిపు డిచ్చటఁ గానరె మావులార? పే
రక్కఱ నూని పెంపు గని నాతనిఁ జూడరె ధాత్రులార? యిం
పెక్కిన కొమ్మలార కనరే ‡ తమి మీరు కుమారమన్మథున్. ౨౩౩

టీక.— మల్లులార = మల్లెచెట్లులారా. (మల్లి - ఏ. వ.) మిక్కిలి, సాదు- అనన్ = మంచివాడన దగిన, మేటిన్ = ఉత్తముని, ఎఱుంగరె? (మల్లులార = వస్తాదులారా, మిక్కిలి 1 సాదనన్ = మంచి గరిడీసాధనయందు, తగిన = ఒప్పిన వాడైన, మేటిన్ = మొనగానిని, ఎఱుంగరె? — అని అర్థం).— మావులార = మామిడివృక్షములారా, మేలెక్కుడురూపువానిన్ = మేలయిన రూపసంపదగల వానిని, కానరె = చూడలేదా? (మావులార = గుఱ్ఱములారా; మేలు - ఎక్కుడు వానిన్ = గుఱ్ఱముల నెక్కుటయందు నేర్పరియైనవానిని, కానరె? అని. అర్థం.).— ధాత్రులారా = ఉసరికచెట్టులారా, పెంపుగని నాతనిన్ = చక్కగా పెరిగియున్న వానిని, పేరక్కఱనూని = మిక్కిలి అక్కఱతో, చూడరె = చూడలేదా? (ధాత్రులార = దాదులారా, 'ధాత్రీస్యాదుపమాతాపి క్షితిరప్యామలక్యపి.' (అమ.) పెంపుగని నాతనిన్ = చక్కగా పెంచబడిన నాబిడ్డను, చూడరె? అని, అర్థం. దాదులకు బిడ్డలను పెంచుటయందు ప్రీతి - అని సారస్యము).— ఇంపెక్కినకొమ్మలార = మనోజ్ఞములయిన వృక్షశాఖలారా, తమి మీఱు = ఉత్సాహమతిశయించునట్టి (=

† శా. పా.— 'అనుచరులంజఱుల.'
శబ్దాలంకారనిర్వహణముకొరకు— 'చరులఁజరుల' అని సవరణ.

§ శా. పా.— 'ఇట నిచ్చట.' (ఇది పూ. ము. పా.) 'ఇపుడిచ్చట' తంజ. పా.

‡ శా. పా.— 'సుకుమారుఁ గుమార...' (ఇది పూ. ము. పా.) 'తమిమీరు' తంజ. పా. (ఇందు 'మీఱు' లోని రేఫము తొలుత అలఘువు.) 'సుకుమారు' పాఠమున సారస్యములేదు.

1 ఈయర్థము పూ. టీ. లో లేదు.

ఉత్సాహశీలుఁడయిన) కుమారమన్మథుఁ డ్ = మన్మథునివంటి నాకుమారుని, కనరే = చూడలేదా? (ఇంపె...లార = అందగత్తెలయిన యువతులారా, కుమారమన్మథుఁ డ్= లేవయసుమన్మథుని, తమిఁ డ్ = వలపుతో, మీరు, కనరే? అని అర్థం.)

గీ. మీకులము లేటిఁ జేపట్టి మీవిరోధి
యైన పులిఁ జెండి యైచర్మ మూనెఁ గాదె
యట్టిమే లైన నెఱిఁగి యాహరుని పేర
నెసఁగు సారంగధరుఁ జూపుఁ డేణులార. ౨౩౪

టీక.— హరుఁడు, లేటిన్ = లేడిని, చేపట్టి = రక్షించి (చేతధరించి అని అర్థం) పులిన్ - చెండి = పెద్దపులిని చంపి (వ్యాఘ్రాసురుని జంపి, అని అర్థం) ఆ హరుని పేరన్ = ఆ యీశ్వరునికి పేరైన 'సారంగధర' శబ్దమే పేరుగాఁగలవాఁడైన (మాకుమారుని) చూపుఁడు.

శా. 'నాళీకారికి నొక్కజింక, నొకయేణం బంజనాకామికిన్,
గాళీకాంతున [1]కొక్కలేడి నిడ, నింకం గూడునే? [2]మూఁడుమూ
టాలుంబెట్టిన చెంగనాలు మను ముట్టన్ రాకుఁ డన్ రీతి మీ
రేలా పోయెద రేణులార నిలువుండీ మాసుతుం జూపుఁడీ. ౨౩౫

టీక.— నాళీక + అరికిన్ = (కమలవైరికిన్=) చంద్రునికి, ఒక్కజింకను, (చంద్రుఁడు, మృగాంకుఁడు.) అంజనా కామికిన్ = అంజనాదేవికి భర్తయైన వాయుదేవునకు, ఒక, ఏణంబున్ = ఒక జింకను (వాయువునకు జింకవాహనము.) కాళీకాంతునకున్ = పార్వతీపతికి, ఒక్కలేడిని (ఈశ్వరుఁడు సారంగధరుఁడు.) ఇడన్ = ఇయ్యగా,

---

[1] శా. పా.— 'కొక్కలేడి, యిడి యింకం! గూడునే ?' (ఇదే పూ. ము. పాఠమున్నది.) అర్థమేమో? పూ. టీ. లేదు.

[2] శా. పా.— మూఁడు వాటాలుంబెట్టిన చెంగనాలు.' (వాటాలున్ = భాగములును, చెంగనాలు = నమస్కారములు.' అని పూ. టీ.)

శ. ర. లో 'చెంగనాలు = నమస్కృతి' అని యున్నది కాబట్టి పూ. టీ. వారు 'చెంగనాలు = నమస్కారములు' అన్నారు. కాని 'మూఁడువాటాలు పెట్టినను నమస్కారములు' అనుటలో అర్థములేదు. పూ. ము. న 'మూఁడుమాటాలుంబెట్టిన' అనియు, తంజ. ప్రతిలో 'మూఁడు మూటాలుంబెట్టిన' అనియు పాఠములున్నవి. తంజ. పాఠమే సాధువని నాకు తోఁచినది.

(=ఇచ్చితిమిగదా?) ఇంకన్ - కూడునే = ఇంకా జింకలనిమ్మని మమ్ము బాధింప వచ్చునా? మూఁడు...నాలు = మూడుమూటాలు చెంగనాలు; ఇది ఓమనగుంటల ఆటయందు ఒకపట్టున ఆటను నిలుపు సంకేతవాక్యము (=ఇక నొక జింకనైనను మీకిచ్చుటలేదు అని భా.) మము ముట్టన్ రాకుము = మాకడకు రావద్దు, అన్ రీతిన్ = అన్నివిధముగా, ఏణులార = ఓ జింకలారా, మీరేల పోయెదరు?

జింకలు తన్నుజూచి బెదరి పరుగెత్తుచుండగా, రాజు వానింగూర్చి యిట్లను చున్నాడు.—" 'ఓయీ చంద్రునికొక జింకనిచ్చితిమి. వాయువునకొక జింకనిచ్చితిమి. శంకరునకొక జింకనిచ్చితిమి. ఇంకా నీవొకడవు మావెంటబడుచున్నావా! నీకొక్క జింకనైనను ఇయ్యము. పో' అనియా జింకలారా మీరు పరుగెత్తుట? నేను మిమ్ము పట్టుకొనుటకు రాలేదు. నాబిడ్డనుచూచితిరేని తెలుపుడు. నాకంతేచాలును."

సీ. తరులార చెంచుబిత్తరులార కానరే
మాకుమారునిఁ బోలు మాకుమారు?
హరులార పవమాన హరులార కానరే
మాకుమారునిఁ బోలు మాకుమారు?
[1]చరులార లేటిమచ్చరులార కానరే
మాకుమారునిఁ బోలు మాకుమారు?
కరులార మానిశంకరులార కానరే
మాకుమారునిఁ బోలు మాకుమారు?
గీ. నదములార చలత్కోకనదములార
శుకములార ప్రఫుల్లకింశుకములార
మాకు[3]మారు వచింపని మాకుమారు
కానరే యని వెదకి రక్కానలోన. ౨౩౬

టీక.—తరులార = వృక్షములార, చెంచు - బిత్తరులార = చెంచుపడతులార; హరులార = సింహములార, పవమాన - హరులార = సర్పములారా, లేక - లేడు

1 శా. పా. 'జులార.' [2] 'గరులార.' ('గవులార మానిపుంగవులార' పాఠాం.) 3 'మాఱు.'

శాస్త్రిగారిపాఠములు వ్యాకరణశాస్త్రసమ్మతములైనను శబ్దాలంకార భంజకములు. కవి ముచ్చటపడి చేసిన యలంకారమును చెఱుచుట పాడిగాదు.

లారా, చరులార = కొండలోయలారా, లేటిమచ్చరులార = లేళ్లను విరోధించు - పులులార, కరులార = ఏనుగులార, మౌని - శంకరులార = మునీశ్వరులార, మాకుమారునిఁబోలు = (లక్ష్మీపుత్రుని =) మన్మథునివంటి, మాకుమారుని = సారంగధరుని, కానరే = చూడలేదా? నదములార = పడమటికిపాఱు ప్రవాహములారా, చలత్ - కోకనదములార = చలించుచున్న ఎఱ్ఱకలువలారా, శుకములార, ప్రఫుల్లకింశుకములార = బాగుగా పూచిన మోదుగులారా, మాకు - మారువచింపని = మాకెదురాడని, మా కుమారుఁ, కానరే?

సీ. కర్పూరవాసనల్ కలయంగఁ బొలయంగ
 సారంగధరుఁడని చేరఁబోవు,
శ్రీగంధవాసన ల్చిక్కంగ నిక్కంగ
 సారంగధరుఁ డని చేరఁ బోవుఁ,
గస్తూరివాసనల్ గమ్మంగఁ* జిమ్మంగ
 సారంగధరుఁ డని చేరఁ బోవు,
జవ్వాదివాసన ల్జడియంగ సుడియంగ
 సారంగధరుఁడని చేరఁ బోవుఁ,
గీ. బోయి ఘనసార ఘనసారభూజ మ్మృదుప
టీర మ్మృగకుల సంకుల † టెంకుల రసి
స్రుక్కి తద్గంధమహిఁ దాంగు సుతుని నతఁడు
కానకడల విచారించి కానకడల. ౨౩౭

టీక.— కర్పూరవాసనల్, కలయంగన్ - పొలయంగన్ = అంతటను వ్యాపింపగా; శ్రీగంధవాసనల్ = చందనపు సువాసనలు, చిక్కంగ - నిక్కంగన్ = దట్టముగా విసరగా; కస్తూరి వాసనల్, కమ్మంగన్ - చిమ్మంగన్ = కమ్మగా గుబాళింపగా, జవ్వాదివాసనల్, జడియంగన్ - సుడియంగఁ = జడివాన కురిసినట్లు - చుట్టిచుట్టి విసరగా, సారంగధరుఁడని = అచట సారంగధరు డున్నాడు కాబోలునని,

* శా. పా.— 'గమ్మంగఁ గ్రమ్మంగ' (ఇది పూ. ము. పా) 'గమ్మంగ ఁజిమ్మంగ' తంజ. పా.— సాధువు.

‡ శా. పా — 'టెంకులనట' ('టెంకులనుట' పూ. ము) 'లగుట' తంజ. పా. 'ఒరసి' యని నాసవరణ.

చేరఁబోవుచు; పోయి, ఘన... టెంకులు.— ఘనసార = మిక్కిలి సారముగల, ఘనసారభూజ = కర్పూరపు చెట్లయొక్కయు, మృదు - పటీర = కోమలము లయిన గంధపుచెట్లయొక్కయు, మృగకుల = కస్తూరిమృగ సమూహముల యొక్కయు, సంకుల = జవ్వాజి పిల్లులయొక్కయు, టెంకులు = నెలవులు, అరసి = పరిశోధించి, స్రుక్కి = అలసిపోయి, తద్గంధమహితాంగుఁ = కర్పూరాదుల సుగంధముతో గూడిన మేనుగలవానిని, సుతుని, కానకడలఁ = అడవిప్రదేశములయందు, విచారించి, కానక - అడలఁ = కనుగొనలేక దుఃఖింపగా.

సారంగధరుని శరీరము కర్పూరచందనాదుల సువాసనలతో నొప్పియుండెడి దనియు, అందువలననే రాజనరేంద్రుడా యా సువాసనలుగల తావులలో వెదక ననియు - భా. (పెద్ద పాదములలోని కర్పూరాదులకు గీతములోని ఘనసారభూజా దులతో క్రమముగా అన్వయము.)

'కలయంగఁ' - క్రియావిశేషణము (శ. ర. లో సూ. ని. లో గూడా లేదు.) "కవివరుడు లేచి దిక్కులు కలయచూచి looking all round. కోళ్లు కలయఁ గూసెఁ. The cocks crowed on all sides." (బ్రౌను.)

శ. ర. కర్త 'జడియు' అను క్రియకు 'వర్షించు' అను నర్థము శబ్దార్థ కల్పతరువునందు వ్రాయఁబడియున్నది కాని ప్రయోగము కనఁబడ లేదన్నాడు. ఈసారంగధర ప్రయోగమే కాక 'గిరిసెఁదొల్లిటి దళములు, విరులు జడిసె' అని 'ఆముక్త' (5-130) లో గూడా కనబడుచున్నది. బ్రౌను 'ఆముక్త' పద్యమునే ఉదాహరించి 'వర్షించు' అని యర్థముచెప్పి, పై పెచ్చు 'జడియుట - Also to flower - పుష్పించుట' అని విశేషార్థము వ్రాసినాడు.

క. తలవరులుఁ నెలవరులుం
బోలపరులుఁ వచ్చి యంత భూపాలునితో
‡'మలలందుల సెలగొందుల
శిలసందుల నెల్ల నారసితి మే మెందుఁ. ౨౩౮

‡తా. పా.— 'మలలందుఁ - సెలలందుఁ - శిలలందును... మేమందుఁ.' ('మలలందుల శిలలందుల, సెలగొందుల... మేమందుఁ.' పూ. ము.) నేను గ్రహించినది తంజ. తా. పా.

టీక.— తలవరులున్=తలారులును, †సెలవరులున్=ఆడవిపట్టుల - మర్మము లెఱిగినవారును, పొలపరులున్ = పొలములోని త్రోవడొంకలజాడ లెఱిగినవారును,— మలలందులన్ = కొండలయందును, సెలగొందులన్ = కొండలోయలయిఱుకుతావుల లోను, శిలసందులన్ = పెద్దపెద్ద బండలసందులలోను, ఆరసితిమి. (కాని) ఎందున్= ఎక్కడను, (కానము - అని ఆవతలికి అన్వయము.)

ఉ. కాన' మటంచుఁ జెప్పినఁ గకావికలైన మనంబుతో నర
ణ్యానిఁ గులాంగనాసహితుఁడై యట గ్రమ్మఱివచ్చి కామినీ
మానస రోపమాన సుత శోణిత పంకిల భూమి, నామహీ
జాని భుజానిరాహత విశాలశిలాచయుఁడై పడెన్ వడిన్. ౨౩౯

టీక — కకావికలైన = చెల్లాచెదరైన - మనంబుతో, అరణ్యానిన్ = ఆమహా రణ్యమునందు; — అట గ్రమ్మఱివచ్చి = తొలుత కాళ్లుచేతులు కనబడినచోటికె మరల వచ్చి, కామినీ...భూమిన్ = కామినులకు మన్మథుని వంటివాడైన తన కుమారుని నెత్తురుచేత బురదయైయున్న భూమియందు, ఆమహీజాని=ఆరాజు (రాజనరేంద్రుడు.) భుజా...చయుఁడై = తనబుజములచేత బ్రద్దలుకొట్టబడిన పెద్దపెద్ద బండల గుంపు కలవాడై, (ఆతడు నేలమీద పడుటచేత ఆతని బుజములదెబ్బకు రాళ్లు పగిలిపోయిన వని - భా.)

వ. అప్పుడు. ౨౪౦

— రత్నాంగి కొడుకునుగానక శోకించుట —

క. ఆ కొండి, యీ రెలుంగై
చెక్కులు చెమరించి, నెఱులు చిక్కులు వడి, కా

---

† పూ. టీ.—'సెలవరులు=చోటెఱిఁగినవారు.'

'సెల'వనగా చోటు కావున సెలవరి = చోటెఱిగినవాడు, అయ్యుండవలెనను కొన్నారు. పూ. టీ. వారు. పొరపాటు. సెలవరి - తొలిరూపము 'సెళవరి' (చూ. శ. ర.)

గీ. పొలము చోపుడువెట్ట నన్నెలవరులకు
సెలవొసంగిన నృపమౌళి చిత్తమెఱిఁగి
చెంచులాఖేటకక్రియా చుంచులగుచు'. (శుక. 1-257.)

లొప్పెకిఁ, వసి వాడి, యూర్పుల
వెక్కెం గెమ్మోవి కమలి ‡ విమలాంగియనన్. ౨౪౧

టీక — విమలాంగి = రత్నాంగి, అక్కు = రొమ్ము - ఎండి, ఈరెలుంగు = కంఠస్వరము సన్నగిల్లి, చెమరించి = చెమటపట్టి, కాల్ - పొక్కి = కాళ్లు బొబ్బలెక్కి, ఊర్పుల, వెక్కన్ = వేడిచేత, కెమ్మోవి = ఎఱ్ఱనియధరము, కమలి = వాడిపోయి, అనన్ = ఇట్లనెను.
వెక్క = వేడి - అనుటకు.– (శ. ర. పాఠము)

సీ. 'తరుణ రంభాగర్భదళతాళవృంతంబు
† పైగాలి వెక్కన పలుకఁబాఱె.' (శృం. నై. 2–119)

క. 'పట్టాభిషిక్తుకడుపునఁ
బుట్టి [1] మహారాజ్యసుఖముఁ బొందక కుడువం
గట్టం గల [2] కాలంబునఁ
గట్టా! నీ కడవిపాలు గావలసెఁ గదా. ౨౪౨

క. ఎట్టోర్తు నన్న నీ వీ
కట్టిఁడి యగు దొడ్డరాజు కడుపున నేలా
పుట్టితివి? పేదకడుపునఁ
బుట్టిన నొక కొంతకాలము సుఖింతువుగా. ౨౪3

ఆ. వె. నిను వధించినట్టి వెనుక నయ్యాశరీరి
పలుక కుండె నేమి? పలికె నేమి?
నీవు చచ్చు వెనుక నామృపాచిత్రాంగి
పొలియ కుండె నేమి? పొలిసె నేమి? ౨౪౪

‡ శా. పా.– 'వికలాంగముతోన్' (ఇది పూ. ము. పా.) 'విమలాంగియనన్' తంజ. పా. మూఁడు ప్రతులలో నున్నది.

'వికలాంగముతోన్ - పట్టాభిషిక్తు కడుపునఁబుట్టి' అని అవతలి పద్యముతో పూ. టీ. కర్త లెట్లన్వయించు కొన్నారో?

† 'పైగాలి - సోఁకిన' అని శాస్త్రిగారి మూలము. 'పైగాలి - వెక్కన = ...గాలియొక్క వేఁడిమికే' అని వారిదే టీక.

1 పాఠాం.— 'మహీం.' 2 'ప్రాయమ్మున.'

టీక.— అశరీరి = ఆకాశవాణి, వృషాచిత్రాంగి = అబద్ధాలమారియైన - చిత్రాంగి. ['అశరీరి' ఇందు స్త్రీత్వ వివక్షలేదు.]

సీ. సంపెంగనూనె వాసనలఁ బొంపెక్కిన
యలకలా యివి కూర్మి తళుకు మొలక ?
చిట్టాడునాఁడు నాచిటికెనవ్రేలు వట్టు
చేతులా యివి ముద్దుఁజిన్నికూన !
ఘలుఘలు మని యందియలు మ్రోయ నడయాడు
నడుగులా యివి ప్రోదియనుఁగుఁజూల !
ప్రేమ నా చన్నిచ్చి పెంచిన నీమేని
నెత్తురా యిది పూప నెనరుపట్టి !
గీ. యనుచు నట రాలి యున్నట్టి యతనికురులు
కరచరణఖండర క్తపంకములు మనుత
నెత్తి యక్కునఁ జెక్కున నొత్తుకొనుచు
నిందుముఖి యేడ్చెఁ గోయిల లెల్లఁ గదియ. ౨౮౫

టీక:— తళుకు మొలక, చిన్నికూన - అనునవి ప్రేమాతిశయమును తెలుపు సంబోధనలు. 'కోయిల లెల్లఁగదియన్' అనుటచేత ఆమె కంఠధ్వని కోకిలస్వరము వలె నుండెనని - భా.

†వ. అంత మూర్ఛాక్రాంతుం డైనమహీకాంతుం డొకకొంత తడవునకుం దెలిసి సంతాపంబున. ౨౮౬

— రాజనరేంద్రుని పశ్చాత్తాపము —

ఉ. 'ప్రేయసిమాట యట్లు చెవిఁ బెట్టి వృథా కరపాదహీనునిం
జేయుట కాక [1]జీవ మెడసేయఁగ వచ్చితి నంచు దాఁగితో?

---

†కొన్నిప్రతులలో లేదు.

[1] శా. పా.— 'జీవ మెడఁజేయఁగ.' ('జీవ మెరజేయఁగ.' పూ. ము. పా.) ధాతువు 'ఎడసేయు'గాని 'ఎడఁజేయు'— 'ఎడంజేయు' కాదు.

సీ. "ఈరూపుతో మనకెడ సేయనే తెంచి, నదియొతొల్లి యునొక్క యసురజంత,
జనకనందనకు రామునకును నెడ సేయఁగడంగి వచ్చుట వినఁబడుచునుండు."
(కళా. 3-177.)

నాయపరాధ మిం కిట మనంబున [2]సైఁచియు పల్కవోయి రా
వోయి కుమారయొందడఁగితోయి' యటం చెలుగెత్తిచీరుచున్.

టీక.—జీవము + ఎడసేయుగన్ = ప్రాణముతీయుటకు.

సీ. 'పరరాష్ట్రమున కైనఁ బాటిపో బెదరించి
యిట్టట్టు గాసి చేయింప నైతిఁ,
ద ప్పొప్పు శోధించి తరువాతఁ † జెప్పెద
నంచు నేటికిఁ జెఱ నుంచ నైతి,
సుఖముల నందిచ్చు సుతుఁడు గల్గఁడు గాక
లలన లేయరు దని తలఁప నైతిఁ,
బదరి కార్యము సేయుపరుషవర్తనుఁడు వి
పన్నుఁ జే నను నీతి యెన్న నైతిఁ,
గీ. గూడు చవి యని యిఁక తినఁ గూడు నాకొ?
తనువు త్యజియింతు' ననుచు వింతనువు మీఱ
గుండు మెడఁ గట్టి భూభుజంగుండు నిండు
చెఱువులోఁ బడఁ బోఁగ నచ్చెరువు గాఁగ. ౨౮౮

టీక.— లలన లేయరుదు = స్త్రీలకేమి భాగ్యము= కావలసినంతమంది దొరుకు దురు, భూభుజంగుండు = భూపతి.

—౧ ఆకాశవాణి సారంగధరుని క్షేమవార్త తెలుపుట. :—

చ. పలికె రయంబునం [1]జదలుపల్కుల చిల్కలకొల్కి యంత 'హా!

---

[2] శా. పా.—'సైరిచి.'

భాషలో 'సైరించు' అను క్రియయున్నది గాని 'సైరిచు' అను క్రియలేదు. సైరణకు - ఇంచుక్కుపరమయి యేర్పడినరూపము 'సైరించు' ఇంచుక్కులోని అను స్వారములోపించి 'సైరిచు' 'అంగవిచు', 'పల్లవిచు' అను రూపములేర్పడుననుకొనుట భ్రాంతి.

[1] శా. పా.— 'చదలి'

పూ. ము. లో 'చదలుపల్కుల...' అని యున్నది. అది తప్పనుకొని శాస్త్రి గారు 'చదలి' అని దిద్దినారు. దిద్దుట పొరపాటు. చదలు - ఔపవిభక్తికము కాదు. భాషలో 'చదలుకాఁపు' - 'చదలుమానికము' 'చదలేఱు' అనురూపములే గాని, చదలికాపు - చదలిమానికము - ఇత్యాది రూపములు లేవు.

నిలు నిలు రాజ యిట్లు దగునే త్యజియింపఁ? బురారిపట్టియై
యలరినమత్స్యనాథుఁ డనునట్టి మహాత్ముని దండ నీకుఁగా
దెలిసుతుఁ†డున్నవాఁడిపుడు; దీమస మేది తలంక నేటికిన్? ౨౪౯

టీక.— చదలు పల్కులచిల్కులకొల్కి = ఆకాశవాణి, పురారిపట్టియై - అలరిన = ఈశ్వరపుత్రుఁడై యొప్పిన, దీమసము + ఏది = ధైర్యముచెడి, తలంక నేటికిన్ = భయపడుట యెందుకు?

ఉ. మేరుగిరీంద్రచాపుని యమేయకృపారసపూర్ణదృష్టి నీ
కూరిమిపట్టిపైఁ గలదు, కొంచెములోననె కాయసిద్ధికిం
గారణ మున్న, దాతనికిఁగా మదిఁ గుందకుఁ, డీ యనిత్య సం
సారమిదేమిబ్రాఁతి? ధర శాశ్వతుఁడై మను నాతఁ డున్నతిన్. ౨౫౦

టీక.— కొంచెములోననె = త్వరలోనె, కాయసిద్ధికిన్ - కారణమున్నది = ఆతఁడెప్పటియట్లు శరీరము గాంచి - మహిమలనుగూడా పొందవలసినది యున్నది. అని...బ్రాఁతి = శాశ్వతముగాని యీ సంసారమేమి లెక్క? ఆతఁడు, ఉన్నతిన్ = మహానుభావతచేత, ధరన్ = ఈ ప్రపంచమునందు, శాశ్వతుఁడై మనున్ = నాశము లేనివాఁడై యుండును.

క. ఎక్కడిసుతు లెక్కడిసతు
లెక్కడితలిదండ్రు లెవరి [1] కెవ్వరు కొన్నా
ళ్లక్కఱపడి తిరుగాడుదు
రక్కట! యిది యెంత మాయ యని [2] యెఱుఁగవుగా.

క. మరు లింత దగునె నృపతికి!
ధర పాలనసేయకునికి ధర్మం బగునే?
సరగునఁ దిరిగి పురంబున
కరుగుము చింతిలక మానవాధిపతిలకా. ౨౫౧

టీక.— మరులు = పుత్ర - మోహము.

---

† శా. పా.— 'ఉన్నవాఁడు - కడు.'

[1] శా. పా.— 'కెవరౌరో' 'ఁగరుగా'

ఆ. వె. అతఁడు కరపదద్వయమ్ములు వచ్చి నీ
కడకు వచ్చి చూడఁగలఁడు మీఁద
నధిప నమ్ము, దీని కనుమాన మేమియు
నింక వలదు; వగల నింకవలదు. ౨౫౩

టీక.— వగలన్ = దుఃఖముచేత, ఇంకన్ - వలదు = కృశింపనక్కఱలేదు.

క. నావుడుఁ దహాతనా వీడ్కొని
దైవారినవేడ్క రాజధానికి [1] మగుడన్
దేవియుఁ దానును నరిగి మ
హీవల్లభుఁ డచట రాజ్య మేలుచు నుండెన్. ౨౫౪

—♦ సారంగధరునికి కాలుసేతులు మొలుచుట ♦—

వ. అంత నచ్చట మత్స్యనాథుండు నరేంద్రనందను నొక్క మంచిమంచెపై నుంచి నిచ్చలుఁ గృపాలుండై గోపాలుండు నిచ్చల మగుభక్తిని దెచ్చి యిచ్చుపాలు సగపాలు బాలునిపాలు గావించి పోషించుచు నధ్యాత్మజ్ఞానోపదేశం బొసంగం దలంచి యత్యంత నిష్ఠాసనాసీనుం జేసి యోగాసన బంధవిశేషంబులు రేచకపూరకకుంభకంబుల విధంబులును రాజయోగ హఠయోగ లయయోగ మంత్రయోగ లంబికాయోగంబు లాదిగాఁగల యోగంబుల వృత్తాంతంబులం దెలిపి యభ్యాసంబు సేయింపం గతిపయదినంబులకుం బనుపడి యోగానందుం డై యుండం జూచి సమీచీనయోగసమాధిగాఁ దెలిసి కరచరణాభ్యుదయసంపత్సంపాదన సమయం బిదియని యతం డూర్ధ్వదృష్టిం జక్కం జూడకుండుటఁ బైకి నొకయఖండ గండోపలం బెగయవైచి 'యిది తప్పక చూడుమా చూడ కున్నం జూడాతలంబునం బడు' ననినం దనదృష్టి మరల్పక చూచుచుండఁ గొంతకాలంబునకు. ౨౫౫

టీక.— రేచక = శ్వాసము విడుచుట, పూరక = శ్వాసమును పూరించుట, కుంభకంబు = శ్వాసమును ఓగబట్టుట, అను ప్రాణాయామ మార్గముల - విధంబులను, అఖండగండోపలంబు = పెద్దబండ, చూడాతలంబునన్ = తలమీద.

---

[1] శా. పా.— 'వేగన్.' (ఇది పూ. ము. పా.) 'మగుడన్' అని తంజ.పా.

చ. మొలక లొకింత గానఁబడి, మోసులు మెల్లన వెళ్ళి, సోగలై
నెలకొని, వ్రేళ్లు గోళ్లును జనించి, చొకారము లై, మిటారి కెం
†దలిరుకు బొమ్మ గట్టి, యలతమ్ముల యెమ్మెలు చూఱవట్టి, యిం
పలరఁగ వచ్చె వాని కిరవై తగ వింతగఁ గాళ్లు సేతులున్. ౨౫౬

టీక.— మోసులువెళ్ళి = మోవులెత్తి; చొకారములై = మనోజ్ఞములై, కెందలిరుకుబొమ్మగట్టి = ఎఱ్ఱనిచిగుళ్ళను తిరస్కరించి (= పోలి) తమ్ములయెమ్మెలు = కమలముల విలాసములను, చూఱపట్టి = కొల్లగొని, (బొమ్మగట్టు - చూఱవట్టు - ఉపమావాచకములు)

గీ. కాంచి యపుడు ప్రమోదించి మంచె దించి,
నడవఁగా లేకయుండెడు నాతనికిని
దనకరము లిచ్చి హారుపట్టి యొనరఁబట్టి
యల్ల నడుగిడఁ జేసెఁ ‡బా టడఁగఁజేసి. ౨౫౭

టీక.—పాటు - అడఁగఁజేసి = శ్రమతీర్చి.

---

† శా. పా.— 'కెందలిరుల బొమ్మగట్టి.' ('తలిరులు' పూ. ము.) 'తలిరుకు' తంజ. పా. (పాఠాం.— 'తలిరుల సొంపు నింపెసఁగి తమ్ముల తమ్ముల మాడ్కి మీఱి పెం'.)

బొమ్మగట్టుట తలిరులకుగాని తలిరులను కాదు. 'తలిరుకు' అనుట 'నఃకా' సూత్రమునకు విరుద్ధము కావున శాస్త్రిగారు 'తలిరుల' అన్నారు. ఇక్కడనే కాదు. గొ. హరి. (పు. 138) లో 'కంతుసంకుకు బొమ్మగట్టిన గళము' అన్న పూర్వపాఠము ను 'కంతు సంకున' అని దిద్దియున్నారు. గొప్ప సాహసము. 'బొమ్మకట్టుట' (= బొమ్మ పెట్టుట.) షష్ఠ్యంతముల మీదనే గాని సప్తమ్యంతముల మీద కనబడదు. కొన్ని ప్రయోగములు.—

(1) ద్వి.—'కట్టెఁడి మరునకు గట్టిగా బొమ్మ - గట్టితివేని.' (విష్ణు. ఉ. 4.)
(2) చ. 'దేవతానటీ, మణులకు బొమ్మ పెట్టుక్రియ.' (రామా. 2 ఆ).
(3) సీ. 'పేదరక్కముకు బొమ్మ పెట్టువారు.' (విక్ర. 5 - 124.)
('పే దర్కికిని' అని 'వావిళ్ళ' పాఠము?)
(4) గీ. 'గురువునకు బొమ్మ పెట్టి చేకొంటి కీర్తి.' (శశాంక - 5-96.)
(5) ఆ. వె. 'గట్టు చేరినంతఁ బుట్టివానికి బొమ్మ
గట్టుసామ్యమాయెఁ గదవె చెలియ.' (రాధికా. 3-38).

‡ శా. పా.—'పాటగుటఁ జేసి' ('పాటు = వాసి' (కుదురుపాటు)' అని పూ. టీ) 'పాటడగ జేసి' అని పూ. ము. పా.

సీ. జుట్టుఁవ్రేళ్ళను రెండుఁ బట్టించి నడిపింపఁ
దలఁకుచు రా లేమి బలిమిఁ దిగుచుఁ,
దనచేతినిడుదలాతపుఁగోల యందిచ్చి
మెల్లమెల్లనె కొంత మెలఁగఁ జేయు,
నవలంబ ముడిగి రమ్మన నా ల్గడుగు లేఁగి
పడఁబోవ గ్రక్కునఁ బట్టి నిలుపుఁ,
జనుదెంచి బిసబిస దను నంటుకొ మ్మని
వచ్చిన నగుచు నవ్వాలని కరుగు,
గీ. నాఁడునాఁటికి నీరీతి నడవ నేర్పఁ,
గొన్నినాళ్ళకు నలవడి కొంకు దీఱి
లెస్సలై కరపదములు లీలఁ దనరఁ
† బ్రేమఁజౌరంగి యనియెడి పేరొసంగి. ౨౫౮

---

† శా. పా.— 'ప్రేమ - సౌరంగి' ('సారంగి' తంజ. పా)

సరియైన రూపము 'చౌరంగి' — "అరుదారఁ జౌరంగియను నామమొసఁగి" (నవ. పు. 96) "కలిగిన తన శిష్యగణములకెల్లఁ, బెద్దగాఁ జౌరంగిపేరిటి సిద్ధి, పద్దిచ్చి' (శం. సారంగ. పు 115) "సారంగధరుఁడును జౌరంగి యనెడు, పేరువహించి" (కూ. తి. సారంగ. పు. 45) కావున 'సౌరంగి' - 'సారంగి' పాఠములు తప్పులు. 'చౌరంగి' అని పేరు పెట్టుటలో గొప్ప విశేషము కద్దు.—

'చౌరంగ్' హిందుస్థానిపదము, జంతువుయొక్క నాలుగు పాదములను ఒక్క వ్రేటున తెగవేయు మృగయాకౌశల మని యర్థము. ఈయర్థము, 'ష్రేక్స్ రాయల్ డిక్షనరీ' అను నిఘంటువులో ఇట్లు వివరింపబడి యున్నది.—

" चोरङ्ग, एक कसरत जिसमें जान्वरकी चारो पैर एक हातमें उडाते है.

A practice of the sord exercise cutting of the four legs of an animal at one blow".

'చౌరంగ్' మనకావ్యములయందును వర్ణితమయ్యేయున్నది.—

గీ. 'నీరముంచిన సొరకాయ నెగసినట్లు
పేరుకొనివైచు తెల్లంటి చీరవోలె,
నుంకు చెందువిధంబున, నుత్తరించు
తములపాకు నిక్కడుక్రియ, దాఁటెనిట్టి.

టీక.— జుట్టువ్రేళ్ళను = చూపుడువ్రేళ్ళను, లాతపుఁగోల = సన్న్యాసి చేతిదండము, అవలంబముడిగి = తన చేతి యాధారమువదలి, అలవడి = అలవాటుపడి, కొంకుతీఱి = జంకువదలి.

ఉ. సద్గుణరాశి యై తనరుసాత్త్వికమౌళికి వత్సలత్వసం
పద్గరిమన్ సమస్తమణిమంత్రమహౌషధవస్తు లిచ్చి శుం
భద్గతి †సిద్ధయోగికుల పట్టము గట్టి కృతార్థుఁ జేసినన్
దద్గురునాథుమాట జవదాఁటక నిశ్చలభక్తియుక్తుఁ డై. ౨౫౯

టీక.— సిద్ధయోగికుల పట్టముగట్టి = ఔషధ సిద్ధులగు యోగిసమూహమునకు మేటిని కావించి.

గీ. కాయసిద్ధి వచస్సిద్ధి గలిగి యతఁడు
చెలులకాంక్షలు క్షుత్పిపాసలును లేక
పట్టినది యెల్ల బంగారుగట్టు గాఁగ
మెట్టినది యెల్ల నిధియు నై మెలఁగుచుండె. ౨౬౦

టీక.— కాయసిద్ధి = జరారుజలులేని దివ్యదేహము, ('జరయుఁ రుజయును - జెనకంగా వెఱచు మమ్మ సిద్ధుల మగుటన్ - మను - 1 - 74.) వచస్సిద్ధి = వ్యర్థము కానివాక్కు. మెట్టినది = అడుగుపెట్టిన ప్రదేశము, నిధి=ధనముపోసియుంచినతావు. (A treasure.).

వ. 'ఇవ్విధంబున వెగసినయుత్తి నాలుగు కాళ్ళునుం ద్రెవ్వ నొక్కఁమ్మున వేసి.' (ఉ. హరి. 4-29.)

మ. 'హరిణంబొక్కటి కుక్కతండముఁ బుళిందానీకమున్ ద్రోచి, యు
ర్వరఁ గాలూఁదక దాటనేటలవికిన్, వాహంబు నడ్డంబు నూ
కి రసావల్లభుఁడేసె భల్లమున నింకన్ గాళ్లుజోడించుచో
గొరిజల్ నాలుగుఁ ద్రెవ్వ, సేనవొగడెన్ గోదండపాండిత్యమున్.' మను—4-44.

చౌరంగ్ - అనగా నాలుగును నరుకుట. (కాళ్లుచేతులు) నాలుగు - నరుకబడినవాడన్న యర్థములోనే సారంగధరునకు 'చౌరంగి'యను పేరు పెట్టబడినది.

† శా. పా.— 'సిద్ధయోగకుల పట్టముగట్టి.' (ఇది పూ. ము.పా.) పట్టముగట్టుట 'యోగి' కులమునకుగాని 'యోగ' కులమునకు కాదు. 'యోగము' ధర్మము; 'యోగి' ధర్మి. ధర్మ - ధర్మిభేదము తెలియదు. (చూ. ౨—౧౭౨. లో 'వియోగ లోకంబు'.)

—♦ యోగియై సారంగధరుడు తలిదండ్రుల దర్శించుట ♦—

గీ. ఉండి యొకనాఁడు తమవార లున్నకడకుఁ
బోయి రావలె నని బుద్ధి పొడమి వేఁడు
కొనె గురుని; నాఁ గదా వివేకులకు నెల్లఁ
దల్లిదండ్రులు [1] మఱవఁగాఁ దగనివారు. ౨౬౧

గీ. గురునిపంపున సంతోషభరితుఁ డగుచు
పాదుకలు మెట్టి తలిదండ్రిపజ్జఁ దలఁచెఁ,
దలఁచినప్పుడె పోయి ముంగలను నిలిచె;
నిలిచినప్పుడె విస్మయాన్వితు లగుచు. ౨౬౨

టీక.— పాదుకలు - మెట్టి = పావుకోళ్ళు తొడిగి, తలిదండ్రుల, [2]పజ్జన్ = పార్శ్వప్రదేశమును. (నేను మా తల్లిదండ్రుల యొద్ద నుండవలెను, అని) తలఁచెన్. (యోగుల పాదుకలు తలచినచోటికి తీసికొనిపోవు ప్రభావము కలవి. వానిని 'యోగవాగ' లందురు.) విస్మయాన్వితులు = ఆశ్చర్యముతో కూడినవారు.

సీ. 'మా నేరమి మనంబులో నుంప కిటు వచ్చి
తకట- అగలయట్టి యనుఁగుఁబట్టి,
యాకాశవాణి వాక్యంబుచే బ్రతికి నీ
కెదురుసూచితిమి సు మ్మిన్నినాళ్ళు,
మావంటిభాగ్యసంపన్నులు లేరుగా!
క్రమ్మఱ నినుఁ జూడఁ గలిగెఁ, గాన
నీశ్వరాంశంబ వౌరా దీవు; గాకుండిన
మనుజమాత్రున కింతమహిమ గలదె?'

---

1 శా. పా.— 'మఱవరాఁదగనివారు.' - అంటే అర్థమేమో? ఏమో, పూ. ము లో నున్నది గనుక శాస్త్రిగారును, శాస్త్రిగారిని నమ్మి వావిళ్లవారును 'రాఁదగనివారు' అనియే అన్నారు. సరియైనపాఠము తంజ. ప్రతిలో నున్నది.

2 పూ. టీ.— 'పజ్జన్ = పార్శ్వమునందు.'
'పజ్జన్' ద్వితీయావిభక్తి గాని - సప్తమి కాదు. తలిదండ్రుల పజ్జయందు తలఁచె, ననుట సరికాదు.

గీ. యనుచు మొగములు దెలిసి, దేహములు పొంగి
పలుమఱును గౌఁగిలించుచుఁ, బాణిపాద
తలము లలముచుఁ, దలిదండ్రు [1]లలరిరపుడు
వారివేడుకలకు మితి మేర గలదె? ౨౬౩

టీక.— మొగములు, తెలిసి = ప్రసన్నములై, అలముచుఁ = అంటుచు, అలరిరి = సంతోషించిరి.

ఉ. ఇక్కరణిన్ సుహృజ్జనము లెంతయుఁ గన్నులఁ గప్పుకొంచు బే
రక్కజుఁ బూజ సేయ నతఁ †డక్కడఁ గొన్నిదినంబులున్న, 'నా
చక్కనియన్న యీధరణిచక్ర మశేషము నీవయేలు; నీ
చక్కి భుజించుచుండెదము సౌఖ్యముతో' నని తండ్రి పల్కినన్.

గీ. "నాగురుం డైన యలమత్స్యనాథుతోడ
'నిడిగొ మావారిఁ జూచి వచ్చెద' నటంచుఁ
బ్రార్థన మొనర్చి వచ్చిన రాక గాని
రాజ్యభోగేచ్ఛ వచ్చిన రాక గాదు. ౨౬౪

సీ. సర్వ సర్వంసహా నిర్వాహక ఖ్యాతి,
కాయసిద్ధిఁ బోసంగఁ జేయఁ గలదె?
యంగనా దృఢ కుచాలింగ నానందంబు,
ప్రాయంబు తిరముగాఁ జేయఁ గలదె?
గంధసింధుర ఘటా గంధర్వ భట సేన,
సిద్ధ క్రియలు గల్గఁ జేయఁ గలదె?
దివ్యరత్నావళీద్రవ్యరాశిసమష్టి,
‡ జీవద్వచః ప్రాప్తిఁ జేయఁ గలదె?

---

1 శా. పా.— 'లలమినపుడు' (ఇవి పూ.ము. పా) అర్థమెట్లో? పూ. టీ. లేదు. 'అలరిరపుడు' తంజ. పా.

† శా. పా.—'డందుల'

‡ శా. పా.— 'జీవద్వయః ప్రాప్తి' (=చావులేని యాయుస్సుయొక్కలబ్ధిని' పూ. టీ.)

గీ. యిన్నియును గల్గె గురుకృపాదృష్టివలన;
యోగలీలాసుఖముకన్న నొకఁడు సుఖము
గలదె?' యని † జ్ఞానమార్గంబు దెలిపి వారి
ధన్యులుగఁ జేసి ‡ చౌరంగి దయఁ జెలంగి. ౨౬౬

టీక.— సర్వ...ఖ్యాతి = సమస్త భూమండలమును ధరింపగలవాడన్న పెద్ద పేరు.— గంధ...సేన = మదపుటేనుగుల గుంపులు - గుఱ్ఱములు - బంట్లు - మొదలగు సేన. - దివ్య...సమిష్టి = శ్రేష్ఠములయిన రత్నముల యొక్కయు - విస్తారమయిన ధనముయొక్కయు మొత్తము, జీవత్, వచః ప్రాప్తిన్ = ప్రాణవంతమయిన వాగ్లాభమును, (ఏమాట అంటే ఆమాట జరుగుట.) చేయఁగలదె = కలిగించగలదా?

గీ. 'వంశకరుఁ డైనసుతుఁ డుద్భవంబు నొందఁ
గలఁడు మీకొకఁ' డని యనాగతముఁ దెల్పి,
'వచ్చి తడవయ్యె నింకఁ బోవలయు గురుని
యొద్ద' కని తల్లిదండ్రుల నుపచరించి. ౨౬౭

ఉ. అచ్చటు వాసి యాశివపదాంబుజభక్తిధురంధరుండు మున్
వచ్చిన[1] యట్లయేఁగి, గురునాథునకుం బ్రణమిల్లి నిల్చినన్,
వచ్చితె యన్న 'రాజ్యవిభవంబులు హస్తగతంబు లైనచో
మెచ్చు గదన్న? నీకుఁ బ్రతియెవ్వరు జ్ఞానమహత్త్వసంపదన్?'

చ. అని గణుతింప సద్గురుకులాగ్రణి సేవలు[2] చాలఁ జేసి, దీ
వనలు వహించి, పుణ్యు లగువారలకుం దనదివ్యమూర్తిఁ గుం
భినిఁ గనిపించుచున్, దనదుపేరు దలంచినవారికిన్ యశో
ధనములు గల్గఁ జేయుచు సదా యతఁ డుండుఁ జిరాయురున్నతిన్.

క. సారంగధరుచరిత మె
వ్వారుం జదివినను వినిన వ్రాసిన సౌభా

---

† శా. పా.— 'యిట్లు జ్ఞానంబు.'; 'జ్ఞానమార్గంబు' తంజ. పా. ఉచితతరము.

‡ శా. పా.— 'సౌరంగి' ('సారంగి' పూ. ము.) 'చౌరంగి' సరియైన రూపము. (చూ. ౨౫౭ పద్యము క్రింద.)

1 శా. పా.— 'తోవనేఁగి' 2 'సేవనుజాల'

గ్యారోగ్యపుత్త్రపౌత్త్ర
శ్రీరత్న[3]ధనాభివృద్ధిఁ జెలఁగుదురు సుమీ. ౨౭౦

క. ‡ కలహారంభణ కౌతూ
హాల పులకిత భుజపరాక్రమార్జిత నానా
జలదుర్గ వనీదుర్గ
స్థలదుర్గాహార్యదుర్గ సామ్రాజ్యనిధీ. ౨౭౧

ఉ. క్ష్వేళగళైకలాంఛన విజిత్వర శుభ్రయశోవిశాల ధా
రాళగళన్మదద్విప విరాజిసభాభవనాంగణా ధనా
వేళగరిష్ఠదాన పదవీపరితోషిత కాశి గౌతమీ
చోళకవిద్విజస్తుతివచోలగచోలగమానభంజనా. ౨౭౨

భుజంగప్రయాతము

అరాతిక్షమాభృద్భిదాంచత్కృపాణా
నరాధీశ్వరాకారనాళీకబాణా
స్థిరానందనా రామసేవాధురీణా
విరాజచ్చతుష్షష్టి విద్యాప్రవీణా. ౨౭౩

గద్యము. ఇది శ్రీసూర్యనారాయణవరప్రసాదలబ్ధ ప్రసిద్ధ వాగ్విభవ సుధాసారజనితయశోలతాంకూర చేమకూర లక్ష్మణామాత్యకుమార సమారాధితబుధసమాజ వేంకటరాజప్రణీతంబైన సారంగధర చరిత్రంబను మహాప్రబంధంబునందు తృతీయాశ్వాసము.

ఇది శ్రీకింకిణీంద్రఘుటాపంచాననేత్యాద్యనేకబిరుదవిఖ్యాతవిద్వత్కవీశ్వర తిరుపతి వేంకటేశ్వరకృపాపాత్రచ్ఛాత్ర కాశ్యపసగోత్ర దీపాలాన్వయపవిత్ర సరస్వతీనృసింహపుత్ర రాజలక్ష్మీకళత్ర ప్రౌఢప్రబంధపఠనరచనాధురీణ పిచ్చయశాస్త్రి ప్రణీతంబును, 'జితకాశి' నామకంబును నగు సారంగధర చరిత్ర టీకయందు తృతీయాశ్వాసము.

సారంగధర చరిత్రము
సంపూర్ణము

---

3 'జనాభివృద్ధి'

‡ ఈ పద్యము 'విజ'లో ద్వితీయాశ్వాసాంతమున నున్నది. తక్కిన రెండుపద్యములును తృతీయాశ్వాసాంతమున నున్నవి.

౭౯౭ మొదలు ౫౨౦ వరకు తెనాలి భారతీ ప్రెస్సనందు ముద్రింపఁబడియె 1942.

పునస్సమీక్ష

గ్రంథము ముద్రణమయినతరువాత మరల పరిశీలించుటలో కొన్ని మార్పులు కూర్పులు స్ఫురించినవి. వానినిక్కడ తెలుపుచున్నాను.

ప్రథమాశ్వాసము

౨౧ వ పద్యములో, హర్షబాష్పములు ధారాళములనియు, పులకాంకురములు నారాళములు (= వంకరకానివి - చక్కగా నిక్కినవి) అనియు గ్రహించునది.

౨౨. తేలుకుట్టినవానికీ, పురుగుముట్టినవానికీ, ఒక్కొక్కప్పుడు గాలిసోకుటయు కలదు. అందువల్లనే ఈ పద్యమున విషవైద్యము - భూతవైద్యముకూడా చెప్పబడినవి.

౨౪. అంగరంగవైభవములు-ప్రాచీనకాలమున 'అంగరంగభోగములు'. "దేవడ్లకు అంగభోగ రంగభోగ ధూప దీప నైవేద్య తాంబూలాలకు."

(చూ. రాజనరేంద్రసంచిక. పు. ౬౦.)

౩౪. 'గర్భోక్తి' కొక్క ప్రయోగము.— సీ. 'ఒక కొన్నితిథులు గర్భోక్తి చాతుర్యంబు, మెఱయ నేకాంతంబు మేలమాడు.' (కా శీ. 4-198)

౪౦ లో.— కరములు - తమి - రాగంబు - రేక - బింబము - అంకము - సారంగధరుడు, అను పదములచేత చంద్రుడును; (ముద్దు) 'కురియంగ' అనుటచేత, అమృతమువర్షించుటయు; (తంద్రి) 'ఉప్పొంగఁగ' అనుటచేతను సాగరుడు; సునూక్ష్మముగా ధ్వనితములు.—

'తామరమోము' ఉపమానపూర్వపద కర్మధారయము. 'చిగురుఁగేలు' వంటి సమాసము.

౬౭ లో, 'గిబ్బ' అను క్రియ 'చంపు' అను నర్థమున ప్రయుక్తమై యున్నది. నిఘంటువులలో లేదు. అది 'గెబ్బ' అయ్యుండునేమో ? 'గెబ్బ = చంపు' (సూ. ని.) 'విజ' లో 'గెబ్బ' - గెంటు- అనే యర్థమున వాడబడినది. 'ముబ్బ నుబ్బ గెబ్బ బిబ్బోకవతివేణి' (౧-౮౪.)

౭౯.- 'సంకుఁదోమ' ఇది జాతీయమేమో ?

౯౨. 'పేరువేర' కు ప్రయోగాంతరము.- "తనకు నగ్గోవుల పేళ్లను లక్షణంబులు నేర్పడ నెఱింగించుచుండఁ బేరువేర వత్సంబులు వత్సతరంబులు... మొదలైన గోవిశేషంబుల నాలోకించుచు." (భా. అర. 5-376.)

౧౦౬ లో, పూ. టీ. మీద ఆధారపడి 'ఉరియలుఁగా యనన్ = ఉరి గోలలా అన్నట్లు' అని టీక వ్రాసితిని. కాని ఉరిగోలకు 'ఉరియలుఁగు' అను వ్యవహార మగపడలేదు. కావున 'ఉరియలు - కా - అనన్ = ఉఱియలు కదా (= ఇవి దిట్టతనము కలవి కదా-) అన్నట్లు' అని చెప్పుట ఉచితమని తోచినది. ('ఉఱియ = దిట్టతనము గలవాడు. ధృష్టుఁడు'- శ. ర.) అందువల్ల 'పరియలుగా- మురియలుగా- నురియలుగా' అనునదే సరియైన పాఠమగుచున్నది. కవి 'ఉఱియ' నే 'ఉరియ' అన్నాడు.

౧౩౦ లో, 'వచ్చెనిటు ప్రేమ' అనునది సాధుపాఠమనియు, ఆ పాఠము వ్రాతలలో 'నిఱుప్రేమ'గా మారినదనియు ఊహింపదగి యున్నది.

౧౩౫లో, 'చిత్రమంజిమన్, అయమ్మె = మంగళ (కర) మ్మె' అనియును చెప్పనగునేమో?

౧౩౬లో 'గయ్యాళి'ని 'చిలుకతేజీ'కి విశేషణముగా చెప్పుట యనుచితతరమని తోచినది. (గంధకర్త. ౭. ౧౭౦ లో చిలుకలను 'మరు కరాళి తేజీలు'గా చెప్పి యున్నాడు.

ద్వితీయాశ్వాసము

౬౩. 'చనుమానముతోడన్' అనుటలో 'బహుసంభావనతో' అన్న ధ్వని యున్నది.— 'చనుమానము' అనుట కొక్క ప్రయోగము.—— "పానకమందుఁ బుల్ల వలె బండితకోటుల కిచ్చువేళ నే,మానవుఁడైనఁగాని చనుమానమునన్ బహుమానమందు నన్, న్యూనతగల్గఁజేయుటకు నూల్కొను' (నానా - సం.) 'చనుమానము పరిశుద్ధ మయిన వ్యావహారికపదము' (మా. ము. పా. దేవీభాగవతము ఉపోద్ఘాతము. పు. 17.)

౭౪. సంభ్రమము=చుట్టులు చుట్టులు తిరిగి వ్యాపించుట. "సంభ్రమః - Turning round." (ఆప్టే.)

౧౦౯. నాలుగవపాదమున అఖండయతి, వెంకటకవికి సమ్మతమే.

౧౭౫ లో, పూ. టీ. తప్పుదారినిబడి, 'రక్తిమను, నీ కనులయందెందుకు చేర్చె దవు' అన్నాను- 'రక్తిమను నాకనులయం దెందుకుచేర్చెదవు = నాకెందుకు కోపము తెప్పించెదవు ? నాకు కోపతాపములు లేవకుము' అనుట యుచితము.

౧౩౩.- 'పైకొకవిడిచి చనియెన్ = పైకొనక వదలిపెట్టిపోయెను' అని యర్థాంతరము.

౧౪౯. [1] ప్రశ్నార్థమున 'ఎక్కడ' కళ యనుట కొక్క ప్రయోగము.—
'మిమ్మెళ్ల మూఁకలు సని యెక్కడెక్కడయని తలపడినన్—' (విరాట. 4-3)

౧౬౧. 'నోరారమాటాడు' అనుట కొక్క చక్కని ప్రయోగము.—

సీ. 'నోరారమాటాడు గారాబుచుట్టంబు
నొండేని యెందు లేకుండుటయ్యె.' (యుగంధర. పు. 17.)

౧౭౮. తురకలు నెలపొడుపును 'చందు' అందురు. వారు చందు (సందు) చూచి పీర్లపెట్టెలు దింపుదురు. దానినిబట్టి 'సందుచూచి పెట్టెలు దింపుట' (సమయము కనిపెట్టి కార్యమునకుద్యమించుట) లోకమున సామెత అయినది.

౧౯౬. 'నివాళిగ' అనుటకంటే 'నివాళిక' యనుట సరసము; శబ్దాలంకార నిర్వాహకమున్ను.

౧౯౯. 'ఊనమైనట్టి మైలన్ = హీనమైన మాసినగుడ్డను' అనియును చెప్పవచ్చును.

౨౦౩. మంతురుల్ = మాంత్రికులు (భగవదుపాసకులు) అనియును.—
'మంత్రి = మంత్రమును జపించువాడు' అనుటకు.—
'తత్త్వలక్షం జపేన్నిత్యం, మంత్రీ నిశ్చలమానసః
తావత్సహస్రం జుహుయాత్, పాయసం హవ్యవాహనే'
(మేరుతంత్రము.)

ఆ. వె. 'అనఘశ్రుతిచతుష్టయైకాడిగమ్యమై, నిపుణమంత్రి సంప్రణీతమగుచుఁ
గడు నపూర్వ ఫలము గావించు మంత్రంబు, యజ్ఞశీలునకు ధరాధిపతికి'
(కళా. 7—240.)

తృతీయాశ్వాసము

౨౧. 'విజ్ఞానేశ్వరము' (= విజ్ఞానేశ్వరీయము) అనునది యాజ్ఞవల్క్యస్మృతి యొక్క వ్యాఖ్యానము. అందు మాతృద్రోహికి లింగోత్కర్తనము తప్ప మరి వేరు దండనము లేదని చెప్పబడియున్నది.

౨౭ లో, 'రాగిదేరెడు = ఎఱ్ఱయెఱ్ఱని మెరుగులుగల- నీలిచల్లడముల- డంబు' అని యర్థము. నీలిమందు రంగు దట్టముగా అతికినచోట రాగివర్ణపు మెరుగులు కనబడుచుండును. నీలిమందులో రాగి కలదట.

---

[1] ఎక్కడ - సప్తమ్యర్థమున ప్రథమ యని శ్రీ తిరుపతి వేంకటకవులు సప్రమాణముగా నిరూపించియున్నారు. (చూ. పాశుపతము. 'ఏడోయి.')

౪౯. 'తట్టింబడిన పులుఁగు విధంబున నిట్టట్టువడి తరలిపోఁగూడక' అను పాఠమున్నదేమో ? 'తట్టి = వేఁటతెర' (శ. ర.)

సీ. 'తట్టికివచ్చి యిట్టట్టు వోనేరని
శేళ్ల విధంబున లీలయెడలి.' (నిర్వ. రా. ౫–౧౦౦.)

౫౩. 'పాటు పట్టు = పట్టు విడుపు' అనియును.

౭౨. 'సబ్బిణి' అను పదము 'అమాయికురాలు' అను నర్థమున నేడు వ్యవహారమున నున్నది. ముత్తుకూరిలో నా మిత్రులు పండిత, ఆకిలి శ్రీరామశర్మగారి యింట్లో ఇటీవల విన్నాను. పిమ్మట, ఈ క్రింది ప్రయోగముగూడా దొరకినది.—

సీ. "నలుగురుండెడుచోట నిలువఁగాఁ బెట్టి మాటాడఁగాఁ గంటిరే యమ్మలార,
ననువంటి యాడుబిడ్డను గన్నవారింత - పలుకరే, యేమియుఁ దెలియలేని
'సబ్బిణుల్' మీరు, మీ చాటుమాటలు గదా-నానాథు మేలిగుణంబుఁ జెఱిచె."

—శుక. పుట. 394.

౮౧. 'పైలపైల' పాఠాంతరముగా చూపబడినది. కాని, అదే అసలుపాఠ మని యీ క్రింది ప్రయోగమువలన తెలిసికొన్నాను.

చ. "గుమికొని పైలపైలఁ బడుకొంచు భటావళి చూడఁబోవ."— (శుక, 2–40.)

౧౦౭. 'నోరఁగాయయిడక' ‡'నోరఁగాయవేయక' అను పలుకుబడికి ప్రకరణమునుబట్టి అర్థము నూహించితినే గాని, దాని తత్త్వము నాకు తెలియలేదు.

౧౩౯. 'కొన గోటఁజీల్చి' అను పాఠమును నేను పొరపాటున గ్రహించినాను. 'కొన గోటఁద్రుంచి' అనునదే సరియైన పాఠము. 'కొనకె = తమలపాకు చివరభాగమును, గోటకె - త్రుంచి' అని యర్థము. ఈ యర్థము నాకు తొలుత తోచలేదు.

౧౭౨ వ పద్యమువెంట ఈక్రింది పద్యమునుచేర్చి పఠింపవలెను.—

గీ. 'కాకి నను దాసి చిత్రాంగిగా జనించి
నీకు నీవిధిగావించె, నెమ్మినెల్లి
భువనసుందరి చందంబు పొందుననుచు
గగనలక్ష్మియు నత్యంత కరుణతోడ.'

ఈపద్యము మద. తా. ప్రతిలో దొరకినది. మూలములో కలిపి ముద్రింప మరచినాను. నవనాథ చరిత్రలో, ఈ పద్యార్థము చెప్పు పంక్తులు లేవు.

---

‡ 'నోటఁ గాయవేయక' అను 'కవిరాజ మనోరంజన' - ప్రయోగమును నాకు దయతో తెలిపినవారు నామిత్రులు బ్రః పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రిగారు.

ఒక్క - బా. శం. దాసుని కృతిలో మాత్ర మిట్లు వివరింపబడి యున్నది.—

'ధర సుమంతుండు మీతండ్రియై పుట్టె - నరసిమూడఁగ న జ్జయంతుండవీవు,

దాసియే చిత్రాంగి ధరణీశు భార్య - యాసుందరాంగి రత్నాంగి మీతల్లి.'

సిద్ధవగాడు - ఈ ద్విపద పాదములనే యనువదించినాడు.

౧౮౦. 'సన్నవిడి' తత్త్వము తెలియక, మొదట నేను 'సన్న = సన్ననివి, విడి = (విడివిడిగా) ఎడమెడముగా కూర్పబడినవి' అని అర్థము చేసినాను; తప్పు. 'సన్నవిడి' యనగా 'సన్నరకము' అని యర్థము. వ్యవహారమున నున్నది. ఇటీవల విన్నాను. 'సన్న విడి బియ్యము' అనుచుండగా, నామిత్రులు, బ్ర॥ పులుగుండ్ల నరసింహశాస్త్రిగారియింట్లో విన్నాను. తరువాత చూతునుగదా బ్రౌణ్యములో 'సన్నవిడి - Smaller by species, thus సన్నవిడి బియ్యము. fine rice' అని యున్నది. కాబట్టి 'సన్నవిడి = సన్నరకపు, గౌడదేశపు రుద్రాక్ష' లని సరియైన యర్థము.

గౌడ రుద్రాక్షలనగా, 'లావు (గొప్ప) రుద్రాక్ష'లని కొందరందురు. శ్రీ ప్రభాకరశాస్త్రిగారు, 'క్రీడా' పీఠిక. (పు. 119)లో, "తరుణి హైహాయ రాజ దంతాస్తి పటులంబు - గవుడపేరుగఁ జేసి కట్టె నలుత" అనుచోటి 'గవుడపేరు'ను గూర్చి చర్చిస్తూ ఇట్లు వ్రాసినారు.

"గవడపేరు = పెద్దహారము? గొప్ప రుద్రాక్షలమాలను గవడ రుద్రాక్షల మాల యని, గొప్ప రుద్రాక్షలను, గవడకాయలని నేఁడు వ్యవహారమున్నది. [1]'గవుడ' యని శ. ర."

---

[1]'గవుడపేరు'; రూపాం.— 'గౌడపేరు,' తొలిరూపము 'గవుడ' కాక 'గవడ' యగుచో 'గాడ' అను రూపాంతర మేర్పడను. అందుకే క్రింది పదముల రూపములు తార్కాణము.—

'అవుడు = ఔడు   దవుడ = దౌడ

కవుడు = కౌడు   దవుడు = దౌడు

గవుఁడు = గౌఁడు   నవుడు = నౌడు.

కావున శ. ర. పాఠమే సాధువు. 'గవడ - పేరు' అనుట సాధువు కాదు. కాబట్టే, సూ. ని. లో. 'గవడ - అపముద్రితము' అని తెలుపబడినది.

అది యట్లుండగా, గవుడపేరు (=గవుడసరము)అనునది, కాసులపేరు; 1 గుండ్లపేరు; 2 ముళ్లపేరు;— బన్నసరము; చెంపసరము; అనువానివలె స్త్రీ భూషావిశేషమగునే కాని, వట్టి 'పెద్దహారము' కాదు. 'గవుడ - లేక 'గవడ' = పెద్ద, పేరు =

---

1 'గుండ్లదండ - A necklace of beads.' (బ్రౌను.)

2 త్రుళ్లు చన్నులనొప్పు ముళ్లపేరు.' (కళా. 4-105.)

హారము' అని యర్థము చేయుట సరికాదు. పై పద్యమునను - శ్రీ భూషావిశేషముగా చెప్పుటయే ప్రకరణమున నుచితము.

'గవుడ' ను 'గవడ' వ్యావహారిక రూపము కావచ్చును.

గౌడ రుద్రాక్షలు = గొప్ప రుద్రాక్షలగుచో, 'సన్నవిడి గౌడరుద్రాక్షలు = సన్నని - గొప్ప (= లావు) రుద్రాక్షలు' అనవలెనుగదా ! మరి 'సన్నని లావు' అనుట సరియగునా ? సరికాదు, కావున 'సన్నవిడి- గౌడరుద్రాక్షలు = సన్నని గౌడదేశపు రుద్రాక్షలు' అనుటయే యుచితము. గౌడదేశపు రుద్రాక్ష ప్రసిద్ధము. అందువల్లనే 'హురుమంజి ముత్తెము' లన్నట్లు 'గౌడరుద్రాక్ష' లన్న వ్యవహారము రూఢమయినది. గంగాతీరమున నున్నది [1] గౌడదేశము. ('గౌడదేశము. The Gangetic countries.' బ్రౌను.) అక్కడ రుద్రాక్ష విశేషముగా నుండును. గంగాతీర భూమిని శ్రీనాథు డిట్లు వర్ణించినాడు.— సీ. "గంగాప్రవాహ సంక్షాళితా భ్యున్నత- రుద్రాక్ష దేవదారుద్రుమంబు...నైన హిమశైలపాదంబు." (హర. 3_30.)

గౌడరుద్రాక్షలు; గౌళరుద్రాక్షలు, అనికూడా వాడుక.

'గౌళరుద్రాక్షలు గరుడ పచ్చలును
జాలఁ గూర్చినపేరు జాతిగాఁ బూని.' (నవ. పు. 82.)

బిగువులేని పెద్ద స్వరమును పలుకు గొంతును 'గౌళగొంతు'_ 'గౌళశారీరము' అనుట వాడుక. (ఎందువల్లనో సూ. ని. గ్రహించలేదు.) బ్రౌణ్యములో,- 'గౌళ గొంతు = a big voice.' అని యున్నది. కాని కోకిల కంఠమువలె చిక్కనైన పెద్ద కంఠస్వరమును 'గౌళ' అనరు. పెద్ద అను నర్థమున గౌడ, గవుడ; గౌళ, గవుళ, అను పదము లుండవచ్చును. ఆ యర్థమున నవి దేశ్యములు. రుద్రాక్షకు విశేషణమగు 'గౌడ' (= గౌళ) సంస్కృతము. దానికి గూడా వాడుకలో, గవుడ, గవడ; గవుళ, గవళ, అను రూపము లుండవచ్చును. కాని 'గౌడరుద్రాక్ష' లంటే గౌడదేశపురుద్రాక్షలనుటయే సరి.

౨౨౦ లో 'ఁబడఁ దలఁచునీకు' అను పాఠము తప్పు. 'ఁబడ నురుకునీకు' అను పాఠము ఒప్పు. ప్రమాదమున పాఠాంతరముగా చూపబడినది. (ఉరక - ఉఱుక, సమానార్థకములే. చూ. సూ. ని.)

౨౨౧ లో, 'తేలు' అనగా - కొండిచుట్టు; 'పాము' అనగా క్రేలాడుజడ, అని సంకేతము.

---

[1] 'వంగదేశం సమారభ్య భువనే శాంతగః శివే;
గౌడదేశః సమాఖ్యాతః సర్వవిద్యా విశారదః.' (స్కాందపురాణము.) ఆప్టి.

దిద్దుబాటు

పుట	పంక్తి	తప్పు.	ఒప్పు
౩౭	౧౧	ప్రశంశించు	ప్రశంసించు
౩౯	౩	ల్నల్కఁగా	ల్వల్కఁగా
౪౧	౮	గర్భముయొక్క	భరింపరాని గర్భముయొక్క
౪౬	౨౨	ప్రవర్ధమాన	ప్రవర్ధమాన
౪౭	౨౩	చన్నిచుచు	చన్నిచ్చుచు
౫౪	౧౬	3-23	3-28
౭౩	౨	లరుఁగు	లరుగు
౮౫	౨౦	ధట్టి	దట్టి
౮౯	౭	లాఘుకము	లాఘువము
౯౩	౧౨	గుండెల	గండెల
౧౦౩	౨౦	పిటికిటి	పిడికిటి
౧౦౫	౧౨	నెళ్లు	వెళ్లు
౧౦౮	౩	పకృతము	ప్రకృతము
౧౧౨	౧౧	బాష్రి	బాష్ణ్రి
౧౧౯	౯	నిడిచిన	నిడిన
౧౨౩	౪	గుణము	ప్రధానగుణములు
౧౨౭	౨	పలిపపు	వలిపపు
౧౨౭	౨౧	Antonyam	Antonym
౧౩౦	౧౧	మహాశయము	మహారయము
౧౩౧	౧౩	లో జిక్కి	లోఁజిక్కి
,,	౧౯	డెవరు	దెవరు
౧౩౨	౩	లకుకిము	లకుముకి
౧౪౪	౧౫	గొప్పభూషణ	గొప్పకరభూషణ
౧౫౨	౧౮	పాలమంచి	కూచిమంచి
౧౬౧	౮	ఈర్ష	ఈర్ష్య
౧౬౮	౧౦	కఙకలము	కలకలము
,,	,,	కాగణ	కాఁగణ
౧౭౬	౧	నాకు	నాన

పుట.	బంతి.	తప్పు.	ఒప్పు.
౧౭౮	౯	వాక్య	వ్యాక
౧౮౯	౬	గడింగించె	గడిగించె
,,	౧౩	ముండు	ముందు
౧౯౧	౨౪	కసు	వసు
౧౯౩	౩	విభుఁడు	విభుండు
౧౯౪	౭	హుళుమంజి	హురుమంజి
౧౯౫	౧౭	నాకిపుడు	నాకెపుడు
౧౯౯	౩	దొణఁగి	దొడఁగి
౨౦౩	౩.	విషేషము	విశేషము
౨౦౪	౨	టుయ్యెలల	టుయ్యెలలు
౨౦౬	౨	(రుచ+ఇష్టా=రుచేష్టా)	(రుచ+ఇష్ట+అవిరత=రుచేష్టావిరత)
,,	౩	ఇష్టా	ఇష్ట
౨౧౧	౮	బొన్న	ఁబొన్న
౨౧౩	౬	పగి	పరి
,,	౧౬	గొగిటు	గొఁగిటు
౨౧౪	౧	ధరింపుము	తలనుధరింపుము
౨౧౫	౨౭	డా	కూడా
౨౨౦	౧౮	యధ్ధార	యధ్ధార
౨౩౬	౨౩	మోసముచేసి	తప్పించుకొని
౨౨౭	౨౬	లేఫము	రేఫము
౨౨౯	౧౪	భూమిశు	భూమీశు
౨౩౦	౩	నీలాక	నీలాలక
౨౩౨	౧౩	ఁదిమరపు	ఁదిమిరపు
౨౪౧	౮	ఆఁహా	ఆఁహాఁ
,,	౧౬	వెనునకె	వెనుకకె
,,	౧౯	అత్రాంగి	అ చిత్రాంగి
౨౪౩	౧౯	కాండయి	కాఁడయి
౨౫౨	౨	త్రైలోక	ఁత్రైలోక
౨౫౬	౧౧	శా. పా.— అట	శా. పా.— అటు
౨౫౯	౬	సధిల్ల	సంధిల్ల

పుట.	బంతి.	తప్పు.	ఒప్పు.
౨౬౫	౧	నరక కూపము	కూపము
౨౭౩	౧	యద్ధము	యుద్ధము
౨౮౦	౧౪	భయపడుట	దుఃఖించుట
౨౮౯	౬	దేటు	తేఁటు
౨౯౨	౧౪	యంచేయుదు	యంజేయుదు
,,	,,	మందిగల్లు	మదింగల్గు
౨౯౪	౧౮	పాౄంణాంతక	ప్రాణాంతక
౨౯౬	౮	మంజుల	వంజుల
౨౯౭	౨౬	మాఱుత	మారుత
౨౯౮	౧	చిరుత	చిఱుత
౩౦౦	౧౪	తమ్ముల	తమ్ములన్
౩౦౫	౪	పచ్చి	వచ్చి
౩౦౬	౯	పాంథులకున్	పాంథులకున్
,,	౧౦	మన్మథుఁడా	మన్మథుఁడా
,,	౧౮	ద్వందము	ద్వంద్వము
౩౦౭	౨౫	ప్రయో	పయో
౩౧౩	౧౩	సద్గుణ	సద్గుణ
,,	౨౧	తేత్రు	త్రేతు
౩౧౫	౧౬	అర్మిలన్	అర్మిలిన్
౩౨౦	౨౦	గ్గొడగి	గ్గొడగ
౩౨౪	౨౪	అత్యుష్ణవనియు	అత్యుష్ణమనియు
౩౨౭	౭	తుంబుర	తుంబురు
౩౩౦	౨౫	తెట్టకు	తెట్టెకు
౩౩౧	౧౦	అలంకరించుటకున్	అలరించుటకున్
౩౩౪	౨౬	దేశాయినో	దేశినో
౩౪౧	౨౫	233	235
౩౪౨	౫	సాపరాధుఁడైన ప్రియుని	ప్రియుని
,,	౭	చేష్ఠ	చేష్ట
౩౪౪	౫	కొనెదు	కొనెదు
౩౪౫	౭	భుజాగ్రధారా	భుజాగ్ర మండలాగ్రధారా

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౩౪౫	౧౦	భుజశిరము మీఁది	చేతియందలి
౩౪౬	౧౪	ఇంతకీర్తి	ఇం తపకీర్తి
౩౫౧	౨	దుస్థితి	దుస్స్థితి
౩౫౪	౧౭	మూఁకుఁడు	మూఁకుడు
"	౧౮	మూఁకుఁ	మూఁకు
౩౫౬	౨౫	deside	decide
౩౬౦	౪	renouned	renowned
౩౬౧	౨౬	నొచ్చినోర	నొచ్చిననోర
౩౬౨	౧౩	ద్వారపాలకులు	సమయము నెరిగించువారు
౩౬౫	౮	యింకం	యిఁకం
౩౭౯	౩	యాచక	యాఁచక
,,	౬	బట్టు	బట్టు
౩౮౦	౨౬	పెట్టినది	పెట్టినది
౩౮౩	౫	శరధిఁ	శరనిధిఁ
౩౮౭	౨౨	ఆరూఢంశ్రైల	ఆరూఢశ్శ్రైల
౩౯౧	౧౬	గోయుండంచు	గోయుఁడంచు
౩౯౨	౨౫	లంటుగట్టి' పూ. ము. రని	లంటుగట్టి' రని
,,	౨౭	సను, తంజ.	పూ. ము. సను, తంజ.
౩౯౪	౫	ఁబుట్టెడు	ఁబుట్టెఁడు
౪౦౬	౮	ప్రళయాంవహా	ప్రళయావహా
౪౦౭	౨౭	కుందయెళుకు	కుంబెళుకు
,,	,,	సేలాఁగా	సేసెఁగా
౪౦౮	౧౩	డాడజూచి	డాడఁజూచి
౪౧౭	౨	సమాఘటి	సమాసఘటి
,,	౨౨	ఁపెంధూళి	ఁబెంధూళి
౪౧౯	౧	యేలా	ఏలా
,,	౪	మోము	మోహాము
౪౨౨	౧౨	చేష్ట	చేఁత
,,	౨౬	మోహాము	మోము
౪౩౧	౮	ప్రత్యాంకుంచిత	ప్రత్యాకుంచిత

పు.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
౧	౧౨	గ్రసనసముఃల్ల	గ్రసనవ్యసనసముల్ల
	౧౯	పడపడకుంటా	పడకుంటా
౯	౨౪	ఖడి ; దదతి	ఖండి ; దదాతి
౮	౮	సత్పురుషాధ్యునికై = సత్పురుష శ్రేష్ఠుడైన	సత్పురుషారాధ్యునికై = సత్పురుషులకు పూజనీయుడైన
౭	౧౩	కిమ్మనీని	కిమ్మననీని
౧	౬	వికసిల్ల	విలసిల్ల
౪	౪	గోటఁజీల్చి	గోటఁద్రుంచి
౦	౨౪	చెపట్టకై	చేపట్టకై
౦	౨౫	సిమిత	స్మిత
౩	౨	వెట	వెఁట
౫	౧౪	లారివోవ	లారిపోవ
౬	౧౬	చెంతఁ	చెంపఁ
౯	౧౯	Contries	Countries
౭	౩	తేలగఁవచి	తేలఁగవచి
౦	౧౩	మెయ్యెది	మెయ్యది
౧	౨౨	వటుదూరు	వట్టిదూరు
౨	౧౬	దనుని !	దనుని
	౨౫	సియున్నారు	చేసియున్నారు
౯	౫	దుఃభారము	దుఃఖభారము
౭	౯	దల్లడించక	తల్లడించక
౧	౨౩	గాఁ, జగ	గా, జగ
౨	౨౮	(చూ.	(చూ. విక్రమ-ఉగాదిసంచిక)
౩	౧౪	పారము	పారము
౪	౨౦	తోడన	తోడుతోడన
౬	౩౦	యును	యును
౮	౨౩	రింపకై	రింపమికై
౭	౧	సెలయఁగ	సెరయఁగ
౨	౧౧	నగజాలు	నగఁజాలు
౭	౪	బొబ్బ	బొబ్బ
౧	౨	చెలుగత్తె	చెలుఁగత్తె
౫	౧౨	ఁజోరంగి	ఁజోరంగి
	౨౩	Sord - of	sowrd - off

౧ వ పుట మొదలు ౨౯౬ పుటవరకు
నెల్లూరు ప్రభాత ప్రెస్సులోను,
మిగిలినది తెనాలి భారతీ ప్రెస్సులోను
ముద్రితము.

UNIVERSITY OF HYDERABAD
S. N. Reddy
LIBRARY

UNIVERSITY OF HYDERABAD
LIBRARY
HYDERABAD (A. P.)

TP
Cl. No. 81
V55S
Acc. No. 28950

DATE DUE

DURATION OF LOAN — Not later than the last date stamped below, failing which fine as per Library Rules will be charged.

UNIVERSITY OF HYDERABAD, LIBRARY

TP Acc. No. 28950

Call No. 81 V555

Author [illegible]

UNIVERSITY OF HYDERABAD

LIBRARY

HYDERABAD (A. P.)

1. Books / Journals should be returned on the due date.

2. Borrowers are responsible for every book / journal taken by them and will be expected to pay for any book / journal damaged, defaced or lost.

Help to keep the book fresh and clean